



వేదాంగాలు

నిఘంటువు

విద్యార్థి కోశము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 5010010077023

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

"రామచంద్ర"

విద్యార్థి కోశము

[illegible]

రచయితలు :

పూతలపట్టు శ్రీరాములు రెడ్డి

తాళ్లూరి ఆర్ముగం పిళ్ల

మనవి

ఇదివఱకు వెలువడిన కోశములలో నొక్కచోట పదమునకు నానార్థములు, వ్యుత్పత్త్యర్థములు, రూపాంతరములు, 'ప్రకృతి వికృతులు' మొదలగు వివరణములు లేమిచే విద్యార్థుల కందుబాటులోనుండవలయునని ఈ శ్రీ 'రామచంద్ర' విద్యార్థి కోశమును నిర్మించితిమి. వివరణాదులను పలు నిఘంటువులనుండి సంగ్రహించుచు, నచ్చటచ్చట శబ్ద తత్త్వశాస్త్రప్రయోగము తావిచ్చినప్పుడు, కొంతకొంత యెక్కుడొనర్చియున్నాము. క్రొత్తదనము వివరణాదులందేగాక కోశ సంవిధానమునందు నుండునట్లు ప్రయత్నించియున్నాము. వివిత్సుల కిందేవేని మార్పులపదములకు వివరణములు లభింపనిచో నిది విద్యార్థికోశము మాత్రమే యనియు, నట్టివి మాచే మనఃపూర్వకముగ జాఱవిడువబడినవనియు మా మనవి. శ్రేయోభిలాషులు తమ తమ యనుభవ పూర్వకముగ నిందేయే మార్పుల గావించిన విద్యార్థులకు మఱింత లాభకారిగనుండగలదో తెలిపినచో వందన పూర్వకముగ నందికొందుము.

ఈ కోశమును సరసులును, సదా పండితాదరపరాయణులు నగు శ్రీ. బెజవాడ రామచంద్రరెడ్డి, బి.ఏ., సి.బి.ఇ. వారు తమ పేర చిహ్నితమొనర్చుకొనుటకు మావేడికోలు నంగీకరించి, పసదనమిచ్చి మమ్ము గౌరవించినందులకు వారి కెల్లప్పుడు మేము కృతజ్ఞులము.

పూతలపట్టు శ్రీరాములురెడ్డి
తాళ్లూరి ఆర్ముగం పిళ్లె.

నియమములు

కుండలీకరణములోనివి పద ప్రత్యయవిభాగాదులను, భాషాజన్యాదులను, 'ప్రకృతి వికృతు' లను జూపును. ఒకపదము ముందుండి సమసించు పదములకు నా తొలిపదములు వ్రాయక ఒక అడ్డగీటు వేయబడియుండును. డు వర్ణ కాంత సాంస్కృతిక పదములు పుంలింగములగునప్పు డట్టిపదములు వేఱుగా వ్రాయబడక 'డు' మాత్రము సూచన చేయబడి దాని యర్థము వివరింపబడియుండును. అప్పు డాపదము ఉదంతముగా నగునని యూహించికొనవలయును. వివరణ సౌలభ్యమునకై సంధులు, సరళాదేశాదులు మొదలగు నియమములు పాటింపబడ లేదు. ర, ఱలు ప్రత్యేకింపబడలేదు.

సంజ్ఞలు

అర. అరవము.	తె. తెనుఁగు.	మొ. మొదలగునవి.
ఆం. ఆంగ్లము.	నాట్య. నాట్యపరిభాష.	రూ. రూపాంతరము.
ఆమ్రే. ఆమ్రేడితము.	పుం. పుంలింగము.	వి. వికృతి.
ఏ. ఏకవచనము.	పై. పైరీతిగా.	వ్య. వ్యతిరేకార్థము.
కన్న. కన్నడము.	ప్ర. ప్రకృతి.	వ్యు. వ్యుత్పత్త్యర్థము.
కృ. కృదంతము.	ఫ్రెం. ఫ్రెంచి.	సం. సంస్కృతము.
క్రి. క్రియ.	బ. బహువచనము.	సమా. సమాసము.
చూ. చూడుము.	మహా. మహారాష్ట్రము.	స్త్రీ. స్త్రీలింగము.
డు. డువర్ణకాంతము.	మిశ్ర. మిశ్రమము.	హిం. హిందూస్తాని.

విద్యార్థి కోశము

అంక-తె. *1*. ప్రక్క. *2*. అణక.

అంకకాఁడు-తె. (అంకము+కాఁడు) *1*. చలపట్టువాఁడు. *2*. కలహప్రియుఁడు.

అంకణము-తె. నలుచదరపుచోటు, రెండుదూలముల నడిమిచోటు.

అంకనము-స. *1*. గుఱుతు. *2*. గుఱుతువేయుట, ముద్ర.

అంకపాళి-స. *1*. కౌఁగిలి. *2*. తొడ. *3*. తిన్నె.

అంకపొంకములు-తె. *1*. కోపము. *2*. విరోధము. రూ. అంకాపొంకములు.

అంకము-తె. ఆక్షేపము. స. *1*. చిహ్నము. *2*. నాటకములోనొకభాగము. *3*. ఒడి. *4*. అంకె, సంఖ్య. *5*. యుద్ధము. *6*. సమీపము. దు. దేవుఁడు. సమా. —విద్య-గణితశాస్త్రము.

అంకవన్నియ-తె. *1*. గుఱ్ఱముమీఁదికి కాలుపెట్టి ఎక్కెడి అంకెము. రూ. అంకవన్నె. అంకెవన్నియ, అంకెవన్నె.

అంకాపొంకములు. చూ. అంకపొంకములు.

అంకించు-తె. *1*. సంతోషించు. *2*. పైకెత్తు. *3*. ఆడించు. *4*. (కత్తిని) ఝళిపించు. *5*. పట్టుకొను. *6*. పొగడు.

అంకిణీ-తె. గుఱ్ఱపు జీనునకువేయు అలంకారము.

అంకితము-స. *1*. గుఱుతువేయఁబడినది. *2*. ఎంచఁబడినది. *3*. గ్రంథము నొకరికి కృతియిచ్చుట.

అంకియ-వి. (అంకము) *1*. సంఖ్య. *2*. వశము. రూ. అంకె.

అంకియము-తె. రంటలములో నొకప్రక్కడి. రూ. అంకెము.

అంకిలి-తె. *1*. విఘ్నము. *2*. ఆపద, *3*. కలత. *4*. సాధక బాధకములు. *5*. దౌడక్రిందికీలు.

అంకు-తె. *1*. దౌడక్రిందికీలు. *2*.ఒకగ్రామదేవత.

అంకుటము-స. కుంచెకోల.

అంకురము-స. *1*. మొలక. *2*. నీళ్లు. *3*. వెంట్రుక. రూ. అంకూరము. క్రి. అంకురించు-*1*. మొలచు. *2*. కలుగు.

అంకుశము-స. ఏనుఁగును నడపుటకై కుంభస్థలమునఁ బొడుచు ఆయుధము. (వి. అంకుసము. వ్యు. ఏనుఁగునకు గుఱుతులు గలిగించునది)

అంకుసము-వి. చూ. అంకుశము.

అంకూరము. చూ. అంకురము.

అంకె-తె. *1*. అణక. *2*. రూ. అంకియ. *3*. సమయము. సమా. —కాఁడు-ముఖ్యుఁడు. క్రి.—గొను-కప్పుకొను.

అంకెము-తె. *1*. అంకవన్నియ. *2*. అంకియము.

అంకెవన్నియ-చూ. అంకవన్నియ.

అంకోలము-స. ఊడుగుచెట్టు. రూ. అంకోడము.

అంగ-తె. కాలుచాఁచిపెట్టిన అడుగు.

అంగజాల-తె. అంతఃపురపు కావలివాఁడు. రూ. అంగజాలుఁడు.

అంగడి-తె. *1*. దుకాణము. *2*. సభ. *3*. రచ్చ. *4*. అగసాలె లోనగువారు పనిచేయుచోటు. సమా. —వాడ-బజారు.

అంగణము-స. ముంగిలి. రూ. అంగనము.

అంగద-తె. *1*. ఆఁకలి. *2*. ఆపద. *3*. ఉపద్రవము. *4*. దుఃఖము.

అంగద-స. దక్షిణదిక్కునందలి వామన మను దిగ్గజముయొక్క భార్య.

అంగదము-స. భుజమున ధరించునగ, కేయూరము. (వ్యు. అంగమును రక్షించునది).

అంగన-స. *1.* స్త్రీ. *2.* ఉత్తరదిక్కునందలి సార్వభౌమమను దిగ్గజముయొక్క భార్య. రూ. అంజన.

అంగము-తె. *1.* అందము. *2.* విధము. రూ. అంగు. సమా. —అంగదట్టము-పావడ,—బిల్ల-ఆఁడుబిడ్డల మొలకుఁ గట్టెడి వెండి బంగారములబిల్ల. —మచ్చము-*1.* గుఱుతు. *2.* జాడ.—మొల-దిసమొల,—మొలవేల్పు-శివుఁడు. —రేకు-చొక్కాయ.

అంగము-స. *1.* అవయవము. *2.* దేహము. *3.* ఉపాయము. *4.* ఒకానొకదేశము. సమా.—అంగకము-*1.* శరీరము. *2.* చొక్కాయ. *3.* అవిక. —జ-కూఁతురు. —జము-*1.* వెంట్రుక. *2.* మదము. *3.* నెత్తురు. (ఇట్లేఅంగరుహము, మొ.)—జుఁడు-*1.* మన్మథుఁడు. *2.* కొడుకు (ఇట్లేఅంగభవుఁడు, మొ.)—రాగము-గంధాదులపూఁత. —హారము-అవయవముల కదలిక.

అంగి-స. (అంగ+ఇ) *1.* అంగములుగలది. *2.* ముఖ్యము.

అంగిక-స. *1.* చొక్కాయ. *2.* అవిక.

అంగరకా-హిం. చొక్కాయ.

అంగలారుచు-తె. (అంగలు+అరుచు) *1.* దుఃఖించు. *2.* భయముచే అఱచు. కృ. అంగలారుపు-*1.* దుఃఖము. *2.* దైన్యము.

అంగవించు-తె. *1.* ఉత్సహించు. *2.* యత్నించు, *3.* అతిక్రమించు.

అంగారకము-స. *1.* నిప్పు. *2.* బొగ్గు. (రూ. అంగారము), *3.* గుంటగలగర మొక్క. డు. నవగ్రహములలో మూఁడవగ్రహము. సమా.—అంగారకవారము-మంగళవారము.

అంగారధానిక
అంగారశకటి } కుంపటి.
అంగారిణి

అంగిలి-తె. లోకుత్తుక. సమా.—అంగిటిముల్లు-కుత్తుకలోఁగలుగు రోగము.

అంగీ-హిం. పొడవైన చొక్కాయ.

అంగీకారము-స. సమ్మతి. క్రి. అంగీకరించు-సమ్మతించు. అంగీకృతము-సమ్మతింపఁబడినది.

అంగు-తె. చూ. అంగము.

అంగుటము-వి. (అంగుష్ఠము) బొటనవ్రేలు.

అంగుడుదుడిపి-తె. తంటాలమారి. రూ. అంగుడుదుడుపు.

అంగుళము-స. *1.* వ్రేలు. *2.* బొటనవ్రేలు. *3.* ఒక అడుగులో పండ్రెండవభాగము.

అంగుళి-స. (అంగుళ+ఇ) *1.* వ్రేలు. *2.* తొండము చివర. సమా.—త్రము-అత్తెము, విలుకాఁడు వ్రేలికి దెబ్బతగులకుండఁగట్టుకొను చర్మము. రూ. అంగుళి (ళీ) త్రాణము.—ముద్ర-*1.* ముద్దుటుంగరము. *2.* బొటనవ్రేలిగుఱుతు. —మానము-*1.* అంగుళము. *2.* మూర మొదలగుకొలత. అంగుళీయకము-వ్రేలియుంగరము.

అంగుష్ఠము-స. బొటనవ్రేలు.. (వి. అంగుటము.)

అంగూరు-హిం. ద్రాక్ష.

అంఘ్రి-స. *1.* కాలు. *2.* వేరు. (వ్యు. దీనిచేఁ బోవుదురు.) సమా. అంఘ్రిపము-చెట్టు. (వ్యు. పాదముల (వేళ్ల) తో నీరు త్రాగునది)

అంచ-వి. (హంస) సమా.—పదము-గుఱుతు.—రౌతు-బ్రహ్మ.—యాన-హంసవలెనడచు స్త్రీ.

అంచన-తె. పంటనుగాని వెలనుగాని ఇంతయని ఊహించుట, మతింపు. రూ. అంచనా. సమా. —దారుఁడు-అంచనవేయువాఁడు.

అంచల-తె. ప్రక్క.

అంచలము-స. 1. కొంగు. 2. అంచు. తె. కోపము.

అంచించు-తె. అంచనవేయు.

అంచితము-స. పూజింపఁబడినది.

అంచియ-తె. 1. జాబులుకొనిపోవువారును బండ్లలో నగునవియు చేయుమకాము. 2. వాహనాదులపై టపా మొ. వెళ్లినపుడు దారిలో వానికి విశ్రాంతి నిచ్చుటకు ఇతరవాహనాదులుండుచోటు.

అంచు-వి. (అంచలము) 1. కొన. 2. బండి కంటి యాకు. 3. తె. విధము. 4. పంపించు. 5. అను చు, ఆజ్ఞాపించు.

అంచులవాఁడు-తె. చిత్తరువువ్రాయువాఁడు, ముచ్చి.

అంచె-చూ. అంచియ.

అంజ-తె. 1. అడుగు. 2. సమీపము.

అంజనము-స. 1. కాటుక. 2. మంత్రగానికాటుక. 3. తలంటు. 4. సిరా. 5. నిప్పు. 6. పడమటి దిక్కునందలి ఏనుఁగు. సమా. —కాఁడు-అంజనము వేసి మఱుగుననున్న వస్తువులను కనుఁగొను మాంత్రికుఁడు.

అంజనావతి-స. ఈశాన్య దిక్కునందలి సుప్రతీక మను దిగ్గజముయొక్క భార్య.

అంజలి-స. చేమోడ్పు, నమస్కారము.

అంజలి గుంజలి-తె. శ్రమనొందినది.

అంజాయించు-తె. సందేహించు.

అంజు-తె. భయపడు. కృ. అంజిక-భయము.

అంజూరు-హిం. 1. అత్తిచెట్టు, 2. అత్తిపండు.

అంట-తె. 1. కట్టుబాకు. 2. అవ, 3. అనుట, 4. అంటయొక్క రూపాంతరము.

అంటలు-తె. గుంపు.

అంటసిల్లు-తె. చేరు.

అంటి-తె. అరఁటి, రూ. అనఁటి.

అంటిగది-తె. కులట.

అంటు-తె. 1. తాఁకు. 2. రాచు. 3. కూడిక. 4. స్నేహము. 5. స్నేహితుఁడు. 6. బంధుత్వము. 7. స్పర్శము. 8. ముట్టు. 9. మైల. 10. అశుచి. 11. కొమ్మవంచి పాతినచెట్టు. 12. ఒక మొలకను వేఱొకచెట్టుకొమ్మకుచేర్చి కట్టుట, 3. అతుకు. (క్రి). అంటించు-అతికించు. చేర్చు. సమా. అంటరానివేలుపు-అగ్ని. —కత్తియ - స్నేహితురాలు, ప్రియురాలు. —కాఁడు-స్నేహితుఁడు, ప్రియుఁడు. —జోడు-కర్ణభూషణము. —పేను-లేవయసు పేను. —మెడ-పొట్టిమెడ. —రాయి - సూదంటురాయి, కాంతము. —కొను-అగ్గిముట్టుకొను. అంట్లు-1. వండి తోమని పాత్రలు. 2. అంటుపేలు,

అంట్రింత-తె. గుర్రల కంటుకొను ఒక తెగ గడ్డి, అంటిస.

అండ-తె. 1. సమీపము, 2. ఆశ్రయము, 3. గనిమచెక్కుట. సమా. అండగొట్టు-1. ఆలస్యముచేయు, 2. గనిమచెక్కు.—గొను-1. ఆలసించు. 2. ఆశ్రయించు.—గోడ-అడ్డుగానుంచిన చిన్నగోడ, అడ్డగోడ.

అండనము-స. బెత్తములోనగువానిచేఁ జేయఁబడిన కేడెము. (వి. అడ్డనము.)

అండము-స. 1. గ్రుడ్డు 2. వృషణము. సమా. —కోశము - వృషణము. —జ - కస్తూరి. —జము-1. పక్షి, 2. చేఁప, 3. పాము (వ్యు. గ్రుడ్డునుండి పుట్టినది) అండాశయము-పుష్పములో నొకభాగము.

అండా-హిం. నీళ్లకాఁచు పెద్దపాత్ర. రూ. అండీ,

అండియ-తె. 1. చిమ్మనగ్రోవి, 2. కంట్లములో సగము. రూ. అండె, అండియము, అండెము,

అంత-తె. *1*. సర్వము. *2*. అకొలఁది, *3*. పరిమాణార్థక ప్రత్యయము. *4*. పిమ్మట. *5*. అప్పుడు.

అంతఃకరణము-స. మనస్సు.

అంతఃపురము-స. రాణివాసపుస్త్రీలుండుచోటు. రూ. అంతఃపురి, (వి. అంతిపురము, అంతిపురి)

అంతకము-తె. మొత్తము. స. అంతము నొందించునది.

అంతట-తె. అనంతరము, అంత.

అంతము-స. *1*. తుద. *2*. చావు. సమా.— అంతకుఁడు-యముఁడు. (వ్యు. అంతము కలిగించువాఁడు.)

అంతరంగము-స. (అంతః+అంగము), మనస్సు. డు. నమ్మఁదగిన మిత్రుఁడు.

అంతరదామర-తె. బావులలో నీటిపై తేలియుండు ఒక తెగ చిన్నమొక్క.

అంతరము-స. *1*. ఎడము. *2*. భేదము. *3*. సమయము. *4*. సందు, *5*. ఎడఁబాటు.

అంతరాత్మ-స. *1*. జీవాత్మతోఁగూడియుండు పరమాత్మ. *2*. మనస్సు.

అంతరాళము-స. నడిమిచోటు.

అంతరించు-స. *1*. చచ్చు, *2*. పొడగు, *3*. దాఁటు.

అంతరిక్షము-స. ఆకాశము. రూ. అంతరీక్షము.

అంతరీపము-స. ద్వీపము.

అంతరీయము-స. కట్టుబట్ట.

అంతరువు-తె. *1*. తారతమ్యము, *2*. మఱుఁగుచోటు.

అంతర్గతము-స. *1*. నడుమ పొందఁబడినది. *2*. మనస్సు.

అంతర్ధ-స. మఱుఁగు. రూ. అంతర్ధి.

అంతర్ధానము-స. మఱుఁగుపడుట.

అంతర్భూతము-స. లోపల అడఁగినది.

అంతర్మధ్యము-స. భూమ్యాకాశ మధ్యభాగము, రోదోంతరాళము.

అంతర్యామి-స. లోపలనుండువాఁడు, పరమాత్మ.

అంతర్వత్ని-స. గర్భిణి.

అంతర్వాహిని-స. భూమిలోపలఁబాఱెడు నది.

అంతర్హితము-స. అంతర్ధానము.

అంతశయ్య-స. *1*. చావు, *2*. శ్మశానము. *3*. భూశయ్య.

అంతశ్ఛిద్రము-స. లోపలిలోపము.

అంతస్థు-తె. *1*. మఱుఁగుచోటు. *2*. తారతమ్యము. *3*. మిద్దెకట్టు. *4*. పరువు.

అంతిక-స. *1*. ప్రోయి, *2*. (నాట్య) అక్క.

అంతికము-స. *1*. సమీపము. *2*. ఎదురు.

అంతికలు-తె. రసవు రదికలు.

అంతిపురము-వి. చూ. అంతఃపురము.

అంతిమము-స. సమీపించినది.

అంతు-తె. *1*. మొత్తము. *2*. (వి) తుద.

అంతేవాసి-స. శిష్యుఁడు. రూ. అంతేవసాయి.

అంత్యము-స. *1*. కడపటిది. *2*. చివర. *3*. అధమము.

అంత్రము-స. ప్రేగు. రూ. ఆంత్రము.

అందదుకు-తె. (అదుకు+అదుకు) *1*. మిక్కిలి అతుకు. *2*. సంపూర్తికానిది.

అందనుక-తె. (అంత+దనుక) అంతదాఁక.

అందము-తె. *1*. సొగసు. *2*. విధము, సమా.— అందకత్తియ, సుందరి. —గాఁడు-సుందరుఁడు క్రి. అందగించు, అందపడు. కృ. అందగింపు.

అందఱు-తె. (అంత+వారు) ఎల్లరు. రూ. అందొఱు.

అందలము-వి. (ఆందోళిక) పల్లకి.

అందాఁక-తె. (అంత+దాఁక) అంతవఱకు,

అందిక-తె. సమీపము.

అందియ-వి. (అందుకము) కాలియందు ధరించు నగ, పాదకటకము. రూ. అందె, అందువు.

అందు-తె. 1. గ్రహించు. 2. పొందు. 3. అచ్చోట. 4. సప్తమీ విభక్తి ప్రత్యయము. సమా.—అందుకొను. 1. కైకొను, 2. చాఁచి పుచ్చుకొను.—కోలు-1.అందికొనుట, 2. అతి సమీపము.—బడి-1.ప్రాప్తము, 2. సమీపము.

అందుకము-స. 1. అందె, 2. ఏనుఁగు సంకెల.

అందుగు-తె. చిల్లచెట్టు. (రూ. అందువు)

అందువు-తె. 1. అందుగు
వి. (అందుకము) 1. అందె. 2. ఏనుఁగు సంకెల.రూ. అందియ.

అందె-తె. కడియము. రూ. అందియ.

అందెబందెలు-తె. 1. చిక్కులు. 2. కట్టుదిట్టములు.

అందోలు-తె. చూ. అందలు.

అంధకము-స. గ్రుడ్డి. డు. గ్రుడ్డివాఁడు, (రూ. అంధుఁడు) 2. ఒక రక్కసుఁడు. సమా. —రిపుఁడు - శివుఁడు, (వ్యు. అంధకుఁడను రక్కసుని చంపినవాఁడు)

అంధకారము-స. చీఁకటి.

అంధకూపము-స. పాడునూయి.

అంధతమసము-స. కటికచీఁకటి. రూ. అంధాతమసము.

అంధము-స. 1. చీఁకటి. 2. గ్రుడ్డిది. 3. నీరు.

అంధస్సు-స. అన్నము.

అంధిక-స. చీఁకటి.

అంధుఁడు-చూ. అంధకము.

అంధువు-స. నూయి.

అంధ్రము-స. 1.తెనుఁగుదేశము. 2. తెనుఁగుభాష. రూ.ఆంధ్రము,(వ్యు.అంధ్రుఁడనురాజు పాలించినదేశము, అంధత్వమును(అజ్ఞానమును)పోఁగొట్టునది) డు 1.కిరాతుఁడు, 2. తెనుఁగువాఁడు.

అంపకము-తె. అంపుట.

అంపాచారము వి. (అంభశ్చారము)జలప్రవాహము.

అంపియ-తె. చింపిగుడ్డ, పేలిక. రూ. అంపె.

అంపు-తె. 1. పంపు, 2. ఆజ్ఞాపించు, (రూ. అనుపు.) 3. జాతర. సమా. —దోఁడు-1. తోడుగా పంపఁబడువాఁడు. 2. అప్రయోజకుఁడు.

అంబ-స. 1. తల్లి. (వి. అమ్మ) 2. పార్వతి.

అంబకము-స. 1. కన్ను. 2. బాణము.

అంబరళము-తె. అంబలి.

అంబరము-స. 1. ఆకాశము. 2. వస్త్రము. 3. పరిమళద్రవ్యము.

అంబరీషము-స. 1. యుద్ధము. 2. మంగలము. డు. 1. శివుఁడు. 2. సూర్యుఁడు. 3. విష్ణుభక్తుఁడగు ఒకరాజు.

అంబరు-వి. (అంబరము) పరిమళద్రవ్యము.

అంబలము-తె. కలకలధ్వని.

అంబలి-తె. జావ.

అంబష్ఠుఁడు-స. 1. మంగలి. 2. వైద్యుఁడు.

అంబస్తు-తె. కపటములేనివాఁడు, అమాయికుఁడు.

అంబారము-తె. కళ్లములోని ధాన్యరాశి. రూ. అంబారు.

అంబారి-హిం. ఏనుఁగుమీఁద ఏర్పఱచుపీఠము.

అంబారుపిడుదు-తె. ఒకతెగ పెద్దపిడుదు. (అమ్మవారి పిడుదని కొందఱు.)

అంబాళము-వి. (ఆమ్రాతకము) నల్లమామిడి.

అంబిక-స. 1. తల్లి. 2. పార్వతి. 3. ధృతరాష్ట్రుని తల్లి.

అంబు-వి. (అంబకము) బాణము. రూ. అమ్ము.

అంబువు-స. నీరు. సమా. —జము - తామర. —జగర్భుఁడు-బ్రహ్మ.తామరచూలి.—దము-మేఘము.—ధి-సముద్రము,(ఇట్లే అంబురాశి

ము.)——వాహిని-దోనె. ——స్ఫోటము - నీటి బుగ్గ.

అంబేద-తె. దిట్టతనములేనివాఁడు, మెత్తనివాఁడు.

అంభస్సు-స. నీరు. సమా.——అంభోజము-తామర, (ఇట్లే అంభోరుహము-మొ.) అంభోదము-మేఘము. అంభోధి - సముద్రము. (ఇట్లే అంభోనిధి,అంభోరాశి-మొ.)

అంశము-స. 1. భాగము. 2. విషయము. సమా. అంశకుఁడు-పాలికాఁపు.

అంశుకము-స. 1. ఉత్తరీయము. 2. వస్త్రము, సన్నవస్త్రము. 3. పైఁట.

అంశువు-స. 1. కాంతి. 2. కిరణము. సమా.——మంతుఁడు-1.సూర్యుఁడు.2.ధనవంతుఁడు. ——మాలి-సూర్యుఁడు.

అంసకూటము-స. ఎద్దుమూఁపురము.

అంస-స. 1. మూఁపు, 2. అంశము.

అంసలుఁడు-స. బలిసినవాఁడు.

అంహతి-స. 1. ఈవి. 2. విడుపు, 3. రోగము.

అంహస్సు-స. 1. పాపము. 2. దోషము.

అఁట-తె. (అనుట) వృత్తాంతమును మహత్త్వమును దెలుపు ప్రత్యయము. రూ. అంట.

అక-వి. (అక్క) 1. అక్క. 2. పూజ్యస్త్రీ. 3. వంటకత్తె.

అకట-తె. అయ్యో. రూ. అకటా, అక్కట, అక్కటా, కట, కటా, కట్టా.

అకటవికటము-తె. తాఱుమాఱు. రూ. అకటావికటము,

అకము-స. 1. దుఃఖము. 2. పాపము.

అకరువు-స. కింజల్కము.

అకస్మాత్తు(గా)-స. ఉన్నట్టుండి.

అకించనుఁడు-స. దరిద్రుఁడు.

అకూపారము-స. సముద్రము, (వ్యు. కుత్సితము కాని దరికలది, మర్యాదచే భూమిని నింపనిది)

అకో-తె. సంశయార్థక ప్రత్యయము. రూ. ఒకో, ఒక్కొ, ఒక్కో.

అక్క-తె. తోఁబుట్టినపెద్దది, అప్ప. 2. ఓ. పూజ్యురాలు, (ప్ర. అచ్చ) 3. వంటలక్క, 4. ఔర (ఆశ్చర్యార్థకము)

అక్కజము-తె. 1. ఆశ్చర్యము, 2. అధికము. 3. అశక్యము. క్రి. పడు - ఆశ్చర్యపడు. డు-అధికుఁడు. (స్త్రీ) అక్కజురాలు,

అక్కట-చూ. అకట.

అక్కటి-తె. 1. దయగలవాఁడు. 2. దయగలది.

అక్కటిక-తె. దయ. రూ. అక్కటికము.

అక్కరము-వి. (అక్షరము) రూ. అక్ఖరము.

అక్కఱ-తె. 1. అపేక్ష. 2. ప్రయోజనము. 3. శ్రద్ధ. 4. ఆవశ్యకకార్యము. సమా. ——కాఁడు, ——గండఁడు-అక్కఱకలవాఁడు.

అక్కలకర-వి. (ఆక్రార) నోటనీరూరించు ఒక మూలిక.

అక్కలి-తె. అల.

అక్కళించు-తె. 1. వడుపు వెట్టిన సంచుకొను నట్లు అణఁగు. 2. వడుపుపట్టిచేసాచు. రూ. అక్కిళించు.

అక్కసము-తె. 1. దయ, 2. సంతాపము.

అక్కసు-తె. కోపము, సమా.—అక్కసి - (అక్కసు + ఇ) కోపి.

అక్కిలి-తె. 1. అంకిలి. 2. వలఁత.

అక్కు-తె. రొమ్ము.

అక్కుపక్షి-మి. అట్టుఁడు.

అక్రమము-స. 1. క్రమముకానిది. 2. దోషము.

అక్షతము-స. నొప్పింపఁబడనిది.

అక్షతలు-స. పసుపుగానిదుంకుమగానిరాచిన బియ్యపుగింజలు. రూ. అక్షతములు, (వి.అక్షింతలు.)

అక్షము-స. *1*. పాచిక. *2*. జూదము. *3*. బండి కన్ను. *4*. రుద్రాక్షము. *5*. ఇంద్రియము. *6*. కన్ను. సమా :— —ధూర్తుఁడు-జూదరి. —మాల-జపమాల. (ఇట్లే అక్షసరము, అక్షసూత్రము-మొ,) —వతి-జూదము. —వాటము-జెట్టిసాధకముచేయుచోటు, గోదా.

అక్షయ-స. అఱువదింట కడపటి సంవత్సరము.

అక్షయము-స. నాశముకానిది.

అక్షయపాత్ర-స. జోలె.

అక్షరము-స. *1*. నాశములేనిది. *2*. పరబ్రహ్మము, *3*. ముక్తి. *4*. అక్కరము, *5*. డు. చెడనివాఁడు, శివుఁడు, విష్ణువు. సమా.—చణుఁడు-వ్రాఁతకాఁడు. —జ్ఞుఁడు - విద్వాంసుఁడు.

అక్షాంతి-స. అసూయ.

అక్షి-స. కన్ను.

అక్షింతలు-వి. చూ. అక్షతలు.

అక్షోహిణి-స. *21870* రథములు, అన్ని ఏనుఁగులు, *65610* గుఱ్ఱములు, *109350* కాల్బలముగలసేన. రూ. అక్షౌహిణి. (వ్యు. రథముల సమూహము గలది.)

అఖండము-స. *1*. సమస్తము. *2*. ఖండము కానిది. *3*. నిరంతరము వెలుఁగుచుండు దీపము.

అఖాతము-స. (వ్యు. మనుజులచే త్రవ్వఁబడనిది) నీటి చెంకి, సముద్రశాఖ.

అఖిలము-స. సమస్తము. రూ. నిఖిలము.

అగచాట్లు-తె. ఆపద, కడగండ్లు. సమా. —చాట్లపోతు,—మారి - పెక్కుకడగండ్లు పడినవాఁడు.

అగచు-తె. *1*. కలఁచు. *2*. పాడుచేయు.

అగడారు-తె. నింద. రూ. అగడు.

అగడిత-తె. కోటచుట్టు త్రవ్వఁబడిన జలాధారము, రూ. అగడ్త.

అగడు-తె. *1*. నింద. *2*. అల్లరి. *3*. అపకీర్తి. రూ. అగడారు, అవడు.

అగణితము-స. *1*.గణింపరానిది. *2*.విస్తారమైనది.

అగణ్యము-స. ఎంచవీలుకానిది.

అగత్యము-తె. అవశ్యము.

అగదము-స. *1*. మందు. *2*. ఆరోగ్యము. (వ్యు. దీనిచే రోగములేదు.) సమా.—అగదంకారుఁడు-వైద్యుఁడు.

అగప-తె. టెంకాయచిప్పగరిటె.రూ. అపక,అబక.

అగపడు-తె. (అగ్గము+పడు) *1*. కనఁబడు. *2*. దొరకు, *3*. అధీనమగు. కృ.అగపాటు.

అగమము-స. *1*. కొండ *2*. చెట్టు. రూ. అగము. (వ్యు. కదలనిది.)

అగము-స. *1*. కొండ. *2*. చెట్టు. *3*. పాము.రూ. నగము. సమా. —చరము-కోతి. —జాత-పార్వతి.

అగమ్యము-స. చొరశక్యముకానిది.

అగరువు-స. సుగంధద్రవ్యము, అగలు.

అగలిక-తె. *1*. చీలిక. *2*. పగులు.

అగలు-తె. *1*. పెల్లగిలు. *2*. పగులు, *3*. అగరువు. రూ. అగులు.

అగవు-తె. కార్యము.

అగసాలె-తె. కమసాలి.

అగస్తి-స. అవిసెచెట్టు. రూ. అగస్త్యము.

అగాధము-స. మిక్కిలిలోఁతుగలది.

అగారము-స. ఇల్లు, రూ. ఆగారము (వ్యు. స్తంభములైన వృక్షాదులను పొందియుండునది)

అగిని-చూ. అగ్ని.

అగిసి-వి.(అగస్త్యము),అవిసెచెట్టు, రూ.అగిసియ, అగిసె, అవిసె.

అగు-తె. 1. కలుగు. 2. సాయపడు. రూ. అవు.

అగురు-తె. అవురుగడ్డి, వీరణము.

అగురువు-స. 1. బరువు లేనిది. 2. చిన్నది. 3. అగలుసొంటి.

అగులు-తె. 1. ఊడు. 2. పగులు. రూ. అవులు. జౌలు.

అగోచరము-స. కనఁబడనిది.

అగ్గము-తె. అధీనము. 2. గోచరము.

అగ్గలము-తె. 1. అధికము. దుస్సహము. క్రి. అగ్గలించు. కృ. అగ్గలిక-1. ఆధిక్యము. 2. పూనిక. 3. పరాక్రమము. 4. విలాసము. రూ. అగ్గలికము.

అగ్గి-వి. (అగ్ని.) నిప్పు. రూ. అగిని. సమా :- —కంటి-శివుఁడు. —చూలి-కుమారస్వామి. —తత్తడి-పొఁచేలు. —పొడి-ఇలాయి.

అగ్గించు-తె. స్తుతించు. కృ. అగ్గింపు.

అగ్గువ-వి. (అర్ఘము) చౌక.

అగ్ని-స. 1. నిప్పు. (వి. అగ్గి) 2. చిత్రమూలము. (అగ్నులుమూఁడు. ఆహవనీయము, దక్షిణాగ్ని, గార్హపత్యము.) సమా :— —చిత్తు-సోమయాజి. —భువు-కుమారస్వామి. —మంథము-నెల్లిచెట్టు, (ఉసిరిక) —ముఖుఁడు 1. బ్రాహ్మణుఁడు. 2. వేలుపు. —శిఖము-కుంకుమపూవు. —హోత్రము- 1. అగ్ని. 2. హోమము.

అగ్రము-స. 1. కొన. 2. ముఖ్యము. 3. ఎదురు. 4. సమీపము. 5. మొదటిది. సమా :— —గణ్యుఁడు-శ్రేష్ఠుఁడు, మొదటనెన్నఁదగినవాఁడు. —జుఁడు-1. బ్రహ్మ. 2. బ్రాహ్మణుఁడు. 3. అన్న. (ఇట్లే అగ్రజన్ముఁడు, అగ్రజాతుఁడు-మొ.)—జి- 1. శ్రేష్ఠుఁడు. 2. మొదటివాఁడు, ముఖ్యుఁడు. —సరుఁడు-1. మొదటివాఁడు 2. ముందు నడచువాఁడు. రూ. అగ్రతస్సరుఁడు, అగ్రేసరుఁడు.—హారము - బ్రాహ్మణులుండెడి ఊరు. అగ్రిమము-ప్రధానము. అగ్రిముఁడు-1. మొదటివాఁడు. 2. అన్న. అగ్రియము-ముఖ్యము, రూ. అగ్రేయము. అగ్రేదిధిషువు-మాఱుమనువు దాని మొదటి మగఁడు. అగ్ర్యము-ముఖ్యము.

అఘటనము-స. దుర్ఘటము.

అఘము-స. పాపము. సమా. —మర్షణము-స్నానముచేయునపుడుజపించుమంత్రము. (వ్యు. పాపమును పోఁగొట్టునది.)

అఘోరము-స. మిగులభయంకరము.

అఘోరించు-స. 1. దుఃఖించు. 2. దేవులాడు.

అచటు-తె. ఆచోటు. రూ. అచొటు, అచ్చటు, అచ్చొటు, అచ్చోటు.

అచరము-స. కదలనిది, స్థావరము.

అచల-స. భూమి (వ్యు. కదలనిది)

అచలము-స. 1. కదలనిది, 2. కొండ, 3. మేకు,

అచిరద్యుతి-స. మెఱుపు.

అచేతనము స. ప్రాణములేనిది.

అచొటు-చూ. అచటు.

అచ్చ-చూ. అచ్చము.

అచ్చటు-చూ. అచటు.

అచ్చనగండ్లు-తె. బాలికలాడెడురాళ్లు. రూ. అచ్చనలు, అచ్చనగాయలు, అచ్చనగుండ్లు.

అచ్చము-వి. (అచ్ఛము) 1. స్వచ్ఛము. 2. తెల్లనిది. 3. కేవలము. రూ. అచ్చ.

అచ్చర-వి. (అప్సరస) దేవవేశ్య.

అచ్చరము.-చూ. అక్కరము.

అచ్చలము-తె. 1. కోపము, 2. పూనిక, క్రి. అచ్చలించు.

అచ్చాటు-తె. జంజాటములేనివాఁడు.

అచ్చిక-తె. కొఱఁత. రూ. అచ్చికము.

అచ్చికబుచ్చిక-తె. వలుపుగోలుతనము, భేదము లేకుండుట.

అచ్చివచ్చు-తె. అయివచ్చు, మేలైవచ్చు.

అచ్చు-తె. 1. అప్పుపడు. 2. ఇచ్చు. 3. దండుగిచ్చు. 4. ముద్ర. 5. ప్రతిబింబము. 6. ఏకము. 7. శబ్దము. సమా. —కూటము-ముద్రాక్షరశాల. —కప్ప - ధనవంతుఁడు. —ఎద్దు-ముద్రవేసివిడిచిన ఎద్దు, బసివెద్దు. క్రి. అచ్చుపడు-1. స్పష్టమగు 2. ముద్రింపఁబడు. అచ్చొత్తు-ముద్రించు.

అచ్చెరియము-వి. (ఆశ్చర్యము) రూ. అచ్చెరువు.

అచ్చెరువు-చూ. పై.

అచ్చొటు-చూ. అచటు.

అచ్యుతుఁడు-స. విష్ణువు.(వ్యు.నాశములేనివాఁడు)

అచ్ఛము-స. 1. ఎలుఁగుబంటి. 2. స్వచ్ఛము. (వి.అచ్ఛము) సమా.—భల్లము-ఎలుఁగుబంటి.

అజ-స. 1. ప్రకృతి. 2. ఆఁడుమేఁక. 3. గౌరి. డు. 1. బ్రహ్మ. 2. విష్ణువు. 3. శివుఁడు. 4. మన్మథుఁడు. 5. దశరథునితండ్రి. సమా. అజాండము-(అజ+అండము) బ్రహ్మాండము.

అజము-స. మగమేఁక.

అజగరము-స. పెనుఁబాము. (వ్యు. మేఁకలను మ్రింగునది.)

అజగర్దము-స. నీరుపాము.

అజగవము-స. శివునివిల్లు. రూ. అజీగవము, అజీగావము.

అజన్యము-స. 1. ఉత్పాతము. 2. జన్యముకానిది.

అజప-స. సగము మగపోలికయు సగము ఆఁడుపోలికయుఁగల రూపము.

అజపుఁడు-స. అవైదిక గ్రంథములు చదువువాఁడు.

అజరుఁడు-స. 1. ముసలితనము లేనివాఁడు. 2. వేలుపు.

అజస్రము-స. ఎల్లప్పుడు.

అజాగ్రత్త-స. జాగ్రత్తలేమి.

అజాతశత్రువు-స. ధర్మరాజు, (వ్యు. శత్రువులు పుట్టనివాఁడు.)

అజారము-హిం. మొగసాల. రూ. హజారము.

అజితుఁడు-స. 1. బ్రహ్మ. 2. విష్ణువు. 3. శివుఁడు. 4. జయింపఁబడనివాఁడు.

అజినము-స. తోలు.

అజిరము-స. 1. కప్ప. 2. గాలి. 3. ముంగిలి.

అజిహ్మగము-స. బాణము.

అజీర్ణము-స. ఆహారముజీర్ణింపమి. రూ. అజీర్తి.

అజేయము-స. గెలువశక్యముకానిది. రూ. అజయ్యము.

అజ్జ-తె. 1.పాదము,(రూ.అంజ)2.సమయము, 3. బలి.సమా. —వాలు-కోడి, చరణాయుధము.

అజ్జము-తె. కొన్నిపనసలుగల వేదభాగము.

అజ్ఞత-స. తెలివిలేనితనము. రూ. అజ్ఞత్వము.

అజ్ఞానము-స.—పై—

అజ్ఞుఁడు-స. మూర్ఖుఁడు, తెలివిలేనివాఁడు.

అట-తె. 1. అక్కడ. 2. అవల.

అటక-తె. ఇంటిలో దూలములపై ఏర్పఱచిన మంచె. రూ. అటుక, అట్టుక, అట్టువ.

అటకలి-తె. నలుఁగు పిండి.

అటనము-స. సంచారము.

అటని-స. వింటికొన.

అటను-తె. భయము.

అటమట-తె. 1. వంచన. 2. దుఃఖము. 3. వ్యర్థము. 4. అసత్యము. సమా.—

—కాఁడు } వంచకుఁడు.
అటమటీఁడు }

క్రి. అటమటించు, అటమరించు.

అటమర-తె. 1. వ్యర్థము. 2. పాఱిపోవుట.

అటవి-స. అరణ్యము. (వి. అడవి.)

అటి-తె. అటువంటి. రూ. అట్టి.

అటిక-తె. చిన్నకుండ. రూ. అట్టిక.

అటు-తె. 1. ఆప్రకారము. 2. అక్కడకు. రూ, అట్టు, అట్టులు.

అటుక-చూ. అటక.

అటుకులు-తె. వడ్లునానఁబోసి వేఁచిదంచినవి. రూ. అడుకులు.

అటె-తె. ఆశ్చర్యదుఃఖములను దెలుపు ప్రత్యయము. రూ. అట్టె.

అట్ట-తె. 1. మొండెము. 2. చెప్పులకు అడుగున వేయుచర్మము. 3. దళసరికాగితము. 4. పుస్తకములకు పైనవేయు కాగితము.

అట్టడి-తె. కోటబురుజుమీఁది యిల్లు.

అట్టము-తె. 1. అటక. 2. బురుజు 3. వి. వేదభాగము.

అట్టము-స. 1. పంటకము, 2. వంటచెఱకు, 3. మేడ వెనుకటి యిల్లు.

అట్టహాసము-స. పెద్దనవ్వు.

అట్ణము-తె. బురుజు.

అట్టాలకము-తె. 1. బురుజు. 2. నగరు.

అట్టి-చూ. అటి. సమా :—అట్టిఁడు - అట్టివాఁడు. (బ. అట్టిరు.)

అట్టు-తె. 1. అటు. 2. దోసె.

అట్టుపుట్టానవాలు-తె. సంపూర్ణవివరణము.

అట్టెడ-తె. 1. పూడికమన్నెత్తుట కుపయోగింపఁబడు తట్ట. 2. జల్లెడతడక. 3. కోటలోని యొకభాగము.

అట్టము-వి. (అష్టకము), వేదభాగము. రూ. అట్టము.

అడ-తె. 1. ముద్ద. 2. పిసక. క్రి. అడగొను.

అడకత్తు-తె. వక్కలను నఱుకుకత్తెర, పూగదళని. రూ. అడకత్తెర, అడకొత్తు.

అడకము-తె. లోపలనణఁగినది.

అడకర-తె. ఓర్పు.

అడకించు-తె. 1. మోసపుచ్చు. 2. గేలిసేయు.

అడఁకువ-తె. వినయము. రూ. అణఁకువ.

అడఁగు-తె. 1. తగ్గు. 2. ఉపశమిల్లు. 3. లోఁబడు. 4. వంగు. 5. నశించు. (ప్రే. అడఁచు) రూ. అణఁగు. కృ. అడఁకువ.

అడగోలుకొను-తె. అపహరించు.

అడజడి-తె. 1. దుఃఖము. 2. శ్రమ. రూ. అలజడి.

అడఁది-వి. (హరిద్ర)పచ్చఁదనము. రూ. అళఁది.

అడపము-తె. 1. వక్కలాకులతిత్తి. 2. మంగలిపొది. సమా.—అడప-1. అడపముంచికొనియుండు ఆఁడుది. (రూ. అడపకత్తె.) 2. అట్టగా ఏర్పడినది. 3. పశుపాదరోగము. —కాఁడు-1. అడపముంచుకొనియుండువాఁడు. 2. మంగలి.

అడపదడప-తె. అప్పుడప్పుడు. రూ. ఎడపదడప.

అడపఱ-తె. అడ, ముద్ద.

అడపు-తె. పట్టుకొను.

అడపొద-తె. జాడ.

అడబాల-తె. 1. వంటవాఁడు. 2. వంటలక్క.

అడమానము-అ. తాకట్టు.

అడరు-తె. 1. అతిశయించు. 2. వృద్ధిపొందు. 3. వ్యాపించు. 4. కలుగు. 5. పూను. 6. త్వరపడు. (ప్రే. అడరించు-ప్రయోగించు) 7. ఆధిక్యము. 8. కష్టము, ఆపద. 9. ఒప్పు.

అడలు-తె. 1. ఏడ్పు. 2. ఏడుపు. 3. భీతి. (ప్రే. అడలించు-గద్దించు.)

అడవి-వి. (అటవి.) కాన. సమా :— —కాఁపు-వానప్రస్థుఁడు. —కుక్క-1. తోఁడేలు. 2.

పేఁచుకుక్క. —తిరుగుడు-కోఁతి.

అడసాల-తె. వంటయిల్లు.

అడి-తె. వ్యర్థము.

అడిగట్టు-తె. (అడుగు+కట్టు) పాదుక. రూ. అడియొత్తు.

అడిగొట్టు-తె. కుత్సితుఁడు. రూ. అడిగొంటు.

అడిచిపడు-తె. 1. త్వరపడు. 2. మిడిసిపడు. 3. మిండిపడు. కృ. అడిచిపాటు.

అడితి-తె. తఱుగు, వ్యాపారమున నూటికింతయని పుచ్చుకొనునది.

అడిత్రాగుడు-తె. కఱవు.

అడిదంచ-తె. కొలిసంకెల, (చేతిసంకెల, అరిదండ)

అడిదము-తె. కత్తి. సమా.—అడిదపుమెకము-ఖడ్గమృగము.

అడిబంచ-తె. దుష్టుఁడు.

అడిబీరము-తె. 1. కావరము 2. మత్తు.

అడియఁడు-అ. పాదసేవకుఁడు. రూ. అడియరి.

అడియాలము-అ. గుఱుతు.

అడియాస-తె. 1. వ్యర్థాశ. 2. దురాశ.

అడినాటా-తె. తఱుగుబేరము.

అడుకు-అ. 1. దొంతిగానుంచు. 2.(కృ.) దొంతి.

అడుకులు-చూ. అటుకులు.

అడుగు-తె. 1. ప్రశ్నించు. 2. యాచించు. 3. క్రిందు. 4. పాదము. 5. పాదప్రమాణము. 6. అధమము. క్రి. అడుగంటు-వట్టిపోవు. —పడు-అధమమగు. సమా. —పుట్టువు. 1. శూద్రుఁడు, పాదజుఁడు. 2. గంగ.

అడుచు-తె. 1. కొట్టు. 2. పంపు. కృ. అడుపు.

అడుజు-తె. ఒకతెగ చేఁప. రూ. అణుఁజు.

అడువ-తె. 1. ప్రాఁత. 2. లోకువయైనవాఁడు.

అడువు-తె. పాదము. రూ. అడుగు.

అడుసు-తె. బురద.

అడ్డ-తె. 1. కట్ట, అడ్డకట్ట. రూ. అడ్డము. 2. కుంచములోసగము. సమా.—అడ్డంకి - ఆటంకము. రూ. అడ్డి, అడ్డు. —కత్తి - పొడవైన కత్తి. —కమ్మి - ద్వారబంధపు లక్ష్మికమ్మి.
—కట్టు
—గాలు } విఘ్నము.
—పట్టె-మడిచదునుచేయుపలక. రూ. అడ్డ్రమాను. —పాప-శిశువు. —బాస-బులాకి. క్రి. అడ్డకట్టు-1. అడ్డగించు. 2. కట్టవేయు.

అడ్డనము-వి. (అండనము.) కేడెము. రూ. అడ్డణము.

అడ్డము-తె. 1. చూ. అడ్డు. 2. చాటు. 3. తాకట్టు, 4. పూఁట. 5. తిర్యక్కు.

అడ్డవేఁదెము-తె. పాము నడకవంటి గుఱ్ఱపునడక.

అడ్డసారె-తె. పాచిక.

అడ్డాదిడ్డి-తె. అక్రమము.

అడ్డి-తె. అడ్డంకి. రూ. అడ్డు.

అడ్డిగ-తె. 1. స్త్రీలు మెడలోవేసికొనునగ. 2. రూకలోసగము. రూ. అడ్డుగ.

అడ్డు. తె-1. అడ్డగించు. 2. చాటు. కృ. అడ్డు, అడ్డగింత 3. చాయ. సమా. —గట్టు-1. ఆటంకము, 2. గడెమ్రాను. 3. విఘాతము.

అణఁకువ-చూ. అడఁకువ.

అణఁగు-చూ. అడఁగు.

అణక-అంక, ఎద్దు మెడమీఁదికాఁడిని మెడక్రిందికి తెచ్చుకొనుట.

అణి-స. 1. ఇరుసుతుదిచీల. 2. అంచు.

అణిమ-స. 1. అణుత్వము, 2. అష్టసిద్ధులలో నొకటి. (అణువుకంటె తేలికయగుట) రూ. అణిమము.

అణీయము-స. మిక్కిలి చిన్న అణువు.

అణువు-స. *1*. స్వల్పమైనది. *2*. చిఱువడ్లు.

అతఁడు-తె. ఆయన. రూ. ఆతఁడు.

అతకరించు-తె. క్రిందుపఱచు, అతిక్రమించు.

అతగుఁడు-తె. *1*. దుర్బలుఁడు. *2*. బీద. *3*. దీనుఁడు.

అతనుఁడు-స. మన్మథుఁడు. (వ్యు. తనువులేనివాఁడు.)

అతర్కణము-స. *1*. నేరము. *2*. మట్టుమీఱినపని.

అతలకుతలము-తె. *1*. నలుగుట. *2*. చెదరిపోవుట, కలగుండు.

అతలము-స. భూలోకమునకుక్రింది లోకము.

అతి-స. అమితము, అవల అనునర్థములిచ్చు ఉపసర్గము. సమా. —క్రమము-*1*. మీఱుట. *2*. దుర్మార్గగుణము.

—క్రాంతము }
—క్రాంతి } అతిక్రమము.

—గంధము-*1*. గంధకము. *2*. ఎక్కువ వాసనగలది. —దేశము-*1*. బదులు. *2*. రూపనిష్పత్తి. —ముక్తము-పువ్వులగురివెంద. —రథుఁడు-పెక్కు విలుకాండ్రతోఁ బోరెడియోధుఁడు. —రసము-అరిసె. —రూపము-*1*. మిగులసౌందర్యము. *2*. రూపములేనిది. —రేకము-ఆధిక్యము. —రోగము-క్షయ. —లోకుఁడు-*1*. లోకాతీతుఁడు. *2*. మిగుల దొడ్డవాఁడు. —వాదము-కఠినసంభాషణము. —వృష్టి-హానికరమైన ఎక్కువవాన.

—వేలము }
—శయము } పెల్లు.

—సంచయము - పెల్లుగకూడఁబెట్టుట. —సారము - నెత్తురుబంకపడు వ్యాధి. అత్యంతము-మిక్కిలి. అత్యాశ-అధికాశ.

అతిథి-స. *1*. ఇంటికివచ్చినయాచకుఁడు. *2*. విందు.

అతివ-తె. ఆఁడుది.

అతివాసము-వి. (అధివాసరము) శ్రాద్ధదినమునకు ముందుదినముచేయు ఉపవాసము.

అతీతము-స. కడచినది.

అతుకు-తె. *1* అంటించు. *2*. అంటికినతావు, రూ. అదుకు.

అతులము-స. సరిలేనిది. రూ. అతులితము.

అత్త-తె. *1*. మగనితల్లి. *2*. భార్యతల్లి. *3*. పితృసోదరి. *4*. మేనమామభార్య.

అత్తడి-తె. ఆఁడుగుఱ్ఱపు ఋతుకాలము.

అత్తిపత్తి-ముడుఁగుదామర. (తాఁకినముడుచుకొను ఆకులు గలది)

అత్తమిల్లు-తె. *1*. శయనించు. *2*. వ్యాపించు. *3*. ఒదుగు. *4*. (ప్ర.) అస్తమించు.

అత్తము-తె. *1*. అరఁటిగెల. *2*. సమూహము.

అత్తరము-తె. త్వర. రూ. ఆత్రము.

అత్తరు-హిం. సుగంధతైలము. రూ. అత్తరువు.

అత్తలము-తె. ఈఁటె. రూ. అత్తళము.

అత్తి-తె. *1*. మేడిచెట్టు. *2*. (ప్ర) హస్తి.

అత్తు-తె. *1*. కలియు. *2*. తగు. *3*. మైనపుగుడ్డ.

అత్తెము-వి. (హస్తత్రాణము). డేగ కాలిగోళ్లు తగులకుండునట్లు చేతికిఁ గట్టుకొను చర్మము.

అత్తెసరు-తె. (అత్తు+ఎసరు) గంజివారపెట్టక అన్నములో ఇమిడిపోవునట్లు పెట్టెడి ఎసరు.

అత్యయము-స. *1*. అతిక్రమము. *2*. కష్టము. *3*. దుఃఖము. *4*. చేటు.

అదంత్రము-వి. (అతంత్రము) స్వాతంత్ర్యము తప్పినది.

అదటు-తె. గర్వము.

అదనము-తె. అధికము.

అదను-తె. సమయము.

అదభ్రము-స. విస్తారమైనది.

అదరము-వి. (అధరము) క్రింది పెదవి.

అదరు-తె. 1. చలించు. 2. భయపడు. కృ. 3. చలనము. 4. భయము. రూ. అదురు. సమా. గుండె-పెటికి.

అదరులు-తె. నిప్పుకలు, మిణుఁగురులు.

అదలు-తె. 1. చలించు. 2. భయపడు. ప్రే. అదలుచు. కృ. అదలుపు.

అదవ-తె. 1. అద్దె. 2. కోన.

అదవద-తె. 1. కలఁత. 2. చింత. 3. వ్యత్యస్తము.

అదాటు-తె. అకస్మాత్తు.

అదారుఁడు-స. భార్యలేనివాఁడు.

అది-తె. 1. అవస్తువు. 2. ఆమె. రూ. అద్ది.

అదిగో-తె. (అది+కొనుము) కనఁబడుదానిని చూపుట.

అదితి-స. దేవతలతల్లి, కశ్యపుని భార్య.

అదుకు-చూ. అతుకు.

అదుము-తె. అణఁచు. కృ. అదుముడు.

అదురు-చూ. అదరు.

అదువ-తె. 1. అస్థిరము. 2. లోఁకువయగు వాఁడు. రూ. అద్దువ.

అదృశ్యము-స. కనఁబడనిది.

అదృష్టము-స. 1. భాగ్యము. 2. చూడఁబడనిది.

అద్ద-వి. (అర్ధము) సగము. రూ. అద్దము. సమా. —గోడ - వంటయింట మఱుఁగుగానుంచు చిన్నగోడ. అద్దమరేయి-సగమురాతిరి.

అద్దకము-తె. గుడ్డలకు రంగువేయుట.

అద్దము-తె. 1. ముఖము చూచుకొను గాజుబిళ్ల, ముకురము. 2. వి. (అర్ధము) సగము.

అద్ది-చూ. అది.

అద్దికము-తె. కావలి.

అద్దియ-తె. వాడుగ. రూ. అద్దె.

అద్దు-తె. 1. రంగువేయు. 2. తడుపు. కృ. అద్దకము, అద్దుడు.

అద్దువ-చూ. అదువ.

అద్దె-చూ. అద్దియ.

అద్భుతము-స. ఆశ్చర్యము.

అద్రి-స. 1. కొండ. 2. చెట్టు. 3. సూర్యుఁడు.

అద్వయుఁడు-స. సాటిలేని వాఁడు.

అద్వితీయము-స. సాటిలేనిది.

అద్వైతము-స. 1. అభేదము. 2. జీవేశ్వరుల కైక్యము చెప్పెడి మతము.

అధఃకరణము-స. క్రిందు పఱచుట.

అధమము-స. తక్కువైనది. డు. నీచుఁడు. సమా. అధమర్ణుఁడు - అప్పుతీసికొన్నవాఁడు. (అప్పిచ్చినవాఁడు ఉత్తమర్ణుఁడు)

అధరము-స. 1. క్రిందిపెదవి. (వి. అదరము) 2. తక్కువైనది.

అధికము-స. అతిశయము, ఎక్కువ. డు. గొప్పవాఁడు. సమా. — మాసము - చాంద్రమానమున మూఁడేండ్లకొకతూరివచ్చు పదుమూఁడవ నెల.

అధి-స. మీఁద, అధికము అను నర్థములిచ్చు ఉపసర్గము. సమా. — కరణము-ఆధారము. — కరించు - 1. చదువు. 2. అతిశయించు. — కారము - 1. ప్రక్రియ. 2. చెల్లుబడి. 3. దొరతనము. (పుం. అధికారి. స్త్రీ. అధికారిణి.) —కృతుఁడు-అధికారి. — క్రియ-అధికారము. — క్షేపము-1. ఆక్షేపించుట. 2. తిరస్కారము. — గతము- 1. పొందఁబడినది. 2. చదువఁబడినది. — గమము - 1. పొందుట. 2. చదువుట. — జ్యము - ఎక్కుపెట్టినది (విల్లు)

క్రి. అధిగమించు.
—త్యక-కొండమీఁదినేల. —దేవత-రక్షించు దేవత. — పతి-అధికారి. రూ. అధిపుఁడు, అధిభువు. — రాజు-గొప్పరాజు. — రోహణము-ఎక్కుట, ఆరోహణము. (క్రి. అధిరోహించు.) — రోహిణి - నిచ్చెన. — వసించు-నివసించు. — వాసము- 1. గృహము. 2. గృహమును ధూపాదులచేత సంస్కరించుట. — వాసరము - చూ. అతివాసము. — విన్న-మొదటి భార్య. — వేదనము-భార్యయుండఁగా మరల పెండ్లాడుట. — శ్రయణి-శ్రౌయ్యి. — ష్ఠానము- 1. ఆక్రమించుట. 2. నివసించుట. 3. అధికారము. అధిష్ఠాత. 1. అధిష్ఠించువాఁడు. 2. ముఖ్యుఁడు. అధిష్ఠానదేవత — అధిదేవత. క్రి. అధిష్ఠించు.

అధీతము-చదువఁబడినది. (పుం. అధీతి.)
అధీనము-ఆయత్తము, స్వాధీనము.
అధీశుఁడు-(అధి + ఈశుఁడు) రాజు.

అధునాతనము-స. ఇప్పటికాలమునకుసంబంధించినది

అధోక్షజుఁడు-స. విష్ణువు. (వ్యు. ఇంద్రియములనణఁచుకొని పుట్టినవాఁడు.)

అధోగతి-స. 1. తక్కువగతి. 2. నాశము.

అధోభువనము-స. పాతాళము.

అధోముఖము-స. దిగుముఖము గలది.

అధ్యక్షుఁడు-స. 1. అధికారి. 2. ప్రత్యక్షమైనవాఁడు. క్రి. అధ్యక్షించు.

అధ్యయనము-స. గురుముఖమున వేదము చదువుట. రూ. అధ్యాయనము. క్రి. అధ్యయనించు.

అధ్యవసాయము-స. 1. ఉత్సాహము. 2. పూనిక. 3. శ్రద్ధ.

అధ్యాత్మము-స. 1. జ్ఞానము. 2. ఆత్మసంబంధమైనది.

అధ్యాపకుఁడు-స. వేదమును చదివించువాఁడు.

అధ్యాపనము-స. వేదము చదివించుట. క్రి. అధ్యాపించు.

అధ్యాయము-స. గ్రంథమందొక భాగము.

అధ్యాసనము-స. ఆక్రమించుట.

అధ్యాహవనికము-స. అరణము.

అధ్యాహారము-స. అర్థముకొఱకు లేనిపదములను తెచ్చుకొనుట, లోపించినది.

అధ్యూఢ-స. మొదటి భార్య.

అధ్యేత-స. చదువువాఁడు, విద్యార్థి.

అధ్వము-స. 1. దారి. 2. కాలము. సమా. —గుఁడు.-దారి నడచువాఁడు. రూ. అధ్వనీనుఁడు, అధ్వన్యుఁడు.

అధ్వరము-స. యాగము.

అధ్వర్యుఁడు-స. యాగమందు యజుర్వేద తంత్రము నడపువాఁడు. రూ. అధ్వర్యువు.

అధ్వానము-స. 1. అమార్గము. 2. పాడు.

అన-తె. 1. అన్న. 2. ఆనకట్ట. 3. లేఁగొమ్మ.

అనంగము-స. 1. ఆకాశము. 2. హృదయము. డు. మన్మథుఁడు.

అనంత-స. 1. భూమి. 2. పార్వతి. 3. గణిక.

అనంతము-స. 1. మేరలేనిది. 2. ఆకాశము. డు. 1. శేషుఁడు. 2. విష్ణువు. 3. తుదలేనివాఁడు. సమా.—శయనుఁడు-విష్ణువు. —విజయము-1. ధర్మరాజు శంఖము. 2. లెక్కకు మీఱిన జయములుకలది.

అనంతరము-స. పిమ్మట.

అనఁగు-తె. కలయు.

అనఁటి-తె. అరఁటి. చూ. అంటి.

అనకట్టు-తె. నీరుమరలించుటకు ఏటికికట్టు అడ్డకట్టు. రూ. ఆనకట్టు.

అనఘము-స. అఘములేనిది. డు. నిర్దోషి.

అనడ్వాహము-స. ఎద్దు. (వ్యు. బండిని వహించునది)

అనతి-స. కొంచెమైన.

అనద-వి. (అనాధ) 1. విధవ. 2. అల్పుఁడు. 3. దిక్కులేనివాఁడు.

అనన్యజుఁడు-స. మన్మథుఁడు. (వ్యు. మనసు కంటె అన్యస్థలమందు పుట్టనివాఁడు)

అనన్యము-స. ఇతరముకానిది. సమా. అనన్యాదృశము-అసమానము. రూ. అనన్యాదృశ్యము.

అనన్వయము-స. అన్వయము లేనిది.

అనపత్యము-స. సంతానములేమి. డు. బిడ్డలులేనివాఁడు.

అనయము-తె. 1. అత్యంతము. 2. అవశ్యము. 3. ఎల్లప్పుడు. 4. మఱిమఱి.

అనయము-స. 1. అశుభము. 2. నీతికానిది. 3. ఆపద.

అనరు-తె. సంకటము.

అనరులు-తె. జీవస్థానము, మర్మము,

అనర్గళము-స. అడ్డులేనిది.

అనర్ఘము-స. వెలలేనిది, అమూల్యము.

అనర్థము-స. 1. కీడు. 2. అర్థములేనిది.

అనర్హము-స. అర్హము కానిది.

అనలము-స. 1. అగ్ని. 2. ఉత్పాతము. డు. 1. అగ్నిదేవుఁడు. 2. ఒక వసువు.

అనవటిల్లు-తె. 1. అన్నము పక్వమైచల్లారు. 2. 2. ఉమ్మగిల్లు.

అనవద్యము-స. 1. అనాద్యము. 2. లోపము లేనిది.

అనవరతము-స. 1. ఎల్లప్పుడు. 2. ఎడతెగనిది. రూ. అనారతము.

అనవసరము-స. అవసరములేమి.

అనసూయ-స. 1. అసూయలేమి. 2. అత్రిమునిభార్య.

అనాగతము-స. భవిష్యత్కార్యము.

అనాచారము-స. ఆచారములేమి.

అనాది-స. 1. ఆదిలేనిది. 2. నిత్యమైనది.

అనాథ-స. నాథుఁడులేనిది, దిక్కులేనిది.

అనామయము-స. ఆమయములేమి, ఆరోగ్యము.

అనామిక-స. చిటికెనవ్రేలికి ప్రక్కవేలు.

అనాయాసము-స. ఆయాసములేమి.

అనారతము-చూ. అనవరతము.

అనావృష్టి-స. వఱపు, వానలేమి.

అనాస-తె. మొగిలిపనస.

అనాహతము-స. చలువచేయనిది, కోరికము.

అని-తె. 1. యుద్ధము. 2. అల్లిక మొదలు.

అనికి-తె. 1. మూతివెడల్పుగలకుండ. 2. అల్లిక.

అనిఘవు-స. నల్లచెఱకు.

అనిత్యము-స. నిత్యముకానిది.

అనిమిషము-స. (వ్యు. ఱెప్పపాటులేనిది) చేఁప. డు. వేలుపు.

అనిరుద్ధుఁడు-స. 1. అడ్డగింపఁబడనివాఁడు. 2. ప్రద్యుమ్నునికొడుకు.

అనిలము-స. గాలి. డు. 1. వాయుదేవుఁడు 2. ఒక వసువు. (వ్యు. ఇతనిచే బ్రదుకుదురు)

అనివార్యము-స. నివార్యముకానిది.

అనిశము-స. అనవరతము.

అనిష్టము-స. (న+ఇష్టము) ఇష్టముకానిది.

అనీకము-స. 1. యుద్ధము. 2. సేన. (వ్యు. ఏర్పఱింపరానిది)

అనీకిని-స. 2187 రథములు, అన్నియేనుఁగులు, 6561 గుఱ్ఱములు, 10935 కాల్బలముగలసేన.

అను-తె. చెప్పు, వచించు.

అను-స. పిమ్మట, వెనుక, ఒకటి తరువాత అనునర్థములనిచ్చు ఉపసర్గ. సమా. —కంప-దయ. రూ. అనుకంపనము. —కరణము-ఒకరు చేయునట్లు చేయుట. క్రి. అనుకరించు. —కారము-పోలిక. రూ. అనుకృతి. —కారి-పోలునది. —కూలము-1. ఇష్టము. 2. అనువు. క్రి. అనుకూలించు. (వ్య. ప్రతికూలము) —క్రమణిక-విషయసూచిక. —క్రమము-ఒకటి వెంబడినొకటి. —క్రోశము-కనికరము. —క్షణము-ప్రతిక్షణము. —గమనము-వెంబడించుట. రూ. అనుగతి. క్రి. అనుగమించు. —గుణము-తగినది. —గ్రహము-1. కరుణ. 2. ఏలుకొనుట, క్రి. అనుగ్రహించు. —చరుఁడు-1. సహాయుఁడు. 2. దాసుఁడు. —జన్ముఁడు-తమ్ముఁడు. రూ. అనుజుఁడు. —జాత-చెల్లెలు. —జీవి-సేవకుఁడు. అనుజ్ఞ-ముదల, ఉత్తరువు, రూ. ఆజ్ఞ. అనుజ్ఞానము. —జ్ఞాతుఁడు-ఆజ్ఞాపింపఁబడినవాఁడు. —తాపము-పశ్చాత్తాపము. —దినము-ప్రతిదినము. —నయము-1. ఊఱట. 2. వేఁడికొనుట. 3. మర్యాదచేయుట. క్రి. అనునయించు. —నీతుఁడు-ఊఱడింపఁబడినవాఁడు. —పదము-అడపదడప, అప్పుడప్పుడు. —పల్లవి-పాటయందు రెండవగీత. —పానము 1. మందుతోచేర్చిపుచ్చుకొనునది. 2. అన్నముతోఁగూడ తినుకూర మొదలగునది. —అనుబంధము-1. అనువర్తనము. 2. తప్పు బయలుపఱచుట. 3. చుట్టఱికము. —భవము-కుడుపు. క్రి. అనుభవించు. —భావము-1. నిశ్చయము. 2. అనురూపము. 3. ప్రభావము. —భావ్యము-అనుభవింపఁదగినది. —భుక్తము-అనుభవింపఁబడినది. రూ. అనుభూతము.—భుక్తి-అనుభవము. రూ. అనుభూతి, అనుభోగము. —మతము-సమ్మతింపఁబడినది. —మతి 1. సమ్మతి. 2. ఒకకళతక్కువైన చంద్రుఁడుగలపున్నమ. క్రి. అనుమతించు. —మరణము - సహగమనము. —మానము-1. సందేహము. 2. ఊహ. క్రి. అనుమానించు. —మేయము - ఊహింపఁదగినది. —మోదము-1. సంతోషము. 2. అంగీకారము. క్రి. అనుమోదించు. —యాయి-వెంబడించువాఁడు. —రక్తము-ప్రేమకలది. దు. ప్రియుఁడు. స్త్రీ. అనురక్త.

—రక్తి
—రాగము } ప్రేమ.

—రూపము-తగినది, అనుగుణము. —రోధము-అనువర్తించుట. రూ. అనురోధనము. —లాపము-మాటిమాటికి చెప్పెడుమాట. —లేపనము-పూఁత. —లోమము-ఆరోహణక్రమముగలది. (వ్య. విలోమము) —అనువదించు-ఒకరు చెప్పినది మరలచెప్పు. —వర్తనము-అనుసరించినడచుట. క్రి. అనువర్తించు. —వాదము-అనువదించుట. —శాసనము-ఆజ్ఞ. క్రి. అనుశాసించు. —షంగము-1. చేరిక. 2. దయ. —ష్ఠానము-1. ఆచారము. 2. నడవడి. 3. వాడుక. క్రి. అనుష్ఠించు. —సంధానము-1. కూర్పు. 2. మోక్షసంబంధ గ్రంథములఁ జదువుట. క్రి. అనుసంధించు. —సరణము-1. చేరుట. 2. వెంబడించుట. రూ. అనుసారము. క్రి. అనుసరించు.—సారి-అనుసరించువాఁడు. —స్యూతము-ఎడతెగనిది.

అనుఁగు-తె. 1. ముఖ్యుఁడు. 2. చెలికాఁడు. 3. మొదటిది. 4. రమ్యము. సమా. —కత్తె-చెలికత్తె. —కాఁడు-చెలికాఁడు.

అనుకు-తె. ముద్దగాక పలుచనైనది.

అనుగలము-వి. (అనుకూలము) 1. సహాయము 2. సమానము,

అనుచితము-స. ఉచితముకానిది, అనర్హము.

అనుచు-తె. 1. పంపు. 2. ఆజ్ఞాపించు. రూ. అంచు, అన్చు, అనుపు, అంపు, పంచు, పనుచు.

పంపు. కృ. అనుపు.

అను త్తమము-స. *1*. మిక్కిలి ఉత్తమము. *2*. ఉత్తమము కానిది.

అను త్తరము-స. *1*. ఉత్తరములేనిది. *2*. ఉత్తరము కానిది.

అనుపమ-స. *1*. ఉపమలేనిది. రూ. అనుపమము. *2*. నైరృతిదిక్కునందలి కుముదమను దిగ్గజము యొక్క భార్య.

అనుపరి-తె. (అనుపు+అరి) సుంకరి.

అనుపు-తె. *1*. ఉపాయము. *2*. యుక్తము. *3*. అనుకూలము. *4*. అవకాశము. *5*. విధము. క్రి. —చేయు-సిద్ధముచేయు. — పడు - అనుకూలపడు.

అనుసు-తె. అంచునవేయు ఇనుపకడియము.

అనుస్వారము-స. సున్న, బిందువు.

అనూచానము-స. వినయము. డు-*1*. సాంగముగా వేదాధ్యయనముచేసిన విప్రుఁడు. *2*. వినయము గలవాఁడు. *3*. విచక్షణుఁడు.

అనూఢ-స. పెండ్లికానిపడుచు.

అనూనము-స. *1*. అంతయు. *2*. వెలితిలేనిది.

అనూరుఁడు-స. గరుత్మంతుని అన్న.(వ్యు. తొడలు లేనివాఁడు.)

అనృతము-స. (న+ఋతము) *1*. అసత్యము. *2*. కృషి.

అనేకపము-స. ఏనుఁగు. (వ్యు. ఒకటికంటెనెక్కువ యవయవములతో నీరుత్రాగునది)

అనేకము-స.(న+ఏకము)పెక్కు. రూ. నైకము.

అనోకహము-స. చెట్టు. (వ్యు. బండిగమనమును ఆఁపునది)

అన్న-తె. అగ్రజుఁడు. చూ. అన.

అన్నము-స. వంటకము.

అన్ని-తె. సమస్తము.

అన్ను-తె. *1*.మత్తు. *2*. స్త్రీ. క్రి. అన్నుకొను-మత్తుగొను.

అన్నువ-తె. *1*. అల్పము. *2*. స్త్రీ.

అన్నువు-తె. ఒడలెఱుఁగమి.

అన్నెము-వి. *1*. (అన్యము) ఇతరము. *2*. (అన్యాయము) అధర్మము. సమా. —కాఁడు-అన్యాయకారి. (స్త్రీ) అన్నెకారి.

అన్యథా-స. వేఱువిధముగా.

అన్యము-స. *1*. వేఱు. *2*. సరిలేనిది. *3*. డు-ఇతరుఁడు.

అన్యోన్యము-స. (అన్యః+అన్యము)పరస్పరము.

అన్వయము-స. *1*. కులము. రూ. అన్వవాయము. *2*. పొందిక.

అన్వర్థము-స. సార్థకము, పొసఁగిన అర్థము కలది.

అన్వితము-స. కూడుకొన్నది. రూ. అన్వీతము.

అన్వేషణ-స. వెదకుట. రూ. అన్వేషణము. క్రి. అన్వేషించు.

అన్వేష్ట-స. వెదకువాఁడు

అప-తె. *1* తండ్రి. *2*.తల్లి *3*. అక్క. రూ. అప్ప.

అప-స. విరుద్ధార్థమునిచ్చు ఉపసర్గ.—కరించు-హాని చేయు. —కర్షము-అకర్షణము. రూ. అపకృష్టి. —కారము-కీడు. రూ. అపకృతి. —కీర్తి-చెడు పేరు. (ఇష్లే అపఖ్యాతి, అపప్రథ, అపయశము. మొ.) —కృష్టము - అధమము. —క్రమము-క్రమభంగము. —క్రోశము-తిట్టు. —గతము-పోయినది. —ఘనము-*1*. శరీరము. *2*. అవయవము. —చయము-*1*. తక్కువ. *2*. హాని. *3*. నష్టము. *4*. పువ్వులను గోయుట. క్రి. అపచయించు. —చారము-*1*. పెద్దలయెడ జేసిన తప్పు. *2*. లోపము. క్రి. అపచరించు —జయము-పరాజయము, ఓడిపోవుట. —దిశ

ము-విదిక్కు. —దేవత-పిశాచము.—దేశము- 1. నెపము. 2. నిమిత్తము. 3. కపటము.— నయము-1. కీడు. 2. తొలఁగించుట. క్రి. అపనయించు. —నింద-వృథాదూషణము. —నోదము-తొలఁగించుట. —ప్రదానము-లంచము. —భ్రంశము-అపశబ్దము.—మార్గము-1.తప్పుత్రోవ. 2. ప్రక్కత్రోవ. —మృత్యువు - అకస్మాత్తుగాఁ గలిగిన చావు, గండము. —రూపము - వికారరూపము. —లాపము - మఱుఁగుమాట. —వర్గము-మోక్షము. —వాదము-దూఱు. —వారణము-మఱుఁగు. క్రి. అపవారించు. —వేళ-అసమయము. —శబ్దము-వ్యాకరణ విరుద్ధపదము. —సరము-తొలఁగుట. రూ. అపసారము. క్రి. అపసరిల్లు. —సర్జనము-1. విడుపు. 2. ఈవి. —సవ్యము-1. ప్రతికూలము. 2. కుడిభాగము. (వ్యు. సవ్యము)—స్మారము- 1. దుఃఖాదులచే ఒడలుమఱచుట. 2. మతిభ్రమించురోగము. రూ. అపస్మృతి.—స్వరము-క్రమముతప్పిన శబ్దము .—హము-చెఱచునది. —హరణము-1. మోసగించికొనిపోవుట. రూ. అపహృతి. క్రి. అపహరించు. —హర్త-అపహరించువాఁడు. క్రి. —హసించు.1. గేలిసేయు. 2. నవ్వు.—హాసము-గేలి. రూ. అపహాస్యము.—హృతము - అపహరింపఁబడినది. అపాంగము-1. కడకన్ను. 2. అంగహీనము. అపానము -(అప+అనము) 1. ముడ్డి. 2. ముడ్డిగాలి. అపార్థము - తప్పర్థము. అపేక్ష-(అప+ఈక్ష) కోరిక. క్రి. అపేక్షించు. అపేతము-తొలఁగినది. (వ్యు. ఉపేతము.) అపోహము-(అప+ఊహ) లేనిది ఊహించుట.

అపక-తె. చూ. అగప.

అపటి- స. తెర.

అపటువు- స. 1. బాలుఁడు. 2. తెవులుగొంటు.

అపత్యము— స. 1. బిడ్డ. 2. సంతానము.

అపథము- స. తప్పుత్రోవ.

అపథ్యము—స. తినరానిది, తగనిది.

అపదూఱు-తె. వట్టినింద.

అపనమ్మిక-తె. నమ్మికలేమి.

అపనెపము-తె. వట్టినెపము.

అపపాడి-తె. అన్యాయము.

అపరంజి-తె. మేలిబంగారము, కుందనము.

అపరము-స. 1. ఇతరము. 2. క్రిందిది. 3. మీఁదిది. సమా. —గిరి-అస్తాద్రి.—క్రియ-చచ్చినవారికై చేయు కర్మము. —దిక్కు-పడమటిదిక్కు. —నామము-రెండవపేరు. —పక్షము-బహుళపక్షము.—భాగము-వెనుకటిది. అపరాంగము-వీఁపుతట్టు దేహము. అపరాహ్ణము-పగలు మూఁడు భాగములు చేయఁగా కడపటిభాగము.

అపరాతిరి-తె. అర్ధరాత్రము.

అపరాలు-తె. 1.అపరకర్మము. 2.కాయధాన్యము.

అపర్ణ-స. పార్వతి. (వ్యు. తపస్సుచేయునపుడు ఆకులు సైతము తినకుండినది)

అపవిత్రము-స. పరిశుద్ధముకానిది.

అపశదుఁడు-స. నీచుఁడు.

అపాంపతి-స. సముద్రుఁడు. (వ్యు. జలములకు నాథుఁడు)

అపాత్రము-స. అయోగ్యము.

అపాయము-స. (అప+అయము) హాని.

అపారము-స. 1. ఈవలిదరి. 2. దరిలేనిది.

అపిధానము-స. మఱుఁగు. రూ. పిధానము.

అపినద్ధము-స. కట్టఁబడినది (వస్త్రము).

అపుడు-తె. (అ+ప్రొద్దు) ఆ సమయము.రూ. అప్పుడు, అప్డు.

అపురూపము-వి. (అపూర్వము) అరుదు.

అపూపము-స. పిండివంట. రూ. పూపము.

అపూర్వము-చూ. అపురూపము.

అపోసానము-వి. (ఆపోశనము) భోజనమప్పుడు అఱచేత నీళ్లుంచుకొని మంత్రపూర్వకముగా పుచ్చుకొనుట. రూ. ఆపొసనము.

అప్డు-చూ. అపుడు.

అప్ప-చూ. అప.

అప్పగించు-తె. ఒప్పగించు. కృ. అప్పగింత. చూ. అప్పన.

అప్పచి-తె. అపూపము. రూ. అప్పచ్చి.

అప్పటము-తె. కలపడములేనిది, అచ్చము.

అప్పటి-తె. మరల.

అప్పడము-వి. (అర్పటము) ఉద్దిపిండితోఁ జేసిన భక్ష్యము. రూ. అప్పళము.

అప్పతి-స. (అప్+పతి) వరుణుఁడు.

అప్పన-వి. (అర్పణము) *1*. అప్పగించుట. *2*. ఆజ్ఞ. *3*. కప్పము. *4*. కానుక. రూ. అప్పనము. క్రి. అప్పగించు.

అప్పము-తె. అవిపట్టిన దోసె. అట్టు.

అప్పళము-వి. *1*. చూ. అప్పడము. *2*. (ఆస్ఫాలనము) భుజములుతట్టుట. క్రి. అప్పళించు. *1*. యత్నించు. *2*. చఱచు, *3*. కప్పు, *4*. తుడుచు. *5*. గ్రహించు. *6*. ఆక్రమించు. *7*. తాఁకు. కృ. అప్పళింత.

అప్పసము-తె. సతతము.

అప్పు-తె. ఋణము.

అప్పు-స. జలము.

అప్పుడు-చూ. అపుడు.

అప్రతిష్ఠ-స. అగౌరవము.

అప్రదక్షిణము-స. ఎడమప్రక్కగా చుట్టివచ్చుట. (వ్యు. ప్రదక్షిణము)

అప్రమేయము-స. మితిచెప్పఁదగనిది.

అప్సరస-స. దేవవేశ్య. (వి. అచ్చర)

అబందర-తె. పాడైనది.

అబక-చూ. అగప.

అబద్ధము-స. *1*. పొసఁగనిమాట. *2*. అసత్యము.

అబల-స. స్త్రీ. (వ్యు. బలములేనిది)

అబ్జము-స. *1*. తామర. *2*. ఉప్పు. *3*. శంఖము. (వ్యు. నీటఁబుట్టినది) *4*. డు-చంద్రుఁడు. సమా. —జుఁడు-బ్రహ్మ. (ఇట్లే అబ్జయోని. మొ.) —బాంధవుఁడు - సూర్యుఁడు. (ఇట్లే అబ్జమిత్రుఁడు. మొ.) అబ్జారి - చంద్రుఁడు. (ఇట్లే అబ్జవైరి. మొ.)

అబ్దము-స. *1*. సంవత్సరము. *2*. అద్దము. *3*. మేఘము. (వ్యు. నీటినిచ్చునది)

అబ్ధి-స. సముద్రము. (వ్యు. జలమును ధరించునది) సమా. —కఫము-నురుగు. —జ-లక్ష్మి. —పల్లవము-పగడము. — మేఖల-భూమి.

అబ్బ-తె. *1*. తండ్రి. *2*. దుఃఖాదులఁ దెలుపునది.

అబ్బరము-తె. అపారము.

అబ్బాటు-తె. *1*. జనసమ్మర్దముచేఁ గలుగు కాఁక. *2*. ఆకస్మికము. రూ. డబ్బాటు.

అబ్బాలాడు-తె. తడఁబడు.

అబ్బు-తె. దొరకు.

అబ్బుకొను-తె. కౌఁగిలించు.

అబ్బురము-వి. (అపూర్వము) ఆశ్చర్యము. రూ. అబ్రము. క్రి. అబ్బురపడు.

అబ్బెసము-వి. (అభ్యాసము) అలవాటు.

అబ్రహ్మణ్యము-స. చంపఁదగను అనెడిమాట.

అబ్రాశి-స. (అప్+రాశి) సముద్రము.

అభము శుభము-స. శుభాశుభములు.

అభయము-స. *1*. భయములేమి. *2*. శరణము.

అభవుఁడు-స. శివుఁడు. (వ్యు. పుట్టుకలేనివాఁడు)

అభావము-స. *1*. లేమి. *2*. చావు.

అభి-స. ఒక ఉపసర్గము. సమా. —ఖ్య-*1*. పేరు. *2*. కీర్తి.—గతము-పొందఁబడినది. —గమనము - ఎదురుగాఁ బోవుట. —ఘాతము-దెబ్బ. —ఘారము-నెయ్యిపోయుట. క్రి. అభిఘరించు. —చారము-మారణకర్మము, పంపు. —జనము-*1*. పుట్టినచోటు. *2*. కులము. *3*. పొగడ్త. —జాతుఁడు-*1*. మంచి కులమునఁ బుట్టినవాఁడు. *2*. చదువరి.—జిత్తు-*1*. పగలు పదునాల్గు గడియలపై రెండుగడియలకాలము. *2*. ఒక నక్షత్రము. —జ్ఞానము-గుఱుతు. —జ్ఞుఁడు-తెలివిగలవాఁడు. —ధానము-పేరు. రూ. అభిధేయము. —నందనము-*1*. సంతోషించుట. *2*. పొగడుట. క్రి. అభినందించు. —నయము-అంగన్యాసాదులచే అర్థము తెలియఁజేయుట. క్రి. అభినయించు.—నవము-క్రొత్తది. —నివేశము-చొరవ. —ప్రాయము-తలఁపు. —మంత్రణము-పిలుపు. క్రి. అభిమంత్రించు. —మతము-సమ్మతము. —మానము-*1*. గర్వము. *2*. అజ్ఞానము. క్రి. అభిమానించు. —యోగము-*1*. పూనిక. *2*. వ్యాజ్యము. —రతి-అపేక్ష. —రామము-మనోహరము. —రుచి-మిక్కిలియిష్టము. —లాష-కోరిక. రూ. అభిలాషము. క్రి. అభిలషించు. —వాదనము-గోత్రనామములుచెప్పి పాదములు సోక మ్రొక్కుట. —వృద్ధి-పెంపు. —షేకము-స్నానము. క్రి.అభిసరించు-ప్రియునొకరినొకరుద్దేశించు. అభీప్సితము-కోరిక. (ఇష్టే అభీష్టము-మొ.)

అభ్యంగము } *1*. తలంటు. *2*. తైలము.
అభ్యంజనము }

అభ్యంతరము-*1*. అన్నిటికి నడిమిచోటు. *2*. ఆలస్యము. *3*.విఘ్నము. అభ్యాగతుఁడు-భోజనవేళకువచ్చిన అతిథి. అభ్యుత్థానము-ఎదురుగాపోవ లేచుట. అభ్యుదయము-*1*. శుభోదయము. *2*. కొన్న్ప.

అభిని-హిం. నల్లమందు, అహిఫేనము.

అభీకుఁడు-స. నిర్భయుఁడు. రూ. అభీరుఁడు.

అభూతము-స. లేనిది.

అభేదము-స. భేదములేమి.

అభ్యాసము-స. చూ. అభ్యసనము. *1*.అలవాటు.*2*. సమీపము.

అభ్రకము-స. *1*. గనులలోఁ బుట్టు తెల్లనిరేకు. *2*. మేఘము.

అభ్రము-*1*. ఆకాశము. (వ్యు.చలింపనిది) సమా. అభ్రంకషము-ఆకాశమునొరయునది.—గము-పక్షి. —మణి-సూర్యుఁడు.

అభ్రమువు-స.తూర్పునసుండు ఐరావతమను దిగ్గజము యొక్క భార్య.

అమ-వి. (అంబ) *1*. తల్లి. *2*. పూజ్యురాలు. రూ. అమ్మ.

అమంగళము-స. అశుభము.

అమడ-వి. (యమళ) జంట.

అమయు-తె. ఉపయుక్తమగు.

అమరము-తె. ఇనామునేల. రూ. అమరకము.

అమరావతి-స. ఇంద్రుని పట్టణము.

అమరిక-తె. *1*. పొందిక. *2*. అందము.

అమరు-తె. *1*. ఒప్పు. *2*. కుదురు. *3*. సిద్ధమగు. (ప్రే. అమరుచు.)

అమరుఁడు-స. వేలుపు. (వ్యు. చావులేనివాఁడు)

అమర్త్యుఁడు-స. వేలుపు. (వ్యు. చూ. పై.)

అమర్షము-స. 1. కోపము. 2. ఓర్వలేమి. రూ. ఆమర్షము.

అమలము-స. 1. నిర్మలము. 2. అభ్రకము.

అమవస-వి. (అమావాస్య) చంద్రుఁడు ప్రకాశింపని దినము. రూ. అమాస.

అమాంతము-తె 1. చిల్లరబేరము. 2. అకస్మాత్తు.

అమాత్యుఁడు-స. మంత్రి.

అమానుషము-స. మనుష్యశక్తికి మిఱినది.

అమావాస్య-చూ. అమవస.

అమిణీ-హిం. వెట్టి, కూలిలేమి.

అమితము-స. విస్తారము.

అమూల్యము-స. వెలలేనిది.

అమృతము-స. 1. నీరు. 2. సుధ, పాలకడలి వెన్న. 3. పాలు. 4. మోక్షము. సమా. —కరుఁడు - చంద్రుఁడు. (ఇట్లే అమృతాంశువు. మొ.) అమృతాంధసుఁడు - వేలుపు.

అమేధ్యము-స. 1. మలము. 2. పవిత్రముకానిది.

అమేయము-స. అపరిమితము.

అమోఘము-స. వ్యర్థముకానిది.

అమ్మ-తె. 1. చూ. అమ. 2. ఆశ్చర్యవాచకము.

అమ్మకచెల్ల-తె. ఔరా. రూ. అమ్మచెల్ల, అమ్మక్క.

అమ్మకము-తె. విక్రయము. రూ. అమ్మడు.

అమ్మవారు-తె. 1. పూజ్యస్త్రీ. 2. స్త్రీదేవత. 3. స్ఫోటకము.

అమ్మాయి-తె. (అమ్మ+అయి) బాలిక. రూ. అమ్మి.

అమ్మిక-వి. (అంబిక) పార్వతి.

అమ్ము-తె. విక్రయించు. కృ. అమ్మకము, అమ్మడు. వి. (అంబకము) బాణము. రూ. అంబు. సమా. అంపకాఁడు-1. విలుకాఁడు, 2. గుఱితప్పనివాఁడు. అంపకోల-బాణము. అంపగఱి-బాణము మొదటకట్టిన యీఁక. అంపఱ-(అమ్ము+పఱ) బాణసమూహము.

అమ్లము-స. 1. పులుపు. 2. పుల్లనిది.

అయ-తె. 1. తండ్రి. 2. పూజ్యుఁడు. రూ. అయ్య. సమా.—గారు-ఆచార్యుఁడు.

అయనము-స. 1. మార్గము. 2. సూర్యుని దక్షిణోత్తరదిశలపోక.

అయము-స. 1. శుభకర్మము, మేలుకలిగించుపని. 2. ఇనుము.

అయస్సు-స. ఇనుము. రూ. అయము. సమా. అయస్కాంతము-సూదంటురాయి. అయోమయము-1. ఇనుముది. 2. కఠినము. 3. ముందువెనుకలు తోఁపమి. అయోమార్గము-ఇనుపదారి. అయోముఖము-రోఁకలి.

అయారె-తె. ఔరా. రూ. అయ్యరె, అయ్యారె.

అయుతము-స. 1. పదివేలు. 2. కూడుకొననిది.

అయో-తె. దుఃఖపరితాపసూచకము. రూ. అయ్యో.

అయోగము-స. ఎడఁబాటు.

అయోనిజుఁడు-స. కడుపునఁబుట్టనివాఁడు. (స్త్రీ) అయోనిజ.

అయ్య-చూ. అయ.

అయ్యో-చూ. అయో.

అర-వి. (అర్ధము) సగము. రూ. అఱ.

అఱ-తె. 1. సగము. 2. కొఱఁత. 3. కీడు. 4. చింపి. సమా. —కాలు-పాదము క్రిందిభాగము. —గొఱ-న్యూనత, తక్కువ. —చట్ట-1. సగముచేతులుగల చొక్కాయ. 2. పొడవు తక్కువైన షరాయి. —జాతి-1. తక్కువజాతి. 2. దుష్టుఁడు. —పది-అయిదు. —పొఱఁడు-1. పొట్టివాఁడు. 2. అఱిగినమాను. క్రి. అఱవడు-

1.సగముచెల్లు. 2. సగమునిండు. 3.సగమగు. అరవిరి-సగమువిరిసినమొగ్గ. అరసంజ-ప్రదోష కాలము. అరసావు-మూర్ఛ.

అరక-తె. 1. మూఁపు. 2. సిద్ధపఱచినమడక. రూ. అఱక.

అఱక-చూ. పై.

అఱకము-తె. అజీర్ణము.

అరకాఁడు-తె.(అరక+కాఁడు) పైరుపెట్టువాఁడు.

అరగడము-తె. వృద్ధి.

అరగలి-తె. సందేహము. క్రి. అరగలిగొను.

అరగూఁడు-తె. గోడలో నేర్పఱచినగూఁడు.

అఱగొడ్డియము-తె. దుంపగము. రూ. అఱగొడ్డెము, అరగొట్టెము.

అఱచు-తె. 1. పిలపించు. 2. శబ్దముచేయు. 3. రోదనము చేయు. కృ. అఱపు.

అరడ-తె. చిన్నతెప్ప.

అఱడా-తె. 1. జడకుచ్చుమీఁది పూస. 2. స్త్రీలు మెడను గట్టుకొను పెద్దపూస. 3. పల్లకివెదురు కొనను తగిలించు సింహతలాటపు తేకు. 4. స్తంభపుబోదిక్రిందిచక్రము. రూ. అఱడు.

అరణము-వి. (హరణము) సారె.

అరణి-స. రాఁచి నిప్పు పుట్టించు జమ్మికొయ్య.

అరణ్యము-స.అడవి. (వ్యు.మృగాదులతిరుగునది)

అరత్ని-స. చిటికెనవ్రేలుచాఁచిన మూర.

అరదండ-తె. సంకెల, చేతిసంకెల. (కాలిసంకెల అడిదండ)

అరదము-వి. (రథము) తేరు.

అరదేసి-తె. సమీపదేశస్థుఁడు. (దూరదేశస్థుఁడు, పరదేశి.)

అరప-తె. మంచె.

అరపమీసలు-తె. నరసినమీసములు.

అఱపు-తె. 1. కూఁత. 2. రోదనము.

అరమర-తె. సందేహము. రూ. అఱమర, అరమరిక, అఱమరిక.

అరయిక-తె. అరయుట.

అరయు-తె. 1. విచారించు. 2. పరిశీలించు. 3. వెదకు. కృ. అరయిక.

అరవ-తె. పర్వతమార్గము, కనుమ.

అఱవ-తె. 1. సాధువుకానియావు. (రూ. నఱవ) 2.దుష్టుఁడు. 3.దుష్టము.4.ద్రవిడదేశస్థుఁడు. (స్త్రీ. అఱవత.) 5. ద్రవిడభాష.

అరవడి-తె. ఋణము.

అఱవము-తె. ద్రవిడభాష. రూ. అఱవ.

అరవఱలు-తె. 1. ఎండినవి. 2. చిన్న తునుకలు. రూ. అఱవఱలు.

అరవరి-తె. అప్పులకాఁపు.

అరవాయి-తె. 1. అధైర్యము. 2.సంకోచము. 3. కొఱఁత.

అరవిందము-స. తామర.

అరవుడు-తె. తునుక.

అరసము-వి. (హర్షము) సంతోషము. రూ. అరుసము.

అరాతి-స. శత్రువు. (వ్యు. సంహరించువాఁడు) రూ. ఆరాతి.

అరాళము-స. వంకరైనది.

అరి-తె. 1.కప్పము. క్రి. అరివెట్టు. 2. వింటినారి. క్రి. అరివోయు.సమా.—కాఁపు-కప్పము కట్టువాఁడు. స. శత్రువు. (అరిషడ్వర్గము. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు.)

అరిందముఁడు-స. శత్రువుల నణఁచువాఁడు.

అరికట్టు-తె. 1. అడ్డగించు. 2. చుట్టు.

అరిగ-తె. కేడెము. రూ. అరిగె.

అరిగాఁపు-తె. 1. కట్టుకావలి. 2. కనిపెట్టుకొనిపడి యుండుట.

అరిగొను-తె. అడ్డపడు.

అరిగోలు-తె. తెప్ప.

అరిణ-తె. తాటిదోనె.

అరితి-తె. ప్రేమ.

అరిత్రము-స. 1. చుక్కాను. 2. పడవనడపు తెడ్డు. (వ్యు. పడవను నడపునది)

అరిదళము-వి. (హరితాళము) పసుపురంగుగల ఖనిజము. రూ. హరిదళము.

అరిది-తె. 1. అశక్యము. 2. దుర్లభము.

అఱిముఱి-తె. 1. కలఁత. 2. తొందరపాటు.

అఱిమెన-తె. పెండ్లిలోనుంచు బచ్చెనకుండలు.

అరిష్టము-స. 1. కాకి. 2. శుభము. 3. కీడు. 4. దేశోపద్రవము. 5. మృతిసూచకము.

అఱిసె-తె. అతిరసము.

అఱు-తె. 1. నశించు. 2. క్షీణించు. 3. అఱ్ఱు. 4. కంఠము. 5. సమీపము. సమా. అఱుఁదెవులు-క్షయరోగము. క్రి. అఱుక్రమ్ము-చుట్టుకొను.

అరుంధతి-స. వసిష్ఠునిభార్య. (వి. ఆరంజోతి)

అఱుకవ-తె. అజీర్ణము.

అరుఁగు-తె. తిన్నె.

అరుగు-తె. పోవు.

అఱుగు-తె. 1. జీర్ణించు. 2. క్షయించు. రూ. అఱువు.

అఱుగుళ్లు-తె. శిథిలము. రూ. అఱువుళ్లు.

అరుచి-తె. మాంసము. రూ. ఎఱచి. స. రుచిలేమి.

అరుణము-స. 1. ఎఱుపు. (రూ. అరుణిమ) 2. సంజయెఱుపు. డు-1. అనూరుఁడు. 2. సూర్యుఁడు. సమా. అరుణోదయము-వేకువ జాము.

అరుదు-తె. 1. ఆశ్చర్యము. 2. క్రొత్త.

అరుదెంచు-తె. 1. వచ్చు. 2. పోవు. రూ. అరుగుదెంచు.

అఱుపు-తె. దక్కించు.

అఱుము-తె. 1. ఆక్రమించు. 2. ప్రతీక్షించు. 3. ఆక్రమణము.

అరులు-తె. ప్రేమ, వాత్సల్యము.

అరులుమరులు-తె. ముదిమిచే తెలివి చెదరి యుండుట.

అఱువంద్రు-తె. అఱువదిమంది. (ఆఱు+పదుండ్రు)

అఱువది-తె. (ఆఱు+పది) ఆఱుపదులు.

అరువు-తె. 1. ధాన్యాదులయప్పు. 2. తెలివి. సమా. అరువుఁబాట - రొక్కపు జామీను.

అఱువుళ్లు-చూ. అఱుగుళ్లు.

అరుసము-చూ. అరసము.

అరుసు-వి. (రాజు) ప్రభువు.

అరుహుఁడు-వి. (అర్హుఁడు) తగినవాఁడు.

అరె-తె. ప్రశంసార్థకము. రూ. అరే.

అరోచకము-స. 1. రుచింపమి. 2. ప్రకాశింపమి 3. అసహ్యము.

అర్కము-స. జిల్లేడు. డు - సూర్యుఁడు. (వ్యు పూజింపఁబడువాఁడు) సమా.—జుఁడు. 1 శని. 2. యముఁడు.—బంధువు-బుద్ధుఁడు.

అర్కలి-తె. రొండి.

అర్గళము-స. 1. తలుపుగడియ. 2. ప్రతిబంధము

అర్ఘము-స. 1. వెల. 2. పూజించుట. రూ. అర్ఘ

అర్ఘ్యము-స. 1. పూజకుఁదగినది. 2. వెలగల

అర్చ-స. 1. పూజ. (రూ. అర్చన, అర్చనము) 2. ప్రతిమ. క్రి. అర్చించు.

అర్చకుఁడు-స. పూజారి.

అర్చి-స. 1. మంట. 2. వెలుఁగు. రూ. అర్చిస్సు.

అర్జునకుఁడు-స. 1. బోయ. 2. తెల్లనివాఁడు.

అరునము-స. 1. బంగారు. 2. నెమలి. 3. తెలుపు. 4. నలుపు.

అర్జుని-స. 1. ఆవు. 2. బాణాసురుని కూఁతురు.

అర్జునుఁడు- 1. కార్తవీర్యుఁడు. 2. పాండవ మధ్యముఁడు.

అర్ణము-స. 1. నీరు. 2. ప్రవాహము. సమా.
అర్ణవము, అర్ణోరాశి } సముద్రము.

అర్తి-స. 1. దుఃఖము. 2. పీడ. రూ. ఆర్తి.

అర్థన-స. యాచన.

అర్థము-స. 1. శబ్దవివరణము. 2. కారణము. 3. బంగారు. 4. ధనము. 5. ప్రయోజనము. 6. వస్తువు. సమా.—శాస్త్రము - 1. నీతిశాస్త్రము. 2. ధనమునుగూర్చిన శాస్త్రము.

అర్థి-స. 1. ధనవంతుఁడు. 2. యాచకుఁడు. క్రి. అర్థించు.

అర్దన-స. 1. వేఁడుకొనుట. 2. బాధపెట్టుట. రూ. అర్దనము.

అర్ధము-స. 1. తునుక. 2. సగము. సమా. —చంద్రము - 1. సగముచంద్రుని రూపుగల బాణము. 2. మెడవట్టిత్రోయుట కేర్పఱచిన చేయి. 3. మెడవట్టిత్రోయుట.—రథుఁడు-ఒక్కవిలుకానితో పోరలేనివాఁడు. —హారము-అఱువదినాలుగుపేటలు గల హారము. అర్ధోరుకము-చల్లడము.

అర్పటము-స. అప్పడము.

అర్పణము-స. ఒప్పగించుట. (వి. అప్పనము) క్రి. అర్పించు.

అర్బుదము-స. వేయికోట్లు.

అర్భకుఁడు-స. బాలుఁడు. 2. మూర్ఖుఁడు.

అర్యముఁడు-స. సూర్యుఁడు.

అఱ్ఱ-తె. 1. అఱ. 2. గది. 3. ప్రయాసమున పాలు పిదుకఁదగిన యావు, నఱ్ఱి.

అఱ్ఱము-తె. ముండ్లమోపు.

అఱ్ఱాఁక-తె.(ఆఁక+ఆఁక) 1. మిక్కిలి అద్దంకి. 2. మఱుఁగు.

అఱ్ఱాఁకలి-తె. (ఆఁకలి+ఆఁకలి) మిక్కిలి ఆఁకలి.

అఱ్ఱాడు-తె. (ఆడు+ఆడు) అటు నిటు తిరుగు, విహరించు.

అఱ్ఱావు-తె. అడవియావు.

అఱ్ఱియము-తె. అజీర్ణము. రూ. అఱ్ఱెము.

అఱ్ఱు-చూ. అఱు. 1. కంఠము. 2. సమీపము.

అర్హము-స. తగినది.

అల-తె. 1. తరంగము. 2. ప్రసిద్ధిని దెలుపునది.

అలంకారము-స. 1. సింగారము. 2. ఆభరణము. 3. ఉపమాద్యలంకారము. రూ. అలంకృతి, అలంక్రియ. క్రి. అలంకరించు. అలంకరిష్ణువు-అలంకార ప్రియుఁడు. అలంకర్త-అలంకరించువాఁడు.

అలంగము-తె. కోటగోడకు ఆనికగా వేసిన కొఱడు, వప్రము.

అలంఘనీయము-స. దాఁటసాధ్యము కానిది. రూ. అలంఘ్యము.

అలఁగు-తె. 1. వెనుదీయు. 2. శ్రమపడు. 3. దుఃఖించు. ప్రే. అలఁచు.

అలఁత-తె. 1. అలయుట, శ్రమము. 2. బాధ,

అలఁతి-తె. 1. అల్పము. 2. తేలిక.

అలఁదు-తె. పూయు.

అలఁదురు-తె. 1. దుఃఖించు. 2. కృ. దుఃఖము.

అలక-తె. సూక్ష్మము. రూ. అలకన, నలక.

అలక-స. 1. నెఱికురులు. 2. ముంగురులు. (రూ. అలకము) 3. కుబేరుని పట్టణము.

అలకి-వి. (అలుకము) కుండ.

అలకువ-తె. 1. ఆయాసము. 2. విముఖత్వము. 3. సిగ్గు.

అలక్తము-స. 1. లక్క. 2. లత్తుక.

అలక్ష్యము-స. 1. గుఱిపెట్టఁగానిది. 2. చులుకన.

అలఘుఁడు-స. గొప్పవాఁడు.

అలచందలు-వి. (అలసాంద్రములు) రాజమాషములు. రూ. అలసందలు.

అలజడి-తె. 1. ఆపద. 2. చింత.

అలపు-తె. 1. అలయించు. 2. శ్రమము.

అలబలము-తె. కలకలము.

అలమరు-తె. చింతించు. కృ. అలమట.

అలమార్చు-తె. కాడికి ఎడ్లసుమార్చు.

అలము-తె. 1. ఆక్రమించు. 2. వ్యాపించు. 3. తోము. 4. కౌఁగిలించు. కృ. 5. ఆక్రమణము. 6. కలుపుగడ్డి.

అలముకొను-తె. 1. కవియు. 2. పైకొను.

అలయు-తె. 1. శ్రమపడు. 2. విసుగు. 3. ఆఁసెంచు. కృ. అలయిక, అలపు, అలసట, అలఁత,

అలరు-తె. 1. వికసించు. 2. సంతోషించు. కృ. 3. పుష్పము. 4. సంతసము. 5. మనోహరము.; సమా.—పాయము-బాల్యము. —బోఁడి-పూవువలె ఇంపైన ఆఁడుది. —విలుకాఁడు- మన్మథుఁడు. రూ. అలరువిలుతుఁడు, —విల్తుఁడు.

అలవ-తె. కంచె.

అలవడు-తె. 1. అభ్యాసమగు. 2. సిద్ధించు. 3. స్వాధీనమగు. 4. పరిచయమగు. ప్రే. అలవరించు, అల్వరించు, అలవఱచు. కృ. అలవాటు.

అలవాటు-తె. 1. అభ్యాసము. 2. వాడుక.

అలవి-తె. 1. శక్యము. 2. కొలఁది.

అలవు-తె. 1. పరిశ్రమము. 2. బలము. రూ. లావు.

అలవోక-తె. 1. లీల. 2. స్వేచ్ఛ. 3. అశ్రద్ధ.

అలస-తె. అల్లుడు తీఁగ.

అలసట-తె. అలఁత.

అలసము-స. మందమైనది. డు-సోమరి.

అలసాంద్రము-స. అలసంద.

అలసు-తె. తిరస్కారము.

అలాతము-స. 1. కొఱవి. 2. బొగ్గు. రూ. ఆలాతము.

అలాబువు-స. సొరకాయ.

అలి-స. తుమ్మెద. రూ. అళి. సమా.—వేణి-తుమ్మెద వంటి వెండ్రుకలు గల స్త్రీ.

అలికము-స. నొసలు.

అలికిడి-తె. చప్పుడు.

అలిపిరి-తె. టక్కుచిక్కునవాఁడు.

అలుఁగు-తె. 1. చెఱువుతూము. 2. కత్తి. 3. బాణము. రూ. అల్గు.

అలుక-తె. 1. కోపము. 2. ద్రోహచింత. రూ. అలుకువ.

అలుకు-తె. 1. భయపడు. 2. ఇల్లు నీటితో శుభ్రముచేయు. కృ. భయము. సమా. —ఁజొట్టి-అలికెడుగుడ్డ.

అలుకుడు-తె. ధ్వని.

అలుగు-తె. 1. కోపించు. 2. ద్రోహముతలఁచు. రూ. అల్గు. కృ. అలుక, అలుకువ.

అలుగులము-తె. 1. నలఁగుడు. 2. బాధ.

అలుచు-వి. (అలసుఁడు) సోమరి.

అల్పము-స. సూక్ష్మము, చిన్నది. డు-నీచుఁడు. సమా. అల్పాచమానము-మూత్రము విడుచుట.

అల్ల-తె. *1*. ఆ. *2*. ప్రసిద్ధిని దెలుపునది. *3*. మందము. రూ. అల, ఒల్ల.

అల్లకము-తె. *1*. అల్లుట. *2*. గోచి.

అల్లకల్లోలము-తె. తాఱుమాఱు.

అల్లన-తె. మెల్లన.

అల్లము-వి. (ఆర్ద్రికము) పచ్చిసొంటి.

అల్లలాడు-తె. *1*. కదలు. *2*. శ్రమపడు. రూ. అల్లలనాడు,' అల్లాడు. కృ. అల్లాటము.

అల్లారుముద్దు-తె. మిక్కిలి ప్రియము.

అల్లి-తె. తామరజాతిలోచేరిన ఒక తీఁగ.

అల్లిక-తె. అల్లుట.

అల్లిబిల్లి-తె. *1*. ఒద్దిక. *2*. పెనఁకువ. రూ. అల్లిబిల్లిక.

అల్లియ-తె. వింటినారి. రూ. అల్లె.

అల్లియము-తె. క్రొత్తపెండ్లికొడుకునకుఁ బెట్టెడి అత్తగారింటివిందు. రూ. అల్లెము.

అల్లు-తె. *1*. అల్లికవేయు. *2*. తీఁగప్రాఁకు. కృ. అల్లుడు, అల్లిక.

అల్లుఁడు-తె. *1*. కూఁతుమగఁడు. *2*. తోఁబుట్టు కొడుకు. రూ. అల్లువాఁడు. సమా.—కొమాళ్లు. ప్రభువుతో సమముగభుజించి అంగరక్షకులుగ నుండువారు.

అవ-తె. *1*. తల్లితల్లి. *2*. తండ్రితల్లి. *3*. అమ్మ. *4*. పూజ్యురాలు. రూ. అవ్వ.

అవ-స. విరుద్ధము, క్రింది అనునర్థములిచ్చు ఉపసర్గము. సమా.—కటము-విరుద్ధము.—కరము-పెంటకుప్ప.—కర్షణము-వెడలించుట.—కుంఠము-ముసుఁగు. రూ. అవగుంఠనము.—క్రయము-*1*. బాడుగ. *2*. వెల.—క్షేపము-తప్పుపెట్టి త్రోయుట.—గండము-*1*. కుఱుపు. *2*. బొటిమ.—గణన-తిరస్కారము.—గతము-*1*. తెలియఁబడినది. *2*. పొందఁబడినది.—గాహనము-*1*. ఆకళింత. *2*. మునుక. క్రి. అవగాహించు.—గుణము-దుర్గుణము.—జ్ఞ-తిరస్కారము.—తరణము-దిగుట. క్రి. అవతరించు-*1*. దిగు, *2*. పుట్టు.—తారము-*1*. దిగుట. *2*. జన్మము. *3*. నీళ్లరేవు.—తారిక-పీఠిక.—దంశము-ఊరుఁగాయ.—దారణము-చీల్చుట.—దాహము-*1*. కాలుట. *2*. నీటివట్టివేరు.—దీర్ణము-చీల్పఁబడినది.—ధారణము-నిశ్చయము.—ధూతము-త్రోసివేయఁబడినది. డు-*1*. దిగంబర సన్న్యాసి. *2*. కదలింపఁబడినవాఁడు. రూ. అవధూత.—నతము-వంగినది.—పథ్యము-అపథ్యము.—పాతము-ఏనుఁగును పట్టుటకై త్రవ్విన పల్లము, ఒగ్గము.—బోధము-*1*. మేలుకొలుపుట, *2*. బోధించుట.—బోధకుఁడు. *1*. మేలుకొలుపువాఁడు. *2*. బోధకుఁడు. *3*. సూర్యుఁడు.—మతి-అవమానము.—మర్దము-పరులచేఁగలుగు రాయిడి,—మానము-*1*. అగౌరవము. *2*. తిరస్కారము.—రోధము-*1*. అంతఃపురము. *2*. అడ్డగింత.—రోహణము-*1*. దిగుట. *2*. ఊడ. రూ. అవరోహము.—లంబనము-*1*.పట్టు.*2*.శరణము.*3*.ఆశ్రయము.—లక్షణము-దుర్లక్షణము.—లగ్నము-*1*. నడుము. *2*.తగులుపడినది.—లుంఠనము-పొరలుట.—లేపము-*1*.పూఁత. *2*. గర్వము.—లోకనము-చూపు.—శకునము-దుశ్శకునము.—శిష్టము-మిగిలినది.—ష్టంభము-*1*.ఆధారము.*2*.గర్వము.*3*.ప్రయత్నము.—సరము-*1*.సమయము.*2*.అవకాశము. *3*.అగత్యము.*4*. తొందర. అవాంతరము-*1*. లోపలిది. *2*. మధ్య వచ్చినది,*3*.ఆటంకము,ఆపద. అవాప్తి-ప్రాప్తి.

అవంతి-స. 1. అక్క. 2. ఉజ్జయిని.

అవగడము-వి. (అవకటము) 1. ఆగడము. 2. అకార్యము.

అవఘళము-తె. 1. వ్యాపనము. 2. హెచ్చు. 3. సామర్థ్యము.డు-వ్యాపకుఁడు. క్రి. అవఘళించు.

అవటము-స. 1. పల్లము. 2. బొఱియ. 3. బావి.

అవటీటము-స. ముక్కుచప్పట.

అవటువు-స. 1. ముచ్చిలిగుంట. 2. పల్లము. 3. బావి.

అవడు-చూ. అగడు.

అవతంసము-స. 1. పూఁగమ్మ. 2. సిగబంతి. రూ. వతంసము.

అవతల-తె. 1. వెనుక. 2. ఆవలిప్రదేశము.

అవదగాకి-తె. దుష్టుఁడు.

అవదాతము-స. 1. తెల్లన. 2. పచ్చన. 3. శ్రేష్ఠము. 4. స్వచ్ఛము.

అవద్యము-స. 1. అధమము. 2. చెఱుపు.

అవధరించు-స. 1. విను. 1. ధరించు. 3. ఎచ్చరికపడు.

అవధానము-స. 1. హెచ్చరిక. 2. కవితావినోదము. రూ. వధానము.

అవధారు-తె. వినుము.

అవధి-స. 1. మేర. 2. వేళ. 3. ఎడము.

అవనము-స. కాపాడుట.

అవనాయము-వి. (అపన్యాయము) న్యాయము లేనిది.

అవని-స. భూమి.

అవభృథము-స. యజ్ఞాంతస్నానము.

అవయవము-స. అంగము.

అవరము-స. వెనుకటిది. సమా. అవరజుఁడు-తమ్ముఁడు.

అవల-తె. (ఆ+వలను) పిమ్మట. రూ. అవ్వల, ఆవల, ఔల.

అవలీల-స. సులభము.

అవశ్యము-స. 1. నిశ్చయము. 2. అగత్యము. 3. అక్కఱ. 4. వశముకానిది.

అవసడి-తె. అపవాదము.

అవసథము-స. ఇల్లు.

అవసానము-స. ముగియుట, చావు.

అవస్థ-స. 1. కాలానుసారస్థితి. 2. సంకటము.

అవాంత్రము-తె. 1. ఆపద. 2. అడ్డు.

అవాచి-స. దక్షిణదిక్కు.

అవాచ్యము-స. 1. చెప్పరానిది. 2. బూతు.

అవాయి-తె. ఆకాశబాణము.

అవారి-తె. అపారము. రూ. అవ్వారి.

అవిటి-తె. 1. అంగహీనుఁడు. 2. గ్రుడ్డి.

అవితథము-స. యథార్థము.

అవిది-వి. (అవిధి) 1. సంకటము. 2. దుఃఖము.

అవిద్య-స. 1. అజ్ఞానము. 2. మాయ.

అవిధి-స. 1. సంకటము. 2. దుఃఖము. 3 అక్రమము.

అవిధేయుఁడు } స. అణఁకువలేనివాఁడు.
అవినీతుఁడు }

అవియు-తె. 1. పగులు. 2. చెడు.

అవిరళము-స. దట్టమైనది.

అవిరి-తె. 1. నేత్రరోగము. 2. నీలిచెట్టు.

అవిలంబము-స. త్వర.

అవివేకము-స. అజ్ఞానము.

అవిసి, అవిసియ, అవిసె.-చూ. అగసి.

అవు-చూ. అగు.

అవ్యక్తము-స. స్పష్టముకానిది. డు- *1.* శివుఁడు. *2.* విష్ణువు. *3.* మూర్ఖుఁడు. సమా. అవ్యక్త గణితము- బీజగణితము.

అవ్యయము-స. *1.* శుభము. *2.* వ్యయములేనిది. *3.* లింగ వచన విభక్తులు లేని పదము. డు- విష్ణువు.

అవ్యాజము-స. కపటములేనిది.

అవ్వ-చూ. అవ.

అవ్వల-చూ. అవల.

అవ్వారి-చూ. అవారి.

అశనము-స. భోజనము.

అశని-స. *1.* వజ్రాయుధము. *2.* మెఱపు. *3.* పిడుగు. (వ్యు. లోకమును భుజించునది)

అశరీరవాణి-స. శరీరములేక వినవచ్చు వాక్కు, ఆకాశవాణి.

అశీతి-స. ఎనుబది.

అశుభము-స. కీడు.

అశేషము-స. అంతయు.

అశోకము-స. *1.* కంకేళివృక్షము. *2.* పాదరసము. డు- భీముని సారథి.

అశౌచము-స. *1.* ముటికి. *2.* మైల. *3.* పురుడు.

అశ్మంతము-స. *1.* ప్రొయ్యి. *2.* చావు.

అశ్మము-స. ఱాయి. సమా.—కుట్టకుఁడు- ఱాతి పనివాఁడు.—గర్భము - మరకతము.—జము- సిలాజిత్తు.—పుష్పము-ఱాతిపువ్వు.—సారము- ఇనుము.

అశ్రద్ధ-స. శ్రద్ధలేమి.

అశ్రము-స. కన్నీరు. రూ. అశ్రువు, అస్రము.

అశ్రాంతము-స. *1.* ఎల్లప్పుడు. *2.* ఎడతెగనిది. *3.* అలయనిది.

అశ్లీలము-స. *1.* బూతు. *2.* శబ్దదోషము.

అశ్వము-స. గుఱ్ఱము. సమా.—తరము-కంచర గాడిద.—మేధము - గుఱ్ఱమును చంపిచేయు యాగము.—యుక్కు-అశ్విని.

అశ్విని-స. ఇరువదియేడింట మొదటి నక్షత్రము. సమా. అశ్వినీసుతులు-దేవతల వైద్యులు. రూ. అశ్వులు.

అష్టకము-స. ఎనిమిది, అట్టము. రూ. అష్టము.

అష్టమము-స. ఎనిమిదవది.

అష్టమి-స. ఎనిమిదవ తిథి.

అష్టమూర్తి-స. శివుఁడు. (అష్టాత్ముఁడు అనియు) (వ్యు.పంచభూతములు, సూర్యచంద్రులు, యష్ట అను ఎనిమిది రూపములు కలవాఁడు.)

అష్టాదశము-స. పదునెనిమిదవది.

అష్టాపదము-స. బంగారు. (వ్యు. ఎనిమిది యుత్పత్తిస్థానములుకలది)

అష్టావధానము-స. చదరంగము, కవిత్వము, వ్రాయుట, చదువుట, గణితము, సంగీతము, వ్యస్తాక్షరి, సంభాషణము అను ఎనిమిదంశముల నేకకాలమున గమనించుట. అట్లు చేయు వాఁడు అష్టావధాని.

అసడ్డ-వి. (అశ్రద్ధ) శ్రద్ధలేమి.

అసతి-స. ఱంకుటాలు.

అసత్యము-స. బొంకు.

అసత్తు-స. *1.* సత్తువలేనిది. *2.* చెడ్డది.

అసదు-వి. (అసల్) *1.* అల్పము. *2.* సన్ననిది. *3.* అల్పుఁడు.

అసభ్యము-స. సభకు యోగ్యముకానిది.

అసమశరుఁడు-స. మన్మథుఁడు.

అసమీక్ష్యకారి-స. చక్కఁగా యోచింపక పనిచేయు వాఁడు.

అసము-తె. *1.* దర్పము. *2.* చనవు. *3.* ఎ. (యశము) కీర్తి.

అసరసంజ-వి. (అసురసంధ్య) సాయంకాలము.

అసరు-తె. పసరు.

అసలారు-తె. 1. అతిశయించు. 2. ఒప్పు. రూ. ఎసలారు.

అసలు-తె. 1. బురద. 2. మూలధనము. సమా. —(బుట్టువు- తామర, పంకజము.

అసహాయశూరుఁడు-స.ఒంటరియైనిలిచిపోరువాఁడు.

అసహ్యము-స.సహింపఁగూడనిది.క్రి.అసహ్యించు.

అసాదు-హిం. బళీ. రూ. హసాదు.

అసాధ్యము-స. సాధ్యముకానిది.

అసి-తె. అల్పము.

అసి-స. కత్తి. సమా.—ధార- కత్తివాదర.—ధారావ్రతము - కత్తివాదరమీఁదనడచుటవంటి కఠిన నియమవ్రతము.—ధావకుఁడు - కత్తులు సానపెట్టువాఁడు.—పత్రము- 1. కత్తియొఱ. 2. చెఱకు.—పుత్రి-చూఱకత్తి.

అసితము-స. 1. నలుపు. 2. నల్లనిది. డు-1. నల్లనివాఁడు. 2. శనైశ్చరుఁడు.

అసిమి-తె.సంచి. సమా.—గొల్లెన-చిన్నగుడారము.

అసియాడు-తె. చలించు.

అసివాలు-తె. వయ్యాళి.

అసిపోవు-తె. 1. తప్పిపోవు. 2. కొంచెముతగిలి తప్పిపోవు.

అసుర-స. 1. రాత్రి. 2. రాక్షసుఁడు. (రూ. అసురుఁడు) సమా.—సంధ్య - రాక్షసవేళ, సాయంకాలము.

అసురము-స. 1. ఏనుఁగు. 2. కాకోలము. డు- రాక్షసుఁడు.

అసురుసుర-తె. శ్రమమందగు ధ్వని.

అసువులు-స. ప్రాణములు.

అసూయ-స. ఓర్వలేమి.

అసూర్యంపశ్య-స. ఎండకన్నెఱుఁగనిది.

అసోగము-వి. అశోకము.

అస్ఖలితము-స. 1. చలింపనిది. 2. చెడనిది.

అస్తమయము-స. 1. సూర్యుఁడు క్రుంకుట. 2. నాశము. క్రి. అస్తమించు.

అస్తము-స. ప్రొద్దుక్రుంకుగట్టు. (అస్తగిరి, అస్తాద్రిఅనియు)

అస్తరు-హిం. గుడ్డతోచేర్చికుట్టిన తుండుగుడ్డ.

అస్తోకము-స. అల్పముకానిది, గొప్పది.

అస్త్రము-స. 1. మంత్రపూర్వకముగా విడుచు బాణము. 2. విల్లు. 3. కత్తి.

అస్థి-స. ఎముక. సమా.—పంజరము-కంకాళము.

అస్థిరము-స. అశాశ్వతము.

అస్మదీయము-స. నా సంబంధమైనది.

అస్రము-స. 1. కన్నీరు. (రూ.అశ్రము,అశ్రువు) 2. నెత్తురు. సమా. అస్రప-1. జలగ. 2. పిశాచము. అస్రపుఁడు-రాక్షసుఁడు.

అహంకారము-స. గర్వము. రూ. అహంకృతి, అహంక్రియ, అహంభావము.క్రి.అహంకరించు.

అహతము-స, చలువచేయని క్రొత్త వస్త్రము, కోరికము.

అహమహమిక-స. యుద్ధాదులందుకలుగు పరస్పరాహంకారము.

అహము-స.1.దినము.2.పగలు.(రూ.అహస్సు.) 3.గర్వము. సమా. అహ్మమతి-అజ్ఞానము.అహరహము-ప్రతిదినము. అహర్పతి-సూర్యుఁడు. రూ. అహఃపతి, అహస్కరుఁడు. అహర్ముఖము-ప్రాతఃకాలము.అహోరాత్రము-రేపగలు.

అహహ-తె. ఔరా. రూ. ఆహాహా, అహో, అహో.

అహార్యము-స. పర్వతము. (వ్యు. హరింప నశక్యమైనది.)

అహి-స. 1. పాము. 2. వృత్రాసురుఁడు. సమా. —చ్ఛత్రము- పుట్టగొడుగు.—తుండికుఁడు- పాములవాఁడు.—ద్విషము- 1. నెమలి. 2. ముంగిస. డు- గరుడుఁడు.—పతి- శేషుఁడు. —ఫేనము-1. అభిని. 2. విషము.—భయము- రాజునకు దాయాదులవలని భయము.—భుక్కు- గరుడుఁడు.

అహింస-స. హింసచేయమి.

అహితము-స. 1. విరోధము. 2. హితముకానిది. డు- విరోధి.

అహిర్బుధ్న్యుఁడు-స. శివుఁడు. (వ్యు. పాముల నగలచే ఎఱుఁగఁదగినవాఁడు.)

అహోపురుషిక-స. వీరాలాపము. రూ. అహో పురుషిక.

అళి-స. 1. తుమ్మెద. 2. తేలు. రూ. అలి.

అళిని-స. ఆఁడుతుమ్మెద.

అళీకము-స. 1. అప్రియము. 2. బొంకు. 3. నొసలు. రూ. అళికము.

అళుకు-తె. 1. భయపడు. 2. కృ. భయము. రూ. అలుకు.

ఆ

ఆ-తె. 1. మొదట చెప్పినదానిని, 2. ఉద్దేశించిన దానిని తెలుపునది.

స. వఱకు అనునర్థమునిచ్చు ఉపసర్గ. ఆకంఠము- కంఠమువఱకు. ఆచంద్రతారకము- చంద్రుఁడు నక్షత్రము లుండువఱకు. ఆపాదమస్తకము- నిలువెల్ల. ఆమూలము- మూలముట్టుగ. ఆమూలాగ్రము- పూర్తిగా. ఆసేతు శీతాచలము- సేతువునుండి హిమాద్రివఱకు. (ఇట్లే ఆబాలవృద్ధము, ఆమరణము. మొ.)

ఆఁ-తె. 1. అదలించుటను, 2. అంగీకారమును, 3. వ్యతిరేకమును తెలుపును.

ఆంగికము-స. అంగములతోఁ జేయు అభినయము.

ఆంగిరసుఁడు-స. దేవగురువు. రూ. అంగీరసుఁడు.

ఆంగీరస-స. అఱువదింట ఆఱవ సంవత్సరము.

ఆంజనేయుఁడు-స. హనుమంతుఁడు.

ఆంతర్యము-స. 1. అభిప్రాయము. 2. హృదయము. 3. మర్మము, గుట్టు.

ఆంత్రము-స. చూ. అంత్రము.

ఆందోళనము-స. ఊఁగుట. క్రి. ఆందోళించు.

ఆందోళము-స. పల్లకి. రూ. ఆందోళిక.

ఆంధ్యము-స. 1. గ్రుడ్డితనము. 2. ఆటంకము.

ఆంధ్రము-స. చూ. అంధ్రము.

ఆఁక-తె. అడ్డగింత. సమా.—త్రాడు- రవ్వపుఁ ద్రాడు.

ఆఁకట్టు-తె. (ఆఁక+కట్టు) అడ్డగించు.

ఆఁకరము-వి. (ఆగ్రహము) కోపము.

ఆఁకలి-తె. క్షుత్తు. క్రి. ఆఁకొను, ఆఁకలిగొను.

ఆఁగు-తె. 1. అడ్డపడు. 2. అణఁగు. 3. కాపాడు. 4. నిలువు. (ప్రే. ఆఁచు, ఆఁపు.) కృ. ఆఁక.

ఆఁచికొను-తె. అపహరించు. రూ. నాఁచికొను.

ఆఁట-తె. 1. చాలు. 2. తాస. 3. ఆఁడుతనము.

ఆఁటది-తె. ఇంతి. రూ. ఆఁడది, ఆఁడుది.

ఆఁడంగి-తె. స్త్రీస్వభావముగలవాఁడు.

ఆఁడది- చూ. ఆఁటది,

ఆఁడి-తె. కల అను అర్థమందు వచ్చు స్త్రీ ప్రత్యయము. (వగలాఁడి. మొ.)

ఆఁడు-తె. 1. కల అను అర్థమందువచ్చు పుంప్రత్యయము. (వగలాఁడు. మొ.) 2. ఆఁడుతనము. సమా.—కూఁతురు- ఆఁడుది.—తోడు- తోఁబుట్టువు. ఆఁడుది-చూ. ఆఁటది.—పడుచు- కూఁతురు.—పాప- కన్యక. 2. రాజదాసి.—బిడ్డ- 1. స్త్రీశిశువు. 2. మగనితోడఁబుట్టినది.

ఆఁదోఁక-తె. (ఆవు+తోఁక) 1. పశుపుచ్ఛము. 2. మొదట లావుగను రానురాను సన్నముగ నుండు రూపము.

ఆఁపు-చూ. ఆఁగు.

ఆఁబడ్డ-తె. (ఆవు+పడ్డ) పాలువిడిచిన దూడ. (ఇట్లే ఆఁబెయ్య)

ఆఁబసి-తె. (ఆవు+పసి) ఆవు.

ఆఁబోతు-తె. (ఆవు+పోతు) 1. కోడె. 2. అచ్చుబెద్దు, బసవఁడు. సమా.—రౌతు- శివుఁడు. —స్వరము - సప్తస్వరములలో రెండవది, రిషభము.

ఆకంపించు-స. 1. మిక్కిలి కదలు. 2. వణఁకు.

ఆకట-రూ. అక్కట.

ఆకతాయ-తె. తుంటరి.

ఆకరము-స. 1. గని. 2. సమూహము. 3. ఆధారము.

ఆకర్ణనము-స. వినికి. క్రి. ఆకర్ణించు.

ఆకర్షము-స. 1. లాగుట. (రూ. ఆకర్షణము) 2. ఇంద్రియము. 3. జూదము. 4. పాచిక. క్రి. ఆకర్షించు.

ఆకలనము-స. 1. అవగాహనము. 2. కోరిక. 3. ఎన్నిక.

ఆకల్పము-స. 1. వస్త్రాద్యలంకారము. 2. కల్పాంతమువఱకు.

ఆకసము-వి. (ఆకాశము) మిన్ను.

ఆకస్మికము-స. ఉన్నట్టుండి కలుగునది.

ఆకళించు-వి. (ఆకలన) అవగాహనముచేసికొను. జ్ఞప్తికిఁదెచ్చుకొను. కృ. ఆకళింత.

ఆకాంక్ష-స. కోరిక. క్రి. ఆకాంక్షించు.

ఆకారము-స.రూపము. సమా.— పూజ్యుఁడు-1. మూఢుఁడు. 2.నీటుకాఁడు.ఆకారి-అందగాఁడు.

ఆకాశము-స.మిన్ను.(వి.ఆకసము)సమా.—పురాణము-అవధానములోనొకయంగము.—పంచాంగము-పరస్పర సంబంధములేనిది.—వాణి-అశరీరవాక్కు.

ఆకీర్ణము-స. ఎడములేక నిండినది, దట్టము.

ఆకు-తె. 1. పత్రము. 2. తమలపాకు. 3. జాబు. 4. తాటాకు. 5. నాఱు. సమా.—చిలుక-సీతాకోకచిలుక.—చెప్పులు- పలుచని చెప్పులు. —జెముడు- ఆకులుగల ఒక తెగ జెముడు. —టిల్లు- పర్ణశాల, గుడిసె.—తేలు- లావైన పచ్చని పురుగు.—తోఁట- తమలపాకు తోఁట. —పచ్చ-హరితవర్ణము.—మడి - నాఱునాటిన —పొలము. —మడుపు - తమలపుఁ జుట్ట. —మిడుత-పచ్చని పెద్దమిడుత.—ఱాయి - ఇనుమును ఱాచు సాధనము.

ఆకుంచనము-స. ముడుఁగుట.

ఆకులము-స. 1. కలఁత. క్రి. ఆకులపడు.

ఆకృతి-స. 1. రూపము. 2. దేహము.

ఆకె-తె. (ఆ+అక+ఎ) ఆయమ.

ఆకొత్తు-తె. పోకత్తి, అడకొత్తు.

ఆక్రందనము స. 1. పిలుపు. 2. ఏడుపు. 3. అఱపు. రూ. ఆక్రందము. క్రి. ఆక్రందించు.

ఆక్రమణము-స. లోఁబఱచుకొనుట. క్రి. ఆక్రమించు.

ఆక్రాంతి-స. ఆక్రమణము.

ఆక్రీడము-స.ఉద్యానవనము.

ఆక్రోశము-స. తిట్టు. రూ. ఆక్రోశనము. క్రి. ఆక్రోశించు.

ఆక్షేపణము-స. 1. త్రోయుట. 2. ఆక్షేపించుట.

ఆక్షేపము-స. 1. తిరస్కారము. 2. అడ్డంకి. క్రి. ఆక్షేపించు.

ఆఖండలుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. శత్రువులను లెస్సగా ఖండించువాఁడు)

ఆఖనికము-స. 1. పంది. 2. ఎలుక. డు- కన్నపు దొంగ.

ఆఖువు-స. 1. ఎలుక. 2. పందికొక్కు.

ఆఖేటము-స. వేఁట. సమా. ఆఖేటకుఁడు- వేఁటకాఁడు.

ఆఖ్య-స. పేరు.

ఆఖ్యాత-స. చెప్పెడివాఁడు.

ఆఖ్యాతము-స. చెప్పఁబడినది.

ఆఖ్యానము-స. చెప్పుట.

ఆఖ్యాయిక-స. వాస్తవమైన చరిత్రగ్రంథము.

ఆగంతుకుఁడు-స. అతిథి. రూ. ఆగంతువు.

ఆగడపలు-తె. దొంతిగానేర్పడిన మేఘపంక్తి.

ఆగడము- చూ. అవగడము. సమా. ఆగడీఁడు- అకార్యముచేయువాఁడు.

ఆగతము-స. 1. వచ్చినది. 2. పొందఁబడినది.

ఆగమనము-స. రాక.

ఆగమము-స. 1. రాక. 2. వేదము. 3. శాస్త్రము. (వ్యా) 4. సంధియందధికముగావచ్చుఅక్షరము.

ఆగము-స. 1. తప్పు. 2. పాపము. రూ. ఆగస్సు.

ఆగాత్యము-తె. కొంచెమును గొప్పగాచేసి కావించు అఱపు. రూ. ఆగాయత్యము.

ఆగామి-స. రాఁగలది.

ఆగుబ్బు-తె. అతిశయము. క్రి. ఆగుబ్బతిలు.

ఆగ్నేయము-స. తూర్పునకు దక్షిణమునకు నడుమనున్న మూల.

ఆగ్రహము-స. కోపము. క్రి. ఆగ్రహించు.

ఆఘాటము-స. మేర.

ఆఘాతము-స.వధ్యస్థానము. క్రి.ఆఘాతించు-చంపు.

ఆఘూర్ణనము-స. తిరుగుడు.

ఆఘ్రాణము-స. వాసనచూచుట. క్రి. ఆఘ్రాణించు.

ఆచమనము-స. ఉపస్పర్శము, వార్పు. క్రి. ఆచమించు.

ఆచరణము-స. 1. ఆచారము. 2. నడత. క్రి. ఆచరించు.

ఆచరణీయము-స. నడపఁదగినది.

ఆచారము-స. 1. ఆచరణము. 2. నడవడి. 3. పద్ధతి. 4. వాడుక.

ఆచార్య-స. వేదవ్యాఖ్యానముచేయు స్త్రీ.

ఆచార్యకము-స. ఉపాధ్యాయత్వము.

ఆచార్యాణి-స. ఆచార్యుని భార్య.

ఆచార్యుఁడు-స. వేదవ్యాఖ్యానము చేయువాఁడు.

ఆచూకి-తె. 1. జాడ. 2. కారణము.

ఆచ్ఛాదనము-స. 1. వస్త్రము. 2. కప్పు.

ఆజవంజవము-స. సంసారము.

ఆజానేయము-స. మేలైన గుఱ్ఱము. (వ్యు. ఆజాని దేశమునఁబుట్టినది, వేగముచే తేఁదగినది.)

ఆజ్ఞ-స. ఉత్తరువు. రూ. ఆజ్ఞప్తి, ఆజ్ఞాపనము. (వి. ఆన, ఆనతి.) క్రి. ఆజ్ఞాపించు.

ఆజ్యము-స. నేయి.

ఆట-తె. 1. ఆడుట. 2. వేడుక. 3. క్రీడ. 4. నాట్యము. 5. నాటకము. 6. గాసుగాడుట. 7. పరిహాసము. సమా.—కత్తె - నర్తకి. —కాఁడు-నర్తకుఁడు.—గొఱ్ఱు - మూఁడుకఱ్ఱులు గల గొఱ్ఱు.—పిగ్గియ-స్త్రీ లీఁదులాడు నడబావి. —తిప్ప - క్రీడాపర్వతము.—తోఁట - ఉద్యానవనము.—పట్టు - 1. ఆడుకొను చోటు. 2. నివాసస్థానము. 3. నాట్యస్థానము.— పాయము - ఆడుకొను ఈడు.—విడుపు - బడిసెలవు.

—వెలఁది-వేశ్య. క్రి. ఆటాడు - 1. క్రీడించు. 2. నాట్యమాడు.

ఆటంకము-తె. అడ్డంకి.

ఆటి-స. ఆదేలు.

ఆటు-తె. దెబ్బ.

ఆటుపోటు-తె. 1. బాధ. 2. సంద్రమునందలి చిన్న పెద్ద యలలు.

ఆటువారము-తె. 1. బిచ్చము. 2. యాచన.

ఆటోపము-స. వేగిరపాటు. క్రి. ఆటోపించు.

ఆడ-తె.(ఆ+కడ)అచోట. రూ.ఆకడ, అక్కడ.

ఆడంబరము-స.1.డంబము.2.యుద్ధసన్నాహము.

ఆడి-వి.(ఆటి)ఒకతెగబాతు. రూ.ఆడెలు, ఆదేలు.

ఆడిక, ఆడికోలు } తె. నింద, అగడు.

ఆడితప్పు-తె. మాటతప్పు.

ఆడిపోసికొను-తె. 1. నిందించు. 2.అగడుచేయు.

ఆడు-తె. 1. క్రీడించు. 2. నాట్యమాడు. 3. మునుఁగు. 4. కదలు. 5. నాటు. 6. విహరించు. 7. నిందించు. 8. గాసుగాడు. 9. చెప్పు, పలుకు. కృ. ఆట.

ఆడుకొను-తె. నిందించు.

ఆడువరి-తె. వప్రము.

ఆడెలు, ఆదేలు } చూ. ఆడి.

ఆఢకము-స. తూము.

ఆఢ్యుఁడు-స. 1. సంపన్నుఁడు. 2. నాథుఁడు.

ఆణి-తె. 1. గుండ్రఁదనము. 2. మర్మము. 3. అఱకాలిలో పెరుగు దుర్మాంసము. సమా. —కాఁడు-1. నమ్మకము గలవాఁడు. 2. మర్మజ్ఞుఁడు.—పూస-ముత్తెము. —పోటు - మర్మమందు పొడిచిన పోటు.—ముత్తెము- గుండ్రని ముత్తెము.

ఆణియ-తె. దద్దురు. రూ. ఆణె.

ఆణెము-తె. దేశము.

ఆతంకము-స. 1. భయము. 2, బాధ. 3. రోగము. 4. ఆరాటము. 5. చేమిరి.

ఆతంచనము-స. 1. చేమిరిపెట్టుట. 2. తసుపుట.

ఆతఁడు-చూ. అతఁడు.

ఆతతము-స. విరివియైనది.

ఆతతాయి-స. 1. హింసాస్వభావుఁడు. 2. దుర్మార్గుఁడు.

ఆతపము-స. ఎండ. సమా. ఆతపత్రము, ఆతపవారణము-గొడుగు.

ఆతల-తె. అవతల.

ఆతిథేయము, ఆతిథ్యము } స. అతిథి సత్కారము.

ఆతుమ-వి. చూ. ఆత్మ.

ఆతురము-తె. 1. ఆత్రము. 2. ఆసక్తి. రూ. ఆత్తరము,ఆత్రము. 3.వి. (అతుర) రోగపీడ.

ఆతురుఁడు-స. 1. వ్యాధిగ్రస్తుఁడు. 2.అశక్తుఁడు.

ఆత్తము-స. పొందఁబడినది.

ఆత్మ-స.1.పరమాత్మ.2.జీవుఁడు.3.దేహము.4. మనస్సు.5.బుద్ధి. (వి.అతుమ) సమా. ఆత్మంభరి - పొట్టపోసికొనువాఁడు. — ఘోషము-కాకి.—జ-కూఁతురు. — జుఁడు - కొడుకు. —జ్ఞుఁడు-ఆత్మజ్ఞానము కలవాఁడు. — దర్శము-అద్దము.—భువు - 1. బ్రహ్మ. 2. మన్మథుఁడు.—హత్య - తన్నుతాను చంపుకొనుట ఆత్మీయము-తనది.

ఆత్రము-చూ. ఆతురము.

ఆద-తె. 1. మనోదుఃఖము. 2. హృదయము.ఆదమఱచు - నిశ్చింతగానుండు.

ఆదట-తె. 1. ప్రేమ. 2. తృప్తి. క్రి. ఆదటవోవు.

ఆదరణము-స. సన్మానము. రూ. ఆదరము.

ఆదరణీయము-స. సన్మానింపఁదగినది.

ఆదరము-స. 1. సన్మానము. 2. దయ. క్రి. ఆదరించు.

ఆదర్శము-స. 1. అద్దము. 2. టీక. 3. అనుకరింపఁదగిన ఉత్కృష్టస్థితి. 4. మాదిరి.

ఆదానము-స. 1. తీసికొనుట. 2. రోగకారణము.

ఆదాయము-స. 1. లాభము. 2. ధనము. 3. రాబడి.

ఆది-తె. 1. గుఱుతు. 2. జ్ఞాపకసూచకము. క్రి. ఆదికొను-కన్ను వేయు.
స-1. మొదలు. 2. మొదటిది. రూ. ఆదిమము. సమా.—వారము-ఏడుదినములలో మొదటిది. —భిక్షువు-శివుఁడు. —శేషుఁడు - సర్పరాజు, శేషుఁడు. ఆద్యంతము(ఆది + అంతము)-మొదటినుండి తుదవఱకు.

ఆదిత్యుఁడు-స. 1. వేలుపు. 2. సూర్యుఁడు. సమా. ఆదిత్యవారము-ఆదివారము.

ఆదుకొను-తె. 1. ఆధారమగు. 2. ఆదరించు.

ఆదృతము-స. ఆదరింపఁబడినది.

ఆదేయము-స. గ్రహింపఁదగినది.

ఆదేశము-స. 1. ఆజ్ఞ. 2. ఉపదేశము. (వ్యా.) 3. సంధియందు ఒక యక్షరమును బోఁగొట్టి యచ్చోఁ జేరు అక్షరము. క్రి. ఆదేశించు.

ఆదేష్ట-స. ఆజ్ఞాపించువాఁడు.

ఆద్యము-స. మొదటిది. డు-మొదటివాఁడు.

ఆధానము-స. 1. అగ్నికార్యము. 2. యత్నము. 3. ఉంచుట.

ఆధారము-స. 1. ఆనిక. 2. పాదు. (వి.ఆదరువు)

ఆధి-స. 1. కుదువ. 2. వ్యథ. సమా.—దైవికము-దైవమువలనఁ గలుగునది.—భౌతికము-పంచభూతములవలనఁ గలుగునది.—ఆధ్యాత్మికము-తన (ఆత్మ) వలనఁ గలుగునది.

ఆధిక్యము-స. గొప్పతనము.

ఆధునికము-1. ఇప్పటిది. 2. క్రొత్తది.

ఆధూతము-స. చక్కఁగా కదలింపఁబడినది.

ఆధేయము-స. 1. ఉంచఁదగినది. 2. ఆధారము మీఁద నుండునది.

ఆధోరణుఁడు-స. మావటివాఁడు.

ఆన-వి. (ఆజ్ఞ) 1. ఉత్తరువు. 2. ఒట్టు.

ఆనంద-స. అఱువదింట నలువదియెనిమిదవ సంవత్సరము.

ఆనందనము-స. బంధుమిత్రులను ఆలింగనాదులచే సంతోషపఱచుట.

ఆనందము-స. సంతోషము. సమా.—కాననము-కాశి. —బాష్పములు - సంతోషముచే వచ్చు కన్నీరు.

ఆనకట్ట-తె. (ఆను + కట్ట) అనకట్ట.

ఆనకదుందుభి-స. వసుదేవుఁడు.

ఆనకము-స. 1. తప్పెట. 2. భేరి. 3. మద్దెల.

ఆనతము-స. వంగినది.

ఆనతి-వి. (ఆజ్ఞప్తి) ఉత్తరువు.
స. నమస్కారము.

ఆనద్ధము-స. 1. కట్టఁబడినది. 2. చర్మవాద్యము.

ఆననము-స. 1. మొగము. 2. నోరు.

ఆనము-స. ఉచ్ఛ్వాసము. క్రి. ఆనయించు.

ఆనయము-స. 1. తెచ్చుట. 2. పొందించుట.

ఆనర్తము-స. 1. పోరు. 2. నాటకశాల. 3. ఒకదేశము.

ఆనవాలు-తె. 1. గుఱుతు. 2. బాగుగ కాఁచిన పాలు. రూ. ఆనాలు.

ఆనిక-తె. 1. త్రాగుట. 2. ఆధారము. 3. దార్ఢ్యము. రూ. ఆను వు.

ఆనియ-తె. ఆణెయు. రూ. ఆనె.

ఆనీతము-స. 1. తేఁబడినది. 2. పొందింపఁబడినది.

ఆను-తె. 1. ఆనికయగు. 2. ఒఱగు. 3. అదుము. 4. తిను. 5. త్రాగు, కృ. ఆనిక.

ఆనుకట్టు-తె. ఊఁతకోల.

ఆనుకూల్యము-స. ఒద్దిక. [ఆనుగు.

ఆనుగ-తె. 1. సొరకాయ. 2. సొరతీఁగ. రూ.

ఆనుగుణ్యము-స. అనుగుణభావము.

ఆనుడుబిళ్ల-తె. ఒఱగుదిండు.

ఆనుపూర్వి-స. అనుక్రమము, వరుస.

ఆనువాయి-తె. అలవాటు.

ఆనువు-చూ. ఆనిక.

ఆనె-చూ. ఆనియ.

ఆన్వీక్షకి-స. తర్కశాస్త్రము.

ఆపగ-స. నది. (వ్యు. జలముతోఁ బోవునది.)

ఆపగేయుఁడు-స. గంగాపుత్రుఁడు, భీష్ముఁడు.

ఆపణము-స. అంగడి.

ఆపణికుఁడు-స. వర్తకుఁడు.

ఆపత్తి-స. ఇడుమ. రూ. ఆపద.

ఆపన్నము-స. 1. పొందఁబడినది. 2. ఆపద గలది. డు- ఆపద నొందినవాఁడు. సమా. ఆపన్నసత్వ-గర్భిణి.

ఆపసోపాలు-తె. ఉసురుసురు.

ఆపాతము-స. 1. పడుట, 2. తేలిక. 3. అప్పుడు.

ఆపాదనము-స. కలిగించుట. క్రి. ఆపాదిల్లు, ఆపాదించు. [త్రాగు చోటు.

ఆపానము-స. 1. కల్లంగడి. 2. అనేకులుచేరి కల్లు

ఆపీతము-స. త్రాగఁబడినది.

ఆపూర్తి-స. సంపూర్తి.

ఆపె-తె. (ఆ+అప+ఎ) ఆమె.

ఆపోసనము-చూ. ఆపోసానము.

ఆపోవు-తె. తృప్తిపడు. కృ. ఆపోక.

ఆపోశనము-స. భోజనమప్పుడు పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగ పుచ్చుకొనుట. రూ. ఆపోసానము. క్రి. ఆపోశనించు.

ఆపోసానము-చూ. పై.

ఆప్తము-స. 1. పొందఁబడినది. 2. హితమైనది. 3. డు-స్నేహితుఁడు.

ఆప్తి-స. 1. పొందు. 2. కలిమి. రూ. అవాప్తి.

ఆప్యాయనము-స. తృప్తి. రూ. ఆప్యాయము.

ఆప్లవము-స. స్నానము.

ఆప్లుతుఁడు-స. స్నాతుఁడు.

ఆబ-తె. కంటిపాప.

ఆబంధము-స. 1. గట్టికట్టు. 2. పలుపు. 3. ప్రేమ.

ఆబూతి-వి. (ఆభుక్తి) పెనుతిండి.

ఆబ్దికము-స. తద్దినము. (వ్యు. అబ్దమునకొకసారి చేయఁబడునది)

ఆభరణము-స. భూషణము.

ఆభాసము-స. 1. ప్రకాశము. 2. పోలిక. 3. లేనిది ఉన్నట్లు తోఁచుట. 4. ప్రతిఫలనము.

ఆభిజాత్యము-స. 1. మంచికులమున పుట్టుక. 2. గర్వము.

ఆభీరి-స. గొల్లది.

ఆభీరుఁడు-స. గొల్లవాఁడు.

ఆభీలము-స. 1. భయంకరము. 2. బాధ.

ఆభుక్తి-స. చూ. ఆబూతి.

ఆభోగము-స. 1. పరిపూర్ణత. 2. ప్రయత్నము.

ఆమంత్రణము-స. 1. పిలుపు. 2. సెలవుగొని వెళ్లుట. క్రి. ఆమంత్రించు.

ఆమడ-తె. యోజనము. పది మైళ్లు.

ఆమతి-వి. (ఆమంత్రణము) పిలుపు. క్రి. ఆమతించు. కృ, ఆమతింపు.

ఆమతిల్లు-తె. పుట్టు.

ఆమనస్యము-స. 1. ప్రసూతివేదన. 2. బిడ్డకుట్టు.

ఆమని-తె. 1. వసంతఋతువు. 2. ఫలసమృద్ధి. 3. ఉత్సవము. సమా.—దొర-వసంతుఁడు.

ఆము-తె. కుమ్మరి కుండలు కాల్చు గుంట. రూ. ఆవము. స. 1. రోగము. 2. అపక్వము, పచ్చి.

ఆమయము-స. రోగము,

ఆమలకము-స. నెల్లి (ఉసిరిక) చెట్టు. రూ. ఆమలకి.

ఆమవడ-తె. పెరుగులో వేసిన వడ లేక గారె.

ఆమిక-వి. (అహమహమిక) మదము.

ఆమిషము-స. 1. మాంసము. 2. లంచము, 3. భోగము. 4. లాభము.

ఆము-వి. (అహము) గర్వము, ఆమిక. క్రి. ఆముకొను-పైకొను.

ఆముక్తము-స. 1. కట్టఁబడినది. 2. తొడుగఁబడినది. 3. విడువఁబడినది.

ఆముత్రికము-స. పరలోక సంబంధమైనది.

ఆముదము-వి. (ఆమండము) 1. ఏరండతైలము. 2. బ. ఆముదపు గింజలు.

ఆముష్మికము-స. ఆముత్రికము.

ఆమె-తె. (ఆ+అమ+ఎ) ఆ స్త్రీ, ఆపె, ఆకె.

ఆమెత-తె. 1. విందు. 2. ఉత్సవము. వి. (ఆమంత్రణము) పిలుపు. రూ. ఆమతి.

ఆమోదము-స. 1. సంతోషము. 2. పరిమళము. క్రి. ఆమోదించు.

ఆమ్నాయము-స. 1. వేదము. 2. సంప్రదాయము.

ఆమ్రము-స. మామిడి.

ఆమ్రేడితము-స. (వ్యా.) రెండుమాఱులు చెప్పఁబడిన మాట. 2. రెండుమాఱులు చెప్పినదానిలో రెండవ పదము.

ఆమ్లము-స. 1. చింతపండు. 2. చింతచెట్టు. రూ. ఆమ్లిక. సమా. ఆమ్లవేతసము-పుల్లప్రబ్బలి.

ఆయక-తె. చూ. ఆకె.

ఆయకట్టు-తె. (ఆయము+కట్టు) 1. పొలము పరిమాణము. 2. రాబడి పరిమాణము.

ఆయకము-తె. తాకట్టు, ఆధి. రూ. ఆహాకము.

ఆయకాఁడు-తె. గ్రామోద్యోగి.

ఆయతనము-స. 1. గుడి. 2. ఇల్లు.

ఆయతము-వి. (ఆయత్నము) ప్రయత్నము. స. నిడుపైనది.

ఆయతి-తె. 1. జ్యేష్ఠాషాఢశ్రావణ భాద్రపద మాస చతుష్టయము. 2. కందాయము. స. 1. నిడుపు. 2. భావికాలము. 3, రాబడి.

ఆయత్తము-స. 1. అధీనము. 2. సంసిద్ధము, (వి. ఆయితము) డు-అధీనుఁడు.

ఆయన-తె. (ఆ+అన) అతఁడు.

ఆయమ-తె. (ఆ+అమ) ఆమె.

ఆయము-వి. (ఆయువు) 1. జీవస్థానము. 2. అశ్వశాల. స. 1. వచ్చుబడి. 2. లాభము. [మెత్తుట.

ఆయవారము-వి. (యాయావరము) ధాన్యము బిచ్చ

ఆయసము-స. 1. ఇనుము. 2. ఇనుపవస్తువు.

ఆయాసము-స. 1. శ్రమము. 2. తొందర.

ఆయితము-వి. (ఆయత్తము) సిద్ధము. రూ. ఆయిత్తము. క్రి. ఆయిత్తపడు.

ఆయిదము-వి. (ఆయుధము) 1. కత్తి మున్నగు సాధనము, 2. పనిముట్టు.

ఆయుధము-స.—పై—

ఆయువు-స. జీవితకాలము. రూ. ఆయుస్సు, ఆయుష్యము. సమా. ఆయుష్కర్మము - క్షౌరము. ఆయుష్మంతుఁడు - చాలకాలము బ్రతుకువాఁడు.

ఆయోగము-స. 1. వ్యాపారము. 2. తెలివి.

ఆయోధనము-స. యుద్ధము.

ఆర-తె.(వ్యా.)సంబోధన బహువచనమున వచ్చు ఆగమము. రూ. ఆరా.
స. చెప్పులుకుట్టు సూది. (వి. ఆరె)

ఆరంజోతి-వి. (అరుంధతి) వసిష్ఠుని భార్య,

ఆరంబము-వి. (ఆరంభము) 1. మొదలుపెట్టుట. 2. యత్నము.

ఆరంభము-స. 1. ప్రయత్నము. 2. మొదలు, 3. త్వర. (వి. ఆరంబము) క్రి. ఆరంభించు.

ఆరకూటము-స. ఇత్తడి.

ఆరకూడు-తె. పూటకొకచోట తిను కూడు.

ఆరక్షము-స. 1. రక్షణము, 2. సేన. డు-తలారి.

ఆరగించు-తె. 1. తిను. 2. త్రాగు. 3. నైవేద్యముచేయు. కృ. ఆరగింత, ఆరగింపు.

ఆరఘట్టము-1. ఏఁతము. 2. నూతిరాట్నము.

ఆరజము-తె. 1. ఇంపు. 2. మధురధ్వని.

ఆరట-తె. 1. విహారము. 2. విశ్రాంతి.

ఆరటము-తె. 1. దుఃఖము. 2. పరితాపము. రూ. ఆరాటము. క్రి. ఆరటపడు, ఆరటించు.

ఆరడము-తె. 1. ఉత్సాహము. 2. పూనిక.

ఆఱడి-తె. 1. నింద. 2. వ్యర్థము. క్రి. ఆఱడిపడు, ఆఱడిపోవు.

ఆరతి-వి. (హారతి) దేవునెదుట దీపమునుగాని, వెలిఁగించిన కప్పురమునుగాని త్రిప్పుట.

ఆరనాళము-స. పులియఁబెట్టిన కడుగునీళ్లు. రూ. ఆరనాళకము.

ఆరబము-తె. పైరు.

ఆరబ్ధము-స. ఆరంభింపఁబడినది.

ఆరభటి-స. 1. మోఁత. (రూ. ఆరభటము, ఆర్భటము, ఆర్భటి) 2. ఒక కావ్యవృత్తి. క్రి. ఆరభటించు, ఆర్భటించు.

ఆరయు-చూ. అరయు.

ఆరవము-స. ధ్వని. రూ. ఆరావము.

ఆరాటము-చూ. ఆరటము.

ఆరాధనము-స. పూజ. క్రి. ఆరాధించు.

ఆరాధ్యుఁడు-స. 1. పూజ్యుఁడు. 2. లింగధారి.

ఆరామము-స. 1. ఉపవనము. 2. సంతోషము.

ఆరితేరు-తె. నిపుణతనొందు.

ఆరివేరము-వి. (అరివైరము) విరోధము. రూ. ఆర్వేరము. సమా. ఆరివేరపుఁదపసి- నారదుఁడు, కలహభోజనుఁడు.

ఆరు-తె. 1. కలుగు, 2. నిండు. 3. రొమ్మునుండి నాభివఱకుఁ గల వెండ్రుకలవరుస.

ఆఱు-తె. 1. ఎండు. 2. నశించు. 3. ఉపశమించు. (ప్రే. ఆఱుచు) 4. ఐదునొకటి. సమా. ఆఱుగురు- ఆఱుమంది. రూ. ఆఱువురు, ఆర్వురు. ఆఱుమోములవేలుపు- కుమారస్వామి. క్రి. ఆఱుమూఁడగు- చెడు.

ఆరుక-తె. ఒకతెగ పైరు. రూ. ఆరుగ. బ. ఆరుకధాన్యము. రూ. ఆళ్లు. [రూ. అర్చు.

ఆరుచు-తె. 1. అడించు. 2. విసరు. 3. ఎండించు.

ఆరుదూరు-తె. అల్లరి.

ఆరుద్రపురుగు-తె. ఇంద్రగోపము: (వానకాలమున కాన్పించు ఎఱ్ఱని పట్టువలె తళతళలాడు పురుగు)

ఆఱుపు-తె. కేక.
ఆరుపోరు-తె. ఎడతెగని జగడము.
ఆఱుస-తె. ఆఱుడుంపములు.
ఆరూఢము-స. 1. ఎక్కినది. 2. జ్యోతిశ్శాస్త్రమున నొక భాగము.
ఆరె-వి. (ఆర) 1. చెప్పులుకుట్టు సూది. 2. కోడి మున్నగు పక్షుల కాళ్లకు వెనుకనుండు గోరు. (ఆరెబొట్టె అనియు)
ఆరెకుఁడు-వి. (ఆరక్షుఁడు) తలవరి.
ఆరెము-తె. మహారాష్ట్రభాష.
వి. (ఆరామము) ఉపవనము.
ఆరోగిణము-తె. భోజనము.
ఆరోగ్యము-స. రోగములేమి.
ఆరోపము-స. మోపుట. రూ. ఆరోపణము. క్రి. [ఆరోపించు.
ఆరోహకుఁడు-స. ఎక్కువాఁడు.
ఆరోహణము-స. 1. ఎక్కుట. 2. నిచ్చెన. 3. సోపానము. క్రి. ఆరోహించు.
ఆరోహుఁడు-స. 1. మావటివాఁడు. 2. గుఱ్ఱపురౌతు.
ఆర్జనము-స. సంపాదనము. క్రి. ఆర్జించు.
ఆర్జవము-స. 1. ఋజుభావము, చక్కన. 2. చక్కనినడత.
ఆర్తము-స. 1. దుఃఖము నొందినది. 2. నొచ్చినది.
ఆర్తవము-స. 1. ఋతుసంబంధమైనది. 2. స్త్రీల ఋతువు. 3. పూవు.
ఆర్తి-స. 1. దుఃఖము. 2. వింటికొన.
ఆర్దము-తె. ఆఱుతూములు.
ఆర్ద్ర-స. ఇరువదేడింట ఆఱవనక్షత్రము.
ఆర్ద్రకము-స. అల్లము.
ఆర్ద్రము-స. తడిసినది.
ఆర్భటము-చూ. ఆరభటము.
ఆర్య-స. 1. పదునాలేండ్ల కన్య. 2. పార్వతి.
ఆర్యాణి-స. 1. పూజ్యురాలు. 2. పార్వతి.
ఆర్యుఁడు-స. 1. పూజ్యుఁడు. 2. మంచివాఁడు. 3. (నాట్య) పెనిమిటి. (ఆర్యపుత్రుఁడు అనియు)
ఆర్వేరము-చూ. ఆరివేరము.
ఆర్షము-స. 1. ఋషిసంబంధమైనది. 2. ధర్మార్థము వరునివలన గోమిథునము పుచ్చుకొని కన్యనిచ్చి చేయు వివాహము. (చూ. వివాహము.)
ఆలంకి-తె. కుర్చీవంటి పల్లకి.
ఆలంబము-స. ఊఁత.
ఆలంభము-స. చంపుట, వధము.
ఆలకి-తె. అనాథ.
ఆలకించు-తె. 1. విను. 2. ఆదరించు. రూ. ఆలించు.
ఆలక్షించు-స. చూచు.
ఆలతి-వి. (ఆలప్తి) రాగముతీయుట.
ఆలపించు-వి. (ఆలాపించు) రాగముతీయు.
ఆలప్తి-చూ. ఆలతి.
ఆలము-తె. 1. ఆగడము. 2. ఉపేక్ష. వి. 1. (హారము) యుద్ధము. 2. (హాలాహలము) విషము. సమా. ఆలవాయి-శివుఁడు.
ఆలయము-స. 1. ఇల్లు. 2. గుడి.
ఆలరి-తె. 1. దుశ్శీలుఁడు. 2. అనాథ.
ఆలవట్టము-వి. (ఆలావర్తము) వస్త్రముతోచేసిన విసనకఱ్ఱ.
ఆలవాలము-స. పాదు. రూ. ఆవాలము.
ఆలస్యము-స. 1. జాగు. 2. సోమరితనము. క్రి. వి. ఆలసించు.
ఆలాతము-స. కొఱవి. రూ. అలాతము.
ఆలానము-స. ఏనుఁగునుకట్టు గూటము.

ఆలాపనము-స. 1. నిండుమాట. 2. రాగాలాపనము. 3. మాటాడుట. రూ. ఆలాపము. క్రి. ఆలాపించు.

ఆలావర్తము-స. ఆలవట్టము.

ఆలి-తె. హీనము. క్రి. ఆలిగొను- గేలిచేయు. స. 1. చెలికత్తె. 2. వరుస. రూ. ఆళి.

ఆలింగనము-స. కౌఁగిలింత.

ఆలించు-తె. విను. రూ. ఆలకించు.

ఆలిచిప్ప-తె. నత్తచిప్ప.

ఆలీఢము-స. 1. నాకఁబడినది. 2. విలుకాఁడు కుడికాలుచాఁచి నిలుచుట.

ఆలు-తె. 1. భార్య. 2. స్త్రీ. (బ. ఆండ్రు) 3. ఆవుశబ్ద బహువచనరూపము. సమా. ఆలకాపరి- 1. గొల్లవాఁడు. 2. కృష్ణుఁడు. ఆలపోతు, ఆలఱేఁడు-ఆఁబోతు. ఆలుమగలు-దంపతులు.

ఆలోకనము-స. 1. చూపు. 2. కాంతి. రూ. ఆలోకము. క్రి. ఆలోకించు.

ఆలోచన-స. యోచన, తలంపు. రూ. ఆలోచనము. క్రి. ఆలోచించు.

ఆలోలము-స. 1. చంచలమైనది. 2. ఆసక్తిగలది.

ఆవ-తె. 1. ఆవగింజ. 2. పల్లపునేల. 3. చీడ. 4. జ్ఞప్తి. సమా. ఆవకాయ- మామిడి ఊరుఁగాయ. క్రి. ఆవపాఱు- జ్ఞప్తికివచ్చు.

ఆవజము-వి.(ఆరజము)రుంజ. [ఆవటిల్లు.

ఆవటము-తె.1.పొందిక. 2.పద్ధతి. క్రి.ఆవటించు,

ఆవడ-తె. 1. అమవస. 2. చేఁదుబీఱ.

ఆవడి-తె. ఉపద్రవము. రూ. హావడి, ఆవలి, ఆవళి.

ఆవము-వి. (ఆవాపము) 1. కుమ్మరిఆవము. 2. ఇటికలు కాల్చు చోటు, సూళ. రూ. ఆమము.

ఆవరణము-స. ఇంటి చుట్టు ప్రదేశము. 2. కప్పు. 3. మూఁత. క్రి. ఆవరించు- క్రమ్ము.

ఆవర్తనము-స. 1. మరలుట. 2. పాఠ పునశ్చరణము. రూ. ఆవర్తము. క్రి. ఆవర్తించు.

ఆవర్తము-స. 1. ఆవర్తనము. 2. సుడి.

ఆవల-చూ. అవల.

ఆవలి-తె. చూ. ఆవడి.
స. 1. పంక్తి. 2. సమూహము. రూ. ఆవళి.

ఆవలు-తె. ఆవగింజలు. రూ. ఆవాలు.

ఆవశ్యకము-స. అక్కఱ.

ఆవళి-చూ. ఆవడి.

ఆవాపము-స. 1. పాదు. 2. విత్తుట. 3. ఆవము.

ఆవాలము-చూ. ఆలవాలము.

ఆవాసము-స. ఇల్లు.

ఆవాహనము-స. పిలుపు. (వ్య. విసర్జనము)

ఆవి-తె. 1. శ్వాసము. 2. ఆవిరి. 3. తాపము. క్రి. ఆవించు.

ఆవిరి-తె. ఉడికిన నీటినుండి లేచు పొగ.రూ.ఆవి.

ఆవిర్భవము-స. పుట్టుక. రూ. ఆవిర్భావము. క్రి. ఆవిర్భవించు.

ఆవిలము-స. కలుషము.

ఆవిష్కరణము-స. ప్రకటన. రూ. ఆవిష్కృతి, ఆవిష్క్రియ. క్రి. ఆవిష్కరించు.

ఆవు-తె. గోవు.

ఆవురు-తె. రోదనధ్వని. రూ. బావురు.

ఆవులించు-తె. జృంభించు. కృ. ఆవులింత.

ఆవృతము-స. చుట్టుకొనఁబడినది.

ఆవృత్తము-స. తిరుగుడుపడినది.

ఆవృత్తి-స. 1. తిరుగుడు. 2. తడవ. 3. వల్లె.

ఆవేగము-స. 1. తొట్రుపాటు. 2. చింత.

ఆవేదనము-స. తెలుపుట. క్రి. ఆవేదించు.

ఆవేశనము-స. 1. శిల్పిశాల, పట్టెడ. 2. ప్రవేశము. 3. కోపము. 4. ఇల్లు.

ఆవేశము-స. 1. ఒడలెఱుఁగమి. 2. పిశాచము పట్టుట. 3. తొందర. 4. కోపము. క్రి. ఆవేశించు.

ఆశ-స. 1. కోరిక. 2. దిక్కు. క్రి. ఆశించు.

ఆశంసనము-స. కోరుట. క్రి. ఆశంసించు.

ఆశయము-స. 1. అభిప్రాయము. 2. మనస్సు. 3. ఆధారము.

ఆశాసనము-స. దీవన. క్రి. ఆశాసించు.

ఆశి-స. పాముకోఱ. సమా. ఆశీవిషము-పాము.

ఆశీస్సు-స. 1. దీవన. 2. హితముకోరుట. 3. పాముకోఱ. సమా. ఆశీర్వాదము - దీవన. క్రి. ఆశీర్వదించు.

ఆశుగము-స. 1. బాణము. 2. గాలి. (వ్యు. వేగముగా పోవునది)

ఆశువు-స. వేగము. సమా.—కవిత్వము-యోచింపక వేగముగఁ జెప్పుకవిత్వము. చూ. కవిత్వము.

ఆశౌచము-స. అంటు, అశుచిత్వము. రూ. అశౌచము.

ఆశ్చర్యము-స. వింత. (వి. అచ్చెరువు)

ఆశ్రమము-స. 1. పర్ణశాల. 2. మఠము. 3. పాఠశాల. 4. బ్రహ్మచర్యాది. ఇవినాలుగు: బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము. సమా. ఆశ్రమస్వీకారము - సన్న్యసించుట.

ఆశ్రయము-స. 1. ప్రాపు. 2. బలవంతుని జేరుట. 3. ఇల్లు. 4. ఆధారము. 5. సాహాయ్యము. 6. విశ్రాంతిస్థలము. 7. శరణాలయము. క్రి. ఆశ్రయించు. సమా. ఆశ్రయాశుఁడు- 1. అగ్ని. 2. ప్రాపును చెఱచువాఁడు. ఆశ్రితుఁడు-ఆశ్రయించుకొని యుండువాఁడు.

ఆశ్లేషము-స. ఆలింగనము. ఆశ్లేష-స. ఇరువదేడింట తొమ్మిదవ నక్షత్రము. క్రి. ఆశ్లేషించు.

ఆశ్వయుజము-స. ఏడవమాసము. రూ. ఆశ్వినము.

ఆఖ్యానము-స. 1. గ్రంథభాగము. 2. ఊఱడించుట. క్రి. ఆశ్వసించు, ఆశ్వాసించు.

ఆశ్వపతుఁడు-స. గుఱ్ఱపురౌతు.

ఆషాఢము-స. 1. బ్రహ్మచారి ధరించు మోదుగకోల. 2. నాలవమాసము.

ఆస-వి. (ఆశ) 1. అపేక్ష. 2. దిశ. క్రి. ఆసించు.

ఆసంగము-స. 1. ఆసక్తి. 2. ఆశ్రయము.

ఆసక్తి-స. ఆశ.

ఆసక్తుఁడు-స. ఆసగొన్నవాఁడు.

ఆసత్తి-వి. (ఆసక్తి) ఆస.
స. 1. లాభము. 2. సంగమము. 3. అన్వయము చెడని పదముల కూర్పు.

ఆసనము-స. 1. పీఠము. 2. దండెత్తిపోక నిలుచుట. 3. పద్మాదియోగాసనము.

ఆసన్నము-స. దాపు.

ఆసరా-హిం. ప్రాపు, ఆశ్రయము.

ఆసవము-స. 1. కల్లు. 2. పూఁదేనె.

ఆసాది-తె. మాదిగవాఁడు.

ఆసామి-హిం. మనుష్యుఁడు.

ఆసీనుఁడు-స. కూర్చున్నవాఁడు.

ఆసు-తె. సాలెవాని యుపకరణము. [వలకుతిరుగు.

ఆసుపోయు-తె. 1. పోఁగువాటించు. 2. ఈవలా

ఆసురము-స. ధనమిచ్చి కన్యనుగొని చేసికొనెడు పెండ్లి. (చూ. వివాహము)

ఆసురుఁడు-స. నిర్‌ఋతి. [చనము.

ఆసేకము-స. 1. చల్లుట. 2. తడుపుట. రూ. ఆసే

ఆస్కందనము-స. 1. యుద్ధము. 2. తిరస్కారము. 3. ముట్టడి.

ఆస్కందితము-స. అశ్వగతిభేదము. (చూ. గతి)

ఆస్తరణము-స. 1. ఆసనము. 2. పఱపు. రూ. ఆస్తరము. [2. ధనము.

ఆస్తి-స. 1. సంపాదించిన భూమి, ధనము మొ.

ఆస్తికుఁడు-స. దేవుఁడున్నాఁడని నమ్మువాఁడు. (వ్య. నాస్తికుఁడు)

ఆస్తిక్యము-స. దేవుఁడున్నాఁడను నమ్మిక.

ఆస్థ-స. 1. ఉనికి. 2. యత్నము. 3. కోరిక. 4. గుటి.

ఆస్థానము-స. 1. సభ. 2. రాజసభ.

ఆస్పదము-స. 1. నెలవు. 2. పని. [ఆస్ఫాలించు.

ఆస్ఫాలనము-స. చఱపు. రూ. ఆస్ఫాలము. క్రి.

ఆస్ఫోటనము-స. 1. చఱపు. 2. పోటు. 3. చీలిక. క్రి. ఆస్ఫోటించు.

ఆస్యము-స. 1. ముఖము. 2. నోరు.

ఆస్రము-చూ. అస్రము.

ఆస్వాదనము-స. 1. అనుభవము. 2. చవిచూచుట. రూ. ఆస్వదనము. క్రి. ఆస్వాదించు, ఆస్వదించు.

ఆహకము-తె. కుదువ. రూ. ఆయకము.

ఆహతము-స. 1. కొట్టఁబడినది. 2. తప్పెట. 3. క్రొత్తగుడ్డ. [3. ఆకర్షించు.

ఆహరించు-స. 1. భుజించు. 2. అపహరించు.

ఆహర్త-స. ఆహరించువాఁడు.

ఆహవనము-స. యజ్ఞము. [అగ్ని.

ఆహవనీయము-స. త్రేతాగ్నులలో నొకటి. చూ.

ఆహవము-స. యుద్ధము. రూ. ఆహోవము. (వ్యు. దీనియందు పరస్పరము పిలువఁబడుదురు)

ఆహా-తె. ఔరా. రూ. అహా, అహో.

ఆహారము-స. 1. భోజనము. 2. అపహరణము. క్రి. ఆహరించు.

ఆహార్యము-స. 1. తెచ్చుకొనఁదగినది. 2. ఒక తెగ అభినయము.

ఆహికము-స. ప్రతిదినమువచ్చు జ్వరము.

ఆహితము-స. 1. ఉంచఁబడినది. 2. చేయఁబడినది.

ఆహుతి-స. అగ్నిలో వేల్చుట. [అహోపురుషిక.

ఆహోపురుషిక-స. వీరాలాపము, బడాయి. రూ.

ఆహ్నికము-స. పగలుచేయఁదగిన కర్మము.

ఆహ్లాదము-స. సంతోషము.

ఆహ్వ-స. 1. పేరు. 2. పిలుపు. రూ. ఆహ్వయము.

ఆహ్వానము-స. పిలుపు. [హము.

ఆళి-స. 1. పంక్తి. 2. చెలికత్తె. 3. తేలు. 4. సమూ

ఆళుగ-తె. ఈతచెక్కలవంటి చెక్కలుగల ఒక తెగ పంది. రూ. ఆళువ.

ఆళువరి-తె. అలంగము. రూ. ఆడువరి.

ఆళువారు-అ. 1. హరిభక్తుఁడు. 2. గరుడుఁడు. రూ. ఆళ్వారు.

ఆక్లు-తె. ఆరుకలు.

ఇ

ఇంకు-తె. 1. వట్టిపోవు. 2. ఎండు. రూ. ఇనుకు, ఈఁకు. కృ. ఇంకుడు.

ఇంకువ-తె. 1. గుఱుతు. 2. మెట్టు.

ఇంగలము-స. 1. అగ్ని. 2. అగ్నికణము. (వి. ఇంగిలము)

ఇంగితము-స. ఎదుటివారి యభిప్రాయము.

ఇంగిలము-వి. (ఇంగలము) 1. అగ్గి. 2. మిణుఁగురు.

ఇంగిలికము-వి. (హింగుళము) ఎఱ్ఱని మందు వస్తువు. రూ. ఇంగిలీకము.

ఇంగుదము-స. గారచెట్టు. రూ. ఇంగుది.

ఇంగువ-వి. (హింగువు) కూరలలో నుపయోగించు వస్తువు.

ఇంచు-తె. 1. ఇంపగు. 2. కోరు. కృ. ఇంపితము, ఇంపు. వి. (ఇక్షువు) చెఱకు. సమా. ఇంచుఁ

బోఁడి -ఆఁడుది.— విలుకాఁడు - మన్మథుఁడు. రూ. ఇంచువిలుతుఁడు,—విల్తుఁడు.

ఇంచుక-తె. కొంచెము.

ఇంచుమించు-తె. రమారమి. [ఇంట్రము.

ఇంటరము-తె. *1*. ఇఱుకు. *2*. సంకటము. రూ.

ఇండె-తె. *1*. ఎముకకీలు. *2*. చీలిక.

ఇంత-తె. (ఈ+అంత) *1*. ఈకొలఁది. *2*. ఇది యంతయు.

ఇంతి-తె. ఆఁడుది.

ఇందము-తె. కోసికొనుము. (వాడుకలో 'ఇందా')

ఇంది, ఇందిర-స. లక్ష్మి.(వ్యు. సంపదనిచ్చునది, సంపదగలది)

ఇందిందిరము-స. పెద్దజాతి తుమ్మెద. (వ్యు. పద్మసంపదతోఁ గూడినది)

ఇందీవరము-స. *1*. నీలపుఁదామర. *2*. నల్లకలువ. (వ్యు. లక్ష్మికి నిలయమైనది)

ఇందు-తె. *1*. అడఁగు. *2*. ఇముడు. *3*.ఇచ్చోట.

ఇందుఁడు-స. చంద్రుఁడు. (వ్యు. చల్లనివాఁడు, తేమకలిగించువాఁడు) సమా. ఇందువారము - సోమవారము.

ఇందుగు-తె. చిల్లగింజ. రూ. ఇందువు.

ఇందుప్పు-తె. సైంధవలవణము.

ఇంద్రియము-స. *1*. రేతస్సు. *2*. చర్మాది. (జ్ఞానేంద్రియములు : త్వక్చక్షు జిహ్వా ఘ్రాణ శ్రవణములు. కర్మేంద్రియములు: వాక్పాణి పాద పా యూపస్థలు)

ఇంద్రుఁడు-స. *1*. దేవతలరాజు. *2*. (రెండవ పద మగుచో) శ్రేష్ఠుఁడు. (వ్యు. అధికారము కల వాఁడు) సమా. ఇంద్రగోపము-ఆరుద్రపురుగు. —జాలము - కనుకట్టువిద్య. —జిత్తు - మేఘనాదుఁడు. —నీలము-నీలమణి. —లుప్తకము- *1*. బట్టతల. *2*. పేనుకొఱికిన తల. ఇంద్రాణి- ఇంద్రునిభార్య, శచీదేవి. ఇంద్రావరజుఁడు - విష్ణువు.

ఇంధనము-స. వంటచెఱకు.

ఇంపితము-తె. ఇంపు. [రూ. ఇంబు.

ఇంపు-తె. *1*. ఇష్టము. *2*. ఇచ్ఛ. *3*. ఆనందము.

ఇఁక-తె. ఈమీఁద. రూ. ఇఁగ.

ఇక్క-తె. *1*. చోటు. *2*. ఇల్లు.

ఇక్కట్టు-తె. (ఇక్కు+కట్టు) సంకటము.

ఇక్కడ-తె. (ఈ+కడ) ఇచ్చోటు.

ఇక్కము-తె. *1*. ఇఱుకటము. *2*. సంకటము.

ఇక్కు-తె.—పై—రూ. ఇఱుకు.

ఇక్కుపాటు-తె. —పై—

ఇక్కువ-తె. *1*. ఉనికి. *2*. జాడ. *3*. చోటు. *4*. కళాస్థానము.

ఇక్షువు-స. చెఱకు. (వ్యు. కోరఁదగినది) (వి. ఇంచు) సమా.—ధన్వుఁడు - మన్మథుఁడు. (ఇట్లే ఇక్షుసాయకుఁడుమొ.) — వనము- చెఱకుతోఁట. ఇక్షూదము-చెఱకుసంద్రము.

ఇగము-వి. (హిమము)మంచు.రూ.ఇవము,ఈము.

ఇగిరిక-తె. *1*. అత్తెసరు. *2*. హవిస్సు.

ఇగిలించు-తె. పండ్లుచూపు. రూ. ఇగులుచు, ఇగుల్చు, ఇవులుచు, ఇవుల్చు. కృ. ఇగిలింత.

ఇగురు-తె. *1*.ఇంకు. *2*. చిగురు. *3*. అంకురము. రూ. ఇవురు. సమా. ఇగురుఁబోఁడి - ఆఁడుది. క్రి. ఇగిరించు, ఇగురించు, ఇగురుచు,ఇగుర్చు.

ఇగో-తె. ఇదిగో.

ఇగ్గు-తె. వెనుకకొఱకు. రూ. ఈగు. క్రి. ఇగ్గులాడు. *1*.ఒకరినొకరు లాగుకొను. *2*. వెనుక కీడ్చు. కృ. ఇగ్గులాట.

ఇచటు-తె. (ఈ + చోటు) ఈస్థలము. రూ. ఇచ్చటు, ఇచ్చొటు, ఇచ్చోటు, ఇచ్చో.

ఇచ్ఛ-వి. (ఇచ్ఛ) 1. కోరిక. 2. చిత్తము. క్రి. ఇచ్ఛగించు.

ఇచ్ఛకము-తె. 1. ప్రియవచనము, ముఖస్తుతి.

ఇచ్ఛకాలమారి-తె. ముఖస్తుతులాడువాఁడు. రూ. ఇచ్ఛగొండి.

ఇచ్చు-తె. 1. ఒసఁగు. 2. దానముచేయు.

ఇచ్ఛ-స. ఇచ్ఛ. క్రి. ఇచ్ఛించు.

ఇజారు-తె. 1. శ్రమము. 2. సంకటము.

ఇట-తె. ఇక్కడ.

ఇటిక-వి. (ఇష్టిక) మట్టితోఁజేసి కాల్చిన రాయి. రూ. ఇటుక.

ఇటు-తె. 1. ఈ ప్రకారము. 2. ఇక్కడకు. రూ. ఇటులు, ఇట్టు, ఇట్టులు.

ఇట్టలము-తె. అధికము. [(బ. ఇట్టిరు.)

ఇట్టి-తె. ఇటువంటి. సమా. ఇట్టిఁడు - ఇట్టివాఁడు.

ఇడ-స. 1. ఒకనాడి. 2. బుధుని భార్య. రూ. ఇల, ఇళ.

ఇడి-తె. అవిపెట్టి యుడికించిన భక్ష్యము.

ఇడియు-తె. చీలు. క్రి. ఇడుపు.

ఇడు-తె. 1. ఉంచు. 2. ఇచ్చు.

ఇడుపు-తె. 1. చీలిక. 2. గోడయిరుపార్శ్వముల మీఁది చోటు. 3. ప్రక్క.

ఇడుమ-తె. ఆపద.

ఇడ్డెన-తె. వాసెనకుడుము.

ఇతఁడు-తె. ఈ మనుజుఁడు. రూ. ఈతఁడు.

ఇతము-వి. (హితము) ఇంపు. రూ. ఇతవు.

ఇతరము-స. అన్యము. సమా. ఇతరేతరము- పరస్పరము.

ఇతవు-చూ. ఇతము. సమా. ఇతవరి- హితము చెప్పువాఁడు. రూ. ఇతకరి, ఇతవుఁడు.

ఇతిహాసము-స. పూర్వపు కథ. [పిత్తళి.

ఇత్తడి-వి. (పిత్తలము) ఒక లోహము. రూ. ఇత్తళి,

ఇత్తిగ-తె. (ఇరు + తిగ) ఆఱు. [రూ. ఇద్ది.

ఇది-తె. (ఈ + అది) 1. ఈవస్తువు. 2. ఈమె.

ఇద్దుగ-తె. (ఇరు + దుగ) నాలుగు.

ఇద్దుము-తె. (ఇరు + తూము) రెండు తూములు.

ఇద్ధము-స. 1. ప్రకాశము. 2. పరిశుద్ధము.

ఇధ్మము-స. సమిధ. (వ్యు. కాల్పఁబడునది)

ఇని-తె. ఇంతమాత్రము. రూ. ఇన్ని.

ఇను-తె. (సమాసమందు) రెండు. సమా.—మడి- రెట్టింపు. రూ. ఇన్మడి, ఇమ్మడి, ఇబ్బడి. క్రి. ఇనుమడించు.—మనుమఁడు-మనుమని కొడుకు. —మాఱు- రెండుమాఱులు.—మిక్కిలి- అత్యధికము. ఇన్నూఱు- రెండువందలు.

ఇనుము-తె. ఒకలోహము. సమా. ఇనుపకచ్చడము, ఇనుపగోచి- ఇంద్రియనిగ్రహము.

ఇపుడు-తె. (ఈ + ప్రొద్దు) ఈ సమయము, రూ. ఇప్పుడు, ఇప్డు.

ఇప్ప-తె. మధూకవృక్షము.

ఇబ్బంది-తె. (ఇరు + బంది) 1. మిక్కిలి నిర్బంధము. 2. కష్టము. 3. (ఇరు + పంది) అడవి పందికిని ఊరఁబందికిని పుట్టిన పంది.

ఇబ్బడి-చూ. ఇనుమడి. క్రి. ఇబ్బడించు.

ఇభము-స. ఏనుఁగు. (వ్యు. పోవునది.)

ఇభి-స. ఆఁడేనుఁగు. రూ. ఇభ్య.

ఇభ్య-స. 1-చూ. పై. 2. ఒడయురాలు.

ఇభ్యుఁడు-స. 1. ఒడయఁడు. 2. ధనికుఁడు. (వ్యు. గొప్పవాఁడు)

ఇముడు-తె. 1. పొందుపడు. 2. అణఁగు. 3. చొచ్చియుండు. కృ. ఇమిడిక.

ఇమురు-తె. 1. ఇంకు. 2. తేమయగు. కృ. ఇమ్మిరి, ఈమిరి.

ఇమ్మడి-తె. ఇనుమడి.

ఇమ్మిరి-తె. తేమ. రూ. ఈమిరి.

ఇమ్ము-తె. 1. స్థానము. 2. ఇంపు. 3. అనుకూల్యము. 4. ఉపాయము. 5. సుఖము. 6. యుక్తము. 7. స్పష్టము. 8. ఇల్లు. సమా. ఇమ్ముదప్పు- సంకటము.

ఇయ్యకొను-తె. సమ్మతించు. రూ. ఈయకొను. కృ. ఇయ్యకోలు.

ఇరవు-తె. 1. చోటు. 2. స్థిరము.

ఇరిణము-స. చౌటినేల. రూ. ఈరిణము.

ఇఱియు-తె. 1. కదియు. 2. నలఁగు. 3. సన్నగిలు. కృ. ఇఱుకు.

ఇరివిలి-తె. పోగర.

ఇరు-తె. (సమాసమందు) రెండు. సమా. ఇరాఱు- పండ్రెండు. రూ. ఈరాఱు. ఇరుగడ- రెండు ప్రక్కలు.(ఇట్లే ఇరుగెలఁకులు మొ.)—గురు- ఇద్దఱు. రూ. ఇరువురు. —ఁదలపాము- రెండు ప్రక్కల ఒకేతీరుననుండుపాము, పూడుఁబాము, డుండుభము.—ఁదలపులుగు-గండభేరుండపక్షి. —ఁబుట్టువు- 1. పక్షి. 2. బ్రాహ్మణుఁడు, ద్విజుఁడు.—తిగ-ఆఱు. రూ. ఇత్తిగ.—దంతి- ఏనుఁగు. —వండ్రు- ఇరువదిమంది. (ఇరు+పదుండ్రు) —వది- రెండుపదులు.—వాఁగు- ఉభయసేన. —వాయి- మలమూత్రద్వారములు. —వాయిపక్కి- గండభేరుండము.

ఇఱుకు-తె. 1. కొంచెములో అడఁగు, అడఁచు. 2. అదుముపడు. 3. అదుము. 4. కృ. గొంది. సమా.— ప్రాను- పశువులుపోకుండ నాటు పంగల గుంజ.

ఇరుగు-తె. ప్రక్కయిల్లు. రూ. ఇరువు.

ఇఱుము-తె. మఱుఁగు.

ఇరులు-తె. చీఁకటి. సమా.— గొంగ- సూర్యుఁడు.

ఇరుస-తె. రెండు సంచములు.

ఇరుసు-తె. బండిచక్రముల కట్టముగా వేయు ఇనుపకడ్డీ, అక్షము.

ఇఱ్ఱి-తె. జింక. సమా.— గోఱజము- కస్తూరి.

ఇఱ్ఱింకులు-తె. (ఇంకులు+ఇంకులు) మిక్కిలి యింకుటలు.

ఇఱ్ఱియలు-తె. పార్శ్వము. [3. గోవు.

ఇల-స. 1. బుధునిభార్య. (రూ. ఇడ) 2. భూమి.

ఇలకఱచు-తె. పండ్లు బిగించు. రూ. ఈలకఱచు.

ఇలకోడి-తె. కీఱుమని యఱచు పురుగు. రూ. ఈల పురుగు.

ఇలాయి-తె. చుట్టువత్తులువేయు దివ్వటి.

ఇలి-తె. 1. మెతుకు. 2. అన్నము.

ఇలు-తె. గృహము. రూ. ఇల్లు. సమా.—దొర- గృహస్థు. (ఇట్లే ఇలుతేఁడు మొ.) —వడి- 1. మంచినడత. 2. కులగౌరవము. —వరము- చిన్నగుడిసె. రూ. ఇలువారము. —వరుస- వంశానుక్రమము. —వేలుపు- కులదేవత.

ఇలుకు-తె. 1. కీళ్లసరము బెణఁకు. 2. కృ. బెణఁకుట.

ఇలుగు-తె. చచ్చు. రూ. ఈలుగు.

ఇల్లము-తె. రెండుపలములు. (ఇరు+పలము)

ఇల్లామల్లి-తె. కొండీఁడు.

ఇల్లి-తె. ఉపవాసము.

ఇల్లిగ్గులు-తె. (ఇగ్గులు+ఇగ్గులు) 1. మిక్కిలి ఒఱగుట. 2. అధైర్యము.

ఇల్లిముక్కు-తె. పగిలి నెత్తురు కాఱు ముక్కు లోపలి భాగము.

ఇల్లు-తె. గృహము. రూ. ఇలు. సమా. ఇల్లటము-అల్లుఁడు మామగారింటనే వసించుట. రూ. ఇల్లంట్రము, ఇల్లఱికము. ఇల్లడ - దాఁచుమని యిచ్చిన సొమ్ము. ఇల్లరము - గార్హస్థ్యము. ఇల్లరి-1. ఇంటిపస్ను. 2. అద్దె. ఇల్లాలు-1. భార్య. 2. ఇంటి యజమానురాలు.

ఇవక-వి. (హిమము) 1. శైత్యము. 2. చెమ్మ.

ఇవతల-తె. ఈవలిప్రదేశము. రూ. ఈతల.

ఇవతళించు-తె. పల్లనగు. రూ. ఇవతాళించు. కృ. ఇవతాళింపు.

ఇవము-చూ. ఇగము. సమా.—సూడు-సూర్యుఁడు.

ఇవల-తె. (ఈ+వలను) ఇవతల. రూ. ఇవ్వల. ఈవల.

ఇవురు-చూ. ఇగురు.

ఇవులుచు-చూ. ఇగిలించు.

ఇషణము-స. ఇచ్ఛ. రూ. ఈషణము.

ఇషికము-స. 1. బాణము. 2. కుంచె. రూ. ఇషీకము.

ఇషువు-స. బాణము. (వ్యు. శత్రువునుగూర్చిపోవునది) సమా. ఇషుధి-అమ్ములపొది. ఇష్వాసము-విల్లు.

ఇష్టక-స. ఇటిక. రూ. ఇష్టిక.

ఇష్టము-స. 1. కోరిక. 2. కోరఁబడినది. 3. యజ్ఞకర్మము. క్రి. ఇష్టించు. సమా.—దేవత-కులదేవత. క్రి. ఇష్టపడు.

ఇష్టి-స. 1. యజ్ఞము. 2. కోరిక.

ఇష్టుఁడు-స. ప్రియుఁడు.

ఇసడిలు-తె. 1. విసుగు. 2. అలయు.

ఇసిరో-తె. 1. ఛీకొట్టుట. 2. విసుగుసూచన. రూ. ఇస్సిరో, ఇస్సీ.

ఇసిఱింతలు-తె. చలనము.

ఇసుక-తె. ఏటనుండు సన్నని ఱాలు. రూ. ఇసుము. సమా. దిన్నె-సైకతము--పులకండము-కలకండ.

ఇసుమంత-తె. కొంచెము.

ఇసుళ్లు-తె. ఱెక్కచెదలు. రూ. ఈసుళ్లు.

ఇహము-స. ఈలోకము. (వ్య. పరము)

ఇహీహీ-తె. నవ్వుటయందలి ధ్వని.

ఈ

ఈ-తె. ఎదుటనుండుదానిని దెలుపునది.

ఈండ్ర-తె. కల్లుగీఁచి జీవించు ఒకజాతి. (ఈఁడిగ అనియు.)

ఈండ్రము-తె. పీడనము. క్రి. ఈండ్రించు.

ఈఁక-తె. పక్షియెఱక. రూ. ఈఁకె.

ఈఁకు-చూ. ఇంకు. [సాలెపురుగు.

ఈఁగ-తె. మక్షిక. రూ. ఈవ. సమా. ఈఁగపులి-

ఈఁగు-తె. 1. ప్రవేశించు. 2. తొలఁగు. 3. ఓడు. 4. దయ్యు. 5. చచ్చు. [ఈఁటె.

ఈఁటియ-తె. పొడిచెడి సాధనము, కుంతము. రూ.

ఈఁత-తె. 1. ఈఁదుట. 2. ఈనుట. 3. అడవిఖర్జూరపుచెట్టు.

ఈఁద-తె. చలిగాలి. రూ. ఈఁదర.

ఈఁదు-తె. 1. ఈఁతకొట్టు. 2. దాఁటు. 3. గాలి. 4. ఈఁతచెట్టు.

ఈకడ-తె. ఈచోట. రూ. ఇక్కడ.

ఈకువ-తె. తడి.

ఈకె-తె. (ఈ+అక+ఎ) ఈమె.

ఈకొను-చూ. ఇయ్యకొను. కృ. ఈకోలు.

ఈక్షణము-స. 1. కన్ను. 2. చూపు. రూ. వీక్షణము. క్రి. ఈక్షించు.

ఈగడ-తె. జాడ.

ఈగి-తె. దానము. రూ. ఈవి. సమా.—కాఁడు-దానశీలుఁడు. —మ్రాను- కల్పవృక్షము.

ఈగు-చూ. ఇగ్గు. [రూ. ఈస.

ఈచ-తె. కాలుచేతులు సన్నగిలిపోయిన వంకర.

ఈచు-తె. 1. పాలు వట్టిపోవు. 2. అడుగంటు.

ఈచుకపోవు-తె. చావుదూడను కను.

ఈటు-తె. వ్యర్థము. క్రి. ఈటువోవు.

ఈశేరు-తె. అన్నము చల్లారు.

ఈడ-తె. 1. ఇక్కడ. 2. ఎల్లికిత్తలి.
స. స్తోత్రము.

ఈడిగ-తె. కల్లుగీఁచిజీవించు ఒకజాతి. రూ. ఈండ్ర.

ఈడిగిలఁబడు-తె. 1. చతికిలఁబడు. 2. మొండి వేసికొనికూర్చుండు. రూ. ఈడిగిలు, ఈడిగిల్లు.

ఈడు-తె. 1. సాఁగు. 2. జాఱు. 3. పాలుపిదుకు. 4. సమానము. 5. వయస్సు. 6. యౌవనము. 7. జీవితకాలము. సమా.—ప్రాయము - యౌవనము. —ముంత - పాలుపితుకు ముంత. క్రి. ఈడుచు - లాగు. కృ. ఈడుపు. ఈడుపెట్టు-తాకట్టించు.

ఈడేఱు-1. వృద్ధినొందు. 2. నెఱవేఱు. 3. ప్రథమ రజస్వలయగు.

ఈతఁడు-చూ. ఇతఁడు.

ఈతల-చూ. ఇవతల.

ఈతి-స. ఉపద్రవము. (ఈతిబాధ లాఱు: ఎలుకల దండు, మిడుతలదండు, చిలుకలదండు, చేరువ సున్నరాజు, అతివృష్టి, అనావృష్టి)

ఈదృశము-స. ఇటువంటిది.

ఈన-తె. 1. ఆకులలోని నరము. 2. ఖిస్తరి కుట్టుటకై సన్నగాఁజీల్చిన జొన్నకఱ్ఱబొబ్బడము. రూ. ఈనియ, ఈనె.

ఈను-తె. పశ్వాదులు ప్రసవించు. కృ. ఈనిక.

ఈపి-తె. పేసుగ్రుడ్డు. రూ. ఈపు.

ఈపె-తె. (ఈ+అవ+ఎ) ఈయమ.

ఈప్స-స. కోరిక.

ఈప్సితము-స. 1. కోరఁబడినది. 2. కోరిక.

ఈబరి-తె. నిష్ప్రయోజకుఁడు. రూ. ఈబరికొట్టు.

ఈమిరి-తె. తడి. ఈ. ఇమ్మిరి.

ఈము-చూ. ఇగము.

ఈమె-తె. (ఈ+అమ+ఎ) ఈపె.

ఈయ-తె. కోరిక. [కోలు, ఈకోలు.

ఈయకొను-అంగీకరించు. రూ. ఈకొను. కృ. ఈయ

ఈయన-తె. (ఈ+అన) ఇతఁడు.

ఈఱతాఱలు-తె. హెచ్చుతగ్గులు.

ఈరము-తె. పొదరిల్లు. రూ. ఈఱమి, ఈఱము.

ఈరస-వి. (ఈర్ష్య) 1. పగ. 2. కోపము. 3. అసూయ. రూ. ఈరసము, ఈసు. క్రి. ఈరసించు.

ఈరాఱు-చూ. ఇరాఱు.

ఈరిక-తె. మొలక.

ఈరు-తె. 1. అల్పము. 2. పేసుగ్రుడ్డు. రూ. ఈపి. సమా. ఈరెండ-కొంచెపాటి ఎండ. ఈరెలుఁగు-హీనస్వరము.

ఈరుచు-తె. ఈపివచ్చునట్లు ఈర్పెనతోఁ దువ్వు.

ఈరుపెన-తె. ఈపినీడ్చు పొడవైన దువ్వెన. రూ. ఈర్పెన. [3. యథేచ్ఛము.

ఈరువాఱు-తె. 1. విహరించు. 2. విహారము.

ఈరువు-తె. మాంసము.

ఈరేడు-తె. (ఇరు+ఏడు) పదునాలుగు.

ఈరేను-తె. (ఇరు+ఏను) పది.

ఈర్ష్య-స. ఓర్వలేమి. (వి. ఈరసము)

ఈర్ష్యాళువు-స. ఓర్వలేనివాఁడు.

ఈల-తె. 1. నాలుక మడిచి చేయు సన్నని శబ్దము. (రూ. ఈస) 2. చిమ్మటకూఁత. 3. సిగ్గు. క్రి. ఈలకఱచు-ఊపిరిబిగఁబట్టి పండ్లుకఱచుకొను. రూ. ఇలకఱచు. సమా.—గ్రద్ద-1. ఒక తెగడేగ. 2. లోభి.—పురుగు-1. చిమ్మట. 2. ఇలకోడి.

ఈలుగు-తె. చచ్చు. రూ. నీలుగు, ఈల్గు, నీల్గు.

ఈలువు-తె. 1. పాతివ్రత్యము. 2. మానము. 3. ధైర్యము.

ఈవ-తె. ఈఁగ.

ఈవరి-తె. (ఈవి+అరి) ఈవికాఁడు, దాత.

ఈవల-చూ. ఇవల.

ఈవి-తె. రూ. ఈగి. సమా. ఈవుల మొదవు - కామధేనువు.—మ్రాను-కల్పకము.-రతనము-చింతామణి.

ఈవు-తె. నీవు.

ఈశానుఁడు-స. 1. శివుఁడు. 2. రాజు.

ఈశాన్యము-స. ఈశానుని దిక్కు, పూర్వోత్తరము. సమా. ఈశాన్యభూమి-శ్మశానము.

ఈశుఁడు-స. 1. శివుఁడు. 2. ప్రభువు. [రము.

ఈశ్వర-స. అఱువదింట పదునొకండవ సంవత్స

ఈశ్వరి-స. పార్వతి.

ఈశ్వరుఁడు-స. 1. శివుఁడు. 2. పరమాత్మ. 3. ప్రభువు. 4. (రెండవ పదమైనచో) శ్రేష్ఠుఁడు.

ఈషణము-స. 1. కోరిక. 2. ప్రేమ. రూ. ఇషణము. (ఈషణత్రయము: ధనేషణము, దారేషణము, పుత్రేషణము)

ఈస-చూ. ఈచ. [ఈసడించు.

ఈసడము-తె. 1. నింద. 2. అసహ్యము. క్రి.

ఈసరుఁడు-వి. ఈశ్వరుఁడు.

ఈసు-చూ. ఈరస.

ఉ

ఉంకించు-తె. యత్నించు. రూ. ఊఁకించు, ఊఁకు.

ఉంకు-తె. 1. ఎగురు. 2. సమ్మతి. సమా. ఉంకుటుంగరము-పెండ్లియందు వధూవరులు మార్చుకొనెడి ఉంగరము.

ఉంకువ-తె. అల్లుఁడు కన్యకొఱకు మామకిచ్చు ద్రవ్యము, ఓలి.

ఉంగ-తె. ఉగ్గు.

ఉంగరము-తె. చేతివ్రేలినగ. రూ. ఉంగ్రము.

ఉంగడి-తె. నాము. రూ. ఉంగిడి.

ఉంగుటము-వి. (అంగుష్ఠము) బొటనవ్రేలు.

ఉంచు-తె. 1. పెట్టు. 2. నిలువచేయు.

ఉంఛము-స. పొలములలో రాలిన గింజల నేఱికొని జీవించుట, లేకిపని.

ఉంట-తె. 1. ఉండుట. 2. గుండ్రనిది. 3. ఉండ.

ఉండ-తె. 1. గుళిక, 2. గుండ్రము. రూ. ఉంట.

ఉండు-తె. 1. వసించు. 2. నిలువు. 3. మిగులు. ప్రే. ఉంచు.

ఉండ్ర-తె. చండ్రచెట్టు. రూ. ఉండ్రస.

ఉండ్రము-తె. గుండ్రనిది. బ. మోదకములు.

ఉందురము-స. 1. ఎలుక. 2. పందికొక్కు. రూ. ఉందురువు. (వ్యు. ముఖముచే ముట్టినదానిని ద్రవింపఁజేయునది)

ఉంపదము-తె. ఉంచుకొన్న వేశ్య.

ఉంపుడుగత్తె-తె. ఉంచుకొన్న స్త్రీ.

ఉంబ-వి. (అంభా) పశుధ్వని.

ఉంబలి-తె. పలుచనిబురద. రూ. ఉబ్బలి, ఉమ్మలి, ఊబి.

ఉంబళి-తె. పన్నులేని ఇనాము గ్రామము.

ఉక్క-తె. 1. ఉమ్మ. 2. తాపము. 3. వేడి.

ఉక్కడము-వి. (ఉత్కటము) 1. గొప్ప. 2. దుస్సహత్వము. సమా. ఉక్కడీఁడు-శూరుఁడు. [ఉక్కళుఁడు.

ఉక్కణము-తె. కావలి.

ఉక్కలుఁడు-వి. (ఉత్కటుఁడు) శూరుఁడు. రూ.

ఉక్కళము-తె. దండెత్తి వచ్చుటను తెలిసికొనుటకై ఉంచు కావలి.
వి.(ఉపనిష్కరము) పురాభిముఖ రాజమార్గము.

ఉక్కిరిబిక్కిరి-తె. ఊపిరాడమి.

ఉక్కివము-తె. కపటము. డు. కపటి.

ఉక్కిస-తె. పొడిదగ్గు.

ఉక్కు-తె. 1. చచ్చు. 2. నలఁగు. 3. మ్రగ్గు. 4. మేలియినుము. 5. శౌర్యము. సమా. ఉక్కరి - శూరుఁడు. ఉక్కిఁడు - మూర్ఖుఁడు. ఉక్కుతునుక - శూరుఁడు. క్రి. ఉక్కడఁగు - 1.క్షీణించు. 2.చచ్చు.(ఇట్లే ఉక్కఱు మొ.)

ఉక్కెఱ-తె. తీపువెట్టిన ఉప్పిండి.

ఉక్తము-స. చెప్పఁబడినది.

ఉక్తి-స. మాట.

ఉక్షము-స. ఎద్దు.

ఉగము-తె. 1. ఆయువు. 2. సంవత్సరము. (ఉగాది-సంవత్సరాది)

ఉగ్గ-తె. బిగువైన. క్రి. ఉగ్గఁబట్టు.

ఉగ్గడించు-వి. (ఉద్ఘాటించు) 1.చెప్పు. 2.మ్రోఁగు.

ఉగ్గడువు-వి. (ఉత్కటము) అధికము.

ఉగ్గము-వి. (ఉద్గ్రాహము) పట్టుకొని పోవ ననుకూలముగా పాత్రలకుఁగట్టు త్రాడు.

ఉగ్గళించు-తె. నట్టువుఁడు కొలిపించు.

ఉగ్గాడు-తె. నాశముచేయు.

ఉగ్గించు-తె. 1. నేఁతదట్టముచేయు. 2. పొగడు.

ఉగ్గు-తె. 1. బిడ్డలకుపోయు చనుఁబాలాముదము. 2. ముడుత. క్రి. ఉగ్గుపడు-ముడుతలుపడు.

ఉగ్గుడు-తె. మేర.

ఉగ్మలి-తె. ఆఁడుది.

ఉగ్రము-స. భయంకరము. డు. శివుఁడు.

ఉగ్రాణము-తె. సామగ్రు లుంచు గది.

ఉచిఁత-తె. ఉస్తెచెట్టు. రూ. ఉచ్చిఁత.

ఉచితము-స. 1. తగినది. 2. వెలలేమి.

ఉచుకరించు-తె. ఉచుక్కుమను.

ఉచ్చ-తె. మూత్రము. సమా.—బుడ్డ - మూత్రాశయము.—మల్లి-దినమొలల ఆఁడుది.

ఉచ్చము-స. ఉన్నతము.

ఉచ్చయము-స. 1. సమూహము. 2. పోఁకముడి.

ఉచ్చరణము-స. చెప్పుట. రూ. ఉచ్చారణము. క్రి. ఉచ్చరించు.

ఉచ్చాటనము-స. 1. వేళ్లతోఁబెఱుకుట. 2.పిశాచములను పాఱఁదోలుట.

ఉచ్చారము-స. మలము.

ఉచ్చావచము-స. నానావిధములైనది.

ఉచ్చి-తె. బ్రహ్మరంధ్రము, సోదు.

ఉచ్చు-తె. 1.దూఱు. 2.నాటిబయలువెడలు. 3.ఉరి.

ఉచ్చైశ్శ్రవము-స.ఇంద్రుని గుఱ్ఱము.(వ్యు.చెవులు నిక్కఁబొడుచుకొనియుండునది)

ఉచ్ఛిష్టము-స. (ఉత్+శిష్టము) ఎంగిలి.

ఉచ్ఛ్రియము-స. (ఉత్+శ్రయము) పొడవు.

ఉచ్ఛ్వాసము-స. (ఉత్+శ్వాసము) 1. ఊపిరి బయటికివిడుచుట. 2.ఊఱుట. 3.గ్రంథభాగము.

ఉజ్జ-తె. ఊహ. క్రి. ఉజ్జాయించు, ఉజ్జగొను. కృ. ఉజ్జాయింపు.

ఉజ్జగము-వి.(ఉజ్ఝనము) విడుచుట. క్రి. ఉజ్జగిల్లు-తొలఁగు. ఉజ్జగించు-1.తొలఁగించు. 2.విడుచు.

ఉజ్జి-తె. జత. రూ. ఉద్ది.

ఉజ్జీవనము-స. 1. జీవనము. 2. మరల ప్రాణము వచ్చుట. క్రి. ఉజ్జీవించు. [తాయి.

ఉజ్జువకల్లు-తె. అగ్నిపర్వతమునుండి బయలుపడు

ఉజ్జ్వలము-స. (ఉత్+జ్వలము) 1. ప్రకాశించునది. 2. తెల్లనిది. 3. సింగారము.

ఉజ్ఝనము-స. విడుచుట. (వి. ఉజ్జగము)

ఉటంకము-స. సంగ్రహము. క్రి. ఉటంకించు.

ఉటంకి-తె. ధీరుఁడు. రూ. ఉటంకు.

ఉటజము-స.పర్ణశాల.(వ్యు.ఆకులచే కప్పఁబడినది)

ఉటము-స. 1. ఆకు. 2. గడ్డి.

ఉట్టి-తె. పాత్రలుంచుకొనుటకు ఇంట వ్రేలఁగట్టిన చిక్కము.

ఉట్టిచీల-తె. రెండుప్రక్కలు తలలుగల చీల.

ఉట్టిపడు-తె.1.ఉన్నట్టుండిఏర్పడు.2.తొనఁకు.[ల.

ఉట్టు-తె.1.కాఱు, స్రవించు.2.ఉప్పుపండఁదగిననే

ఉతాణి-తె. 1. ఎత్తు, ఉన్నతము. 2. గొప్ప.

ఉడిగము-తె. సేవ. రూ. ఊడిగము.

ఉడివోవు-తె. ఫలించుట పూర్తియగు. [కాయ.

ఉడుఁబోతు-తె.కట్టకడపట ఏర్పడు సారహీనమగు

ఉడుక-వి. (హుడుక్క) డుబుడక్కవంటి పెద్ద వాద్యసాధనము. రూ. ఉడుక్క, హుడుక, హుడుకు.

ఉడుకు-తె. 1. తపించు. 2. పచనమగు. 3. కృ. తాపము. 4. వేఁడి. సమా. ఉడుకాటము-1. సంతాపము. 2. బాధ. ఉడుకుఁగప్ప-ఉఱుకుడు గప్ప.ఉడుకుఁబోతు-అసూయాపరుఁడు.క్రి.ఉడుకాడించు-1. తొందరపెట్టు. 2. బాధించు.

ఉడుకువ-తె. 1.ఉడుగుట. 2.ఊటుట. [కట్నము.

ఉడుగర-తె. 1. బహుమానము. 2. కానుక. 3.

ఉడుగు-తె. 1. మాను. 2. చిక్కిపోవు. రూ. ఉడువు. (ప్రే. ఉడుపు)

ఉడుత-తె. వీఁపుపై మూఁడు చారలు గల చిన్న జంతువు, చిక్రోడము. రూ. ఉఱుత.

ఉడుచు-తె. ధరించు. ప్రే. కృ. ఉడుపు.

ఉడుపము-స. తెప్ప. (వ్యు. తేలునట్లు వదిలింపఁబడినది.

ఉడుపు-తె. 1. ఉడుగఁజేయు. 2. దుస్తు.

ఉడుము-తె. బల్లివంటి యొక పెద్దజంతువు, గోధ. రూ. ఉఱుము.

ఉడువు-తె. చూ. ఉడుగు. స. నక్షత్రము. (వ్యు. పైనుండునది) సమా. ఉడురాజు-చంద్రుఁడు.

ఉడ్డ-తె. 1. నాలుగు. 2. రాశి. సమా.—కేలువేలుపు - విష్ణువు, చతుర్భుజుఁడు.—మోము వేలుపు-బ్రహ్మ, నలువ.

ఉడ్డీనము-స. పక్షి క్రిందనుండి పైకెగురుట.

ఉడ్డుగుడుచు-తె. ఊపిరితిరుగక బాధపడు.

ఉతక-తె. ఉత్తరాసి తిరిగెడుకొయ్య.

ఉతుకు-తె.1.గోంజు.రూ.ఉదుకు.2.కృ.ఉతుకుట.

ఉత్కంఠ-స. కోరినవస్తువు పొందుటకుఁ గలుగు వేగిరపాటు, తహతహ. రూ.. ఉత్కము.

ఉత్కటము-స. 1. అధికమైనది. 2. మదించినది.

ఉత్కరము-స. రాశి.

ఉత్కర్షము-స. 1. మేలు. 2. అతిశయము. 3. అభివృద్ధి. 4. సంతసము.

ఉత్కళము-స. ఆంధ్రదేశమున కుత్తరముననుండు నొకదేశము.

ఉత్కలిక-స. 1. ఉత్కంఠ. 2. గొప్ప అల.

ఉత్కలుఁడు-స. 1. నిర్వాహకుఁడు. 2. ఉత్కళదేశస్థుడు.

ఉత్కృష్టము-స. మేలు.

ఉత్క్రమణము-స. 1. పైకిఁబోవుట. 2. చావు.

ఉత్క్రోశము-స. 1. ఉద్రేకము. 2. సంకటము.

ఉత్త-తె. వట్టి.

ఉత్తంభనము-స. నిలుపుట. క్రి. ఉత్తంభించు.

ఉత్తంసము-స. 1. కర్ణభూషణము. 2. శిరోభూషణము. డు. గొప్పవాఁడు.

ఉత్తమము-స. (ఉత్+తమము) 1. శ్రేష్ఠము. 2. ముఖ్యము. 3. (వ్యాక.) కడపటిది. సమా. ఉత్తమర్ణుఁడు-అప్పిచ్చినవాఁడు. ఉత్తమాంగము-తల.

ఉత్తర-స. 1. ఇరువదియేడింట పండ్రెండవ నక్షత్రము. 2. విరటుని కూఁతురు. ము. 1. బదులు. 2. జాబు. 3. వడదెస. 4. మీఁదిది. సమా. ఉత్తరక్రియ-అపరకర్మము.—పక్షము-సిద్ధాంతము. (వ్య. పూర్వపక్షము)—ఫల్గుని-పదునొకండవ నక్షత్రము.—వాది - 1. ప్రతివాది. 2. పూఁటకాఁపు.—వాసము-పై వస్త్రము. రూ. ఉత్తరీయము. —సభ - పైన్యాయస్థలము. —సాక్షి-సాక్షికిసాక్షి.—ఉత్తరాయణము-సూర్యుఁడు ఉత్తరదిక్కున కేగు ఆఱుమాసములకాలము. ఉత్తరాషాఢ - ఇరువది యొకటవ నక్షత్రము. ఉత్తరోత్తరము-పైపై.

ఉత్తరణము-స. దాఁటుట. తె. ఖండించుట } క్రి. ఉత్తరించు.

ఉత్తరుఁడు-స. (ఉత్+తరుఁడు) 1. శ్రేష్ఠుఁడు. 2. విరటునికొడుకు.

ఉత్తరువు-తె. ఆజ్ఞ. [శైఖరిక.

ఉత్తరేను-తె. ముండ్లవంటి గింజలుగలఒక మొక్క.

ఉత్తలము-తె. 1. త్వర. 2. భయము. 2. పరితాపము. 4. వ్యత్యస్తము. క్రి. ఉత్తలపడు.

ఉత్తానము-స. 1. లోఁతులేనిది. 2. వెలికిలినది.

ఉత్తారకుఁడు-స. దాఁటించువాఁడు.

ఉత్తాలము-స. పొడవైనది.

ఉత్తి-స. 1. ఈడు. 2. ప్రతినిధి.

ఉత్తీర్ణము-స. దాఁటఁబడినది.డు. 1.దాఁటినవాఁడు. 2.కడతేఱినవాఁడు, కృతార్థుఁడు. [పొడవైనది.

ఉత్తుంగము-స. (ఉత్+తుంగము) మిక్కిలి

ఉత్తుఁడు-వి. (యుక్తుఁడు) తగినవాఁడు, సమర్థుఁడు.

ఉత్థానము-స. 1. లేచుట. 2. ప్రయత్నము.

ఉత్థితము-స. 1. లేచినది. 2. పుట్టినది.

ఉత్పత్తి-స. పుట్టుక.

ఉత్పథము-స. 1. ఆకాశమార్గము. 2. చెడుత్రోవ.

ఉత్పన్నము-స. పుట్టినది.

ఉత్పలము-స. 1. కలువ. 2. నల్లకలువ.

ఉత్పాటనము-స. పెల్లగించుట. క్రి. ఉత్పాటించు.

ఉత్పాతము-స. 1. అపశకునము. 2. తెలియక వచ్చు కీడు.

ఉత్పాదనము-స. కలిగించుట.

ఉత్పాదిల్లు-స. కలుగు. (వి. ఉప్పతిల్లు) [హాస్యము.

ఉత్ప్రాసము-స. మనస్సునొచ్చునట్లుచేయు అప

ఉత్ప్రేక్ష-స. (ఉత్+ప్ర+ఈక్ష) స్వభావసిద్ధమగు దానికి సామర్థ్యముచే అర్థాంతరము కలిగించు ఒక అలంకారము. క్రి. ఉత్ప్రేక్షించు.

ఉత్ఫుల్లము-స. వికసించినది.

ఉత్సంగము-స. 1. తొడ. 2. ఒడి. [మైనది.

ఉత్సన్నము-స. 1. పెల్లగింపఁబడినది. 2. శిథిల

ఉత్సర్గము-స. 1. దానము. 2. విడుచుట. రూ. ఉత్సర్జనము.

ఉత్సవము-స. 1. ఊరేగింపు. 2. పండుగ.

ఉత్సాహము-స. 1.సంతోషము .2.కోరిక. 3.పట్టుదల. 4.ప్రభుశక్తి. క్రి. ఉత్సహించు, ఉత్సాహించు.

ఉత్సుకుఁడు-స. ఇష్టకార్యమునప్రయత్నించువాఁడు.

ఉత్సేకము-స. 1. అతిశయము. 2. గర్వము. 3. ప్రోక్షణము. క్రి. ఉత్సేకించు.

ఉత్సేధము-స. 1. పొడవు. 2. శరీరము.

ఉదంచనము-స. (ఉత్+అంచనము) 1. మూఁకుడు. 2. విజృంభించుట.

ఉదంతము-స. (ఉత్+అంతము) వృత్తాంతము. డు. మంచివాఁడు.

ఉదకము-స. నీరు. (వ్యు-తడుపునది) రూ. ఉదము. సమా. ఉదజము-నీటఁబుట్టినది.—ధి, ఉదన్వంతము-సముద్రము.

ఉదగ్రము-స. (ఉత్ + అగ్రము) *1.* పొడవైనది. *2.* భయంకరము. *3.* పెద్దది. *4.* రమణీయము.

ఉదయము-స. *1.* పుట్టుక. *2.* ఉన్నతి. *3.* పొడుపుఁగొండ. *4.* ప్రాతఃకాలము. క్రి. ఉదయించు.

ఉదరము-స. *1.* కడుపు. (వ్యు. ఆహారముచే నింపఁబడునది) *2.* లోపలిభాగము. సమా. ఉదరంభరి - తనపొట్టనుమాత్రము చూచుకొనువాఁడు.

ఉదరు-తె. అదరు.

ఉదర్కము-స. *1.* భవిష్యత్కాలము. *2.* భవిష్యత్ఫలము.

ఉదర్చి-స. (ఉత్ + అర్చి) అగ్ని.

ఉదాత్తము-స. (ఉత్ + ఆత్తము) *1.* వేదమందలి ఉచ్చస్వరము. *2.* ఈవి. *3.* ధారాళము. *4.* ఎక్కైనది. డు. *1.* గొప్పవాఁడు. *2.* కరుణాళువు.

ఉదానము-స. (ఉత్ + అనము) *1.* బొడ్డు. *2.* కంఠమందలి గాలి. (చూ. వాయువు)

ఉదారము-స. *1.* గొప్పది. *2.* డు. గొప్పవాఁడు. *3.* ఇచ్చువాఁడు, దాత.

ఉదాసీనము-స. *1.* తటస్థముగానుండునది, మైత్రియు శత్రుత్వమును లేకయుండుట. *2.* అక్కఱలేమి.

ఉదాహరణము-స. దృష్టాంతము. రూ. ఉదాహారము. క్రి. ఉదాహరించు.

ఉదితము-స. *1.* పుట్టినది. *2.* చెప్పఁబడినది.

ఉదియ-తె. యత్నము. రూ. ఉద్దియ.

ఉదిరి-తె. అపరంజి.

ఉదిల-తె. *1.* పరితాపము. *2.* భయము.

ఉదీచి-స. ఉత్తరపు దిక్కు.

ఉదీచ్యము-స. ఉత్తరపు దిక్కుది.

ఉదీర్ణము-స. గొప్పది, ఉదారము.

ఉదుంబరము-స. *1.* కడప. *2.* రాగి. *3.* అత్తి చెట్టు. *4.* డు. పేడి.

ఉదుకు-చూ. ఉతుకు.

ఉదుటు-తె. *1.* గర్వము. *2.* పీటు, రూ. ఉదురు.

ఉదూఖలము-స. రోలు. రూ. ఉలూఖలము. (వ్యు. మీఁద బయలైయుండునది)

ఉద్గతము-స. భేదించుకొని బయటికివచ్చినది.

ఉద్గతి-స. *1.* ఎగయుట. *2.* పుట్టుట. రూ. ఉద్గమము. క్రి. ఉద్గమించు.

ఉద్గాత-స. యజ్ఞమందు సామవేదతంత్రము నడపు [నతఁడు.

ఉద్గారము-స. *1.* వెడలఁగ్రక్కుట. *2.* త్రేపు. క్రి. ఉద్గారించు.

ఉద్గ్రాహము-స. (వి) ఉగ్గము.

ఉద్ఘాటనము-స. *1.* ఏఁతము. *2.* ఎత్తుట. *3.* భేదించుట. *4.* ఉగ్గడించుట. క్రి. ఉద్ఘాటించు.

ఉద్ఘాతము-స. *1.* ఆరంభము. *2.* దెబ్బ. *3.* ఇనుపగుదియ.

ఉద్ఘోషము-స. *1.* మొఱ. *2.* పెద్దధ్వని. క్రి. ఉద్ఘో[షించు.

ఉద్ద-తె. మిక్కిలి. సమా. ఉద్దవడి- *1.* మిక్కిలి వేగము. *2.* క్రమము. రూ. ఉద్దవిడి- ఉద్దరి. (ఉద్ద + దరి) ఏటవాలైన గట్టు.

ఉద్దండము-స. పొడవైనది. క్రి. ఉద్దండించు.

ఉద్దరువు-వి. (ఉద్ధారము) నేం మొ. ఉంచి తీసికొను వడ్డిలేనిఅప్పు, స్వాధీనపు అడమానము.

ఉద్దాముఁడు-స. *1.* స్వతంత్రుఁడు. *2.* వరుణుఁడు.

ఉద్ది-తె. *1.* జత. *2.* సమాసము. *3.* కాలువకై పోసిన మిట్ట. క్రి. ఉద్దించు. సమా.—

ఉద్దికాఁడు, ఉద్దీఁడు } *1.* జతకాఁడు. *2.* మిత్రుఁడు.

ఉద్దిష్టము-స. ఉద్దేశింపఁబడినది.

ఉద్దీపనము-స. (ఉత్ + దీపనము) *1.* వెలుఁగుట. *2.* ఆలంబనగుణాదికము. క్రి. ఉద్దీపించు.

ఉద్దేశము-స. *1.* తలంపు. *2.* నిశ్చయము. *3.* గుఱి. క్రి. ఉద్దేశించు.

ఉద్ధతము-స. *1.* గర్వించినది. *2.* ఎత్తఁబడినది. *3.* కఠినమైనది. *4.* డు. గర్వి.

ఉద్ధతి-స. గర్వము.

ఉద్ధరణము-స. 1. పైకెత్తుట. 2. బాగుచేయుట. రూ. ఉద్ధారణము. క్రి. ఉద్ధరించు.

ఉద్ధర్త-స. ఉద్ధరించువాఁడు. రూ. ఉద్ధారకుఁడు.

ఉద్ధరణి-స. చేతిలో నీళ్లుపోసికొను చిన్న గరిటె వంటిది.

ఉద్ధారము-స. 1.వడ్డిలేనియప్పు.చూ.ఉద్ధరువు. 2. ఉద్ధరణము.

ఉద్ధూతము-స. (ఉత్+ధూతము) కదలింపఁబడినది.

ఉద్ధృతము-స. 1. పైకెత్తఁబడినది, ఉద్ధరింపఁబడినది. 2. చేఁదఁబడినది.

ఉద్ధృతి-స.1. పైకెత్తుట.2.గర్వము.

ఉద్బోధము-స. 1. తలఁపు. 2. మేలుకొలు. 3. వికాసము.

ఉద్భటము-స. అధికము.

ఉద్భవము-స. పుట్టుక. క్రి. ఉద్భవించు, ఉద్భవిల్లు.

ఉద్భిజ్జము-స. (ఉత్+భిత్+జము) భూమిని భేదించుకొని పుట్టునది, చెట్టు. రూ. ఉద్భిదము.

ఉద్భిన్నము-స. వికసించినది.

ఉద్భూతము-స. పుట్టినది.

ఉద్భ్రాంతము-స. తిరుగుడుపడినది.

ఉద్యతము-స.1.యత్నించినది.2.పైకెత్తఁబడినది.

ఉద్యతి, ఉద్యమము-స. యత్నము. క్రి. ఉద్యమించు.

ఉద్యానము-స. 1. రాజుతోఁట 2. వెడలుట.

ఉద్యాపనము-స. 1.వ్రతసమాప్తి. 2.వెడలించుట.

ఉద్యుక్తము-స. యత్నింపఁబడినది. డు. 1. యత్నించువాఁడు. 2. సంసిద్ధుఁడు.

ఉద్యోగము-స. 1. యత్నము. 2. పని. 3. కొలువు. క్రి. ఉద్యోగించు.

ఉద్యోతము-స.1.ప్రకాశించునది. క్రి.ఉద్యోతించు.

ఉద్రిక్తము-స. ఉద్రేకించినది.

ఉద్రేకము-స. అతిశయము, విజృంభణము. క్రి. ఉద్రేకించు.

ఉద్వర్తనము-స. 1. నలుఁగు. 2. నలుఁగుపిండి. 3. ఎగయుట. 4. అతిక్రమించిన నడత.

ఉద్వహనము-స. 1. పైకిపట్టుట. 2. భరించుట. క్రి. ఉద్వహించు.

ఉద్వహుఁడు-స. 1. పైకెత్తువాఁడు. 2. కొడుకు. (కూఁతురు ఉద్వహ)

ఉద్వాసనము-స. లేవఁగొట్టుట.

ఉద్వాహము-స. పెండ్లి.

ఉద్వాహనము-స. 1. పెండ్లాడుట. 2. ఉత్కంఠ.

ఉద్విగ్నము-స. 1.భయమునొందినది. 2. వ్యవస్థ తప్పినది.

ఉద్వృత్తి-స. గర్వము.

ఉద్వేగము-స. 1. భయము. 2. కలఁత. రూ. ఉద్వేజనము. క్రి. ఉద్వేగిల్లు.

ఉద్వేలము-స. మేరమీఱినది, అధికము.

ఉనికి-తె. 1. ఉండుట. 2. స్థితి. 3. స్థానము. 4. నివాసము. 5. మృగములకై పొంచియుండుట. రూ. ఉనుకువ.

ఉనుచు-చూ. ఉంచు.

ఉన్నతము-స. పొడవైనది.

ఉన్నతి-స. పొడవు.

ఉన్నరూపు-తె. యథార్థము.

ఉన్ని-తె. గొఱ్ఱె మొ. వాని బొచ్చు. సమా. ఉన్నిబట్టలు-కంబళి వస్త్రములు.

ఉన్నిద్రము-స. 1.మేలుకొన్నది. 2.వికసించినది.

ఉన్మత్తము-స. 1. వెఱ్ఱియెత్తినది. 2. ఉమ్మెత్త.

ఉన్మాదము-స. వెఱ్ఱి, పిచ్చి.

ఉన్మీలనము-స. వికసించుట. క్రి. ఉన్మీలించు.

ఉన్మూలము-స. 1. వేరుతెగినది. పూర్తిగ చెడినది. క్రి. ఉన్మూలించు.

ఉన్మేషము-స. 1. కనువిచ్చుట. 2. వికాసము.

ఉప-స. సమీపము, సాహాయ్యము, బాగు అను నర్థములుగలిగించు ఉపసర్గము. సమా.—కంఠము-సమీపము. —కథ-కథతో వచ్చు చిన్న కథ. — కరణము - కొఱముట్టు. క్రి. ఉపక

రించు.—కర్త-మేలుచేయువాఁడు. రూ. ఉపకారి.—కారము-మేలు. రూ. ఉపకృతి. క్రి. ఉపకరించు.—క్రమము-ప్రారంభించుట. క్రి. ఉపక్రమించు.—క్రోశము-నింద.—గతి-ప్రాప్తి.—గమము-1. అంగీకారము. 2.సమీపించుట. క్రి. ఉపగమించు.—గూఢము-1. కౌఁగిలింపఁబడినది. 2. దాఁపఁబడినది.—గూహనము-1. కౌఁగిలింత. 2. దాఁచుట.—గ్రహము-1. ఉపయోగము. 2. చెఱ. 3. ఒక గ్రహమునుచుట్టి వచ్చు మఱొకగ్రహము.—గ్రాహ్యము-కానుక.—చయము-1. పొడవు. 2. వృద్ధి.—చారము-1. సేవ. 2.సన్మానము. 3. చికిత్స. 4. పూజ. క్రి. ఉపచరించు.(షోడశోపచారములు:—ఆవాహనము, ఆసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, అభిషేకము, వస్త్రము, యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, ప్రదక్షిణము, నమస్కారము)—జిహ్వక-కొండనాలుక.—జీవి-ఒకరిననుసరించి బ్రతుకువాఁడు.క్రి.ఉపజీవించు.—జీవిక-జీవనోపాయము.—జ్ఞ-ఉపదేశములేక తనంతఁగలుగుజ్ఞానము.—ద-కానుక.—దంశము-ఊరుఁగాయ.—దర్శకుఁడు-తప్పునడవకుండఁజూచుకొను అధికారి.—దానము-1.అరణము. 2. కానుక.—దేశము-1. హితవచనము. 2. నేర్పుట. క్రి. ఉపదేశించు.—దేష్ట-ఉపదేశించువాఁడు.—ద్రవము-విప్లవము,పీడ.—ధ-1. ఉద్యోగమిచ్చుటకై చేయు పరీక్ష. 2. (వ్యాక) కడపటి యక్షరమునకు ముందటియక్షరము.—ధానము-1. తలగడ. 2. స్నేహము.—నయనము-వడుగు. రూ. ఉపనయము,—నాయము.—నిషత్తు-1. వేదాంతము. 2. ధర్మము. 3. ఏకాంతము.—నిష్కారము-ఉక్కశము.—నీతుఁడు-వడుగైనవాఁడు.—న్యాసము-ఒక విషయమును విస్తరించి చెప్పుట. క్రి. ఉపన్యసించు.—పతి-అంకుమగఁడు.—పత్తి-1. కలిమి. 2. పుట్టుక. 3. కారణము. 4. దృష్టాంతము.—పన్నము-ఉపపత్తి కలది.—పాదనము-1.కలిగించుట. 2.సభలో నొక విషయమును ప్రవేశపెట్టుట. క్రి ఉపపాదించు.—ప్లవము-ఉపద్రవము.—బర్హము-తలగడ.—భోగము-అనుభవము.—మానము-పోలిక. రూ. ఉపమితి. క్రి. ఉపమించు.—మేయము-పోలికయందలి విషయము, ముఖ్యవస్తువు. పోల్పఁదగినది.—యమము-పెండ్లి. రూ. ఉపయామము.—యుక్తము-ఒదవుబడియైనది.—యోగము-ఒదవుబడి. క్రి. ఉపయోగించు.—రతము-ఉడిగినది.—రతి-1. నిలుపుదల. 2. పురుషాయితము.—రథ్య-రాకపోకలచే నేర్పడిన ఊరిముందరి దారి, పుంత.—రాగము-1. గ్రహణము. 2.వ్యసనము. 3.అన్యాయము.—రామము-నిలుపుదల. రూ. ఉపరమము.—లంభము-అనుభవము.—లాలనము-బుజ్జగించుట. క్రి. ఉపలాలించు.—లేఖనము-తలిమెన.—లేపనము-అలుకుట.—వనము-తోఁట.—వాసము-పస్తు.క్రి.ఉపవసించు.—విష్టుఁడు-కూర్చున్నవాఁడు.—వీతము-సవ్యముగా వేసికొన్న జందెము.—వేశము-1. ఆసనము.2.కూర్చుండుట.—శమము-1. అణఁగుట. 2. ఓర్పు. రూ. ఉపశాంతి. క్రి. ఉపశమించు—శయము-మాటు.—శ్రుతము-ఒడంబడినది.—శ్రుతి-1. తమ సంభాషణమప్పుడు దబ్బాటునఁ గలుగు శుభాశుభ సూచకమగు అన్యసంభాషణశ్రవణము. 2. సమ్మతి.—సంహారము-1. మరలించుట. 2. పూర్తిచేయుట. క్రి. ఉపసంహరించు.—సర్గ-1. సంస్కృతపదములకు మొదట చేరు ప్ర, పర, ఉప, మొ. 2. ఆపద.—సర్జనము-అప్రధానము.—సర్పణము-1. ఆశ్రయము, ప్రాపు. 2. పెండ్లాడఁగోరుట. క్రి.ఉపసర్పించు.—స్పర్శము-1. ఆచమనము. 2. తాఁకుట. 3. స్నానము.—హతి-1. ఉపద్రవము. 2. నాశము.—హారము-కానుక. ఉపాంగము-1. సుతి. 2.మీమాంసాది-(ఇవినాలుగు:—మీమాంస. న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము)

ఉపాంతము-1. సమీపము. 2. మూల. ఉపాఖ్యానము-ఇతిహాసము. —త్తము- 1. పొందఁబడినది. 2. అపహరింపఁబడినది.—దానము-కారణము. —దేయము - గ్రహింపఁదగినది. —ధానము-1. ఉంచుట. 2. ధరించుట. 3. కప్పుట.—ధి-1. ధర్మచింత. 2. కపటము. 3. విశేషణము. —ధ్యాయ-చదువుచెప్పు స్త్రీ. —ధ్యాయాని-ఉపాధ్యాయుని భార్య.—ధ్యాయి-1. ఉపాధ్యాయ. 2. ఉపాధ్యాయాని.—ధ్యాయుఁడు - చదువుచెప్పువాఁడు. —యనము - కానుక.—లంభము-మర్మముదూఱిపాలనాడుట. క్రి. ఉపాలంభించు.—సనము-1. సేవ. 2. పీఠము. క్రి.ఉపాసించు. ఉపేంద్రుఁడు-విష్ణువు. ఉపేక్ష-అశ్రద్ధ. క్రి. ఉపేక్షించు. ఉపోద్ఘాతము-1. పీఠిక. 2. ఉదాహరణము.

ఉపత్యక-స. కొండచేరువ నేల.

ఉపమ-తె. ఉపాయము. సమా. ఉపమరి-ఉపాయశాలి. స. 1. పోలిక. 2. సమానము.

ఉపవసము-తె.మేలుకొనుట. రూ. ఉప్పవసము.

ఉపస్కారము-స. సంబారము.

ఉపాకరణము } స.సంస్కార పూర్వకముగా వేదము గ్రహించుట.
ఉపాకర్మము }

ఉపానహము-స. చెప్పు, పాదరక్ష. (వ్యు. పాదములయందు కట్టఁబడునది)

ఉపాయము-స. 1. పొందిక. 2. వెరవు. (ఇవి నాలుగు.—సామ దాన భేద దండములు)

ఉపాసము-వి. (ఉపవాసము) పస్తు.

ఉపేతము-స. కూడుకొన్నది. (వ్యు. అపేతము)

ఉపోషణము-స. ఉపవాసము.

ఉప్తము-స. గింజలు చల్లఁబడినది.

ఉప్తి-స. విత్తుట.

ఉప్పత-తె. ఓర్వలేక ఆడిపోసికొనుట. క్రి. ఉప్పతించు.

ఉప్పతిల్లు-వి. (ఉత్పాదిల్లు) పుట్టు.

ఉప్పన-తె. ఉప్పుగానుండుట.

ఉప్పర-తె. 1. ఉప్పమ్మిజీవించుఒకజాతి. 2. ఒడ్డెజాతి.

ఉప్పరము-వి. (ఉపరి) 1. ఆకాశము. 2.మీఁదు. సమా. ఉప్పరవీది - ఆకాశమార్గము. క్రి.ఉప్పరించు. రూ. ఉప్పళించు.

ఉప్పరి-తె. ఒడ్డెవాఁడు.

ఉప్పరిగ-వి. (ఉపరిగృహము) మేడ.

ఉప్పలవాయి-తె. బొటనజుట్టనవ్రేళ్ల నడిమిభాగము.

ఉప్పలి-తె. కీడు.

ఉప్పళము-తె. 1. ఉప్పుపండునేల. 2. ఉప్పుకాసులుండు చోటు.

ఉప్పళించు-తె. ఉప్పరించు, పైకొను.

ఉప్పిఁడి-తె. (ఉప్పు+ఇఁడి) ఉప్పులేనిది.

ఉప్పిప్లి-తె. ఉప్పుడు బియ్యము.

ఉప్పు-తె. 1. ఆవిరిపోకుండ సుడుకఁబెట్టు. 2. లవణము. 3. ఉప్పఁదనము, ఉప్పన. సమా. ఉప్పుఁగండ-ఎండిన మాంసపు ముక్క.—గడలి-లవణసముద్రము. —గాయ - ఊరుఁగాయ. —జేఁప-ఎండినచేఁప. ఉప్పుపిండి- ఉడికించినపిండి.—బ్బు-ఉప్పు తనంతట పండెడు నేల.

ఉప్పుడు-తె. ఉడుకఁబెట్టినవి. (వడ్లు)

ఉప్పురియు-తె. ప్రాతగిల్లి ఉప్పుగా రాలు.

ఉప్పెన-తె. సముద్రము పొంగి వెల్లువవచ్చుట.

ఉప్పొంగు-తె. (ఉబ్బు+పొంగు) 1. ఉబుకు. 2. సంతోషించు. 3. విజృంభించు.

ఉబలాటము-తె. ఉత్కంఠ, తహతహ.

ఉబుకు-తె. 1. పొంగు. 2. కృ. పొంగుట.

ఉబుసు-తె. 1. విరామకాలము. 2. వృత్తాంతము.

ఉబ్బ-వి. (ఊష్మము) 1. ఉక్క. రూ. ఉమ్మ. ఉమ్మదము. 2. చాకలి గుడ్డల సుడుకఁబెట్టుట. సమా.ఉబ్బనీరు-ప్రసవజలము. రూ. ఉమ్మనీరు.

ఉబ్బకము-తె. 1. హెచ్చు. 2. ఉత్సాహము.

ఉబ్బతిల్లు-వి. (ఉత్పత్తి) 1. ఉబుకు. 2. పొంగు.

ఉబ్బరము-తె. 1. కడుపుబ్బుట. 2. అతిశయము. క్రి. ఉబ్బరపోవు- నివ్వెఱపడు. ఉబ్బరించు-

1.కడుపుబ్బు.2.అతిశయించు. కృ.ఉబ్బరింపు.

ఉబ్బలి-చూ. ఉంబలి.

ఉబ్బసము-తె. ఊర్ధ్వశ్వాసరోగము.

ఉబ్బు-తె. 1. ఉబ్బరించు. 2. పొంగు. 3. లేచు. 4. సంతోషించు. 5. లావగు. 6. సంతోషము. 7.ఉబ్బరము. ప్రే.ఉబ్బించు-స్తుతించిఉప్పొంగఁజేయు. సమా. ఉబ్బెత్తు - నడుమ పై కుబికి యుండుట.

ఉభయము-స. 1. రెండవయవములుగలది. 2. స్వామికార్యము నడపు వంతు.

ఉమ-స. 1. పార్వతి. 2. కాంతి. 3. నూనెయవిసెచెట్టు. (వ్యు. తపము వలదని తల్లిచే అడ్డుపెట్టఁబడినది.) సమా. ఉమాపతి- శివుఁడు.

ఉమక-తె. వరిపొట్టు. రూ. ఉముక, ఊఁక.

ఉమాదము-వి.(ఉన్మాదము)వెఱ్ఱి. రూ. ఉమ్మాదము.

ఉమి-తె. ఉమిసిన ఎంగిలి. రూ. ఉమ్మి.

ఉమియు-తె. ఎంగిలిఉమ్ము.

ఉముక-చూ. ఉమక

ఉమ్మ-చూ. ఉబ్బ. క్రి. ఉమ్మగిల్లు- ఉక్కపెట్టు. సమా. ఉమ్మనీరు-ఉబ్బనీరు.

ఉమ్మడి-తె. 1. పొత్తు. 2. ఒక్కమాఱుగా.

ఉమ్మదము-తె. ఉక్క, ఉబ్బ. [ఉమ్మలికించు.

ఉమ్మలము-తె. దుఃఖము. క్రి. ఉమ్మలించు,

ఉమ్మలి-చూ. ఉంబలి.

ఉమ్మలిక-తె. దుఃఖము. రూ. ఉమ్మలికము.

ఉమ్మాదము-చూ. ఉమాదము. [మాయముత్తెము.

ఉమ్మాయముత్తెము-తె. 1. క్షుద్రమౌక్తికము. 2.

ఉమ్మి-చూ. ఉమి.

ఉమ్మెత-వి (ఉన్మత్త) దుత్తూరము. రూ.ఉమ్మెత్త.

ఉయాల-తె.ఊఁగెడుడోల. రూ. ఉయేల, ఉయ్యల, ఉయ్యాల, ఉయ్యెల, ఉయ్యేల, ఊయల, ఊయాల, ఊయెల, ఊయేల. సమా. ఉయ్యాలతొట్టి-బిడ్డలను పరుండఁబెట్టుతొట్టి.—పులుఁగు- సారసపక్షి. —మంచము- డోలామంచము.

ఉరక-తె. మిన్నక. రూ. ఊరక.

ఉరగము-స.పాము.రూ.ఉరంగము, ఉరంగమము. (వ్యు. ఱొమ్ముతో ప్రాఁకునది)

ఉరడించు-తె. 1. వేగిరపడు. 2. విజృంభించు. రూ. ఉరణించు, ఉరవడించు, ఉరవణించు, ఉరువడించు.

ఉరణము-స. పొట్టేలు. రూ. ఉరభ్రము. (వ్యు. బిగ్గఱగా మొఱవెట్టునది)

ఉరమరిక-తె. రమారమి. రూ. ఉరామరిక.

ఉరము-స. వక్షము. రూ. ఉరస్సు. (వి. ఱొమ్ము) సమా. ఉరోజము- స్తనము.

ఉరలు-తె. 1. దొరలు. 2. కాఱు. 3. రాలు.

ఉరవడి-తె. (ఉరవు+వడి) అతివేగము. క్రి. చూ. ఉరడించు.

ఉరవు-తె. 1. తగినది. 2. అధికము.

ఉఱవు-తె. 1. తగినది. 2.సౌందర్యము.3.గొప్ప.

ఉరశించు-తె. ప్రకాశించు.

ఉరి-తె. 1. ఉచ్చు. 2. బంధము. క్రి. ఉరిదీయు-మెడకు త్రాడుగట్టి లాగి చంపు. క్రి. ఉరియాడు-ఊఁగులాడు.

ఉరిదె-తె. కుమ్మరపురుగు.

ఉఱిది-తె. దిట్టతనము.

ఉఱియ-తె. ధీరుఁడు.

ఉరియు-తె. 1. విడిపోవు. 2. చలించు. 3 నెరయు. 4. దుఃఖించు.

ఉఱియు-తె. కప్పునుండి నీరుకాఱు. కృ. ఉఱుపు.

ఉఱు-తె. 1. లక్ష్యపెట్టు. 2. శ్రేష్ఠమగు. 3. తగు.

ఉఱుఁద్రాళ్లు-తె.పాలుపితుకునపుడావుకాళ్లకుఁగట్టెడి త్రాళ్లు. రూ. ఉఱ్ఱుఁద్రాళ్లు.

ఉఱుకు-తె. 1.దాఁటు. 2.దుముకు. 3.పరుగెత్తు.

ఉఱుకుడుఁగప్ప-తె. తేమయున్నచోటనుండుకప్ప. రూ. ఉదుకుగప్ప.

ఉఱుకుడుబొడ్డు-తె. పైకుబికిన బొడ్డు.

ఉఱుగొట్టు-తె. కోఁతి ఉఱ్ఱుమను.
ఉఱుత-చూ. ఉడుత.
ఉఱుపు-తె. ఉఱియుట, ఇంటనీరుకాఱుట.
ఉరుమ-తె. ఒక చర్మవాద్యము.
ఉరుమంజి-తె. ముత్తెములుపుట్టు ఒకదేశము. రూ. హురుమంజి.
ఉఱుము-తె. 1.గర్జించు. 2.గర్జనము. 3.ఉడుము.
ఉరువదించు-చూ. ఉరడించు.
ఉరువడు-తె. నెఱవేఱు.
ఉరువడి-తె. 1. ఉరవడి. 2. వస్తుసమూహము.
ఉరువు-తె. 1. పరిత్యజించు. 2. తోలొలుచు. వి. 1. రూపము. 2. గొప్ప. స. 1. విరివియైనది. 2. శ్రేష్ఠమైనది.
ఉఱువు-తె. ఉఱుగొట్టుట.
ఉఱ్ఱటలూగు-తె. మిక్కిలి చలించు.
ఉఱ్ఱాడు-తె. వ్రేలాడు.
ఉఱ్ఱు-తె. కోఁతి చేయు ధ్వని.
ఉఱ్ఱుకట్టు-తె. ఉఱుద్రాళ్లకట్టు.
ఉఱ్ఱూఁతలూగు-తె. మిక్కిలి యూఁగు.
ఉర్వర-స. 1.ఎల్లపైరులచేనిండిన నేల. 2.భూమి.
ఉర్వి-స. భూమి. (వ్యు. విశాలమైనది) సమా. ఉర్వీశుఁడు- రాజు. (ఇట్లే ఉర్వీపతి. మొ.)
ఉలక-తె. 1. చులుక. 2. నిర్లక్ష్యము.
ఉలగరము-తె. తడిచేత నేల యుబుకుట. రూ. ఉలవరము. క్రి. ఉలవరించు.
ఉలవ-తె. కుళత్థము అను పైరు. బ. దానిధాన్యము.
ఉలి-తె. 1. వడ్రంగిసాధనము. 2. అల్పము. (రూ. నులి)
ఉలిపి-తె. తులువ. రూ. ఉలిపిగొట్టు.
ఉలియు-తె. 1. చలించు. (రూ. ఉరియు) 2. మ్రోయు. కృ. ఉలివు.
ఉలుకు-తె. 1. భయపడు. 2. కృ. భయము.
ఉలుచ-వి. (ఉలూపి) ఒకతెగ చేఁప.
ఉలుచు-తె. ఊడఁదీయు. రూ. ఉలుపు.
ఉలుప-హిం. 1.బహుమతి. 2.కానుక. రూ. ఉలుపా.
ఉలుపఁడు-తె. శోఫరోగముగలవాఁడు. రూ. ఉలుపి.
ఉలుము-తె. కుష్ఠరోగము. రూ. పులుము.
ఉలూకము-స. గుడ్లగూబ. (వ్యు. నేత్రతేజస్సుచే కాకులను దహించునది, బలముగలది)
ఉలూఖలము-స. ఱోలు. రూ. ఉదూఖలము. (వ్యు. దంచుటచే పొల్లును పైకిత్రోయునది)
ఉలూపి-స. 1. ఉలుచమీను. 2. ఒక నాగకన్యక.
ఉల్క-స. మంటలేని నిప్పు.
ఉల్బణము-స. 1. పొంగు. 2. అతిశయము.
ఉల్ముకము-స. కొఱవి. రూ. ఉల్మూకము.
ఉల్లంకి-స. చేఁపలనుపురుగులను తినుఒకతెగపిట్ట.
ఉల్లంఘనము-స. (ఉత్ + లంఘనము) అతిక్రమణము. క్రి. ఉల్లంఘించు.
ఉల్ల-తె. అతిదూరము అతిసమీపముగా నడిమిచోటు
ఉల్లకుట్టు-తె. (ఉల్లము + కుట్టు) ఎత్తిపొడుచుట
ఉల్లడ-వి. (ఉల్లాభము) మేలుకట్టు. రూ. ఉల్లెడ
ఉల్లము-తె. హృదయము.
ఉల్లఱము-తె. (ఉల్లము + అఱు) దుస్సహము
ఉల్లల-తె. ఉడుకుటయందగు ధ్వని.
ఉల్లలము-తె. చలనము.
ఉల్లసము-తె. ఎత్తిపొడుపు. స. 1. సంతోషము 2. ప్రకాశము. రూ. ఉల్లాసము. క్రి. ఉల్లసిల్లు
ఉల్లాకు-తె. (ఉలి + ఆకు) చీటి.
ఉల్లాపము-స. గద్గదస్వరముతోఁ జెప్పిన మాట
ఉల్లాభము-స. మేలుకట్టు. (వి. ఉల్లడ)
ఉల్లారు-తె. గుఱ్ఱపుజీనుమీఁది పఱపు.
ఉల్లాసము-స. చూ. ఉల్లసము.
ఉల్లి-తె. 1. ఎఱ్ఱగడ్డ. 2. తెల్లగడ్డ. సమా. ఉల్లి పాషాణము- సౌవీరము.
ఉల్లుంఠనము-స. ఉపాలంభము.
ఉల్లెడ-తె. చూ. ఉల్లడ.

ఉల్లోలము-స. పెద్దఅల.

ఉవిద-వి. (యువతి) ఆఁడుది.

ఉవ్వాయి-తె. (ఉరు+వాయి) వికాసము.

ఉవ్విళులూరు-తె. 1.త్వరపడు. 2. ఆసపడు. రూ. ఉవ్విళ్లూరు.

ఉవ్వు-తె. పూనిక.

ఉవ్వెత్తు-తె. నిశ్శేషముగా.

ఉశనుఁడు-స. శుక్రుఁడు.(వ్యు.అసురుల శ్రేయస్సు నిచ్ఛయించువాఁడు.)

ఉశీరము-స.వట్టివేరు.(వ్యు.వాసనచేకోరఁబడునది)

ఉష-స. 1. రేయి. 2. బాణుని కూఁతురు.

ఉషర్బుధుఁడు-స. అగ్ని. (వ్యు. ప్రభాతకాలమున జ్వలించువాఁడు) [కాలము.

ఉషస్సు-స. తెల్లవాఱుటకుముందు నాలుగుగడియల

ఉషితము-స. 1. చలిది. 2.!కాల్పఁబడినది.

ఉష్ట్రిము-స. ఒంటె. (ఆఁడుఒంటె ఉష్ట్రిక) (వ్యు. ఎల్లపుడు ఎండచే తపింపఁబడునది)

ఉష్ణకము-స. వేసవికాలము.

ఉష్ణము-స. 1. వేఁడి. 2. ఎండకాలము. సమా. ఉష్ణరశ్మి- సూర్యుఁడు.—వారణము- గొడుగు.

ఉష్ణీషము-స. 1. తలపాగ. 2.కిరీటము. 3. తల. (వ్యు. ఉష్ణనివారణార్థ మిచ్ఛగింపఁబడునది)

ఉసి-తె. 1. పొడి. (రూ. నుసి) 2. గుఱితప్పుట.

ఉసికొలుపు-తె. రేఁపు.

ఉసిరిక-తె. నెల్లిచెట్టు.

ఉసుక-తె. ఇసుక.

ఉసుము-తె. 1. ఉదుకు. 2. తుడుచు.

ఉసురు-తె.సంతాపమునందగు ధ్వని.రూ. ఉసూరు, ఉస్సు, ఉస్సురు.

ఉహూహూ-తె. చలియందగు ధ్వని.

ఉహ్హూ-తె. అగ్నినూఁదుటయం దగు ధ్వని.

ఊ

ఊఁ-తె. ప్రశ్నను ఊఁకొట్టుటను దెలుపునది.

ఊఁక-తె. 1. ఊఁగులాట. 2. ఉముక.

ఊఁకర-తె. ఊఁకొట్టుట.

ఊఁకు-తె. పూను. రూ. ఊఁకించు, ఉంకించు. కృ. ఊఁకువ. [ఊఁకొను.

ఊఁకొట్టు-తె.ఊఁఊఁ అని వృత్తాంతమువిను. రూ.

ఊఁగు-తె. 1. కదలు. 2. ఇటునటు కదలు. రూ. ఊఁగాడు, ఊఁగులాడు. ఊవు, ఊవాడు. ప్రే. ఊఁచు, ఊఁపు.

ఊఁచ-తె. 1. జొన్నలోనగువాని కంకికాఁడ. 2. అరటిబొందె. 3. ముండ్లదుబ్బు. క్రి. ఊఁచపట్టు, ఊఁచపడు, ఊఁచపోవు. సమా. ఊఁచబియ్యము-ముదురనిధాన్యము. —ముట్టు-నిశ్శేషము.

ఊఁటు-తె. పొడుచు. రూ. దూఁటు.

ఊఁత-తె. 1. ఊనిక, అవలంబము. 2. చేఁపలఁబట్టు సాధనము. రూ. ఊఁతము. సమా. —కోల- ఊసుకఱ్ఱ. ఊఁతాణి- (ఊఁత+ఆణి) నొగ ఊడిరాకుండవేయు చీల.

ఊఁద-తె. 1. వాఁపు. 2. ఈర్ష్య. సమా. ఊఁదబొడ్డు-ఉఱుకుబొడ్డు.

ఊఁదర-తె. కాయలు పండుటకును ఎలుకలు లోనగునవి చచ్చుటకును వేయు పొగ.

ఊఁదు-తె. 1. వాఁచు. 2. నిప్పుమున్నగువాని రగిలించు. 3. శంఖములోనగువానిని శబ్దింపఁజేయు. 4. ఊను. 5. అదుము. 6. ఉంచు. 7. నొక్కు. 8. ఊఁతతో చేఁపలనుబట్టు. కృ. 9. చేఁపలఁబట్టు ఊఁత. 10. వాఁపు. సమా. ఊఁదుక్రోవి-ఊఁదెడు గొట్టము. —వెండి-శుద్ధముచేసిన వెండి. రూ. ఊఁదిన వెండి.

ఊఁపు-తె. 1. ఊఁగఁజేయు, 2. కృ. ఊఁచుట.

ఊఁపురము-తె. మూఁపురము.

ఊఁచు-తె. 1. వ్యాధిచే తలవెంద్రుకలు రాలు. 2. సన్నగిలు.

ఊట-తె. 1. ఊరెడు నీరు. 2. ఊరుఁగాయరసము. 3. మూలగ. 4. చేవ.

ఊటాడు-తె. 1. చలించు. 2. సంభ్రమించు.

ఊటించు-తె. వంచించు.

ఊటు-తె. వానచే భూమిపై నేర్పడు ఊట.

ఊడ-తె. మఱ్ఱిమున్నగువాని కొమ్మలనుండి క్రిందికి దిగు వేరు, అవరోహము.

ఊడనిఁబాడు-తె. 1. తొలఁగు 2. పాఱు. [ఊడెము.

ఊడిగము-చూ. ఉడిగము. రూ. ఊడియము,

ఊడు-తె. 1. విడుచు. 2. రాలు. 3. జాఱు. 4. కాఱు. 5. తెగు. 6. పాఱు.

ఊడుగు-తె. అంకోల వృక్షము.

ఊడుచు-తె. 1. చెత్తత్రోయు. 2. నాఱునాటు. రూ. ఊడ్చు. కృ. ఊడుపు, ఊడ్పు.

ఊఢ-స. 1. పెండ్లాము. 2. పెండ్లాడినది.

ఊతము-స. కుట్టఁబడినది.

ఊతి-స. 1. కుట్టు. 2. రక్షణము. 3. నేయుట.

ఊదర-తె. ఒకతెగకసవు. బ. ఊదరగింజలు.

ఊదా-హిం. ఎఱుపునలుపు కలిసినరంగు.

ఊదువత్తి-హిం. సాంబ్రాణి వత్తి.

ఊధము-స. పొదుఁగు.

ఊధస్యము-స. పాలు, క్షీరము.

ఊనము-స. తక్కువైనది.

ఊనిక-తె. 1. ఆనిక. 2. దిటవు.

ఊను-తె. 1. అవలంబించు. 2. పొందు. 3. వహించు. (రూ. పూను) 4. తోలును మెత్తపఱచు. కృ. ఊనిక.

ఊపిరి-తె. శ్వాసము. రూ. ఊరుపు, ఊర్పు. సమా. ఊపిరికుట్టు-ఊపిరివిడువనీక బాధించురోగము, యౌకము.

ఊబ-తె. పేడి, నపుంసకుఁడు.

ఊబి-తె. బురద. చూ. ఉంబలి.

ఊయల-చూ. ఉయాల.

ఊరక-చూ. ఉరక.

ఊఱట-తె. 1. ఊఱడుట. 2. విరామము.

ఊఱడు-తె. ఉపశమిల్లు. రూ. ఊఱడిలు, ఊఱడిల్లు.

ఊరవ్యుఁడు-స. కోమటి. (వ్యు. ఊరువులనుండి పుట్టినవాఁడు.

ఊరాఱుచు-తె. (ఊరుపు+ఆఱుచు) ఓదార్చు.

ఊరు-తె. 1. నీరుబయల్పడు. 2. నాను. 3. తడియగు. 4. పుట్టు. 5. ఏడికోల లేని నాఁగలి. 6. గ్రామము. 7. దేశము. 8. దేశాంతరము. సమా. ఊరఁగంద-ఒక తెగకంద.—బంది-ఊరిలో పెంపఁబడు ఒక తెగపంది.—బిచ్చుక-చటకము. —జోగి-బిచ్చగాఁడు. క్రి. ఊరఁబోవు-తగ్గు. ఊరుఁగాయ-ఊరవేసిన మామిడి లోనగువానిదబ్బ, ఉపదంశము.—బిండి-నంజుకొన నూరిన వ్యంజనము. క్రి. ఊరుకొను-ఆఘ్రాణించు. రూ. మూరుకొను.

ఊఱు-తె. సరిపోలు.

ఊరుచు-తె. 1. ఊడుచు. 2. ఊపిరివిడుచు.

ఊరుపు-తె. 1. వ్యంజన విశేషము. 2. శ్వాసము. చూ. ఊపిరి.

ఊరువు-స. తొడ. సమా. ఊరుజుఁడు-వైశ్యుఁడు.—పర్వము-మోఁకాలు.

ఊర్జము-స. 1. పూనిక. 2. బలము. 3. ఊపిరి వెలికి విడుచుట. 4. కార్తికమాసము.

ఊర్జస్వలుఁడు, ఊర్జస్వి } స. 1. మిక్కిలి యుత్సాహముకలవాఁడు. 2. మిక్కిలి బలవంతుఁడు.

ఊర్జితము-స. దృఢము.

ఊర్ణము-స. 1. ఉన్ని. 2. నూలు. సమా. ఊర్ణనాభము-సాలెపురుగు. రూ. ఊర్ణనాభి. ఊర్ణాయువు-1. సాలెపురుగు. 2. పొట్టేలు 3. కంబళి.

ఊర్ధ్వము-స. 1. పొడవైనది. 2. మీఁదిది. సమా. ఊర్ధ్వరేతసుఁడు, —రేతస్కుఁడు } 1. జితేంద్రియుఁడు. 2. ఋషి. 3. శివుఁడు.

—రోచనము - మీఁగండ్లమెకము, శరభము.

ఊర్పోవు-తె. (ఊర్పు+పోవు) ఊపిరివిడుచు. కృ. ఊర్పోర.

ఊర్మి-స. 1. అల. 2.(వి)ఉమ్మి. 3.తహతహ. 4. నొప్పి. 5. పరంపర. 6. వస్త్రపుముడుత. (షడూర్ములు:క్షుత్తృష్ణాశోకమోహజరామరణములు)

ఊర్మిక-స. 1. అల. 2. వస్త్రపుముడుత. 3. ఉంగరము.

ఊర్మిళ-స. 1. జనకరాజుకూఁతురు, లక్ష్మణునిభార్య. 2. మగని నెడఁబాసిన స్త్రీ.

ఊలమాలగుడుచు-తె. తహతహ పడు.

ఊవాడు, ఊవు } చూ. ఊఁగు.

ఊషరము-స. చవుటిది (నేల) రూ. ఉషరము.

ఊష్మము-స. 1. (వి) ఉష్మ. 2. వేసఁగి. 3. (వ్యాక) శ ష స హ లు.

ఊష్మలము-స. ఉమ్మగలది.

ఊసరము-తె. కృశించినది. క్రి.ఊసరిలు,ఊసరిల్లు. వి. (ఊషరము) చవుటిది.

ఊసరవెల్లి-తె. రంగులుమార్చు తొండ,ఖింబకము.

ఊసివాసము-తె. ఊసు.

ఊసు-చూ. ఉబుసు.

ఊహ-స. తెలిమాటలు కొన్ని తెచ్చుకొనుట. రూ. ఊహము. క్రి. ఊహించు. సమా. ఊహాపోహలు- సంపూర్ణచర్చ.

ఊహ్యము-స. ఊహింపఁదగినది.

ఊళ-తె. నక్కకూఁత.

ఋ

ఋక్కు-స. 1. మొదటివేదము. 2. వేదభాగము.

ఋక్షము-స. 1. నక్షత్రము. 2.ఎలుఁగుబంటి.రూ. రిక్షము. (వ్యు. చీఁకటిని పోఁగొట్టునది)

ఋజువు-స. చక్కనైనది.

ఋణము-స. అప్పు. (ఋణత్రయము:—దేవఋణము, ఋషిఋణము, పితౄణము) సమా. **ఋణార్ణము**- అప్పుతీర్చుటకై చేసిన అప్పు.**ఋణి. ఋణికుఁడు**- అప్పుగొన్నవాఁడు.

ఋతము-స. 1. నీరు. 2. సత్యమైనది. (వ్యు.అనృతము) 3.పూజితము. 4. ప్రకాశ మొందినది.

ఋతి-స. 1.త్రోవ. 2.పోటీ. 3.రోఁత. 4.శుభము.

ఋతువు-స. రజస్వలయగుట. 2. వెలుఁగు. 3. వసంతాది.(ఇవి యారు:—వసంతము, గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము)

ఋత్విజుఁడు-స. కర్తచేధనముపుచ్చుకొని యజ్ఞము చేయించువాఁడు.

ఋద్ధము-స. 1. సుఖిచినది. 2. పెరిఁగినది.

ఋభుక్షుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. దేవతలసుపనులయందు ప్రేరేఁచువాఁడు)

ఋభువు-స. వేలుపు. (వ్యు. సత్యముచే జనించినవాఁడు, అదితికి జనించినవాఁడు)

ఋశ్యకేతువు-స. మన్మథుఁడు.

ఋశ్యము-స. మనుఁబోతు. రూ. ఋష్యము.

ఋషభము-స. 1. ఎద్దు. (వ్యు. ఆవునుగూర్చిపోవునది) 2. తిరుమల. 3. సప్తస్వరములలో రెండవది.4.డు.(ఉత్తరపదమగుచో)శ్రేష్ఠుఁడు.

ఋషభి-స. 1. మాచకమ్మ. 2. ముండ.

ఋషి-స.1.జ్ఞానాధికుఁడు.2.వేదము. 3.వెలుఁగు. 4.ముని. [సప్తర్షులు:—అత్రి, మరీచి, అంగిరుఁడు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు,వసిష్ఠుఁడు. (మతాంతరవిధము) కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, జమదగ్ని, వసిష్ఠుఁడు.]

ఎ

ఎ- 1. ప్రశ్నమునువ్యతిరేకమునుప్రశంసను దెలుపునది. 2. ఒక స్త్రీప్రత్యయము. 3. లేమిని దెలుపు ప్రత్యయము.4.చూపుటనుఎక్కువతక్కువలను తనంతట అనునర్థమును దెలుపు ప్రత్యయము.

ఎంగిలి-తె. ఉచ్ఛిష్టము.రూ.ఏఁగిలి. క్రి. ఏగిలించు.

ఎంచు-తె. *1*. లెక్కించు. *2*. తలఁచు. *3*. ఆక్షేపించు. *4*. ప్రశంసించు.

ఎండ-తె.సూర్యప్రకాశము. సమా.—దొర-సూర్యుఁడు. (ఇట్లే ఎండతేఁడు మొ.) —మావులు-మృగతృష్ణ.

ఎండు-తె.*1*.తడియాఱు.*2*.నీరింకు.*3*.తపించు.*4*.శుష్కించు. కృ.ఎండ. ఎండఁగట్టు-ఆఱఁగట్టు. —గొట్టు- ఎండఁజేయు, ఎండించు.—బెట్టు-ఎండలోవేయు. సమా. ఎండుతెవులు-దేహము శుష్కించెడువ్యాధి. ఎండుపుఁదట్ట - ధాన్యను ఎండఁబెట్టుటకై అల్లిన తట్ట. [వులు.

ఎండుగులు-తె. ఎండఁబోసిన ధాన్యము. రూ.ఎండు

ఎంద్రకాయ-తె. కర్కటకము.రూ.ఎంద్రి,ఎంద్రిక.

ఎంత-తె. (ఏ+అంత) ఏకొలఁది.

ఎందఱు-తె. (ఎంత+వారు) ఎన్నిమంది.

ఎందు-తె. ఎచ్చోట.

ఎందులకు-తె. *1*. దేనికి. *2*. ఎచ్చోటికి.

ఎంబన్న-తె.(ఎంబె+అన్న)చేతవాతఁగానివాఁడు.

ఎంబె-తె. —పై—

ఎఁడు-తె.పరిమాణార్థకప్రత్యయము.గంపెఁడు మొ.

ఎకదొట్టు-తె. అతిశయించు.

ఎకరము-ఆం. *4840* చదరపు గజముల నేల, *100* సెంట్లు. రూ. ఎకరా. తె-ఏనుఁగునుగట్టు మొగసాల.

ఎకసకియము-తె. *1*.వికటము. *2*.పరిహాసము. రూ. ఎకసకెము, ఎకసక్కియము, ఎకసక్కెము, ఎకసెకియము, ఎకసెకెము, ఎకసెక్కియము, ఎకసెక్కెము, (వీనిరెండవయక్కరమునకుద్విత్వమును గలదు.) [నిలువక.

ఎకాయెకి-హిం. అతివేగముగా, నడుమార్గమున

ఎకిమీఁడు-తె. రాజు, ప్రభువు.

ఎకిరింత-తె. వాహనము. రూ. ఎక్కిరింత.

ఎక్కటి-వి. (ఏకము) *1*. ఒకటి. *2*. అసహాయము. సమా.ఎక్కటీఁడు-అసహాయశూరుఁడు.

ఎక్కడ-తె. (ఏ+కడ) ఏచోటు.

ఎక్కము-తె. గనిమ. వి-(ఏకము) ఒకటి. బ. గుణకహారపఠకము. రూ. ఎక్కాలు.

ఎక్కలి-తె. ప్రవాహముచేవచ్చి చేరిన యిసుక.

ఎక్కసకియము-చూ. ఎకసకియము. రూ. ఎక్కసకెము, ఎక్కసక్కియము, ఎక్కసక్కెము, ఎక్కసెకియము, ఎక్కసెకెము, ఎక్కసెక్కియము, ఎక్కసెక్కెము. [ఎక్కులుపెట్టు.

ఎక్కాడు-తె. (ఎక్కు+ఆడు) పురికొలుపు. రూ.

ఎక్కిడు-తె. (ఎక్కు+ఇడు) మోపెట్టు, నారియెక్కించు. రూ. ఎక్కుడుపెట్టు, ఎక్కుపెట్టు.

ఎక్కిరింత-చూ. ఎకిరింత. [గలుగు బాధ.

ఎక్కిలి-వి. (హిక్క) దప్పి మున్నగువానిచేఁ

ఎక్కు-తె. *1*. అతిశయించు. *2*. ఇష్టమగు. *3*. సిద్ధించు. *4*. ఆరోహించు. *5*. వింటినారి. *6*. బ. ప్రేరేఁపణ. కృ. ఎక్కుడు. ఎక్కువ, ఎక్కిరింత. [లించు.

ఎక్కుడించు-తె. *1*. హెచ్చించు. *2*. నారిసడ

ఎక్కుడు-తె.*1*.ఆరోహణము, ఎక్కుట. *2*.వాహనము. *3*. అధికము. *4*. ఉత్కృష్టము.సమా. ఎక్కుడుమెకము-ఏనుఁగు, మహామృగము.

ఎక్కువ-తె. ఆధిక్యము.

ఎగ-తె.ఎగువ శబ్దమునకు సమాసమున మిగిలిన. రూపము. సమా. ఎగఁగొట్టు-*1*. ఎగురఁజేయు, *2*. ప్రేరేఁచు.—ఁగ్రోలు-పీల్చు.—ఁజల్లు-పైకిచల్లు.—ఁజేఁపు-పాలువిడువకుండు.—ఁదన్ను-ఎగురవేయు.—ఁబట్టు- ఎత్తిపట్టు.—ఁబోఁత-*1*. ఎగువకు వ్యాపించుట. *2*. దుర్బోధ. —ఁబోయు-దుర్బోధచేయు. (ఇట్లే ఎగదిగ, ఎగదువ్వు, ఎగసీఁదు, ఎగరోఁజు, ఎగవేయు, ఎగాదిగ, మొ.)

ఎగచు-తె. *1*. ఎగయఁజేయు. *2*. తఱుము.

ఎగతాళి-తె. గేలి. [నెగపు.

ఎగపు-తె. *1*. గర్వము. *2*. మండిపడుట. రూ.

ఎగయు-తె. 1. పైకిలేచు. 2. ఎగురు. రూ. ఎగురు, నెగయు. కృ. ఎగవు, నెగవు.

ఎగసన-తె. ఎగువగా.

ఎగు-తె. ఎగురు ఎగువశబ్దములకు సమాసమందు మిగిలిన రూపము. సమా. —బుజము-ఉన్నత భుజము. —దల-1. పైభాగము. 2. వృద్ధి. —బోద-ఱెక్కలువచ్చి యెగిరెడు పక్షిపిల్ల. —మలి-సరకులెక్కించుట.

ఎగుచు-తె. తఱుము. రూ. ఏవుచు. [కానిది.

ఎగుడు-తె. మిట్ట. సమా. ఎగుడు దిగుడు-సమము

ఎగురు-తె. 1. ఎగయు. 2. కృ. ఎగురుట.

ఎగువ-తె. 1. మీఁదు. 2. ఆధిక్యము.

ఎగ్గతము-వి. (ఏకాంతము) రహస్యస్థలము.

ఎగ్గు-తె. 1. కీడు. 2. అపకారము. 3. దోషము. 4. అనాదరము. 5. బ. దూషణము. క్రి. ఎగ్గాడు-దూషించు. రూ. ఎగ్గుఁబాడు-ఎగ్గించు. అనాదరించు. [హేము. రూ. ఎగ్గుర్తు.

ఎగ్గుఱుతు-తె. (ఎగువ+గుఱుతు) విషయసంగ్ర

ఎచటు-తె. (ఏ+చోటు) ఎక్కడ. రూ. ఎచొటు, ఎచ్చటు, ఎచ్చొటు, ఎచ్చోటు.

ఎచరించు-తె. ఎచ్చరికచేయు. రూ. ఎచ్చరించు, హెచ్చరించు, ఎచ్చరికించు.

ఎచ్చరము-తె. 1. అవధానము. 2. సూచన. రూ. ఎచ్చరిక, హెచ్చరిక, ఎచ్చరింత.

ఎచ్చిరిలు-తె. 1. వర్ధిల్లు. 2. బాగుపడు. రూ. ఎచ్చిలు.

ఎచ్చు-తె. 1. అధికమగు. 2. అధికము. 3. ఆధిక్యము. రూ. హెచ్చు.

ఎట-తె. ఎక్కడ.

ఎటు-తె. ఏప్రకారము. రూ. ఎటులు, ఎట్టులు, ఎట్లు.

ఎట్టకునేని-తె. 1. కట్టకడకు. 2. అభిప్రయానమున. రూ. ఎట్టకేని, ఎట్టకేలకు.

ఎట్టపోగు-తె. దండు. [ఎదురు.

ఎట్టయెదురు-తె. (ఎదురు+ఎదురు) మిక్కిలి

ఎట్టి-తె. ఎటువంటి. సమా. ఎట్టిఁడు - ఎట్టివాఁడు. (బ. ఎట్టిరు.)

ఎట్లూ-తె. ప్రశ్నార్థకము. రూ. ఎట్లూ.

ఎడ-తె. 1. స్థానము. 2. అవకాశము. 3. దూరము. 4. భేదము. 5. విఘ్నము. 6. వ్యవహారము. 7. లేఁ(బ్రాయముగలది. 8. నడుమ. 9. వి. (హృదయము) మనస్సు. (రూ. ఎడద, ఎడ+ఎద) సమా. ఎడఁబాటు-వియోగము. క్రి. ఎడఁబాయు. ఎడగట్టు-అతినపుండు మరల చీముపట్టు. —కత్తియ-తార్పుకత్తె. —కాఁడు-తార్పుకాఁడు. —కారు-మాఘమునుండి జ్యేష్ఠమాసములోపల పండించుపంట. —గడ్డ-చిన్నదరి. —గిల్లు-తొలఁగు. —తాఁకు-చేరు. —తెగు- 1. ఎడపడు. 2. విడివడు. రూ. ఎడ(త్రెచ్చు. —తెఱపి-1. వ్యవధానము. 2. విరామము. —దవ్వు-అతిదూరము. —నీరు-లేఁతటెంకాయలోని నీరు. రూ. ఎలనీరు, ఎళనీరు. —పడు-1. ఎడతెగు. 2. పూఁటపడు. —సాల. వేత్తైనగది. —పోవు-దౌత్యముచేయు. —వాఁడు-అన్యుఁడు.

ఎడపదడప-తె. అప్పుడప్పుడు.

ఎడమ-తె. సవ్యము. (వ్య. కుడి)

ఎడము-తె. 1. చోటు. 2. అవకాశము. సమా. ఎడమడుగు- వ్యత్యాసము. రూ. ఎడమడువు.

ఎడయిక-తె. ఎడఁబాటు. [ఎడవు)

ఎడయు-తె. 1. తొలఁగు. 2. ఎడఁబాయు. ((పే.

ఎడరు-తె. 1. భగ్నమగు. 2. కృ. ఆపద. 3. భంగము. 4. సందు. 5. ఎడారి. [విసర్జించు.

ఎడలు-తె. 1. వికలమగు. 2. విచ్ఛిన్నమగు. 3.

ఎడవు-తె. దవ్వు.

ఎడాటము-తె. విషయము.

ఎడారి-తె. నిర్జలమైన ఇసుకబయలు.

ఎడ్డ-చూ. ఎడ.

ఎడ్డమి-తె. ఆపద.

ఎడ్డము-తె. అడ్డంకి. రూ. అడ్డము.

ఎడ్డియ-తె. మూఢుఁడు. రూ. ఎడ్డె, ఎడ్డెఁడు.

ఎడ్డెన-తె. భోజనపాత్రముంచుకొను ఉన్నతపీఠము.

ఎతఁడు-తె. ఏపూజ్యుఁడు. రూ. ఏతఁడు.

ఎతుబరికాఁడు-తె. దొంగ. రూ. ఎత్తుబరికాఁడు.

ఎత్తనగోలు-తె. ఆరంభము.

ఎత్తరము-తె. ఉన్నతము. రూ. ఎత్తరవు.

ఎత్తళి-తె. కొఱముట్టు.

ఎత్తిలి-తె. గట్టిగా.

ఎత్తు-తె. 1. కలుగు. 2. అపహరించు. 3. దండెత్తు. 4. పైకెత్తు. 5. తీయు. 6. ప్రస్తావించు. 7. వహించు. 8. సంగ్రహించు. కృ. 9. ఉన్నతి. 10. చదరంగపుటెత్తు. 11. ఉపాయము. 12. తూనిక. 13. దడియము. 14. ప్రయత్నము. 15. పూనరము. సమా. ఎత్తికొను-1. యత్నించు. 2. కైకొను. 3. అపహరించు. 4. వహించు, 5. ఉద్ధరించు. రూ. ఎత్తుకొను. కృ. ఎత్తికోలు. ఎత్తిపొడుచు-మర్మము దూఱనాడు. —వేయు-తీసివేయు. ఎత్తుగడ-1. ఉపాయము. 2. యత్నము. —గడ్డలు-ప్రొయ్యిగడ్డలు. —గున్న-ఏనుఁగుపిల్ల. —వచ్చు-సరిపోలు. —వడు-1. లేవలేకపడు. 2. చెడు. —వోవు-1. చెడు. 2. తగ్గు.

ఎత్తెల-తె. చేఁపలఁబట్టు ఒకతెగ వల.

ఎద-తె. 1. ఎడ, హృదయము. 2. పశుఋతువు. ఎదవడు-1. భయపడు. 2. పశువు ఫలపడు.

ఎది-తె. ఏవస్తువు. రూ. ఎద్ది, ఏది.

ఎదిరి-తె. 1. విరోధి. 2. ప్రతివాది. క్రి. ఎదిరించు.

ఎదుగు-తె. వర్ధిల్లు.

ఎదురు-తె. 1. ఎదిరించు. కృ. 2. ముందుభాగము. 3. ఎదుటివాఁడు. 4. వలపుకత్తె తావలచినవానికిచ్చు ధనము. సమా. —కుత్తుకలు-బ. కుత్తుకలో లేచుగడ్డలు. —కొను-అభిముఖమగు. కృ. ఎదురుకోలు. —కడ-మాఱువ్రాసిన యొడంబడిక. —చుక్క-శుక్రుఁడెదురగుట, కానిది. —చూచు-ప్రతీక్షించు, వేచియుండు ఎదురొత్తు-మాఱొత్తు. —బొమ్మ-బొమ్మనడిమిభాగము.

ఎదురుచు-తె. 1. ప్రతికూలమగు. 2. ఎదిరించు.

ఎద్దడి-తె. (ఎత్తు+తడి) 1. దారిద్ర్యము. 2. శూన్యము.

ఎద్దము-తె. పట్టెతీరిన యంచు.

ఎద్దు-తె. వృషభము. (బ. ఎడ్లు, ఎప్ల) సమా. —పట్టు-పిడిగొట్టు. —రాసి-వృషభరాశి.

ఎద్రుచు-తె. ఎదిరించు, ఎదురుచు.

ఎన-తె. సమానము. [ఎనయిక.

ఎనయు-తె. 1. పొందికపడు. 2. సరిపోలు. కృ.

ఎని-తె. ఎంత సంఖ్య. రూ. ఎన్ని.

ఎనిక-తె. గణనము. రూ. ఎన్నిక.

ఎనిమిది-తె. ఏడునొకటి. సమా. —కాళ్లచుక్క-పూర్వభద్రపదము. —కాళ్లరిక్కనెల-భాద్రపదమాసము. ఎనమండ్రు-ఎనిమిదిమంది. ఎనమండుము-ఎనిమిదితూములు. ఎనమనూఱు-ఎనిమిదివందలు. రూ. ఎనమన్నూఱు.

ఎనియు-తె. కలిసికొను. (ప్రే. ఎనుచు, ఎనుపు.) కృ. ఎనుపుడు. [మంది.

ఎనుబండ్రు-తె. (ఎనిమిది+పదుండ్రు) ఎనుబది

ఎనుబది-తె. (ఎనిమిది+పది) ఎనిమిదిపదులు, అశీతి. రూ. ఎన్బది.

ఎనుము-తె. బఱ్ఱె, మహిషి. సమా. ఎనుపతేలు-నల్లతేలు. ఎనుపసరము, —పెంటి-బఱ్ఱె, గేదె. —పోతు-దున్న, మహిషము. [ఏదినము.

ఎన్నఁడు-తె. (ఏ+నాఁడు) 1. ఏకాలము. 2.

ఎన్నాళ్లు-తె. (ఎన్ని+నాఁడులు) ఎన్నిదినములు.

ఎన్ని-తె. (ఏ+అన్ని) ఎంతసంఖ్య. సమా. ఎన్నియేని-అనేకము. రూ. ఎన్నేని.

ఎన్నిక-చూ. ఎనిక. [సస్యాదిమంజరి. రూ. వెన్ను.

ఎన్ను-తె. 1. లెక్కించు. 2. ఆక్షేపించు. 3.

ఎన్నువ-తె. ఆఁడువారేడ్చునపుడు అనుభవము నెంచి యెంచి పాటగాఁ బాడు చరిత్రము.

ఎన్నెమ-తె. పురిటిపురుగు.

ఎపుడు-తె. (ఏ+ప్రొద్దు) 1. ఏకాలము. 2. ఎల్లపుడు. రూ. ఎప్పుడు, ఎప్డు.

ఎప్పటి-తె. అప్పటి, మరల.

ఎప్పుడు-చూ. ఎపుడు.

ఎబ్బి-తె. అసహ్యసూచకము. సమా.—రాసి-రోఁతకలవాఁడు.—ఱికము-రోఁత.

ఎమిడిక-తె. కడుపులోఁగలుగు పామువంటి తెల్లని పురుగు. రూ. ఏటిక.

ఎముక-తె. అస్థి. రూ. ఎమ్ము, ఎమ్ముక. సమా. ఎముకలవల్లు - బక్క చిక్కినది. ఎమ్మూటి-మూలగ.

ఎమ్మె-తె. 1. మనోహరత్వము. 2. విలాసము. సమా. —కాడు,—లాఁడు - విలాసవంతుఁడు. —లాఁడి-విలాసిని.

ఎయిదు-తె. 1. వెంబడించు. 2. పొందు. రూ. ఎయ్దు.

ఎర-తె. 1. ఆహారము. 2. బలి. 3. వ్యసనము.

ఎఱ-తె. 1. వానపాము. 2. ఎఱ్ఱనైనది. రూ. ఎఱ్ఱ.

ఎరఁగు-తె. 1. దిగు. 2. నమస్కరించు. రూ. ఎఱఁగు. కృ. ఎరఁగుడు, ఎఱఁగుడు.

ఎఱగందు-తె. (ఎఱ+కందు) లే శిశువు.

ఎఱగన్ను-తె. శివుని అగ్నినేత్రము.

ఎరగలి-తె. కార్చిచ్చు. రూ. ఎరవలి.

ఎరగొను-తె. పరవశమగు.

ఎఱగొను-తె. కోపగించు.

ఎఱచి-తె. మాంసము. సమా.—తిండి-1. అసురుఁడు. 2. మాంసాహారి.

ఎఱబఱికము-తె. రోఁత.

ఎరవలి-తె. 1. కార్చిచ్చు. రూ. ఎరగలి. 2. ఎరవు.

ఎరవు-తె. 1. ఒకటిరెండుదినములు వాడుకొనుటకై యితరులయొద్దతెచ్చికొను సొమ్ము, యాచితకము. 2. భేదము. 3. అన్యము. 4. లాఘవము.

ఎఱసంజ-తె. సాయంసంధ్య.

ఎరియు-తె. 1. మండు. 2. పరితపించు.

ఎఱుఁగు-తె. తెలియు. కృ. ఎఱుక.

ఎఱుక-తె. 1. ఎఱుఁగుట. 2. పరిచయము. 3. సోదె. 4. జోస్యము. 5. గుఱుతు. 6. ఎఱుకచెప్పెడిజాతి.

ఎఱుకత-తె. ఎఱుకచెప్పెడి స్త్రీ, దైవజ్ఞ, ఎఱుకసాని.

ఎఱుకు-తె. 1. ఎఱుకజాతివాఁడు, బోయ.

ఎఱుకువ-తె. ఎఱుక, తెలివి.

ఎఱుపు-తె. ఎఱ్ఱన, రక్తవర్ణము.

ఎరువు-తె. (వ్యు. ఎండచేఎరియునది) పైరుకై చేర్చియుంచినచెత్త, పేడ. మొ. పాంశువు.

ఎరుసు-తె. (వ్యు. ఎరియుట.) ఈసు.

ఎఱ్ఱ-తె. 1. వానపాము. 2. ఎఱుపు. రూ. ఎఱ్ఱన. సమా.—గంధము-రక్తచందనము.—గద్ద-నీరులి. ఇప్లె—గన్నెరు,— గోరంట-మొ. ఎఱ్ఱని వేలుపు-అగ్ని. ఎఱ్ఱవాఱు-1. కోపించు. 2. ఎఱ్ఱనయగు.

ఎల-తె. 1. లేఁత. 2. స్వల్పము. 3. యౌవనముగలది. రూ. ఎడ 4. సాక్షి. సమా.—గోలు- 1. కలకలము. 2. ముందునడచుట.—తోఁట-ఆరామము.—నాఁగ-1. యౌవనవతి. 2. ఆఁడుది.—నీరు- ఎడనీరు. రూ. ఎళనీరు.

ఎలమి-తె. 1. వికాసము. 2. సంతోషము.

ఎలయు-తె. 1. చేరు. 2. కలుగు. 3. ఆసపడు. 4. పొందు. కృ. ఎలరు.

ఎలరు-తె. 1. అతిశయము. 2. వికసనము. క్రి. ఎలరారు. ప్రే. ఎలరుచు. కృ. ఎలరుపు.

ఎలుఁగు } తె. 1. కంఠస్వరము. 2. భల్లూకము. రూ.
ఎలువు } (ఎలుఁగు గొడ్డు, ఎలుఁగుబంటి.)

ఎల్ల-తె. 1. పొలిమేర. 2. అంతయు. సమా. ఎల్లమ్మ-(ఎల్ల+అమ్మ) ఒక గ్రామదేవత. ఎల్లరు-ఎల్లవారు. ఎల్లవాఁడు-ఎవ్వఁడును. ఎల్లాఁపి-ఎల్లయందుండి జనులనాఁపి దోచుకొనువాఁడు. స్త్రీ. ఎల్లాపికత్తియ,—కత్తె.

ఎల్లి-తె. 1. రేపు. 2. గొడుగు.

ఎల్లిదము-తె.చులకఁదనము.రూ.ఏలిదము.-డు.చులకనివాఁడు.

ఎల్లుండి-తె. (ఎల్లి+ఉండి) రేపటి కావలిదినము.

ఎవఁడు-తె.(ఏ+వాఁడు)ఏమనుజుఁడు. రూ.ఎవ్వఁడు, ఎవ్వాఁడు,ఏవాఁడు,ఏఁడు.వేఁడు.

ఎవత-తె. (ఎవరి+త)ఎవరిస్త్రీ.రూ.ఎవతి,ఎవతుక, ఎవతె,ఎవరిత,ఎవరితి,ఎవరుతుక,ఎవరితె. (వీనిలోనివకారమునకుద్విత్వమును రేఫతకారసంయుక్తమునేర్పడఁగామఱికొన్ని రూపములేర్పడును.)

ఎవుచు-చూ. ఎగుచు.

ఎవ్వల-తె. (ఏ+వలను) ఏ ప్రక్క.రూ.ఏవల.

ఎస-తె. *1*. ఆధిక్యము. *2*. అత్యంతము. సమా. ఎసకొలుపు-ప్రేరేఁచు.రూ.ఎసవెట్టు. ఎసరేఁగు-విజృంభించు. ఎసలారు-అతిశయించు.

ఎసఁగు-తె. *1*.అతిశయించు. *2*. విజృంభించు.రూ. ఎసవు. కృ.ఎసకము.

ఎసరు-తె. *1*.మీఱు. *2*.వంటకై కాఁగఁబెట్టిననీరు.

ఎసలిక-తె. తీఱిక.

ఎసవు-చూ. ఎసఁగు.

ఎళనీరు-చూ. ఎడనీరు.

ఎళ్లము-తె. (ఏడు+పలము) ఏడు పలములు.

ఎళ్లు-తె. ఎద్దులు. రూ. ఎడ్లు.

ఏ

ఏ-తె. *1*.ప్రశ్నమునుఉద్దేశమునుప్రశంసనువ్యతిరేకమునుదుఃఖమునుప్రార్థననునిర్ధారణమును నిర్దేశమును తనంతట అనునర్థమును సూచించునది.

ఏఁకట-తె. మిక్కిలియపేక్ష, ఏఁకరుట.

ఏఁకరి-తె. కిరాతులలో నొక తెగ.

ఏఁకరు-తె. వాఁచిపోవు. రూ. ఏకారు. కృ.ఏఁకట.

ఏఁచు-తె. బాధించు. కృ. ఏఁపు.

ఏఁజెల్ల-తె.(ఏను+చెల్లె) సంతాప సూచకము.

ఏఁడాది-తె.(ఏఁడు+ఆది) సంవత్సరము.

ఏఁడి-తె.ఎక్కడనున్నాఁడు.రూ.ఏఁడీ.(బ.ఏరి,ఏరీ.) *2*. నాఁగటిమేడి. (ఏడికోల అనియు)

ఏఁడు-తె. *1*.సంవత్సరము.*2*.ఎవఁడు.*3*.ఎల్లవాఁడు. సమా.ఏఁడుడి-ఆబ్దికము.

ఏఁదర-తె. కుటుంబముతోఁజేరనిస్వతంత్రపుసొత్తు.

ఏఁదుము-తె. (ఏను+తూము) అయిదుతూములు.

ఏఁపు-తె. ఏఁచుట, బాధ.

ఏఁబండ్రు-తె. (ఏను+పదుండ్రు) ఏఁబదిమంది.

ఏఁబది-తె. (ఏను+పది) ఐదుపదులు.

ఏఁబలము-తె.(ఏను+పలము) అయిదుపలములు. (వాడుకలో పదిపలములు)

ఏకకుండలుఁడు-స. *1*.బలరాముఁడు.*2*.కుబేరుఁడు.

ఏకకుఁడు-స. అసహాయుఁడు, ఎక్కటి, ఏకాంగి.

ఏకగురువు-స. సహపాఠి.

ఏకచరము-స. ఒంటరిగాఁడు. (పంది)

ఏకతము-వి. (ఏకాంతము) *1*.రహస్యస్థలము. *2*. ఆలోచన.

ఏకదంతుఁడు-స.వినాయకుఁడు,ఒంటికొమ్ము వేలుపు.

ఏకదృష్టి-స.*1*.కాకి.*2*.ఒకచూపుగలది.(ఇట్లే ఏకాక్షము. మొ.)

ఏకదేశము-స. అంశము, భాగము.

ఏకపత్ని-స. పతివ్రత.సమా. ఏకపత్నీ వ్రతుఁడు-ఒకే భార్యనుగలిగి ఆమెయందే ప్రేమయుంచువాఁడు.

ఏకము-స.*1*.ఒకటి.*2*.ముఖ్యము.*3*.అన్యము. *4*.అసహాయము.సమా.—పది-మార్గము.--పింగళుఁడు-కుబేరుఁడు. ఏకాంగి-ఒంటివాఁడు. ఏకాండము-అఖండము.ఏకాంతము-*1*.మిక్కిలి. *2*.ఇద్దఱకంటె నెక్కువజనములేనిది. ఏకాకి-ఏకాంగి. ఏకాదశము-పదునొకండు.ఏకాదశి-*1*.పదునొకండవతిథి. *2*.పదునొకండుతంత్రులుగలపరివాదిని అనువీణ.ఏకావళి-ఒంటిపేటహారము.ఏకాహము-*1*.ఒకదినము.*2*.మృతినొందినవారికి పదునొకం

దవనాఁడుచేయుశ్రాద్ధము. ఏకీభావము-ఐక్యము. క్రి. ఏకీభవించు.
ఏకలము-తె. ఒంటరిగాఁడు (పంది) స. అసహాయము.
ఏకు-తె. 1. దూదిని చక్కఁజేయు. 2. నిందించు. 3. కృ. ఏకిన దూదిచుట్ట.
ఏకుడు-తె. ఏకుట.
ఏకె-తె. (ఏ+అక) ఏయమ.
ఏగాని-తె. దుగ్గాని.
ఏగు-తె. పోవు. సమా.—దెంచు. 1. వచ్చు. 2. పోవు. రూ.ఏతెంచు.—పెండ్లి- వధూవరులను ఊరేగించు వేడుక.
ఏగురు-తె. అయిదుగురు. రూ. ఏవురు.
ఏచ-తె. 1. గ్రామ్యము (మాట).2.వక్రము.రూ. ఏస. సమా. ఏచకంకటిచుక్క -ఉత్తరాషాఢ.
ఏచు-తె. 1.అతిశయించు. 2. పెరుగు.3.విజృంభించు. కృ. ఏపు.
ఏట-తె.ప్రక్క.రూ.ఏటము.సమా.—వాలు-1.రాను రాను పల్లము. 2. పక్షపాతము.
ఏటికపాము-తె. ఎమిడిక. [మము.
ఏటికోళ్లు-తె.ప్రవరచెప్పిచేయునమస్కారము,ప్రణా
ఏటిరింత-తె. భారద్వాజపక్షి.రూ.ఏట్రింత.
ఏటు-తె.1.దెబ్బ.2.బాణప్రయోగము. క్రి. ఏటులాడు- ఆయుధములతో పోరు.
ఏడ-తె.(ఏ+కడ) ఏచోట. రూ. ఎక్కడ,ఏకడ.
ఏడక-స. గొఱ్ఱె.
ఏడకము-స. పొటేలు. (వి. ఏడిక)
ఏడాగోడము-తె. విరుద్ధము. [మిక్కిలిశ్రమపడుచు.
ఏడాటలాడించు-తె. సప్తవ్యసనములు గలిగించు,
ఏడిక-వి.(ఏడకము)పొటేలు.
ఏడు-తె. ఆఱునొకటి.
ఏడుగడ-తె.(ఏడు+కడ) (గురువు,తల్లి,తండ్రి, నాయకుఁడు,విద్య,దైవము,దాత అనుఏడువిధములుగల) రక్షణము. రూ. ఏడ్గడ.
ఏడుగురు-తె. ఏడుమంది.
ఏడుచు-తె. దుఃఖించు,రోదనముచేయు. రూ.ఏడ్చు. కృ. ఏడుపు, ఏడ్పు.
ఏణము-స. పెద్ద కన్నులుగల నల్లజింక. స్త్రీ. ఏణి.
ఏతఁడు-చూ. ఎతఁడు.
ఏతము-తె. నీరెత్తు యంత్రము. రూ. ఏతాము.
ఏతరి-తె. దుర్నయపరుఁడు.
ఏతు-తె. ఉద్ధతి.
ఏతెంచు-చూ. ఏగుదెంచు.
ఏది-చూ. ఎది.
ఏదీ-తె. 1. ఎక్కడనున్నది. 2. ఎట్లు.
ఏదు-తె. 1. నశించు. 2.పెంచు. 3.ముండ్లపంది.
ఏనాదము-తె. సముద్రతీరము.
ఏనాది-తె. అడవులలో నివసించుఒకతెగబోయజాతి.
ఏనాళ్లు-తె.1.అయిదుదినములు.2.వివాహానంతరము వియ్యంకు లొకరికొకరు పంపుకొనెడు సారె.
ఏని-తె. పక్షాంతరమును వికల్పమును దెలుపునది.
ఏనిక-తె.దంతి. రూ. ఏనుఁగు.సమా.—తిండి-సింహము.—దోమ- ఒకతెగ పెద్దదోమ,ఘోణిక.
ఏను-తె. 1.అయిదు.2.నేను.3.నాఁగు.సమా. ఏనూఱు-అయిదువందలు.చూ. ఏఁబది,ఏబండ్రు.
ఏనుఁగు-తె. 1.ఏనిక. 2. పెద్దది. సమా.—కాలు-కాలులావగువ్యాధి, శ్లీపదము.—గొంగ-సింహము.—పల్లేరు-పెద్దపల్లేరు.— మోముసామి-గజాననుఁడు.—రాకాసిగొంగ-శివుఁడు, గజాసుర వైరి.— సొరము-సప్తస్వరములలోఏడవది,నిషాదము.
ఏపరించు-తె.1.అతిశయించు.2.విజృంభించు.
ఏపి-తె.నల్లనిగట్టిచేవగల ఒకచెట్టు. [చు, ఏపారు.
ఏపు-తె. 1.ఆధిక్యము. 2.విజృంభణము.క్రి.ఏపరిం
ఏపె-తె. (ఏ+అప) ఏయమ.
ఏమఱు-తె. (ఏమి+మఱచు) ప్రమాదపడు.రూ. ఏమఱిలు,ఏమఱిల్లు.ప్రే.ఏమఱుచు, ఏమఱించు.
ఏమఱుపాటు-తె. 1.ప్రమాదము.2.వంచనగా. 3. అకస్మాత్తుగా.
ఏమి-తె. 1. ప్రశ్నార్థకము. 2.ఏది.
ఏమె-తె. (ఏ+అమ) ఏ పూజ్యురాలు. [ఏటు.
ఏయు-తె. ప్రయోగించు.రూ.వేయు, వ్రేయు. కృ.
ఏరండము-స. ఆముదపుచెట్టు. [గుజ్జము.
ఏరాది-తె. (ఎరవు+అది) ఒకదాని సంతతియైన
ఏరాలు-తె. (ఎరవు+ఆలు) తోడికోడలు.
ఏరాళము-తె. 1. అధికము. 2. అసంఖ్యము. రూ.

హేరాళము.
ఏరు-తె. 1. నాఁగలి. 2. తలనొప్పి. [2. నది.
ఏఱు-తె.1. క్రిందనుండువాని నొకటొకటిగా నెత్తు.
ఏరుగు-తె.1. విష్టించు. 2.కృ.మలము.
ఏరుపడు-తె.1.వేఱుపడు. 2.తేటపడు. 3.బయలుపడు.4.నిర్ణయింపఁబడు. 5.సిద్ధపడు. రూ.ఏర్పడు. ప్రే. ఏఱుపఱచు,ఏర్పఱచు. కృ.ఏరుపాటు. ఏర్పాటు.
ఏఱువ-తె. దేశము.
ఏరువాక-తె. దుక్కికి మొదలు. [కృ. ఏర్చు.
ఏర్చు-తె. 1.తలనొచ్చు.2.ఏర్పఱచు.3.దహించు.
ఏల-తె. ఎందులకు. రూ. ఏలా.
 వి. (హేల)స.శృంగారపుపాట, ఏలకి.
ఏలకి-వి. (ఏల) ఏలకితీఁగ.
ఏలము-హిం. గుంపుచేర్చి వెలను హెచ్చించుటకై రేఁ పెట్టుట. [రూ. ఏలాము.
 తె.కల్లుగీచువాఁడాతాఁటిపులో వేసికొనుగుడిసె.
ఏలముపట్టు-తె. అలంబనము.
ఏలి-తె.కృత్రిమము.(ఏలిమాట,ఏలిసింగము మొ.)
ఏలిక-తె.రాజు. రూ. ఏలినవాఁడు.(స్త్రీ.ఏలికసాని)
ఏలిదము-చూ. ఎల్లిదము.
ఏలు-తె. 1.పరిగ్రహించు. 2.పాలించు. రూ. ఏలుకొను. సమా.—కోటిజనము-పరిపాలనమునకు లోఁబడినప్రజ.—బడి-పరిపాలనము.
ఏవ-తె. రోఁత.రూ.ఏవము.క్రి.ఏవగించు,ఏవపడు.
ఏవల-తె. (ఏ+వలను) ఏప్రక్క. రూ. ఎవ్వల.
ఏవాఁడు-చూ. ఎవఁడు.
ఏవురు-చూ. ఏగురు.
ఏషణి-స. శలాక.
ఏష్యము-స. కాఁగలది.
ఏస-తె. 1. విజృంభణము. క్రి. ఏసరేఁగు. 2.గ్రామ్యపుమాట. 3. వక్రము. రూ.ఏచ.
ఏసరు-తె. మీఱు.
ఏసి-తె. 1. కొలఁది. 2. వంతున.

ఐ

ఐందవము-స. ఇందుని సంబంధమైనది.
ఐంద్రజాలికుఁడు-స. ఇంద్రజాలము నేర్చినవాఁడు.
ఐకకంఠ్యము-స. ఏకకంఠత్వము, ఒద్దిక.
ఐకమత్యము-స. ఏకమతిత్వము, ఒద్దిక.
ఐక్యము-స. ఏకీభావము, ఒరిమ.
ఐణేయము-స.ఏణచర్మము మొదలైనది.
ఐతి-తె. శక్యము. రూ. అయితి.
ఐతిహాసికుఁడు-స. ఇతిహాసము తెలిసినవాఁడు.
ఐతిహ్యము-స. పారంపర్యముచే నగు ఉపదేశము.
ఐదు-తె.నాలుగునొకటి.రూ. అయిదు.సమా.—గురు-అయిదుమంది.—పదిచేయు-నమస్కరించు.—మోముల వేలుపు-శివుఁడు,పంచముఖుఁడు.—వ-(వ్యు. మంగళసూత్రము,పసుపు,కుంకుమ,గాజులు,చెవ్వాకు అను ఐదుగుర్తులుగలది) సుమంగలి. రూ. ఐదువరాలు.
ఐద్దాయులు-తె.(ఐదు+దాయులు) వడ్రంగి,కమ్మరి,కంచరి,అగసాలె,కాసెవాఁడు అను నైదుతెగల పనులు చేయువారు.
ఐనిల్లు-తె.(ఐన+ఇల్లు)1.నట్టిల్లు.2.మేలుకలిగించు ఇల్లు. రూ. అయినిల్లు.
ఐపు-తె. తప్పు, దోషము. రూ. అయిపు. [పోవు.
ఐపోవు-తె. 1.వెచ్చమగు. 2.ముగియు. రూ.అయి
ఐమూల-తె. మూలవాటు. రూ. అయిమూల.
ఐర-తె. నేత్రరోగము. రూ. అయిర, అవిర.
ఐరకొను-తె.చక్కఁబడు. రూ. అయిరకొను.
ఐరావణము-స. ఇంద్రునియేనుఁగు. (వ్యు.కల్లుగల వనమునఁ బుట్టినది.)
ఐరావతము-స.1.ఐరావణము. (వ్యు.సముద్రమునఁ బుట్టినది)2.వంపులేనినిడుపైన ఇంద్రధనుస్సు. 3.మబ్బుమీఁదవచ్చుమబ్బు,రాజమేఘము.4.తూరుపుదిక్కేనుఁగు. (దీనిభార్య అభ్రము)
ఐరావతి-స. 1. మెఱపు. 2. కోలమెఱపు. [రేని.
ఐరేని.తె. ఐచ్చెనపనిచేసిన పెండ్లికుండలు.రూ.అయి
ఐలబిలుఁడు-స. ఇలబిలకొడుకు,కుబేరుఁడు.
ఐవచ్చు-తె. అచ్చివచ్చు. రూ. అయివచ్చు.
ఐశ్వర్యము-స.1.సంపద.2.అణిమాది. (ఇవిఎనిమిది:అణిమ,మహిమ,గరిమ,లఘిమ,ప్రాప్తి, ప్రాకామ్యము,ఈశత్వము,వశిత్వము)
ఐహికము-స. ఇహసంబంధమైనది.

ఒ

ఒ-తె. సందేహార్థకము.

ఒంకియ-వి. చిలుకకొయ్య. రూ. ఒంకె. [ఒందిలి.

ఒంజిలి-తె. 1.దుఃఖము. 2.దుఃఖముకలవాఁడు. రూ.

ఒంటరము-తె. (ఒంటి + అఱు) విరోధము.

ఒంటరి-తె. (ఒంటి + అరి) 1.ఏకాకి. 2.అసహాయశూరుఁడు. రూ. ఒంటరీఁడు. సమా.—కాఁడు- ఒంటిమైఁదిరుగు పంది, ఏకచరము.

ఒంటి-తె. ఏకాకిత్వము. సమా.—కంటిగాము-శుక్రుఁడు.—కాఁడు-ఏకచరము.—కొమ్ము వేలుపు-ఏకదంతుఁడు.—పాటు-ఏకాంతము.—బోఁగు-బలరాముఁడు.

ఒంటింపు-తె. 1.అనుకూల్యము. 2.పసులయేర్పాటు.

ఒంటియ-వి. (ఉష్ట్రము) మహాంగము, లొట్టిపిట. రూ. ఒంటె.

ఒంటు-తె. 1.ఇముడు. 2.అనుకూలించు. కృ. ఒంటింపు, ఒంటు, వంటు. [క్రమక్రమముగా.

ఒండు-తె. 1.ఒకటి. 2.అన్యము. సమా. ఒండొండ-

ఒండె-తె. (ఒండు + ఎ) 1. అటుకానిపక్షమున. 2.కాని. (ఒండేనిఅనియు) [ఒద్దిక, పొందిక.

ఒందిక-తె. 1.అనుకూల్యము. 2.ప్రతిమానము. రూ.

ఒందిలి-తె. దుఃఖము. రూ. ఒంజిలి.

ఒందు-తె. 1.కలుగు. 2.పొందు. కృ. ఒందిక, ఒద్దిక.

ఒక-వి. (ఏకము) 1.రూ. ఒక్క. 2.ఒకానొక. సమా. ఒకఁడు-1. ఒకమనుజుఁడు. 2. అన్యుఁడు. రూ. ఒకొఁడు, ఒకరుఁడు, ఒకొరుఁడు, ఒకరువుఁడు, ఒకొరువుఁడు. (వీనికి కారద్విత్వములుసుగలవు) 3.ఒకటి. 4.అన్యము. రూ. ఒకఁడు, ఒకొఁడు, ఒకొటి, ఒక్కటి, ఒక్కొటి, ఒక్కఁడు, ఒక్కొఁడు.

ఒకత - ఒకస్త్రీ. రూ. ఒకతి. ఒకతుక, ఒకతె. ఒకరిత, ఒకరితి, ఒకరుతుక, ఒకరితె, ఒకొరిత, ఒకొరితి, ఒకొరుతుక, ఒకొరితె. (వీనికి కారద్విత్వములును, రేఫతకారసంయుక్తములునుగలవు) మఱియు ఒర్త, ఒర్తి, ఒత్తు, ఒత్తుక.

ఒకట-వి. 1.ఏకకాలమున. 2.కూడ. రూ. ఒక్కట, ఒకొట, ఒక్కొట.

ఒకొ-తె. సందేహార్థకము. రూ. ఒకో. ఒక్కొ, ఒక్కో.

ఒక్క-చూ. ఒక. సమా. ఒక్కప్రొద్దు - వ్రతనియమముచేఁ జేయు ఒకపూటభోజనము.

ఒక్కెఱ-వి. (ఉగ్రత) కోపభావము.

ఒగరు-వి. (తువరము) కుత్తుకను పట్టుకొను పచ్చివెలఁగకాయ లోనగువానిరుచి. క్రి. ఒగరుచు.

ఒగి-తె. క్రమముగా. రూ. మొగి.

ఒగుడు-తె. జొన్నలోనగువానియెండినయాకు. క్రి. ఒగుడుకలుచు-కృశించు.

ఒగ్గము-తె. అవపాతము.

ఒగ్గు-తె. 1. మొనయు. 2.ఒడ్డు. 3.చాఁచు. సమా.—బల్ల-తటిమెనకొయ్య కాధారముగా నుంచునది.

ఒచ్చెము-తె. 1.న్యూనత, కొఱఁత. 2.అవమానము.

ఒచ్చెల-తె. (ఓ + చెల్లె) సంతాపసూచకము. రూ. ఒచ్చెల్ల, ఓచెల, ఓచెల్ల. రూ. ఓజ.

ఒజ్జ-తె. 1.ఉపాధ్యాయుఁడు. 2.పురోహితుఁడు. 3.యాజకుఁడు. (ఇది ఉపాధ్యాయశబ్దభవము కాదు. వ్యు. ఓజకలవాఁడు.) సమా.—తనము-ఉపాధ్యాయత్వము.—బంతి - ఉపాధ్యాయుఁడు చూపిన పద్ధతి, మేలుబంతి.—సాని-ఒజ్జభార్య.

ఒట్టు-తె. 1.కలుగు. 2.ఉంచు. 3.రగుల్చు. 4.అంటించు. 5.శపథము.

ఒడఁగూడు-తె. 1.సిద్ధించు. 2. చేరు.

ఒడఁబడు-తె. 1.సమ్మతించు. 2.సంతోషించు. 3.అనుకూలించు. కృ. ఒడఁబడిక, ఒడఁబాటు. రూ. ఒడంబడు.

ఒడపి-తె. గండి.

ఒడమి-తె. ధనము. [యుఁడు.

ఒడయఁడు-తె. 1.మగఁడు. 2. ప్రభువు. రూ. ఒడయుఁడు.

ఒడలు-తె. మేను, దేహము. రూ. ఒడ్లు. సమా. ఒడలిచూపొడయఁడు- ఇంద్రుఁడు.

ఒడి-తె. 1.కూర్చున్నప్పుడు తొడలనడిమిభాగము, ఉత్సంగము. 2. కట్టువస్త్రమున నాభికిసరిగా వస్తువులుంచుకొనఁ జేసికొన్నది. 3.పశుయోని. సమా.—ఁబ్రాలు- ఒడిలో పోసెడి బియ్యము. —పట్టు. 1. యత్నించు. 2. పొల్పడు. 3 ఒడ్డాణము.—దారము-స్త్రీల మొలనూలు.

ఒడికము-తె. 1. ఉపాయము. 2. ఇంపు. 3. యుక్తము.
ఒడియు-తె. 1. కొంచెముపైకెగురు. 2. ఆకర్షించు.
ఒడిసియ-తె. ప్రథమసురతముచే గజ్జలలో లేచు గడ్డ. రూ. ఒడిసె. [క్షేపణి.
ఒడిసెల-తె. (ఒడియు+సెల) రాళ్లు విసరుట కేర్పఱచిన త్రాడు,
ఒడుచు-తె. ఓడించు.
ఒడుదొడుకు-తె. (ఒడుకు+తొడుకు) 1. సమము కానిది. 2. సంకటము. [హానిక. 3. లాభము.
ఒడుపు-తె. 1. లక్ష్యమునుండి దాఁటిన దాఁటు. 2.
ఒడ్డగిల్లు-తె. 1. ఒఱగు. 2. అతిశయించు. 3. చిప్పిలు. [పైకినిలేచుట.
ఒడ్డగెడపు-తె. ఒకప్రక్కక్రిందికిని మఱొకప్రక్క
ఒడ్డనము-తె. 1. పందెము. 2. బెత్తము మున్నగు వానిచే చేయఁబడిన కేడెము.
ఒడ్డాణము-తె. నడుమున ధరించు నగ.
ఒడ్డాది-వి. ఓఢ్రదేశము.
ఒడ్డారము-తె. 1. ద్వేషము. 2. మోతొడ్డుట. 3. మౌర్ఖ్యము, విస్తారము. క్రి. ఒడ్డారించు.
ఒడ్డిమి-తె. పందెము.
ఒడ్డియ-వి. (ఓఢ్ర) రూ. ఒడ్డె. [పావురము.
ఒడ్డీఁడు-వి. 1. ఒడ్డెవాఁడు. 2. పల్లటీగొట్టు
ఒడ్డు-తె. 1. పందెమిడు. 2. వలపఱచు. 3. చాఁచు. 4. మొనయించు. 5. అడ్డగించు. కృ. 6. తీరము. 7. పందెము. 8. అడ్డు. 9. స్థూలము. 10. అధికము. 11. అన్యుఁడు. 12. ఒంటరి. సమా. ఒడ్డోలకము-ఎగుడు దిగుడు.
ఒత్తగిల్లు-తె. 1. ఒఱగు. 2. ప్రక్కకుజరగు. 3. అంటుకొను. రూ. ఒత్తిలు, ఒత్తిల్లు.
ఒత్తడము-తె. 1. ఒత్తుట. 2. తఱచు.
ఒత్తడి-తె. 1. రాపు. 2. తఱచుఁదనము. 3. పీడింపు. రూ. ఒత్తిడి.
ఒత్తరము-తె. ముమ్మరము.
ఒత్తరించు-తె. 1. మించు. 2. ఆక్రమించు.
ఒత్తిలి-తె. గట్టిగా.
ఒత్తిలు-చూ. ఒత్తగిల్లు.
ఒత్తు-తె. 1. పొదుచుకొను. 2. ఒఱగు. 3. అదుము. 4. కాళ్లుపిసుకు. 5. ఊఁదు. 6. బలాత్కరించు. 7. నొక్కు. 8. తుడుచు. 9. త్రోయు. 10. తీర్చు. 11. ఆక్రమించు. 12. అదుముడు. 13. తఱచుఁదనము. 14. ఆక్రమణము. 15. బ. బిడ్డలచేతినగ. కృ. ఒత్తిడి, ఒత్తుడు.
ఒత్తారవు-తె. (ఒత్తు+ఒరవు) మిక్కిలియదుముడు.
ఒదరు-తె. 1. విజృంభించు. 2. ఎందించు. రూ. వదరు.
ఒదరుచు-తె. విడఁదీయు. రూ. ఒదర్చు.
ఒదలు-తె. వర్ధిల్లు. రూ. పొదలు.
ఒదవు-తె. 1. కలుగు. 2. ఉపయుక్తమగు. సమా. —బడి-ఉపయోగము.
ఒదుఁగు-తె. తొలఁగు. రూ. ఒదిగిలు.
ఒదుగు-తె. 1. సమృద్ధమగు. 2. కృ. సమృద్ధి. రూ. ఒదువు. సమా.—బడి-సమృద్ధి.
ఒదువు-తె. 1. ఒదుగు. 2. క్రమ్ము. రూ. పొదువు.
ఒద్ద-తె. దాపు, సమీపము. రూ. వద్ద.
ఒద్దిక-తె. 1. ఒందిక. 2. నటకులు మున్నగు వారు చేయు అభ్యాసము.
ఒనగూడు-తె. సిద్ధించు. ప్రే. ఒనగూర్చు.
ఒనరిక-తె. పొందిక, పొంకము.
ఒనరు-తె. 1. కలుగు. 2. పొసఁగు. 3. ఒప్పు. 4. ఇంపు. 5. పొందిక. రూ. పొనరు.
ఒనరుచు-తె. చేయు. రూ. ఒనరించు, ఒనర్చు, పొనరుచు, పొనర్చు.
ఒప్పందము-తె. వ్యాపారుల యొడంబడిక. [గింత.
ఒప్పగించు-చూ. అప్పగించు. రూ. ఒప్పించు. కృ. ఒప్ప
ఒప్పనము-తె. ఒప్పించుట.
ఒప్పమి-తె. (ఒప్పు+అమి) 1. కీడు. 2. తప్పు.
ఒప్పరము-తె. జలదారి.
ఒప్పరికము-తె. ఉపేక్ష. క్రి. ఒప్పరికించు.
ఒప్పించు-చూ. ఒప్పగించు. [3. విధము.
ఒప్పిదము-తె. 1. అందము. 2. అలంకారము.
ఒప్పు-తె. 1. ఒప్పిదమగు. 2. తగు. 3. సమ్మతించు. రూ. ఒప్పుకొను. కృ. 4. అందము. 5. తప్పుకానిది. 6. సమ్మతి. కృ. ఒప్పందము, ఒప్పనము, ఒప్పిదము, ఒప్పు. సమా. ఒప్పు

లాఁడి-1. చక్కదనముగలఆఁడుది. 2. ఆఁడుది.

ఒబ్బట్లు-తె. (ఒమ్మ+అట్లు) పోళీలు.

ఒబ్బిడి-తె. 1. పంటకోఁత. 2. నాశము.

ఒమ్మిక-తె. ఇమిడిక, పొందిక.

ఒమ్మ-తె. సరిపడు. రూ. ఒవ్వ.

ఒయారము-తె. 1. విలాసము. 2. సౌందర్యము. రూ. ఒయ్యారము, ఓయారము. సమా. ఒయారి-1. విలాసిని. 2. సుందరి. రూ. ఒయ్యారి, ఓయారి.

ఒయ్య-తె. 1. తిన్నగా. 2. మెల్లగా. ఒయ్యన-మెల్లన. రూ. ఓయన.

ఒర-తె. 1. ఒరపెట్టుట. 2. సామ్యము.

ఒఱ-తె. 1. గవుసెన. 2. ఖడ్గాదులనుంచు కోశము. 3. బావులకు మట్టితోఁజేసి దించిన కట్టడము.

ఒఱకటము-తె. (ఒఱవ+గడ్డ) 1. సమముకానిది. 2. సంకటము. రూ. ఒఱకాటము, ఒఱగడ్డము.

ఒఱపము-తె. 1. పల్లము. 2. సంకటము.

ఒరగల్లు-తె. (ఒరచు+కల్లు) బంగారు నొరపెట్టు ఱాయి, నికషము.

ఒరగు-తె. 1. వంగు. 2. వ్రాలు. కృ. 3. వంపు. 4. ఒరగుదిండు. రూ. ఒఱగు, ఒఱవు. సమా. —పదను-కొంచెము తేమ. —బిల్ల- ఒరగు దిండు, ఆనుకొనుట కనుకూలమైన పెద్దదిండు.

ఒఱటు-తె. దుశ్శీలుఁడు.

ఒఱపరి-తె. సౌందర్యవంతుఁడు.

ఒరపిడి-స. రాయిడి. రూ. ఒరయిక.

ఒఱపేఁడి-తె. (ఒఱపు+ఇఁడి) అయోగ్యుఁడు.

ఒఱపు-తె. 1. సౌందర్యము. 2. ఉపాయము. 3. యోగ్యత. 4. స్థైర్యము. 5. తాపము. 6. ప్రతాపము. 7. దృఢము.

ఒరయు-తె. 1. ఒరపెట్టు. 2. రాచు, రుద్దు. 3. పరీక్షించు. 4. విచారించు, 5. వెదకు. కృ. ఒరపిడి, ఒరయిక.

ఒఱలు-తె. 1. విలపించు. 2. మ్రోగు. రూ. ఱోలు.

ఒఱవ-తె. 1. వక్రము. 2. వ్యత్యస్తము. 3. వికృతము.

ఒరవడి-తె. మేలుబంతినిచూచి వ్రాయువ్రాఁత.

ఒరిగ-తె. నమస్కారము.

ఒరిమ-తె. 1. ఒద్దిక. 2. ఐకమత్యము. రూ. ఒరిమిక. [మిక.

ఒరుఁడు-చూ. ఒకఁడు. [కాఁడు- కొండీఁడు

ఒరుదల-తె. కొండెములుచెప్పుట. సమా. ఒరుదలి

ఒఱుబీజము-తె. (ఒఱ్ఱు+బీజము) ఒకబీజము వాఁచి పెద్దదగుట.

ఒరుము-తె. కలయు.

ఒరువుఁడు-చూ. ఒకఁడు.

ఒఱ్ఱి-తె. కారమైనది. ఒఱ్ఱన. ఒఱ్ఱఁదనము.

ఒఱ్ఱియ-తె. 1. సాధువుకానిఆవు. 2. వక్రము. 3. వక్రస్వభావముకలవాఁడు. రూ. ఒఱ్ఱె.

ఒఱ్ఱు-తె. పెద్దది.

ఒలయు-తె. 1. వ్యాపించు. 2. ప్రవేశించు. 3. కలుగు. 4. కలయు. 5. చుట్టుకొను. 6. కదియు.

ఒలి-తె. దోఁపుడు. రూ. ఒలుపు. క్రి. ఒలివడు.

ఒలికి-తె. సొదపేర్చుచోటు. సమా. ఒలుకులమిట్ట-శ్మశానము, కాడు.

ఒలియు-తె. తోలువీడు. (ప్రే. ఒలుచు)

ఒలుకు-తె. 1. చిందు. 2. కాఱు. 3. కార్చు. 4. చల్లు. 5. పోయు.

ఒలుచు-తె. 1. ఒలియఁజేయు, తోలూడ్చు. 2. అపహరించు. కృ. ఒలి, ఒలుపు.

ఒల్లె-తె. 1. వస్త్రము. 2. ఉత్తరీయము. రూ. ఒల్లియ, ఒల్లె, వల్లియ, వల్లె. సమా. —వాటు-కుచ్చెపెట్టి మెడచుట్టిరా భుజముపై వైచికొనుట. రూ. ఒల్లెవాటు, వల్లెవాటు.

ఒల్ల-తె. మందము. రూ. అల్ల.

ఒల్లమి-తె. (వలచు+అమి) ఇష్టపడమి. సమా. ఒల్లఁబాటు - ఒల్లమి. —బోక- అనాదరము. క్రి. ఒల్లఁబోవు.

ఒవ్వ-తె. గిట్టు. రూ. ఒమ్మ, ఓవు.

ఒసఁగు-తె. 1. ఇచ్చు. 2. కృ. ఈవి. 3. బహుమానము. రూ. ఒసవు.

ఒసపరి-తె. సుందరుఁడు.

ఒహో-తె. 1. సంబోధనార్థకము. 2. ఏమీ. 3 ఆశ్చర్యార్థకము. రూ. ఓహో.

ఒళవు-తె. 1. మర్మము. 2. మర్మజ్ఞానము. 3 లోఁకువ. 4. వీణాదండము. సమా. ఒళవరి-మర్మజ్ఞుఁడు.

ఒళ్లు-చూ. ఒడలు. క్రి. ఒళ్లుపెట్టు-బలియు.

ఓ

ఓ-తె. 1. పిలిచినపుడు పెచ్చరించుకొనుటను దెలుపును. 2. సందేహార్థకము. 3. ప్రార్థనా ద్యర్థకము. 4. ప్రశ్నార్థకము.
ఓంకారము-స. ప్రణవము. (అ+ఉ+మ) [పెట్టు.
ఓంద్ర-తె. గాడిదకూఁత. క్రి. ఓంద్రించు, ఓంద్ర
ఓఁక-తె. పుల్లకలివెపెట్టు.
ఓకర-తె. 1. ధ్వనిపూర్వకమగు వాంతి, లేక డోకు. 2. రోఁత. ఓకిలి. క్రి. ఓకరించు. కృ. ఓకరింత.
ఓకస్సు-స. 1. ఇల్లు. 2. స్థానము. రూ. ఓకము.
ఓకిలి-తె. ఓకర. క్రి. ఓకిలించు. కృ. ఓకిలింత.
ఓకు-తె. దుర్భిణి, దూరదర్శిని.
ఓగితము-వి. (యోగ్యము) యుక్తమైనది.
ఓగిరము-వి. (ఆహారము) భోజనము. రూ. ఓరెము, ఓయిరము.
ఓగు-తె. 1. కీడు. 2. మూర్ఖుఁడు.
ఓగులాడుచు-తె. దేవురించు. [ప్రవాహము.
ఓఘము-స. 1. సమూహము. 2. పరంపర. 3.
ఓచెల-చూ. ఒచ్చెల. రూ. ఓచెల్ల.
ఓజ-తె. 1. క్రమము. 2. విధము. 3. స్వభావము. 4. ఉపాధ్యాయుఁడు. రూ. ఒజ్జ. 5. ఉత్సాహము. సమా. ఓజబంతి-ఒజ్జబంతి.
ఓజము-స. బేసి.
ఓజస్సు-స. 1. తేజము. 2. బలము. 3. ఉత్సాహము.
ఓట-తె. 1. భయము. 2. సంకోచము. 3. కుండ పగులు. క్రి. ఓటిల్లు. [జయము. రూ. ఓటము.
ఓటమి-తె. 1. భయము. 2. భంగము. 3. అప
ఓటఱు-తె. నిస్సత్త్వమగు. రూ. ఓటాఱు.
ఓటు-తె. 1. అపజయము. 2. భంగము. 3. ప్రశ్నార్థకము.
ఓటుపడు-తె. 1. అపజయమొందు. 2. భంగపడు. 3. కోలుపోవు. 4. మోసపోవు. [వాఁడు.
ఓడ-వి. (పోదము) నావ. సమా. ఓడంగి-ఓడ
ఓడిక-తె. ప్రవాహము. [పరుగెత్తు.
ఓడిగిల్లు-తె. 1. ప్రవహించు. 2. కాఱు. 3.
ఓడు-తె. 1. అపజయమొందు. 2. పరుగిడు. 3. భయపడు. 4. సంకోచించు. 5. కుండలో నగువాని పగులు. 6. పెంకు. (ఓడుబిళ్ల)
ఓతువు-స. పిల్లి.
ఓదనము-స. అన్నము.
ఓదము-తె. అపపాతము.
ఓదారుచు-తె. ఆశ్వాసించు.
ఓదియ-తె. కోఁతకోసి చేనిలో అక్కడక్కడనుంచు చిన్నకుప్ప. రూ. ఓదె.
ఓని-తె. కొండలనడిమి సందు.
ఓపిక-తె. 1. శక్తి. 2. ఓర్పు.
ఓపు-తె. చాలు.
ఓమటి-తె. అన్నము.
ఓమము-తె. జిలకరవలెనుండు ఒకతెగ వాసన గింజలు, దీప్యము. రూ. వాము.
ఓము-తె. కాచు, రక్షించు.
ఓయస-చూ. ఒయ్య.
ఓయారము-చూ. ఒయ్యారము.
ఓయి-తె. పురుషసంబోధనమున నుపయోగింపఁబడునది. రూ. ఓయీ.
ఓయిరము-చూ. ఓగిరము.
ఓర-తె. 1. అంచు. 2. ప్రక్క. క్రి. ఓరగిల్లు, ఓరసిల్లు, ఓసరిల్లు. వి. (హోర) రేయిపవలు. సమా.—చూపు-1. ప్రక్కచూపు. 2. ఉపేక్ష. 3. మోహపు చూపు. ఓరంతప్రొద్దు - 1. దినమంతయు. 2. ఎల్లకాలము. ఓరపాక- పంచను వంచి కట్టినశాల, కొటాయి. రూ. మోరపాక.
ఓరణము-తె. ఒకతెగ దేగ.
ఓరిమి-తె. ఓరుపు. రూ. ఓర్మి.
ఓరు-తె. 1. ఎట్టిమట్టిపట్టె. 2. పెద్ద. రూ. హోరు. సమా.—గాలి - శబ్దముతో వీచు గాలి. రూ. హోరుగాలి.
ఓరుపు-తె. 1. ఓరుచుట, సహనము. 2. క్షమ. 3. జయము. రూ. ఓర్పు. సమా. ఓరుపరి-ఓరుపుకలవాఁడు. రూ. ఓర్పరి.
ఓరెము-చూ. ఓగిరము.
ఓర్త, ఓర్తి, ఓర్తు, ఓర్తుక-చూ. ఒకత.
ఓల-తె. జలక్రీడయందు ప్రేరేఁచుట కుపయోగించు శబ్దము. క్రి. ఓలలాడు, ఓలాడు-1. మునుఁగు.

2. తేలు. సమా.—గందము-పూఁతపసుపు.—
చెంగనాలు-అపజయము. [లగించు.
ఓలగము-తె.1.కొలువు.2.కొలువుకూటము. క్రి.ఓ
ఓలమాసగొను-తె.మఱుఁగుపడు.
ఓలము-తె. 1. వృక్షములు లోనగువానిచే మఱుఁ
గగుచోటు. రూ. ఓలిమి. 2. దేహము.
ఓలాకు-తె. శ్రమము, అలయిక. క్రి.ఓలాకుపడు.
ఓలి-తె. 1. ఉంకువ. 2. వరుస.
ఓల్లము-స. 1. అల్లము. 2. కంద.
ఓవరి-వి. (అపవరకము) లోపలిగది.
ఓవు-చూ. ఒవ్వు.
ఓషధి-స. 1. ఫలించినతోడనే నశించు అరఁటి లో
నగునది. 2. మందుచెట్టు. సమా. ఓష
ధీశుఁడు-చంద్రుఁడు.
ఓషము-స. 1. కాలుట. 2. కాల్చుట.
ఓష్ఠము-స. పెదవి.
ఓసరిల్లు-తె. తొలఁగు. కృ. ఓసరింత. చూ. ఓర.
ఓసరు-తె. తొలఁగు.
ఓహటము-తె. వెనుదీయుట. క్రి. ఓహటిల్లు.
ఓహరిసాహరి-తె. తండోపతండముగా.
ఓహో-చూ. ఒహో.
ఓళిగ-తె. పోళి. రూ. హోళిగ.

ఔ

ఔ-తె. 1. అంగీకారార్థకము. 2. ప్రశంసార్థ
కము. రూ. అగు, అవు, ఔను. సమా. ఔఁ
గదే-ఔరా.—గాక - అట్లేకానిమ్ము. ఔర -
ఆహా. ఔలెమ్మ, ఔలే-ఔనౌను.
ఔగాములు-తె. (అవుట+కామి) 1. కలిమి
లేములు. 2. మేలుకీళ్లు. 3. యుక్తాయుక్తతలు.
రూ. అవుగాములు.
ఔచితి-స. ఉచితత్వము, యోగ్యత.రూ.ఔచిత్యము.
ఔజు-తె. 1. కాలువ. 2. బురద. 3. పనివాఁడు.
రూ. అవుజు, అవుదు, ఔదు.
ఔడవము-స. ఐదుస్వరములతోఁగూడిన రాగము.
ఔడు-తె. పెదవిక్రింది భాగము. రూ. అవుడు.
ఔత్కంఠ్యము-స. ఉత్కంఠ.
ఔత్కృష్ట్యము-స. ఉత్కృష్టత, మేలు.
ఔత్సుక్యము-స. ఉత్సుకత్వము, ప్రియస్మరణా
దులచే కాలవిలంబనము నోర్వలేకుండుట.
ఔదరికుఁడు-స. పొట్టపోసికొనువాఁడు,ఉదరంభరి.
ఔదల-తె. 1. నడితల. 2. తల. రూ. అవుదల.
ఔదార్యము-స. ఉదారత్వము, దాతృత్వము.
ఔదు-చూ. ఔజు.
ఔద్ధత్యము-స. ఏపు.
ఔపాసనము-స. గృహస్థుఁడగు విప్రుఁడు ప్రాతః
కాలమున చేయు అగ్నియుపాసన.
ఔరసుఁడు-స. ధర్మపత్నియందు తనకుఁగలిగిన
కొడుకు. రూ. ఔరస్యుఁడు.
ఔరు-తె. ఒకతెగవాసనగడ్డి,వీరణము. రూ.అవురు.
ఔర్వము-స. బడబాగ్ని.
ఔల-చూ. అవల.
ఔలు-చూ. అగులు.
ఔశీరము-స.1.చామరదండము.2.శయనము.3.ఆ
సనము.4.వట్టివేరుతోఁగట్టఁబడినది. [మందు.
ఔషధము-స. (వ్యు. ఓషధులతోఁ జేయఁబడినది)
ఔసు-తె. 1. సొగసు. 2. ఒయ్యారము. రూ.
హౌసు, అవుసు, హవుసు. సమా.—కత్తె -
సొగసుకత్తియ.—కాఁడు-సొగసుకాఁడు.

క

కంకటము-స. కవచము.
కంకటి-వి. (ఖట్టిక) మంచము. రూ. కంగటి.
కంకణము-తె. ఒకానొక జలపక్షి.రూ.కంకణాయి.
స. 1. చేసరము. 2. తోరము.3.జలబిందువు.
కంకతము-స. దువ్వెన. రూ. కంకతిక.
కంకపత్రము-స. బాణము.
కంకము-స. రాపులుఁగు.
కంకర-వి. (కర్కరము) 1. గులకఱాయి. 2.
గులకఱాళ్ల పఱచి ఘట్టించుట. 3. కఠినము.
కంకాళము-స. ఎముకలగూడు, డొక్క.
కంకి-తె. వెన్ను.
కంకిణి-తె. ఇటికగోడలయింటి చూరు, వెల్లువ.
కంకు-తె. 1. గద్దించు. 2. తిట్టు.
కంగాణము-తె. కళ్లమునందలి కావలి.
కంగారు-తె. 1. యుద్ధము.2.కలఁత. రూ.కంగిస.

కంగు-తె. నూలిపోఁగుతో నేర్పఱచిన కన్ను.
కంగేలి-వి. (కంకేలి) అశోకవృక్షము.
కంగోపు-తె. నిడుపైన కానె. [భోజనపాత్రము.
కంచము-వి.(కాంస్యము)లోహముతోఁజేయఁబడిన
కంచర-వి. (కాంస్యకార) కంచుపనిచేయు జాతి. కంచరి-కంచుపని చేయువాఁడు.
కంచరము-వి. (చంకరము) రథమువంటి బండి. సమా. కంచరగాడిద - కంచరము నీడ్చు ఒక తెగగాడిద, అశ్వతరము.
కంచి-వి. కాంచీపురము. సమా.—మేఁక-రెండేసి మూఁడేసి పిల్లలనీను ఒకతెగమేఁక.
కంచియ-తె. చేనికివేసిన వెలుగు. రూ. కంచె.
కంచు-వి. (కాంస్యము) వెట్టయైన తెల్లని ఒక మిశ్రలోహము.
కంచుకము-స. 1. అవిక. 2. చొక్కాయ. 3. కవచము. 4. పాముకుబుసము. రూ.కంచులిక.
కంచుకి-స. (కంచుకము+ఇ) 1. అంతఃపురపు కావలివాఁడు. 2. పాము.
కంచుమించు-తె. అగోచరము.
కంచె-చూ. కంచియ. సమా.—కోట-కోటకుచుట్టు నేర్పఱచిన ఆవరణము.—గోడ-కంపలు పాఁతిన గోడ.
కంచెల-వి. (కంచులిక) అవిక.
కంజము-స. 1. తామర. రూ.కంజాతము. (వ్యు. నీటఁబుట్టినది.) 2. డు. బ్రహ్మ. సమా. కంజజుఁడు- బ్రహ్మ.
కంజు-వి. (కపింజలము) ఒకానొక పిట్ట. రూ. కముజు, కవుజు, కౌఁజు.
కంట-తె. 1. కనుట. 2. నాట్యబంధము.
కంటకము-తె. 1. విరుద్ధము. 2. విరుద్ధపుమాట. 3. సహింపరానిది. రూ. కంటసము. క్రి. కంటగించు. స. 1. ముల్లు. 2. రోమాంచము. 3. వెదురు. 4. సూదిమొన. 5. డు. శత్రువు. సమా. కంటకఫలము-పనస.
కంటగిల్లు-తె.నొచ్చు. [దూదిమూట. రూ.కంట్లము.
కంటలము-తె. 1. ఎద్దుపైవైచు సంచులజత. 2.
కంటసము-చూ. కంటకము.
కంటసరి-వి. (కంఠసరము) మెడనుధరించు నగ.
కంటియ-వి. (కంఠిక) 1. మెడనగ. 2. చేతినగ. 3. కాలినగ. రూ. కంటె.
కంటివాలు-తె. (కల్లు+వాలు) చక్రాయుధము.
కంటు-తె. పగ. [టియ.
కంటె-తె. పంచమీ విభక్తి ప్రత్యయము. వి. కం
కంఠము-స. 1. కుత్తుక. 2. కుత్తుకధ్వని. 3. సమీపము. సమా. కంఠిక- 1. మెఱపు. 2. (వి) కంటె. కంఠీరవము-సింహము. కంఠేకాలుఁడు-శివుఁడు, నీలకంఠుఁడు.
కండ-తె. 1. మాంసము. 2 మాంసపు ముక్క. వి. (ఖండము) కలకండ. సమా. కండచక్కెర- ఖండ శర్కర, కలకండ.
కండియ-తె. 1. నూలిచుట్ట. 2. జొన్నకంకి. 3. సాముచే గట్టిపడిన భుజముఖము. రూ. కండె.
కండువా-హిం. ఉత్తరీయము. [కండూయ.
కండువు-స. 1. దురద. 2. తీఁట. రూ.కండూతి,
కండెము-తె.సాముచే గట్టిపడిన భుజముఖము.రూ. కండియ, కండె.
కంత-వి. (కంథ) 1. చింపిగుడ్డ. 2. బొంత. 3. గంత. 4. రంధ్రము.
కంతి-వి. (గ్రంథి) 1.గడ్డపలెఁబుట్టు కుఱుపు. 2. దద్దు. రూ. కడితి, కణితి. [చెల్లించుట.
కంతు-తె. 1. గడువు. 2. గడువుమేరకు డబ్బు
కంతుఁడు-స. మన్మథుఁడు.
కంథ-స. 1. చింపిగుడ్డ. 2. బొంత. (వి. కంత)
కంద-స. కందగడ్డ. రూ. కందము.
కందకము-తె. అగడ్త.
కందము-స. 1. మేఘము. (వ్యు. నీటినిచ్చునది.) 2. పద్య విశేషము. 3. దుంప, గడ్డ. వి. (స్కంధము) మూఁపు.
కందనగాయ-తె. గుండె.
కందరము-స.1.గుహ. రూ.కందర.2.అంకుశము.
కందర్పుఁడు-స. మన్మథుఁడు. (వ్యు. కుత్సితమగు దర్పము కలవాఁడు, సుఖవంతులయందు దర్పించువాఁడు)
కందళము-తె. గంత. రూ. కందళికము. స. క్రొత్తమొలక. క్రి. కందళించు.
కందళి-స. 1. టెక్కెము. 2. దొడ్డకదుపును

నల్లని ముంగాళ్లను ఇరువది యంగుళముల నిడివియుఁ గల లేడి. [భాగము.
కందాయము-స. సంవత్సరమందు మూఁడవ
కంది-తె. తువరిచెట్టు. బ. తువరిధాన్యము.
కందు-తె. 1. తపించు. 2. నలుపగు. 3. బిడ్డ. కృ. 4. తాపము. 5. నలుపు.
కందుఁడు-వి. (స్కందుఁడు) కుమారస్వామి.
కందుకము-స. ఆడెడు చెండు. రూ. కండుకము.
కందురు-వి. (గంధోళి) ఒకతెగ తుమ్మెద, కందురీగ. రూ. కదుఁదురు, కణుఁదురు.
కందువ-తె. 1. జాడ. 2. సంకేతస్థలము. 3. ఏకాంతము. 4. చమత్కారము. 5. తెగ.
కందువు-తె. బిడ్డ. రూ. కందు.
స. పెనము.
కందెన-తె. బండియిరుసునకుఁ బూయు మసి.
కందెఱ-తె. (కన్ను+తెఱ) తెప్ప.
కంధర-స. మెడ. రూ. కంధరము. (వ్యు. తలను ధరించునది.)
కంధరము-స. 1. మెడ. 2. మేఘము. (వ్యు. నీటిని ధరించునది)
కంధి-స. సముద్రము. (వ్యు. నీటికి స్థానము.)
కంప-తె. ముండ్లమండ. రూ. క్రంప. సమా.—కోట-కంచెకోట.—గోడ-కంచెగోడ.
కంపనము-స. 1. కదలుట. 2. వణఁకుట.
కంపము-స. వణఁకు. క్రి. కంపించు.
కంపరము-తె. పాడె.
కంపు-తె. 1. (పూర్వము) వాసన. 2.(ఇప్పుడు) చెడువాసన. సమా.కంపెలుక-చుంచు.
కంపె-తె. తాంబూల పాత్రము. రూ. కుంపె.
కంబడి-వి. (కంబళము) ఉన్నితో నేయఁబడినది. రూ. కంబళి.
కంబము-వి. (స్తంభము) గుంజ. సమా. కంబమయ్య, కంబమురాయఁడు- నృసింహుఁడు.
కంబళము-స. 1. నీరు. 2. (వి) కంబళి. 3. కంబళిపురుగు.
కంబళి-చూ. కంబడి. సమా.—పండు-పట్టుపురుగు చెట్టుపండు. —పురుగు-శూకకీటము.
కంబి-స. 1. వెదురు కమ్మి. 2. గరిసె.
కంబు-తె. సజ్జపైరు. బ. సజ్జలు.
స. 1. నీరు. 2. తల. 3. నెమలి.
కంబువు-స. 1. శంఖము. 2.ఏనుఁగు.3.నత్తగుల్ల. 4.కడియము. సమా. కంబుగ్రీవ-మూడుముడుతలుగల మెడ.
కంసము-స. 1. కంచు. 2. కంచుగిన్నె.
కకపాల-వి. (కక్షపాల) సన్న్యాసులజోలె. రూ. కక్కపాల. [వికలు.
కకవికలు-వి. (కాకపికౌ) యథాయథలు.రూ. కకా
కకుత్తు-స. ఎద్దుమూఁపురము. రూ. కకుదము.
కకుప్పు-స. 1.దిక్కు. 2.కాంతి.3.సంపెఁగదండ. 4. అల్లినజడ.
కక్కరము-వి. (కర్కరము) కఱకు.
కక్కసము-వి. (కర్కశము) 1.కళ.2.బాధ.3.సంకటము. 4. కఠినము. క్రి. కక్కసించు.
కక్కిరిబిక్కిరి-తె. తాఱుమాఱు.
కక్కు-తె. 1. కడుపులోనిది వెలిపుచ్చు. 2. వెలిపుచ్చు.3.విసరురాయి మొవానికిగఱకుకొట్టుట.రూ. కఱకు, క్రక్కు. సమా. కక్కువాయి- ఒకతెగ కానరోగము. కృ. కక్కుడు.
కక్కుఱితి-తె. 1.అశ్రద్ధ.2.లోభము.రూ. కక్కుర్తి.
కక్కెర-వి. (క్రకరము) ఒకానొకపక్షి. రూ. క్రక్కెర.
కక్ష-స.1.కచ్చ. 2. పోటీ. 3. చంక. 4.కసెము.
కక్షపాల-స. కకపాల.
కక్ష్య-స.1.తొట్టికట్టు. 2.మొలనూలు. 3. ఏనుఁగు నడుమునకుఁగట్టు గొలుసు. 4. భాగము.
కగ్గము-వి. (ఖడ్గము) కత్తి.
కచము-స. 1.వెండ్రుక. 2. పుండు.
కచేరి-హిం. కొలువుకూటము. రూ. కచ్చేరి.
కచ్చ-వి. (కచ్ఛము) వెనుకకుచెక్కుకొను దోవతి కొంగు. 2. గోచి. [వి.గోచి.
కచ్చడము-వి. (కచ్ఛట) ధాన్యాదులఁదెచ్చుబండి.
కచ్చించు-తె. 1.సారెలునడపు. 2. కచ్చగట్టు.
కచ్చితము-వి.(ఖచితము) హెచ్చుతక్కువలులేమి.
కచ్చు-తె.1.సారెలునడపు.2.గర్వము.3.తేకు. 4. సిగబంతి.5.పెద్దవాసము.6.వి. (కాంక్ష) ఆస. క్రి. కచ్చుకొను.

కచ్ఛపము-స. 1.తాఁబేలు. 2.నవనిధులలోనొకటి.
కచ్ఛపి-స. 1.ఆఁడుతాఁబేలు. 2. సరస్వతివీణ.
కచ్ఛము-స. 1. చూ. కచ్చ.
2. (వి) కసెము. 3. దరి.
కజాయము-వి.(ఖాద్యము)తీయనిఒకభక్ష్యము. రూ. కజ్జము, కజ్జాయము.
కజ్జలము-స. 1.కాటుక. 2. చీఁకటి. 3.మేఘము.
కజ్జూరము-వి. (ఖర్జూరము) పేరీఁదుచెట్టు.
కట-తె. 1.సంతాపార్థకము. రూ.కటా,కట్ట, కట్టా, కటకటా. 2. కొఱుకుటయందగు ధ్వని.
కటకటపడు-తె. 1.కోపించు. 2. బాధపడు.
కటకటాలు-తె. ఇనుపకమ్ములు మున్నగువానిచే నేర్పఱచిన యడ్డు.
కటకరము-వి. (గంధర్వము) కదఁతి.
కటకారుఁడు-స. మేదరవాఁడు.
కటము-స. 1.చెక్కిలి. 2.అతిశయము.3. మొల. సమా. కటాక్షము- 1. కడకన్ను. 2.కడకంటి చూపు. క్రి. కటాక్షించు. [రు.
కటారి-వి. (కఠారము) 1.కత్తి.2.బాఁకు.రూ.కటా
కటాహము-స, 1.కప్పెర. 2. తాఁబేటివెన్నుచిప్ప. 3. మేడ పైభాగము.
కటి-స. నడుము. రూ. కటము.
కటిక-వి. (ఖట్టికుఁడు) మాంసమమ్మువాఁడు.
తె.బెత్తముపట్టుకొనియుండువాఁడు.రూ.కట్టిక.
సమా.—మెకము-ఖడ్గమృగము.
కటికి-తె.1.అధికము. 2.కఠినము. 3.సాంద్రము.
కటీరము-స. 1. మొల. 2. గుహ.
కటుమరలు-తె. చెక్కిళ్లమీఁది భాగము, హనువు.
కటువు-వి. (ఖాటి) పాడె.
స. 1.కారము. 2. వాసన. 3. కాఠిన్యము.
కట్ట-తె. 1.మోపు.2.గట్టు.3.సంతాపార్థకము.రూ. కట్టా.
కట్టకడ-తె. (కడ+కడ) మిక్కిలికడ.
కట్టడ-తె. 1. నియమము. 2. ఆజ్ఞ. 3. తీరు.
కట్టనము-తె.1.కానుక.2.బంధనము.రూ.కట్నము.
కట్టిఁడి-తె.(కట్టు+ఇఁడి) 1.కట్టులేనివాఁడు. 2. నిర్దయుఁడు, క్రూరుఁడు.
కట్టిక-చూ. కటిక.
కట్టియ-వి.(కాష్ఠము) 1.కఱ్ఱ.2.చేతికఱ్ఱ, 3. బాణము. రూ. కట్టె.
కట్టు-తె. 1. (జంతువులు)గర్భముధరించు. 2.నిబద్ధమగు.3.బంధించు.4.ఆరోపించు. 5. (వస్త్రము)ధరించు.కృ.6.బంధము.7.తొట్టికట్టు.8.వస్త్రధారణము. 9.నిబంధనము. 10.నిర్బంధము. 11.ప్రదేశము.12.మితి. 13.ఉడికినపప్పులో నగువానిరసము. సమా. కట్టుఁగంబము-పశ్వాదులఁగట్టెడి కంబము.— గొంగు-చెఱఁగు.— గొమ్మ- అనకట్ట.—గొయ్య-నాఁగటిమేఁడి.— గోక-మొలగుడ్డ.(ఇట్లేకట్టుగుడ్డమొ.)—గడ-చేర్చియుంచిన ధాన్యాదులు.—గొఱ్ఱు-పసులను బంతికట్టుటకు కళ్లమున పాఁతినగుంజ.—దొన-కోనేఱు.—పకాసి-రణోద్యుక్తుఁడగు శూరుఁడు. రూ. కట్టుపకాసు.—పాటు-నిబంధనము.—బండి-పరికర సహితమైన బండి.—బడి- బంటున కిచ్చుమాన్యము.—మట్టు- 1.పసులకొట్టము.2. నిలయము.3.ఏర్పాటు.—మ్రాను-తెప్ప.
కట్టుక-తె. గర్భస్రావము.
కట్టువ-తె. 1.కంచె.2.ఎల్లగాపోసినమిట్ట.
కట్లెడ-తె. ఎదనెద కట్లుగల సర్పము.
కట్లగుదియ-తె. ముసుండి అను ఆయుధము.
కట్లబల్ల-తె. కత్తెరకాళ్లమడుపుబల్ల. [సంచి.
కట్లసంచి-తె. చుట్టుఅరలేర్పఱచిన నిడుపాటి గుండు
కట్లియ-తె. బంగారు తూనికగుండు. రూ. కట్లె.
కఠారము-స. కటారి.
కఠినము-స. 1. వంటకుండ. 2. గట్టిది.
కఠిని-స. బలపము.
కఠోరము-స. గట్టి.
కడ-తె. 1.దిక్కు.2.పార్శ్వము.3.అంతము.4.సమీపము.5.స్థానము. సమా.—గండ్లు-కష్టము. —గన్ను- కటాక్షము.—గొట్టు-1.చచ్చు. 2. కడపటిది.—చుక్క-రేవతి.—పల- అంతము. క్రి.—చను-1.చచ్చు.2.ముగియు.—తెగు-సమాప్తమగు.—తేఱు-1.చచ్చు.2.నశించు.3.ముగియు.—ఁబడు-1. నిస్సారమగు. 2.తగ్గు.— ముట్టు- 1.ముగియు. 2.సిద్ధించు.
కడంగరము-స.1.పొల్లు.2.పొల్లుకసవు.

కడంగరీయము-స. పొల్లుకసవు మేసెడి యెద్దు.
కడఁగు-తె. యత్నించు,పూను.కృ.కడఁక, కణఁక.
కడఁజు-తె. గోకర్ణమృగము. రూ. కణఁజు.
కడఁత-తె. కడకంటి ప్రక్కచోటు. రూ. కణఁత.
కడఁతి-తె. గంధర్వమృగము.రూ. కడితి, కణఁతి, కణితి. 2. వి. (గ్రంథి) దద్దు.
కడచు-తె. 1. గతించు. 2. చచ్చు. 3. నశించు. 4. హెచ్చు. 5. దాఁటు. (ప్రే. కడపు)
కడప-తె. దేహళి. రూ. గడప. వి. (కదంబము) కడిమిచెట్టు.
కడపు-తె. 1. ఇయ్యక పొమ్మను. 2. కాలహరణముచేయు. 3. త్రోలు. 4. వదలు. 5. చంపు.
కడమ-తె. 1. కొఱఁత. 2. శేషము. క్రి. కడమపడు.
కడలి-తె. (కడలు+ఇ) సముద్రము. సమా.—కూఁతురు - లక్ష్మి. (ఇట్లే కడలిపట్టి మొ.) —తేఁడు-వరుణుఁడు. (ఇట్లేకడలియొడయఁడు మొ.)—వెన్న-1. చంద్రుఁడు. 2. అమృతము.
కడలు-తె. అల. [వ్యాపించు.
కడలుకొను-తె. 1. అతిశయించు. 2. ఉప్పొంగు. 3.
కడలొత్తు-తె. వ్యాపించు.
కడవ-వి. (కటాహము) పెద్దకుండ.
కడవఁబడు-తె. 1. గతించు. 2. మించు.
కడవసము-తె. తోలు. రూ. కడాసము, కళవసము, కళాసము.
కడసరము-తె. ఒకతెగ డేగ.
కడాణి-తె. అపరంజి.
కడి-తె. 1. కబళము. 2. వాసన. క్రి. కడిగొను - కబళించు. కడిపోవు-చెడు.
కడిఁది-తె. 1. ఆపద. 2. అధికము. 3. అశక్యము. 4. కఠినము.
కడికండలు-తె. ఖండ ఖండములు.
కడితి-చూ. కడఁతి.
కడిమి-తె. 1. అతిశయము. 2. ఆధిక్యము. 3. పరాక్రమము. రూ. కడిమ.
వి. (కదంబము) కడపచెట్టు. [కడెము.
కడియము-వి. (కటకము) చేతధరించునగ. రూ.
కడు-తె. అత్యంతము, మిక్కిలి. సమా. (అచ్చుపరమైనచో ద్విరుక్తటకార మాదేశమగు.)
కట్టనువు-(కడు+అనువు) ఇట్లే కట్టలుక, కట్టాయితము, కట్టెండ, కట్టెదురు మొ. క్రి. కడుకొను-అతిశయించు.
కడుఁదురు-చూ. కందురు.
కడుగు-తె. 1. ప్రక్షాళించు. 2. బియ్యము లోనగునవి కడిగిననీరు. రూ. కడువు, కడ్గు.
కడుజు-తె. ఒకతెగ డేగ.
కడుపు-తె. 1. ఉదరము. 2. గర్భము. రూ. కడ్పు. సమా.—మంట-ఈర్ష్య. కడుపూఁద - 1. ఈను. 2. ఇరువాయికట్టువ్యాధి.
కడెము-తె. 1. గానుగ రోఁకలి. రూ. కణెము. 2. (వి) కడియము.
కడ్డి-తె. 1. పుడక. 2. కోపు. రూ. కడ్డీ.
కణము-స. 1. నీటిబొట్టు. 2. నూక. 3. లేశము. రూ. కణిక.
కణఁక-(చూ. కడఁచు) యత్నము.
కణఁజము-వి. (గంజ) 1. ధాన్యముంచు పాఁతఱ. 2. ధాన్యముంచు గరిసె.
కణఁజు-చూ. కడఁజు.
కణఁత-చూ. కడఁత.
కణఁతి-చూ. కడఁతి.
కణితి-చూ. కడితి, కంతి.
కణుఁదురు-చూ. కడుఁదురు.
కణుజు-చూ. కడుజు. [కద-
కత-వి. (కథ) 1. చరిత. 2. వృత్తాంతము. రూ.
కతకము-స. చిల్లచెట్టు. [ముచే.
కతము-తె. కారణము. కతన, కతమున-కారణ
కతుక్కు-తె. 1. కొఱుకుటయందగు ధ్వని. 2. దిగులుపడు హృదయమునూచకము, గబీలు.
కత్తరి-తె. నానావర్ణములు గలది, శబలము.
కత్తరిల్లు-తె. చలించు.
కత్తలాని-వి. (కర్తలాణము) తెల్లని గొరిజయుఁ దోఁకయు వెండ్రుకలును గల నల్లగుఱ్ఱము. రూ. కత్తళఁడు.
కత్తి-వి. (కర్త్రి) 1. ఖడ్గము. 2. మంగలికత్తి. సమా.--పిడిక-ఈంద్రవానికత్తులబుట్ట.—పీఁట-కూరగాయలు తఱుఁగుటకు పీఁటయందమర్చిన కత్తి, ఈశిక.—వాతియమ్ము-అర్ధచంద్రబాణము.

కత్తియ-వి.(కర్త్రి)ఒక స్త్రీప్రత్యయము.రూ.కత్తె.
కత్తియము-తె. అంకెల యద్దబంతి. రూ. కత్తెము.
కత్తువ-తె. 1. మన్ను పెల్లగించు గసిక, తొలిక.
2. గనిమ.
కత్తెర-వి. (కర్తరి) 1.వస్త్రాదుల ఛేదించు ఆయుధము. క్రి. కత్తిరించు, కత్రించు. 2. భరణి మూఁడు పాదములందును కృత్తికయందును మృగశిర రెండు పాదములందును సూర్యుఁడుండు కాలము. 3. కృత్తిక.
కథ-స. ఇంచుక సత్యమైన కల్పిత చరిత్రము. క్రి. కథించు. (వి. కత)
కథకుఁడు-స. కథ చెప్పువాఁడు.
కథనము-స. కథ చెప్పుట.
కథితము-స. చెప్పఁబడినది.
కద-తె. 1. ప్రసిద్ధిని దెలుపునది. రూ. కదా, కాదా, కదే, కాదే. 2. వి. కత. [కదంబించు.
కదంబకము } వి. (కరంబము) మిశ్రము. క్రి.
కదంబము } స. 1. గుంపు. 2. కడిమిచెట్టు.
కదనము-స. 1. పాపము. 2.యుద్ధము.3.హింస.
కదన్నము-స. చెడ్డకూడు.
కదర్యుఁడు-స. పిసినిగొట్టు. [ము.రూ.కదలుడు.
కదలిక-తె. (కదలుట) 1. చలనము. 2. యత్న
కదలు-తె. 1. చలించు. 2. ప్రయాణమగు. 3. యత్నించు. కృ. 4. చలనము. 5. యత్నము.
కదళి-స. అరఁటి.
కదించు-తె. కదియఁజేయు. రూ. కదియించు.
కదియు-తె. 1. దగ్గఱకువచ్చు. 2. సమానమగు. 3. చేరు.
కదుకొను-తె. అతిశయించు.
కదుపు-తె. (వ్యు. కదియునది) సజాతీయ పశుపక్ష్యాది సమూహము.
కదుము-తె. 1. ఆక్రమించు. 2. నెత్తురు గడ్డకట్టి వాఁచిన వాఁపు. (వాడుకలో గదుము)
కదురు-తె. 1. అతిశయించు. 2.కలుగు.3.విజృంభించు. 4. నూలువడుకు సాధనము,తర్కువు. 5. సన్నని కమ్మి.
కదుష్ణము-స. ఇంచుక వేఁడి.
కద్దుము-తె. దట్టము.

కనఁబడు-తె. అగపడు. [గనగన.
కనకన-తె. నిప్పునందలి అధిక ప్రకాశము. రూ.
కనకము-స.1.బంగారు.2.ఉమ్మెత్త.3. సంపెంగ. సమా.కనకాక్షి-పైఁడికంటి పిట్ట.
కనరు-తె. 1. కందగడ్డ లోనగువానియందలి నస. 2. అహితము. [కోపము. 4. మంట.
కనలు-తె. 1. కోపగించు. 2. మండు. వి. 3.
కనారిలు-తె. కోపించు. [కనికరించు.
కనికరము-తె. 1. కరుణ. 2. శోకము. క్రి.
కనిపట్టు-తె. వెదకిపట్టు. రూ. కనిపెట్టు,కనుపెట్టు.
కనిపించు-తె. కనఁబడు.
కనియు-తె. మాఁగు.
కనిష్ఠ-స. చిటికెనవ్రేలు. రూ. కనిష్ఠిక.
కనిష్ఠుఁడు-స. 1. తమ్ముఁడు. 2. తక్కువ వయస్సు గలవాఁడు. 3. మిక్కిలి యల్పుఁడు. రూ. కనీయుఁడు.
కనీసము-వి. (కనిష్ఠము) అధమము.
కను-తె. 1.చూచు. 2.ప్రసవించు. 3.తెలియు. 4. పొందు. 5. నేత్రము. 6. చెఱకులోనగువాని గనుపుక్రిందిగుంట.రూ.కన్ను.కృ. కనుకలి, కానుపు.సమా.—కట్టు- జాలవిద్య.—కుట్టు- బాధకుఁడు.—కుట్టుఁదనము-ఈసు.—కూలి- ధాన్యరూపమగుకూలి.—చీఁకటి-లేఁజీఁకటి.—పాప-కంటిలోనిప్రతిమ.—పెట్టు-1.ఎదురుచూచు. 2. వెదకిపట్టు.—బడి-ఉత్పత్తి. —మూయు-నిద్రించు. —మొఱఁగు-1.నిద్రించు.2.వంచించు.—వినికి-పాము,చక్షుశ్శ్రవము.—వెచ్చ-నులివెచ్చ.
కనుఁగొను. 1. చూచు. 2. తెలిసికొను. —బాటు- 1.దృష్టి.2.దృష్టిదోషము.--బ్రాము-వంచించు.
కనుక-తె. హేత్వర్థకము, కాన, కాఁబట్టి.
కనుకని-తె. సంభ్రమము. రూ. కన్కని.
కనుపు-తె. చెఱకు లోనగువానియందెడనెడ నేర్పడియుండు ముడి, పర్వము. రూ. గనుపు.
కనుపుగొట్టు-తె. 1. ఖండించు. 2. భంగపఱచు.
కనుమ-తె. 1.సందు. 2. కొండలసందుత్రోవ.
కనుము-తె. 1. పసులపండుగకు మఱుచటిదినము. 2. ఒకతెగకసవు, శరము.
కన్గంట-తె. (కంటన్+కంటన్) ప్రత్యక్షముగా.

కన్న-తె. (కి+అన్నఁ) కంటెఁ అను నర్థమున వచ్చు ప్రత్యయము.

కన్నడ-తె. ఉపేక్ష. క్రి. కన్నడించు.

కన్నడము-తె. 1. కర్ణాటదేశము. 2. కర్ణాటభాష. సమా. కన్నడీఁడు-కర్ణాటదేశస్థుఁడు. (ఇది కర్ణాట శబ్దభవము కాదు. ద్రావిడమున 'కఱి+నాడు' చేరి కర్నాడైనది.)

కన్నము-తె. దొంగలోనికేగుటకై గోడయందు చేయు రంధ్రము. సమా. కన్నగాఁడు- కన్నము వేయువాఁడు. క్రి. కన్నపెట్టు- కన్నము వేయు.

కన్నయ్య-తె. 1. కన్నతండ్రి. 2. వి. కృష్ణుఁడు.

కన్నఱ-తె. (కన్ను+అఱ) దుఃఖము. కన్నఱి-దుఃఖితుఁడు.

కన్నశవు-తె. ఉపేక్ష, కన్నడ.

కన్నియ-వి. (కన్య) 1. పెండ్లికానిపడుచు. 2. కూఁతురు. 3. కన్యారాశి. 4. ఆఁడుది. 5. క్రొత్త. 6. చిన్న. రూ. కన్నె.

కన్ను-తె. (వ్యు. కనునది) 1. నేత్రము. 2. చూపు. 3. జాడ. 4. కనుపు. 5. చక్రము. 6. వంతెనద్వారము. 7. నెమలిపురికన్ను. 8. వలయందలి రంధ్రము. 9. వ్రణాదులయందలి రంధ్రము. సమా. కన్నవిటి-అంధుఁడు. కన్నాకు- 1. తమలపాకుకట్టలో మొదటనుండు ఆకు. 2. అగ్రేసరుఁడు. 3. ముఖ్యుఁడు. కన్నీరు-హర్షశోకములచే కనులనుండి వచ్చు నీరు, అశ్రువు. రూ. కన్నునీరు. కన్నులమ్రాను- చెఱకు. కన్నులమ్రాని విలుకాఁడు - మన్మథుఁడు. కన్నోటు- భయము. కన్నుమొఱఁగు- వంచించు.

కన్నె-చూ. కన్నియ. సమా.—బావి-పిల్లబావి.—ఱికము- కన్యాత్వము.

కన్నెము-తె. కోడిగుండెకాయ.

కన్య-స. 1. పెండ్లికానిపడుచు. 2. కూఁతురు. 3. పండ్రెండింట నాలవరాశి. 4. ఆఁడుది. 5. కలబంద.

కన్యక-స. 1. పెండ్లికానిపడుచు. 2. చెల్లెలు.

కపటము-స. కవుడు. క్రి. కపటించు.

కపర్దము-స. 1. గవ్వ. 2. శివుని జడముడి.

కపర్ది-స. శివుఁడు. (వ్యు. కపర్దమనెడి జటగలవాఁడు)

కపాటము-స. తలుపు. రూ. కవాటము.

కపాలము-స. 1. తలపునుక. 2. కుండ లోనగువాని పెంకు. 3. గుంపు. సమా. కపాలభృత్తు, కపాలి-శివుఁడు.

కపి-స. కోఁతి.

కపింజలము-స. కంజు అను పిట్ట.

కపిత్థము-స. వెలఁగ.

కపిల-స. 1. ఆగ్నేయదిశయందలి ఆఁడేనుఁగు. (దీని భర్త పుండరీకము) 2. పుల్లావు.

కపిలము-స. గోరోజనవర్ణము.

కపిలె-తె. ఎడ్లనుగట్టి నీరెత్తెడు యంత్రము, మోట.

కపిశము-స. పసుపుమించిన యెఱుపు.

కపురము-వి. (కర్పూరము) రూ. కప్పురము, క్రపము.

కఫోణి-స. మోఁచేయి.

కపోతము-స. 1. పావురము. 2. బెళవపిట్ట. (వ్యు. వేగముచే వాయువుకొదమఫలె నుండునది)

కపోలము-స. చెక్కిలి.

కప్ప-తె. మండూకము. సమా.—కుఱుపు-గుదిగాలిలో లేచెడుపుండు.—చిప్ప-ముత్తెపుచిప్పవంటి గుల్ల, శంబూక.—తాళము-ముద్దబీగము. [ము.

కప్పడము-తె. 1. చినిఁగినగుడ్డ. 2. కప్పుకొను వస్త్ర

కప్పము-తె. పన్ను. [కప్పరపాటు.

కప్పరము-తె. తొట్రుపాటు. క్రి. కప్పరపడు. కృ.

కప్పలి-తె. ఓడ.

కప్పిరి-తె. (కప్పు+ఇరులు) కొంచెపాటి చీఁకటి.

కప్పు-తె. 1. క్రమ్ము. 2. ఆచ్ఛాదించు. కృ. 3. ఆచ్ఛాదనము. 4. ఇంటిపైకప్పు. 5. నలుపు. 6. చీఁకటి. సమా.—కుత్తుకపులుఁగు-నెమలి.— దెరువరి-అగ్ని.—మల-కాటుకకొండ.— మేనిగాము-శనిగ్రహము.—ఱాయి-నీలమణి.

కప్పుడు-తె. (కప్పునది) ఆచ్ఛాదనము.

కప్పురము-చూ. కపురము. సమా. కప్పురగంధి- కర్పూరవాసనవంటి వాసనగల స్త్రీ. [త్రము.

కప్పెర-వి. (ఖర్పరము) 1. కపాలము. 2. భిక్షాపా

కఫము-స. తెమడ, శ్లేష్మము.

కబంధము-స. 1. నీరు. 2. సముద్రము. 3. తలతెగిన త్రుళ్లు శరీరము.

కబంధుఁడు-స. 1. కేతువు. 2. ఒకరక్కసుఁడు

కబరి-స. కొప్పు.

కబళనము-స. మ్రింగుట.
కబళము-స. కడి. క్రి. కబళించు.
కబాయి-హిం. అంగీ.
కబురు-హిం. సమాచారము.
కబ్బము-వి. (కావ్యము) కవిచే వ్రాయఁబడిన గ్రంథము. సమా. కబ్బపుఁగూరుపరి-కవి.
కబ్బిలి-తె. కల్లమ్మువాఁడు, శౌండికుఁడు.
కమండలువు-స. సన్న్యాసులుంచుకొను గిండివంటి పాత్రము.
కమటము-తె.అగసాలెవానికుంపటి.రూ.కమ్మటము.
కమఠము-స. 1. భిక్షాపాత్రము. 2. తాఁబేలు.
కమఠి-స. ఆఁడు తాఁబేలు, ధులి.
కమతము-తె. అనేకులుచేరి చేయు సేద్యము. రూ. కమ్మతము. సమా. కమతకాఁడు - కమతము చేయువాఁడు. రూ.కమతీఁడు,కమ్మతీఁడు.
కమనీయము-స. మనోహరము.
కమనుఁడు-స. ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు.
కమరు-తె. 1.కాలు. 2.కృ. కాలినకంపు.3. మొలనూలు. రూ. కమ్మరు.
కమల-స. 1. లక్ష్మి. (వ్యు. చేత కమలము గలది) 2. ఉత్తమురాలు.
కమలము-స. 1. తామర.(వ్యు.జలమునుభూషించునది)2.జలము.3.రాగి. సమా. కమలాప్తుఁడు-సూర్యుఁడు. (శ్లేష కమలమిత్రుఁడు మొ.) కమలాసనుఁడు,కమలజుఁడు-బ్రహ్మ.
కమలా-హిం. ఒకతెగ చిన్నకిచ్చిలి.
కమలిని-స. 1.తామరకొలను. 2. తామరతీఁగ.
కమసాలి-తె. బంగారుపనిచేయు ఒక తెగ.
కమాను-హిం. 1.విల్లు.2. విల్లువంపు. 3. ఫిడేలు వాయించు కొడుపు.
కమి,కమికిలి-తె. వంపఁబడినవ్రేళ్లుగల పుడిసిలి.
కమియు-తె. 1. కవియు. 2. మాఁగు. 3.నలఁగు.
కముచు-తె. 1. గ్రహించు. 2. మ్రింగు.
కముజు-చూ. కంజు.
కమ్మ-తె. 1.స్త్రీల.కర్ణభూషణము. 2.జాబు. 3.ఒకజాతి.4.పులుపులేనిది. 5.వాసనగలది.సమా.—గాడ్పు-మలయమారుతము.—నిమ్మ-తియ్యనిమ్మ.—నీరు- మకరందము.—నూనె-వాసనతైలము.—పిల్లి-పునుఁగుపిల్లి.—విలుకాఁడు- మన్మథుఁడు.
కమ్మటము-చూ. కమటము. సమా. కమ్మటీఁడు-కమసాలి.
కమ్మన-తె. కమ్మఁదనము.
కమ్మర-వి.(కర్మార)ఇనుముపని చేసి జీవించు ఒకజాతి. రూ. కరుమల.
కమ్మరి-వి. 1. కమ్మరవాఁడు,కర్మకారుఁడు.2.బాణకారుఁడు. రూ. కమ్మరీఁడు.
కమ్మరు-తె. మొలనూలు. రూ. కమరు.
కమ్మి-తె. 1.సన్నవిలోహపుకడ్డీ. 2.సన్నవిసూలియల్లిక.3.పేఁపబొద్దు. సమా. కమ్మచ్చు-కమ్మితీసెడిసాధనము. [కమ్మి.
కమ్ము-తె. 1.కమ్మిగా చాఁగఁగొట్టు. 2.క్రమ్ము. కృ.
కమ్రము-స. 1.ఇంపైనది. 2. ఇచ్ఛగలది.
కయ్య-తె. చుట్టునుగనిమలుగలమడి. రూ. క్రయ్య.
కయ్యము-తె. యుద్ధము. సమా. కయ్యపుఁదిండి-నారదుఁడు, కలహాశనుఁడు. కయ్యాలమచ్చు-జగడగొండి, కలహశీలుఁడు.
కయ్యర-తె. తక్కువజాతి ముత్తెము.
కర-తె. 1.తీరము. 2.తీక్ష్ణము. 3. (వి) చేయి. సమా. కరతిత్తి-వస్త్రపుసంచి. కరదివ్వె-దివ్వటి.రూ.కరదివియ, కరదివ్వియ. కరవాలు-కత్తి. కరాచురి-కత్తి.
కఱ-తె. 1. నలుపు. 2. మఱక.
కరంకము-స.1.లోపలనేమియు లేనిబొండ్లపుఁజిప్ప. 2. డొక్క. 3. పుఱ్ఱె. [రూ. కరజము.
కరంజము-స. 1.పులిగోరుచెట్టు. 2.కానుగుచెట్టు.
కరండము-స. 1. కత్తి. 2. తేనెపెర. 3. పేటిక.
కరంబము-స. మేళనము.
కరఁగు-తె. ద్రవించు. ప్రే. కరఁచు.
కరక-తె. ఒకానొకఅడవిచెట్టు.సమా. కరకంచు-కరకకాయచాయతో వ్రాసిన అంచు. స. వడగల్లు. [కంఠుఁడు.
కఱకంఠుఁడు-వి. (గరకంఠుఁడు) శివుఁడు, నీలకంఠుఁడు.
కరకర-తె. వ్రాయుటయందగు ధ్వని.
కఱకఱ-తె.కందుట,ప్రొద్దుపుట్టుట,ఒరయుట,తఱుఁగుటలోనగువానియందగు ధ్వని.
కరకరి-తె. (కఱకు+అరి) 1.క్రూరభావము.2.

ద్వేషము. 3. క్రూరుఁడు. 4. కఠినుఁడు. రూ. కఱకరి.
కఱకటి-తె. బాధ.
కరకసా-వి. (కర్కశము) కఱకు.
కఱకు-వి. (కర్కశము) 1. కాఠిన్యము. 2. పదను. 3. బ. పరుషవచనము. క్రి. కఱకుగిలు. సమా.—దుమ్ము-ఇసుక.
కఱకుట్లు-తె. (కఱు+కుట్లు) కఱ్ఱయందు గ్రుచ్చి కాల్చెడు మాంసఖండము. రూ. కఱ్ఱకుట్లు.
కరగసము-వి. (క్రకచము) ఱంపము.
కఱచు-తె. 1. అభ్యసించు, నేర్చు. కృ. కఱద. (ప్రే. కఱపు) 2. కాటువేయు. కృ. కాటు.
కరటము-స. 1. కాకి. (వ్యు. 'కా' యని శబ్దించునది) 2. ఏనుఁగు చెక్కిలి.
కరటి-స. ఏనుఁగు. (వ్యు. కరటములు గలది)
కఱటి-తె. వంచకుఁడు.
కఱడము-తె. అల. రూ. కఱడు.
కరణము-స. 1. లెక్క వ్రాయువాఁడు. 2. ఇంద్రియము. 3. కారణము. 4. శరీరము. (త్రికరణములు: మనస్సు, వాక్కు, శరీరము) 5. సూర్య చంద్రులకు మధ్యనుండు దూరము, బవాది. (ఇవి 11: బవ, బాలవ, కౌలవ, తైతిల, గరజి, వణజి, భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము) 6. శూద్ర స్త్రీకిని వైశ్యునకును బుట్టినవాఁడు.
కరణి-తె. విధము.
కరణీయము-స. చేయఁదగిన పని.
కఱత-వి. (కృత్యము) 1. చేష్ట. 2. దుశ్చేష్ట. సమా. కఱతలాఁడు-దుశ్చేష్టుఁడు.
కఱద-తె. 1. బుద్ధి. 2. నేర్పు. (చూ. కఱచు) రూ. కఱుదు.
కరదివియ-చూ. కర.
కఱదూపము-వి. (కాలధూపము) గృహధూమము.
కఱనూనె-తె. (కఱు+నూనె) ప్రూనితైలము.
కరపక్క-తె. వర్ణహీనమైన కెంపు జాయి.
కరపత్రము-స. ఱంపము.
కఱపు-తె. 1. బోధించు. 2. దుర్బోధన. చూ. కఱచు.
కరఫలము-స. గొఱపము.
కరభము-స. 1. మనికట్టు మొదలు చిటికెనవ్రేలి మొదటివఱకుఁ గల చేతి వెలుపలిచోటు. 2. ఒంటెపిల్ల.
కరమర్దము-స. కలివె చెట్టు.
కరము-తె. మిక్కిలి.
స-1. చేయి. 2. కిరణము. 3. తొండము. 4. కప్పము. 5. వడగల్లు. సమా.—రుహము-గోరు. —వాలము-కత్తి. (వి. కరవాలు)—వాశిక-కత్తిపీఁట. —వీరము-1. కత్తి. 2. గన్నేరు. —శాఖ-వ్రేలు.
కరవటము-వి. (కరండము) బరణి. రూ. కరాటము.
కఱవాడు-తె. ఎండిన చేఁప.
కఱవు-తె. క్షామము.
కరా-వి. (ఖరము) తీక్ష్ణము. సమా.—చురకత్తి-చిన్నకత్తి. రూ. కరాచురి, కరాచూరి.
కరాపువు-తె. లవంగము.
కరారు-హి. ఏర్పాటు. కరారునామా-ఒడంబడిక [పత్రము.
కరాళము-స. 1. వెన్నెముక. 2. ఒడ్డుమిట్టయినది. 3. పొడవైనది. 4. వెఱపు పుట్టించునది. క్రి. కరాళించు.
కరి-తె. 1. నిదర్శనము. 2. మేర. 3. సాక్షి.
స. (వ్యు. కరముగలది) 1. ఏనుఁగు. 2. కోఁతి.
కఱి-తె. నల్లని. సమా.—పక్కము-కృష్ణపక్షము. —వేము-కాలశాకము. —వేలుపు-కృష్ణుఁడు. —వేలుపురిక్క-శ్రవణము.
కరిణె-తె. కట్టడపు పనివాని కొఱముట్టు, తాపి.
కరిణి-స. ఆఁడేనుఁగు. రూ. కరేణువు.
కఱియ-తె. నలుపు.
కరివె-తె. లోహముతోఁ జేసి వీణాదండమును పొదివికొనియుండునట్లు సొరకాయపై నమర్పఁబడినది. కకుభము.
కరివెద-తె. దున్ని విత్తుటకు వాన నెదురుచూచుట.
కరిసనము-వి. (కర్షణము) 1. దున్నుట. 2. సేద్యము. రూ. కర్సనము.
కరిసించు-వి. (ఘర్షించు) రాచు.
కరిసె-వి. (కర్షము) కాలుపలము.
కరీరము-స. 1. వెదురుమొలక. 2. కుండ.
కరీషము-స. 1. పిడక. 2. ఎరువు.

కఱకు-తె. 1. రాచు. 2. మందాకుమాడ్చిచేసినపొడి.

కఱకుట్లు-తె. (కఱ్ఱు+కుట్లు) ఇనుప సలాక యందుఁ గ్రుచ్చి కాల్చిన మాంసఖండము. రూ. కఱ్ఱుకుట్లు. చూ. కఱకుట్లు.

కరుగు-తె. 1. పోఁతపోసెడి అచ్చు. 2. వరిపొట్ట కట్టు. రూ. కరువు.

కఱుగోల-తె. (కఱ్ఱు+కోల) వాఁతవేసెడికొడుపు.

కరుడు-తె. 1. గట్టిపడిన ముద్ద. 2. దినదినము వ్రాయు సంక్షిప్తపు లెక్క. 3. ప్రాఁత పత్రము. 4. పచ్చికతోడ చెక్కి ఎత్తిన మట్టిపెల్ల.

కరుణ-స. కనికరము. క్రి. కరుణించు.

కఱుదు-చూ. కఱద. సమా. కఱుదులాఁడు-నేర్పరి.

కరుమల. చూ. కష్మర.

కరువ-తె. కొండ.

కరువలి-తె. (కారు+వలి) గాలి. రూ. కర్వలి. సమా.—పట్టి-1. హనుమంతుఁడు. 2. భీమసేనుఁడు. —రిక్క-స్వాతి. —విందు-అగ్ని, వాయుసఖుఁడు.

కరువు-తె. 1. చూ. కరుగు. 2. గర్భస్థపిండము.

కరుసు-వి. (ఘర్షము) పరుషోక్తి.

కరేణువు-స. 1. ఆఁడేనుఁగు. 2. ఏనుఁగు.

కరోటి-స. పుఱ్ఱె. [రాశి. 3. చెఱకు.

కర్కటము-స. 1. ఎండ్రి. 2. పండ్రెండింటనాలవ

కర్కరము-స. 1. కంకర ఱాయి. 2. అద్దము. 3. కఱకైనది. [కనికరము లేనిది.

కర్కశము-స. 1. కఱకైనది. 2. గట్టిది. 3.

కర్ఘము-వి. (కార్యము) పని. (మొదటి రూపము కరజము)

కర్ణము-స. 1. చెవి. 2. చుక్కాని. సమా. కర్ణజలూక-చెవిఁజొరుపాము. —ధారుఁడు-ఓడనడపువాఁడు. —పత్రము-చెవికమ్మ. —పూరము-1. పుష్పాదులచేఁ జేయఁబడినచెవికమ్మ. 2. నల్లకలువ. —లత-చెవితమ్మె. —వేష్టనము-పోఁగులు.

కర్ణాకర్ణి-స. చెవికిచెవి.

కర్ణాటము-స. 1. కన్నడదేశము. 2. కన్నడభాష. చూ. కన్నడము.

కర్ణిక-స. 1. చెవితమ్మె. 2. తొండము చివర. 3. తామరదుద్దు. 4. చేతి నడిమివ్రేలు.

కర్ణేజపుఁడు-స. కొండెగాఁడు.

కర్త-స. 1. బ్రహ్మ. 2. చేయువాఁడు.

కర్తనము-స. 1. కత్తిరించుట. 2. స్త్రీలు రాట్నమున నూలువడుకుట.

కర్తరి-స. కత్తెర.

కర్తలాణము-చూ. కత్తలాని.

కర్తవ్యము-స. చేయఁదగినది.

కర్తారి-స. కత్తెరవంగ చెట్టు.

కర్దమము-స. బురద.

కర్పరము-స. 1. పుఱ్ఱె. 2. కొప్పెర. 3. భిక్షాపాత్రము.

కర్పూరము-స. ఘనసారము. (వి. కప్పురము)

కర్బురము-స. 1. నీరు. 2. బంగారు. 3. చిత్రవర్ణము. 4. డు. రాక్షసుఁడు.

కర్మంది-స. సన్న్యాసి. (వ్యు. కర్మందుఁడను ఋషి చెప్పిన సూత్రముల నధ్యయనముచేయువాఁడు)

కర్మణ్య-స. 1. కూలి. 2. జీతము.

కర్మము-స. 1. పని. 2. (వ్యాక.) క్రియాఫల మనుభవించునది. (షట్కర్మములు: యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్రహము. షోడశకర్మములు: గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము, వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యకర్మము.) సమా. కర్మకరుఁడు-పనివాఁడు. —కారుఁడు-కమ్మరి. రూ. కర్మారుఁడు. —ఠుఁడు-నెఱవేఱుదాఁకవిడువకపనిచేయువాఁడు. —యుగము-కలియుగము. —సాక్షి-సూర్యుఁడు, చెయువులసాకిరి. (కర్మేంద్రియములు: వాక్పాణిపాదపాయూపస్థలు.)

కఱ్ఱ-తె. 1. కొయ్య. 2. మఱక. [నల్లనిది.

కఱ్ఱి-తె. 1. అర్జునుఁడు. 2. నల్లనివాఁడు. 3.

కఱ్ఱు-తె. నాఁగటిదుంపయందమర్చు ఇనుపపాశము, కృషకము. రూ. కాఱు. సమా.—గుద్దలి-తొల్లిక. [బ్రతుకువాఁడు.

కర్షకుఁడు-స. 1. ఈడ్చువాఁడు. 2. దున్నుకొని-

కర్షణము-స. 1. ఈడ్చుట. 2. దున్నుట. 3. ఒర
యుట. [ఒరయిక.
కర్షము-స. 1. పదునాఱు మాషముల యెత్తు. 2.
కల-తె. 1. స్వప్నము. 2. ఉన్న. సమా. కలకా
లము-ఎల్లప్పుడు.--తెఱఁగు-సత్యము.—రూపు-
సత్యము.—వాఁడు-1. ధనికుఁడు. 2. ఆప్తుఁడు.
స. 1. ముప్పదికాష్ఠలకాలము. 2. చంద్రు
నిలో పదునాఱవ భాగము. 3. భాగము. 4. స్త్రీ
రజస్సు. 5. శిల్పము. (ఇవి 64) 6. అవ్యక్త
మధురము (ధ్వని) సమా.—కంఠము - 1.
అవ్యక్తమధురధ్వని. 2. కోకిల. 3. పావురము.
4. హంస. —రవము-పావురము. —హంస-
రాజహంస.
కలంకము-స. 1. గుఱుతు. 2. దూఱు.
కలంకారి-తె. వ్రాఁత, అద్దకపు పనిగల వస్త్రము.
కలందాను-హిం. కలములుంచు పెట్టె.
కలఁక-తె. 1. కలఁగుట, రూ. కలఁకువ, కలఁత.
2. కంటితెవులు.
కలఁకు-వి. (ఖలము) 1. కళ్లము. 2. స్థానము.
3. యుద్ధము. రూ. కలను.
కలఁగు-తె. సంక్షోభించు. ప్రే. కలఁచు. కృ.
కలఁక, కలఁకువ, కలఁత.
కలకల-తె. నవ్వుటయందగు ధ్వని. [బలము.
కలకలము-స. గుంపునఁబుట్టిన పెనుసవ్వడి, అల
కలగలపు-తె. (కలపు + కలపు) 1. కలుపుగోలు
తనము. 2. కలుసుఁగూర.
కలగుండు-తె. క్షోభము. [కలిసిన కూరాకు.
కలగూర-తె. (కలపు + కూర) పెక్కుదినుసులు
కలగొను-తె. (కలపు + కొను) కలఁగు.
కలధౌతము-స. 1. వెండి. 2.బంగారు. (వ్యు.కలు
షము పోఁగొట్టఁబడినది)
కలన- స. 1. ఎఱుఁగుట. 2. పొందుట.
కలను-చూ. కలఁకు.
కలప-తె. 1. నాఁగటిదుంప. 2.నాఁగలి. 3.ఇంటి
కుపయోగించుమ్రాను.సమా.—తాలుపు-1.బల
రాముఁడు,హలాయుధుఁడు. 2. శూద్రుఁడు.
కలపడము-తె. కలియుట.
కలపనగంప-తె. కలహశీలుఁడు.
కలపనఁబిండి-తె. సంక్షోభము. [ద్రవ్యములు.
కలపము-తె. 1. కలుపుట. 2. కలిపిన పరిమళ
కలపు-తె. కలియఁజేయు.
కలబంద-తె. కంచెలకును,నారకును,మందునకును
ఉపయోగించు చెట్టు, కన్య. రూ. కలుబంద.
కలభము-స. ఏనుఁగుగున్న. (వ్యు. ఉదకమును
పొందునది.
కలమము-స. 1. వ్రాసెడుకలము. 2. వరిపైరు.
3. లక్క. 4. మొలక.
కలము-తె. 1.ఓడ. సమా. కలమరి-ఓడవాఁడు.
2. పంద్రెండుతూములు.వి.3.(కలమము) లేఖి
ని, పేనా.సమా.కలపకట్టియ-లేఖిని.
కలయంపి-తె. (కలయు + రొంపి)దుమ్మడఁగుట
కై చల్లెడు నీరు. రూ. కలాఁపి.
కలయిక-తె. సంగమము.
కలయు-తె. కూడు, చేరు. రూ. కలియు.
కలవ-తె. 1. కలయుట. 2.ఇసుకయుసున్నమును
కలిపినది. [న్నము.
కలవంటకము-తె. (కలపు + వంటకము) చిత్రా
కలవడు-తె. (కలపు + పడు) కలయు.
కలవరము-తె. 1.కలఁత. 2.చింత.క్రి.కలవరించు.
కృ. కలవరింత.
కలశము-స. 1.కుండ.2.గోపురముమీఁదిశిఖరము.
(వ్యు. జలమును తీసికొనునది) సమా. కల
శాబ్ధి-పాలసంద్రము.
కలశి-స.1.పెరుఁగుచిలికెడుకుండ.2.అగస్త్యుఁడు
కలహంస-స. 1. ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్లు
ఱెక్కలుగలహంస. 2. రాజహంస. రూ. కల
హంసము.
కలహము-స. జగడము, యుద్ధము. క్రి. కలహిం
చు. సమా. కలహాంతరిత - ముందు కోపముచే
ప్రియుని పదరి విడనాడి వెనుక పరితపించు
నాయిక. కలహాశనుఁడు-నారదుఁడు, కయ్యపుఁ
దిండి. (ఇట్లే కలహభోజనుఁడు.మొ.)
కలాచి-స. తమ్మపడిగము.
కలాదుఁడు-స. 1.అగసాలెవాఁడు.2. చంద్రుఁడు
కలాపన-తె. కలఁత.
కలాపము-తె. కలఁత.

స. 1. ఇరువదియైదుపేటల యొడ్డాణము. 2. నెమలిపురి. 3. అమ్ములపొది. 4. భూషణము. 5. సమూహము.
కలాపి-స. నెమలి. (వ్యు. కలాపముకలది)
కలాసి-హిం. ఓడపనివాఁడు.
కలి-తె. పులియఁబెట్టినకడుగునీరు.
స. 1.నాల్గుయుగములలోనాలవది. 2.కళ్లెము. 3. యుద్ధము. 4. కలియుగదేవత.
కలిక-స. 1. మొగ్గ. 2. కళ్లెము.
కలికము-తె. కంటికివేయు మందు.
కలికి-తె. 1.మనోజ్ఞము. 2.మనోజ్ఞురాలగు ఆఁడుది. 3. ఆఁడుది. రూ. కల్కి.
లిగొట్టు-తె. పాటలవృక్షము.
లితనము-తె. (కలికి+తనము) సామర్థ్యము.
కలితము-స. 1.ఎఱుఁగఁబడినది. 2.పొందఁబడినది.
కలిమము-తె. మాంసము.
కలిమి-తె. 1.కలుగుట. 2.సంపద. సమా.—చెలి-లక్ష్మి.—దండుగ-నేరములేకున్నను ధనవంతుల యొద్ద రాజు పుచ్చుకొను ద్రవ్యము.
కలియు-తె. పొందు, చేరు. రూ. కలయు.
కలివె-తె. ఊరుఁగాయకుపయోగించు నల్లని పుల్లని పండ్లుగల చెట్టు, కరమర్దము.
కలు-తె. 1.బండిచక్రము. 2.ఱాయి. 3.మద్యము. రూ. కల్లు. సమా.—గానుగ- ఱాతిగానుగ.
కలుఁగు-తె. 1. బొఱియ. 2. గుహ.
కలుఁజు-తె. చెఱువులోనగువాని తూము.
కలుగు-తె. 1.అగు. 2. ఉండు. 3.ఓపు. 4.పుట్టు. 5.కలియు. రూ. కల్గు, కలువు. [3. కలఁత.
కలుచ-వి. (కలుషము) 1.దోషము. 2.క్రోధము.
కలుపు-తె. 1. కలియఁజేయు. 2.పైరులోనికసవు, గాదము.
కలుపుఁగోలు-తె. అభేదము.
కలుము-తె. కలుష గంధము.
కలువ-తె. ఉత్పలము. రూ. కల్వ. సమా.—కంటి-1. కలువఱేకులవంటికన్నులుగలయాఁడుది. 2. ఆఁడుది.—ఱేఁడు-చంద్రుఁడు. (ఇట్లే కలువరాయఁడు మొ.)—దాయ- సూర్యుఁడు.—విందు-చంద్రుఁడు.
కలువము-తె. మందునూఱెడిఱాయి. రూ. కల్వము.
కలుషము-స. 1.పాపము. 2.కలఁకఁబాఱినది. క్రి. కలుషించు. [కూర.
కలుసుఁగూర-తె. నంజుకొనుటకై అనుకుగావండిన
కల్పనము-స. 1.క్లృప్తి. 2. రచన. క్రి. కల్పించు.
కల్పము-స. 1.బ్రహ్మదినము. 2.ప్రళయము. 3.వేదవిధి. 4.శాస్త్రము. 5.వేల్పుమ్రాను. రూ.కల్పకము. ఇవియైదు (మందారము, పారిజాతము, సంతానము, కల్పకము, హరిచందనము)
కల్మషము-స. 1. పాపము. 2. నలుపు.
కల్మాషము-స. 1. చిత్రవర్ణము. 2.నలుపు.
కల్య-స. మద్యము.
కల్యము-స. 1. వేకువ. 2. శుభమైనది.
కల్యాణము-స. 1.శుభము. 2.పెండ్లి. 3.అపరంజి.
కల్ల-తె. 1.అసత్యము. 2.మోసము. 3.పరుషము. 4. కంచె. సమా. కల్లతనము- 1. చెడునడత. 2. మోసము. కల్లరి-అసత్యమాడువాఁడు. రూ. కల్లరీఁడు.
కల్లు- చూ. కలు.
కల్లోలము-స. 1.పెద్దయల. 2.సంతోషము.
కల్లోలిని-స. నది.
కహ్లారము-స. ఇంచుకయెఱుపును తెలుపును అధిక పరిమళమును గల కలువ, సౌగంధికము.
కవ-తె. 1.జత. 2.అమడ. 3.బ.కుశలవులు, నకుల సహదేవులు మున్నగు అమడలు.
కవచము-స. 1. బొందళము. 2. తప్పెట.
కవట-తె. పెద్దకొమ్మ. [గ్రాసము.
కవణము-వి. (కబళము) గుఱ్ఱము మొదలగువాని
కవను-తె. కసవు.
కవఱలు-తె. పాచికలు.
కవలు-తె. పఠనమందు సామ్యముచే నొకటికొకటి వచ్చి కలియుట. క్రి.కవలుకొను.
కవాటము-స. తలుపు. రూ. కపాటము.
కవాడము-తె. ఎద్దుపైవేయు బరువు.
కవాతు-హిం. సైనికులుచేయు సాధకము.
కవి-స. 1.కళ్లెము. రూ.కవిక. 2. కవిత్వము చెప్పువాఁడు. 3. పండితుఁడు. 4.శుక్రుఁడు. 5.వాల్మీకి.
కవిత్వము-స. కవిచేయు వాక్యరచన. రూ. కవిత.

(వి.కైత)ఇది నాలుగువిధములు:ఆశుకవిత్వము, చిత్రకవిత్వము, బంధకవిత్వము, గర్భకవిత్వము. [కవిచేయు.
కవియు-తె. వ్యాపించు.ప్రే. కవియించు, కవించు.
కవిరి-తె. తాంబూలపుటుండ.
కవిల-వి. (కపిలము) కపిలవర్ణము.
కవిలియ-తె. లెక్కల పుస్తకము. రూ. కవిలె.
కవోష్ణము-స. ఇంచుకవేఁడి, గోరువెచ్చన.
కవ్యము-స. పితృదేవతల కియ్యఁదగిన అన్నము.
కవ్వడి-తె. (కవ+వడి) రెండుచేతుల వడిగలవాఁడు. అర్జునుఁడు.
కవ్వము-తె. పెరుగుచిలుకుసాధనము,మంథానము. సమా. కవ్వపుఁగొండ- మందరాద్రి. (ఇట్లే కవ్వపుమల. మొ.)
కవ్వు-తె. 1. కబళించు. 2. అపహరించు.
కశ-స. చబుకు, జాటి.
కశిపువు-స. 1.అన్నము.2.వస్త్రము.3. అన్నవస్త్రములు. 4. పఱుపు.
కశేరుక-స. వెన్నెముక. [మాలము)
కశ్మలము-స. 1.మూర్ఛ. 2. మలినము. (వి.కసు
కషము-స. 1. ఒరగల్లు. 2. సాన.
కషణము-స. ఒరయిక.
కషాయము-స. 1.ఒగరు.2.ఔషధరసము. 3.ఎఱ్ఱనిది. 4. వాసనగలది.
కష్టము-స. 1.దుఃఖము.2.పాపము. క్రి. కష్టపడు. కృ. కష్టపాటు.(అష్టకష్టములు: దేశాంతరగమనము,భార్యావియోగము,ఆపత్కాలమందు బంధుదర్శనము, ఉచ్ఛిష్టభక్షణము, శత్రుస్నేహము, పరాన్న ప్రతీక్షణము, భంగము, దారిద్ర్యము)
కసటు-తె. 1. పాపము. 2. మాలిన్యము.
కసమస-తె. తొట్రుపాటు. రూ. కసిమసి.
కసరతు-హిం. దేహపరిశ్రమము.
కసరు-తె. 1. చలించు. 2. కోపించు.కృ.3.కోపము. 4. వానగాలి. 5. లాభము.
కసవు-వి. (ఘాసము) 1. గడ్డి. 2. పెంట.
కసాయి-హిం. మాంసమమ్మువాఁడు, కటికవాఁడు.
కసి-తె. 1. కోపము. 2.దురద.3.అల్పము. (ఇది కసిడికి వృత్తియందైన లోపరూపము)
కసిడి-తె. అల్పము. (చూ. పై.) [3. చంపు.
కసిమసఁగు-తె. 1. విజృంభించు. 2. ఖండించు.
కసిమిరి-తె. ఱీఁట.
కసీసము-వి. (కాసీసము) నల్లనిది.
కసు-తె. సమాసమందుకసురునకగులోపరూపము. —గందు- 1. లేఁతబిడ్డ. 2. నలుపు.
కసుగందు-తె. (కందు+కందు) 1. మిక్కిలివాడు.2. కృ. మిక్కిలివాడుట. [బాధించు.
కసుగు-తె. 1.నలఁగు.2.నలఁచు.3.పులుము. 4.
కసుమాలము-వి. (కశ్మలము) మాలిన్యము.
కసురు-తె. లేఁతకాయ, పిందె.
కసెము-వి.(కచ్ఛము)నీరూరెడిఇసుకనేలకాలువ. రూ. కస్సెము.
కస్తి-హిం. కష్టము.
కస్తురి-వి. (కస్తూరి)మృగమదము.సమా.—పసుపు-ఒకతెగ వాసనపసుపు, గంధహరిద్ర.—పిల్లి-గంధమృగము, పునుఁగుపిల్లి.—వీణియ-కస్తూరిగల జింకబొడ్డు, మృగనాభి.
కస్తూరి-స. మృగమదము. (వి. కస్తురి)
కస్సెము-చూ. కసెము.
కహాకహ-స. రాక్షసులు నవ్వుటయందగు ధ్వని.
కహోరము-స. నిట్రాడు.
కళ-తె. 1. మూర్ఛ. 2. రెమ్మ.
స. 1. విద్య. 2. కాంతి. రూ. కల. సమా. కళానిధి-చంద్రుఁడు. రూ. కలానిధి.—వతి-1. కళతెలిఁగిన ఆఁడుది. 2. తుంబురుని వీణ.
కళత్రము-స. 1.భార్య.(వ్యు.ఎన్నుకొనఁబడినది) 2.పిఱుఁదు. 3.కోట.
కళవసము-చూ. కడవసము.
కళవళము-తె. 1.కలఁత.2.తొట్రుపాటు.క్రి.కళవళించు,కళవళపడు.
కళాయి-హిం. పాత్రలకు పూసెడి సీసపు పూఁత. తె. సీలిమందు తాఁచెడి గంగాళము.
కళాసము-తె. చూ. కడవసము.
కళాసించు-తె. అలయు.
కళుకు-తె. 1.కాంతి. 2. పొడి.
కళేబరము-స. శరీరము.
కళ్యము-వి. (ఖలిక) గుఱ్ఱమునకునోటఁదగిలించు

సది, ఖిలీనము. రూ. కిల్బియము, కల్మెము.
కళ్ళ-తె. శైత్యముచే గట్టిపడిన యుమ్మి. రూ. గళ్ళ.
కళ్లము-వి. (ఖలము) ధాన్యమును ఊడ్చెడుచోటు. రూ. కల్లాము.
కల్బియము, కల్మెము-చూ. కళ్యము.

కా

కా-తె. 1. కదా. 2. అని. 3. కాకియఱపు.
స. కుత్సిత శబ్దమునకు సమాసమందు వచ్చు రూపము. సమా. కాకృత్యము-అకార్యము. కాపురుషుఁడు-దుర్మార్గుఁడు.
కాంక్ష-స. కోరిక. క్రి. కాంక్షించు.
కాంక్షితము- స. కోరఁబడినది. [ఉమ్మెత్త.
కాంచనము-స. 1. బంగారు. 2. సంపెంగ. 3.
కాంచి-స. 1. ఒంటిపేటగల ఆఁడుదాని మొలనూలు. 2. కాంచీపురము.
కాంచు-తె. 1. చూచు. 2. పొందు. 3. బిడ్డనుకను.
కాంజికము-స. ఆరనాళము, కలి. (వి. గంజి)
కాండము-స. 1. గ్రంథభాగము. 2. సమూహము. 3. బాణము. 4. జలము. 5. ఈనె. 6. కాఁడ. 7. బోదె. 8. గుబ్బము. 9. ఏకాంతము. సమా. కాండపటము-తెర.
కాంద్ర-తె. ఒకతెగ కసవు.
కాంద్రు-తె. పులిచేయు ధ్వని.
కాంత-స. 1. కోరఁదగిన ఆఁడుది. 2. ఆఁడుది.
కాంతము-స. 1. ఇనుము. 2. (చంద్రసూర్యపర్యాయ శబ్దములకు తరువాత వచ్చునపుడు) ఱాయి. 3. సూదంటురాయి.
కాంతారము-స. 1. అడవి. 2. పోరానిత్రోవ. 3. తెలుపుకలసిన పచ్చచెఱకు. 4. బండికంటినదుము.
కాంతాళము-తె. 1. ఈసు. 2. తాలిమిలేమి. క్రి. కాంతాళపడు.
కాంతి-స. 1. జిగి. 2. కోరిక.
కాంతుఁడు-స. 1. మగఁడు. 2. ఒప్పిదముగలవాఁడు.
కాందిశీకుఁడు-స. వెఱపుచే పరుగిడువాఁడు.
కాంస్యము-స. 1. కంచు. 2. లోహపుపానపాత్రము.
కాఁక-తె. 1 జ్వరము. 2. తాపము. 3. కోపము. 4. ఉష్ణము. రూ. క్రాఁక. సమా.—వెలుఁగు-సూర్యుఁడు, ఉష్ణరశ్మి.
కాఁకర-వి. (కారవేల్లము) ఒకతెగ కూరగాయ.
కాఁగు-తె. 1. తపించు. 2. కోపపడు. (ప్రే. కాఁచు) కృ. కాఁక. 3. పెద్దబాన. రూ. క్రాఁగు.
కాఁగుడు-తె. తపించుట. రూ. క్రాఁగుడు.
కాఁడ-వి. (కాండ) 1. కూరాకులోనగువాని కామ. 2. తొడిమ.
కాఁడి-తె. 1. పులియఁబెట్టిన కడుగునీరు. 2. బండి నాఁగలిమున్నగువానిఁ బూన్చుటకై ఎద్దు మెడపై నుంచికట్టెడుకట్టె. 3. జత.
కాఁడు-తె. 1. నాటు. 2. పుంలింగ ప్రత్యయము.
కాఁదారి-తె. అర్ధరాత్రము. రూ. కాఁదారిమూఁదారి.
కాఁపడము-తె. నొప్పిగలచోట వేఁడివస్తువులతో ఒత్తుట. రూ. కాఁపుడు.
కాఁపు-తె. 1. కాఁపురము. 2. గృహస్థుఁడు. 3. పంటపెట్టువాఁడు. 4. శూద్రుఁడు.
కాఁపురము-తె. 1. నివాసము. 2. సంసారము. క్రి. కాఁపురించు. [దెలుపునది.)
కాఁబట్టి-తె. (కాఁ+పట్టి) కనుక. (హేతువుసు
కాఁబడు-తె. (కాఁ+పడు) అగు.
కాఁబోలు-తె. (కాఁ+పోలుఁ) అగునేమో.
కాక-తె. 1. ఆశీరాద్యర్థకము. 2. వినార్థకము.
కాకము-స. కాకి. (వ్యు. కాయనికూయునది) సమా. కాకతాళీయము-కాకి వ్రాలఁగా తాటిపండుపడిన విధము వంటిది. —పక్షము - పిల్లజుట్టు, కూఁకటి. —పుష్టము-కోయిల. కాకాక్షిన్యాయము-కాకిచూపువలె నేదేనొకప్రక్కకొలఁగుట. కాకోదరము-పాము.
కాకలము-స. కాగితము.
కాకలి-స. సూక్ష్మమైన అవ్యక్తమధురధ్వని.
కాకి-వి. (కాకము) 1. వాయసము. 2. అల్పము. సమా. —కలువ- అల్లి పూవు, కాకోత్పలము. —చావు-ఆకస్మికమృతి. —చిప్ప-ముత్తెపుచిప్పవంటి గుల్ల, శంబూక. —చెఱకు-చెఱకువంటి తృణము, తేజనకము. —తీపు-ఈడ్చుకొనిపడు మూర్ఛ. —బంగారు-పచ్చని అభ్రకము. —వెల్లు-కాకివెదురు.
కాకితము-హిం. వ్రాయుపత్రము. రూ. కాగితము.

కాకిణి-స. 1.కర్షమందు నాలవపాలు. 2. గవ్వ.
3. కొలతకోల. [4. శూన్యము.
కాకు-తె. 1. గాసి. 2.తిరస్కారము. 3.వ్యర్థము.
కాకుదము-స. తాలువు. [దగ్గుత్తిక.
కాకువు-స. శోకభయాదులచేనగు ధ్వనివికారము,
కాకోలము-స. 1. ఒక నరకము. 2. ఒకవిషము.
3. మాలకాకి. [దివ్వటీ.
కాగడా-తె. (కాఁగు+గడ) గుడ్డతోనేచుట్టిన
కాచము-స. 1. గాజుప్పు. 2. గాజుపూస. 3.
గాజుమన్ను. 4. కాసు.
కాచు-తె. 1. కాయకాచు. 2. ఎంతకాయు. 3.
రక్షించు. 4. ఎదురుచూచు. 5. సహించు. కృ.
కాపు.
కాటకము-తె. కఱవు.
కాటు-తె. 1. కఱచుట. 2. కఱచినగాయము. 3.
మూఁడి అడుగంటుట.
కాటుక-తె. 1. అంజనము. 2. జొన్నవెన్నునకుఁ
గలుగు వ్యాధి. సమా.— కన్ను-చుట్టునునల్లన
గలకన్ను. —పిట్ట-ఖంజరీటము. —రాయి-
సౌవీరాంజనము.—తేకులపాము-పులిపెంజెర.
కాడు-తె. 1. శ్మశానము. 2. అడవి. 3. నాశము.
సమా.కాటిపాపఁడు-గొల్లఁడు.కాటితేఁడు-శివుఁ
డు. రూ. కాఁ్రేఁడు. క్రి. కాడుచేయు-నాశము
చేయు.—పడు-1. కలఁతపడు. 2. కనఁబడక
పోవు. రూ. కాడ్పడు. [రూ. ఖాణము.
కాణము-హిం. గుఱ్ఱమునకుఁబెట్టెడు ఆహారము.
కాణయాచి-తె. 1. చిరకాల వాసస్థానము. 2.చిర
కాలానుభవముకలది. రూ. కాణాచి.
కాణుఁడు-స. ఒంటికంటివాఁడు. [అవుత.
కాత-తె. ఆశీరాద్యర్థకము. రూ. కావుత, అగుత,
కాతరము-స. భయము.
కాతాళము-తె. కోపము.
కాత్యాయని-స. 1. పార్వతి. 2. సగము వయసు
చెల్లి కావిచీరగట్టినవిధవ.
కాదంబము-స. 1. ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్లు
ఱెక్కలుగలహంస, కలహంస. 2. బాణము.
కాదంబరి-స. 1.ఆఁడుకోయిల. 2.గోరువంక. 3.
మద్యము. 4. సరస్వతి.

కాదంబిని-స. మేఘపంక్తి.
కాదాచిత్కము-స. ఒకానొకప్పుడు కలుగునది.
కాద్రవేయుఁడు-స. కద్రువకొడుకు, పాము.
కాన-తె. 1. కనుక. 2. సంబోధనార్థకము.(సామి
కాన.మొ.) వి. (కాననము) అడవి.
కాననము-స. 1. అడవి. 2. ఇల్లు.
కాననివాఁడు-తె. అంధుఁడు.
కానరానిచుక్క-తె. అభిజిన్నక్షత్రము.
కాని-తె. 1. వికల్పార్థకము. 2. వినార్థకము. వి.
(కాకిణి) వీసమున నాలవభాగము, మూఁడు
పైసలు.
కానిక-తె. ఉపహారము. రూ. కానుక, కాన్క.
కానిపించు-తె. కనఁబడు. రూ. కనిపించు,
కాన్పించు, కన్పించు.
కానీ-తె. కానిమ్ము. [వ్యాసుఁడు. 3.కర్ణుఁడు.
కానీనుఁడు-స. 1. కన్యకకుఁ బుట్టినవాఁడు. 2.
కాను-తె. నీళ్లకలియనిమజ్జిగ, మథితము.
కానుక-చూ. కానిక.
కానుగు-తె. కరంజవృక్షము.
కానుపు-తె. 1. ప్రసవము. 2. వీక్షణము.
కాపంతము-తె. కుక్కను గట్టు కొయ్య.
కాపథము-స. 1. నీటివట్టివేరు. 2. చెడుత్రోవ.
కాపరి-తె. (కాపు+అరి) రక్షకుఁడు.
కాపాడు-తె. (కాపు+ఆడు) రక్షించు.
కాపిశాయనము-స. కల్లు.
కాపు-తె. 1. కాయలుకాచుట. 2. రక్షించుట.
కాపుగడ-తె. రక్షణము. [భావము.
కాపేయము-స. 1. కృపణత్వము. 2. కపిస్వ
కామ-తె. 1. కాఁడ. 2.మగగుఱి. 3.చనుమొన.
కామంచి-వి.(కామంజిక)ఒకతెగగడ్డి.కత్తృణము.
కామంజిక.స. —పై.—
కామము-స. 1.కోరిక. 2.మోహము. 3.రేతస్సు.
4. డు. మన్మథుఁడు. సమా. కామధేనువు-
కోరినది పిదుకు వేల్పుటావు.—పాలుఁడు-బల
రాముఁడు.
కామనుఁడు-చూ. కమనుఁడు.
కామయిత-స. కాముకుఁడు.
కామాటము-తె. 1.బరువుమోయుపని. 2.గోడలు

కట్టుపని. సమా. కామాటి- కామాటము పని చేయువాఁడు. [రూ. కామెల.
కామాల-వి.(కామల) కన్నులుపచ్చనగురోగము.
కామి-స. 1. కాముకుఁడు. 2. జక్కవ. 3. పావురము.
కామిని-స. 1. ప్రియసంగమమం దధికేచ్ఛగల ఆఁడుది. 2. ఆఁడుది. 3. ఆఁడుపావురము. 4. పెంటిజక్కవ. 5. బదనిక.
కాముకి-స. సంభోగమందిచ్ఛగల ఆఁడుది.
కాముకుఁడు-స. ఇచ్ఛగలవాఁడు.
కామ్యము-స. కోరఁదగినది.
కాయ-తె. 1. చెట్టునఁగాచుఫలము. 2. కఠినవస్తు సంస్పర్శచే హస్తాదులందుఁగలుగుకాయ, కిణము. 3. జూదమందలి సారె. మొ. 4. వీణసొరకాయ. 5. నేత్రరోగము. సమా.—కంటి-కుబేరుఁడు. —కన్ను-కాయగాచినకన్ను.
కాయకము-తె. జీవనము.
కాయమానము-స. పందిరి.
కాయము-తె. బాలెంతకిచ్చు మందు.
స. శరీరము. 2. స్వభావము. సమా. కాయజలము-మూత్రము. —జుఁడు-మన్మథుఁడు.— స్థుఁడు- 1. కరణము. 2. పరమాత్ముఁడు.
కాయిక-స. నానాఁటివద్ధి.
కాయికము-స. శరీరసంబంధమైనది. రూ. కాయకము.
కాయిలా. హిం. ఆరోగ్యములేమి.
కాయు-తె. ఎండ, వెన్నెల మొదలగునవి ప్రకాశించు.
కాయువు-తె. అసురాగము. రూ. కాయ్వు.
కార-స. 1. చెఱ. 2. చెఱసాల.
కారకము-స. కారణముగలది, చేయునది. (ఇవి ఆఱు: కర్తృకారకము, కర్మకారకము, కరణకారకము, అపాదానకారకము, అధికరణకారకము.)
కారణము-స. 1. హేతువు. 2. పనిముట్టు.
కారము-వి. (క్షారము) 1. ఆఱురుచులలో నొకటి. 2. చవుడు. 3. నూలుతడుపు ఒకానొక ద్రవ్యము. 4. బిడ్డలకుఁబోయుమందు.
స. 1. కప్పము. 2. యత్నము.
కారయిత-స. చేయించువాఁడు.
కారాకూరము-తె. కిలఁగినది.
కారించు-తె. బాధించు. కృ. కాటియ. [పెండ్లాము
కారిక-స. 1. సూత్రాదివివరణశ్లోకము. 2. నట్టువుని
కారికము-తె. చలువచేయని క్రొత్తగుడ్డ.
కారిజము-వి. (కాలఖండము) కడుపులో నీరుతిత్తి క్రింద నుండు మాంసఖండము. రూ. కార్జము.
కాటియ-తె. యాతన.
కారు-తె. 1. అడవి. 2. నస. 3. చవుడు. 4. కాలము. 5. వానకాలము. 6. జ్యేష్ఠ మాసము మొదలు నాలుగేసి నెలలకాలము. 7. నలుపు. క్రి. కారుకొను-నల్లబాఱు. సమా. కారగ్గి - దావానలము. (ఇక్షే కారుచిచ్చు. మొ.) కారుకొమ్ము మెకము-దుప్పి. —పోతు-అడవిదున్న. కారూరు-అడవిలోనిపల్లె.
కాఱు-తె. 1. స్రవించు. 2. రాలు. 3. అజ్ఞానము. 4. కల్లు. 5. నీఱుకాఱు. 6. దట్టము. 7. అనృతవచనము. 8. పరుషవాక్కు. 9. వ్యర్థవాక్కులు. సమా. కాఱొడ్డెము- పరుషోక్తి. క్రి. కాఱుకొను-సందడించు. [కార్ఖానా.
కారుఖానా-హిం. పనిచేయుస్థలము, పట్టెడ. రూ.
కారుణికుఁడు-స. కరుణగలవాఁడు. [వాఁడు.
కారువు-స. 1. విశ్వకర్మ. 2. శిల్పి. 3. చేయు
కార్తస్వరము-స. బంగారు.
కార్తాంతికుఁడు-స. జోస్యుఁడు.
కార్తికము-స. ఎనిమిదవనెల. రూ. కార్తికకము.
కార్తికేయుఁడు-స. కుమారస్వామి. (వ్యు. కృత్తికల కొడుకు.) [నక్షత్రము.
కార్తె-వి. (కర్తరి) 1. కృత్తిక. 2. సూర్యుఁడుండు
కార్పటికుఁడు-స. 1. కోమటి. 2. తీర్థము మోసికొనిపోవు బాటసారి.
కార్పాసము-స. ప్రత్తి.
కార్ముకము-స. 1. విల్లు. 2. వెదురు. (వ్యు. కర్మకారునిచేఁజేయఁబడునది.)
కార్యము. స. 1. పని. 2. హేతువు. సమా. కార్యదర్శి- పని నిర్వహించువాఁడు. [కార్షికము.
కార్షాపణము-స. కర్ష మెత్తు వెండిటంకము. రూ.
కార్షుఁడు-స. దున్నుకొని బ్రదుకువాఁడు.
కాలము-స. 1. సమయము. 2. నలుపు. 3. చావు

సమా.కాలకంఠము-1.ఊరఁబిచ్చుక.2.కాటుక
పిట్ట.3.నెమలి.—కంఠిక-అలక్ష్మి, పెద్దమ్మ.—
కంఠుఁడు-1. శివుఁడు.2.యముఁడు. —కూట
ము-ఒకవిషము. —ఖండము - కారిజము.—
జ్ఞము-1. కోడి.2.కోయిల.3. డు. జోస్యుఁడు.
—ధర్మము-చావు. —పృష్ఠము-1.కర్ణునివిల్లు.
2.విల్లు. —శాకము-దఱిపేఁపచెట్టు. —సూత్ర
ము—ఇనుపతంతులు గల నరకము.
కాలకము-స. పుట్టుమచ్చ. [పు.5. చీఁకటి.6.కల్లు.
కాలిక-స.1.పార్వతి.2.ద్రౌపది.3. బొగ్గు. 4.నలు
కాలియ-తె. పిశాచము.
కాలీచి-స. న్యాయవిచారణస్థలము.
కాలీయము-స. కాలసంబంధమైనది.
కాలు-తె. 1. మండు. 2. పాదము. 3. పాతిక.
4. మంచపుకోడు. మొ. సమా. కాలరి-కాలి
బంటు, పదాతి. కాలిత్రోవ- ఒకఁడునడచిపోఁ
దగినత్రోవ, ఏకపది.—నడ-పాదచారము.—
పుట్టువు- శూద్రుఁడు, పాదజుఁడు.—బంటు-
పదాతి, కాలుమానిసి. కాలుడివియ-కాగడా.—
బలము-పదాతిసేన. —బోను-మృగములకాళ్లు
తగులుకొనునుంచుబోను.కాలుమడి-మూత్రము.
రూ.కాల్మడి.క్రి.కాలుమడుచు. క్రి.కాలుద్రవ్వ-
జగడమునకుపిలుచు.—ద్రొక్కు- 1.పెండ్లాడు.
2.కదియు.—పట్టు-కోడెలవట్టులునలఁచు.
కాలుఁడు-స. యముఁడు. [2.పరంపర.రూ.కాల్వ.
కాలువ-తె.1.నీరుపాఱుటకుత్రవ్వినమార్గము,కుల్య.
కాలుష్యము-స. కలుషసంబంధమైనది, కలఁక.
కాలేయము-స. కారిజము. [మైనది.
కాల్యము-స. 1. పేకువ. 2. కాలమునందుయోగ్య
కాల్వురు-తె. పదాతివర్గము.
కావడి-తె. (కవ+అడకము) నీళ్లు మొదలగునవి
మోచితెచ్చుటకై రెండు కొనలయందును ఉట్లమ
ర్చిన వెదురుబద్ద. క్రి. కావడించు.
కావరము-తె. క్రొవ్వు, మదము. క్రి. కావరించు.
కావరుఁడు-తె. దుర్మదుఁడు.
కావలము-తె. పాపము. (కావలుఁడు-పాపి)
కావలయు-తె. (కాఁ+వలయుఁ) 1. ఆవశ్యక
మగు. 2. అపేక్ష్యమగు. 3. అగు. రూ.
కావలెను. [డు. —బొట్టు-రక్షబొట్టు.
కావలి-తె. రక్షణము. సమా. —కాఁడు-రక్షకుఁ
కావా-హిం. గుండ్రముగా తిరుగుట.
కావారి-స. మొగిలియాకులతో నేర్పఱచినగొడుగు.
కావి-తె. 1. ఎఱుపు. 2. కాషాయవస్త్రము. సమా.
—తాలుపు-సన్న్యాసి. —ఱాయి- ఎఱ్ఱఱాయి.
కావించు-తె. కాఁజేయు, నెఱవేర్చు.
కావిరి-తె. నలుపు. సమా. —బొట్టు-కావలిబొట్టు.
కావు-తె.1.ఏడ్చుటలోనగువానియందగుధ్వని. 2.
పాఁతఱమున్నగువానిపై కప్పు.3.కావలిబొట్టు.
కావుట-తె. అగుట.
కావుత-చూ. కాత.
కావున-తె. హేత్వర్థకము. చూ. కాన.
కావ్యము-స. (వ్యు. కవిచే వ్రాయఁబడినది) గ్రం
థము. (వి. కబ్బము.) [కొడుకు.)
కావ్యుఁడు-స. శుక్రుఁడు. (వ్యు. కవి యను ఋషి
కాశము-స. ఱెల్లు. [దుంప. 3. ఒకదేశము.
కాశ్మీరము-స. 1. కుంకుమపూవు.2. మెట్టదామర
కాశ్యపి-స. 1. భూమి. (వ్యు. పరశురామునిచే
కశ్యపునకు యజ్ఞదక్షిణగా నీయఁబడినది) 2.
అనూరుఁడు. (వ్యు. కశ్యపునికొడుకు)
కాషాయము-స. కావివస్త్రము. [దిక్కు. 3. మేర.
కాష్ఠ-స. 1. పదునెనిమిది తెప్పపాట్ల కాలము. 2.
కాష్ఠము-స. కట్టె. (వి. కట్టె.)
కాస-తె. దట్టీ. రూ. కాసె, కాసియ. క్రి.కాసించు.
కాసము-స. దగ్గు.
కాసరము-స. దున్న. (వ్యు. ఉదకమును పొందు
నది, గొప్పశరీరముచే మందముగ నడచునది.)
కాసా-హిం. దాసీపుత్రుఁడు. [యునది)
కాసారము-స. కొలఁకు. (వ్యు. జలముగలది,మో
కాసీసము-స. మయిలుతుత్తము.
కాసు-తె. 1.దుగ్గానిలో నాలవభాగము. 2.ధనము.
కాసె-తె. 1. ఱాయితొలుచుపని. 2. కాస. సమా.
కాసెఁడు-ఱాతిపనివాఁడు. కాసెయులి - ఱాతిని
తొలుచు ఉలి. [శిక.2.కోడి.3.నద్దు.
కాహళము-స.1.ఊఁదెడుకొమ్ము.రూ.కాహళి, కా
కాళంజి-వి.(కలాచి) తమ్మపడిగము. [త్సరము.
కాళయుక్తి-స. అఱువదింట ఏఁబదిరెండవసంవ

కాళి-స. 1.పార్వతి.2.బొగ్గు.రూ.కాళిక. [నది.
కాళింగము-స. 1.ఏనుఁగు.2.కళింగదేశమునఁబుట్టి
కాళిందీ-స. యమునానది. సమా. కాళిందీభేదనుఁ
డు- బలరాముఁడు.
కాళియ-వి.(కాహళి)ఊఁదెడుకొమ్ము. రూ.కాళె.

కి

కి-తె. షష్ఠీవిభక్తియందు వచ్చు ప్రత్యయము.
కింక-తె. 1. కోపము. రూ. కినుక. 2. పశ్వా
దులకు వచ్చు ఒకరోగము.
కింకరుఁడు-స. పరిచారకుఁడు. (వ్యు.ఏమిచేయుదు
నని యడుగువాఁడు, దేనినైనను చేయువాఁడు.)
కింకిణి-స. 1. గజ్జె. 2. చిఱుగంట. (వ్యు. కొద్ది
గా శబ్దించునది) [కింకిరాటము.
కింకిరాతము-స. 1. కోయిల. 2. చిలుక. రూ.
కింకిరాతుఁడు-స.మన్మథుఁడు. రూ. కింకిరాటుఁడు.
కింకిరి-తె. 1. కోపము. 2. రోఁత.
కింగిరి-తె. అల్పము.
కించ-తె. వ్యాకులము.
కించిత్తు-స. ఇంచుక. (వి. కొంచెము)
కించు-తె. అల్పుఁడు. రూ. క్రించు.
కింజల్కము-స. అకరువు. [బ్రదుకువాఁడు.)
కింపచానుఁడు-స. లోభి. (వ్యు. ఇంచుకవంటచే
కింపాకుఁడు-స.మూఢుఁడు. [గల ఒకతెగ దేవత.
కింపురుషుఁడు-స. అశ్వశరీరమును నరముఖమును
కింవదంతి-స. వానుడి. [యముచేయువాఁడు.
కింవరాటకుఁడు-సం. ఆయమునకు మితిమీఱి వ్య
కింశుకము-స. మోదుగుచెట్టు.
కికకిక-తె. నవ్వుటయందగుధ్వని. రూ. కికాకిక.
కికురు / కిక్కురు } తె. వంచన. క్రి. కికురించు, కిక్కు
రించు. కృ. కికురింత, కిక్కురింత.
కిక్కెన-తె. మిక్కిలి కదియిక.
కిగ్గాడి-తె. అంబేద.
కిచిడీ-హిం. చిత్రాన్నము,
కిటి-స. పంది. (వ్యు. ఇచ్చకొలఁది చరించునది.)
కిటికీ-హిం. గవాక్షము, దిడ్డి.
కిటుకు-తె. 1. కపటము. 2. మర్మము.
కిట్టు-తె.1.సమీపించు.2.సరిపడు. 3. బిగించుటకై
వేయుదారముసమా.కిట్టికోల-చేతివ్రేళ్లనునలఁపు
టకై జంటగాఁగట్టినవెదురుకోల. [కాచెడుకాయ.
కిణము-స. కఠినవస్తుస్పర్శముచే హస్తాదులందు
కిత-తె. కళ్లమున దేవతార్పణముగా మొదటపోయు
మూఁడు దోసిళ్లు.
కితవము-స. వంచనము.
కితవుఁడు-స. 1. జూదరి. 2. మోసగాఁడు.
కిత్తనార-హిం. చాఁగనార. [నారబట్ట.
కిత్తాను-హిం. 1.చాఁగ,కలబంద. 2. ఒకవిధమైన
కిత్తలి-తె. నారింజ. (వాడుకలో కిచ్చిలి)
కిత్తి-వి. (కృత్తి) అగ్ని.
కిదుకు-తె. బిడ్డలు నిద్రలేచునపుడాలస్యముచేఁగాని
ఏదేనికావలసికాని మూలుగు.
కినియు-తె. 1. కోపించు. 2. సమీపించు. కృ.
కినుక, కిన్క, కినుపు. [వీణ. (వి. కిన్నెర)
కిన్నర-స. మూఁడుసొరకాయలపై దండె అమర్చిన
కిన్నరుఁడు-స. అశ్వముఖమును నరశరీరమునుగల
ఒకతెగ దేవత. సమా.కిన్నరేశుఁడు-కుబేరుఁడు.
కిన్నెర-చూ. కిన్నర.
కిముడు-తె. అల్పము.
కిమ్మీరము-స. చిత్రవర్ణము.
కియ్య-తె. (క్రింది+య) యావడి.
కిరణము-స. వెలుఁగు, మయూఖము. [త్రవ్వునది)
కిరము-స.పంది.రూ.కిరి.(వ్యు. ముఖముచే భూమిని
కిరాటుఁడు-స. కోమటి.
కిరాతుఁడు-స. 1. బోయ. 2. పొట్టివాఁడు.
కిరీటము-స. రాజుధరించు శిరోలంకారము.
కిరీటి-స. 1. అర్జునుఁడు. (వ్యు. ఇంద్రదత్తమైన
కిరీటము కలవాఁడు) 2. కోడి.
కిరీటిపచ్చ-తె. మరకతము.
కిఱుకు-తె. త్రిప్పు. రూ. క్రిక్కు.
కిఱుఁజెప్పు-తె. నడచునపుడుకిఱ్ఱుమనిశబ్దించు కాలి
జోడు. రూ.కిఱ్ఱుఁజెప్పు. (ఇట్లేకిఱ్ఱుమెట్టుమొ.)
కిఱుదు-తె. హీనము. రూ. క్రిందు.
కిరుదెస-తె. రొండిలోని వాతరోగము.
కిరుసు-తె. ఇరుప్రక్కలవాదరగలకత్తి.
కిలకొట్టు-తె. మ్రోఁగు.

కిలాతము-తె. గుల్మము.　[కీలారి-గొల్లఁడు)
కిలారము-తె.పసులమంద.రూ.కీలారము.(కిలారి,
కిలారించు-తె. కిలకిలమని శబ్దించు.
కిలాసము-స. సిబ్బెము.
కిలికించితము-స. రోషాశ్రుహర్షభీత్యాదుల సంకర రూపమగు స్త్రీయొక్క శృంగారచేష్ట. రూ. కిలకించితము.
కిల్బిషము-స. 1.పాపము.2.తప్పు.3.చెడువిషము.
కిల్లాకు-తె. చీటి.
కివ్వ-తె. మడియు.
కిశోరము-స. 1. బిడ్డ. 2. గుఱ్ఱపుపిల్ల. [వాఁడు.
కిశోరుఁడు-స.1.సూర్యుఁడు. 2. యౌవనావస్థ కల
కిష్కువు-స. 1. జేన. 2. మూర. 3. ముంజేయి.
కిసమిస-తె. వెత. [దోషము. 2. కోపవికారము.
కిసరు-తె. 1. అంటుసోఁకుటచే బిడ్డలకుఁగలుగు
కిసలము-స. చిగురు. రూ. కిసలయము.
కిస్తీ-హిం. వంతుచొప్పున చెల్లించు సర్కారుసిస్తు.

కీ

కీఁచు-తె. హీనస్వరము. సమా. —బిల్ల- అదిమినపుడు కీఁచుమను తలగడ.
కీకటము-స. గుల్మము.
కీకటుఁడు-స. 1. పిసినిగొట్టు. 2. పేద.
కీకసము-స. 1. ఎముక. 2. నులిపురుగు.
కీచకము-స. గాలితాఁకున మ్రోఁగెడి వెదురు.
కీటకము-స. పురుగు. రూ. కీటము.
కీటమణి-స. మిడుఁగుఱుఁబురుగు.　[పొడవు.
కీటు-తె. గోడపెట్టునపుడు ఒక తడవ పెట్టెడుమట్టి
కీడు-తె. 1. అశుభము. 2. తప్పు. 3. దోషము. 4. పాపము. 5. అపకారము. 6. అధమము. క్రి. కీడుపడు-తక్కువపడు. రూ. కీడ్పడు. కృ. కీడుపాటు, కీడ్పాటు.
కీత-తె. తక్కువ, నికృష్టము.
కీదృశము-స. ఎటువంటిది.
కీనాశుఁడు-స. 1. యముఁడు. 2. రాక్షసుఁడు. 3. పిసినిగొట్టు. 4. పేద.　[హించునది.)
కీరము-స. చిలుక. (వ్యు. కీయను శబ్దమును గ్ర
కీరితి-వి. (కీర్తి) యశము, పేరు.
కీర్ణము-స. 1. కప్పఁబడినది. 2. చెదరినది.
కీర్తనము-స. స్తుతి. క్రి. కీర్తించు.
కీర్తనీయము-స. పొగడఁదగినది.　[అడుసు.
కీర్తి-స. 1. యశము. 2. విరివి. 3. తేట. 4.
కీలక-స.అఱువదింటనలుబదిరెండవసంవత్సరము.
కీలకము-తె. మర్మము, కిటుకు. సమా. కీలరి-కీలెఱిఁగినవాఁడు. స. పసులఁగట్టుగూటము.[ము
కీల-స.1.మేకు.2.మంట.3.మోఁచేయి. రూ. కీల
కీలారము-చూ. కిలారము.
కీలాలము-స. 1. నెత్తురు. 2. నీళ్లు.
కీలి-స. అగ్ని.
కీలించు-స. తగిలించు.
కీలితము-స. కట్టఁబడినది.
కీలు-తె. 1. మఱ. 2. కట్టెలకుఁబూసెడి నల్లని చమురు. 3. మర్మము. 4. ఉపాయము. సమా. —కాఁడు-సూత్రధారి. —గంటు-జాఱుగా ముడిచినకొప్పు. —బొమ్మ-ఎట్లాడించిన నట్లాడు వాఁడు, బొమ్మ.
కీలుకొను-తె. 1.తగులు. 2.నాటు. రూ. కీలుపడు.
కీశము-స. కోఁతి.
కీస-తె. కొంచెము, అల్పము.　[అల్పము.
కీసర-తె. 1. తిత్తిలోనగువాని లోపలిపొర. 2.

కు

కు-తె. షష్ఠీవిభక్తియందు వచ్చు ప్రత్యయము. స. 1. భూమి. (దీనికి వ్యస్తముగా ప్రయోగము లేదు) సమా. కువలయము-1.భూమి.2.కలువ. కుతలము-భూమి. కుధరము-కొండ. కుభృత్తు-1. రాజు. 2. కొండ. కుత్సితశబ్దమునకు సమాసమందువచ్చు ఆదేశము: కుజనుఁడు,కుతర్కము మొ.
కుంక-తె. బాలవిధవ, రండ.
కుంకటి-తె. 1. జుట్టు.2. పిల్లజుట్టు.3.ప్రధానము. రూ. కూఁకటి. సమా. —వేరు- మొదటివేరు.
కుంకుడు-తె. 1. ఫేనిలవృక్షము. 2. ప్రధానము రూ. కూఁకుడు.
కుంకుమము-స. 1. కుంకుమపువ్వు, అగ్నిశిఖము. 2. నుదుటఁబెట్టుకొను రాగద్రవ్యము.

కుంకుమ-వి. (కుంకుమము) నుదుటధరించు ఎఱ్ఱని చూర్ణము.సమా.—పూవు-ఒకసుగంధద్రవ్యము.
కుంచము-వి.(కుంచి)నాలుగుముంతలపరిమాణము.
కుంచిక-స. కుంచము.
కుంచిక-స. 1.లోగడియతీసెడువంకరఇనుపకమ్మి,
కుంచెకోల. 2. చిత్రములువ్రాయు తూలిక.
కుంచియ-స. వంకరైనది.
వి. (కుంచిక) 1. కుచ్చు. 2. చిత్రములు వ్రాయు తూలిక. 3. చామరము. 4. కుచ్చెుబు డిసవస్త్రము. రూ. కుంచె, కుచ్చె. సమా. కుంచెకోల- కుంచిక.
కుంచు-తె. క్రుంగఁజేయు, కుదించు.
కుంజము-స. 1.పొదరిల్లు. 2.ఏనుఁగుకటుమరలు. 3. ఏనుఁగుకొమ్ము.
కుంజరము-స. 1. ఏనుఁగు. (వ్యు. కుంజములు కలది) 2. పెంద్రుక.
కుంట-వి. (కుండము) 1. కొలను. 2. పల్లము. 3. ఎకరాలో పదునైదవభాగము. రూ. గుంట.
కుంటి-తె. 1. కాలువిఱిగినవాఁడు, ఖంజుఁడు. 2. పుట్టుకతో కాలు చెడినవాఁడు, పంగువు. సమా. —గాను- శనిగ్రహము.
కుంటు-తె. నేల చక్కఁగా కాలుమోపక నడచు.
కుంటుపడు-తె. 1. కుంటు. 2. చెడు. 3. తగ్గు.
కుంటుపిచ్చుక-తె. కాలులేనివాఁడు. రూ. పిచ్చుక కుంటు.
కుంటెన-వి. (కుట్టనిక) తార్చువాఁడు.రూ.కుంటెనకాఁడు, కుంటెనీఁడు. స్త్రీ. కుంటెనకత్తె.
కుంఠితము-స. మొక్కవోయినది.
కుండ-తె. 1. ఇరుసుతగిలించు బండికంటినడిమి గుబ్బ. 2.ఏనుఁగుకుంభస్థలము. వి. 3.(కుండము) మట్టిపాత్ర. సమా. —గోఁకరి-1.వంటలవాఁడు. 2. పాత్రలు తోమువాఁడు.—మార్చు- చెలియలినిచ్చి బావచెలియలిని పెండ్లాడు. కృ. కుండమార్పు.
కుండము-స. 1. కుండ. 2. గుడిలోని గుంట. 3. నిప్పుగుంట. 4. కొండ.
కుండలము-స. 1. బ. పోఁగులు. 2. గుండ్రన.
కుండలి-స. 1. మండలాకారనృత్యము, గొండ్లి. 2. పాము. 3.నెమలి. 4. పోఁగులుగలవాఁడు.
కుండలించు-స. 1. సున్నచుట్టు. 2. పదమునకుఁ గాని, వాక్యమునకుఁగాని యిరుప్రక్కల వంపుగీఁతలువేయు, బ్రాకెట్టు.
కుండలీకరణము-స. కుండలించుట.
కుండి-స. కమండలువు. రూ. కుండిక.
కుండుఁడు-స. మగఁడుండఁగా ఱంకుమగనికిఁ బుట్టిన కొడుకు.
కుంతము-స. ఈఁటె.
కుంతలము-స. 1. వెండ్రుక. 2. ఒకదేశము.
కుందకము-తె. 1. అభ్యంతరము. 2. లోపము.
కుందనము-తె. అపరంజి.
కుందము-స. 1. మొల్ల. 2. ఒకనిధి.
కుంది-తె.ఱాయిలోనగువానిచే చేయఁబడిన కుదురు. రూ. కుందియన, కుందెన.
కుందు-తె. 1. క్రుంగు. 2. తగ్గు. 3. దుఃఖించు. 4. ఒంటికాలితో నడచు. కృ. 5. దుఃఖము. 6. తక్కువ.
కుందుఁడు-స. విష్ణువు.
కుందెన-తె. 1. చూ. కుంది. 2. ఱోటిగుంట.
కుందెలు-తె. చెవులపోతు, శశము. రూ. కుందేలు. సమా. కుందేటికొమ్ము- 1. ఒక తెగగడ్డ. 2. శూన్యము. [హసంతి.
కుంపటి-తె.(కుమ్ము+పడిగము)నిప్పుంచుపాత్ర,
కుంపె-తె. తాంబూలపాత్రము. రూ. కంపె.
కుంపెరుగు-తె. (కుండ+పెరుగు) అడుగు పెరుగు, ద్రప్పము.
కుంభకము-స. ఊపిరిబిగఁబట్టుట. క్రి. కుంభించు.
కుంభము-స. 1.కుండ.2.ఏనుఁగునెత్తిమీఁదిగుబ్బ. 3. పదునొకండవరాశి. సమా. కుంభకారుఁడు- కుమ్మరి.—సంభవుఁడు- 1. అగస్త్యుఁడు. 2. ద్రోణుఁడు. కుంభాభిషేకము- క్రొత్తగా గుడి కట్టించి ప్రతిష్ఠించిన విగ్రహమునకు కుంభము దుదకమునించి మంత్రపూతమైన యాయుదకముచే చేయించు స్నానము.
కుంభి-స.(కుంభము+ఇ) 1.కుమ్మరి. 2.ఏనుఁగు.
కుంభిని-స. భూమి.
కుంభీనసము-స. విషజ్వాలలు గ్రక్కు పాము.

కుంభీరము-స. మొసలి.(వ్యు.ఏనుఁగును లాగునది)
కుకుందరము-స. పిఱ్ఱఁదుమీఁదిగుంట.
కుకూలము-స. 1. వసినాటినగుంట. 2. కుమ్మ.
కుక్క-వి. (కుర్కురము) 1. శునకము. 2. అల్పము, నీచము. సమా.—గొడుగు- పుట్టగొడుగు.—తొళసి- ఒకతెగతులసి. —మూతిపిందె- కాపుడుగునపుడు పుట్టెడువికారపుపిందె.
కుక్కి-తె.(క్రుక్క+ఇ) 1.పల్లము. 2.లోఁతు. సమా.—మంచము- త్రాళ్లుసడలి పల్లముపడిన మంచము. [4. మిడుఁగుఱులు.
కుక్కుటము-స. 1. కోడి. 2.కపటము.3.కుక్క.
కుక్కురము-స. కుక్క. రూ. కుర్కురము. (వ్యు. ఎముకలుమున్నగువానిని దెచ్చుకొనునది.)
కుక్షి-స. కడుపు. సమా.కుక్షింభరి- తనపొట్టను నిండించుకొనువాఁడు, ఉదరంభరి.
కుచము-స. స్తనము. [బొంత.
కుచ్చలిగంత,—బొంత-తె. సన్యాసులు ధరించు
కుచ్చు-వి. (గుచ్ఛము) 1.పట్టులోనగువానికుచ్చు. 2. ఏదేనిచేర్చికట్టినది. సమా.కుచ్చులమెకము- జడలబత్తె, చమరీమృగము.
కుచ్చె-వి. వస్త్రపుమడత. చూ. కుంచె.
గనగన-తె.తపించుటయందును మండుటయందును నగు అనుకరణము.
గనప-తె. పెద్ద.
గనయము-తె. 1. పోకముడి. 2. వింటికొప్పు.

గని-వి. (ఖని) 1. లోహాదులు పుట్టు చోటు. 2. బిలము.
గనిమ-తె. మడికి చుట్టు నేర్పఱచిన చిన్న కట్ట.
గనియ-తె. ఉనుక. రూ. గనె.
గనీబు-హిం. ఒఱ.
గనుపు-చూ. కనుపు. [గన్నేరు.
గన్నెరు-తె. కరవీరము అను పూఁజెట్టు. రూ.
గబీలు-తె. 1. ఉన్నట్టుండి. 2. ఉలికిపాటు.
గబ్బాటు-తె. 1. కలఁత. 2. వెలతక్కువైనది.
గబ్బి-తె. గర్వముగలవాఁడు. [గబ్బిలాయి.
గబ్బిడాయి-తె. తైలపాయిక. రూ. గబ్బిలము,
గబ్బిలి-తె. పిడికిలి.
గబ్బు-తె. 1. (మసుపు) వాసన. 2.(ఇప్పుడు) దుర్గంధము. 3. గర్వము. 4. మదము. సమా. —చీఁకటి-గాఢాంధకారము.—చెంప మెకము - ఏనుఁగు.
గభస్తి-స. 1. అగ్నిభార్య. 2. సూర్యకిరణము. 3. సూర్యుఁడు.
గభీరము-చూ. గంభీరము.
గభీరిమ-చూ. గంభీరిమ.
గమకము-తె. 1. యత్నము. క్రి. గమకించు. 2. అధికము. 3. మనోజ్ఞము.
స. సంగీతమందు స్వరవిన్యాసము.
గమగమ-తె. ఇంపైన వాసనయందగు ననుకరణము. క్రి. గమగమించు-గమాయించు.
గమనము-స. 1. పోక.2.ప్రయాణము. 3.తలఁపు. క్రి. గమనించు-1. పోవు. 2. తలఁచు.
గమనిక-తె. విధము.
స. నడపుట.
గమము-స. 1. పోక. 2. ప్రయాణము.3.త్రోవ. క్రి. గమించు-పోవు. రూ. గమియించు.
గమి-తె. 1. సమూహము. 2. తఱచు. సమా. —కత్తె-అంతఃపురమునందు కావలియుండునది. —కాఁడు-1. అధికారి. 2. సేనాపతి. క్రి. గమికొను-గుంపువడు.
గమ్మ-తె. వాసనకొట్టుటయందగు ననుకరణము.
గమ్యము-స.పొందఁదగినది.సమా. గమ్యస్థానము-చేరఁదగినచోటు, సంకేతస్థలము.
గయాళము-తె. ధిక్కారపుమాట. రూ. గయ్యాళము. క్రి. గయాళించు, గయ్యాళించు.
గయాళి-తె. (గయాళము+ఇ) ధిక్కరించి మాటాడునది. రూ. గయ్యాళి.
గర-తె. గద్ద, ముద్ద. క్రి. గరకట్టు, గరకొను, గరవడు-ముద్దకట్టు.
గరగ-వి. (కరక) 1. నీరుత్రాగుట కుపయోగించు చిన్నపాత్రము. 2. చిన్నకుండ. సమా. గరగడ-(గరగ+గడ) లశిగ.
గరగర-తె. నిర్మలము.(గరగరిక.1.నైర్మల్యము. 2. అందము)
గఱగఱ-తె. నమలుటయందగుధ్వని.క్రి.గఱగఱలాడు, గఱగఱ మ్రోఁగు.
గఱగొఱ-తె. తక్కువ.
గరము-స. విషము. రూ. గరళము.
గరాసు-వి. (కర్కశుఁడు) దుష్టుఁడు.
గఱి-వి. (గరుత్) 1. ఱెక్క. 2. బాణపుఱెక్క.
గరిఁటె-తె. ఇనుములోఁగాని ఇత్తడితోఁగాని చేసిన తెడ్డు. రూ. గంటె.
గఱిక-తె. ఒకతెగ తీఁగకసవు, దూర్వ. సమా. —చెక్క-పచ్చికతోడిమట్టిపెల్ల, కరుడు.—చిప్ప-ముత్తెపుఁజిప్ప.
గరిడి-తె. 1. సాము.2.సాముకూటము. 3.చోటు. 4. సమీపము.సమా.—ముచ్చు-మంచివానివలెఁజేరి సమయము చూచి దొంగిలించువాఁడు.
గరిడియ-వి. (కరండిక) బుట్ట.
గరిత-వి. (గృహస్థ) 1. ఇల్లాలు. 2. పతివ్రత.
గరిమ-స. గొప్పతనము. రూ. గరిమము.
గరిమిడికొక్కు-తె. పందికొక్కు.
గరివించు-వి. గర్వించు.
గరిష్ఠము-స. మిక్కిలి గురువైనది.
గరిసె-తె. 1. ధాన్యముంచుకొట్టు. 2. పదిపుట్లు. సమా. —బావి-మెల్లెలతోనల్లిన బొట్టలుదించిన బావి.
గరు-తె. రోమాంచము. సమా.—పాటు - గగుర్పొడుపు. క్రి. గరుపాఱు.
గఱుకు-తె. కొడవలిలోనగువాని కక్కు, కఱకు.

గరుటామంతుఁడు-వి. (గరుత్మంతుఁడు) పక్షిరాజు. రూ. గరుటాలమంతుఁడు. [విష్ణువు.
గరుడి-వి. (గరుడుఁడు) పక్షిరాజు. సమా. —రౌతు-
గరుడుఁడు-స. గరుత్మంతుఁడు. సమా. గరుడ గంబము-కోవెలలోనుంచు దీపస్తంభము. —ధ్వజుఁడు-విష్ణువు. —పచ్చ-మరకతము. గరుడాగ్రజుఁడు-అనూరుఁడు.
గరుత్తు-స. ఱెక్క. సమా. గరుత్మంతము-పక్షి. గరుత్మంతుఁడు-గరుడుఁడు. [గరువు, గరుసు.
గరుము-తె. గులకఱాలచే గట్టిమైనది (నేల). రూ.
గఱువ-తె. పెద్ద.
గరువము-వి. (గర్వము) 1. అహంభావము. 2. విరివి. (గౌరవము) మర్యాద. రూ. గారవము.
గరువు-తె. 1. చెంప. 2. గరుము.
గరుసు-తె. 1. మేర. 2. తోలు. 3. గరుము.
గర్జ-స. 1. మేఘధ్వని. 2. సింహనాదము.
గర్జనము-స. 1. మేఘధ్వని. 2. కోపము. క్రి. గర్జించు.
గర్జితము-స. 1. మేఘధ్వని. 2. మదపుటేనుఁగు.
గర్తము-స. 1. పల్లము. 2. పిఱుఁదులమీఁదిగుంత.
గర్దభము-స. 1. తెల్లకలువ. 2. గాడిద. (వ్యు. శబ్దించునది.) [పూసరము.
గర్భకము-స. వెండ్రుకలలోపల ముడుచుకొన్న
గర్భము-స. 1. కడుపు. 2. కడుపులోనిపిండము. 3. బిడ్డ. 4. ఒకతెగ కవిత్వము. సమా. గర్భాగారము-లోపలిగది. గర్భాశయము-మావి.
గర్భిణి-స. చూలాలు, అంతర్వత్ని.
గర్వము-స. 1. అహంకారము. 2. మదము. (వి. గరువము) క్రి. గర్వించు.
గర్వి-స. గర్వము గలవాఁడు.
గర్వితుఁడు-స. గర్వించినవాఁడు.
గర్హణము-స. నింద. క్రి. గర్హించు. [వాఁడు.
గర్హ్యుఁడు-స. 1. అధముఁడు. 2. నిందింపఁదగిన
గలఁతియ-వి. (గళంతిక) గిండిచెంబు. [ధ్వని.
గలగల-తె. కదలుట, రాలుట, మ్రోయుటయందగు
గలతరించు-తె. జల్లుమను, జలదరించు.
గలబ-హిం. కలకలము.
గలిబిలి-తె. సందడి.
గల్లి-తె. 1. పొల్లు. 2. మాదిగతో లూరవేయుచట్టి.
గల్లము-స. చెక్కిలి.
గల్లు-తె. భూషణములు మ్రోఁగుటయందగుధ్వని.
గవఁకు-తె. దుర్గపురద్వారము. రూ. గవను.
గవయము-స. గురుపోతు.
గవరన-వి. (గౌరము) కొద్దిపాటి ఎఱుపు.
గవాక్షము-స. కిటికీ (వ్యు. కిరణవ్యాపారముగలది.)
గవి-తె. 1. గుహ. 2. పల్లము. స. ఆవు.
గవుండ్లు-తె. కల్లుగీచి జీవించు ఒక జాతి.
గవేషణ-స. వెదకుట. క్రి. గవేషించు.
గవ్యము-స. ఆవుపాలు లోనగునది. (పంచగవ్యములు: పాలు, పెరుగు, నేయి, పంచితము, పేఁడ)
గవ్యూతి-స. రెండుకోసుల కొలఁది. [వెలిగారము.
గవ్వ-తె. చిన్నజాతిశంఖము. సమా. —చౌకము-
గశికము-స. గసి.
గస-తె. ఉబ్బసము. [ఒక తెగ తెల్లగింజల చెట్టు.
గసగస-వి. (ఖస్ఖసము) కూరల కుపయోగించు
గసి-తె. 1. మేకు. 2. అడుగున నిలిచిన మురికి.
గసిక-తె. 1. త్రవ్వుటకనువుగా చెక్కినకొయ్య. 2. సలాక. 3. బాణము.
గసిబిసి-తె. గజిబిజి.
గస్తు-హిం. రక్షకభటులు ఊరుతిరిగి కాచు కావలి.
గహనము-స. 1. అడవి. 2. గుహ. 3. దుఃఖము. 4. ఎఱుఁగరానిది. 5. చొరరానిది.
గహ్వరము-స. 1. అడవి. 2. గుహ. 3. పొదరిల్లు.
గహ్వరి-స. భూమి.
గళంతిక-స. గిండిచెంబు. (వి. గలఁతియ)
గళనము-స. జాఱుట. [ల. —శుండిక-చిఱునాలుక.
గళము-స. కుత్తుక. సమా. గళగండము-గండమా
గళితము-స. జాఱినది.
గళ్ల-చూ. కళ్ల.
గళ్లెము-తె. పాలమీఁగడవంటి లేఁతకొబ్బెర.

గా

గాంగుఁడు-స. 1. కుమారస్వామి. 2. భీష్ముఁడు రూ. గాంగేయుఁడు.

గాంగేయము-స. బంగారు. [గాండీవము.
గాండివము-స. 1. అర్జునుని విల్లు. 2. విల్లు. రూ.
గాండివి-స. అర్జునుఁడు. రూ. గాండీవి.
గాండ్రించు-తె. (మొగము) ఉబ్బు. [జాతి.
గాండ్ల-తె. నూనెయాడి అమ్ముకొని జీవించు ఒక
గాంధర్వము-స. 1. కన్యావరులు పరస్పరేచ్ఛచే
చేసికొను వివాహము. 2. దినమునందు ఏడవ
భాగము. [2. సిందూరము. 3. ఒకదేశము.
గాంధారము-స. 1. సప్తస్వరములలో మూఁడవది.
గాంధారి-స. 1. గంజాయి.2.ధృతరాష్ట్రునిభార్య.
గాంభీర్యము-స. గంభీరభావము.
గాఁడి-స.1.నిడుపుగా ఏర్పఱచినపల్లము.2.పసులఁ
గట్టుచోట కసవు వేయుటకు పలకలు లోనగు
వానితో నేర్పఱచినచోటు. 3. పసులు నీరు
త్రాగుటకు జాతితోఁగట్టిన తొట్టి.
గాఁడు-తె. కామమదము.
గాగర-హిం. పావడ. రూ. గాగరా.
గాజు-వి. (కాచము) 1. ఒక దినుసు మన్ను.
2. ఆమన్నుతో చేసిన వలయము. సమా.
గాజుప్పు-ఒకదినుసు ఉప్పు. గాజులవాఁడు-
గాజులమ్మ బలిజ. క్రి. గాజువాఱు-కాంతి
హీనమగు. [బొట్టు. రూ. గాదె.
గాజె-తె. మట్టియొఱలచే నేర్పఱచిన ధాన్యపు
గాటము-వి. (గాఢము) అధికము.
గాటు-వి. (కటువు) కారము.
గాడి-హిం. బండి. రూ. గాడీ.
గాడిద-తె. ఖరము, గాలిగాఁడు. రూ. గాడ్ద.
సమా. —కాళ్లవాఁడు- ముట్టుమోఁకాళ్లవాఁడు,
సంజ్ఞావు. —పులి - దుమ్ములగొండి, కొర్నవ
గండు.
గాడుపు-తె. గాలి. రూ. గాడ్పు. సమా. —చూలి-
1. హనుమ. 2. భీముఁడు. (ఇశ్లే గాడుపు
పట్టి, —కొడుకు మొ.) —మేపరి-సర్పము,
పవనాశనము. —సంగడీఁడు-అగ్ని, వాయు
సఖుఁడు.
గాఢము-స. పెల్లు. (వి. గాటము)
గాణ-వి. (గాయన) 1.పాటకాఁడు.రూ.గాణుఁడు.
2. పాటకత్తె. రూ. గాణీ.
గాణిక్యము-స. గణికల సమూహము.
గాణేయము-స. గణనీయము.
గాత-వి. (ఘాతము) దెబ్బ.
స. పాటకాఁడు. [ఏర్పడు పల్లము.
గాతము-వి. (ఘాతము) గడ్డపాఱతో పొడువఁగా
గాతి-తె. తిండి.
గాతుకలఁగు-తె. భేదిల్లు.
గాత్రము-తె. స్థూలము.
స. 1. శరీరము. 2. అవయవము.
గాథ-స. 1. చరిత్రము. 2. పద్యము. 3. పాట.
4. చక్కపఱుపఁబడని భాష.
గాద-తె. చెమటకాయల తఱుచు.
గాదము-తె. 1. పైరులోనికసవు,కలుపు. 2.ఆకు.
గాదిలి-తె. ప్రేమము, ముద్దు.
గాదె-చూ. గాజె.
గాధము-స. 1. మిట్ట. 2. కోరిక.
గాధేయుఁడు-స. విశ్వామిత్రుఁడు (గాధికొడుకు).
గానము-స. పాట.
గానుఁగ-తె. నూనెదీసెడి యంత్రము, పరంజము.
గాబు-తె. కొప్పెర.
గామిడి-వి. (గ్రామణి) శ్రేష్ఠుఁడు.
గాము-వి. (గ్రహము) 1. సూర్యాదిగ్రహము.
2.పిశాచము.సమా. గాములఱేఁడు-సూర్యుఁడు.
గాయకము-తె. మర్మము.
గాయకుఁడు-వి. (గ్రాహకుఁడు) గ్రహణశక్తి
కలవాఁడు. స. పాటపాడువాఁడు.
గాయత్రి-స. సంధ్యావందన మంత్రము.
గాయని-స. పాటకత్తె. (పుం. గాయనుఁడు)
గాయము-తె. కత్తిలోనగువాని దెబ్బ, క్షతి.
గార-తె. 1. ఇసుకచేర్చి దంచిన సున్నము.2.ఒక
మణిదోషము. 3. పంటిపై గట్టిపడిన పాఁచి.
గారడము-వి. (గారుడము) 1. విషమంత్రము.
2. మాయ. సమా. గారడి-(గారడము+ఇ)
పాములవాఁడు. రూ. గారడీఁడు.
గారము-వి. (గౌరవము) 1. గొప్పతనము.
2. ప్రేమము. రూ. గారవము, గారాబము,
గారాబు, గారాము. క్రి. గారవించు, గారవిల్లు.
గారు-తె. కాఁడుప్రత్యయ బహువచనరూపము.

పూజ్యార్థమున వచ్చునది.
గారుడము-స. 1. విషమంత్రము. 2. గరుడపచ్చ.
గారుడికుఁడు-స. పాములవాఁడు.
గారుత్మతము-స. పచ్చ, మరకతము.
గారె-తె. మినుపపప్పువడ.
గార్ధభము-స. గాడిద. రూ. గర్దభము.
గార్హస్థ్యము-స. గృహస్థ ధర్మము.
గాలము-తె.చేఁపలనుబట్టు సన్నని వంపుగలకొక్కి, బడిశము. రూ. గాలాము. సమా. గాలకాఁడు-గాలముతో చేఁపలఁబట్టువాఁడు.
గాలి-తె. 1. వాయువు. 2. మృగముల దేహ వాసన. 3. పిశాచము. సమా. —గాఁడు-గాడిద. — గుడి - సూర్యచంద్రులకు చుట్టు నేర్పడు మండలము, పరివేషము. —చూలి-1. అగ్ని. 2. హనుమ. 3. భీముఁడు. (ఇట్లే గాలికొడుకు మొ.) —తిండి-సర్పము. (ఇట్లే గాలిమేపరి మొ.) —నెచ్చెలి-అగ్ని, వాయుసఖుఁడు. —పంట-నిర్ణయము లేని పంట. —పటము - బాలుర క్రీడాసాధనము. రూ. గాలిపడగ. —మాట-లోకప్రవాదము. —వాన-గాలితోడివాన. ఝంఝ.
గాలించు-తె. 1. బియ్యము లోనగువానిని నీళ్లలో పోసి తాళ్లులేకశోధించు. 2. వెదకు. [2. చంపు.
గావు-తె. బలి. క్రి. గావుపట్టు-1. నాశముచేయు.
గాసటబీసట-తె. 1. సలక్షణముగాని చదువు, 2. తాఱుమాఱు. రూ. కాసటబీసట.
గాసము-వి. (గ్రాసము) ఆహారము.
గాసి-తె. శ్రమము. క్రి. గాసిల్లు.
గాహనము-స. స్నానము.
గాళకుఁడు-తె. 1. ధీరుఁడు. 2. ప్రౌఢుఁడు.

గి

గి-తె. నిందయందు హ్రస్వాదియైన ఆమ్రేడితశబ్దము నాద్యక్షరమునకు వచ్చు ఆదేశము. (చిలుక గిలుక మొ.)
గింగురు-తె. గుంయి మను శబ్దము.
గింజ-తె. 1. విత్తు. 2. బ. ధాన్యము.
గింజు-తె. 1. పండ్లుచూపు. 2. బతిమాలు.
గింజుకొను-తె. బిడ్డలు వెలికిలఁబడుకొని కాళ్లు విదిలించు.
గింటెము-తె. జంటనేతవస్త్రము.
గిండి-తె. సన్న మెడగలచెంబు, భృంగారము.
గిచ్చు-తె. 1. గోటితోనొక్కు. 2. గీచు.
గిజగిజ-తె. తన్నుకొనుటయందగు అనుకరణము.
గిజురు-తె. పండులోనుండు గుంజు.
గిటక-తె. పొట్టి.
గిటగిట-తె. పటపట. [క్ష్మము.
గిటగిటన-తె. 1. అల్పము. 2. కృశము. 3. సూ
గిటగిటమను-తె. వడఁకు.
గిట్ట-తె. 1. పసుల కాలిగొరు. 2. బాణము.
గిట్టించు-తె. 1. గిట్టుబడియగు. 2. చంపు. కృ. గిట్టింపు. [చ్చు. 4. నశించు.
గిట్టు-తె. 1. అనుకూలించు. 2. ఇష్టపడు. 3. చ
గిట్టుబడి-తె. అమ్మకమందలిలాభము.
గిడస-తె. పొట్టి, గిటక.
గిడిగిళ్లు-తె. నమస్కారము.
గిడుగు-తె. కామలేనిగొడుగు.
గిడ్డ-తె. పొట్టి, గిడస.
గిడ్డంగి-(మాతేభాష) సరకులుంచి అమ్మెడుఇల్లు.
గిడ్డి-తె. ఆవు. [యెద్దు.
గిత్త-తె. 1. పొట్టి. 2. కాలుపట్టనికోడె. 3. పొట్టి
గిద్ద-తె. సోలయందు నాలవభాగము.
గినుము.తె. వంచన. క్రి. గినుమాడు. [రూ. గిన్నె.
గిన్నియ-తె. 1. చిన్నపాత్రము. 2. కంచము.
గిబ్బ-తె. 1. అచ్చుటెద్దు. 2. ఎద్దు. సమా. —రౌతు-శివుఁడు.
గిరక-తె. నూతిరాట్నము.
గిఱక-తె. గిటక, పొట్టి.
గిరణము-స. మ్రింగుట.
గిరవు-హిం. తాకట్టు, కుదువ.
గిరస-తె. పాఱుఁబోతు.
గిరాకి-హిం. వెలయధికము.
గిరి-స. 1. కొండ. 2. అచ్చనగాయలు. సమా. —జ-పార్వతి. —ధరుఁడు-విష్ణువు, గట్టు తాలుపు. గిరీశుఁడు-1. శివుఁడు. 2. హిమవంతుఁడు. 3. బృహస్పతి.

గిజి-తె. గుంౘ్రనిగీఁత. క్రి. గిజికొను-చుట్టుకొను.
గిరిక-స. 1. చిట్టెలుక. 2. జలగ. 3. వసురాజు భార్య. 4. పార్వతి.
గిరిగిటలు-తె. ఆడునపుడు వాయించు నడుమ పల్లము గల కంచుతాళము. రూ. గిర్రిటలు. [వాఁడు.)
గిరిశుఁడు-స. శివుఁడు, (వ్యు. గిరియందుశయనించు
గిరిసెము-వి. (శిరీషము) దిరిసెనచెట్టు.
గిఱుకు-తె. 1. అక్షరములు వంకరగాగీఁచు. 2. తప్పువ్రాఁతను తుడుచు. 3. తుడుపు.
గిఱుక్కు-తె. మరలుటయందగు ననుకరణము.
గిఱుపు-తె. 1. కన్నుత్రిప్పు. 2. కదలించు. రూ. గిలుపు.
గిలక-తె. 1. గిలగిలమ్రోఁగు బాలక్రీడా సాధనము. 2. గిలగిలమ్రోఁగు ఇనుపతేకుబిళ్ల. సమా. —బండి-చిన్నబండి. [మ్రోఁగు.
గిలకరించు-తె. 1. గిలకొట్టు. 2. చిలుకు. 3.
గిలకొట్టు-తె. 1. వ్రేళ్లతో కలఁచు. 2. కుదిలించు. 3. పుణుకు.
గిలి-తె. భయము.
గిలిగించు-తె. గిలిగింతపెట్టు. రూ. గిలిగిలించు.
గిలిగింత-తె. చక్కిలిగింత. రూ. గిలిగిలి, గిలిగిలింత.
గిలుకు-తె. మెట్టెలవలన నగు ధ్వని.
గిలుపు-తె. (కన్ను) త్రిప్పు. రూ. గిఱుపు.
గిలుబు-తె. మోసము. క్రి. గిలుబాడు.
గిల్లకన్ను-తె. మెల్లకన్ను (గిల్లచూపు-మెల్లచూపు)
గిల్లు-తె. 1. గోటితోనొక్కు. 2. నఖక్షతము.
గిల్లుడు-తె. గోటినొక్కు, నఖక్షతము.
గివుఱు-తె. 1. గోఁకు. 2. భేదించు. రూ. గీఱు.

గీ

గీ-తె. నిందయందు దీర్ఘాదియైన ఆమ్రేడిత పదాద్యక్షరమునకు వచ్చు ఆదేశము (రాముఁడు గీముఁడు మొ.) [హితము.
గీఁక-వి. (ఘీంకారము) ఏనుఁగుకూఁత, బృం
గీఁకు-తె. కత్తిలోనగువానితో గీచు.
గీఁటు-తె. 1. (పండ్లు) కొఱుకు. 2. (కన్ను) గిఱుపు. 3. చిమ్ము.
గీఁత-తె. రేఖ. రూ. గీటు.
గీచు-తె. గీఁతగీయు. కృ. గీటు. [అనాదరించు.
గీటు-తె. గీఁత. క్రి. గీటడఁగు, చచ్చు. గీటునఁబుచ్చు-
గీతము-స. పాట.
గీతి-స. 1. ఒక పద్యము. 2. పాట. [ఱపెట్టు.
గీపెట్టు-తె. 1. గీఁకపెట్టు. 2. శబ్దించు. 3. మొ
గీము-వి. (గేహము) ఇల్లు.
గీయు-తె. గీచు. కృ. గీఁత.
గీఱ-తె. రేఖ, గీఁత.
గీఱు-చూ. గివుఱు. కృ. గీఱ, గీఱుడు. సమా. —నామము-సన్ననినామము.
గీర్వాణము-స. 1. దేవభాష, సంస్కృతము. 2. డు. వేలుపు, బానసాలు.
గీలు-తె. స్రవించు, కాఱు.
గీష్పతి-స. బృహస్పతి. రూ. గీర్పతి.

గు

గుంజ-స. 1. గురిగింజతీఁగ. 2. తప్పెట.
గుంజ-వి. (గుంభము) స్తంభము. సమా. —నుసుఁగు-1. పరిహాసముచేయు. 2. ఎలుఁగుగొడ్డాట.
గుంజిలిపెట్టు-తె. గోపనముచేయు.
గుంజిళ్లు-తె. చేతులు కట్టుకొని రెండుకాళ్లు చేర్చిపెట్టి కూర్చుండి లేచుట. రూ. గుంజీలు.
గుంజు-తె. 1. ఈడ్చు. 2. ఉదుకు. 3. తాటిలో నగువాని మోవు మొదలు. 4. గిజురు. రూ. గూఁజు.
గుంజులాడు-తె. లాగులాడు.
గుంట-వి. (కుండము) 1. కొలను. 2. పల్లము. 3. చిన్నచెఱువు. 4. ఎకరాలో పదునైదవ వంతునేల. 5. చిన్న. సమా. —నక్క-చిన్ననక్క. —క్రోవి-నల్లమందుగట్టించికాల్చిశబ్దము చేసెడు ఒక క్రోవి.
గుంటి-తె. (గుంట+ఇ) 1. చేనిలో నొకభాగము. 2. దున్నుట కేర్పఱుచుకొన్న భాగము.
గుండ-తె. వస్త్రము. రూ. గుడ్డ.
గుండఁగి-తె. నీరుకోడి.
గుండఁడు-తె. 1. దాసుఁడు. 2. ధీరుఁడు.
గుండగొయ్య-తె. దుష్టుఁడు.

గుండము-వి. (కుండము) నిప్పులగుంట.[త్రము.
గుండిగ-వి. (కుండిక) వెడల్పునోరుగల లోహపా
గుండియ-తె. హృదయము. రూ. గుండె, గుండె
కాయ.
గుండీ-హిం. బొత్తాను.
గుండు-తె. 1. పెద్దఱాయి. 2. గుండ్రనిరాయి. 3. పిరంగిగుండు. 4. తూనికఱాయి. 5.కపిలె బావగుండు. 6. కొండ. సమా. —గుత్త-సమస్తస్వాతంత్ర్యములతోనిచ్చు గుత్త.—జల్ల-పెద్దగంప. —పులుఁగు-చక్రవాకము. క్రి. —కొను-చుట్టుకొను. —గిలు-చుట్టువడు.
గుండె-తె. 1. హృదయము. 2. మనసు. రూ. గుండియ.
గుండ్రన-తె. వర్తులత్వము. [గుండ్రతుంగ మొ.)
గుండ్రము-తె. వర్తులము.(సమాసమందు గుండ్ర,
గుండ్రలు-తె. 1. పిండికొట్టి చెరుగఁగా మిగిలిన ఉండలు. 2. చెఱకుగానుఁగ కంబములు.
గుండ్రలుకొలుపు-తె. గుడ్లగూబకూయు.
గుండ్రాయి-తె. (గుండు+ఱాయి) పొత్తరము.
గుండ్రించు-తె. కడుపుత్రిప్పు. కృ. గుండ్రింపు.
గుంత-వి. (కుండము) 1. పల్లము. 2. పిఱఁది మీఁది గుంట.
గుంధము-స. గుంజ.
గుంపించు-తె. 1. కుప్పవేయు. 2.అతిక్రమించు.
గుంపు-తె. ప్రాణి సమూహము.
గుంపెన-తె. విజృంభణము. [క్రి. గుంఫించు.
గుంఫనము-స. మాటలులోనగువానిని కూర్చుట.
గుంఫితము-స. కూర్పఁబడినది.
గుంబము-చూ. గుమ్మము.
గుగ్గిలము-వి. (గుగ్గులు) గుగ్గిలపుచెట్టుబంక.
గుగ్గిళ్లు-తె. ఉడుకఁబెట్టిన సెనగలులోనగునవి, అభ్యూషము.
గుగ్గులువు-స. గుగ్గిలపుఁజెట్టు.
గుచ్ఛకము-స. 1. పూగుత్తి. 2. నెమలిపురి. 3. పొద. 4. ముప్పదిరెండుమణులు గ్రుచ్చిన హారము. రూ. గుచ్ఛము, గుత్పము.
గుజగుజ-తె. పీడితము. క్రి. గుజగుజలాడు,—వోవు-పీడితమగు, రహస్యమాడు.
గుజారి-హిం. ధనవంతుఁడు.
గుజురు-తె. గుంజు, గిజురు.
గుజ్జు-తె. అనుకగు రసద్రవ్యము. రూ. గుంజు, గూఁజు, గుజురు.
వి.(కుబ్జ) 1.గిటక. 2. పొట్టియెద్దు, 3.గురుజు. 4. పాపటదూలము లోనగువాని గురుజు. సమా. —వేలుపు-వినాయకుఁడు. గుజ్జెనగూళ్లు-బాలికలు గురుగులతో వండిన అన్నము.
గుటక-తె. ఒకసారి నోటఁబోసికొని మ్రింగు నీరు లోనగువాని కొలఁది. [కు్క.
గుటుకు-తె. మ్రింగుటయందగుధ్వని. రూ. గుటు
గుట్ట-తె. 1. పెనుమిట్ట. 2.చిన్నకొండ. 3.రాశి.
గుట్టు-తె.మర్మము.సమా. —చెడు-రాజమంత్రము బయలుపడుట. —సాకిరి-రహస్యముగా విన్న సాక్షి.
గుడము-స. 1. బెల్లము. 2. గోలి.[2. పాలడ.
గుడక-తె. 1. టెంకాయలోనగువాని బుఱ్ఱ.
గుడాకేశుఁడు-1. శివుఁడు. 2. అర్జునుఁడు.(వ్యు. జెముడాకులవంటి వెండ్రుకలముడి కలవాఁడు.)
గుడారము-తె. డేరా, గుణాలయము. రూ.గుడారు, గూడారము, గూడారు.
గుడి-తె. 1. దేవళము. 2. ఇకారరూపాంతర నామము. 3. పరివేషము. 4. వలయరేఖ. సమా. —చుట్టు-పరివేషము.క్రి.—కట్టు-ఎల్లల ఏర్పాటు. —కొను-క్రమ్ము. —తిరుగు-గుండ్రముగా తిరుగు. [కవచము.
గుడిగి-తె. మోఁకాలివఱకుఁ దొడిగికొను వస్త్ర
గుడిగుడి-తె. అల్పము.
గుడిసె-తె. 1. ఒకేవిత్తుగల చింతపండు. రూ. గూడిసె. 2. గుండ్రని చిన్న ఆకుటిల్లు.
గుడుక్కు-తె. గుటుక్కు.
గుడుగుడు-తె.పరుగెత్తునపుడు బాలురుచేయుధ్వని.
గుడుసు-తె. 1.పరివేషము. 2.గుండ్రము. సమా. గుడుసరి-కపటము గలవాఁడు. గుడుసుకైదువు-చక్రము. (ఇట్లే గుడుసువాలు మొ.) క్రి. —వడు-గుండ్రమగు.
గుడ్డ-తె. వస్త్రము. రూ. గుండ.
గుడ్డము-తె. చేను. రూ. గుడ్డాము.

గుడ్డి-తె. (గ్రుడ్డు+ఇరి) 1. అంధత్వము. 2. అంధుఁడు. రూ. గ్రుడ్డి.

గుణకము-స. పెంచెడు లెక్క. క్రి. గుణించు.

గుణము-స. 1. స్వభావము. 2. త్రాడు. 3. అల్లెత్రాడు. 4. మడుఁగు. 5. అలవాటు. 6. ఐశ్వర్యాది. (ఇవి ఆఱు: ఐశ్వర్యము, వీర్యము, యశము, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము. వీనికే భగమనిపేరు. ఇవికలవాఁడు భగవంతుఁడు.) 7. సత్త్వాది. (ఇవి మూఁడు: సత్త్వము, రజస్సు, తమస్సు.) 8. శబ్దాది. (ఇవి యైదు: శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము. ఇవి పంచభూతముల గుణములు. కావ్యగుణములు పది: శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమత, అర్థదీపనము, ఔదార్యము, కాంతి, ఓజస్సు, సమాధి.)

గుణాలయము-స. గుడారము.

గుణి-స. 1. విల్లు. 2. గుణము కలవాఁడు.

గుణితము-స. 1. హల్లులతో అచ్చులను హల్లులను చేర్చి చెప్పుట. 2. గుణింపఁబడినది.

గుణ్యము-స. గుణింపఁదగినది.

గుత్త-తె. ఫలప్రదమైన సొత్తును సొత్తుకానికి కొంత ధనమిచ్చి తనయనుభవమున నుంచుకొనుట. సమా. —కాఁడు-గుత్తగొనువాఁడు.

గుత్తము-తె. 1. కచ్చితము. 2. బిగువు.

గుత్తి-వి. (గుత్సము) 1. పూలులోనగువాని కుచ్చు. 2. చీలమండ.

గుత్సకము-స. పూగుత్తి.

గుత్సము-స. 1. వరిలోనగువానిగంట. 2. పూగుత్తి. 3. ముప్పదిరెండు మణుల హారము.

గుదము-స. మూడి, పాయువు.

గుది-తె. 1. ఆకులు లోనగువాని గ్రుచ్చినసరము. 2. గుత్తి. సమా. —కాలు-చీలమండకుదిగువ పాదము వెనుకటి భాగము, పార్ష్ణి. —కూర్పు-గుంఫనము. —గట్టి-దొంగావుల మెడకుఁ దగిలించు కట్టె. —గుంజలు - పసులదొడ్డి లోనగువాని ద్వారమందు నిలువుగా పాతిన కంబములు. —త్రాడు - దూడకాలికిఁ గట్టు త్రాడు. క్రి.—కొను-1. అతిశయించు. 2. దట్టమగు. 3. మూటకట్టుగాఁగూలు. —త్రోయు-కాళ్లుకట్టి త్రోయు. —వడు-కట్టువడు.

గుదియ-వి. (గద) 1. నాలుగుమూరల నిడివిగల దండము. 2. గుదికఱ్ఱ. రూ. గుదె. సమా. —కఱ్ఱలు-గుదిగుంజల కడ్డముగాఁ జొప్పించు కఱ్ఱలు. —తాలుపు-యముఁడు.

గుద్దలి-వి. (కుద్దాలము) వేళ్లమున్నగునవి పెల్లగించుసాధనము, తొల్లిక. క్రి. గుద్దలించు.

గునపము-తె. గడ్డపాఱ.

గునియు-తె. 1. నర్తించు. 2. కులుకు. రూ. గునిసాడు, గునిసియాడు. కృ. గునుపు.

గునుకు-తె. కొద్దివేగముగాపరుగెత్తు. కృ. గునుగు.

గున్న-వి. (కుణకము) పిల్ల.

గుప్తము-స. 1. కావఁబడినది. 2. దాఁచఁబడినది.

గుప్తి-స. 1. కాపాడుట. 2. దాఁచుట. 3. చెఱసాల. 4. పాఁతఱ. [2. పుక్కిలించు. 3. ఉంచు.

గుప్పళించు-తె. 1. వస్త్రములోనగువానిని ఉసుము.

గుప్పిలి-తె. పిడికిలి.

గుప్పు-తె. 1. ఉంచు. 2. చల్లు. 3. దూడ పాలు త్రాగునప్పుడు పొదుఁగును పొడుచు. 4. ప్రయోగించు. 5. విసరివైచు. రూ. గుప్పించు. 6. ఎగయుట, మ్రోయుట, వాసనకొట్టుట, వైచుట మున్నగువానియందగు ననుకరణము.

గుప్పున-తె. శీఘ్రముగా. రూ. గుబ్బున.

గుబక-తె. తలుపుగందపట్టెమీఁది గుబ్బ. [ణము.

గుబాలు-తె. పడుటపగులుటయందగు ధ్వన్యనుకర

గుబాళించు-తె. వాసనకొట్టు. [రూ. గులిమి.

గుబిలి-తె. 1. పైఁడికంటి. 2. చెవిలోని మురికి.

గుబుకు-తె. పిడికిటితో పొడుచు. రూ. గుముకు.

గుబురు-తె. 1. దట్టము. 2. సమూహము. రూ. గుమురు. [కొట్టుకొనుధ్వని. క్రి. గుబులుకొను.

గుబులు-తె. 1. గుప్పునవచ్చువాసన. 2. గుండె

గుబుసు-తె. కపటము.

గుబ్బ-తె. 1. కుచము. 2. గందపట్టెమీఁదిగుబక. 3. బాణపుటలుఁగుక్రింది గుబ్బ. 4. గుండ్రమైనది. సమా. గుబ్బలాఁడి-యౌవనవతి. రూ. గుబ్బెత.

గుబ్బటిల్లు-తె. తిరుగుడువడు. రూ. గుబ్బటిలు.
గుబ్బతిల్లు-తె. 1. అతిశయించు. 2. ఉప్పొంగు. రూ. గుబ్బతిలు.
గుబ్బన-తె. శీఘ్రముగా. రూ. గుప్పున.
గుబ్బలి-తె. కొండ. సమా. —విలుకాఁడు-శివుఁడు, శైలధన్వుఁడు. —సరము-పెక్కుదినుసు మణులు గ్రుచ్చినసరము.
గుబ్బిక-తె. పక్షులలోనగు వానికిఁబెట్టెడియురి.
గుబ్బెత-తె. గుబ్బలాఁడి, యువతి.
గుమగుమ-తె. 1. సువాసన. 2. వాసనకొట్టుటయందగు అనుకరణము.
గుమాస్తా-హిం. లెక్కవ్రాయువాఁడు.
గుమి-తె. గుంపు.
గుమితి-తె. బాఁకు. రూ. గుమ్మితి.
గుముకు-చూ. గుబుకు.
గుమురు-చూ. గుబురు.
గుమ్మ-తె. పాలుపిండునపుడు వచ్చుధార.
గుమ్మఁడు-తె. అలంకారప్రియుఁడు.
గుమ్మటము-తె. దీపముంచు కాకితపుగూడు.
గుమ్మడి-వి. కూశ్మాండము.
గుమ్మము-తె. వాకిలి. రూ. గుంబము.
గుమ్ము-తె. 1. పిడికిటితోఁపొడుచు. 2. పిడికిటిపోటు. రూ. కుమ్ము. 3. వాసనకొట్టుటయందగు ననుకరణము. [గుమ్మెత.
గుమ్మెట-తె. కూజారూపుగల వాద్యము. రూ.
గుఱక-నిద్రయందలి ధ్వని. రూ. గుఱ్ఱు.
గురగుర-తె. 1. పందికూఁత. 2. కొనయూపిరిగలప్పటిధ్వని.
గుఱగుఱ-తె. ఒకవిధమైన దురద.
గుఱి-తె. 1. లక్ష్యము. 2. గుఱుతు. 3. దృష్టాంతము. 4. మితి. సమా. —కట్టు-1. అంచు. 2. మితి. —కాఁడు-లక్ష్యము తప్పక యేయువాఁడు. —కొండి-ఆయము. క్రి. గుఱించు-1. ఉద్దేశించు. 2. నిర్ణయించు. గుఱికొను-లక్షించు.
గురిగి-తె. పడుచులాడుకొను చిన్నపిడత.
గుఱిచి-తె. (గుఱి+ఉంచి) కూర్చి. రూ. గుఱించి.
గురిజ-వి. (గుంజ) గురిగింజతీఁగ. రూ. గురివెంద. సమా. గురిగింజ-(గురిజ+గింజ) శిలాపాకి.
గురు-తె. గవయమృగము.
గుఱుకొను-తె. యత్నించు.
గుఱుతు-తె. 1. చిహ్నము. 2. మేర. రూ. గుర్తు. క్రి. గుఱుతించు, గుర్తించు.
గుఱుపొడుచు-తె. గుఱకపెట్టు. రూ. గుఱుపెట్టు.
గురువు-తె. వేగపుపరుగు. క్రి. గురువులువాఱు. గురువుదేఱు-చిఱునచిప్పిలు.
స. 1. ఉపాధ్యాయుఁడు. 2. బృహస్పతి. 3. కులముపెద్ద. 4. తండ్రి. 5. తండ్రితోఁబుట్టినవాఁడు. 6. తాత. 7. అన్న. 8. మామ. 9. మేనమామ. 10. రాజు. 11. కాపాడువాఁడు. 12. గొప్పది.
గురుసు-తె. 1. ఆయము. 2. మేర.
గుర్తించు-తె. గుర్తుపట్టు.
గుఱ్ఱము-తె. అశ్వము. సమా. గుఱ్ఱపుఁజుక్క-అశ్విని. —బీఁట-ద్వారబంధముపై నుంచు గుఱ్ఱపుమూతిపీఁట. —మోమువేలుపు-కింపురుషుఁడు. —సారము-ధైవతము. [2. గుఱక.
గుఱ్ఱు-తె. 1. కోపమునందగు ననుకరణము.
గుర్విణి-స. గర్భిణి.
గుర్వ-వి. (గురువు) అధికము.
గులక-తె. సన్ననిదినుసు ఱాయి.
గులకరించు-తె. 1. రమ్యమగు. 2. కలియఁబెట్టు.
గులగుల-తె. 1. చూర్ణము. 2. నలఁగుడు. 3. దురద.
గులప-తె. గుఱ్ఱపువాఁడు.
గులాము-హిం. దాసుఁడు.
గులిబి-తె. గుబిలి. రూ. గులిమి.
గుల్ఫము-స. చీలమండ.
గుల్మము-స. 1. బోదెలేనిచెట్టు. 2. తొమ్మిదిరథములు అన్నియేనుఁగులు ఇరువదియేడు గుఱ్ఱములు నలువదియేవురు కాల్వురును గల సేన. 3. పురాభిముఖ రాజమార్గము.
గుల్మిని-స. పొదరు.
గుల్ల-వి. (గులి) 1. కప్పచిప్ప. 2. బొబ్బ. 3. అల్పము. 4. బోలు. 5. గులక. సమా. —కాఁడు-ఏమియు లేనివాఁడు, వ్యర్థుఁడు. క్రి. —పడు-అవమానపడు.
గువ్వ-తె. 1. బెళవ. 2. అడవిపావురము.

గువ్వకరిగొను-తె. చుట్టుకొను. రూ. గువ్వకోలు గొను.

గుసగుస-తె. రహస్యపు మాటలచప్పుడు.

గుహ-స. 1. కొండబిలము. 2. పల్లము. సమా. గుహాశయము-1. పులి. 2. సింహము.

గుహుఁడు-స. 1. కుమారస్వామి. (వ్యు. తనసైన్యమును రక్షించుకొనువాఁడు. భక్తులహృదయగుహయందు వసించువాఁడు) 2. రాముని మిత్రుఁడగు బోయ. [కేశ్వరుఁడు-కుబేరుఁడు.

గుహ్యకుఁడు-స. ఒకతెగదేవత. సమా. గుహ్య

గుహ్యము-స. 1. ఏకాంతము. 2. స్త్రీపురుషుల గుఱి. 3. దాఁచఁదగినది.

గుళిక-స. రసమణిలోనగునది, మాత్ర. (వి. గుళిగ)

గుళుచ్ఛము-స. పూవులోనగువాని గుత్తి, గుచ్ఛము.

గూ

గూంద్ర-తె. గుడ్లగూబకూఁత. క్రి. గూంద్రించు.

గూఁటి-తె. (గూఁడు + ఇ) పంది.

గూఁడు-తె. 1. పక్షిగృహము. 2. గోడలో దీపముంచుట కేర్పఱచిన చోటు. 3. పంజరము. 4. ఆకుగుడిసె. సమా. —కానుపు-పక్షి, నీడోద్భవము. —బండి-చాఁపకట్టినబండి, సవారిబండి.

గూటము-తె. 1. వడ్రంగి ఉలిపైఁగొట్టెడు కొయ్యదుంప. 2. గుంజ. 3. మేకు. రూ. గూటాము. క్రి. గూటించు-1. గూటముతోఁగొట్టు. 2. ఆయమెత్తి పొడిచి నిందించు.

గూడ-తె. 1. వానకు తలపైవేసికొను నల్లిన చాఁప. 2. నీరెత్తెడు వెదురుబుట్ట. 3. జోలె. 4. పూలబుట్ట. 5. దొప్ప. సమా. —కట్టు-కచ్ఛములేక కట్టిన దోవతి అడ్డుకట్టు.

గూడారము, గూడారు-చూ. గుడారము.

గూడెము-తె. కొండదొన నాశ్రయించియుండు బోయపల్లె. రూ. గోడెము.

గూఢము-స. 1. రహస్యము. 2. స్త్రీపురుషులగుఱి. 3. దాఁచఁబడినది. సమా. గూఢపదము-పాము. (ఇట్లే—పాదము, —పాత్తు మొ.) —పురుషుఁడు-వేగు. (ఇట్లే—చారుఁడు మొ.) —సాక్షి-గుట్టుసాకిరి. గూఢోత్పన్నుఁడు-తనకు తెలియక భార్యయందు అంకుమగనికి పుట్టిన కొడుకు.

గూన-తె. పెద్దకుండ.

గూను-తె. నడుముమీఁది (వీఁపు) వంపు. క్రి. గూనుగిల్లు. (ముందరివంపు గూను. వెనుకవంపు నడ్డి.) సమా. గూనివాఁడు - గూనుగలవాఁడు, కుబ్జుఁడు.

గూబ-తె. 1. కర్ణమూలము. 2. గుడ్లగూబ.

గూబరి-తె. మాదిగవాఁడు.

గూహనము-స. దాఁచుట.

గృ

గృధ్రము-స. 1. గ్రద్ద. (వ్యు. మాంసమును కోరునది) 2. డు. పిసినిగొట్టు.

గృహము-స. 1. ఇల్లు. 2. భార్య. సమా. గృహకచ్ఛపము-సన్నెకల్లు. —గోధిక-బల్లి. —పతి-1. గృహస్థుఁడు. 2. మంత్రి. 3. విడువక యిచ్చువాఁడు. —మణి-దీపము. —మృగము-కుక్క. —మేధి-గృహస్థుఁడు. —స్థుఁడు-భార్యనుగ్రహించి పురుషార్థములను పంచయజ్ఞములను నడపుచుండువాఁడు, ఇలుఱేఁడు. రూ. గృహస్థు. —స్థూణము-నిట్రాడు.

గృహి-స. గృహస్థుఁడు. (స్త్రీ. గృహిణి)

గృహీతము-స. గ్రహింపఁబడినది.

గృహీతి-స. గ్రహింపఁజాలిన బుద్ధి.

గృహ్యకము-స. 1. పెంపుడుమృగము లోనగునది, దీమము. 2. పరాధీనము.

గృహ్య-స. 1. శాఖానగరము. 2. ము. దీమము. 3. స్వాధీనము. 4. పరాధీనము.

గె

గెంటసము-తె. పరుషవచనము.

గెంటించు-తె. 1. చలించు. 2. బయటికినెట్టించు.

గెంటు-తె. 1. చలించు. 2. తొలఁగు. 3. త్రోయు. 4. ప్రయోగించు.

గెంటువడు-తె. తప్పిపోవు.

గెంటెము-తె. 1. జంటనేఁతవస్త్రము. రూ. గింటెము. 2. దట్టము.

గెగ్గలు-తె. గేలి.

గెడ-తె. 1. జత. 2. సమీపము.

గెనయు-తె. పుష్టియగు.
గెనసు-తె. చిలగడపుదుంప.
గెబ్బు-తె. 1. అపహరించు. 2. గ్రహించు.
గెఱ-తె. గీఱ, రేఖ.
గెల-తె. పండ్లగుత్తి. రూ. గొల.
గెలివి-తె. సంతోషము. రూ. గెలివిడి. [కృ.గెలుపు.
గెలుచు-తె. 1. పోవు. 2. పంపు. 3. జయించు.
గెలుపు-తె. 1. జయించుట. 2. జయము. రూ. గెలువము. క్రి. గెలుపుకొను. సమా.—కాఁడు-జయశీలుఁడు.
గెల్లి-తె. ఉప్పుకుప్ప.
గెల్లు-తె. కలకలధ్వని. రూ. గొల్లు.

గే

గేందుకము-స. కందుకము, చెండు.
గేదెకాళ్లవాఁడు-స. కొంగకాళ్లవాఁడు.
గేదఁగి-వి. (కేతకి) మొగలిచెట్టు. [దూడ.
గేదె-తె. బఱ్ఱె. సమా.—చెలప-మూఁడేండ్ల ఎనుప
గేయము-స. 1. పాట. 2. పాడఁదగినది. 3. పాడునది.
గేలి-తె. పరిహాసము. క్రి. గేలికొట్టు,—కొను.
గేస్తు-వి. (గృహస్థు) ఇలుఱేఁడు. రూ. గేస్తుఁడు. (స్త్రీ. గేస్తురాలు)
గేహము-స. ఇల్లు. రూ. గృహము.
గేహళి-స. కడప. రూ. దేహళి.
గేహి-స. గృహస్థుఁడు. (స్త్రీ. గేహిని)

గై

గైరికము-స. 1. పర్వతధాతువు. 2. బంగారు.

గొ

గొంగ-తె. పగతుఁడు. [కంబళిపురుగు.
గొంగడి-తె. కంబళి. రూ. గొంగళి. సమా.—పురుగు-
గొంజ-తె. గొబ్రాలు. [2. కఠినుఁడు. (స్త్రీ. గొంటి)
గొంటరి-తె. (గొంటు+అరి) 1. కుత్సితుఁడు.
గొంటు-తె. 1. దుష్టుఁడు. 2. బంధనలేనివక్క. సమా.—కాఁడు-కఠినుఁడు. [ము. 3. నర్తకి. రూ. గొండ్లి.
గొండిలి-తె. 1. కుండలాకారనృత్యము. 2. నృత్య
గొండెము-తె. తలుపుచిలుకు. రూ. గొండ్లెము.
గొంతి-వి. (కుంతి) పాండురాజు పెద్దభార్య.
గొంతు-తె. 1. కంఠము. 2. కంఠధ్వని. 3. కుక్కుటాసనము. రూ. గొంతుక. సమా.—ముడి-గొంతుముందటి ప్రక్క పోఁకవలెనుండు ఎముక, గొంతుకపోక.
గొంతెమకోరిక-తె. కోరఁదగని కోరికలుకోరుట.
గొంది-తె. మూల.
గొగ్గి-తె. ఎచ్చు తక్కువైనది.
గొజ్జఁగ-వి. (కుబ్జిక) పెద్దచేమంతి, పన్నీరుపూవు. రూ. గొజ్జఁగి, గొజ్జెఁగ.
గొట్టము-తె. క్రోవి. [4. దుర్లభము. 5. దుష్టము.
గొట్టు-తె. 1. దౌష్ట్యము. 2. విరోధి. 3. కఠినము.
గొడఁగు-తె. మాటవినరానీక నోరు మెదపు. రూ. గొణఁగు. [పోయిన చిన్ననాఁగలి. రూ. గొణగ.
గొడగ-తె. 1. ఏడికోలలేనినాఁగలి. 2. అఱిగి
గొడగర-తె. మాదిగ.
గొడవ-తె. 1. అపద. 2. తప్పు. 3. దుఃఖము. 4. అడ్డి. 5. కలఁత.
గొడవరి, గొడారి-తె. మాదిగవాఁడు.
గొడిగ-తె. గులకఱాయి.
గొడియ-తె. కిట్టికోల. రూ. గొడె.
గొడుగు-తె. ఎండవానల కడ్డముపెట్టికొను సాధనము, ఆతపత్రము. [బ. బిఱుసుమాట.
గొడ్డ-తె. 1. బిఱుసు. 2. బిఱుసగువాఁడు. 3.
గొడ్డగము-వి. (కుట్టకము) బాధకము. రూ. గొడ్డము.
గొడ్డలి-తె. చెట్లు నఱకు సాధనము, కుఠారము.
గొడ్డు-తె. 1. గొడ్రాలితనము. 2. ఈననిపశువు. 3. గొడ్రాలు. 4. పశువు. 5. శూన్యము. సమా. గొడ్డుఁబోతు - నిష్ప్రయోజకుఁడు. —రాలు-(గొడ్డు+ఆలు) బిడ్డలుకననిఆఁడుది, వంధ్య. రూ. గొడ్రాలు. —చెట్టు-పండ్లుకాయనిచెట్టు. —సంకటి - నూకలులేనిసంకటి. గొడ్డేఱు - 1. గుత్తయెత్తు. 2. నీళ్లలేని ఏఱు. క్రి. గొడ్డువోవు-ఫలశూన్యమగు.
గొణఁగు-చూ. గొడఁగు.
గొణగ-చూ. గొడగ. [రూ. గొణిద.
గొణిజ-తె. తలుపుగ్రందె తగిలించెడి ఇనుపచీల.
గొత్తు-తె. వెన్న మున్నగునవి పాసిపోయినకంపు.

గొద-తె. ఆఁకలి. [3. విజృంభించు.
గొదకొను-తె. 1. అతిశయించు. 2. త్వరపడు.
గొదగొద-తె. విరోధము.
గొనకొను-తె. ప్రయత్నించు. [గొనము.
గొనప-తె. 1. అఱిగిననాఁగేలు. 2. పొట్టి. రూ.
గొనబు-తె. మనోజ్ఞము. సమా. —కాఁడు-అంద గాఁడు.
గొనము-వి. (గుణము) శౌర్యాదిగుణము.
గొనయము-వి. (గుణము) వింటినారి.
గొప్ప-తె. పెద్ద. [మట్టికుప్పలు. 2. చూరుపట్టె.
గొప్పలు-తె. 1. వరిపైరు మొదట పురుగులు పెట్టిన
గొబ-వి. (గుహ) 1. పర్వతబిలము. 2. గొంది.
గొబ్బండు-తె. (గొప్ప+పండు) పెద్దపండు.
గొబ్బరము-తె, ఎరువు.
గొబ్బి-తె. బాలికలు చేతులుతట్టుచు గుండ్రముగా తిరుగుచు పాటలుపాడి చేయువేడుక.
గొబ్బిళ్ళు-తె. 1. గొబ్బి. 2. నమస్కారము.
గొబ్బున-తె. శీఘ్రముగా.
గొయ్యి-తె. పల్లము. రూ. గోయి.
గొరక-వి. (ఖురాలకము) ఇనుపబాణము. సమా. —కత్తె-అలుఁగులు గల చేతికత్తి.
గొఱకు-తె. నీచుఁడు.
గొరగ-తె. మైలారునుగొలిచెడి ఒక మతస్థుఁడు.
గొఱపము-చూ. కొఱపము.
గొరవంక-చూ. గొరువంక.
గొరిజ-వి. (ఖురము) పశ్వాదుల కాలిగిట్ట. రూ. గొరిసె. [గొఱ్ఱె.
గొఱియ-వి. (కురరి) మేషి. రూ. గొఱె, గొఱ్ఱియ.
గొఱుగు-తె. క్షౌరముచేయు.
గొరువంక-తె. మాటలునేర్చి పలుకఁజాలిన ఒక తెగపక్షి. శారిక. రూ. గొరవంక, గోర, గోరంక, గోరువంక.
గొఱ్ఱు-తె. 1. దున్నినపొలముమీఁద దుస్నెడి యంత్రము. 2. ముప్పదిరెండుకుంటలకొలఁది.
గొఱ్ఱె-చూ. గొఱియ.
గొల-చూ, గెల.
గొలక-తె. 1. కలకలధ్వని. 2. బ. తాటిముంజెలు.
గొలుసు-తె. 1. ఒకసొమ్ము. 2. ఏనుఁగుకాలు గట్టెడినిగళము. 3. సంకెల. సమా.—మోడి-విడివిడిగాలేక గొలుసువలె నొకటితో నొకటి పెనగొన్నవ్రాఁత.
గొల్ల-తె. 1. ద్వారపాలకుఁడు. 2. ధనపాలకుఁడు. 3. పాడిపసరములమేపి పాలమ్మిజీవించు ఒక జాతి. (పుం. గొల్లఁడు. స్త్రీ. గొల్లత.)
గొల్లము-తె. లోఁతుగల పల్లము.
గొల్లియన-తె. గుడారము. రూ. గొల్లెన. సమా. గొల్లెనబండి-కొల్లారుబండి.
గొల్లు-తె. కలకలధ్వని.
గొవరు-తె. తాపము. క్రి. గొవరువోవు-తపించు.
గొహోరు-తె. ఉపద్రవము.

గో

గో-తె. చూపుటయందువచ్చు 'కొను' శబ్దసంగ్రహ రూపము. (అదిగో, ఇదిగో మొ.) .
గోండుఁడు-స. 1. పామరజాతివాఁడు. 2. ఉఱుకు బొద్దువాఁడు. 3. 'గోండు' అనుజాతివాఁడు.
గోండ్రించు-తె. 1. పులికూయు. 2. ఎలుఁగు కూయు. రూ. గోండ్రిలు, గోండ్రిల్లు. [కరణము.
గోండ్రు-తె. అంగలార్పుటయందగు ధ్వన్యను
గోఁకు-తె. 1. గీఁకు. 2. గీఱు. సమా. గోఁకుడు పాఱ-కసవుచెక్కుపాఱ, దోఁకుడుపాఱ.
గోఁగు-తె. ఆకు కూరలకును, పైపట్టనారకును పయోగించు ఒకచెట్టు, తీక్ష్ణవృక్షము. రూ. గోను.
గోఁచి-తె. కౌపీనము. సమా. గోఁచికట్టు-బ్రహ్మచారి. (ఇక్లే గోఁచిబాఁపఁడు. మొ.)—కాఁడు-1. బ్రహ్మచారి. 2. నిర్ధనుఁడు. [గోఁజాట.
గోఁజు-తె. పీడించియడుగు. రూ. గోఁజాడు. కృ.
గోఁటు-తె. 1. కోకయంచున చేర్చికుట్టు సన్నని సరిగపట్టె. 2. ఒయ్యారము. 3. రేఖ. 4. ఒకరీతి వీణవాద్యము. సమా.—కాఁడు-ఒయ్యారము కల వాఁడు. (స్త్రీ. గోఁటుకత్తె)
గోఁదు-బంక, జిగురు.
గోఁదురు-తె. పెద్దకప్ప. [గాడిద. 4. పాము.
గోకర్ణము-స. 1. కడితి. 2. జుత్తు. 3. కంచర
గోకిలము-స. 1 రోఁకలి. 2. నాఁగలి.
గోచరము-స. 1. ఇంద్రియార్థము. 2. విషయము.

క్రి. గోచరించు-అగపడు.
గోచారము-స. గ్రహసంచారము.
గోటాపన-తె. పక్షియాఁక.
గోడ-వి. (కుడ్యము) భిత్తి. సమా.—కాలు-కర గోడ.—చేర్పు-జడుఁడు. [స్కరించు.
గోడగించు-తె. 1. మాటాడు. 2. శబ్దించు. 3. తిర
గోడా-హిం. గుఱ్ఱము. (స. ఘోటము)
గోడి-తె. 1. అణఁగుడు. 2. వంపు. క్రి. గోడిపడు.
గోడిగ-వి. (ఘోటిక) ఆఁడుగుఱ్ఱము.
గోడు-తె. దుఃఖము. క్రి. గోడాడు.
గోడెము-చూ. గూడెము. [గోవణము.
గోణము-వి. (కౌపీనము) గోఁచి. రూ. గోణాము,
గోణి-తె. ఎద్దు. స. గోనె.
గోతము-తె. జనుపనారసంచి. రూ. గోతాము.
గోతి-తె. ఆఁడుది.
గోత్ర-స. 1. నేల. 2. గోవులగుంపు.
గోత్రము-స. 1. వంశము. 2. పేరు. 3. కొండ. సమా. గోత్రభిదుఁడు-ఇంద్రుఁడు. (ఇట్లే గోత్రభిత్తు, గోత్రవైరి. మొ.)
గోద-తె. ఎద్దు.
గోదరి-తె. ముచ్చివాఁడు.
గోదా-హిం. కుస్తీమొదలగు నాటలాడు ప్రదేశము.
గోదారి-తె. వెన్నకాఁచిన మడ్డి.
గోదావరి-స. గౌతమీనది.
గోదుమ-వి. (గోధూమము) ఒకతెగ వరి.
గోధ-స. 1. ఉడుము. 2. అల్లెత్రాటి దెబ్బతగులకుండుటకై ఉడుముతోలుతోచేసి వ్రేలికితొడుగుకొనుకవచము.
గోధి-స. నొసలు.
గోధిక-స. ఉడుము.
గోధూమము-స. గోదుమలు.
గోనసము-స. కొండచిలువ. రూ. గోనాసము. (వ్యు. గోవునాసికవంటి నాసికగలది)
గోనియ-తె. 1. పదిమణుఁగులకొలఁది. 2. వి. (గోణి) ఎద్దుమీఁద గంతగావేయుసంచి. రూ. గోనె.
గోను-చూ. గోఁగు.
గోపనము-స. 1. దాఁచుట. 2. కాపాడుట.
గోపానసి-స. చూరుపట్టె.
గోపాయితము-స. కావఁబడినది.
గోపిచందనము-స. ఒకతెగ సుద్దమన్ను.
గోపురము-స. 1. గవను. 2. వాకిలి. [వాఁడు.
గోప్తృఁడు-స. 1. ఊడిగపువాఁడు. 2. కావఁదగిన
గోము-తె. సౌకుమార్యము. క్రి. గోమించు. గోముచేయు. [గట్టిన ఇల్లు. 3. ఒక వాద్యము.
గోముఖము-స. 1. అలుకుట. 2. వంకరటింకరగాఁ
గోమేధికము-స. పసుపువన్నెగల రత్నము.
గోర, గోరంక-చూ. గోరువంక. [3. బట్టు.
గోరంకువు-స. 1. గోరువంక. 2. దిసమొలవాఁడు.
గోరఁట-తె. కురంటకవృక్షము. (గోరు+అంటు అని వ్యుత్పత్తి.)
గోరగించు-తె. అందగించు. కృ. గోరగింత.
గోఱజము-చూ. గోరోజనము.
గోరతనము-తె. దౌష్ట్యము.
గోరప-స. గట్టిమ్రోఁత. [3. రోఁత. క్రి. గోరపడు.
గోరము-తె. 1. ఒడలి అస్వాస్థ్యము. 2. అపద.
గోరించు-తె. ఎగయు. కృ. గోరింపు.
గోరు-తె. 1. నఖము. 2. ప్రతినఖము. 3. అల్పము. సమా. —గల్లు-గోళ్లతీసెడి యినుపసలాక. గోరుగొండి. —గాలము, బడిశము. —చిక్కుడు-ఒకతెగ చిక్కుడు. —చీరణము - గోటి వంపుగల ఉలి. —చుట్టు - గోటిక్రిందలేచు పుండు. —వంక-శారికపక్షి. రూ. గోర్వంక. చూ. గోరువంక. గోరొత్తు-నఖక్షతము.
గోరుపదము-తె. కంబళి. రూ. గోర్పదము,
గోరుపులాడు-తె. (గోరు+పిళ్ల+అడు) 1. పుట్టచెండ్లాడు. 2. ఎగురవేయు. రూ. గోర్పిళ్లాడు.
గోరోచన-స. పసులనాభియందుండు పచ్చనివస్తువు. (వి. గోరోజనము.)
గోల-తె. 1. ముగ్ధుఁడు. 2. ముగ్ధ.
గోలకము-స. 1. కాఁగు. 2. గోలీ.
గోలాంగూలము-స. 1. కొండముచ్చు. 2. కోఁతి.
గోలించు-తె. చమురుపోసి వేఁచు.
గోలీ-వి. (గోలకము) 1. బాలురాడుకొను చిన్నయుండ. 2. ఒకతెగ కూరాకు.
గోలురించు-తె. (పులి) కూయు.
గోలెము-వి. (గోలకము) 1. కాఁగు. 2. కుడితి.

గోవ-తె. 1. యౌవనము. 2. మనోజ్ఞము.

గోవణము-చూ. గోణము.

గోవావు-తె. (గోవ+అవు) సాధువుకానియావు.

గోవాళ్లు-తె. (గోవ+వారలు) యౌవనము కల వాఁడు. [3. గోవులకొడయఁడు.

గోవిందుఁడు-స. 1. కృష్ణుఁడు. 2. బృహస్పతి.

గోవు-స. 1. ఆవు. 2. భూమి. 3. వాక్కు. 4. కిరణము. 5. స్వర్గము. సమా. గోకులము-1. ఆవులమంద. 2. గొల్లపల్లె. —దారణము-నాఁగలి. —ధనము-గోకులము. —దుహుఁడు-గొల్లఁడు. —పతి-1. ఆఁబోతు. 2. ఇంద్రుఁడు. 3. రాజు. 4. శివుఁడు. 5. సూర్యుఁడు. —పాలుఁడు-1. కృష్ణుఁడు. 2. గొల్లఁడు. 3. రాజు. —పిక-గొల్లత. —పీథము-నీటిదొన. —పుఁడు-గొల్లఁడు. —మయము-పేఁడ. —మంతుఁడు-గోవులకొడయఁడు. రూ. గోమి. —మాయువు-నక్క. —మిని-లక్ష్మి. —వృషము-ఆఁబోతు. —ష్ఠము-మందయుండుచోటు. —ష్పదము-1. గోవుయొక్క అడుగుకొలఁది. 2. గోవు అడుగిడినగుంట. 3. గోవులు తిరుగుచోటు. —స్తని-ద్రాక్ష.

గోశీర్షము-స. హరిచందనము.

గోష్ఠి-స. 1. సభ. 2. సల్లాపము.

గోసఁగి-వి. (గోహింసకుఁడు) మాలవాఁడు

గోసన-వి. (ఘోషణము) చాటించుట.

గోసర్గము-స. వేకువ. [క్రి. గోసాదు, గోసడుచు.

గోసు-తె. 1. అపదూఱు. 2. దూఱు. 3. దోషము.

గోస్తనము-స. నలువదిపూసలసరము.

గోహరి-తె. పరాక్రమము. [కొడుకు.

గోళకుఁడు-స. విధవకు ఱంకుమగనియందుఁబుట్టిన

గోళము-స. మండలము.

గౌ

గౌండ్ల-చూ. గవుండ్ల. [పట్టపుపేరు. రూ. గవుఁడు.

గౌఁడు-క. 1. సారాయమ్మువాఁడు. 2. కాఁపువారి

గౌణము-స. 1. గుణసంబంధమైనది. 2. అముఖ్యము.

గౌతమి.స. గోదావరి. [జినుఁడు.

గౌతముఁడు-స. 1. ఒకముని. 2. బుద్ధుఁడు. 3.

గౌద-తె. చెంప. రూ. గవుద.

గౌర-తె. వర్తకుఁడు. రూ. గవుర.

గౌరము-స. 1. అఱరువు. 2. తెల్లావలు. 3. ఎఱ్ఱనిది. 4. తెల్లనిది. 5. పసుపుపచ్చనిది. 6. స్వచ్ఛమైనది. [వించు.

గౌరవము-స. గురుత్వము, గొప్పతనము. క్రి. గౌర

గౌరి-స. 1. పార్వతి. 2. సమర్తాడనికన్య.

గౌరు-తె. 1. ఏనుఁగు. 2. పెద్దకాకి.

గౌరుఁడు-స. చంద్రుఁడు.

గౌలు-తె. 1. దుర్గంధము. 2. వాసన. రూ. గవులు.

గౌష్ఠినము-స. ఆవులమందయుండినచోటు.

గౌసెన-తె. వీణమున్నగువాని యొఱ. రూ. గవుసెన.

గౌళి-తె. బల్లి. రూ. గవుళి.

గ్ర

గ్రంథనము-స. రచన.

గ్రంథము-స. 1. కావ్యము. 2. ముప్పదిరెండక్షరముల శ్లోకము. 3. ధనము. సమా. గ్రంథకుటి-వ్రాసెడుగది. గ్రంథాలయము-పుస్తకభాండాగారము.

గ్రంథి-స. 1. కంతి. 2. ముడి. 3. గసుపు.

గ్రంథికుఁడు-స. జోస్యుఁడు.

గ్రంథిలము-స. గసుపులుగలది.

గ్రక్కతిల్లు-తె. బెదరు. [రూ. క్రక్కదలు.

గ్రక్కదలు-తె. (కదలు+కదలు) మిక్కిలికదలు.

గ్రక్కన-తె. శీఘ్రముగా. రూ. గ్రక్కున.

గ్రచ్చ-తె. కాలపత్రి. రూ. గచ్చ.

గ్రచ్చు-చూ. గచ్చు.

గ్రథనము-స. 1. కూర్పు. 2. గ్రుచ్చుట.

గ్రద్ద-వి. (గృధ్రము) రూ. గద్ద.

గ్రద్దన
గ్రమ్మన } తె. శీఘ్రముగా.

గ్రసించు-స. 1. తిను. 2. మ్రింగు. 3. కప్పు.

గ్రసిష్ణువు-స. 1. తినువాఁడు. 2. మ్రింగువాఁడు.

గ్రస్తము-స. 1. తినఁబడినది. 2. మ్రింగఁబడినది. 3. గ్రచ్చుమాట. [2. గ్రహించుట. 3. బుద్ధి.

గ్రహణము-స. 1. రాహువుసూర్యచంద్రులఁబట్టుట.

గ్రహణి-స. అతిసారరోగము.
గ్రహము-స. 1. గ్రహించుట. 2. అనుగ్రహము. 3. చెఱ. 4. యుద్ధయత్నము. 5. పిశాచము. 6. సూర్యాది. (నవగ్రహములు: సూర్యుఁడు, చంద్రుఁడు, అంగారకుఁడు, బుధుఁడు, బృహస్పతి, శుక్రుఁడు, శని, రాహువు, కేతువు.) సమా. గ్రహపతి-సూర్యుఁడు. —రాజు-1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు. [గ్రహియించు.
గ్రహించు-స. 1. తీసికొను. 2. తెలిసికొను. యూ.
గ్రహీతుఁడు-స. గ్రహించువాఁడు. రూ. గ్రహయాళువు.
గ్రహీత-స.—పై—
గ్రహీనుఁడు-స. గాలిసోకినవాఁడు.

గ్రా

గ్రాంథికము-స. గ్రంథసంబంధమైనది.
గ్రాద-తె. కదుము.
గ్రామటిక-స. పల్లె. [ముఖ్యుఁడు.
గ్రామణి-స. 1. మంగలి. 2. గ్రామాధిపతి. 3.
గ్రామత-స. గ్రామసమూహము. [సింహము-కుక్క.
గ్రామము-స. 1. ఊరు. 2. సమూహము. సమా. గ్రామ
గ్రామీణ-స. 1. వేశ్య. 2. ము. గ్రామసంబంధమైనది. [సమా. గ్రామ్యధర్మము-సురతము.
గ్రామ్యము-స. 1. అసభ్యమైనది. 2. పామరము.
గ్రావము-స. 1. కొండ. 2. ఱాయి.
గ్రాసము-స. కబళము.
గ్రాహకము-స. గ్రహించునది.
గ్రాహము-స. 1. గ్రహించుట. 2. చెఱ. 3. మొసలి.
గ్రాహ్యము-స. గ్రహింపఁదగినది.

గ్రి

గ్రీవ-స. 1. మెడ. 2. మెడసరము. రూ. గ్రీవము.
గ్రీష్మము-స. 1. వేఁడిమి. 2. వేసఁగి.

గ్రు

గ్రుక్క-తె. 1. మ్రింగుట, గుటక. 2. ఊపిరి రూ. గ్రుక్కిలి. [బించు. రూ. గ్రుక్కిళ్లుమ్రింగు.
గ్రుక్కలుమ్రింగు-తె. 1. అపేక్షించు. 2. సంకో
గ్రుక్కుమిక్కును-తె. మాటాడనోరెత్తు.
గ్రుచ్చు-తె. 1. నాటు. 2. నాటించు. రూ. క్రుచ్చు.
గ్రుడ్డి-తె. 1. అంధత్వము. 2. అంధుఁడు. రూ. గుడ్డి. సమా. —వాటు-దైవికము.
గ్రుడ్డు-తె. 1. గ్రుడ్డితనము. 2. కనుగ్రుడ్డు. 3. పక్షిలోనగువాని అండము. సమా. —కాను పు-1. పక్షి. 2. సర్పము, అండజము. గ్రుడ్లగూబ-ఘూకము. రూ. గుడ్లగూబ. [కిటిపోటు.
గ్రుద్దు-తె. 1. పిడికిటితో పొడుచు. 2. కృ. పిడి
గ్రుద్దులాడు-గ్రుద్దుచుపోట్లాడు. కృ. గ్రుద్దులాట.

గ్రై

గ్రైవము-స. మెడనుగట్టెడుత్రాడు. రూ. గ్రైవేయము.
గ్రైవేయకము-స. మెడనుబెట్టెడిసొమ్ము.

గ్రొ

గ్రొచ్చు-తె. త్రవ్వు.
గ్రొయ్యు-తె. పల్లముపడు. కృ. గొయ్యి.

గ్లా, గ్లౌ

గ్లాని-స. శ్రమముచేఁ గలిగిన దౌర్బల్యము.
గ్లానుఁడు-స. తెవులుగొంటు.
గ్లౌ-స. చంద్రుఁడు.

ఘ

ఘంట-స. 1. అఱువదినిముసములకాలము. 2. ఒకవాద్యము. సమా. ఘంటాపథము - పదిబారల వెడల్పుగల రాజమార్గము.
ఘట-స. 1. గుంపు. 2. ఏనుఁగులగుంపు.
ఘటము-స. 1. కుండ. 2. ఏనుఁగుకుంభస్థలము.
ఘటకుఁడు-స. ఘటిల్లఁజేయువాఁడు.
ఘటన-స. కూర్పు. [(వి. గడియ.)
ఘటిక-స. ఇరువదినాలుగునిముసముల కాలము.
ఘటిల్లు-స. కలుగు.
ఘటీకారము-స. గడియారము.
ఘటీకారుఁడు-స. కుమ్మరి.
ఘటీయంత్రము-స. 1. ఏతము. 2. నీరెత్తురాట్నము.
ఘట్టన-స. గట్టించుట. [నవి తీయుచోటు.
ఘట్టము-స. 1. తీరము. 2. సుంకము మున్నగు

ఘట్టితము-స. గట్టింపఁబడినది.
ఘనము-స. 1. దట్టము. 2. మేఘము. 3. విరివి.
ఘనసారము-స. కర్పూరము.
ఘనాఘనము-స. కురియునట్టిమేఘము, తొలిమొ[గులు.
ఘనీభవించు-స. ముద్దకట్టు.
ఘనుఁడు-స. గొప్పవాఁడు.
ఘరట్టము-స. తిరుగలి.
ఘర్మము-స. 1. చెమట. 2. ఎండ. 3. వేఁడిమి. [4. వేసఁగి.
ఘర్షణము-స. ఒరయిక. క్రి. ఘర్షించు.
ఘస్మరుఁడు-స. తిండిపోతు.
ఘస్రము-స. 1. దినము. 2. నొప్పించునది.

ఘా

ఘాంటికుఁడు-స. రాజులను మేలుకొలుపువాఁడు.
ఘాతము-స. 1. దెబ్బ. 2. బాణము.
ఘాతించు-స. చంపు.
ఘాతిని-స. చంపునట్టిది.
ఘాతుకుఁడు-స. 1. చంపువాఁడు. 2. నొప్పించు[వాఁడు.
ఘాసము-స. లేఁతపచ్చిక.

ఘీ

ఘీంకారము-స. ఏనుఁగుకూఁత. (వి. గీఁక) రూ. ఘీంకృతి.

ఘు

ఘుణము-స. ప్రమానుతొలుచుపురుగు. సమా. ఘుణాక్షరన్యాయము-పురుగుతొలువఁగా కట్టెలపైనక్షరము లేర్పడిన రీతి.
ఘుర్ఘురము-స. పందికూఁత. క్రి. ఘుర్ఘురించు.

ఘూ

ఘూకము-స. గుడ్లగూబ. (వ్యు. ఘూయనికూయునది)
ఘూర్ణనము-స. తిరుగుడు. క్రి. ఘూర్ణిల్లు.
ఘూర్ణితము-స. 1. తిరుగుడువడినది. 2. కూరుకుపాటుపడినది.

ఘృ

ఘృణ-స. 1. కనికరము. 2. రోఁత.
ఘృణి-స. కిరణము.
ఘృతము-స. 1. నేయి. 2. నీరు.
ఘృష్టి-స. 1. పాఁచితీఁగ. 2. పోటీ. 3. రాయిడి. 4. కిరణము. 5. పంది.

ఘో

ఘోటకము-స. గుఱ్ఱము. (స్త్రీ. ఘోటిక, ఘోటీ.) (వ్యు. భూమియందుపొరలాడునది.)
ఘోణ- స. ముక్కు.
ఘోణి-స. 1. ఏనుఁగుదోమ. 2. పంది.
ఘోరము-స. 1. నక్క. 2. భయంకరము. సమా. ఘోరదర్శనము—పులి.
ఘోరుఁడు-స. 1. శివుఁడు. 2. భయంకరుఁడు.
ఘోషము-స. 1. గొల్లపల్లె. 2. ఆలమంద. 3. ఉఱుము. క్రి. ఘోషించు.
ఘోషణ-స. చాటించుట. రూ. ఘోషణము.
ఘోషవతి-స. వీణ.

ఘ్రా

ఘ్రాణము-స. 1. ముక్కు. 2. మూర్కొనఁబడినది. క్రి. ఘ్రాణించు. రూ. అఘ్రాణము.
ఘ్రాతము-స. మూర్కొనఁబడినది. రూ. ఆఘ్రాతము

చ

చంక-తె. కక్షము, బాహుమూలము. రూ. చంకిలి. చక్కిలి. సమా.—తాళి-చంకమూట.
చంకరము-స. 1. తేరు. 2. చెట్టు.
చంక్రమణము-స. దాఁటుట.
చంగము-స. 1. నేర్పరి. 2. చక్కనిది.
చంగలించు-తె. చలించు.
చంగు-తె. దాఁటుటయందగు ననుకరణము.
చంచత్-స. చలించునట్టి.
చంచరీకము-స. తుమ్మెద. (వ్యు. చరించుచుండు[నది)
చంచల-స. 1. లక్ష్మి. 2. మెఱుపు. 3. ము. చలించునది. 4. గాలి. క్రి. చంచలించు.
చంచలుఁడు-స. కాముకుఁడు.

చంచువు-స. పక్షిముక్కు.
చండము-స. భయంకరము. 2. కోపముగలది.
చండాతకము-స. వేశ్యలచల్లడము.
చండాలుఁడు-స. మాలవాఁడు. రూ. చాండాలుఁడు.
చండి-స. 1. పార్వతి. రూ. చండిక 2. కోపము గల ఆఁడుది. 3. చంపునట్టి ఆఁడుది.
చండి-వి. (చండి) 1. పార్వతి. 2. మూర్ఖపుపట్టు గలవాఁడు. 3. కూ్రరుఁడు. సమా.—పోతు-మూర్ఖపుపట్టుగల స్వభావముగలవాఁడు.
చండించు-స. మిక్కిలి కోపించు.
చండిమ-స. వాఁడిమి. [2. వాఁడిమిగలవాఁడు.
చండుఁడు-స. 1. మిక్కిలి కోపముగలవాఁడు.
చందనము-స. 1. కుంకుమపువ్వు. 2. గందము.
చందమామ-వి. (చంద్రముఁడు) చంద్రుఁడు. రూ. చందురమామ. సమా.—పులుగు-చకోరము.
చందము-వి. (ఛందము) 1. చందము. 2. విధము.
చందా-హి. 1. కానుక. 2. ధర్మార్థము వసూలగు పైకము.
చందరుఁడు-స. చంద్రుఁడు.
చందిరిక-వి. (చంద్రిక) వెన్నెల.
చందు-తె. 1. విధము. 2. అందము. 3. వి. చంద్రుఁడు. సమా. చందురా-చంద్రకాంతము.
చందురము-వి. (సిందూరము) కుంకుమ. రూ. చంద్రము, చెందిరము, చెంద్రము. సమా. చందురకావి-సిందూరవర్ణము. రూ. చంద్రకావి. —మామ-చంద్రుఁడు.
చందురుఁడు-వి. (చంద్రుఁడు) చందమామ.
చందువ-వి. (చంద్రోదయము) మేలుకట్టు, ఉల్లెడ. రూ. చందువా.
చంద్రకము-స. నెమలిపురికన్ను.
చంద్రకి-స. 1. నెమిలి. 2. కవుఁజు.
చంద్రము-స. 1. కర్పూరము. 2. నీరు. 3. బంగారు.
చంద్రము-చూ. చందురము.
చంద్రముఁడు-స. చంద్రుఁడు.
చంద్రిక-స. వెన్నెల. (వి. చందిరిక)
చంద్రుఁడు-స. నెల. సమా. చంద్రకాంతము-చలువరాయి. —చ్ఛందము-వేయిపేఁటలుగల హారము. —బీజము-వెండి. —శాల-1. పైమేడ. 2. వెన్నెల. —శేఖరుఁడు-శివుఁడు, నెలతాలుపు. —హాసము-కత్తి. చంద్రాతపము-వెన్నెల. చంద్రోదయము-ఉల్లెడ. (వి. చందురా)
చంపకము-స. సంపెఁగ. [స్థానము)
చంపు-తె. చావఁజేయు. సమా. చంపుఁడుగట్టు-వధ
చకితము-స. భయము.
చకోరకము-స. వెన్నెలపులుఁగు. రూ. చకోరము. (వ్యు. వెన్నెలఁజూచి తృప్తినొందునది.)
చక్క-తె. 1. సుందరము. 2. తిన్న. సమా. —ఁదనము-1. సౌందర్యము. 2. ఋజుభావము. రూ. చక్కన. చక్కనయ్య-1. సుందరుఁడు. 2. మన్మథుఁడు. క్రి. చక్కఁబడు-ప్రే. చక్కఁజేయు, చక్కఁబెట్టు.
చక్కి-తె. స్థానము.
చక్కియ-తె. ప్రక్క. [గిలిగింత.
చక్కిలి-తె. చూ. చంక. సమా.—గిలి,—గింత-
చక్కు-వి. 1. (షట్కము) ఆఱు. 2. (శల్కము) తునుక. క్రి. చక్కాడు, చక్కడుచు-1. ఖండించు. 2. చంపు.
చక్కెర-వి. (శర్కర) పంచదార. సమా.—తిండి-చిలుక. —విలుకాఁడు-మదనుఁడు.
చక్రము-స. 1. విష్ణునాయుధము. 2. బండికల్లు. 3. గుంపు. 4. దండు. 5. రాష్ట్రము. 6. కుమ్మరిసారె. 7. నీటిసుడి. 8. జక్కవ. సమా. చక్రదోల-రంకు(గు)ల రాట్నము.—ధరము-పాము.—ధరుఁడు-విష్ణువు. (ఇట్లే చక్రపాణి. మొ.) —పక్షము-హంస. —వర్తి-సార్వభౌముఁడు. (స్త్రీ. చక్రవర్తిని) —వాకము-జక్కవ. —వాళము-1. గుంపు. 2. మండలము. 3. లోకాలోకపర్వతము, చుట్టుఁగొండ. —వృద్ధి-వడ్డికివడ్డి. చక్రాంగము-1. హంస. 2. జక్కవ. (స్త్రీ. చక్రాంగి) చక్రి-1. విష్ణువు. 2. రారాజు. 3. కుమ్మరి. 4. హంస. 5. పాము.
చక్షువు-స. కన్ను. సమా. చక్షుశ్శ్రవము-పాము, కనువినికి.
చగుడు-తె. కారపుమన్ను. రూ. చవుడు, చౌడు.
చచ్చవుకము-వి. (చవుకము+చవుకము) సరియైన చౌకము.

చచ్చు-తె. మరణించు. కృ. చావు.
చటకము-స. పిచ్చుక. [రూ. చటిల్లు.
చటాలు-తె. వేయుటయందగు ననుకరణము.
చలము-స. చలించునది.
చటులువడు-తె. మొక్కపోవు.
చట్టి-తె. 1. చిన్నగోనె. 2. తొడకు వెలుపలి భాగము. 3. కవచము. 4. పూఁత. 5. తోలు. 6. పునుఁగుచట్టి.
చట్టన-తె. శీఘ్రముగా.
చట్టము-తె. 1. పునుఁగుచట్ట. 2. న్యాయశాస్త్రము. 3. మంచములోనగువాని పట్టెలచేరిక.
చట్టలుచీరు-తె. చంపు.
చట్టలువాపు-తె. నాశముచేయు.
చట్టి-తె. నోరువెడలుపుగల చిన్నమట్టి పాత్రము.
చట్టు-తె. 1. చాఁపజాయి. 2.జాయి. 3.శిష్యుఁడు.
చట్టువ-తె. తెక్క. రూ. చెట్టువ.
చట్టువము-తె. 1. గరిఁటె. 2. తెడ్డు.
చటాయి-తె. (చట్టు+జాయి) చాఁపజాయి.
చణకము-స. సెనగలు.
చతికిలు-తె. పిట్టలునేలనాను. రూ. చదికిలు.
చతురంగము-స. చదరంగము.
చతురంతయానము-స. పల్లకి.
చతురము-స. 1. గజశాల.
చతురస్రము-స. చదరము. [మొ.)
చతురాననుఁడు-స. బ్రహ్మ.(ఇట్లే చతురాస్యుఁడు.
చతురిమ-స. నేర్పరితనము.
చతురుఁడు-స. నేర్పరి. [2. నాలవది.
చతుర్థి-స. 1. పక్షమున నాలవదినము, చవుతి.
చతుర్దంతము-స. ఐరావతము, చౌదంతి.
చతుర్దశి-స. 1. పక్షమున పదునాలవతిథి. 2. పరివాదిని యను వీణ. 3. పదునాలవది.
చతుర్భుజుఁడు-స. విష్ణువు, ఉద్దకేలువేలుపు.
చతుష్కము-స. 1.చదుకము. 2.చవిక. 3.నాలుగు.
చతుష్టయము-స. నాలుగు.
చతుష్పదము-స. చదుకము.
చతుష్పదము-స. 1. ఒకకరణము. 2. నాలుగు కాళ్ల జంతువు. రూ.చతుష్పాత్తు, చతుష్పాదము.
చతుష్షష్టి-స. అఱువదినాలుగు.
చత్వరము-స. ముంగిలి.
చత్వరిక-స. బాలవిధవ. [రూ. చదరిక.
చదర-తె. 1.కూర్చుండెడుతడిక. 2. చిన్నవిసరి.
చదరంగము-వి. (చతురంగము) ఒకానొకయాట.
చదరము-వి. (చతురస్రము) 1. సమమైననాలుగు మూలలుగలది. 2. సమానమైనది.
చదలము-తె. సైన్యము.
చదలు-తె. ఆకాశము. సమా.—కాపు-వేలుపు. —మానికము-సూర్యుఁడు, ద్యుమణి.చదలేఱు-ఆకాశగంగ, వియన్నది.
చదికిలు-చూ. చతికిలు. [1. చంపు. 2. నలఁచు.
చదియు-తె. నలఁగు. కృ. చదియ. ప్రే. చదుపు-
చదుకము-వి. (చతుష్కము) నాలుగుదారులు కలి
చదుకు-తె. బురద. [యుచోటు.
చదును-తె. 1. సమప్రదేశము. 2. సమము.
చదుము-తె. గ్రుద్దు.
చదుర-వి. (చతుర) సమర్థురాలు. రూ. చదురాలు.
చదురు-వి. 1. (చతురము) నేర్పు. 2. ఆటకచ్చేరి. 3. (సదస్సు) సభ.
చదురుఁడు-వి. (చతురుఁడు) సమర్థుఁడు.
చదువు-తె. 1. పఠించు. 2. పఠనము. 3. విద్య. 4.బ.వేదములు. సమా. చదువరి-విద్వాంసుఁడు. చదువులపడఁతి-సరస్వతి. —పులుఁగు-చిలుక. —ముదుకఁడు-బ్రహ్మ. —య్య-ఉపాధ్యాయుఁడు. —వేలుపు-బ్రహ్మ. ప్రే. చదివించు-1. చదువఁజేయు. 2. పెండ్లిండ్లయందు వధూవరులకు కానుకలు పురోహితునిచే చెప్పించియిచ్చు.
చనవు-తె. 1. అధికారము. 2. అనురాగము. 3. కోరిక. 4. చెల్లుబడి. సమా. చనవరి-చనవుగలవాఁడు.
చను-తె. 1. పోవు. 2. చెల్లు. 3. తగు. 4. కడచు. 5. పొందు. 6. వి. చన్ను. సమా. —గప్పు-ఱవిక. రూ. చన్నుగప్పు. (ఇట్లే చనుమఱువు. మొ.) —కట్టు.—పై.—. —మఱ-చనుమొనచుట్టునుగల నలుపు. —ముక్కు-చూచుకము. (ఇట్లే—మొన,—మోము. మొ.) చనువాఁడు - చెల్లుఁబడికలవాఁడు. క్రి.—దెంచు-1. వచ్చు. 2. పోవు.

చనుప-తె. బిదారు.

చనుపకము-వి. (చంపకము) సంపెఁగ.

చన్నీళ్లు-తె. (చల్ల+నీళ్లు) శీతలోదకము.

చన్ను-వి. (స్తనము) 1. చూ. చను. 2. మొగలి యూడ. 3. తాటిముంజె.

చపల-స. 1. లక్ష్మి. 2. మెఱపు. 3. అంకుటాలు.

చపేటము-స. చాఁచినవేళ్లుగల అఱచేయి. (వి. చప్పట)

చప్ప-తె. 1. రసహీనము. (రూ. చవ్వ) 2. అణఁగినది. (చప్పన, చప్పఁదనము)

చప్పట-వి. 1. చపేటము. 2. చఱపు. క్రి. చప్పటించు-చఱచు.

చప్పరము-తె. 1. పైన పందిరివలె నేర్పఱచిన నలుచదరపు ప్రమానిచట్టము. 2. చౌకముతీర్చి వేసినపందిరి. 3. గుడారము. రూ. చప్రము. సమా. చప్పరమంచము-చప్పర మమర్చిన మంచము.

చప్పరించు-తె. చవిచూచు.

చప్పి-తె. లోపలికణఁగినది, చప్ప.

చప్పిడి-తె. 1. చప్పనిది. 2. లోపలికణఁగినది.

చప్పుడు-తె. శబ్దము. క్రి. చప్పుడించు.

చబుకు-హిం. జాటీ.

చమత్కారము-స. నేరుపు. రూ. చమత్కృతి.

చమరము-స. 1. వింజామరము. రూ. చామరము. 2. సవరము. 3. సవరపుమెకము.

చమరి-స. ఆఁడుసవరపుమెకము.

చమరు-తె. 1. అఱచేతకొట్టు. 2. చంపు.

చమురు-తె. 1. రాచు. రూ. చరుము. 2. కృ. నేయి, నూనె మొ.

చమువు-స. 1. 729 రథములు, అన్నియేనుఁగులు, 2187 గుఱ్ఱములు, 3647 కాల్బురు గల సేన. 2. సేన. సమా. చమూపతి-సేనానాయకుఁడు.

చయము-స. సమూహము.

చయ్యన-తె. శీఘ్రముగా.

చఱచు-తె. 1. అఱచేతతట్టు. 2. అఱచేతకొట్టు. 3. కొట్టు. 4. ఆక్రమించు. 5. తుడుచు. కృ. చఱపు.

చరణము-స. 1. తినుట. 2. తిరుగుట. 3. నడవడిక. 4. పాదము. 5. వేరు. సమా. చరణాయుధము-కోడి, అజ్జవాలు.

చఱపు-తె. 1. ఆస్ఫాలనము. 2. ఆచ్ఛాదనము.

చరమము-స. 1. కడపటిది. 2. పడమటిది. సమా. చరమక్రియ - అంత్యకర్మము. చరమాద్రి - అస్తగిరి.

చరము-స. 1. కదలునది. 2. తిరుగునది. (వ్య. అచరము) క్రి. చరించు. సమా. చరాచరము-1. జగత్తు. 2. తిరుగునది తిరుగనిది కలది.

చరలాడు-తె. క్రీడించు. కృ. చరలాట, చర్లాట, చరలాటము, చర్లాటము.

చఱి-తె. సంచరింపనశక్యమగుపర్వత శిఖరము క్రిందిచోటు. రూ. చఱియ.

చరి-తె. 1. గంజి. 2. అంబలి.

చరిత-స. నడవడి. రూ. చరితము, చరిత్ర, చరిత్రము.

చరుఁడు-స. 1. వేగులవాఁడు. 2. అంగారకుఁడు.

చరుము-చూ. చమురు.

చరువు-స. 1. హవ్యము. 2. హవ్యమువండెడు కుండ.

చర్చ-స. 1. విచారము. క్రి. చర్చించు. 2. చింత. 3. గంధము లోనగువాని పూఁత.

చర్మము-స. 1. తోలు. 2. కేడెము. సమా. చర్మకారుఁడు-మాదిగవాఁడు. చర్మి-కేడెము ధరించినవాఁడు.

చర్య-స. నడచుట, నిలుచుట, కూర్చుండుట, పరుండుటలయందు సమాహితుఁడగుట.

చర్వణము-స. నమలుట.

చర్వితము-స. నమలఁబడినది. సమా. చర్వితచర్వణము-నమలినదానిని నమలుట.

చల-స. లక్ష్మి.

చలచలన-తె. ద్రవరూపము.

చలము-తె. మాత్సర్యము. రూ. చలపకారము. సమా. చలపకారి-మాత్సర్యశీలుఁడు. చలపాది-పై.—రూ. చలమరి. క్రి. చలపట్టు-మాత్సర్యముగొను. రూ. చలముకొను. చలపొడుచు-చలపోరు-చలముతో పోరాడు.

చలనము-స. 1. కదలుట. 2. తిరుగుట. క్రి. చలించు.

చలవాది-తె. చావువార్త తెలుపువాఁడు.

చలాడము-తె. సగముతొడవఱకు తొడిగికొను గుడిగి. రూ. చల్లడము, చల్లాడము.

చలి-తె. శీతము. సమా. —కారు-1. శీతకాలము.

2. శిశిరఋతువు. (ఇట్లే చలితటి మొ.)—గరువు - మీఁదఇసుకగల జాతిపాఱునేల. —గొండ-హిమాద్రి. (ఇట్లే చలిగట్టు,—మల. మొ.) —చీమ-నల్లనిపెద్దచీమ. —ది-(చలి+అది) నీటఁబోసినఅన్నము; పర్యుషితము. రూ. చద్ది. —నట్టు-గాలి. —నెల-1. మాఘము. 2. ఫాల్గునము. —పందిరి-దాహమునకు నీరిచ్చుచోటు, ప్రప. —పని-శైత్యోపచారము. —పిడుగు-చెడగరపుమంచుగడ్డ. —యిసుక-హిమవాలుక. —వెలుఁగు-చంద్రుఁడు, శీతకిరణుఁడు. క్రి. —వాపు-బుజ్జగించు.

చలితము-స. కదలింపఁబడినది.

చలిమిరి-తె. చలువ, శైత్యము. రూ. చల్మిరి.

చలుపు-తె. 1. చేయు. 2. కడపు. రూ. సలుపు.

చలువ-తె. 1. శైత్యము. రూ. చలువడి. 2.ఉదికిన వస్త్రము. క్రి. చలువచేయు. రూ. చల్వ. సమా. —గట్టు-హిమవంతము. —జోతి-చంద్రుఁడు. —మిరియము-తోఁకమిరియము. —ఱాయి-చంద్రకాంతము.—ఱేఁడు-చంద్రుఁడు.

చల్ల-తె. 1.మజ్జిగ.2.శీతము.సమా. —చప్పుడు-జడుఁడు. —జంపు-భయంకరుఁడు. —రాడు-తరిగంబము. క్రి. చల్లపడు. చల్లనగు,చల్లారు.

చల్లడము-చూ. చలాడము.

చల్లన-తె. శైత్యము.

చల్లు-తె. 1. నీళ్లెగురవిడుచు. 2. విత్తనములు చల్లు. 3. కృ. చల్లుట. సమా. —పోరు-నీళ్లు చల్లుకొనుచు ఈఁదెడిఆట. క్రి. చల్లులాడు.

చవలము-తె. వరహాలో నెనిమిదవభాగము.

చవి-తె. 1. రుచి. 2. రసము.

చవిక-వి. (చతుష్కి) మండపము. రూ. చవికె.

చవ్వ-చూ. చప్పు.

చవ్వంచ-తె. (చవు+వంచ) అయిదు.

చషకము-స. 1. గిన్నె. 2. కల్లుత్రాగుపాత్రము. (వ్యు. దీనియందు పానముచేయుదురు)

చా

చాంచల్యము-స. చపలత్వము. [కాలపరిమాణము.

చాంద్రమానము-స. చంద్రునిగతినిబట్టి యేర్పఱచు

చాంద్రాయణము-స.భుజింపఁదగిన ముప్పదిరెండు కబళములలో చంద్రుని వృద్ధిక్షయముల ననుసరించి కృష్ణపక్షమందొక్కొక్క కడిగా తగ్గించుచు,శుక్లపక్షమందొక్కొక్క కడిగా హెచ్చించుచు భుజించి చేయు వ్రతము.

చాందిని-హిం. మేలుకట్టు.

చాంద్రి-స. వెన్నెల.

చాంపేయము-స. 1. బంగారు. 2. సంపెంగ.

చాఁగఱ-తె.నాశము.క్రి.—గొట్టు-చంపు.—గొను-1.కొట్టు. 2.ఖండించు.—లాడు-నాశముచేయు.

చాఁగు-తె. 1. దీర్ఘమగు. 2. దండాకారముగా నేలకువ్రాలు. 3. ప్రశంసార్థకము. రూ.సాఁగు. ప్రే. చాఁచు, చాఁపు. రూ.చాఁగిల్లు.కృ. చాఁగిలింత-నమస్కృతి. [కొను నల్లని ద్రవ్యము.

చాఁదు-తె. 1. నీళ్లపోసిరాచు. 2. బొట్టుపెట్టు

చాఁప-తె. 1. క్రిందపఱచుకొనునది. 2. ఓడకుఁగట్టెడి చాఁప. సమా.—కట్టు-చాఁపపఱపువంటి పఱపు. —ఱాయి-బండ. [గుకొలఁది వస్త్రము.

చాఁపు-తె.1.చాఁగఁజేయు.2.కృ.చాఁచుట.3.పడు

చాకచక్యము-స. చకచక భావము, నేర్పు.

చాకల-తె. గుడ్డలుదికి జీవించుజాతి. (పుం.చాకలి, చాకి. స్త్రీ. చాకిత)

చాకిరి-హిం. నీచమైన కొలువు.

చాకు-హిం. కత్తి.

చాగము-వి. (త్యాగము)ఈవి.సమా. చాగకాఁడు, చాగి-త్యాగి. —రతనము-చింతామణి.

చాగు-తె. 1. పోవు. 2. ప్రవర్తిల్లు. 3. యత్నించు. రూ. సాగు. సమా.—బడిక-1. పూజ. 2. నమస్కారము.

చాచి-తె. స్తన్యము. (బాలభాష)

చాటు-తె. 1. విశదపఱచు. రూ. చాటించు. 2. నెపముపెట్టు. 3. మఱుఁగు.క్రి.చాటువడు.

చాటువ-తె. 1. చాటించుట. 2. నెపము.

చాటువు-స. ప్రియమైన మాట. [దె కాఁడు.

చాడీ-హిం. కొండెము. సమా. చాడీగొట్టు-కొం

చాడుపు-తె. విధము. రూ. చాడ్పు.

చాతకము-స. వానకోయిల.

చాతు-అ. ధరించు. సమా. చాతనివాఁడు-యజ్ఞోప
వీతము ధరింపనివాఁడు. శ్రీవైష్ణవుఁడు.
చాతురి-స.నేర్పు. [శుద్ధమువఱకుచేయుఒకవ్రతము.
చాతుర్మాస్యము-స. ఆషాఢశుద్ధము మొదలు కార్తిక
చాతుర్యము-నేర్పు. రూ. చాతురి. [జాతులు.
చాతుర్వర్ణ్యము-స. బ్రహ్మక్షత్రియవైశ్య శూద్ర
చాదస్తము-వి. (ఛాందసము) లోకజ్ఞానములేమి.
(పుం. చాదస్తుఁడు.)
చాన-తె. ఆఁడుది.
చానపి-తె. కలయంపి. [బడునది)
చాపము-స. ధనుస్సు (వ్యు. వెదురుతో చేయఁ
చాపరువు-తె. చావుపరువు.
చాపలము-స. చపలభావము. రూ. చాపల్యము.
చామ-వి. (శ్యామ) 1. యౌవనవతి. 1. నలుపు.
3.ఒకతెగ పైరు. [చామనచాయ-నల్లనిరంగు.
చామనము-వి. (శ్యామలము) నలుపు. సమా.
చామరము-స. వింజామరము.(వ్యు.చమరమృగపు
వెండ్రుకలతో చేయఁబడునది.)
చామీకరము-స. బంగారు.
చాయ-వి. (ఛాయ) 1. కాంతి. 2.సూర్యునిభార్య.
3. నీడ. తె. 4. పోలిక. 5. రంగు. 6.వైపు.
7. జాడ. 8. సమీపము. 9. చక్కన. సమా.
—పట్టి-శనైశ్చరుఁడు.--మగఁడు-సూర్యుఁడు.
క్రి.—వాఱు-పోలు.
చాఱ-తె. 1. గీఱ. రూ. చాఱిక.2. మోరటచెట్టు.
సమా. చాఱలమెకము-పులి.
చారణుఁడు-స. 1. నానాదేశ సంచారకుఁడైన నట్టు
వుఁడు. 2. ఒకతెగ ఖేచరుఁడు.
చారము-స. 1. చెఱ. 2.నడ. సమా. చారవాయు
వు-పడమటిగాలి.
చాఱిక-తె. చాఱ.
చారిత్రము-స. చరిత్రము. [నూడ్చు.
చారు-తె. పోరకకట్టయడుగుతో నుఱిచిన కళ్లము
చారు-తె. 1. సున్నముకలిసినకల్లు. 2. సంబార
ములుచేర్చి కాచిన చింతపండురసము.
చారువు-స. 1. బృహస్పతి. 2. ఒప్పిదమైనది.
చాలనము-స. జల్లెడ. రూ. చాలని.
చాలు-తె.1.కావలసినంతయగు.2.ఓపు. 3.వరున.
4. దున్నునప్పుడు కఱుచేనేర్పడురేఖ. 5.ధార.
సమా. —పేరంటిపూఁబోఁడి - సీతాదేవి. —
మాసి - పరాధీనుఁడు. —వాఁడు - శక్తుఁడు.
చాలమి - అశక్తి. చాలిక - సామర్థ్యము.
చాలుపు-వరుస. చాలుబడి-చాలిక. క్రి. చాలిం
చు-1. నిలుపు. 2. శక్తముగఁజేయు.
చావడి-తె. 1. కొలువుకూటము. 2. మండపము.
చావు-తె. మృతి.

చి

చించు-తె. చినుఁగఁజేయు. రూ. చింపు.
చింత-తె. చింతచెట్టు.
స. 1. తలఁపు. 2. వ్యసనము. క్రి. చింతించు.
చింతన-స. పలుమాఱు తలఁచుట.
చింతనీయము-స. చింతింపఁదగినది. [తనము.
చింతామణి-స. కోరికలొసఁగు దేవమణి. చాగర
చింతితము-స. చింతింపఁబడినది.
చింత్యము-స. చింతింపఁదగినది.
చిందము-తె. శంఖము.
చిందఱ-తె. విజృంభణము.
వి. (ఛిద్రము) 1. రంధ్రము. 2. ఖండము.
సమా. —వందఱ-1. తునాతునుకలు. 2. కల
గుండు. క్రి.—గొను-విజృంభించు. —రేఁగు-
ఆవేశమెత్తు. —పోవు-తూఁటుపడు.—సేయు-
భేదించు.
చిందియ-తె. జెట్లకుల్లాయ. [చు.కృ.చిందిలిపాటు.
చిందిలి-తె. చలించినది. క్రి.—పడు-సంభ్రమిం
చిందిలు-తె. చలించు.
చిందు-తె. 1. నీళ్లు తొనఁకిపడు. 2.రాలు. 3.వ్యా
పించు. 4. వెచ్చముసేయు. 5. నాట్యము.
6. మాదిగలయొద్ద యాచించు ఒకతెగ. క్రి.
చిందాడు-నాట్యమాడు. రూ. చిందుద్రొక్కు.
చిందులుద్రొక్కు.
చిందువ-తె. చిన్నపెళ్ల.
చిందువందు-తె. చెదరినది.
చింపి-తె. చినిగిన వస్త్రము. రూ. చింపు.
చింపితి-తె. 1. బిఱుసెక్కిన చిన్నవంకర వెండ్రు
కలు. 2. విరియఁబోసికొన్నది. 3. చింపి.

చింపు-తె. 1. చించు. 2. చినిఁగిన వస్త్రఖండము.
చింబు-తె. మేఁక. సమా. చింబోతు-(చింబు+పోతు) మేఁకపోతు. [చిక్కటారి.
చికటారి-తె. (చికి+కటారి) చిన్నకటారి. రూ.
చికమక-తె. చిక్కు.
చికిచికి-తె. చిన్న. [చికిత్సించు.
చికిత్స-స. రోగమునకుఁ జేయు ప్రతిక్రియ. క్రి.
చికిత్సకుఁడు-స. వైద్యుఁడు.
చికినము-వి. (చిక్కణము) చాయవక్క. రూ. చికిని.
చికిలి-తె. తుడిచి చిక్కఁజేయుట.
చికిలు-తె. పసవుతో నేడ్పు.
చికీర్ష-స. చేయనిచ్ఛ. (పుం. చికీర్షువు)
చికురము-స. 1. వెంట్రుక. 2. కదలునది.
చిక్కంటె-తె. తలచిక్కుడీసికొనెడి నిడుపుదువ్వెన.
చిక్కటారి-చూ. చికటారి. [3. తఱచైనది.
చిక్కణము-స. 1. చాయవక్క. 2. నునుపైనది.
చిక్కన-వి. (చిక్కణము) 1. తఱచు. 2. దార్ఢ్యము. 3. బలము.
చిక్కము-వి. (శిక్యము) 1. ఉట్టి. తె. 1. దారముతో అల్లినసంచి. 2. పసుల మూతికిఁ గట్టు బుట్ట.
చిక్కు-తె. 1. కృశించు. 2. తక్కు. 3. తగులు. 4. దొరకు. 5. మిగులు. 6. మెలి. 7. టంకము. క్రి. చిక్కుపడు-1. మెలిపడు. 2. సంకటపడు. కృ. చిక్కుపాటు. [చీకొట్టు.
చికొట్టు-తె. (చీ+కొట్టు) చీ చీ యను. రూ.
చికోల-తె. చిక్కంటె.
చిగురు-తె. 1. పల్లవము. 2. లేఁత. రూ. ఇగురు. చివురు. క్రి. చిగిరించు, చిగురుచు. కృ. చిగిరింత. సమా. చిగురాకుదిండి-కోకిల. —విలుకాఁడు-మదనుఁడు. —బోఁడి-1. చిగురువలె మనోజ్ఞాంగములుగల ఆఁడుది. 2. ఆఁడుది. క్రి. చిగురొత్తు-1. చిగురుచు. 2. అనురక్తమగు.
చిచ్చు-వి. (శుచి) 1. అగ్ని. 2. తాపము. సమా. చిచ్చఱ-(చిచ్చు+అఱ) అగ్నిమయము. రూ. చిచ్చుఱ. చిచ్చఱకంటి-శివుఁడు.
చిటపొట-తె. ఈర్ష్యచేఁగలుగు స్త్రీకోపము.
చిటి-తె. చిన్న. రూ. చిట్టి. సమా. —తాళము-కఱతాళము. —పోటి-అల్పము. —వ్రేలు-చిన్నవ్రేలు.
చిటిక-తె. 1. నడిమివ్రేలిని పెద్దవ్రేలిని చేర్చి ధ్వనింపఁజేయుట. 2. అట్లు ధ్వనింపఁజేయునంతకాలము. క్రి. చిటికరించు. కృ. చిటికరింత.
చిటికెన-తె. చిన్నవ్రేలు, కనిష్ఠిక.
చిటుకు-తె. అల్పశబ్దము. రూ. చిటుక్కు. క్రి. చిటుకను, చిటుక్కను.
చిటులు-తె. 1. పగులువాఱు. 2. మిక్కిలికోపించు. 3. వృత్తాంతము. రూ. చిట్లు.
చిట్ట-తె. 1. ఆశ్చర్యము. 2. చిన్నపొద. క్రి. చిట్టమిడుచు. చిటికవేయు.
చిట్టకము-తె. 1. శృంగారచేష్ట. 2. లీల. 3. కపటము. రూ. చీటకము.
చిట్టచివర-తె. (చివర+చివర) మిక్కిలి చివర.
చిట్టి-తె. 1. చిన్న. రూ. చిటి. 2. సోలయందు నాలవభాగము. సమా. చిట్టంటులు-నఖక్షత దంతక్షతములు. —చేఁతలు-విలాసము. చిట్టాముదము-చిన్నతెగ ఆముదపుచెట్టు. చిట్టుడుకునీళ్లు-పొంగునీళ్లు. చిట్టుములు-(చిట్టి+ఉములు) గర్భిణికిఁగలుగు లక్షణము. చిట్టెలుక-చిన్నతెగయెలుక. క్రి. చిట్టాడు-1. సంచరించు. 2. తప్పటడుగులిడు. 3. ప్రసరించు. 4. చలించు. 5. క్రీడించు.
చిట్టియ-తె. 1. వెదురుకనుపులనుండి పుట్టు సన్నని కట్టె. 2. వస్త్రపు టంచులసన్నకమ్మి. రూ. చిట్టె.
చిట్టియము-తె. ఇనుముకాఁచునప్పుడు వచ్చుమలికిట్టము. రూ. చిట్టెము. [గలవాఁడు.
చిట్లు-చూ. చిటులు. సమా. —కట్టె-మిక్కిలి కోపము
చిడిపి-తె. 1. అల్పము. 2. పరుషము. రూ. చిలిపి.
చిడిముడి-తె. తొట్రుబాటు. క్రి. —పడు. కృ. —పాటు.
చిడుగు-తె. అల్పము.
చిడుము-తె. చిన్నకుఱుపు.
చిత-స. 1. సొద. 2. ప్రోగు. రూ. చితి.
చితుకు-తె. కుఱుపులోనగునవి నలఁగు.
చిత్త-వి. (చిత్ర) పదునాలవనక్షత్రము. సమా. చిత్తడి-(చిత్త+తడి) మిక్కిలితడి. చిత్తఱి. (చిత్త+తఱి) వర్షర్తువు.
చిత్తగించు-వి. (చిత్తము+ఇంచు) 1. నమస్కరించు. 2. తలఁచు. 3. యోచించు.

చిత్తము-స. మనస్సు. [సందలిరూపు.
చిత్తరువు-వి. (చిత్రము) 1.ఆశ్చర్యము.2.పటము
చిత్తిని-వి. (చిత్రిణి) ఒక స్త్రీజాతి.
చిత్తు-తె. మొదట వ్రాసిదిద్దనిది. స. జ్ఞానము.
చిత్ర-స. చిత్త.
చిత్రభాను-స. అఱువదింటపదునాఱవసంవత్సరము.
చిత్రము-స. 1. ఆశ్చర్యము. 2. పటమునవ్రాసిన రూపము. 3.నానావర్ణము.4.ఒకతెగ కవిత్వము. క్రి. చిత్రించు.సమా. చిత్రకంఠము-కపోతము. చిత్రకము - చిఱుతపులి. రూ. చిత్రకాయము. —కారుఁడు-చిత్తరువు వ్రాయువాఁడు. రూ. చిత్రకుఁడు. —గుప్తుఁడు-1. యముఁడు. 2.యమునొద్ద లెక్కవ్రాయు కరణము.—బింబము - ఊసరవెల్లి. —భానుఁడు-1. అగ్ని. 2. సూర్యుఁడు. —శిఖండిజుఁడు-బృహస్పతి.
చిత్రిణి-స. ఒక స్త్రీజాతి.
చిత్రితము-స. చిత్రింపఁబడినది.
చిదక-తె. చప్పట. రూ. చిరుక.
చిదగొద-తె. వ్యత్యాసము.
చిదియు-తె. నలఁగు. కృ. చిరక, చిదుక.
చిదుకు-తె. చిప్పిలు. ప్రే. చిదుపు.
చిదుగు-తె. ఎండిన సన్నపుల్ల, సమిధ.
చిదుము-తె. 1. గిల్లు.2.పూలుకోయు.3.త్రుంచు. 4. వైచు. 5. కృ. చిదురు.
చిదురలు-తె. 1. సూక్ష్మఖండములు. 2. సూక్ష్మ. భాగములు. రూ. చిదురుపలు, చిద్రుపలు.
చిన-చూ. చిన్న.
చిని-చూ. చిన్ని. [చింపు.
చినుఁగు-తె. వస్త్రాదులు ఛిన్నమగు. ప్రే.చించు,
చినుకు-తె. 1. కాఱు. 2. కురియు. 3. కార్చు. 4. కృ.వర్షబిందువు. సమా.—పూస-ముత్తెము.
చిన్న-తె. 1. అల్పము. 2. కనిష్ఠము. సమా. —నాఁడు-బాల్యసమయము. రూ.చిన్నటనాఁడు. —వాఁడు-బాలుఁడు. —ది-1.బాలిక.2.చిన్న వస్తువు.
చిన్నము-తె. నాలుగు గురిగింజల యెత్తు.
చిన్నరిపొన్నరి-తె. మిక్కిలి మనోజ్ఞము. రూ. చిన్నారి పొన్నారి.
చిన్నవోవు-తె. ఖిన్నుఁడగు.
చిన్నారి-చూ. చిన్నరి పొన్నరి.
చిన్ని-తె. 1. చిన్న. 2. మనోజ్ఞము.
చిన్నిదము-తె. 1. చిన్నిపువ్వు. 2 బంగారు.
చిన్నిపువు-తె. సమస్కారము. రూ. చిన్నిపువ్వు.
చిన్నియ-వి. (చిహ్నము) 1. గుఱుతు. 2. విలాసము. రూ. చిన్నె. సమా. చిన్నెలాఁడి-విలాసవతి. (పుం. చిన్నెలాఁడు)[ముక్కుగలవాఁడు.
చిపిటము-స. 1. అడుకులు. 2. దు. చప్పట
చిప్ప-తె. 1. కప్పచిప్ప. 2. కల్లుత్రాగుగిన్నె. 3. టెంకాయచిప్ప. 4. తాఁబేటిచిప్ప.5.ముత్తెపుఁజిప్ప. 6. మోఁకాటిచిప్ప. 7. తలపుఱ్ఱె. 8. తునుక. 9. చేఁపపొలసు. సమా.—కత్తి-మోటకత్తి. —కూఁకటి-పిల్లజుట్టు.—గొడ్డలి-చెట్లునఱకు గొడ్డలి. —పెడక-ఇంటిపార్శ్వముల కప్పు. —ముత్తెము - చేఁతముత్తెము. —మూతి-కళాహీనమగు మొగము.
చిప్పిలు-తె. నీటిబొట్టులోనగునవి లోనుండి పైకుఱుకు. రూ. చిప్పిలు.
చిప్పెవాఁడు-తె. కుత్రపువాఁడు.
చిబుకము-స. గడ్డము. రూ. చుబుకము,చీబుకము.
చిబుకు-తె. చప్పరించు. [రూ. చిమ్మట.
చిమట-తె. వస్త్రాదుల పాడుచేయుపురుగు, ఝిల్లి.
చిమిడిక-తె. చిమిడిన అన్నము.
చిముటు-తె. కనుసైఁగచేయు.
చిముడు-తె. 1. అన్నమధికముగా ఉడికి ముద్దయగు. 2. పాకముచెడు. ప్రే. చిముడుచు.
చిమ్మ-తె. (చిమ్మినది) జలకణసమూహము.
చిమ్మచీఁకటి-తె. గాఢాంధకారము.
చిమ్మట-చూ. చిమట.
చిమ్మదిరుగు-తె. గిరగిర తిరుగు.
చిమ్మనము-తె. చిమ్ముట. సమా. చిమ్మనగ్రోవి-జలక్రీడయందునీళ్ల చిమ్మెడు. గొట్టము.
చిమ్మిరేఁగు-తె. మిక్కిలి విజృంభించు.
చిమ్మిలి-తె. నువ్వులు, బియ్యపుపిండి, బెల్లము చేర్చి దంచిన పిండి.
చిమ్ము-తె. 1. వైచు. 2. మీటు. 3. పొడుచు. కృ. 4. పొడుచుట. 5. మీటుట.

చిమ్ముడు-తె. చిమ్మట.
చియ్య-తె. కంద.
చిరంటి-స. 1. ఐదువరాలు. 2. జవరాలు.
చిరంతనము-స. బహుదినములది.రూ.చిరత్నము.
చిఱచిఱ-తె. కోపవికారము.
చిరమర-తె. భేదము.
చిరము-స. బహుకాలము. సమా. చిరక్రియుఁడు-తామసించి కార్యముచేయువాఁడు. రూ. చిరకారి. —జీవి-1. చిరకాలము జీవించువాఁడు. 2. కాకి. 3. విష్ణువు. రూ. చిరంజీవి. చిరాయువు-వేలుపు.
చిరాకు-తె. కోపము.
చిరి-స. చిలుక.
చిఱు-తె. సమాసమందు చిఱుత శబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము.—గాలి-మందిమారుతము. —గూబ - పైఁడికంటి. —తిండి-భక్ష్యము. —తొడ-పిక్క.—నవ్వు-స్మితము. —వాలు-ఇగురఁగాఁచిన పాలు. రూ. చిలువాలు.
చిరుఁగు-తె. చినుఁగు.
చిఱుత-తె. 1. చిన్న. 2. చిన్నజాతిపులి.
చిఱుతుక-తె. చిన్నవయసుగల ఆఁడుది.
చిరునామా-హిం. పై విలాసము.
చిఱుము-తె. 1. విజృంభించు. 2. చిమ్ము.
చిట్టి-తె. 1. కోపము. 2. చింపి.
చిట్టిచిట్టి-తె. తొట్రుపాటు.
చిట్టిలువొడుచు-తె. తొట్రుపడు.
చిట్టు-తె. కోపము. క్రి. చిట్టుమను.
చిట్టుద్ది-తె. (చిఱు+ఉద్ది) చిన్నయుద్ది.
చిట్టుముట్టాడు-తె. 1. పెనఁగులాడు. 2.భేదించు.
చిలిపి-తె. 1. అల్పము. 2.నికృష్టము.రూ.చిడిపి.
చిలివిలివోవు-తె. సందడించు.
చిలుక-తె. కీరము, శుకము. రూ. చిల్క. సమా. —తాళి - చిలుకరూపేర్పఱచిన పతకము. —రౌతు-మదనుఁడు.
చిలుకలకొలికి-చిలుకకొలుకులవంటి కొలుకులు గల ఆఁడుది. —కొయ్య-ఉడుపులు తగిలించు గూటము, నాగదంతకము.
చిలుకడ-తె.(చిలుకు+కడ)పగ్గములోనగువానికొ
చిలుకరించు-తె.చిలుకు. [నను వేయు కొలికిముడి.
చిలుకు-తె. 1. చిందు. 2. ప్రసరించు 3. మీఱు. 4. చల్లు. 5.త్రచ్చు. 6.కొలికి. 7.గొంద్లెము. 8. బాణము. 9. బాణపు అలుఁగు. 10.దోఁటి.
చిలుకుడు-తె. చిలుకుట.
చిలుప-తె. 1. కొంచెముగచేరి నిలిచిన నీళ్లు. 2. జందెమువలె చుట్టిన నూలిచుట్ట.3.అల్పము.
చిలుము-తె. 1. రాగిలోనగు లోహములందుఁగల మురికి. 2. విషము. 3. పొగపీల్చుట కుపయోగించు గొట్టము. సమా. —వాలు-తులువ.
చిలువ-తె. (చిలుము+వాయి) పాము. సమా. —తాలుపు-శివుఁడు. —తిండి-1.గరుడుఁడు. —ఱేఁడు-శేషుఁడు.
చిలువాయినము-తె. 1. చిల్లర, క్షుద్రము.
చిలువాలు-తె. ఇగురఁగాఁచినపాలు, ఆనవాలు.
చిల్ల-తె. కతక వృక్షము.
వి. (శల్యము) విషము. సమా.—కోల-తోమరము.—గొండి-కలహకారి.—మడ్డి-అందుగు బంకతోఁజేసిన ధూపద్రవ్యము. [పెంకు.
చిల్లపెంకు-తె.(చిల్లర+పెంకు) తునిఁగిన చిన్న
చిల్లర-తె. (చిల్లి+అఱ) 1.కొంచెపాటి నాణెము. 2.చింతపండు మున్నగునరకు.3.సామాన్యము.
చిల్లి-తె. రంధ్రము.
చిల్లింగి-తె. ఉచ్చాటనక్రియ.
చిల్లు-తె. చిమ్మటయందగు ననుకరణము.
చిల్లుపొల్లు-తె. కలఁత.
చివఁగి-తె. ఒకతెగ వేఁటకుక్క. రూ. చివ్వఁగి. సివఁగి, సివ్వఁగి.
చివక-తె. సన్నని నిడుపాటికొమ్మ, బెత్తి.
చివర-తె. కొన.
చివుక-తె. పాతికరూపాయ.
చివుకు-తె. 1. సారహీనమగు. 2. ఎగయుట యందగుధ్వని. రూ. చివుక్కు.
చివుక్కుమను-తె. మనసు కలఁగు.
చివురు-చూ. చిగురు. [లాఁడి-కలహశీలురాలు.
చివ్వ-తె. 1. కలహము. 2. చివక. సమా. చివ్వ
చివ్వఁగి-చూ. చివఁగి.

చివ్వ-తె. 1. చెక్క. 2. బిగువుచేయుటయం దగుధ్వని.
చివ్వన-తె. శీఘ్రముగా.
చిహ్నము-స. 1. గుఱుతు. 2. పెక్కెము.

చీ

చీ-తె. తిరస్కారార్థకము. క్రి. చీకొట్టు.
చీఁకటి-తె. (చీఁకు+కట్టు) అంధకారము. సమా. —గాము-రాహువు. —గొంగ-సూర్యుఁడు. —చెట్టు-తమాలవృక్షము. —తప్పు-జారత్వము. —యోఁగ-చిన్న దోమ.
చీఁకిలి-తె. చీఁపురుకట్ట.
చీఁకు-తె. 1. చప్పరించు. 2. చుంబించు. 3. అంధుఁడు. రూ. చీకు. సమా. చీఁకురువాయి-ఒకతెగ గబ్బిలము, ఋషిపక్షి, జతుక. క్రి. చీఁకురించు-అంధమగు.
చీఁదఱ-తె. 1. ఉపద్రవము. 2. వి. ఛిద్రము. క్రి.—గొను-తె. 1. ఉపద్రవపడు. 2. ఆవేశమెత్తు. —ఉరేఁగు-ఆవేశమెత్తు.
చీఁదు-తె. చీమిడి బయలుపడ ముక్కునదిమి ఊపిరివిడుచు.
చీఁపురు-తె. శోధకకట్ట, సమ్మార్జని.
చీకాకు-తె. (చీకు+ఆకు) 1. చివికిన ఆకు. 2. నలఁకువ. క్రి.—పడు.
చీకిలించు-తె. మిఱుమిట్లుగొను.
చీకిలిమాకిలి-తె. కొక్కిరిబిక్కిరి.
చీకు-తె. 1. సారహీనమగు. 2. కృ. నిస్సారము. రూ. చివుకు. 3. అంధుఁడు. రూ. చీఁకు.
చీటకము-చూ. చిట్టకము.
చీటి-హిం. 1. చిన్న జాబు. 2. జాబు. 3. రంగుల ముద్రగల వస్త్రము. రూ. చీటి.
చీటికిమాటికి-తె. మాటిమాటికి.
చీడ-తె. పైరులను చెఱిచెడి పురుగు.
చీపు-అ. అరఁటిగెలలో నొకభాగము. నత్తము.
చీమ-తె. పిపీలిక.
చీమిడి-తె. నాసామలము, శింఘాణము.
చీము-తె. చెడితెల్లనైన నెత్తురు, పూయము.
చీర-వి. (చీరము) 1. (మునుపు) వస్త్రము. 2. (ఇప్పుడు) ఆఁడుదిధరించుకోక. సమా. —పేను, —పోతు - గుడ్డనంటుకొనియుండు తెల్లపేను, ధేనుకము.
చీరణము-తె. చిన్నయులి. రూ. చీర్ణము.
చీరము-స. 1. కౌపీనము. 2. నారచీర. 3. నలువది పూసలు గ్రుచ్చిన సరము.
చీరిక-తె. పాయ. రూ. చీలిక.
చీరు-తె. 1. చీల్చు. రూ. చీఱు. 2. పిలుచు. [కృ. చీరుడు.
చీఱు-తె. 1. గీఱు. 2. చీల్చు. కృ. చీఱుడు.
చీల-తె. మేకు, కీలము. రూ. సీల.
చీలమండ-తె. కాలిమడమ కిరుప్రక్కలనుండు కీలు, గుల్ఫము. రూ. సీలమండ.
చీలి-తె. పిల్లి. (బాలభాష)
చీలిక-చూ. చీరిక.
చీలు-తె. బ్రద్దలగు. కృ. చీరిక, చీలిక. ప్రే. [చీలుచు, చీల్చు.
చీవాట్లు-తె. (చీ+పాటులు) గద్దింపు మాటలు.

చు

చుంగు-తె. 1. వ్రేలాడు. 2. వస్త్రపు కుచ్చెకొన.
చుంగుడు-తె. నిలువయగు చిల్లర.
చుంచు-తె. తలకు ముందుప్రక్కవిడిచిన పిల్లజుట్టు. వి. (చుచుందరి) కంపెలుక. సమా.—మిద్దె-గోపురమువలె పొడవైన కట్టడము.
చుండు-తె. 1. కాఁగు, ఇగురు. రూ. చూఁడు. 2. తలపై ఉప్పుపూచినట్లు పూచు వ్యాధి. సమా. చుండెలుక-చుంచు.
చుంబకము-స. 1. త్రాసుముల్లు. 2. సూదంటుఱాయి.
చుంబకుఁడు-స. 1. పెక్కుగ్రంథము లించించుక చదివినవాఁడు. 2. ముద్దుపెట్టుకొనువాఁడు. 3. మోసకాఁడు.
చుంబనము-స. ముద్దు. క్రి. చుంబించు.
చుఁడి-తె. చూచుఁడి. రూ. చుఁడీ, చుఁడు. (ఇవి సకారాదియునగు)
చుక్క-వి. (శుక్రుఁడు) 1. శుక్రనక్షత్రము. 2. నక్షత్రము. 3. గుండ్రనిబొట్టు. 4. నీరు మున్నగువానిబొట్టు. సమా. —కూర-ఒకతెగ కూరాకు. —చేఱు-1. నుదుటవ్రేలాడవైచు పతకము. 2. చుక్కలచాలు. —యెదురు

పుత్రుఁడెదురుగానుండుట (అశుభము. చుక్కవాలు. అనియు) —ల తెరువు - మిన్ను. —ఱేఁడు-చంద్రుఁడు. (ఇట్లే—దొర,—రాయఁడు మొ.) చుక్కాను-(చుక్క+ఆను) పడవనడుపుతెడ్డు, అరిత్రము.

చుక్రము-స. 1. చింతపండు, 2. పులుపు.

చుచుందరి-స. చుంచు. రూ. చుందరి. (వ్యు. ధాన్యములను ఛేదించునది.)

చుచ్చు-తె. 1. మేఁక. 2. సంతాపమునందు కలిగించుధ్వని. క్రి. చుచ్చుకొట్టు. [చుఱుకు.

చుచ్చుఱుకు-తె. (చుఱుకు+చుఱుకు) మిక్కిలి

చుట్ట-తె. 1. గుండుగాచుట్టినది. 2. పొగచుట్ట. 3. మోపుక్రింద తలపైనుంచుకొను చుట్ట. సమా. —కుదురు-కుండలు కుదురుటకుంచు వెంటిలోనగువాని చుట్టు.

చుట్టము-తె, 1. బంధువు. 2. సంబంధి. 3. స్నేహితుఁడు. 4. బంధుత్వము. (చుట్టఱికము-బంధుత్వము)

చుట్టు-తె. 1. చుట్టగాచుట్టు. 2. తిరిగిరాఁజేయు. కృ. 3. చుట్టిరాఁజేయుట. 4. తిరిగితిరిగిపోఁదగినమార్గము. 5. నాలుగుప్రక్కలు. సమా. చుట్టిల్లు-నిట్రాలునాటి గుండ్రముగాఁగట్టినఇల్లు, చుట్టుగుడిసె. చుట్టలుఁగు-చక్రాయుధము.(ఇట్లే చుట్టుఁగైదువు,—వాలు, మొ.) చుట్టుఁగొండ-చక్రవాళము. (ఇట్లే—గట్టు,—మల. మొ.) —ఁబులుఁగు-చక్రవాకము. —కొల్లారము-కొల్లారము, కొల్లారుబండి. —గుల్ల-వలయాకారశంఖము. —దలి-చుట్టుట. —మాలియ-గుండ్రనియిల్లు. —వేదెము - గుఱ్ఱపుమండలగతి. క్రి. చుట్టివచ్చు-1. ప్రదక్షిణించు. 2. పరివేష్టించు. చుట్టుకొను-పరివేష్టించు, చుట్టువాఱు.

చుప్పనాక-వి. (శూర్పణఖ) రావణునిచెల్లెలు. రూ. చుప్పనాతి.

చుబుకము-స. గడ్డము. రూ. చిబుకము.

చుబ్బనచూఱ-తె. (చూఱ+చూఱ) మిక్కిలి చూఱ, పెద్దకొల్ల.

చుమి-తె. చూడుమి. రూ. చుమీ, చుము, చుమ్మి, చుమ్మీ, చుమ్ము, చుమె, చుమ్మె. (ఇవి సకారాది యునగు.)

చుమ-తె. పై.— రూ. చుమా, చుమ్మ, చుమ్మా,

చుమ్మ-తె. 1. వేదన. 2.చుమ. సమా.—చుట్టు-కడుపునఁగలుగువేదన. క్రి. చుమ్మలు చుట్టు, —వాఱు-వేదనపడు. [చురి, చూరి, చూరీ.

చురకత్తి-వి. (ఛురిక) చిన్నకత్తి. రూ. సురియ,

చుఱచుఱ-తె. కాలుటయందగు ధ్వన్యనుకరణము. రూ. చురచుర. క్రి.—వోవు.

చురి-చూ. చురకత్తి.

చుఱుకు-తె. 1. వాఁడిమి. 2.వేఁడిమి 3.వేగము. 4. ఆయుధమునాటుట, నిప్పుసోకుటయందగు ననుకరణము. రూ. చుఱుక్కు. క్రి. చుఱుకుచ్చు-కాల్చు.

చుఱ్ఱు-తె. కాలుట మొదలగువానియందగు ననుకరణము. క్రి. చుఱ్ఱుకొను-కాల్చు.

చులుక-తె.1. తేలిక.2. సులభము. రూ. చుల్క. క్రి. చులుకచేయు. [చులుకపాటు.

చులుకన-తె. 1. లాఘవము. 2. సౌలభ్యము.రూ.

చులుకము-స. 1. చేర. 2. పుడిసిలి.

చుల్లరము-తె. 1. కోడెవయసుగలపంది. 2.కోడెవయసుచేఁ గలుగుమిట్టిపాటు.

చుల్లి-తె. మగగుఱ్ఱి. రూ. చుల్ల.

చుల్లి-స. 1. ప్రొయ్యి. 2. సొద. రూ. ఛుల్లి.

చువక-తె. చివక. రూ. చువ్వ.

చువ్వె-చూ. చుమి.

చూ

చూ-తె. 1. చూడుము. 2. చూడుఁడు. రూ. సూ.

చూఁడి-తె. గర్భము, చూలు.

చూఁడు-తె. 1. కాల్చు. 2. చుండు. 3. కృ. వాఁత. సమా. —ఁగోడుపు-పసులకువాఁతవేయు ఇనుపకోల.

చూకురు-తె. శోకము. క్రి. చూకురుపడు.

చూచాయ-తె.(చూపు+చాయ) 1.జాడ. 2.తేలిక.

చూచు-తె. 1. వీక్షించు. 2. యత్నించు. కృ. చూపు, చూడికి, చూడ్కి,

చూచుకము-స. చను మొన.

చూడ-స. 1. నెమలిజుట్టు. 2. జుట్టు. 3. ఛూరు.

4. బాహ్యపురి. సమా. చూడామణి. 1. శిరో రత్నము. 2. (రెండవపదమైనచో) శ్రేష్ఠము, శ్రేష్ఠుఁడు.
చూడికి-తె. చూపు. రూ. చూడ్కి. చూ. చూచు.
చూతము-స. మామిడిచెట్టు.
చూపట్టు-తె. కనుపట్టు.
చూపు-తె. 1. చూపించు. 2. చూచుట. 3. దృష్టి. సమా. చూపరి - రూపవంతుఁడు. చూపఱు-(చూపు+వారు) చూచువారు. చూపుగుడ్డము-1. ఉపయోగములేనిది. 2. అప్రయోజకుఁడు. చూపుడుఁబూఁట-చూపనొప్పుకొన్నపూఁట. —వ్రేలు-జుట్టనవ్రేలు, ప్రదేశిని.
చూపెట్టు-తె. 1. చూపించు. 2. కనిపెట్టు. 3. ఎదురుచూచు. [సూయ)
చూపోవు-తె. చూడసహించు. (చూపోపమి. అ
చూఱ-తె. కొల్ల. సమా. —కారుఁడు-కొల్లపెట్టినవాఁడు. క్రి. చూఱకొను, (కొల్లవెట్టు) చూఱలాడు, చూఱాడు-కొల్లవెట్టు. చూఱవోవు-కొల్ల
చూరకత్తి, చూరి. చూ. చురకత్తి. [పోవు.
చూరు-తె. 1. పొగతగులు. 2. ఇంటికప్పుచివర. 3. వక్కచెక్క.
చూరె-తె, చూడరే-రూ. చూరే.
చూర్ణకుంతలము-స. అలకము. [దుమ్ము. 4. పొడి.
చూర్ణము-స. 1. గంధవొడి. 2. సున్నము. 3.
చూర్ణిక-స. యమకముగల గద్యము.
చూలిక-స. పిల్లజుట్టు.
చూలు-తె. 1. గర్భము. 2. బిడ్డ. సమా. చూలాలు-గర్భిణి. చూలిబిడ్డ. క్రి. చూలుకొను,—వడు—గర్భముగలదియగు.
చూవె-చూ. చుమీ. రూ. చూవే.
చూషణము-స. పీల్చుట.

చె

చెంక-తె. కపోలము. రూ. చెంప, చెక్కిలి, చెఁరప.
చెంగఁగొట్టు-తె. ఓడించు.
చెంగనాలు-తె. 1. గంతులు. 2. నమస్కృతి.
చెంగలి-తె. సమీపము.
చెంగలించు-తె. 1. అతిశయించు. 2. ప్రకాశించు. 3. విజృంభించు. 4. హసించు. కృ. చెంగలింపు. [చెళుఁగు.
చెంగు-తె. 1. తొలఁగు. 2. వెనుదీయు. 3.
చెంచు-తె. ఒకతెగబోయ. స్త్రీ. చెంచిత, చెంచెత.
చెండు-తె. 1. ఖండించు. రూ. చెండాడు, చెండుబెండాడు. 2. కందుకము, బంతి. 3. పూబంతి.
చెంత-తె. చేరువ. [ద్రము, చందురము.
చెందిరము-వి. (సిందూరము) కుంకుమ. రూ. చెం
చెందిరిక-తె. కమ్మపైదుద్దు. రూ. చెంద్రిక.
చెందు-తె. 1. కలుగు. 2. పొందు.
చెంప-తె. 1. కపోలము. రూ. చెంక. 2. పార్శ్వము. సమా. —కాయ-చెంపదెబ్బ. —కొప్పు-ప్రక్కకొఱగవేసిన కొప్పు.
చెంబు-తె. చిన్నలోహపాత్రము. సమా. —తల-బట్టతల.
చెకపికలాడు-తె. తొందరపెట్టు.
చెకుముకి-తె. నిప్పుగలిగించుకొనుఱాయి.
చెక్క-తె. మ్రానులోనగువాని తునుక.
చెక్కడము-తె. రత్నములు పొదుగుట.
చెక్కియము-తె. మూలగ. రూ. చెక్కెము.
చెక్కిలి-తె. చెంప. రూ. చెక్కు.
చెక్కు-తె. 1. (రత్నములు) పొదుగు. 2. చేర్చు. 3. చెక్కలుచేయు. 4. చెంప. సమా. చెక్కుడుపాలు-కసవుచెక్కెడు చిన్నపాఱ, గోఁకుడుఁబాఱ.
చెచ్చెర-తె. (చెర+చెర) శీఘ్రముగా.
చెట్ట-తె. 1. కీడు. 2. చేయి. 3. దుష్టుఁడు. క్రి. —పట్టు-పెండ్లాడు.
చెట్టు-తె. 1. గుల్మము. 2. వృక్షము. సమా. —ద్రిమ్మరి, —నట్టు - కోఁతి. క్రి. —గట్టు-చెట్టుగానేర్పడు. —పడు-స్తంభించు, మ్రానుపడు.
చెట్టుప-తె. తెక్క. రూ. చట్టుప.
చెడగరము-తె. క్రూరుఁడు.
చెడిప-తె. (చెడిన+అప) ఱంకుటాలు.
చెడు-తె. 1. కనఁబడకపోవు. 2. కొల్లపోవు. 3. నశించు. కృ. చెట్ట, చెడుగు, చెడ్డ. ప్రే. చెఱచు.

క్రి. చెడనాడు-1. నిందించు. 2. శపించు.
చెడుగు-తె. 1. అశుభకార్యము. 2. క్రూరము. 3. దుష్టురాలు. (పుం. చెడుగఁడు.)
చెడ్డ-తె. 1. కీడు. 2. దుష్టము. [రూ. చెడ్డి.
చెడ్డి-తె. మోఁకాలివఱకుఁ దొడిగికొను గుడిగి.
చెడ్డు-తె. తొడచఱచు.
చెత్త-తె. తృణము.
చెదరు-తె. 1. నీళ్లలోనగునవి యెగిరిపడు. 2. వ్యాపించు. కృ. 3. చెదరుట. 4. కలఁత. [అనియు)
చెదలు-తె. పుట్టపెట్టు తెల్లచీమ. (చెదపురుగు క్రి. చెదపట్టు-చెదలుపట్టు. [కణము.
చెదారము-తె. 1. తృణలేశము. 2. రాల్చఁగాపడిన
చెనఁగి-తె. 1. పొట్టి టెంకాయచెట్టు. 2. ఒకతెగ వరి. రూ. చెన్నఁగి. [ము. రూ. చెన్నఁటి.
చెనఁటి-తె. 1. కుత్సితము. 2. వ్యర్థము. 3. శూన్య
చెనకు-తె. 1. ఎదిరించు. 2. తాఁకు. రూ. చెనయు. కృ. 3. ఎదిరించుట. 4. తాఁకుట. 5. (గోటి) నొక్కు.
చెనయు-తె. 1. ఎదిరించు. 2. తాఁకు.
చెనుపరి-తె. గ్రామ్యము (మాట)
చెన్ను-తె. 1. అందము. 2. విధము. 3. ఎఱుపు. సమా. చెంగలువ-ఎఱ్ఱకలువ. (ఇట్లే చెందొవము.) చెంగావి-ఇంపైన యెఱుపు. చెందమ్మి-ఎఱ్ఱతామర. చెన్నుఁడు-అందగాఁడు.
చెప్పు-తె. 1. పాదరక్ష. 2. క్రి. వచించు, అను.
చెప్పుడుమాట-ఒకరు చెప్పినమాట, తాను విననిది.
చెమట-తె. స్వేదము. రూ. చెమరు, చెమట. సమా. —కాయ-ఎండవేఁడిమికి దేహమున లేచు చిన్నగుల్ల. —గొట్టు-చెమటపట్టినవాఁడు. క్రి.—పట్టు, — పోయు - చెమటగలదియగు. రూ. చెమరించు.
చెమరు-తె. 1. చెమట. 2. జెముడుకాకి. క్రి. చెమరుచు, చెమ్మరించు. సమా. —బోతు-మిక్కిలి చెమటకలవాఁడు. [యుఱుకు.
చెమ్మ-తె. తడి. క్రి. చెమ్మగిలు, చెమ్మగిల్లు, చెమ్మ
చెయి-తె. (వ్యు. చేయునది) 1. హస్తము. 2. తొండము. రూ. చెయ్యి, చేయి, చే.
చెయిదము-తె. పని. రూ. చెయిది, చెయువు, చెయ్దము, చెయ్ది, చెయ్వు. సమా. చెయ్వులసాకిరి-సూర్యుఁడు, కర్మసాక్షి. [ను,—వడు.
చెఱ-వి. (చారము) కారాగృహము. క్రి. చెఱగొను,—వడు.
చెఱఁగు-తె. 1. అంచు. 2. కొంగు. 3. దిక్కు. క్రి.—మాయు-బహిష్ఠయగు.
చెరఁప-తె. చెంప.
చెఱకడము-తె. బెల్లము. [ఘుఁడు.
చెఱకు-తె. ఇక్షువు. సమా. —విలుకాఁడు-మన్మ
చెఱచు-తె. 1. చెడఁజేయు. 2. పోఁగొట్టు. రూ. చెఱుచు.
చెరచెర-తె. శీఘ్రముగా. రూ. చెచ్చెర.
చెఱచెఱలాడు-తె. కోపమునమండు.
చెఱపనచేట-తె. వినాశకుఁడు.
చెఱపు-తె. 1. చెఱచు. 2. కీడు.
చెరమ-తె. నాసాపుటము. రూ. చెఱమ.
చెరలాడు-తె. 1. విహరించు. 2. క్రీడించు. 3. వ్యాపించు. కృ. చెరలాట, చెరలాటము.
చెరవము-వి. (చరువు) వంటకు, నీళ్లు కాఁచుటకు నుపయుక్తమగు ఇత్తడి పాత్రము.
చెఱి-తె. ఒక్కొకనికి. రూ. చెఱుక.
చెరికి-తె. ధూర్తుఁడు.
చెరుగు-తె. ధాన్యమును చేటతో చెరుగు.
చెఱుచు-చూ. చెఱచు. [చెఱుపరి-చెడుగఁడు.
చెఱుపు-తె. 1. చెడఁజేయు. 2. చెడుగు. సమా.
చెఱుము-తె. ఱాచు.
చెరువు-తె. 1. చెక్కు. 2. గ్రుచ్చు. 3. తటాకము. రూ. చెఱువు. 4. కృ. చెక్కుట.
చెఱువు-తె. తటాకము. రూ. చెరువు, చెర్వు.
చెలఁగు-తె. 1. ఉత్సహించు. 2. సంతోషించు. 3. ఒప్పు. 4. వికసించు. 5. శబ్దించు.
చెలఁది-తె. సాలెపురుగు. సమా. —తెర-సాలెపురుగు నేఁత.
చెలగము-వి. (శలకము) సాలెపురుగు.
చెలగు-తె. ఖండించు. రూ. చెలవు.
చెలమ-తె. నీటికొఱకు ఇసుకలోఁ త్రవ్విన పల్లము, కూపకము.
చెలయు-తె. విజృంభించు. [భించు.
చెలరేఁగు-తె. (చెలగి+రేఁగు) మిక్కిలి విజృం

చెలి-తె. 1. ఆఁడుది. 2. స్నేహితురాలు. 3. స్నేహితుఁడు. సమా. —కత్తియ-స్నేహితురాలు. (పుం. చెలికాఁడు.) —కారము-స్నేహము. రూ. చెలిమి. [రూ. చెల్లి.
చెలిది-తె. 1. చర్మరోగము. 2. మేహరోగము.
చెలిమి-తె. స్నేహము. సమా. —కాఁడు-మిత్రుఁడు. (స్త్రీ.—కత్తె) చెలిమరి-పై.—చెలిమి చుక్క-అనూరాధ.
చెలియ-తె. ఆఁడుది.
చెలియలు-తె. తనకంటె చిన్నదగు సోదరి. రూ. చెల్లియలు, చెల్లెలు. సమా. —చెలియలికట్ట-సముద్రపుగట్టు, వేల. రూ. చెల్లెలికట్ట.
చెలువము-తె. అందము. రూ. చెలువు. సమా. చెలువ - (చెలువు+అ.) 1. అందగత్తె. 2. ఆఁడుది. రూ. చెల్వ. [సుందరుఁడు.
చెలువుఁడు-1. ప్రియుఁడు. 2. విటుఁడు. 3.
చెల్ల-తె. సంతాపారకము. రూ. చెల్లఁబో, చెల్లరె, చెల్లరే. [రు. రూ. చెల్లాచెదరు.
చెల్లచెదరు-తె. (చెదరు+చెదరు) మిక్కిలి చెద
చెల్లియలు-చూ. చెలియలు.
చెల్లు-తె. 1. అయిపోవు. 2. కడచు. 3. కొనసాగు. 4. తగు. 5. శక్యమగు. 6. చేరు. 7. సాగు. 8. (నాణెము) మాఱు. 9. చచ్చు. 10. చెల్లినది.
చెల్లుబడి-తె. 1. అధికారము. 2. మాటసాగుదల, 3. చెల్లుట.
చెల్లెలు-చూ. చెలియలు.
చెవి-వి. (శ్రవము) 1. వినెడి అవయవము. 2. తాళపుచెవి. 3. రాట్నములోనగువానియందుఁగల ఒక అవయవము. సమా. —కొణక-కొనచెవి. చెవిటి-(చెవి+అవిటి) బధిరుఁడు. చెవిటిమూఁగ-చెవుడును మూఁగతనమును గలవాఁడు, ఏడమూకుఁడు. చెవియాకు-1. లక్కాకు. రూ. చెవ్వాకు. 2. కమ్మ. చెవులపిల్లి,—పోతు-కుందేలు.
చెవుడు-తె. చెవులువిననిరోగము, బాధిర్యము.
చెవ్వ-తె. బిడ్డలకు పుట్టినతోడనే కలుగు ఒకవ్యాధి.
చెవ్వాకు-చూ. చెవియాకు.

చే

చే-తె. 1. తృతీయావిభక్తి ప్రత్యయము. 2. హస్తము. 3. తొండము. చూ. చెయి.
చేఁత-తె. 1. చేయుట. 2. చేష్ట. 3. చేయఁబడినది. సమా. —కాఁడు-క్రియావంతుఁడు. —గట్టు-కృతకాద్రి. —టికము-కీడు.
చేఁత్రాడు-తె. (చేఁదు+త్రాడు) నీళ్లచేఁదుత్రాడు.
చేఁద-తె. (చేఁదు+అ) నీళ్లచేఁదుపాత్రము.
చేఁదు-తె. 1. ఆకర్షించు. 2. నీళ్లుచేఁదు. 3. ఆఱురుచులలో నొకటి, తిక్తము.
చేఁప-తె. మత్స్యము.
చేఁపు-తె. 1. పాలుద్రవించు. 2. కృ. పాలుద్రవము.
చేఁపుడు-తె. చేఁపుట.
చేఁగ-తె. 1. కొయ్యనడిమి నల్లనిగట్టిభాగము, 2. సారము. 3. ధైర్యము. రూ. చేవ.
చేట-తె. చెరిగెడి సాధనము, శూర్పము. సమా. —కొల్లారు - ముఁదుప్రక్కల కట్టడము గల యిల్లు. —గోళ్లబోటి - శూర్పణఖ. —రిక్క-విశాఖ. —చెవుల మెకము-ఏనుఁగు.
చేటి-స. పనికత్తె. రూ. చేటిక.
చేటు-తె. 1. వినాశము. 2. కీడు. సమా. చేట్లకొఱవి-నిర్భాగ్యుఁడు.
చేటుఁడు-స. 1. పనివాఁడు. 2. శృంగారనాయకుని సచివుఁడు. 3. నికృష్టుఁడు.
చేడియ-వి. (చేటి) ఆఁడుది. రూ. చేడె. [ద్బాటు.
చేద్పడు-తె. 1. బాధపడు. 2. చలించు. కృ. చే
చేత-తె. (చేయి+అఁ) తృతీయావిభక్తిప్రత్యయము. రూ. చేఁ.
చేతనము-తె. ప్రాణముకలది. (వ్య. అచేతనము)
చేతస్సు-స. మనస్సు. రూ. చేతము. సమా. చేతోభవుఁడు-మన్మథుఁడు.
చేను-తె. 1. మెట్టపంటనేల. 2. అడవి. (బ. చేలు.)
చేమంతి-వి. (సేవంతి) ఒకానొకపూఁజెట్టు. రూ. సేమంతి.
చేమటియావు-తె. చిత్రవర్ణముగలగోవు.
చేమిరి-తె. పాలుపేరుటకై మజ్జిగవిడుచుట.

చేయి-చూ. చెయి. సమా. చేకట్లు-1. చేతికట్లు. 2. హస్తభూషణము. —కత్తి-చిన్నకత్తి.—కానుక-పెద్దవారినిజూడఁబోవునపుడుకొనిపోవు ఉపహారము. —గలమెకము-ఏనుఁగు, హస్తి. —గలవాఁడు-ఈవికాఁడు. —తాఁకు-సాహసము. చేతిబిడ్డ-పసిబిడ్డ. —వ్రాలు-1. చేతితో తన పేరువ్రాసినది. 2. చేతితో వ్రాసినది. రూ. చేవ్రాలు. చేదండ-హస్తావలంబము. —దర్పనము-చేకానుక. —దివియ-దివ్వటీ. —దోడు-కార్యసహాయుఁడు. రూ. చేయిదోడు. —పెట్టె-చిన్నపెట్టె.రూ.చేతిపెట్టె.—బదులు-మరల ఇచ్చెదనని తీసికొన్నది, చేతిబదులు.—బోడి-నిర్ధనుఁడు. —మోడుపు-నమస్కారము. రూ. చేమోడ్పు. —యమ్మ-చేతితోవేయు అమ్మ. —యలఁతి-సమీపము. —వలఁతి-అధీనము. —వాటు-సమీపము.—విప్పు-నమస్కారము. —వెలుఁగు-దివ్వటీ. —వ్రాలు-సంతకము. క్రి. చేకుఱు-లభించు. —కూడు-హస్తగతమగు. రూ. చేకూరు. —కొను-1. గ్రహించు. 2. ఆదరించు. —తవులు-1. లభించు. 2. నష్టమువచ్చు. —పట్టు-1. అవలంబించు. 2. గ్రహించు-3. పెండ్లాడు. కృ. 4. అనుగ్రహము. 5. స్థానము. —పడు-చిక్కు, లభించు. —మోడుచు-మ్రొక్కు. —విచ్చు-పై—

చేయు-తె. 1. ఒనర్చు. 2. నిర్వహించు. కృ. చేఁత, చెయిదము, చేయి.

చేర-తె. ఇంచుకవంచినచేయి, ప్రసృతి.

చేరిక-తె. 1. కూడిక. 2. సమీపము.

చేరు-తె. 1. ఒఱగు. 2. సమీపించు. 3. పొందు. 4. సరము. 5. గొలుసు. 6. త్రాడు. కృ. చేరిక, చేరువ. సమా. చేరుచుక్క-పాపటబొట్టు. రూ. చేర్చుక్క.

చేఱు-తె. 1. సరము. 2. గొలుసు. 3. త్రాడు. రూ. చేరు. సమా. —కోల-జాటీ.

చేరుగడ-తె. 1. సమీపము. 2. దిక్కు, శరణము.

చేరుగొండి-తె. దుష్టము.

చేరుచు-తె. చేరఁజేయు. రూ. చేర్చు.

చేరుడు-తె. తెల్లగా దంచని బియ్యము.

చేరుపు-తె. సమీపము. రూ. చేర్పు, చేరుబడి.చేర్వ.

చేరువ-తె. 1. సమీపము. 2. సమూహము. 3. సేన. సమా. —కాఁడు-1. సేనాపతి. 2. కావలివాఁడు.

చేలము-స. వస్త్రము. రూ. చేల. (వి. సేల.)

చేవ-చూ. చేగ.

చేష్ట-స. పని, వ్యాపారము. క్రి. చేష్టించు.

చేష్టితము-స. 1. గతి. 2. చేష్ట.

చేసి-తె. (చేయు+ఇ) తృతీయావిభక్తి ప్రత్యయములగు 'చేత, చే' లకు మాఱుగా ద్రుతపూర్వకముగావచ్చు ప్రత్యయము.

చేసేత-తె. (చేతన్+చేతన్) 1. ఒకరొకరిచేతిమీఁదుగా. 2. అప్పుడే.

చై

చైతన్యము-స. 1. తెలివి. 2. ప్రాణము.

చైత్యము-స. 1. కట్టడము. 2. గుడి.

చైత్రము-స. మొదటినెల. సమా. చైత్రరథము-కుబేరునితోఁట. —సఖుఁడు, —సారథి-మన్మథుఁడు.

చొ

చొంగ-తె. జొల్లు. హిం. పొగత్రాగుగొట్టము.

చొకా-1. వి. (కంచుకము) చొక్కాయ. రూ. చొకాయ, చొక్కా, చొక్కాయ, చొగా. 2. వి. (చోక్షము) స్వచ్ఛమైనది. రూ. చొకాటము, చొకారము, చొక్కాటము, చొక్కటము, చొక్కము, చొక్కారము.

చొక్కము-తె. దోషములేనిది, స్వచ్ఛము. చూ. చొకా.

చొక్కు-తె. 1. పరవశమగు. కృ. 2. పారవశ్యము. 3. ఒడలు మఱపించు మందు, చొక్కుపొడి. 4. మూర్ఛ. 5. మోహము. 6. వి. (శుష్కము) ఎండినది. రూ. సొక్కు. సమా. చొక్కిలి-చొట్టు. క్రి. చొక్కిళ్లవోవు. చొక్కుసీరు-కల్లు. —పొడి, —మందు-మీఁదజల్లిన ఒడలు మఱచు భస్మము. క్రి. చొక్కిడు-మోసపుచ్చు.

చొచ్చు-తె. 1. ప్రవేశించు. 2. ఆరంభించు. రూ.

చొచ్చిలు. చొచ్చిల్లు, సొత్తెంచు, చొరఁబడు. కృ. చొరవ.
చొటచొట-తె. కాఱుట వడియుటలోనగువానియం దగు ధ్వన్యనుకరణము. రూ. జొటజొట.
చొదచొద-తె. చిప్పిల్లుటయందగు ధ్వని.
చొత్తెంచు-తె. (చొచ్చు+తెంచు) రూ. చొచ్చు.
చొదుగు-తె. చెమ్మ.
చొదుము-తె. ఎండిన అరఁటిపట్ట.
చొనుపు-తె. చొరఁజేయు, చొప్పించు. రూ. చొన్పు.
చొప్ప-తె. జొన్న లోనగువానిదంటు.
చొప్పడు-తె. (చొప్పు+పడు) 1. సరిపడు. 2. దొరకు. రూ. చొప్పిల్లు. ప్రే. చొప్పఱచు, చొప్పరించు.
చొప్పు-తె. 1. జాడ. 2. మార్గము. 3. విధము. సమా. చొప్పరి-త్రోవతెలిసినవాఁడు.
చొబలము-తె. గుబ్బపుగర్భపిండము.
చొఱ-తె. ఒకతెగపెద్దచేఁప. రూ. చోఱ.
చొరఁబడు-చూ. చొచ్చు. రూ. చొరఁబాఱు.
చొఱచొఱ-తె. వడియుట.
చొరవ-తె. 1. ప్రవేశము. 2. బుద్ధికుశలత. సమా. చొరపోఁత-ఎడములేనిది. చొరవకత్తె - చొరవ కలది. (పుం.—కాఁడు)
చొఱిగాఁడు-తె. బోయ.
చొరుగు-తె. చొక్కాకు, ఎండినఆకు. రూ. చొరువు.
చొలయు-తె. 1. మూర్ఛిల్లు. 2. వెనుదీయు. 3. వైముఖ్యమునొందు. 4. వైరస్యమునొందు. రూ. సొలయు.
చొల్లు-తె. చొంగ. రూ. జొల్లు. [ము, చొళ్లెము.
చొల్లియము-తె. జడచుట్ట. రూ. చొల్లెము. చొళ్లియ

చో

చోఁ-తె. 1. చోట. 2. అప్పుడు. [జ్ఞము.
చోక్షము-స. 1. తీక్ష్ణము. 2. పరిశుద్ధము. 3. మనో
చోటు-తె. తావు.
చోడి-తె. రాగిపైరు. (బ. రాగులు)
చోడు-తె. బ్రహ్మరంధ్రము. రూ. సోడు.
చోదుమ-తె. కష్టము. రూ. చోద.
చోదకుఁడు-స. త్రోలువాఁడు. 2. ప్రేరేపించువాఁడు.
చోదనము-స. త్రోలుట.
చోద్దెము-వి. (చోద్యము) ఆశ్చర్యము.
చోద్యము-స. 1. ఆశ్చర్యము. 2. త్రోలఁదగినది.
చోపు-1. కలచు. 2. త్రోలు. 3. తఱుము.
చోపుడు-తె. కలఁత.
చోపుదారుఁడు-హిం. వెండిబెత్తమువాఁడు.
చోఱ-తె. 1. చూ. చొఱ. 2. బాలుఁడు. సమా. —బుడుత - చొఱమీనుపిల్ల. —వాఁడు - బాలుఁడు.
చోరీ-హిం. దొంగతనము.
చోరుఁడు-స. దొంగ. రూ. చొరుఁడు.
చోలము-స. 1. కుప్పసము. 2. ఱవిక.
చోవి-తె. బూరెలమీఁద మూఁతగాపెట్టెడుపిండి.
చోషము-స. పీల్చుట.
చోష్యము-స. పీల్చఁదగినది.

చౌ

చౌ. వి. (చతుః) 1. నాలుగు. రూ. చవు. 2. సమాసమందు చౌకమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలిన రూపము. సమా. చౌకటులు-నాలుగు ముత్తెములు చేర్చికట్టిన పోఁగులు. రూ. చౌకట్టులు, చౌకట్లు, చవుకటులు, చవుకట్టులు. —కళి-కోకలందు నూలిపోఁగులచే నేర్పఱచిన చౌకపుటిల్లు. రూ. చవుకళి. —కాఁడిగుదియ-నాలుగుప్రక్కలుతీరిన యినుపదండము. రూ. చవుకాఁడిగుదియ. —కాలిపీఁట-నాలుగుకాళ్లగల యెత్తుపీఁట. రూ. చవుకాలిపీఁట. —గంటి-1. అగ్ని. 2. శరభము. (చౌ+కన్ను+ఇ) రూ. చవుగంటి. —దంతి-ఐరావతము. (ప్ర. చతుర్దంతి) రూ. చవుదంతి. —పదము-నాలుగుమూలలు. రూ. చవుపదము. —పుటము-నాలుగుకాళ్లపైకెత్తి దాఁటెడుగుఱ్ఱపుదాఁటు. రూ. చవుపుటము. —షష్టి-అఱువదినాలుగు. (ప్ర. చతుష్షష్టి.)—సాల-చుట్టుకొల్లారు. (ప్ర. చతుశ్శాల.) —సీతి ఎనుబదినాలుగు. (ప్ర. చతురశీతి.)
చౌక-తె. 1. అగువ. 2. తక్కువ. రూ. చవుక.
చౌకము-వి. (చతుష్కము) 1. చదరము. 2. నిడుపు.

వెడల్పు సమముగానుండు తుండుగుడ్డ. రూ. చవుకము. చూ. చౌ.

చాకళించు-తె. (చౌ+రాష్ట్ర+ఇంచు) నాలుగు కాళ్లపైకెత్తిదాఁటు. రూ. చవుకళించు.కృ. చౌకళింత, చవుకళింత.

చౌకారము-తె. (చవుడు+కారము) సబ్బు. రూ. చవుకారము.

చౌకీ-హిం. సుంకరిమెట్టు. రూ. చవుకీ.

చౌకు-హిం. కొరడా. రూ. చవుకు, చబుకు.

చౌడు-తె. 1. ఊషరక్షేత్రము. 2. చౌటినేల.

చౌడోలు-వి. (చతురంతడోల) ఏనుఁగుమీఁది అంబారి. రూ. చవుడోలు, చౌతా, చవుతా.

చౌతి-వి. (చతుర్థి) పక్షమందు నాల్గవతిథి. రూ. చవుతి.

చౌదరి-తె. కమ్మవారి పట్టపుపేరు. హిం. వర్తకులలో పెద్ద.

చౌరు-తె. 1. తీపుతోకలిసిన ఇంచుకయుప్పు. 2. వేఁడిమిచే వరియెన్ను ఎండిపోవు రోగము. రూ. చవురు.

చౌర్యము-స. దొంగతనము.

చౌలము-స. జుట్టుపెట్టి వెండ్రుకలుతీయుట.

చౌలు-తె. ముత్తెపు కాంతి. రూ. చవులు.

చ్యుతము-స. జాఱినది.

చ్యుతి-స. 1. జాఱుపు. 2. విడుపు.

ఛ

ఛందము-స. 1. అభిప్రాయము. 2. వశము.

ఛందస్సు-స. పద్యలక్షణము తెలిపెడి శాస్త్రము.

ఛగలము-స. 1. మేఁకపోతు. (వ్యు. రోగములఁ జెఱచునది) రూ. ఛాగము.(స్త్రీ.ఛాగి)2. పిడకనిప్పు.

ఛట-స. 1. గుంపు. 2. వరుస.

ఛత్రము-స. గొడుగు. (వ్యు. పురుషుని కప్పునది) సమా. ఛత్రభంగము - 1. రాజ్యనాశము. 2. స్వాతంత్ర్యము. 3. వైధవ్యము.

ఛత్రాకము-స. పుట్టగొడుగు. రూ. ఛత్ర.

ఛదము-స. 1. ఆకు. 2. ఈఁక. 3. ఱెక్క. రూ. ఛదనము.

ఛద్మము-స. 1. నెపము. 2. మోసము.

ఛన్నము-స. 1. ఏకాంతము. 2. కప్పఁబడినది.

ఛర్ది-స. వమనము. రూ. ఛర్దనము.

ఛలము-స. 1.నెపము. 2.ఒక యభిప్రాయముతోఁ జెప్పిన పదమునకు మఱొక యభిప్రాయము చేసికొని యుత్తరము చెప్పుట.

ఛవి-స. 1. కాంతి. 2. కిరణము.

ఛా

ఛాందసుఁడు-స. వేదము చదివినవాఁడు, లౌకికము లేనివాఁడు.

ఛాగము-చూ. ఛగలము.

ఛాత్రుఁడు-స. శిష్యుఁడు.

ఛాదనము-స. కప్పుట.

ఛాయ-స. 1. నీడ. 2. కాంతి. 3.వర్ణము.4.ప్రతిబింబము. 5. సూర్యుని భార్య. 6. వరుస. సమా. ఛాయాకరుఁడు- గొడుగు పట్టువాఁడు. —పుత్త్రుఁడు-శని.

ఛి

ఛిద-స. ఛేదము, నఱుకుడు.

ఛిద్రము-స. 1. బెజ్జము. 2. తప్పు.

ఛిన్నము-స. ఛేదింపఁబడినది.

ఛు

ఛురిక-స. చిన్నకత్తి. (వి. చురకత్తి)

ఛుల్లి-స. పొయ్యి. రూ. చుల్లి.

ఛే, ఛో

ఛేకము-స. నాగరికము.సమా. ఛేకానుప్రాసము - రెండేసి హల్లు లెడనెడ జతజతగా వచ్చునట్లు చెప్పుట.

ఛేత్త-స. ఛేదించువాఁడు.

ఛేత్తవ్యము-స. ఛేదింపఁదగినది.

ఛేదనము-స. ఛేదించుట.

ఛేదము-స. 1. నఱుకుడు. 2. తునుక. 3.భిన్నాంకమందు క్రిందిసంఖ్య. క్రి. ఛేదించు.

ఛేదితము-స. ఛేదింపఁబడినది.

ఛేదితవ్యము-స. ఛేదింపఁదగినది. రూ. ఛేద్యము.

ఛోటిక-స. చిటిక.

జ

జంకు-వి. (శంక) 1. భయపడు. 2. సంకోచపడు. కృ. 3. భయము. 4. సంకోచము. ప్రే. జంకించు. కృ. జంకు, జంకె, జంకెన.
జంగ-వి. (జంఘ) పిక్క. క్రి. జంగగొను. 1. దాటు. 2. దుముకు. సమా. —నడక-కాలు చాచి పెట్టి నడచు నడక.
జంగమము-స. తిరుగునది. (వ్య. స్థావరము)
జంగముడు-స. జంగమువాడు. (వి. జంగము)
జంగాళము-వి. (జంఘాల) నిడువాటు.
జంగి-తె. అగ్ని ప్రసారణము.
జంగియ-తె. ఒక దినుసుగజ్జె. రూ. జంగె.
జంగిలి-తె. పశు సమూహము.
జంగుపిల్లి-తె. అడవిపిల్లి.
జంఘ-స. పిక్క.
జంఘాలుడు-స. మిక్కిలి వడిగనడచువాడు.
జంజడ-తె. చీల.
జంజా-తె. గుంపు.
జంజాటము-తె. తగులము.
జంజాడి-వి. (యమధాటి) రెండుప్రక్కల పదను గల కత్తి. రూ. జముదళము, జముదాడి. (హిం. జమ్‌దార్)
జంట-తె. 1. జత. 2. వెంట. 3. సమీపము. రూ. జమట. క్రి.జంటు. సమా. —ముక్కాలి-తుమ్మెద,షట్పదము. —మోము వేలుపు-అగ్ని.
జంటి-తె. సరిగపట్టీ. రూ. జంటీ.
జంటు-తె. జంటపడు.
జండా-హిం. టెక్కెము. రూ. జెండా.
జంత-తె. ధూర్తురాలు.
జంతపట్టు-తె.కలుపుతెగుటకు పైరు నడుమదున్ను.
జంతిక-తె. 1. ఒకానొక భక్ష్యము, చుట్లు. 2.దానినిచేయు యంత్రము. సమా. —పుండు-అనేకరంధ్రములుగల వ్రణము.
జంతువు-స. ప్రాణముగలది, చేతనము.
జంత్రము-వి. (యంత్రము) 1. సూత్రము. 2. సూత్రపుబొమ్మ. సమా. జంత్రకాడు-సూత్రధారుడు.
జందియము-తె. (జన్నియ+ఇదము) యజ్ఞోపవీతము. రూ. జందెము, జన్నిదము.
జంపతులు-స. ఆలుమగలు. రూ. దంపతులు.
జంపు-తె. 1. ఆలస్యము. 2. జాలరు. 3. సన్నదనము. 4. పొడవు. క్రి. జంపాడు-కదలు. జంపారు-మందమగు.సమా. జంపాలు-జోలపాట. జంపులు-(జంపు+పూలు) చెంపసరాలు.
జంపె-వి. (ఝంప) పదియక్షరముల కాలముగల తాళభేదము.
జంబాలము-స.1.అడుసు.2.పాచి. [జంభీరము.
జంబీరము-స. 1. నిమ్మ. 2. మరువము. రూ.
జంబు-తె. 1. ఒకతెగ తుంగ. రూ. జమ్ము.2.వి. (జంబువు) నేరేడు. సమా. జంబుగూడ-జంబుతోనల్లినగూడ. రూ. జమ్ముగూడ. జంబేటి-నేరెటేటి, జంబూనది. [చునది.)
జంబుకము-స. నక్క. (వ్యు. మాంసమును భక్షించునది.)
జంబుకుడు-స. 1. వరుణుడు. 2. నీచుడు.
జంబువు-స. 1. నేరేడుచెట్టు. 2. నేరేడుదీవి, 3. నేరెటేటి.
జంభభేది-స. ఇంద్రుడు. (ఇట్లే జంభారి. మొ. వ్యు. జంభుని సంహరించినవాడు.)
జక్కర-తె. నది. సమా. —రాయడు-సముద్రుడు, సరిత్పతి.
జక్కలించు-తె. గేలిసేయు.
జక్కవ-వి. (చక్రవాకము) ఒకతెగ పిట్ట. రూ. జక్కువ. సమా. —గొంగ-చంద్రుడు. —లతేడు-సూర్యుడు.
జక్కి-తె. 1. గుణ్ణము. 2. తిరుగలి. సమా. —మోరవేలుపు-కింపురుషుడు.
జక్కించు-తె. కట్టువడు.
జక్కిని-వి. (యక్షిణి) 1. కుబేరునిభార్య. 2. లోకాంతరమొంది దేవత్వముపడసిన ముత్తైదువ. సమా. జక్కినీడు-కుబేరుడు.
జక్కులు-వి. (యక్షులు) దేవతలలో నొక తెగవారు. సమా. జక్కులతేడు-కుబేరుడు.
జగడము-వి. (ఝకటము) 1.కలహము.2.యుద్ధము. క్రి. జగడించు. సమా. జగడగొండి-

1. కలహశీలుఁడు. 2. కలహశీలురాలు. జగడాలమారి—పై.—
జగతి-తె. తిన్నె. [2. జనము. 3. భూమి.
జగతి-స. 1. లోకము. రూ. జగత్తు, జగము.
జగము-వి. (జగము) 1. లోకము. 2. గొప్ప. సమా. జగజంపు-మిక్కిలిజంపు. జగజెట్టి - గొప్ప శూరుఁడు. జగముకన్ను - సూర్యుఁడు, జగచ్చక్షువు. —చుట్టము-సూర్యుఁడు. లోకబాంధవుఁడు. —తల్లి-1. లక్ష్మి. 2. పార్వతి. 3. లోకమాత.
జగా-తె. సమాసమందు జగమునకువచ్చు రూపము. గొప్ప. రూ.జగ. (చూ. జగము) సమా. —చెంగల్వ,—జిగి,—డంబు. మొ.
జగిలె-తె. తిన్నె. రూ. జగ్గిలె.
జగిలెఁడు-తె. తోడియల్లుఁడు. రూ. జగిలెకాఁడు.
జగ్గు-తె. తళతళ.
జగ్ధి-స. భోజనము.
జఘనము-స. మొల.
జఘన్యము-స. 1. మగగుఱి. 2. తోఁక. 3.వెనుకటిది. 4. దూఱఁదగినది. [(స్త్రీ.—కత్తె.)
జజ్జర-తె. వంచన. సమా. —కాఁడు-వంచకుఁడు,
జజ్జు-తె. మిక్కిలి చినిఁగినది.
జజ్జుకొను-తె. బలహీనత నొందు.
జట-స. 1. జడ. 2. ఊడ. (వి. జడ)
జటాలము-స. జడలుగలది. రూ. జటిలము.
జటి-స. జడలుగల సన్యాసి.
జటిలము-స. 1. జటాలము. 2. సింహము.
జటులము-స. పుట్టుమచ్చ. రూ. జడులము.
జట్టి-తె. 1. వెల. 2. అమ్మకి. సమా. —కాఁడు,-కత్తె.
జఠరము-స. 1. కడుపు. 2. ముదిసినది. 3. కఠినమైనది.
జడ-వి. (జట) 1. వెంట్రుకలయల్లిక. 2. జూలు. సమా. —గాఁజ-గంజాయిచెట్టు. —దారి-జటి. —ముడి-కపర్దము. —జంగము-శివుఁడు,కపర్ది. జడలమెకము-1. సింహము. 2. చమరము. —బఱ్ఱె-చమరమృగము.
జడత-తె. బొంత.
జడము-స. 1. నీళ్లు. రూ. జలము. 2. తెలివిలేనిది. సమా. జడధి-సముద్రము.
జడత-స. చేష్టలుడిగియుండుట. రూ. జడత్వము, జాడ్యము, జడిమ, జడిమము.
జడి-తె. 1. బాధ. 2. వాన. 3. ఎడతెగకపడెడు వాన. క్రి. జడిగొను-1. ఎడతెగక కురియు. 2. ఎడతెగకుండు.
జడియు-తె. 1. భయపడు. 2. చలించు. 3. తొలఁగు. 4. మ్రోఁగు. 5. త్రోయు. 6. నివారించు. కృ. జడుపు.
జడ్డ-తె. 1. సంకటము. 2. ఒకటితోనొకటి కూడినది (హల్లు)
జడ్డన-తె. తటాలున.
జడ్డి-తె. మోపుమోసికొనిపోవుకఱ్ఱ.
జడ్డిగము-తె. 1.పిడతకు మూఁడుగొట్టములమర్చి విత్తుట కుపయోగించు నాఁగలి. 2. మదము.
జడ్డు-వి. (జాడ్యము) 1. మాంద్యము. 2. తగులము. 3. జోలి. జడ్డుఁదనము-జడత్వము. క్రి. జడ్డువడు-జడతనొందు.
జత-తె. 1. జంట. 2. సామ్యము. క్రి. జతపడు.
జతన-వి. (యత్నము) ప్రయత్నము. రూ. జతనము, జతను. క్రి. జతనపడు, జతనుపడు.
జతి-తె. గాననాట్యయోగ్య శబ్దసంతతి. (తక్కిట తరికిట. మొ.)
జతిగెలు-తె. (జత+తీఁగెలు) కాఁడిపట్టెడలు.
జతుక-స. 1. లక్క. రూ. జతువు. 2. ఇంగువ. రూ. జతూక.
జత్తిగె-తె. జడ్డిగము.
జత్రువు-స. కొంకులు, మూఁపులసంధియెముకలు.
జద్దు-తె. కఠిన హృదయత్వము.
జనకుఁడు-స. 1. తండ్రి. 2. సీతతండ్రి.
జనత-స. జనసమూహము.
జననము-స. 1. పుట్టుక. 2. వంశము.
జనని-స. తల్లి.
జనపదము-స. 1. గ్రామము, 2. దేశము, రూ. జానపదము 3. డు. పల్లెటూరి మనుష్యుఁడు. రూ. జానపదుఁడు.
జనము-వి. (శణము) నారకై చేయుఒకతెగ పైరు. రూ. జనుము. సమా. జనపనార-జనుముకట్టల

సుండి తీసిననార.
జనము-స. ప్రజ. సమా. జనశ్రుతి-నానుడి. సమా. జనాంతము. జనపదము-దేశము. జనాశ్రయము-మండపము.
జనయిత-స. తండ్రి. (స్త్రీ. జనయిత్రి.)
జనార్దనుఁడు-స. విష్ణువు. (వ్యు. ప్రళయకాలమం దెల్ల జనులఁబీడించువాఁడు.)
జని-స. 1. ఆఁడుది. 2. భార్య. 3. కోడలు. 4. [పుట్టుక.
జనువు-స. పుట్టుక. సమా. జనుషాంధుఁడు-పుట్టు గ్రుడ్డి.
జన్నము-వి. (యజ్ఞము) వేలిమి. సమా. జన్నపుఁ జుక్క-మఘ. —ఁదిండి-వేలుపు, క్రతుభుజుఁడు. —గొంగ-శివుఁడు, క్రతుధ్వంసి. —టొజ్జ-ఋత్విజుఁడు. —రిక్కనెల-మాఘమాసము.
జన్ని-వి. (సన్నిపాతము) త్రిదోషముచేఁగలిగిన [మోహరోగము.
జన్నిదము-తె. యజ్ఞోపవీతము. చూ. జందియము,
జన్నియ-తె. 1. దేవతాదుల నుద్దేశించి యెత్తియుంచిన వస్తువు, ముడుపు. 2. ముద్రవేసివిడిచిన యెద్దు. 3. వ్రతము. రూ. జన్నె. సమా. జన్నిగట్టు-(జన్నియ + కట్టు) బ్రాహ్మణుఁడు. క్రి. జన్నియపట్టు-మీఁదెత్తికట్టు. —విడుచు-దూడను ముద్రవేసివిడుచు.
జన్మము-స. పుట్టుక.
జన్మి-స. జంతువు, మేతాలుపు.
జన్య-స. 1. తల్లిచెలికత్తె. 2. తోడిపెండ్లికూఁతురు.
జన్యము-స. 1. యుద్ధము. 2. అంగడి.
జన్యుఁడు-స. 1. తండ్రి. 2. తోడిపెండ్లికొడుకు. 3. పుట్టఁదగినవాఁడు. 4. పుట్టించువాఁడు.
జన్యువు-స. 1. జంతువు. 2. అగ్ని. 3. బ్రహ్మ.
జపము-స. 1. మంత్రావృత్తి. 2. వేదాధ్యయనము. రూ. జాపము. క్రి. జపించు.
జబర-తె. పోఁకమీఁదినార, ఖపురము.
జబ్బ-తె. 1. భుజము. 2. తొడవెలిమీఁదిభాగము.
జబ్బు-తె. 1. అలసము. 2. వ్యాధి.
జమ-హిం. రాబడి.
జమట-చూ. జంట.
జమలి-వి. (యమళము) జంట. క్రి. జమలించు. సమా. —ముక్కాలి-తుమ్మెద, షట్పదము.
జమలిక-వి. (యమళిక) ఒక చర్మవాద్యము. రూ. జమళిగ.
జమాబంది-హిం. సిస్తు ఏర్పాటుచేయుట.
జమీను-హిం. భూమి. సమా. —దారుఁడు-రాజునకు సిస్తుకట్టు ఒక అధికారి. —దారి-జమీనుదారుని వశముననుండు భూమి.
జముఁడు-వి. (యముఁడు) శమనుఁడు. సమా. జమునయ్య-సూర్యుఁడు. జమునెక్కిరింత-దున్న. [నేసినపట్ట.
జముకాణము-తె. కూర్చుండుటకు ముతకనూలితో
జదముళము, జముదాడి-చూ. జంజాడి.
జమున-వి. (యమున) కాళిందినది. సమా. —తోఁబుట్టువు-యముఁడు, యమునాభ్రాత.
జమ్మి-వి. శమీవృక్షము.
జమ్ము-చూ. జంబు.
జయ-స. 1. పార్వతి. 2. పార్వతిచెలి. 3. అఱువదింట ఇరువది యెనిమిదవ సంవత్సరము.
జయంతి-స. 1. ఇంద్రుని కూఁతురు. 2. పార్వతి. 3. టెక్కెము. [డు. 3. శివుఁడు.
జయంతుఁడు-స. 1. ఇంద్రుని కొడుకు. 2. భీముఁ
జయము-స. గెలుపు. క్రి. జయించు-గెలుచు. జయవెట్టు. జేజేయని దీవించు. సమా. జయఘంట-జేగంట. —వారము-మంగళవారము.
జయుఁడు-స. 1. ఇంద్రునికొడుకు. 2. ధర్మరాజు.
జయ్యము-స. గెలువశక్యమైనది. (వ్య. అజయ్యము)
జర-తె. కత్తి పిడి.
జర-స. ముసలితనము. సమా. జరద్గవము-ముసలియెద్దు. జరాభీరువు-మదనుఁడు.
జరగు-తె. 1. బొమ్మతో ప్రాఁకు. 2. జాఱు. 3. జీవనమునడచు. 4. కడచు. 5. పోవు. రూ. జరుగు. ప్రే. జరుపు.
జరఠము-స. 1. ముదిసినది. 2. గట్టియైనది.
జరత-హిం. సరిగ. రూ. జరతారు, జలతారు, జరి, జరీ.
జఱభి-తె. అంకుటాలు, అసతి.
జరాయువు-స. మావి.
జరీన-తె. తటాలున. రూ. జరీలున, జఱ్ఱున.

జరుగు-చూ. జరగు. ప్రే. జరుపు. సమా. —బాటు-జీవనము. రూ. జరుగుబడి.
జరుగుడు-తె. జారుట.
జరుపుడు-తె. దినములు జరపుట.
జర్జరము-స. శిథిలమైనది. రూ. జర్జరితము.
జలకము-వి. (జలము) 1. ఉదకము. 2. స్నానము. క్రి. జలగడుగు-బంగారు రజమెత్తుటకు ఇసుకను నీళ్లలోఁబోసి గాలించు. జలగరి-జలగడుగువాఁడు. —దారి - మురికినీరు పోవుదారి. —పోత-ములాము. రూ. జలపోసనము. జలేరి-(జలకము+ఏరి) పానవట్టము.
జలతారు-చూ. జరత.
జలదరము-తె. 1. కంపము. 2. భయముచేనగు రోమాంచము. క్రి. జలదరించు, జలపరించు.
జలము-స. నీరు. రూ. జడము. సమా. జలచరము-నీటఁదిరుగుజంతువు. —జము-1. తామర. 2. శంఖము. —దము-మొగులు. —ధరము-పై— —ధి-సముద్రము. —నిధి-పై——ముచము-మొగులు. జలాశయము-తటాకము, నీటిఠెంకి.
జలుబు-తె. శైత్యము. [మాట.
జల్పము-స. ఊరకమాటాడెడి ఉపయుక్తముకాని
జల్పాకుఁడు-స. వదరుఁబోతు.
జల్లి-తె. 1. సవరము. 2. చామరము. 3. కుచ్చు. 4. జాలరు. 5. అసత్యవచనము. సమా. —కాఁడు-కల్లరి. —మూఁకుడు-సగమువఱకు చిల్లులుగల మూఁకుడు. —మెకము-చమరమృగము. —వేరు-సన్ననివేరు. [శోధించు.
జల్లించు-తె. 1. కాఱు. 2. జల్లెడలో త్రిప్పు. 3.
జల్లు-తె. 1. ఉమియుట రాలుట లోనగువానియందగు ధ్వని. 2. వాన. 3. తుంపురు. రూ. దల్లు.
జల్లెడ-తె. జల్లించుసాధనము, చాలని సమా. —కుఱుపు. జల్లెడరంధ్రమువలె ఏర్పడు వీఁపునలేచు పుండు, రాచపుండు.
జల్లెదె-తె. చామరము.
జవ-తె. 1. జడబిల్ల పటములోనగువానికి కట్టెడు అంచు. 2. హద్దు.
జవట-తె. తాటిమట్టకు అడుగునసుండు పంగ.
జవనము-స. వేగముగలది.
జవనిక-స. తెర. రూ. యవనిక-జనని. (వి. జవనిక.)
జవము-స. వేగము.
జవర-తె. 1. మృదువు. 2. చక్క.
జవరము-తె. తఱుచుఁదనము.
జవళి-తె. అమ్మఁదగిన క్రొత్తవస్త్రము. రూ. జవిళి.
జవాజి-తె. సంకుమదము. రూ. జవాది, జవ్వాజి, జవ్వాది. సమా. —పిల్లి-జవాజితీసెడి పిల్లి.
జవాను-హిం. బంటు.
జవాబు-హిం. ప్రత్యుత్తరము.
జవ్వనము-వి. (యౌవనము) పదునాఱేండ్లకుపై ప్రాయము. సమా. జవరాలు- (జవ్వనము+ఆలు) యౌవనవతి. జవ్వని-పై— [పొర.
జవ్వు-తె. 1. దుర్మదజలము, 2, చర్మపులోపలి
జహ్నువు-స, 1. ఒకముని. 2. విష్ణువు. సమా. జహ్నుతనయ-గంగ.
జళిపించు-తె. (కత్తిని) ఆడించు.
జళుకు-తె. బెదరు.

జా

జాంగలము-స. 1. మెరకనేల. 2. నిర్జలస్థానము.
జాంగలికుఁడు-స. విషవైద్యుఁడు.
జాంబవము-స. 1. నేరేడుపండు. 2. బంగారు.
జాంబూనదము-స. బంగారము. (వ్యు. జంబూనదియందు పుట్టినది.)
జాగరము-స. మేలుకొనియుండుట. (వి. జాగారము)
జాగరిత-స. మేలుకొనియుండువాఁడు.
జాగరూకుఁడు-స. —పై,—
జాగా-తె. పెద్ద. రూ. జగ.
జాగా-హిం. చోటు.
జాగారము-వి. (జాగరము) మేల్కొనియుండుట.
జాగిలము-తె. పెద్దవేఁటకుక్క.
జాగీరు-హిం. రాజు బహుమానముగా నిచ్చుభూమి.
జాగు-తె. ఆలస్యము. [వాఁడు.
జాగ్రత్-స. 1. ఒకయవస్థ. 2. మేల్కొనియుండు
జాగ్రత్త-స. జాగరూకత.
జాజము-తె. పాలికలయందుఁబోసిన నవధాన్యముల నాఱు. రూ. జాజాము.
జాజర-తె. వంచన. రూ. జజ్జర.

జాజి-వి. (జాతి) 1. మాలతీవృక్షము. 2. ఒక తెగమల్లె. రూ. జాది.
జాజు-తె. ఎఱుపు. రూ. జాదు. క్రి. జాజువాఱు.
జాటీ-తె.పశ్వాదులనదలించుటకైదారముకట్టినకోల.
జాడ-తె. 1. అడుగుల గుఱుతు. 2. సైగ. 3. పోబడి. 4. త్రోవ. 5. విధము.
జాడించు-తె.1.విదిలించు. 2.అటునిటు కదలించు.
జాడు-తె. గింజపట్టని జొన్నకఱ్ఱ.
జాడ్యము-స. జడత్వము. (వి. జడ్డు.)
జాణ-వి. (చణ) నేర్పరి. రూ. జాణఁడు. (స్త్రీ. జాణెత.)
జాతము-స. 1.సమూహము. 2.పుట్టినది. సమా. జాతకర్మము-పుట్టినపుడుచేయుక్రియ.—కుఁడు-పుట్టినవాఁడు. —రూపము-బంగారు. —వేదుఁడు-అగ్ని. జాతాపత్య-బాలెంత. [ఉత్సవము.
జాతర-వి. (యాత్ర) 1. శక్తియుత్సవము. 2.
జాతి-స. 1. కులము. 2. పుట్టుక. 3. సామాన్యము. 4. జాజికాయ. పురుషజాతులు. 4. భద్రుఁడు, దత్తుడు, కూచిమారుఁడు, పాంచాలుఁడు. స్త్రీజాతులు. 4.చిత్రిణి,శంఖిని,హస్తిని, పద్మిని. సమా. —కోశము-జాజికాయ. —పత్రి-జాపత్రి. జాత్యంధుఁడు-పుట్టుగ్రుడ్డి.
జాత్యము-స. 1. మంచికులమునఁబుట్టినది. 2. మేలైనది. 3. చక్కనిది.
జాది-చూ. జాజి.
జాదిలి-తె. బుడుబుడుక్కలవాఁడు.
జాదు-చూ. జాజు.
జాదుకొను-తె. తఱచుకొను.
జాదుర-వి. (చాతుర్యము) నేర్పరితనము. [డు.
జానకి-తె. తుపాకులచెవియందునిప్పుముట్టించు త్రా
జానకి-స. జనకుని కూఁతురు, సీత.
జానపదము-చూ. జనపదము.
జానము-తె. గుఱ్ఱపు జీనుమీఁది మెత్త.
జాని-స. 1. ముదిమి. 2. సమాసమందు జాయా శబ్దమునకుఆదేశరూపము. (జానకీ జాని. మొ.)
జాను-తె. అందము. రూ. జానువు.
జానుగు-తె. చెవి.
జానువు-స. మోఁకాలు.
జాపత్త్రి-వి. (జాతిపత్రి.) జాజికాయకు పై భాగమునను పైచర్మమునకు లోపలను ఉండువస్తువు.
జాపిరము-తె. అలస్యము. రూ. జాప్యము.
జాబాలుఁడు-స. మేఁకలమేపువాఁడు.
జాబితా-హిం. పట్టీ.
జాబిలి-తె. (జాను + బిల్లిక) చందమామ. రూ. జాబిల్లి సమా. —తాలుపు-శివుఁడు, చంద్రధరుఁడు. —మేపరి - రాహువు. —రాయి-చంద్రకాంతము.—రిక్క-మృగశీర్షనక్షత్రము.
జాబు-తె. లేఖ, కమ్మ.
జాము-తె. ఒకఫలవృక్షము.
జామాత-స. 1. అల్లుఁడు. 2. పెనిమిటి.
జామీను-హిం. పూఁట. [(బ. జాలు)
జాము-వి.(యామము) ఏడున్నరగడియలకాలము.
జాయ-స.భార్య.సమా.జాయాజీవుఁడు-నట్టువుఁడు.
జాయమానము-స. కలుగుచున్నది.
జారిణి-స. ఱంకుటాలు.
జారీ-తె. 1. గిండి. 2. కమండలువు.
జాఱు-తె. 1. జరగు. 2. ఉఱుకు. 3. వదలు. 4. స్రవించు. 5. కృ. జాఱుడు.
జారుఁడు-స. ఱంకుమగఁడు, ఉపపతి.
జాఱుడు-తె. జాఱుట. రూ. జాఱుపాటు.
జాఱుపు-తె. 1. కొండచఱి. 2. జాఱుట.
జాల-వి. (జాలము) 1. చేపలఁబట్టువల. 2. కిటికీ. సమా. —కట్టు-నల్లరాతిలో చేసిన కిటికీ. జాలరి-చేఁపలబట్టువాఁడు. —వల్లిక-చిత్రపు పనిచేసిన తాంబూలపుతట్ట. [కపటము.
జాలకము-స. 1. మొగ్గ. 2. వల. 3. గూఁడు.4.
జాలము-స. 1. మొగ్గ. 2. వల. 3. కిటికీ 4. సమూహము. 5. కపటము. సమా. జాలవిద్య-గారడీవిద్య.
జాలము-తె. జాగు.
జాలరు-హిం. గొడుగులోనగువాని కొసనుచుట్టును వ్రేలాడుజల్లి మొదలగునవి. రూ. జాలీ. (సం: ఝల్లరి) [కరము.
జాలి-తె. 1. మనఃఖేదము. 2. విచారము. 3.కవి
జాలు-తె. 1. ఏఱు. 2. చిన్నప్రవాహము. రూ. జాలువు. క్రి. జాలువాఱు.

జాలువా-తె. అపరంజి. రూ. జాళువా, జాళ్వా.
జాలె-తె. 1. ఒకతెగదేగ. 2. వరాలసంచి. 3. బొంగరపుత్రాడు. రూ. జాలియ.
జాల్ముఁడు-స. 1. యోచింపకచేయువాఁడు. 2. క్రూరుఁడు. 3. పామరుఁడు.
జావ-వి. (యవాగువు) పలుచగా కాఁచినగంజి.
జావడము-తె. 1. పిటికితనము. 2. పొట్టిగుఱ్ఱము. రూ. జావళము. 3. ఒకజాతిదేగ.
జావడి-తె. చాకలి.
జావళము-చూ. జావడము.
జావళి-తె. శృంగారగీతము.
జాస్తి-హిం. అధికము. [నుండి వెలువడినది.)
జాహ్నవి-స. గంగ. (వ్యు. జహ్నుముని చెవి
జాళువా-చూ. జాలువా.

జి

జింక-తె. ఇఱ్ఱి. సమా. —తలచుక్క-మృగశీర్షము. —తలచుక్కనెల-మార్గశిరము. —తాలుపరి-1. శివుఁడు. 2. చంద్రుఁడు. రూ. —తాలుపు. —పొక్కిలి-కస్తూరి, మృగనాభి, —రౌతు-వా [యువు.
జిగట-తె. బంధన.
జిగమిష-స. పోవనిచ్ఛ. (పుం. జిగమిషువు.)
జిగి-తె. కాంతి.
జిగిలి-తె. చక్కనైనది.
జిగీష-స. గెలువనిచ్ఛ. (పుం. జిగీషువు.)
జిగురు-తె. బంక. రూ. జివురు, జీగురు.
జిఘాంస-స. చంపనిచ్ఛ. (పుం. జిఘాంసువు.)
జిఘృక్ష-స. గ్రహింపనిచ్ఛ. (పుం. జిఘృక్షువు.)
జిజ్ఞాస-స. తెలియనిచ్ఛ (పుం. జిజ్ఞాసువు.)
జిట్ట-తె. 1. వెదురెన్ను. 2. చిన్నపిట్ట.
జిడికిరింత-తె. మోసపుమాట.
జిడ్డి-తె. మోటైనది. [—కదలి-పాలవెల్లి.
జిడ్డు-తె. నేయిలోనగువానియందలి మెఱుఁగు. సమా.
జితము-వి. స్థిరము. స. జయింపఁబడినది. సమా. జితకాశి-యుద్ధమున జయించినవాఁడు. క్రి. జితపడు-1. స్థిరపడు. 2. వాడుకపడు. 3. అనుకూలపడు. రూ. జితించు. జితేంద్రియుఁడు-ఇంద్రియముల జయించినవాఁడు.
జిత్తు-తె. మాయోపాయము. సమా. జిత్తులమారి-జిత్తులుచేయువాఁడు.
జిత్వరుఁడు-స. జయశీలుఁడు.
జిద్దు-తె. జగడము. [జిలుఁగు, జిలువు.
జినుఁగు-తె. 1. సూక్ష్మము. 2. అల్పము. రూ.
జినుఁడు-తె. 1. బుద్ధదేవుఁడు. 2. విష్ణువు.
జిబ్బటీ-తె. గబ్బిలము. రూ. జిబ్బడాయి.
జిమ్ము-తె. జిఱ్ఱునవెలికుఱుకు.
జియ్య-తె. 1. దేవుఁడు. 2. పెద్ద.
జియ్యరు-అ. వైష్ణవసన్న్యాసి.
జిఱ్ఱున-తె. శీఘ్రముగా.
జిల-తె. నవ, దురద.
జిలకఱ-వి. (జీరకము) ఒక సంభారపుదినుసు. రూ. జిలకఱ్ఱ, జీలకఱ, జీలకఱ్ఱ.
జిలిబిలి-తె. 1. అల్పము. 2. సూక్ష్మము. 3. శృంగారయుక్తము.
జిలుఁగు-చూ. జినుఁగు.
జిలుగు-తె. 1. గొలుసుమోడిగావ్రాయు. 2. కృ. గొలుసుమోడివ్రాఁత. 3. చిక్కు.
జిల్ల-తె. కుఱుచని కఱ్ఱముక్క. [లము.
జిల్లా-హిం. కలెక్టరు స్వాధీనమునసుండు మండ
జిల్లు-తె. శైత్యాధిక్యమును దెలుపుటయందగు ననుకరణము.
జిల్లెడు-తె. అర్కవృక్షము. రూ. జిల్లేడు.
జివురు-చూ. జిగురు.
జివ్వున-తె. శీఘ్రముగా. [శీలుఁడు. రూ. జిష్ణుఁడు.
జిష్ణువు-స. 1. ఇంద్రుఁడు. 2. అర్జునుఁడు. 3. జయ
జిహ్మగము-స. (వ్యు. వంకరగాఁబోవునది) పాము.
జిహ్వ-స. నాలుక. సమా. జిహ్వామూలీయము-ఊర్ధ్వాధోముఖములుగా అర్ధచంద్రాకృతి నుండెడు విసర్గము. (ᳵ)

జీ

జీండ్రము-తె. దురవస్థ.
జీగురు-చూ. జిగురు.
జీడి-తె. 1. భల్లాతకవృక్షము. 2. మామిడిలోనగువాని తొడిమయందలి పాలు. సమా. —మామిడి-చాఱచెట్టు.

జీతము-వి. (వేతనము) సంబళము. సమా. జీతగాఁడు-జీతముగొని పనిచేయువాఁడు. (స్త్రీ. జీతగత్తె.)
జీనపటము-తె. దట్టీ.
జీనము-తె. జీనుక్రిందవైచు మెత్త. [జీను.
జీని-తె. నాణెమైనది. హిం. గుఱ్ఱపు పల్లము. రూ.
జీనిగిరివాఁడు-హిం. ముచ్చివాఁడు.
జీను-హిం. జీని. తె. లంగపు.
జీనుఁగ్రోవి-తె. పాములబుఱ్ఱ.
జీనువ-తె. చిత్రమగుగూఁడుకట్టుకొను ఒక తెగ పిచ్చుక. రూ. జీనువాయి.
జీబు-తె. 1. అఁడుదానికట్టుఁగోక. 2. ఆకుల తీఁగలతఱచు. 3. త్రాడులోనగువాని మీఁదిపీఁచు. క్రి. —కొను-తఱచగు.
జీమూతము-స. 1. మేఘము. (వ్యు. ఉదకమును తనయందు బంధించుకొనునది) 2. కొండ.
జీర-తె. రేఖ.
జీరకము-స. జిలకఱ. రూ. జీరణము.
జీరా-హిం. 1. కవచము. 2. చక్కెరపాకము.
జీరాడు-తె. నేలఁదగులు. రూ. జీరుకాడు జీరుకులాడు, జీరు లాడు.
జీరు-తె. 1. నేలకురాయు. రూ. జీరాడు 2. గీఱు.
జీరుకు-తె. 1. జరుగుడు. 2. జరుగుడాట. సమా. —బండ-జీరుకులాడు బండ. [పించు.
జీరువాఱు-తె. 1. పరుగు. 2. తొలఁగు. 3. వ్యా
జీర్ణము-స. 1. అఱిగినది. 2. చినిఁగినది. 3. ప్రాఁతది. క్రి. జీర్ణించు.
జీలకఱ-చూ. జిలకఱ.
జీలుగు-తె. బొందుబెండు.
జీవంజీవము-స. వెన్నెలపులుఁగు. (వ్యు. సహచరముతోఁగూడి జీవించునది.)
జీవనము-స. 1. బ్రతుకుదెరువు. 2. నీళ్లు.
జీవము-స. ప్రాణము. సమా. జీవగఱ్ఱ-జీవాధారము. —దంతము-ఏనుఁగు జీవించియుండఁగా కోసికొను దంతము. —దుఁడు-వైద్యుఁడు. —ధనము-గోవులులోనగునది. —న్ముక్తుఁడు-జీవించియుండియు సమస్తబంధముల ఖండించి ముక్తినొందినవాఁడు. —న్మృతుఁడు-జీవించియుండియు చచ్చినవానితోసముఁడు, నడ పీనుఁగు. —రత్నము-శ్రేష్ఠమగురత్నము. —వృత్తి-గోవులుమున్నగువానిని కాపాడి జీవించుట. జీవాతువు.-1. జీవగఱ్ఱ. 2. బ్రతుకు. జీవాత్మ-దేహి, జీవుఁడు.
జీవి-స. జీవించువాఁడు, ప్రాణి. క్రి. జీవించు.
జీవిక-స. బ్రదుకుదెరువు.
జీవితము-స. 1. ప్రాణము. 2. జీతము. సమా. జీవితకాలము-ఆయువు. జీవితేశుఁడు-1. ప్రాణనాథుఁడు. 2. యముఁడు.
జీవుఁడు-స. 1. ప్రాణుఁడు. 2. బృహస్పతి.

జు

జుం-తె. 1. తావిపీచుటయందనుకరణము. 2. తుమ్మెదలు, ఈఁగలుచేయుధ్వనికి ననుకరణము.
జుంజము-తె. సుడుదు. రూ. జుంజాము.
జుంజాఱు-తె. 1. చింపిరి. 2. సుడుదు. (జుంజుఱుకట్ట అనియు) రూ. దుందుఱు.
జుగుప్స-స. 1. రోఁత. 2. దయ.
జుజురు-తె. గుబురు. క్రి. జుజుఱుకొను.
జుట్టనవ్రేలు-తె. తర్జని. రూ. జుట్టవ్రేలు. జుత్తనవ్రేలు.
జుట్టిలి-తె. చాఁచినబొటనవ్రేలు చూపుడువ్రేలు నడిమికొలఁత, ప్రాదేశము. రూ. జుత్త, జుత్తిలి.
జుట్టు-తె. సిగ. సమా. —పిట్ట-నెమలి.
జుడుఁగు-తె. 1. భయముచే ఒదుఁగు. 2. డాఁగు. 3. వెసువీయు. రూ. జుణుఁగు.
జుత్త-చూ. జుట్టిలి.
జుత్తనవ్రేలు-చూ. జుట్టనవ్రేలు.
జున్ను-తె. 1. ఈనినమూఁడుదినములలోపలిపాలు. 2. జున్నుగడ్డ. 3. తేనెతెట్టె. సమా. జుంటితేనె-జున్నుతేనె. జుంటీఁగ-ఒక తెగచిన్నతేనెటీఁగ, సరఘ. జున్నుఁబాలు-చూ. 1. జున్ను. —గడ్డ-జున్నుఁబాలుకాఁచగా అగు గడ్డ.
జుమ్మఁడు-తె. విటుఁడు. రూ. జుమ్మకాఁడు.
జుఱ్ఱు-తె. 1. పీల్పు. 2. పీల్చుట. 3. పీల్చుటయందగుధ్వని. [పము.
జువ్వి-తె. ప్లక్షవృక్షము. సమా. —దీవి-ప్లక్షద్వీ
జుష్టము-స. 1. ఎంగిలి. 2. సేవింపఁబడినది.

జుహూరాణము-స. గుల్మము. రూ. జుహూరాణము.

జూ

జూంక-తె. తత్తఱపాటు. క్రి. జూకించు.
జూజము-వి. (ద్యూతము) 1. పందెముపై ఆడు ఆట. 2. మోసము. రూ. జూదము.
జూజి-వి. (దూతి) దూతిక.
జూటము-స. 1. శివుని జడముడి. 2. జడముడి.
జూటా-హిం. అబద్ధము. [డు.
జూటు-మోసము. రూ.జూటుఁదనము. క్రి. జూటా
జూదము-చూ.జూజము.సమా. జూదకత్తియ-జూదమాడునది. (పుం.జూదకాఁడు, జూదరి)
జూలు-తె. సింహముమున్నగువాని మెడమీఁది వెండ్రుకలు. 2. ఏనుగుపైఁబఱచు ఎఱ్ఱకంబళి.
జూవరము-వి. (జ్వరము) సంతాపము.

జృ

జృంభము-స.1.ఆవులింత.2.ఒడలువిఱుచుకొనుట. 3. వికాసము. రూ.జృంభణము.క్రి.జృంభించు.
జృంభితము-స. 1. ఆవులింత. 2. పెరిగినది. 3. వికసించినది.

జె

జెండా-హిం. టెక్కెము.
జెట్టి-తె. 1. మల్లుఁడు. 2.శూరుఁడు.3.శ్రేష్ఠుఁడు.
జెన-తె. గ్రుడ్డులోనినీరు.
జెముడు-వి. (సింహుండము) ఒకతెగ నాగదాడి.
జెఱ్ఱి-తె. పెక్కుకాళ్లుగల ఒకపురుగు, ఆధారిక. రూ. జెఱ్ఱి. సమా. —పోతు-ఒకతెగ పాము. రూ. జెఱ్ఱిపోతు. [జలధార, బుగ్గ.
జెల-తె. భూమినుండి పైకుబికివచ్చు ఎడతెగని

జే

జే-వి. (జయ) 1. జయజయ యను దీవన. 2. నమస్కారము. రూ. జేజే. సమా. జేగంట-జయించునపుడువాయించు పెద్దగంట, జయఘంట. జేజె-వేలుపు. రూ. జేజే. జేజే-1. దీవన. 2. నమస్కారము. జేజేగట్టు-మేరువు. —పట్టు-స్వర్గము. క్రి. జేపెట్టు-దీవించు.
జేంద్ర-చూ. దేంద్ర.
జేగుఱు-తె. ఎఱుపు. రూ. జేవుఱు. క్రి. జేగుఱించు, జేవుఱించు. సమా. —గండ్లు-కోటలోనుండి తుపాకులుకాల్చు రంధ్రములు. —ఁబురువు-ఇంద్రగోపము, ఆరుద్రపురుగు.
జేడియ-తె. బురదనేల. రూ. జేడె.
జేడు-తె. బంకమట్టి.
జేన-తె. పండ్రెండంగుళములకొలఁది, వితస్తి.
జేబు-తె. 1. జీబు.2.హిం. చొక్కాయలోనిసంచి.
జేయుఁడు-స. జయింపఁదగినవాఁడు.రూ.జయ్యుఁడు. (వ్య. అజేయుఁడు.)

జై

జైత్రుఁడు-స. జయించువాఁడు.
జైవాతృకుఁడు-స. 1. చంద్రుఁడు. 2. పంటకాపు. 3. వైద్యుఁడు. 4. దీర్ఘాయువుకలవాఁడు.

జొ

జొంపము-తె. 1. ఆకులు కొమ్మలు లోనగువాని గుబురు. 2. రెమ్మ. 3. నిరంతరధార.
జొంపు-తె. కొండయూటనీరు.
జొగ్గు-తె. భిక్షము. రూ. జోగు.
జొత్తు-తె. ఎఱుపు. క్రి. జొత్తిల్లు-1. ఎఱ్ఱనగు. 2. రంజిల్లు. సమా. —పాప-నెత్తురుకందు, లేఁతబిడ్డ. [జొన్నధాన్యము.
జొన్న-వి. (జోనాళము) 1. ఒకతెగపైరు. 2.
జొబ్బిల్లు-తె. 1. స్రవించు. 2. నిండారు. 3. ఉప్పతిల్లు. రూ. జొబ్బిలు.
జొట్టీఁగ-తె. ఒకతెగపెద్దయీఁగ. రూ. జోటీఁగ.
జొల్లు-తె. చొంగ, లాల.
జొహారు-తె. నమస్కారము. రూ. జోహారువు, జోహారు, జోహారువు.

జో

జో-తె. జోకొట్టుట.
జోక-తె. 1. సామ్యము. 2. బాగు. 3. జత. 4. విధము. 5. ఉత్సాహము. 6. మొత్తము. 7. యుక్తము. క్రి. —చేయు-1. సంపాదించు.2. సిద్ధపఱచు. —పడు-జతపడు.

జోకు-తె. 1. తిట్టు. 2. కృ. తిట్టుట. [2. తట్టు.
జోకొట్టు-తె. 1. జోజో యని బిడ్డను నిద్రపుచ్చు.
జోగము-వి. (యోగము) ధ్యానము. సమా. జోగపట్టియ-యోగపట్టము. రూ. జోగపట్టె.
జోగి-తె. భిక్షుకుఁడు. వి. యోగి. [సోదెకత్తె.
జోగిణి-వి. (యోగిని) 1. ఒకానొకస్త్రీదేవత. 2.
జోగు-తె. 1. భిక్షము. రూ. జొగ్గు. 2. ఓడ.
జోజో-తె. 1. జోకొట్టుట. 2. దీవన.
జోటి-వి. (యోషిత్) స్త్రీ. రూ. జోటిక.
జోడఁగి-తె. ఒకతెగవేఁటకుక్క. రూ. జోణంగి, జోనంగి.
జోడవ-తె. ధౌరితకము. క్రి. జోడగించు.
జోడమ్ము-తె. (జోడు+అమ్ము) చేయమ్ము.
జోడు-తె. 1. కవచము. 2. జత. 3. చెప్పు. 4. సమానము. క్రి. జోడించు-జతచేయు. కృ. జోడింపు. సమా. జోడుకోడె-1. సమానుఁడు. 2. జత. —వేల్పులరిక్క-విశాఖ.
జోత-తె. నమస్కారము. రూ. జోతము, జోతాసు.
జోతి-వి. (జ్యోతి) 1. కాంతి. 2. దీపము.
జోదు-వి. (యోధుఁడు) యుద్ధముచేయువాఁడు.
జోనంగి-చూ. జోడఁగి.
జోనాళము-స. జొన్నపైరు.
జోబిళ్లు-తె. నమస్కారము.
జోలీఁగ-చూ. జొల్లీఁగ. [రూ. జోవ.
జోల-తె. బిడ్డల నిద్రపుచ్చుటకు పాడెడుపాట.
జోలి-తె. 1. సంబంధము. 2. వృత్తాంతము.
జోలియ-తె. చంకకువ్రేల్లవేసికొన అంచులుచేర్చి ముడివైచిన చౌకము, బిచ్చపుసంచి. రూ. జోలె.
జోసి, జోస్యుఁడు-వి. (జ్యోతిషికుఁడు) జ్యోతిశ్శాస్త్రమెఱిఁగినవాఁడు. [దెలుపు గ్రంథము.
జోస్యము-వి. (జ్యోతిశ్శాస్త్రము) గ్రహగతులఁ
జోహారు-తె. నమస్కారము. రూ. జోహారువు. చూ. జొహారు.

జౌ

జౌకు-తె. 1. మిక్కిలిమెత్తగిల్లు. 2. పైకిఁదేలిన ఊట. రూ. జవుకు. [జవురు.
జౌరు-తె. 1. కొట్టు. 2. చేతులతోవారు. రూ.

జ్ఞ, జ్ఞా, జ్ఞే

జ్ఞప్తి-స. 1. తెలివి. 2. తలఁపు.
జ్ఞాత-స. తెలియువాఁడు.
జ్ఞాతము-స. తెలియఁబడినది.
జ్ఞాతవ్యము-స. తెలియఁదగినది. [డు-జ్ఞాతికొడుకు.
జ్ఞాతి-స. 1. దాయాది. 2. తండ్రి. సమా. —రేతుఁ
జ్ఞానము-స. తెలివి. [వాఁడు.
జ్ఞాని-స. 1. జోస్యుఁడు. 2. కోడి. 3. తెలివిగల
జ్ఞాపకము-స. తెలియఁజేయునది.
జ్ఞాపనము-స. తెలియఁజేయుట. [జ్ఞప్తము.
జ్ఞాపితము-స. తెలుపఁబడినది. రూ. జ్ఞపితము,
జ్ఞేయము-స. తెలియఁదగినది.

జ్యా, జ్యే, జ్యో

జ్యా-స. 1. వింటినారి. 2. భూమి.
జ్యేష్ఠ-స. 1. పదునెనిమిదవ నక్షత్రము. 2. పెద్దమ్మ.
జ్యేష్ఠము-స. 1. మూఁడవనెల. 2. హంస.
జ్యేష్ఠుఁడు-స. 1. అగ్రజుఁడు. 2. మిక్కిలివృద్ధుఁడు.
జ్యోతి-స. 1. వెలుఁగు. 2. నక్షత్రము. 3. అగ్ని. 4. సూర్యుఁడు.
జ్యోతిరింగణము-స. మిణుఁగుఱుఁ బురువు.
జ్యోతిశ్చక్రము-స. గ్రహనక్షత్ర మండలము.
జ్యోతిషము-స. జోస్యము.
జ్యోతిషికుఁడు-స. జోస్యుఁడు. రూ. జ్యోతిషుఁడు, జ్యౌతిషికుఁడు.
జ్యోత్స్న-స. 1. వెన్నెల. 2. వెన్నెలరేయి.
జ్యోత్స్ని-స. వెన్నెలరేయి. రూ. జ్యౌత్స్ని.

జ్వ, జ్వా

జ్వరము-స. వేఁకి.
జ్వరితుఁడు-స. వేఁకిగలవాఁడు.
జ్వలత్-స. ప్రకాశించునట్టి.
జ్వలనము-స. 1. మంట. 2. అగ్ని. క్రి. జ్వలించు.
జ్వలితము-స. 1. మండినది. 2. ప్రకాశించినది.
జ్వాల-స. మంట.
జ్వాలాజిహ్వుఁడు-స. అగ్ని.

ఝ, ఝూ, ఝి

ఝుంకారము-స. తుమ్మెదరొద. రూ. ఝుంకృతి. క్రి. ఝుంకరించు.
ఝుంఝు-స. వానగాలి.
ఝుంప-స. 1. జంపెతాళము. 2. దూఁకుడు.
ఝుర, ఝురము-స. సెలయేఱు. రూ. ఝురి.
ఝుల్లరి-స. 1. ఉడుక. 2. జాలరు. 3. సీటిసుడి. రూ. ఝూల్లరి.
ఝుషము-స. 1. చేఁప. (వ్యు.చిన్నచేపలను జంపి తినునది) 2. మొసలి. సమా. ఝుషకేతుఁడు-మదనుఁడు. [3. చీఁపురుకట్ట.
ఝూటము-స. 1. సమూహము. 2. పొదరిల్లు.
ఝిల్లి-స. 1. ఈలపురుగు. 2.ఈలపురుగుకూఁత. రూ. ఝిల్లిక, ఝీరుక.

ట, టా, టి, టీ, టె, టే, టో

టంకకము-స. వెండినాణెము.
టంకణము-స. వెలిగారము.
టంకము-వి. (టంకకము) పదునాఱు డబ్బుల బంగారు నాణెము, దీనారము. సమా. టంకసాల-నాణెములు ముద్రించుచోటు.
స. 1. వెలిగారము.2.కత్తి.3.కోపము.
టంకారము-స. వింటినారి మ్రోఁత. రూ. టంకృతి.
టంకు-తె. 1.నాగరకతగలవాఁడు.2.డాంభికుఁడు.
టంగు-తె. గుఱ్ఱముమీఁది గంత జాఱక బిగఁగట్టు వాఱు. టంగువాఱు. రూ. తంగు, తంగువాఱు.
టకటొంకు-తె. కుత్సితము.
టక్కు-తె. మోసము. రూ. దక్కు,తక్కు.సమా. టక్కరి-1. మోసగాఁడు. 2.మోసగత్తె.టక్కులాఁడు-మోసగాఁడు. (స్త్రీ.టక్కులాఁడి)
టాకనా-హిం. మట్టసపు గుఱ్ఱము.
టాకు-తె. 1. ఉంగరము. జాతిరాకుండ వేసికొను సన్ననియుంగరము. 2. ఓర. రూ. తాకు.
టాటోటు-తె. మోసము. రూ. తాటోటు.
టికము-వి. (త్రికము) ముడ్డిపూస.
టిట్టిభము-స. లకుముకిపిట్ట.
టిప్పటము-స. 1. టీకకు టీక. 2. టీక.
టీక-స. అర్థవివరణము.
టీకము-తె. ఒరగల్లు. [చుట.
టీకా-తె. 1. పతకము. 2. స్ఫోటకము పొడిపించుట.
టీకు-తె. నడకయందలినిక్కు.[రొక్కపుజామీసు.
టీపు-హిం.మంచినడవడికకుపూఁటగాఁగట్టినడబ్బు,
టూకీ-తె. సంగ్రహము. క్రి. టూకించు.
టెంక-తె. మామిడిలోనగు వానిముట్టె.రూ. తెంక.
టెంకణము-తె. నమస్కారము. [రూ. తెంకాయ.
టెంకాయ-తె. (టెంక+కాయ) నారికేళఫలము.
టెంకి-తె. స్థానము. రూ. తెంకి.
టెక్కియము-తె. జెండా. రూ. టెక్కెము.
టెక్కు-తె. యౌవనాదులచేఁగలుగు నిక్కు. రూ. టెక్కువ,తెక్కు. సమా.టెక్కులాఁడి-టెక్కులుగల ఆఁడుది. (పుం.టెక్కులాఁడు)
టెక్కెము-చూ. టెక్కియము. సమా. టెక్కెపుగాము-కేతువు. [శాకద్వీపము.
టేఁకు-శాకవృక్షము. రూ. తేఁకు. సమా.—దీవి-
టోకు-తె. మొత్తము.
టోపి-హిం. కుల్లాయ. రూ. టొప్పి, తొప్పి,తోపి.

ఠ, ఠా, ఠి, ఠీ, ఠే, ఠో

ఠవఠవ-తె. శ్రమము. [ఠవణించు.
ఠవణిలు-తె. 1. ప్రవర్తిల్లు. 2. ఒప్పు. ప్రే.
ఠవర-తె. నేర్పరి. [మోసగాఁడు.
ఠవళి-తె. మోసము. రూ.తవళి.సమా. —కాఁడు-
ఠవిణ-తె. ఢక్క. రూ. దవిణ.
ఠాణా-హిం. కావలిస్థలము.
ఠాయి-వి. (స్థాయి) స్వరస్థాయి. రూ. ఠాయము.
ఠావు-తె, స్థానము. రూ. తావు.
ఠింగణా-తె. బాలుఁడు.
ఠీవి-తె.1. వైభవము. 2. ఒయ్యారము.
ఠేవ-తె. 1. ఒప్పిదము. 2. విధము.
ఠోలా-హిం. గుంపు.

డ

డంక-తె. దిట్ట.
డంకా-వి. (ఢక్క) నగారా. రూ. డక్క.
ఢంగు-తె. బియ్యములోనగునవి మెదుగు. రూ.

దంగు. ప్రే. డంచు, దంచు.
డంచు-తె. మెదిగించు. రూ. దంచు.
డంబము-వి. (డంబరము) 1. స్థితికిమించినవేష
ము. 3. కాంతి. రూ. డంబు. 4. గర్వము. 5.
ప్రతిష్ఠ. 6. విధము. 7. అధికము.
డక్క-చూ. డంకా.
డక్కి-వి. (ఢక్క) డమరువు.
డక్కు-చూ. దక్కు. క్రి. డక్కొను. [దగర.
డగర-తె. 1. పిశాచము. 2. గండు. రూ. డగ్గర,
డగరము-తె. కీడు. రూ. దగరము.
డగ్గఱ-తె. (డగ్గఱు+అ) సమీపము. రూ. దగ్గఱ.
డగ్గఱు-తె. సమీపించు. రూ. డగ్గఱించు. దగ్గఱు.
డగ్గు-చూ. దగ్గు, సమా. డగ్గుత్తిక. (డగ్గు+కుత్తిక)
గద్గదస్వరము.
డప్పి-చూ. దప్పి.
డప్పు-తె. దండోరావేయుతప్పెట, తుడుము.
డబడబ-తె. 1. వాద్యమునందగు ధ్వని. 2. ఉద్ధతి.
డబ్బఱ-తె. బొంకు. రూ. దబ్బఱ.
డబ్బా-హిం. పెట్టె.
డబ్బాటు-తె. అకస్మాత్తుగా. రూ. దబ్బాటు. సమా. —
సాకిరి-ప్రసంగవశమునవచ్చియెఱిఁగినసాక్షి.
డబ్బి-హిం. బరణి. [నము.
డబ్బు-తె. 1. బొంకాడు. 2. కృ. బొంకు. 3. ధ
డమరము-స. దేశోపద్రవము. [మరుగము)
డమరుకము-స. డక్కి. రూ. డమరువు. (వి. డ
డమాయి-వి. (డమరువు) నగారా. రూ. డమారు,
డమ్మారము.
డయనము-స. బాలకాదుల క్రీడాశకటము.
డయ్యు-తె. 1. బడలు. 2. కృశించు. రూ. దయ్యు.
కృ. డప్పి, దప్పి.
డలాయతు-హిం. బిళ్లబంటు.
డవాలీ-హిం. బంటు బిళ్లతగిలించుపట్ట.
డవిణ-తె. డంకా.

డా

డా-తె. ఎడమ. రూ. దా. సమా. డాకన్ను-ఎడమ
కన్ను. డాపల-ఎడమప్రక్క.
డాంబికుఁడు-స మాయలుచేయువాఁడు.
డాఁకొను-చూ. దాఁకొను.
డాఁగు-చూ. దాఁగు. ప్రే. డాఁగురించు, డాఁచు-
1. దాఁచు. 2. వంచించు. కృ. డాఁగురింత.
డాఁపు-చూ. దాఁపు.
డాక-తె. 1. విజృంభణము. 2. శౌర్యము.
డాకలి-చూ. దాకలి.
డాకల్లు-చూ. దాకల్లు.
డాకిని-స. పిశాచస్త్రీ.
డాకురు-తె, కొఙ్లతేలగిలవేయు.
డాకొను-చూ. దాకొను.
డాగు-తె. 1. గుఱుతు. 2. వాఁత. 3. మఱక.
డాపల-చూ. డా. క్రి. డాపలించు-ప్రదక్షిణమగు.
డాపు-చూ. దాపు.
డాపురము-చూ. దాపురము.
డాబా-తె. బోడిమిద్దె.
డాబు-తె. 1. వస్తువులపట్టీ. 2. అతిశయపుమాటలు.
డాయి-చూ. దాయి.
డాయు-తె. సమీపించు. రూ. దాయు. కృ. డాపు, దాపు.
డాలు-తె. 1. కాంతి. 2. టెక్కెము. 3. వి. (ఢాలము)
కేడెము. రూ. డాలువాఱు.

డి

డింకు-తె. చచ్చు. రూ. డింకవేయు. [భక్తుఁడు.
డింగరీఁడు-వి. (డింగరుఁడు) 1. సేవకుఁడు. 2.
డింగరుఁడు-స. 1. సేవకుఁడు. 2. మోసకాఁడు.
డింగిళ్లు-తె. నమస్కారము.
డించు-తె. దించు.
డిండిమము-స. రాయడిగిడిగిడి అను వాద్యము.
డిండీరము-స. నురుఁగు.
డిందు-తె. 1. అడఁగు. 2. ఇంకు. 3. క్రుంగు.
4. మ్రొగ్గు. 5. కృ. అడఁకువ. క్రి. డిందుపడు.
డింపు-తె. దింపు.
డింభము-స. 1. పిల్ల. 2. గ్రుడ్డు. [కుఁడు.
డింభుఁడు-స. 1. బిడ్డ. 2. మూర్ఖుఁడు. రూ. డింభ
డిగియ-తె. నడబావి. రూ. డిగ్గియ, దిగ్గియ.
డిగు-తె. 1. దిగు. 2. తగ్గు. రూ. డిగ్గు, దిగు.
కృ. డిగుడు, దిగుడు, డిగువ, దిగువ. క్రి.
డిగఁద్రావు-విడుచు. రూ. డిగనాడు; డిగ్గనాడు.

డిగ్గఁద్రావు.
డిగువ-తె. క్రింద. రూ. దిగువ.
డిగ్గన-తె. తటాలున. రూ. దిగ్గన, దిగ్గున.
డిగ్గు-తె. *1*. చూ. డిగు. *2*. కృ. తక్కువ.
డిమ్మరి-చూ. దిమ్మరి. [డిల్లపడు, డిల్లపోవు.
డిల్ల-తె. (భయాదులచే) సత్త్వహీనమైనది. క్రి.

డీ

డీ-తె. తలతో పొడుచుట. రూ. దీ. క్రి. డీకొను, డీకొట్టు, దీకొను, దీకొట్టు.
డీకు-తె. ప్రేరేపణ. రూ. దీకు.
డీకొను-తె. *1*. తలతోపొడుచు. *2*. పురికొను. *3*. కవియు. రూ. దీకొను.కృ.డీకోలు.దీకోలు.
డీనము-స. మీఁది కెగురుట. రూ. ఉడ్డీనము.
డీలు-తె. డిల్లపడు. రూ. డీలుపడు. దీలు, దీలుపడు. కృ. డీలుపాటు, దీలుపాటు.

డు, డూ

డుంకు-తె. తగ్గు.
డుండుభము-స. ఇరుదలపాము, మట్టిపాము.
డుక్కు-తె. మఱుఁగుపడు. [బుడుబుడక.
డుబుడక్కు-తె. బుడుబుడరవాని వాద్యము. రూ.
డుయ్యు-తె. *1*. పాఱు. *2*. బాణమునాటి వెడలు. *3*. పిడికిటితో ఆకులులోనగువాని నూడఁదీయు. రూ. డూయు, దుయ్యు, దూయు.
డుల్లు-తె. *1*. పడు. *2*. ఊడు. ప్రే. డులుచు.
డూయు-చూ. డుయ్యు.

డె, డే

డెందము-తె. మనస్సు. రూ. దెందము.
డెక్క-తె. గిట్ట. క్రి. డెక్కొను-నెలకొను.
డెక్కు-తె. అడ్డగించు.
డెప్ప-తె. నెత్తము.
డెప్పరము-తె. *1*. ఆపద. *2*. అశక్యము.*3*.దుస్సహము. రూ. దెప్పరము. క్రి. డెప్పరించు, దెప్పరించు. [దెప్పు.
డెప్పు-తె. చేసినకీడును చెప్పి నొప్పించు. రూ.
డెబ్బండ్రు-తె. (ఏడు+పదుండ్రు) డెబ్బదిమంది.
డెబ్బది-తె. (ఏడు+పది) ఏడుపదులు, సప్తతి.
డేగ-తె. పక్షులను వేఁటాడు ఒకతెగపక్షి, శ్యేనము.
డేరా-హిం. గుడారము.

డొ

డొంక-తె. *1*. నడచిపల్లముగా నేర్పడినకాలిదారి. *2*. పొద. *3*. కోన. [వంకర.
డొంకు-తె. *1*. ఇంకు. *2*. ఎండు. *3*.అడఁగు. *4*.
డొంకెన-తె. వంకరఅలుఁగులుగల యీఁటె. రూ. దొంకెన.
డొంగ-చూ. దొంగ. [లోనగు, లోపడు.
డొకారము-తె.లోను,అంతరాళము. క్రి.—సొచ్చు-
డొక్క-తె. *1*. ఒడలియెముకలగూడు. *2*. కళేబరము. *3*. కడుపు. *4*. టెంకాయబొచ్చె.
డొక్కు-తె. *1*. ముదియు. *2*. ముదిసినది.
డొగరు-తె. *1*. అపరాధము. *2*. నింద.
డొప్ప-చూ. దొప్ప. [బల్ల. *2*. బుట్ట.
డొల్ల-తె. *1*. మూఁడుప్రక్కల అడ్డుపలకలుగల
డొల్లు-తె. *1*.పొరలు *2*.పడు. రూ.దొరలు,దొల్లు.

డో

డోఁకు-తె. *1*. ఓకిలించు. *2*.మోఁచేతితోఁద్రోయు. రూ. దోఁకు.
డోఁగు-చూ. దోఁగు. [(వి. తోరము)
డోరము-తె. కత్తిమీఁదిచాఱ. స. వ్రతసూత్రము,
డోరియా-హిం. చాఱ.
డోల-స. *1*. డోలీ. *2*. తొట్ల. రూ. దోలిక.
డోలనము-స. ఊఁచుట. [చర్మ వాద్యము.
డోలు-వి. (ఢోలము) నాదస్వరమునకు జతపఱచు
డౌలు-హిం. *1*. మతింపు. *2*. డంబము.

ఢ, ఢా, ఢు, ఢో

ఢక్క-స. నగారా. (వి. ఢంకా)
ఢాలము-స. కేడెము.
ఢులి-స. ఆఁడుతాఁబేలు. రూ. డులి.
ఢోలము-స. డోలు.

త

త-తె. కులవాచకమగు స్త్రీ ప్రత్యయము. (చాకిత, బోయత. మొ.)

తంగు-చూ. టంగు. [రూ. తంగేడు.
తంగేడు-తె. పచ్చనిపూలుగలచిన్నచెట్టు, గోత్రేణి,
తంట-హిం. 1. కలహము. 2. చాడీ. 3. శ్రమము. 4. మోసము. రూ. తంటా. [వేయుదంతె.
తండకము-స. మిద్దెటింటికి దూలముపై అడ్డముగా
తండసము-తె. మంగలిపెంద్రుకలూడఁదీసెడి సాధనము, చిమ్టా. స. కొలిమి.
తండిరి-తె. జనకుఁడు. రూ. తండ్రి.
తండు-తె. ఇయ్యవలసినది పోయి అడుగు,
తండులము-స. బియ్యము.
తండువు-స. తెడ్డుక్రొయ్య.
తండెలు-తె. ఓడపెత్తనగాఁడు. రూ. తండేలు.
తండ్రి-చూ. తండిరి. సమా. తండ్రి తండ్రి-తాత, పితామహుఁడు. [కమ్మి.
తంతి-వి. (తంత్రి) సాఁగఁదీసినసన్నని లోహపు
తంతియలు-తె. మెట్లు. రూ. తంతెలు.
తంతు-వి. (తంత్రము) ఉపాయము.
తంతువు-స. నూలిపోఁగు. సమా. తంతుకాష్ఠము-నిదురు. —నాగము-పామువంటి జలచరము, నెగడు. —నాభము - సాలెపురుగు. (తంతువాయము అనియు) —వాయుఁడు-సాలెవాఁడు.
తంత్రము-స. 1. ఉభయార్థ సాధకమైన ఉపాయము. 2. స్వరాష్ట్రచింత.
తంత్రి-స. 1. తంతి. 2. నరము.
తందనము-వి. (తానము) ప్రతిపాదమున తానముతోఁజేయు పల్లవి. (ఇది దాసరిపాటలో జంగముపాటలో వచ్చును.)
తందర-వి. (తంద్ర) తూఁగు, కునికిపాటు.
తంద్ర-స. తూఁగు. రూ. తంద్రి.
తంపర-తె. తామర గుంపు.
తంపి-తె. 1. దాలిగుంట. (రూ. త్రంపి) 2. కలహము.
తంబళ-తె. శివార్చనచేసి బ్రతికెడు ఒకజాతి. రూ. తమ్మళ. (పుం. తంబళి, తమ్మళి.)
తంబి-తె. తమ్ముఁడు.
తంబిగ-తె. మెడనిడుపగు చెంబు. [తంత్రీవాద్యము.
తంబుఱ-తె. (తంతి + బుఱ్ఱ) శ్రుతికైయుంచుకొను
తకరారు-హిం. వివాదము.
తకపికలాడు-తె. ఇట్టట్టు చలించు.

తక్కటి-తె. మూఁడు మొగములుగల దీపారాత్రికపు తట్ట.
తక్కిడి-తె. మోసము. (పుం. తక్కిడికాఁడు)
తక్కు-తె. 1. మోసముచేయు. రూ. టక్కు. 2. తప్పు. 3. మిగులు. 4. ఇతరము. సమా. తక్కులాఁడి - టక్కులాఁడి. (పుం. తక్కులాఁడు.)
తక్కుడు-తె. తక్కుట.
తక్కువ-తె. కొఱఁత. [రూ. తక్కెడ, తక్కెల.
తక్కెడ-తె. (తక్కు + ఎడ) తట్టలుగట్టిన త్రాసు.
తక్కెఱ-తె. అల్పము.
తక్కొను-తె. (తల + కొను) పూను.
తక్రము-స. పాతికపాలు నీళ్లుచేర్చిన మజ్జిగ.
తక్రాటము-స. కవ్వము.
తక్షకుఁడు-స. 1. ఒక నాగరాజు. 2. వడ్లవాఁడు.
తక్షణము-స. (మ్రాను) చెక్కుట.
తక్షణి-స. బాడిస.
తక్షుఁడు-స. వడ్లవాఁడు. రూ. తక్షకుఁడు.
తగటు-తె. సరిగ. (తగటి-సరిగగలది)
తగడు-తె. బంగారు మున్నగువానిరేకు.
తగరము-వి. (తమరము) ఒకతెల్లనిలోహము. రూ. తవరము. స. పొటేలు. (వి. తగరు) [అగ్ని-
తగరు-వి. (తగరము) పొటేలు. సమా. —రౌతు-
తగవు-తె. 1. తగుట. 2. న్యాయము. 3. వస్తునిమిత్తమగు జగడము. 4. పెండ్లియప్పుడు పెండ్లికూఁతునకు తల్లిదండ్రులిచ్చు బహుమానము. సమా. తగవరి-న్యాయాధిపతి. తగవుగోరి-సంధిచేయువాఁడు.
తగాదా-హిం. తగవు, వ్యాజ్యము.
తగు-తె. అర్హమగు. రూ. తవు.
తగులము-తె. 1. ఆసక్తి. 2. తగులు. 3. అడ్డపాటు. సమా. తగులాటము-బంధము, తగులు. (పుం. తగులాటకాఁడు. స్త్రీ.—కత్తె)
తగులు-తె. 1. చిక్కు. 2. పట్టు. 3. తాఁకు. 4. సక్తమగు. 5. అంటు. 6. పొసఁగు. 7. వెంబడించు. కృ. 8. ఆసక్తి. 9. అభిలాష. 10. తగులాటము. రూ. తవులు, తౌలు. సమా. —గొండి - తగులుకొనునట్టిది. —డు - తగులుట. —దల - పై —బడి-పట్టుబడి. —వాటు -

తగులుపడుట. క్రి. తగులఁగట్టు - తగిలించు.
—ఁబడు-తగులు, చిక్కు. —ఁబెట్టు-1. తగి
లించు. 2. కాల్చు. తగులుకొను-1. రగులు
కొను. 2. వలచు. కృ. తగులుకోలు. —చు-
తగులఁజేయు. —వడు-పట్టువడు.
తగ్గు-తె. 1. తక్కువగు. 2. వెనుదీయు. 3. తెగి
పడు. 4. కృ. పల్లము. 5. తక్కువ. సమా.
—దల-తక్కువ. [తచ్చనలాడు. పరిహసించు.
తచ్చన-తె. 1. కపటము. 2. పరిహాసము. క్రి.
తటకా-తె. నిశ్చేష్టత. క్రి. తటకాపడు.
తటమట-తె. 1. మోసము. 2. కలఁత. రూ. తట
పట. క్రి. తటమటించు. [3. ప్రదేశము.
తటము-స. 1. ఏటియొడ్డు. 2. కొండచఱియ.
తటస్థము-స. 1. సమీపమందున్నది. 2. ఒనఁగూడి
నది. క్రి. తటస్థించు.
తటస్థుఁడు-స. న్యాయస్థుఁడు. [తటముకలది)
తటాకము-స. చెఱువు. రూ. తటాగము. (వ్యు.
తటాన-తె. అతి శీఘ్రముగా రూ. తటాలున.
తటి-స. 1. ఏటియొడ్డు. 2. ప్రదేశము.
తటిత్తు-స. మెఱుపు. సమా. తటిద్వంతము-మేఘము.
తటిని-స. ఏఱు. (వ్యు. తటములుగలది)
తటుకున-తె. తటాలున. రూ. చటుక్కున, తడుకున.
తట్ట-తె. 1. వెదురుబద్దలులోనగువానితో నల్లిన
పల్లిక. 2. లోహముతోఁజేసిన తబుకు. క్రి.
తట్టగిల్లు-తట్టవలెనగు.
తట్టము-తె. కేడెము.
తట్టన-తె. ధైర్యము.
తట్టాడు-తె. (తట్టు+ఆడు) అడుగులిట్టట్టిడు.
తట్టి-తె. 1. కంచము. 2. తెర. 3. తడక.
తట్టు-హిం. పొట్టి గుఱ్ఱము.
తె. 1. కలుగు. 2. తోఁచు. 3. చఱచు. 4. దరి.
5. ప్రక్క. క్రి. తట్టువడు-బాధపడు.
తట్టుముట్టాడు-తె. చుట్టుకొను.
తట్టువ-తె. గుఱ్ఱము. రూ. తట్టువము.
తట్రు-తె. బంగారుపనిచేసి బ్రదుకుజాతి, అగసాలె.
తడ-తె. 1. అడ్డి. 2. కడ. 3. ఆలస్యము. క్రి.
తడకట్టు, తడపేయు. [చలించు. కృ. తడఁబాటు.
తడఁబడు-తె. 1. తొట్రువడు. 2. వ్యత్యాసపడు. 3.

తడక-తె. బద్దలతో అల్లిన తెరచాప. రూ. తడిక.
తడగము-తె. ఎద్దుమీఁద నీళ్లతెచ్చు తోలుసంచి.
రూ. తణగము, తణగాము.
తడప-తె. పట్టగానుండు నార.
తడయు-తె. ఆలస్యముచేయు.
తడవు-తె. 1. చేతులతో ప్రాఁకు. 2. దోఁగాడు.
3. నిమురు. 4. వెదకు. 5. ప్రస్తావించు.
6. విచారించు. 7. ఆలస్యము. 8. చిరకాలము.
9. సేపు. సమా. తడవుల నిడుపఁడు-శేషుఁడు.
తడవుడు-తె. వెదకుట.
తడి-తె. 1. తేమ. 2. నీరు.
తడిక-చూ. తడక.
తడియు-తె. ఆర్ద్రమగు.
తడుకు-తె. వెలుగు, కంచె.
తడుపు-తె. 1. తడియఁజేయు. 2. గోఁచి. 3. చిన్న
వస్త్రము. సమా. —దాలుపు-బ్రహ్మచారి.
తడుము-తె. 1. ఆలోచించు. 2. నిమురు.
తణగము-చూ. తడగము.
తత్-స. ఆయొక్క.
తతము-స. 1. విరివియైనది. 2. వ్యాపించినది.
తత్తడి-తె. 1. గుఱ్ఱము. 2. వాహనము.
తత్తబడ-తె. పరివారము.
తత్తఱ-తె. (తఱ+తఱ) సంభ్రమము. రూ. తత్త
ఱము. క్రి. తత్తఱపడు. కృ. తత్తఱపాటు.
తత్తఱించు-1. భ్రమించు. 2. చలించు. రూ.
తత్తఱిలు, —ల్లు.
తత్తెర-తె. సారాయిపోసెడు తిత్తి.
తత్పరుఁడు-స. (ఒకట) ఆసక్తిగలవాఁడు.
తత్రత్యము-స. అక్కడఁగలిగినది, అచ్చటి.
తత్త్వము-స. 1. పరమాత్మ. 2. స్వభావము. 3.
సారము.
తథ్యము-స. సత్యము.
తదియ-వి. (తృతీయ) పక్షమందు మూఁడవతిథి.
తదీయము-స. తత్సంబంధమైనది.
తద్ద-తె. మిక్కిలి. రూ. తద్దయు.
తద్దినము-స. (తత్+దినము) 1. ఆదినము. 2.
మృతిపొందినదినము. [పెట్టునది.
తనకలి-తె. 1. చిక్కు. 2. చిక్కులఁబెట్టువాఁడు, —

తనము-తె. భావార్థమునందువచ్చుప్రత్యయము. (పెద్దతనము, మొ.)
తనయ-స. కూఁతురు.
తనయుఁడు-స. కొడుకు. (వ్యు. కులమును సంతోషమును విస్తరింపఁజేయువాఁడు.)
తనరు-తె. 1. ఒప్పు. 2. అతిశయించు. 3. విజృంభించు. రూ. తనరారు, తనరుచు, తనర్చు. కృ. తనరుపు. [తనర్పు. చూ. తనరు.
తనరుపు-తె. 1. పొడవు. 2. అతిశయము. రూ.
తని-తె. 1. ఒంటరి. 2. వి. (తను) అల్పము. 3. సూక్ష్మము. [తనుపు.
తనియు-తె. తృప్తిపడు. కృ. తనివి. తనివు. ప్రే.
తనివి-తె. తృప్తి. రూ. తనివు-క్రి. తనివోవు, తనినను.
తనుకు-తె. 1. కలుగు. 2. జ్వలించు. 3. ప్రకాశించు. 4. తపించు 5. కృ. తాపము. రూ. తన్కు.
తనుపు-తె. 1. తనియఁజేయు. 2. తనివి. 3. శైత్యము. 4. శైత్యోపచారము. 5. పితృయజ్ఞము. 6. తడి. క్రి. తనుపారు. తనియు. తనుపడు-చల్లఁబడు.
తనువు-స. 1. దేహము. 2. తోలు. 3. చిన్న. 4. సన్న. సమా. తనుత్రము-కవచము. రూ. తనుత్రాణము. —మధ్య. (సన్నని నడుముగలది) ఆఁడుది. తనూజుఁడు-కొడుకు. రూ. తనుజుఁడు, తనూభవుఁడు. తనూనపాత్తు - అగ్ని. —రుహము-1. ఱెక్క. 2. వెంట్రుక. రూ. తనూరుహము.
తన్ను-తె. 1. పాదతాడనముచేయు. 2. ఒరయు. 3. కృ. పాదతాడనము. సమా. —ఁగోల-ఆధారముగానుంచినకఱ్ఱ. క్రి. తన్నులాడు-కొట్టుకొను. [మైనది.
తన్మయము-స. (తత్ + మయము) అన్వరూప
తన్మాత్రము-స. శబ్దాది. (ఇవియైదు: శబ్దస్పర్శ రూప రస గంధములు. ఇవి పంచభూతములగుణములు.)
తపతప-తె. ఱెక్కలు కొట్టుకొనుటయందగుధ్వని.
తపన-స. తాపము. రూ. తపనము.
తపనీయము-స. బంగారు.

తపనుఁడు-స. సూర్యుఁడు. (వ్యు. తపింపఁజేయువాఁడు. [కాలము. 3. శిశిరర్తువు. (క్రి. తపించు.)
తపము-స. 1. ధ్యానము. రూ. తపస్సు. 2. ఎండ
తపసి-వి. (తపస్వి) 1. తపస్సుచేయువాఁడు. 2. గారచెట్టు. రూ. తబిసి.
తపస్వి-స. తపస్సుచేయువాఁడు. (స్త్రీ. తపస్విని.)
తపారము-తె. కుల్లాయ. రూ. తపారు.
తపించు-స. తాపమునొందు. 2. తపముచేయు.
తప్తము-స. తపింపఁజేయఁబడినది, కాఁచఁబడినది.
తప్ప-తె. గింజపట్టనిధాన్యము, లేక కాయ.
తప్పు-తె. 1. తక్కు. 2. చెడుగుచేయు. 3. అతిక్రమించు. 4. కృ. అపరాధము. రూ. తప్పిదము. సమా. —దారి-చెడుత్రోవ.
తప్పుడు-తె. తప్పట. క్రి. తప్పుడుపడు.
తప్పుదల-తె. తప్పట.
తప్పెట-తె. మాలలుకొట్టు పలక.
తబము-వి. (తపసు) తపస్సు.
తబిసి-వి. (తపసి) ముని.
తబుకు-హిం. చట్టి. [మృదంగము.
తబేలా-హిం. 1. గుఱ్ఱపులాయము. 2. ఒకరీతి
తబ్బిబ్బు-తె. తడఁబాటు.
తమంగము-స. మంచె. (వి. తమగము) [పడు.
తమకము-తె. 1. త్వర. 2. మోహము. క్రి. తమకి
తమకి-తె. (తమకము + ఇ) 1. త్వరగలవాఁడు. 2. మోహమునొందినవాఁడు.
తమకించు-తె. 1. త్వరపడు. 2. చలించు.
తమకు-తె. 1. చలించు. 2. విధము.
తమగము-వి. (తమంగము) మంచె.
తమటము-తె. తప్పెట. రూ. తమ్మటము.
తమము-స. 1. చీఁకటి. 2. ఒకగుణము. 3. శోకము. రూ. తమస్సు.
తమర-తె. పంగ.
తమరము-స. (వి) తగరము.
తమస్విని-స. రాతిరి. (వ్యు. తమస్సుకలది.)
తమాలము-స. 1. బొట్టు. 2. కత్తి. 3. చీఁకటిమ్రాను.
తమి-తె. 1. త్వర. 2. కుతూహలము. 3. అపేక్ష. 4. వలపు. క్రి. తమికొను. స. 1. రాతిరి. 2. చీఁకటి.

తమిఁద-తె, రాగిపైరు. రూ. తవిఁద, తవ్విఁద.
తమిరె-తె. కాఁడినడిమిచీల, శమ్య.
తమిస్ర-స. 1. చీఁకటిరేయి. 2. చిమ్మచీఁకటి.
తమిస్రము-స. 1. చీఁకటి. 2. కోపము.
తముకు-తె. తుడుము. రూ. టముకు.
తములము-వి. (తాంబూలము) వక్కాకు. రూ. తమ్ములము. సమా. తములపాకు - నాగవల్లీదళము. రూ. తములపుటాకు. [తమ్మపడిగ.
తమ్మ-తె.నమలినతాంబూలము.సమా. —పసుకు-—పడిగము-తాంబూలముమియుపాత్రము.
తమ్మంటు-తె. (తమ్మె+అంటు) కుండలము.
తమ్మటము-చూ. తమటము.
తమ్మి-వి. (తామరసము) 1. పద్మము. 2. పద్మవ్యూహము. రూ. తామర. సమా. —కంటి-1. ఆఁడుది. 2. విష్ణువు. —కెంపు-పద్మరాగము.—చూలి-బ్రహ్మ.(ఇట్లేతమ్మిపుట్టు.మొ.) —దీవి-పుష్కరద్వీపము.—దొర-సూర్యుఁడు. (ఇట్లే తమ్ములవిందు, మొ.) —పగతుఁడు-చంద్రుఁడు. —యింటిగరిత-లక్ష్మి,పద్మాలయ.
తమ్మియ-తె. 1. చెవితమ్మె. 2. పలుపుతమ్మె. రూ. తమ్మె, తంబె.
తమ్ముఁడు-తె. వెనుకఁబుట్టినవాఁడు, అనుజుఁడు. రూ. తమ్మువాఁడు. సమా. తమ్ముగుబ్బ-ముద్దుల తమ్ముఁడు.
తమ్మె-చూ. తమ్మియ.
తయారు-హిం. సిద్ధము.
తరంగము-స. అల. (వి. తరఁగ)ఒకరీతి భజన.
తరంగిణి-స. నది. (వ్యు. తరంగములు గలది)
తరండము-స. ఓడ.
తరఁగ-వి.(తరంగము)అల [లోనగువాని మాడుగు.
తఱక-తె.1.గింజసరిగా పట్టనిధాన్యము.2.మీఁగడ
తరకటించు-వి. తర్కించు. కృ. తరకటింపు.
తరకసము-తె. అమ్ములపొది. రూ. తరకసా.
తరక్షువు-స. సివంగి.
తఱచు-తె. 1. అధికము.2.దట్టము. రూ.తఱుచు.
తఱటు-తె. 1. కళతోకొట్టు. 2, కృ. గళ.
తరణము-స. దాఁటుట. క్రి. తరించు.
తరణి-స. 1. ఓడ. 2. దాఁటుట. 3. సూర్యుఁడు.

తఱతఱ-తె. సంభ్రమము. రూ.తత్తఱ,తత్తఱము.
తఱపి-తె. 1. పెయ్య. 2. తారుణ్యము.
తరపు-తె. 1. పోఁగొట్టు.
తరఫు-హిం. పక్షము.
తరము-తె. 1. పురుషాంతరము. 2. మానము. 3. సామ్యము. 4. వరుస. 5. దినుసు. 6. శక్యము. సమా. తరగతి - తరమును దెలుపు భాగము, క్లాసు. తరతరము - 1. క్రమముగా. 2. పరంపరగా.
తరము-స. దాఁటుట. క్రి. తరించు.
తరలు-తె. ప్రయాణమగు. [విడుచు.
తఱలు-తె. 1. చలించు. 2. సంభ్రమించు. 3.
తరవరి-వి. (తరవారి) పట్టాకత్తి. రూ. తరవలి. (హిం. తల్వార్)
తరవాణి-తె. పుల్లనీళ్లు. [3. తడవ.
తరవాయి-తె. 1. సమయము. 2. అనుక్రమము.
తరవారి-స. పట్టాకత్తి. [స్త్రీ. తరస్విని.)
తరస్వి-స. 1. బలిమి. 2. పడి. (పుం. తరస్వి.
తరహా-హిం. రీతి.
తరళము-స. 1. నాయకమణి. 2. చలించునది. 3. ప్రకాశించునది. 4. అనురాగముగలది. సమా. తరళేక్షణ-ఆఁడుది, క్రాలుగంటి.
తరాజు-తె. తూఁచెడు సాధనము. రూ. తరాసు, త్రాసు. (హిం. తరాజ్)
తరి-తె. త్రచ్చుట, చిలుకుట. క్రి. తరుచు, త్రచ్చు. సమా. తరికాఁడు - త్రచ్చువాఁడు. —గంబము-పెరుగుచిలుకు కంబము. —గొండ-మంథాద్రి. —గోల-కవ్వము. క్రి. —చుట్టు-నివేదనముచేయు.
తరి-స. ఓడ.
తఱి-తె, 1. సమయము. 2. సమీపము. 3. ఒరపిడిచేఁగలిగిన రేఖ. 4. బ.వళి. సమా. తఱుల మెకము-కోఁతి, వలీముఖము. రూ. తఱుల మోరమెకము. క్రి. —గొను - యత్నించు. —వడు-ఒత్తుడుపడు.
తరితీపు-తె. 1. ఉపేక్ష.2. అపేక్ష.క్రి.—సేయు-1. గర్వించు. 2. ఉపేక్షించు.
తఱిమెన-తె. కొయ్యను యంత్రమునఁబెట్టి వలసి

నట్లు అఱుగఁదీయుట. క్రి. తఱుము.

తఱియు-తె. 1. సమీపించు. 2. అతిక్రమించు. 3. దాఁటు. రూ. తఱియఁబడు.

తఱుఁగు-తె. క్షయించు. రూ. తగ్గు.

తఱుగు-తె. 1. ఖండించు. 2. చించు. 3. క్రయవిక్రయములలో నూటికింతయని తీసికొనుడబ్బు. సమా. తఱుగరి-తఱుగుతీసికొనువాఁడు.

తఱుచు-చూ. తఱచు. [3. యౌవనముగలది.

తరుణము-స. 1. సమయము. 2. క్రొత్తది.

తరుణి-స. 1.యౌవనముగల ఆఁడుది. 2.ఆఁడుది. రూ. తలుని. (పుం. తరుణుఁడు)

తరుణిమ-స. యౌవనము. రూ. తారుణ్యము.

తఱుపు-తె. 1. చూ. తఱపి. 2. ఒకతెగ కెంపు.

తఱుము-తె. 1. కవియు. 2. త్వరపడు. 3.వెంబడించి పరుగెత్తు. 4. బలాత్కరించు. 5. తఱిమెన పట్టు.

తరువడి-తె. తఱిమెన.

తరువాయి-తె. అనంతరము.

తరువు-తె. ఇయ్యవలసినదానినిమ్మని చేయు నిర్బంధము. సమా. —కాఁడు-తరువువచ్చినవాఁడు. స. చెట్టు. [చు. రూ. తఱుగు.

తఱువు-తె. 1. తగ్గు. రూ. తఱుఁగు. 2. ఖండిం

తఱుసలి-తె. ఉద్ధతుఁడు. [శాస్త్రము.క్రి. తర్కించు.

తర్కము-స. 1. ఊహ. 2.అధ్యాహారము.3.ఒక

తర్జనము-స. అదలుపు.

తర్జని-స. జుట్టన వ్రేలు.

తర్ణకము-స. అప్పుడు పుట్టినదూడ.

తర్పణము-స. తృప్తి.

తఱ్ఱు-తె. నీచుఁడు. రూ. తఱ్ఱు.

తర్షము-స. 1. దప్పి. 2. ఇచ్ఛ. రూ. తృష.

తల-తె. 1. శిరసు. 2. శిరోజము. 3. కొన. 4. పూనిక. 5. ఎత్తు. 6. ముందుభాగము. 7.మొత్తము. 8.ఎడ, స్థానము. 9.సమయము. 10. మొదలు. సమా. తలంటు. అభ్యంగనస్నానము. రూ. తలయంటు.తలఁబ్రాలు-పెండ్లిలో వధూవరుల తలపైఁబోయు అక్షతలు. తలకట్టు-1. అకారరూపాంతరనామము. 2.పాగా. 3. ముఖ్యము. —కాఁడి-బళువెక్కువైనపుడు ముందు చేర్చికట్టు మఱొకకాఁడి. —కాయ-శిరస్సు. —కెడవు. తలక్రిందు. రూ. తల్లకెడవు. —కొట్టమారి-1. శిరచ్ఛేదనము పొందినవాఁడు. 2. అవినీతుఁడు. —కొఱివి-శవము తలకడనుంచునిప్పు. —క్రిందు-1. అధోముఖము. 2.విలోమము. రూ. తల్లక్రిందు.—గడ-1. పరుండునపుడు తలయుంచుకొను దిక్కు. 2. దిండు. రూ. తలాడ. —గడుగు-తలంటు. —గాము-రాహువు. —గుంజ-నిద్రాడు. —చావడి-ఇంటిముందఱిచావడి. —చుట్టు-పాగా. —తల-ఒక్కొక్కనికి. —నట్టు-వేరుపురుగుకొఱకి మోపులెండుట. —పీకనగాయ-కలఁత. —పొలము-పొలిమేరవెంబడినున్న పొలము. —మాటు-చేటు. —మానికము-శిరోరత్నము. —మునుక-1. శిరస్స్నానము. 2. శిరః ప్రమాణము. —యంపి-తలగడ. రూ. తలాఁపి, తల్లఁపి. —వంపు-మానభంగము. —వరి-ఊరికావలివాఁడు. రూ. తలారి. —వాకిలి-మొదటి వాకిలి. (తలసాలఅనియు) —వీఁడు-సమీప ప్రదేశము. తలాటము-తురాయి. క్రి. తలకడచు - అతిక్రమించు. (ఇట్లేతలమీఱుము.)—కూడు-సిద్ధించు.—కొను-1.కలుగు. 2. యత్నించు. 3. తాల్చు. —చూపు-తోఁచు. —పడు. 1. ఆరంభించు. 2. ఎదిరించు. 3. తాఁకు. కృ. తలపాటు. —పెట్టు-1. ఆరంభించు. 2. ప్రస్తావించు. —పోయు-1. చింతించు. 2. ఆలోచించు. కృ. తలపోఁత. —మించు-ముందుపోవు, అతిక్రమించు. (ఇట్లే తలమిగులు,—మీఱు, మొ.) —యెత్తు-1. వర్ధిల్లు. 2. మొలచు.

తలఁకు-తె. 1. చలించు. 2. భయపడు. (రూ. తలఁకించు.) కృ. 3. చలనము. 4. భయము.

తలఁగు-తె. 1. ఒదుఁగు. 2. ఒదిగించు. రూ. తలవు, తల్లు, తొలఁగు. కృ. తలఁగుడు.

తలఁచు-తె. 1. ఎంచు. 2.ధ్యానించు. రూ.తల్చు. కృ. తలఁపు.

తలఁపు-తె. 1. తలఁచుట. 2. కోరిక. 3 ఆలోచనము. 4. జ్ఞప్తి. 5. హృదయము. 6. అభి

ప్రాయము. సమా. —చూలి - మన్మథుఁడు, భావజుఁడు. —మిన్న-చింతామణి. రూ.తలఁపు ఱాయి. —సాకిరి-నీవెఱిఁగియుండుమని వాది చెప్పియుంచినసాక్షి. [తల్లడిల్లు.
తలడిల్లు-తె. చలించు. రూ.తలడించు. తల్లడించు,
తలము-తె, 1. ఏఁతము. 2. శక్యము. (రూ. తరము) క్రి. తలముదప్పు-అశక్యమగు.
స. 1. అత్తెము. 2. స్థలము.
తలరు-తె. 1, చలించు. 2. చింతించు. 3. కలఁగు. 4. ఒప్పు. 5. సంభ్రమించు.
తలా-తె. చెఱి, చలను.
తలారించు-తె. మరలు.
తలి-తె. జనని. రూ. తల్లి.
తలిమము-స. 1.దూదిపఱుపు. 2.ఱాతికట్టడపునేల.
తలియ-వి. (స్థాలము) భోజనపాత్రము.
తలిరు-తె. చిగురు. క్రి. తలిరుచు. కృ. తలిరుపు. సమా.—ఁబోఁడి-ఆఁడుది. —దిండి-కోయిల. —విలుతుఁడు-మదనుఁడు. రూ. —విల్తుఁడు, —విలుకాఁడు.
తలివము.వి. (తలిమము) శయ్య.
తలుగు-తె. పలుపు, సందానము.
తలుపు-తె. వాకిటిమూఁతపలక, కవాటము.
తలోదరి-స. ఆఁడుది. (వ్యు. చిన్నకడుపుకలది.)
తల్పము-స. దూదిపఱుపు.
తల్లజము-స. (రెండవపదమైనపుడు) శ్రేష్ఠము.
తల్లడము-తె. చలనము. క్రి. తలడిల్లు, తల్లడిల్లు, తల్లడపడు.
తల్లి-తె. 1. జనని. (రూ. తలి) 2. మొదటిది. (తల్లివేరు. మొ.) స. జవరాలు.
తవన-తె. నిర్ణయకాలము.
తవరము-చూ. తగరము.
తవళి-చూ.తవళి.
తవిఁద-చూ. తమిఁద.
తవు-చూ. తగు.
తవుఁడు-తె. బియ్యముమీఁదిపొట్టు. రూ. తౌడు.
తవులు-చూ. తగులు.
తవెల-తె. నోరు వెడల్పగు లోహపాత్రము.
తవ్వ-తె. రెండుసోలలు.
తసుకు-తె. 1.ప్రేమకలిగినట్లు చేష్టించు. 2.కృ. ప్రేమకలిగినట్లుచేయుచేష్ట. 3. టక్కు. సమా. తసుకులాఁడి-తసుకులు గలది.
తస్కరుఁడు-స. దొంగ. క్రి. తస్కరించు.
తస్స-తె. దుర్మాంసము.
తహతహ-తె. తమి, ఉత్కంఠ. క్రి.—పడు.
తహసీలు-హిం. పన్ను.
తళతళ-తె. 1, మిఱుమిట్లుగొలుపుకాంతి. 2. మెఱయుట యందగు ననుకరణము.
తళిగ-వి. (స్థాలము) 1. భోజనపాత్రము, 2. దేవునికి నివేదించుఅన్నము. రూ. తళియ.
తళుకు-తె. మిక్కిలిప్రకాశము. క్రి. తళుకొత్తు.
తళుక్కు-తె. మెఱయుట యందగు ననుకరణము.

తా

తా-తె. తాను అనుపదమునకు మొదటి రూపము.
తాండవము-స. ఉద్ధతమైననృత్యము. క్రి. తాండవించు. [తోఁజేసిన అడప.
తాండ్ర-తె. 1. విభీతకవృక్షము. 2. ఫలరసము
తాంతము-స. బడలినది. [2. విషవైద్యుఁడు.
తాంత్రికుఁడు-స. 1. సిద్ధాంతము నెఱిఁగినవాఁడు.
తాంబాళము-తె. పెద్దలోహపు తట్ట.
తాంబూలము-స. వక్కాకు. (వి. తములము) సమా. తాంబూలవల్లి-తమలపాకు తీఁగ. రూ. తాంబూలి.
తాఁకించు-తె. 1. శ్రమపఱచు. 2.తాఁకఁజేయు.
తాఁకు-తె. 1. మార్కొను. 2. అంటు. 3. కృ. తాఁకుట. సమా. —దల-యుద్ధారంభము.
తాఁకుడు-తె. తాఁకుట, సోఁకుడు. సమా. —వేఁకివరుసజ్వరము.
తాఁచు-తె. తన్ను. కృ. తాఁపు.
తాఁట-తె. 1. చెట్టుపైపట్ట. 2. మోసము. సమా. —కత్తె-మోసకత్తె. —దమ్మఁడు-జీవనార్థము సన్న్యాసివేసముతాల్చినవాఁడు, లింగి.
తాఁడి-తె. తాండ్రచెట్టు.
తాఁపు-తె. తన్ను, తాడనము.
తాఁబేలు-తె. కూర్మము. రూ. తాబేలు.
తాకట్టు-తె. (తాకు+కట్టు) అడమానము, కుదువ.

తాకీదు-హిం. ఆజ్ఞాపత్రము.
తాగడించు-తె. (తాకు+గడించు) నిర్బంధించు.
తాగు-తె.పానముచేయు.రూ.త్రాగు. సమా. —ఁబోతు-అమితముగా కల్లుద్రాగువాఁడు.
తాచు-తె. 1.చెక్కు. 2.తొలుచు. 3.అవలంబించు.
తాటంకము-స. దంతము లోనగువానిచేఁ జేయఁబడిన చెవికమ్మ.
తాటించు-వి. (తాడించు) కొట్టు.
తాటోటు-తె. మోసము. రూ. టాటోటు.
తాడనము-స. కొట్టుట. క్రి. తాడించు.
తాడితము-స. కొట్టఁబడినది.
తాడు-తె. 1. దారము. రూ. త్రాడు. 2. తాటిచెట్టు. రూ. తాడి. సమా. తాటిపడగవాఁడు-1. బలరాముఁడు. 2. భీష్ముఁడు. —రిక్క-జ్యేష్ఠ. —నెల-జ్యేష్ఠమాసము.
తాత-తె. 1. తండ్రికి తండ్రి. 2. తల్లికితండ్రి. వి. (ధాత) బ్రహ్మ. స. తండ్రి.
తాత్పర్యము-స. అభిప్రాయము.
తాదృశము-స. అటువంటిది. [2. ఉనికి.
తానకము-వి. (స్థానకము) 1.జెట్లునిలుచుండుతీరు.
తానము-వి. 1. (స్థానము) చోటు. 2. స్నానము, మునుక.స. తన్నకారముతో పాడెడుపాట. తోం తోం తిల్లానా మొ.
తాను-తె. ప్రథమపురుషయందు పునరుక్తిని తొలఁగించుట కుపయోగించు సర్వనామము. బ.తాము, తమరు, తారు.
తాప-తె. 1. నిచ్చెన. 2. మెట్టు.
తాపము-స. 1.వేఁడిమి. 2.బాధ. (తాపత్రయము: ఆధ్యాత్మికము, ఆధిదైవికము, ఆధిభౌతికము.)
తాపసుఁడు-స.తపసి.సమా.తాపసతరువు-గారచెట్టు.
తాపి-తె. 1. మర్మము. 2. జాడ. 3. తాతిగోడపెట్టువాఁడు. 4. కరిణె. రూ. తాపీ. [క్కు.
తాపించు-వి. (స్థాపించు.) 1.నెలకొలుపు. 2. చె
తాపింఛము-స. చీఁకటిమ్రాను, తమాలము.
తాపికత్తియ-తె. సంధానముచేయునది. పుం. తాపికాఁడు.
తాపితా-హిం. మేలైన పట్టుగుడ్డ.
తాపు-తె. 1. చెక్కు. 2. అవలంబము.

తామర-వి. (తామరసము.) పద్మము. రూ.తమ్మి. సమా. —చెలి-సూర్యుఁడు, పద్మమిత్రుఁడు. —తంపము-1. తామరల సమూహము. 2. అభివృద్ధి. రూ. తామరతంపర. —తూపరి-మదనుఁడు.
తామరసము-స. 1. తామర. 2. బంగారు. 3. రాగి.
తామసము-తె. ఆలస్యము. క్రి. తామసించు. స. తమోగుణము కలది. [నరకము.
తామిస్రము-స. 1. చీఁకటి. 2. చీఁకటిమయమైన
తామేలు-చూ. తాఁబేలు.
తామ్రము-స. 1. రాగి. 2. ఎఱుపు. సమా. తామ్రచూడము-కోడి. —పర్ణి-1. ఒకనది. 2. పడమటిదిక్కునందలి ఆఁడేనుఁగు.
తాయి-తె. తల్లి.
తాయెతు-తె. (తాయి+ఎత్తు) తల్లి బిడ్డలకుఁగట్టు రక్షాబంధము. రూ. తాయెత్తు.
తార-స. 1. నక్షత్రము. 2. బృహస్పతిభార్య. 3. వాలిభార్య. సమా. తారాపతి-చంద్రుఁడు. —పథము-ఆకాశము.
తారకము-స. 1. కంటినల్లగ్రుడ్డు. 2. నక్షత్రము. రూ. తారక. 3. తరింపఁజేయునది.
తారకాణ-తె. దృష్టాంతము. రూ. తారకాణము, తార్కాణ, తార్కాణము. క్రి. తారకాణించు, తార్కాణించు.
తారణ-స. పదునెనిమిదవ సంవత్సరము. [వలు.
తారతమ్యము-స. తరతమభావము, హెచ్చుతక్కు
తారము-స. 1. వెండి. 2. పులుగడిగినముత్తెము. సమా. తారహారము-ముత్యాలసరము.
తారసము-తె. 1. సమీపము. 2. తలపాటు. క్రి. తారసించు, తారసిలు, తారసిల్లు.
తారాడు-తె. 1.తిరుగులాడు.2.జీరాడు.3.తడవు.
తారు-తె. 1. సంచరించు. 2. పోవు. 3.కదియు. రూ. తార్కొను. [సమా.తార్పుకత్తె-తాపికత్తె.
తారుచు-కూర్చు. రూ.తార్చు. కృ. తారుపు,తార్పు.
తాఱు-తె. 1. అడఁగు. 2. మఱుఁగుపడు.
తారుణ్యము-స. యౌవనము.
తాఱుమాఱు-తె. వ్యత్యాసము.
తార్కికుఁడు-స. తర్కశాస్త్రము తెలిసినవాఁడు.

తార్క్ష్యుఁడు-స. 1. అనూరుఁడు. 2. గరుడుఁడు. (వ్యు. తృక్షునికొడుకు.)
తాలము-స. తాటిచెట్టు. రూ. తాళము. సమా. తాలధ్వజుఁడు-తాటిపడగవాఁడు. తాలాంకుఁడు-బలరాముఁడు. [—బొట్టు. పై.
తాలి-తె. మంగళసూత్రము. రూ. తాళి. సమా.
తాలించు-తె. (కూరలు) తిరుగఁబోయు. రూ. తాళించు. కృ. తాలింపు, తాళింపు. [కూర.
తాలింపు-తె. 1. తిరుగఁబోఁత. 2. తిరుగఁబోసిన
తాలిక.తె. మెలిక.
తాలిమి-తె. 1. క్షమ. 2. ధైర్యము. రూ. తాల్మి. సమా. —కాఁడు-క్షమగలవాఁడు. స్త్రీ.—కత్తె.
తాలు-తె. ఎన్నుతీసి వేసినపైరు.
తాలుచు-తె.1.ధరించు.2.పురిపెట్టు. 3.(దారము) పేను. రూ. తాల్చు. కృ. తాలుపు, తాల్పు.
తాలువు-స. దవుడ.
తాలూకా-హిం. జిల్లాలోనొకభాగము. [కట్టులు.
తావకాళ్లు-తె. ఏఁతమెత్తువాఁడు కాళ్లంచుకొను
తావకీనము-స. నీది, త్వదీయము.
తావడము-తె. రుద్రాక్షలు మొదలగునవిగ్రుచ్చిన హారము. రూ. తావళము.
తావరము-వి. (స్థావరము) స్థిరమైనది.
తావలము-తె. 1. స్థానము. 2. ఆధారము.
తావి-తె. పరిమళము. సమా. —గట్టు-మలయపర్వతము. —నూనె-అత్తరు.—మోపరి-గాలి, గంధవహుఁడు. —విలుకాఁడు-మదనుఁడు.
తావు-తె. స్థానము. క్రి. తావుకొను-నెలకొను.
తాళము-స. 1. బీగము. 2. పాడునపుడుచేతులతో చఱచుచఱపు. 3. తాటిచెట్టు. 4. తాళమువేయు కంచువాద్యము. సమా. తాళపత్రము-1. తాటాకు. 2. చెవ్వాకు. —వృంతము-విసనకఱ్ఱ.
తాళి-తె. 1. పతకము. 2. హారము. రూ. తాళీ.
తాళిక-తె. 1. ఓర్పు. 2. చాలినది.
తాళు-తె. 1. తాళికయగు. 2. సహించు. 3. నిదానించు. రూ. తాళుకొను. కృ. తాళిక.
తాషవారము-తె. పంచపాళ. రూ. తాష్వారము. (ఇంటికి ముందుభాగమున వంచికట్టినది.)

తి

తింట-తె. తినుట.
తిండి-తె. ఆహారము. సమా. —కాఁడు-ఎక్కువ తినువాఁడు. రూ. —పోతు, తిండీఁడు. స్త్రీ. తిండికత్తె.
తింత్రిణి-స. చింతచెట్టు. రూ. తింతిడి.
తింత్రిణీకము-స. చింతపండు. రూ. తింతిడీకము.
తికమక-తె. 1. కలఁత. 2. తొట్రుపాటు. క్రి.—గొను,—పడు.
తిక్క-తె. పిచ్చి. రూ. త్రిక్క. క్రి. —గొను.
తిక్కటమక్కట-తె. కలఁత.
తిక్తము-స. చేఁదైనది.
తిగ-వి. (త్రికము) మూఁడు. రూ. తివ. సమా. —కంటి-శివుఁడు.—వంచ-నాలుగు.
తిగియు-తె.ఆకర్షించు.రూ.తిగుచు, తివియు,తివుచు.
తిగ్మము-స. వేఁడిమి.
తిట్ట-తె. రాశి. [పము. 4. నింద.
తిట్టు-తె. 1. శపించు. 2. నిందించు. కృ. 3. శా
తితఉవు-స. జల్లెడ.
తితిక్ష-స. ఓర్పు. (తితిక్షువు-ఓర్పరి). [తిత్తి.
తిత్తి-తె. 1. చిన్నసంచి. 2. కొలిమితిత్తి. 3. సుతి
తిత్తిరి-స. తీతువుపిట్ట. [ద్ధదినము.
తిథి-స. 1. పాడ్యమి మొదలగుపదునైదు. 2. శ్రా
తిను-తె. భుజించు. [క్కి విషించుట.
తినుకు-తె. 1. ముక్కుముక్కి విషించు. 2. ము
తిన్న-తె. 1. మనోజ్ఞము. 2. యుక్తము. 3. స్వస్థము. 4. ఋజువు. 5. సౌమ్యము.
తిన్నియ-తె. అరఁగు. రూ. తిన్నె, తీనియ, తీనె.
తిపురుకట్టు-తె. వ్యాపించు.
తిప్ప-తె. 1. చిన్నకొండ. 2. కొంప. 3. దిబ్బ. సమా. —త్రిమ్మరి-కోఁతి.
తిబిరి-తె. 1. చూఱుపాటు. 2. అల్పము.
తిమి-స. నూఱుయోజనముల పొడవుగలచేఁప.
తిమింగిలము-స. తిమినిమ్రింగెడుజలచరము.
తిమిరము-స. చీఁకటి. [తిమురు.
తిమిరి-తె. స్పర్శముతెలియనిరోగము. రూ.తిమ్మిరి,
తిమురు-తె. 1. త్వరపడు. 2. ఉద్రేకించు. 3.

ఒడలువిఱుచు. 4. గర్వించు. 5. తిమిరి. 6. కృ. గర్వము.
తిమ్మ-తె. స్వప్నము.
తిమ్మఁడు-తె. (తిరుమల+ఁడు) కోఁతి.
తిమ్మనము-వి. (తేమనము) మజ్జిగపులుసు.
తిమ్మప్పఁడు-తె. (తిరుమల+అప్పఁడు) వెంకటేశ్వ[రుఁడు.
తిమ్ము-తె. దీవించు.
తియ్య-తె. మధురము. రూ. తీయ. సమా.—ఁబోఁడి-ఆఁడుది.—గూర-పులుసులేనికమ్మఁగూర. —విలుకాఁడు-మదనుఁడు. [తీయము.
తియ్యము-తె. 1. ఓదార్పు. 2. ప్రియము. రూ.
తిరము-వి. స్థిరము. క్రి. తిరపడు.
తిరస్కరిణి-స. తెర. [క్రి. తిరస్కరించు.
తిరస్కారము-స. అనాదరము. రూ. తిరస్క్రియ.
తిరి-తె. 1. జట. 2. సుడి. 3. పేలిక. క్రి. తిరివడు-1. కలఁతపడు. 2. మెలివడు.
తిరిక-తె. మెలిక.
తిరితీపులాడు-తె. పెనఁగులాడు.
తిరిపము-తె. భిక్షము. సమా. తిరిపగాఁడు-భిక్షుకుఁడు. రూ. తిరిపరి. స్త్రీ. తిరిపగత్తె. —గొట్టు-బిచ్చమెత్తుటయే వృత్తిగాఁగలవాఁడు. రూ. తిత్తిగొట్టు.
తిరియు-తె. బిచ్చమెత్తు. రూ. తిరుచు. కృ. తిరిపము.
తిరు-అ. శ్రీ, పూజ్యమైన. సమా.—కాపు-భగవంతుని అలంకారము. —కొలను-పుష్కరిణి.—చిన్నము-సన్నకాళె. —చూర్ణము-ఎఱ్ఱనామపుపొడి.—నాళ్ల-దేవోత్సవము.—నీఱు-విబూది. —పగూడ-తిరుమనిపెట్టె.—పతి-విష్ణుక్షేత్రము. —మజ్జనము-భగవంతునభిషేకము. —మణి-తెల్లనామము. రూ. తిరుమన్ను. —మల-వేంకటాచలము. —మాళిగ-గృహము.—ముడి-వైష్ణవుఁడు. —వడికోల-దాసరిదీపస్తంభము.
తిరుఁడు-వి. స్థిరుఁడు.
తిరుగు-తె. సంచరించు. 2. పరిభ్రమించు. 3. వెనుకకుమరలు. 4. పరివేష్టించు. రూ. తిరుపు, తిర్గు. సమా. తిరుగడ-మఱుగొట్టము. తిరుగలి-1. (తిరుగు+కల్లు) పిండివిసరు శిలాయంత్రము, ఘరట్టము. 2. (తిరుగు+కలి) భ్రమము. తిరుగుఁబోతు-తిరుగుస్వభావముకల(ది), వాఁడు. క్రి. తిరిగివచ్చు-ప్రదక్షిణించు. తిరుగఁబోయు-తాళించు. కృ. తిరుగఁబోఁత.
తిరుగుడు-తె. 1. తిరుగుట. 2. మాఱుపాటు. 3. మఱ. సమా.—చీల-మఱచీల. క్రి.—పడు-పరిభ్రమించు. కృ. తిరుగుడుపాటు.
తిరుచు-చూ. తిరియు.
తిరుపు-తె. తిరుగుట. క్రి. తిరుపులుగట్టు-వ్యాపించు.
తిరోధానము-స. మఱుఁగుపాటు. రూ. తిరోభావము.
తిరోహితుఁడు-స. మఱుఁగుపడినవాఁడు, అంతర్హితుఁడు.
తిర్యక్కు-స. అడ్డముగాఁబోవునది, పశ్వాది.
తిలకము-స. 1. బొట్టు. 2. నల్లగుఱ్ఱము. 3. పుట్టుమచ్చ. 4. బొట్టుగుచెట్టు. 5. శ్లేష్మము.
తిలకించు-తె. 1. ప్రకాశించు. 2. ప్రసన్నతనొందు. 3. చూచు.
తిలలు-స. నువ్వులు. సమా. తిలఘాతకుఁడు-గాండ్లవాఁడు. తిల తండులన్యాయము-నువ్వులు బియ్యము కలిసినవిధము. తిలయంత్రము-గానుఁగ.
తివ-చూ. తిగ.
తివాసి-తె. చిత్రాసనము.
తివియు-చూ. తిగియు. రూ. తివుచు.
తివుట-తె. కోరిక.
తివురు-తె. 1. కోరు. 2. త్వరపడు. 3. కుతూహలపడు. 4. యత్నించు. 5. మోగు.

తీ

తీ-తె. సమాసమందుతిగశబ్దమునకు ఆదేశరూపము. (తీవంచ)
తీంట్రము-తె. దురద. రూ. తీఁట.
తీండ్ర-తె. 1. ప్రకాశము. 2. వేఁడిమి. 3. తేజము. 4. చుఱుకు. క్రి. తీండ్రించు, తీఁడిరించు.
తీండ్రము-తె. తీక్ష్ణము.
తీఁగ-తె. 1. లత. రూ. తీఁగియ, తీఁగె, తీవ, తీవియ, తీవె. సమా. —ఁబోఁడి-ఆఁడుది. —మెఱపు - ఉఱుములేనిమెఱపు. —మోడి-వ్రాఁతపని. —యిల్లు-పొదరిల్లు.—యెలుఁగు-

హీనస్వరము. —విలుకాఁడు-మదనుఁడు. క్రి. —సాఁగు-వర్ధిల్లు.
తీఁట-తె. 1. గజ్జి. 2. దురద.
తీఁదిరించు-తె. ప్రకాశించు. రూ. తీంద్రించు.
తీఁపురము-తె. అగడము.
తీక్ష్ణము-స. 1. వేఁడిమి. 2. వాఁడియైనది. 3. చుఱుకైనది. సమా. తీక్ష్ణతుండము-దోమ.
తీడు-తె. వాఁడిచేయు.
తితువు-వి. (తిత్తిరి) "తిత్తిత్తి" యనికూయుపక్షి.
తీనియ-చూ. తిన్నియ.
తీపి-తె. 1. మాధుర్యము. 2. ఇచ్ఛ.
తీపు-తె. 1. మాధుర్యము. 2. గుంజెడుబాధ. క్రి. తీపారు. మనోజ్ఞమగు.
తీయ-చూ. తియ్య.
తీయము-చూ. తియ్యము.
తీయు-తె. 1. తొలఁగు. 2. కృశించు. 3. తగ్గు. 4. ఈడ్చు. 5. కొను. 6. వెలయిచ్చికొను. 7. వేయు. (తీసివేయు, ఎత్తివేయు.)
తీఱమి-తె. అక్కఱ.
తీరము-స. దరి.
తీఱిక-తె. అవకాశము, తీఱుబడి.
తీరు-తె. 1. చక్కఁబడు. 2. శక్యమగు. కృ. 3. చక్కని. 4. విధము.
తీఱు-తె. 1. నశించు. 2. పాయు. 3. అవకాశపడు. సమా.—గడ-1. తీఱిక. 2. ముగియిక. —దల-ముగియిక. —పాటు-తీఱిక. —బడి-—పై—క్రి. ప్రే. తీఱుచు-1. నశింపఁజేయు. 2. పాపు. కృ. తీఱుపు, తీఱుపడు-నశించు.
తీరుచు-తె. తీర్పుచేయు. 2. దిద్దు. రూ. తీర్చు. కృ. తీరుపు, తీర్పు.
తీరువ-తె. సిస్తు, పన్ను.
తీర్ణము-స. దాఁటఁబడినది.
తీర్థము-స. 1. పుణ్యనది. 2. రేవు. 3. పుణ్యక్షేత్రము. 4. నూతియొద్దఁగట్టిన తొట్టి. (వ్యు. దీనిచే తరింతురు.) క్రి. తీర్థమాడు-స్నానముచేయు. కృ. తీర్థమాట.
తీలు-తె. అడకము. క్రి. తీలుపడు.
తీవ-చూ. తీఁగ.
తీవంచ-(తిగ+వంచ) నాలుగు.
తీవరము-వి. (తీవ్రము) త్వరితము. క్రి. తీవరించు. తీవరపడు. కృ. తీవరపాటు.
తీవియ-చూ. తీఁగ.
తీవిరము-తె. తీఁట.
తీవ్రము-స. 1. అధికము. 2. వేఁడిమిగలది. 3. కారముగలది.

తు

తుంగ-తె. ఒకతెగ కసవు.
తుంగము-స. పొడవైనది.
తుంట-తె. 1. తునుక. 2. చెఱకు. 3. దుష్టుఁడు. రూ. తూఁట. సమా. తుంటరి-దుష్టుఁడు. తుంటవిలుకాఁడు-మదనుఁడు. రూ. తుంటవిలుతుఁడు, —విల్తుఁడు.
తుంటి-తె. కటిపార్శ్వభాగము, రొండి.
తుండము-తె. ఖండము. రూ. తుండు, తుండె, తుండెము. క్రి. తుండించు. స. 1. పక్షిముక్కు. 2. నోరు. 3. మొగము. రూ. తుండి.
తుండి-స. 1. ఉఱుకుబొడ్డు. 2. తుండము.
తుండిభుఁడు-స. ఉఱుకుబొడ్డువాఁడు. రూ. తుండిలుఁడు.
తుందము-స. కడుపు.
తుంది-స. 1. కడుపు. 2. ఉఱుకుబొడ్డు. 3. బొజ్జకడుపుగలవాఁడు.
తుందిభుఁడు-1. బొజ్జకడుపుగలవాఁడు. 2. ఉఱుకుబొడ్డుగలవాఁడు. రూ. తుందిలుఁడు.
తుందుడుకు-తె. (తుడుకు+తుడుకు) 1. సంతాపము. 2. విచారము. 3. కలఁత. 4. త్వరపడిచేయువాఁడు. రూ. దుందుడుకు.
తుందునుకలు-తె. (తునుకలు+తునుకలు) చిన్నచిన్న తునుకలు రూ. తునాదునుకలు.
తుంపర-తె. చెదరిపడు నీటిబొట్లు. శీకరము. రూ. తుంపురు, తుప్పర.
తుంపిళ్లు-తె. తుంపరలు, తుంపరవాన.
తుంపెసలు-తె. చలనము. క్రి. తుంపెసలాడు. తుంపెసలు-గునియు.
తుంబి-స. 1. తుమ్మిచెట్టు. 2. సొరతీఁగ.
తుంబిక-స. 1. బందిచక్రమునడిమిరంధ్రము. 2. సొరతీఁగ.

తుకతుక-తె. 1. సంతాపము. 2. కోపము.
తుకము-తె. మతింపు.
తుక్కు-తె. సూక్ష్మాంశము.
తుచ్ఛము-స. 1. అల్పము. 2. హాస్యము.
తుజాగు-తె. త్వరపడువాఁడు.
తుటాయించు-తె. అలక్ష్యపఱచు. [క్రి.తుటారించు.
తుటారము-తె. 1. దిట్టతనము. 2.పరుషవచనము.
తుటారి-తె. 1. దిట్టతనముగలది. 2. పారుష్యము గలది. సమా. —కత్తె. పుం.—కాఁడు.
తుటుము-తె. సమూహము. రూ. తుడుము.
తుట్టతుద-తె. (తుద+తుద) చిట్టచివర.
తుట్టమర-తె. ఔత్తిగా.
తుట్టియ-తె. సమూహము. రూ. తుట్టె, త్రుట్టియ, త్రుట్టె. సమా. తుట్టెపురుగు-ఒకతెగ చిన్న పాము. క్రి.—గట్టు - ధాన్యాదులు పురుగుపట్టి ఉండగట్టు.
తుట్టు-తె. నష్టము.
తుట్ర.తె. 1. తూరవాన. 2. ఔత్తిగా. [తుడుపు.
తుడుచు-తె. 1.తడిపోవనొత్తు. 2. ఊడ్చు. కృ.
తుడుము-తె. 1. తప్పెట. 2. తుటుము.
తుత్తనాగము-తె. బూడిదరంగుగల ఒకలోహము.
తుత్తుంభిక-స. ఒకానొకవాద్యము.
తుత్తునియలు-తె.(తునియలు+తునియలు) మిక్కిలి తునుకలు. [పొడి.
తుత్తుమురు-తె. (తుమురు+తుమురు) మిక్కిలి
తుద-తె. 1. చివర. 2. కడ, అంతము.రూ.తుది. సమా. తుదిరేయి-కల్పాంతము.క్రి. —ముట్టు-చచ్చు.
తునికోల-తె. తూనికకోల.
తునియ-తె. ఖండము. రూ. తునుక. [తునుక.
తునియు-తె.ఖండమగు.రూ.తునుఁగు.కృ.తునియ,
తునుము-తె. 1. ఖండించు. 2.చంపు.రూ.తున్మ.
తుపాకి-హిం. మందుగుండువేసికాల్చుఇనుపక్రోవి.
తుపాను-హిం. గాలివాన.
తుపాసి-వి. (ద్విభాషి) ఒకభాషను మఱొకభాషలో చెప్పువాఁడు. రూ. దుబాసి.
తుప్ప-తె. చిన్నపొద.
తుప్పటిల్లు-తె. తనియు.
తుప్పర-చూ. తుంపర. [చలించు.
తుప్పలుదూలు-తె. (తూలు+తూలు) మిక్కిలి
తుమురు-తె. చిన్నతునుక.
తుములము-స. దొమ్మియుద్ధము.
తుమ్ము-తె. 1. క్షుతముచేయు. 2. కృ. క్షుతము.
తుమ్మెద-తె.భ్రమరము.సమా.—కంటు-సంపెఁగ.
తురంగమము-స. గుఱ్ఱము, రూ. తురంగము, తురగము. (వ్యు. వడిగాఁబోవునది.)
తుఱఁగలి-తె. ప్రకాశము. క్రి. తుఱఁగలించు-1. ప్రకాశించు. 2. అతిశయించు. రూ. తుఱఁగలిగొను. [—తాయి-బొంతతాయి.
తురక-వి. (తురుష్క) మ్లేచ్ఛుఁడు. సమా.
తురా-హిం. 1. నిడుపుకాఁడపెట్టికట్టినపూబంతి. 2. తలనుంచుకొనునగ. రూ. తురాయి.
తురికి-హిం. తురుష్కదేశపుగుఱ్ఱము.
తురితము-వి. (త్వరితము) శీఘ్రము. రూ.తురీన.
తురీయము-స. 1.బ్రహ్మము. 2.నాలుగవది. రూ. తుర్యము.
తుఱుగు-తె. క్రుక్కు.
తుఱుతు-వి. (త్వరితము) శీఘ్రము.
తుఱుము-తె. 1. పొడిపొడిచేయు. 2. (కొప్పు) ముడుచు. 3. (కొప్పున) చెక్కు. 4. కృ. పొడి. సమా. —పీఁట-తుఱిమెడుపీట.
తుఱ్ఱు-తె. 1. శీఘ్రము. 2. పరుగిడుటయందగు ననుకరణము.
తుల-స. 1. త్రాసు. 2. పోలిక. 3. ఏడవరాశి. సమా. తులాకోటి-అందె.—మానము-త్రాసున తూఁచుతూనిక. [పడు. కృ. తులకింపు.
తులకించు-తె. 1. ప్రకాశించు. 2. కుతూహల
తులము-తె. పలమునమూఁడవభాగము. రూపాయయెత్తు. [బడినది.
తులితము-స. 1. పోల్పఁబడినది. 2. తూఁచఁ
తులుచ-తె. వేగముకలది. [కత్తి.
తులువ-తె. తుంటరి. సమా. —కత్తి-వంపుచుర
తుల్యము-స. సమానము.
తువర-తుంపురువాన. రూ. తువ్వర, తూర.
తువరము-స. వగరు.
తుషము-స. ఉముక.

తుషారము-స. 1. మంచు. 2. తుంపర.
తుష్టి-స. తృప్తి.
తుస్సు-వి. (తుచ్ఛము) నీచము. [చంద్రుఁడు.
తుహినము-స. మంచు. సమా. తుహినకరుఁడు-

తూ

తూఁగు-తె. 1. ఊఁగు. 2. నిద్రించు. 3. చలించు. 4. తూనికయగు. 5. నడచు. కృ. 6. ఊఁగుట. 7. నిద్ర. సమా. —మంచము-ఉయ్యాల. క్రి. తూఁగాడు-తూఁగు. రూ. తూఁగియాడు.
తూఁచు-తె. తూనికవేయు. కృ. తూనిక.
తూట-తె. 1. తునుక. 2. దుష్టుఁడు. రూ. తుంట. సమా. తూఁటరి-దుష్టుఁడు. రూ. తూఁడరి. క్రి. తూఁటకట్టు-తునుకయగు.
తూఁటు-తె. రంధ్రము, చిల్లి. క్రి. తూఁటాడు-వేధించు, చిల్లులుచేయు. తూఁటుకట్టు- తూఁటుపడు. [హంస.
తూఁడు-తె. తామరకాఁడ, బిసము. సమా. —తిండి-
తూఁతకొమ్మ-తె. పిల్లనగ్రోవి.
తూకము-తె. 1. తూనిక. 2. పూనిక. రూ. తూకు. క్రి. తూకొను-పూను.
తూణము-స. అమ్ములపొది. రూ. తూణీరము.
తూనిక-తె. తూఁచుట. సమా. —తోల-త్రాసుదండె. క్రి. —వేయు-తూఁచు. [తూనీఁగ.
తూనిఁగ-తె. గాలిలో తిరుగుచుండు ఈఁగ. రూ.
తూపరము-తె. రంధ్రము.
తూపరాణ-తె. తూము. రూ. తూపరాణము.
తూపి-తె. గుడిలో మూల విగ్రహముండెడుచోటికి మీఁద విమానమువలె కట్టినకట్టడము.
తూపు-తె. బాణము. సమా. —రిక్క-శ్రవణము. —నెల-శ్రావణమాసము.
తూపొడుచు-తె. ఉమియు.
తూబరము-స. కొమ్ములు మొలవనియెద్దు.
తూబరుఁడు-స. 1. గడ్డముమీసములురానివాఁడు. 2. అంతఃపురపుకావలివాఁడు.
తూము-తె. 1. నీరుపోవుటకు కట్టిన భూమిలోపలి కాలువ. 2. నాలుగుతుంచములు.
తూర-తె. వానబొట్టు. చూ. తువర.
తూరి-తె. తడవ.
తూరు-తె. 1. సన్ననివానపడు. 2. చొచ్చు. రూ. దూఱు. 3. ధాన్యములో గలిసిన పొల్లుగింజ. సమా. తూరుపాఱఁబట్టు-పొల్లుగింజలు దూరముగాఁబోవునట్లు గాలికెత్తిపోయు. తూరుపెత్తు-—పై.—రూ. తూర్చు, తూర్పెత్తు. కృ. తూర్పిడి.
తూఱు-తె. చొచ్చు. రూ. దూరు. రూ. దూఱఁబడు.
తూరుపు-తె. సూర్యుఁడుదయించుదిక్కు, ప్రాగ్దిశ. రూ. తూర్పు. సమా. —ఁగొండ-ఉదయాద్రి. —ఱేఁడు-ఇంద్రుఁడు.
తూర్ణము-స. త్వరితము.
తూర్యము-స. 1. వాద్యము. 2. వాద్యపుమ్రోఁత.
తూలము-స. దూది.
తూలిక-స. 1. చిన్న ఈఁక. 2. వ్రాసెడుకలము. 3. చిత్రమువ్రాయుకుంచె. రూ. తూలి.
తూలు-తె. 1. చలించు, తొలఁగు. రూ. తూలఁబాఱు, తూలాఱు, తూలియాడు, ప్రే. తూలుచు. క్రి. తూలపోవు-చిన్నపోవు.
తూష్ణీంభావము-స. మాటాడకూరకుండుట.
తూష్ణీకుఁడు-స. మాటలాడక ఊరకుండువాఁడు.

తృ

తృట్టు-స. 1. దప్పి. 2. ఇచ్ఛ. రూ. తృష, తృష్ణ.
తృణము-స. 1. గడ్డి. 2. చామలోనగుపైరు. సమా. తృణగ్రాహి-మరకతము. —జలూక-కసవులో తిరుగు జలగవంటిపురుగు. —ద్రుమము-తాటిమొదలగు చెట్టు. (కొమ్మలులేనిది) —ధాన్యము-చల్లకపండెడి నివ్వరిలోనగునది. —ధ్వజము-వెదురు.—రాజము-1. తాటిచెట్టు. 2. టెంకాయచెట్టు. 3. గిఱకతాటిచెట్టు. క్రి. తృణీకరించు-అలక్ష్యముచేయు. [తదియ)
తృతీయ-స. పక్షమందు మూఁడవదినము. (వి.
తృతీయము-స. మూఁడవది. సమా. తృతీయాప్రకృతి-నపుంసకుఁడు.
తృప్తము-స. తృప్తినొందినది.
తృప్తి-స. తనివి.

తృష-చూ. తృట్టు.
తృషితుఁడు-స. దప్పిగొన్నవాఁడు.
తృష్ణ-చూ. తృట్టు.

తె

తెంకాయ-చూ. టెంకాయ.
తెంకి-తె. స్థానము. రూ. టెంకి.
తెంచు-తె. తెగఁజేయు. రూ. త్రెంచు, తెంపు.
తెండు-తె. పరుండు. రూ. తేఁడు.
తెందెప్పలు-తె. (తెప్పలు+తెప్పలు) అపారము. రూ. తెందేపలు.
తెంపి-తె. 1. విధవ. 2. తెగువ.
తెంపు-తె. 1. తెంచు. 2. తెగువ. 3. తెగుట. రూ. తెంపి. సమా. తెంపరి-తెంపుగలవాఁడు.
తెకతెక-తె. ఉడుకుటయందగు ధ్వని. [లేనిది.
తెకతేర-తె. (తేర+తేర) బొత్తిగాసంబంధము
తెక్కరము-తె. విలాసము.
తెక్కలి-తె. 1. దొంగతనము. 2. వంచన. 3. ప్రమాదము. సమా. —కాఁడు-1. దొంగ. 2. వంచకుఁడు. —పాటు-ఆపద.
తెక్కు-చూ. టెక్కు.
తెగ-తె. 1. సజాతీయసమూహము. 2. సమూహము. రూ. తెవ. 3. పక్షము. 4. విధము. 5. అల్లెత్రాడు. 6. ఎక్కుపెట్టుట. 7. నిడుపు. 8. నిశ్శేషముగా. 9. ఖండితముగా. క్రి. -ఁగొట్టు-నఱకు. —ఁజూచు-చంపు. —ఁబడు-తెగించు. —ఁబాఱు-తెగించు. —వేయు-నఱకు.
తెగచు-తె. కలఁగు.
తెగటు-తె. త్రుళ్లు. క్రి. తెగటాఱు-చచ్చు.
తెగడు-తె. 1. తిరస్కరించు. 2. ఉపేక్షించు. 3. నిందించు. రూ. తెవడు.
తెగించు-తె. సాహసించు.
తెగు-తె. 1. ఖండితము. 2. ఛిన్నమగు. 3. తీర్పగు. రూ. త్రెగు, త్రెవ్వు. 4. సాహసించు. చూ. తెగ. సమా. తెగుదల-1. అంతము. 2. క్షయము. —దెంపు-తీర్పు. —బడి-1. తెగుట. 2. దుక్కి. 3. అమ్మకము.
తెగుడు-తె. తెగుట. క్రి. —పడు-వేఱుపడు.
తెగులు-తె. 1. వ్యాధి. 2. చీడ. రూ. తెవులు. సమా. —గొంటు-వ్యాధికలవాఁడు, —కలది. క్రి. తెగులుగొను-రోగపడు.
తెగువ-తె. 1. దాతృత్వము. 2. సాహసము. సమా. తెగుదారి-1. సాహసికుఁడు. 2. దాత.
తెచ్చు-తె. తీసికొనివచ్చు. [బడు.
తెట్టగిలు-తె. నిస్సారమగు. రూ. తెట్టగిల్లు, తెట్టగిలఁ
తెట్టతెరువు-తె. (తెరువు+తెరువు) నడివీథి.
తెట్టియ-తె. 1. తెట్టువ. 2. తేనెపెర. 3. తృణకాష్ఠాదులకుప్ప. రూ. తెట్టె. క్రి. తెట్టెలుగట్టు-రాశిపడు.
తెట్టు-తె. కంపకోట. రూ. తెట్టువు.
తెట్టువ-తె. 1. సమూహము. 2. నీటిపై గాలికొాక ప్రక్కగాఁజేరిన తృణాదులసమూహము.
తెట్టెను-తె. మొత్తము. [క్రి. —కట్టు.
తెడ్డు-వి. (తండువు) 1. కొయ్యగరిఁటె. 2. పడవ త్రోసెడుపలక. రూ. త్రెడ్డు.
తెనమఱు-తె. శయనించు.
తెనుఁగు-తె. ఆంధ్రభాష. రూ. తెలుఁగు.
తెన్ను-తె. దారి.
తెన్నుండు-తె. పరుండు.
తెప్ప-తె. 1. నీటిపై పడవవలె తేలఁగట్టినకొయ్యలు. 2. రాశి. రూ. తేప. క్రి. తెప్పలఁదేలు-ఓలలాడు. [తెప్పిఱు.
తెప్పిఱిలు-తె. తేఱు. రూ. తెప్పిఱిల్లు, తెప్పిర్లు,
తెప్పున-తె. శీఘ్రముగా.
తెమడ-తె. శ్లేష్మము, గట్టిపడిన ఉమ్మి.
తెమలు-తె. చలించు.
తెమ్మ-వి. (తేమము) తడి. రూ. తేమ. సమా. తెమ్మెర-(తెమ్మ+ఎర) 1. చల్లనిగాలి. 2. గాలి. [పర.
తెర-తె. 1. మఱుఁగుచీర. 2. అల. 3. బ. పరం
తెల్ల-తె. తెలుపయినది. రూ. తెల్లు. సమా. —గంటి-వేలుపు, అనిమిషుఁడు. —గంటిటేఁడు-ఇంద్రుఁడు. —నోటిమెకము-సింహము, పంచాననము. —వ-(తెల్ల+వాయి) ఆఁడుది.
తెఱఁగు-తె. 1. విధము. 2. క్రమము. 3. చక్కన 4. సంధి. రూ. తెఱవు. క్రి. —వడు-సంధియగు

తెఱకువ-తె. 1. తెలివి. 2. ఉపాయము.
తెఱచు-తె. తెఱపచేయు. [మఱుఁగులేనిది.
తెఱప-తె. 1. తెఱచుట. 2. ఉపశమనము. 3.
తెఱపి-తె. అవకాశము.
తెఱపుమఱపు-తె. తబ్బిబ్బు.
తెరలిక-తె. గుంపు.
తెరలు-తె. 1. మసలునట్లుకాఁగు. 2. బయలుదేఱు. 3. కలఁగు. 4. తొలఁగు. రూ. తెర్లు.
తెఱలు-తె. (వాసన) బయలువెడలు.
తెఱవు-చూ. తెఱఁగు.
తెరువు-తె. దారి. రూ. తెర్వు. సమా. తెరువాటు-(తెరువు+ఆటు) దొంగలు దారికట్టి కొట్టుట. తెరువాటీఁడు-దారిదోపిడి దొంగ.
తెల-చూ. తెల్ల. (తెలనాకు, తెలవాఱు. మొ.)
తెలచు-చూ. తెలుచు.
తెలి-తె. 1, తెల్లనిది. 2. నిర్మలము. సమా. —కంటి-ఆఁడుది. —గాము-శుక్రుఁడు. —దమ్మి-తెల్లదామర. —పక్కము-శుక్లపక్షము. —పిట్ట-హంస. —మొదవు-కామధేనువు. —యేఱు-ఆకాశగంగ.
తెలికలు-వి. (తిలలు) నువ్వులు. సమా. తెలికవాఁడు-గాండ్లవాఁడు. —పిండి-గానుఁగపిండి.
తెలిగొను-తె. ప్రమాణముచేయించు.
తెలియు-తె. 1. విదితమగు. 2. మేలుకొను. 3. ప్రసన్నతనొందు. 4. తేఱు. 5. ఎఱుఁగు. కృ. తెలివి.
తెలివి-తె. 1. వివేకము. 2. ప్రకాశము. 3. కాంతి. 4. వికాసము. 5. తేఱుట. 6. తెలుపు.
తెలివిడి-తె. 1. దృష్టాంతము. 2. తెలియఁజేయుట.
తెలుఁగు-చూ. తెనుఁగు. (తెలి + అగు)
తెలుచు-తె. 1. నమస్కరించు 2. తేర్చు. 3. ప్రార్థించు. రూ. తెలచు.
తెలుపు-తె. 1. ఎఱిఁగించు. 2. మేలుకొలుపు. 3. తేర్చు. 4. తెల్లఁదనము. 5. పరిశుద్ధి. క్రి. తెలుపాఱు-తెల్లనగు. రూ. తెలుపువాఱు.
తెలుపుడు-తె. ఎఱుక. క్రి. —సేయు-ఎఱిగించు.
తెల్ల-తె. 1. ధవళము. 2. స్పష్టము. సమా. —డాలుమెకము-సింహము. —దొర-1. శివుఁడు. 2. బలరాముఁడు. —యేనుఁగు-ఐరావతము. క్రి. —పాఱు-1. ఉదయమగు. 2. తెల్లనగు. 3. సారహీనమగు.
తెల్లమి-తె. స్పష్టము. రూ. తెల్లము.
తెవ-తె. సమూహము. రూ. తెగ.
తెవడు-చూ. తెగడు.
తెవులు-చూ. తెగులు.

తే

తేఁకు-చూ. టేఁకు. [కువ.
తేఁకువ-తె. 1. ధైర్యము. 2. భయము. 3. మెలఁ
తేఁజెట్టు-తె. టెంకాయచెట్టు. రూ. తేమ్రాఁకు.
తేఁటి-తె. తుమ్మెద, తేనెటీఁగ.
తేఁడు-చూ. తెండు.
తేగ-తె. తాటిమొలక.
తేగడ-తె. అఱిగినది.
తేగము-వి. (త్యాగము) ఈవి. రూ. చాగము.
తేజము-స. 1. ప్రకాశము. 2. ప్రభావము. 3. పరాక్రమము. 4. రేతస్సు. రూ. తేజస్సు. సమా. తేజస్వి-తేజస్సుగలవాఁడు. క్రి. తేజరిల్లు-ప్రకాశించు.
తేజి-హిం. గుఱ్ఱము. రూ. తేజీ.
తేజు-వి. (తేజము) 1. ప్రకాశము. 2. ప్రతాపము.
తేట-తె. 1. నైర్మల్యము. 2. ప్రసన్నత. సమా. —తెల్లము-మిక్కిలిస్పష్టము. క్రి. —పడు-విశదమగు.
తేదీ-వి. (తిథి) దినము. [తుమ్మెద.
తేనియ-తె. మధువు. రూ. తేనె. సమా. తేనెతిండి-
తేప-తె. 1. తడవ. 2. రూ. తెప్ప.
తేమ-వి. (తేమము) తడి. రూ. తెమ్మ. క్రి. తేమగిల్లు-తడియగు. [రూ. తేమము.
తేమనము-స. 1. మజ్జిగపులుసు. 2. తడియుట.
తేయాకు-ఆం. 'తేనీరు' పానీయమున కుపయోగించు ఒక ఆకు (**Tea**).
తేయు-తె. అఱుగు.
తేర-తె. 1. తేట. 2. సంబంధములేమి. 3. వ్యర్థముగా. 4. అనాయాసముగా. సమా. —కత్తె-సంబంధములేనిది. పుం. —కాఁడు. క్రి. —

—కొను-తేటపడు.
తేరకు-తె. 1. వ్యర్థముగా. 2. అనాయాసముగా.
తేరకుఁదేర-తె. మిక్కిలి అనాయాసముగా.
తేరు-తె. 1. కలుగు. 2. రథము. 3. బండి. సమా. —కాఁడు-రథికుఁడు. —పూన్పరి-సారథి.
తేలు-తె. 1. తేటపడు. 2. ప్రసన్నతనొందు. 3. ఊఁటడిల్లు. 4. స్వస్థతనొందు. 5. ముగియు. ప్రే. తేలుచు, తేర్చు. సమా. —గడ-1. ముగియుక. 2. తెలివిడి. క్రి. —కొను-స్వస్థతనొందు.
తేలిక-తె. చులుకన.
తేలు-తె. 1. నీళ్లలో మునుఁగక పైకివచ్చు. 2. నీటిలో క్రీడించు. 3. తేలగిల్లు. 4. పొడచూపు. 5. వృశ్చికము. క్రి. తేలగిల్లు-1. పైకితేలు. 2. పరవశమగు. —వేయు-తేలఁగిలఁజేయు. తేలువాఱు-పుట్టు. సమా. —రాసి-వృశ్చికరాశి.
తేవ-తె. ఉత్సవము.

తై

తైరు-తె. పెరుగు, దధి. రూ. తయిరు.
తైర్థికుఁడు-స. తీర్థసేవచేయువాఁడు.
తైలపాయిక-స. గబ్బిలము.
తైలము-స. నూనె. (వ్యు. తిలలనుండి తీయఁబడునది.)
తైలికుఁడు-స. గాండ్లవాఁడు.
తైషము-స. పుష్యమాసము.

తొ

తొంక-తె. పుచ్ఛము. రూ. తోఁక. (వ్యు. తొంగునది.)
తొంగలి-తె. 1. వాలునది. 2. స్రవించునది. క్రి. తొంగలించు-1. అతిశయించు. 2. ప్రకాశించు. 3. వికసించు. 4. వర్ధిలు. 5. నిక్కు. 6. స్రవించు. రూ. తొంగలిగొను. సమా. తొంగలిపాట్లు-నమస్కారము.
తొంగిళ్లు-తె. బ. నీళ్లలోనగువానిబొట్లు.
తొంగు-తె. 1. వాలు. 2. వ్రేలాడు. 3. శయనించు.
తొంట-తె. 1. చెట్టుపట్ట. 2. కనపువెంటి. సమా. —చేయి-ఈఁచఁబోయినచేయి.
తొంటి-తె. పూర్వపు. రూ. తొల్లిటి.
తొండ-తె. సరటము. సమా. —రూపురిక్క-పుష్యమి.
తొండము-వి. (తుండము) 1. గజహస్తము. 2. కపిలెదానతోఁక. సమా. —దోమ-ఏనుఁగుదోమ.
తొందాడు-తె. త్వరపఱచు.
తొండి తె. రంధ్రము. రూ. దొండి.
తొండు-తె. 1. పేఁలునెనగలోనగువాని ఆకు. 2. సోమరి.
తొంద-వి. (తుందిలుఁడు) బొజ్జకడుపువాఁడు. రూ. తొందు.
తొందర-వి. (తొర+తొర) మిక్కిలిత్వర. క్రి. —చేయు-బాధించు. —పడు-త్వరపడు. కృ. —పాటు.
తొంబండ్రు-తె. (తొమ్మిది+పదుండ్రు) తొంబదిమంది.
తొంబది-తె. (తొమ్మిది+పది) తొమ్మిదిపదులు.
తొంబనూఱు-తె. (తొంబది+నూఱు) తొంబదినూఱులు. రూ. తొమ్మనూఱు.
తొకతొక-తె. తొక్కు (మాట)
తొక్క-తె. చెట్టుపట్ట.
తొక్కట-తె. 1. త్రొక్కుడు. 2. సంకటము. రూ. త్రొక్కట. క్రి. —పడు-సంకటపడు. కృ. —పాటు.
తొక్కు-తె. 1. ఉప్పుకారముచేర్చిదంచినకాయలు. రూ. తొక్కుడు. 2. అవ్యక్తము (మాట)
తొగ-తె. 1. కలువ. 2. సమూహము. 3. విధము. రూ. తొవ. సమా. —కంటి-కలువకంటి. —చెలికాఁడు-చంద్రుఁడు. (ఇట్లే—ఱేఁడు, —విందు మొ.) —సూడు-సూర్యుఁడు.
తొగట-తె. గుడ్డలునేసిజీవించు ఒకజాతి.
తొగడు-తె. లోపలికణఁగుట.
తొగర-వి. (తువరము) వగరు. రూ. తొగరు, తొవర.
తొగరు-తె. 1. ఎఱుపు. 2. వి. తొగర. రూ. తొవరు. క్రి. —కొను-ఎఱ్ఱనగు.
తొచ్చియము-వి. (తుచ్ఛము) తుచ్ఛవచనము. రూ. తొచ్చెము.
తొట్ట-తె. స్థూలము.
తొట్టగిల్లు-తె. 1. అతిశయించు. 2. కలుగు. (తొట్టగిలఁబడు-తొట్రుపడు.)
తొట్టి-తె. 1. నోరువెడలుపైన మట్టి లేక కఱ్ఱ పాత్రము. 2. కొప్పెర. సమా. —కట్టు-లోగిలి.
తొట్టిల-తె. బిడ్డలఁబరుండఁబెట్టు ఉయ్యేల. రూ.

తొట్టెల, తొట్ల, తొట్లియ, తొట్లె.
తొట్టు-తె. 1. వ్యాపించు. 2. ప్రవహించు. 3. స్రవించు. 4. ఎగఁదట్టు. 5. నిండు. 6. నాటు. 7. స్పృశించు. 8. మొదలుకొను. 9. చెఱువు లోపలి పొలము.
తొట్టువ-తె. తెట్టువ.
తొట్రి-తె. తొట్టి.
తొట్రు-తె. సంభ్రమము. క్రి. తొట్రిలఁబడు, తొట్రిల్లు, తొట్రుపడు. కృ. తొట్రుపాటు.
తొడ-తె. ఊరువు. సమా. —పుట్టువు-వైశ్యుఁడు. —బెల్లము-తొడగిల్లుట. [తొలఁకు.
తొడఁకు-తె. ఎగిరిపడు, చిందు. రూ. తొనఁకు,
తొడఁగు-తె. 1. ఆరంభించు. 2. పూను.
తొడయు-తె. 1. తుడుచు. 2. కడుగు.
తొడరిక-తె. అనుసరణము.
తొడరు-తె. 1. కలుగు. 2. యత్నించు. 3. సక్తమగు. 4. తొట్రుపడు. 5. అనుసరించు. 6. ఎదిరించు. 7. అనుకరించు.
తొడరువు-తె. యత్నము.
తొడవు-తె. భూషణము.
తొడి-తె. త్వర.
తొడిఁబడు-తె. 1. చలించు. 2. చెదరు.
తొడికిలు-తె. ఒడియు.
తొడిమ-తె. కాఁడ.
తొడు-తె. 1. (సొమ్ములు) తొడుగు. 2. (బాణము) సంధించు. కృ. తొడవు, తొడుగు.
తొడుకు-తె. 1. పట్టు. 2. ఒడియు. 3. ఆవు. 4. దొంగమేఁత.
తొడుకొను-తె. 1. తోడుకొను. 2. తొడుగుకొను.
తొడుగు-తె. 1. (నగలు) ధరించు. 2. (బాణము) సంధించు. 3. కృ. ఆభరణము. 4. కవచము. 5. బాణము. 6. గొనెన. 7. ముండ్లకంపమోపు. రూ. తొడువు.
తొడుపు-తె. 1. అనుసు. 2. కవచము. 3. చెప్పినది మరలచెప్పుట.
తొడుసు-తె. సంబంధము.
తొత్తు-తె. 1. దాసి. 2. లంజ.
తొన-తె. 1. తొల. 2. రక్షణము.
తొనఁకు-తె. 1. తొలఁకు. 2. తొట్రుపాటు.
తొన్నుండు-తె. శయనించు. రూ. తెన్నుండు.
తొపారము-తె. దేగల మొగమునకుఁగట్టు తోలుగంత. రూ. తోపారము. [తడియు.
తొప్పదోఁగు-తె. (తోఁగు+తోఁగు) మిక్కిలి
తొప్పటిల్లు-తె. ఒఱగు. రూ. తొప్పటిలు, తొప్పఱు.
తొప్పలుదోరలు-తె. కోటానఁగోట్లు.
తొప్పి-చూ. టోపి.
తొబక-తె. విత్తులురాలినకాయ.
తొమ్మంద్రు-తె. తొమ్మిదిమంది.
తొమ్మనూఱు-చూ. తొంబనూఱు.
తొమ్మాండు-తె. నాశము.
తొమ్మిది-తె. ఎనిమిదియు నొకటి.
తొయ్యలి-తె. ఆఁడుది. రూ. తోయలి. [తొరపడు.
తొర-వి. (త్వర) 1. వేగిరపాటు. 2. ఆపద. క్రి.
తొఱ-చూ. తొఱ్ఱ.
తొరఁగు-తె. 1. స్రవించు. 2. ప్రవహించు. 3. పడు. 4. ప్రాలు. రూ. తొరుఁగు.
తొఱఁగు-తె. 1. విడుచు. 2. కృ. విడివడుట. రూ. తొఱవు.
తొఱట-తె. కోటరము. రూ. తొఱ, తొఱ్ఱ.
తొరలు-తె. 1. కలుగు. 2. మాఱు. ప్రే. తొరలుచు, తొర్లించు. [త్రొక్కుడు.
తొఱద్రొక్కు-తె. (త్రొక్కు+త్రొక్కు) గట్టి
తొరుపు-తె. తొరలించు, నీళ్లచల్లార్చు.
తొఱ్ఱ-చూ. తొఱట.
తొఱ్ఱి-తె. ముందటిపండ్లులేనినోరు.
తొఱ్ఱు-తె. ఆవు. సమా. —పట్టు-ఆలమంద. [తొన.
తొల-తె. పనస, కిచ్చిలి లోనగువానిలోనిభాగము. రూ.
తొలఁకు-తె. 1. తొనఁకు. 2. చలించు. 3. అతిశయించు. 4. ప్రకాశించు. రూ. తొలఁకాడు. 5. కృ. చలనము. 6. అల.
తొలఁగు-తె. ఒదుఁగు. రూ. తొలఁగఁబాఱు. సమా. —బావ-శత్రువు.
తొలఁగుడు-తె. తొలఁగుట. [తుడుచు.
తొలఁచు-తె. 1. తొలఁగఁజేయు. 2. కడుగు. 3.
తొలకరి-తె. (తొలుకు+కారు) 1. చైత్రవైశాఖములందు కురియువాన. 2. వర్షర్తువు. రూ. తొ

లక్కరి. సమా. —నూడు-హంస. క్రి. తొలక
రించు-1. వానకురియు. 2. పుట్టు. రూ. తొ
లక్కరించు. [రూ. తొల్లి.
తొలి-తె. 1. ముందు. 2. మొదలు. 3.రంధ్రము.
తొలిక-తె. 1. రంధ్రము. 2. త్రవ్వసాధనము.
రూ. తొల్లిక, తొళిక.
తొలుకారు-తె. 1. (తొలుకు+కారు) వర్షర్తువు.
2. (తొలుత+కారు) ముక్కారుపంటలలో
మొదటికారుపంట.
తొలుకు-తె. కురియు.
తొలుచు-తె. 1. రంధ్రముచేయు. 2. తోడు.
తొలుత-తె. 1. ముందు. 2. మొదట. సమా.
(తొలు, తొలి) తొలుకారు - మొదటికారు.
—కుడుపు-అన్నప్రాశనము.—గట్టు-ఉదయా
ద్రి. —చదువులు-వేదము. (ఇప్లే తొలుపలు
కులు, మొ.) —దీవి-జంబూద్వీపము. —నీటి
రిక్క-పూర్వాషాఢ. —పంది-ఆదివరాహము.
—పక్కము - శుక్లపక్షము. తొలిమినుకులు-
వేదములు.—మొగులు-కురియుచున్న మొగులు,
ఘనాఘనము. —రిక్క-అశ్విని. —నెల-ఆశ్వ
యుజము. —వేలుపు-1. బ్రహ్మ. 2. అసు
రుఁడు,పూర్వదేవుఁడు.—సంజ-ప్రాతస్సంధ్య.
తొల్లి-చూ. తొలి.
తొల్లిక-చూ. తొలిక.
తొవ-చూ. తొగ.
తొవర-చూ. తొగర.
తొవరు-చూ. తొగరు.
తొస్స-తె. ఉచ్చారణలోపము.
తొస్సి-తె. బోసి, బొక్క.
తొళసి-వి. తులసి.

తో

తో-తె. 1. తృతీయావిభక్తిప్రత్యయము. 2.కూడ.
3. వెంబడి. సమా. తోఁబుట్టు-1. సోదరుఁడు.
2. సోదరి. రూ. తోఁబుట్టుగు, తోఁబుట్టువు,తో
డఁబుట్టువు. —పాటు-వలె, తో. క్రి. తోకొను-
తోడుకొను.
తోఁక-చూ. తొంక. సమా. —చిచ్చు-నిప్పురగి
ల్చిన పిడకలవరుస. —చుక్క-ధూమకేతువు.
—మిరియము-చలువమిరియము.
తోఁగు-తె. 1. మునుఁగు. 2. తడియు.
తోఁచు-తె. 1.ఉదయించు. 2.(మనసున) ఏర్పడు.
3.ప్రత్యక్షమగు.4.తడుపు.కృ.తోఁపిక,తోఁపు.
తోఁట-తె. 1. ఉపవనము. 2. ఆశ్రమము. సమా.
—కాఁపు-తోటవాఁడు.—మాలి-తోఁటకాఁపు,
వనపాలకుఁడు. —మాలియ-ఆకులుపూలుచేర్చి
కట్టినమాల. రూ. తోటమాలె, తోమాలియ, తో
మాలె. తోఁటీఁడు-వనపాలకుఁడు.
తోఁడు-తె. 1. పెల్లగించు. 2. నీళ్లుచేఁదు.
3. నూలిపోఁగు తీసిచుట్టు.
తోఁడుఁబోతు-1. పంపుచేయుట. మారణక్రియ.
2. పంపుచేయువాఁడు.
తోఁడేలు-తె. వృకము. అడవికుక్క. రూ. తోఁ
డేలు. సమా. తోఁడేటికడుపుమేటి - భీముఁడు,
వృకోదరుఁడు.
తోఁతెంచు-తె. (తోఁచు+తెంచు) 1. ఉదయిం
చు. 2. కనఁబడు. 3. ప్రత్యక్షమగు.4.వచ్చు.
తోఁప-తె. సంకటి.
తోఁపిక-తె. తలఁపు, తోఁచుట. [పు.3.తోఁపిక.
తోఁపు-తె. 1. పెంపుడువనము, తోఁట. 2. ఎలు
తోటా-హిం.తుపాకిమందు పొట్లము. [కారి బంటు.
తోటి-తె. (తోడు+ఇ) 1. మాల. 2. గ్రామాధి
తోడ-తె. (తోడు+అన్) 1. తృతీయావిభక్తి
ప్రత్యయము. రూ. తో, తోడుత. 2. కూడ.
3. వెంబడి. సమా. —ఁబుట్టు-1. సోదరి.
2.సోదరుఁడు. రూ. —ఁబుట్టుగు,—ఁబుట్టువు.
తోడా-తె. హస్తభూషణము.
తోడు-తె. 1. ఆన. 2. తోఁబుట్టువు. 3. చేమిరి.
4. సహాయము. సమా. తోడికోడలు-మగని
తోఁబుట్టినవానిభార్య, యాత. —చూలు-తోఁ
బుట్టుగు. —యల్లుఁడు-షడ్డకుఁడు. —వాఁడు-
తోడసున్నవాఁడు. తోడుఁబాలు - పాలుపిండఁ
బోవునపుడు దుత్తలోనుంచుకొను నీళ్లు.—చల్ల-
చేమిరిపెట్టు మజ్జిగ. —తో-వెంబడిని. రూ.
తోడుతోడ, తోడ్తో, తోడ్తోడ. క్రి. తోడితెచ్చు-
పిలుచుకొనివచ్చు. రూ. తోతెచ్చు, తోడ్తెచ్చు.

తోడుకోను-1. పాలుపేరు. 2. పిలుచుకొను. రూ. తోడికొను, తోడ్కొను. —పడు-సహాయపడు. రూ. తోడ్పడు. కృ. తోడుపాటు, తోడ్పాటు. —పెట్టు - చేమిరిపెట్టు. —పోవు - [సరియగు.
తోడెము-తె. కొంచెము, లేశము.
తోత్త్రము-స. 1. బరిగోల. 2. మునికోల.
తోదనము-స. 1. నొప్పించుట. 2. మునికోల.
తోదు-తె. వరుసకట్టు.
తోపారము-చూ. తొపారము.
తోపకము-తె. తోముట. రూ. తోముడు.
తోమరము-స. చిల్లకోల.
తోమాలె-చూ. తోఁట మాలియ.
తోము-తె. రుద్దు.
తోయము-తె. 1. విధము. 2. తెగ. 3. తడవ. 4. పరివారము. 5. సమయము. సమా. తోయగాఁడు-విధమువాఁడు.
స. నీళ్లు. సమా. తోయజము-తామర. (ఇట్లే తోయరుహము. మొ.) —జాక్షి-తమ్మికంటి. —దము-1. నెయ్యి. 2. మబ్బు. —ధి-సము
తోయలి-చూ. తొయ్యలి. [ద్రము.
తోరణము-స. 1. మాలలున్నగునవి కట్టుటకై ఇంటివెలుపల రెండు స్తంభములునాటి యేర్పఱచిన ద్వారము. 2. ఆద్వారమున నలంకరించు మామిడాకు మున్నగువాని సరము. రూ.తోరణ.
తోరము-ప్రా. 1. (దోరము) వ్రతసూత్రము. 2. (స్థూలము) లావు. 3. బలిష్ఠము. 4.అధికము. సమా. తోరహత్తు-సమృద్ధము.
తోలు-తె. 1. పసులనునడపు. 2. చర్మము. రూ. తోలుక. సమా. —తాలుపు-శివుఁడు. —వాయిదము-ఆనద్ధము.
తోసిరాజు-తె. 1. తొలఁగఁదగినరాజు. 2. (చదరంగమున) బంటునుతోసి రాజునుకట్టుట.

తౌ

తౌ-చూ. తగు.
తౌడు-చూ. తవుడు.
తౌర్యత్రికము-స. నృత్త, గీత, వాద్యములు.
తౌలు-చూ. తగులు.
తౌల్యము-స. సామ్యము.

త్య

త్యక్తము-స. విడువఁబడినది.
త్యజనము-స. విడుపు. క్రి. త్యజించు. [2.విడుపు.
త్యాగము-స. 1. ఈవి. (వి. బాగము, తేగము)
త్యాగి-స. ఈవికాఁడు.
త్యాజ్యము-స. విడువఁదగినది.

త్ర

త్రంపి-తె. దాలి. రూ. తంపి.
త్రచ్చన-తె. 1. చిలుకుట. 2. చెక్కుట.
త్రచ్చు-తె.చిలుకు.మథించు.రూ.తరుచు.చూ.తరి.
త్రప-స. సిగ్గు.
త్రపువు-స. 1. తగరము. 2. సీసము.
త్రమ్మ్రు-తె. 1. దుమ్ముచేయు. 2. కృ. దుమ్ము.
త్రయము-స. మూఁటి సమూహము. రూ. త్రయి.
త్రయి-స. 1. త్రయము. 2. మూఁడు వేదములు. (ఋగ్యజుస్సామములు) సమా. త్రయీతనువు-సూర్యుఁడు. —ధర్మము-వేదవిహితధర్మము.
త్రయోదశము-స. పదుమూఁడవది.రూ.త్రయోదశి.
త్రయోదశి-స. 1. పదుమూఁడవది. 2. పక్షమందు పదుమూఁడవతిథి. 3. పరివాదిని.
త్రవు-తె. 1. లోఁడు, ఖననముచేయు. 2. ఖండించు. 3.పుట్టుపూర్వోత్తరములనెత్తు. 4.ప్రస్తావనకుఁదెచ్చు. రూ. త్రవ్వు,త్రవ్వటించు.సమా. త్రవుకోల-గుద్దలి. రూ. త్రవ్వుకోల.
త్రవ్వితండము-తె. అసంఖ్యము.
త్రసము-స. తిరుగునది, జంగమము. సమా. త్రసరేణువు-1. సంజ్ఞాదేవి. 2.ముప్పది పరమాణువుల కొలఁది.
త్రస్తము-స. భయపడినది.
త్రస్తరి-తె. పరిహాసము. క్రి. త్రస్తరించు.
త్రస్స-తె. వేదాధ్యయనవేళ రాలు నోటితుంపర. బ్రహ్మబిందువు.

త్రా

త్రాఁచు-తె. నాగుఁబాము.

త్రాగు-తె. పానముచేయు. రూ. త్రావు. కృ. త్రాగుడు, త్రావుడు.

త్రాడు-తె. 1. పేనినదారము, పాశము. 2. కిరణము. సమా. —త్రాలుపు-వరుణుఁడు, పాశి. క్రి. —వడు-1. కృశించు. 2. దారమగు.

త్రాణ-వి. (ద్రవిణము) బలము, సత్తువ.

త్రాణము-స. 1. కాపు, రక్షణము. 2. కావఁబడినది. రూ. త్రాతము.

త్రాత-స. కాచువాఁడు.

త్రాయమాణము-స. కావఁబడుచుండునది.

త్రావు-చూ. త్రాగు.

త్రాసము-స. భయము.

త్రాసు-చూ. తరాజు.

త్రి

త్రింశత్తు-స. ముప్పది.

త్రింశము-స. ముప్పదవది.

త్రికము-స. 1. త్రయము. 2. ముడ్డిపూస.

త్రికోణము-స. మూఁడు మొనలు కలిసిన రూపము.

త్రిక్క-చూ. తిక్క.

త్రిక్కు-తె. 1. తక్కు. 2. చిక్కు, బాధ.

త్రితయము-స. మూఁడు.

త్రిదండి-స. మనోదండము, వాగ్దండము, కర్మదండము అను మూఁడు దండములుగల సన్న్యాసి.

త్రిదశుఁడు-స. వేల్పు. (వ్యు. ముప్పదియేండ్లు వయస్సుగాఁగలవాఁడు) సమా. త్రిదశాలయము-స్వర్గము. [వేలుపు.

త్రిదివము-స. స్వర్గము. సమా. త్రిదివేశుఁడు-

త్రిదోషము-స. వాతపిత్తశ్లేష్మములు ప్రకోపించుట.

త్రిద్యుస్పృక్కు-స. మూఁడు వారములు కూడిన తిథి, అవమము. [డు. 4. యముఁడు.

త్రిధాముఁడు-స. 1. అగ్ని. 2. విష్ణువు. 3. శివుఁ

త్రిపతాకము-స. మూఁడు రేఖలుగల నొసలు.

త్రిపథగ-స. గంగ, ముత్త్రోవద్రిమ్మరి.

త్రిపది-స. ఏనుఁగుకాలి సంకెల.

త్రిపుండ్రము-నొసటనుంచుకొను విబూది మూఁడు రేఖలు. (నామము ఊర్ధ్వపుండ్రము) [తాళము.

త్రిపుట-తె. పాటలు పాడునప్పుడు వేయు నొక రీతి

త్రిప్పట-తె. తిరుగుట.

త్రిప్పరి-తె. త్రిమ్మరి.

త్రిప్పు-తె. తిరుగఁజేయు. సమా. —త్రాడు-తరిత్రాడు. రూ. త్రిప్పుడు త్రాడు.

త్రిమూర్తులు-స. బ్రహ్మవిష్ణు మహేశ్వరులు.

త్రిమ్మట-తె. 1. త్రిప్పట. 2. ఆపద.

త్రిమ్మరి-తె. ఇచ్చవచ్చినట్లు తిరుగువాఁడు, త్రిమ్మటకాఁడు. రూ. త్రిమ్మరీఁడు.

త్రిమ్మరు-తె. 1. సంచరించు. 2. చుట్టివచ్చు.

త్రియామ-స. 1. రాతిరి. 2. పసుపు. 3. యమున.

త్రిరాత్రి-స. ముట్టుది.

త్రిలోచనుఁడు-స. శివుఁడు, ముక్కంటి.

త్రివర్గము-స. 1. ధర్మార్థకామములు. 2. సత్త్వరజస్తమములు. 3. క్షయ స్థాన వృద్ధులు.

త్రివిక్రముఁడు-స. విష్ణువు. (వ్యు. మూఁడులోకములను విక్రమించి మూఁడడుగులుగా కొలిచిన

త్రివిష్టపము-స. స్వర్గము. [వాఁడు)

త్రివేణి-స. గంగ. (వ్యు. గంగ, యమున, సరస్వతి అను మూఁడునదులుగలది)

త్రిశంకువు-స. 1. హరిశ్చంద్రుని తండ్రి. (వ్యు. మూఁడు దోషములుగలవాఁడు.) 2. పిల్లి. 3. మిడుత.

త్రిశిఖము-స. 1. త్రిశూలము. 2. సిగదండ.

త్రిశూలము-స. ముమ్మొనవాలు. [గలది.)

త్రిస్రోత-స. గంగ. (వ్యు. మూఁడు ప్రవాహములు

త్రు

త్రుంగు-తె. 1. తునుఁగు. 2. నశించు. 3. చచ్చు. కృ. త్రుంగుడు. ప్రే. త్రుంచు.

త్రుంగుడు-తె. 1. నాశము. 2. ప్రళయము. క్రి. —వడు-నశించు. [చు. కృ. త్రుంపు, త్రుంపుడు.

త్రుంచు-తె. 1. తునుకలుచేయు. 2. చంపు. 3. చిం

త్రుక్కు-తె. 1. గర్వము. 2. తుక్కు.

త్రుటనము-స. తెగుట.

త్రుటితము-తెగినది.

త్రుటి-స. 1. లఘ్వక్షరపు చతుర్థభాగోచ్చారణము చేయునంతకాలము. 2. ఇంచుక.

త్రుట్టియ, త్రుట్టె-చూ. తుట్టియ.

త్రుప్పు-తె. 1. ఇనుముమీఁది మురికి. 2. అరుచి.
త్రుప్పుడు-తె. మేనిరోమము.
త్రుళ్లు-తె. 1. ఎగిరిపడు. 2. గర్వించు. కృ. 3. ఎగిరిపాటు. 4. గర్వము. సమా. —ఁబోతు-త్రుళ్లు స్వభావముగలవాఁడు. —పిండి - స్ఫోటకము కనిపించినపుడమ్మవారికి కొట్టిపెట్టెడుపిండి. క్రి. త్రుళ్లగించు-ఎగురు. కృ. త్రుళ్లగింత, త్రుళగింత, త్రుళ్లింత.

త్రె

త్రెంచు-తె. త్రెగఁజేయు. రూ. తెంచు, తెంపు, [త్రెంపు.
త్రెక్కొట్టు-తె. ఎగఁదట్టు.
త్రెక్కొను-తె. (త్రెగ+కొను) 1. చెఱచు. 2. కలఁచు. 3. చంపు. 4. మ్రింగు. 5. త్రాఁగు. కృ. త్రెక్కోలు.
త్రెగు-చూ. తెగు.
త్రెడ్డు-చూ. తెడ్డు.
త్రెవ్వన-తె. సౌందర్యము, చక్కన.
త్రెవ్వు-చూ. తెగు.
త్రెళ్లు-తె. పడు.

త్రే

త్రేఁచు-తె. ఉద్గారించు, త్రేఁపువిడుచు. రూ. త్రేనుచు, త్రేన్చు. కృ. త్రేఁపు, త్రేనుపు.
త్రేఁపు-తె. త్రేఁచుట, ఉద్గారము, రూ. త్రేనుపు.
త్రేగుడు-తె. జిగటపాఱినఎంగిలిలోనగునది. రూ. త్రేవుడు.
త్రేత-స. 1. రెండవయుగము. 2. గార్హపత్యము, దక్షిణాగ్ని, ఆహవనీయము అను మూఁడగ్నులు, త్రేతాగ్ని.
త్రేనుచు-చూ. త్రేఁచు.
త్రేనుపు-చూ. త్రేఁపు.

త్రై

త్రైగుణ్యము-స. సత్త్వరజస్తమోగుణములు.
త్రైలోక్యము-స. త్రిలోకములసమూహము.
త్రైవర్గికుఁడు-స. ధర్మార్థకామములం దిచ్ఛగల [వాఁడు.
త్రైవిద్యుఁడు-స. వేదముతెలిసినవాఁడు.

త్రొ

త్రొక్కట-తె. త్రొక్కుడు. క్రి. —పడు. కృ. —పాటు. [త్రొక్కుడు.
త్రొక్కు-తె. 1. పాదములతో నదుము. 2. కృ.
త్రొక్కుడు-తె. 1. పాదములతో నదుముట. రూ. త్రొక్కట, త్రొక్కు. 2. ఆపద. సమా. —ఁగమ్మి-కదపక్రిందిపలక. —పట్టె-1. —పై. — 2. సాలెవాఁడు నేయునపుడు కాలితో త్రొక్కు చెక్కలు. —పలక-ఱాళ్లపనివాని కాలిక్రింది పలక. క్రి. —వడు-మెదుఁగు, నలఁగు. రూ. త్రొక్కువడు.

త్రో

త్రోచు-తె. 1. పూను. 2. మీఱు. 3. త్రోయు. 4. ఉపేక్షించు. 5. చంపు. కృ. త్రోపు.
త్రోటి-స. 1. పక్షిముక్కు, చంచువు. 2. చేఁపముక్కు. [క్రి. త్రోద్రోపులాడు.
త్రోద్రోపు-తె. (త్రోపు+త్రోపు) మిక్కిలిత్రోపు.
త్రోపడు-తె. (త్రోపు+పడు) త్రోయఁబడు.
త్రోపనఁగొఱవి-తె. 1. ఉభయభ్రష్టుఁడు. 2. ఉభయ [భ్రష్టురాలు.
త్రోపరి-తె. త్రోయువాఁడు.
త్రోపాడు-తె. త్రోయు. కృ. త్రోపాటు.
త్రోపు-తె. 1. త్రోయుట. 2. నిరాకరణము. 3. నిషేధము. రూ. త్రోపుడు. క్రి. —వడు-త్రోపడు. —సేయు-నిరాకరించు.
త్రోపుడు-తె. 1. త్రోపు. 2. కొయ్యలు వదును చేయు సాధనము, చిత్రిక. క్రి. —సేయు-త్రోపుడుతో కొయ్య చదునుచేయు.
త్రోయు-తె. తొలఁగనూకు.
త్రోలు-తె. పశ్వాదులనడపు. రూ. తోలు. [వాఁడు.
త్రోవ-తె. మార్గము. సమా. త్రోవరి-దారితెలిసిన

త్ర్య

త్ర్యంబకుఁడు-స. (త్రి+అంబకుఁడు) శివుఁడు, ముక్కంటి. సమా. త్ర్యంబకసఖుఁడు - కుబేరుఁడు.

త్వ

త్వక్కు-స. 1. చర్మము. 2. చెట్టుపట్ట. 3. లవంగపుపట్ట. 4. నార. రూ. త్వచము. సమా. త్వక్సారము-వెదురు. రూ. త్వచిసారము.

త్వర-స. వేగిరపాటు. (వి. తుర,తొర) క్రి.త్వరపడు.

త్వరితము-స. 1. శీఘ్రము. 2.వడిగలది.

త్వష్ట-స. 1. విశ్వకర్మ. 2. ద్వాదశాదిత్యులలో నొకఁడు. 3. వడ్లవాఁడు.

త్వాదృశము-స. నీవంటిది.

త్విట్టు-స. 1. జిగి, కాంతి. 2. మంట. 3. వెలుఁగు. రూ. త్విష. సమా. త్విషాంపతి.సూర్యుఁడు.

త్సరువు-స. కత్తిలోనగువాని పిడి.

ద

దంగు-తె. (బియ్యములోనగునవి) మెదుఁగు.ప్రే. దంచు. కృ. దంగుడు.

దంచన-తె. పెద్దఫిరంగి. రూ. దంచనము, దెంచనము.

దంచు-తె. దంగఁజేయు, మెదిగించు. రూ. దంపు. కృ. దంపుడు.

దంట-తె. 1. జంట. 2. దిట్టతనముగలవాఁడు.3. నేర్పరి. సమా. —మోములదేవర-అగ్ని.

దంటు-తె. జొన్నలోనగువానికాఁడ.

దండ-తె. 1.సమీపము. 2.ప్రాపు. 3.వి.హారము. సమా.—కడియము-కేయూరము,—కవిలియ-ప్రాఁతలెక్కలపుస్తకపుకట్ట. —కోల-ఊఁత. —చేయి-సందిలి. —చేరు-సందిటఁగట్టుకొను తోరము. క్రి. —పడు-సమీపించు. కృ. దండపాటు.

దండనము-స. శిక్ష. క్రి. దండించు.

దండము-తె. నమస్కారము. స. 1. దుడ్డుగఱ్ఱ. 2. చతురుపాయములలో నొకటి. 3. రాజశిక్ష. 4. దండు. 5. బార. 6. హారమునందలిపేట. 7. కప్పము. 8. జత. 9. గుంపు. సమా.దండధరుఁడు-యముఁడు. —నాయకుఁడు-సేనాపతి. —నీతి-అర్థశాస్త్రము. —పాశకుఁడు-తలవరి. —యాత్ర-1. దిగ్విజయము. 2.యుద్ధమునకు వెడలుట. —లాసకము-కోలాటము. —విష్కంభము - తరికంబము. దండాహతము-మజ్జిగ.

దండసిల్లు-తె. 1. ఇఱుకుకొను. 2. అణఁగు.

దండి-తె. 1.ప్రతాపము. 2.గొప్ప. స.1. యముఁడు. 2.ద్వారపాలకుఁడు.3.దండముగలవాఁడు.

దండిక-స. 1. కిన్నెర. 2. హారమందలిపేట.

దండితుఁడు-స. దండింపఁబడినవాఁడు.

దండియ-వి. (దండిక) 1. కిన్నెర. 2. వీణె.3. వీణాదండము. 4. తంబుఱ. 5. పల్లకివెదురు. 6. త్రాసుకోల. రూ. దండె.

దండియము-తె. గుడ్డలారవేయుటకుకట్టిన వెదురు లేక దారము. 2. గరిడీసాదనలో నొకవిధము. రూ. దండెము.

దండు-వి. (దండము) 1. సేన. క్రి. దండెత్తు. 2. గుంపు.సమా. —దివియ-దీపపుసెమ్మె.—బాట-ఘంటాపథము. —లంజ-బజారి.

దండుగ-వి. (దండము) 1. రాజు ధనవంతుని బలాత్కారముచేవి పుచ్చుకొనుద్రవ్యము. 2. అధికారి అపరాధివలనఁగొనెడు డబ్బు. 3. నష్టము. రూ. దండుగు, దండువ, దండువు.

దండోరా-హిం. చాటింపు. రూ. తంబోరా.

దండ్యుఁడు-స. దండింపఁదగినవాఁడు.

దంతము-స. 1. పల్లు. 2. కోఱ. సమా. దంతధావనము-పలుతోముట.దంతావళము-ఏనుఁగు.

దంతి-స. 1. ఏనుఁగు. 2. కోఱపండ్లవాఁడు.

దంతియ-తె. మిద్దెటింటికి అడ్డముగావేసెడుపట్టె. రూ. దంతె.

దంతురము-స. ప్రక్కలణఁగి నడుముపొడవైనది.

దంతురుఁడు-స. మిట్టపండ్లవాఁడు.

దంత్యము-స. దంతమునందు పుట్టినది.

దందడి-తె. తఱచు. క్రి.దందడించు-తఱచగు.—వెట్టు-రాయిడిచేయు.

దందన-వి. (దంధనము) మాయ. సమా. —కాఁడు,—కత్తె.

దందశూకము-స. పాము. (వ్యు.కుత్సితముగఁ గఱచునది.)

దంధనము-స. శాశ్వతముకానిది.

దంపతులు-స. ఆలుమగలు. రూ. జంపతులు.

దంపు-చూ. దంచు. కృ. దంపుడు.

దంభము-స. 1. కపటము. 2. తప్పు.

దంభోళి-స. వజ్రాయుధము, ఱాతివాలు. (వ్యు.

శత్రువులను దుఃఖపెట్టునది,)
దంశనము-స. 1.కాటు. 2.పల్లు. రూ.దంసనము.
దంశము-స. 1. అడవియీఁగ. 2. కాటు.
దంశిక-స. పట్టుకాఱు.
దంష్ట్ర-స. కోఱ. సమా. దంష్ట్రాయుధము-పంది.
దంష్ట్రి-స. పంది. (దంష్ట్రలు కలది)
దక్కనము-వి.(దక్షిణము)వలదెస.సమా. దక్కినపురాయఁడు-యముఁడు.
దక్కు-తె. 1. అనుభవయోగ్యమగు.2.కృ. అనుభవయోగ్యము.
దక్కొను-తె.(దక్కు+కొను) స్వతంత్రుఁడగు. కృ. దక్కోలు.
దక్షాయ్యము-స. గ్రద్ద.
దక్షిణ-స. 1. కుడిదిక్కు. రూ. దక్షిణము.సమా. దక్షిణాపథము-వింధ్యమొదలు సేతువఱకుఁగల దేశము.
దక్షిణుఁడు-స. 1. అనేకనాయికలయందు సమముగా వర్తించువాఁడు. 2. చక్కనైనమనను కలవాఁడు. 3.దాక్షిణ్యముకలవాఁడు. 4.నేర్పరి.
దగ-వి. (దాహము) 1. తాపము. 2. దప్పి.
దగర-చూ. డగర.
దగరము-తె. కీడు. రూ. డగరము.
దగ్గఱ-చూ. డగ్గఱ.
దగ్గఱు-తె. సమీపించు. రూ.డగ్గఱు.
దగ్గు-తె. 1. కాసముచేయు. 2.కృ. కాసము.రూ. డగ్గు. దగ్గుత్తిక-గద్గదస్వరము. రూ. డగ్గుత్తిక.
దగ్ధము-స. కాల్పఁబడినది.
దచ్చవుక-తె. (దంటు+చవుకము) ఎనిమిది. రూ. దచ్చి. సమా. దచ్చికాళ్లమెకము - శరభము, అష్టాపదము.
దట్టన-తె. అదలుపు. [రూ. దడము.
దట్టము-తె. 1. పావడ. 2. తఱచు. 3. విరళము.
దట్టించు-తె. 1. అదలుచు. 2. దట్టీకట్టు.
దట్టీ-వి. (ధట్టము) కాసె.
దట్టుఁడు-వి. (ధృష్టుఁడు) దిట్టతనము కలవాఁడు.
దడ-తె. వణఁకు.
దడబడ-తె. ఆటోపము. [1. సేన. 2. గుంపు.
దడము-తె. దట్టము. రూ. దళము.వి.(దండము)-
దడి-తె. తడక.
దడిగ-తె. కేడెము.
దడిబము-వి. (తలిమము) పఱపు. రూ.దడిమము.
దడియ-తె. కొండచేరువనేల, ఉపత్యక.
దడియము-తె. రెండు వీసెలయెత్తు. రూ. దడెము,
దడియ-తె. వణఁకు. [దడ్డియము.
దణా-వి. (దళము) సేన.
దణాయఁడు-వి. (దళనాయకుఁడు) సేనాపతి.
దణీ-వి. (ధని) ప్రభువు.
దత్తకుఁడు-స. దత్తపుత్త్రుఁడు. [కొన్నకొడుకు)
దత్తము-స. ఇయ్యఁబడినది. (దత్తుఁడు-దత్తతీసి
దత్తు-వి. (దత్తము) స్వీకారము.
దద్దడము-తె. బోడిమిద్దె. రూ. దద్దళము.
దద్దఱిల్లు-తె. తబ్బిబ్బుపడు. రూ. దద్దఱు, దద్దిరు.
దద్దు-వి. (దద్రువు) చిన్నవాఁపు. రూ, దద్దురు.
దద్రువు-స. ——పై.——
దధి-స. పెరుగు.
దనియాలు-వి. (ధాన్యాకము) కొత్తిమిరి విత్తులు.
దనియు-తె. సంగమించు. కృ. దనివు.
దనుక-తె. వఱకు. రూ. దాఁక.
దనుకు-తె. 1. తాఁకు. 2. పొందు. రూ. దన్కు.
దనుజుఁడు-స. తొలివేల్పు. (వ్యు. దనువునందు పుట్టుకఁగొన్నవాఁడు, దానవుఁడు).
దప్పము-తె. దట్టము.
దప్పళము-తె. పలుచగాఁజేసిన కూర.
దప్పి-తె. 1. నీరువట్టు. 2. శ్రమము. రూ.దప్పి, దప్పిక.
దబాయించు-హిం. 1. అదుము. 2. అదలించు.
దబ్బ-తె.1.ఒకతెగ నారింజ.2.వి.దర్భ. 3.వెదురుబద్ద. సమా. —కాఁడు-మేదరి.
దబ్బడము-తె. మూకుడు. రూ.దబ్బుడు,దిబ్బడము. క్రి. దబ్బడించు.
దబ్బనము-తె. గోనెలుకుట్టెడు పెద్దసూది.
దబ్బఱ-తె. 1. బొంకు. 2. మోసము. 3. విపత్తు. 4. తప్పు. రూ. దబ్బఱ. సమా. —కాఁడు.
దబ్బాటు-చూ. డబ్బాటు. [—కత్తె.
దబ్బు-తె. 1. వచించు. 2. కృ. మాట.
దబ్బున-తె. శీఘ్రముగా.

దబ్బర-తె. గిన్నె. రూ. డబ్బర.
దభ్రము-స. సన్నము.
దమనము-స. 1. అణఁచుట. 2. దవనము.
దమము-స. 1. క్లేశము నోర్చుగుణము. 2. ఇంద్రియనిగ్రహము. 3. అణఁచుట. 4. అదును. క్రి. దమించు.
దమ్మఁడు-వి. (ధర్మఁడు) కపటము లేనివాఁడు.
దమ్మము-వి. ధర్మము.
దమ్మిడి-హిం. చిన్న రాగినాణెము.
దమ్ము-వి. (దమము) అదును. సమా. దంపకట్టు, —నాఁగలి-అదును మడక.
దయ-స. కనికరము. క్రి. దయచేయు - 1. కరుణించు. 2. విచ్చేయు. 3. ఇచ్చు.
దయాళువు-స. కనికరము కలవాఁడు.
దయిత-స. 1. ప్రియురాలు. 2. ఆఁడుది. (పుం. దయితుఁడు.)
దయ్యము-వి. (దైవము) 1. దేవుఁడు. 2. దేవత. 3. విధి. 4. పిశాచము.
దయ్యు-చూ. డయ్యు. కృ. దప్పి, డప్పి.
దర-వి. (ధర) వెల.
దరణము-తె. ఎనిమిది డబ్బుల నాణెము.
దరము-స. 1. భయము. 2. శంఖము. 3. ఇంచుక. సమా. దరహాసము-చిఱునవ్వు. [స. గుహ.
దరి-వి. (తీరము) 1. గట్టు. 2. మేర. 3. సమీపము.
దరికొను-తె. కాలు, మండు.
దరిద్రుఁడు-స. బీదవాఁడు.
దరిబేసి-హిం. దీనుఁడు. [యిచ్చు.
దరిసించు-వి. (దర్శించు) 1. చూచు. 2. కానుకయిచ్చు.
దరిసెనము-వి. (దర్శనము) పెద్దలఁజూడఁబోవునపుడు కొనిపోవు కానుక.
దర్జీ-హిం. కుట్టుపనివాఁడు.
దరువు-తె. 1. పాట. 2. వి. (ధృవము) తాళము.
దర్దురము-స. 1. కప్ప. 2. ఇంచుకవంగినది.
దర్పకుఁడు-స. మదనుఁడు. (వ్యు. దర్పింపఁజేయువాఁడు.)
దర్పణము-స. అద్దము.
దర్పము-స. 1. గర్వము. 2. కస్తూరి. క్రి. దర్పించు.
దర్బారు-హిం. కొలువుకూటము.
దర్భ-స. కుశము. (వి. దబ్బ.)
దర్వి-స. 1. గరిఁటె. 2. పాముపడగ. 3. అటక. సమా. దర్వీకరము-పాము. [వాఁడు.
దర్శకుఁడు స. 1. ద్వారపాలకుఁడు, 2. చూచువాఁడు.
దర్శనము-స. 1. చూపు. 2. కన్ను. 3. అద్దము. 4. తెలివి. క్రి. దర్శించు.
దర్శనీయము-స. చూడఁదగినది.
దర్శము-స. అమావాస్య.
దలాలి-హిం. తఱుగరి.
దలిమము-చూ. దడిమము.
దల్లు-చూ. జల్లు.
దవ-తె. దుమ్ము.
దవంత్రి-తె. అగడ్త.
దవనము-వి. (దమనము) వాసనగల ఒక మొక్క.
దవము-స. 1. కార్చిచ్చు. 2. అడవి. రూ. దావము.
దవీయము-స. మిక్కిలి దవ్వైనది.
దవ్వ-తె. ప్రానినదిమి మెత్తని భాగము.
దవ్వు-తె. దూరము.
దశ-స. 1. అవస్థ. 2. వత్తి. 3. బద్దె.
దశకము-స. పది.
దశనము-స. 1. కవచము. 2. కఱచుట. 3. పల్లు.
దశమి-స. 1. పక్షమున పదవతిథి. 2. పదియవది.
దశాహము-స. మృతినొందినవానికి పదవనాఁడు చేయు శ్రాద్ధము.
దష్టము-స. కఱవఁబడినది.
దసరా-వి. (దశరాత్రము) ఆశ్వయుజమాసమున చేయు ఉత్సవము, నవరాత్రము.
దసిలి-తె. 1. వదులు. 2. ఒకతెగపట్టు. రూ. దసిలీ.
దసువంది-తె. గ్రుద్దులాటకు జెట్టీలను గూర్చువాఁడు.
దస్తరము-హిం. కాకితములమూట. రూ. దప్తరము.
దస్తావేజు-హిం. పత్రము.
దస్తు-హిం. పోగుచేసిన సొమ్ము.
దస్తూరి-హిం. వ్రాఁత.
దస్యుఁడు-స. 1. దొంగ. 2. శత్రువు.
దస్రులు-స. అశ్వినీదేవతలు.
దహనము-స. కాల్చుట. క్రి. దహించు.
దహనుఁడు-స. అగ్ని.
దళనము-స. 1. ఖండించుట. 2. చీల్చుట.
దళము-తె. 1. అధికము. 2. తఱచు. 3. దట్టము. రూ.

దడము. క్రి.దళకొను,దళగించు, దళముకొను.
స-1. ఆకు. 2. దండు. 3. భాగము.
దళవాయి-తె. (దళము+వాయి) 1. సేనాధిపతి.
2. సుంకరికి సహాయుఁడైన యుద్యోగి.
దళసరి-తె. 1. మందము. 2. ఘనత.
దళితము-స. 1. ఖండింపఁబడినది. 2. ఛేదింపఁబడినది. 3. వికసించినది.

దా

దా-చూ. డా. సమా. దాకన్ను-ఎడమకన్ను.దాపల-ఎడమప్రక్క. క్రి. దాపలించు.
దాంతి-స. తపఃక్లేశము నోర్చుగుణము.
దాంపత్యము-స. దంపతి భావము.
దాంభికుఁడు-స. దంభముగలవాఁడు.
దాఁక-చూ. దనుక.
దాఁకొను-తె. దాఁగుకొను. రూ. డాఁకొను.
దాఁగర-తె. ఎండుపుఁడట్టు.
దాఁగు-తె. మఱుఁగుపడు. రూ. డాఁగు. ప్రే.దాఁగురించు,డాఁగురించు,దాఁచు,డాఁచు,దాఁపు,డాఁపు.
దాఁటు-తె. 1. లంఘించు. 2. తరించు. 3. ఉల్లంఘించు. కృ. 4. లంఘనము.
దాఁటుకట్టు-తె. గుంపుగూడు.
దాఁపన-తె. దాఁచుట. రూ. దాఁపుడు.
దాఁపరము-తె. దొంగిలించుట. క్రి. దాఁపరించు. సమా. దాఁపరీఁడు - దొంగ. దాఁపటీకము -
దాఁపు-తె. దాఁచు. చూ. దాఁగు. [గోపనము.
దాఁపురము-తె. 1. మఱుఁగుపుచ్చుట, గోపనము.
2. దాఁచినసొమ్ము. [2. వి. ద్రాక్ష.
దాక-తె. 1. వెడలుపు నోరుగల అటికపాత్ర.
దాకలి-తె. (దాయి+కలు) లోహముకాఁచి సాఁగఁగొట్టుటకుక్రింద ఊఁతగానుంచుకొను ఇనుపదిమ్మె, నిఘాతిక. రూ. డాకలి, దాగలి.
దాకల్లు-తె. (దాపు+కల్లు) బండిచక్రపు కట్టు, నేమి. రూ. డాకల్లు. [డాకొను.
దాకొను-తె. (దాపు+కొను) సమీపించు. రూ.
దాక్షాయణి-స. 1. పార్వతి. 2.రోహిణీనక్షత్రము.
దాక్షిణ్యము-స. మొగమోటము.
దాగలి-చూ. దాకలి.
దాడి-వి. (ధాటి) దండెత్తుట. సమా. —కాఁడు-
వేగు.హిం.గడ్డము.[దానిమ్మ,దాడిమ్మ,దాళిమ్మ.
దాడినిమ్మ-వి. (దాడిమము) ఒక ఫలవృక్షము.రూ.
దాడిమము-స. —పై.—
దాత-స. ఇచ్చువాఁడు.
దాత్రము-స. కొడవలి.
దాదాపు-తె. (దాపు+దాపు) మిక్కిలి సమీపము.
దాది-వి. (ధాత్రి) పాలిచ్చి పెంచుతల్లి. రూ. దాదిలి.
దాదుంగ-తె. (దాయి+దుంగ) చెక్కెడుమ్రానికి ఊఁతగానుంచుకొనుదుంప, ఉద్ఘనము.
దానము-స. 1. ఈవి. 2. ఏనుఁగు కపోలమదము.
3. చతురుపాయములలో నొకటి.
దానవుఁడు-స. దనుజుఁడు. [చు, దాపురించు.
దాపరము-తె. ప్రాప్తి. రూ. దాపురము. క్రి.దాపరించు
దాపు-తె. 1. సమీపము. 2.భయము. క్రి.దాపించు.
దామని-స. దామెనత్రాడు. [దరుఁడు-కృష్ణుఁడు.
దామము-స. 1.పలుపు. 2.హారము. సమా. దామో
దామర-తె. ఉరిత్రాడు. [త్రాడు.
దామెన-వి. (దామని) పెక్కుపలుపులుగల నిడివి
దాయ-వి. (దాయాదుఁడు) 1. జ్ఞాతి. 2. శత్రువు.
దాయము-తె. 1.పాచికలలో ఒకటి. 2.గవ్వలాట.
3. అపద. స. పంచుకొనఁదగిన తండ్రిసొత్తు.
దాయాదుఁడు-స. 1. జ్ఞాతి. 2. పుత్త్రుఁడు.
దాయి-తె. దాకలి. స. ఇచ్చువాఁడు.
దాయు-తె. సమీపించు.రూ.డాయు.కృ. డాపు,దాపు.
దార-వి. (ధార) 1. నీటిచాలు. 2. దానము. 3.
క్రమము. స. భార్య. [3. చీల్చువాఁడు.
దారకుఁడు-స. 1. బాలకుఁడు. 2. కృష్ణునిసారథి.
దారణ-వి. (ధర) వెల. రూ. దర.
దారణము-స. చీల్చుట.
దారబందము-వి. ద్వారబంధము.
దారము-తె. పేనినత్రాడు. [ధరించువాఁడు.
దారి-వి. 1. (ద్వారము) మార్గము. 2. (ధారి)
దారించు-స. చీల్చు.
దారితము-స. చీల్పఁబడినది.
దారిద్ర్యము-స. బీదతనము.
దారుణము-స. భయంకరము.
దారున-తె. తటాలున.

దారువు-స. 1. కొయ్య. 2. ఇత్తడి.

దార్ఢ్యము-స. దిటవు.

దాలి-తె. పిడకలప్రోగు.

దావంతము-తె. దుఃఖము.

దావము-చూ. దవము.

దావరి-తె. వీరుఁడు. రూ. దావరీఁడు.

దావా-హిం. వ్యాజ్యము.

దాశార్హుఁడు-స. కృష్ణుఁడు. (వ్యు. దశార్హుని సంతతి [వాఁడు)

దాసరి-వి. (దాసు+అరి) 1. విష్ణుసేవకుఁడగు శూద్రుఁడు. రూ. దాహరి. సమా. దాసరయ్య. తాఁబేలు. రూ. దాసరిగాఁడు. దాసరిపాము-నెత్తి పై మూఁడుచాఱలుగల ఒక తెగ పెద్దపాము.

దాసి-స. వెలకుఁగొన్న పనికత్తె.

దాసుఁడు-స. 1. వెలకుఁగొన్నపనివాఁడు. 2. భక్తుఁ[డు.

దాసేయుఁడు-స. 1. పనివాఁడు. 2. దాసికిఁబుట్టిన వాఁడు. రూ. దాసేరుఁడు.

దాహము-స. 1. కాల్చుట. 2. దప్పి.

దాళా-(మహారాష్ట్ర) సమానము.

దాళిమ్మ-చూ. దాడినిమ్మ.

దాళు-తె. వర్ణలేశము.

దాళువ-వి. (తాలువు) దౌడ.

దాళువా-తె. నీరాధారమునపండెడుపంట.

ది

దించు-తె. దిగఁజేయు. రూ. దింపు, దిగుచు. కృ. దింపుడు.

దిండు-తె. 1. తలగడ. 2. పొడవుగా గుండ్రముగా చెక్కినద్రాను. 3. దట్టీ. రూ. ద్రిండు.

దింపు-తె. 1. దించు. 2. వ్రేలుట.

దింపుడు-తె. దించుట. సమా. —కళ్లము. మధ్యమార్గమున పీనుఁగునుదించుచోటు.

దిక్కుమొగములు-తె. భయముచేదిక్కునకొకరుగా పాఱినవారు. రూ. దిక్కుమొగములు.

దిక్కు-స. 1. శరణము. 2. దిశ. సమా. దిగంబరుఁడు. 1. శివుఁడు. 2. నగ్నుఁడు. దిగ్భ్రమము. దిక్కులతబ్బిబ్బు.

దిగు-తె. 1. క్రిందికివచ్చు. 2. దిగుమతియగు. 3. విఱియు. రూ. దిగ్గు, డిగు, డిగ్గు. ప్రే. దిగుచు, దించు. కృ. దిగువ. క్రి. దిగఁదీయు-దృష్టిదోషముపోవ చుట్టివేయు. —ఁదుడుచు-పై. —కృ. దిగఁదుడుపు. —ఁదోయు-1. దిగు. 2. విడుచు. —ఁబడు-1. అడఁగు. 2. దిగు. 3. జాఱు. —నాడు, —విడుచు-విడుచు. దిగసన-దిగువగా. దిగుడు-1. ఆనతము. 2. తక్కువ. రూ. దిగ్గుడు. దిగుచు-దించు. దిగుదల-క్రిందిభాగము. —మతి-సరకులుదిగుట. దిగువ-క్రిందు. దిగువాయి-తక్కువ. —వాఱు-1. క్రిందికిపడు. 2. కాఱు.

దిగులు-తె. గుండెయదరు. క్రి. —పడు-అదరు. కృ. దిగులుపాటు.

దిగ్గన-తె. తటాలున. రూ. దిగ్గున.

దిగ్గియ-చూ. డిగియ.

దిగ్గురను-తె. గుండెగుభీలుమను.

దిగ్ధము-స. పూయఁబడినది.

దిచ్చరి-వి. (దుశ్చారిణి) వ్యభిచారిణి.

దిచ్చుమొగము-తె. అదృశ్యము.

దిట-వి. (దృఢము) 1. సత్తువ, శక్తి. 2. ధైర్యము. రూ. దిటము, దిటవు.

దిట్ట-వి. 1. (దృఢము) శక్తి. 2. (ధృష్టుఁడు) దార్ఢ్యముగలవాఁడు. 3. ధైర్యముగలవాఁడు. 4. నేర్పరి. రూ. దిట్టఁడు.

దిట్టము-వి. (దృఢము) 1. నిర్ణయము. 2. మిత[ము.

దిడ్డి-తె. పెద్దవాకిలి ప్రక్కనుండు చిన్నవాకిలి.

దిద్దు-తె. 1. శిక్షించు. 2. సవరించు. కృ. దిద్దుడు, దిద్దుగడ, దిద్దుపాటు, దిద్దుబడి.

దిదృక్ష-స. చూడనిచ్ఛ. (పుం. దిదృక్షువు.)

దిధిషువు-స. 1. మాఱుమనువుది. 2. మాఱుమనువుదానిమగఁడు.

దినము-స. 1. పగలు. 2. రేయింబవలుచేరినది. సమా. —దినకరుఁడు-సూర్యుఁడు. —బత్తెము-ప్రతిదినమిచ్చుబత్తెము. (ఇది మిశ్రసమాసము) —వెచ్చము. ప్రతిదినమగు కర్చు. (,,)

దినారి-వి. (దీనారము) ఒక బంగారునాణెము.

దినుసు-హిం. 1. వస్తువు. 2. ప్రకారము. రూ. [దినుసు.

దిబ్బ-తె. 1. ఎత్తైననేల. 2. కుప్ప.

దిబ్బడము-తె. మూకుడు. రూ. దబ్బడము.

దిబ్బెము-వి. దీపము.
దిమాకు-హిం. గర్వము.
దిమ్మ-తె. 1. కుప్ప. 2. దిమ్ము. [రూ.దిమ్మెస.
దిమ్మిస-తె. నేలనణఁచి చదునుసేయు సాధనము.
దిమ్ము-తె. 1. సమూహము. 2. భ్రమము. 3. మత్తు. సమా. దిమ్మరి-1. భ్రమకలవాఁడు,—కలది, 2. మత్తుకలవాఁడు—కలది. రూ. దిమ్మరీఁడు. క్రి. దిమ్ముపట్టు-1. భ్రమగొను. 2. మత్తుగొను.
దిమ్మె-తె. 1. తామరలోనిదుద్దు. 2. కొయ్యబిరడ. 3. రాళ్లమున్నగువానితో నేర్పఱచినచిన్నమిట్ట. 4. లావుపొడవుగల కొయ్య. [సము.
దిరిసెనము-వి. (శిరీషము) బాగిచెట్టు. రూ. దిరి
దివటీ-వి. (దీపయష్టి) ఇనుపసలాకునకుఁగాని కట్టెకుఁగాని గుడ్డలుచుట్టి ముట్టించుదీపము. రూ. దివ్వటీ.
దివము-స. 1. ఆకాశము. 2. స్వర్గము. 3. పగలు. సమా. దివాకరుఁడు-సూర్యుఁడు. దివాంధము, దివాభీతము-గుడ్లగూబ. దివాభీతుఁడు-దొంగ. దివస్పతి-ఇంద్రుఁడు. దివౌకసము-పక్షి. రూ. దివేకసము. దివౌకసుఁడు-వేలుపు. రూ. దివోకసుఁడు.
దివసము-స. పగలు.
దివాణము-వి. (దేవాయనము) కొలువుకూటము.
దివాను-హిం. మంత్రి.
దివి-స. 1. ఆకాశము. 2. స్వర్గము. సమా. —జుఁడు-దేవత. —షదుఁడు—పై.—
దివియ-వి. 1. దీపము. 2. దివ్వటీ. రూ. దివె, దివ్వ, దివ్వియ, దివ్వె, దీవియ, దీవె, సమా. —కంబము-దీపస్తంభము. రూ. దీవెకంబము. —కోల-దివ్వటీ. ఇట్లే తక్కిన రూపముల నన్నింటి నూహించుకొనునది. —నుడి-దీపపుగూడు.
దివ్యము-స. 1. దివియందుఁబుట్టినది. 2. ఒప్పైనది. సమా. దివ్యచక్షువు-1. జ్ఞానదృష్టిగలవాఁడు. 2. గ్రుడ్డివాఁడు. 3. మంచికన్నులు కలవాఁడు.
దిశ-స. దిక్కు, (వి. దెస)
దిష్టము-స. 1. భాగ్యము. 2. సమయము.
దిష్టాంతము-స. చావు. (వ్యు. జీవితకాలము యొక్క అంతము.)
దిసంతు-తె. నింద. క్రి.—కొట్టు,—అడుచు.
దిసమొల-తె. నగ్నత్వము. రూ. దిస్సమొల. సమా. —వాఁడు-దిగంబరుఁడు. —వేలుపు-1. శివుఁడు. 2. కాలభైరవుఁడు.

దీ

దీ-చూ. డీ.
దీకు-చూ. డీకు.
దీకొను-తె. 1. తలతోపొడుచు. 2. ఎదిరించు. 3. కవియు. చూ. డీకొను. కృ. దీకోలు.
దీక్ష-స. యజ్ఞాదులందు ఆరంభమున అనుష్ఠించు ఆచారనియమము. క్రి. దీక్షించు.
దీక్షితుఁడు-స. యజ్ఞదీక్షవహించినవాఁడు.
దీటు-తె. 1. సరిచేయు. రూ. దీటుకట్టు. 2. సమానము.
దీటుకొను-తె. 1. నిండుకొను. 2. సవరించు. 3. సరిపోలు.
దీదివి-స. 1. అన్నము. 2. బృహస్పతి.
దీధితి-స. కిరణము.
దీనారము-స. బంగరు నాణెము.
దీనుఁడు-స. 1. ఖిన్నుఁడు. 2. దరిద్రుఁడు. (స్త్రీ. దీన. నపుం. దీనము.)
దీపకము-స. 1. ఓమము. 2. దీపము. 3. దీమము.
దీపము-స. 1. వెలుతురుకైయుంచు లాంతరు. మొ. రూ. దీపిక. (వి. దివ్వె) సమా. దీపవల్లి-దీపపువత్తి. —వృక్షము-దీపస్తంభము. —స్తంభము - దీపముంచుట కమర్చిన నిడుపుకఱ్ఱ. దీపావళి - నరకచతుర్దశము ఱునాఁడు వచ్చు పం [డుగ.
దీప్తము-స. 1. వెలిగినది. 2. కాలినది.
దీప్తి-స. కాంతి.
దీమము-వి. (దీపకము) వేఁటాడుటకై వేఁటకాఁడు పెంచుపక్షి, మృగము. మొ. రూ. దీము.
దీమసము-తె. 1. ధైర్యము. 2. ఉపాయము. రూ. ధీవసము.
దీర్ఘము-స. నిడుద. సమా. దీర్ఘదర్శి-1. విద్వాంసుఁడు. 2. దూరపు యోచన కలవాఁడు. —నిద్ర-చావు. —పృష్ఠము-పాము. —సూత్రుఁడు-ఆలసించి పనిచేయువాఁడు. దీర్ఘాయు

వు-*1*. కాకి. *2*. పెక్కిండ్లు బ్రదుకువాఁడు.
దీర్ఘిక-స. నడబావి. (వి. దిగియ)
దీర్ఘము-స. *1*. చీల్పఁబడినది. *2*. భయపడినది.
దీలు-తె. డిల్లపడు. చూ. దీలు.
దీవన-తె. ఆశీర్వాదము. రూ. దీవెన. క్రి. దీవించు. సమా. —బ్రాలు-అక్షతము.
దీవసము-చూ. దీమసము.
దీవి-వి. (ద్వీపము) నీటినడిమిభూభాగము.
దీవియ, దీవె-చూ. దివియ.
దీవెన-చూ. దీవన.
దీవెనకోలు-తె. నమస్కారము.

దు

దుంక-తె. రంధ్రము, చిల్లి. రూ. దుంకము.
దుఁగ-తె. బ్రానిమొద్దు.
దుండగము-తె. *1*. దౌష్ట్యము. *2*. కీడు. రూ.దుండటికము.
దుండగీఁడు-తె. దుష్టుఁడు.
దుండి-తె. దొరసాని.
దుండుబలి-తె. సోమరి.
దుంత-తె. దున్న. సమా. —రౌతు-యముఁడు.
దుందుభి-స. *1*. పాచికయందలి ఇత్తిగ. *2*. భేరి. *3*. ఏఁబదియాఱవ సంవత్సరము.
దుందుము-తె. చక్రాకారపు దివ్వటీ.
దుందుబు-చూ. జుంజుబు.
దుంప-తె.గెనసులోనగువానిగడ్డ.*2*.నాఁగేటిగొడగ.
దుఃఖము-స. *1*. బాధ. *2*. చింత. క్రి. దుఃఖించు, దుఃఖపడు.
దుకాణము-హిం. అంగడి.
దుకూలము-స. *1*. తెల్లవస్త్రము. *2*. సన్నవస్త్రము.
దుక్కి-తె. దున్నుట.సమా. దుక్కిటెద్దు-దున్నుటకుపయోగపడుఎద్దు. —వాలు-. నాఁగలి. —తాలుపు-బలరాముఁడు.
దుగ-వి. (ద్వికము) రెండు. రూ. దువ. సమా. —మొగములపులుఁగు- గండభేరుండము. —వేలుపు-అగ్ని. దుగ్గాని-(దుగ + కాని) రెండు దమ్మిడీలు.
దుగినుఁడు-వి.(ద్రుహిణుఁడు) బ్రహ్మ.
దుగుణము-వి. (ద్విగుణము) *1*. రెండు. *2*.రెండంతలు.
దుగులము-తె. వరహాలో పదునాఱవభాగము.
దుగ్గ-వి. (దుర్గ) *1*. కాళి. *2*.పార్వతి. రూ.దుగ్గి.
దుగ్గు-*1*. నలిచినపొడి.
దుగ్ధము-స. *1*. పాలు.*2*.పిదుకఁబడినది.
దుడుకు-తె. *1*. దౌష్ట్యము. *2*.ఉద్ధతి. (పుం.దుడుకఁడు)
దుడ్డు-తె. *1*. మోదు. *2*. డబ్బు. *3*. లావుకఱ్ఱ. *4*. గద. రూ. ద్రుడ్డు. సమా. —గఱ్ఱ.-లావుకఱ్ఱ, దండము.
దుద్దె-తె. బాలకుఁడు. *2*. ధూర్తుఁడు, ధూర్తురాలు.
దుత్త-తె. చిన్నకడవ.
దుత్తాయి-తె. కుయిచ అరచట్ట.
దుత్తూరము-తె. కపటము. స. ఉమ్మెత్త.
దుద్దు-తె. *1*. తామరలోనిదిమ్మె. *2*. ఒగతెగచెవికమ్మ. *3*. తాటాకుచుట్ట.
దుద్దెక్కు-తె. అతిశయించు.
దును-చూ. దున్ను.
దునుకు-తె. బాధ.
దునెదారి-వి. (ద్రుణధారి) *1*. కత్తిదాల్చినశూరుఁడు. *2*. శూరుఁడు. రూ. దునేదారి.
దున్న-తె. మహిషము. రూ. దున్నపోతు.
దున్ను-తె. దుక్కిచేయు.
దుప్పటము-తె. వెలగలసన్ననివస్త్రము. రూ. దువ్వటము.
దుప్పటి-వి. (ద్విపటి) కప్పుకొనువస్త్రము, నిచోళము. రూ. దుప్పటీ.
దుప్పి-తె. పొడలుగల అడవిమృగము,చమూరువు.
దుబాసి-హిం. భాషాంతరముచేయువాఁడు,ద్విభాషి.
దుబ్బు-తె. గడ్డిలోనగువానిగంట, తృణస్తంబము.
దుమగతికేతు-వి. (ధూమకేతువు) అరిష్టసూచకమగు తోఁకచుక్క.
దుమదుమ-తె. మిక్కిలి తడి.
దుమారము-తె. దుమ్ము.
దుమాలు-తె. సమూలము.
దుము-చూ. దుమ్ము.
దుముకు-తె. *1*. ఉఱుకు. *2*.గంతువేయు. *3*.కృ. గంతు. రూ. దూఁకు.
దుముదారు-హిం. దండు.
దుమ్ము-తె. ధూళి. రూ. దుము, దుమారము.
దుమ్ములగొండి-తె. కొర్నవగండు.
దుయ్యు-చూ. దూయు.
దుర్-స. చెడుగు అనునర్థమిచ్చు ఉపసర్గ. సమా.

దురంతము-1. అంతములేనిది. 2. కడపట చెడుగగునది. దురతిక్రమము - అతిక్రమింపఁ గూడనిది. దురత్యయము - చేటులేనిది. దురదృష్టము-దౌర్భాగ్యము. దురధ్వము-చెడుత్రోవ. దురాకృతము-అకృత్యము. దురాచారము-చెడు నడవడి. దురాత్ముఁడు-చెడుమనస్సుకలవాఁడు. దురాపము-పొందఁగూడనిది. దురాలాపము - చెడుమాట. దురాలోకము - చూడఁగూడనిది. దురాశ-వ్యర్థమైన ఆస. దురాసదము-పొందఁ గూడనిది. దుర్గంధము-చెడువాసన. దుర్గము - కోట. దుర్గతి-1. నరకము. 2. బీదతనము. దుర్గమము-పోఁగూడనిది. దుర్ఘటము - ఘటింపనిది. దుర్జనుఁడు - దుష్టుఁడు. దుర్జయుఁడు - జయింపఁగూడనివాఁడు. దుర్జాతి - దుర్జనుఁడు. దుర్జ్ఞేయము-ఎఱుఁగరానిది. దుర్దాంతము - అడఁపఁగూడనిది. దుర్దినము - 1. చెడుగుకలిగిన దినము. 2. మబ్బుక్రమ్మినదినము. దుర్ధర్షుఁడు-తిరస్కరింపఁదగనివాఁడు. దుర్నయము - అన్యాయము, దుర్నీతి. దుర్నిరీక్ష్యము - చూడరానిది. దుర్బలుఁడు-బలహీనుఁడు. దుర్భరము-భరింపఁ గూడనిది. దుర్భిక్షము-కఱవు. దుర్మతి-1. చెడు బుద్ధికలవాఁడు. 2. ముప్పదవ సంవత్సరము. దుర్మరణము-చెడుచావు. దుర్ముఖి-ఏఁబదియైదవ సంవత్సరము. దుర్వహము-వహింపఁగూడనిది. దుర్వినీతుఁడు-వినయము లేనివాఁడు.

దురద-తె. 1. జిల. 2. కనరు.
దురదుర-వి. (త్వర) శీఘ్రముగా.
దురపిల్లు-తె. 1. శోకించు. 2. తపించు. 3. కలఁగు.
దురము-వి. 1. (ఉదరము) యుద్ధము. 2. (త్వర) [శీఘ్రము.
దురా-తె. ఆజ్ఞ. రూ. దురాయి.
దురాడము-తె. ఒఱగుదిండు.
దురితము-స. పాపము.
దురుసు-తె. 1. కాఠిన్యము. 2. శీఘ్రము.
దురోదరము-స. 1. జూదము. 2. పందెము. (వ్యు. దుష్టమైన యుదరముకలది.) (పుం. దురో [దరుఁడు.)
దుర్గ-స. పార్వతి. రూ. దుర్గి.
దుర్గము-స. కోట. (వ్యు. పోఁగూడనిది.)

దుర్బిణి-హిం. దూరవస్తు దర్శనయంత్రము.
దులదుల-తె. వేగిరపాటు.
దులుపు-తె. 1. (ప్రక్కలనంటుకొన్న వానిని) [రాల్చు. 2. విదిలించు.
దువ-చూ. దుగ. సమా. దువ్వలువ-1. దుప్పటి. 2. కట్టు వస్త్రము.
దువారము-వి. (ద్వారము) వాకిలి. రూ. దోరము.
దువాళము-తె. వేగమున ఒకే సమముగా పోవు అశ్వగతి, ప్లుతము. రూ. దువాళి. క్రి. దువాళించు.
దువ్వ-తె. దుమ్ము.
దువ్వటము-చూ. దుప్పటము.
దువ్వి-వి. (ద్వీపి) 1. పులి. 2. చిఱుత పులి. [రూ. దువ్వు.
దువ్వు-తె. 1. (దువ్వెనతో తల) చిక్కుదీయు. 2. నిమురు. వి. (ద్వీపి) 1. పులి. 2. చిఱుత పులి.
దువ్వెన-తె. దువ్వెడు సాధనము, కంకతిక.
దుష్షము-స. చెడ్డది.
దుస్-స. దుర్ అను నర్థమునవచ్చు ఉపసర్గ. సమా. దుష్కరము-చేయసాధ్యము కానిది. దుష్కృతము - పాపము. దుష్ప్రాపము, దురాపము, దుస్తరము-తరింపరానిది. దుస్త్యజము-విడువరానిది. దుస్సహము-సహింపఁగూడనిది.
దుసికిలు-తె. 1. జాఱు. 2. తప్పించుకొను. రూ. [దుసికిల్లు.
దుస్తు-తె. 1. ఉడుపు. 2. అందము.
దుస్సేనుఁడు-వి. (దుశ్శాసనుఁడు) దుర్యోధనుని [తమ్ముఁడు.
దుహిత-స. కూఁతురు.

దూ

దూఁకలి-తె. బాధ.
దూఁకు-చూ. దుముకు.
దూఁకుడు-తె. దిగుడు.
దూఁకొను-తె. 1. రుచిచూచు. 2. పొందు.
దూఁట-తె. అరఁటి బొందె.
దూఁటు-తె. పొడుచు.
దూఁటుకొను-తె. ఎగురు.
దూఁబఱదిండి-తె. మిగులఁబెట్టక అంతయు [వెచ్చించి తినువాఁడు.
దూడ-తె. పశు శిశువు.
దూత-స. 1. రాయబారి. 2. కుంటెనకాఁడు. రూ. [దూతుఁడు.
దూతి-స. కుంటెనకత్తె. రూ. దూతిక.
దూత్యము-స. 1. దూతభావము. 2. దూతకార్యము. [రూ. దౌత్యము.

దూది-తె. ప్రత్తి.
దూప-తె. దప్పి. క్రి. దూపటిల్లు, దూపించు, దూపిల్లు-1. దప్పిగొను. 2. పరితపించు.
దూపము-వి. (ధూపము) వాసనగల పొగ. సమా. దూగలు-కలదూపము. దూపార్తి - దూపము వేసెడు పాదముపెట్టిన తట్ట.
దూబ-తె. అధముఁడు.
దూయు-తె. 1. పాఱు. 2. బాణమునాటివెడలు. 3. పిడికిటితో ఆకులులోనగువాని నూడఁదీయు. 4. తీయు. రూ. దుయ్యు, డూయు, దుయ్యు. దూయుముడి-జాఱుముడి. రూ. దుయ్యుముడి, దూముడి.
దూరము-స. దవ్వు. సమా. దూరదర్శి-1. విద్వాంసుఁడు. 2. గద్ద. 3. దూరపుయోచనకలవాఁడు.
దూఱు-తె. 1. నిందించు. 2. కృ. నింద. క్రి. దూఱువడు
దూర్వ-స. గఱిక.
దూల-తె. దురద, నవ. [నమరుచు మ్రాను.
దూలము-వి. (తుల) ఇంటికురుఁజుల కాదరువుగా
దూషణము-స. నిందించుట. క్రి. దూషించు.
దూషిక-స. 1. కంటిపుసి. 2. సాలెపురుగు.
దూష్యము-స. 1. గుడారము. 2. దూషింపఁదగినది.
దూసరి-తె. ఒకతెగ కసవు.
దూళి-వి. (ధూళి) దుమ్ము.

దృ

దృంభువు-స. పాము.
దృక్కు-స. 1. కన్ను. 2. చూపు. 3. బుద్ధి.
దృఢము-స. 1. దిటవుగలది. 2. గట్టిది.
దృతము-స. ఆదరింపఁబడినది.
దృతి-స. తిత్తి.
దృప్తుఁడు-స. దర్పించినవాఁడు.
దృశ-స. చూపు.
దృశ్యము-స. చూడఁదగినది.
దృషత్తు-స. 1. బాయి. 2. సన్నెకల్లు. సమా. దృషత్పుత్రి-కల్వపుగుండు.
దృష్టము-స. చూడఁబడినది.
దృష్టాంతము-స. 1. ఉదాహరణము. 2. శాస్త్రము. 3. చావు. క్రి. దృష్టాంతీకరించు -ఉదాహరించు.
దృష్టి-స. 1. కన్ను. 2. చూపు. 3. బుద్ధి. క్రి. దృష్టించు.

దె

దెంచనము-చూ. దంచనము.
దెందము-చూ. డెందము. [లక్ష్యము.
దెప్పము-తె. బాణాదుల కెదుటనిల్పిన కృత్రిమ
దెప్పరము-తె. 1. ఆపద. 2. దుస్సహము. 3. అశక్యము. రూ. డెప్పరము. క్రి. దెప్పరిల్లు.
దెప్పు-చూ. డెప్పు. కృ. దెప్పుడు.
దెబ్బ-తె. తాడనము, కొట్టు.
దెబ్బాటు-తె. గొప్పవాన.
దెస-వి. 1. (దిశ) దిక్కు. 2. పార్శ్వము. 3. (దశ) అవస్థ. 4. దురవస్థ. 5. ప్రాపు.

దే

దేంద్ర-తె. నేతనేసిజీవించు ఒకజాతి. రూ. జేంద్ర.
దేఁకు-తె. ముడ్డితో రాచు.
దేబె-తె. దేవురుగొట్టు.
దేయము-స. ఇయ్యఁదగినది.
దేరీజ-హిం. గుడారము.
దేవత-స. వేలుపు.
దేవనము-స. 1. క్రీడ. 2. జూదము. 3. గెలువనిచ్చ.
దేవర-వి. (దేవత) 1. దేవుఁడు. 2. ప్రభువు. (స్త్రీ. దేవేరి.)
దేవరుఁడు-స. మగని తోఁబుట్టువు. రూ. దేవృఁడు. (వ్యు. అన్నదమ్ముల భార్యలతో పరిహాసముగా క్రీడించువాఁడు.)
దేవలుఁడు-స. 1. తంబళవాఁడు. 2. నంబివాఁడు.
దేవళము-వి. (దేవాలయము) గుడి.
దేవి-స. 1. పార్వతి. 2. రాణి.
దేవు-తె. 1. తడవిమెత్తు. 2. వెదకు. రూ. దేవులాడు.
దేవుఁడు-స. దేవత. సమా. దేవతరువు-కల్పవృక్షము. —దత్తము-అర్జునుని శంఖము.—భూయము-దేవత్వము. —మణి-1. కౌస్తుభము. 2. గుఱ్ఱపు మెడమీఁదిసుడి.—మాతృకము-వాననీటిచే పండెడు పైరుగలదేశము. దేవాంగులు-జేంద్రవారు. దేవాజీవి-దేవలుఁడు. రూ. దేవాజీవుఁడు. దేవానాంప్రియము-మేఁక. —ప్రియుఁడు-మూ

ర్థుఁడు. దేవాలయము-గుడి.
దేవురు-తె. దైన్యము. క్రి. దేవురించు. కృ. దేవురింపు. సమా. —గొట్టు-దేబె, దీనుఁడు.
దేవేరి-వి. (దేవి) దొరసాని. రూ. దేవేరి.
దేశము-స. అనేకపట్టనములుగలగొప్పభూభాగము, [విలాతి.
దేశరూపము-స. న్యాయము.
దేశపాండ్య-కన్న. చిన్నజమీనుదారుఁడు.
దేశికుఁడు-స. 1.గురువు. 2.దేశముతిరుగువాఁడు.
దేశ్యము-స. దేశమునకుఁ దగినది.
దేహము-స. శరీరము, మేను.సమా. దేహయాత్ర-1. తిండి, జీవనము. 2. చావు.
దేహళి-స. కడప. రూ. గేహళి.
దేహి-స. దేహముగలవాఁడు, జీవుఁడు.

దై

దైతేయుఁడు-స. దితికొడుకు, తొలివేల్పు. రూ. దైత్యుఁడు.
దైత్యారి-స. విష్ణువు.
దైన్యము-స. దారిద్ర్యాదులచేఁ గలుగుదురవస్థ,దీనత్వము. క్రి. దైన్యపడు. కృ. దైన్యపాటు.
దైర్ఘ్యము-స. నిడుపు.
దైవజ్ఞ-స. 1. సోదెకత్తె. 2. బల్లి.
దైవజ్ఞుఁడు-స. 1. జోస్యుఁడు. 2. గణకుఁడు.
దైవతము-స. 1. వేలుపు. 2. దేవతాసంబంధమైనది.
దైవము-స. 1. దేవుఁడు. 2. అదృష్టము. 3. యజ్ఞమునడపిన ఋత్విజు నలంకరించి కన్యనిచ్చి చేయువివాహము.
దైవాఱు-తె. అతిశయించు. రూ. దయివాఱు.
దైవికము-స. దైవమువలనఁ గలిగినది.

దొ

దొంకెన-చూ. డొంకెన.
దొంగ-తె. (వ్యు. దొంగువాఁడు) 1. చోరుఁడు. 2. అరఁటిపువ్వులోనియొక తెగనివస్తువు.సమా. —కూఁడు-ఇతరులెఱుఁగకతిన్నది.—గొడ్డు-దొంగమేఁతమేయుపసరము. —పని-చోరత్వము. —బీగము-మాఱుబీగము. —యిసుక-క్రిందినీళ్లతెలియనీక మీఁదవ్యాపించినయిసుక.
—రేయి-అర్ధరాత్రము. —సొమ్ము-1. దొంగిలించినసొమ్ము. 2.దొంగయొద్దతీసినసొమ్ము. క్రి. దొంగిలించు, దొంగిలు - దొంగతనము చేయు.
దొంగు-తె. డాఁగు. రూ. డొంగు.
దొండ-వి. (తుండికేరి)ఎఱ్ఱనిపండ్లుగల ఒకతీఁగ.
దొండి-తె. తూఁటు, రంధ్రము. [2. దొంతి.
దొంతర-తె. (దొంతి+తరఁగ) 1. పరంపర.
దొంతి-తె. 1. ఒకటిపైనొకటినుంచినకుండలవరుస. 2. వరుస. [దొందడించు.
దొందడి-తె. (దొందు+దడి) సమ్మర్దము. క్రి.
దొందము-వి. (ద్వంద్వము) జత. రూ. దొందు.
దొంపు-తె. 1. పొడవైనమడివరుస. 2. తలనట్టు.
దొంబులిగొట్టు-తె. (దొందు + పులి + కొట్టు)
దొడవ-తె. కురూపి. [పిటికి.
దొడ్డ-తె. గొప్ప. రూ. దొడ్డు. క్రి. దొడ్డువాఱు.
దొడ్డి-వి. (ద్రోణి) 1. పసులుమేయుకంచె. 2. పసులకొట్టము. 3. పెరడు. సమా. —కట్టు-చుట్టుకొల్లారు. —కాళ్లవాఁడు - మోకాళ్లవద్ద విల్లువలె వంగినకాళ్లుగలవాఁడు.
దొత్త-తె. వ్రేలాడునది.
దొద్ద-తె. కొల్ల. సమా. —కత్తె-కొల్లపెట్టునది. (పుం. —కాఁడు.) క్రి. —గొను, —పోవు.
దొద్దు-వి. (తుందిలుఁడు) బొజ్జగలవాఁడు.
దొన-వి. 1. (తూణము) అమ్ములపొది. 2. ద్రోణి, బండమీఁదినీటిపల్లము.
దొన్నియ-వి. (ద్రోణి) దొప్ప. రూ. దొన్నె.
దొప్ప-తె. త్రాగుటకనువుగా ఆకులతోఁ గుట్టినది. రూ. డొప్ప. సమా. —రోగు-తేలియాడు.
దొబ్బ-తె. 1. మాంసఖండము. 2. ముద్ద.
దొమ్మ-తె. 1.పశువులకువచ్చుపొమ్మడుచువ్యాధి. 2. కడుపులోని ఒక అవయవము.
దొమ్మర-తె. గడకట్టియాడిజీవించు ఒకజాతి. (దొమ్మరి, దొమ్మరిది)
దొమ్మి-తె. 1. అందఱుకలియఁబడిచేయు యుద్ధము. 2. అందఱు కలియఁబడుట. 3. సందడి.
దొమ్మిలాడు-తె. 1. దొమ్మికయ్యముచేయు. 2. పెనఁగులాడు.
దొర-తె. 1. రాజు. 2. సేనాపతి. 3. యోధుఁడు.

4. గొప్పవాఁడు. 5. సమానుఁడు.
దొరఁకునసన్నాసి-తె. నమ్మించి మోసపుచ్చికొనిపో వుదొంగ. రూ. దొరకోలుసన్నాసి.
దొరఁకొను-తె. 1. యత్నించు. 2. మొదలుకొను.
దొరకు-తె. లభించు. [సిద్ధించు. కృ. దొరకోలు.
దొరకొను-తె. 1. లభించు. 2. సంభవించు. 3.
దొరగడలు-తె. గొప్ప అల.
దొరయు-తె. 1. అంటు. 2. సమానమగు. 3. కలుగు. 4. జరుగు. 5. పోలు.
దొఱయు-తె. పొందు.
దొరలు-తె. 1. పొరలు. 2. పడు. 3. కలియు. 4. మాఱుకొను. 5. అనుభవించు. రూ. దొర్లు.
దొరవి-తె. కొలను. రూ. దొరువు.
దొరసాని-తె. రాణి.
దొరువు-తె. 1. నడబావి. 2. కొలను. సమా. దొరుగండి-దొరువుతూము. దొరువుపట్టెడ-గంతయెద్దులతోఁ క్రిందఁ దగిలించు పట్టెడ.
దొలుపు-తె. దొరలఁజేయు.
దొసఁగు-తె. 1. ఆపద. 2. విఘ్నము. 3. పొరపాటు. 4. తప్పు. రూ. దొసవు.

దో

దో-స. చేయి. సమా. దోర్మధ్యము-పిడికిటిపోటు. దోర్యుగము-రెండుచేతులు.
దోఁకిస-తె. దోఁకుట. [తోత్రోయు. రూ. దోఁకు.
దోఁకు-తె. 1. నేలపైకసవుచెక్కు. 2. మోఁచేతి
దోఁకుడు-తె. దోఁకుట. సమా. —ఁబాఱ-గసవు చెక్కునట్టిపాఱ.
దోఁగు-తె. 1. మేనితోలు ఒలియు. 2. బిడ్డలు నేల చేతులాని మోఁకాళ్లతోనడచు. రూ. దోఁగియాడు, దోఁగాడు.
దోఁగురు-తె. దొంగతనము.
దోఁచు-తె. 1. దొంగిలించు. 2. అపహరించు.
దోఁటి-తె. పండ్లుకోసికొనుసాధనము. సమా. దోఁటమ్మ-దోఁటివంటి వంపు అలుఁగుగలబాణము, కర్ణిశరము.
దోఁటు-తె. ఇచ్చు. [దోఁపుడు.
దోఁపిడి-తె. 1. దోఁచుకొనుట. 2. కొల్ల. రూ. దోఁపు-తె. 1. చొప్పించు. 2. దోఁచుకొనుట. 3. కొల్ల. 4. పూర్ణానకము.
దోగ్ధ-స. 1. గొల్లవాఁడు. 2. దూడ. 3. కవిత్వముచెప్పి జీవించువాఁడు. 4. పిదుకువాఁడు.
దోగ్ధ్రి-స. ఈనినయావు.
దోణము-తె. 1. భుజమునకు బలమువచ్చుటకై త్రిప్పు ఉపకరణము. 2. మేకులుదిగఁగొట్టు సాధనము. రూ. దోణాము, ద్రోణము, ద్రోణాము.
దోదసి-వి. (ద్వాదశి) పక్షమందుపంద్రెండవతిథి.
దోదుమి-తె. ఒకయాయుధము. రూ. దోదుమ్మి.
దోని-వి. (ద్రోణి) 1. దొన. 2. అరిణ. 3. కాలువతూము, సమా. దోనము-అల్పశరము.
దోనె-వి. (ద్రోణి) 1. చిన్నపడవ. 2. అరిణ.
దోమ-తె. చీఁకటీఁగ.
దోమటి-తె. అన్నము.
దోము-తె. పసులుపాఱుకొనుట. [గూడు.
దోయి-వి. (ద్వయి) జత. క్రి. దోయికట్టు - జత
దోయిడి-తె. శూన్యము, రిత్త.
దోయిలి-తె. వంపఁబడినచేరలచేరిక, అంజలి.రూ. దోసిలి. క్రి. దోయిలించు.
దోర-తె. 1. రాశి. 2. ఎట్టపాటినది. 3. ఒఱగినది. సమా. —గల్లు-ఒడ్డగెడవు. —పాక-ఓరపాక. క్రి. దోరగిలు-1. కాయలు ఎట్టవాఱు. 2. వ్రాలు.
దోరణ-వి. (తోరణము) వాకిటఁగట్టు మామిడాకులు మున్నగునవి గ్రుచ్చినసరము. రూ. దోరణము. సమా. దోరణపుఁగమ్మి-ద్వారముమీఁది అడ్డకమ్మి. —ఁబట్టె-కపిలెచక్రముక్రింది అడ్డపలక. —సాటిరిక్క-అనూరాధ.
దోరము-చూ. దువారము.
దోరు-తె. 1. తొలఁగు. 2. చచ్చు. ప్రే. దోరుచు, దోరించు, దోర్చు-చెలమనీటిని తోడు.
దోల-స. డోల.
దోవతి-తె. మగవాని కట్టువస్త్రము.
దోష-స. 1. భుజము. 2. రాత్రి. సమా. దోషాకరుఁడు-చంద్రుఁడు. —చరుఁడు - 1. చంద్రుఁడు. 2. తొలివేల్పు.
దోషకము-స. దోసె.

దోషము-స. 1. తప్పు. 2. పాపము.(వి.దోసము) క్రి. దోషించు. సమా. దోషకారి-దోషముచేయు వాఁడు. —జ్ఞుఁడు-1. విద్వాంసుఁడు. 2. వైద్యుఁడు. 3. దోష మెఱిఁగినవాఁడు.
దోషి-స. దోషముగలవాఁడు. (వి. దోసి.)
దోస-తె. కర్కటిలత.
దోసము-చూ. దోషము.
దోసి-చూ. దోషి.
దోసిలి-చూ. దోయిలి. క్రి. దోసిలించు.
దోసె-వి. (దోషకము) అట్టు.
దోహదము-స. 1. ఇచ్ఛ. 2.గర్భిణికిఁగలవేవిళ్లు. 3.ఎరువు.4.తరుగుల్మలతాదులను అకాలమున పుష్పింపఁజేయు స్త్రీలపాదతాడనాదిక్రియ.(అశోకమునకు దోహదము పాదతాడనము,పొగడకు ముఖసీధువు. గోరంటకు ఆలింగనము. బొట్టుగునకు వీక్షణము. మామిడికి కరస్పర్శము. సంపెఁగకు ముఖరాగము. కొండగోఁగునకు సల్లాపము. వావిలికి ఊర్పు. మోరటికి పాట. సురపొన్నకు నవ్వు.) —లక్షణము-1. స్త్రీలవయస్సంధి. 2. గర్భము. సమా. దోహదవతి-వేవిళ్లుగల ఆఁడుది.
దోహనము-స. పాలుపిదుకుట.
దోహలము-స. ఉత్సాహము.

దౌ

దౌ-తె. దూరము. రూ. దవు, దవ్వు, దౌవు.
దౌడ-తె. తాలువు. రూ. దవుడ.
దౌడు-హిం. 1. పరుగు. 2. జోడన.రూ. దవుడు.
దౌత్యము-చూ. దూత్యము.
దౌరు-తె. కాంతి. రూ. దవురు.
దౌర్జన్యము-స. చెడ్డతనము.
దౌర్భాగ్యము-స. దురదృష్టము.
దౌవారికుఁడు-స. ద్వారపాలకుఁడు.
దౌవు-చూ. దౌ.
దౌష్ట్యము-స. దుష్టత్వము.
దౌహిత్రుఁడు-స. దుహితకొడుకు.(స్త్రీ.దౌహిత్రి.)
దౌహృదము-స. వేవిళ్లు.

ద్య

ద్యావాపృథువులు-స. మన్నుమిన్ను. (ఇట్లేద్యావాభూములు. మొ.)
ద్యుతి-స. 1. కాంతి. 2. కిరణము.
ద్యుమణి-స. సూర్యుఁడు, పదలుమానికము.
ద్యుమ్నము-స. 1. ధనము. 2. బలము.
ద్యూతము-స. జూదము.
ద్యోతకము-స. ప్రకాశింపఁజేయునది.
ద్యోతనము-స. ప్రకాశించుట.
ద్యోతము-స. ప్రకాశము. క్రి. ద్యోతించు.
ద్యోతితము-స. ప్రకాశింపఁబడినది.

ద్ర

ద్రప్సము-స. 1. అడుగుపెరుగు. 2. నీటిబొట్టు.
ద్రవము-స. 1. తడి. 2. పరిహాసము. 3.పరుగు. 4. యుద్ధమునుండిపాఱుట. క్రి. ద్రవించు.
ద్రవిడము-స. 1. దక్షిణదేశము. 2. దక్షిణదేశభాష. రూ. ద్రావిడము. [బలము.
ద్రవిణము-స. 1. ధనము. 2. బంగారు. 3.
ద్రవ్యము-స. 1. ధనము. 2.వస్తువు. [(వి.దాక)
ద్రాక్ష-స.ఒకఫలలత; దానిపండు;కిస్మిస్ పండు.
ద్రాఘిష్ఠము-స.మిక్కిలిదీర్ఘము. [ము,అధముఁడు.
ద్రాబ-తె. 1. అసారము, అసారుఁడు. 2. అధమ
ద్రావకము-స. 1. వస్తువులనుండితీయురసము. 2. బరువైనతాయి.
ద్రిండు-చూ. దిండు.
ద్రుఘణము-స. 1.ఇనుపగుదియ.2.గండ్రగొడ్డలి.
ద్రుడ్డు-చూ. దుడ్డు.
ద్రుణము-స. 1. కత్తి. 2. విల్లు. 3. తేలు.
ద్రుతము-స.1.త్వరితము.2.కరఁగినది. 3. జాఱినది. 4. వ్యాకరణమందు నకారము.
ద్రుపదము-స. బొండకొయ్య.
ద్రుమము-స. వృక్షము. రూ. ద్రువు.
ద్రుహిణుఁడు-స. బ్రహ్మ. రూ. ద్రుఘణుఁడు. (వ్యు. అసురులకు హింసచేయువాఁడు.)
ద్రూణము-స. 1. ఎఱ్ఱతేలు. 2. తేలు.
ద్రొబ్బు-తె. పడఁద్రోయు.

ద్రోణము-తె చూ. దోణము. స. 1. తూము. 2. రేలు. 3. మాలకాకి
ద్రోణి-స. 1. చిన్నపడవ. (వి దోనె) 2. పసులు మేయు కంచె 3. కొండపల్లము. 4. అరణి.
ద్రోవది-వి (ద్రౌపది) ద్రుపదరాజుకూఁతురు
ద్రోహము-స. 1 కీడుతలఁపు. 2. చంపనిచ్ఛ.
ద్రోహి-స. ద్రోహముగలవాఁడు.

ద్వ

ద్వంద్వము-స. 1 జత. 2. స్త్రీపురుషులజత. 3. ఇద్దరొకరితో నొకరుచేయుయుద్ధము. 4. రహస్యము 5. శీతోష్ణాదులు
ద్వయము-స. 1. జత 2. రెండు.
ద్వయి-స జత (వి. దోయి)
ద్వాదశకము-స. పంద్రెండు. [దు-సూర్యుఁడు
ద్వాదశము-స. పంద్రెండవది. సమా ద్వాదశాత్ముఁ
ద్వాదశి-స. పక్షమందుపంద్రెండవతిథి. (వి దోదసి)
ద్వాపరము-స. 1. మూఁడవయుగము. 2. సందేహము.
ద్వారము-స. వాకిలి. 2 ఉపాయము. సమా. ద్వారపాలకుఁడు-వాకిటికావలివాఁడు —బంధము-వాకిలికమర్చిన ద్రానిపట్టము. ద్వార్థితుఁడు-ద్వారపాలకుఁడు. రూ. ద్వార్స్థుఁడు.
ద్వికము-స. 1 రెండు. 2. కాకి. (వ్యు. రెండు 'కా' లనుగలది) 3. జక్కవ.
ద్విజము-స. 1. పక్షి. 2. పాము. 3. పల్లు. రూ. ద్విజన్మము. (వ్యు. రెండుపుట్టుకలగొన్నది)
ద్విజిహ్వము-స. పాము. (వ్యు. రెండునాల్కలు గలది.) డు. కొండెగాఁడు.
ద్విజుఁడు-స 1. బ్రాహ్మణుఁడు. 2. క్షత్త్రియుఁడు. 3. వైశ్యుఁడు. (వ్యు. జనిమించినపిదప ఉపాకర్మచే రెండవ పుట్టుకఁగొన్నవాఁడు.) రూ. ద్విజన్ముఁడు. సమా. ద్విజరాజు-1. చంద్రుఁడు. 2. గరుడుఁడు. 3. శేషుఁడు.
ద్వితయము-స. రెండు.
ద్వితీయ-స. 1. భార్య. 2 విదియ. 3. రెండవది.
ద్వితీయుఁడు-స. 1. కొడుకు. 2. రెండవవాఁడు.
ద్విపటి-స. 1. దుప్పటము. 2. దుప్పటి. (వ్యు. రెండుమడతలుకలది.)
ద్విపద-స. రెండుపాదములుగలపద్యము.
ద్విపము-స. ఏనుఁగు, రెంటఁద్రావుడు.
ద్విభాషి-స. రెండుభాషలుతెలిసినవాఁడు. దుబాసి.
ద్విరదము-స ఏనుఁగు. (వ్యు. రెండుదంతములు కలది) [కలది)
ద్విరసనము-స. పాము. (వ్యు. రెండునాలుకలు
ద్విరేఫము-స. భ్రమరము. (వ్యు. భ్రమరశబ్దమందు రెండురేఫములుకలది)
ద్విషత్తు-స. శత్రువు రూ. ద్విషుఁడు.
ద్వీపము-స. 1 పులితోలు. 2. దీవి. (వి. దీవి.) సప్తద్వీపములు : జంబూప్లక్షకుశ క్రౌంచశాకశాల్మలపుష్కరములు. సమా. ద్వీపవతి-నది.
ద్వీపి-స. 1. పులి. 2. చిఱుతపులి. 3. సముద్రము. (వ్యు. ద్వీపము కలది)
ద్వేషణుఁడు-స. శత్రువు.
ద్వేషము-స. పగ. క్రి ద్వేషించు.
ద్వేషి-స. ద్వేషముగలవాఁడు.
ద్వేష్ట-స ద్వేషించువాఁడు. [వాఁడు.
ద్వేష్యుఁడు-స. 1 పగవాఁడు. 2. పగఁగొనఁదగిన
ద్వైతము-స. 1. జీవాత్మ పరమాత్మలకు భేదము చెప్పెడి ఒకమతము. 2. ఒకవనము.
ద్వైపము-స. ద్వీపి చర్మముచేఁగప్పఁబడినరథము. 2. ద్వీపసంబంధమైనది.
ద్వైమాతురుఁడు-స. 1. వినాయకుఁడు. 2. జరాసంధుఁడు. (వ్యు. ఇద్దఱు తల్లులుగలవాఁడు)
ద్వ్యష్టము-స. రాగి, తామ్రము.

ధ

ధట-స. కొయ్యత్రాసు. రూ. ధటము.
ధటి-స. 1. దట్టి. 2. గోఁచి.
ధటిని-స. నూలిమొలత్రాడు.
ధనంజయుఁడు-స. 1. అగ్ని. 2. అర్జునుఁడు. (వ్యు. ధనమును జయించువాఁడు.)
ధనము-స. 1. విత్తము. 2. ఆలమంద. సమా. ధనదుఁడు, ధనాధిపుఁడు- 1 కుబేరుఁడు. 2. దాత.
ధని-స ధనముకలవాఁడు.
ధనిక-స. 1. మంచిఆఁడుది. 2. యౌవనవతి.

ధనికము-స.దనియాలు. [వాఁడు.3.అప్పులవాఁడు.
ధనికుఁడు-స. 1. ధనముగలవాఁడు. 2. మంచి
ధనిష్ఠ-స. ఇరువదిమూఁడవనక్షత్రము.
ధనువు-స. 1. విల్లు. 2. తొమ్మిదవరాశి. 3. నా
లుగుమూరలకొలఁది. రూ. ధనుస్సు. సమా.
ధనుర్ధరుఁడు, ధనుష్మంతుఁడు-విలుకాఁడు.
ధన్య-స. 1. దాది. 2. ధన్యురాలు.
ధన్యుఁడు-స.పుణ్యవంతుఁడు. [3.మహేశ్వరుఁడు.
ధన్వంతరి-స. 1. దేవవైద్యుఁడు. 2. సూర్యుఁడు.
ధన్వము-స. 1. మెట్టనేల. 2. విల్లు. 3. నిర్జల
ధన్వి-స. 1. విలుకాఁడు. 2. నేర్పరి. [భూమి.
ధమని-స.1.అవయవములకు గుండెనుండి నెత్తురు
దీసికొనుపోవు నరము. 2.మెడ. 3. అగసాలె
వాని ఊఁదుగొట్టము.
ధమనుఁడు-స. 1. అగ్ని. 2. కొలిమితిత్తినూఁదు
వాఁడు. 3. క్రూరుఁడు.
ధమ్మిల్లము-స. కొప్పు. (వ్యు. శిరస్సున ఊర్ధ్వమం
దుగాని అధోభాగమునఁగాని కట్టఁబడునది.)
ధర-స. భూమి. (వ్యు. ధరించునది.) సమా. ధరా
ధరము. 1. కొండ. 2. తాఁబేలు.
ధరము-స. 1. కొండ. 2. వెల. రూ.ధరాధరము.
ధరణము-స. 1. ధరించుట. 2. ఒకకొలత.
ధరణి-స. భూమి. రూ. ధారణి. సమా. ధరణీధర
ము-కొండ, నేలతాలుపు. —ధరుఁడు-1. రా
జు. 2. శేషుఁడు. 3. విష్ణువు. —శ్వరుఁడు-
రాజు. —సురుఁడు-బ్రాహ్మణుఁడు.
ధరించు-స. తాల్చు.
ధరిత్రి-స. భూమి.
ధర్త-స. ధరించువాఁడు.
ధర్తవ్యము-స. ధరింపఁదగినది.
ధర్మము-స. 1. పుణ్యము. 2. న్యాయము. రూ.
ధర్మువు. 3. సామ్యము. 4. స్వభావము.5.
ఆచారము. 6. అహింస. 7. వేదోక్తవిధి. 8.
విల్లు. సమా. ధర్మధ్వజి-తాఁటదమ్మఁడు. —
రాజు-1. యుధిష్ఠిరుఁడు. 2. యముఁడు. 3.
బుద్ధదేవుఁడు. ధర్మాధికరణము-న్యాయవిచారణ
స్థలము. ధర్మాధితుఁడు - న్యాయమువిచారించు
వాఁడు. రూ. ధర్మాధికారి. ధర్మాసనము-ధర్మా
ధికారికూర్చుండుపీఠము.
ధర్మి-స. ధర్మముగలది.
ధర్ముఁడు-స. 1. యముఁడు. 2. సోమయాజి.
ధర్మ్యము-స. ధర్మమునుండి తొలఁగనిది.
ధర్షణము-స. 1.తిరస్కరించుట. 2.బెదరించుట.
ధర్షణి-స. ఱంకుటాలు. [క్రి. ధర్షించు.
ధవళ-స. ఆవు. [నిది.
ధవళము-స. 1. ఆఁబోతు. 2. తెల్లనిది.3.చక్క
ధవళిమ-స. తెలుపు.
ధవిత్రము-స. జింకతోలు విసనకఱ్ఱ.
ధవుఁడు-స. 1. పెనిమిటి. 2. రాజు.

ధా

ధాటి-స. దండయాత్ర. (వి. దాడి)
ధాత-స. 1. బ్రహ్మ. 2. పదియవసంవత్సరము.
3. ధరించువాఁడు. 4, రక్షించువాఁడు.
ధాతువు-స. 1. వాతాది. ఇవిమూఁడు : వాత పిత్త
శ్లేష్మములు. 2. వసాది. ఇవియేడు : వస, అసృ
క్కు, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్ల
ము. 3. శిలావికారము (కావుఱాయి) 4.
పృథివ్యాది. (పంచభూతములు) 5. శబ్దాది
(గుణములు) [చునది.
ధాత్రి-స. 1. భూమి. 2. దాది. 3. తల్లి. 4.ధరిం
ధాత్రేయి-స. 1. దాది. 2. భూమి.
ధానుష్కుఁడు-స. విలుకాఁడు.
ధాన్యము-స. 1.కొలుచు. నవధాన్యములు:గోధుమ
లు,యవలు, పెసలు, సెనగలు, కందులు,బొబ్బ
రలు, మినుములు, నువ్వులు, ఉలవలు. 2.
దనియాలు. సమా. ధాన్యామ్లము-పులియఁబెట్టిన
ధాన్యాకము-స. దనియాలు. [కడుగునీరు.
ధామము-స. 1. ఇల్లు. 2. చోటు. 3. కిరణము.
4. కాంతి. 5. ప్రభావము. 6. మేను. 7. పు
ట్టువు. సమా. ధామనిధి-సూర్యుఁడు.
ధార-స. 1. నీటిచాలు. 2. ఆయుధముల వాదర.
3. చిల్లి. 4. అశ్వగతి. (ఇవి ఐదు: ఆస్కంది
తము, ధౌరితకము, రేచితము, వల్గితము, ప్లుత
ము.) 5. ప్రవాహము. 6. పరంపర. క్రి.—
పోయు - చేతనీరుగొని దత్తముచేయు. సమా.

ధారాధరము-1. మేఘము. 2. కత్తి.
ధారణ-స. 1. భగవంతునందేకాగ్రచిత్తము. 2. మేర. 3. వస్తువినిమయము.
ధారణి-స. భూమి. (వ్యు. సర్వమునుధరించునది.) రూ. ధారుణి, ధరణి.
ధారాటము-స. 1.గుఱ్ఱము. 2. వానకోయిల.
ధారాళము-స. అడ్డపాటులేనిది.
ధార్తరాష్ట్రము-స. నల్లనిముక్కు కాళ్లు గల హంస.
ధార్మికుఁడు-స. 1. పుణ్యాత్ముఁడు.2.విలుకాఁడు.
ధార్యము-స. ధరింపఁదగినది.
ధార్ష్ట్యము-స. దిట్టతనము.
ధావకుఁడు-స. చాకలి.
ధావనము-స. 1. పరుగు. 2. శుద్ధి.
ధావళ్యము-స. తెలుపు.

ధి

ధిక్కారము-స. తిరస్కారము. రూ. ధిక్క్రియ, ధిక్కృతి.
ధిషణ-స. బుద్ధి.
ధిషణుఁడు-స. బృహస్పతి.

ధీ

ధీ-స. బుద్ధి. సమా. ధీంద్రియము-జ్ఞానేంద్రియము. ధీమంతుఁడు-1. బుద్ధిమంతుఁడు. 2. విద్వాంసుఁడు.
ధీర-స. 1. వ్యంగ్యముగా కోపప్రకాశముచేయు నాయిక. 2. ధీరురాలు. సమా. ధీరాధీర-వ్యంగ్యావ్యంగ్యముగా కోపప్రకాశముచేయునాయిక.
ధీరుఁడు-స. 1. విద్వాంసుఁడు. 2. ధైర్యముగలవాఁడు. 3. స్వాతంత్ర్యముగలవాఁడు.
ధీవరుఁడు-స. జాలరి.

ధు

ధుంధుమారము-స. 1. కఱదూపము. 2. పట్టుపురుగు.
ధుతము-స. 1. కదలింపఁబడినది. 2. విడువఁబడినది. రూ. ధూతము.
ధుత్తూరము-స. ఉమ్మెత్త.
ధుని-స. ఏఱు.
ధుర-స. భారము. సమా. ధురంధరము-బరువుమోసెడియెద్దు. పుం. ధురంధరుఁడు.
ధురీణము. —పై— (పుం. ధురీణుఁడు)
ధుర్యము.—పై— (పుం. ధుర్యుఁడు)

ధూ

ధూంక్ష్మము-స. తెల్లకాకి.
ధూతము-చూ. ధుతము.
ధూపనము-స. కదలించుట.
ధూపము-స. వాసనగలపొగ. (వి. దూపము)
ధూపాయితము-స.తపింపఁజేయఁబడినది,తప్తము.
ధూపితము-స.తప్తము. 2.ధూపమువేయఁబడినది.
ధూమము-స. పొగ. సమా. ధూమకేతువు-1.తోఁకచుక్క, ఉత్పాతము. 2. అగ్ని. —యోని-మేఘము.
ధూమలము-స. నలుపుమించఁగలిసినయెఱుపు.రూ. ధూమ్రము.
ధూమిక-స. మూడమంచు.
ధూము-హిం.వాంతిబేదిజాడ్యము,కలరా.
ధూర్జటి-స. శివుఁడు. (వ్యు. భారమగు జడలుగలవాఁడు.)
ధూర్తుఁడు-స. 1. జూదరి. 2. మోసకాఁడు. రూ. ధూర్తు. (స్త్రీ. ధూర్త, ధూర్తురాలు.)
ధూర్వహము-స. బరువుమోసెడియెద్దు. (పుం. ధూర్వహుఁడు.)
ధూళి-స. దుమ్ము. (వి. దూళి.) సమా. —ధ్వజుఁడు-వాయువు.
ధూసరము-స. 1. బూడిదరంగు. 2. గాడిద.

ధృ

ధృతము-స. ధరింపఁబడినది.
ధృతరాష్ట్రుఁడు-స. 1. దుర్యోధనునితండ్రి. 2. ఒక సర్పరాజు.3.రాజు.
ధృతి-స. 1. ధరించుట. 2. ధైర్యము. 3. సంతోషము.4.సౌఖ్యము.
ధృష్టుఁడు-స. దిట్టతనముకలవాఁడు. రూ.ధృష్టువు.

ధే

ధేనుక-స. 1. లేఁగటియావు. రూ. ధేనువు. 2. ఆఁడేనుఁగు. 3. ఆఁడుగుఱ్ఱము. 4.చిన్నకత్తి. 5. పార్వతి.
ధేనుకము-స. చీరపేను.
ధైర్యము-స. ధీరత్వము.
ధైవతము-స. సప్తస్వరములలో ఆఱవది.

ధో

ధోరణము-స. వాహనము.
ధోరణి-స. 1. పద్ధతి. 2. పంక్తి.

ధా

ధౌతము-స. కడుగఁబడినది.
ధౌరితకము-స. బోధన. రూ. ధోరితకము.
ధౌరేయము-స. బరువుమోసెడియెద్దు. (పుం. ధౌరేయుఁడు.)
ధౌర్త్యము-స. ధూర్తత్వము.

ధ్యా

ధ్యాత-స. ధ్యానించువాఁడు.
ధ్యాతము-స. ధ్యానింపఁబడినది.
ధ్యాతవ్యము-స. ధ్యానింపఁదగినది, ధ్యేయము.
ధ్యానము-స. చాంచల్యములేక మనసున భగవంతుని తలఁచుట. క్రి. ధ్యానించు.
ధ్యేయము-స. ధ్యానింపఁదగినది.

ధ్రు

ధ్రువము-స. 1. ఊహ. 2. నిశ్చయము. 3. దిక్కులకొన. 4. పదునాలుగక్షరములకాలము గల తాళము. 5. కదలనిది. 6. నిలుకడగలది.
ధ్రువుఁడు-స. 1. ఉత్తానపాదునికొడుకు. 2. విష్ణువు. 3. శివుఁడు.

ధ్వ

ధ్వంసము-స. నాశము.
ధ్వంసితము-స. నాశముచేయఁబడినది.
ధ్వజము-స. 1. టెక్కెము. 2. టెక్కెపుకంబము. 3. గుఱుతు. 4. గర్వము.
ధ్వజిని-స. సేన.
ధ్వని-స. 1. శబ్దము. 2. వ్యంగ్యప్రధానశబ్దము. [క్రి. ధ్వనించు.
ధ్వనితము-స. శబ్దించునది.
ధ్వస్తము-స. 1. నశించినది. 2. జాఱినది.
ధ్వాంక్షము-స. 1. కాకి. 2. కొక్కెర. 3. కోకిల.
ధ్వాంతము-స. చీఁకటి.
ధ్వానము-స. ధ్వని.

న

న-తె. సప్తమ్యేకవచనప్రత్యయము.
నంకు-తె. నేలనుకోరాడు.
నంగ, నంగనాచి-తె. 1. వడ్లచిలుక. 2. దిట్టయయ్యుపైకేమియు తెలియనిదానివలె నుండునది.
నంగి-తె. ముక్కుతో మాటాడుట.
నంగు-తె. ముక్కుతో మాటాడు.
నంజ-తె. పల్లపుపంటనేల, మాగాని.
నంజు-తె. 1. (కూరలు) తిను. 2. విషము. 3. నెత్తురుచచ్చితెల్లఁబాఱుట. క్రి. నంజుపాఱు.
నంజుడు-తె. మాంసము. సమా. —తిండి - 1. రక్కసుఁడు. 2. మాంసముతినువాఁడు.
నంటు-తె. 1. స్నేహము. 2. స్నేహితుఁడు. రూ. నంటుకాఁడు. (స్త్రీ. నంటుకత్తె.)
నందకము-స. 1. విష్ణుఖడ్గము. 2. సంతోషించునది.
నందన-స. 1. కూఁతురు. 2. ఇరువదియాఱవ సంవత్సరము.
నందనము-స. 1. ఇంద్రునియుద్యానవనము. 2. ఉద్యానవనము.
నందనుఁడు-స. 1. కొడుకు. 2. సంతోషించువాఁడు.
నంది-స. 1. శివునివృషభము. 2. వృషభము.
నందివర్ధనము-వి. (నంద్యావర్తము) ఒకపూలచెట్టు. స. పర్వదినము.
నంద్యావర్తము-స. 1. పడమటఁదక్కఁ దక్కిన మూఁడుదిక్కులవాకిళ్లుగల రాజగృహము. 2. నందివర్ధనము.
నంబి-తె. విష్ణుపూజకుఁడు.
నంబెరుమాళ్లు-అఱ. శ్రీరంగనాయకుఁడు.
నకనకలు-తె. కార్శ్యము. క్రి. —పడు, నకనకలాడు-కృశించు.
నకలు-హిం. ఒకదానినిచూచి వ్రాసినది.
నకిషీ-హిం. అలంకారపుపని.
నకీబు-హిం. వెండిబెత్తమువాఁడు.
నకులము-స. ముంగిస.
నక్క-వి. (నాక్రము) జంబుకము.
నక్కి-తె. 1. ఒదుఁగు. 2. మ్రానియతుకు. 3. బంగారుబిల్ల. 4. బంగరునఱకఁగా నడుమ నగపడు నిగ్గు. 5. నాఁగటికఱ్ఱు. సమా. నక్కిళ్లు-

(నక్క+కీళ్లు) ప్రక్కపండ్లకీళ్లు. [వస్త్రము.
నక్తకము-స. 1. చినిఁగినవస్త్రము. 2. మాసిన
నక్తము-స. రాత్రి. సమా. నక్తంచరము-గుడ్లగూబ. —చరుఁడు-రాక్షసుఁడు, రేద్రిమ్మరి.
నక్రము-స. 1. అడ్డగమ్మి. 2. త్రొక్కుడుగమ్మి. 3. మొసలి.
నక్షత్రము-స. రిక్క. (వ్యు. నశింపనిది) ఇవి ఇరువదియేడు : అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి. సమా. నక్షత్రమాల-1. ఇరువదేడు ముత్యములుగ్రుచ్చిన యొంటిపేఁటహారము. 2. ఇరువదేడు పద్యములుగల ఖండకావ్యము. నక్షత్రేశుఁడు-చంద్రుఁడు, రిక్కరాయఁడు.
నఖము-స. గోరు. రూ. నఖరము. సమా. నఖాయుధము-కోడి. రూ. నఖరాయుధము. నఖోత్పాటని- [గోరుగల్లు.
నగ-తె. భూషణము.
నగదు-హిం. నాణెరూపమైనసొమ్ము.
నగము-స. 1. కొండ. 2. చెట్టు. (వ్యు. వెళ్లనిది.) రూ. అగము. సమా. నగధరుఁడు - విష్ణువు, గట్టుతాలుపు. —వైరి-ఇంద్రుఁడు.
నగరము-స. పట్టణము. రూ. నగరి. [రూ. నవరు.
నగరు-తె. 1. రాజగృహము. 2. దేవగృహము.
నగవు-తె. హాసము. రూ. నవ్వు.
నగారా-హిం. పెద్ద ఢంక.
నగు-తె. 1. హసించు. 2. అపహసించు. 3. కృ. హాసము. రూ. నవ్వు. కృ. నగు, నగవు, నవ్వు. సమా. —ఁబాటు-అపహాసము.
నగ్గు-తె. నుగ్గు. [రూ. నగ్న.
నగ్నిక-స. 1. కన్యక. 2. దిసమొలయాఁడుది.
నగ్నుఁడు-స. 1. బుద్ధదేవుఁడు. 2. దిసమొలవాఁడు.
నచ్చిక-తె. విశ్వాసము. రూ. నచ్చిగ.
నచ్చు-తె. 1. నమ్మి. 2. ఆలస్యము. 3. బాధ. సమా. —కాఁడు-1. అలసుఁడు. 2. బాధకుఁడు. —కుప్ప, —గొట్టు-బాధకుఁడు. క్రి. —నచ్చు పెట్టు.
నజరు-హిం. కానుక.
నజ్జు-తె. 1. అణువు. 2. మిక్కిలినలఁగినది. రూ. నఱుజు.
నటనము-స. 1. నాట్యము. 2. కపటవర్తనము.
నటవాలు-తె. రేచితము. రూ. నట్వాలు.
నటి-స. 1. వేశ్య. 2. నట్టువునిభార్య. (పుం. నటుఁడు)
నటించు-స. 1. నర్తించు. 2. వర్తించు. 3. కపట [ముగా వర్తించు.
నట్ట-తె. పాచిక.
నట్టనడుము-తె. (నడుము+నడుము) సరిమధ్యము.
నట్టు-తె. 1. వాసస్థానము. 2. స్థానము. 3. ఆలస్యము. 4. అటంకము. 5. నట్టువుఁడు. సమా. —పులుఁగు-నెమలి, నర్తనప్రియము. నట్టువొజ్జ-నాట్యోపాధ్యాయుఁడు.
నడ-తె. 1. గమనము. 2. ప్రవర్తనము. రూ. నడక. సమా. —గఁడు-(నడ+కాఁడు) గుఱ్ఱము. —జోదు-కాలిబంటు. —దివియ-దివ్వటీ. —బావి-నడచుటకుతగిన మెట్లుగల బావి, డిగ్గియ. క్రి. —గొట్టు-నిలుచు, ఉండు. —యాడు-1. సంచరించు. 2. చలించు.
నడచు-తె. 1. గమనించు. 2. ప్రవర్తించు. రూ. నడుచు. ప్రే. నడపు, నడుపు. కృ. నడక, నడత, నడవడి. క్రి. నడతెంచు-(నడచు+తెంచు) నడచు.
నడత-తె. ప్రవర్తనము, నడవడి. రూ. నడితి, నడ్తి.
నడవ-తె. 1. తలవాకిటికిని లోపలివాకిటికినినడిమి చోటు. 2. సేతువు. 3. మార్గము. [నడవడి.
నడవడి-తె. నడత, చరిత్రము. రూ. నడవడిక,
నడి-తె. నడుముశబ్దమునకు సమాసమందువచ్చు రూపము. రూ. నడు. సమా. —కట్టు - బిగిగై నడుమునఁ గట్టుకొనుకట్టు, సారసనము. —త్రాడు-ఏనుఁగునడుమునఁగట్టుత్రాడు. కక్ష్య. నడికిరేయి-అర్ధరాత్రము. రూ. నడురేయి. నడివ్రేలు-మధ్యమ.
నడుకు-తె. 1. కంపించు. 2. కృ. కంపము. క్రి. నడుకొను.
నడుచు-చూ. నడచు.
నడుము-తె. 1. కౌను. 2. మధ్యభాగము. రూ.

నడుమ్మ. సమా. నడుమంతరము-1. కౌను. 2. మధ్యకాలము. 3. మధ్యకాలమునఁ గలిగినది. క్రి. నడుముకట్టుకొను-సిద్ధపడు. రూ. నడుమంత్రము,

నడ్డి-తె. 1. పూర్వకాయము వెనుకకు వంగియుండుట. (వ్య. గూను) 2. చప్పట. సమా. —గుంట-కుకుందరము. —ముక్కువాఁడు-అవటీటుఁడు. [త్తైనది.

నతము-స. 1. వంగినది. 2. వంకరైనది.3.లోఁ

నతి-స. మ్రొక్కు.

నత్త-తె. గుల్లయందు పురుగు.

నత్తి-తె. తడఁబడుచుమాటాడువ్యాధి. సమా. —వాఁడు-నత్తిగలవాఁడు, ఆక్షేపకుఁడు.

నత్తు-తె. 1. తడఁబడుచుమాటాడు. కృ. నత్తి. 2. ఆఁడువారి ముక్కుపోఁగు.

నదము-స. పడమరగాఁబాఱెడి యేఱు. 2. మడువు. 3. సముద్రము. 4. మోఁత.

నది-స. 1. ఏఱు. 2. అమడకుమీఱిపాఱెడియేఱు. సమా. నదీమాతృకము-ఏటినీళ్ల చేపండెడు పైరు గలదేశము.

నద్ధము-స. 1. కట్టఁబడినది. 2. పైకెత్తఁబడినది.

నన-తె. 1. పూవు. 2. మొగ్గ. 3. చిగురు. క్రి. ననయు, ననుచు. సమా. —ఁబోఁడి-అలరుఁబోఁడి. —కారు-వసంతము. —నీరు-మకరందము, తేనె. —విలుకాఁడు, —విలుతుఁడు-మదనుఁడు.

ననయు-తె. 1. పూచు. 2. చిగిరించు.

ననుఁబ్రాయి-తె. (నాను+ప్రాయి) చక్కగా ఉడుకనిబియ్యము. రూ. నన్బ్రాయి,

ననుచు-తె. 1. పూచు. 2. చిగిరించు. 3. మొగ్గయెత్తు. 4. అతిశయించు. 5.అనురాగమొందు. 6. ఇంపగు. కృ. ననుపు.

ననుపు-తె. 1. అనురాగము. 2. అతిశయము. 3. ఇంపు. సమా. —కత్తె-1. ప్రియురాలు. 2. విటి. —కాఁడు-1. ప్రియుఁడు. 2. విటుఁడు. క్రి. —వడు-స్నేహపడు.

నన్న-తె. కుఱుచ.

నన్నూఱు-తె. (నాలుగు+నూఱు) చతుశ్శతము.

నపుంసకుఁడు-స. పేడివాఁడు, షండుఁడు.

నప్త-స. 1. మనుమరాలు. రూ. నప్త్రి. 2. మనుమఁడు. 3. ముమ్మనుమఁడు.

నభము-స. 1.ఆకాశము. 2.మేఘము.రూ.నభస్సు. సమా. నభస్వంతుఁడు-వాయువు.

నమనము-స. వంగుట.

నమలు-తిను.

నమసితుఁడు-స. అర్చితుఁడు.

నమస్కారము-స. మ్రొక్కు. రూ. నమస్క్రియ,నమస్కృతి. క్రి. నమస్కరించు.

నమస్య-స. పూజ, సపర్య.

నమస్సు-స. నమస్కారము.

నమించు-స. నమస్కరించు.

నమితము-స. వంగినది. [లి, నెమ్మి, నెమ్మిలి.

నమిలి-తె.మయూరము.రూ. నెమలి, నమ్మి,నెమ్మి

నముచిసూదనుఁడు-స. ఇంద్రుఁడు.

నమూనా-హిం. మాదిరి.

నమేరువు-స. సురపొన్న చెట్టు. [నమ్మిగ.

నమ్మకము-తె. విశ్వాసము, నచ్చిక. రూ. నమ్మిక,

నమ్మి-చూ. నమిలి.

నమ్మిక-చూ. నమ్మకము. [నమ్మిగ.

నమ్ము-తె. విశ్వసించు. కృ. నమ్మకము, నమ్మిక.

న్రమము-స. వంగినది, నతము,

నయ-తె. అందము. రూ. నయము. సమా. —గారము-1. మృదుత్వము. 2. మృదువచనము. —గారి-మృదుత్వము కలవాఁడు.

నయనము-స. 1. కన్ను. 2. పొందించుట.

నయము-తె. 1. లాభము. 2. నునుపు. 3. మృదుత్వము. 4. అందము. 5. చౌక. స. 1. నీతి. 2. పొందించుట. క్రి. నయించు.

నర-తె. 1. వెండ్రుకలయందుఁగలుగు తెలుపు.2. తెల్లఁబాఱిన వెండ్రుక. రూ.నరపు.క్రి.నరయు.

నరకుఁడు-తె. దుష్టుఁడు. [నది) రూ.నారకము.

నరకము-స. దుర్గతి. (పాపముచేసి అనుభవించు

నఱకు-తె. 1. ఖండించు. 2. కృ. నఱకుడు.రూ.

నఱకుడు-తె.ఖండనము.రూ.నఱుకుడు. [నఱుకు.

నరగ-తె. భేరి. రూ. నరగజము.

నరపు-తె. నర. రూ. నరుపు. సమా., నరపగడ్డ

ము, నరపమీసము. మొ.)
నరము-తె. నాడి. [నరియు. కృ. నరపు, నరుపు.
నరయు-తె. ముదిమిచే వెంట్రుకలు తెల్లనగు. రూ.
నరవ-తె. కొండత్రోవ.
నఱవ-తె. అఱవ, సాధువుకానియావు.
నరాజి-తె. కత్తి. రూ. నరాజీ. నారాజి, నారాజీ.
నరియఁడు-తె. నక్క.
నరుఁడు-స. 1. మనుష్యుఁడు. 2. అర్జునుఁడు. 3. ఒకఋషి. సమా. నరపాలుఁడు-రాజు. (ఇట్లే నరపతి. మొ.)—వాహనుఁడు-కుబేరుఁడు.—సింహుఁడు-వి. నరసింగఁడు. నరేంద్రుఁడు-1. రాజు. 2. పాములవాఁడు.
నఱుజు-తె. అణువు. రూ. నజ్జు.
నఱుమాడు, నఱుము-తె. పొడిచేయు.
నర్తకి-స. 1. ఆటకత్తె. 2. ఆఁడేనుఁగు.
నర్తకుఁడు-స. నట్టువుఁడు. 2. పాములవాఁడు. 3. ఆడెడువాఁడు.
నర్తనము-స. నటనము, ఆట. క్రి. నర్తించు, నర్తిలు, నర్తిల్లు. సమా. నర్తనప్రియము-నెమలి.
నర్మము-స. పరిహాసము. సమా. నర్మసఖుఁడు-వేడుకచెలికాఁడు.
నర్మిలి-తె. అపేక్ష. రూ. అర్మిలి.
నల్టి-తె. ప్రయాసముచే పిదుకఁదగినయావు. 2. ఎద్దు.
నల-చూ. నల్ల. సమా. నలమేనిదొర-విష్ణువు.
నలఁక-తె. 1. వ్యాధి. 2. శ్రమము. 3. బాధ. రూ. నలఁకువ, నలుకువ.
నలఁగు-తె. 1. నలియగు. 2. పీడితమగు. 3. చెడు. 4. శ్రమపడు. కృ. నలఁక, నలఁకువ, నలఁగుడు.
నలఁగుడు-తె. పీడనము.
నలఁచు-తె. నలఁగఁజేయు.
నలకూబరుఁడు-స. కుబేరునికొడుకు.
నలదము-స. 1. వట్టివేరు. 2. పూఁదేనె.
నలి-తె. 1. రోగము. 2. పొడి. 3. నలఁగినది. 4. సన్నము. 5. అత్యంతము. 6. యోగ్యము. సమా. —గొట్టు-తుచ్ఛము. —తిండి-చిఱుతిండి.
నలికండ్లపాము-తె. రక్తపుచ్ఛిక. రూ. నలికిరి, నలికిఁచు.
నలికము-తె. సన్నఁదనము.
నలిగులి-తె. మిక్కిలి నలఁగినది.
నలినము-స. 1. తామర. 2. నీరు.
నలిని-స. 1. తామర. 2. తామరకొలను. 3. తామరతీఁగ.
నలియు-తె. నలఁగు,
నలు-తె. సమాసమందు నాలుగునకు వచ్చురూపము. సమా. —గడ-నాలుగుప్రక్కలు. —గురు-నాలుగుమంది. రూ. నలువురు, నల్గురు, నల్వురు. —తుము-నాలుగుతూములు. రూ. నల్తుము. —వ-(నాలుగు+వా) బ్రహ్మ, చతుర్ముఖుఁడు. —వంద్రు-(నాలుగు+పదుంద్రు) నలువది మంది. —వది-(నాలుగు+పది) నాలుగుపదులు. రూ. నల్వది. —పాల-చుట్టుకొల్లారు.
నలుఁగు-తె. 1. నలియగు. రూ. నలఁగు. ప్రే. నలుచు, నలుపు. 2. ఒడలురుద్దుకొననూఱిన సుగంధద్రవ్యములపిండి, ఉద్వర్తనము. 3. స్నానమప్పుడు వధూవరులకు నలుఁగుపిండి పెట్టుట.
నలుకువ-చూ. నలఁక.
నలుచు-తె. నలియఁజేయు. రూ. నలుపు.
నలుపు-తె. 1. ఒప్పిదము. 2. సామర్థ్యము.
నలుసు-తె. రేణువు.
నల్ల-తె. 1. నెత్తురు. 2. వి. (నీలము) నలుపు. సమా. —గ్రుడ్డు-కంటిలోనినల్లభాగము, కనీనిక. —చ్చిగాఁడు-(నల్ల+లచ్చనము+కాఁడు) భరద్వాజపక్షివంటి ఒక చిన్నపిట్ట. —ద్రావుడు-రక్కసుఁడు, అస్రపుఁడు. నల్లనయ్య-కృష్ణుఁడు, కఱివేల్పు. —నలువతాలుపు-బలరాముఁడు, నీలాంబరుఁడు.
నల్లవొ-తె. ఔరా. రూ. నల్లవో.
నల్లి-తె. (నల్ల+ఇ) పడకలోనుండి నెత్తురుత్రావు పురుగు, మత్కుణము.
నల్లిండ్లు-తె. (నల్ల+ఇండ్లు) అగ్రహారము.
నల్లిక-తె. నలికండ్లపాము.
నల్లె-తె. జేన.
నల్లేరు-తె. ఒకతెగతీఁగ, వజ్రవల్లి. రూ. నల్లెరు.
నవ-తె. దురద. రూ. నవ్వ.
నవఁత-తె. 1. నవయుట. 2. దుఃఖము.
నవకము-తె. మృదుత్వము. స. తొమ్మిది.
నవక్షారము-స. నవాసారము.

నవగోజ-తె. పెద్దగుడారము.
నవతి-స. తొంబది.
నవనము-స. స్తోత్రము.
నవనీతము-స. అప్పుడుచిలికియెత్తినవెన్న.
నవమము-స. తొమ్మిదవది.
నవమాలిక-స. విరజాజి. [మ్మిదవది.
నవమి-స. 1. పక్షమందు తొమ్మిదవతిథి. 2. తొ
నవము-స. 1. స్తోత్రము. 2. క్రొత్త. [కృ. నవఁత.
నవయు-స. రోగాదులచే కృశించు. 2. శుష్కించు,
నవరు-చూ. నగరు, [(Novel)
నవల-తె. ఆఁడుది. రూ. నవలా. అం. చిత్రికథ.
నవారు-హిం. మంచమున కల్లు నూలు పట్టె.
నవాసారము-వి. (నవక్షారము) ఒకదినుసుఉప్పు.
నవి-తె. కరగోడపెట్టుటకు త్రవ్విన నిడుపాటి
నవీనము-స. క్రొత్త. [పల్లము.
నవుకరి-హిం. కొలువు. రూ. నౌకరి.
నవుకరు-హిం. కొలువుకాఁడు. రూ. నౌకరు.
నవ్యము-స. 1. నూతనము. 2. నుతింపఁదగినది.
నవ్వు-తె. 1. హసించు. 2. వికసించు. 3. పరిహసించు. 4. అపహసించు. రూ. నవు, నగు, కృ. 5. హాసము. 6. వికాసము. 7. పరిహాసము. 8. అపహాసము. రూ. నగవు, నవు, నౌ సమా. —ఁబాటు-నగుఁబాటు. రూ. నవుఁబాటు. —టాల-పరిహాసము. రూ. నవ్వులాట.
నవ్వులబండి - నవ్వెడుస్వభావము కలవాఁడు,
నశించు-స. నాశమగు. [—కలది.
నశ్వరము-స. నశించునది.
నష్టము-స. 1. నాశమొందినది. 2. మఱుఁగుపడినది.
నష్టి-స. 1. నాశము. 2. ద్రవ్యనాశము.
నస-తె. 1. దురద. 2. ఉపద్రవము. సమా. —గూఁటి-కామోద్రేకముకలది. —గూఁడు-కామోద్రేకము. స. ముక్కు. రూ. నాసిక.
నసిమిరి-తె. దురద.
నసుకు-తె. 1. అసత్యవచనము.
నశ-స. ఏఁబదియవసంవత్సరము.

నా

నా-తె. నేను శబ్దమునకు ప్రాతిపదికము.
నాంది-స. 1. పెద్దలు చేయు ఆశీర్వాదము. 2. నాటక ప్రారంభమున జరపు మంగళము. 3. భేరి. సమా. నాందీకరుఁడు - 1. ఆశీర్వాదముచేయువాఁడు. 2. భేరివాయించువాఁడు. రూ. నాందీవాది.
నాఁగలి-తె. దున్నుసాధనము, లాంగలము. రూ. నాఁగెలు, నాఁగేలు. సమా. నాఁగటిచాలు పేరియతివ-సీత. —చిప్ప, —దుంప-మడకతుండు. —జోదు-బలరాముఁడు, హలాయుధుఁడు.
నాఁగు-తె. ధాన్యమునకు వడ్డిగానిచ్చు ధాన్యము.
నాఁచు-తె. 1. అపహరించు. రూ. నాఁచికొను. కృ. నాఁచికోలు. 2. తీఁగపాఁచి.
నాఁడు-తె. 1. అకాలము. 2. ఆదినము. 3. కాలము.
నాఁడెము-చూ. నాణెము.
నాకబలి-స. నాగవల్లి.
నాకము-స. 1. స్వర్గము. 2. ఆకాశము. సమా. నాకేశుఁడు-ఇంద్రుఁడు. నాకౌకసుఁడు-వేలుపు.
నాకిని-స. దేవతాస్త్రీ.
నాకు-తె. నాలుకతో రుచిచూచు, లేహనముచేయు.
నాక్రము-స. నక్రముఖమువంటిముఖముగలనక్క.
నాగ-తె. 1. పూజ్యమైన. 2. పెద్ద. సమా. నాగబెత్తము-మంత్రపూతమైనబెత్తము. నాగపసాని-నాగవల్లినడపుముత్తైదువ. రూ. నాపసాని.
నాగవల్లి - పెండ్లిలో నాలవనాఁడు జరపు శుభకార్యము. రూ. నాగవల్లి.
నాగఁడు-వి. శేషుఁడు. (అష్టనాగములు : అనంతుఁడు, వాసుకి, తక్షకుఁడు, శంఖపాలుఁడు, కుళికుఁడు, పద్మఁడు, మహాపద్మఁడు, కర్కోటకుఁడు.) సమా. నాగపాశము-వరుణుని యాయుధము. —లోకము-పాతాళము. —స్వరము-పాములవాఁడు ఊఁదు క్రోవి. (వి. నాగసరము) నాగాంతకుఁడు-గరుడుఁడు.
నాగఁడు-వి. (నాగము.) శేషుఁడు.
నాగదాళి-తె. ఒకతెగ ముండ్లపొద.
నాగము-స. 1. సత్తు. 2. తగరము. 3. పాము. 4. ఏనుఁగు. 5. కొండ.
నాగరంగము-స. నారింజచెట్టు. రూ. నారంగము.
నాగరము-స. 1. శొంటి. 2. తుంగ. 3. సంస్కృత లిపి. 4. నగరమునఁబుట్టినది.

నాగరికత-స. నాణెము.
నాగరికము-స. నాణెమైనది. [ము.స.తమలపుతీఁగ.
నాగవల్లి-తె. పెండ్లిలో నాలవనాఁడుచేయుశుభకార్య
నాగవాసము-తె. గొండెము తగిలించుఇనుపకమ్మి.
నాగిని-వి. (నాకిని) లోకాంతరముపొందిదేవతాత్వ
ముపహించిన ముత్తైదువ. [నాగులు.
నాగువు-వి. (నాగము) త్రాఁచు. రూ.నాగుఁబాము,
నాజూకు-హిం. నాణెము.
నాటకము-తె. పైరునాటుట. వి. 1. నర్తనము, ఆ
ట. 2. ప్రవర్తనము. సమా. నాటకసాల. నాట్య
శాల. స. నటింపయోగ్యముగా వ్రాయఁబడిన
గ్రంథము.(ఇవి రూపకభేదములంది నాటకము,
ప్రకరణము, భాణము, ప్రహసనము, డిమము,
వ్యాయోగము, సమవాకారము, వీథి, అంకము,
ఈహామృగము అని 10 విధములు)
నాటు-తె. 1. గ్రుచ్చు. 2. గ్రుచ్చుకొను. 3. కృ.
నాటుట. 4. గడ్డపాఱమున్నగువానిచే పొడిచిన
లోఁతైనరంధ్రము.
నాట్నము-తె. నాటుట. రూ. నాటనము, నాటకము.
నాట్యము-స. 1. నృత్యము.2.నృత్తగీతవాద్యముల
నాడా-హిం. సన్ననినూలుపట్టె. [కూడిక.
నాడి-స. 1. నరము. 2.గడియకాలము. 3.ఈనె.
4. కాఁడ. సమా. నాడీవ్రణము-నారికుఱుపు.
నాడిక-తె. దేశము. రూ. నాడు. స.గడియకాలము.
రూ. నాడి.
నాడు-తె. 1. నాటు. 2. దేశము. 3. గ్రామము.
నాడె-తె. సాలెవాఁడు నూలికండెనుంచుగొట్టము.
నాణకము-స. రూపాయలోనగునాణెము.
నాణెము-తె. 1. సొగసు, అలంకారము. 2. నాగ
రికత. రూ. నాణ్యము, నాఁడెము. వి.నాణకము.
సమా. నాణెకత్తె,—కాఁడు.
నాతము-తె. బత్తెము.
నాతి-తె. ఆఁడుది. రూ. నాతుక.
నాదము-స. ధ్వని. క్రి. నాదించు. సమా. నాదస్వ
రము-మేళగాండ్రుపాటలు పలికించుక్రోవి, స
నాదు-వి. (నాదము) ధ్వని. [న్నాయి.
నాదేయము-స. నదీసంబంధమైనది.
నాధము-స. ముకుఁద్రాడు. రూ. నాథము.

పరి-స. మిక్కిలి, యోగ్యమైన, బొత్తిగా అనునర్థములిచ్చు ఒక ఉపసర్గము. —కరము-1. పనిముట్టు. 2. పరివారము. సమా. —క్రమము-విహారము. క్రి. పరిక్రమించు. —క్రియ-చుట్టుకొనివచ్చుట. —క్షేపము-1. చుట్టుకొనియుండుట. 2.విత్తుట. —ఖ-అగడ్త. —గణనము-ఎన్నిక. క్రి. పరిగణించు. —గ్రహణము-ప్రియముతో గ్రహించుట. క్రి. పరిగ్రహించు. —గ్రహము - 1. పరిగ్రహణము. 2. భార్య. 3. శాపము. —ఘాతనము-ఇనుపకట్లగుదియ. రూ. పరిఘము. —ఘోషము - 1. ఉఱుము. 2. ప్రోఁత —చయము-ఎఱుక. రూ.పరిచితి. —చర్య-సేవ.—చారము-—పై.—క్రి.పరిచరించు. (పుం. పరిచారకుఁడు. స్త్రీ పరిచారిక.) —చ్ఛదము-దుప్పటి. —చ్ఛేదము-1. గ్రంథభాగము. 2. మేర. —జనము - బలఁగము. —ణతి-పరిపాకము.—ణద్ధము-కట్టఁబడినది. —ణయము-పెండ్లి. —ణామము - 1. క్షేమము. 2.మాఱురూపు.క్రి.పరిణమించు-1.మార్పునొందు.2.సంతోషించు. —ణేత-భర్త. —తాపము-సంతాపము. రూ. పరీతాపము. —తుష్టి-మిక్కిలి సంతోషము. —తోషము-—పై.— —త్యక్తము-బొత్తిగా విడువఁబడినది. —త్యాగము - బొత్తిగా విడుచుట. క్రి. పరిత్యజించు. —త్రాణము-రక్షణము. —దానము - వస్తువుల మాఱుపు, వినిమయము. —దేవనము-దుఃఖముతోడిమాట. క్రి. పరిదేవించు. —ధానము-ధోవతి. —ధి-1. పరివేషము. 2. యజ్ఞశాలయందు పశువునుగట్ట నాటిన పైపట్టగల కొయ్య.—పంథి-1. శత్రువు. 2. తెరువాటుదొంగ. —పాకము-పరువము. —పాలనము-చక్కఁగా కాపాడుట. క్రి. పరిపాలించు. (పుం.—పాలకుఁడు) —పూర్తి-చక్కఁగా నిండుట. —ప్లవము-1. నీరుకోడి. 2. కదలునది. —భవము-అవమానము. రూ. పరిభావము, పరీభావము. క్రి. పరిభవించు. —భాష-సంకేతవాక్యు.—భాషణము-1. నిందాసహితమైన ఉపాలంభము. 2. నియమము. —భూతము - అవమానింపఁబడినది. —భ్రమము-అంతటను తిరుగుట. క్రి. పరిభ్రమించు. —మళము-1. మంచితావి. 2. మెదుపుట. 3. రాయిడి. క్రి. పరిమళించు. —మాణము-కొలత. —మితి-కొలఁది. —రంభము - ఆలింగనము. రూ. పరీరంభము.—వర్తనము-వినిమయము. రూ. పరివర్తము, పరీవర్తము. క్రి. పరివర్తించు. —వాదము-దూఱు. రూ. పరీవాదము. —వాదిని-ఏడుతంతులుగల వీణ. —వాపనము-గొఱుగుట. —వాపము-1. విత్తుట. 2. పాదు. రూ. పరీవాపము. —వారము-1. పరిజనము.2. సేన.రూ.పరీవారము. —వాహము-కలుజు. రూ. పరీవాహము. —విగ్నము-ఉద్విగ్నము. —విత్తి-తమ్మునికి పెండ్లి కాఁగా పెండ్లిలేనియన్న. రూ. పరివిత్తుఁడు. —వృఢుఁడు - ప్రభువు. రూ. పరీవృఢుఁడు. —వృతము-చుట్టఁబడినది. రూ. పరీవృతము. —వేత్త-అన్నకంటెముందు పెండ్లాడినవాఁడు. —వేషము-1. గాలిగుడి. 2. చుట్టివచ్చుట. రూ. పరివేశము. —వేష్టనము-1. చుట్టివచ్చుట. 2. పరివట్టము. క్రి. పరివేష్టించు. —వ్రాజకుఁడు-సన్యాసి. రూ. పరివ్రాట్టు. —శిష్టము-కడపటమిగిలినది. —శీలనము-శోధనము. క్రి. పరిశీలించు. —శుద్ధి-మిక్కిలి శుద్ధి. —శోధనము - మిక్కిలి శోధనము. క్రి. పరిశోధించు. —శ్రమము-1. అలవాటు. 2.మిక్కిలి అలపు. —శ్రాంతి-మిక్కిలి యాఱట.—షత్తు-1.సభ. 2. సమూహము. —షేచనము-పుడిసిట నీళ్లుంచుకొని భోజనపాత్రాదుల చుట్టునువిడుచుట.క్రి. పరిషేచించు. —ష్కారము-1.చక్కఁబెట్టుట. 2. నగ. క్రి. పరిష్కరించు. —ష్కృతి - —పై.— —ష్వంగము-కౌఁగిలింత. —సరము-సమీపము. —సర్పము-చుట్టివచ్చుట. క్రి.

పరిసర్పించు. —హారము-విడుపు. క్రి. పరిహరించు. —హాసము-ఎగతాళి. రూ. పరీహాసము. క్రి. పరిహసించు. (వి.పరియాచకము.) పరీక్ష-పరిశీలనము(పుం.పరీక్షకుఁడు.)క్రి. పరీక్షించు. పరీతము - చుట్టుకొనఁబడినది. పర్యంకము-1. మంచము. 2. యోగపట్టె. పర్యంతము-వఱకు. వి.పరియంకము.) పర్యటనము-తిరుగుట. క్రి. పర్యటించు. పర్యవసానము - ముగియిక. పర్యస్తము - 1. పడినది. 2. కొట్టఁబడినది. పర్యాప్తము-1. యథేష్టము.2.తృప్తి.పర్యాప్తి-చాలునని నెడిబుద్ధి,తనివి. పర్యాలోచనము-చక్కఁగా ఆలోచించుట. క్రి. పర్యాలోచించు. పర్యుదంచనము-అప్పు. పర్యుషితము-చలిది.

పరిక-తె. ముగ్గు.

పరికరించు-వి. పరీక్షించు.

పరికించు-వి. 1. పరీక్షించు. 2. విచారించు.

పరికిణీ-తె. పావడ.

పఱిగ-తె. కోయునపుడు చేనిలోరాలినయెన్ను.

పరిఢవము-తె. అతిశయము. క్రి. పరిఢవిల్లు-1. ప్రివర్తిల్లు. 2. అతిశయిల్లు. ప్రే. పరిఢవించు.

పరితము-వి. (పరభృతము) కోయిల.

పరిది-వి. (పరిధి)సూర్యాది పరివేషము,గాలిగుడి.

పఱిపఱి-తె. పీడితము.

పరియ-తె. బద్ద. రూ. పఱియ.

పరియంకము-వి. (పర్యంకము) శయ్య.

పరియాచకము-వి. (పరిహాసము) గేలి.

పరియు-తె. 1. తప్పు. 2. చెడు. 3.మీఁదిభాగము మురిసి చెక్కలుగా రాలు.

పరివట్టము-వి. (పరివేష్టనము)విష్ణు ప్రసాదముగా గ్రహించి తలఁజుట్టుకొను పట్టు.

పరిసెనము-తె. గంతు.

పరీధావి-స. నలువదియాఱవ సంవత్సరము.

పరుండు-తె. (పడి+ఉండు) శయనించు.

పరుఁజు-వి. (పరంజము) కత్తిపిడి.క్రి.పరిఁజించు. పరుఁజుతోఁబట్టు. [3. ఇతరుఁడు.

పరుఁడు-స. 1. పరమాత్ముఁడు. 2. శత్రువు.

పరుగు-తె. 1. పరుగెత్తుట. 2. కోసుదూరము. రూ. పరువు. క్రి. పరుగెత్తు,పరుగిడు,పరువిడు.

పఱుచు-తె. 1. పడఁజేయు. 2. పఱచు. 3.పాటు పడఁజేయు. కృ. పఱుపు.

పరువము-వి. (పర్వము) యౌవనము.

పరువు-తె. 1. పరుగు. 2. గౌరవము. రూ.పర్వు.

పరుషము-స. 1. నిష్ఠురము. 2. నిష్ఠురవాక్యము. (వి. పరుసము.)

పరుస-తె. 1. పరస. 2. వి. కఠినుఁడు.

పరుసము-వి. 1. (పరుషము) కఠినము. 2. స్పర్శవేధి, సోఁకఁగా ఇనుము బంగార మగు వస్తువు.

పరుసు-తె. విధము. [రూ. పరుసవేది.

పరేతము-స. 1. పీనుఁగు. 2.భూతము. రూ.ప్రేతము. సమా. పరేతరాట్టు-యముఁడు.

పరోక్షము-స. ఇంద్రియగోచరము కానిది.

పరోఢ-స. (పర+ఊఢ) ఇతరుని పెండ్లాడిన నాయిక, పరకీయ.

పర్జన్యము-స. 1. ఉఱుము. 2.ఉఱిమెడు మేఘము.

పర్జన్యుఁడు-స. వర్షాధిదేవత, ఇంద్రుఁడు.

పర్ణము-స. ఆకు. సమా. పర్ణశాల-ఆకుటిల్లు.

పర్యయము-స. క్రమము తప్పుట. [రూ. పఱ.

పఱ్ఱ-తె. 1. ఉప్పుపండెడు బయలు. 2. బయలు.

పఱ్ఱియ-తె. బద్ద. రూ. పఱియ, పరియ, పఱ్ఱె.

పర్వతము-స. కొండ. [3. పండుగ.

పర్వము-స. 1. గనుపు. 2. దర్శప్రతిపత్సంధి.

పర్వరీణము-స. 1. గనుపు. 2. ఈనె. 3.ఆకులు

పర్శుక-స. ప్రక్కయెముక. [నలిపిన పసరు.

పలంకష-స. 1. పల్లేరు. 2. మోదుగుచెట్టు.

పలక-వి. (ఫలకము) 1.వ్రాయఁదగిన సాధనము. 2. కేడెము. 3. మ్రానులోనగువాని చెక్క.

పలకము-తె. చిన్నమంచము.

పలచము-తె. కప్పము. [ణము. 2. విరళము.

పలపల-తె. 1. రాలుట వేగుటయందగు ననుకరణము. 2. విరళము.

పలము-స. 1.నాలుగు కర్షముల యెత్తు. 2.మూఁడు తులములు. 3. మాంసము.సమా. పలాశి-పొల సుదిండి. రూ. పలాశుఁడు.

పలలము-స. 1. మాంసము. 2. బురద. సమా. పలలాశి-మాంసముదినువాఁడు.

పలవ-తె. రెండుకొమ్మల మొదలు.

పలవరము-వి. ప్రలాపము. క్రి. పలవరించు.

పలవించు, పలవు, పనవు. కృ. పలవరింత.
పలాయనము-స. పాఱిపోవుట.
పలాలము-స. 1. గింజలేని పోఁచ. 2. పలలము.
పలాశము-స. 1. ఆకు. 2. ఆకుపచ్చ. 3. మోదుగు చెట్టు.
పలితము-స. 1. నరపు. 2. నరవెంట్రుక. 3. బురద.
పలు-తె. 1. దంతము. రూ. పల్లు. 2. అనేకము. సమా.—కప్పు,—తెర-పెదవి.—తెంపు-దంతక్షతము. —గఱ-పండ్లపొడి. —గాఁడి-దొడ్డి. తలుపు. —గుంఁడు-అనేకులు. రూ. పలుగురు, పలువురు. —మాఱు-మాటిమాటికి. రూ. పలుమరు, పలుమాఱు. —వలువ-పెదవి. —విత్తు-పలువురకుఁబుట్టినవాఁడు. పల్లఱపులు-పెక్కుమాటలు.
పలుఁగు-తె. స్ఫటికము. [వివర్ణమగు.
పలుక-తె. తెల్లన. క్రి. పలుకఁబాఱు - తెల్లనగు,
పలుకు-తె. 1. మాటాడు. 2. అను. కృ. 3. నింద. 4. మాట. 5. విద్య. 6. తునుక. రూ. పల్కు. సమా. —ఁజెలి-సరస్వతి. —తత్తడి-చిలుక. —తోడు-మాటతోడు. —బడి-1. ఉచ్చారణము. 2. మాటచెల్లుబడి. —ఱాయి-ప్రతిధ్వని యిచ్చు శిల. క్రి. పలుకరించు-1. మాటాడు. 2. మాటాడించు. కృ. పలుకరింత, పలుకరింపు.
పలుగాకి-తె. దుష్టుఁడు. రూ. పలుగు, పల్గాకి.
పలుచ-తె. 1. దళసరికానిది. 2. చిక్కనకానిది.
పలుపు-తె. 1. తలుగు.
పలుము-తె. 1. ప్రలాపించు. 2. కృ. ప్రలాపము.
పలుసము-వి. (పరుషము) కఠినము. రూ. పరుసము.
పల్యంకము-స. 1. మంచము. 2. మంచె.
పల్యంకిక-తె. పల్లకి. (ఇది సంస్కృతసమాసమున ప్రయోగింపఁబడినది. సంస్కృతముకాదు. ఇట్టివే కైవారము, రాహుత్తుఁడు, పన్నీరము, మొ.)
పల్యయనము-స. గుఱ్ఱపుజీను. రూ. పల్యాణము.
పల్ల-తె. 1. పాటలవర్ణము. 2. కపిలవర్ణము. 3. ఎఱుపు. [రూ. పల్యంకిక, పల్లకీ.
పల్లకి-తె. మనుజులు మోసికొనిపోవు వాహనము.
పల్లట-తె. 1. చలనము. 2. వ్యత్యాసము. [బాఱు.
పల్లటిల్లు-తె. 1. చలించు. 2. తెల్లఁబోవు. 3. ఎట్టుఁ
పల్లటీ-హిం. ఎగవు.
పల్లన-వి. (పల్యాణము) 1. గుఱ్ఱపుజీను. 2. అంబారి. రూ. పల్లనము, పల్లము.
పల్లము-తె. 1. తగ్గు. 2. గుఱ్ఱపుజీను. క్రి. పల్లించు.
పల్లవము-స. 1. చిగురు. 2. చిగురుఁగొమ్మ.
పల్లవి-స. పాటమొదటిపాదము. [క్రి. పల్లవించు.
పల్లవితము-స. చిగిర్చినది.
పల్లవుఁడు-స. విటుఁడు.
పల్లాయనము-తె. మైత్రి.
పల్లి-స. 1. పల్లె. 2. బల్లి.
పల్లిక-తె. బద్దలతోనల్లినతట్ట.
పల్లియ-వి. (పల్లి) చిన్నగ్రామము. రూ. పల్లె. సమా. పల్లెకూటము-పాఠశాల. పల్లెటూరు-పల్లె.
పల్లు-తె. 1. దంతము. రూ. పలు. 2. పల్లము. రూ. పల్లుడు. సమా. పల్లొత్తు-దంతక్షతము.
పల్లెరు-వి. పలంకష. రూ. పల్లేరు.
పల్వలము-స. పడియ.
పవడము-చూ. పగడము.
పవడించు-తె. శయనించు. రూ. పవళించు. పవ్వడించు, పవ్వళించు. కృ. పవళింత, పవ్వళింత.
పవతుఁడు-చూ. పగతుఁడు.
పవనము-స. 1. గాలి. 2. తూర్పెత్తుట. రూ. పవము. సమా. పవనతనయుఁడు-1. హనుమంతుఁడు. 2. భీముఁడు. 3. అగ్ని. పవనాశనము-పాము, గాలిమేపరి.
పవమానుఁడు-స. గాలి. (వ్యు. పవిత్రముచేయువాఁడు, సంచరించువాఁడు.)
పవలు-చూ. పగలు.
పవాడము-తె. ఒకకార్యమునెఱవేఱఁ బ్రార్థించియదినెఱవేఱినయెడ దేవునియెదుటచేయుజిహ్వాచ్ఛేదనాది సాహసకృత్యము. రూ. పావాడము.
పవి-స. వజ్రాయుధము. (వ్యు. వైరశుద్ధిచేయునది.)
పవిత్రము-స. 1. జందెము. 2. దర్భ. 3. గోమయము. 4. పరిశుద్ధము.
పవిది-చూ. పగిది.
పవ్వళించు-చూ. పవడించు.
పశువు-స. 1. చతుష్పాదము. 2. ఆవు. సమా. పశుపతి-శివుఁడు. —మక్షిక-జోఁగ.

పశ్చాత్-స. వెనుక. సమా. —తాపము-వెనుకచిం
తించుట, అనుతాపము.
పశ్చిమము-స. 1. పడమటిది. 2. వెనుకటిది.
పశ్యతోహరుఁడు-స. 1. కమసాలెవాఁడు. 2.పచ్చె
పశ్యత్ఫలుఁడు-స. ముక్కంటి. [కాఁడు.
పస-తె. 1. సారము. 2. చాతుర్యము.
పసఁగు-తె. విశదమగు.
పసందు-హిం. అందము.
పసగరగొను-తె. పీడించు.
పసదనము-వి. (ప్రసాదనము) పారితోషికము.
పసను-తె. 1. ఎఱుపుమించిన పసుపువన్నె. 2.
బాగు. [లము.
పసరము-వి. (పశువు) గో మహిషజాతి. రూ.పస
పసరించు-వి.(ప్రసరించు)వ్యాపించు. [వ్యాపనము.
పసరు-తె. 1. ఆకురసము. 2. ఆకుపచ్చన. 3.
పసాదము-వి.(ప్రసాదము)అన్నము.క్రి.పసాపడు.
పసారము-హిం.(పన్సార్) అంగడి. రూ.పసారు.
పసి-తె. 1. పశ్వాదులమీఁదిగాలి. 2. వి. ఆవు.3.
లేఁత.సమా. —కాఁపు-గోపకుఁడు. —తిండి-
పులి. —పాప-లేఁతబిడ్డ.
పసిఁడి-తె. 1. బంగారు. 2. ధనము. రూ. పయిఁ
డి. పైఁడి. సమా. —కంటి-చిన్నజాతిగుడ్ల
గూబ,పైఁడికంటి. —కాయ-పొత్తిసూలికాయ,
పసిక-తె. పస.
పసిమి-తె. 1. ఆకుపచ్చన. 2. గోరోచనవర్ణము.
పసిరిక-తె. 1. పసరువన్నె. 2. కామెల.
పసుపు-తె. 1. హరిద్ర. 2. హరిద్రవర్ణము.
పస్తు-తె. ఉపవాసము.
పళ్లెము-తె 1. భోజనపాత్రము. 2. తాంబాళము.
రూ. పళ్లెరము, పళ్యము.

పా

పాంచజన్యము-స. విష్ణుశంఖము. (వ్యు. పంచజ
నుని ఎముక.)
పాంచాలి-స. 1. ద్రౌపది. (వ్యు. పాంచాలరాజు
కూఁతురు) 2. బొమ్మ. రూ.పాంచాలిక.
పాండరము-స. తెలుపు. రూ. పాండురము.
పాండవబీడు-తె. చాలకాలమునుండిదున్నని నేల.
పాండితి-స. పండితభావము. రూ. పాండిత్యము.
పాండిమ-స. తెలుపు. [3.తెలుపుమించినపచ్చన.
పాండువు-స. 1. తెలుపుపాఱురోగము.2.తెలుపు.
పాంథుఁడు-స. తెరువరి. [సువు.
పాంశువు-స. 1. దుమ్ము. 2. ఎరువు. రూ. పాం
పాంసనుఁడు-స. దూషకుఁడు.
పాంసుల-స. 1. అంకుటాలు. 2. భూమి.
పాఁకుడు-తె. పండ్లపాఁచి. రూ. ప్రాఁకుడు.
పాఁచి-తె. 1. పండ్లమురికి. రూ. ప్రాఁచి. సమా.
—తీఁగ-మజ్జిగను చిక్కనచేయు ఒకతీఁగ,
పాఁడి-తె. పాలు, క్షీరము. [బదర.
పాఁత-వి. (పురాతనము) 1. వస్త్రము. 2. చినిఁ
గినవస్త్రము, 3. బహుదినములనాఁటిది. రూ.
ప్రాఁత. క్రి. పాఁతగిలు, ప్రాఁతగిలు.
పాఁతఱ-తె. (పాఁతు+అఱ) 1. ధాన్యముంచు
టకై నేలత్రవ్వినపల్లము. 2. నిధి.
పాఁతు-తె. పూడ్చు. [ప్రాక.
పాక-తె. దూలములుంచకకట్టినయిల్లు, శాల. రూ.
పాకము-స. 1. పక్వము. 2. పంట. (కావ్యమం
దు పాకములుమూఁడు : కదళీపాకము,ద్రాక్షాపా
కము, నారికేళపాకము.)
పాకశాసనుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. పాకుఁడను
రక్కసుని చంపినవాఁడు.) పాకశాసని-ఇంద్రు
నికొడుకు, జయంతుఁడు.
పాకాన్నము-స. పెండ్లియందు మూఁడవనాఁటి బు
వ్వము. (వి. పాకెన.) [ప్రాకెన్న.
పాకెన-వి. పాకాన్నము. రూ. పాకెన్న, ప్రాకెన.
పాక్షికము-స. పక్షమునఁగలిగినది.
పాగా-తె. 1. తలగుడ్డ. రూ. పాగ.2. అశ్వశాల.
పాగు-వి. (పాకము) చక్కెరలోనగునవి కాఁచిన
ద్రవము.
పాచకుఁడు-స. 1. వంటవాఁడు. 2. అగ్ని.
పాచనము-తె. విరేచనము. రూ. పాసనము.
పాచనము-స. 1. ప్రాయశ్చిత్తము. 2. పులుసు.
పాచిక-వి. (పాశకము) అడ్డసాళ్లు. రూ. పాసిక.
పాచితము-వి. ప్రాయశ్చిత్తము. రూ. ప్రాచితము.
పాచు-తె. 1. తొలఁగించు. 2. చిక్కెడలించు.
పాట-తె. 1. కీర్తన. 2. విధము,

పాటకము-వి. స్ఫోటకము. రూ. పోటకము. స.1. పాడగము. 2. పట్టాకత్తి.
పాటచ్చరుఁడు-స. దొంగ. (వ్యు. పీడించుచుతిరుగువాఁడు. చినిఁగిన వస్త్రమునైనను తీసికొనువాఁడు.) [పాటించు.
పాటన-తె. 1. అలంకారము. 2. ఆదరణము. క్రి.
పాటనము-స. చీల్చుట.
పాటపాట-తె. కొంచెకొంచెము.
పాటము-తె. కెంపులు నాణెముచూచుట.
పాటలము-స. తెలుపుమించినయెఱుపు. [శక్తత.
పాటవము-స. 1. ఆరోగ్యము. 2. నైపుణ్యము.3.
పాటి-తె. 1. సామ్యము. 2. ప్రమాణము. 3.న్యాయము. 4. కొలఁది. క్రి.—గొను-సరిచేయు. సమా.—నేల-ఊరుపాడుపడిననేల.—రేవు-దిగినడచిపోఁదగినరేవు. [ధరించు.4.ప్రతీక్షించు.
పాటించు-తె. 1. ఆదరించు. 2. విచారించు. 3.
పాటితము-స.చీల్పఁబడినది.
పాటిల్లు-స. కలుగు. [జన్మెడ.
పాటీరము-స. 1. చందనము. రూ. పటీరము. 2.
పాటు-తె. 1. పడుట. 2. శ్రమము. 3. ఆపద. 4. అలయడఁగుట. క్రి. —పడు-శ్రమపడు.
పాఠము-స. పఠనము. సమా. పాఠశాల-బడి.
పాఠకుఁడు-స. చదువువాఁడు.
పాఠీనము-స. వేయికోఱలచేఁప, కొఱ్ఱమీను.
పాఠ్యము-స. పఠింపఁదగినది. [పాగడము.
పాడగము-వి. (పాటకము)స్త్రీల కాలియందె.రూ.
పాడి-తె. 1. ధర్మము. 2. వ్యవహారము. 3. న్యాయము. 4. స్వభావము.
పాడు-తె. 1. పాటపాడు. 2. పాటినేల. 3. పల్లె. 4. నాశము. క్రి. పాడఱు, పాడువడు, పాడు
పాడె-తె. శవవాహనము,ఖట్టిక. [వాఱు-నాశమగు.
పాడ్యమి-వి. (ప్రథమ) పక్షమందు మొదటితిథి.
పాణి-స. మనికట్టు మొదలు వ్రేళ్లతోఁగూడిన చేయి. సమా. పాణింధమము-కొలిమితిత్తి. పాణిగృహీత-పెండ్లము. —గ్రహణము-పెండ్లి. —పీడనము.—పై.
పాణిపదము-తె. అమ్మలపొది.
పాతకము-స. గొప్పపాపము. (ఇవిఅయిదు : స్వర్ణస్తేయము, సురాపానము, బ్రహ్మహత్య. గురుపత్నీ గమనము, ఇవి చేయువారితోడి సహవాసము.)
పాతము-స. పడుట. [లాడు-నర్తించు.
పాతర-వి. (పాత్రము) చట్టి, మొ. క్రి. పాతర
పాతాళము-స. క్రిందిలోకము. [కొన్నిచోట్ల.)
పాతిక-తె. నాలవభాగము. (25 రూప్యములు అని
పాతివ్రత్యము-స. పతివ్రతాత్వము.
పాత్రము-స. 1. యోగ్యము. 2. భాజనము. 3. నాటకవేషము. [సంద్రము.
పాథస్సు-స. జలము. సమా. పాథోధి, పాథోనిధి.
పాథేయము-స. దారిబత్తెము.
పాదట్టు-తె.ఇండ్లలోపలపట్టెడుబూసి.రూ.పాదొట్టు.
పాదము-స. 1. అడుగు. 2. కిరణము. 3. వేరు. 4. పాతిక. సమా. పాదకటకము-అందె. —గ్రహణము-అభివాదనము. —చారి-1. కాలిబంటు. 2. నడచిపోవువాఁడు. —జుఁడు-శూద్రుఁడు. —పము-చెట్టు. —పట్టము-అందియ. వి. (పాయవట్టము) —సరము-గజ్జెగొలుసు. పాదాగ్రము-మీఁగాలు.
పాదరసము-వి. (పారదము) రసము.
పాదాతము-స. పదాతిసమూహము.
పాది-తె. ఆలవాలము. రూ.పాదు. క్రి.పాదుకొను-1. నెలకొను. 2. నిలుచు.
పాదుక-స. పావకోడు. రూ. పాదువు.
పాదుసా-హిం. రాజు. రూ. పాదుసాహి. [ము.
పాద్యము-స. పాదములు కడుగుకొనుట కిచ్చుజల
పానకము-తె. ఫలరసము. స. బెల్లముకలిపిననీరు.
పానము-స. 1. త్రాగుడు. 2. త్రాగుడుగిన్నె. తె.
పానలు-తె. సందేహము. [పానవట్టము.
పానవట్టము-తె. లింగపీఠము.
పానీయము-స. త్రాగఁదగినది.
పానుపు-తె. 1. మంచము.2.పఱుపు.రూ.పాన్పు.
పాప-తె. 1. శిశువు. 2.కంటినల్లగ్రుడ్డులోని ప్రతిబింబము.
పాపఁడు-తె. 1. పురుషశిశువు. 2. బాలుఁడు.
పాపట-తె. కేశవీథి. సమా.—బొట్టు-లాలాటిక.
పాపటము-తె. గొర్తిపైరుమీఁదకలుపుపోవ దున్ను

సాధనము. రూ. పాపనము.
పాపము-స. దుష్కృతము. రూ. పాప్మము. సమా. పాపాత్ముఁడు, పాపచిత్తుఁడు, పాపి-పాపము కలవాఁడు. రూ. పాపుఁడు. పాపిష్ఠుఁడు-మిక్కి లి పాపి.
పాపు-తె. 1. పాయఁజేయు. 2. దున్ను.
పాపోసు-హిం. ముచ్చె.
పామ-స. గజ్జి.
పామరుఁడు-స. 1. అజ్ఞుఁడు. 2. నీచుఁడు.
పాము-తె. 1. ఢుద్దు. రూ. ప్రాము. 2. సర్పము. సహా. పాఁపజగము-నాగలోకము. —జన్నిఁగట్టు-వినాయకుఁడు. —తూపు-నాగాస్త్రము. (ఇట్లు పాఁపరమ్ము, మొ.) —మేపరి-1. గరుడుఁడు. 2. నెమిలి.
పాయ-తె. 1. చీలిక. 2. మునుము. సహా. —కట్టు-ఒకముఖ్యగ్రామముతోఁజేరినపల్లెల సమూహము. క్రి. —గిలు-తొలఁగు-—వడు-1. చీలు. 2. తొలఁగు.
పాయము-వి. (ప్రాయము) వయస్సు.
పాయవట్టము-వి. (పాదపట్టము) కాలియందె.
పాయసము-స. (పయస్సుతో వండినది) పరమాన్నము. (వి. పాసెము)
పాయి-తె. పాలు. స. త్రాగుఁబోతు.
పాయు-తె. 1. తొలఁగు. 2. చిక్కెడలు. 3. విడుచు. ప్రే. పాచు, పాపు. కృ. పాయ, పాపట, పాపటము.
పాయువు-స. గుదము.
పాఱ-తె. త్రవ్వుసాధనము, ఖనిత్రి. సమా. పాఱమ్ము-పాఱవంటివాడరగల యమ్ము.
పారంపరి-స. కులక్రమము. రూ. పారంపర్యము.
పారణ-స. ఉపవాసముండి మఱునాఁడు చేయు భోజనము. రూ. పారణము.
పారతంత్ర్యము-స. పరాధీనత.
పారదము-స. పాదరసము.
పారము-స. 1. ఆవలిదరి. 2. సమీపము. సమా. పారంగతుఁడు-దరిఁజేరినవాఁడు. రూ. పారగుఁడు. పారావారము-1. ఈవలావలిదరులు. 2. సముద్రము.
పారవశ్యము-స. పరవశత్వము.
పారాణి-తె. కుంకుమములోనగువానితో పాదములకుచేయు అలంకారము. క్రి. పారాణించు.
పారాయణము-స. 1. అంతయు. 2. అంతయుచదువుట. 3. పారమును పొందుట. (ముచేఁబోవునది.)
పారావతము-స. 1. పావురము. 2. కోఁతి. (వ్యు. బలముచేఁబోవునది.)
పారాశరి-స. 1. వ్యాసుఁడు. 2. ముని.
పారి-తె. 1. తడవ. రూ. పరి. 2. మన్ను.
పారికాఁపు-తె. పరిచరుఁడు.
పారితోషికము-స. (పరితోషముచే నొసఁగునది) బహుమతి.
పారిప్లవము-స. చలించునది.
పారీంద్రము-స. సింహము.
పారీణుఁడు-స. పారముముట్టినవాఁడు.
పారు-తె. 1. పరుగెత్తు. 2. పాసనముచేయు. కృ. పారుడు.
పాఱు-తె. 1. పరుగెత్తు. 2. ప్రవహించు. 3. ప్రసరించు. కృ. పాఱుడు. సమా. పాఱుఁడు-బ్రాహ్మణుఁడు. (పాఱు + వాఁడు.) స్త్రీ. పాఱుటక్క, పాఱుత. —ఁబోతు-పిఱికి. —టసుర-బమ్మరాకాసి. —వేఁట-విజయదశమినాఁడు చేయుదేవోత్సవము. క్రి. పాఱఁదోలు-తఱుము. —ఁబోయు-కుమ్మరించు. —వేయు-1. విసరివేయు. 2. విడుచు. పాఱుతెంచు-1. పరుగెత్తివచ్చు. 2. ప్రవహించు. రూ. పాఱ్తెంచు.
పారుపత్తెము-తె. 1. దొరతనమువారికియ్యవలసిన ధనమును జనులవలన రాఁబట్టెడు అధికారము. 2. అధికారము.
పారువ-తె. 1. జాడ. 2. చూపు. రూ. పార్వ.
పారువము-వి. (పారావతము) గువ్వ. రూ. పావురము, పావురాయి, పార్వము.
పారుష్యము-స. 1. పరుసఁదనము. 2. పరుషవచనము.
పార్థివ-స. పందొమ్మిదవసంవత్సరము.
పార్థివము-స. 1. గృహము. 2. పృథివీసంబంధమైనది.
పార్థివుఁడు-స. రాజు. (వ్యు. పృథివికలవాఁడు.)
పార్వణము-స. 1. పిండప్రదానము. 2. పర్వసంబంధమైనది.
పార్వతి-స. గౌరి.
పార్శ్వము-స. 1. ప్రక్క. 2. సమీపము.
పార్ష్ణి-స. 1. కాలిమడమ. 2. వెనుక. సమా. —గ్రాహుఁడు-దండెత్తిపోవురాజునకువెనుకనుండు శత్రువు.
పాలకి-చూ. పల్లకి. రూ. పాలకీ. సమా. —బొంగు చుక్క-మఘ.

పాలకుఁడు-స. రక్షకుఁడు.
పాలనము-స. రక్షణము. క్రి. పాలించు.
పాలసుఁడు-వి. (బాలిశుఁడు) *1*. మూర్ఖుఁడు. *2*. దుష్టుఁడు.
పాలిక-తె. నవధాన్యములనాటునుంచుపాత్రము.
పాలితము-స. రక్షింపఁబడినది.
పాలు-తె. *1*. తెల్లనగు. *2*. భాగము. *3*. వశము. *4*. సమీపము. *5*. క్షీరము. *6*. చెట్లనుండివచ్చు తెల్లనిరసము. సమా. పాలకడలి - క్షీరాబ్ధి. రూ. పాల్కడలి.——వెన్న - చంద్రుఁడు.—కుప్ప-పయోరాశి.—కొయ్య-యూపము.(ఇట్లు పాలగుంజ. మొ.) —చేరులు-గజ్జనరము.—కొఱ-తెల్లచొఱమీను. పాలడ-(పాలు + అడఁగు) బిడ్డలకుపాలుపోయుశంఖము. —పండ్లు-పుట్టుదంతములు. —పాపఁడు-పాలుత్రావుబిడ్డ. —మన్ను-సుద్ద. —మున్నీరు-క్షీరాబ్ధి. (ఇట్లు పాలవాఁగు, పాలవెల్లి. మొ.) పాలిండ్లు-స్త్రీస్తనములు. పాలికాపు-భాగస్థుఁడు. పాలిచుట్టము-దాయాది. —వాఁడు-*1*. జ్ఞాతి. *2*. భాగస్థుఁడు. పాలేరు-(పాలు+ఏరు) పాలికి దున్నెడు మడక. పాలేఱు-*1*. క్షీరనది. *2*. క్షీరాబ్ధి. క్రి. పాలాడు-ఖండించు. పాలారుచు-*1*. ఉపేక్షించు. *2*. నాశముచేయు. పాలుగొను-పంచుకొను. రూ. పాల్గొను. —పడు-*1*. పూనుకొను. *2*. స్వాధీనమగు. రూ. పాల్పడు. —పోవు-*1*. విభాగమగు. *2*. నిర్ణీతమగు. ప్రే. పాలుపుచ్చు.—వెట్టు-*1*. భాగించు. *2*. నిర్ణయించు.
పాలుమాలు-తె. సోమరితనముపొందు. రూ. ప్రాలుమాలు. కృ. పాలుమాలిక, ప్రాలుమాలిక.
పావంచ-తె. సోపానము.
పావకుఁడు-స. *1*. అగ్ని. *2*. సూర్యుఁడు. (వ్యు. పవిత్రముచేయువాఁడు.)
పావకోళ్లు-తె. పాదుకలు. రూ. పావలు, పావాలు.
పావడ-తె. *1*. గాగర. *2*. శుభ్రవస్త్రము. *3*. వస్త్రము.
పావడము-తె. కానుక.
పావనము-స. *1*. జలము. *2*. గోమయము. *3*. పవిత్రము.
పావని-స. *1*. ఆవు. *2*. గంగ. *3*. భీముఁడు. *4*. హనుమంతుఁడు. *5*. పవిత్రురాలు.
పావాడము-చూ. పవాడము.

పావి-వి. పాపి.
పావు-హిం. నాలవభాగము.
పావురము-చూ. పారువము.
పావులా-హిం. పాతికరూపాయ.
పాశకము-స. పాచిక.
పాశము-స. త్రాడు. (కేశపాశము - కేశసమూహము)
పాశి-స. *1*. వరుణుఁడు. *2*. యముఁడు.
పాశుపతము-స. *1*. పశుపతి అధిదైవతముగాఁగల యస్త్రము. *2*. పశుపతిమతము.
పాశుపాల్యము-స. పశుపోషణవృత్తి.
పాశ్చాత్యుఁడు-స. *1*. వరుణుఁడు. *2*. పడమటివాఁడు. *3*. వెనుకటివాఁడు.
పాషండము-స. వేదబాహ్యమగు ఒకమతము.
పాషాణము-స. *1*. ఱాయి. *2*. విషద్రవ్యము. తె. విషము.
పాసనము-చూ. పాచనము.
పాసిక-చూ. పాచిగ.
పాసెము-చూ. పాయసము.
పాళ-తె. పోకలోనగువాని కప్పుడుతోడిపూగుత్తి, కుహళి.
పాళము-తె. *1*. విధము. *2*. సమయము. *3*. కొలఁది. *4*. లోహపుకడ్డీ. రూ. పాళా.
పాళి-తె. జూదమాడుపలక. రూ. పాళియ, పాళె. స. *1*. అంచు. *2*. వరుస.
పాళియము-తె. *1*. కావలి. *2*. పాళెగానిపట్టనము. *3*. దండు. *4*. దండుదిగుచోటు. రూ. పాళెము. సమా. పాళెగాఁడు - పాళెమున కధికారి. పాళెముపట్టు-పాళెగానిపట్టణము. క్రి. పాళెము దిగు-దండువిడియు.

పి

పింగము-స. గోరోచనవర్ణము.
పింగలి-తె. (పిఱు+కలను+ఇ) వెనుకటిది, —వాఁడు.
పింగటించు-తె. అతిశయపుమాటలాడు. రూ. పింగళించు.
పింగళ-స. *1*. దక్షిణదిక్కునందలి ఆఁడేనుఁగుపేరు. *2*. ఏఁబదియొకటవ సంవత్సరము.
పింగళము-స. గోరోచనవర్ణము.
పింగళుఁడు-స. *1*. శివుఁడు. *2*. అగ్ని.
పింగాణి-(మహారా.) చిత్రవర్ణపుపనిగల ఒకదినుసు

తెల్లమట్టిపాత్రము.
పించము-వి. (పింజము) మదము. రూ. పీఁచము.
పించియము-వి. (పింఛము) నెమలిపురి. రూ. పిం
పింఛము-స. పించియము. [చెము.
పింజ-స. దూది.
పింజ-వి. (పింజనము) 1. దూదేకువిల్లు. 2. పుం
ఖము. సమా. పింజనగ్రోవి-చిమ్మనగ్రోవి. పిం
జారి-దూదేకువాఁడు.
పింజనము-స. దూదేకువిల్లు. [పసుపురంగు.
పింజరము-స. 1. బంగారు. 2. ఎఱుపుమించిన
పింజించు-తె. 1. పింజెత్రోయు. 2. నీళ్లచిలక
పింజిక-స. నూలిచుట్ట. [రిలఁజిమ్ము.
పింజూషము-స. గులిమి. [కుచ్చె.
పింజె-తె. ముందువెనుకల చెక్కుకొనెడి వస్త్రపు
పింఠ-స. విటులవాడ. (వి. పేఁట.)
పిండము-స. 1. బదుకుఁదెరువు. 2. ఇనుము.
3. అన్నపుపిడుచ. 4. పితృదేవతలకిచ్చు అ
న్నపుముద్ద. 5. గర్భము. 6. సమూహము.
పిండలి-వి. (పిండము) ముద్ద. [ల-భక్ష్యము.
పిండి-తె.పిష్టము.సమా.—కూడు-సంకటి.—వం
పిండిక-స. 1. బండికంటి నడిమితూము.2.పిక్క
మాంసము.
పిండితము-స. 1. దట్టము. 2. గుణింపఁబడినది.
పిండీకృతము స. ముద్దగాఁజేయఁబడినది.
పిండు-తె. 1. పాలు పితుకు. 2.రసము పిడుచు.
వి. (పిండము) 1. గుంపు. 2. చెండు. క్రి.
—గట్టు-గుంపుగూడు.
పిండె-తె. లేఁతకాయ. రూ. పిందియ.
పికపికలు-తె. చెల్లా చెదరు. రూ. పికాపికలు.
పికము-స. కోయిల. సమా. పికవర్ధనము-కాకి.
పిక్క-వి. (పిండిక) జంఘ.
పిక్కటిల్లు-తె. 1. నిండు.2.అతిశయించు. 3.వ్యా
పించు. 4. పిగులు. 5.వర్ధిల్లు.రూ.పిక్కటిలు.
పిక్కారు-తె. (పిదప+కారు) దాళవా.
పిక్కు-తె. 1. వెనుదీయు. 2. వంచించు. కృ.
3. వంచన. 4. మర్మము.
పిగులు-తె. బిగువుచే (వస్త్రము) చినుఁగు.
పిచండిలుఁడు-స. పెద్దకడుపువాఁడు.

పిచుమందము-స. వేఁపచెట్టు.
పిచ్చ-తె. 1. చిన్న. 2.హీనము. 3.పిచ్చి. సమా.
—పట్టు-ఉద్ధతత్వము.
పిచ్చలించు-తె. 1. అతిశయించు. 2. భయపడు.
3. ప్రశంసించు.
పిచ్చి-తె. ఉన్మాదము.
పిచ్చిక-తె. చటకము.రూ. పిచ్చుక.సమా.—కుం
టు-1. అనూరుఁడు. 2. కాళ్లులేనివాఁడు. రూ.
పిచ్చుకకుంటు, పిచ్చికకుంటు.
పిచ్చిల్లు-తె. చిప్పిల్లు.
పిచ్చు-తె. 1. చింతగింజ. 2. పిత్తకోశము.
పిటకము-స. 1. పుండు. 2. చిన్నగంప.
పిటము-స. గంప.
పిట్ట-తె. పక్షి. సమా. —కథ-చిన్నకథ.
పిట్టపిడుగు-తె.(పిడుగు+పిడుగు) అనివార్యము.
పిట్టు-తె. ఆవిరిచే ఉడికిన పిండి.
పిఠరము-స. వంటకుండ.
పిడి-తె. 1. కత్తిపరుఁజు. 2. పిడికిలి. 3. ఆఁడు
మృగము. సమా. —కట్టు - వింటినడుము,
లస్తకము. —కోల-మేఁడి. —గంట-నిడుపు
పిడిగల గంట. —మూర-ముడువఁబడిన వ్రేళ్లు
గల మూర. —వాటు-పనకట్టలను చేతికోలఁది
నెత్తి గింజలు రాలఁగొట్టుట. —సాన - కొయ్య
లకు రత్నములకు బెజ్జమువేయు సాధనము.
క్రి. —గొట్టు-ఎద్దుపట్టు.
పిడికిలి-తె. ముడువఁబడిన వ్రేళ్లుగల అఱచేయి.
ముష్టి. క్రి. పిడికిలించు-పిడికిటఁబట్టు.
పిడియము-తె. బాఁకు. రూ. పిడెము.
పిడివాదము-(అఱ.) మూర్ఖవాదము.
పిడుఁజు-తె. రక్తము పీల్చు పురుగు.రూ.పిడుఁదు.
పిడుక-తె. పిడుచగాఁజేసి తట్టినపేఁడ.
పిడుగు-తె. అశని, నిర్ఘాతము. రూ. పిడ్గు. సమా.
—కైదువు-వజ్రాయుధము.
పిడుచ-తె. అన్నము లోనగువానిముద్ద.
పిడుచు-తె. రసము లోనగువానిని పిండు.
పిడుత-తె. చిన్న మట్టికుండ.
పిణ్యాకము-స. 1. గానుగపిండి. 2. ఇంగువ.
పిత-స. తండ్రి.(వీరైదుగురు: కన్నవాఁడు,వడుగు

చేసినవాఁడు, చదువు చెప్పినవాఁడు, అన్నము పెట్టువాఁడు, వెఱపుదీర్చి కాపాడినవాఁడు.) సమా. పితామహుఁడు - 1. తండ్రి తండ్రి. (స్త్రీ. పితామహి.) 2. బ్రహ్మ. పితృపతి - యముఁడు. —యజ్ఞము - పితృతర్పణము. —వనము-శ్మశానము. పితృవ్యుఁడు - తండ్రి తోడఁ బుట్టినవాఁడు. [యముఁడు, పితృపతి.

పితర-వి. (పితృ) తండ్రి. సమా. —దొర -

పితరుఁడు-వి. (పితృ) 1. తండ్రి. 2. బ. పితృదేవతలు. సమా. పితరులచుక్క-మఘ.

పితలాటము-అప. (పిత్తలము+హాటకము) ఇత్తడిని బంగారుగాఁ జేయుపని, మోసము. రూ. పితలాటకము, పిత్తలాటకము.

పితాళ్లు-వి. పితరులు.

పితుకు-తె. పాలుపిండు. రూ. పిదుకు.

పితూరి-హిం. రాజద్రోహము, కుట్ర.

పిత్తము-స. ఒక ధాతువు.

పిత్తలము-స. ఇత్తడి. రూ. పిత్తడి.

పిత్ర్యము-స. తండ్రిది.

పిదప-తె. 1. వెనుక. 2. తక్కువ.

పిదపిద-తె. 1. అనుకు. 2. మృదువు. [మొ.)

పిన-తె. చిన్న. రూ. పిన్న. (పినతల్లి, పినతండ్రి.

పినద్ధము-స. 1. కట్టఁబడినది. 2. తొడుగఁబడినది.

పినాకము-స. 1. శివుని విల్లు. 2. త్రిశూలము. సమా. పినాకి-శివుఁడు. [పిలుఁగు.

పినుఁగు-తె. 1. లుబ్ధకుఁడు. 2. లుబ్ధుఁడు. రూ.

పిన్న-తె. చిన్న. రూ. పిన. (పిన్నపాప. మొ.)

పిపాస-స. నీరు త్రావనిచ్ఛ. (పుం. పిపాసువు.)

పిపీలిక-స. చీమ. రూ. పిపీలి.

పిప్పి-తె. రసముతీసిన ఆకు. మొ. రూ. పిప్పరి.

పిప్పిక-స. పండ్లలోని పాఁచి. [3. పరోక్షమందు.

పిమ్మట-తె. 1. మనోవ్యథ. 2. అనంతరము.

పిరంగి-హిం. పెద్దతుపాకి. రూ. పిరంగీ.

పిరి-తె. 1. మెలి. 2. వెంటి. రూ. పురి. క్రి. —గొను-పెనఁగొను.

పిఱికి-వి. (భీరుకుఁడు) భయశీలుఁడు. సమా. —కంద-అధైర్యము. —మెకము-జింక.

పిఱుఁదు-తె. 1. మొలకు వెనుకటిభాగము, నితంబము. 2. వెనుక. క్రి. —కొను-వెంబడించు.

పిఱుతివియు - (పిఱుఁదు+తివియు) వెనుదీయు. —తివుచు —తీయు, వోవు, —నను-—పై.— —వడు-1. వెనుదీయు. 2. భయపడు. —వెట్టు-అనాదరించు.

పిఱుము-తె. పరుష భావము.

పిరువీఁకు-తె. 1. పీఁకులాట. 2. బాధ. రూ. పిర్వీఁకు. క్రి. పిరువీఁకులాడు, పిరువీఁకుసేయు.

పిట్టి-తె. పిఱుఁదు.

పిలుఁగు-చూ. పినుఁగు.

పిలుక-తె. 1. పిట్టలోనగువానిపిల్ల. 2. చిన్న. రూ. పిల్క. సమా. —జుట్టు-చిన్న జుట్టు, పిల్లజుట్టు.

పిలుకు-తె. గర్వము. రూ. పిల్కు. క్రి. —మూరు, —మాలు-1. చచ్చు. 2. నశించు. ప్రే.—మార్చు, —మాల్చు.

పిలుచు-తె. ఆహ్వానించు. రూ. పిల్చు. కృ. పిలుపు, పిలుపుడు.

పిల్ల-తె. 1. పక్షిలోనగువాని నిసుఁగు. 2. పదుచు. 3. చిన్న. 4. బ. బిడ్డలు. సమా. —కాయ-బాలుఁడు. —జుట్టు - బాలుర ముందఱిసిగ. —నూయి-నూయిలోపలి చిన్ననూయి.—మెఱము-తలక్రిందుగావేయు పల్లటీ. —వ్రేలు - చిటికెనవ్రేలు. పిల్లేరుగంతు-పిల్లమెఱము.

పిల్లఁగ్రోయి-తె. మురళి. రూ. పిల్లఁగ్రోవి, పిల్లనఁగ్రోలు, —గ్రోవి.

పిల్లాకము-స. పక్షిపిల్ల.

పిల్లి-తె. మార్జాలము. సమా. —కన్రతనము-వైడూర్యము. —గడ్డ-పునుఁగుచట్టము.

పిల్లు-తె. కసవు. రూ. పులు, పుల్లు.

పిశంగము-స. కపిలవర్ణము. [(వి. పిసాసి.)

పిశాచము-స. ఒక తెగ దేవయోని. (స్త్రీ. పిశాచి,)

పిశితము-స. మాంసము. [3. దుష్టుఁడు.

పిశునుఁడు-స. 1. నారదుఁడు. 2. కొండెగాఁడు.

పిష్టకము-స. 1. నూఁబొడి. 2. పిండివంట.

పిష్టము-స. 1. పిండి. 2. పొడిచేయఁబడినది.

పిస-తె. అవివేకము.

పిసక-తె. తలయందు చెమటచే బందనగొనుముఱికి.

పిసరు-తె. 1. మిగత. 2. లేశము. 3. మలము.

పిసాసి-చూ. పిశాచము.

పిసాళము-తె. 1. వికాసము. 2. పరిహాసము. 3. ప్రకాశము. 4. వ్యాపనము. 5. దొంగయెత్తు.
పిసాళి-తె. పిసాళముగలది. క్రి. పిసాళించు.
పిసిడి-తె. లోభి. రూ. పిసినారి, పిసిని,పిసినిగొట్టు.
పిసుకు-తె. 1. మర్దించు. 2. కాళ్లొత్తు.
పిహితము-స. కనుతెప్పమూఁత. 2. కప్పఁబడినది.
పిల్లారి-(అఱ.) వినాయకుఁడు.

పీ

పీఁకు-తె. 1. పెఱుకు. 2. తీసివేయు. క్రి. పీఁకులాఁడు-పెనఁగులాడు. కృ. పీఁకులాట. పీఁకు పీఁకాడు-పెఱుకులాడు.
పీఁకె-తె. 1. నాగసరములోనగు వాద్యముఖమునఁ జొప్పించు క్రోవిపుల్ల. 2. కాళవలెఁజుట్టిన ఆకుచుట్ట. 3. త్రాగిమిగిలినచుట్ట. క్రి. —వాఱు- 1. చప్పటయగు. 2. కృశించు.
పీఁచము-చూ. పింఛము.
పీఁచు-తె. పెనఁచుకొన్న సన్ననార.
పీఁట-వి. (పీఠము) ఆసనము. క్రి. —వెట్టు-ఒక చోటనే పాదుకొను.
పీఠము-స. పీఁట. రూ.పీఠి.
పీఠిక-స. 1. గ్రంథము మొదట వ్రాయు పుట్టుపూర్వోత్తరము. 2. మేలైనపీఠము.
పీడ-స. బాధ. క్రి. పీడించు.
పీడనము-స. రాయిడి.
పీడితము-స. 1. పీడింపఁబడినది. 2. పిసుకఁబడినది.
పీడ్యమానము-స. పీడింపఁబడుచున్నది.
పీత-వి. ఎండ్రి.
పీతము-స. 1. ఎండ్రి. 2. పసుపువన్నె. 3. త్రాగఁబడినది. సమా. పీతాంబరుఁడు-విష్ణువు. పచ్చవలువదారి.
పీనము-స. 1. సంతోషము. 2. బలిసినది.
పీనసము-స. ముక్కునుచెఱచురోగము.
పీనాహము-స. నూతివాతికట్టు, తాగాఁడి.
పీనుఁగు-స. శవము. రూ. పీన్గు.సమా. —ఁదిండి-పిశాచము.
పీయి-తె. మలము. సమా. పీఁగ్రద్ద-అతాయి, ఒక తెగ పెద్దగద్ద.పీతిరిగ్రద్ద.—పై.—.—గుంట-ముఱికిగుంట.
పీయూషము-స. 1. అమృతము. 2. జున్నుపాలు. (వ్యు. పానము చేయఁబడునది.)
పీరు-తె. పిగులు. రూ. పీలు.
పీరుచు-తె. జుఱ్ఱు. రూ. పీర్చు, పీలుచు, పీల్చు.
పీల-తె. బక్క.
పీలిక-తె. వస్త్రములోనగువాని ఖండము.
పీలు-చూ. పీరు.
పీలుకము-స. పక్షిపిల్ల.
పీలుచు-చూ. పీరుచు.
పీవరము-స. 1. తాఁబేలు. 2. బలిసినది. 3. క్రొవ్వినది.

పు

పుంఖము-స. బాణముగల క్రిందిచివర, పింజ.
పుంగవము-స. 1. ఎద్దు. 2. డు. (ఉత్తరపదమగుచో) శ్రేష్ఠుఁడు.
పుంజము-స. రాశి, ప్రోగు. క్రి. పుంజీభవించు-రాశిపడు.
పుంజి-వి. (పుంజము) సమృద్ధి. క్రి. —కొను-గుబురుకొను.
పుంజు-తె. మగకోడి. సమా. —తాలుపు-కుమారస్వామి.
పుంట-తె. సంధ్య. రూ. పూఁట.
పుండరీకము-స. 1. తెల్లతామర. 2. తెల్లగొడుగు. 3. పెద్దపులి. 4. ఆగ్నేయదిక్కునందలి యేనుఁగు.
పుండలించు-తె. అభూత కల్పనముచేయు.
పుండు-తె. వ్రణము.
పుండ్రము-స. 1. నలుపుకలిసిన యెఱ్ఱ చెఱకు. 2. తెల్లతామర. 3. నుదుటి నామము.
పుంత-తె. ఉపరథ్య.
పుంభావము-స. 1. పురుషత్వము. 2. ప్రౌఢిమము.
పుంశ్చలి-స. ఱంకుటాలు.
పుంసవనము-స. గర్భిణికి మగబిడ్డ పుట్టవలెనని చేసెడి కార్యము.
పుక్క-తె. బుగ్గ.
పుక్కిలి-తె. బుగ్గలోపలి భాగము.క్రి.పుక్కిలించు, పుకిలించు. కృ. పుకిలింత. పుక్కిలింత.
పుచ్చడీక-తె. సిగ్గరి.
పుచ్చు-తె. 1. పుప్పిపట్టు. రూ.ప్రుచ్చు. 2. పంపు. 3. గ్రహించు. 4. పెఱుకు. కృ. పుప్పి. క్రి. —కొను-గ్రహించు. కృ. పుచ్చుకోలు.
పుచ్చె-తె. 1. తల పుఱ్ఱె. 2.టెంకాయ బొండ్లము.

పుచ్ఛము-స. 1. తోఁక. 2. వెనుకప్రక్క.

పుట-వి. (పృష్ఠము) పుస్తకపు కాగితమందొక ప్రక్క. రూ. పౌరట.

పుటపుటన-తె. 1. అధికము. 2. సమృద్ధము.

పుటభేదము-స. పట్టణము. రూ. పుటభేదనము.

పుటము-వి. 1. (ప్లుతము) ఒక అశ్వగతి. 2. (స్ఫుటము) స్పష్టము. క్రి. పుటముబ్బు-మీఁదికుబ్బు. స. 1. పూలబుట్ట. 2. దొప్ప. 3. గుట్టిపుగిట్ట. 4. మందులను కుండమునసుంచుట.

పుటి-స. 1. పూలబుట్ట. 2. దొప్ప.

పుటిక-వి. (పుటి) చిన్నగంప. రూ. పుట్టిక.

పుటితము-స. 1. దోసిలి. 2. కుట్టఁబడినది. 3. గొప్పగాఁ జేయఁబడినది.

పుట్ట-తె. 1. వల్మీకము. 2. జన్మస్థానము. సమా. —కాఁపు - భల్లాకము. —కాలు - పుట్టవలె దుర్మాంసము పెరిగిన కాలు. —కూడు - చీమ గ్రుడ్లతోఁగలిసిన పుట్టమట్టిముద్ద. —తిండి - భల్లూకము. —కొక్కు - భూస్ఫోటము. రూ. పుట్టగోఁగు. —కోట - కోటగోడకు బలముగా బయటిప్రక్క వేసిన తిన్నె. —గోఁచి - కౌపీనము. —చెండు-బంతి. —తేనె-పుట్టలో పెట్టిన పెరతేనె. —తేలు-మండ్రగబ్బ. —ఁబుట్టువు-

పుట్టము-వి. (పటము) వస్త్రము. [వాల్మీకిముని.

పుట్టి-తె. 1. ఇరువది తూములు. 2. తెప్ప.

పుట్టిక-చూ. పుటిక.

పుట్టు-తె. 1. జన్మించు. కృ. 2. జననము. రూ. పుట్టుక, పుట్టుగు, పుట్టువు. పుట్టినిల్లు - మాతృగృహము. రూ. పుట్టినయిల్లు, పుట్నిల్లు. సమా. —కల్లరి-జన్మమాదిగా కల్లలాడువాఁడు. —గట్టు-ఉదయాద్రి. —గొడ్డు - బిడ్డలులేనిది; వంధ్య. —గ్రుడ్డి-జనుషాంధుఁడు. —చెయువు-జాతకర్మము. —బడి-ఉత్పత్తి. —మచ్చ-పుట్టుకతో చర్మముపై ఏర్పడిన గుఱుతు.

పుడమి-వి. (పృథివి) భూమి. సమా. —తాలుపు-1. శేషుఁడు. 2. రాజు. 3. పర్వతము. —పట్టి-1. అంగారకుఁడు. 2. నరకాసురుఁడు. 3. సీత. —పుట్టు-చెట్టు. —ఱేఁడు-రాజు. —వేలుపు-భూసురుఁడు.

పుడికిరించు-తె. కొంచెముగా ఇచ్చు. రూ. పుడుకు, పుణికిరించు, పుణుకు. కృ. పుడికిరింత, పుణికిరింత.

పుడిసిలి-తె. కుదియఁబట్టిన చేరలోసగము, ప్రసృతి. క్రి. పుడిసిలించు-పుడిసిటఁబట్టు.

పుడుక-తె. పుల్ల.

పుడుకు-తె. 1. కొంచెముగా ఇచ్చు. 2. ఇచ్చు. 3. అయిదువేళ్లతో గ్రహించు. 4. కృ. ఈవి. రూ. పుణుకు. సమా. —ఁగల్లు - చింతామణి. —ఁదొడుకు-కామధేనువు. —మ్రాను - కల్పవృక్షము.

పుణ్యజనుఁడు-స. 1. నైరృతి. 2. రాక్షసుఁడు. 3. యక్షుఁడు. 4. పుణ్యాత్ముఁడు.

పుణ్యము-స. 1. ధర్మము. 2. సుకృతము. 3. పవిత్రము. (వి. పున్నెము) సమా. పుణ్యభూమి-వింధ్య హిమవంతములకు మధ్యదేశము. పుణ్యాహవాచనము-అశుద్ధినివారక కర్మము.

పుతపుత-తె. చలనమందగు ననుకరణము. క్రి. —పోవు-వివశమగు.

పుత్త-వి. (పృష్ఠము) వీఁపు.

పుత్తడి-తె. 1. బంగారు. 2. వి. బొమ్మ. రూ. పుత్తళి.

పుత్తళి-తె. చూ. —పై. — స. బొమ్మ. రూ. పుత్తళిక.

పుత్తిక-స. పెరతేనెటీఁగ.

పుత్తెంచు-తె. (పుచ్చు+తెంచు) పుచ్చు, పంపు.

పుత్త్రి-స. 1. కూఁతురు. 2. పుత్తళిక. రూ. పుత్త్రిక.

పుత్త్రుఁడు-స. కొడుకు. (వ్యు. పుత్ అను నరకము నుండి రక్షించువాఁడు. వీరుపన్నిద్దఱు : ఔరసుఁడు, క్షేత్రజుఁడు, దత్తుఁడు, కృత్రిముఁడు, గూఢోత్పన్నుఁడు, అపవిద్ధుఁడు, కానీనుఁడు. సహోఢజుఁడు, క్రీతుఁడు, పౌనర్భవుఁడు, స్వయందత్తుఁడు, జ్ఞాతిరేతుఁడు.)

పుదియబొట్టు-తె. ఊర్ధ్వపుండ్రము.

పునర్భవ-స. చంద్రకళ. [లఁబుట్టినది.

పునర్భవము-స. 1. గోరు. 2. సంసారము. 3. మర

పునర్భువు-స. మాఱుమనువుది.

పునర్వసు-స. ఏడవ నక్షత్రము.

పునశ్చరణము-స. మరల పఠించుట.

పునస్సంధానము-స. విచ్ఛిన్నమైన అగ్నిని మరల హోమకుండమునఁ గూర్చుట.

పునాది-హిం. గోడలకు బలముగా నేల లోఁతుగా
పునీతుఁడు-స. పవిత్రుఁడు. [త్రవ్వి పెట్టు గోడ.
పునుఁగు-గె. మార్జారికవలనఁ గలుగు గంధద్రవ్య
ము. సమా. —చట్టము-పునుఁగుండు కోశము,
బిడాలకము. —పిల్లి-మార్జారిక. [శివుఁడు.
పునుక-తె.తలచిప్ప, కపాలము.సమా. —తాలుపు-
పునెము-చూ. పున్నెము. [తిథి.
పున్నమ-వి. (పూర్ణిమ) శుక్లపక్షమున పదునైదవ
పున్నాగము-స. 1. సురపొన్నచెట్టు. 2. ఇంద్రుని
యేనుఁగు. 3. పురుష శ్రేష్ఠుఁడు.
పున్నెము-వి. (పుణ్యము) సుకృతము. రూ.పున్ని
యము, పునెము.
పుప్పము-వి. (పుష్పము) పూవు.
పుప్పి-తె. పుచ్చుట. [పరాగము.
పుప్పొడి-తె.(పువ్వు + పొడి) పూలయందలిదూళి,
పుబ్బ-వి.(పూర్వఫల్గుని)పదునొకండవ నక్షత్రము.
పుయిలోడు-తె. సంకోచించు, వెనుదీయు. కృ.
పుయిలోట. [లను నాశముచేయువాఁడు.)
పురందరుఁడు-స.ఇంద్రుఁడు. (వ్యు. శత్రుపురము
పురంధ్రి-స. 1. కుటుంబిని. 2. ఆఁడుది.
పురః-స. ముందు. సమా. పురస్కారము-1.ముం
దిడుట. 2. పూజ, రూ. పురస్క్రియ, పుర
స్కృతి. క్రి. పురస్కరించు. పురస్సరుఁడు -
ముందునడచువాఁడు. పురస్కృతము-1. ముం
దిడఁబడినది. 2. పూజింపఁబడినది. 3.పరిగ్ర
హింపఁబడినది. పురోగముఁడు-పురస్సరుఁడు.
రూ. పురోగామి, పురోగుఁడు. —ధసుఁడు -
పురోహితుఁడు. రూ. పురోధ. —భాగి - ఎప్పు
డును తప్పులు వెదకువాఁడు. —హితుఁడు -
శుభాశుభ కర్మములు చేయించుచు మేలుకీళ్లను
తెలుపుచుండెడి ఆచార్యుఁడు.
పురఁట-చూ. పూఁట. [పురణించు.
పురడించు-తె. 1. వర్ధిల్లు. 2. విజృంభించు. రూ.
పురపురలాడు-తె. మిక్కిలి యపేక్షించు.
పురము-స. 1. పట్టణము. 2. శరీరము. 3.ఇలు.
సమా. పురహరుఁడు-శివుఁడు. (ఇట్లు పురవైరి,
పురారి. మొ.)
పురాకృతము-స. పూర్వము చేయఁబడినది.

పురాణము-స.సర్గము ప్రతిసర్గము వంశము మన్వం
తరము వంశానుచరితము అను ఐదులక్షణములు
గల గొప్పగ్రంథము. (ఇవి పదునెనిమిది:
బ్రహ్మ, పద్మ, విష్ణు, భాగవత , నారదీయ,
మార్కండేయ, ఆగ్నేయ, భవిష్యత్, బ్రహ్మ
వైవర్త,లింగ,వరాహ,వాయు,స్కాంద,వామన,
కూర్మ, మత్స్య, గరుడ, బ్రహ్మాండములు.)
పురాణించు-తె. 1. వర్ధిల్లు. 2. విజృంభించు.రూ.
పురాయించు. స. పురాణముచెప్పు.
పురి-తె. 1. మెలి.2.నెమిలి పింఛము.రూ.పిరి.
3. ఆక్రమణము. సమా. —పిట్ట-నెమిలి. క్రి.
—కొను-కవియు.—విచ్చు-పాయు.—వెట్టు-
1. ప్రేరేఁచు. 2. మెలివెట్టు. స. పట్టణము.
పుఱియ-తె. పునుక. రూ. పుఱ్ఱె, పుఱ్ఱియ.
పురీతత్తు-స. ప్రేవు.
పురీషము-స. మలము.
పురుగు-తె. క్రిమి. రూ. పురువు,పుర్వు, పుర్వు.
పురుడు-తె. 1. జాతాశౌచము.2.సమానము.సమా.
పురుటాలు-బాలెంత. పురుటిల్లు - ప్రసవగృహ
ము. క్రి. పురుడించు-1.పోలికయగు.2.పోలు.
పురులోము-తె. (పురులు + ఓము) క్షాత్రము మెఱ
యించు.
పురుషము-స. క్రియలమీఁది విభక్తుల సంజ్ఞ. ఇవి
ఉత్తమ, మధ్యమ, ప్రథమ అని మూఁడు.
పురుషుఁడు-స.1.మనుష్యుఁడు.రూ. పూరుషుఁడు.
2. పరమాత్మ. పురుషకారము-పురుషయత్న
ము. పురుషాయితము-ఉపరతి. పురుషార్థము -
పురుష ప్రయోజనము.ఇవి నాలుగు : ధర్మము,
అర్థము, కామము, మోక్షము. పురుషోత్తముఁ
డు-1. విష్ణువు. 2. శివుఁడు.
పురుహూతుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. యజ్ఞము
లందు మిక్కిలి పిలువఁబడువాఁడు.)
పురె-తె. ప్రశంసార్థకము. రూ. పురే.
పురోడాశము-స. 1. యజ్ఞార్థమైన అపూపము.
2. సోమలత రసము. 3. హుతశేషము.
పుఱ-తె. ఎడమ.
పుఱ్ఱు-తె. పలుచని బెల్లము,మలము. మొదలగునవి.
పులకండము-తె. కండచక్కెర, కలకండ.

పులకము-స. 1. పులగము. 2. పురుగు. 3. బ. గగుర్పాటు. రూ. పులకలు. క్రి. పులకించు- గగుర్పాటు గలదియగు. [రించు.
పులకరము-వి. (పులకము) గగుర్పాటు.క్రి.పులక
పులగము-వి.(పులకము) పెసరపప్పుఁజేర్చి వండిన
పులపొడుచు-తె. ఱెప్పవేయక చూచు. [అన్నము.
పులము-స. 1. గగుర్పాటు. 2. విపులము.
పులసరము-తె. పాకము చెడుటచేఁగలుగు పులుసు.
పులసరి-తె. గర్విష్ఠుఁడు.
పులాకము-స. 1.పొల్ల.2.మెతుకు. 3.సంక్షేపము.
పులి-తె. 1. వ్యాఘ్రము. 2. పులిసినది. సమా. —కడుగు-పులిసిన కడుగునీరు. —కూడు - పులిసిన అన్నము. —కోద-పులివంటి మోము గలిగిన సాలెపురుగువంటి పెద్దపురుగు. —గంజి-పుల్లనీళ్లు. —గాయము - ఆఱిన గాయపు మచ్చ. —త్రేఁపు-అజీర్ణముచే పులుపుగావచ్చు త్రేఁపు. —నీరు-రక్తము చెడి గాయమునుండి వచ్చు నీరు, నీచు.
పులినము-స. ఇసుకదిన్నె, సైకతము.
పులిపిరి-తె. దేహముపై మిరియమువలె పెరుగు దుర్మాంసము. రూ. పులిపులి, పుల్పిరి. [పుల్లె.
పులియ-తె. 1. విస్తరి.2. ఎంగిలాకు.రూ.పుల్లియ,
పులియు-తె. పుల్లనగు. కృ. పులుపు, పులుసు.
పులిరుసు-చూ. పుల్లిరుసు.
పులు-తె. 1. రత్నమాలిన్యము. 2. కనవు. రూ. పిల్లు, పుల్లు. సమా. —దిండిఱాయి - ఇంద్రనీలము. —మానిసి-అల్పుఁడు. —మ్రాను - తాళ నారికేళాది తృణద్రుమము.
పులుఁగు-తె. పక్షి. సమా. —పిట్ట - గుడ్లగూబ. —ఱాయి-గరుడపచ్చ. —ఱేఁడు-గరుడుఁడు.
పులుగాకు-తె. ఉపద్రవము.
పులుగు-తె. 1. గుఱుతు. 2. జాడ. సమా. పులుగరి-జాడయెఱిఁగినవాఁడు.
పులుప-తె. పుల్లని పలుచని యూరుఁబిండి.
పులుము-తె. 1. రుద్దు. 2. నలుపు. 3. ఉసుము. 4. కుష్ఠరోగము.
పులుసు-తె. 1. ఆమ్లము. 2. కూర.
పులోమజ-స.శచీదేవి.(వ్యు.పులోమునికూఁతురు.)
పులోమజిత్తు-స. ఇంద్రుఁడు. (వ్యు. పులోముని జయించినవాఁడు.) [ముఁడు.
పుల్కసుఁడు-స. 1. బోయ. 2. మాలఁడు.3.అధ
పుల్ల-తె. 1. పుడక. 2. సమిధ. 3.పులుపుగలది. 4. పసుపుమించినతెలుపుగలది.సమా. —ఁగూర - ఎనిపిన పుల్లనికూర. —నీళ్లు - కూటినీళ్లు. పుల్లావు-కపిలధేనువు. పుల్లిరుసు - (పుల్ల + ఇరుసు) తొండపుత్రాటికి అనువలగా నమర్చిన ఇరుసు. పుల్లగిలు-భయపడు. రూ. పుల్లగిల్లు. —వడు-స్తంభించు. —సిల్లు-1. వివర్ణమగు. 2. కలఁగు.
పుల్లతి-తె. సాదనకాండ్రు గుఱికై నాటెడు కోల.
పుల్లు-చూ. పిల్లు. సమా. పుల్లంటుఱాయి - ఇంద్రనీలము. పుల్లరి-(పుల్లు + అరి) పసులు కనవు
పుల్లె-చూ. పులియ. [మేయుటకై ఇచ్చు పన్ను.
పువు-తె. పుష్పము. రూ.పువ్వు, పూవు,పూ.సమా. —ఁబోఁడి - పూవువలె నొప్పిదమైన ఆఁడుది. రూ. పువ్వుఁబోఁడి,పూఁబోఁడి. పువ్వాటు-ముందు వెనుకలకు ఊఁగాడుట.పువ్వార-ఊఁత,తాటి లోనగువానిపూఁత. పువ్వారుఁబోఁడి - పువుఁబోఁడి. పువ్విలుకాఁడు-మదనుఁడు. రూ. పువ్విలుతుఁడు, పూవిలుతుఁడు.
పుషితము-స. పోషింపఁబడినది.
పుష్కరము-స. 1. ఆకాశము. 2.నీరు.3.తామర. 4.తొండము చివర.5.ఒకద్వీపము.6.పండ్రెండేండ్ల కొకసారివచ్చు జీవనదుల పండువు.
పుష్కరిణి-స. 1. కోనేఱు. 2. తామరకొలను. 3. ఆఁడేనుఁగు. (మగయేనుఁగు పుష్కరి.)
పుష్కలము-స. 1. శ్రేష్ఠము. 2. సమృద్ధము.
పుష్టము-స. 1. పోషింపఁబడినది. 2. బలిసినది.
పుష్టి-స. 1. పోషణము. 2. బలుపు. 3.సమృద్ధి.
పుష్పము-స. 1. పూవు. 2.స్త్రీరజస్సు. క్రి.పుష్పించు. సమా. పుష్పకము-1.కుబేరుని విమానము. 2. రత్నకంకణము. —కేతువు - మదనుఁడు. —దంతము - వాయవ్యదిశయందలి యేనుఁగు. (దీనిభార్య శుభ్రదంతి.) —ధన్వుఁడు-పూవిలుతుఁడు. —మంజరి - పూగుత్తి. —రసము-పూఁదేనె. —లావిక-పూలుకట్టి అమ్మెడు ఆఁ

డుది. —లిహము - తుమ్మెద. —వంతులు - సూర్యచంద్రులు. —వతి-రజస్వల. రూ. పుష్పిణి. —శరుఁడు - పూవిలుతుఁడు. —సమయము-వసంతర్తువు.

పుష్పిక-స. 1. దంతమలము. 2. లింగమలము.
పుష్పితము-స. పూచినది.
పుష్యమి-స. ఎనిమిదవ నక్షత్రము. [రాగము.
పుష్యము-స. 1. పుష్యమి. 2. పదవనెల. 3. పుష్య
పుష్యరాగము-స. తెల్లని ఒక మణి. [పు.
పుసలాయించు-హిం. బుజ్జగించు. కృ. పుసలాయిం
పుసి-తె. నేత్రమలము, దూషిక. [ము.)
పుస్తకము-స. గ్రంథము. రూ. పుస్తము. (వి. పొత్త
పుస్తు-తె. దుర్గంధము.
పుస్తె-తె. తాలిబొట్టు.
పుళిందుఁడు-స. ఒక తెగబోయ.

పూ

పూ-తె. పూవు. సమా. పూఁదఱి-వసంతఋతువు. —ఁదేనియ-మకరందము. —ఁబిందె - లేఁత పిందె. —ఁబోఁడి-పువుఁబోఁడి. —నీరు-పన్నీరు. —నూక-సన్ననూక. —నూనె-సంపంగినూనె. పూలముడుపు - గర్భిణికి చేయించు పుష్పధారణము. పూవింటి-మదనుఁడు. —విలుకాఁడు. —పై.—
పూంచు-తె. పూనించు. రూ. పూనుచు, పూన్చు.
పూఁచు-తె. పూను. కృ. పూఁపు.
పూఁట-తె. 1. సంధ్య. 2. వేళ. 3. దినము. 4. జవాబుదారి తనము. సమా. —కాఁపు - జవాబుదారి, ప్రతిభువు. —కూళ్లు- వెలకు పెట్టెడి అన్నము. క్రి. —వడు-ఒకనిపనిని నేను చేసెదనని ఒప్పుకొను.
పూఁడులు-తె. అనేకములు (సంవత్సరములు) రూ. పూండ్లు. (ఇది యేండ్లతోడనే వచ్చును.)
పూఁత-తె. 1. చర్చ. 2. చందనము.
పూగము-స. 1. పోఁక. 2. సమూహము.
పూచీ-తె. బాధ్యత. [పూత.
పూచు-తె. 1. పుష్పించు. 2. నిస్సారమగు. కృ.
పూజ-స. అర్చన. రూ. పూజనము. క్రి. పూజించు.
పూజ-వి. పూజ. సమా. పూజరి-అర్చకుఁడు. రూ. పూజారి. [పూజ్యుఁడు.
పూజనీయుఁడు-స. పూజింపఁదగినవాఁడు. రూ.
పూజితుఁడు-స. పూజింపఁబడినవాఁడు.
పూజె-తె. ఘటాదులమీఁది చిత్రము. సమా. —కుండలు-ఐరేనికుండలు. పూజెగులు-(పూజె+కాఁగులు) —పై.—
పూటము-తె. బరువు.
పూడిక-తె. పూడిన మన్ను.
పూడు-తె. 1. మట్టిలోనగువానిచే పల్లమునిండు. 2. నిండు. 3. కృ. నిండుట, పూడిక.
పూడుచు-తె. 1. పూడఁజేయు. 2. పాఁతు. రూ. పూడ్చు. కృ. పూడుపు.
పూడుపు-తె. 1. పూడ్చుట. 2. నిక్షేపము.
పూత-తె. 1. పూచుట, వికసనము. 2. పూవు.
పూతము-స. పరిశుద్ధమైనది.
పూతిగంధము-స. దుర్గంధము.
పూదియ-తె. బంగారు పూస. రూ. పూదె.
పూనిక-తె. ఉద్యమము. రూ. పూనికి, పూన్కి.
పూను-తె. 1. కడఁగు. 2. ధరించు. 3. వహించు. కృ. పూనిక.
పూనె-తె. బరణి. [4. లేఁత.
పూప-తె. 1. పూఁబిందె. 2. శిశువు. 3. కంటిపాప.
పూపము-స. 1. భక్ష్యము. 2. పిండివంట.
పూయము-స. 1. చీము. 2. పీనుఁగు.
పూయు-తె. 1. అలఁదు. 2. మెత్తు. కృ. పూఁత.
పూరకము-స. ఊపిరినిండించుట. క్రి. పూరించు.
పూరగించు-వి. 1. నెఱవేర్చు. 2. కడపు.
పూరణము-స. 1. నించుట. 2. గుణించుట. 3. కుడుములోనగువానిలోఁబెట్టు బెల్లము కలిపిన పప్పుముద్ద మొదలగునది.
పూరము-స. జలప్రవాహము.
పూరా-హిం. సంపూర్ణమైన.
పూరి-తె. 1. కసవు. 2. మృగములచనుఁబాలు.
పూరిక-స. బూరె. [బడినది.
పూరితము-స. 1. నింపఁబడినది. 2. గుణింపఁ
పూరుషుఁడు-చూ. పురుషుఁడు. [రూ. పూరెడు.
పూరేడు-తె. వేఁట కుపయోగించు ఒకచిన్నపిట్ట.
పూర్ణము-స. 1. నిండినది. 2. శక్తికలది. 3. సమ

స్తము. సమా. పూర్ణపాత్రము-ఉత్సవకాలమందు సంతోషముచే వస్త్రాభరణాదికము దోఁచుకొనుట, దోఁపు. పూర్ణానకము-1. —పై.—2. తప్పెట. క్రి. పూర్ణీభవించు-నిండు.
పూర్తము-స. 1. నూయి చెఱువు త్రవ్వించుట, గుడి కట్టించుట, తోఁటపెట్టించుట, అన్నము పెట్టుట. 2. నింపఁబడినది.
పూర్తి-స. పూరణము, నింపు.
పూర్ణము-వి. చూ. పూరణము మూఁడవయర్థము.
పూర్వ-స. తూర్పు.
పూర్వము-స. మొదటిది. సమా. పూర్వగంగ-నర్మద. —జ-అక్క. —జుఁడు-అన్న. —దేవుఁడు-అసురుఁడు, తొలివేల్పు. —పక్షము-1. వాదము. 2. శుక్లపక్షము. —పర్వతము-తూరుపుకొండ. —ఫల్గుని-పదునొకండవ నక్షత్రము, పుబ్బ. —భద్రపదము-ఇరువదియైదవ నక్షత్రము. పూర్వాషాఢ-ఇరువదవనక్షత్రము. పూర్వాహ్ణము-లేఁబగలు.
పూర్వులు-స. ముందటివారు.
పూర్వోత్తర-స. ఈశాన్యదిగ్భాగము.
పూవు-తె. పుష్పము. సమా. చూ. పువు, పూ.
పూస-తె. 1. పూదె. 2. మణి. 3. వ్రేలులోనగువాని కీలు.

పృ

పృక్తము-స. కూడుకొన్నది.
పృచ్ఛ-స. ప్రశ్నము. క్రి. పృచ్ఛించు.
పృచ్ఛకుఁడు-స. అడుగువాఁడు.
పృతన-స. 1. సేన. 2. *243* రథములు, *243* ఏనుఁగులు, *729* గుఱ్ఱములు, *1215* కాల్బలము గల సేన. [పాపి.
పృథగ్జనుఁడు-స. 1. నీచుఁడు. 2. మూర్ఖుఁడు. 3.
పృథగ్విధము-స. పెక్కువిధములుగలది.
పృథివి-స. భూమి. రూ. పృథ్వి. (వి. పుడమి.) (వ్యు. పృథుచక్రవర్తిచే చక్కఁజేయఁబడినది, విశాలమైనది.)
పృథుకము-స. 1. పిల్ల. 2. అడుకులు.
పృథులము-స. విరివియైనది.
పృథువు-స. 1. గొప్పది. 2. విరివియైనది.
పృదాకువు-స. 1. పాము. 2. తేలు. 3. పులి. 4. చిఱుతపులి. [పుతోఁ గూడినది. రూ. పృషత్తు.
పృషతము-స. 1. నీటిబొట్టు. 2. బ్రహ్మబిందు
పృషదశ్వుఁడు-స. వాయువు. (వ్యు. జలబిందువులకు వాహనమగువాఁడు.)
పృష్టము-స. అడుగఁబడినది. [4. పుట.
పృష్ఠము-స. 1. మూడి. 2. వీఁపు. 3. వెనుకప్రక్క.

పె

పెంకు-తె. 1. ఇంటికి కప్పు ఓడుబిల్ల. 2. కుండలోనగువాని ఖండము.
పెంకె-తె. 1. మూర్ఖుఁడు. 2. మొండికట్టె.
పెంచిక-తె. 1. కుండమున్నగువాని తునుక, పెంకు.
పెంచు-తె. వర్ధిల్లఁజేయు. రూ. పెనుచు. పెంచుకొను-దత్తుతీసికొను.
పెంట-తె. 1. చీఁపురుకట్టతోనూడ్చిన చెత్త. మొ. 2. ఎరువు. 3. ఆవులమంద ముందున్నచోటు. 4. పేఁట. సమా. —పట్టు-పసులు మున్నగువానిదొడ్డి. క్రి. —గట్టు-పెంటకై మందకట్టు.
పెంటి-తె. పశుపక్ష్యాదిస్త్రీజాతి. సమా. —కరడు-చిన్నఅల. (పోతుకరడు—పెద్దఅల.)
పెంటిక-తె. మేఁక గొఱ్ఱె లోనగువానిపేఁడ. రూ.
పెండ-చూ. పేఁడ. [పెంట్రిక.
పెండరము-తె. గండపెండారము. రూ. పెండారము, పెండియము, పెండెము, పెండెరము.
పెండలము-తె. ఒక దినుసుదుంప. [పెండేరము.
పెండియము-తె. 1. గండపెండారము. 2. పఱుగాఁడి తలుపు. రూ. పెండెము.
పెండిలి-తె. వివాహము. రూ. పెండ్లి. సమా. —కుండలు-ఐరేని. —కూఁతురు-వధువు. —కొడుకు-వరుఁడు. —నడక-తిన్ననినడక.
పెండె-తె. వాసములను కదలనీక అడ్డముగా వేసికట్టెడుకొయ్య. సమా. —కట్లు-దట్టముగా తీర్చిన విభూతిరేఖలు. [రూ. పెండ్లాము.
పెండ్లము-తె. (పెండ్లి+అమ) వివాహమైనభార్య.
పెందలకడ-తె. (పెన్+తలకడ) ప్రొద్దుపోకమునుపు. రూ. పెందలాడ.

పెంపు-తె. 1. నాశముచేయు. 2. సమృద్ధి. 3. నా ము. 4. అతిశయము. 5. గౌరవము. 6. మహ త్వము. క్రి. పెంపగు-వర్ధిల్లు. పెంపారు-గొప్ప యగు. పెంపుమీఱు-అతిశయించు.

పెంపుడు-తె. పెంపఁబడినది. [పెగలు.

పెకలు-తె. 1. పెల్లగిలు. 2. ప్రయాణమగు.రూ.

పెక్కండ్రు-తె. అనేకులు. రూ. పెక్కురు.

క్కణము-వి. (ప్రేంఖణము) 1. అభినయ ముతోడి నృత్యము. 2. మల్లరంగము. రూ. ప్రె క్కణము. క్రి. పెక్కణించు.

పెక్కు-తె. అనేకము.

పెక్కువ-తె. 1. వర్ధనము. 2. ఆధిక్యము.

పెగడ-చూ. ప్రెగడ.

పెచ్చు-తె. 1. నాణెముల మార్పులోనగువానియం దక్కఁ ఱనుబట్టి ఎక్కువగా ఇచ్చుధనము. 2. పండుమున్నగువానిమీఁదితోలు. 3. అధికము.

పెటుకు-తె. విరసము.

పెట్ట-తె. 1. పక్షి స్త్రీజాతి. 2. ఆఁడుకోడి. సమా. —మారి-పెట్టవలెనుండు పుంజు.

పెట్టు-తె. 1. కలుగు. 2. ఉంచు. 3. ధరించు. 4. ఇచ్చు. 5. మోపు. 6. గోడపెట్టు. 7. నా టు. 8. కొట్టు. కృ. 9. దెబ్బ. 10. ఈవి. 11. మాఱు. 12. ఆవృత్తి. సమా. —ఁజెట్టు-కల్పవృక్షము. —బడి-మొదటపెట్టినడబ్బు.—మందు-వశ్యౌషధము. క్రి.—కొను-ఉంచుకొను.

పెట్టుడు-తె. ఈవి. [—వడు-దెబ్బతిను.

పెట్టె-వి. (పేటి) సొమ్ములు మున్నగునవియుం చుకొనునది. రూ. పెట్టియ. సమా. —బండి-పెట్టెవలె నమర్చిన బండి.

పెట్లు-తె. 1. పెటులు. 2. దెబ్బలు. సమా. పెట్ల కంబము-అదురువేటుగొట్టము. —దిమ్మె-—పై.—ప్రోవి.—పై—పెట్లుప్పు-ఒకతెగఉప్పు.

పెడ-తె. 1. పెద్ద. 2. వెనుకటిది. 3. విపరీ తము. సమా. —కట్టె-మూర్ఖుఁడు. రూ. పెడ సరకట్టె. —కట్లు - చేతులు వెనుకకు విఱిచి కట్టినకట్లు.—చెవి-చెవివెనుకటిభాగము. —చే యి - మీఁజేయి. —దారి - తప్పుత్రోవ. క్రి. —ఁబాయు-ఎడఁబాయు.—మరలు, —మఱు-వెనుకకుతిరుగు. —మోము-విముఖము. రూ. పెడమము.—సరము-మౌర్ఖ్యము. [భాగము.

పెడక-తె. 1. కత్తివెనుకభాగము. 2. ఆకువెనుక

పెడులు-తె. పెటులు.

పెడ్డ-తె. మట్టిపెల్ల.

పెణక-తె. 1. ఇంటి ఒకభాగపుకప్పు. 2. పెడక.

పెత్తనము-తె. (పెద్ద+తనము) 1. అధికారము.

పెద-చూ. పెద్ద. [2. వార్ధకము.

పెదవి-తె. మోవి, వాతెర.

పెద్ద-తె. 1. వృద్ధుఁడు. 2. జ్యేష్ఠుఁడు. 3. అధి కుఁడు. 4. శ్రేష్ఠము. 5. దీర్ఘము. 6. అత్యం తము. సమా.—కాఁపు-గ్రామాధికారి. —తల-పెద్దయైకార్యమునడపువాఁడు.—నిదుర-చావు. రూ. పెద్దనిద్దుర. —నెల-జ్యేష్ఠమాసము. —పులి-బెబ్బులి.—పులుఁగు-గుడ్లగూబ.—మ్మ-1. జ్యేష్ఠాదేవి. 2. పెదతల్లి. —రోగము-కుష్ఠువు. —వాకిలి-గోపురద్వారము. —విన్న పము-చెవుడు. —వీది-రాజమార్గము.—వేలు పు-బ్రహ్మ. —ప్రేలు-బొటనవ్రేలు.

పెన-తె. 1. మెలిక. 2. బంధము. క్రి. —ఁగొను-1. మెలిగొను. 2. చేరు. —వెట్టు-మెలివెట్టు.

పెనఁకువ-తె. 1. పెనఁగులాట. 2. చుట్టుకొనుట. 3. మేళనము. 4. యుద్ధము. 5. వివాదము.

పెనఁగు-తె. 1. పెనఁగొను. 2. చుట్టుకొను. 3. కలయు. 4. యుద్ధముచేయు. 5. మాఱాడు. కృ. పెనఁకువ. క్రి. పెనఁగులాడు-మల్లాడు.

పెనఁచు-తె. 1. పెనఁగఁజేయు. 2. పెనవైచు. కృ. పెనపు.

పెనపు-తె. 1. గలపు. 2. పెనఁచు. 3. వివాద ము. 4. భేదము. సమా. పెనపరి - 1. వివాద శీలుఁడు. 2. భేదశీలుఁడు. [ఱెకు, స్వేదని.

పెనము-తె. దోసెలు మున్నగునవికాల్చు ఇనుప

పెనయు-తె. 1. కలియు. 2. పెనఁగు.

పెనిమిటి-తె. (పెనుపు+మేటి) మగఁడు.

పెను-తె. సమాసమున 'పెనుపు'నకు మిగులురూ పము. సమా. పెంజీఁకటి-చిమ్మచీఁకటి. పెం దరఁగ-పెద్దఅల. పెందుఱుము - పెద్దకొప్పు. పెనుఁగొమ్మ-చెట్టుమొదటికొమ్మ.—ఁబాము-

కొండచిలువ.—మసనము-కాశి.—మినుకులు-వేదము. —వెల్లి-ఏకార్ణవము. —వ్రేలు-బొటనవ్రేలు. పెన్బుద్ధి-పెద్దయుద్ధి. —పెన్నాఁత-గొప్ప ఆధారము. పెన్నీరు-సంద్రము. పెన్నెనరు-గొప్పదయ. పెన్ముద్ద-పెద్దముద్ద.

పెనుచు-తె. చూ. పెంచు. కృ. పెనుపు.

పెనుపు-తె. 1. పెంచుట. 2. వృద్ధి. 3. అధిక్యము. 4. మహత్త్వము. రూ. పెంపు. సమా. పెనుపరి-వృద్ధిపొందించువాఁడు. క్రి. పెనుపడు-1. అతిశయిల్లు. 2. వర్ధిల్లు. పెనుపారు-గొప్పయగు. రూ. పెంపారు. [రూ. పేయ.

పెయ్య-తె. 1. పాలువిడిచినఆఁడుదూడ. 2. ఆవు.

పెర-తె. 1. తేనెతెట్టె. 2. వి. (పరము) అన్యము. సమా. —యీఁగ-పుత్తిక. క్రి. —రేఁచు-ప్రేరేఁచు. —రేఁపు.

పెఱ-వి. (పరము) ఇతరము. రూ. పెర. సమా. —గాయ-కుత్సితుఁడు. —మగఁడు - ఱంకు

పెరసు-తె. మాంసము. [మగఁడు.

పెఱీక-తె. ఎద్దుమీఁది గంత.

పెరిమ-వి. ప్రేమ.

పెరిమె-తె. పెద్దఱికము.

పెరుఁగు-తె. 1. వర్ధిల్లు. 2. ఎదుగు. 3. దధి. 4. ఏండ్లు చెల్లినవాఁడు, —చెల్లినది. రూ. పెరువు.

పెరుఁగుడు-తె. వృద్ధి. [4. మోయించు.

పెఱుకు-తె. 1. పీఁకు. 2. పెల్లగించు. 3. మోయు.

పెరుగు-తె. తెగు.

పెఱుగు-తె. 1. కడఁగు. 2. విజృంభించు.

పెరుమాళ్ల-(అఱ) విష్ణువు.

పెలుకుఱు-తె. భయాదులచే అంగములు విలవిలపోవు, విహ్వలించు. రూ. పెల్కుఱు.

పెలుచ-తె. 1. అతిశయము. 2. ఆగ్రహము. 3. అధిక్యము. 4. కాఠిన్యము. 5. గట్టిగా. రూ. పెలుచన, పెల్చ, పెల్చన.

పెల్ల-తె. మట్టిగడ్డ. రూ. పెళ్ల. క్రి. పెల్లగిలు-1. పాదుఊడిలేచు. 2. పాఱు. రూ. పెల్లగిల్లు.

పెల్లిదము-తె. పెల్లు.

పెల్లు-తె. 1. అతిశయము. 2. ఆధిక్యము. 3. అత్యంతము. క్రి. —కొను-అతిశయిల్లు.

పెసర-తె. పెసలు పైరు.

పెసలు-తె. పెసర ధాన్యము. [ముగా విఱుగునది.

పెళుచు-తె. 1. మూర్ఖుఁడు. 2. విరసము. 3. సుకర

పెళ్లెము-తె. మద్యముచేయుటకు అనేక వస్తువులు చేర్చి చేసినపిండి, మేదకము.

పే

పేఁట-హిం. 1. నగరము. 2. శాఖానగరము. రూ.

పేఁటు-తె. 1. బీటిక. 2. బేఁటు. [పేంట.

పేఁడ-తె. గోమయము. రూ. పైండ. సమా. పేన్నీ

పేఁడు-తె. దారముపేను. [ళ్లు-పేఁడనీళ్లు.

పేక-తె. నేఁతయందు అడ్డనూలు. (నిడుపునూలు

పేగు-తె. ఆంత్రము. రూ. ప్రేగు, ప్రేవు. [పడుగు)

పేచకము-స. గుడ్లగూబ. (వ్యు. కాకులను హింసించునది.)

పేట-తె. హారములో ఒక సరము. క్రి. పేటాడు-భేదించు. స. పెట్టె. రూ. పేటము, పేటకము.

పేటి-తె. నదికట్టు. స. పెట్టె.

పేటిక-స. 1. పెట్టె. 2. సమూహము.

పేటు-తె. 1. నేఁతపట్టె. 2. పర్వత శిఖరము.

పేడి-తె. నపుంసకుఁడు.

పేడు-తె. సన్నచెక్క. క్రి. పేడెత్తు-తొలఁగు.

పేడె-తె. గడ్డము మీసము లేనివాఁడు.

పేద-తె. 1. భటుఁడు. 2. దరిద్రుఁడు. 3. అశక్తుఁడు. 4. వి. (భీతుఁడు) పిఱికి. సమా. —ఱికము, —ఱిమి-1. దారిద్ర్యము. 2. పిఱికితనము. రూ. పేదర్కి. [ప్రాణి, యూకము.

పేను-తె. 1. దారముపేఁడు. 2. తలలో పెరుఁగు

పేము-చూ. పేౘము.

పేయ-చూ. పెయ్య.

పేయము-స. 1. నీళ్లు. 2. పాలు. 3. త్రావఁదగినది.

పేరఁటము-తె. 1. శుభకార్యములునడప ముత్తైదువలు ఇరుగుపొరుగు ముత్తైదువల రమ్మని పిలుచుట. 2. వారుచేయుకార్యము. రూ. పేరంట్రము. సమా. పేరఁటాలు-1. పేరఁటమునకువచ్చిన ముత్తైదువ. 2. మృతసువాసిని.

పేరణి-తె. 1. అంగీ. 2. కడవమీఁది నృత్యము.

పేరము-చూ. పేరెము. [రూ. ప్రేరణి, పెరవణి.

పేరు-తె. *1.* ఘనీభవించు. *2.* సాంద్రమగు. *3.* అతిశయించు. *4.* నామము. *5.* కీర్తి. *6.* దండ. *7.* పెద్ద. *8.* అధికము. సమా. పేర్మి-*1.* గౌరవము. *2.* అతిశయము. రూ. పేర్మి. పేరీఁదు-ఖర్జూరము. పేరుంగరము-పేరుచెక్కిన ఉంగరము. క్రి. —కొను-*1.* పేరు పెట్టి పిలుచు. *2.* పిలుచు. *3.* వచించు. *4.* స్తుతించు. రూ. పేర్కొను.

పేరుచు-తె. *1.* అతిశయించు. *2.* విజృంభించు. *3.* ఒకటిపై నొకటిపెట్టు. రూ. పేర్చు. కృ. పేరుపు, పేర్పు.

పేరుడు-తె. ఘనీభవించుట. [పేరము.

పేరెము-తె. *1.* గుఱ్ఱపుపరుగు. *2.* పరుగు. రూ.

పేలలు-తె. లాజలు, బొరుగులు. రూ. పేలాలు. ప్రేల

పేలవము-స. పలుచనిది, విరళము. [లు, ప్రేలాలు.

పేలిక-తె. చింపిగుడ్డ. రూ. ప్రేలిక.

పేలు-తె. సెగచే వేఁగియుబుకు. రూ. ప్రేలు. ప్రే. పేలుచు, పేల్చు, ప్రేలుచు.

పేశలము-స. *1.* నేర్పుగలది. *2.* చక్కనిది.

పేశి-స. *1.* గ్రుడ్డు. *2.* కత్తియొఱ. *3.* మాంసపుముద్ద.

పేషణము-స. నూఱుట.

పేషణి-స. సన్నెకల్లు.

పై

పై-తె. మీఁదు. రూ. పయి. సమా. —కూటమి-ఉపరిసురతము. —జాఱు-ముచ్చె. క్రి. —కొను-*1.* మీఱు. *2.* కవియు. *3.* యత్నించు. *4.* కలుగు. —పడు-*1.* మీఱు. *2.* కవియు. కృ. పైపాటు.

పైఁట-చూ. పయఁట.

పైఁడి-తె. *1.* బంగారు. *2.* ధనము. రూ. పయిఁడి, పసిఁడి. సమా. —కంటి-చిన్నగూబ, కనకాక్షి. రూ. పయిఁడికంటి. —చూలాలు-భూమి, వసుగర్భ. —నెలఁత-లక్ష్మి. —తేఁడు-కుబేరుఁడు. క్రి. —ముడుచు - నిశ్చితార్థముచేయు. కృ. పైఁడిముడుపు.

పైకము-తె. *1.* ధనము. *2.* సమూహము. రూ. పయికము. స. పికముల సమూహము.

పైతామహము-స. పితామహ సంబంధమైనది.

పైతృకము-స. పితృ సంబంధమైనది.

పైతృష్వసేయుఁడు-స. మేనత్త కొడుకు. రూ. పైతృష్వసీయుఁడు.

పైత్యము-స. పిత్తమువలనఁ గలిగినది.

పైద-తె. పిల్లకాయ. రూ. పయిద.

పైదలి-తె. ఆఁడుది. రూ. పయిదలి.

పైనము-చూ. పయనము.

పైర-చూ. పయర.

పైరము-తె. ఆవు. రూ. పయిరము.

పైరు-తె. సస్యము. రూ. పయిరు. సమా. పైరుల యెకిమీఁడు-చంద్రుఁడు, ఓషధీశుఁడు.

పైశాచము-స. మైమఱచి శీలము రక్షించుకొనఁబరాకుపడియున్నదానిని సంభోగేచ్ఛచే రహస్యముగాఁజేసికొను వివాహము.

పైశున్యము-స. పిశునభావము.

పైసరము-తె. రతి. రూ. పయిసరము.

పొ

పొంకము-తె. పొందిక. క్రి. పొంకిపడు. పొందికొపడు. పొంకించు-పొందిక పఱచు.

పొంగలి-తె. పాలుచేర్చి పొంగించిన అన్నము, నైవేద్యము. సమా. పొంగటినెల - మార్గశీర్షమాసము. —పండుగ-మకర సంక్రాంతి. క్రి.

పొంగిలి-తె. పక్షుల మేఁత. [పొంగలించు-నిక్కు.

పొంగు-తె. *1.* ఉబ్బు. *2.* సంతోషించు. *3.* పర్వించు. కృ. *4.* ఉబ్బు. *5.* సంతోషము. *6.* గర్వము. క్రి. పొంగారు-*1.* ఉబుకు. *2.* సంతోషించు. *3.* అతిశయించు. *4.* విజృంభించు. *5.* నిక్కు.

పొంచిక-తె. పొంచు.

పొంచు-తె. మఱుఁగుననుండి కనిపెట్టియుండు. కృ. పొంచు-కనిపెట్టియుండుట.

పొంజు-చూ. పోఁజు. [నది.

పొంటె-తె. కొఱకు అను ప్రత్యయార్థమందువచ్చు

పొంత-వి. (ప్రాంతము) *1.* సమీపము. *2.* తీరము. సమా. —కడవ - ప్రొయ్యిదగతి నీళ్లకడవ. —కత్తె-కుంటెనకత్తె.

పొంతనము-తె. (పొందు + తనము) గ్రహమైత్రి.

పొంతము-తె. స్నేహము.

పొందిక-తె. 1. పొంకము. 2.చేరిక.3.కలయిక.
పొందు-తె. 1. (కన్ను) మోడ్చు. 2.ప్రాపించు. 3. కలయు. కృ. 4. పొందిక. 5.స్నేహము. 6. సంధి. 7. ప్రాప్తి. 8.అనుకూల్యము.8.అభేదము. సమా. —కాఁడు - మిత్రుఁడు. క్రి. —కొను-నెలకొను. —పడు - సరిపడు. కృ. పొందుపాటు.
పొంపిరి-తె. సాంద్రత. క్రి. —పోవు-1. అతిశయించు. 2. వర్ధిల్లు. 3. వ్యాపించు. 4. పుట్టు. 5. సంతోషించు. 6. విజృంభించు. 7. ప్రసిద్ధికెక్కు. [క్రి. పొంపెసలారు-ఒప్పగు.
పొంపు-తె. 1. మెడవెనుకటిభాగము. 2. ఒప్పు.
పొకారు-తె. నాశమగు. రూ. పోకారు.
పొకాలు-తె. వెడలు, పోవు. రూ. పోకాలు.
పొక్కలి-తె. 1. ఎత్తుడు ప్రొయ్యి. 2. మూఁడు తాళ్లపెట్టిన ప్రొయ్యి.
పొక్కి-తె. 1. గుణుతు. 2. ఉపాయము.
పొక్కిలి-తె. బొడ్డు. సమా. —చూలి-బ్రహ్మ.
పొక్కు-తె.1.దుఃఖించు.2.బొబ్బలేచు.3.ఉలుకు. కృ. 4. దుఃఖము. 5. బొబ్బ. 6. ఎండిలేచిన పెల్ల. 7. జనశ్రుతి.
పొక్కుడు-తె. ఎండిలేచినపెల్ల, పొక్కు.
పొగ-తె. ధూమము. రూ. పొవ.సమా. —కన్ను-శివునిఫాలనేత్రము. —కట్టు - ఇంటికప్పు సందులనుండి కనఁబడు సూర్యకిరణము. —గూడు-1. ఇంటికప్పుపై పొగపోవుట కేర్పఱచిన సందు. 2. గాలిగుమ్మటము. —చుట్ట-పొగాకు చుట్ట. —చెట్టు-పొగాకుచెట్టు. పొగాకు-ధూమ్రపత్రము. క్రి. పొగచు-1. పొగయించు. 2. తాళించు.—చూరు-పొగపట్టు.పొగపు-తాళించు.
పొగడ-తె. వకుళవృక్షము. రూ. పొవడ.
పొగడిక-వి. స్తుతి. రూ. పొగడిత, పొగడ్త.
పొగడు-తె. 1. స్తుతించు. 2. కృ. స్తుతి. రూ. పొవడు. కృ. పొగడిక, పొగడిత.
పొగడ్త-తె. 1. స్తుతి. 2. కీర్తి. [రూ. పొవయు.
పొగయు-తె. 1. పొగగలదియగు. 2. కుములు.
పొగరు-తె. 1.గర్వము.2.దైర్ఘ్యము. రూ.పొవరు. సమా. —బోతు-గర్వశీలుఁడు.

పొగులు-తె. 1. పరితపించు. 2. కుములు.3.కృ. పరితాపము. రూ. పొవులు.
పొచ్చెము-తె. 1. న్యూనత. 2. కపటము.
పొట-వి. (పుటి) దొప్ప.
పొటకరించు-తె. 1. అతిశయించు. 2. వర్ధిల్లు.
పొటమరించు-తె. 1. (బొబ్బ)లేచు.2.(చిగురు. మొ.) పుట్టు. [(పుటము) ముక్కురంధ్రము.
పొటము-తె. 1. పుట్టు. రూ. పొడము. 2. వి.
పొటి-తె. పొట్టి.
పొటిపొటి-తె. అల్పము.
పొటుకు-తె. ఉపద్రవము. రూ. పొటుక్కు.
పొటేలు-తె. మగగొఱ్ఱె. రూ. పొట్టేలు, పొట్టేలు.
పొట్ట-తె. 1.కడుపు.2.వరియెన్నుగర్భము. సమా. —కల-ఎన్నుగర్భముగాఁగల వరిపైరు. రూ. పొటకలు, —కట్టు, పొట్టకట్టు. —కఱుకు-ఎన్ను పొట్టపట్టు సమయము. —కూడు - జీతమునకు మాఱుగా పెట్టెడి అన్నము.—క్రొవ్వు-ఆహారమదము. —వాఁడు-దొడ్డకడుపువాఁడు.
పొట్టము-తె. గోచి.
పొట్టి-తె. 1. కుఱుచ.2.కుఱుచవాఁడు. రూ.పొటి.
పొట్టియ-తె. తేలు, వృశ్చికము. [తోలు.
పొట్టు-తె. 1. ఊక. 2. కాయధాన్యముమీఁది
పొట్ల-తె.పటోలిక అను తీఁగ.సమా.—పూరిక్క-పుష్యమి. —నెల-పుష్యమాసము.
పొట్లము-వి. (పోట్టలి) 1.పువ్వులు మొదలగునవి ఉంచికట్టిన మడుపు. 2. సేన. 3. గుంపు.
పొడ-తె. 1. రూపు. 2. జాడ.3.చూపు. 4.దేహమందు తెల్లగాఁగనఁబడుచుక్క.సమా.—నీడ-సందులలోతోఁచి పొడపొడగా ఏర్పడునీడ. —యెండ-పొడపొడగా తోఁచు ఎండ.—కట్టు-కనఁబడు.—గను-చూచు.—చూపు-కనఁబడు. —తెంచు-పుట్టు. పొడలమెకము-దుప్పి.
పొడక-తె. ఈఁతబద్దలు లోనగువానితో నల్లిన బొట్ట. రూ. పొణక.
పొడవు-తె. రూపు. క్రి. పొడవడఁగు - 1. చెడు. 2. చచ్చు. పొడవుసూపు-కనఁబడు.
పొడి-తె.చూర్ణము.సమా.—చీఁకటి-మసకచీఁకటి.
పొడుగు-తె. 1. ఉన్నతమగు. 2. వర్ధిల్లు. కృ.

3. ఉన్నతము. 4. ఎత్తు. 5. మీఁదు. 6. ఉత్కృష్టము. సమా. —మడుఁగు-ఆకాశగంగ.

పొడుచు-తె. 1. పోట్లాడు. 2. ఉదయించు. 2. పిడికిలి లోనగువానితో క్రుమ్ము. 3. కుట్టు. 4. (ఆన) పెట్టు. కృ. పొడుపు.

పొడుపు-తె. 1. పొడుచుట. 2. ఉదయము. 3. పోటు. సమా. —ఁగొండ-ఉదయాద్రి.

పొడువ-తె. (వ్యు. పొడుచువాఁడు) దుష్టుఁడు. రూ. పొడువఁడు, పొలువ.

పొడువు-తె. 1. ఉన్నతి. 2. ఎత్తు. 3. మీఁదు. 4. ఉత్కృష్టము. రూ. పొడుగు.

పొణక-చూ. పొదక.

పొతక-తె. పొత్తర.

పొతము-తె. 1. పొట్లము. 2. గుంపు.

పొతుకు-తె. ధాన్యరాశి చుట్టునుగీఁచు గిఱి.

పొత్తము-వి. (పుస్తము) 1. గ్రంథము. 2. కావ్యము.

పొత్తర-తె. ఆకులు పూలులోనగువాని కట్ట. రూ. పొత్ర. [రూ. పొత్రము.

పొత్తరము-వి. (పవిత్తరము) నూఱెడు గుండ్రాయి.

పొత్తి-తె. 1. మెత్తని సన్ననిపాఁతగుడ్డ. రూ. పొత్తిక. 2. చెట్టుమీఁదినార. 3. పోఁకపూగుత్తిమీఁదిపట్ట, పాళ. సమా. —కడుపు-క్రీఁగడుపు. —చీర-నారచీర. —దామర-ముడుగుదామర. —నూలు - పట్టుపురుగువంటి పురుగునేయు నూలు. —నూలికాయ - పొత్తినూలు నేయు పురుగుగూడు.

పొత్తు-తె. 1. స్నేహము. 2. సంగతి. 3. అవిభక్తత.

పొత్తువు-తె. సరస్వతి. [మన్ను.

పొత్తెము-తె. గరిడీసాలయందు క్రిందపఱచు ఎఱ్ఱ

పొద-తె. ఒకటితో నొకటి పెనఁగొన్న బోదెలేని చిన్నచెట్లగుంపు. రూ. పొదరు. సమా. పొదరిల్లు-ఇల్లువంటిపొద. రూ. పొదరుటిల్లు. పొదరింట్లచుక్క - పునర్వసు. క్రి. పొదవెట్టు - 1. సూచించు. 2. ఆరోపించు.

పొదక-తె. పెద్దగొంతు.

పొదడు-తె. పొట్టివాఁడు. రూ. పొదిటి.

పొదలు-తె. వర్ధిల్లు. కృ. పొదలిక. క్రి. —కొను- 1. పెరుఁగు. 2. బలియు.

పొది-తె. 1. పొదుఁగు. 2. భారము. 3. తూణీరము. 4. మంగలి అడపము. 5. సమూహము. సమా. —కట్టు-వాకిటిముందఱి పంచపాక. —గిలి - ప్రక్కకు సందిటికి నడిమిభాగము. క్రి. —గొను-1. గుంపుగూడు. 2. బలయు.

పొదుఁగు-తె. పశ్వాదులకు పాలుండుచోటు, ఊధ

పొదుక-తె. భారము, పొది. [ము. రూ. పొదువు.

పొదుగు-తె. 1. క్రమ్ము. 2. (రత్నాదులు) చెక్కు. 3. కప్పు. 4. పక్షులు గ్రుడ్లను ఱెక్కలతోకప్పు. 5. పొత్తిగుడ్డ. రూ. పొదువు.

పొదుగుడు-తె. కప్పుడు.

పొదుపు-తె. 1. వృద్ధి. 2. (వ్యయమందు) మితము.

పొదురు-తె. పూచు.

పొదువు-చూ. పొదుఁగు.

పొద్దు-చూ. ప్రొద్దు.

పొన-తె. కంటికగపడినది. రూ. పొన్న.

పొనరు-తె. 1. అగు. 2. పొసఁగు. కృ. 3. పొందిక. 4. ఇంపు. రూ. ఒనరు. క్రి. పొనరారు-ఒప్పగు. పొనరువడు-పొందుపడు.

పొనలు-తె. దగదగ మండు.

పొనిక-తె. ముంజిగడ్డి.

పొనుఁగు-తె. 1. నిస్తేజము. 2. పొట్టి. క్రి. —వడు- 1. నిస్తేజమగు. 2. నశించు. 3. శూన్యమగు. రూ. పొనుపడు.

పొనుపు-తె. పరాక్రమము. రూ. పొంపు.

పొన్న-తె. పొన. వి. పున్నాగవృక్షము.

పొన్నగంటి-తె. ఒకతెగకూరాకు, మత్స్యాక్షి.

పొన్నట్టు-తె. అటక.

పొన్నరి-తె. మనోజ్ఞము. రూ. పొన్నారి.

పొన్నాడ-తె. ఒకతెగ చిఱుతపులి. [వలయము.

పొన్ను-తె. 1. బంగారు. 2. కట్టుగావేయులోహ

పొమ్ము-తె. నిశ్చయార్థకము. రూ. పో.

పొయి-తె. వంటకు అగ్నినిముట్టించుటకు చేసిన చోటు. రూ. పొయ్యి, ప్రొయి, ప్రొయ్యి.

పొర-తె. 1. పలుచనిచర్మము. 2. పాముకుబుసము. 3. కపటము. 4. మడత. 5. ప్రమాదము. క్రి. —పడు-ప్రమాదపడు. కృ. పొరపాటు.

పొరఁటు-తె. నీళ్లిగురపొరలించివండు. —పోవు-నీరు తప్పుదారినెక్కు.
పొరక-తె. 1. గడ్డిపోఁచ. 2. చీఁపురుకట్ట. 3.
పొరకటి-తె. వాకిటిచేరువగోడ. [ఈనెపుడక.
పొరచి-తె. చేబదులుతెచ్చుకొన్నది.
పొరట-వి. (పృష్ఠము) పుట.
పొఱడు-తె. గూను.
పొరపు-తె. భేదము. [దు. రూ. పొఱయు.
పొరయు-తె. 1. కలుగు. 2. పొంచు. 3. పొం
పొరలు-తె. 1. ఉరలు. రూ. పొరలాడు. 2. ప్రవర్తిల్లు. కృ. 3. లుంఠనము. రూ. పొర్లు.కృ. పొరలు, పొరలిక. సమా. —దండము-పొరలుచుపెట్టెడు దండము. —కట్ట-వెల్లువపొరలిపోక అడ్డమువేయుకట్ట.
పొరి-తె. 1. పొలి. రూ. పొటి. 2. అత్యంతము. 3. దృఢముగా. 4. క్రమముగా. 5.మాటికి. సమా. —చూపు-1. ఉగ్రదృష్టి. 2. భేదదృష్టి. క్రి. —గొను-1. చంపు. 2. నాశముచేయు.—మాలు-చచ్చు.ప్రే. —మాలుచు,—మాల్చు,—మార్చు,—పుచ్చు-చంపు. పొటిపుచ్చు-కలఁచు. —పోవు-కలఁగు. పొరిపోవు-చచ్చు. [3. సమీపము. రూ. పొరువు, పొర్గు.
పొరుగు-తె. 1. ప్రక్క. 2. ఇరుగునకుప్రక్క.
పొల-తె. 1. మాంసము. 2. మాంసపుదుర్గంధము. 3. చేఁపమీఁదిపొట్టు. సమా. —దిండి-క్రవ్యాదుఁడు. (ఇట్లు పొలమేఁతరి. మొ.) క్రి. —మారు-ప్రమాదపడు. [పొల్తుక.
పొలఁతి-తె. ఆఁడుది. రూ. పొల్తి, పొలఁతుక,
పొలకువ-తె. జాడ, పోబడి. [ప్రకాశము.
పొలపము-తె. 1. వ్యాపనము. 2. వాసన. 3.
పొలము-తె.1.పైరుపెట్టునేల.2.పసులుమేయుకంచె. 3. అడవి. 4. ప్రదేశము. 5. ఊరు. 6. జాడ. 7. విధము.సమా.పొలపరి-(పొలము+అరి) జాడతెలిసినవాఁడు. పొలమరి-పొలముకాఁపు. పొలముపాటు-కృషి.
పొలయలుక-తె.(పొల్ల+అలుక)ప్రణయకోపము.
పొలయిక-తె. 1. సంచారము. 2. వ్యాపనము.
పొలయు-తె. 1. సంచరించు. 2. వ్యాపించు. 3. సమీపించు. 4. ప్రవేశించు. కృ. పొలపము, పొలయిక.
పొలసు-తె. 1. మాంసము. 2. మాంసపుదుర్గంధము. 3. చేఁపమీఁదిపొట్టు. రూ. పొల.సమా. —దిండి-రాక్షసుఁడు. (ఇట్లు పొలసుమేపరి. మొ.)
పొలి-తె. 1.లాభము.2.నష్టము.3.బలి.సమా.—కలను-యుద్ధభూమి. —మేర-రెంతుగ్రామములకు నడిమిగురుతు, ఎల్ల. క్రి. —వోవు-1. చచ్చు. 2. చెడు. 3. వ్యర్థమగు. 4. భంగపడు. 5. ఉడుగు.
పొలియు-తె. 1. చెడు. 2. చచ్చు.కృ.పొలియిక.
పొలుచు-తె. 1. కనఁబడు, ప్రత్యక్షమగు. రూ. పొడుచు. 2. ఒప్పు. 3.స్థిరమగు.రూ. పొల్చు. కృ. పొలుపు, పొల్పు.
పొలునోరు-తె. 1. పొల్లునోరు. 2.పొరలునోరు.
పొలుపు-తె. 1. ఒప్పు. 2. విధము. 3. స్థిరము. రూ. పొల్పు. క్రి. పొలుపారు-ఒప్పగు.
పొలువ-చూ. పొడువ.
పొల్ల-తె. 1. గింజపట్టని ధాన్యము. 2. వ్యర్థము. రూ. పొల్లు.క్రి. —వడు, —వోవు-1. వ్యర్థమగు. 2. క్షయించు.
పొల్లు-తె. 1. గింజపట్టని ధాన్యము. 2. అచ్చుకలియనిహల్లు. 3. బొంకు.4.వ్యర్థము. సమా. —ఁదనము-అపౌరుషము. క్రి. —వడు-1.
పొవ-చూ. పొగ. [క్షయించు. 2. వ్యర్థమగు.
పొవడ-చూ. పొగడ.
పొవడు-చూ. పొగడు.
పొవయు-చూ. పొగయు.
పొవరు-చూ. పొగరు.
పొవులు-చూ. పొగులు. [చక్కఁబడు. 4. ఒప్పు.
పొసఁగు-తె. 1. అనుకూలించు. 2. లభించు. 3.
పొసఁగుడు-తె. 1. ఆనుకూల్యము. 2. ప్రాప్తి.
పొసపొస-తె. త్వరితముగా.

పో

పో-తె. 1. నిశ్చయార్థకము. 2. అనాదరార్థకము.
పోఁక-తె. వక్క. సమా. —గంజి - కాఁచు.

—ముడి-స్త్రీలుకట్టు కోకముడి, నీవి.పోఁకొత్తు-
అడకొత్తు, వక్కలు కత్తిరించు కత్తెర.
పోఁకు-తె. మంచుకప్పినగడ్డి. రూ. పోఁపు.
పోఁగు-తె. 1. దారము.2.బ.చెవినగ.రూ.పోగు.
పోఁగొట్టు-తె. పోకడపెట్టు.
పోఁచ-తె. గడ్డి పరక.
పోఁచి-హిం. మనికట్టుమీఁది చోటు.
పోఁజు-తె. నారలోని నలుసులువాయ సన్నముగా
దీయు. రూ. ప్రోఁజు.
పోఁడి-తె.ఒప్పిదము.రూ.పోఁడిమి,పోణి,పోణిమి.
పోఁడిమి-తె. 1. ఒప్పు. 2.సంపద. 3.సౌఖ్యము.
4. విధము. చూ. పోఁడి.
పోఁత-తె. 1. పోయుట. 2. కరఁగిపోయుట.
పోఁపు-చూ. పోఁకు.
పోక-తె. 1. గమనము. 2. నడత. రూ. పోకడ.
సమా. పోకలాడి - కపటప్రవర్తనము గలది.
(పుం. పోకలాఁడు) క్రి. పోకాడు - నశించు.
ప్రే. పోకార్చు.
పోకడ-తె. 1. గమనము. 2. నడత. 3.నాశము.
క్రి.—పెట్టు-1.నాశముచేయు. 2.విక్రయించు.
పోకాలు-తె. పోవు. (కోపదుఃఖములం దుపయో
గింపఁబడును.)
పోకిరి-తె. దుష్ప్రవర్తనము కలవాఁడు.
పోకు-తె. 1. నడవడి. 2. నష్టి.
పోగర-తె. కమసాలవాని చిత్రించెడు పనిముట్టు.
పోగు-తె. 1. కుప్ప 2. గుంపు. రూ. ప్రోగు.
పోచిళ్లు-తె. శకునము చూచుటకై ఇరుగుపొరుగిం
డ్లమీఁద అక్షతలు నీళ్లు చల్లి ఆయిండ్లవారాడు
కొను మాటలు వినుట. రూ. ప్రోచిళ్లు.
పోట-తె. పెద్ద. సమాస—కత్తి-పెద్దకత్తి.
స. 1. మీసముగల ఆఁడుది. 2. దాసి.
పోటకము-వి. (స్ఫోటకము) ఒడలెల్ల బొబ్బలు
లేచువ్యాధి, పెద్దమ్మవారు. రూ. పాటకము.
పోటనబంతి-తె. పుట్టచెండు.
పోటముంజి-తె. పుట్టగోఁచి. [పోఁటుగంబము.
పోటి-హిం. స్పర్ధ. తె. 1. సమానము, మాఱు.2.
పోటు-తె. 1. పొడుచుట. 2. యుద్ధము. 3. పెద్ద
అల. 4.శౌర్యము.సమా. —ఁగంబము-ఆనికగా
నిలిపినకఱ్ఱ. —ఁగలుపు - రెండవసారి తీయు
కలుపు. —కాఁడు-బంటు,శూరుఁడు. (ఇట్లు
పోటుమగఁడు,—మానిసి. మొ.) —ముట్టు-
యుద్ధసాధనము. క్రి. పోటులాడు-యుద్ధము
చేయు. రూ. పోటాడు. కృ. పోట్లాట.పోటొగ్గు,
పోటొడ్డు-యుద్ధప్రయత్నముచేయు.
పోట్లి-స. పొట్లము. [—మిట్ట-పోసినమిట్ట.
పోడు-తె.1.చిరు వేరు పైరగునేల.2.పోఁత. సమా.
పోణి-చూ. పోఁడి.
పోణిమి-చూ. పోఁడిమి. [ఓడ. 4. వస్త్రము.
పోతము-స. 1. పిల్ల. 2. పదేండ్లయేనుఁగు. 3.
పోతరము-స. క్రొవ్వు. మదము. క్రి. పోతరించు.
పోతు-తె. 1. తాచ్ఛీల్యమందువచ్చు ప్రత్యయము.
(త్రాగుఁబోతు, మొ.) 2. పశుపక్ష్యాదులలో
పురుషజాతి. 3. దున్న. 4. ఎద్దు. సమా. —
కరడు-పెద్ద అల. (చిన్న అల పెంటికరడు.)
—రౌతు-యముఁడు. [మొన.
పోత్రము-స. 1. పందిమూతి. 2. నాఁగటిదుంప
పోత్రి-స. పంది. (వ్యు. పోత్రము కలది)
పోది-చూ. ప్రోది.
పోని-తె. పోలిన.
పోయు-తె. 1. పుట్టు. 2. (జలాదికము) విడు
చు. 3. (నాఱు) విడుచు. 4. తగుల్చు. 5.
(బాణము) సంధించు. [బాలిక.)
పోఱఁడు-తె. బాలుఁడు. రూ. పోఱగాఁడు.(పోఱి-
పోరచి-తె. 1. కానుక. 2. వ్యర్థము. 3. నిస్సా
రము. [పోఁటి.
పోరితము-తె. 1. కలహము. 2. యుద్ధము. 3.
పోరు-తె. 1. కలహించు 2. యుద్ధముచేయు. 3.
ఉపద్రవముచేయు. కృ. 4. కలహము. 5.యు
ద్ధము. 6. ఉపద్రవము. సమా. —దిండి-కల
హాశనుఁడు, నారదుఁడు. క్రి. పోరాడు-1. కల
హించు. 2. యుద్ధముచేయు. 3. మల్లాడు.కృ.
పోరాట, పోరాటము. పోరుపెట్టు-బిడ్డ ఉడుగక
పోరువ-తె. 1. సెల్లా. 2. పొర. [యేడ్చు.
పోలఁడు-తె. భరద్వాజపక్షి. రూ. పోలిగాఁడు.
పోలానిగంటలు-తె. ఏనుఁగు మెడనుగట్టు గంటలు.
పోలిక-తె. సామ్యము. రూ. పోలికి, పోల్కి.

పోలు-తె. 1. ఒప్పు. 2. యుక్తమగు. 3. శక్యమగు. 4. సామ్యమగు. కృ. పోలిక. సమా. —గట్టు. బండినొగమీఁది తొట్టికి ఈవలావల నమర్చు కట్టు. —పొందు-వృత్తాంతము.

పోలె-తె. వలె.

పోవు-తె. 1. అరుగు. 2. చచ్చు. 3. ఆరంభించు. 4. కడచు. 5. చెడు. కృ. పోక, పోకడ, పోకు, పోబడి, పోవడి. సమా. పోరాని-అప్తమైన. పోరామి-1. స్నేహము. 2. సంకటము. పోబడి-జాడ. రూ. పోవడి. క్రి. పోఁగొట్టు-పోకడపెట్టు. పోకాడు-పోవు, నశించు. ప్రే. పోకార్చు. పోనాడు-1. పోఁగొట్టు. 2. నిందించు. పోపడు-పోవు. పోవుదెంచు-పోవు.

పోషకుఁడు-స. కాపాడువాఁడు. రూ. పోష్ట.

పోషణము-స. కాపాడుట. క్రి. పోషించు.

పోష్యము-స. పోషింపఁదగినది.

పోసనము-స. 1. క్షీరము. 2. పైపూఁత. 3. కాంతి.

పోసరము-తె. పోతరము. క్రి. పోసరించు.

పోస్తకాయ-తె. గసగసకాయపైబెరడు.

పోహణ-వి. (ప్రోహము) 1. కూర్పు. 2. నేర్పు. క్రి. పోహణించు-కూర్చు.

పోళీ-వి. (పోలీ) ఒబ్బట్టు.

పౌ

పౌఁజు-హిం. 1. బారు. 2. దండు.

పౌగండుఁడు-స. బాలుఁడు.

పౌత్తికము-స. నేతిచాయగలతేనె. (పుత్తికలుపెట్టు నది.)

పౌత్రి-స. మనుమరాలు. (1. కొడుకుకూఁతురు. 2. కూఁతుకూఁతురు.)

పౌత్రుడు-స. మనుమఁడు, కొడుకుకొడుకు.

పౌనఃపున్యము-స. మరలమరల చెప్పుట.

పౌరస్త్యము-స. 1. మొదటిది. 2. మొదటిదిక్కుది.

పౌరాణికుఁడు-స. పురాణము చెప్పువాఁడు.

పౌరుషము-స. 1. పురుషభావము. 2. పురుషప్రయత్నము. 3. పురుషవ్యాపారము. 4. పరాక్రమము, 5. పురుషునిచేయెత్తు పొడుగు, నిలువు.

పౌరుషేయము-స. పురుషుఁడు చేసినపని.

పౌరోహిత్యము-స. పురోహితుని కార్యము.

పౌర్ణమాసి-స. పున్నమ. రూ. పౌర్ణిమ, పూర్ణిమ.

పౌలస్త్యుఁడు-స. (పులస్త్యుని వంశమువాఁడు) 1. కుబేరుఁడు. 2. రావణుఁడు.

పౌలు-చూ. పగులు.

పౌలోమి-స. శచీదేవి. (వ్యు.-పులోమునికూఁతురు.)

పౌషము-స. పుష్యనక్షత్రముతోఁగూడిన పున్నమ. పుష్యమాసము.

పౌష్పము-స. పుష్పముతోఁ జేయఁబడినది.

పౌళి-స. గుగ్గిళ్లు.

ప్ర

ప్ర-స. మిక్కిలి అనునర్థముగల ఉపసర్గ. (సమా. ప్రాణము, ప్రోక్తము, ప్రోత్థితము, ప్రోత్సాహము, ప్రోద్దామము, ప్రోద్ధతము, ప్రక్షాళనము. ప్రఖ్యాతి. మొ. అర్థవిశేషముగలవి వేఱుగా వ్రాయఁబడును.)

ప్రంగ-చూ. పంగ.

ప్రకంపనుఁడు-స. మిక్కిలి బలముగలవాయువు.

ప్రకటనము-స. వెల్లడించుట.

ప్రకటము-స. వెల్లడి. క్రి. ప్రకటించు.

ప్రకటితము-స. ప్రకటింపఁబడినది.

ప్రకరణము-స. 1. ప్రస్తావము. 2. గ్రంథభాగము. 3. ఒక తెగరూపకము.

ప్రకరము-స. 1. గుంపు. 2. చెదరినది. (పువ్వు. మొ.)

ప్రకర్షము-స. మేలు, అతిశయము.

ప్రకాండము-స. 1. చెట్టుబోదె. 2. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠవాచకము.

ప్రకామము-స. ఇచ్చవచ్చినట్లు.

ప్రకారము-స. 1. విధము. 2. పోలిక.

ప్రకాశము-స. 1. ఎండ. 2. వెలుఁగు. 3. బయలుపడినది. క్రి. ప్రకాశించు.

ప్రకీర్ణకము-స. 1. వింజామరము. 2. విరివి. 3. గుల్మము.

ప్రకృతము-స. ఇప్పుడు.

ప్రకృతి-స. 1. ప్రత్యయము చేరకముందటి శబ్దరూపము. 2. పౌరవర్గము. 3. స్వభావము. 4. స్వామ్యాది. (ఇవిఏడు : స్వామి, అమాత్యుఁడు, మిత్రుఁడు, కోశము, రాష్ట్రము, దుర్గము. బలము.) 5. అవ్యక్తము.

ప్రకృష్టము-స. ప్రకర్షముకలది.

ప్రకోపము-స. ముమ్మరము. క్రి. ప్రకోపించు.
ప్రకోష్ఠము-స. 1. తొట్టికట్టు. 2. ముంజేయి.
ప్రక్క-వి. 1. పార్శ్వము. 2. పక్షము. రూ. పక్క.
ప్రక్రమము-స. 1. క్రమము. 2. ఉపక్రమము. 3. తరవాయి.
ప్రక్రియ-స. 1. అధికారము. 2. ప్రకరణము. 3. మేలైనకార్యము. 4. శబ్దరూపము కలిగిన విధము.
ప్రక్షిప్తము-స. చేర్పఁబడినది.
ప్రఖరము-స. 1. గుఱ్ఱపు పక్కెర. 2. కంచర గాడిద. 3. మిక్కిలి కఱకైనది.
ప్రఖ్యాతి-స. మిక్కిలి ప్రసిద్ధి.
ప్రఖ్యుఁడు-స. (ఉత్తరపదమగుచో) తుల్యుఁడు.
ప్రగండము-స. సందిలి.
ప్రగల్భుఁడు-స. ప్రతిభగలవాఁడు.
ప్రగ్గ-చూ. పంగ.
ప్రగ్గము-చూ. పగ్గము.
ప్రగ్రహము-స. 1. చెఱ. 2. చెఱఁబడినది. 3. త్రాసు త్రాడు. 4. పగ్గము. (వి. పగ్గము.)
ప్రగ్రీవము-స. 1. ఒఱగుదిండు. 2. మేడ. రూ. గ్రైవము.
ప్రఘణము-స. 1. తలవాకిలి ప్రక్కనుండు చిన్న గది. రూ. ప్రఘాణము. 2. ఇనుపగుదియ.
ప్రచండము-స. 1. చేరరానిది. 2. మిక్కిలి వేఁడిమిగలది.
ప్రచక్రము-స. పయనమైన సేన.
ప్రచయము-స. సమూహము.
ప్రచారము-స. సంచారము.
ప్రచురము-స. అధికము. క్రి. ప్రచురించు—వెల్లడించు.
ప్రచేతసుఁడు-స. 1. వరుణుఁడు. 2. వాల్మీకితండ్రి. 3. గొప్పమనస్సుగలవాఁడు. రూ. ప్రచేతుఁడు.
ప్రచ్ఛన్నము-స. 1. లోవాకిలి. 2. కప్పఁబడినది.
ప్రజ-స. 1. సంతతి. 2. జనము. (వి. పజ) సమా. ప్రజాపతి-బ్రహ్మ. —వతి-తోఁబుట్టినవానిభార్య.
ప్రజనము-స. చూలు.
ప్రజాత-స. బాలెంత.
ప్రజ్ఞ-స. 1. బుద్ధి. 2. సామర్థ్యమును తెలుపుమాట.
ప్రజ్ఞానము-స. 1. బుద్ధి. 2. గుఱుతు.
ప్రజ్ఞుఁడు-స. 1. పండితుఁడు. 2. దొడ్డికాళ్లవాఁడు. రూ. ప్రజ్ఞువు.
ప్రజ్వలనము-స. 1. మండుట. 2. ప్రకాశించుట. క్రి. ప్రజ్వలించు.

ప్రణతి-స. 1. నమ్రత. 2. నమస్కారము.
ప్రణయము-స. 1. ప్రేమము. 2. వినయము. 3. విశ్వాసము. సమా. ప్రణయకోపము-ప్రేమము యొక్క కుటిలప్రచారమువలన నాయికా నాయకులకుఁగలుగు కోపము, పొలయలుక. క్రి. ప్రణయించు-జ్వలింపఁజేయు.
ప్రణయిని-స. ప్రియురాలు.
ప్రణవము-స. ఓంకారము.
ప్రణాదము-స. 1. అనురాగముచేఁగలిగిన ధ్వని. 2. గట్టిమ్రోఁత. 3. చెవుడు.
ప్రణామము-స. నమస్కారము.
ప్రణాళి-స. 1. నీళ్లపోవుదారి. 2. క్రమము. రూ. ప్రణాళిక.
ప్రణిధి-స. వేగులవాఁడు.
ప్రణిపత్తి, ప్రణిపాతము-స. అభివాదనము.
ప్రణిహితము-స. 1. ఉంచఁబడినది. 2. ధ్యానము చేయఁబడినది.
ప్రణీతము-స. 1. మంత్రముచే సంస్కరింపఁబడిన అగ్ని. 2. చేయఁబడినది.
ప్రణుతము-స. మిక్కిలి పొగడఁబడినది.
ప్రణుతి-స. మిక్కిలి పొగడ్త. క్రి. ప్రణుతించు.
ప్రతతి-స. 1. తీఁగ. 2. విరివి. 3. సమూహము.
ప్రతాపము-స. 1. తేజము. 2. వేఁడిమి. క్రి. ప్రతాపించు-ప్రతాపము చూపు.
ప్రతారణము-స. మోసపుచ్చు. క్రి. ప్రతారించు.
ప్రతి-స. 1. సమానము. 2. మాఱు. 3. ఒక్కొక్క, బాగుగా అను అర్థములుగల ఉపసర్గము. సమా. —కర్మము - కైసేఁత. —కారము - మాఱుచేఁత. రూ. ప్రతీకారము. —కూలము-అనుకూలము కానిది. —కృతి - 1. ప్రతిమ. 2. మాఱురూపు. 3. మాఱుచేఁత. —క్రియ- 1. ప్రతికారము. 2. మందు. —గృహీత - దానముపుచ్చుకొనువాఁడు. —గ్రహము - 1. దానముపుచ్చుకొనుట. 2. దానద్రవ్యము. 3. సేనకు వెనుకటిబలము. 4. తమ్మపడిగము. క్రి. ప్రతిగ్రహించు. —ఘటనము-మాఱొడ్డుట. క్రి. ప్రతిఘటించు. —చ్ఛాయ-ప్రతిమ. —జ్ఞ- 1. చేసెదనని దృఢముగా చెప్పుట. 2. శపథము. (వి. ప్రతిన) —జ్ఞాతము-అంగీకరింపఁబడినది. —జ్ఞానము-అంగీకారము. —దారణ

ము-యుద్ధము. —దినము-దినదినము. —ధ్వ
ని-మాఱుమ్రోఁత. క్రి.ప్రతిధ్వనించు. —నిధి-
మాఱు. —పక్షుఁడు-1.శత్రువు. 2. ప్రతివాది.
—పత్తి-1.గౌరవము.2.తెలివి. 3. నేర్పు. 4.
ప్రవేశము. 5. ప్రాప్తి. —పత్తు-1. పాష్యమి.
2. బుద్ధి. —పన్నము-1. అంగీకరింపఁబడిన
ది. 2. తెలియఁబడినది. —పాదనము-1. ఇ
చ్చుట. 2. కలిగించుట. 3. తెలుపుట. 4.నిరూ
పించుట. క్రి. ప్రతిపాదించు. —పాలనము-ర
క్షణము. క్రి. ప్రతిపాలించు. —ఫలనము-మా
ఱురూపముతోఁచుట. క్రి. ప్రతిఫలించు. —బం
ధనము-అడ్డగించునది. —బంధము-అడ్డగింత.
క్రి. ప్రతిబంధించు. —బింబము-ప్రతిఫలనము.
క్రి. ప్రతిబింబించు. —భ-అప్పటప్పటికివికసిం
చుబుద్ధి. —భటుఁడు-శత్రువు. —భువు-పూఁ
టకాఁపు. —యోగము-పగ. —రోధి-1. ఎది
రించువాఁడు. 2. దొంగ. —లోమము-అవరో
హణక్రమముకలది. —వసథము-ఊరు. —
వాక్యము-మాఱుమాట. —వాది-వాదికిప్రతిపక్ష
మువాఁడు. —విధానము-మాఱుచేఁత. —వే
శము-ఇరుగుపొరుగిల్లు. —శాసనము-పిలిచిపని
పంచుట. —శీర్షకము-కుదువ. —శ్యాయము-
పడిసెము. —శ్రయము-1. గృహము. 2.ప్రా
పు. 3. సభ. 4. సత్రము. —శ్రవము-అంగీ
కారము. —షేధము-అడ్డగింత. క్రి. ప్రతిషే
ధించు, —ష్టంభము-అడ్డగింత. —ష్ఠ-1.గౌర
వము. 2. శాశ్వతముగ నిలుపుట. క్రి.ప్రతిష్ఠిం
చు. —సర్గము-మన్వాదిసృష్టి. —సీర-తెరచీ
ర. —స్పర్ధ-పోటీ. —హతి-అడ్డగింత. —
హారి, —హారుఁడు-ద్వారపాలకుఁడు. రూ. ప్ర
తీహారి. ప్రతీక్షణము-ఎదురుచూచుట. క్రి. ప్రతీ
క్షించు. ప్రత్యక్షము - ఇంద్రియగోచరమైనది.
సమా. ప్రత్యక్షవాది-బౌద్ధుఁడు. ప్రత్యర్థి - 1.
ప్రతివాది. 2. శత్రువు. ప్రత్యవసానము-భోజన
ము. ప్రత్యవాయము-పాపము.ప్రత్యహము-దిన
దినము. ప్రత్యాఖ్యాతము-కూడదనినిరాకరింపఁ
బడినది.ప్రత్యావిష్టము—పై.—ప్రత్యాలీఢము-వి
లుకాఁడుఎడమకాలుముందుకుచాచినిలుచుట. ప్ర
త్యాశ-అడియాస.ప్రత్యాహారము-ఇంద్రియముల
ను విషయములనుండి మరల్చు.ప్రత్యుత్తరము-
మాఱుత్తరము.ప్రత్యుత్థానము-అభ్యుత్థానము-ప్ర
త్యుద్గమము.—పై—ప్రత్యూషము-ప్రభాతము.
ప్రత్యేకము-వేఱువేఱు. క్రి. ప్రత్యేకించు.
ప్రతిన-వి. (ప్రతిజ్ఞ) పంతము. [2. పోలిక.
ప్రతిమ-స. 1. శిలాదులచే నిర్మితమగు రూపము.
ప్రతికము-స. 1. అవయవము. 2. ప్రతికూలము.
3. అనుకూలము.
ప్రతీకారము-స. ప్రత్యపకారము. 2. చికిత్స.
ప్రతీకాశము-స. (ఉత్తరపదమగుచో) తుల్యము.
ప్రతీచి-స. పడమర.
ప్రతీతము-స. ప్రసిద్ధికెక్కినది.
ప్రతీతి-స. ప్రసిద్ధి.
ప్రతీహారము-స. 1. ద్వారము. 2.పూర్వముచేసిన
మేలునెంచి యిప్పుడునాకు మేలుచేయుననియెం
చిచేయుసంధి,
ప.ప్రతీహారి, ప్రతీహారుఁడు-స. ద్వారపాలకుఁడు.
ప్రతోదము-స. మునికోల.
ప్రతోళి-స. పెద్దవీథి.
ప్రత్తి-తె. విత్తులతోనుదూదికాపసము.
ప్రత్నము-స. పురాతనము.
ప్రత్యగ్రము-స. 1. నూతనము. 2. పరిశుద్ధము.
ప్రథ-స. ప్రఖ్యాతి.
ప్రథమము-స. 1. మొదటిది. 2. ముఖ్యము.
ప్రథితి-స. ప్రఖ్యాతి.
ప్రదక్షిణము-స. వలగొనుట. క్రి. ప్రదక్షిణించు.
ప్రదరము-స. 1. బాణము. 2.చీలుట. 3.స్త్రీలకుఁ
గలుగు రక్తస్రావరోగము.
ప్రదర్శనము-స. విశదపఱచిచూపుట. [4. బెత్తెలి.
ప్రదేశము-స. 1. చోటు. 2. దేశము. 3. జుత్తెలి.
ప్రదేశిని-స. జుట్టనవ్రేలు, తర్జని.
ప్రదోషము-స. 1.మునిమాపు.2.మిక్కిలి దోషము.
ప్రద్యుమ్నుఁడు-స. మన్మథుఁడు.
ప్రద్యోతనుఁడు-స. సూర్యుఁడు. (వ్యు. చక్కఁగా
ప్రకాశించువాఁడు.) [వము.
ప్రద్రవము-స.యుద్ధమునుండి పాఱుట. రూ.ప్రద్రా
ప్రధనము-స. యుద్ధము.

ప్రధానము-స. 1. పరమాత్మ. 2. ప్రకృతి. 3. బుద్ధి. 4. ముఖ్యము.
ప్రధానుఁడు-స. 1. కార్య సహాయుఁడు. 2. మధ్యమాధికారి. 3. ముఖ్యుఁడు.
ప్రధావించు-స. పరుగెత్తు.
ప్రధి-స. నేమి.
ప్రన్న-తె. మనోజ్ఞము.
ప్రప-స. చలిపందిరి.
ప్రపంచము-స. 1. లోకము. 2. సంసారము. 3. విరివి. రూ. ప్రపంచకము. క్రి. ప్రపంచించు-
ప్రపత్తి-స. భక్తులుచేయు శరణాగతి. [విరివిచేయు.
ప్రపదము-స. 1. ముంగాలు. 2. మీఁగాలు.
ప్రపన్నుఁడు-స. ప్రపత్తి చేసినవాఁడు.
ప్రపాతము-స. 1. కొండచఱియ. 2. కునికిపాటు. 3. కొండకాలువ.
ప్రపితామహుఁడు-స. ముత్తాత. (స్త్రీ. ప్రపితామహి.)
ప్రపౌత్రి-స. పౌత్రుని కూఁతురు, మునిమనుమరాలు.
ప్రఫుల్లము-స. వికసించినది. [(పుం. ప్రపౌత్రుఁడు.)
ప్రబంధము-స. కావ్యము.
ప్రబలము-స. మిక్కిలి బలముకలది.
ప్రబలు-వి. 1. అతిశయిల్లు. 2. వర్ధిల్లు.
ప్రబుద్ధుఁడు-స. మేలుకొన్నవాఁడు.
ప్రబోధము-స. 1. మిక్కిలి తెలివి. 2. మేలుకోలు.
ప్రబ్బలి-తె. వేతనము. రూ. ప్రబ్బ. [క్రి. ప్రబోధించు.
ప్రబ్బు-తె. 1. వ్యాపించు. 2. వర్తిల్లు. 3. అతిశయించు. 4. వర్ధిల్లు. 5. సిందించు. 6. కలయు. 7. కృ. నింద. క్రి. —కొను - ప్రబ్బు. కృ. ప్రబ్బికోలు.
ప్రభ-స. 1. వెలుఁగు. 2. కుబేరునిపట్టణము. 3. సూర్యునిభార్య. 4. దుర్గ. సమా. ప్రభాకరుఁడు-సూర్యుఁడు. [భంజించువాఁడు.)
ప్రభంజనుఁడు-స. వాయువు. (వ్యు. వృక్షాదులను
ప్రభవ-స. అఱువదింట మొదటి సంవత్సరము.
ప్రభవము-స. 1. పుట్టుక. 2. పుట్టుకకుకారణము. 3. తెలివికి మొదటిచోటు. 4. పరాక్రమము.
ప్రభాతము-స. వేకువ.
ప్రభావము-స. 1. తేజము. 2. శక్తి. 3. మహిమ.
ప్రభిన్నము-స. 1. మదపుటేనుఁగు. 2. మిక్కిలి భేదపడినది.
ప్రభువు-స. 1. విష్ణువు. 2. అధిపుఁడు. 3. సమర్థుఁడు.
ప్రభూతము-స. 1. అధికము. 2. ఉన్నతము. 3.
ప్రభృతి-స. మొదలు. [సంభూతము.
ప్రమ-స. యథార్థ జ్ఞానము. రూ. ప్రమితి.
ప్రమత్తుఁడు-స. 1. ప్రమాదపడినవాఁడు. 2. మిక్కి-
ప్రమథనము-స. చంపుట. [లి మత్తుగొన్నవాఁడు.
ప్రమథుఁడు-స. శివభటుఁడు.
ప్రమద-స. 1. యౌవనాది మదముగల ఆఁడుది. 2. ఆఁడుది. సమా. ప్రమదావనము - అంతఃపురస్త్రీలు విహరించు ఉద్యానవనము.
ప్రమదము-స. 1. సంతోషము. 2. మిక్కిలి మదముగలది. [వాఁడు.
ప్రమనుఁడు-స. సంతోషమునొందిన మనస్సుగల
ప్రమాణము-స. 1. ప్రత్యక్షాది జ్ఞానకారణము. 2. కొలఁత. 3. సత్యము. 4. మేర. 5. శాస్త్రము. క్రి. ప్రమాణీకరించు-సత్యముగా నెంచు.
ప్రమాతామహుఁడు-స. మాతామహుని తండ్రి. (స్త్రీ.
ప్రమాదము-స. ఏమఱుపాటు. [ప్రమాతామహి.)
ప్రమాది-స. పదుమూఁడవ సంవత్సరము,
ప్రమాదీచ-స. నలుపదియేడవ సంవత్సరము.
ప్రమిద-తె. దీపము వెలిఁగించు పాత్రము, మల్లకము. రూ. ప్రమ్మిద.
ప్రమీల-స. కునికిపాటు. [ము.
ప్రముఖము-స. 1. జరుగుచున్న కాలము. 2. ముఖ్య
ప్రముదితుఁడు-స. సంతోషించినవాఁడు.
ప్రమేయము-స. యథార్థముగా నెఱుఁగఁదగినది.
ప్రమోదము-స. సంతసము. క్రి. ప్రమోదించు.
ప్రమోదూత-స. నాల్గవ సంవత్సరము.
ప్రమ్మిద-చూ. ప్రమిద.
ప్రమ్ము-తె. పరివేష్టించు.
ప్రయతుఁడు-స. పరిశుద్ధుఁడు. [త్నించు.
ప్రయత్నము-స. మిక్కిలి యత్నము. క్రి. ప్రయ
ప్రయాణము-స. బయలుదేఱుట. (వి. పయనము) క్రి. ప్రయాణించు.
ప్రయాతము-స. ప్రయాణమై పోయినది.
ప్రయాసము-స. శ్రమము. [క్కిలి కూడుకొన్నది.
ప్రయుక్తము-స. 1. ప్రయోగింపఁబడినది. 2. మి

ప్రయుతము-స. దశలక్ష సంఖ్య.
ప్రయోక్త-స. ప్రయోగించువాఁడు.
ప్రయోగము-స. 1. నడపుట. 2. ప్రయత్నము.
 3. తార్కాణము. 4. కర్తృకర్మ క్రియలకూడి
 క.క్రి.ప్రయోగించు.[కార్యమునెఱవేర్చువాఁడు.
ప్రయోజకుఁడు-స. 1. ప్రయోగించువాఁడు. 2.
ప్రయోజనము-స. 1. కార్యము. 2. హేతువు.
ప్రరోహము-స. మొలక.
ప్రలంభము-స. వంచనము.
ప్రలాపము-స. అర్థశూన్యమైనమాట, పలవరము.
 క్రి. ప్రలాపించు- [చ్చు.
ప్రలోభనము-స. మృగాదులనుబట్టుటకు పెట్టుమ
ప్రలోభము-స. మిక్కిలి లోభము. క్రి.ప్రలోభించు.
 మిక్కిలి ఆసఁగొనఁజేయు.
ప్రల్లదము-తె. 1. పారుష్యము. 2.దుర్భాషణము.
 3. దుష్కృత్యము.సమా.ప్రల్లదకాఁడు-దుష్టుఁ
 డు. రూ. ప్రల్లదుఁడు, ప్రల్లదీఁడు. (స్త్రీ. ప్రల్ల
 దురాలు) ప్రల్లఁదనము. (ప్రల్లదము+తనము)
ప్రవక్త-స.చక్కఁగా మాటాడువాఁడు. [ప్రల్లదము.
ప్రవచనము-స. 1. వేదము. 2. గొప్పమాట.
ప్రవచనీయము-స. చక్కఁగా మాటాడఁదగినది.
ప్రవణుఁడు-స. 1. ఆసక్తుఁడు. 2. నమ్రుఁడు. 3.
ప్రవయుఁడు-స. వృద్ధుఁడు. [సమర్థుఁడు.
ప్రవరము-స. 1. పేరు. 2. కులము.
ప్రవరుఁడు-స. శ్రేష్ఠుఁడు.
ప్రవర్తకుఁడు-స. నడపువాఁడు.
ప్రవర్తనము-స. నడత.క్రి.ప్రవర్తించు, ప్రవర్తిల్లు.
ప్రవర్థిల్లు-స.మిక్కిలి వృద్ధిపొందు.ప్రే.ప్రవర్థించు.
ప్రవల్హిక-స.గూఢముగా నుంచఁబడిన యర్థముగల
 కావ్యము.
ప్రవాదము-స. కారణములేకయే వ్యాపించినమాట.
ప్రవారణము-స. 1. ఫలముగోరి చేయు దానము.
ప్రవాసనము-స. వధము. [2. నిషేధము.
ప్రవాసము-స. 1. పరదేశవాసము. 2. పరదేశ
 గమనము. [పర. క్రి. ప్రవహించు-పాఱు.
ప్రవాహము-స. 1. వెల్లువ. 2. ప్రవృత్తి.3.పరం
ప్రవాళము-స. 1. పగడము. 2. వీణాదండము.
ప్రవిదారణము-స. యుద్ధము. [3. చిగురు.

ప్రవిష్టుఁడు-స. ప్రవేశించినవాఁడు.
ప్రవీణుఁడు-స.నిపుణుఁడు. [రువు.4.వృత్తాంతము.
ప్రవృత్తి-స.1.నడక. 2.ప్రవేశము. 3.బ్రదుకుఁదె
ప్రవృత్తుఁడు-స. ప్రవర్తించినవాఁడు.
ప్రవృద్ధము-స. పెరిఁగినది.
ప్రవేశము-స. చొచ్చుట, చొరవ. క్రి. ప్రవేశించు.
ప్రవ్రజితుఁడు-స. సన్న్యాసి.
ప్రవ్రజ్య-స.1.సన్న్యాసాశ్రమము. 2.పర్యటనము.
ప్రవ్వ-తె. కుండ.
ప్రశంస-స. పొగడిక. క్రి. ప్రశంసించు.
ప్రశస్తము-స. ప్రసిద్ధికెక్కినది.
ప్రశస్తి-స. ప్రసిద్ధి.
ప్రశాంతి-స. మిక్కిలిశాంతి.
ప్రశాంతుఁడు-స. మిక్కిలిశాంతినొందినవాఁడు.
ప్రశ్న-స. అడుగుట. రూ. ప్రశ్నము.
ప్రశ్రయము-స. అనునయము.
ప్రశ్రితుఁడు-స. వినీతుఁడు.
ప్రష్ట-స. అడుగువాఁడు.
ప్రష్ఠుఁడు-స. అగ్రేసరుఁడు.
ప్రసంగము-స. 1. విషయవిస్తరము. 2. ప్రస్తా
 వము. 3. సంభాషణము. క్రి. ప్రసంగించు.
ప్రసక్తి-స. ప్రస్తావము.
ప్రసన్నము-స. 1. నిర్మలము. 2. సంతుష్టము.
ప్రసభము-స. బలాత్కారము.
ప్రసరణము-స. అంతటవ్యాపించుట.క్రి.ప్రసరించు.
ప్రసవము-స. 1. కానుపు. 2. పువ్వు. 3. పండు.
 4. పుట్టుక.5.బిడ్డ. క్రి.ప్రసవించు-బిడ్డనుకను.
ప్రసాదనము-స. 1. తేర్చుట. 2. బహుమానము.
 3. అన్నము.
ప్రసాదము-స. 1. ప్రసన్నత. 2. అనుగ్రహము.
 3. భగవంతునికి నివేదించిన అన్నము. మొ.
 క్రి. ప్రసాదించు-అనుగ్రహించియిచ్చు.
ప్రసాధనము-స. వస్త్రాద్యలంకరణము.
ప్రసాధని-స. దువ్వెన.
ప్రసారణము-స. 1. చాఁచుట. 2. తిగుచుట.
ప్రసారము-స. వ్యాపనము. [పఁబడినది.
ప్రసిద్ధము-స. 1. ప్రసిద్ధికెక్కినది. 2.అలంకరిం
ప్రసిద్ధి-స. 1. ఖ్యాతి. 2. అలంకారము.

ప్రసువు-స. తల్లి.
ప్రసూత-స. బాలెంతరాలు. రూ. ప్రసూతిక.
ప్రసూతము-స. 1. పువ్వు. 2. పుట్టినది.
ప్రసూతి-స. 1. కానుపు. 2. పుట్టుక. 3. బిడ్డ.
ప్రసూతిక-స. ప్రసూత.
ప్రసూనము-స. 1. పూవు. 2. ఫలము.
ప్రసృత-స. కాలిపిక్క. [3. తీర్పఁబడినది.
ప్రసృతము-స. 1. చేర. 2. కొనసాగ పెరిఁగినది.
ప్రసృతి-స. 1. చేర. 2. పుడిసిలి.
ప్రసేకము-స. చల్లుట.
ప్రసేవకము-స. వీణకరివె.
ప్రసేవము-స. 1. ఎండుపుఁదట్ట. 2. వీణకరివె.
ప్రస్తరము-స. 1. ఱాయి. 2. రత్నము. 3. చిగుళ్లమున్నగువానిచే ఏర్పఱచిన సెజ్జ.
ప్రస్తవము-స. విషయము.
ప్రస్తారము-స. సంగీత,ఛందఃశాస్త్రములందలి స్వరముల గురులఘువుల గుణకారము. క్రి. ప్రస్తరించు-విస్తరించు.
ప్రస్తానము-స. 1. అవసరము. 2. చెప్పుట. క్రి. ప్రస్తావించు.
ప్రస్తుతము-స. 1. మిక్కిలిస్తుతింపఁబడినది. 2. చెప్పఁబడినది. 3. ప్రయత్నముచేయఁబడినది. 4. ఇప్పుడు. 5. ఉపమేయము.
ప్రస్తుతి-స. మిక్కిలిస్తోత్రము. క్రి. ప్రస్తుతించు.
ప్రస్థము-స. 1. తూములోనగువానికొలత. 2. తూము, నాలుగుమానికలు. 3. కొండనెత్తము.
ప్రస్థానము-స. ప్రయాణము.
ప్రస్థితము-స. ప్రయాతము. [దెబ్బ.
ప్రస్ఫోటనము-స. 1. చేట. 2. ప్రకాశనము. 3.
ప్రస్రవణము-స. 1. సెలయూట. 2. చెమట.
ప్రస్రావము-స. మూత్రము. [బడినది.
ప్రహతము-స. 1. కొట్టఁబడినది. 2. విస్తరింపఁ
ప్రహరణము-స. ఆయుధము. [రించు-కొట్టు.
ప్రహరము-స. 1. జాము. 2. దెబ్బ. క్రి. ప్రహ
ప్రహరి-వి. ప్రాకారము. రూ. పారి.
ప్రహసనము-స. 1. ఒకరూపకము. 2. పెద్దనవ్వు. 3. పరిహాసము. క్రి. ప్రహసించు.
ప్రహసితము-స. శిరఃకంపముతోఁగూడిననవ్వు.
ప్రహస్తము-స. చప్పట.
ప్రహారకుఁడు-స. ప్రహరించువాఁడు. రూ. ప్రహారి-
ప్రహారము-స. దెబ్బ. రూ. ప్రహరము. [ము.)
ప్రహితము-స. వింటినుండి విడువఁబడినది. (బాణ
ప్రహితుఁడు-స. వ్యుత్పన్నుఁడు.
ప్రహేళిక-స. ప్రవల్లిక.
ప్రహ్లన్నుఁడు-స. సంతసించినవాఁడు.
ప్రహ్లాదము-స. సంతోషము. రూ. ప్రహ్లత్తి.
ప్రహ్వము-స. 1. నమ్రము. 2. ఆసక్తము.
ప్రళయము-స. 1. కల్పాంతము. 2. అపాయము. 3. మృత్యువు. 4. మూర్ఛ.

ప్రా

ప్రాంగణము-స. ముంగిలి.
ప్రాంతము-స. 1. తీరము. 2. సమీపము.
ప్రాంతరము-స. 1. అడవి. 2. తొఱ్ఱ. 3. ఎడారి
ప్రాంశువు-స. పొడుగైనది. [త్రోవ. 4. పొలిమేర.
ప్రాఁకు-తె. 1. ఎక్కు. 2. ఱొమ్ముతోజరగు. కృ. 3. తీఁగ. 4. పాఁచి. [కుడు.
ప్రాఁకుడు-తె. 1. ప్రాకుట. 2. పాఁచి. రూ. పాఁ
ప్రాఁకులాడు-తె. ప్రాఁకియెక్కు.
ప్రాఁకొను-తె. పాఁచిపట్టు.
ప్రాఁచి-చూ. పాఁచి.
ప్రాఁత-వి. (పురాతనము) 1. భృత్యుఁడు. 2. వస్త్రము. 3. జీర్ణవస్త్రము. 4. బహుకాలమునాఁటిది. 5. పూర్వము. 6. జీర్ణము. రూ. పాఁత. సమా. ప్రాఁగబ్బము, —ఁజదువులు, —ఁబలుకులు, —మినుకులు-వేదము. —యేఱు-సంద్రము. —వేలువు-అసురుఁడు. క్రి. ప్రాఁతగిలు-ప్రాఁతదియగు. —పడు—పై.—ప్రాఁబడు-1. ప్రాఁతగిలు. 2. అలవడు.
ప్రాక-చూ. పాక.
ప్రాకటము-స. ప్రసిద్ధము. రూ. ప్రకటము. [రి.
ప్రాకారము-స. గుడిమున్నగువానిచుట్టుగోడ, ప్రహ
ప్రాకృతము-స. సంస్కృతము రాకమునుపటిభాష.
ప్రాకృతుఁడు-స. పామరుఁడు.
ప్రాకెన-చూ. పాకెన.
ప్రాక్తనము-స. పురాతనము.

ప్రాగల్భ్యము-స. 1. ప్రగల్భత్వము. 2. స్త్రీలకయత్నజమగు శృంగారచేష్ట. [శిఖరము.

ప్రాగ్భారము-స. 1. అతిశయము. 2. (పర్వత)

ప్రాగ్రసరుఁడు-స. ముందునడచువాఁడు. [ము.

ప్రాగ్రహరము-స. ముందునడచునది. రూ. ప్రాగ్ర్య

ప్రాచి-స. తూర్పు.

ప్రాచితము-చూ. పాచితము.

ప్రాచీనబర్హి-స. ఇంద్రుఁడు. (వ్యు. తూర్పువెలుఁగు.)

ప్రాచీనము-స. 1. కంపకోట. (రూ. ప్రాచీరము) 2. ప్రాచీదిశయందుఁగలిగినది. 3. పూర్వకాల

ప్రాచుర్యము-స. ప్రచురత్వము. [మునఁగలిగినది.

ప్రాచేతసుఁడు-స. వాల్మీకి. (వ్యు. ప్రచేతసుని కొడు

ప్రాచ్యము-స. తూర్పుదిక్కునందలిది. [కు.)

ప్రాజనము-స. మునికోల.

ప్రాజ్ఞ-స. 1. మంచిబుద్ధిగల ఆఁడుది. 2. బుద్ధి.

ప్రాజ్ఞి-స. 1. లౌకిక వ్యవహారమందు తెలివిగల ఆఁడుది. 2. పండితుని భార్య.

ప్రాజ్ఞుఁడు-స. 1. పండితుఁడు. 2. సమర్థుఁడు.

ప్రాజ్యము-స. అధికము.

ప్రాడ్వివాకుఁడు-స. తగవరి, న్యాయముతీర్చువాఁడు.

ప్రాణగొడ్డము-వి. (ప్రాణకుట్టకము) ప్రాణహింసకము.

ప్రాణము-స. (ప్ర+అనము) 1. గాలి. 2. హృదయమందలిగాలి. 3. బ. ఉసురు. సమా. ప్రాణనాథుఁడు-1. ప్రియుఁడు. 2. యముఁడు. (ఇట్లు ప్రాణేశుఁడు. మొ.) ప్రాణాచారము-ప్రాయోపవేశము. ప్రాణాయామము - మంత్ర పూర్వకముగా శ్వాసము నిరోధించుట.

ప్రాణి-స. ప్రాణముగల జంతువు. సమా. —ద్యూతము-కోడి పొట్టేలు లోనగువాని పందెము.

ప్రాతికూల్యము-స. ప్రతికూలభావము.

ప్రాతిపదికము-స. ప్రత్యయము చేరకముందున్న

ప్రాథమికుఁడు-స. ప్రథముఁడు. [శబ్దరూపము.

ప్రాథేయపడు-స. బతిమాలు.

ప్రాదుర్భావము-స. పుట్టుక. క్రి. ప్రాదుర్భవించు.

ప్రాదుర్భూతము-స. పుట్టినది.

ప్రాదేశము-స. జుత్తిలి.

ప్రాధాన్యము-స. ప్రధానత్వము.

ప్రాపకుఁడు-స. ప్రాపించువాఁడు.

ప్రాపణము-స. పొందుట. క్రి. ప్రాపించు.

ప్రాపు-వి. (ప్రాపణము) ఆశ్రయము.

ప్రాప్తము-స. పొందఁబడినది. 2. కూడుకొన్నది.

ప్రాప్తి-స. 1. లాభము. 2. పొందు. 3. శుభోదయము. క్రి. ప్రాప్తించు-1. కలుగు. 2. లాభించు.

ప్రాప్యము-స. పొందఁదగినది.

ప్రాబల్యము-స. ప్రబలత్వము. బలిష్ఠత.

ప్రాభవము-స. ప్రభుత్వము.

ప్రాభృతము-స. కానుక.

ప్రామాణికుఁడు-స. 1. మేరమీఱనివాఁడు. 2. సత్యము తప్పనివాఁడు. 3. శాస్త్రము నెఱిఁగినవాఁడు.

ప్రామాణ్యము-స. 1. దృష్టాంతము. 2. సాక్ష్యము.

ప్రామిడి-తె. 1. క్రౌర్యము. 2. క్రూరుఁడు.

ప్రాము-తె. 1. రాచు. 2. పూయు. 3. మూయు. 4. తుడుచు. 5. పులుము. 6. పీడించు. 7.

ప్రాముడు-తె. పులుముడు, మార్జనము. [ఖండించు.

ప్రాయము-స. 1. వయస్సు. 2. చావు. 3. బాహుళ్యము. 4. (ఉత్తరపదమైనచో) సమానము. 5. మరణార్థము సర్వకర్మపరిత్యాగ పూర్వకమైన ఉపవాసము, ప్రాయోపవేశము. [ము.

ప్రాయశ్చిత్తము-స. పాపపరిహారముకై చేయుకర్మ

ప్రాయి-తె. 1. పౌరుషము. 2. భాగ్యము. 3. సుమంగలీత్వము. 4. బియ్యము. సమా. ప్రాయిఁడి - 1. పౌరుషహీనుఁడు. 2. భాగ్యహీనుఁడు.

ప్రాయికము-స. సామాన్యము, తఱచు.

ప్రారంభము-స. ప్రయత్నము. క్రి. ప్రారంభించు.

ప్రారబ్ధము-స. 1. జన్మముగలిగించు పూర్వకర్మము. 2. ఆరంభింపఁబడినది. [నము. క్రి. ప్రార్థించు.

ప్రార్థన-స. 1. అడుగుట. 2. వేఁడుట. రూ. ప్రార్థ

ప్రార్థనీయము-స. 1. అడుగఁదగినది. 2. వేఁడఁదగినది.

ప్రార్థితము-స. 1. అడుగఁబడినది. 2. వేఁడఁబడినది.

ప్రాలంబము-స. మెడనుండి బొమ్మనవ్రేలు పూసరము. మొ. [బాలు.

ప్రాలు-తె. బ. 1. బియ్యము. (క. ప్రాలు) 2. తలఁ

ప్రాలుమాలు-తె. సోమరితనము పొందు. రూ. పాలుమాలు. కృ. ప్రాలుమాలిక, పాలుమాలిక.

ప్రాలేయము-స. మంచు.
ప్రావ-తె. 1. పద్ధతి. 2. యుక్తము. 4. దోషము.
ప్రావరణము-స. 1. ఉత్తరీయము. 2. ముసుఁగు.
ప్రావారము-స. 1. ఉత్తరీయము. 2. కంబళి.
ప్రావీణ్యము-స. నేర్పు.
ప్రావు-చూ. పరవు.
ప్రావృట్టు-స. వర్షఋతువు. రూ. ప్రావృష.
ప్రావృతము-స. కప్పఁబడినది.
ప్రాశనము-స. కుడుపు. క్రి. ప్రాశించు-1. భుజించు. 2. త్రాగు.
ప్రాశస్త్యము-స. ప్రశస్తత్వము.
ప్రాశితము-స. 1. భుజింపఁబడినది. 2. త్రాగఁబడినది.
ప్రాశ్నికుఁడు-స. 1. సభ్యుఁడు. 2. ప్రశ్న చేయువాఁడు.
ప్రాసంగము-స. కాఁడికిముందటి కాఁడి.
ప్రాసము-స. 1. పద్యపాదమున రెండవ యక్షరము. 2. ఈఁటె. సమా. ప్రాసికుఁడు-ఈఁటెకాఁడు.
ప్రాసాదము-స. 1. దేవాలయము. 2. నగరు.
ప్రాహ్ణము-స. ఉదయమునుండి పదిగడియల కాలము, లేఁబగలు.

ప్రి

ప్రిదులు-వి. (భేదిల్లు) 1. విరియు. 2. సడలు. 3. తగ్గు. 4. ఊడు. 5. జాఱు. 6. తొలఁగు.
ప్రియ-స. ప్రియురాలు. [ప్రేంకణపుచెట్టు.
ప్రియంగువు-స. 1. కొఱ్ఱలు. 2. నల్లావలు. 3.
ప్రియము-స. 1. స్నేహము. 2. సంతోషము. 3. ఇష్టము. 4. హెచ్చువెల. సమా. ప్రియంవదుఁడు-ఇచ్చకమాడువాఁడు. ప్రియవాది—పై.—క-1. వివాహాది ప్రయుక్తమంగళవాద్యము. 2. వాద్య ధ్వని.
ప్రియాళువు-స. మోరటిచెట్టు. రూ. ప్రియాలము.
ప్రియుఁడు-స. ప్రాణనాథుఁడు. (స్త్రీ. ప్రియ.)

ప్రీ

ప్రీణనము-స. తృప్తిఁబుట్టించుట.
ప్రీతి-స. 1. సంతోషము. 2. స్నేహము. సమా.—దత్తము-అత్తమామలచేనియ్యఁబడినస్త్రీధనము.
ప్రీతుఁడు-స. ముదితుఁడు, ప్రీతిఁబొందినవాఁడు.

ప్రు

ప్రుంగుడు-తె. తెల్లకుష్ఠము. [ప్రుప్పి.
ప్రుచ్చు-తె. పుప్పిపట్టు. రూ. పుచ్చు. కృ.
ప్రువ్వు-చూ. పురుగు.

ప్రె

ప్రెక్కణము-చూ. పెక్కణము.
ప్రెగడ-తె. (పేరు+కడ) 1. మంత్రి. 2. ప్రధానపురుషుఁడు. 3. యువరాజు. రూ. పెగడ, ప్రెగ్గడ, ప్రెవడ.
ప్రెబ్బొత్తి-తె. (పేరు+బొత్తి) నిశ్చయముగా.

ప్రే

ప్రేంకణము-వి. (ప్రియంగువు.) ప్రియాళువృక్షము. రూ. ప్రేంకణము, ప్రేంకనము.
ప్రేంఖ-స. 1. డోల. 2. పర్యటనము. 3. నృత్యము. 4. అశ్వగతి.
ప్రేంఖణము-స. 1. పర్యటనము. 2. ఊఁగుట. 3. ఒక పాత్రముగల రూపకము.
ప్రేంఖితము-స. ఊఁగింపఁబడినది.
ప్రేఁపుఁడు-స. అధికుఁడు. [చుట.
ప్రేక్ష-స. 1. బుద్ధి. 2. చూపు. 3. నృత్యముచూ
ప్రేక్షణము-స. 1. చూపు. 2. కన్ను. 3. నృత్యము చూచుట.
ప్రేక్షణికుఁడు-స. 1 ప్రేక్షకుఁడు. 2. చూచువాఁడు. రూ. ప్రేక్షణీకుఁడు.
ప్రేక్షణీయము-స. చూడఁదగినది.
ప్రేగు-చూ. పేగు.
ప్రేచు-చూ. ప్రేరేచు.
ప్రేతము-స. 1. నరకమందుండుప్రాణి. 2. ఒక తెగభూతము. 3. పీనుఁగు. రూ. పరేతము. సమా. ప్రేతపురము-యమపురము. —రాజు-యముఁడు. —వనము-శ్మశానము, ఒలికిమిట్ట.
ప్రేపు-తె. 1. వేకువ. 2. ఆధిక్యము.
ప్రేమ-స. 1. సంతోషము. 2. స్నేహము. రూ. ప్రేమము. క్రి. ప్రేమించు.
ప్రేము-తె. వేత్రము, బెత్తము. రూ. పేము.

ప్రేముడి-వి. (ప్రేమ) స్నేహము. క్రి. ప్రేముడించు. *1*.ప్రియపడు.*2*.(ప్రియము+డించు) శోకించు. *3*. బాధపడు.

ప్రేయసి-స. ప్రియురాలు. (పుం. ప్రేయసుఁడు.)

ప్రేరకుఁడు-స. ప్రేరణముచేయువాఁడు.

ప్రేరణము-స. తాఁజేయక యితరులఁ జేయుమని యుత్ప్రోత్సహించుట. రూ. ప్రేరణ.క్రి.ప్రేరించు.

ప్రేరణి-స. ఒకతెగ నృత్యము.

ప్రేరితము-స. ప్రేరింపఁబడినది.

ప్రేరేఁచు-తె. ప్రేరించు. రూ. పెరరేఁచు, పెరరేఁపు, ప్రేరేఁపించు, ప్రేరేఁపు.

ప్రేరేఁపణ-తె. ప్రేరణము.

ప్రేలలు-చూ. పేలలు. రూ. ప్రేలాలు.

ప్రేలిక-చూ. పేలిక.

ప్రేలు-తె. *1*. వదరు. *2*.వేఁగు. *3*.వేగియుబుకు. కృ. ప్రేలాలు, ప్రేలుడు. సమా.ప్రేలరి-వదరుఁబోతు. [రూ. ప్రేలడము.

ప్రేలుడు-తె. *1*. వదరుట. *2*. వేఁగియుబుకుట.

ప్రేవు-చూ. పేగు.

ప్రేషకుఁడు-స. పంపువాఁడు.

ప్రేషణము-స. పంపుట.

ప్రేషితుఁడు-స. పంపఁబడినవాఁడు.

ప్రేష్ఠము-స. మిక్కిలి ప్రియమైనది.

ప్రేష్యుఁడు-స.*1*.భృత్యుఁడు.*2*.పంపఁదగినవాఁడు.

ప్రైషము-స. *1*. ప్రేషణము. *2*. మర్దనము. *3*. క్లేశము. *4*. ఉన్మాదము.

ప్రొ

ప్రొద్దు-తె.*1*.సూర్యుఁడు.*2*.కాలము.*3*.దినము.*3*. పూఁట.*5*.వేకువ.*6*.బ. ప్రసవదినములు. సమా. —ఁగల్లు-సూర్యకాంతశిల. —ఁగొడుకు-*1*. యముఁడు. *2*. శనైశ్చరుఁడు. *3*.కర్ణుఁడు. *4*. సుగ్రీవుఁడు. (ఇట్లు—పట్టి.—చూలి. మొ.) —రిక్క-ఉత్తరఫల్గుని. —నెల-ఫల్గునమాసము. ప్రొద్దులనెల-ప్రసవమాసము.

ప్రొయి, ప్రొయ్యి-చూ. పొయి.

ప్రో

ప్రోఁగు-చూ. పోఁగు.

ప్రోఁజు-చూ. పోఁజు.

ప్రోక-తె. రాశి. రూ. ప్రోగు, పోగు, ప్రోవు.

ప్రోక్షణము-స. *1*. నీళ్లు చిలుకరించుట. *2*. (యజ్ఞమందు) పశువునువధించుట. క్రి. ప్రోక్షించు.

ప్రోగు-చూ. ప్రోక.

ప్రోచిళ్లు-చూ. పోచిళ్లు.

ప్రోచు-తె. అన్నపానాదులిడిపోషించు.కృ. ప్రోపు. సమా. ప్రోచికోలు-*1*. ఎత్తుపడినపశ్వాదుల కాపాడి యనుభవించుకొనుట.

ప్రోడ-వి. (ప్రౌఢుఁడు) *1*. ప్రగల్భుఁడు, ప్రగల్భ. *2*. నిపుణుఁడు. నిపుణురాలు. *3*. వివేకి. రూ. ప్రోడఁడు.

ప్రోతము-స. *1*. వస్త్రము. *2*. కుట్టఁబడినది.

ప్రోథము-స. *1*.గుఱ్ఱపుముక్కు.*2*.గర్భపిండము. *3*. పిఱుఁదు. *4*. ప్రసిద్ధికెక్కినది.

ప్రోది-తె. *1*. పోషణము. *2*.వైభవము.*3*.గోము. రూ. పోది.క్రి.ప్రోదిగొను,—చేయు-పోషించు.

ప్రోపు-తె. పోషణము. సమా. ప్రోపరి. *1*. పోషకుఁడు, *2*. రక్షకుఁడు. క్రి. ప్రోపడు. పోషింపఁబడు. [ఇల్లాలు.

ప్రోలు-తె. పట్టణము, పురము. సమా.ప్రోయాలు-

ప్రోవు-చూ. ప్రోక. క్రి. —కొను-రాశివడు.

ప్రోషము-స. కాల్చుట. రూ. ప్లోషము.

ప్రోషితుఁడు-స. దేశాంతరగతుఁడు. సమా. ప్రోషితభర్తృక-ప్రియుఁడు దేశాంతరగతుఁడుకాఁగా ఖేదము నొందియుండు నాయిక.

ప్రోహము-స. *1*. కూర్పు. *2*. నేర్పు.

ప్రౌ

ప్రౌఢ-స. పదునెనిమిదికి పైఁబడిన వయస్సుగలిగి సంపూర్ణయౌవనము గలది.

ప్రౌఢి-స. నేర్పు. రూ. ప్రౌఢిమము.

ప్రౌఢుఁడు-స. *1*. ప్రగల్భుఁడు. నిపుణుఁడు. (వి. ప్రోడ) [పద.

ప్రౌష్ఠపద-స. పూర్వాభాద్రానక్షత్రము. రూ.ప్రోష్ఠ

ప్రోష్ఠపదము-స. భాద్రపదమాసము. రూ. ప్రోష్ఠపదము.

ప్ల

ప్లక్షము-స. 1. జువ్విచెట్టు. 2. రావిచెట్టు. 3. ఒక ద్వీపము.
ప్లవ-స. ముప్పదియైదవ సంవత్సరము.
ప్లవము-స. 1. తెప్ప. 2. కప్ప. 3. కోఁతి.
ప్లవంగ-స. నలువదియొకటవ సంవత్సరము.
ప్లవంగము-స. 1. కోఁతి. 2. కప్ప. రూ. ప్లవము, ప్లవంగమము, ప్లవగము. (వ్యు. దాఁటుచుఁబోవునది.)

ప్లి

ప్లీహము-స. హృదయమున ఎడమప్రక్కనుండు మాంసగోళము.
ప్లుతము-స. 1. వేగమున అంతమేరయు సమముగాఁబోవు అశ్వగతి, నిబ్బరము. 2. మూఁడు మాత్రల కాలముగల స్వరము.
ప్లుష్టము-స. కాల్పఁబడినది.
ప్లోషము-చూ. ప్రోషము.

ఫ

ఫకీరు-హిం. ముహమ్మదీయులలో బైరాగి.
ఫక్కి-స. రీతి.
ఫణ-స. పాముపడగ. రూ. ఫణము.
ఫణి-స. పాము, పడగదారి.
ఫణితము-స. 1. వాక్కు. 2. చెప్పఁబడినది.
ఫణితి-స. వాక్కు.
ఫర్వా-హిం. లక్ష్యము.
ఫలకము-స. 1. పలక. 2. కేడెము.
ఫలము-స. 1. పండు. 2. పంట. 3. ప్రయోజనము. 4. లాభము. క్రి. ఫలించు - 1. పండు. 2. నెఱవేఱు.
ఫలితము-స. 1. వృక్షము. 2. ఫలించినది.
ఫలినము-స. పండ్లుగలది. రూ. ఫలి, ఫలిని.
ఫల్గునుఁడు-స. అర్జునుఁడు. (వ్యు. ఫల్గునీ నక్షత్రమునఁ బుట్టినవాఁడు.)
ఫల్గువు-స. సారములేనిది.
ఫసలీ-హిం. పంటకు సంబంధించిన సంవత్సరము.
ఫాణితము-స. కండ చక్కెర. [పంట.
ఫాలము-స. 1. నెత్తి. 2. నాఁగటికఱ్ఱు. సమా. ఫాలనేత్రుఁడు-శివుఁడు. [కము.
ఫాల్గునము-స. పండ్రెండవ మాసము. రూ. ఫాల్గుని
ఫిర్కా-హిం. తాలుకాలో ఒక భాగము.
ఫిర్యాది-హిం. వాది.
ఫిర్యాదు-హిం. విన్నపము.
ఫుల్లము-స. వికసించినది.
ఫూత్కారము-స. పాము బుసకొట్టుట.
ఫేనము-స. సముద్రపు నురుగు.
ఫేనిలము-స. 1. కుంకుడుకాయ. 2. నురుగుగలది.
ఫేరవము-స. నక్క. రూ. ఫేరువు. (వ్యు. ఫేయవి
ఫేల-స. ఎంగిలి. [యఁబడునది.)

బ

బంక-తె. చెట్లయందుఁగలుగు జిగటవస్తువు. నిర్యాసము. సమా. —మన్ను - జిగటగలమట్టి. —ముచ్చు-లోభి. (త్రి. బంకెత.)
బంకు-తె. 1. సందు. 2. కూరునివలెనటించువాఁడు. 3. కావలివాఁడు. [తరము.
బంకోలు-ఆం. శిక్షింపఁబడినవారిని పంపు ద్వీపాం
బంగనబయలు-తె. (బయలు + బయలు) మిక్కిలి బయలు. రూ. బట్టబయలు.
బంగరు-వి. (భృంగారము) పొన్ను. రూ. బంగరువు, బంగారము, బంగారు. సమా. —కొండ-1. హేమాద్రి. 2. మంచివాఁడు. రూ. బంగారుకొండ.
బంగారము-వి. 1. బంగరు. 2. దుర్లభము.
బంగీ-హిం. తపాలులోవచ్చు వస్తువులకట్ట.
బంజరు-హిం. బీడునేల. [కాలిబంటి. మొ)
బంటి-తె. లోఁతును దెలుపు ప్రత్యయము. (మోఁ
బంటు-వి. (భటుఁడు) 1. సేవకుఁడు. 2. భక్తుఁడు. 3. శిష్యుఁడు. 4. శూరుఁడు. [3. ఆకతాయి.
బండ-తె. 1. వెడలుపుఱాయి. 2. పొట్టిరోఁకలి.
బండఁడు-తె. ఆకతాయి. రూ. బండ, బండగుఁడు.
బండగు-తె. బోను.
బండము-వి. (భాండము) వస్తువు. [రము, బండారు.
బండరువు-వి. (భండారము.) బొక్కసము. రూ. బండా

బండవలము-వి. (భండారము) 1. సంచి మొదలు. 2. సామర్థ్యము. రూ. బండాలము.
బండారి-వి. బొక్కసమున కధికారి.
బందారు-తె. 1. పసుపుపొడి. 2. వి. బండరువు.
బండి-తె. 1. శకటము. 2. రథము. సమా. —మొగ్గరము-శకటవ్యూహము. —రిక్క-రోహిణి.
బండిగిల్లు-తె. కడగండ్లుపడు. [ట. (బండుబూతు.)
బండు-తె. 1. ఆకతాయితనము. 2. ఆకతాయిమా
బంతి-తె. 1. చెండు. 2. వి. (పంక్తి.) వరుస. 3. పది. సమా. —కట్టు-ఎడ్లవరుసకుఁగట్టుపలుపు.
బందన-తె. 1. జిగట. 2. బంక.
బంది-వి. నిర్బంధము. సమా. —కాఁడు-బందిపోటు దొంగ. —పోటు-నిర్బంధపఱచికొట్టిదోఁచుకొనుట. స. 1. చెఱ. 2. చెఱఁబడినది.
బందిగము-వి. (బంధకము) చెఱసాల.
బందు-తె. బోరువ. హిం. నిరోధము. సమా. —కట్టు-జాతికట్టుపాటు. [వుఁడు.
బందుగుఁడు-వి. (బంధువు) చుట్టము. రూ. బందు
బందె-వి. (బంధము) 1. పసులచెఱ. 2. పసులకిచ్చెదండుగ. 3. నిర్బంధము. సమా. —కాఁడు-చెఱలోవేయువాఁడు. (స్త్రీ. బందెకత్తె.) క్రి. —గొను-చెఱఁబెట్టు.
బంధకము-స. 1. చెఱసాల. 2. మాఱువు. 3. కుదువ.
బంధకి-స. 1. ఱంకుటాలు. 2. ఆటకత్తె.
బంధనము-స. 1. కట్టు. 2. కుదువ. 3. చెఱ. 4. తొడిమ. సమా. బంధనాలయము-చెఱసాల.
బంధము-స. 1. కట్టు. 2. కుదువ. 3. చెఱ. 4. ఒకతెగ కవిత్వము. క్రి. బంధించు. కట్టివేయు.
బంధుత-స. బంధుసమూహము.
బంధుర-స. వేశ్య. [బ్బెత్తయినది. రూ. బంధూరము.
బంధురము-స. 1. ఒప్పిదమైనది. 2. వంగినది. 3. ఉ
బంధులుఁడు-స. ఱంకుటాలికొడుకు. [ధవుఁడు.
బంధువు-స. 1. చుట్టము. 2. జ్ఞాతి. రూ. బంధుఁడు, బాం
బంపు-తె. పండ్లపాఁచి.
బంబ-తె. స్థూలము. సమా. బంబోతు-బలిసినవాఁడు.
బంభరము-స. తుమ్మెద. (వ్యు. బమ్మనుశబ్దమును
బకము-స. కొంగ. రూ. బకోటము. [భరించునది)
బకదారి-తె. ఒకతెగ పావురము.
బక్క-తె. 1. శుష్కించినవాఁడు. 2. శుష్కము. రూ. బ్రిక్క. క్రి. బక్కటిల్లు. 1. శుష్కించు. 2. కృశించు. [బగ్గు.
బగబగ-తె. మండుటయందగుననుకరణము. రూ.
బగళము-తె. తొలఁగుడు.
బగి-తె. ప్రక్క
బగిసి-చూ. బవిసి.
బగ్గముపాడు-తె. (పాడు+పాడు) మిక్కిలినాశము.
బగ్గి-తె. బూడిద. రూ. బుగ్గి.
బగుండి-తె. ఎఱ్ఱనిచూర్ణము.
బచ్చు-తె. 1. కోమటి. 2. బొక్కసమునకధికారి. 3. రత్నకనకములు నాణెముచూచువాఁడు.
బచ్చెన-తె. 1. పూఁత. 2. వర్ణము.
బజంత్రి-హిం. మేళము.
బజీతు-హిం. భంగమునొందినది.
బజ్జి-తె. ఎనిచిపలుచఁగాఁజేసినకూర.
బజాఱము-వి. వ్యభిచారము. క్రి. బజాఱించు. (బజాఱి-వ్యభిచారిణి.)
బజాఱు-హిం. అంగడివీధి. రూ. బజాఱు.
బటాకబయలు-తె. బట్టబయలు. రూ. బటాబయలు.
బటాని-హిం. ఒక కాయధాన్యము.
బటారము-తె. గొప్ప. సమా. బటాబూరము. (బటారము+బూరము) పెద్దఱికము.
బటువు-తె. 1. గుండ్రిన. 2. గుండ్రనియుంగరము. 3. బిల్లతలగడ. వి. (పటువు) దృఢము. సమా. —గైదువు. చక్రాయుధము. (ఇప్లే బటువువాలు. మొ.) —బిల్ల-గుండ్రనితలగడ.
బట్ట-వి. (పటము) 1. వస్త్రము. [బిల్లతలగడ. తె. 1. పసులదేహముమీఁది చాఱ. 2. వెండ్రుకలూడినది. (తల) సమా. —గుత్త-సిగ్గిఁడి. —తల-వెండ్రుకలు రాలినతల. [లు.
బట్టబయలు-చూ. బంగనబయలు. రూ. బటాకబయ
బట్టి-తె. వాగ్ధోరణి. సమా. —కాఁడు-1. చిలుక. 2. గోరువంక.
బట్టీ-హిం. సారాయి. మొ. కాఁచు యంత్రము.
బట్టు-వి. (భట్టుఁడు) వంది.
బట్టె-తె. కాలువ.
బడ-హిం. పెద్ద.

బడప-తె. ఇడుమ.
బడబ-స. 1.ఆఁడుగుఱ్ఱము.2.బ్రాహ్మణస్త్రీ. సమా. బడబానలము-బాడబము.(ఇట్లుబడబాగ్ని.మొ.)
బడలిక-తె. శ్రమము, అలయిక. [బడలుపడు.
బడలు-తె. 1. శ్రమపడు. 2. కృ. శ్రమము. క్రి.
బడవా-హిం. 1. తార్చువాఁడు. 2. తార్పుఁగత్తె.
బడాయి-హిం. డంబము.
బడి-తె. 1. భావార్థక ప్రత్యయము. 2.పాఠశాల. 3. క్రమము. 4. వెంబడి. సమా. —కోలు-పోలిక. —పెద్ద-ఉపాధ్యాయునికి సాయపడు ముఖ్య విద్యార్థి. [కంఠస్థము.
బడిత-తె. ఇసుపకట్లగుదియ. సమా. —పాఠము-
బడిమి-తె. 1. బడియుట. 2. చక్రాకారముగా తిరుగుట. 3. భూతబలి.
బడియ-తె. చిన్నదుడ్డుగఱ్ఱ. రూ. బడె.
బడియు-తె.(దృష్టిదోషముపోవ) దిగఁదీయు.కృ. బడిమి. సమా. బడిసివాటు-దిగఁదుడుపు. క్రి.
బడిశము-స. గాలము. [బడిద్రిప్పు-దిగఁదుడుచు.
బడుగు-తె. 1. పీనుఁగు. 2. అశక్తుఁడు. 3. కృశము. రూ. బడువు.
బడువ-తె. పల్లపునేల. రూ. బాడువ.
బతము-వి. వ్రతము. [మాలిక.
బతిమాలు-తె. దైన్యముతో వేఁడికొను. కృ. బతి
బత్తళిక-తె. అమ్ములపొది. రూ. బత్తళి,బత్తడిక.
బత్తి-వి. భక్తి. [పేరు.
బత్తుఁడు-వి. 1. భక్తుఁడు. 2. కమసాలెవారిపట్టపు
బత్తెము-తె.భోజనమునకైయిచ్చుసామగ్రి.[బదనిక.
బదనిక-తె.చెట్టుమీఁదమొలచుచెట్టు,వృక్షాదని. రూ.
బదర-తె. 1.పగులు. 2. తునుక. రూ.బ్రద్దర.
బదరి-స. 1. రేఁగుచెట్టు. 2. ప్రత్తిచెట్టు.
బదరికము-తె. పెట్టె.
బదులు-హిం. 1. మాఱు. 2. అప్పు. 3. ప్రతి.
బద్ద-తె. 1. కాయయొక్కఖండము. 2. వెదురు లోనగువానిఖండము. 3. చీలిక. రూ. బ్రద్ద. సమా. —పరి-పేఁపకేడెము. రూ. బ్రద్దపరి.
బద్దకము-తె. పాలుమాలిక. క్రి. బద్దకించు. [చు.
బద్దించు-తె. సరిచూచుటకుకొలిచినది మరలకొలు
బద్దు-తె. బొంకు. రూ. బద్దుర.
బద్దె-ని. (పట్టి) 1. వస్త్రముమొదలు. 2. అపరకర్మముచేయునపుడు జందెమువలె వేసికొను.
బది-తె. పందెము. [వస్త్రఖండము.
బద్రిము-తె. పదిలము.
బధిరుఁడు-స. చెవిటివాఁడు.
బద్ధము-స. కట్టఁబడినది. [ఆపద. క్రి. బన్నపడు.
బన్నము-వి. (భగ్నము) 1. అవమానము. 2.
బన్నసరము-తె. నానావిధములయినమణులుగ్రుచ్చినహారము. రూ. బన్నసరి.
బభ్రువు-స.1.కపిలగోవు.2.వెంట్రుక.3.అగ్ని.4.పచ్చనిది.5.బట్టతలవాఁడు.
బమ్మ-వి. (బ్రహ్మ) నలువ. రూ. బొమ్మ.సమా. —రక్కసి-బ్రహ్మరక్షస్సు. [రిల్లు.
బమ్మరించు-వి. (భ్రమరించు) తిరుగు. రూ. బమ్మ
బమ్మెర-వి. (భ్రమము) భ్రాంతి.
బయలు-తె. 1. బహిఃప్రదేశము. 2. ఎడారి. 3. ఆకాశము. 4. శూన్యము. సమా. బయకాఁడు-గాయకుఁడు. (రాగము బయలుపఱచువాఁడు. —కారము-యౌవనమందు శృంగారచేష్ట, విలాసము. —కారి-విలాసవతి. బయలుదామర-మెట్టదామర. క్రి. —దేఱు,—వెడలు, నిర్గమించు. —పడు,—మెఱయు,—వోవు-ప్రకాశితమగు.
బయానా-హిం. సంచకరువు.
బయ్యంకలు-తె. వేవిళ్లు.
బరక-తె. 1. కఱకు. 2. నలుసు.
బరటు-తె. 1. గోఁకు. 2. సైఁగగాగోఁకు.
బరడు-తె. గఱుకైన చెట్టుపట్ట. [చుక్క అనియు)
బరణి-తె. కరాటము. వి. భరణీనక్షత్రము.(బరణి
బఱబఱ-తె. ఈడ్చుటయందగు ధ్వన్యనుకరణము.
బరమా-హిం. పిడిసాన.
బరవసము-తె. ధైర్యము.
బరాతము-హిం.లిఖితపూర్వకమైనఆజ్ఞ.[బరాబరిక.
బరాబరి-హిం. 1. హెచ్చరిక. 2. సరియైన. రూ.
బరి-తె. 1. పార్శ్వము. 2. గిఱి. 3.బరిగోల.4. దొంగ.5.శత్రువు. సమా. —కాఁడు-మావటివాఁడు. —కోల - 1. ఏనుఁగును పొడిచి బెదరింప అర్ధచంద్రాకారపుఉక్కు అలుఁగులువేసిన వేణుదండము. 2. బాణము.

బరికె-తె. గఱుకులుగల యెండిన తాటిమట్ట.
బరిగి-తె. ధాన్యము. సమా. బరికట్టె. —గమ్మి, అలుఁగులేని యీఁటె. —జోగి-పాములవాఁడు. బరిగిరౌతు-జీను వేయనిగుఱ్ఱముపైనెక్కువాఁడు.
బరిన-తె. గాలముపంటి అలుఁగుగల యీఁటె.
బరుకు-తె. 1. తోలులేచునట్లు గీఱు. 2. గీఱు.
బరుజు-తె. గజ్జె.
బరువడి-తె. మరల.
బరువు-వి. (భరము) భారము.
బరుసు-వి. (పరుషము) కఱకు.
బర్తె-తె. ఎనుము.
బర్హము-స. నెమలిపురి.
బర్హి-స. 1. నెమలి. 2. దర్భ. రూ. బర్హిణము.
బర్హిస్సు-స. అగ్ని. సమా. బర్హిర్ముఖుఁడు-వేలుపు. —శ్శుష్మ-అగ్ని.
బలఁగము-తె. పరిజనము. రూ. బల్గము.
బలకరము-తె. కావలి. రూ. బళకరము.
బలకరించు-తె. 1. అధికమగు. 2. వ్యాపించు.
బలకొట్టు-తె. పాటకుతోడుగా అఱచు.
బలపము-తె. 1. పలకపైవ్రాయు సాధనము, కఠిని. 2. దొంగపనిముట్టు.
బలము-తె. అధికము. స. 1. సత్తువ. 2. బలుపు. 3. సైన్యము. సమా. బలదేవుఁడు-1. బలరాముఁడు. 2. వాయువు. —భద్రుఁడు. —రాముఁడు-కృష్ణుని అన్న. —విన్యాసము-వ్యూహమమర్చుట. —సూదనుఁడు-ఇంద్రుఁడు. (ఇట్ల బలవైరి, బలారాతి, మొ.) క్రి. బలకొను-అతిశయించు. —పడు-అధికమగు.
బలయు-తె. పరివేష్టించు.
బలవంతము-వి. బలాత్కారము. స. బలముగలది.
బలా-హిం. ప్రశంసార్థకము. రూ. బళా, బళి, బళీ, బలారే, బలే.
బలాక-స. పెంటికొక్కెర. (పుం. బలాకము.)
బలాత్కారము-స. మిక్కిలి నిర్బంధించుట. బలవంతము.
బలాదూరు-హిం. దిగఁదుడుపు.
బలాహకము-స. మేఘము. రూ. వలాహకము.
బలి-తె. దేవతయెదుట మృగాదుల నఱకుట. క్రి. బలివెట్టు. స. 1. కప్పము. 2. కానుక. 3. బలముగలవాఁడు. 4. ఒక అసురరాజు. సమా. —ధ్వంసి-విష్ణువు. —పుష్టము. —భుక్కు-కాకి. —సద్మము-పాతాళము. [గలది. 2. స్థూలము.
బలితము-వి. (బలిష్ఠము) 1. మిక్కిలి బలము
బలిమి-వి. (బలము) 1. దేహబలము. 2. బలాత్కారము. రూ. బల్మి. [బలుపు.
బలియు-వి. 1. స్థూలించు. 2. అధికమగు. కృ.
బలియుఁడు-వి. (బలీయుఁడు) బలవంతుఁడు.
బలిష్ఠము-స. అత్యంత బలముకలది.
బలీయము-స. మిక్కిలి బలముకలది.
బలీవర్దము-స. ఎద్దు.
బలు-తె. సమాసమందు బలువుశబ్దమున కేర్పడు రూపము. సమా. —విడి - విధము. —హజ్జ మెకము-ఏనుఁగు.
బలుఁడు-స. 1. బలరాముఁడు. 2. బలముగలవాఁడు.
బలుపు-తె. 1. పుష్టి. 2. బలము. రూ. బల్పు.
బలువు-తె. అధికము. వి. బలము.
బలువుఁడు-వి. బలియుఁడు.
బలె-తె. వలె.
బలే-చూ. బలా.
బల్ల-తె. 1. కూర్చుండుటకై కాళ్లమర్చిన ఎత్తుపలక. 2. కడుపు దుర్మాంసపు బిళ్ల. 3. కుంచము. (రూ. బళ్ల) సమా. —కట్టు-అడుగు వెడల్పైనపడవ.
బల్లి-వి. (పల్లి) గౌళి. [బల్లిదుఁడు. స్త్రీ. బల్లిదురాలు.)
బల్లిదము-వి. (బలిష్ఠము) మిక్కిలిబలముగలది. పుం.
బల్లు-తె. తెల్లవాఱుటయందగు ననుకరణము.
బల్లెము-వి. (భల్లము) 1. జెముడాకువంటి అలుఁగుగల బాణము. 2. ఈఁటె. రూ. బల్లియము.
బవంతము-తె. మోసము.
బవంతి-తె. 1. నాలుగుప్రక్కలకలిపికట్టినకట్టడము గలతొట్టికట్టు. 2. చిత్రవర్ణము.
బవనిక-చూ. బదనిక.
బవరము-తె. యుద్ధము.
బవిరి-తె. గుండ్రము. రూ. బ్రవి.
బవిసనము-తె. వీణసొరకాయయొక్క బంధనము. రూ. బయినణ, బైసణ. [రూ. బయిసి, బైసి.
బవిసి-వి. (భవిష్యము) 1. భాగ్యము. 2. గౌరవము.
బస-వి. (వాసము) వాసస్థానము.

బసవఁడు-వి. 1. వృషభము. 2. ముద్రవైచి విడిచినకోడె. రూ. బసవన.

బసివి-వి. (బసవనవలె స్వేచ్ఛగాఁదిరుగునది) [స్వైరిణి.

బసుమము-వి. (భస్మము) బూడిద.

బస్తా-హిం. మూట.

బహదరు-హిం.గొప్పతనమును సూచించు బిరుదు.

బహిరంగము-స. (బహిః+అంగము) 1. వెలుపలి అవయవము. 2. బయలుపడినది.

బహిర్ద్వారము-స. తలవాకిలి.

బహిర్లాపి-స. ఉత్తరము వేఱుమాటలయందడఁగియుండునట్లు అడుగు సమస్య.

బహివడు-స. వెలివేయఁబడు.

బహివెట్టు-స. వెలివేయు.

బహిష్కారము-స. వెలివేయుట. రూ. బహిష్కరణము. క్రి. బహిష్కరించు.

బహిష్కృతుఁడు-స. వెలివేయఁబడినవాఁడు.

బహుధాన్య-స. పంద్రెండవ సంవత్సరము.

బహువు-స. 1. అధికము. 2. పెక్కు. సమా. —ధా-అనేకవిధములచే. —పాదము - మఱ్ఱిచెట్టు. —ప్రదుఁడు - మిక్కిలి ఈవికాఁడు. —మతి, —మానము-సన్మానము. —రూపము. ఊసరవెల్లి. —విధము-వివిధము. బహూకృతి, —కరణము-సన్మానము. క్రి. బహూకరించు-సన్మానించు. [3. అధికము.

బహుళము-స. 1. ఆకాశము. 2. కృష్ణపక్షము.

బళకరము-చూ. బలకరము.

బళా-చూ. బలా.

బళాయి-తె బలవంతుఁడు.

బళి,బళీ-చూ.బలా.రూ.బళిర, బళిరయ్య,బళీ,బళిరే.

బా

బాండువ-వి. (భాండము) కుండ.

బాంధకినేయుఁడు-స. బంధకికొడుకు.

బాంధవము-స. బంధుత్వము, చుట్టఱికము.

బాంధవుఁడు-చూ. బంధువు.

బాఁకు-హిం. కటారి.

బాఁతి-చూ. ప్రాఁతి.

బాఁదు-తె. కొట్టు, ప్రహరించు. [బాఁపత.)

బాఁపఁడు-వి. (బ్రాహ్మణుఁడు) పాఱుఁడు. (స్త్రీ.

బాఁపన-వి. బ్రాహ్మణకులము.సమా. బాఁపనక్కు-పాఱుత. —నయ్య-పాఱుఁడు. —చీమ-చెట్లయందుండు గోరోజనవర్ణపు పెద్దచీమ,బ్రాహ్మ.

బాఁపనుఁడు-వి. (బ్రాహ్మణుఁడు) బాఁపఁడు.

బాఁపఱికము-వి. బ్రాహ్మణత్వము.

బాకా-హిం. కాహళము. రూ. బాంకా.

బాకి-తె. పెద్ద. సమా. —నోటిమెకము-సింగము, పంచాస్యము. హిం. అప్పు. రూ. బాకీ.

బాగములు-వి. (పూగములు) పోఁక చెక్కలు. రూ. బాగలు, బాగాలు.

బాగు-తె. 1. క్షేమము. 2. అందము. 3.విధము. సమా. బాగరి-సుందరుఁడు. అందగత్తె. బాగులాఁడి-అందగత్తె.క్రి.—చేయు-చక్కఁబఱుచు.

బాగెము-వి. (భాగ్యము) సుకృతము.

బాజాఱు-చూ. బజాఱు. [సందిటఁగట్టుకొను నగ.

బాజు-తె.కాంతి.హిం. ప్రక్క. సమా. బాజుబందు-

బాట-హిం.విశాలమైన బండిత్రోవ. సమా.—సారి-తెరువరి. [బానలము.

బాడబము-స. 1. బడబా సమూహము. 2. బడ

బాడబుఁడు-స. బ్రాహ్మణుఁడు.

బాడాసువు-అం. గండ్రగొడ్డలి. (Broad-axe)

బాడిగ-వి. (భాటకము) ఇంటి అద్దె. రూ.బాడుగ.

బాడిత-తె. కొయ్యనుచెక్కు పనిముట్టు.రూ.బాడిస.

బాడు-తె. ముసుఁగు. హిం. లంజెకిచ్చిన రూకలు. సమా. బాడుదల-అవమానించుట.

బాడుగోరు-హిం. లంజె, జారిణి.

బాడె-తె. అడుసు.

బాధము-స. 1. ప్రతిజ్ఞ. 2. అధికము.

బాణము-స.అమ్ము.(మదనునిపంచబాణములు:—అరవిందము, అశోకము, చూతము, నవమల్లిక, నీలోత్పలము.వీనిగుణములు మోహనము,ఉన్మాదనము, సంతాపనము, శోషణము, నిశ్చేష్టాకర

బాణలి-తె.పెనము.[ము)సమా.బాణాసనము-విల్లు.

బాణా-తె. దండాయుధము.

బాతళించు-తె. తత్తఱపడు.

బాతు-హిం. హంసవంటి జలపక్షి. రూ. బాతువు.

బాద-వి. బాధ.

బాదము-హిం. ఒక ఫలవృక్షము. రూ. బాదామి.
బాదరము-తె. కర్ణాటకపుతుపాకిచెవి. రూ. బాదరు.
బాదరాయణుఁడు-స. 1. వ్యాసుఁడు. (రూ. బాద
రాయణి) (వ్యు. బదరీవనమందు సంచరించు
వాఁడు) 2. వెఱ్ఱివాఁడు.
బాదరించు-తె. సమానమగు.
బాధ-స. 1. దుఃఖము. 2. నొప్పి. క్రి. బాధించు.
బాధితము-స. బాధింపఁబడినది.
బాధిర్యము-స. చెవుడు.
బాధ్యత-స. బాధ్యత్వము. [దగినహక్కు.
బాధ్యము-స. 1. బాధింపఁదగినది. 2. బాధింపఁ
బాన-తె. 1. కడవ. 2. ఏతపుకడవ.
బానగిల్లు-తె. బలాత్కృతమగు.
బానసము-వి. (మహానసము) 1. వంట. 2. వంట
సాల. సమా. బానసీఁడు-వంటవాఁడు.
బానిస-తె. 1. దాసి. 2. వెలకుఁగొన్నదాసి, దాసుఁ
డు. సమా. బానిసము-బానిసతనము. బానిసీఁడు-
బాపు-హిం. బళీ. రూ. బాపురే. [దాసుఁడు.
బాబతు-హిం. 1. విషయము. 2. పద్దు. [రుఁడు.
బాబా-వి. (బడబ) గుఱ్ఱము. సమా. —రౌతు-కుబే
బాబు-తె. 1. పూజ్యుఁడు. 2. తండ్రి. [3. దుఃఖము.
బాము-వి. (భవము) 1. పుట్టుక, జన్మము. 2. ఆపద.
బార-తె. అడ్డముగాచాఁచిన రెండుచేతులతోడి
బొమ్మకొలత, వ్యామము. హిం. పండ్రెండు.
సమా. —కాఁడి-కోడెలను మరపుటకు కట్టెడి
బారసాల-తె. నామకరణము. [కాఁడి.
బారసి-తె. ద్వాదశి.
బారాది-తె. 1. అధికము. 2. అనేకము.
బారి-తె. 1. హింస. 2. కపిలెయెద్దులు తిరుగుదారి.
క్రి. బారిసమరు-హింసించు. వి. (పారి) ఏనుఁ
గుకాలికిఁగట్టెడుగొలుసు. (రూ. బారీ) 2. నిర్బం
బారిసము-తె. వాలకము. [ధము.
బారు-తె. 1. గుంపు. 2. వరుస.
బారువ-వి. (భారము) ఇరువది మణుఁగులు.
బాల-స. 1. ఆఁడుది. 2. పదునాఱేండ్లకు లోఁబడిన
పడుచు. [రూ. బాలుఁడు.
బాలకుఁడు-స. పదునాఱేండ్లకు లోఁబడినవాఁడు.
బాలాజి-వేంకటేశ్వరునకు బైరాగులువాడుపేరు.

బాలిక-స. బాల.
బాలిశము-స. తలగడ. (వి. బాలీసు.)
బాలిశుఁడు-స. 1. మూర్ఖుఁడు. 2. బాలుఁడు.
బాలీసు-వి. (బాలిశము) ఒఱగుదిండు.
బాలుఁడు-చూ. బాలకుఁడు. [రాలు అనియు.)
బాలెంత-తె. బిడ్డనుగన్నది, ప్రసూత. (బాలెఁత
బాలేయము-స. 1. గాడిద. 2. బాలునికి హితమై
బాల్యము-స. చిన్నతనము. [నది. 3. మెత్తనిది.
బావ-వి. (భావుకుఁడు) 1. అక్కమగఁడు. 2. మగని
అన్న. 3. తనకన్న పెద్దయైన మేనత్త మేన
మామలకొడుకు.
బావి-వి. (వాపి) 1. దొడవు. 2. చెఱువు.
బావుకొను-తె. 1. చేతినిండఎత్తి నోట నిడుకొను.
2. అనుభవించు.
బావురు-తె. ఏడ్పుటలోనగువాని యందగు ధ్వని.
సమా. —ఁబిల్లి-బావురుమనియఱచు ఒక తెగ
గండుఁబిల్లి. —గడ్డము-పిల్లిగడ్డము. —గాఁ
డు-బావురుఁబిల్లి.
బాష్పము-స. 1. కన్నీరు. 2. ఆవిరి.
బాస-వి. (భాష) 1. సంస్కృతాదిభాష. 2. ప్రతి
జ్ఞ. 3. ప్రమాణము. 4. వ్రతము. 5. సంకేత
ము. సమా. —వాలు-1. వేలుపు. 2. ఋషి.
బాసట-తె. సహాయము. [క్రి. బాసాడు-మాటాడు.
బాసికము-తె. వివాహకాలమందు వధూవరుల నొస
టఁగట్టునది, లలామకము. సమా. బాసికపుంద-
తలముందు ప్రకాశించిన పుష్పహారము.
—పట్టు-పద్మాసనము.
బాహ-స. భుజము. రూ. బాహువు.
బాహోటము-వి. (బహిరటము) బహిరంగము.
బాహిరము-వి. (బహిరంగము) 1. బయలుపడి
నది. 2. వెలియైనది. క్రి. బాహిరపోవు-1.
బయలుపడు. 2. మూర్ఛిల్లు.
బాహువు-స. భుజము. రూ. బాహ, బాహు. సమా.
—జుఁడు-బుజముపుట్టువు. —ద-బాహుపురి.
—పురి-కేయూరము. —మూలము - చంక
—లము - బాహుత్రాణము. —లేయుఁడు -
బాహుళ్యము-స. బహుళభావము. [కుమారస్వామి.
బాహ్లికము-స. 1. ఇంగువ. 2. కుంకుమపువ్వు.

3. ఒక దేశము. 4. ఆదేశపుగుఱ్ఱము. రూ. [బహ్లీకము.
బాహ్యము-స. వెలుపలిది.
బాళి-తె. కాంక్ష.

బి

బింకము-తె. 1. బిగువు. 2. గర్వము.
బిందము-వి. (బృందము) సమూహము.
బిందియ-తె. గొంతుసన్నముగానుండు లోహపాత్రము. రూ. బిందె.
బిందువు-స. 1. నీటిబొట్టు 2. చుక్క. 3. సున్నము. సమా. బిందుతంత్రము-1. చదరంగము. 2. నెత్తపలక.
బింబము-స. 1. ప్రతిబింబము. 2. ప్రతిమ. 3. దొండపండు. 4. చంద్రసూర్య మండలము. సమా. బింబోష్ఠి. 1. దొండపండువంటి పెదవిగల ఆఁడుది. 2. ఆఁడుది.
బింబితము-స. ప్రతిబింబించినది.
బికారి-వి. (భిక్షుక, వికిరవాణ్) 1. భిక్షుకుఁడు. 2. ఏమియులేనివాఁడు. రూ. భికారి.
బిక్క-తె. ఖిన్నము.
బికిరము-వి. (వికిరము) బిచ్చము. సమా. బికిరాలవారి. బిచ్చమెత్తు స్వభావముఁ కలవాఁడు.
బిక్కరించు-తె. ఱిక్కించు.
బిగి-తె. 1. బింకము. 2. వదులుకానిది. రూ. బిగువు.
బిగితము-తె. దృఢము.
బిగియు-తె. 1. వదులుకానిదగు. 2. బిగువుచేయు. ప్రే. బిగియించు, బిగించు, బిగుచు. కృ. బిగి, బిగువు, బిగుతు. క్రి. బిగఁబట్టు. బిగియఁబట్టు. రూ. బిగ్గఁబట్టు. (ఇట్లు బిగఁగొట్టు, మొ.)
బిగుతు-తె. వదులుకానిది.
బిగువు-చూ. బిగి.
బిగ్గ-తె. బిగువుగా. రూ. బిగ. చూ. బిగియు.
బిగ్గర-తె. 1. గట్టిగా. 2. దృఢముగా.
బిచ్చము-వి. (భిక్షము) తిరిపము. (పుం. బిచ్చగాఁడు. స్త్రీ. బిచ్చగత్తె.)
బిజుగు-తె. బొంకు.
బిటారము-తె. ఒయ్యారము, విలాసము. (స్త్రీ.) బిటారి.
బిట్టబిట్టు-తె. (బిట్టు+బిట్టు) మిక్కిలి బిగువు.
బిట్టు-తె. 1. శీఘ్రము. 2. గట్టిగా. (అప్రే. బిట్టు బిట్లు-తటాలున.)
బిడ-తె. 1. బిడ్డ. 2. (అ ఈ ఏ పూర్వకమైనచో) ఆఁడుది.
బిడారము-తె. 1. వాసస్థానము. 2. విడిది. రూ. బిడారు.
బిడారు-తె. 1. వాసస్థానము. 2. చనుప.
బిడాలకము-స. పునుఁగుపట్టము.
బిడాలము-స. 1. పిల్లి. 2. కనుగ్రుడ్డు.
బిడియము-తె. సిగ్గు. రూ. బిడెము.
బిడుగు-తె. 1. అవకాశము. 2. బావిలో ప్రక్కలు వదలినగట్టు. రూ. బిడువు.
బిడౌజుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. వ్యాపనశీలమైన తేజస్సుకలవాఁడు.)
బిడ్డ-తె. 1. శిశువు. 2. కొడుకు. 3. కూఁతురు. రూ. బిడ, బిడ్డె. సమా. —కుట్టు-ప్రసవవేదన. —తల్లి-1. బాలెంత. 2. గర్భిణి.
బిత్తరము-తె. 1. శృంగారచేష్ట. 2. ప్రకాశము. 3. చంచలము. 4. సరసము. సమా. బిత్తరి-1. శృంగారచేష్టగలది. 2. ఆఁడుది. క్రి. బిత్తరపోవు. 1. దిగ్భ్రమచెందు. 2. చలించు. బిత్తరములాడు-ప్రకాశించు. బిత్తరించు-1. సరసమాడు. 2. ప్రకాశించు. 3. చలించు. 4. ఊఁగాడు.
బిత్తల-తె. దిసమొల. (స్త్రీ. బిత్తలి.)
బిద్దము-వి. (భిన్నము) పగిలినది.
బిద్దు-తె. చచ్చు.
బిద్దె-తె. దుర్గతి.
బిబ్బరించు-తె. (పులి) రొప్పు. కృ. బిబ్బరింత.
బిబ్బి-తె. తోరణము. హిం. ముహమ్మదీయుల అంతఃపురస్త్రీ. రూ. బీబీ.
బిబ్బోకము-స. నాయికకు గర్వాతిశయముచే ఇష్టవస్తువునందేనియుఁ గలుగు అనాదరము. రూ. బిబ్బోకము. సమా. బిబ్బోకవతి. బిబ్బోకముకలది.
బిభీషణము-స. 1. భయము. 2. భయంకరము.
బిభీషిక-స. భయపఱచునది.
బిమ్మటి-తె. 1. వివశత్వము. 2. సంకోచము. క్రి. —గొను, —వోవు-వివశత్వమొందు.
బియ్యము-తె. పొట్టూడదంచిన వరిధాన్యము, తండులము.
బిరడ-తె. 1. తంబుఱ మున్నగువాని తంతిచుట్టుతఱిమెనకొయ్య, చెవి. 2. సీసాలుమున్నగువానికి బిగువుగా వేయుమూఁత.

బిరబిర-తె. శీఘ్రముగా. రూ. బిరాన, బిఱబిఱ, బిఱాన, బిఱీన, బిఱీలున. [రూ. విరుదము.
బిరుదము-స.సామర్థ్యచిహ్నము. 2.వందిస్తోత్రము.
బిరుదు-వి. (బిరుదము) 1. సామర్థ్యచిహ్నము. 2. ప్రతిజ్ఞ. 3. సమర్థుఁడు. 4. శూరుఁడు. సమా. బిరుదులాఁడు. ప్రతిజ్ఞావంతుఁడు.
బిరుసు-తె. 1. కాఠిన్యము. రూ. బిఱుసు.
బిట్టు-తె. బిగువు. రూ. బిట్టు. [4. ఉద్ధతి.
బిఱ్ఱు-తె. 1. బిరుసగు. 2. కృ.బిరుసు.3.బిగువు.
బిలము-స. 1. రంధ్రము. 2. గుహ. సమా. బిల బిలాక్షి-ఎలుక. బిలేశయము-1. ఉడుము. 2. పాము. 3. ఎలుక.
బిల్ల-తె. 1. పలుచనిగుండ్రనివస్తువు. 2. గుండ్ర నితలగడ. 3. ఖండము. 4. (సూర్యచంద్రుల) బింబము. సమా. —వాలు-చక్రాయుధము.
బిల్లిక-తె. (సూర్యచంద్రుల) బింబము. రూ. బిల్ల.
బిల్వము-స. మారేడుచెట్టు.
బిస-తె. 1. యంత్రపుకీలు. 2. యంత్రము.
బిసబిస-తె. వేగము.
బిసము-స. 1. తామరతూఁడు. 2. తామరతీఁగ. సమా. బిసరుహము. తామర. (ఇట్లబిసప్రసూనము. మొ.)
బిసిని-స. 1. తామరతీఁగ. 2. తామరకొలను.
బిసిబిసి-తె. లగువుబిగువుగలది.
బిస్త-తె. దుర్గతి, నరకము.

బీ

బీఁట-తె. పగులు. రూ. బీటిక. క్రి. బీఁటగిల్లు, బీఁటలువాఱు,—వోవు-పగుళ్లవాఱు.
బీగము-తె. తలుపు మున్నగువానికివేయుతాళము. సమా. —చెవి. తాళమును తగిలించుతీయుసాధనము. [4. రేతస్సు. 5. హేతువు.
బీజము-స. 1. విత్తనము.2.విత్తుట.3.ముష్కము.
బీడు-తె. 1. దున్ననిభూమి. 2. నికృష్టము.
బీతు-వి. (భీతి) భయము. క్రి. —కొను,—పడు. భయపడు.
బీద-తె. దరిద్రుఁడు, ధనములేనివాఁడు. రూ. పేద.
బీభత్సము-స. 1.అసహ్యకరమైనది.2.ఒకరసము.
బీభత్సుఁడు-స. 1. అర్జునుఁడు.(వి.వివ్వచ్చుఁడు) 2. వికారముగలవాఁడు.
బీఱ-తె. 1. ఒకఫలవృక్షము. 2. ఒకతీఁగ. 3. పెద్ద. సమా. బీఱెండ-ఎక్కువయెండ.
బీరము-వి. (వీరము) పరాక్రమము.
బీరాఁజు-అఱ. తుడిచికుప్పచేయు, వారుకొను.
బీరిజము-వి. (బీజము) అండకోశము,ముష్కము.
బీఱు-తె. వ్యర్థము. క్రి. —పడు. —వాఱు-వ్యర్థమగు. —వోవు-1. వ్యర్థమగు. 2. బలహీనమగు.

బు

బుంగ-తె. చిన్నమూతిగలపాత్రము. సమా.—నామము-నడుమ ఎడము లేక తీర్చిన తిరుమణి.
బుక్క-తె. వస్త్రములకు వాసనకట్టు గందవొడి,పటవాసకము. రూ. బుక్కా.
బుక్కనము-స. కుక్కమొఱుగు.
బుక్కాము-తె. పుప్పొడి. 2. బుక్క.
బుగులు-చూ. గుబులు. క్రి. —కొను-1. గుబులుకొను. 2. చిప్పిలు. 3. విజృంభించు. 4. వ్యాపించు. —వోవు-బయలుపడు.
బుగులుబుగులు-తె. క్రక్కుటయందగు ధ్వన్యనుకరణము. [ధారగా పైకుబికివచ్చు నీరు.
బుగ్గ-తె. 1. చెక్కిలి, 2. నీటిబుడగ. 3. సంతత
బుగ్గి-తె. బూడిద,
బుచ్చి-తె. చిన్న [—పుట్టువు-రాచవాఁడు
బుజ-తె. సున్న. వి. భుజము. రూ. బుజము.సమా
బుజ్జగము-తె. ఉపలాలనము. రూ. బుజ్జవము, క్రి బుజ్జగించు. కృ, బుజ్జగింత, బుజ్జగింపు.
బుటా-హిం. వస్త్రములమీఁదనేయు పువ్వు
బుటుకు-తె. మునుఁగుటయందగుననుకరణము.
బుట్ట-తె. బద్దలులోనగువానితో నల్లిన చిన్నపుటిక రూ. బుట్టి, బుట్టిక, పుటిక, పుట్టిక.
బుడబుడ-తె. నీళ్లనుండి వెడలుట, పొక్కుట, క్కుటలోనగువానియందగుననుకరణము.
బుదము-తె. మొదలు. రూ. బుటము.
బుడిగ-తె. 1. ఎద్దుమీఁది యొకవైపునిద్దె.2.పిడః
బుడిగి-తె. పొట్టి. రూ. బుడుగు.

బుడిపి-తె. పోటుచేతలపైలేచు బొప్పి. 2. గనుపు. 3. మ్రానిముడి. రూ. బుడ్పి.
బుడిబుడి-తె. 1. తొట్రుపాటు. 2. అల్పము.
బుడివడు-తె. తొట్రుపడు.
బుడుక-తె. స్నానము. [బుడుత(డు.)
బుడుత-తె. 1. బిడ్డ. 2. బాలుఁడు. 3. పొట్టి. (రూ.
బుడుబుడుక్క-తె. డుబుడక్క.
బుద్ద-తె. 1. అండవృద్ధి. 2. నీటిబుగ్గ. క్రి. బుద్దగించు. (పందిముట్టెతో) కోరాడు. 2. కోపముచే మోము గండుపాటించు. కృ. బుద్దగింపు.
బుద్ది-తె. కాచపాత్రము, సీసా. రూ. బుడ్డిగ.
బుత్తి-వి. (భుక్తి) భోగము.
బుద్ధి-వి. (బుద్ధి) మతి.
బుద్బుదము-స. నీటిబుడగ.
బుధుఁడు-స. 1. ఒకగ్రహము. 2. విద్వాంసుఁడు. 3. వేలుపు. సమా. బుధవారము. వారములో నాలవదినము. [బుద్ధిగలవాఁడు. (స్త్రీ. బుద్ధిమతి.)
బుద్ధి-స. మతి. (వి. బుద్ధి). సమా. బుద్ధిమంతుఁడు-
బుద్ధుఁడు-స. 1. బుద్ధదేవుఁడు. 2. విద్వాంసుఁడు. 3. తెలియఁబడినవాఁడు.
బుభుక్ష-స. భుజింపనిచ్ఛ, ఆఁకలి.
బుభుక్షితుఁడు-స. ఆఁకలిగొన్నవాఁడు.
బుభుత్స-స. బోధగొన నిచ్ఛ.
బుయ్యారము-తె. చెఱసాల.
బురద-తె. అడుసు.
బురుక-తె. 1. బిడ్డ. 2. పొట్టి. రూ. బురుకఁడు.
బురుజు-హిం. కోటగోడయందుండు దిబ్బ, గడి.
బురుడా-హిం. అసత్యవచనము.
బురుసా-తె. 1. ఎఱ్ఱపట్టు. 2. పట్టు.
బుఱ్ఱ-తె. 1. కొబ్బెరకాయ మొ. వాని చిప్ప. 2. ఎండిన సొరకాయ. 3. పాములవానినాగసరము. 4. క్రోవి. 5. పుఱ్ఱె. 6. పెద్ద. సమా. —కాయ-సొరకాయ కమండలువు. —టకొమ్ము-చిమ్మనఁగ్రోవి. రూ. బుఱటకొమ్ము. —బాడిస-తాళ్లచెక్కెడి బాడిస. —ముక్కు-పెద్దరంధ్ర [ములుగల ముక్కు.
బుఱ్ఱి-తె. తఱుపు.
బుఱ్ఱు-తె. పక్షియెగురుటయందగు ధ్వని. [ము
బులాకి-హిం. ముక్కుక్రింద నుంచుకొను ఆభరణ
బులియు-తె. సుఖించు. కృ. బులుపు. [శనము.
బువ్వ-తె. అన్నము. సమా. —కుడుపు-అన్నప్రా
బువ్వము-తె. పెండ్లియందు బంధువులందఱు నాలవనాటిరాత్రి ఒకటిగాఁగూర్చుండి వేడుకగా భుజించుట. సమా. —బంతి-బువ్వము, హరిబువ్వము.
బుస-తె. 1. పాముపూత్కారము. 2. నిట్టూర్పు. క్రి. —కొట్టు. 1. బుస్సను. 2. నిట్టూర్చు.
బుసబుస-తె. నీరుపొంగుట మొ. వానియందగునను కరణము. [రూ. బుషము.
బుసము-స. 1. పొల్లు. 2. మీఁగడతీసినపెరుఁగు.
బుసి-తె. నిగుఱు. క్రి. —పోవు-చెడు. [కరణము.
బుస్సు-తె. పాము బుసకొట్టుటయందగు ధ్వన్యను

బూ

బూఁజు-తె. 1. తడివస్తువులపైఁగలుగు బుసి. 2. కఱదూపము. రూ. బూఁడు. క్రి. —పట్టు, —
బూక-తె. బూటకము. [పాఱు-బూఁజుకలదియగు.
బూగర-తె. 1. రాగి మొ. ధాన్యములపైనుండు పొట్టు. 2. కఱదూపము.
బూచి-తె. భూతము. సమా. బూచులతేఁడు-శివుఁడు.
బూటకము-తె. 1. మాయ. 2. వంచన. సమా. బూటకీఁడు. 1. మాయావి. 2. వంచకుఁడు. రూ. బూటకుఁడు.
బూడిద-వి. (భూతి) 1. కట్టెలు మొ. కాలఁగామిగిలినది, బుగ్గి. 2. గోమయభస్మము. రూ. బూది, బూడ్ద. సమా. —గుమ్మడి-పెద్దగుమ్మడి; పెండ్లిగుమ్మడి. —పండు-విభూతియుండ —పన్ను-నుసనమున పీనుఁగులను కాల్చుటకైయిచ్చు పన్ను. [సమా. బూతపిల్లి-పునుఁగుపిల్లి.
బూతము-వి. (భూతము) 1. పిశాచము. 2. ప్రాణి.
బూతి-వి. 1. (భుక్తి) తిండి. 2. (భూతి) బూది.
బూద-తె. పాలకుండ.
బూది-వి. (భూతి) బూడిద. రూ. బూతి.
బూదె-వి. (భూతము) చతుర్దశి.
బూమియ-వి. (భూమిక) 1. మాఱువేషము. 2. మాయ. 3. వంచన. రూ. బూమె. సమా. బూమెకత్తియ-బూమెలుకలది. (పుం. బూమెకాఁడు.) బూమెలాఁడి. పై.—(పుం. బూమెలాఁడు.)

బూర-తె. నాగస్వరమునకు సుతియిచ్చు వాద్యము. రూ. బూరగ. సమా. బూరగొమ్ము. ఊఁదుఁగొమ్ము.
బూరఁడు-వి. (పూర్ణుఁడు) విజృంభించినవాఁడు.
బూరకాలు-తె. ఏనుఁగుకాలు.
బూరగ-చూ, బూర. [2. ఉబ్బు. ప్రే, బూరటించు.
బూరట-తె. ఉబ్బుట. క్రి. బూరటిల్లు. 1. నిండు.
బూరియ-వి. (పూరిక) బూరె.
బూరుగు-తె. శాల్మలివృక్షము. రూ. బూరువు. సమా. —దీవి. శాల్మలిద్వీపము.
బూల-తె. తాఁటిమ్రానిలోని మెత్తనిభాగము.
బూలి-తె. నిస్సారము.
బూసి-తె. ఇండ్లవాసములకు పట్టెడు సాలెపట్టు.

బృ

బృంద-స. తులసి.
బృందము-స. సమూహము. (వి. బిందము)
బృందారకుఁడు-స. 1. వేలుపు. (వ్యు. బ. మంచి సమూహముగలవారు.) 2. మనోజ్ఞుఁడు. 3. శ్రే
బృంహితము-స. ఏనుఁగుగీఁక. [ష్ఠుఁడు.
బృహతి-స. 1. విశ్వావసునివీణ. 2. గొప్పయైనది.
బృహత్తు-స. గొప్పది. సమా. బృహత్కుక్షి-పెద్ద కడుపువాఁడు. బృహద్బీజము-అండవృద్ధి. బృహద్భానువు-అగ్ని. రూ. బృహద్భానుఁడు. బృహన్మరీచము-మిరపకాయ.
బృహస్పతి-స. సురగురువు. సమా. —వారము. వారములో ఐదవదినము, గురువారము.

బె

బెంగ-తె. 1. విరహవ్యథ. 2. కూఁత క్రి. —గొను-మనోవ్యథనొందు. బెక్కొట్టు. (బెంగ + కొట్టు)
బెండ-తె. ఒకతెగ కూరగాయ. [వాపోవు.
బెండగిల్లు-తె. 1. పెల్లగిలు. 2. సోలు.
బెండు-తె. 1. జీలుగుచెట్టు. 2. నిస్సారము. సమా. —మానిసి-బలహీనుఁడు. క్రి. —వడు-బలహీనతనొందు.
బెకబెకలాడు-తె. (కప్పలు) కూయు.
బెగడు-తె. 1. భయపడు. (రూ. బెగ్గడు) 2. కృ. భయము. క్రి. —వడు-భయపడు. బెగ్గడిల్లు—పై.—
బెగ్గలము-వి. (విహ్వలము) 1. భయాదులచే అవయవములు స్వాధీనత తప్పుట. 2. భయము. క్రి. బెగ్గలించు, బెగ్గిల్లు. రూ. బెగ్గలికము.
బెగ్గిల్లు-వి. 1. విహ్వలించు. 2. భయపడు. 3. చింతించు. 4 చలించు. 5. బెదరు. రూ. బెగ్గిలు.
బెగ్గురు-తె. సారసపక్షి.
బెజ్జము-తె. తూఁటు.
బెట్ట-తె. వేండ్రము. రూ. వెట్ట.
బెట్టించు-తె. (నిర్బంధమునుండి) మరలించు.
బెట్టిదము-తె. 1. ఉద్ధతి. 2. క్రౌర్యము. 3. కఠినము. 4. బ. నిష్ఠురవచనము.
బెట్టిదుఁడు-తె. 1. ఉద్ధతుఁడు. 2. క్రూరుఁడు. 3. కఠినుఁడు. (స్త్రీ. బెట్టిదురాలు)
బెట్టు-తె. 1. గౌరవము. 2. ఉద్ధతి. 3. అతిశయము. (రూ. బెత్తు) 4. అత్యంతము. 5. గట్టిగా. 6. దృఢముగా.
బెడఁకు-తె. 1. చలించు. 2. తొలఁగు. కృ. 3. చలనము. 4. తొలఁగుడు. రూ. బెణఁకు, బెళఁకు.
బెడఁగు-తె. 1. అందగించు. కృ. 2. అందము. 3. విలాసము. 4. అధికము. రూ. బెళఁగు. క్రి. బెడఁగారు-అందగించు.
బెడఁద-తె. 1. బాధ. 2. ఆపద.
బెడిదము-వి. (భీతిదము) 1. భయంకరత్వము. 2. కఠినత్వము. 3. అధికము. 4. బ. పరుష వచనము. రూ. బేడిదము. [బెడిదురాలు.)
బెడిదుఁడు-వి. (భీతిదుఁడు) భయంకరుఁడు. (స్త్రీ.
బెడియు-తె. 1. తప్పు. 2. వికలమగు.
బెణఁకు-చూ. బెడఁకు. [రూ. బెత్తిలి.
బెత్త-తె. తర్జని మొదలైననాలుగువ్రేళ్ల అడ్డకొలత.
బెత్తము-వి. (వేత్రము) పేము. రూ. బెత్తు.
బెత్తిక-తె. ఎండిలేచిన మట్టిపెళ్ల. రూ. బెత్తు.
బెత్తు-తె. 1. బెత్తిక. 2. గౌరవము. (రూ. బెట్టు). 3. వి. బెత్తము.
బెదరు-తె. 1. భయపడు. 2. కృ. భయము. ప్రే. బెదరించు. కృ. బెదరింపు. సమా. —పోతు-భయశీలుఁడు, —రాలు.

బెబ్బులి-తె. (పెద్ద+పులి) వ్యాఘ్రము. [పొందు.
బెరయు-తె. 1 కలుగు. 2.వ్యాపించు. 3.చేరు. 4.
బెరసు-వి. (పరుషము) 1. క్రూరము. 2.ముతక.
బెరికి-తె. 1. కొంటత. 2. సంకరజాతి. [పిటికి.
బెరుకు-తె. 1. భేదము. 2. ప్రయోజనము. 3.
బెలము-వి. (బలము) బొక్క, కలుగు.
బెలయు-తె. వ్యాపించు. రూ. బెరయు. [ము
బెల్లము-తె. చెఱకుపాలుకాఁచఁగానగుముద్ద, గుడ
బెల్లి-తె. వంచకము. రూ. బేలు. క్రి. బెల్లించు, బేలించు, కృ. బెల్లింపు, బేలింపు.
బెసుకు-తె. బెదియు. [మోయుట వారి వృత్తి)
బెస్త-తె. ఒకతెగబోయ. (చేఁపలుపట్టుట, పల్లకి
బెహారము-వి. (వ్యవహారము) వాణిజ్యము. రూ. బేహరము, బేహారము. [హరి, బేహారి.
బెహారి-వి. వర్తకవ్యాపారముచేయువాఁడు. రూ. బే
బెళఁకు-తె. 1. చలించు. 2. ఒరయు. 3. కృ. చలనము. రూ. బెదఁకు.
బెళఁగు-చూ. బెదఁగు. [అనియు)
బెళవ-తె. పావురమువంటి ఒకపిట్ట. (బెళగువ్వ
బెళుకు-తె. 1. తళతళమని ప్రకాశించు. 2. కృ. తళతళమను ప్రకాశము.

బే

బే-తె. ఆవుధ్వని, అంబే.
బేఁటు-తె. 1. ఎండిన అడుసుపెల్ల. 2. కొండలో నగువానియందలి చీలిక. రూ. పేఁటు.
బేగడ-తె. కాకిబంగారు.
బేగి-హిం. త్వరగా.
బేజారు-హిం. అలయిక. [పప్పు.
బేడ-తె. 1. పరకరూపాయ. 2. కాయధాన్యముల
బేడిగ-తె. పన్ను.
బేడిజము-తె. మాయ, టక్కు.
బేడిదము-చూ. బెడిదము.
బేడిస-తె. ఒకతెగ చేఁప.
బేడీలు-హిం. సంకెలలు. [శరీరము.
బేతాళము-స. 1. పిశాచము. 2. భూతావిష్టమృత
బేతాళుఁడు-స. యమకింకరుఁడు.
బేది-తె. విరేచనము.
బేరజము-తె. 1. కుత్సితపునడత. 2. పరుషవచనము. 3. కుత్సితుఁడు. 4. కుత్సితురాలు.
బేరము-వి. (వ్యాపారము) 1. వర్తకవ్యాపారము. 2. వెలకడుగుట. స. ప్రతిమ. [ఇ) వైష్యుఁడు.
బేరి-వి. 1. (భేరి) పెద్దనగారా. 2. (బేరము+
బేరీజు-హిం. పన్నుమొత్తము. [కుఁడు, గోల.
బేల-వి. (భేలుఁడు) 1. మూఢుఁడు. 2. అమాయి
బేలు-తె. మోసము, వంచన. రూ. బెల్లి. సమా. బేలరి. మోసకాఁడు, క్రి. —పడు-మోసపోవు. —పోవు.—పై— —పెట్టు-మోసపుచ్చు.
బేవారసు-హిం. దిక్కులేనిది. [పేసము.
బేసము-వి (పేశి)పండ్లలోపలనుండుగుజురు. రూ.
బేసరి-హిం. ముక్కఱ.
బేసి-తె. సమముకానిది. (1,3,5,7,9 సంఖ్య గలది) సమా. —కంటి-శివుఁడు. —కైదువుజోదు-మన్మథుఁడు, అసమశరుఁడు.
బేహారము-చూ. బెహారము.
బేహారి-చూ. బెహారి.

బై

బైజ-తె. అజ్ఞానము. రూ. బయిజ.
బైదాలము-తె. కోపము. రూ. బయిదాలము.
బైరవాసము-వి. (బహిర్వాసము) ఉత్తరీయము. రూ. బయిరవాసము. [బయిరాగి.
బైరాగి-వి. (విరాగి) విరక్తుఁడైన తీర్థవాసి. రూ.
బైలు-చూ. బయలు. [బయిసణ, బవిసనము.
బైసణ-తె. వీణసొరకాయయొక్క బంధనము. రూ.
బైసి-వి. (భవిష్యము) 1. భాగ్యము. 2. గౌరవము. రూ. బయిసి, బవిసి, బగిసి.
బైసుక-తె. ప్రతిజ్ఞ. రూ. బయిసుక.

బొం

బొంకణము-తె. నిబూదిసంచి. రూ. బొక్కణ, బొ
బొంకి-చూ. బోఁకి. [క్కణము
బొంకు-తె. 1. అసత్యమాడు. 2. కృ. అసత్యవచనము. 3.అసత్యము. సమా. బొంకరి-అసత్యవాది. బొంకులాఁడి-అసత్యమాడునది. (పుం. బొంకులాఁడు.) క్రి. బొంకించు-1. బొంకఁ

జేయు. 2. మోసపుచ్చు. [వు. రూ. బొమ్మరము.

బొంగరము-వి. (భ్రమరకము) బాలురయాటవస్తు

బొంగు-తె. ఎండినలావుబోలు వెదురు.

బొండ-తె. తప్పుచేసినవారి కాలు సేతులకుఁ దగిలించుదారుయంత్రము, ద్రుపదము. (బొండకొయ్య, —మ్రాను. అనియు)

బొండము-తె. టెంకాయమీఁదిబొసిక. రూ. బొండాము, బొండలము, బొండ్లము, బొండ్లాము.

బొండిగ-తె. తొడిమ.

బొండుగ-తె. కంఠనాళము. రూ. బొండువ.

బొండుమల్లె-తె. గుండుమల్లె. [డు తడిక.

బొందెము-తె. ముండ్లకంపతో అల్లి తెట్టునకమర్చె

బొంత-తె. 1. పెద్ద. 2. దట్టముగాఁగుట్టినగంత. సమా. —కాకి-మాలకాకి. —జెముడు-ఒకతెగజెముడు. —యరఁటి-ఒకతెగపెద్దకాయలుగల అరఁటి. —తాయి-ఒకతెగమోటుతాయి. బొందడము-(బొంత+దడము) కవచము. రూ. బొందళము. బొందదీఁడు-బొందడము తొడిఁగినవాఁడు, కవచధారి.

బొంతు-తె. 1. జొన్నలులోనగువానియడుగునసుండుపొట్టు. 2. బొంతతాయి.

బొంద-తె. 1. రంధ్రము. 2. లొక్కి. 3. తాటిమొదలగు చిన్నచెట్టు.

బొంది-తె. మేను.

బొందు-తె. 1 దారము. 2. సన్ననాడా. 3. పూసరము.

బొందె-తె. అరఁటియూఁచ.

బొక్క-వి. (భూకము) 1. రంధ్రము. 2. బిలము. 3. నోరు. 4. శవమునుపూడ్చుపల్లము. సమా. బొక్కలాఁడు. 1. పాము. 2. కన్నగాఁడు.

బొక్కరు-చూ. బొంకణము.

బొక్కనియ-1. గుఱ్ఱమునకు ఉలవలు పెట్టు బొక్కెన. 2. నీళ్లచేఁదు బొక్కెన. రూ. బొక్కెన.

బొక్కసము-తె. 1. ధనపుమూట, ముల్లె. 2. ధనాగారము.

బొక్కి-తె. బొక్కపడినది. సమా. —నోరు-పండ్లులేనినోరు. —తొమ్మ-మాంసములేనితొమ్మ.

బొక్కిస-హిం. వస్త్రములమూట. రూ. బొక్కిసా.

బొక్కు-తె. 1. నోటనిండుగవేసికొని నమలు. 2. నిండిననోరు, బొక్క. క్రి. బొక్కులాడు, బొక్కు, బొక్కలాడు.

బొక్కెన-చూ. బొక్కనియ.

బొగడ-తె. 1. బుగడ. 2. చూచుకము. 3. గండపట్టెమీఁదిగుబ్బ. 4. చెఱువుకట్టలోపడినసన్నని రంధ్రము.

బొగ్గు-తె. మండిచల్లారిన కఱ్ఱతునుక.

బొచ్చు-తె. రోమము.

బొచ్చె-తె. 1. కుండలోనగువానిపెంకు. 2. తలపుఱ్ఱె.

బొజుఁగు-వి. (భుజంగుఁడు) విటుఁడు.

బొజ్జ-తె. 1. కడుపు. 2. కడుపుపెద్దదగుట.

బొటనవ్రేలు-తె. అంగుష్ఠము. రూ. బొటమనవ్రేలు, బొటవ్రేలు, బొట్టనవ్రేలు, బొట్టవ్రేలు.

బొటిమ-తె. మొటిమ.

బొట్ట-తె. వెదురుబద్దలులోనగువానితో నల్లిన గాదె.

బొట్టము-తె. గోఁచి.

బొట్టియ-తె. 1. బాణపుములికి. 2. కొడుకు. 3. కూఁతురు. రూ. బొట్టె.

బొట్టియఁడు-తె. కొడుకు. రూ. బొట్టెఁడు.

బొట్టు-తె. 1. తిలకము. 2. సున్న. 3. (నీటి) చుక్క. 4. మంగళసూత్రమునఁ గ్రుచ్చుస్వర్ణాభరణము.

బొట్టుగు-తె. తిలకవృక్షము. రూ. బొట్టువు.

బొట్టె-చూ. బొట్టియ. సమా. —కోల-తామరమొగ్గవంటి ములికిగల బాణము.

బొదబొద-తె. కాఁచుటయందగు ధ్వని.

బొడిగ-తె. బాఁకుఁడు.

బొడిప-తె. చెట్లయందలి బుడిపి.

బొడ్డ-తె. అత్తిచెట్టు.

బొడ్డనబావి-తె. నడుమపిల్లనూయిగలకోనేఱు.

బొడ్డు-తె. 1. నాభి. 2. నూతిచుట్టుపెట్టినగోడ. సమా. —ఁజవిక. చుట్టుకొల్లారపునడిమిచావడి. — పుడక-బండినొగకు దిండునకుచేర్చివేయుచీల, బొడ్డుచీల.

బొణిగ-తె. 1. సరకుతోనున్న చేతిసిద్దె. 2. బపొట్టువీడి బద్దలుకాని కాయధాన్యము. 3. బొం

తువీడని జొన్న. మొ. *4*. పశువు మెడనుగట్టు బొడుకుగంట.

బొత్తాము-అం. గుండీ.రూ.బొత్తాను. (**Button**)

బొత్తిగ-వి. (పూర్తిగ) మొదలంట, ఆమూలము.

బొది-తె. ఓడలుచేసెడు చోటు.

బొద్దు-తె. గోడలులోనగువానియందేర్పఱచుఅంచు.

బొనము-తె. మెఱుఁగు.

బొప్పఁడు-తె. మూఢుఁడు.

బొప్పి-తె. బుడిపి.

బొబ్బ-తె. *1*. బొక్కు. *2*. సింహనాదము. *3*. పెద్ద అఱపు.సమా. —మెకము-సింగము. బొబ్బాటము-బొబ్బరింత. క్రి. బొబ్బరించు-బొబ్బ వేయు. కృ. బొబ్బరింత.

బొమ-తె. *1*. కనుబొమ. *2*. ప్రతిమ.రూ.బొమ్మ. సమా. —ముడి-కోపముచే కలిగెడు బొమల ముడి, భ్రుకుటి.

బొమిక-తె. ఎముక. రూ. బోఁకె.

బొమికము-తె. కిరీటము. రూ. బొమ్మికము, బొమిడిక, బొమిడికము, బొముడీకము, బొమ్మిడికము, బొమ్మిడీకము.

బొమ్మ-తె. *1*. కనుబొమ. *2*. ప్రతిమ. *3*. బిరుద చిహ్నము. *4*. అవమానచిహ్నము. *5*. వి. బ్రహ్మ. సమా. బొమ్మంచు - *1*. బొమ్మలుగల అంచు. *2*. ఎఱుపు. బొమ్మచారి-బ్రహ్మచారి. —చుక్క-అభిజిన్నక్షత్రము. —ముడి-బొమముడి. —రాకాసి-బ్రహ్మరక్షస్సు. బొమ్మరిల్లు-బాలికలాడుకొనుట కేర్పఱచిన చిన్నయిల్లు.

బొమ్మఁడు-వి. బ్రాహ్మణుఁడు.

బొమ్మరము-చూ. బొంగరము. క్రి. బొమ్మరవోవు-భ్రమించు.

బొమ్మిడికము-చూ. బొమికము.

బొరిగ-తె. గడ్డిపెల్లగించెడు గుద్దలి, తొల్లిక.

బొఱియ-తె. *1*. రంధ్రము. *2*. బిలము. *3*. గొయ్యి. *4*. ఎండినబొండ్లము. రూ. బొఱ్ఱియ, బొఱ్ఱె. సమా. —చూలి-వాల్మీకి.

బొరుగులు-తె. పేలాలు. రూ. బొరువులు.

బొరుగు-తె. *1*.కణితిమృగము. *2*. వేఁపుడుచట్టి.

బొఱ్ఱ-తె. బొజ్జకడుపు.

బొల్లఁడు-తె. బొల్లిగుఱ్ఱము.

బొల్లి-తె. *1*. తెల్లనిది, —వాఁడు. *2*. మోముతోమ్మ తెలుపు. సమా. —గద్ద-గరుత్మంతుఁడు. —మోరమెకము-ఎలుఁగుబంటి.

బొల్లు-తె. *1*. అసత్యమాడు. *2*. కృ. అసత్యము.

బొసిక-తె. చెంకాయ మొ. వాని పైతోలు.

బొసుక-తె. బలిసినది,—వాఁడు.

బొళుకుబొళుకు-తె. క్రక్కుటయందగుననుకరణము.

బో

బోఁకి-తె. *1*. పాత్రము (నిందయందు). *2*. జలగడుగు దోనె.

బోఁకె-చూ. బొమిక.

బోఁటి-తె. వంటి, వంటివాఁడు.

బోగము-వి. (భోగము) *1*. లంజెవెల. *2*. వెల. సమా. బోగమాట-వేశ్యానృత్యము. బోగముది-వేశ్య, వెలయాలు.

బోగి-వి. (భోగి) *1*. సంక్రాంతి పండుగకుముందు దినము. *2*. భోగము కలవాఁడు,—కలది.

బోగు-తె. పూనిక.

బోటి-తె. *1*. ఆఁడుది. *2*. చెలికత్తె. సమా. —కత్తె-చెలికత్తె.

బోటు-తె. *1*. మిక్కిలిపొడవు. *2*. బిస. *3*. సమర్థుఁడు. *4*. ధూర్తుఁడు.

బోడ-తె. *1*. సన్న్యాసి. *2*. మోడు. *3*. బోడిది. —వాఁడు.

బోడఁడు-తె. బోడివాఁడు.

బోడి-తె. *1*. నున్నగాఁ గొఱిగినతల. *2*. ముండితుఁడు. క్రి. బోడించు. కృ. బోడింపు.

బోడిక-తె. *1*. సేవకుఁడు. *2*. బాలకుఁడు.

బోడు-తె. బోడ, బోడియైనది.

బోణీ-తె. మొట్టమొదట అమ్మినసొమ్ము.

బోద-వి. (పోతము) పక్షిలోనగువానిపిల్ల.

బోదన-వి. (బోధనము) దుర్బోధనము.

బోదియ-తె. *1*. ప్రకాండము. *2*. స్తంభముమీఁది అవయవము. *3*.మిరప మొ. నాటుటకేర్పఱచిన చాళ్లు. [రూ. బోదె.

బోదు-తె. గోము.

బోధము-స. తెలివి. సమా. బోధకరుఁడు-వైతాళికుఁడు. బోధకుఁడు-ఉపాధ్యాయుఁడు. క్రి.బోధించు-కఱపు. బోధపడు-అకళింతకువచ్చు.

బోధనము-స. బోధించుట.

బోధ్యము-స. బోధింపఁదగినది.

బోనము-వి. (భోజనము) ఆహారము. సమా. బోనకత్తె.అన్నముచేసిపెట్టునది.పుం. (బోనకాఁడు.) బోనపుపెట్టె-తోలుకప్పిన గుండ్రనిపెట్టె. క్రి. బోసేయు-భోజనముచేయు.

బోను-తె. 1.మృగాదులను బట్టు కపటయంత్రము. 2. పెంపుడుమృగములను నుంచుపెట్టె. సమా. —పొయ్యి. అటునిటు కొనిపోఁదగిన పొయ్యి.

బోము-తె. బలాత్కారము.

బోయ-తె. 1. కిరాతుఁడు. 2. కైవర్తుఁడు. రూ. బోయఁడు, (స్త్రీ). బోయత, బోయెత.)

బోయి-హిం. పల్లకిమోయువాఁడు. రూ. బోయీ, బోయీఁడు.

బోర-తె. ఱొమ్ము. క్రి. బోరగిలు-ఱొమ్ము భూమి నాను. ప్రే. బోరగించు. సమా. —ప్రాఁకుడు-[పాము.

బోరన-తె. శీఘ్రముగా.

బోరు-తె. 1.వానకురియుటయందగు ననుకరణము. 2. పెద్ద. సమా. —తలుపులు-నగరులోనగువాని వాకిటి పెద్ద ఱెక్కతలుపులు. క్రి.బోరుకలఁగు-మ్రోఁగు. —కొను. —పై— [కాడించు.

బోరుకాఁడు-తె. బిడ్డలు స్నానముచేయు. ప్రే.బోరు

బోరువ-తె. (బోరు+వాయి) తెల్లని పెద్దగ్రద్ద.

బోలు-తె. లోపల ఏమియు లేనిది.

బోలెము-తె. వేగము.

బోసి-తె. పండ్లులేనిది (నోరు)

బోళా-తె. కపటములేని.

బౌ

బౌద్ధము-స. బుద్ధుఁడు స్థాపించిన మతము.

బౌద్ధులు-స. బౌద్ధమతస్థులు.

బ్ర

బ్రక్క-చూ. బక్క.

బ్రతుకు-తె. 1. జీవించు. కృ. 2. జీవనము. 3. జీవనోపాయము. రూ. బ్రదుకు. సమా. —ఁదెరువు-జీవనోపాయము.

బ్రదిమి-తె. జీవనము.

బ్రద్ద-తె. 1. తునుక. 2. చీలిక. (రూ.బద్ద.) 3. వి. (వేత్రము) పేము. సమా. —పరి-పేఁపకేడెము. రూ. బద్దపరి.—లవారు-వేత్రధరులు.

బ్రద్దర-తె. (బ్రద్ద+అర) 1. తునుక. 2. చీలిక. [రూ. బదర.

బ్రధ్నము-స. వేరు.

బ్రధ్నుఁడు-స. 1. సూర్యుఁడు. (వ్యు. ఇతర తేజస్సులను లేక చీఁకటులను అడ్డగించువాఁడు) 2. శివుఁడు.

బ్రమ-వి. (భ్రమ) భ్రాంతి. రూ. బమ్మెర.

బ్రమయు-వి. భ్రమించు, బమ్మెరవోవు. క్రి. బ్రమరితిరుగు, —వాఱు-చుట్టివచ్చు.

బ్రహ్మ-స. నలువ. (నవబ్రహ్మలు : భృగువు,పులస్త్యుఁడు, పులహుఁడు, అంగిరసుఁడు, అత్రి,క్రతువు, దక్షుఁడు, వసిష్ఠుఁడు, మరీచి.) సమా. —చర్యము-మొదటి ఆశ్రమము. —చారి-బ్రహ్మచర్యవ్రతమనుష్ఠించువాఁడు. —బంధువు-1. గుఱింపఁబడువాఁడు. 2.నామమాత్రబ్రాహ్మణుఁడై దూఱఁబడువాఁడు. —బిందువు-వేదపఠనమప్పటినోటితుంపర. —భూయము-బ్రహ్మత్వము. —మేఖలము-బ్రహ్మచారులకు ముంజిగా ఉపయోగపడు తృణము. —యజ్ఞము-వేదపాఠము. —రంధ్రము-నడునెత్తి. —రథము-మృతినొందిన సన్న్యాసులను కొనిపోవు వాహనము. —వాది-వేదాంతి. —సువు-మదనుఁడు. —సూత్రము-యజ్ఞోపవీతము. బ్రహ్మాంజలి-వేదాధ్యయనకాలమందలిమ్రొక్కు. బ్రహ్మారణ్యము-వేదపాఠభూమి. —వర్తము-ఢిల్లీకివాయవ్యభాగముననుండు దేశము.

బ్రహ్మణ్యము-స. బ్రాహ్మణహితము. [తపము.

బ్రహ్మము-స. 1. పరమాత్మ. 2. వేదము. 3

బ్రా

బ్రాఁతి-తె. 1. ప్రేమ. 2. అధికము. 3. దుర్లభము

బ్రాహ్మణము-స. 1. బ్రాహ్మణసమూహము. 2 వేదభాగము.

బ్రాహ్మణుఁడు-స. పాఱుఁడు. (వి. బాపనుఁడు)

(స్త్రీ. బ్రాహ్మణి) సమా. బ్రాహ్మణబ్రువుఁడు-
జాతిమాత్రోపజీవియైన బ్రాహ్మణుఁడు. బ్రాహ్మ
ణార్థము-పితృకార్యములందు భోజనమునకుఁ
బోవుట. [బ్రాహ్మణకర్మము.
బ్రాహ్మణ్యము-స. 1. బ్రాహ్మణసమూహము. 2.
బ్రాహ్మము-స. 1. బ్రహ్మసంబంధమైనది. 2. వి
ద్యయు నాచారముగల వరుని పిలిచి వధూవరుల
నలంకరించి కన్యాదానముచేయు వివాహము.
బ్రాహ్మి-స. 1. సరస్వతి. 2. బాఁపనచీమ.

బ్రు

బ్రుంగు-తె. 1. పూఁడు. 2. మఱుఁగు. 3. ము
నుఁగు. క్రి. —వడు-మగ్నమగు.
బ్రుంగుడు-తె. 1. మఱుఁగినది, 2. మునిఁగినది.
క్రి. —వడు-మఱుఁగుపడు.
బ్రుంచు-తె. బ్రుంగఁజేయు.
బ్రుయ్యు-తె. నశించు.

భ

భంగము-స. 1. చెఱుపు. 2. అల. 3. అవమాన
ము. క్రి. భంగపడు-అవమానపడు. కృ. భంగ
భంగి-స. విధము. [పాటు. భంగించు-భంగపఱచు.
భంగురము-స. 1. నశించునట్టిది. 2. వంకరైనది.
భంజకము-స. విఱుచునది.
భంజనము-స. విఱుపు. క్రి. భంజించు-విఱుచు.
భంజశి-స. పామువలె వంకరగాపోవు అశ్వగతి.
రూ. భంజశిక. [భండించు-బండాటలాడు.
భండనము-స. 1. యుద్ధము. 2. దుశ్చేష్ట. క్రి.
భండారము-స. బొక్కసము.
భండుఁడు-స. దుశ్చేష్టుఁడు.
భంబు-స. 1. నక్షత్రము 2. ఆకాశము.
భక్తము-స. 1. అన్నము. 2. భాగింపఁబడినది.
భక్తి-స. 1. సేవ. 2. భయముతోఁగూడిన స్నేహ
భక్తుఁడు-స. భక్తిగలవాఁడు. [ము. 3. భాగము.
భక్షకుఁడు-స. తిండిపోతు.
భక్షణము-స. తిండి. క్రి. భక్షించు.
భక్ష్యము-స. భక్షణీయము, తినుబండము. (పంచ
భక్ష్యములు: భక్ష్యము, భోజ్యము, లేహ్యము,
చోష్యము, పానీయము.)
భగము-స. 1. ఆఁడుగుఱి. 2. సమగ్రమైన ఐశ్వ
ర్యము, జ్ఞానము, వైరాగ్యము, కీర్తి, మహాత్త్వ
ము, వీర్యము అను ఆఱింటికూటమి. (ఇవి కలి
వాఁడు భగవంతుఁడు.) 3. సౌందర్యము.
భగవంతుఁడు-స. (చూ—పై—రూ. భగవానుఁ
డు.) 1. విష్ణువు. 2. శివుఁడు. 3. బుద్ధుఁడు.
4. పూజ్యుఁడు.
భగవతి-స. 1. సరస్వతి. 2. పార్వతి. 2. గంగ.
భగిని-స. సోదరి.
భగ్నము-స. భంగము నొందినది. [భజించు.
భజనము-స. 1. సేవించుట. 2. భాగించుట. క్రి.
భజమానము-స. 1. సేవించునది. 2. భాగించునది.
భజిష్యము-స. 1. సేవింపఁదగినది, 2. భాగింపఁ
భటుఁడు-స. 1. కాలిబంటు. 2. సేవకుఁడు. [దగినది.
భట్టారకుఁడు-స. 1. సూర్యుఁడు. 2. ముని. 3.
(నాట్య) రాజు. 4. సూత్రధారుఁడు.
భట్టిని-స. 1. (నాట్య.) రాజుభార్య. 2. బ్రాహ్మ
భట్టుఁడు-స. బట్టువాఁడు. [ణుని భార్య.
భద్రము-స. 1. శుభము. 2. బంగారు. 3. మేలి
జాతి ఏనుఁగు. సమా. —కుంభము-రాజద్వార
మున నుంచిన జలపూర్ణమైన స్వర్ణకలశము.—
శ్రీ-చందనము. భద్రాకరణము-క్షౌరము. —
భయము-స. వెఱపు. [సనము-రాజపీఠము.
భయానకము-స. 1. ఒక రసము. 2. పులి.
భరటుఁడు-స. 1. కూలివాఁడు. 2. కుమ్మరి.
భరణము-స. 1. భరించుట. 2. కూలి. 3. జీతము.
భరణి-స. రెండవ నక్షత్రము.
భరణ్యము-స. 1. కూలి. 2. జీతము.
భరద్వాజము-స. ఏట్రింత పక్షి.
భరము-స. 1. అతిశయము, 2. భారము. 3. బా
రువ. క్రి. భరించు-1. మోచు. 2. పోషించు.
భర్గుఁడు-స. శివుఁడు. (వ్యు. కామకాలాదులను
కాలపాకము పొందించినవాఁడు.) [వేఁచు.
భర్జనము-స. 1. వేఁచుట. 2. ధ్వంసము. క్రి. భర్జించు-
భర్త-స. 1. మగఁడు. 2. పోషించువాఁడు. సమా.
భర్తృదారకుఁడు-(నాట్య) యువరాజు. —దా
రిక-(నాట్య.) రాజుకూఁతురు.

భర్త్సనము-స. బెదరింపుమాట, గద్దింపు.
భర్మము-స. 1. బంగారు. 2. జీతము.
భల్లము-స. 1. బల్లెము. 2. ఎలుఁగుగొడ్డు.
భల్లాతకి-స. జీడిమామిను.
భల్లారే-హిం. బళిరే. [2. కోఁతి.
భల్లూకము-స. 1. ఎలుఁగుబంటి. రూ. భల్లూకము.
భవదీయము-స. నీది.
భవనము-స. ఇల్లు. [ప్తి. 4. శుభము. 5. సత్త.
భవము-స. 1. పుట్టుక. 2. సంసారము. 3. ప్రా
భవాదృశుఁడు-స. నీవంటివాఁడు.
భవాని-స. పార్వతి. (వ్యు. భవుని భార్య.)
భవికము-స. శుభము. [దగినది.
భవితవ్యము-స. 1. భాగ్యము. 2. శుభము. 3. కాఁ
భవిష్యత్తు-స. కాఁగలది. [గలది.
భవిష్యము-స. 1. భాగ్యము. 2. శుభము. 3. కాఁ
భవుఁడు-స. శివుఁడు. (స్త్రీ. భవాని) (వ్యు. అం
భవ్య-స. పార్వతి. [తయు తాన యగువాఁడు)
భవ్యము-స. 1. శుభము. 2. యోగ్యమైనది.
భషకము-స. కుక్క.
భషణము-స. కుక్కమొఱుగు.
భసలము-స. తుమ్మెద.
భస్త్ర-స. కొలిమితిత్తి. రూ. భస్త్రి. [చేయు.
భస్మము-స. బూడిద. క్రి. భస్మీకరించు-బూడిద

భా

భా (స్)-స. సూర్యకిరణము. క్రి. భాసిల్లు-ప్రకాశించు. సమా. భాసమానము-ప్రకాశించుచున్నది. భాస్కరుఁడు, భాస్వంతుఁడు, భాస్వరుఁడు-సూర్యుఁడు.
భాండము-స, 1. తొడవు. 2. మట్టిపాత్రము. 3. వస్తువు. 4. మొదలిసొమ్ము. సమా. భాండాగారము-బొక్కసము.
భాగధేయము-స. 1. భాగ్యము. 2. కప్పము. [పంచు.
భాగము-స. 1. పాలు. 2. భాగ్యము. క్రి. భాగించు-
భాగినేయుఁడు-స. భగినీపుత్త్రుఁడు, మేనల్లుఁడు.
భాగీరథి-స. గంగ. (వ్యు. భగీరథునిచే భూమికి తేఁబడినది.) [భాగింపఁదగినది.
భాగ్యము-స. 1. అదృష్టము. 2. సుకృతము. 3.

భాజనము-స. 1. పాత్రము. 2. యోగ్యము.
భాటకము-స. బాడుగ.
భాతి-స. 1. కాంతి. 2. విధము.
భాద్రపద-స. ఉత్తరభాద్రపదా నక్షత్రము.
భాద్రపదము-స. ఆఱవమాసము.
భానువు-స. 1. సూర్యకిరణము. 2. సూర్యుఁడు. రూ. భానుఁడు. (వ్యు. తేజస్సుకలవాఁడు.) సమా. భానుమంతుఁడు-సూర్యుఁడు.
భామ-స. ఆఁడుది.
భామము-స. 1. కోపము. 2. సూర్యకిరణము.
భాముఁడు-స. సూర్యుఁడు.
భామిని-స. ఆఁడుది.
భారకుఁడు-స. బరువుమోయు కూలివాఁడు.
భారతము-స. 1. భరతవంశరాజుల (పాండవుల) చరిత్రము. 2. సేతుశీతాచల మధ్యదేశము, భరతఖండము. [చే భూమికి తేఁబడినది.) 2. వాక్కు.
భారతి-స. 1. సరస్వతి. (వ్యు. భరతుఁడను ముని
భారద్వాజము-స. ఏట్రింత.
భారము-స. 1. బరువు. 2. భారువ, సమా. భారయష్టి-కావడిబద్ద. —వాహుఁడు-భారకుఁడు.
భార్గవి-స. 1. లక్ష్మి. 2. పార్వతి.
భార్గవుఁడు-స. 1. శుక్రుఁడు. 2. పరశురాముఁడు. (వ్యు. భర్గునివంశమువాఁడు.)
భార్య-స. పెండ్లాము. (వ్యు. భరింపఁదగినది.) సమా. భార్యాటికుఁడు - భార్యమాట జవదాటనివాఁడు.
భావ-స. ఎనిమిదవ సంవత్సరము.
భావము-స. 1. సత్తు. 2. మనోవికారము. 3. అభిప్రాయము. 4. పుట్టుక. 5. ధాత్వర్థరూపక్రియ. 6. స్వభావము. సమా. భావజుఁడు-మన్మథుఁడు. క్రి. భావించు-తలఁచు.
భావన-స. 1. తలఁపు. 2. వాసనకట్టుట.
భావి-స. కాఁగలది, భవిష్యత్తు.
భావితము-స. 1. పొందఁబడినది. 2. వాసనకట్టినది.
భావిని-స. ఆఁడుది.
భావుకము-స. శుభము. రూ. భవికము.
భావుకుఁడు-స. తోడఁబుట్టినదాని మగఁడు, బావ.
భావ్యము-స. అవశ్యము కాఁదగినది.
భాష-స. 1. వ్యవహారయోగ్యమైన వాక్యాది. 2.

పాట. 3. ప్రతిజ్ఞ. 4. ప్రమాణము. క్రి. భాషించు-మాటాడు. (వి. బాస.)
భాషణము-స. మాటాడుట.
భాషితము-స. 1. మాట. 2. మాటాడినది.
భాష్యము-స. సూత్ర వ్యాఖ్యాన గ్రంథము.
భాసురము-స. 1. పటికపాయి. 2. ప్రకాశించునది.
భాస్కరుఁడు-చూ. భా.

భి

భిందిపాలము-స. విసరివేయు గుదియ. రూ. బిండిపాలము. [రూ. భిక్షము. క్రి. భిక్షించు.
భిక్ష-స. 1. బిచ్చము. 2. బిచ్చమెత్తిన వస్తువు.
భిక్షుకుఁడు-స. భిక్షమెత్తి జీవించు సన్న్యాసి.
భిక్షువు-స. 1. బ్రహ్మచారి. 2. సన్న్యాసి.
భిత్తము-స. తునుక.
భిత్తి-స. 1. భేదనము. 2. గోడ. 3. జుత్తిలి.
భిత్తిక-స. 1. పిడుగు. 2. గోడ.
భిద-స. 1. భేదము. 2. భేదనము.
భిదురము-స. వజ్రాయుధము. (వ్యు. శత్రుసైన్యమును భేదించునది.) [పడినది.
భిన్నము-స. 1. పగిలినది. 2. చీలినది. 3. వేఱు
భిల్లుఁడు-స. బోయవాఁడు.
భిషక్కు-స. వైద్యుఁడు.
భిస్స-స. అన్నము.
భిస్సట-స. మాఁడన్నము.

భీ

భీ-స. భయము. సమా. భీకరము-భయంకరము.
భీతము-స. 1. వెఱపు. 2. వెఱచినది.
భీతి-స. 1. వెఱపు. 2. వడఁకు. క్రి. భీతిల్లు.
భీమము-స. భయానకరసము. [3. భయంకరుఁడు.
భీముఁడు-స. 1. ధర్మరాజుతమ్ముఁడు. 2. శివుఁడు.
భీరుకుఁడు-స. వెఱపరి. రూ. భీలుకుఁడు.
భీరువు-స. 1. వెఱపరియగు ఆఁడుది. 2. వెఱపరి.
భీషణము-స. భయానకరసము.
భీష్మము-స. —పై.— క్రి. భీష్మించు-1. పట్టుపట్టుకొనియుండు. 2. మోపించుకొనియుండు.
భీష్ముఁడు-స. 1. శంతనుపుత్త్రుఁడు. 2. శివుఁడు.
3. భయంకరుఁడు.

భు

భుక్కు-స. భుజించునది.—వాఁడు. [బడినది.
భుక్తము-స. 1. అనుభవింపఁబడినది. 2. భుజింపఁ
భుక్తి-స. 1. భోజనము. 2. అనుభవము.
భుగ్నము-స. 1. వంగినది. 2. విఱిగినది.
భుజ, భుజము-స. చేయి. సమా. భుజకీర్తి-బాహాపురి, అంగదము. —శిరస్సు-మూఁపు. భుజాంతరము-ఱొమ్ము.
భుజంగమము-స. పాము. రూ. భుజంగము, భుజగము. (వ్యు. కుటిలముగాఁ బోవునది.)
భుజంగుఁడు-స. విటుఁడు.
భుజించు-స. 1. తిను. 2. అనుభవించు.
భుజిష్య-స. 1. పరిచారిక. 2. వేశ్య. [తంత్రుఁడు.
భుజిష్యుఁడు-స. 1. పరిచారకుఁడు. 2. స్వ
భువనము-స. 1. జగము. 2. ఉదకము. 3. ఆకాశము. సమా. భువనేశ్వరము-చుట్టుబవంతి.
భువి-స. 1. భూమి. 2. స్థానము.

భూ

భూ-స. భూమి. సమా. —గృహము. నేలమాలె. —జము-చెట్టు. —జాని-1. విష్ణువు. 2. రాజు. —దారము-పంది. —దేవుఁడు - నేలవేలుపు. —ధరము-కొండ. —పతి-రాజు. రూ. భూపుఁడు. —భుజుఁడు-రాజు. —భృత్తు-1. రాజు. 2. కొండ. —వరుఁడు-రాజు. —సు
భూకము-స. బొక్క. [రుఁడు-నేలవేలుపు.
భూతము-స. 1. పృథివ్యాది. (ఇవి అయిదు: పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము) 2. పిశాచాది. 3. ప్రాణి. 4. కృష్ణచతుర్దశి. 5. కడచినది. 6. (ఉత్తరపదమైనచో) సమానమైనది. సమా. భూతధాత్రి-భూమి. —యజ్ఞము-భూతబలి, ప్రాణులకాహారమిడుట. భూతాత్మము-దేహము. భూతేశుఁడు-శివుఁడు.
భూతి-స. 1. ఐశ్వర్యము. 2. సంపద. 3. భస్మము. (వి. బూది) 4. పుట్టుక.
భూమి-స. 1. నేల. 2. చోటు. సమా. **—జ-సీత.**

—జుఁడు-1. అంగారకుఁడు. 2. నరకాసురుఁడు.
భూమిక-స. 1. మాఱువేషము. 2. రచన. —స్పృ
శుఁడు-1. కోమటి. 2. మనుష్యుఁడు.
భూయస్సు-స. అధికము.
భూయిష్ఠము-స. మిక్కుటము.
భూరి-స. 1. బంగారు. 2. అధికము.
భూరిమాయువు-స. నక్క. రూ. భూరిమాయము.
భూష-స. తొడవు. [(వ్యు. పెక్కుమాయలుకలది.)
భూషణము-స. 1. అలంకరణము. 2. తొడవు.
భూషించు-స. స్తుతించు.
భూషితుఁడు-స. అలంకరింపఁబడినవాఁడు.

భృ

భృంగము-స. తుమ్మెద. (వ్యు. నలుపును భరించునది.) సమా. భృంగరాజము-1. గండుతుమ్మెద. 2. గుంటగలిజేరు. [గిండి.
భృంగారము-స. 1. గుంటగలిజేరు. 2. బంగారు
భృంగి-స. ఒక శివభృత్యుఁడు. [డు. 4. శివుఁడు.
భృగువు-స. 1. కొండచఱియ. 2. ఒకఋషి. 3. శుక్రుఁ
భృతము-స. 1. భరింపఁబడినది. 2. నింపఁబడినది.
భృతి-స. 1. మోచుట. 2. కూలి. 3. వెల.
భృత్య-స. కూలి.
భృత్యుఁడు-స. పనివాఁడు.
భృశము-స. అధికము.
భృష్టము-స. వేఁచఁబడినది.
భృష్టి-స. 1. వేఁపుడు. 2. పాడడవి.

భే

భేకము-స. 1. కప్ప. 2. మేఘము. (భేకి-ఆఁడుకప్ప.) (వ్యు. సర్పమువలన భయమునొందు
భేదకుఁడు-స. భేదించువాఁడు. [నది.)
భేదనము-స. భేదించుట. క్రి. భేదిల్లు-1. చీలు. 2. వేఱగు. ప్రే. భేదించు.
భేదము-స. 1. భేదనము. 2. వేఱిమి. 3. విశేషము.
భేద్యము-స. భేదింపఁదగినది.
భేరి-స. దుందుభి.
భేరుండము-స. ఒకానొక పక్షి. [చువాఁడు.
భేలుఁడు-స. 1. మూర్ఖుఁడు. 2. పిఱికి. 3. చలిం
భేషజము-స. మందు.

భై

భైక్షము-స. భిక్షాసమూహము.
భైరవము-స. భయానకరసము.
భైరవి-స. పార్వతి.
భైరవుఁడు-స. శివుఁడు.
భైషజ్యము-స. మందు.

భో

భోక్త-స. 1. భుజించువాఁడు. 2. అనుభవించువాఁడు.
భోక్తవ్యము-స. 1. భుజింపఁదగినది. 2. అనుభవింపఁదగినది.
భోగము-స. 1. సుఖము. 2. భోజనము. 3. పాముపడగ. 4. ధనము. 5. వేశ్యాదులకిచ్చువెల. (అష్టభోగములు). గృహము, శయ్య, వస్త్రము, ఆభరణము, స్త్రీ, పుష్పము, గంధము, తాంబూలము.) క్రి. భోగించు. 1. సుఖించు. 2. అనుభవించు. సమా. భోగగృహము. పడకటిల్లు.
భోగవతి-స. పాతాళము. 2. పాతాళమునందలి యేఱు. 3. భోగముగలది. [సుకవాసి.
భోగి-స. 1. పాము. 2. రాజు. 3. మంగలి. 4.
భోగిని-స. 1. ఆఁడుపాము. 2. భోగముది. 3. పట్టాభిషిక్తురాలు కాని రాజుభార్య. [దగినది.
భోగ్యము-స. 1. ధనము. 2. ధాన్యము. 3. భోగింపఁ
భోజనము-స. ఆహారము.
భోజ్యము-స. భుజింపఁదగినది.
భోషాణము-తె. పెద్దపెట్టె.

భౌ

భౌతికము-స. 1. ముత్తెము. 2. భూతసంబంధమైనది. [డు. (వ్యు. భూమికొడుకు.)
భౌముఁడు-స. 1. అంగారకుఁడు. 2. నరకాసురుఁ
భౌరికుఁడు-స. బంగారునాణెపుబండారమునకధికారి.

భ్ర

భ్రంశము-స. 1. చలించుట. 2. జాఱుట.
భ్రకుంసుఁడు-స. స్త్రీవేషమువేసికొని ఆడెడు పురు

షుఁడు. రూ. భ్రుకుంసుఁడు.
భ్రకుటి-చూ. భ్రుకుటి.
భ్రక్షము-స. తనతప్పును మఱుఁగుపుచ్చుట.
భ్రమణము-స. 1. తిరుగుడు. 2. తుమ్మెద.
భ్రమము-స. 1. భ్రాంతి. 2. తిరుగుడు. 3. నీటితూము. క్రి. భ్రమించు, భ్రమరించు-తిరుగు.
భ్రమరకము-స. 1. తుమ్మెద. 2. బొంగరము. 3. ముంగురులు. [కదలుచుండునది.)
భ్రమరము-స. 1.తుమ్మెద. 2.ముంగురులు.(వ్యు.
భ్రమి-స. తిరుగుడు.
భ్రష్టము-స. జాఱినది.
భ్రష్టుఁడు-స. వెలివేయఁబడినవాఁడు. రూ. భ్రష్టు.

భ్రా

భ్రాంతము-స. భ్రాంతినొందినది.
భ్రాంతి-స. 1. మిథ్యామతి. (ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు తలఁచుట) 2. భ్రమణము.
భ్రాజితము-స. ప్రకాశము నొందినది.
భ్రాజిష్ణువు-స. ప్రకాశించువాఁడు.
భ్రాత-స. తోడఁబుట్టినవాఁడు. [భ్రాత్రీయుఁడు,
భ్రాతృవ్యుఁడు-స. తోడఁబుట్టినవాని కొడుకు. రూ.
భ్రామరము-స. భ్రమరములుకూర్చిన తేనె.
భ్రాష్ట్రము-స. వేఁపుడుచట్టి, మంగలము.

భ్రు, భ్రూ

భ్రుకుంసుఁడు-చూ. భ్రకుంసుఁడు. రూ. భ్రూకుంసుఁ
భ్రుకుటి-స. బొమముడి. రూ. భ్రూకుటి, భ్రకుటి. [డు.
భ్రూణ-స. చూలాలు.
భ్రూణము-స. 1. గర్భము. 2. బిడ్డ. [ముడి.
భ్రూవు-స. కనుబొమ. సమా. భ్రూభంగము-బొమ

మ

మంకు-తె. 1. మొండి. 2. మూర్ఖుఁడు.
మంకెన-తె. బంధూకవృక్షము. [—రూపు-కృత్తిక.
మంగల-తె. క్షౌరకజాతి. సమా. —కత్తి-క్షురము.
మంగలము-తె. వేఁపుడుచట్టి.
మంగలి-తె. మంగలవాఁడు. రూ. మంగి. సమా. —కొళ్లు-సన్నాయి. —పని-క్షౌరము.

మంగళ-స. పార్వతి.
మంగళము-స. 1. శుభము. 2. క్షేమము. సమా. మంగళసూత్రము-బొట్టుదారము. మంగళాశాసనము-దీవన. మంగళహారతి-వి. (మంగళారాత్రిక) మంగళకరమైన హారతి. రూ. మంగళారతి.
మంగళుఁడు-స. అంగారకుఁడు. సమా. మంగళవారము-వారములో మూఁడవదినము.
మంగు-తె. 1. మాలిన్యము. 2. మొగమునందు పుట్టు నల్లనిబొడ. రూ. మాఁగు, మంగుడు.
మంచము-స. 1.మంచము. 2.మంచె. [మాఁగుఁడు.
మంచము-వి. పర్యంకము.
మంచి-తె. 1. మేలు. 2. యోగ్యము. సమా. —గందము-శ్రీచందనము —నీళ్లు-పానయోగ్యమగుజలము. —నూనె-నూవులనూనె. —పాము-త్రాఁచు. —బెల్లము-చెఱకుబెల్లము. —ముత్తెము-అకృత్రిమమైనముత్తెము. —వాఁడు-ఉత్తముఁడు.
మంచియ-వి.(మంచము) చేలలోకూర్చుండుట కెత్తుగా వేయు చప్పరమువంటి పందిరి. రూ. మంచె.
మంచు-తె. 1. మసుచు. 2.హిమము. సమా. —గొండ-హిమవంతము —తటి-హేమంతము.
మంజన-వి. (మంజూష) పెట్టె. రూ. మందన. మందసము. [చెట్టు. 3.ముత్తెము. 4.పూగుత్తి.
మంజరి-స. 1. చిగిర్చినలేఁగొమ్మ. 2. బొట్టుగు
మంజిడి-వి. (మాంజిష్ఠము) 1. చిత్రవర్ణవస్త్రము. 2. నీలవస్త్రము.
మంజిమ-స. మనోజ్ఞము. రూ. మంజిమము.
మంజిష్ఠ-స. మిక్కిలిప్రకాశించు ఎఱుపు. రూ. మాంజిష్ఠము. సమా. మంజిష్ఠారాగము. లోను వెలిపి వీడకుండు గాఢానురాగము. [(మోయునది.)
మంజీరము-స. అందె. (వ్యు. మనోహరముగా
మంజులము-స. 1. పాఁచి. 2. పొదరిల్లు. 3.ఒప్పి
మంజువు-స. మనోజ్ఞమైనది. [దమైనది.
మంజూష-స. పెట్టె. (వి. మంజన, మందసము)
మంట-తె. 1. జ్వాలి. 2. కోపము. 3. చుఱుకుమను నొప్పి. సమా. —మారి-1. జ్వలనశీలుఁ
మంటపము-వి. మండపము. [డు. 2.కోపశీలుఁడు.
మండ-తె. 1. శాఖ. 2. ఉపశాఖ. 3. చీలమండ.

మండనము-స. భూషణము.
మండపము-స. 1. చుట్టును నడుమను మఱుఁగు లేక స్తంభములు నిలిపికట్టిన కట్టడము, చవిక. [2. చావడి.
మండపి-స. చిన్న మండపము.
మండము-స. 1. గంజి. 2. భూషణము.
మండలము-స. 1. పరివేషము. 2. దేశము. 3. విలుకాఁడు రెండు కాళ్లతో మండలాకారముగా నిలుచుట. 4. సమూహము. 5. సూర్యచంద్రుల బింబము. సమా. మండలేశ్వరుఁడు-అధీశ్వర సార్వభౌములకంటె నితరుఁడైన రాజు.
మండలాగ్రము-స. కత్తి. (వ్యు. మండలాకారమైన కొనగలది.) [ర్యుఁడు.
మండలి-స. 1. సమూహము. 2. పాము. 3. సూ
మండాడు-తె. దైన్యముతో యాచించు. కృ. మండాటము.
మండి-తె. 1. ఒక కాలు నేల మోఁకరించుట. 2. సరకులు మొత్తముగా విక్రయించుచోటు. రూ.
మండితుఁడు-స. అలంకరింపఁబడినవాఁడు. [మండీ.
మండు-తె. 1. జ్వలించు. 2. కోపించు. 3. చుఱుకుమని నొచ్చు. 4. ఈర్ష్యాదులచే తపించు. కృ. మంట. సమా. —నెల-వసంతఋతువు.
మండువా-హిం. పాక.
మండూకము-స. కప్ప. రూ. మండుకము.
మండూరము-స. 1. ఇనుపచిట్టెము. 2. చిట్టెముతో చేసిన సిందూరము.
మండె-తె. పొగాకు. మొ. మ్రగ్గుటకై పైన కప్పియుంచిన ప్రోగు. రూ. మండియ.
మండెము-వి. (మండలము) మండలాధిపతుల భూమండలము. రూ. మాఁడెము.
మంద్రగబ్బ-తె. పెద్ద నల్లతేలు, షడ్బిందువు.
మంద్రాడు-తె. సంతాపించు. కృ. మంద్రాటము.
మంతనము-వి. (మంత్రణము) 1. ఆలోచన. 2. ఏకాంతము. 3. రహస్యము.
మంతరము-వి. (మంత్రము) 1. ప్రసవోపాయము. 2. జాలవిద్య. రూ. మంత్రము. సమా. మంతరసాని-సుఖముగా ప్రసవింప నుపాయముచేయు చికిత్సకురాలు. క్రి. మంతిరించు-మంత్రము వేయు. రూ. మంత్రించు.
మంతవ్యుఁడు-స. ఆలోచింపఁదగినవాఁడు.
మంతిరి-వి. మంత్రి.
మంతు-తె. ప్రసిద్ధి. వి. 1. మంత్రి. 2. చదరంగమందు మంత్రిగానుంచుకొన్న కాయ. 3. మంత్రము.
మంతువు-స. 1. తెలివి. 2. అపరాధము. 3. మనుజుఁడు. 4. రాజు.
మంత్రణము-స. రహస్యాలోచనము. రూ. మంత్రణ.
మంత్రము-వి. చూ. మంతరము. సమా. మంత్రకాఁడు-1. జాలవిద్య నెఱిఁగినవాఁడు. 2. మంత్రమువేయువాఁడు. స. 1. గాయత్రిలోనగునది. 2. రహస్యము. సమా. మంత్రవాది - మాంత్రికుఁడు. మంత్రాంగము-మంత్రిత్వము.
మంత్రి-స. 1. బుద్ధిసహాయుఁడు. 2. సహాయుఁడు.
మంథనము-స. 1. త్రచ్చుట. 2. కవ్వము.
మంథని-స. తరికడవ.
మంథము-స. 1. కవ్వము. 2. అంబలి. 3. వధము. సమా. మంథదండము-కవ్వము. —రజ్జువు-తరిత్రాడు. మంథాద్రి-కవ్వపుఁగొండ. (ఇట్లు మంథశైలము. మొ.)
మంథరము-స. 1. కవ్వము. 2. చొరవలేనిది. 3. మెల్లగాఁ బోవునది. 4. వంకరైనది.
మంథానము-స. కవ్వము.
మంద-తె. 1. ఊరివెలుపల పసులుండుచోటు. 2. పశుసమూహము. 3. గొల్లపల్లె. సమా. —ప్రోయాలు-గొల్లత. [దటిల్లు-అడఁగు.
మందట-తె. 1. సమీపము. 2. అడఁకువ. క్రి. మం
మందడి-తె. గొల్లవాఁడు. వి. (మందుర) గుఱ్ఱపుసాల. మందడీఁడు-గుఱ్ఱపువాఁడు.
మందము-తె. 1. దట్టము. 2. స్థూలము. స. 1. ఒకతెగయేనుఁగు. 2. చొరవలేనిది. 3. మెల్లనిది. సమా. మందగామి-మెల్లఁగానడచువాఁడు. —హాసము-చిఱునవ్వు. మందాక్షము-సిగ్గు. మందోష్ణము-ఇంచుకయుష్ణము. క్రి. మందగించు-1. మందమగు. 2. మెల్లనగు. మందీభవించు-మందమగు. [ము. 3. అలసము. 4. బహుళము.
మందరము-స. 1. కవ్వపుఁగొండ. 2. మందార
మందల-తె. 1. మేర, విధము. 2. మనుదల, జీవము. 3. సమీపము.

మందలించు-తె. 1. చెప్పు. 2. ఆజ్ఞాపించు, 3. మనవిచేయు. 4. హెచ్చరించు. 5. తలఁచు. కృ. మందలింపు.
మందలింపు-తె. 1. మందలించుట. 2. వ్యవహారము.
మందస-చూ. మంజస. రూ. మందసము.
మందాకిని-స. 1. గంగ. 2. అఱువదేండ్లఆఁడుది.
మందారము-స. 1. మేఘావరణము, 2.ఒక కల్పవృక్షము. రూ. మందరము. 3. కాల్బలము.
మంది-తె. 1. జనసమూహము, 2. పరిజనము.
మందిరము-స. 1.ఇల్లు. 2.పట్టణము. 3.సముద్రము.
మందు-స. 1. ఔషధము. 2. ఉపాయము. 3. దుర్లభము, సమా. —మల-ద్రోణపర్వతము.
మందుఁడు-స 1. శని. 2. చొరవలేనివాఁడు. 3. అల్పుఁడు. 4. నిర్భాగ్యుఁడు. 5. మూర్ఖుఁడు. సమా. మందవారము-శనివారము.
మందుర-స. 1. లాయము. 2. పడక.
మందురకుఁడు-స. గుఱ్ఱపువాఁడు.
మందెమేలము-తె. 1. ఉపేక్ష. 2. చనవు. 3. స్నేహము.
మంద్రము-స. గంభీరమైనది. (స్వరము)
మంపు-తె. 1. మత్తు. 2. మైకము. క్రి. మంపిల్లు, మంపుగొను-మత్తిల్లు.
మంబరము-తె.దహనము.క్రి.—సేయు-దహించు.
మకరందము-స. పూఁదేనె.
మకరతము-చూ. మరకతము.
మకరము-స. 1. మొసలి. 2. ఒకనిధి. 3. ఒక రాశి. సమా. మకరకుండలము-మొసలిమొగమేర్పడఁజేసిన పురుషుని కర్ణభూషణము. —తోరణము-మొసలిరూపుగల తోరణము. —ధ్వజుఁడు-మదనుఁడు. (ఇట్లుమకరాంకుఁడు, —కేతనుఁడు. మొ.) మకరాలయము-సముద్రము.
మకరిక-స. స్త్రీలకు చెక్కిళ్లపై లత్తుకతో వ్రాయు మకరరూపమగు రేఖ, మకరికాపత్రము.
మకాము-హిం. ప్రయాణమందు నిలుచు స్థలము.
మకిల-తె.1.ముఱికి. 2.నలుపు. రూ.మయిల,మైల.
మకుటము-స. కిరీటము. రూ. ముకుటము.
మకురము-స. 1. అద్దము. రూ. ముకురము. 2. కుమ్మరిసారె త్రిప్పు కఱ్ఱ.
మకురు-తె. 1. మూర్ఖుఁడు. 2. మొండి.
మక్కళించు-తె. 1. తిరుగుకొను. 2. సరిపడు. 3. సరిపోలు. ప్రే. మక్కళించు.
మక్కి-తె. నిస్సారము.
మక్కు-తె. 1. కాంతిహీనము. 2. నవయు. 3. చచ్చు. 4. మాలిన్యము. 5.కఱ్ఱలు లోనగువాని పల్లము మెత్తుటకు వజ్రముతోఁచేర్చి మర్దించిన లంపపుపొడి. రూ. ముక్కు.
మక్కువ-తె. ప్రేమ.
మక్కెర-తె. ఎరువుమున్నగునవితోలుటకుబండిలోవేయు వెదురుబద్దలతో అల్లిన తడక.
మక్కెలు-తె. ఎముకలు.
మక్షిక-స. ఈఁగ.
మఖము-స. జన్నము. రూ. మఘము.
మగ-తె. పుంస్త్వము.
మగఁటిమి-తె. 1. పౌరుషము. 2. శౌర్యము.
మగఁడు-తె. 1. పురుషుఁడు. 2. పెనిమిటి. 3. రాజు. 4. శూరుఁడు. సమా. మగచెయ్వులు-సురతము. (ఇట్లుమగపోడుములు. మొ.) మగనాలు-పతిపత్ని. —పోడి-1. శౌర్యము. 2. ఉపరతి. —మానికపువాలు-వజ్రాయుధము.—మానికము-వజ్రము. —తాయి.—పై.— —తాతివాలు-వజ్రాయుధము. —లాగు-ఉపరతి. —వాఁడు-1. పురుషుఁడు. 2. శూరుఁడు.
మగధుఁడు-స. వంశావళిచదువువాఁడు. రూ. మాగధుఁడు.
మగుడు-తె. మరలు.
మగులు-తె.గోడమీఁదికప్పు.రూ.మదురు,మదులు.
మగువ-తె. ఆఁడుది.
మగ్గము-తె. గుడ్డలునేయు యంత్రము.
మగ్గరి-తె. (మగ్గము+అరి) సాలెవాఁడు.
మగ్గు-తె. ఉక్కచే చెమ్మగిల్లి చెడు. కృ.మగ్గుడు.
మగ్నము-స. మునిఁగినది.
మఘ-స. పదియవ నక్షత్రము.
మఘము-చూ. మఖము.
మఘవంతుఁడు-స. ఇంద్రుఁడు. రూ. మఘవుఁడు, మఖవుఁడు.
మచర్చిక-స. ప్రశస్తవాచకము, మతల్లిక.
మచ్చ-తె. 1. పుట్టుకతో ఒడలియందుఁ గలిగిన చుక్క. 2. గాయపుగుఱుతు. క్రి. —మాయు-నశించు.
మచ్చము-తె. గుఱుతు.

మచ్చరము-వి. (మాత్సర్యము) 1. చలము. 2. ద్వేషము. 3. పోటీ. రూ. మచ్చరికము. క్రి. మచ్చరించు, మచ్చరికించు. [రీఁడు.

మచ్చరి-వి. 1. చలపాది. 2. ద్వేషి. రూ. మచ్చ

మచ్చిక-తె. 1. మోహము. 2. ఆసక్తి. రూ. మచ్చిగ. క్రి. —పడు-1. మరగు. 2. మరులుకొను.

మచ్చు-తె. 1. మీఁదకట్టడములేని మిద్దెటిల్లు. 2. చొక్కపొడి. 3. ప్రలోభనము. 4. వన్నెనమ్మికకై యుంచుకొను బంగారుకమ్మి. సమా. —కత్తి-కొమ్మలు నఱకు మోటకత్తి.

మచ్చెము-వి. (మచ్ఛము) చేఁప. సమా. మచ్చెకంటి-1. చేఁపవంటి కన్నులుగల ఆఁడుది. 2.

మచ్ఛము-స. చేఁప. రూ. మత్స్యము. [ఆఁడుది.

మజ-హిం. ప్రశంసార్థకము. రూ. మజా, మజ్జ, మజ్జా, మజ్జరె, మజ్జారె.

మజ్జ-స. 1. చెట్టుచేవ. 2. ఎముకలలోని నేయి.

మజ్జనము-స. మునుక, స్నానము.

మజ్జిగ-వి. (మార్జిక) చల్ల.

మటమట-తె. మలమల.

మటిక-తె. గోరుచిక్కుడు. రూ. మట్టిక.

మటుమాయము-తె. (మాయము+మాయము) మిక్కిలిమాయము. సమా. మటుమాయలాఁడు-మిక్కిలి మాయలుగలవాఁడు. (స్త్రీ. మటుమాయలాఁడి.) [నగువాని తోఁక.

మట్ట-తె. 1. తాటి లోనగువాని కొమ్మ. 2. ఆవులో

మట్టమధ్యాహ్నము. (మిశ్ర.) పట్టపగలు.

మట్టము-తె. 1. కొంచెము. 2. పొట్టి. 3. సమము. సమా. మట్టపలక-మట్టముచూచుపలక. క్రి. మట్టగించు-1. తగ్గించు. 2. సమముచేయు.

మట్టసము-తె. 1. కుఱుచ. 2. పరిమితము.

మట్టసి-తె. పొట్టివాఁడు,

మట్టి-తె. 1. మన్ను. 2. బట్టచాఱలు. సమా. —తైలము-కెరోసీను. (ఇట్లు మట్టినూనె. మొ.)

మట్టియ-తె. 1. కాలివ్రేలి నగ. 2. మన్ను. రూ. మట్టె, మెట్టె.

మట్టు-తె. 1. త్రొక్కు. 2. కృ. త్రొక్కుడు. 3. కుదురు. 4. ప్రదేశము. 5. నిలువు. 6. పర్యంతము. 7. తక్కువ. 8. మితము. క్రి. —కొను-కుదురుకొను. —చేయు-తగ్గించు. —పడు-1. కుదురుపడు. 2. అడఁగు. —పెట్టు-అడఁచు, చంపు. —మిగులు, —మీఱు-అతిక్రమించు.

మట్టె-చూ. మట్టియ.

మఠము-స. సన్న్యాసులులోనగువారుండుచోటు.

మడ-తె. ప్రవాహమార్గము.

మడఁక-తె. 1. మడుపు. 2. ఏరు. [ప్రే. మడఁచు.

మడఁగు-తె. 1. వంగు. 2. మరలు. రూ. మణఁగు.

మడఁతి-తె. ఆఁడుది. రూ. మడఁతుక. [మడుపు.

మడత-తె. 1. ఒడలిమీఁది ముడుత. 2. వస్త్రపు

మడమ-తె. గుదికాలు. [కాలువముఖము.

మడవ-తె. (మడ+వాయి) పాదులకు నీళ్లుపాఱు

మడవు-తె. 1. విముఖమగు. 2. నిష్ఫలమగు.

మడి-తె. 1. మడుఁగువస్త్రము. 2. వరిపొలము. 3. పరిశుద్ధము. 4. మడుఁగు. సమా. మడిచేఱు-వైష్ణవస్త్రీలుముందుండి వెనుకకుచెక్కుకొనుకోకచేఱు. —సంచి-మడుఁగువస్త్రములుంచుకొనుసంచి. —సంది-చంక.

మడికాసు-తె. వెండి.

మడిమంచ-తె. బలహీనము.

మడియఁడు-తె. మూఢుఁడు.

మడియు-తె. 1. చచ్చు. 2. తునుఁగు.

మడుఁగు-తె. 1. అడఁగు. 2. వంగు. 3. గుణము. 4. హ్రదము. 5. కొలను. 6. పరిశుద్ధి. 7. పరిశుద్ధవస్త్రము. 8. అడఁకువ. 9. ఎనిమిదివీసెలు. 10. బ. ఆకుమడుపు, రూ. మడువు, మడ్గు, మణుఁగు, మణువు.

మడుఁచు-తె. మడుఁగఁజేయు. రూ. మణుఁచు.

మడుపు-తె. 1. మడత. 2. మడుఁగుబట్ట. 3. బ. ఆకుచుట్టలు. [డు. 3. అపరిశుద్ధుఁడు.

మడ్డి-తె. 1. నూనెలోనగువానిముఱికి. 2. మూఢుఁ

మడ్డు-తె. ఇనుపగుండు. సమా. —కత్తి-మచ్చుకత్తి.

మడ్డువు-స. డుడుము.

మణి-స. 1. రత్నము. 2. ముత్తెము. 3. మనికట్టు. సమా. —కారుఁడు-రత్నములు సానఁబట్టువాఁడు. [వము.

మణిగము-తె. అధికారము. రూ. మణియము, మణి

మణిగాసనము-తె. సన్న సున్న పుపూఁత.

మధుపర్కము — తేనెలో నానబెట్టిన మాంసఖండము/అతిథులకు పెట్టు ఆహా
పత్రమును అక్షతము తరువాత వచ్చినది.

మణితము-స. 1. రతికాలమందలి గళరవము. 2. కోకిలధ్వని.
మణిప్రవాళము-స. రెండుభాషలుకలిసినకవిత్వము.
మణియము-చూ. మణిగము. [ఎఱ్ఱమన్ను.
మణిసిల-వి. (మనశ్శిల) కొండలయందలిఒకతెగ
మణుఁగు-చూ. మడుఁగు.
మతంగజము-స. ఏనుఁగు.
మతంగుఁడు-స. 1. ఒకఋషి. 2. మాదిగవాఁడు.
మతకము-తె. మాయ.
మతకరి-తె. మాయావి.
మతము-స. 1. అభిప్రాయము. 2. సమ్మతి. 3. శాస్త్రము. (త్రిమతములు:—అద్వైతము,విశిష్టాద్వైతము,మాధ్వము. షణ్మతములు:—వైష్ణవము, శైవము, శాక్తము, గాణపతము, సౌరము, కాపాలికము.)
మతల్లిక-స. ప్రశస్తవాచకము. రూ. మత్తల్లిక.
మతా-వి. (మత్తము) మంపు. రూ. మత్తు.
మతి-స. 1. శాస్త్రచింతనాదులచేఁ గలుగు అర్థనిర్ణయజ్ఞానము. 2. ఇచ్ఛ. 3. తలఁపు.
మత్కుణము-స.1.నల్లి.2.కొమ్ములులేనియేనుఁగు.
మత్కుణుఁడు-స. గడ్డము మీసములు లేనివాఁడు, పేడి.
మత్తము-స.1.మదపుటేనుఁగు.2.మదముపట్టినది. సమా. మత్తకాశిని-1. మదముచేప్రకాశించు ఆఁడుది. 2. ఆఁడుది. —వారణము-1. ఒఱగుదిండు. 2. మదపుటేనుఁగు. 3. మేడలయందు కొణిగకాధారముగా గోడలోనాటిన కొయ్య.
మత్తి-వి. (మదము) కామము. సమా. —కాఁడు-
మత్తు-చూ. మతా. క్రి. మత్తిల్లు. [కాముకుఁడు.
మత్తుఁడు-స. మదించినవాఁడు.
మత్సరము-స. 1. ఈర్ష్య.2. క్రోధము.
మత్స్యండి-స. కండచక్కెర. రూ. మత్స్యండి. (వ్యు. కొంచెకొంచెముగా కరఁగునది.)
మత్స్యము-స. చేఁప. సమా. మత్స్యధాని-చేఁపలబుట్ట. —బంధనము-గాలము. మత్స్యాక్షి-పొన్నగంటికూరాకు. [థించు-త్రచ్చు.
మథనము-స. త్రచ్చుట. రూ. మంథనము. క్రి. మ
మథితము-స. 1. నీళ్లుకలియని మజ్జిగ. 2.త్రచ్చఁబడినది. 3. ఒరయఁబడినది.
మదట-వి. (మత్తుఁడు) మత్తుఁడు, మత్తురాలు.
మదనచేతులు-తె. దంతెలు.
మదనము-స. 1. ఆమని. 2.ఉమ్మెత్త.3.మైనము.
మదనుఁడు-స. మన్మథుఁడు. (వ్యు.మదింపఁజేయువాఁడు.)
మదము-స. 1. క్రొవ్వు. 2. రేతస్సు. 3.కస్తూరి. 4. గర్వము.5.సంతోషము.(త్రిమదములు:—విద్యాధనకులమదములు: అష్టమదములు:-అన్న, అర్థ, స్త్రీ, విద్యా, కుల, రూప, ఉద్యోగ, యౌవనమదములు.) క్రి. మదించు. సమా. మదకలము-1. మదపుటేనుఁగు. 2. మత్తచేవ్యక్తముకాని మాటలుకలది. మదస్థానము-కల్లుత్రాగెడి యిల్లు.
మదహత్తి-వి. (మదహస్తి) మదపుటేనుఁగు.
మదావళము-స. ఏనుఁగు. (వ్యు. పెక్కుచోట్ల మదజలముకలది.)
మది-వి. (మతి) 1. బుద్ధి. 2. మనస్సు.
మదించు-తె. 1. వెలయూహించు. 2. వి. తలఁచు. 3. స. క్రొవ్వు. రూ. మదియించు. కృ. మదింపు.
మదింపు-తె. 1. వెలనిశ్చయించుట.2. గౌరవము.
మదిమది-తె. నెమ్మది.
మదిర-స. కల్లు. సమా. మదిరాక్షి-1. మత్తెక్కిన కన్నులుగల ఆఁడుది. 2. ఆఁడుది.
మదీయము-స. నాది.
మదుగు-తె. అనుకు. రూ. మదుము, మదువు.
మదుపు-తె. ఆకుపచ్చ. [(చూ. మగులు.)
మదురు-తె. 1. కమియు. 2. గోడమీఁదికప్పు.
మదురువు-వి. (మధువు) 1. కల్లు. 2. మత్తు.
మద్దెల-వి. (మర్ధళము) పాటకుతోడుగా వాయించు చర్మవాద్యము. సమా. —రూపురిక్క-ధనిష్ఠ.
మద్యము-స. కల్లు. [2. నెమిలి.
మధుకము-స. 1. ఇప్పచెట్టు. రూ. మధూకము.
మధురము-స. 1.విషము. 2.తియ్యనిది. 3. ఇంపైనది.
మధురిమ-స. తియ్యన. రూ. మధురిమము. [నది.
మధువు-స. 1. నీరు. 2. పాలు. 3.తేనె.4. కల్లు. 5. చైత్రమాసము. 6. వసంతర్తువు. సమా.

మధుకరము-1. తుమ్మెద. 2. భిక్షాన్నము.—
పము-తుమ్మెగ. —పర్కము-1. పెరుఁగుతో
కలిసినతేనె. 2. పెండ్లిలో వధూవరులకిచ్చు
వస్త్రము. —మేహము-మూత్రములో తీఁపి
కలుగు రోగము. —రిపుఁడు-విష్ణువు. (వ్యు.
మధువను రక్కసుని చంపినవాఁడు.) —లిహ
ము-తుమ్మెద. —వ్రతము.—పై.— —సూ
దనుఁడు-మధురిపుఁడు. మధ్వాసవము-ఇప్పపూ
మధూళి-స. 1. కల్లు. 2. పూఁదేనె. [సారాయము.
మధ్య-స. పదుమూఁడేండ్లనుండిపదునెనిమిదవఏఁటి
వయస్సుగల కన్యక. [యముచెప్పువాఁడు.
మధ్యస్థుఁడు-తె. ఇరుతెగలకు నడుమనుండి న్యా
మధ్యాహ్నము-స. పట్టపగలు.
మధ్యము-స. 1. నడుము. 2. నడిమిది. సమా.
మధ్యరాత్రము-నడురేయి. —లోకము-భూలో
కము. [త్తగ సమర్తాడినది.
మధ్యమ-స. 1. దుద్దు. 2. నడిమివ్రేలు. 3. క్రొ
మధ్యమము-స. 1. నడుము. 2. సప్తస్వరములలో
మననము-స. చింతన. [నాలుగవది. 3. నడిమిది.
మనము-తె. నీవును నేనును. స. 1. మానసము. 2.
ఇష్టము. రూ. మనసు, మనస్సు. సమా. మనః
ప్రభవుఁడు-మదనుఁడు. మనసిజుఁడు.—పై.—
మనస్కారము-మనఃప్రయత్నము. క్రి. మనస్క
రించు. మనోజవసుఁడు-తండ్రినిపోలినవాఁడు.
రూ. మనోజవుఁడు. మనోజుఁడు-మదనుఁడు.
—జ్ఞము-సుందరము. —భవుఁడు-మదనుఁడు.
—రథము-కోరిక. —రమము-మనోజ్ఞము.—
హతుఁడు-మనసుచెడినవాఁడు. —హరము-మ
మనవి-తె. విజ్ఞాపనము. [నోరమము.
మనశ్శిల-స. మణిసిల.
మనసరి-(మిశ్ర)(మనసు+అరి)బుద్ధిమంతుఁడు.
మనస్వి. స. మంచిమనస్సుకలవాఁడు.
మనికట్టు-తె. అఱచేతికీలు.
మనికి-తె. 1. జీవించుట. 2. వసించుట. 3. జీవ
నము. 4. వాసస్థానము. 5. స్థానము. రూ. మన్కి.
మనికితము-తె. దుఃఖము. క్రి. మనికితపడు. కృ.
మనీష-స. బుద్ధి. [మనికితపాటు.
మనీషి-స. 1. విద్వాంసుఁడు. 2. బుద్ధిమంతుఁడు.

మను-తె. 1. జీవించు. 2. వర్తించు. 3. మన్ను.
4. నేల. కృ. మనికి, మనుకువ, మనుగడ.
సమా.—పీనుఁగు-జీవచ్ఛవము.—గుడుపు-మర
మనుఁగు-తె. చచ్చు. [వలి. రూ. మనువు.
మనుకువ-తె. వాసస్థానము.
మనుగడ-తె. 1. జీవనము. 2. జీవనోపాయము.
మనుచు-తె. మనఁజేయు, పోషించు. రూ. మనుపు.
మనుజుఁడు-స. మానిసి. సమా. మనుజాశనుఁడు-
రక్కసుఁడు. మనుజేంద్రుఁడు-రాజు. (ఇట్లు
మనుజేశుఁడు. మొ.)
మనుపరి-తె. రక్షకుఁడు. [మనుమరాలు)
మనుమఁడు-తె. పౌత్రుఁడు. రూ. మన్మఁడు. (స్త్రీ.
మనువు-తె. 1. మనుఁగు. 2. జీవనము. 3. వర్త
నము. 4. మగనివరించుట. 5. మగఁడు. స.
మొదటిప్రభువు. (వీరు పదునలువురు: స్వాయం
భువుఁడు, స్వారోచిషుఁడు, ఉత్తముఁడు, తామ
సుఁడు, రైవతుఁడు, చాక్షుషుఁడు, వైవస్వతుఁడు,
సూర్యసావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, ధర్మ
సావర్ణి, రుద్రసావర్ణి, రౌచ్యుఁడు, రౌఖ్యుఁడు.)
సమా. మన్వంతరము-1. డెబ్బదియొక్కదివ్య
యుగములు. 2. మనుకాల మధ్యచరిత్రము.
మనుష్యుఁడు-స. మానిసి. సమా. మనుష్యధర్ముఁడు-
కుబేరుఁడు. —యజ్ఞము-అతిథిపూజ.
మన్నన-తె. సమ్మానము. 2. గౌరవము. రూ. మ
న్నిక. క్రి. మన్నించు.
మన్ని-తె. 1. జీవము. 2. పెడతలయందలి నర
ము. వి. (మన్య) క్రి. —గొను-చంపు.
మన్నించు-తె. 1. సమ్మానించు. 2. గౌరవించు.
3. అపరాధమును క్షమించు. కృ. మన్నింపు.
మన్ను-తె. 1. ఋశ్యమృగము. 2. ఒకయుద్ధసా
ధనము. 3. మృత్తు. 4. నేల. సమా. మన్నీఁడు-
(మన్ను+ఈఁడు) ప్రభువు. రూ. మన్నియఁ
డు, మన్నియ. మన్నుఱేఁడు-ప్రభువు.
మన్నెము-వి. (మాన్యము) సమ్మానించియిచ్చినకొం
తభూభాగము. సమా. మన్నెకాఁడు-చిన్నరాజు.
మన్నెముల్లు-తె. పశ్వాదులకాళ్లలోనిమల్లె (పుర
గు) లు తీయుముల్లు. రూ. మల్లెముల్లు.
మన్మథ-స. ఇరువదితొమ్మిదవసంవత్సరము.

మన్మథుఁడు-స. మారుఁడు, విష్ణువుకొడుకు.
మన్య-స. పెడతలయందలినరము. (వి. మన్నె.)
మన్యువు-స. 1. కోపము. 2. శోకము. 3. దైన్య
మప్పితము-తె. మితము. [ము. 4. యజ్ఞము.
మప్పు-తె. మరపు.
మబ్బు-తె. 1. మేఘము. 2. చీఁకటి. 3. అజ్ఞానము. రూ. మ్రబ్బు. సమా. —త్రోవ-ఆకాశము. —మేపరి-వాయువు. —రౌతు-ఇంద్రుఁడు. క్రి. —కొను-మంపుగొను.
మభ్యపెట్టుట-తె. మోసముచేయుట, ఉపాయముతో దాఁటవేయుట. [కారము.
మమత-స. అభిమానము. రూ. మమత్వము, మమ
మమ్మ-హిం. ప్రశంసార్థకము. రూ. మమ్మా, మమ్మరె, మమ్మారె. [వీచు సుడిగాలి.
మమ్మ-తె. సముద్రముపై ఓడలకు విఘాతముగా
మయము-స. 1. ఒంటె. 2. కంచరగాడిద.
మయూఖము-స. 1. కిరణము. 2. కాంతి. 3. జ్వాల.
మయూరకము-స. మయిలుతుత్తము. [మయురము.
మయూరము-స. 1. నెమిలి. 2. నెమిలిజుట్టు. రూ.
మర-తె. 1. కీలు. 2. తిరుగుడుచీల. సమా. —కాఁడు-నావికుఁడు. —గాలు-కృత్రిమపాదము. —చుట్టు-తిరుగుడుచీల. —మేకు. —పై. —
మఱ-తె. మఱక, కఱ.
మరకందము-స. పూఁదేనె. రూ. మకరందము.
మఱఁదలు-తె. 1. తమ్మునిభార్య. 2. భార్యచెల్లెలు. 3. తనకంటె చిన్నదగు మేనత్త మేనమామల కూఁతురు.
మఱఁది-తె. 1. చెల్లెలిమగఁడు. 2. భార్యతోఁబుట్టువు. 3. మేనమామకొడుకు. 4. మగని
మఱక-తె. 1. కఱ. 2. మేఁకపద్ద. [తమ్ముఁడు.
మరకము-అఱతూము.
మరకతము-స. పచ్చరాయి, గారుత్మతము. రూ. మకరతము, మరతకము.
మఱకువ-తె. 1. మఱపు. 2. అజ్ఞానము.
మరగు-తె. 1. వంచితమగు. 2. ఆసపడు. 3. ఆశించు. ప్రే. మరపు.
మఱచు-తె. విస్మృతిచెందు. కృ. మఱపు.
మరణము-స. చావు. క్రి. మరణించు, మరించు.

మఱపు-స. 1. విస్మృతి. 2. అజ్ఞానము. 3. పారవశ్యము. 4. ప్రమాదము.
మరమ్మతు-హిం. బాగుచేయుట.
మరలు-తె. 1. తిరుగు, నివర్తిలు. 2. వెనుకకు తిరుగు. రూ. మఱలు, మళ్లు.
మరవలి-తె. పెండ్లియయినపిమ్మట అల్లుని అత్తగారింటికిపిలిచిపిందుపెట్టుట, అల్లెము, మనుగుడుపు.
మరాళము-స. నల్లనిముక్కును కాళ్లనుగలహంస.
మరి-తె. 1. తడవ. 2. మఱియు.
మఱి-తె. 1. వెండియు. 2. ఇంకను. 3. అనంతరము. ఆమ్రే. మఱిమఱి-అత్యంతము.
మరించు-స. మరణించు.
మఱిగ-తె. చిన్నబలపపుఱాతిపాత్రము.
మరిచము-స. మిరియము. రూ. మరీచము.
మరిడి-తె. వాంతిబేది, కలరా. [గౌరవము.
మరియాద-వి. (మర్యాద) 1. క్రమము, మేర. 2.
మరీచి-స. 1. కిరణము. 2. ఒకఋషి.
మరీచిక-స. ఎండమావులు, మృగతృష్ణ.
మరు-తె. వృత్తియందు మారుశబ్దమునకాదేశరూపము. (వేమరు. మొ.)
మఱు-తె. వృత్తియందు మఱుగుమఱుస మాఱుశబ్దముల కాదేశరూపము. రూ. మల్లు. సమా. —గుజ్జు-గూనివాఁడు, గూనిది. —నాఁడు-మఱుసటినాఁడు. రూ. మర్నాడు. —మాట-ప్రతివచనము. —మ్రోఁత-ప్రతిధ్వని. —సంజ-సాయంసంధ్య. రూ. మలుసంజ. క్రి. —పడు-మఱుఁగుపడు.
మఱుఁగు-తె. 1. చాటగు. 2. సంతాపించు. 3. కృ. చాటు. సమా. —దొడ్డి-పెరడు. విష్ఠావిసర్జనస్థానము. క్రి. —పడు-మఱుఁగగు.
మరుఁడు-వి. (స్మరుఁడు) మన్మథుఁడు. సమా.
మఱుకువ-తె. సంతాపము. [మరుతేజి-చిలుక.
మరుత్తు-స. 1. గాలి. 2. వేలుపు.
మరుత్వంతుఁడు-స. ఇంద్రుఁడు.
మరులు-తె. 1. మోహము. 2. పిశాచము. సమా. —తేఁడు-పిశాచవల్లభుఁడు. క్రి. —కొను-మోహించు. [మూఁగ. సమా. —కందు-అగస్త్యుఁడు.
మఱువ-తె. (మఱుఁగు + వాయి) 1. కుండ. 2.

మరువకము-స. మరువము.
మరువము-వి. వాసనగల మొక్క.
మరువు-స. 1. నిర్జలభూమి, ఎడారి. 2. పర్వతము.
మఱుస-తె. ఆవలిది. సమా. —పుట్టువు. —మే
ను-రెండవజన్మము, [మర్కటకము.
మర్కటము-స. 1. కోఁతి. 2. సాలెపురుగు. రూ.
మర్త్యము-స. భూలోకము. [డు.)
మర్త్యుఁడు-స. మనుష్యుఁడు. (వ్యు. మృతికలవాఁ
మర్దనము-స. 1. పిసుకుట. 2. నూఱుట. క్రి. మ
మర్దితము-స, నూఱఁబడినది. [ర్దించు.
మర్మము-స. 1. జీవస్థానము. 2. కిటుకు.
మర్మరము-స. పెళపెళ, ఎండుటాకులు,వస్త్రము.
మొ. వానిమ్రోఁత.
మర్యాద-స. 1. పొలిమేర. 2. తీరము. 4. కట్టుఁ
బాటు. 4. సమ్మానము. (వి. మరియాద.)
మర్రి-తె, వటవృక్షము.
మర్షము-స. ఓరుపు.
మల-తె. కొండ. సమా. —గొంగ-ఇంద్రుఁడు.
—మనికి-కోఁతి. —యమ్మ-పార్వతి.
మలఁక-తె. 1. చిక్కు. 2. చుట్టు. 3. మెలిక.
4. వంకర. సమా. —తూము-పదికుంచములు.
—పుట్టి-ఇన్నూఱుకుంచములు. —మెఱపు-
ధనురాకారమగు మెఱపు. క్రి. మలగొను-మెలి
గొను. [గు.ప్రే. మలఁచు,మలఁపు.కృ.మలఁక.
మలఁగు-తె. 1. తిరుగు. 2. మరలు. 3. వంకర
మలఁపుగొను-తె. నర్తించు.
మలక-తె. 1. తురక. 2. మూఁకుడు.
మలకడము-తె. పాదరక్ష.
మలచము-తె. 1. అధికము. 2. చౌక. 3. గొప్ప.
మలప-తె. దూడచచ్చియు పాలిచ్చునది. [ము.
మలపు-తె. 1. త్రిప్పు. 2. మరలించు. 3. ఆధిక్య
మలమల-తె. మాఁడుట, మఱుఁగుటయందగునను
మలమాసము-స. అధికమాసము. [కరణము.
మలము-స. 1. పిష్ఠ. (ద్వాదశమలములు: వస,
శుక్లము రక్తము, మజ్జ, మూత్రము, విష్ఠ, పిం
జూషము, నఖము, శ్లేష్మము, అశ్రువు, దూషిక,
స్వేదము.) 2. కిట్టము. 3. దోషము.
మలయము-స. 1. ఒకకొండ, 2. ఆరామము.
సమా. మలయజము-1. చందనము. 2. చందన
వృక్షము. (వ్యు: మలయపర్వతమునఁబుట్టినది.)
మలయాళము-మలయపర్వత ప్రాంతదేశము.
మలయిక-తె. విహారము.
మలయు-తె. 1, తిరుగు. 2. పెనఁగు. 3. వ్యా
పించు. 4. ఉద్యమించు. 5. ఉద్రేకించు.
మలాము-హిం. పూఁత. రూ. మొలాము.
మలారము-తె. 1. గాజులగుది. 2. వీథినూఁద్చు
వెడలుపైన పెద్దపొరక. రూ. మల్లారము.
మలికితము-తె. సందేహము.
మలిగండ్లు-తె. మలిచియెత్తఁదగినబాళ్లు.
మలినము-స. 1. మాసినది. 2. నల్లనిది.
మలిని-స. ముట్టుత.
మలిమ్లుచము-స. 1. దోమ. 2. మలమాసము.
మలిమ్లుచుఁడు-స. 1. దొంగ. 2. అగ్ని. 3. వా
యువు. (వ్యు. మలినముగాచరించువాఁడు.)
మలీమసము-స. 1. ఇనుము. 2. మాసినది.
మలు-తె. మఱు. సమా. —కారు-1. రెండవకా
రు. 2. శీతకాలము. —సంజ-సాయంసంధ్య.
మలుఁగు-తె. పాఁపమీను.
మలుకు-తె. దారములు తగిల్చివైచినమండి.
మలుకువ-తె. ముఱికి. [వు) 3. తుంటి.
మలుగు-తె. 1. ఆఱు. 2. నశించు. (ప్రే. మలు
మలుచు-తె. 1. ధాన్యములోని బాలుపోఁవచెరుగు.
2. తఱిమెనఁబెట్టు. 3. జాతినితొలుచు. రూ.
మలుచు. [మా. —సాల-భోజనశాల.
మల్ల-వి. (మల్లము) సానిక, మంటికంచము. స
మల్లకము-స. ప్రమిద.
మల్లకుఁడు-తె: కఠినుఁడు, గడుసరి.
మల్లమల్లము-తె. వాదులాట.
మల్లడి-తె. 1. పరితాపము. 2. పెనఁకువ. క్రి.
మల్లడించు-1. పెనఁగొను. 2. అతిశయించు.
మల్లడిగొను-1. పెనఁగొను. 2. పరితపించు.
మల్లము-స, 1. మల్ల. 2. త్రాగెడుపాత్రము. 3.
మల్లరము-తె. ఘదించినది, [శ్లేష్మము.
మల్లాడు-తె. పెనఁగాడు. కృ. మల్లాట, మల్లట.
మల్లామడి-తె. పీడితము, పీడితుఁడు.
మల్లారము-చూ. మలారము.

మల్లిక-స. మల్లెతీఁగ. సమా. మల్లికాక్షము-1. మ
ల్లికము. 2. తెల్లకన్నులుగల గుఱ్ఱము.
మల్లికము-స. మాసిన ముక్కుకాళ్లుగల తెల్లహంస.
మల్లియ-వి. మల్లెతీఁగ.
మల్లు-తె. 1. కోఁతి. 2. మల్లుఁడు 3. జెట్టిపెనఁ
కువ. క్రి. —కట్టు-అడ్డగించు.
మల్లుఁడు-స. 1. జెట్టి. 2. శ్రేష్ఠుఁడు.
మల్లె-స. 1. మల్లికాలత. 2. బొబ్బలలోఁగలుగు
పురుగు. సమా. —ముల్లు-మల్లెలుతీయుముల్లు.
రూ. మన్నెముల్లు. —జేగురు-రావులుఁగు.
మవ్వము-తె. కోమలము. [చతుష్కి.
మశకము-స. దోమ. సమా. మశకహరి-దోమతెర,
మశూచి-స. స్ఫోటకము. రూ. మశూచిక.
మషి-స. కాగితముపైవ్రాసెడుచాయ. (వి. మసి.)
సమా. —మణి-మసిబుడ్డి.
మస-తె. విలాసము, తళుకు.
మసఁగు-తె. రేఁగు, విజృంభించు. [రూ. మసకన.
మసక-తె. 1. ఇంచుకనలుపు. 2. మునిచీఁకటి.
మసకము-తె. 1. సంభోగేచ్ఛ. 2. సంభోగము.
క్రి. మసకొను-సంభోగేచ్ఛగొను. ప్రే. మస
మసటు-తె. ముటికి. రూ.మసడు, మస్టు.[కొలుపు.
మసనము-వి. (శ్మశానము) ఒలికిమిట్ట.
మసర-తె. ధూసరవర్ణము.
మసరు-తె. ఆవేశము.
మసలిక-తె. మాంద్యము.
మసలు-తె. 1. తడయు. 2. సలసలకాఁగు. 3. వి
హరించు. 4. వెనుకకుతిరుగు.
మసారము-స. ఇంద్రనీలము.
మసాల-హిం. 1. సంభారము. 2. గుఱ్ఱమునకిచ్చు
మందు.
మసి-వి. (మషి) 1. నలుపు. 2. బొగ్గు. 3. మైల.
4. కాగితముపైవ్రాయుచాయ.సమా. —కట్టు-
బంగారులోనగువానిచిలుము. —కోఁతి-నల్లకోఁ
తి. —బుడ్డి-మషిమణి. [సూర.
మసుర-స. 1. వేశ్య. 2. చిఱుసెనగలు. రూ. మ
మసూరి-స. ఒకతెగగజ్జి. రూ. మసూరిక.
మసృణము-స. 1. నున్ననిది. 2. చిక్కనిది.
మసెల-తె. అటుక.
మస్కరము-స. వెదురు.
మస్కరి-స. సన్న్యాసి.
మస్తము-స. తల. రూ. మస్తకము.
మస్తరు-తె. లోఁకువ. క్రి. మస్తరించు-లోపఱచు.
మస్తిష్కము స. మెదడు.
మస్తీ-హిం. 1. మదపుతేనుఁగు.
మస్తు-తె. 1. సమృద్ధి. 2. హిం. మదము.
మస్తువు-స. పెరుఁగుమీఁది మీఁగడ.
మహంతు-తె. దేవాలయముల ధర్మకర్తృత్వము జ
రిగించు బైరాగి.
మహతి-స. 1. నూఱుతంతులుగల నారదునివీణ.
2. (వ్యాక) స్త్రీవాచకము- 3. గొప్పది.
మహత్తు-స. 1. దొరతనము. 2. (వ్యాక) పురు
షవాచకము. 3. గొప్పది.సమా. మహాంగము-
ఒంటె. మహాకాలుఁడు-శివుఁడు.—దేవుఁడు.—
పై.— —నటుఁడు.—పై.— —పథము-1.
ప్రాణాంతము. 2. రాజమార్గము. —ప్రళయ
ము-లోకనాశనము, బ్రహ్మప్రళయము. —బ
లుఁడు-1. వాయువు. 2. మిగులబలముగలవాఁ
డు. —మాత్రుఁడు-1. కార్యసహాయుఁడు. 2.
మావటిదొర. 3. సంపన్నుఁడు. —మృగము-
ఏనుఁగు. —రంభ-పచ్చయరఁటి.—రజతము-
బంగారు. —రథుఁడు-పదునొకండువేల విలు
కాండ్రతో పోరెడి యోధుఁడు. —రాత్రము-
అర్ధరాత్రము. —శంఖము-1. ఒకసంఖ్య. 2.
నొసలు. 3. మనుజునియెముక. —(అ)శయుఁ
డు-1. సముద్రుఁడు. 2. గొప్పయభిప్రాయము
గలవాఁడు. —శూద్రుఁడు-గొల్లఁడు. (స్త్రీ.—
శూద్రి.) —సేనుఁడు-కుమారస్వామి. మహేం
ద్రుఁడు-ఇంద్రుఁడు. మహేంద్రి-బొంతరఁటి.
మహేశ్వరుఁడు-1. శివుఁడు. 2. గొప్పరాజు.
మహోత్పలము-తామర. మహోదయము-1. క
న్యాకుబ్జము. 2. ఆధిపత్యము. 3. అభివృద్ధి.
4. మోక్షము. మహోదరము-కడుపుపెద్దదగు
వ్యాధి. మహౌషధము-1. గొప్పయౌషధము.2.
మహనీయుఁడు-స. గొప్పవాఁడు. [సొంటి.
మహము-స. 1. ఉత్సవము. 2. తేజము. రూ. మ
మహాలు-హిం. రాజమందిరము. [హస్సు.

మహానసాలు-హిం. వంట.
మహానసము-స. వంటయిల్లు. (వి. బానసము)
మహి-స. భూమి. సమా. మహీక్షితుఁడు-రాజు.—ధ్రము-కొండ.రూ. మహీధరము. —రుహము-చెట్టు. (ఇట్లు మహీజము. మొ.) —లత-ఎఱ్ఱ. —సుత-సీత. —సుతుఁడు-1. భౌముఁడు. 2. నరకుఁడు.
మహిక-స. మంచు.
మహితము-స. 1. శివునిశూలము. 2. గొప్పది.
మహిమ-స. గొప్పతనము. రూ. మహిమము.
మహిషము-స. ఎనుఁబోతు. సమా. మహిషవాహనుఁడు-యముఁడు.
మహిషి-స. 1. పట్టపురాణి. 2. ఎనుము.
మహిళ-స. ఆఁడుది.
మళయాళము-చూ. మలయాళము.
మళిగ-తె. సరకులు మొత్తముగా అమ్మెడుఅంగడి.
మళ్లు-చూ. మరలు.

మా

మా-తె. 1. బళి. 2. వలదు, మాసుము. వి. (మహత్) మిక్కిలి. స. లక్ష్మి. సమా. మాపతి, —ధవుఁడు-శ్రీపతి, విష్ణువు. (ఇట్లు మానాయకుఁడు. మొ.)
మాంగల్యము-స. 1. మంగళత్వము.2.తాలిబొట్టు.
మాంజిష్ఠము-చూ. మంజిష్ఠ.
మాంత్రికుఁడు-స. మంత్రవిద్య తెలిసినవాఁడు.
మాంధాళి-తె. 1. కృత్రిమ మరకతము. 2. పచ్చపట్టుచీర.
మాంద్యము-స. 1. ఆలస్యము. 2. జాడ్యము.
మాంసము-స. నంజుడు.
మాంసలుఁడు-స. 1. బలిసినవాఁడు. 2. బలిమిగలవాఁడు.
మాంసికుఁడు-స. మాంసమువిక్రయించి జీవించువాఁడు, కసాయి.
మాఁకు-తె. వృక్షము. రూ. మ్రాను,మ్రాఁకు.మాను.
మాఁగాయ-తె. మామిడికాయ.
మాఁగు-తె. 1. కమియఁబండు. 2. మాలిన్యము. 3. మంగు.
మాఁగుడు-తె. 1. నలుపు, మాలిన్యము. 2. పండుట. క్రి. —వాఱు, మాగుపడు, —వాఱు-మాయు.
మాఁటినంగ-తె. కాముకి.
మాఁటు-తె. 1. తగులముగొను. 2. కృ. తగులము. 3. మాఁతు. క్రి. —మణఁగు-జంజాటముడిగి నిశ్శబ్దమగు. రూ. —మణుఁగు, —మడఁగు, —మడుఁగు, —పడు-తగులుపడు.
మాఁడు-తె. 1. దగ్ధమగు. 2. కృ. అడుగంటిమాఁడిన అన్నము. 3. ఇంటియొకభాగపుకప్పు.
మాఁడెము-చూ. మండెము.
మాఁతు-తె. చదరంగపుటాటలో బంటుతోఁగాక తక్కినవానితో రాజునుగట్టుట.
మాఁద-వి. (మాంద్యము) బిడ్డలకువచ్చురోగము.
మాకందము-స. మామిడిచెట్టు.
మాకరి-చూ. మాలకరి.
మాకొను-తె. కలుచు.
మాక్షికము-స. తైలవర్ణముగలతేనె.
మాగధుఁడు-చూ. మగధుఁడు.
మాగాణి-తె. వరిపంట పెట్టుపల్లపునేల. రూ.మాగిలి.
మాగాని-తె. దేశము.
మాఘము-స. పదునొకండవమాసము.
మాచకమ్మ-తె. మగతొమ్మయి బహిష్ఠకాని యాఁడుది.
మాట-తె. 1. వచనము. 2. పదము. 3. నింద. 4. వృత్తాంతము. సమా. —కాఁడు-వక్త. —కారి-యుక్తిగామాటాడువాఁడు, వాగ్మి. —లమారి-వావదూకుఁడు. క్రి. మాటాడు-వచించు. మాటపడు-అపకీర్తిపొందు.[కి,మాటికి మాటికి)
మాటికి-తె. అడుగడుగునకు. (అ్రమే. మాటిమాటి
మాటు-తె. 1. మఱుఁగుపఱచు. 2. కృ.మఱుఁగు. 3. తడవ. 4. వేఁటకాఁడు. దాఁగెడిపల్లము, ఉపశయము. క్రి. —పడు-మఱుఁగుపడు.
మాడ-తె. అరవరా.
మాడపట్టు-తె. నడునెత్తి, బ్రహ్మరంధ్రము.
మాడికి-తె. విధము. రూ. మాడ్కి.
మాడు-తె. వెలయు. (కూడుక్రియతో చేరివచ్చునది.)
మాడుగు-వి. (మాలిక) మేడ. రూ. మాడువు,మాళిగ.
మాణవకము-స.ఇరువదిపేటలమణిహారము.
మాణవకుఁడు-స. బాలకుఁడు.
మాణిక్యము-స. కెంపు. (వి. మానికము)
మాత-స. 1. తల్లి. 2. లక్ష్మి. 3. పార్వతి. (పంచమాతలు: రాజుభార్య, గురుభార్య,అన్నభార్య,

భార్యాజనని, స్వజనని.) సమా. మాతరపితలు, మాతాపితలు. మాతామహుఁడు-1. తల్లితండ్రి. 2. బ. తల్లివంశమువారు.
మాతంగము-స. ఏనుఁగు. [రుంధతి.
మాతంగి-స. 1. పార్వతి. 2. వసిష్ఠునిభార్య, అ
మాతంగుఁడు-స. మాదిగవాఁడు. రూ. మతంగుఁడు.
మాతరిశ్వుఁడు-స. వాయువు. (వ్యు. అంతరిక్షమునఁ [దిరుగాడువాఁడు.)
మాతలి-స. ఇంద్రునిసారథి.
మాతుల-స. మేనమామభార్య. రూ. మాతులాని, మాతులి. (పుం. మాతులుఁడు.)
మాతులుంగము-స. మాదీఫలము.
మాతులేయుఁడు-స. మేనమామకొడుకు.
మాతృక-స. 1. తల్లి. 2. దాది. 3. పార్వతి. 4. అసలుగ్రంథము. 5. బ్రాహ్మ్యాది. (వీరు ఏడుగురు: బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ.)
మాతృష్వసేయి-స. తల్లితోడఁబుట్టినదానికూఁతురు. రూ. మాతృష్వస్రేయ. (పుం. మాతృష్వస్రీయుఁడు.)
మాత్ర-తె. చిన్నమందుంట. స. 1. అక్షరావయవము. 2. కొంచెము. 3. కొలఁది. 4. త్రుటి.
మాత్రము-స. 1. అవధారణము. 2. కొలఁది.
మాత్సర్యము-స. చలము. రూ. మత్సరము. (వి. మచ్చరము.)
మాదళము-తె. 1. కపిలవర్ణము. 2. కపిలవర్ణపుచీర. రూ. మాదవళము, మాదావళము, మాదావళి.
మాదిగ-వి. (మాతంగ) చెప్పులుకుట్టి జీవించుజాతి. సమా. —కత్తి-భిండిపాలము.
మాదిఫలము-(మిశ్ర) మాతులుంగము. [మాద్రి.
మాదిరి-హిం. 1. సామ్యము. 2. విధము. రూ.
మాదృశుఁడు-స. నావంటివాఁడు. [ఋతువు.
మాధవము-స. 1. వైశాఖమాసము. 2. వసంత
మాధవి-స. 1. పూలగురివెంద. 2. కల్లు. 3. తేనె. 4. లక్ష్మి. 5. కుంకెనకత్తె.
మాధవుఁడు-చూ. మా.
మాధుకరము-స. మధుకరవృత్తి. (తుమ్మెదలు పూలయందు తేనెను గ్రహించునట్లు భిక్షుకులు భిక్షగ్రహించి జీవించుట)

మాధురి-స. 1. మాధుర్యము. 2. కల్లు.
మాధుర్యము-స. 1. తీఁపు. 2. పక్షులనేమరింపఁబోయవాఁడు షేయు ఈల.
మాధ్యస్థ్యము-స. మధ్యస్థుఁడుచేయుతీర్పు.
మాధ్వి-స. 1. మద్యము. 2. మకరందము.
మాధ్వీకము-స. ఇప్పపూవుకల్లు. రూ. మాధవకము.
మాన-వి. నాలుగుసోలలు.
మానన-స. మన్నన.
మాననీయము-స. మన్నింపఁదగినది.
మానము-స. 1. కొలఁత. (ఇది త్రివిధము: అంగుళీమానము, తులామానము, ప్రస్థమానము) 2. కొలఁది. 3. మానిక. 4. చిత్తౌన్నత్యము. 5. గర్వము. సమా. మానవతి-మానముగల ఆఁడుది. (పుం. మానవంతుఁడు.)
మానవుఁడు-స. మనుష్యుఁడు. (వ్యు. మనువువలనఁబుట్టుకగొన్నవాఁడు.)
మానసము-స. 1. మనస్సు. 2. ఒకకొలను. క్రి. మానసించు-తలఁచు. సమా. మానసౌకము-[హంస.
మాని-స. మానముగలవాఁడు. (స్త్రీ. మానిని.)
మానిక-స. మాన, కుడపము.
మానికము-వి. (మాణిక్యము) 1. కెంపు. 2. రత్నము. సమా. మానికదారి-బోగముది.
మానితము-స. మన్నింపఁబడినది.
మానివి-స. 1. మానవతి. 2. ఆఁడుది. చూ. మాని.
మానిసి-వి. (మానుష్యుఁడు) 1. పురుషుఁడు. 2. ఆఁడుది. 3. భటుఁడు. సమా. —దిండి-రక్కసుఁడు. —రౌతు-కుబేరుఁడు. —ఱేఁడు-రాజు. —సింగము-నృసింహుఁడు.
మాను-తె. 1. విడుచు. 2. చెట్టు. 3. మనోజ్ఞము.
మానుషి-స. మనుష్యస్త్రీ. (పుం. మానుష్యుఁడు.)
మానోజ్ఞకము-స. మనోజ్ఞత.
మాన్యము-స. 1. పన్నులేక అనుభవించునట్లు సమ్మానించియియ్యఁబడినభూమి. (వి. మన్నెము) 2. మన్నింపఁదగినది. [రాత్రి. 4. మైల.
మాపు-తె. 1. పోఁగొట్టు. 2. సాయంకాలము. 3.
మాపుడు-తె. మైల.
మామ-వి. (మామకుఁడు) 1. మేనమామ. 2. శ్వశురుఁడు. సమా. మామమామ-విష్ణువు.

మామకీనము-స. నాయది.
మామకుఁడు-స. 1. మామ. 2. నావాఁడు.
మామా-తె. మానుము మానుము.
మామిడి-తె. ఆమ్రవృక్షము. రూ. మావి.
మామూలు-హిం. ఎప్పటి వాడుక.
మాయ-స. 1. అవిద్య. 2. ఇంద్రజాలాదివిద్య.
 3. హరిద్వారము.
మాయము-తె. 1. మాయ. 2. అదృశ్యము.సమా.
 మాయకాఁడు-మాయావి. —దారి-—పై.—
 —పోతు-—పై— —లాఁడి - మాయాశీలు
 రాలు. (పుం. మాయలాఁడు.) [కుఁడు.
మాయావి-స. మాయలుకలవాఁడు. రూ. మాయి
మాయి-తె. 1. మఱుఁగు. 2. నలుపు. స. మాయ
 గలవాఁడు. [మాపు. కృ. మాపు, మాయి.
మాయు-తె. 1. మలినమగు. 2. నశించు. ప్రే.
మాయురె-తె. బళీ.
మాయువు-స. పైత్యము.
మాయూరము-స. 1. మయూర సమూహము. 2.
 మయూరసంబంధమైనది.
మాఱకము-తె. వినిమయము, వస్తువులమాఱుపు.
మారకుఁడు-స. చంపువాఁడు.
మాఱట-తె. ప్రతిరూపము. [విద్య.
మారణము-స. 1. చంపుట. 2. మరణింపఁజేయు
మాఱాకు-తె. ప్రాఁకుడుఁగొయ్య. ఉపఘ్నము.
మాఱాట-తె. కలహము. రూ. మారాటము, మా
మారాము-వి. (మర్మము) కీలు. [ఱాటము.
మారి-తె. తాచ్ఛీల్యమందువచ్చుప్రత్యయము. (కొ
 ట్లమారి, తంటాలమారి మొ.) స. 1. మార
 ణము. 2. మసూరికారోగము. 3. పార్వతి.
మారిషుఁడు-స. (నాట్య) ఆర్యుఁడు.
మారు-తె. ప్రతి.
మాఱు-తె. 1. నశించు. 2. మాఱుపడు, వేఱురూ
 పమగు. 3. ఎదురు. 4. తడవ. 5. రెండవ
 సారిపెట్టు అన్నము. 6. ప్రతి. 7. అన్యము.
 సమా. —ఁదల్లి-సవతితల్లి. —తుఁడు-శత్రువు.
 రూ. మార్తుఁడు. —దల-మాఱుపాటు, మాఱు
 పు.—మగఁడు-ఉపపతి, జారుఁడు.—మనువు-
 ద్వితీయవరణము. —మనువుది-దిధిషువు.—
 మాట-ప్రతివచనము. —మూల-ఎదురుమూల.
 —మొగము-పెడమొగము, పరాఙ్ముఖము —
 మ్రోఁత-ప్రతిధ్వని. క్రి.—కొను-1.ఎదిరించు.
 2.భేదపడు. కృ. మాఱుపాటు. మాఱాడు-మా
 ఱుపలుకు. కృ. మాఱాట.మాఱొడ్డు-ఎదిరించు.
 మాఱుచు-మాఱఁజేయు. రూ. మార్చు. కృ.
 మాఱుపు, మార్పు. [జంపువాఁడు.)
మారుఁడు-స. మన్మథుఁడు. (వ్యు. విరహిజనులఁ
మారుతము-స. గాలి.
మారుతి-స. 1. స్వాతి. 2. భీముఁడు. 3. హను
 మంతుఁడు. (వ్యు. మరుత్తుకొడుకు.)
మాఱుపు-తె. ఒకటినిచ్చి మఱియొకటితీసికొనుట,
 వినిమయము.
మారేడు-తె. బిల్వవృక్షము. రూ. మారెడు.
మార్గణము-స. 1. వెదకుట. 2. యాచించుట.3.
 బాణము. (వ్యు. గుఱివెదకుచుఁబోవునది.)
మార్గణుఁడు-స. యాచకుఁడు.
మార్గము-స. 1. త్రోవ. 2. అన్వేషణము.
మార్గశీర్షము-స. తొమ్మిదవనెల. రూ. మార్గశిరము.
మార్గ్యము-స. వెదకఁదగినది.
మార్చు-తె. 1. వర్ధించు. 2. మాఱఁజేయు.
మార్జనము-స. తుడుచుట. క్రి. మార్జించు.
మార్జని-స. చీఁపురుకట్ట.
మార్జాలము-స. పిల్లి. రూ. మార్జారము.
మార్జిక-స. కొన్నిసంబారువులుచేర్చి పక్వముచేసిన
 పెరుగు. (వి. మజ్జిగ.)
మార్తాండుఁడు-స. సూర్యుఁడు. రూ.మార్తండుఁడు.
 (వ్యు. మృతండునికొడుకు.)
మార్తుఁడు-చూ. మాఱుతుఁడు.
మార్దంగికుఁడు-స. మృదంగము వాయించువాఁడు.
మార్దవము-స. మృదుత్వము, మెత్తన.
మార్ద్వీకము-స. ద్రాక్షసారాయి.
మార్ష్టి-స. మార్జనము. రూ. మార్ష్టి.
మాల-తె. ఒకతెగ. సమా. మాలఁడు, మాలవాఁడు,
 మాలది, మాలత, మాలెత.
 స. పూదండ. సమా.మాలాకారుఁడు-పూలుకట్టు

వాఁడు. (వి. మాలకరి.)
మాలకరి-వి. (మాలాకారుఁడు) 1. పూలుకట్టు
మాలతి-స. జాజితీఁగ. [వాఁడు. 2. వనపాలకుఁడు.
మాలము-స. బర్బరజాతి. [3. తోఁటమాలి.
మాలి-స. 1. మాలాకారుఁడు. 2. మాలగలవాఁడు.
మాలిక-స. 1. పూదండ. 2. మాడుగు.
మాలికుఁడు-స. మాలాకారుఁడు.
మాలిన్యము-స. మలినత్వము.
మాలిమి-తె. 1. వాత్సల్యము. 2. ఓడనడపుశాస్త్రము. 3. ఆశాస్త్రమునెఱిఁగినవాఁడు. సమా. —కాఁడు-మాలిమిశాస్త్రమునెఱిఁగినవాఁడు.
మాలు-తె. చెడు, నశించు. ప్రే. మాలుచు, మాల్చు.
మాలుగు-తె. 1. సోమరితనముపొందు. 2. కృ. సోమరితనము. 3. బెస్తలభుజముమీఁది తడిమ దతపొత్తులు. సమా. —ఁబోతు-సోమరి.
మాలూరము-స. 1. మారేడుచెట్టు. 2. వెలఁగచెట్టు.
మాలె-వి. (మాలిక) 1. పూదండ. 2. మాడుగు. రూ. మాలియ.
మాల్యము-స. 1. పుష్పమాలిక. 2. పుష్పము.
మావంతుఁడు-తె. ఏనుఁగునడపువాఁడు, ఆథోరణుఁడు. రూ. మావటి, మావటీఁడు.
మావటము-తె. తమలపాకులకట్ట.
మావటి-చూ. మావంతుఁడు.
మావి-తె. 1. గర్భస్థపిండమునకుమీఁదఁగప్పికొని యుండు తోలుసంచి, జరాయువు. 2. మామిడిచెట్టు. రూ. మావిడి. [పురుషుఁడు.
మావు-తె. అశ్వము. సమా. —మోమువాఁడు-కిం
మాషము-స. 1. మినుములు. 2. అయిదుగురిగింజలయెత్తు. [నటీఁడు, మాస్టీఁడు.
మాసటి-తె. 1. శూరుఁడు. 2. శ్రేష్ఠుఁడు. రూ. మా
మాసము-వి. (మాషము) రెండున్నరదిన్నమెత్తు. స. నెల. (ఇవిపన్రెండు: చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఆషాఢము, శ్రావణము, భాద్రపదము, ఆశ్వయుజము, కార్తికము, మార్గశిరము, పుష్యము, మాఘము, ఫాల్గునము.)
మాసరము-స. 1. గంజిమీఁదిమీఁగడ. 2. వ్యాప్త
మాసి-వి. 1. మసి. 2. మానిసి. [ము. తె. దీర్ఘము.
మాసిక-తె. అతుకు.
మాసికము-స. 1. ఆబ్దికమువఱకు నెలనెలకుచేసెడు శ్రాద్ధము. 2. ప్రతి అమావాస్యయందును చేయు శ్రాద్ధము. 3. మాససంబంధమైనది.
మాస్టీఁడు-చూ. మాసటి.
మాహ-స. ఆవు. రూ. మాహేయి.
మాహాత్మ్యము-స. మహాత్మత్వము, గొప్పతనము.
మాశిగ-చూ. మాడుగు.

మి

మింగడ-చూ. మీఁగడ.
మించు-తె. 1. అతిశయించు. 2. అతిక్రమించు. 3. కాలిమట్టె. 4. మెఱపు. 5. ప్రకాశము. 6. ఆధిక్యము. సమా. —ఁగాలు-కుడికాలు. —ఁబోఁడి-1. మించువలె మనోజ్ఞరాలగు ఆఁడుది. 2. ఆఁడుది. రూ. మించుఁబోణి. —దల-1. అతిక్ర
మింతుఁడు-స. విటుఁడు. [మణము. 2. ఆధిక్యము.
మిండఁడు-వి. 1. మింతుఁడు. 2. అధికుఁడు. రూ. మిండగాఁడు, మిండగీఁడు. (స్త్రీ. మిండత.) సమా. మిండతపసి-విటతపస్వి. —తుమ్మెద-మగతుమ్మెద. —ఱికము-జారత్వము. —వడ్డి-ఎక్కువవడ్డి. మిండలకోరి-జారిణి.
మిక్కటము-తె. మిక్కిలి. రూ. మిక్కుటము.
మిక్కిలి-తె. 1. అధికము. 2. శ్రేష్ఠము. సమా. —కంటివేల్పు-శివుఁడు. —వాఁడు-అధికుఁడు.
మిక్కిలు-తె. మీఱు. కృ. మిక్కిలి.
మిక్కుటము-చూ. మిక్కటము.
మిగత-తె. శేషము.
మిగులు-తె. 1. శేషించు. 2. అతిశయించు. 3. మట్టుమీఱు. 4. కృ. శేషము. రూ. మివులు. కృ. మిగత.
మిటాయి-హిం. తీయనిపిండివంట. రూ. మిఠాయి.
మిటారము-తె. 1. నిక్కు. 2. అతిశయము. క్రి. మిటా
మిటారి-తె. మిటారముగల ఆఁడుది. [రించు.
మిట్ట-తె. 1. ఉన్నతభూమి. 2. ఉన్నతము.
మిట్టమిట్టు-తె. (మిట్టు+మిట్టు) అత్యున్నతభూమి.
మిట్టు-తె. ఎగురు. క్రి. మిట్టాడు - సంచరించు. మిట్టించు-ఎగురు. మిట్టిపడు-ఎగిరిపడు.
మిడి-తె. 1. గర్వము. 2. ఉన్నతము. సమా.—

గ్రుడ్లు-ముందఱికుఱికిన కనుగ్రుడ్లు. —నాగు-ఎగిరి యెగిరిపడు ఒకతెగచిన్నపాము. —పండ్లు-మిట్టపండ్లు. —మేలము-మిడిసిపాటు. క్రి. —వోవు-1. తక్కు. 2. తొలఁగు.
మిడియ-తె. వేదవాక్యము.
మిడియు-తె. 1. ఎగురు. 2. వెలికుఱుకు. క్రి. మిడిసిపడు-మిట్టిపడు. కృ. మిడిసిపాటు.
మిడుఁగుఱు-తె. 1. అగ్నికణము. 2. మినుకుమినుకుమనుపురుగు. రూ. మిడుఁగు, మిణుఁగు, మిణుఁగుఱు.
మిడుకు-తె. 1. బ్రదుకు. 2. త్రుళ్లు. 3. కదలు. 4. సంచరించు. 5. పరితపించు. 6. ఎండు.
మిడుగు-తె. కఠినశిల.
మిడుచు-తె. 1. పిండు. 2. నెటికవిఱుచు.
మిడుత-తె. శలభము. [కరించు.
మిణకరము-తె. ఏమియుతోఁచకుండుట. క్రి. మిణ
మితంపచుఁడు-స. లోభి. (వ్యు. మితముగా వండు
మితము-స. కొలఁదియిడఁబడినది. [కొనువాఁడు.)
మితి-స. 1. కొలఁది. 2. గడువు.
మిత్త-వి. (మిత్రుఁడు) స్నేహితుఁడు.
మిత్తి-వి. (మృత్యువు.) 1. మృత్యుదేవత. 2. చావు. సమా. —గొంగ-మృత్యుంజయుఁడు. —చూలు-కేతుగ్రహము. —వేఁటకాఁడు-మిత్తిగొంగ. [వాని శత్రుదేశమున కావలిదేశపురాజు.
మిత్రము-స. 1. స్నేహితుఁడు. 2. దండెత్తిపోవు
మిత్రుఁడు-స. 1. మిత్రము. 2. సూర్యుఁడు.
మిథము-స. పరస్పరము.
మిథునము-స. ఆలుమగలజత. 2. ఒకరాశి.
మిథ్య-స. అసత్యము. సమా. మిథ్యాదృష్టి-నాస్తికత్వము. —మతి-భ్రాంతి. [2. తామరదుద్దు. రూ. మిద్దె.
మిద్దియ-తె. 1. చదునుగాగారవేసిన ఇంటికప్పు.
మినమిన-తె. తళతళ. [సిగవేల్పు-శివుఁడు.
మిను-చూ. మిన్ను. సమా. —చూలు-గాలి. —
మినుకు-తె. 1. మినుకుమినుకుమను. కృ. 2. మినుకుమినుకుమనుకాంతి. 3. తాళిబొట్టు. 4. చిన్నబంగరునాణెము. 5. బ. వేదము. 6. వాక్కు. రూ. మిన్కు. సమా. —ఁజేడియ-సరస్వతి. —లబరణి-సూర్యుఁడు. —యిక్క. —పై. —
మినుము-తె. 1. మినుపపైరు. 2. బ. మాషము.
మిన్న-తె. 1. రత్నము. 2. శ్రేష్ఠము. [ఉద్దులు.
మిన్నక-తె. ఊరక.
మిన్ను-తె. ఆకాశము. రూ. మిను. సమా. మింటితెరువరి-1. సూర్యుఁడు. 2. వేలుపు. మిన్నుకొలఁకు-ఆకాశగంగ. —మన్ను-రోదసి. —వాఁక-ఆకాశగంగ. రూ. మిన్వాఁక. —తాలుపు-గంగాధరుఁడు. మిన్నేఱు-మిన్నువాఁక.
మిమ్మటము-తె. మిక్కటము.
మిర-స. మేర.
మిరాసి-హిం. పారంపర్యముగావచ్చు హక్కు.
మిరియము-వి. (మరీచము) కారముగల ఒక సంబా. [రము.
మిఱు-తె. మిఱుమిట్లుగలది. [రవు. రూ. మిరెము.
మిఱుమిట్లు-తె. (మిట్లు+మిట్లు) కన్నులు మిక్కిలి మిట్టుటలు. క్రి. —గొను-(కన్నులు) మిక్కిలిచెదరు. [రీచము.
మిరెపకాయ-తె. (మిరెము+కాయ) బృహన్మ
మిట్టు-తె. మిట్ట.
మిలమిల-తె. 1. మినమిన. 2. మెదలుట మెలఁగుట
మివులు-చూ. మిగులు. [యందగు ననుకరణము.
మిశ్రము-స. కలిసినది. రూ. మిశ్రితము. క్రి. మి
మిష-స. నెపము. [శ్రీకరించు-కలుపు.
మిస-తె. కాంతి.
మిసమిస-తె. మెఱయుటయందగు ననుకరణము.
మిసిమి-తె. 1. క్రొత్తకాంతి. 2. నవనీతము.
మిసిమింతుఁడు-తె. అలసినవాఁడు. (స్త్రీ. మిసిమిం
మిసుకు-తె. కదలు. [తురాలు.)
మిహి-తె. శ్రేష్ఠము.
మిహిక-స. మంచు. [పంచమునుతడుపువాఁడు.)
మిహిరుఁడు-స. సూర్యుఁడు. (వ్యు. మేఘరూపిమై ప్ర
మిళిందము-స. తుమ్మెద.
మిళితము-స. కలిసినది, మిశ్రము.
మిళ్లి-తె. చిన్నగరిఁటె.

మీ

మీఁదు-తె. 1. పరము. 2. పైభాగము. 3. దేవతకని కట్టిన ముడుపు. సమా. మీఁగండ్లమెకము-శరభము, ఊర్ధ్వలోచనము. మీఁగడ-(మీఁదు+

కడ) కాఁగినపాలమీఁదితెట్టె, మస్తువు. రూ. మీవడ. మీఁగాలు-పాదోపరిభాగము. మీఁజెయి-కరోపరిభాగము. మీఁదిసాక్షి-ఉత్తరసాక్షి. మీఁదుమిక్కిలి-కడుమిక్కిలి. [2. అదిమెడు మఱ.

మీట-తె. 1. ఏతపుమ్రానిలో త్రొక్కుడుభాగము.

మీటు-తె. 1. ఎగఁజిమ్ము. 2. పొడుచు. 3. (తేలు)కుట్టు. 4. ఉద్రేకము. 5. పెంపు. 6. అధికము.

మీనము-స. 1. చేఁప. 2. ఒకరాశి. (వి. మీను) సమా. మీనకేతనుఁడు-మదనుఁడు. —వల్లిక-మీనువల్లంకి.

మీను-వి. మీనము. సమా. —రూపురిక్క-రేవతి. —వల్లంకి-నీటనుటికి చేఁపలఁబట్టితినుఒకపిట్ట, మీలమ్రుచ్చు.

మీమాంస-స. కర్మబ్రహ్మప్రతిపాదకశాస్త్రము.

మీమాంసకుఁడు-స. మీమాంసాశాస్త్రము నెఱిఁగినవాఁడు. [క్రమించు.

మీఱు-తె. 1. అతిశయించు. 2. కడచు. 3. అతి

మీలనము-స. కనుమూయుట.

మీలితము-స. మూయఁబడినది.

మీవడ-చూ. మీఁగడ.

మీసము-తె. మగవాని పైపెదవిమీఁది వెండ్రుకల

మీసరము-తె. శ్రేష్ఠము. [వచన, శ్మశ్రువు.

ము

ముంగ-తె. 1. ఎన్నులమోపు. 2. వి. మూఁగ.

ముంగర-చూ. ముక్కర.

ముంగి-తె. నకులము. రూ. ముంగిస. సమా. ముంగిసమ్రాను-ముంగిసరూపుగల మునసచివర.

ముంచు-తె. 1. మునుకొను. 2. మునుఁగఁజేయు. 3. నాశముచేయు. క్రి. ముంచుకొను-ఆక్రమించుకొను. [జకేశుఁడు-విష్ణువు.

ముంజము-స. ముంజిగడ్డి, పౌనిక. సమా. ముం

ముంజి-వి. బ్రహ్మచారికట్టుకొను ముంజదర్భ మొలత్రాడు. సమా. —కాఁడు-బ్రహ్మచారి.

ముంజె-తె. లేఁతతాటికాయలోని గిజురు.

ముండ-తె. 1. విధవ. 2. వేశ్య. సమా. ముండరి, ముండలమారి-వేశ్యాసంగమశీలుఁడు. —మోపి-విధవ. క్రి. —మోయు-విధవయగు.

ముండము-స. తలము.

ముండనము-స. 1. క్షౌరము. 2. రక్షణము.

ముండి-స. మంగలి.

ముండితుఁడు-స. తలగొఱుగఁబడినవాఁడు.

ముండుఁడు-స. 1. రాహువు. 2. తెగినకాలుసేతులు మొ. కలవాఁడు. 3. బోడితలవాఁడు.

ముంత-తె. 1. చిన్నమట్టిపాత్రము. 2. మ్రానిపాత్రము. 3. మానిక. సమా. —పొగ-ముంతలోవేసిన మిరపకాయలపొగ. —మామిడి-ఒకఫలవృక్షము, అగ్రబీజము. [రూ. ముందఱ.

ముందర-తె. 1. మునుపు. 2. మొదలు. 3. ఎదురు.

ముందు-తె. 1. ఎదురు. 2. మునుపు. సమా. ముంగడ-(ముందు+కడ) 1. ఎదురు, ముందుచోటు. 2. ముందు. ముంగమురము-(ముందు+కయి+మురము) ముంజేతధరించు కటకము. రూ. ముంగమురాము, ముంగయిమురారి, ముంగై మురారి, ముంగామురము, ముంగామురారి, ముంగామురుగు. ముంగల-(ముందు+కలను) ముంగడ. ముంగలి-1. ముందునడచునది, —నడచువాఁడు. 2. మీఁదటి. ముంగాలు-ముందుకాలు, పాదాగ్రము. ముంగిలి-(ముంగల+ఇల్లు) 1. అంకణపు మధ్యప్రదేశము. 2. అంకణము. 3. మధ్యప్రదేశము. ముంగురులు-ముందుకురులు, అలకలు. ముంగేలు-ప్రకోష్ఠము. (ఇట్లు ముంజేయి, ముంగై, మొ.) ముంగొంగు - ముందుకొంగు, చెఱఁగుకొన. ముంగోపము-ముందుకోపము, తటాలునవచ్చుకోపము. రూ. ముక్కోపము. ముంగోలు-మొదటిది. ముంజూరు-ముందుచూరు, వాచూరు. క్రి. ముంగలు-ముందునడచు. ముందుపడు-మునుకొను, ముందగు. ముక్కొను-ముందుకొను.

ముంపు-తె. 1. ముంచుట. 2. గుంపు. క్రి. —గొను-గుంపుగూడు.

ముకు-చూ. ముక్కు. సమా. —ఁగ్రోళ్లు-నాసారంధ్రములు. —ఁజెఱమ-నాసారంధ్రము. రూ. ముంజెఱమ, ముక్కుఁజెఱమ. —ఁద్రాడు-ఎడ్లముక్కునకు గ్రుచ్చుదారము, నాథము. —దూలము-ముక్కునడిమియెముక. రూ. ముక్కు

దూలము.
ముకుందము-స. 1. ఎఱ్ఱతామర. 2. ఒకనిధి.
ముకుందుఁడు-స. విష్ణువు. (వ్యు. మోక్షమునిచ్చు
వాఁడు.) [స. కిరీటము. రూ. మకుటము.
ముకుటము-తె. నారమడిబట్ట. రూ. ముక్కుటము.
ముకురము-స. అద్దము. [కుళీభవించు-మొగుడు.
ముకుళము-స. అరవిరిమొగ్గ. క్రి. ముకుళించు,ము
ముకుళితము-స. ముకుళించినది.
ముక్క-తె. తునుక.
ముక్కంటి-తె. (మూఁడు+కన్ను+ఇ) త్రినే
త్రుఁడు, శివుఁడు. సమా. —చెలి-కుబేరుఁడు.
—చుక్క-ఉత్తరభద్రపద.
ముక్కఁడి-తె. (మూఁగు+కాఁడి) 1. దుక్కి
చాలించినిలిపిన అరకలమొత్తము. 2. అనేకుల
కొక్కపెట్టున తగిలెడువ్యాధి.
ముక్కన్ను-తె. మూఁడవకన్ను.
ముక్కరమాను-తె. పుల్లిరుసుతిరుగుపట్టము.
ముక్కలిపీఁట-తె. మూఁడుకాళ్లపీఁట. రూ. ము
ముక్కాని-తె. మూఁడుకానులు. [క్కాలిపీఁట.
ముక్కారు-తె. మూఁడుకారులు.
ముక్కాలు-తె. 1. మూఁడుకాళ్లు. 2. ముప్పాతిక.
ముక్కు-తె. 1. చెడు. 2. శ్వాసమును బిగఁబట్టి
విడుచు. 3. పక్షిముక్కు. 4. (చను) మొన.
5. నాసిక. సమా. ముక్కద్దము-సులోచనము.
ముక్కఱ-(ముక్కు+ఱా) నాసికాభరణము.
రూ. ముక్కర.ముక్కిఁడి-(ముక్కు+ఇఁడి)
ముక్కుపోయినవాఁడు, విగ్రుఁడు.
ముక్కులు-తె. చిన్ననూకలు.
ముక్కుస-తె. మూఁడుకుంచములు.
ముక్కూరు-తె. అజ్ఞానమును పొందు.
ముక్కోటిక-తె. (మూఁడు+కోటిక) త్రిపురములు.
ముక్కొమ్ముమెకము-తె. (మూఁడు+కొమ్ము+
మెకము) మనుఁబోతు.
ముక్కోణము-(మిశ్ర) త్రికోణము.
ముక్కోపము-స. ముందుకోపము.
ముక్కోల-తె. త్రిదండము.
ముక్త-స. 1.వి. ముత్తెము. 2.ఱంకుటాలు. సమా.
ముక్తావళి-ముత్యాలహారము.

ముక్తము-స. 1. ముక్తినొందినది. 2. విడువఁ
బడినది. [ముక్తాయింపు.
ముక్తాయించు-తె. (మద్దెలవరుస) ముగించు. కృ.
ముక్తి-స. 1. మోక్షము. 2. విడుపు. (వి.ముగితి)
ముఖము-స. 1. మొగము. 2. నోరు. 3. మాట.
4.ముందటిభాగము.సమా.ముఖవాసన-కర్పూరా
దివాసన. —వీణ-చిన్ననాదస్వరము.(వి. మొగ
వీణె)—శాల-తలవాకిటిచావడి. (వి. మొగసాల)
ముఖరము-స. 1. మ్రోఁగునది. 2.అసంబద్ధవచన
ముఖ్యము-స. ప్రధానము. [ము లాడునది.
ముగించు-తె. పూర్తిచేయు. కృ. ముగింపు.
ముగితి-వి. (ముక్తి) మోక్షము. [ముగించు.
ముగియు-తె. పూర్తియగు. కృ. ముగియిక. ప్రే.
ముగుద-వి. (ముగ్ధ) 1.పంద్రెండేండ్ల వయసుగల
పడుచు. 2. ఆఁడుది.
ముగురు-తె. (మూఁడు+గురు) మూఁడుమంది.
రూ. ముగ్గురు, మువురు, మువ్వురు, మూగురు.
ముగ్గు-చూ. మ్రుగ్గు. [మూవురు.
ముగ్గొయ్య-తె. 1.ముందుకొయ్య. 2.అసాధ్యము.
ముగ్ధ-స. 1. ముగుద. 2. చక్కనిది. 3. తెలివి
లేనిది. 4. క్రొత్తది.
ముచ్చ-తె. ముద్దిపూస, త్రికము.
ముచ్చట-తె. 1. సల్లాపము. 2. కోరిక. 3. ప్రే
మము. క్రి. —పడు-కోరు. ముచ్చటించు-ము
ముచ్చట్లు-తె. మూఁడుచోటులు. [చ్చటలాడు.
ముచ్చముడుఁగు-తె. (ముడుఁగు+ముడుఁగు) మి
క్కిలిముడుఁగు. [కిబంగారు.
ముచ్చి-తె. చిత్రకారుఁడు. సమా. —బంగారు-కా
ముచ్చిక-తె. (ముందు+సిక) టెంకాయ తాటికా
యలోనగువాని తొడిమక్రిందిబిల్ల.
ముచ్చిచ్చు-తె. (మూఁడు+చిచ్చు) త్రేతాగ్నులు.
ముచ్చిరి-తె. శోకమునొందినవాఁడు.
ముచ్చిరు-తె. శోకించు. కృ. ముచ్చిరి.
ముచ్చిలి-తె. పెడతలయందలిగుంత, అవటువు.
(ముచ్చిలిగుంట అనియు)
ముచ్చిలించు-తె. దొంగిలించు. రూ. ముచ్చిలిం
చు, ముచ్చిలు. [వ్రాసియిచ్చుఒడంబడిక.
ముచ్చిలిక-హిం. వాదిప్రతివాదులు మధ్యస్థులకు

ముచ్చిలిపాటు-తె. కునికిపాటు.
ముచ్ఛ-చూ. మ్రుచ్చు.
ముచ్చె-వి. (మోచకము) మీఁగాలు గుదిగాలు కప్పుకొను చెప్పు, పార్ష్ణిత్ర. సమా. —వాఁడు-చర్మకారుఁడు.
ముజరా-హిం. త్రోపుడు.
ముటము-తె. ముద్దపిడుక. రూ. మూటము.
ముట్టడము-తె. 1. నిర్బంధము. 2. ముట్టడించుట. రూ. ముట్టడి, ముట్టణము. క్రి. ముట్టడించు-కోటలోనగుదానిచుట్టుకొనినిర్బంధించు.[ముట్టె.
ముట్టియ-తె. 1. పందిముక్కు. 2. టెంక. రూ.
ముట్టు-తె. 1. తాఁకు. 2. శత్రువునుతాఁకు. 3. మర్మముతాఁకు. 4. ముట్టడించు. 5. కడముట్టు. 6. తాఁకుడు. 7. కొఱముట్టు. 8. రజస్వల. సమా. ముట్టికాళ్లవాఁడు-ముట్టు మోఁకాళ్లుకలవాఁడు, సంజ్ఞువు. —త-ముట్టుది, రజస్వల. —నీళ్లు-రజస్వలనాలవనాఁడుచేయుస్నానము. క్రి. ముట్టించు-1. ముట్టఁజేయు. 2. కాల్చు. 3. రగుల్చు. ముట్టఁబడు-డయ్యు. ముట్టుకొను-1. ముట్టడించు. 2. ఆక్రమించు. కృ. ముట్టుకోలు. —పడు-సంకటపడు. కృ. ముట్టుపాటు.
ముట్టె-చూ. ముట్టియ. సమా. —మెకము-పంది, పోత్రి. —మోపు-కార్య నిర్వాహకసమయము.
ముడి-తె. 1. దారములోనగువానిముడి, గ్రంథి. 2. వెంద్రుకలముడి. 3. చెట్టులోనగువాని బుడిపి. 4. ఎద్దుమూపురము. 5. కలహము. 6. సంధి. 7. ముడ్డి. 8. తునియనిది. 9. పొట్టు తవుడుపోనిది.(ధాన్యము).10. వికసింపనిది. సమా. —కాఁడు-1. సంధిచేయువాఁడు. 2. కలహశీలుఁడు. —కాళ్లు-ముట్టికాళ్లు. —గిబ్బ-మూపురముగల కోడె. —పోఁక-ఖండముకాని వక్క. —బట్ట-అంచుకమ్ములులేనివస్త్రము. —బొమ-ముడివడ్డబొమ, భ్రుకుటి. క్రి. —గొను-ముడుఁచు. —వడు-1. ముడిగలదియగు. 2. సంధించు. 3. పెనఁగొను. 4. అతిశయించు. 5. కలుగు. కృ. ముడిపాటు. —వెట్టు-1. ముడివేయు. 2. కలహము గలిగించు.
ముడియ-తె. 1. మూట. 2. పందెము. సమా. —విడుపు-మూటవిప్పుదొంగ.
ముడుఁగు-తె. 1. ముకుళించు. 2. తగ్గు. 3. సంకోచించు. 4. చేష్టలుడుగు. ప్రే. ముడుఁచు-సమా. —ఁదామర-తాఁకఁగాముడుచుకొనుఒక మొక్క, నమస్కారి. రూ. ముణుఁగుఁదామర.
ముడుఁచు-తె. 1. ముడుఁగఁజేయు. 2.ముడివైచు.
ముడుచు-తె. ముడివేయు. కృ.ముడియ,ముడుపు.
ముడుత-తె. 1. వస్త్రపునెఱి. 2.కడుపుమీఁదివళి.
ముడుపు-తె.1. ధనపుమూట, ముల్లె.2.ధనము.3.దేవత కని కట్టినమీఁదు.
ముడుము-తె. మోఁకాలు.
ముడుసు-తె. 1. ముడ్డిపూస. 2. ముడిఎముక.
ముడ్డి-తె. గుదము. రూ. మూడి. సమా.—పూసముచ్చ, త్రికము.
ముతుక-తె.లావు,మందము.రూ.ముదుక,ముదుగు.
ముత్త-తె. 1. వృద్ధ. 2. వృద్ధుఁడు. సమా. ముత్తవ్వ-1. వృద్ధపితామహి. 2. అవ్వతల్లి. ముత్తాత-1. వృద్ధపితామహుఁడు. 2.మూఁడవతాత. ముత్తైదువ-వృద్ధసువాసిని.
ముత్తి-వి. (ముక్తి) మోక్షము. రూ. ముగితి.
ముత్తిగ-తె. (మూఁడు+తిగ) తొమ్మిది.
ముత్తియము-వి. (ముక్త) సముద్రమునఁబుట్టు అశ్మకమణి. రూ. ముత్తెము, ముత్యము. సమా. ముత్తెపుఁజిప్ప-శుక్తి. —ఁబంట-చెఱకు. —రిక్క-చిత్ర. —నెల-చైత్రమాసము. ముత్తెసరి-ముక్తాహారము.
ముత్తుము-తె. మూఁడుతూములు.
ముత్తో-తె. (ముత్త+తోయలి) ముత్తైదువ.
ముత్త్రోవద్రిమ్మరి-తె. గంగ, త్రిపథగ.
ముదము-స. సంతోషము. రూ. మోదము.
ముదముద-తె. కొతుకు, సంకోచము.
ముదల-తె. 1. ఆజ్ఞ. 2. లక్ష్యము. 3. గనిమచేరికనేల. క్రి.—కించు-మారొక్కను.—వెట్టు-ఆజ్ఞాపించు. ముదలించు-1. అడుగు. 2. మారొక్కను.
ముది-తె. ముసలితనము. రూ. ముదిమి.
ముదిగారము-తె.మౌర్ఖ్యము.
ముదిత-తె. ఆఁడుది. స. సంతోషమునొందినది.(పుం.ముదితుఁడు.)
ముదియ-తె. ఆఁడుది. రూ. ముద్దియ. [ముదిమి.
ముదియు-తె. ముసలితనముపొందు. కృ. ముది.
ముదుక-తె. 1. వృద్ధ, వృద్ధుఁడు. 2. ముతుక.

ముదుకఁడు-తె. వృద్ధుఁడు.
ముదుగు-తె. లావు. చూ. ముతక.
ముదురు-తె. 1. (కాయ) పరిణమించు. 2. వర్ధి
ముదుసలి-తె. ముదుకఁడు.[ల్లు. కృ. 3. వృద్ధము.
ముద్గము-స. పెసలు.
ముద్గరము-స. 1. ఇనుపగుదియ. 2. సమ్మెట.
ముద్గ-తె. 1. కబళము. 2. పిండము. 3. వి. ముగ్గ. సమా. —రాలు-ముగ్ధస్త్రీ. —కమ్మర-తాయి కరఁగి యినుముచేయు కమ్మరజాతి. —కవ్వము-మ్రానిబిళ్లతగిలించినకవ్వము. —కొలిమి-ముద్దకమ్మరికొలిమి.
ముద్దియ-తె. మగువ. రూ. ముదియ.
ముద్దు-తె. 1. చుంబనము. 2. ఆదరము. 3. మనోజ్ఞత. 4. వి. ముద్ర. సమా. ముద్దయ్య-కుమారస్వామి. ముద్దుగుమ్మ-మనోజ్ఞురాలగు ఆఁడుది. క్రి. ముద్దాడు-1. చుంబించి లాలనము చేయు. 2. ఆదరించు. ముద్దిడు, ముద్దుపెట్టు-చుంబించు.—టుంగరము-అక్షరములుచెక్కిన ఉంగరము. రూ. ముదుటుంగరము.—రాలు-ముద్దుగుమ్మ.—లాఁడి-—పై—(పుం.ముద్దులాఁడు.) [డు, భేల.
ముద్దుఁడు-వి. (ముగ్ధుఁడు) ఏమియు తెలియనివాఁ
ముద్ర-స. 1. సంజ్ఞాక్షరములుచెక్కినఉంగరము. మొ. 2. ఉంగరములోనగువానియందలి సంజ్ఞాక్షరములు. 3. అచ్చు. సమా. ముద్రాక్షరశాల-అచ్చుకూటము. క్రి. ముద్రించు-1. ముద్రవేయు. 2. అచ్చుకూర్చు.
ముద్రణము-స. ముద్రించుట.
ముద్రిక-స. ముద్దుటుంగరము.
ముద్రితము-స. ముద్రింపఁబడినది.
మునగ-వి. (మురంగి) శిగ్రువృక్షము.
మునస-తె. ఏతపుమ్రానిమీఁదినగభాగము. (త్రొక్కుడుభాగము మీట.)
మునసబు-హిం. న్యాయముతీర్చు అధికారి.
ముని-స. 1. ఋషి. 2. అవిసెచెట్టు. తె. సమానమందు మునుశబ్దమునకుఁ గలుగు రూపము. సమా. —కోల-1. ఎద్దులనదలించుకోల, ప్రాజనము. 2. కశ. —చీఁకటి-ప్రొద్దుగ్రుంకఁగానే కలుగు పలుచనిచీఁకటి. —మనుమఁడు-ప్రపౌత్రుఁడు. —మనుమరాలు-ప్రపౌత్రి. ——మాపు-ప్రదోషము, సాయంకాలము. —ముంగలి-మొట్టమొదట. —ముచ్చు-పశ్యతోహరుఁడు. —యేఁడు-నిరుటికిముందుసంవత్సరము. —వ్రేలు-కొనవ్రేలు.
మును-తె. 1. ముందు. 2. మొదలు. 3. ఇ.ది. రూ. మున్ను. సమా. —గట్టు-తొలిగట్టు,పూర్వాద్రి. క్రి. —కొను, —పడు-ముందుకొను.
మునుఁగు-తె. 1. మునుకవేయు. 2. అడఁగు. 3. నశించు. 4. మఱుఁగుపడు. రూ. మున్గు. కృ. మునుక, మున్క.
మునుక-తె. 1. మునుఁగుట. 2. స్నానము.
మునుకు-తె. 1. సంతాపించు. 2. మాఱుపలుకు.
మునుకువ-తె. పూనిక. [3. పలుకు.
మునుచు-తె. మునుకొను.
మునుపు-తె. ముందు. రూ. మున్పు.
మునుము-తె. 1. పైరుకోఁతకేర్పఱచుకొన్న మితి. 2. ఎదురు. 3. ఎదుటిచోటు. 4. సేనాముఖము. 5. తఱుచుఁదనము. రూ. మున్మ. క్రి. —కొను-వరుసపెట్టు.
మున్ను-తె. 1. ముందు. 2. మొదలు. రూ.మును. సమా. మున్నడి - (మున్ను+అడుగు) ముందుగా. రూ. మున్నాడి. మున్నరక-1. ముందుమడక. 2. ధైర్యము. మున్నీరు-(మున్ను+నీరు) సముద్రము. మున్నీటిచూలి-లక్ష్మి. మున్నెరిక-(మున్ను+ఎఱుక) 1. పూర్వపరిచయము. 2. పూర్వపరిచయముచేఁగలిగిన విరహతాపము. [మంది.
ముప్పండ్రు-తె. (మూఁడు+పదుండ్రు) ముప్పది
ముప్పటిలు-తె. చల్లారు.
ముప్పది-తె. (మూఁడు+పది) మూఁడుపదులు. సమా. —రెంటిగుంపు-రేవతీనక్షత్రము.
ముప్పాతిక-తె. మూఁడుపాతికలు.
ముప్పిడి-తె. (మూఁడు+పిడి) బాఁకు.
ముప్పిర-తె. మూఁడుపిరలు.
ముప్పిరి-తె. మూఁడుపిరులు. రూ.ముప్పురి.క్రి.—గొను-1. మూఁడుపిరులుగా పెనఁగొను. 2.

పెనఁగొను.
ముప్పు-తె. 1.వార్ధకము. 2.విపత్తు.
ముప్పూఁట-తె. మూఁడుపూఁటలు.(ఇట్లు ముప్పొ్రిద్దు మొ.) [ఉప్పొంగు.
ముప్పొంగు-తె. మూఁడు పొంగులు పొంగు,
ముప్పొత్తులు-తె. (మూఁడు+పొత్తులు)అశ్రద్ధ.
ముప్పోకలాఁడు-తె.(మూఁడు+పోకలు+ఆఁడు) త్రిగుణాత్మకుఁడు, భగవంతుఁడు.
ముబ్బడి-చూ. ముమ్మడి. క్రి. ముబ్బడించు.
ముబ్బె-తె. నితంబపార్శ్వము.
ముముక్షువు-స. విడువనిచ్చగలవాఁడు.
ముమూర్ష-స. చావనిచ్ఛ. (పుం. ముమూర్షువు.)
ముమ్మడి-తె. (మూఁడు+మడుఁగు) మూఁడంతలు, త్రిగుణము. రూ. ముబ్బడి,ముమ్మడుఁగు. క్రి. ముమ్మడించు, ముబ్బడించు.
ముమ్మనుమఁడు-తె. మునిమనుమఁడు. (స్త్రీ. ముమ్మనుమరాలు.)
ముమ్మరము-తె. అగ్గలము. క్రి. ముమ్మరించు.
ముమ్మాఁడు-తె. తొమ్మిది.
ముమ్మొనవాలు-తె. (మూఁడు+మొన+వాలు) త్రిశూలము.సమా.—తాలుపు-త్రిశూలి, శివుఁడు.
ముమ్మోటు-తె.(మును+మోటు)మూఢశిరోమణి.
ముయ్యంచు-తె. (మూడు+అంచు) మూఁడు మూలలు.
ముయ్యడ-తె. (మూఁడు+అడ్డ)ఆఱుమానికలు.
ముయ్యాఱు-తె. (మూఁడు+ఆఱు) పదునెనిమిది.
ముయ్యెలగుట్ట-తె. (మూఁడు+ఎల్ల+గుట్ట)మూఁడు ఎల్లలుకలియుచోటు. లేక దారులు.
ముయ్యేడు-తె.(మూఁడు+ఏడు)ఇరువదియొకటి.
ముయ్యేఱు-తె. (మూఁడు+ఏఱు)గంగ,త్రిపథగ.
మురంగి-స. నల్లమునగచెట్టు.
మురకటము-తె. త్రిప్పట. క్రి. మురకటించు.
మురకము-తె. నిక్కు, ఉద్ధతి.
మురజము-స. మద్దెల.
మురళి-స. 1. పిల్లనఁగ్రోవి. 2. ఒకఅశ్వగతి.
మురళించు-తె. తిరస్కరించు.
మురారి-స. (ముర+అరి. మురుఁడను రక్కసుని చంపినవాఁడు) కృష్ణుఁడు. (ఇట్లు మురవైరి, మురవిరోధి, మురద్వేషుఁడు మొ.)
మురాళము-తె. దిగఁదుడుపు. క్రి. మురాళించు.
మురి-తె. గర్వము. రూ. మురిపము. మురిపెము. సమా. —కాఁడు-గర్విష్ఠుఁడు.
ముఱి-తె. 1. అల్పము. 2. కుత్సితము.
మురించు-తె. త్రిప్పు.
ముఱికి-తె. మాలిన్యము. [లికగొలుసు.
మురిడీగొలుసు-తె. ముంజేతధరించు బంగారుమె
మురిపము-చూ. మురి.
మురియ-తె. ఖండము. క్రి. మురికొను-ఖండించు.
మురియు-తె. 1. నడచునప్పుడుకులుకు. 2.గర్వించు. 3. తిరుగు. 4. తెగు. 5. విఱుగు. కృ. మురి, మురిపము, మురియ. క్రి.మురియఁబడు-అతిశయించు.
ముఱియు-తె. గర్వించు. రూ. మురియు.
మురుగు-తె. 1.పచ్చలుతీర కడ్డిగాఁగొట్టించి ముంజేతధరించు ఆభరణము. 2. అల్లికవేసినబంగారుకమ్మి. రూ. మురువు.
ముఱుగు-తె. 1. క్రుళ్లు. 2. చదియు. కృ.ముఱుగుడు. సమా.ముఱుగుత్రోవ-ముఱుగుడునీళ్లుపోవుత్రోవ.
మురువు-తె. 1 సౌందర్యము. 2. గర్వము. 3. మురుగు. రూ. ముర్వు.
ముర్మురము-స. 1. కుమ్ము. 2.సూర్యునిగుఱ్ఱము.
ముఱ్ఱు-తె. చూలైనయావుమొ. వాని చన్నులు పిదుకఁగావచ్చుజిగటవస్తువు.(ముఱ్ఱుఁబాలుఅనియు)
ములక-తె. నార్తాకి.
ములికి-తె. 1. బాణము. 2. బాణపుటలుఁగు. 3. బొంగరపుకొననుగ్రుచ్చియుండుఇనుపముక్క. రూ. ముల్కి.
ములు-తె. 1. కంటకము. 2. త్రాసుముల్లు. 3. వరిలోనగువానిముల్లు. రూ. ముల్లు.సమా.ములుకోల-ముల్లుగ్రుచ్చినకోల. క్రి.—నూపు-మీఱు.
ములుగు-తె.1.మూలుగు.2.బొక్కసము. [ముల్చు.
ములుచ-తె. 1. మూఢుఁడు. 2. తక్కువ. రూ.
ములుము-తె. బావినీరుపాఱించి పండించుపొలము.
ముల్లు-తె. చూ. ములు. సమా. ముండ్లపంది-ఒడలెల్ల ముండ్లుగల ఒకతెగపంది, శల్యము.

ముల్లె-తె. 1. ధనముమూట. 2. (నగల) మూట.
మువురు-చూ. ముగురు. [రూ. ముల్లియ.
మువ్వ-తె. (మూఁడు+వా) మూఁడుగీఱలవంటి సందులుగలపెద్దగజ్జె. [2. మూఁడుపంచలుగలది.
మువ్వంచ-తె. (మూఁడు+వంచ) 1. మూఁడు.
మువ్వంటు-తె. (మూఁడు+అంటు) నెలకులోపలి మూఁడుపుపడులు.
మువ్వన్నె-తె. మూఁడువన్నెలుకలది. సమా. —మెకము-పెద్దపులి. —విల్లు-ఇంద్రధనుస్సు.
మువ్వీసము-తె. మూఁడువీసములు.
మువ్వురు-చూ. ముగురు. [షితము.
ముషితము-స. (దొంగిలింపఁబడినది.) రూ. మూ
ముష్కము-స. 1. వృషణము. 2. మొత్తము.
ముష్కరుఁడు-స. కుటిలుఁడు.
ముష్టి-స. 1. కత్తిపిడి. 2. పిడికిలి. సమా. ముష్టింపచుఁడు-దరిద్రుఁడు. తె. 1. బిచ్చము. 2. ముసిఁడిచెట్టు.
ముసనాబు-హిం. అందలము ప్రక్కతెర.
ముసరు-తె. కమ్ము, కవియు.
ముసలము-స. రోఁకలి. రూ. ముషలము.
ముసలి-తె. వృద్ధుఁడు. స. బలరాముఁడు. (వ్యు.
ముసి-తె. బొంకు. [ముసలముగలవాఁడు.)
ముసించు-తె. చెడు.
ముసిఁడి-తె. ముష్టిచెట్టు.
ముసిముసినవ్వు-తె. చిఱునవ్వు. [ముద్గరము)
ముసుండి-స. కొయ్యగుదియ. (ఇనుప గుదియ
ముసుఁగు-స. కప్పడు. చూ. ముసుఁగుడు, ముసువు.
ముసురు-తె. విడువనివాన. క్రి. —కొను-, —కవియు-క్రమ్ము. సమా. —మూతి-కోపవికారము
ముస్త-స. తుంగ. [గల మొగము.
ముస్తీదు-హిం. సిద్ధము; రూ. ముస్తీబు, ముస్తాబు.
ముస్తె-వి. (ముస్త) 1. తుంగ. 2. తుంగగడ్డ. రూ. ముస్తియ.
ముహుః-స. మాటికి. (అమ్రే. ముహుర్ముహుః)
ముహూర్తము-స. 1. పంద్రెండు క్షణములకాలము. 2. రెండుగడియలకాలము. (వాడుకలో శుభలగ్నము) (వి. మూరుతము, మూర్తము)
మూర్ఖయతి-(మిశ్ర) ముడులుపెట్టుయతి, నారదుఁడు.

మూ

మూఁక-తె. 1. సమూహము. 2. సేన. సమా. —విప్పు-చెదర్చునది.
మూఁకుడు-తె. (మూఁత+కుడుక) 1. కుండమీఁదమూసెడు తట్టవంటి మట్టిపాత్ర. 2. మట్టి కంచము. 3. మూఁకు.
మూఁగ-తె. 1. దోమ. 2. వి. (మూకుఁడు) నోరులేనివాఁడు, మూఁగవాఁడు. రూ. మూత.
మూఁగు-తె. కవియు. కృ. మూఁక. సమా. మూఁగతీఁట-దట్టముగా పేలినఎక్కువదురదగలతీఁట.
మూఁడు-తె. 1. కలుగు. 2. ముగియు. 3. రెండునొకటి. రూ. మూడు.
మూఁత-తె. 1. మూయుట. 2. మూయఁదగినది.
మూఁపు-తె. భుజశిరస్సు, అంసము.
మూఁపురము-తె. ఎద్దుభుజశిఖరము, కకుదము.
మూకుఁడు-స. 1. మూఁగవాఁడు. రూ. మూకు.
మూగురు-చూ. ముగురు. [2. ఒకఅసురుఁడు.
మూగేలు-తె. చుంచు. [మూరుకొను.
మూచూచు-తె. (మూదు+చూచు) వాసనచూచు,
మూట-తె. ముడియ.
మూటము-చూ. ముటము.
మూడమంచు-తె. దట్టమైనమంచు, హిమాని.
మూడి-తె. గుదము. రూ. ముడ్డి.
మూడు-చూ. మూఁడు.
మూఢుఁడు-స. తెలివిలేనివాఁడు.
మూతము-స. 1. రాజులు చేతిక్రింద నుంచుకొనుతలగడ. 2. కట్టఁబడినది. [వి. (మూర్తి) రూపము.
మూతి-తె. 1. నోటిపైభాగము. 2. ముఖము. 3.
మూత్రము-స. కాలుపుడి. క్రి. మూత్రించు. సమా. మూత్రకృచ్ఛ్రము-అధికముగామూత్రమువచ్చురోగము.
మూత్రితుఁడు-స. మూత్రమువిడిచినవాఁడు. [గము.
మూదల-తె. (మూల+తల) నిరూపణము, తార్కాణ. క్రి. మూదలించు. కృ. మూదలిక.
మూదలించు-తె. 1. నిరూపించు. 2. ఎచ్చరించు.
మూన-తె. 1. వస్త్రగాలితముచేయఁగా రాలకనిలిచినది. 2. పొట్టుతోఁగూడిన పొల్లుగింజలు.
మూసు-తె. 1. వస్త్రగాలితముచేయు. 2. మూనపో

వఁజేయు. [మూఁత.
మూయు-తె. 1. మూఁతపెట్టు. 2. కప్పు. కృ.
మూర-తె. రెండుజేనలు. సమా. —కోక-బారచాఁపు. —కోల-గజముబద్ధ.
మూరిఁబోవు-తె. 1. అతిశయించు. 2. విజృంభించు. 3. వర్ధిల్లు. 4. సఫలమగు. 5. నశించు.
మూరుకొను-తె. ఆఘ్రాణించు. రూ. మూర్కొను.
మూరుతము-వి. ముహూర్తము. రూ. మూర్తము.
మూర్ఖుఁడు-స. తెలిసితెలియనివాఁడు. రూ. మూర్ఖు.
మూర్ఛ-స. స్మృతితప్పుట, సొమ్మ. క్రి. మూర్ఛిల్లు.
మూర్ఛన-స. సంగీతమందు క్రమముగా ఆరోహణావరోహణము.
మూర్ఛాలుఁడు-స. మూర్ఛారోగముకలవాఁడు.
మూర్ఛితుఁడు-స. 1. మూర్ఛిల్లినవాఁడు. 2. మూర్ఛాలుఁడు. [గలది.
మూర్తము-వి. చూ. మూరుతము. స. స్వరూపము
మూర్తి-స. 1. శరీరము. 2. ప్రతిమ. క్రి. మూర్తీభవించు-రూపొందు.
మూర్ధము-స. తల. సమా. మూర్ధాభిషిక్తుఁడు-రాజు.
మూల-తె. 1. విదిక్కు. 2. గొంది. సమా. —దుంప-మొదటికారణము. —మట్టము-కోణముసరిచూచు మూఁడుమూలలచట్టము. —ముట్టు-ఆమూలము. —బాయి-వజ్రమణి. రూ. మూలబా. —ఱేఁడు-నిర్ృతి, కోణపుఁడు.
మూలగ-తె. నెనడు, మజ్జ.
మూలము-స. 1. వేరు. 2. ఊఁడ. 3. మొదలు.
మూలిక-స. మందాకు, మందువేరు.
మూలుగు-తె. 1. నొప్పిచే ఊఁమ్మనిధ్వనించు. 2. కూయు. 3. కృ. మూలుగుట.
మూల్యము-స. 1. వెల. 2. జీతము.
మూవ-తె. 1. మువ్వ. 2. వి. మూఁగ.
మూవురు-చూ. ముగురు.
మూష-స. మూస.
మూషకము-స. 1. ఎలుక. 2, పందికొక్కు. రూ. మూషికము. (వ్యు. వస్తువుల దొంగిలించునది.) సమా. మూషకవాహనుఁడు-వినాయకుఁడు.
మూషితము-చూ. ముషితము. [కరువు.
మూస-వి. (మూష) బంగారులోనగువానికరఁగు
మూసిక-తె. మంగళసూత్రమందు తాలిబొట్టున కీవలావల కూర్చికట్టుకొను నానుక్రోవి.

మృ

మృగణ-స. వెదకుట. రూ. మార్గణము.
మృగము-స. 1. పశువు. 2. జింక. 3. అడవియందు తిరిగెడి ఏనుఁగు. సమా. మృగతృష్ణ-ఎండచే దూరమున నీటివలె నగపడునది, మరీచిక. —దంశకము-1. కుక్క. 2. ఎలుఁగుబంటి. —ధూర్తకము-నక్క. —నాభి-కస్తూరి. —మదము. —పై—. —రాజు-సింహము. (ఇట్లు మృగేంద్రుఁడు మొ.) —రిపువు-సింహము. —శిర-ఐదవనక్షత్రము. రూ. మృగశీర్షము. మృగాంకుఁడు-చంద్రుఁడు, జింకతాలుపరి. మృగాజీవనము, —దనము-సివంగి.
మృగయ-స. 1. వేఁట. 2. వెదకుట. [బ్రహ్మ.
మృగయుఁడు-స. 1. వేఁటకాఁడు. 2. బోయ. 3.
మృగవ్యము-స. వేఁట.
మృగ్యము-స. వెదకఁదగినది.
మృడాని-స. పార్వతి,
మృడుఁడు-స. శివుఁడు. (స్త్రీ. మృడాని)
మృణాలము-స. 1. వట్టివేరు. 2. తామరతూఁడు.
మృతము-స. 1. మృతి. 2. యాచితవృత్తి. 3.
మృతి-స. చావు. [మృతినొందినది.
మృత్తిక-స. 1. మన్ను. 2. తొగరిమన్ను. రూ. మృత్తు.
మృత్యువు-స. 1. మరణము. 2. మరణాధిదేవత. సమా. మృత్యుంజయుఁడు-శివుఁడు, మిత్తిగొంగ.
మృత్స్న-స. 1. మంచిమన్ను. 2. తొగరిమన్ను. రూ. మృత్స.
మృధము-స. యుద్ధము. రూ. మృధము.
మృదంగము-స. 1. మద్దెల. 2. తప్పెట. 3. సద్దు.
మృదులము-స. మెత్తనిది.
మృదువు-స. 1. మెత్తనిది. 2. సోమరి.
మృద్వీక-స. ద్రాక్ష. రూ. మృద్విక.
మృష-స. అసత్యము. సమా. మృషావాది-కల్లరి.
మృష్టము-స. కడుగుట మున్నగువానిచే గరగరికైనది.

మె

మెంచ-వి. (మ్లేచ్ఛుఁడు) తురక. [మెండెము.
మెండియము-తె. చూపుడు వ్రేలి ఉంగరము. రూ.
మెండీఁడు-తె. చూపుడువ్రేలు.
మెండు-తె. *1.* ఆధిక్యము. *2.* అతిశయము. *3.* మిట్టు. క్రి. మెండుకొను-*1.* అతిశయించు.*2.* విజృంభించు. *3.* నిండుకొను. మెండొడ్డు-ఎదిరించు.
మెంతులు-వి. (మేంథి) ఒక సంబారుదినుసు.
మెకము-వి. (మృగము) *1.*నాలుగుకాళ్లజంతువు. *2.* జింక. రూ. మెగము. సమా. మెకపుటాము-మృగమదము,కస్తూరి. మెకములతిండి-సివంగి, మృగాదనము.—ఱేఁడు-సింహము,మృగరాజు.
మెకమెకపడు-తె. ఉద్ధతినొందు. కృ. మెకమెక [పాటు.
మెక్కు-తె. తిను.
మెచ్చు-తె. *1.* శ్లాఘించు. *2.* లక్ష్యపెట్టు. కృ.*3.* శ్లాఘన. *4.* బహుమానము. *5.* ప్రీతి. కృ. మెప్పు, మెచ్చు. సమా. —లచెట్టు-కల్పకము. —లాఁడి-మెచ్చుకొనఁదగిన ఆఁడుది. (పుం. మెచ్చులాఁడు.)
మెటిక-తె. సోపానము. రూ. మెట్టు, మెట్టిక.
మెట్ట-తె. *1.* నీటియాధారములేనిచేను. *2.* మెరక నేల. *3.* పాదము. సమా. —వాలుపిట్ట-కోడి, చరణాయుధము.
మెట్టు-తె. *1.* త్రొక్కు. *2.* కృ. త్రొక్కుడు.*3.* సోపానము. *4.* కొండ. *5.* సుంకముతీయు ఘట్టము. *6.* పులిసినమజ్జిగ. *7.* మొత్తము.బ. *8.* చెప్పులు. *9.* వీణసరకట్లు. సమా. మెట్టినిల్లు.(ఆఁడుదాని)అత్తగారియిల్లు.మెట్టుఁబ్రాలు-[తలఁబ్రాలు.
మెట్టె-చూ. మట్టె.
మెడ-తె. కంఠము. రూ. మెడకాయ. సమా. —మాల-బంగరుహారము, [మడివేలు.
మెడవాలు-తె. చాకలి, చాకలిది. రూ. మడివాలు,
మెడిదము-తె. ధ్వని.
మెడుద-తె. పులిసినమజ్జిగ.
మెణకరి-తె. బ్రహ్మచారి.
మెణత-తె. మెల్లె.

మెతక-వి. మృదువైనది. రూ. మెతుపు, మెదువు.
మెతుకు-తె. అన్నపుకణము. రూ. మెదుకు.
మెత్త-వి. (మృదువు) *1.* పఱుపు. *2.* మృదువైనది. క్రి. —ఁబడు, —ఁబాఱు, మెత్తగిల్లు-*1.* మృదువగు. *2.* అణఁగు. కృ. మెత్తఁబాటు-*1.* మృదుత్వము. *2.* ఆలస్యము.
మెత్తదము-తె. మెత్తుట. [శాంతి. *3.* తిన్నగా.
మెత్తన-వి. (మృదుత్వము) *1.* మార్దవము. *2.*
మెత్తు-తె. *1.* మన్నులోనగువానిదళముగాపూయు. *2.* అంటించు, అతికించు.*3.*కృ.మెత్తినపూఁత.
మెదడు-వి. (మేదస్సు) తలయందుండుక్రొవ్వు, మస్తిష్కము. [చు. కృ. మెదలిక.
మెదలు-తె. *1.* కొంచెముచలించు. *2.* సంచరించు
మెదించు-చూ. మెదుచు. రూ. మేదించు.
మెదుక-తె. పిసక. *2.* మందము, మందుఁడు.
మెదుకు-చూ. మెతుకు.
మెదుగు-తె. *1.* ధాన్యముపొట్టుపోవ నలఁగు. *2.* నలఁగు. ప్రే. మెదించు, మెదుచు, మెదుపు.
మెదుగుడు-తె. *1.* నలఁగుట. *2.* ప్రాఁతవస్త్రము.
మెదుచు-తె. *1.* మెదిగించు. *2.* కలుపు. రూ.
మెదుపు-చూ. మెతుక. [మెదించు, మేదించు.
మెనుపు-తె. (కవ్వముతో) ఎనుపు. [మెచ్చు.
మెప్పు-తె. *1.* శ్లాఘన. *2.* ప్రీతి. *3.* వరము.రూ.
మెయి-తె. *1.* కొన్నియెడల తృతీయా విభక్తియందువచ్చు ప్రత్యయము. *2.*దేహము. *3.*విధము. *4.* పార్శ్వము. *5.* వెంబడి. రూ. మయి, మై. సమా. —తాలుపు-ప్రాణి, దేహి. రూ. మయితాలుపు, మైతాలుపు. —పాలు-సగము. రూ. మయిపాలు, మైపాలు. —మఱపు-చూ. పారవశ్యము. రూ.మయిమఱపు, మైమఱపు.—మఱువు-కవచము. రూ. మయిమఱువు, మైమఱువు. —మెయి-అనాయాసము. రూ. మెయిమై, మయిమయి, మైమై.—వడి-చూ. మైవడి.క్రి. —కొను-*1.* నమ్మతించు. *2.* కలుగు. *3.* అనుకూలించు. *4.* అంగీకరించు. రూ. మయికొను, మైకొను. కృ. మెయికోలు, మయికోలు, మైకోలు. —మఱచు-పారవశ్యమొందు. రూ. మయిమఱచు, మైమఱచు. కృ. మెయిమఱపు.

మెరక-తె. మిట్టనేల.
మెఱచు-తె. తళుక్కునిప్రకాశించు. కృ. మెఱపు.
మెఱపు-తె. 1. తటిత్తు, మించు. 2. ప్రకాశము. సమా. —తీఁగ-తీఁగవంటి మెఱపు.
మెఱము-తె. 1. నాటినమల్లు మొ. ఇటునటు కదల్చు. రూ. మెఱుము. 2. పల్లటీ. [మెచ్చు.
మెఱమెచ్చు-తె. (మెచ్చు+మెచ్చు) మిక్కిలి
మెరమెర-తె. 1. మనోవ్యథ. 2. భేదము. క్రి. —పడు-1. సంశయపడు. 2. వ్యథచెందు. —లాడు-బాధపడు.
మెఱయు-తె. 1. ప్రకాశించు. 2. బయలుపడు. 3. బయలుపఱచు. కృ. మెఱవడి.
మెఱవడి-తె. 1. అతిశయము. 2. ఉద్రేకము. 3. ధైర్యము. 4. నేర్పు. 5. గౌరవము. 6. ఊరే
మెఱికలు-తె. పొట్టువీడియువీడనిధాన్యము. [గింపు.
మెఱియ-తె. గుండ్రాయి.
మెఱియఁడు-తె. చలింపనివాఁడు. (స్త్రీ. మెఱియత)
మెఱుఁగు-తె. 1. తళతళమనుకాంతి. 2. తటిత్తు. 3. నేయిమొ. వాని జిడ్డు. సమా. —ఁబోడి-1. మెఱపువలె మనోజ్ఞురాలగు ఆఁడుది. 2. ఆఁడుది. —డుఁబురువు-మిడుఁగుఱుఁబురువు. —రిక్క-1. పగడము. 2. కాంతిగలనక్షత్రము.
మెఱుకు-తె. పెఱుకు, ఉత్పాటించు. [కృ. మెఱపు.
మెఱుము-తె. 1. మెఱచు. 2. మెఱముపొడుచు. 3.
మెలఁకువ-తె. 1. మేలుకొనుట. 2. వర్తనము. 3. జాగ్రత్త. 4. జీవనము. 5. సంచారము.
మెలఁగు-తె. 1. వర్తించు. 2. జాగరూకతతో వర్తించు. 3. సంచరించు. 4. జరగు. కృ. మెలఁకువ. ప్రే. మెలఁచు.
మెలఁత-తె. ఆఁడుది. రూ. మెలఁతుక, మెల్త, మెల్తుక.
మెలకు-తె. జ్వలించు.
మెలపు-తె. 1. మెలయఁజేయు. 2. జాగరూకత. 3. మెత్తఁబాటు. 4. భ్రమణము. రూ. మెల్పు.
మెలయు-తె. 1. వర్తించు. 2. జాగరూకతతో వర్తించు. 3. పెనఁగు.
మెలి-తె. పెన. రూ. మెలిక, మెలుసు. క్రి. —గొను-పెనఁగొను. —పడు. —పై—వెట్టు-పెనవేయు.
మెలియు-తె. పెనఁగు. రూ. మెలయు. కృ. మెలి.
మెలుసు-చూ. మెలి. [మెలిక, మెలుసు. ప్రే. మెలుచు.
మెల్ల-తె. 1. ఒఱగినది. (చూపు.) 2. తిన్నగా.
మెల్లె-తె. చివక.
మెసఁగు-తె. తిను. రూ. మెసవు.

మే

మే-తె. చూ. మెయి. క్రి. మేకొను-1. సమ్మతించు. 2. పూను. 3. పొందు. రూ. మైకొను. కృ. మేకోలు, మైకోలు. సమా. మేతాలుపు-శరీరి. మే పుట్టువు-1. కూఁతురు. 2. కొడుకు. —మఱువు-చూ. మెయిమఱువు. —మెయి-అనాయాసము. చూ. మెయి
మేండము-స. పొట్టేలు. [మెయి.
మేండ్రించు-తె. భేదించు.
మేంథి-స. మెంతి.
మేఁక-వి. (మేకము) ఛాగము, ఛాగి. సమా. —తిండి-తోఁడేలు. —పోతు-ఛాగము. —రాసి-మేషరాశి. —సొరము-గాంధారస్వరము.
మేఁగు-తె. 1. పూయు. 2. ఆవరించు. 3. నాను. రూ. మ్రేఁగు, మేవు, మ్రేవు.
మేఁడి-తె. నాఁగటిదుంపకు వెనుక నిలువుగాచేర్చిన కొయ్య. సమా. —కోరు-సేద్యముచేయువానికిచ్చుభాగము, మేఁడిపాలు. —చీల-మేఁడి ఊఁడిరాకుండునట్లువేయుచీల. —తోఁక-దున్నెడువారు పట్టుకొనుట కమర్చిన మేఁడిపిడి. —పాలు-మేఁడికోరు. —సోగ-మేఁడితోఁక.
మేఁత-తె. పశ్వాదుల ఆహారము. సమా. మేఁతరి-1. కొందఱు శిల్పులలోముఖ్యుఁడు. క్రి. మేఁ
మేకము-స. మేఁక. [తాడు-మేఁతమేయు.
మేకు-హిం. చీల.
మేఖల-స. 1. స్త్రీల ఎనిమిదిపేటల మొలనూలు, 2. కొండనడుము. సమా. —కన్యక-నర్మదానది.
మేగలి-తె. పూనిక.
మేఘము-తె. మబ్బు. (వి. మొగులు.) సమా. మేఘద్వారము-ఆకాశము, మొగులుదారి. —నాదము-ఉఱుము, —పుష్పము-1. నీళ్లు. 2. తూరః —వాహనుఁడు-ఇంద్రుఁడు, మబ్బురౌతు.

మేచకము-స. 1. చీఁకటి. 2. నెమలిపురికన్ను. [3. నలుపు.
మేజా-హిం. బల్ల.
మేజోడు-తె. పాదరక్షలకులోపలవేయు వస్త్రకత [చము.
మేట-తె. ఎక్కుడి,
మేటి-తె. 1. అధిపుఁడు. 2. కసవువామి. 3. శ్రేష్ఠము. సమా. మేటరి-(మేటి+అరి) శ్రేష్ఠుఁ [డు. క్రి. మేటిల్లు-అతిశయించు.
మేడ-తె. సౌధము.
మేదము-తె. యుద్ధము. క్రి. —పొడుచు-యుద్ధముచేయు. వి. (మేళనము) కూడిక.
మేడి-తె. అత్తిచెట్టు.
మేడుపడు-తె. అజ్ఞతనొందు. రూ. మేడ్పడు.
మేదకము-స. పెళ్లెము. [నివాఁడు.
మేదకుఁడు-తె. 1. కపటములేనివాఁడు. 2. మెత్త
మేదర-తె. వెదురుచాఁపలు మొ. అల్లిజీవించు ఒక జాతి. (పుం. మేదరి. స్త్రీ. మేదరసాని.)
మేదస్సు-స. మెదడు.
మేదావి-తె. ఔపాసనాగ్ని మసి.
మేదించు-చూ. మెదించు.
మేదిని-స. భూమి. (వ్యు. బలముగలది.)
మేదురము-స. చక్కనై నునుపైనది.
మేధ-స. ధారణాశక్తిగలబుద్ధి.
మేధము-స. యజ్ఞము.
మేధావి-స. 1. చిలుక. 2. మేధగలవాఁడు.
మేధి-స. పసులఁగట్టు గుంజ.
మేధ్యము-స. పవిత్రము.
మేన-తె. మేనిసంబంధము. సమా. —కోడలు-తోడఁబుట్టినదానికూఁతురు. —బావ-తనకంటె పెద్దవాఁడైన మేనత్తమేనమామలకొడుకు. —మఱఁదలు-తనకంటె చిన్నదైన మేనత్త మేనమామలకూఁతురు. (పుం. మేనమఱఁది.) —మామ-తల్లితోడఁబుట్టినవాఁడు. —యత్త--తండ్రితోడఁబుట్టినది. రూ. మేనత్త. —ఱికము-తోఁబుట్టుమేనత్తమేనమామల దేహసంబంధభావము. మేనల్లుఁడు-తోడఁబుట్టినదానికొడుకు. మేనవదిన-తనకంటెపెద్దదైన మేనత్త మేనమామలకూఁతురు. [భార్య. రూ. మేన.
మేనక-స. 1. ఒకదేవవేశ్య. 2. హిమవంతుని
మేని-తె. కాంతి.
మేను-తె. 1. శరీరము. 2. జన్మము. 3. పార్శ్వము. రూ. మే, మెయి, మయి, మై. సమా. —తాలుపు-శరీరి. రూ. మేతాలుపు, మైతాలుపు మొ.
మేపు-తె. 1. మేయఁజేయు. 2. పశుపక్ష్యాదుల ఆహారము. సమా. మేపరి-తినువాఁడు.
మేయు-తె. పశ్వాదులు మేఁతగొను. కృ. మేఁత.
మేర-వి. (మిర) 1. ఎల్ల. 2. మర్యాద. 3. క్రమము. 4. ఏర్పాటు.
మేరువు-తె. 1. సారువ. 2. శిఖరమునందుంచు మణి. 3, నాయకమణి. స. 1. హేమాద్రి. 2. ఉత్తరదక్షిణములందలి భూమికొన.
మేలము-తె. పరిహాసము. క్రి. మేలమాడు.
మేలిమి-తె. 1. గౌరవము. 2. అపరంజి.
మేలు-తె. 1. శుభము. 2. ఉపకారము. 3. పుణ్యము. 4. సుకృతము. 5. లాభము. 6. విశేషము. 7. వలపు. 8. శ్రేష్ఠము. 9. ఉపరి. 10. ప్రశంసార్థకము. సమా. మేలిల్లు-మేడ. మేలుకట్టు-1. ఉల్లెడ. 2. మెట్టు. —చేయి-1. హెచ్చు. 2. గెలుపుగలది. —బంతి-1. ఒరవడి వ్రాయ మాదిరికి మీఁదవ్రాసినవ్రాఁత. 2. శ్రేష్ఠము. —మచ్చు-చంద్రశాల. —రాసి-తూర్పెత్తినధాన్యపురాశి. —వాఁడు-1. వలపుకాఁడు. 2. ఉత్తముఁడు. క్రి. —కను-నిద్రఁదెలియు. రూ. మేల్కను, మేలుకొను. —కాంచు-పై.— --కొను-1. నిద్రఁదెలియు. 2. మోహించు. రూ. మేల్కొను. కృ. మేలుకోలు. —కొలుపు-1. నిద్రలేపు. 2. బి. మేలుకొనఁజేయుపాట. 3. నమస్కృతి.
మేవడి-తె. 1. నమ్రత. 2. ఉపాయము. 3. తగినది, ఉచితము. [మేషి.)
మేషము-స. 1. గొఱ్ఱెపోతు. 2. ఒకరాశి. (స్త్రీ.
మేహనము-స. 1. మగగుఱి. 2. మూత్రము.
మేహము-స. సుఖరోగము.
మేళనము-స. కూడుట. రూ. మేళకము. క్రి. మేళగించు-1. జతగూడు. 2. కలియు. 3. జతగూర్చు. 4. కలుపు. రూ. మేళవించు.
మేళము-తె. 1. నాదస్వరము మొదలగువాద్యముల జత. 2. వేశ్యలయాట. స. 1. కూడిక. 2.

రాగానుగుణముగ స్వరస్థానముల మెట్లు కుదుర్చుట. (ఇవి డెబ్బదిరెండు)

మై

మై-తె. చూ. మెయి. సమా. —తాలుపు-మేతాలుపు. —పూఁత-అంగరాగము. రూ. మయిపూఁత, మెయిపూఁత, మేపూఁత. —మై-చూ. మెయిమెయి. —మఱపు-మెయిమఱపు. —మఱువు-చూ. మెయిమఱువు. క్రి. —కొను-సమ్మతించు. కృ. మైకోలు, మయికోలు.

మైకము-తె. మత్తు. రూ. మయికము.

మైజాఱు-హిం. చెఱఁగు, రూ. మయిజాఱు.

మైత్రావరుణి-స. అగస్త్యుఁడు, (వ్యు. మిత్రావరుణులవలనఁగలిగినవాఁడు) [2. అనూరాధ,

మైత్రి-స. 1. మిత్రభావము, రూ. మైత్ర్యము.

మైథునము-స. మిథునకర్మము.

మైద-తె. 1. గోరంట, 2. మైకము. రూ. మయిద.

మైదానము-హిం. బయలుభూమి.

మైదు-తె. 1. మాయ. 2. మైకము. 3. చొక్కపొడి. 4. వశ్యౌషధము. రూ. మయిదు.

మైనము-తె. సిక్థకము. (తేనెతెట్టెనుండితీయువస్తువు) రూ. మయినము.

మైరేయము-స. చెఱకురసమునఁ జేసినకల్లు.

మైల-తె. 1. మాలిన్యము. 2. అశుచిత్వము. 3. మలినవస్త్రము. 4. చీఁకటి. రూ. మయిల. సమా. —క్రోవి-మురళి. మైలారు-ఒకక్షుద్రదేవత. మైలావు-పొగచాయగల ఆవు.

మైలుతుత్తము-వి. మయూరతుత్థము, ఒక నీలపు మందువస్తువు. రూ. మయిలుతుత్తము.

మైవడి-తె. 1. సమ్మతి. 2. అనుకూల్యము. 3. విధము. 4. సౌమ్యత. రూ. మయివడి.

మొ

మొంచె-తె. బాలికలాడుకొను చిన్నచేట. రూ. మొరిఁటె.

మొండి-తె. 1. చేతులుకాళ్లు తెగినది,—వాఁడు. 2. మూర్ఖుఁడు, మూర్ఖురాలు. 3. మొక్కపోయినది. రూ. మొండు. సమా. మొండరి-మొండితనముగలవాఁడు. మొండికత్తె- —పై.— —పట్టు-మూర్ఖపుపట్టు.

మొండెము-వి. (ముండము) తలతెగిన శరీరము, కబంధము. రూ. మొండియము. సమా. మొండెపుగాము-రాహువు. —రక్కసుఁడు - కబంధుఁడు.

మొకమాలు-హిం. ఒకమేలుదినుసుపట్టు.

మొకము-వి. ముఖము. రూ. మొగము, మోము. సమా. మొక్కట్టు. (మొకము+కట్టు) ముఖవైఖరి. [రూ. మొక్కరము.

మొకరము-తె. 1. స్తంభము. 2. గదెమ్రాను.

మొకరి-వి. (ముఖరము) 1. మ్రోఁగునది. 2. అసంబద్ధవచనములాడునది.

మొక్క-తె. 1. మొలక. రూ. మోక. 2. చిన్నచెట్టు. 3. న్యూనత. రూ. మొఱక. వి. (మోఘము.) 1. వ్యర్థము. 2. మొనమడఁగినది. సమా. —జొన్న-మక్కాదేశమునుండివచ్చిన ఒకతెగజొన్న, మక్కాజొన్న. మొక్కఁడు-బలిసినవాఁడు. —మామిడి - ముంతమామిడి. క్రి. —చెడు-అవమానపడు. —పోవు-1. మొనమడఁగు. 2. భంగపడు. [మొక్కడీఁడు.

మొక్కడి-తె. చిన్నకొమ్ములుగలయేనుఁగు. రూ.

మొకరము-చూ. మొక్కరము.

మొక్కలము-తె. 1. ముష్కరత్వము. 2. శౌర్యము. 3. ధైర్యము. 4. ఉత్సాహము. 5. బ. ముష్కరవచనము. 6. అప్రతిహతము. రూ. మొగ్గలము. క్రి. మొక్కలించు. కృ. మొక్కలింపు.

మొక్కలి-తె. (మొక్కలము+ఇ) 1. ముష్కరుఁడు. 2. శూరుఁడు. రూ. మొక్కలికాఁడు, మొక్కలీఁడు, మొక్కలుఁడు.

మొక్కు-తె. 1. దడంముపెట్టు. 2. ముడుఁగు. 3. కృ. దండము. రూ. మ్రొక్కు. సమా. —బడి-దేవతాప్రార్థన. రూ. మ్రొక్కుబడి.

మొగ-వి. (ముకుళము) 1. మొగ్గ. రూ. మొగడ, (ముఖము) అప్రాణివస్తుముఖము. 2. ద్వారము. 3. మొదలు. సమా. —చాటు-వెగటు. —దల-1. ఎదురు. 2. ముందటిభాగము. —పాళము-ఇల్లులోనగువాని ముందటిభాగము. రూ.

మొగవాళము. —పిఱికి-(మొగము+పిఱికి) తాఁబేలు. —పు (మొగ+పూస) హారాదుల ముఖభాగము. —డు-(మొగ+కూడు) ఇంటి నడికొప్పు. —వడము-ఏనుఁగుమీఁద కప్పెడు కంబళము. క్రి.—కట్టు-మ్రోగు.—కొను-అభిముఖమగు. —తప్పు-విముఖమగు.—తిరుగు. —పై——పడు-చూచు. [గుడు-ముకుళించు.

మొగడ-వి. చూ. మొగ. క్రి. మొగడించు, మొ

మొగము-చూ. మొకము. సమా. మొగముట్టు-అశ్వముఖాలంకారము. —వీణ-ముఖవీణ. —సరి.—పై—సాల-1. నగరితలవాకిటిచావడి. 2. పంచ. రూ. మొగసల, మోసల, మోసాల. (ప్ర. ముఖశాల.) క్రి. మొగమిచ్చు-సుముఖుఁడగు. మొగమోడు-1. దాక్షిణ్యపడు. 2. సంకోచించు. కృ. మొగమోట, మొగమోటము.

మొగరంబము-తె. తుమ్మెద.

మొగరము-తె. వ్యూహము. రూ. మొగ్గరము, మోహరము, క్రి. మొగరించు-1. వ్యూహముపన్ను. 2. ఆక్రమించు. రూ. మోహరించు.

మొగలి-తె. కేతకి. సమా. —పనస-అనాస. —ఱేకు-1. స్త్రీశిరోభూషణము. 2. కంఠనఖక్షతము. —వాకిలి-1. తలవాకిలి. 2. హజారము. మొగలేఱు-సువర్ణముఖి. [ము. 3. విధము.

మొగి-తె. 1. పూనిక. రూ. ఒగి. 2. మొత్త

మొగియు-తె. 1. పూను. 2. కవియు.

మొగుడు-వి. ముకుళించు. ముడుఁగు. రూ. మొవుడు. ప్రే. మొగుడుచు. మొగుచు. సమా.—దామర-ముడుఁగుదామర.

మొగులు-తె. మేఘము. రూ. మొగిలు, మొయిలు. సమా. —దారి-ఆకసము, మేఘమార్గము.

మొగ్గ-వి. (ముకుళము) 1. విరియనిపూవు. రూ. మొగ, మొగడ. 2. శిరముపాదములతోఁ జేర విల్లువలె వెలికిలవంగుట. క్రి. —వాలు-శిరము పాదముతోఁ జేర వెలికిలవంగు. రూ. మొగ్గవేయు. —విచ్చు-1. వికసించు. 2. యథాయథ [లగు.

మొగ్గరము-చూ. మొగరము.

మొగ్గలము-చూ. మొక్కలము.

మొగ్గు-చూ. మ్రొగ్గు.

మొటిక-తె. 1. మొలక. 2. తునుక. 3. మొట్టు. రూ. మొట్టిక, మోటిక. [గుల్ల.

మొటిమ-తె. ప్రాయమునందు మొగమున లేచుచిన్న

మొట్టికాయ-తె. తలపై పిడికిలిప్రేళ్లనడిమి కొనలతో కొట్టుట, మొట్టు.

మొట్టు-తె. 1. మొట్టికాయవైచు. 2. కృ. మొట్టికాయవైచుట. సమా. మొట్లమారి-మొట్లుతినువాఁడు, మొద్దు. [అంతకము, అంతు.

మొత్తము-తె. 1. సమూహము. 2. తఱచు. 3.

మొత్తు-తె. 1. కొట్టు. 2. నఱకు. 3. కృ. దెబ్బ. క్రి. మొత్తులాడు-కొట్లాడు. మొత్తువడు-కొట్టువడు.

మొదలు-తె. 1. ఆది. 2. పూర్వము. 3. మూలము. 4. మూలధనము. సమా. మొదటివేల్పు. బ్రహ్మ, సురజ్యేష్ఠుఁడు. క్రి. మొదలుకొను. —పెట్టు-1. పూను. 2. ప్రారంభించు.

మొదవు-తె. పాఁడియావు.

మొదుక-తె. 1. కఱకు. 2. దట్టము.

మొద్దు-తె. 1. కొమ్మలునఱికినమ్రాను, మోదు. 2. మూఢుఁడు. రూ. మొద్దఁడు. 3. లావు. 4. వాఁడిలేమి. క్రి. —వోవు-వాఁడిలేనిదగు.

మొన-తె. 1. కొన. 2. ముందు. 3. వ్యూహము. 4. సైన్యము. సమా. —కట్టు-1. ఉత్సాహము. 2. ఉత్సహించు. —కాఁడు-1. సేనాపతి. 2. శూరుఁడు. 3. ముఖ్యుఁడు. —గాలు-అస్కంధితము. —కొను-మొనయు.—దప్పు-విముఖ

మొనపు-తె. 1. పూనఁజేయు. 2. పూనిక. [మగు.

మొనయు-తె. 1. పూను. 2. కలుగు. ప్రే. కృ.

మొనరు-తె. ఒప్పు. [మొనపు.

మొన్న-తె. (మొదలు+నాఁడు) కడచినదినమునకు ముందుదినము. [ములు.

మొప్పలు-తె. చేఁపమెడకిరుప్రక్కలనుండుద్వార

మొప్పె-తె. 1. మూర్ఖుఁడు. 2. కఱకు. రూ. మొ

మొఱ-తె. ఆర్తధ్వని. రూ. మొఱ్ఱ. [ప్పియ.

మొఱఁగు-తె. 1. పొంచు. 2. వంచించు. కృ. 3. వంచన. 4. వంచకుఁడు.

మొఱక-తె. న్యూనత. రూ. మొక్క.

మొఱకదము-తె. దౌష్ట్యము.

మొఱకు-వి. (మూర్ఖ) మూర్ఖుఁడు. రూ. మొఱ

కుఁడు, మోఱకు, మోఱకుఁడు.
మొరటు-చూ. మోటు.
మొరడు-తె. స్థాణువు. రూ. మ్రోడు, మోడు.
మొరపము-తె. మ్రోఁత. రూ. మొరయిక.
మొరము-తె. సన్ననిగులకగలమన్ను. రూ. మొరుమ్ము.
మొరయు-తె. శబ్దించు. రూ. మ్రోఁగు, మ్రోయు.
కృ. మొరపము. మొరయిక.
మొఱవ-తె. మొక్క. మొనమడఁగినది.
మొఱసదము-తె. ఉడుపసుక్క.
మొరసు-తె. 1. మొరము. 2. మోటు.
మొఱీ-తె. అంగన్యూనత, రూ. మొఱ్ఱీ, మొఱికి.
మొరిఁటె-చూ. మొంటె.
మొఱుఁగు-తె. 1. కుక్కకూయు. 2. కూయు.
కృ. 3. కుక్కకూఁత. 4. కూఁత. రూ. మొఱువు.
మొఱుఁగుడు-తె. కుక్కకూఁత.
మొఱ్ఱ-చూ. మొఱ.
మొఱ్ఱీ-చూ. మొఱీ.
మొల-తె. 1. కటిప్రదేశము, నడుము. 2. చీల. 3. త్రాసుముల్లు. సమా. —కట్టు-1. మొలనూలు. 2. కట్టుకోక. —కత్తి-బాఁకు. —త్రాడు-పురుషునికటిసూత్రము.—త్రాసు-మొలగల త్రాసు, ముల్లుత్రాసు. —నూలు-ఆఁడువారు అలంకారార్థము ధరించు కటిసూత్రము.
మొలక-తె. 1. అంకురము. 2. అంకురిత బీజము. రూ. మోక. 3. వ్రణమునందు పెరుఁగు దుర్మాంసము. 4. లేఁత. రూ. మొల్క. సమా. —చందురుఁడు-లేనెల. —నవ్వు-లేనవ్వు.—బంగారు-పుట్టలలో పురుగులవలనకలుగు బంగారు. క్రి.—కట్టు-మొలకవచ్చునట్లు విత్తనముల తడిపి మూటకట్టు. మొలకెత్తు-మొలచు. మొల వేయు-నాటు.
మొలచు-తె. అంకురించు, మొలకెత్తు. రూ. మొలతెంచు. (మొలచు + తెంచు) కృ. మొలక, మొలవ.
మొలాము-హిం. 1. బంగారులోనగువానిపూఁత. 2. పుంటికిపూయుమందు. రూ. ములాము, మోలము.
మొల్లమి-తె. సాంద్రము. రూ. మొల్లము. [మోళము.
మొల్లము-తె. 1. తఱచు. 2. అధికము. 3. ధనము.
మొవ్వు-తె. తాటిలోనగువానియందుపుట్టు ముదుఁత వీడని లేఁతఆకుమొలక. రూ. మొవ్వ. మోవు.
మొవుడు-చూ. మొగుడు.
మొసలి-తె. నక్రము, మకరము. సమా. —తోరణము-మకరతోరణము. —రాసి-మకరరాశి. —వాపోఁగులు-మకరకుండలములు.—వాయి-మొసలినోరుగల కత్తిపిడికొన. రూ. మొసలి-
మొహదా-తె. అడ్డకత్తి. [కాటు.
మొహరీ-హిం. ముప్పదిచిన్నములఎత్తు బంగారు
మొహరు-హిం. ముద్ర. [నాణెము.

మో

మోఁకటించు-తె. మోఁకాళ్ల నేలకాన ముందఱి కొఱగు. రూ. మోఁకటిల్లఁబడు. మోఁకఱిల్లు. మోఁకారించు. కృ. మోఁకఱింత.
మోఁకాలు-తె. (మోఁద + కాలు) జానువు.
మోఁచేయి-తె. (మోఁద + చేయి) కూర్పరము. రూ. మోఁచెయి. సమా. మోఁచేతిమడుపుటిల్లు-
మోఁత-తె. బరువు. [రెండిండ్లుకలిపికట్టినకట్టడము.
మోఁద-తె. మోఁదుచేకట్టిన నెత్తురుగడ్డ. క్రి. మోఁ
మోఁదు-తె. 1. కొట్టు. 2. కృ. దెబ్బ. [దకట్టు.
మోక-చూ. మొలక, మొక్క.
మోకు-తె. లావుత్రాడు, వరాటము.
మోక్షము-తె. 1. కైవల్యము. 2. విడుపు.
మోఘము-స. 1. వ్యర్థము. 2. దీనము.
మోఘీకృతము-స. వ్యర్థముగాచేయఁబడినది.
మోచ-స. 1. అరఁటి. 2. బూరుగు.
మోచక-స. ముచ్చె. రూ. మోచని.
మోచకము-స. 1. అరఁటి. 2. మునగ. 3. విడు
మోచనము-స. విడుపు. [చునది. 4. విసరునది.
మోచితము-స. విడిపింపఁబడినది.
మోచు-తె. 1. అను. 2. వహించు. 3. మొదలు
మోజు-హిం. అభిలాష. [కొను. కృ. మోపు.
మోట-తె. 1. కపిలె. 2. మొద్దు. సమా.—కత్తి-
మోటబరి-తె. బరువుమోసెడియెద్దు. [మచ్చుకత్తి.
మోటించు-తె. ఆనికగా నిలుపు.
మోటిక-చూ. మొటిక.
మోటు-తె. 1. మోఁదు. 2. తట్టువగుఱ్ఱము. 3. పందికెదుట మనుష్యాకారముగా నిలిపిన కపట

లక్ష్యము. 4. మూర్ఖుఁడు, మొండి. సమా. —పట్టు-మొండిపట్టు.
మోట్టాయితము-స. ప్రియునికథాదులందు మనసు తగిలియుండుటను తెలియఁజేయు చెవిఁగోఁకికొనుట మొదలగు స్త్రీల శృంగారచేష్ట.
మోడము-తె. మేఘావరణము.
మోడి-తె. 1. గణికాదులు మొగ్గవాలి కాలికి సమీపమందుంచినవస్తువునెత్తుట. 2. మాంత్రికు లుంచినవస్తువు నట్టివారు ఎత్తువేడుక. 3. బింకము.
మోడు-తె. స్థాణువు. రూ. మొరడు. [మ్రోడు. క్రి. —పడు-1. మోడగు. 2. మొక్కఁయగు. 3. ఖండితమగు. రూ. మోడ్పడు.
మోడుచు-తె. మొగుడుచు. రూ. మోడ్చు. కృ.
మోద-తె. తమలపాకులకట్ట. [మోడ్పు. మోడుపు.
మోదకము-స. కుడుము.
మోదమానము-స. సంతోషించుచున్నది.
మోదము-స. సంతోషము. రూ. ముదము. క్రి. మోదించు, మోదిల్లు.
మోదుగు-తె. కింశుకవృక్షము. రూ. మోదువు.
మోపి-తె. విధవ.
మోపిక-తె. భారము.
మోపు-తె 1. మోయఁజేయు. 2. ఆనించు. 3. ఆరోపించు. 4. గడ్డిలోనగువానిపెద్దకట్ట. 5. భారము. 6. వింటినారి. 7. అధికము. సమా. మోపరి-మోయువాఁడు. మోపాది-అపాయము. మోపుకాఁడు-మోచువాఁడు. —దల-1. ఆరోపణము. 2. భారము. క్రి. మోపిడు, మోపెట్టు-విల్లెక్కిడు.
మోము-చూ. మొకము. సమా. —ముట్టు-మొగముట్టు. క్రి. మోమోడు-మొగమోడు. కృ. మోమోట, మోమోటము. [మోపి.
మోయు-తె. (భారము) వహించు. కృ. మోఁత,
మోర-తె. 1. పశ్వాదులదీర్ఘముఖము. 2. (నిందయందు) మనుష్యముఖము. సమా. —త్రోపు-పరాఙ్ముఖత్వము. క్రి. మోరటిల్లు-మోముమీఁదికెత్తు.
మోరపాక-చూ. ఓరపాక.
మోరు-తె. 1. పర్వతశిఖరము. 2. మజ్జిగ.
మోఱకము-వి. మూర్ఖము.
మోఱకు, మోఱకుఁడు-చూ. మొఱకు.
మోలము-చూ. ములామ. మోళము.
మోవి-తె. పెదవి.
మోవు-చూ. మొవు.
మోష-స. దొంగతనము, చౌర్యము.
మోషకుఁడు-స. దొంగ.
మోస-వి. (మోష) 1. దొంగతనము. 2. ప్రమాదము. 3. వంచన. రూ. మోసము. సమా. —గాఁడు-వంచకుఁడు. క్రి. —పోవు-1. ప్రమాదపడు. 2. వంచింపఁబడు.
మోసల, మోసాల-చూ. మొగసాల.
మోసు-తె. 1. మోవు. 2. మొలక.
మోహనము-స. మూర్ఛ. [లవు. క్రి. మోహించు.
మోహము-స. 1. అజ్ఞానము. 2. మూర్ఛ. 3. వ
మోహరము-చూ. మొగరము. క్రి. మోహరించు-1. ఎదుర్కొను. 2. వ్యూహముపన్ను.
మోహితుఁడు-స. మోహమునొందినవాఁడు.
మోహిని-స. 1. ఒకస్త్రీదేవత. 2. ఒకపిశాచస్త్రీ.

మౌ

మౌంజి-స. ముంజదర్భ, మొలత్రాడు, ముంజి.
మౌక్తికము-స. ముత్తెము. (ఇదిపుట్టుచోట్లు: ఏనుఁగు కుంభస్థలము, మేఘము, పందికోఱ, శంఖము, చేఁపతల, పాముపడగ, ముత్తెపుచిప్ప, చెఱకు, బోలువెదురు.)
మౌఖరి-స. ముఖరత్వము. రూ. మౌఖర్యము.
మౌఢ్యము-స. మూఢత్వము.
మౌనము-స. మాటాడకుండుట.
మౌని-స. మౌనముగలవాఁడు, ముని.
మౌరజికుఁడు-స. మురజమువాయించువాఁడు, మా
మౌరి-తె. నాదస్వరము. రూ. మవురి. [ర్దంగికుఁడు.
మౌర్ఖ్యము-స. మూర్ఖత్వము.
మౌర్వి-స. అల్లెత్రాడు.
మౌలికము-స. మూలముగలది.
మౌల్యము-స. మూలబలము.
మౌష్కర్యము-స. ముష్కరత్వము. [ర్తుఁడు.
మౌహూర్తికుఁడు-స. జోస్యుఁడు. రూ. మౌహూ
మౌళి-స. 1. సిగ. 2. కొప్పు. 3. కిరీటము. 4

(ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుఁడు.

మ్ర

మ్రంగు-తె. క్రుంగు, వ్రాలు. రూ. మ్రంగఁబడు.
మ్రందిలి-తె. నొచ్చినది. [4. సోలు.
మ్రందు-తె. 1. చచ్చు. 2. చదియు. 3. నొచ్చు.
మ్రక్కు-చూ. మక్కు. [లించు.
మ్రగ్గు-తె. 1. చచ్చు. 2. నష్టమగు. 3. విహ్వ
మ్రదిమము-స. మృదుత్వము, మెత్తన.
మ్రబ్బు-చూ. మబ్బు.
మ్రాఁకు-తె. వృక్షము. చూ. మాఁకు. [కన్ను.
మ్రాఁగు-తె. సోలు. సమా. మ్రాఁగన్ను-సోలిన
మ్రాను-చూ. మాఁకు. సమా. మ్రానిపోటుపులుఁగు, మ్రానుగోయిల-వడ్రంగిపిట్ట, దార్వాఘాటము. మ్రానుద్రిమ్మరి, మ్రానుమనికి-కోఁతి, శాఖామృగను. రూ. మ్రాన్ద్రిమ్మరి, మ్రాన్మనికి. క్రి. —పడు-స్తంభించు. రూ. మ్రాన్పడు. కృ. మ్రానుపాటు, మ్రాన్పాటు. —పిల్లు-స్తంభించు.
మ్రాలు-తె. సోలు. రూ. మ్రాలుదెంచు. ప్రే. మ్రాలుచు, మ్రాల్చు. [గుడువడు-కబళితమగు.
మ్రింగు-తె. కబళించు. కృ. మ్రింగుడు. క్రి. మిం
మ్రుక్కు-తె. చెడిపోయినది (ధాన్యము)
మ్రుక్కుడి-తె. అల్పము.
మ్రుగ్గు-తె. ఇల్లలికినపిమ్మట లతాద్యాకారముగా చేయు అలంకరణము. రూ. ముగ్గు.
మ్రుచ్చిమి-తె. దొంగతనము. రూ. మ్రుచ్చిలి. క్రి. మ్రుచ్చిలించు, ముచ్చిలించు. సమా. మ్రుచ్చిలిపోటు - నిద్రించుచుండఁగా పైఁబడి చేయు యుద్ధము. [కృ. మ్రుచ్చిమి, మ్రుచ్చిలి.
మ్రుచ్చిలు-తె. 1. దొంగిలించు. 2. వంచించు.
మ్రుచ్చు-తె. 1. దొంగ. 2. అరఁటిపూవులోనుండు తెగనివస్తువు. రూ. ముచ్చు. సమా. —గోర-పెద్దదొంగ. —ప్రొద్దు-అర్ధరాత్రము.
మ్రేగు-తె. 1. పూయు. 2. ఆవరించు. రూ. మేగు, మేవు, మ్రేవు.
మ్రొక్కు-తె. 1. నమస్కరించు. 2. కృ. నమస్కారము. రూ. మొక్కు. సమా. మ్రొక్కుబడి-దేవతాప్రార్థన. రూ. మొక్కుబడి.
మ్రొక్కుడు-తె. నమస్కారము.
మ్రొగ్గు-తె. 1. మోఁకరిల్లు. 2. ఎక్కువ. రూ. మొగ్గు. క్రి. మ్రొగ్గఁబడు, మ్రొగ్గతిల్లఁబడు, మ్రొగ్గతిలఁబడు, మ్రొగ్గతిల్లు, మ్రొగ్గతిలు.
మ్రోఁగు-తె. శబ్దించు. రూ. మ్రోవు. కృ. మ్రోఁ
మ్రోఁత-తె. ధ్వని. [గుడు.
మ్రోఁడు-తె. 1. స్థాణువు. 2. మొక్క. రూ. మొరడు, మోడు. క్రి. —పడు-మొక్కపోవు.
మ్రోయు-తె. శబ్దించు, మ్రోఁగు. రూ. మొరయు.
మ్రోల-తె. ఎదురు. [కృ. మ్రోఁత.

మ్ల

మ్లానము-స. వాడినది. [నది.
మ్లిష్టము-స. 1. స్పష్టముకానిది (మాట) 2. వాడి
మ్లేచ్ఛుఁడు-స. 1. ఆచారహీనుఁడు. 2. పాపరతుఁడు. 3. తురక. సమా. మ్లేచ్ఛముఖము-రాగి, తామ్రము.

య

యంత-స. 1. సారథి. 2. మావటివాఁడు.
యంత్రణము-స. 1. బంధనము. 2. రక్షణము. 3. నియమనము. క్రి. యంత్రించు.
యంత్రము-స. 1. కష్టముతగ్గుటకై ఏర్పఱచిన సాధనము. 2. బీజాక్షరచక్రము. 3. తిరుగలి.
యంత్రితము-స. బద్ధము.
యక్షిణి-స. 1. గతించినవృత్తాంతములను దెలుపు ఒకవిద్య. 2. యక్షునిభార్య. 3. కుబేరునిభార్య.
యక్షుఁడు-స. 1. దేవతలలో నొకతెగ. 2. కుబేరుఁడు. సమా. యక్షకర్దమము-సుగంధద్రవ్యములు చేర్చిచేసిన కలపము. —ధూపము-సర్జరసము. —రాట్టు-కుబేరుఁడు. (ఇట్లు యక్షేశుఁ
యక్ష్మము-స. క్షయరోగము. [డు. మొ.)
యజనము-స. యజించుట. క్రి. యజించు-1. యజ్ఞముచేయు. 2. అర్చించు. చూ. యజియించు.
యజమానుఁడు-స. 1. యజ్ఞకర్త. 2. గృహస్థుఁడు.
యజుస్సు-స. ఒకవేదము.
యజ్ఞము-స. యాగము, వేలిమి. (వి. జన్నము) (పంచమహాయజ్ఞములు: బ్రహ్మయజ్ఞము, దేవయ

జ్ఞము, పితృయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్య
యజ్ఞము) సమా. యజ్ఞసూత్రము-జందెము.య
జ్ఞియము-యజ్ఞమునకుఁ దగినది. యజ్ఞోపవీత
ము-జందెము.
యజ్వ-స. విధ్యుక్తముగా యజ్ఞముచేసినవాఁడు.
యతనము-స.కడఁక.రూ.యత్నము.(వి.జతనము.)
యతి-స. *1*. పద్యవిశ్రమస్థానము. *2*. సన్న్యాసి.
యత్నము-స. కడఁక. క్రి. యత్నించు.
యథాక్రమము-స. క్రమము నతిక్రమింపక.
యథాజాతుఁడు-స. మూఢుఁడు.
యథాయథలు.స. చెల్లాచెదరు. [వేగులవాఁడు.
యథార్థము-స. సత్యము. సమా. యథార్థవర్ణుఁడు.
యథేచ్ఛము-స.ఇచ్చవచ్చినట్లు. (ఇట్లుయథేష్టము
ము.) [దబ్బాటుసాకిరి.
యదృచ్ఛ-స. —పై.—సమా.యదృచ్ఛాభిజ్ఞుఁడు.
యద్భవిష్యుఁడు-స. కాఁగలదికాకమానదని స్వప్ర
యత్నముచేయకుండువాఁడు.
యమకము-స. *1*. రెంటికంటె నెక్కువయక్క
రము లొక్కతీరునవచ్చు శబ్దాలంకారము. *2*.
యమళము.
యమము-స. *1*. యమళము. *2*. హింసాదులవలన
నుడుగుట. క్రి. యమించు-అణఁచు.
యమళము-స. జంట. (వి. అమడ,జమట.జంట)
యమళిక-స. ఒకచర్మవాద్యము. (వి. జమళిగ)
యమి-స. *1*. ముని. *2*. హంస.
యముఁడు-స. *1*. కాలుఁడు. *2*. శని. (వి. జముఁ
డు) సమా. యమకీటము-కుమ్మరపురుగు. —
ధాటి-జముదాడి. —ధారము-ఇరుప్రక్కలవాద
రగలకత్తి.
యమున-స. గంగలోచేరు ఒకనది.(వి.జమున) స
మా. యమునాభ్రాత-యముఁడు.
యయువు-స. *1*. అశ్వమేధయాగ దీక్షితునిచే వి
డువఁబడినగుఱ్ఱము.*2*.గుఱ్ఱము.
యవనిక-స. *1*. తెర. *2*. తెరచీర. రూ. జవనిక.
యవలు-స. 'బార్లి' అనెడు ధాన్యము.
యవాగువు-స. గంజి. (వి. జావ)
యవీయసి-స. చెల్లెలు. (పుం. యవీయసుఁడు)
యశస్వి-స. కీర్తిగలవాఁడు.
యశస్సు-స. కీర్తి. రూ. యశము. (వి.అసము.)
సమా. యశఃపటహము-ఢంక.యశఃకాముఁడు-
కీర్తినిగోరువాఁడు. రూ. యశస్కాముఁడు. య
శస్కరము-కీర్తినిగలిగించునది.
యష్ట-స. యజ్ఞకర్త. [బెక్కెపుకామ.
యష్టి-స. *1*. హారమందలిపేట. *2*. చేతికఱ్ఱ. *3*.
యష్టిక-స. నూఱుపేటలహారము.

యా, యి

యాగము-స. వేలిమి.
యాచకుఁడు-స. అడుగువాఁడు. రూ.యాచనకుఁడు.
యాచన-స. అడుగుట, రూ. యాచ్ఞ.క్రి.యాచించు.
యాచితము-స. ఎరవలి. [జ్ఞికుఁడు.
యాజకుఁడు-స. యజ్ఞమునడపువాఁడు. రూ. యా
యాజనము-స. యజింపఁజేయుట.
యాత-స. *1*. తోడికోడలు. *2*. పోవువాఁడు.
యాతన-స. తీవ్రవేదన, కాఱియ.
యాతము-స. పోయినది, గతము.
యాతుధానుఁడు-స. *1*. నిర్పతి. *2*. రాక్షసుఁడు.
యాతువు-స. *1*. రాక్షసుఁడు. *2*. బాటసారి. *3*.
యముఁడు. *4*. వాయువు. (వ్యు. వ్యథపెట్టు
వాఁడు.) [(వి. జాతర.)
యాత్ర-స. *1*. పోవుట.*2*.పుణ్యక్షేత్రములకేగుట.
యాదస్సు-స. *1*. క్రూరజలజంతువు, నీటిదయ్య
ము. *2*. నీరు. *3*. నది. సమా. యాదఃపతి-*1*.
సముద్రుఁడు. *2*. వరుణుఁడు. రూ. యాదసాం
పతి, యాదోనాథుఁడు.
యాదృచ్ఛికము-స. యదృచ్ఛగాఁ గలిగినది.
యాదృశము-స. ఎటువంటిది.
యానము-స. *1*. పోవుట. *2*. దండెత్తిపోవుట. *3*.
వాహనము, సమా. యానపాత్రము-పడవ.
యాపనము-స. కడపుట, కాలక్షేపము.
యాప్యము-స. *1*. యాపనముచేయఁదగినది. *2*.
నికృష్టమైనది. సమా. యాప్యయానము-పల్లకి.
యామము-స. *1*. (వి.) జాము. *2*. యమము.
యామి-స. *1*. కులస్త్రీ. *2*. తోడఁబుట్టినది.
యామికుఁడు-స. తలారి.
యామిని-స. రాత్రి. రూ. యామవతి.

యామ్య-స. దక్షిణదిక్కు.
యాయజూకుఁడు-స. పలుమాఱు యజ్ఞముచేయుస్వ [భావము కలవాఁడు.
యాయావరము-స. 1. ధాన్యయాచన. (వి. అయ వారము) 2. అశ్వమేధపుగుఱ్ఱము.
యాయి-స. పోవువాఁడు.
యావనాళము-స. జొన్న.
యాశోదేయుఁడు-స. యశోదకొడుకు.
యియక్షువు-స. యజింపనిచ్ఛగలవాఁడు.
యియాసువు-స. పోవనిచ్ఛగలవాఁడు.

యు, యూ, యొ, యో, యౌ

యుక్తము-స. 1. బార. 2. కూడుకొన్నది. 3. తగినది.
యుక్తి-స. 1. కూడిక. 2. న్యాయము. 3. ఉపా [యము.
యుగపత్-స. ఒక్కుమ్మడి.
యుగము-స. 1. కృతాది. (ఇవి నాలుగు: కృత, త్రేత, ద్వాపర, కలి.) 2. జత. 3. బార. 4. కాఁడి. సమా. యుగంధరము-నొగ. యుగాంతము-
యుగళము-స. జత. రూ. యుగళి. [ప్రళయము.
యుగ్మము-స. జత. [మోసెడియెద్దు.
యుగ్యము-స. 1. గజాదివాహనము. 2. కాఁడి
యుతము-స. 1. బార. 2. కూడుకొన్నది.
యుద్ధము-స. కయ్యము.
యువ-స. తొమ్మిదవసంవత్సరము.
యువతి-స. 1. పదియాఱునుండి ముప్పదియేండ్ల వఱకుఁగల వయస్సుగల ఆఁడుది. (పుం. యువుఁడు, యువకుఁడు.) 2. ఆఁడుది.
యువరాజు-స. 1. చిన్నరాజు. 2. రాజువెనుక [రాజ్యమునకురాఁదగినవాఁడు.
యూకము-స. పేను.
యూథము-స. 1. సజాతీయ పశుసమూహము. 2. పశుపక్షిసమూహము. సమా. యూథనాథము-పరికాఁడు. యూథపము-—పై.—
యూపము-స. యజ్ఞమందుపశుబంధనార్థమునాటినపై
యూషము-స. పప్పుకట్టు. [పట్టలేని పాలకొయ్య.
యొక్క-తె. సంబంధషష్ఠియందువచ్చు ప్రత్యయ [ము.
యోక్త-స. యోగకర్త.
యోక్త్రము-స. పసులమెడపలుపు. రూ. యోత్రము.
యోగపట్టము-స. యోగులుజందెమువలె వేసికొను వస్త్రపు పట్టె. (వి. యోగపట్టె.)
యోగము-స. 1. అపూర్వవస్తుప్రాప్తి. 2. ధ్యానము. 3. విష్కంభాది. (ఇవి 27) 4. ఉపాయము. 5. కూడిక. 6. ప్రయత్నము. 7. ఔషధము.
యోగవాగలు-వి. (యోగిపాదుకలు) అంతరిక్షమున పోయెడు యోగసిద్ధులు ధరించుపావకోళ్లు. రూ. యోగవాగములు. [(స్త్రీ. యోగిని.)
యోగి-స. యోగాభ్యాసముచేయువాఁడు. (వి. జోగి)
యోగ్యము-స. 1. తగినది. 2. నేర్పుగలది.
యోచన-స. ఆలోచన. క్రి. యోచించు.
యోజన-స. కూర్పు. క్రి. యోజించు.
యోజనము-స. 1. కూర్పు. 2. ఆమడ. [యోద్ధ.
యోధ-స. యుద్ధముచేయువాఁడు. రూ. యోధుఁడు,
యోని-స. 1. ఆఁడుగుఱి. 2. కారణము. [జోటి)
యోష-స ఆఁడుది. రూ. యోషిత, యోషిత్తు. (వి.
యౌకము-స. ఊపిరికుట్టు.
యౌవతము-స. యువతీసమూహము.
యౌవనము-స. పదియాఱు మొదలు ఏఁబదియేండ్ల వఱకుఁగలప్రాయము.
యౌవరాజ్యము-స. యువరాజు దొరతనము.

ర

ఱంకు-తె. జారత్వము. క్రి. ఱంకాడు, ఱంకువోవు. సమా. —ఁబోతు-జారుఁడు, జారిణి. —టాలు-జారిణి. —తెవులు-మేహరోగము. —మగఁడు-జారుఁడు, ఉపపతి. —లాఁడి-జారిణి. ఱంకెత-—పై.—
రంకువు-స. తెల్లసిబెండ్రుకలు మెత్తనితోలుగలజింక.
ఱంకె-తె. 1. ఆఁబోతు ధ్వని. 2. ధ్వని.
రంగఁడు-వి. శ్రీరంగనాథుఁడు.
రంగము-తె. సోదె. స. 1. సత్తు. 2. యుద్ధభూమి. 3. నాట్యస్థానము. 4. రంగు. 5. శ్రీరంగము. సమా. రంగవల్లి-ముగ్గు. రంగాజీవుఁడు-1. చిత్తరువువ్రాయువాఁడు. 2. నట్టువుఁడు.
రంగరించు-తె. ద్రవవస్తువుతోచేర్చి వ్రేలికొనతో మర్దించు. రూ. రంగరరించు.
రంగు-వి. (రంగము) 1. వర్ణము. 2. కాంతి. 3. సొంపు. సమా. రంగరి-రంగువేయువాఁడు.

రంజకము-తె. తుపాకిచెవిని పెట్టెడుమందు.

రంజకుఁడు-స. *1*. రంజించువాఁడు. *2*. రంగువేయు [వాఁడు.

రంజణ-తె. గాదెవంటికాఁగు. రూ. రంజణి.

రంజనము-స. *1*. ఇంగిలీకము. *2*. ఎఱ్ఱగందము, *3*. రంజించునది. [రంజించు.

రంజిల్లు-స. *1*. ఎఱ్ఱనగు. *2* అనురాగముపొందు. ప్రే-

రండ-స. *1*. విధవ. *2*. (నిందయందు) జారిణి.

రండుఁడు-స. పుత్త్రుఁడులేకయే మృతినొందినవాఁ [డు.

రంత-స. క్రీడించువాఁడు.

రంతు-వి. (రతి) *1*. సురతము. *2*. క్రీడ. సమా. —కాఁడు-క్రీడాపరుఁడు.

ఱంతు-తె. కలకలధ్వని. క్రి. ఱంతిల్లు.

రంధ్రము-స. *1*. బెజ్జము. *2*. సందు. *3*. దూఱు.

ఱంపము-తె. పలకలు మొ. కోయుసాధనము, క్రకచము. సమా. ఱంపకాఁడు-ఱంపముతో కోయువాఁడు.

ఱంపిల్లు-తె. *1*. వ్యాపించు. *2*. వర్ధిల్లు. *3*. విజృంభించు. *4*. అతిశయించు. రూ. ఱంపిలు.

ఱంపు-తె. *1*. కలకలము. *2*. ఉపద్రవము.

రంపె-తె. *1*. మాదిగవాని వెసుకవాదరగల కత్తి. *2*. తాటాకులుచివ్వుకత్తి. రూ. రంపియ, ఱంపియ, ఱంపె. సమా. రంపెలాఁడి-రాక్షసకృత్యములుగల ఆఁడుది.

రంభ-తె. *1*. ఒకఅప్సరస. *2*. అరఁటిచెట్టు.

రంహస్సు-స. వడి. [దరము.

రకము-హిం. *1*. దినుసు. *2*. శ్రేష్ఠము. *3*. సుం

రక్కసి-వి. *1*. రాక్షసుఁడు. *2*. రాక్షసి. రూ. రాకాసి.

రక్కసీఁడు-వి. రాక్షసుఁడు.

రక్కసుఁడు-వి. *1*. రాక్షసుఁడు. *2*. నిర్ఋతి. సమా. రక్కసులగొంగ-విష్ణువు, దైత్యారి.

ఱక్కు-తె. *1*. గీఱు. *2*. కృ. గీఱు. [హ్యము.

రక్కెస-వి. *1*. రాక్షసి. *2*. అయుక్తము. *3*. అస

రక్కొను-తె. *1*. వర్ధిల్లు. *2*. తేరుకొను. *3*. కలుగు. రూ. రెక్కొను.

రక్తము-స. *1*. నెత్తురు. *2*. కుంకుమ. *3*. రాగి. *4*. ఎఱుపు. *5*. అనురాగముగలది. సమా. రక్తపము-*1*. జలగ. *2*. డాకిని. —వృశ్చిక-నలికండ్లపాము.

రక్తాక్షి-స. ఏఁబదియెనిమిదవసంవత్సరము. [పాము.

రక్తి-స. *1*. అనురాగము. *2*. ఇంపు.

రక్తిమ-స. రక్తవర్ణము. రూ. రక్తిమము.

రక్ష-స. *1*. రక్షణము. *2*. లక్క. క్రి. రక్షించు.

రక్షకుఁడు-స. రక్షించువాఁడు. రూ. రక్షి.

రక్షణము-స. కాపాడుట. రూ. రక్షము.

రక్షితము-స. రక్షింపఁబడినది.

రక్షితవ్యము-స. రక్షింపఁదగినది. రూ. రక్ష్యము.

రగులు-తె. మండు. రూ. రవులు, రౌలు. ప్రే. రగులుచు, రవులుచు, రౌలుచు.

రచన-స. నిర్మాణము. క్రి. రచించు, రచియించు.

రచయిత-స. రచించినవాఁడు.

రచితము-స. రచింపఁబడినది.

రచ్చ-తె. *1*. రాజమార్గము. *2*. మండపము. *3*. సభ. *4*. గోష్ఠి. *5*. కలకలము. *6*. కలహము. సమా. —కొట్టము-మండపము. —పట్టు-—పై— —బండ-రచ్చపైకూర్చుండుటకువేయఁబడినబండ. —మ్రాను-రచ్చపై నీడకై పెట్టిన [మ్రాను.

రజకుఁడు-స. చాకలవాఁడు.

రజతము-స. *1*. వెండి. *2*. తెల్లనిది. సమా. రజతాద్రి-వెండికొండ, కైలాసగిరి.

రజన-తె. సంపాదనము.

రజని-స. రాత్రి. సమా. రజనీకాంతుఁడు-చంద్రుఁడు. —చరుఁడు-*1*. చంద్రుఁడు. *2*. రక్కసుఁడు. —ముఖము-మునిమాపు.

రజస్సు-స. *1*. ఒకగుణము. *2*. దుమ్ము. *3*. పుప్పొడి. *4*. ముట్టునెత్తురు. రూ. రజము. సమా. రజస్వల-ముట్టుది.

రజా-హిం. సెలవు.

రజాయి-హిం. నడుమదూదిపెట్టికుట్టినదుప్పటి.

రజ్జన-తె. ఆత్మస్తుతి.

రజ్జు-తె. *1*. ప్రేలు. *2*. కృ. వ్యర్థభాషణము. *3*. రజ్జన. సమా. రజ్జులాఁడి-*1*. వ్యర్థభాషణురాలు. *2*. ఆత్మస్తుతిపరురాలు. (పుం. రజ్జులాఁడు.)

రజ్జువు-స. *1*. త్రాడు. *2*. ఆఁడుదానిజడ.

రటనము-స. మ్రోఁత.

రటితము-స. నిప్పుమంటమ్రోఁత.

రట్టడి-తె. నింద్యము.

రట్టు-తె. *1*. దూఱు, నింద. *2*. ఉపద్రవము. రూ. ఱట్టు.

రణనము-స. మ్రోఁత.

రణము-స. *1*. యుద్ధము. *2*. మ్రోఁత.

రణితము-స. 1. మ్రోఁత. 2. మ్రోసినది.

రతనము-వి. (రత్నము) మణి. సమా. రతనపు గని-సముద్రము, రత్నాకరము.—విల్లు-ఇంద్ర [ధనుస్సు.

రతము-స. 1. సురతము. 2. ఆసక్తము.

రతి-తె. 1. రతనాలతూనికయందొకయెత్తు. 2. మణుఁగునం దిరువదైదవభాగము. స. 1. సురతము. 2. మన్మథునిభార్య. 3. అనురాగము. సమా. రతిపతి-మన్మథుఁడు.

రత్నము-స. 1. మణి, (నవరత్నములు: మౌక్తికము, పద్మరాగము, వజ్రము, ప్రవాళము, మరకతము, నీలము, గోమేధికము, పుష్యరాగము, వైడూర్యము. ఇవి అశ్మజాతి=రాతిసంబంధమైనది, అనశ్మజాతి=రాతిసంబంధములేనిది అని ద్వివిధము.) 2. శ్రేష్ఠమైనది. సమా. రత్నగర్భ-భూమి. —గర్భుఁడు-1. సముద్రుఁడు. 2. కుబేరుఁడు. —సానువు-మేరుపర్వతము. రత్నాకరము-సముద్రము. [పిడిమూర అరత్ని)

రత్ని-స. పిడికెలితిమూర. (చిటికెనవ్రేలుచాఁచిన

రథము-స. 1. తేరు. 2. శరీరము. సమా. రథకారుఁడు-1. తేరుచేయువాఁడు. 2. వడ్రంగి. —గుప్తి-చక్రరంధ్రములఁజొప్పించు నెమ్ములు. రథాంగము-1. చక్రము. 2. చక్రవాకము.

రథి-స. 1. రథమందుండి యుద్ధముచేయువాఁడు. రూ. రథికుఁడు, రథిరుఁడు 2. రథము నెక్కినవాఁడు. [3. మార్గము.

రథ్య-స. 1. రథసమూహము. 2. రాజమార్గము.

రథ్యము-స. రథమునీడ్చు గుఱ్ఱము.

రదనము-స. పల్లు. రూ. రదము. సమా. రదనచ్ఛదము-పెదవి, పలుకప్పు.

రద్ది-తె. 1. అల్లరి. 2. గొప్పధ్వని. రూ. రద్దు.

రద్దు-తె. రద్ది. హిం. కొట్టివేయుట.

రపణము-తె. గొప్ప.

రపము-తె. ఉపద్రవము.

ఱప్పు-తె. చిన్నకాయి.

రప్పించు-తె. రాఁజేయు.

రభసము-స. 1. వేగము. 2. సంతోషము.

రమ-స. లక్ష్మి. సమా. రమానాథుఁడు-విష్ణువు, లక్ష్మీపతి. (ఇట్లు రమాపతి, రమాధవుఁడు మొ.)

రమణ-వి. (రమణము) 1. ఒప్పిదము. 2. ప్రీతి. 3. విధము. రూ. రవణ, రాణ. క్రి. రమణించు, రవణించు.

రమణి-స. క్రీడించునట్టి ఆఁడుది. 2. ఆఁడుది.

రమణీయము-స. ఒప్పిదమైనది.

రయము-స. వేగము.

రల్లకము-స. కంబళి.

రవ-వి. (లవము) 1. అణువు. 2. సన్నము. 3. ఖండము. తె. 1. వజ్రము. 2. రవణము.

రవగాలు-తె. ఆస్కందితము. రూ. రవాలు.

రవడి-తె. అప్పు, ఋణము.

రవణ-చూ. రమణ. క్రి. రవణించు.

రవణము-వి. భూషణము. స. మ్రోఁగునది.

రవము-స. 1. ధ్వని. 2. కంఠధ్వని. రూ. రావము.

రవరవ-తె. 1. కాంతి. 2. స్పర్ధ.

ఱవఱవ-తె. కోపవికారము నందగు ననుకరణము.

రవళి-వి. (రవము) ధ్వని. రూ. రవాళి. క్రి. రవ [ళించు, రవాళించు.

రవి-స. సూర్యుఁడు.

ఱవిక-తె. కంచెల. రూ. ఱయిక, ఱైక.

ఱవ్వ-తె. నింద. క్రి. ఱవ్వాడు-నిందించు.

రశన-స. పదియాఱుపేటలుగలఆఁడుదాని మొలనూ [లు. రూ. రసన.

రశ్మి-స. 1. వెలుఁగు. 2. పగ్గము.

రస-స. 1. భూమి. 2. పాతాళము.

రసన-స. 1. నాలుక. 2. రశన.

రసము-స. 1. పాదరసము. 2. జలము. 3. రుచి. (ఇవి ఆఱు: ఒగరు, తీపు, ఉప్పు, కారము, చేఁదు, పులుపు.) 4. పసరు. 5. శృంగారాది. (ఇవి తొమ్మిది: శృంగారము, హాస్యము, కరుణ, వీరము, రౌద్రము, భయానకము, బీభత్సము, అద్భుతము, శాంతము.) సమా. రసజ్ఞ-నాలుక. —జ్ఞుఁడు-రసికుఁడు, పండితుఁడు. —వాదము-పాదరసమునుకట్టి బంగారుచేయువిద్య.

రసాతలము-స. పాతాళము.

రసాయనము-స. 1. తీయనిమందు. 2. మజ్జిగ.

రసాల-స. 1. చక్కెర. 2. నాలుక.

రసాలము-స. 1. చెఱకు. 2. మామిడి.

రసి-తె. పుంటిచీము. రూ. రసిక. [రసికురాలు.)

రసికుఁడు-స. రసమునెఱిఁగినవాఁడు. (స్త్రీ. రసిక,

రసితము-స. 1. ఉఱుము. 2. ధ్వని. 3. మొలాముచేయఁబడినది. 4. ధ్వనించినది.

రసీదు-హిం. చెల్లుపత్రము.

రస్తు-హిం. వస్తుసంభారము.

రహటము-స. రాట్నము.

రహటు-తె. ఉపద్రవము. రూ. రట్టు, రాటు.

రహస్యము-స. 1. ఏకాంతము. 2.దాఁచఁదగినది.

రహస్సు-స. ఏకాంతము. [5.రక్తి.6.విధము.

రహి-తె.1.ఆనందము.2.ఆసక్తి.3.తెలివి.4.బాగు.

రహించు-తె. 1. ఒప్పు. 2. వర్ధిల్లు. రూ. రహి

రహితము-స. విడువఁబడినది. [యించు.

రా

రా-తె. 1. నీచమిత్రోద్దేశములందును ప్రశంసార్థమందును ఉపయోగింపఁబడునది.(ఏమిర,ఏమిరా, కానీరా మొ.) 2. రాచ శబ్దమునకు సమాసమునమీఁదివర్ణములోపింపఁగామిగిలినరూపము. సమా. రాకొమరుఁడు-రాజుకొడుకు. —పులుఁగు-కంకపక్షి,రాబందు.—కొమిరె-రాజుకూఁతురు. —ముని-రాచముని.—యంచ-రాజహంస. —రాజు-రాజరాజు.

రా-తె. రాయిశబ్దమునకు సమాసమందు మీఁదివర్ణములోపింపఁగామిగిలినరూపము. సమా. రాపువ్వు-అశ్మపుష్పము.రూ.రాపువ్వు. క్రి.రాపడు-1. నిశ్చేష్టనొందు. 2.జడుఁడగు.రూ.రాపడు.

రాంకవము-స. మృగరోమముతో నేయఁబడినది.

రాఁగ-తె. 1. జారిణి.2.ఉద్ధతుఁడు.3.ధూర్తుఁడు.

రాఁజు-తె. నిప్పంటుకొను. రూ. రంజుకొను.

రాఁబట్టు-తె.1.ఇచ్చినదిమరలతీసికొను.2.సేకరిం

రాక-తె. వచ్చుట. ఆగమనము. రూ. రాకడ.[చు.

రాకాసి-చూ. రక్కసి.

రాకించు-తె. మోఁదు.

రాకిడి-తె. జడబిల్ల.

రాకొట్టు-తె.1.రారా పోరా యను.2.తిరస్కరించు.

రాక్షస-వి. నలువదితొమ్మిదవ సంవత్సరము.

రాక్షసి-స. రక్కసి. (పుం. రాక్షసుఁడు.) (వ్యు. రక్షించువాఁడు.)

రాగము-స. 1. పాటలోనగు సంగీతధ్వని. 2.అనురాగము. 3. రంగు. 4. ఎఱుపు. సమా. రాగసూత్రము-1. త్రాసుత్రాడు. 2. పట్టుపుత్రాడు. క్రి. రాగిల్లు-రంజిల్లు. ప్రే. రాగించు.

రాగి-తె. 1. తవిఁదపైరు. 2. అశ్వత్థవృక్షము. రూ. రావి. వి. (రక్తము) తామ్రము. రూ. రావి.స.1. అనురాగముగలది.2. ఎఱుపుగలది.

రాచ-వి. (రాజ) రాజసంబంధి. సమా. —పుండు-జల్లెడకుఱుపు.(ఇట్లు రాచకుఱుపు.) —పుట్టువు-క్షత్రియుఁడు. —వాఁడు-—పై-—. —వీడు-రాజధాని. [చు. 4. రుద్దు.

రాచు-తె. 1. ఒరసికొను. 2. ఒరయు. 3. చెఱ

రాచు-తె. 1. ఒరయు. 2. రుద్దు.

రాజన్యుఁడు-స. 1. రాజు. 2. క్షత్రియుఁడు.

రాజి-స. 1. పంక్తి. 2. రేఖ. రూ. రాజిక.

రాజసము-స. రజోగుణమువలనఁ గలిగినది.

రాజిల్లు-స. ప్రకాశించు.

రాజితము-స. ప్రకాశితము. [గినది.)

రాజీవము-స. తామర. (వ్యు. అకరువులపంక్తి గలి

రాజు-స. 1. ఱేఁడు. 2. రాచవాఁడు. 3. ఇంద్రుఁడు. 4. చంద్రుఁడు. సమా. రాజకము-రాజుల సమూహము. —దంతము-ముందటిపల్లు. —ధాని-రాజువసించునగరము, రాచవీడు. —న్వంతము-మంచిరాజుగలది (దేశము). —భాయము-రాజత్వము. —మార్గము-రథములు మొ. పోఁదగిన పెద్దత్రోవ. —మాషము-అలసందలు. —యక్ష్మము-క్షయరోగము. —రాజు-1. చక్రవర్తి. 2. కుబేరుఁడు. 3. దుర్యోధనుఁడు. 4. చంద్రుఁడు. —వ్రణము-రాచపుండు. —సూయము-ఒకరాజు తక్కిన రాజులను జయించి చేయుయాగము.—హంస-1. ఎఱ్ఱని ముక్కుకాళ్లుగలహంస. 2.రాజశ్రేష్ఠుఁడు. రూ. [రాజహంసుఁడు.

రాజ్ఞి-స. రాజుభార్య.(వి. రాణి)

రాటనము-వి. (రహటము) నూలువడికెడుయంత్రము. రూ. రాట్నము.

రాటు-చూ. రహటు. క్రి. రాటుపడు, రాట్పడు.

రాట్టు-స. రాజు.

రాడు-తె. గుంజ, స్తంభము. క్రి. రాపడు.

రాణ-చూ. రమణ. క్రి. రాణించు-ఒప్పు.

రాణి-వి. (రాజ్ఞి) రాజుభార్య. సమా. —వాసము-
1. అంతఃపురము. 2. అంతఃపురస్త్రీ. 3. భార్య.
రాణువ-తె. 1. సేన. 2. పరివారము.
రాతిరి-వి. (రాత్రి) మాపటివేళ. రూ. రెయి, రేయి.
రాత్రి-స. సూర్యాస్తమయమునుండిసూర్యోదయము
వఱకుఁగల కాలము, రాతిరి. సమా. రాత్రించ
రుఁడు-1. నిరృతి. 2. రాక్షసుఁడు. రూ. రాత్రి
రాద్ధాంతము-స. సిద్ధాంతము. [చరుఁడు.
రాపడు-తె. 1. స్తంభించు. 2. దృఢపడు. 3.
రాయియగు. [రాపు, రాపుడు.
రాపిడి-తె. 1. ఒరయిక. 2. ఉపద్రవము. రూ.
రాపు-తె. రాపిడి. రూ. ఱాపు. క్రి. రాపాడు-రాయు.
రాపుడు-తె. 1. రాచుట, ఒరయిక. 2. గొంతు
కమ్ముట. రూ. రాపిడి, రాపు. [గా రాలినపొడి.
రాపొడి-తె. (రాచు+పొడి) అకుటాయితో రాచఁ
రాబందు-వి. (రామబంధు) రాపులుగు, జటాయువు.
రాబడి-తె. వచ్చుబడి, ఆయము.
రామ-స. 1. రమించునట్టి ఆఁడుది. 2. ఆఁడుది.
రామఠము-స. ఇంగువ.
రామతమ్మ-తె. చిలుక.
రామబాణము-స. 1. పుస్తకములను గొఱుకుపురుగు.
2. ఒకతెగమల్లె. 3. అమోఘమైనది.
రామము-స. 1. దుప్పి. 2. ఒప్పిదమైనది. 3. నల్లనిది.
రామునిదాడి-(మిశ్ర) అసంఖ్యము.
రాయఁడు-వి. రాజు. రూ. రావు.
రాయబారము-వి. (రాజభారము) దౌత్యము.
రాయబారి-వి. దూత.
రాయసము-తె. కార్యదర్శిపని.
రాయి-తె. శిల. రూ. ఱాయి. సమా. ఱాతిగుండె-
కఠినహృదయము. —నార-ఒకఓషధి. —
యుప్పు-సముద్రపుటుప్పు, అక్షీబము. —యులి-
కాసెయులి. —వాలు-వజ్రాయుధము.
రాయిడి-తె. 1. ఒరయిక. 2. ఉపద్రవము. రూ.
రాపిడి. క్రి. రాయిడించు-అల్లరిచేయు. సమా.
—కాఁడు-ఉపద్రవము చేయువాఁడు, —గిడి
గిడి-డిండిమవాద్యము.
రాయు-తె. 1. (గొంతు) కమ్ము. 2. ఒరయు.
3. ఎదిరించు. 4. కలహించు. కృ. రాపు.

రాలు-తె. పడు, సమా. —గాయ-చుంట. ప్రే. రా
లుచు, రాల్చు.
రాలుపడు-తె. (ఎలుఁగు) కంపించు. రూ. రాల్ప
డు. కృ. రాలుపాటు, రాల్పాటు.
రాలుపు-తె. రాలుట, రాల్చుట.
రావడి-తె. ఉపద్రవము. రూ. రాయిడి.
రావము-స. ధ్వని. రూ. రవము.
రావి-తె. అశ్వత్థము. రూ. రాగి. సమా. రావిరేక-
బిడ్డలకు కొండెయందుఁగట్టు రావియాకువంటి
రావించు-తె. రప్పించు. [నగ. రూ. రావ్రేక.
రావు-చూ. రాయఁడు.
రావుతు-తె. గుఱ్ఱమునెక్కువాఁడు. రూ. రవుతు,
రావుత్తు, రాహుతు. రాహుత్తుఁడు, రౌతు.
రాశి-స. 1. కుప్ప. 2. మేషాది. (సూర్యుఁడొక
నెలకుదాఁటు పరిమితి. ఇవి పండ్రెండు:
మేషము, వృషభము, మిథునము, కటకము,
సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు,
మకరము, కుంభము, మీనము.) (వి. రాసి)
రాష్ట్రము-స. 1. దేశము. 2. ఉపద్రవము.
రాష్ట్రియుఁడు-స. (నాట్య.) రాజుభార్యతోడఁబుట్టిన
రాసభము-స. గాడిద. (వ్యు. కూయునది) [వాఁడు.
రాసము-స. 1. ఒకానొకక్రీడ. 2. పరిహాసము. 3.
రాసి-వి. రాశి. [సల్లాపము. 4. ధ్వని.
రాహిత్యము-స. రహితభావము, లేమి.
రాహువు-స. ఒకఛాయాగ్రహము, తలగాము.

రి, రీ

రింఖ-స. 1. గుఱ్ఱపుగిట్ట. 2. ఒక అశ్వగతి. 3.
నృత్యము.
రింఖణము-స. జాఱుట, స్ఖలనము. రూ. రింగణము.
రింగు-తె. వస్త్రపుకుచ్చె.
రింఛోళి-స. సమూహము.
రింజ-తె. కాలుపట్టవచ్చినవానిని కాలుతప్పించి సం
రింబ-చూ. రిమ్మ. [దిట మెడఁబొదివిపట్టెడిపట్టు.
రికము-తె. భావార్థకప్రత్యయము. రూ. ఱికము. (పె
రిక్క-వి. (ఋక్షము) నక్షత్రము. [ద్దఱికము మొ.)
ఱిక్కించు-తె. నిక్కించు.
రికు్క-తె. తోఁకఁద్రిప్పుటయందగు ననుకరణము.

రిక్తము-స. వట్టిది.
రిక్థము-స. ధనము.
రిక్షము-స. ఋక్షము. [కృ. ఱిచ్చవాటు.
ఱిచ్చ-తె. నిశ్చేష్టత. క్రి. —పడు-చేష్టలుడుకు.
రిత్త-వి. (రిక్తి) 1. వట్టి. 2. కల్ల. 3. ఊరక. సమా. —కత్తె-తేరకత్తె. (పుం. రిత్తకాఁడు)
రిపువు-స. శత్రువు. [క్రి. —వోవు-వ్యర్థమగు.
రిప్ప-తె. వెలితి.
ఱిప్ప-చూ. ఱివ్వ.
రిమ్మ-తె. ఉన్మాదము. రూ. రింబ.
ఱిమ్మ-తె. (చిమ్మనఁ గ్రోవితో) చిమ్ము.
రిరంస-స. రమింపనిచ్ఛ. (పుం. రిరంసువు.)
రిరక్ష-స. రక్షింపనిచ్ఛ. (పుం. రిరక్షువు.)
రివట-తె. ఉపశాఖ, రెమ్మ. రూ. రివ్వ.
రిష్టము-స. 1. క్షేమము. 2. అశుభము. 3. అభావము.
రిష్టి-స. 1. అశుభము. 2. ఖడ్గము. [4. ఖడ్గము.
రీఢ-స. తిరస్కారము, తెగడిక.
రీణము-స. కాఱినది.
రీతి-స. 1. తెఱఁగు. 2. మేర. 3. కావ్యశైలి పద్ధతి. (ఇవిమూఁడు: వైదర్భి, గౌడి, పాంచాలి.)

రు

రుంజ-తె. ఒకచర్మవాద్యము.
రుండము-స. 1. తెగినతల. 2. మొండెము.
రుంద్రము-స. విరివియైనది.
రుక్కు-స. 1. సూర్యకిరణము. 2. కాంతి. 3. ఇచ్ఛ. రూ. రుచి. 4. రోగము. రూ. రుజ.
రుక్మము-స. 1. బంగారు. 2. లోహము. సమా. రుక్మకారకుఁడు-కమసలి.
రుగ్ణము-స. 1. విఱిగినది. 2. రోగమునొందినది.
రుచకము-స. 1. మాల్యము. 2. మంగళద్రవ్యము.
రుచి-స. 1. సూర్యకిరణము. 2. కాంతి. 3. ఇచ్ఛ. రూ. రుక్కు. 4. చవి. క్రి. రుచించు.
రుచిరము-స. ఒప్పిదమైనది. రూ. రుచ్యము.
రుజ-స. రోగము. రూ. రుక్కు.
రుటము-వి. 1. రూఢము. 2. దృఢము.
రుట్టు-స. కోపము. రూ. రుష.
రుతము-స. ధ్వని. రూ. రుతి.
రుత్త-తె. నాశము.
రుత్తు-తె. కొట్టు. [న్నది.
రుదితము-స. 1. ఏడ్పు, రోదనము, 2. ఏడ్చుచున్నది.
రుదురక్క-వి. రుద్రాక్షము. రూ. రుదురాక.
రుద్దు-తె. తోము. కృ. రుద్దుడు.
రుద్రుఁడు-స. శివుఁడు. (వ్యు. ప్రళయకాలమున జీవుల నేడిపించువాఁడు.) (ఏకాదశరుద్రులు: అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్ట, రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, ఈశానుఁడు, త్రిభువనుఁడు.) (స్త్రీ. రుద్రాణి.) సమా. రుద్రభూమి-శ్మశానము. రుద్రాక్షము-రుద్రాక్షపూస. రుద్రాక్షి-సండెమల్లె.
రుధిరము-స. 1. నెత్తురు. 2. సింధూరము.
రుధిరుఁడు-స. అంగారకుఁడు.
రుధిరోద్గారి-స. ఏఁబదిఏడవసంవత్సరము.
రుద్ధము-స. 1. అడ్డగింపఁబడినది. 2. చుట్టఁబడినది.
రుబ్బు-తె. నానినబియ్యము మొ. వానిని ఱోటఁ బోసి రుబ్బుగుండుతో గుండ్రముగా త్రిప్పి మెదుపు. సమా. —గుండు-రుబ్బెడుగుండ్రాయి. —ఱోలు-రుబ్బెడుఱాతిరోలు. [రుమాలువు.
రుమాలు-హిం. 1. చేతిగుడ్డ. 2. తలగుడ్డ. రూ.
రురువు-స. నల్లచాఱలదుప్పి.
రువాణము-తె. కాంతి.
రువారము-తె. విలాసచేష్ట.
రువ్వ-తె. దమ్మిడి.
రువ్వము-తె. తడవ. [3. పల్లె. 4. తడవ.
రువ్వు-తె. 1. విసరివైచు. 2. కృ. విసరివైచుట.
ఱువ్వు-తె. 1. విసరివైచు. రూ. ఱుప్పు. 2. తెక్కలిగాలిచప్పుడు, ఱింగు. 3. కూలుటయందగుననుకరణము. రూ. ఱూవు. సమా. —ఁబుఱుఁగు-కాటుకపిట్ట.
రుష-స. కోపము. రూ. రుట్టు.
రుసి-వి. ఋషి.
రుసుము-హిం. వేతనము.
రుహము-స. మొలచునది.

రూ

రూక-వి. (రుక్మము) 1. ధనము. 2. చిన్నమొ

త్తువెండినాణెము.

రూక్షము-స. 1. కఱకైనది. 2. ప్రేమలేనిది.

రూఢి-వి. రూఢి.

రూఢము-స. 1. మొలకెత్తినది. 2. ప్రసిద్ధికెక్కినది. 3. నిశ్చయింపఁబడినది. [యము.

రూఢి-స. 1. మొలకెత్తుట. 2. ప్రసిద్ధి. 3. నిశ్చ

రూపకము-స. 1. నాటకము. 2. అఱక్షరములకాలముగల తాళము.

రూపము-స. 1. ఆకారము. 2. వర్ణము. 3. సౌందర్యము. 4. అగ్నిగుణము. 5. స్వభావము. సమా. రూపాజీవ-వేశ్య. క్రి. రూపించు-నిరూపించు.

రూపాయ-వి. (రూప్యము) ఒకవెండినాణెము.

రూపి-స. రూపముకలవాఁడు. (స్త్రీ. రూపిణి.)

రూపు-వి. (రూపము) 1. ఆకారము. 2. చక్కఁదనము. 3. విధము. సమా. రూపరి, రూపసి-సుందరుఁడు, సుందరి. రూపురూపున-సమ్ముఖమున. క్రి. రూపగు-వర్ధిల్లు, రూపడఁగు-చచ్చు. ప్రే. రూపడఁచు. రూపఱు-1. అంగహీనమగు. 2. నశించు. రూపుమాయు-1. నశించు. 2. చచ్చు. ప్రే. రూపుమాపు. —సెడు-నశించు.

రూప్యము-స. 1. రూపాయ. 2. వెండి. 3. సుందరము. రూ. రౌప్యము. [గుంఠితము.

రూషితము-స. ధూళిలోనగువానిచేఁ గప్పఁబడినది,

రె, రే, రై

రె-తె. ప్రశంసార్థకముల కనుప్రయుక్తమగునది. రూ. రే. (బళిరె, బళిరే. మొ.)

రెంచ-తె. (జూదమందు) రెండు.

రెంట-తె. రెండగుట, ద్వైధము. సమా. —త్రాగుడుతిండి-సింగము. —త్రాగుడు మెకము-ఏనుఁ

రెంటము-తె. మడుపు. [గు, ద్విపము.

రెంటెము-తె. జంటనేఁతవస్త్రము. రూ. రేఁటెము.

రెండు-తె. 1. భేదము. 2. ద్వయము.

రెంబ-చూ. రెమ్మ.

రెక్క-తె. పక్షము. రూ. ఱెక్క.

రెక్కొను-తె. (రేకు+కొను) 1. వర్ధిల్లు. 2. తేఱుకొను. రూ. రక్కొను. కృ. రెక్కోలు.

రెచ్చెల-తె. జగడాలమారి.

రెచ్చు-తె. విజృంభించు.

రెట్ట-తె. 1. భుజము. 2. పక్షిమలము.

రెట్టి-తె. 1. ద్విగుణము. 2. మడుఁగు, గుణము.

రెట్టు-తె. ముతుకబట్ట. [క్రి. రెట్టించు-ద్విగుణించు.

రెడ్డిగము-తె. ముడుఁచుకొన్న ఎడమకాలితొడమీఁద మఱొకపాదముమోపి యాకాలినంగవస్త్రముతో వీఁపునకుఁ జేర్చికట్టుకొని కూర్చుండుట.

రెప్ప-తె. కనుఱెప్ప. చూ. ఱెప్ప. సమా. ఱెప్పపాటు-నిమిషము.

రెప్పము-తె. పూర్ణము. [

రెమ్మ-తె. ఉపశాఖ. రూ. రెంబ, రెబ్బ.

రెమ్ము-తె. 1. ఒడియు. 2. ఒదిసితిగుచు.

రెయి-తె. రాతిరి. రూ. రేయి.

రెల్ల-తె. ఎన్నులో ఒక ముక్క.

ఱెల్లు-తె. కాకివెదురు, శరము. సమా. —చూలి-కుమారస్వామి, శరజన్ముఁడు. —దీవి-కుశద్వీపము.

రే-తె. రె అనుదాని రూపాంతరము. వి. (రాత్రి) చూ. రాతిరి. రూ. రెయి, రేయి. సమా. రేకంటు-సూర్యుఁడు. —చీఁకటి-రాత్రికన్నులు తెలియమి, నిశాంధ్యము.—దొర-చంద్రుఁడు. నిశాపతి. (ఇట్లురేరాజు, రేఱేఁడు మొ.)—ద్రిమ్మరి-రాత్రించరుఁడు. రూ. రేద్రిమ్మరీఁడు. —యెండ-1. వెన్నెల. 2. లేయెండ. —వగలు-అహోరాత్రము. —వెలుఁగు-చంద్రుఁడు.

రేఁగు-తె. 1. ఎగయు. 2. విజృంభించు. 3. ఉద్రేకించు. ప్రే. రేఁచు, రేఁపు. 4. బదరీవృక్షము. రూ. రేను, రేవు.

ఱేఁచు-తె. అడవికుక్క. (ఇదితోడేలుకాదు)

రేఁచు-తె. రేఁగఁజేయు, రేగించు. రూ. రేఁపు.

రేఁటెము-చూ. రెంటెము. [కృ. రేఁపుడు.

ఱేఁడు-తె. 1. దొర. 2. మగఁడు. [3. (లేఖ) జాబు.

రేక-తె. తాటాకుదొప్ప. వి. 1. (రేఖ) గీఱ. 2. పంక్తి.

రేకు-తె. 1. పుష్పదళము. 2. తగడు. 3. ఈఁక. 4. అంచుకమ్ములులేనివస్త్రము. 5. దుప్పటిలో సగము. క్రి. రేకుమడఁచు-అణఁగఁద్రొక్కు. రూ. ఱేకుమడఁచు.

రేఖ-స. 1. మిక్కిలిచేరికయగు వృక్షాదులపంక్తి. 2. పాణిపాదతలములయందలిగీఱ. 3. గీఱ.

(వి. రేక)
రేగడ-తె. బంకమన్ను. రూ. రేగడి,రేవడ,రేవడి.
రేచకము-స. ఊపిరివిడుచుట.(పీల్చుటపూరకము.)
రేచితము-స. వంకరలేకవేగముగాఁబోవుఅశ్వగతి.
రేణము-తె. దూడపేఁడ.
రేణువు-స. దుమ్ము. [రేతము.
రేతస్సు-స. 1. వీర్యము. 2. పాదరసము. రూ.
రేను-తె. బదరీవృక్షము. రూ. రేఁగు.
రేపు-తె. 1. ప్రాతఃకాలము. 2. తరువాతిదినము.
రేఫము-స. రవర్ణము. [రూ. ఱేపు.
రేయి-వి. రాత్రి. చూ. రే. [2. ఖండించు.
రేయు-తె. 1. విజృంభించు. రూ. రేఁగు,ఱేయు.
ఱేయు-తె. 1. విజృంభించు. 2. అతిశయించు.
ఱేల-తె. ఆరగ్వధవృక్షము.
రేవ-స. నర్మదానది.
రేవంతుఁడు-తె. అశ్వశిక్షకుఁడు.
రేవడ-చూ. రేగడ.
రేవడు-తె. చాకలి. [రామునిభార్య.
రేవతి-స. 1. ఇరువదియేడవనక్షత్రము. 2. బల
రేవు-తె. 1. నద్యాదులందు దిగుట కనువుగా నేర్ప
ఱచినదారి. 2. ఓడలునిలుచుచోటు. 3. రేఁగుచెట్టు.
రై-స. ధనము. (వి. రో.)
ఱైక-చూ. ఱవిక.
రైతు-హిం. పంటకాఁపు.

రొ, రో, రౌ

రొ-తె. స్త్రీ సంబోధనమం దనుప్రయుక్తమగునది.
రూ. రో. (అమ్మరొ, అమ్మరో మొ.)
రొంజుడు-తె ప్రలాపము. రూ. రొండుడు, రొద్దుడు, రోఁజుడు.
రొండి-తె. నడుముపార్శ్వభాగము.
రొండు-తె. శ్వాసరోగము. రూ. రొద్దు.
రొంప-తె. 1. పీనసరోగము. 2. పడిసెము.
రొంపి-తె. అడుసు.
రొక్కము-వి. (రోకము) 1. చేతివెల. 2. ధనము. 3. సమూహము. క్రి. రొక్కించు. రొక్కపఱచు. సమా. రొక్కారొక్కములు-బహువిధములుగలది, ఉచ్చావచము.

ఱొచ్చు-తె. 1. తిరస్కారము. 2. బురద. 3. అపవాదము. 4. సందడి. [అట్టు. రూ. రొట్టె.
రొట్టియ-హిం. కొంచెము గట్టిగా దళముగాచేసిన
రొద్ద-తె. ఎడమ. రూ. లొద్ద.
ఱొద్దు-తె. అధికము. [రొదాళించు.
రొద-వి. (రుతము) ధ్వని. రూ. రొదాళము. క్రి.
రొప్పు-తె. 1. కూయు. 2. (పులి) కూయు. 3. కోపించు. 4. తఱుము. రూ. ఱొప్పు.
రొమ్ము-వి. (ఉరము) వక్షము. రూ. ఱొమ్ము.
రొయి-తె. కట్టెనిప్పుమీఁదినిగుఱు. రూ. రొయ్యి.
రొయ్య-తె. పొడవుమీసములుగల ఒకతెగచేఁప.
రొల్లు-తె. ప్రలాపించు. కృ. రొల్లుడు, రొండుడు, రొద్దుడు.
రో-వి. (రై) 1. వేశ్యకిచ్చుసుల్కము. 2. పందెము. 3. కుదువ. 4. ఎరవు, చేబదులు. 5. చూ. రొ. రూ. రోయి. సమా. రోపడఁతి-వేశ్య. (ఇట్లు రోయాలు, రోవెలఁది. మొ.)
రోఁకలి-తె. దంచుసాధనము, ముసలము. సమా. రోఁకటిబండ-1. ఒకపురుగు, శతపది. 2. పొన్ను లేని చిన్న రోఁకలి, బండ.
రోఁజు-తె. 1. నిట్టూర్పు. 2. కృ. నిట్టూర్పు.
రోఁజుడు-చూ. రొంజుడు.
రోఁత-తె. 1. ఏవపు. బ. తిట్లు. క్రి. రోఁతగించు.
రోకము-స. 1. ఓడ. 2. బెజ్జము. 3. కదలిక. 4. వెలుఁగు. 5. రొక్కము.
రోకు-తె. వికాసము.
రోగము-స. వ్యాధి.
రోగి-స. రోగముగలవాఁడు. [ఉత్తమస్త్రీ.
రోచన-స. 1. గోరోచనము. 2. ఎఱ్ఱగలువ. 3.
రోచనము-స. ప్రకాశించునది.
రోచిష్ణువు-స. ప్రకాశించువాఁడు.
రోచిస్సు-స. వెలుఁగు. రూ. రోచి.
రోజు-హిం. దినము.
రోటు-తె. ఈఁచ.
రోదనము-స. 1. ఏడ్పు. 2. కన్నీరు. క్రి. రోదించు.
రోదసి-స. 1. మన్ను. 2. మిన్ను. 3. మన్ను మిన్ను. రూ. రోదస్సు. సమా. రోదసీకుహరము-మంటికిమింటికి మధ్యభాగము. రోదోంత

రాశము.—పై—
రోధస్సు-స. తీరము. [చు అనియు.)
రోధించు-స. అడ్డగించు. (అనురోధించు, నిరోధిం
రోపణము-స. మోపుట. రూ. ఆరోపణము, ఆరో
రోపము-స. 1. బాణము. 2. రోపణము. [పము.
రోమంథము-స. నెమరు.
రోమము-స. ముఖముశిరముతక్క తక్కినదేహ మందలి వెంట్రుక. రూ.లోమము. సమా.రోమ విక్రియ-రోమాంచము. —శము-1. పంది.2. గొఱ్ఱె. 3. ఒడలిపై ఎక్కువవెంట్రుకలుగలది. —హర్షణము, రోమాంచము-గగుర్పాటు. రోమావళి-నూగారు. (రోమరాజి అనియు)
రోయి-చూ. రో.
రోయు-తె. 1. ఏవగించు. కృ. రోఁత. 2. వెదకు. 3. నిందించు. 4. విడుచు.
రోలంబము-స. తుమ్మెద.
రోలు-తె. 1. బాధచే అఱచు. 2. దంచుట, రుబ్బుట కుపయోగించు సాధనము. సమా.—మ్రాను-ఉత్తరాసి తిరిగెడు ఉతక.
రోషము-స. కోపము.(వి.రోసము) క్రి. రోషించు.
రోసము-వి. (రోషము) కినుక. క్రి. రోసించు.
రోహణము-స. ఎక్కుట. రూ.ఆరోహణము, ఆరో
రోహము-స. 1. ఎక్కుట. 2. మొలక. [హము.
రోహిణి-స. 1. నాలవనక్షత్రము. 2. తొమ్మిదేండ్లకన్యక. 3. బలరామునితల్లి.
రోహితము-స. 1. కొరడు. 2. కుంకుమపువ్వు. 3. నెత్తురు. 4. ఎఱుపు. 5. ఎఱ్ఱచేఁప. సమా. రోహితాశ్వుఁడు-1. అగ్ని. 2. హరిశ్చంద్రుని కొడుకు.
రోహిషము-స. 1. ఎఱ్ఱమీను. 2. కొండగొఱ్ఱె. రూ. రౌహిషము.
రౌతు-చూ. రావుతు. రూ. రవుతు.
రౌద్రము-స. 1. నవరసములలో నొకటి. 2.ఎండ. 3. భయంకరము. 4. తీక్ష్ణము.
రౌద్రి-స. ఏఁబదినాలుగవ సంవత్సరము.
రౌప్యము-చూ. రూప్యము.
రౌరవము-స. 1. ఒకనరకము. 2. భయంకరము.
రౌలు-చూ. రగులు. రూ. రవులు.
రౌహిణేయుఁడు-స. 1.బుధుఁడు. 2.బలరాముఁడు.

ల

ల-తె. ద్వితీయాది బహువచనప్రత్యయము.
లంక-తె. దీవి. స. 1. రావణునిపట్టణము. 2. అంకుటాలు. [యుపవాసము.
లంకణము-వి. (లంఘనము) జ్వరాదులచేసుండెడి
లంకించు-వి. (లంగము) 1. తగులు. 2. పెనవేయు. 3. అవమానించు.
లంకియ-వి. (లంగము) 1. సంగము. 2.తగులుపాటు. 3. పెన. రూ. లంకె. [—గొను.
లంగ-వి. (లంఘ) 1. దాఁటు. 2. దూఁకుడు.క్రి.
లంగము-స. సంగము. [వేయు సాధనము.
లంగరు-హిం. ఓడలు నిలుచుటకై అడుగున దిగ
లంఘ-స.దాఁటు.(వి.లంగ.)క్రి. లంఘించు. [ము.
లంఘనము-స.1.దాఁటు. 2.దూఁకుడు.3. లంకణ
లంచము-వి. తనపని నెఱవేఱుటకై యొకనికి రహస్యముగానిచ్చుధనము. సమా.లంచగొండి-లంచముతీయుస్వభావముకలవాఁడు. [లంజె.)
లంజ-స. వేశ్య. రూ. లంజిక. (వి. లంజియ,
లంజియ-వి. 1. వేశ్య. 2. ఉంపుడుఁగత్తె. రూ. లంజె,లంజెత.సమా.లంజెతికము-జారత్వము.
లండి-హిం. కుత్సితుఁడు,—రాలు. రూ. లండు,
లంద-తె. పొట్టివాఁడు. [లండుఁబోతు.
లంపట-తె. 1. శ్రమము. 2. ఆపద.
లంపటుఁడు-స. అత్యాసక్తిగలవాఁడు.
లంపతా-తె. దాసీపుత్త్రుఁడు.
లంపాకము-స. ఆసగలది. [మేఁతమేయునది.
లంపు-తె. దొంగమేఁత. సమా.—లమారి-దొంగ
లంబనము-స. 1. వ్రేలుడు. 2. మెడనువ్రేలు
లంబమానము-స. వ్రేలాడునది. [హారము మొ.
లంబము-స. 1. వ్రేలుడు. 2. దీర్ఘము. సమా. లంబోదరుఁడు-వినాయకుఁడు.
లంబి-తె. కుటుంబము. రూ. లంబీ, లెంబి.
లంబిక-స. కొండనాలుక.
లంబితము-స. వ్రేలుడు. [తనము.
లంబు-వి. (లంబము) 1. స్థౌల్యము. 2. గొప్ప
లంభనము-స. 1. తిట్టుట. 2. దూషించుట. క్రి.

లంభించు.
లకుచము-స. గజనిమ్మ. రూ. లికుచము.
లకుముకి-తె. చేఁపలఁబట్టుపిట్ట, మీనువల్లంకి.
లకోరి-తె. 1. క్రూరబాణము. 2. ఒకతెగపావురము. రూ. లకోరీ.
లక్క-వి. (లాక్ష) ఒకచెట్టుబంక.
లక్కనము-వి. (లక్షణము) 1. శాస్త్రము. 2. [గుఱుతు.
లక్కిమి-వి. లక్ష్మి.
లక్కుమనుఁడు-వి. లక్ష్మణుఁడు.
లక్ష-స. నూఱువేలు. [వృత్తి, గౌణవృత్తి.
లక్షణ-స. సంబంధానుపపత్తి మూలభావనగల శబ్ద
లక్షణము-స. 1. గుఱి. 2. గుఱుతు. 3. శాస్త్రము. క్రి. లక్షించు-1. గుఱిచేయు. 2. చూచు.
లక్ష్మము-స. 1. గుఱుతు, మచ్చ.
లక్ష్మి-స. 1. రమాదేవి. 2. సంపద. 3. వస్త్రభూషణాదులచేఁగలుగుశోభ.
లక్ష్యము-స. గుఱి.
లగనము-వి. లగ్నము. రూ. లగ్గము.
లగాము-హిం. కళ్లెము.
లగుడము-స. దండము, కఱ్ఱ.
లగువు-వి. (లఘువు) 1. చులుకన. 2. లాఘవము. 3. గంతు. (లంఘ)
లగ్గ-వి. (లంఘనము) కోటపైకిఁబ్రాఁకుట.
లగ్గు-తె. మేలు.
లగ్నకుఁడు-స. పూఁటకాఁపు.
లగ్నము-స. 1. రాశ్యుదయము. 2. తగులుకొన్నది.
లఘిమ-స. లఘుత్వము. రూ. లఘిమము.
లఘిష్ఠము-స. మిక్కిలి చులుకనైనది. 2. కుఱుచయైనది.
లచ్చనము-వి. 1. (లక్షణము) శాస్త్రము. 2. (లాంఛనము) గుఱుతు.
లచ్చి-వి. (లక్ష్మి.) 1. శ్రీదేవి. 2. సంపద. సమా. —మగఁడు-లక్ష్మీపతి, విష్ణువు. —వారము-గురువారము.
లజ్జ-స. సిగ్గు. క్రి. లజ్జించు. (వి. లజ్జు.)
లజ్జాళువు-స. సిగ్గరి.
లట్టు-తె. 1. పడియ. 2. గాఁడి.
లట్టువ-తె. చిటితాళము.
లడ్డిగ-వి. (లట్టము) కప్పెర.
లడ్డు-వి. (లడ్డువు) చక్కెరపాఁగుతోఁజేసినభక్ష్యము. రూ. లడ్డువము, లడ్వము.
లత-స. 1. తీఁగ. 2. హారపుపేట. సమా. —కూన-(మిశ్ర.) తీఁదీఁగవంటి ఆఁడుది. లతాంతము-పూవు.
లతిక-స. 1. తీఁగ. 2. నూఱుపేటలహారము, యష్టిక.
లత్తుక-వి. (అలక్తకము) లాక్షారసము.
లద్ది-తె. గుఱ్ఱము మొ. వాని పేఁడ. రూ. లద్దె. సమా. —పురుగు-పేఁడపురుగు.
లపనము-స. 1. ముఖము. 2. నోరు. 3. మాట.
లపితము-స. 1. మాట. 2. మాటాడఁబడినది.
లప్ప-తె. రాశి. [జముతోచేర్చిన సుద్దముద్ద.
లప్పము-వి. (లేప్యము) కట్టలసందులకుమెత్తువ
లబ్ధము-స. 1. భాగహారముచేయఁగా ఏర్పడుసంఖ్య. 2. పొందఁబడినది, సమా. లబ్ధవర్ణుఁడు-చదువరి, విద్వాంసుఁడు.
లబ్ధి-స. లాభము.
లభించు-స. ప్రాప్తించు.
లభ్యము-స. 1. లభింపఁదగినది. 2. యుక్తము.
లయ-తె. మోసము. సమా. లయకాఁడు-మోసగాఁడు. స. తాళము.
లయము-స. 1. నాశము. 2. ఆలింగనము. క్రి. లయించు-1. నశించు. 2. సక్తమగు.
లలంతిక-స. మెడనుఁవ్రేలాడు హారము మొ.
లలన-స. 1. విలసనశీలయైన ఆఁడుది. 2. ఆఁడుది.
లలాటము-స. నొసలు.
లలాటిక-స. పాపటబొట్టు.
లలామకము-స. బాసికము.
లలామము-స. 1. గుఱుతు. 2. జెక్కెము. 3. (ఉత్తరపదమైనపుడు) శ్రేష్ఠము.
లలి-తె. 1. క్రమము. 2. ప్రేమ. 3. వికాసము. 4. ఉత్సాహము.
లలితము-స. 1. సౌకుమార్యముచే నగు అంగవిన్యాసరూపమగు స్త్రీల శృంగారచేష్ట. 2. మనో[జ్ఞము.
లవంగము-స. కరాంపువు.
లవణము-స. 1. ఉప్పు. 2. లావణ్యముగలది.
లవణి-తె. బిగువు.
లవనము-స. కోఁత. రూ. లావనము. క్రి. లవించు.

లవము-స. 1. భిన్నాంకమందు పైనుండుసంఖ్య. 2. లేశము. 3. కోఁత.
లవలవ-తె. భేదిల్లినది.
లవిటి-తె. ఱెక్కమొదలు, పక్షతి.
లవిత్రము-స. కొడవలి.
లశునము-స. వెల్లుల్లి.
లసుకు-తె. నాశముచేయు.
లస్తకము-స. ధనుర్మధ్యము, పిడికట్టు.
లహరి-స. పెద్ద అల.

లా

లాంగలము-స. నాఁగలి. (వ్యు. భూమిలోఁజొచ్చునది.)
లాంగూలము-స. తోఁక.
లాంఛనము-స. 1. గుఱుతు. 2. పేరు.
లాఁక-తె. పక్షియీఁక. సమా. —కట్టు-పెదఱెక్కలు విఱిచికట్టినకట్టు.
లాఁగ-తె. బొఱియ. సమా. —డాఁగుడు-పాము.
లాఁగరి-చెవి.
లాఁగు-వి. 1. లంఘనము. 2. చల్లదము. క్రి.లాఁగించు-లంఘించు.
లాఁచు-తె. 1. కవియు. 2. పొంచు. కృ. లాఁపు.
లాఁత-తె. లాయుట.
లాఁతి-తె. అన్యము, వేఱు.
లాఁతు-తె. అధికము.
లాఁపరా-తె.(లాఁపు+రాయి)జలద్వారముఖమున తృణాదికము చొరకుండవేయు గండ్లబాయి.
లాకలు-తె. పడుగునం దక్కడక్కడ చొప్పించు కఱ్ఱలు.
లాక్ష-స. లక్క, జతువు. రూ. రాక్ష. సమా.లాక్షారసము-పారాణి.
లాగము-వి. లాఘవము.
లాగి-వి. లఘువు, సులభము.
లాగు-తె. 1. ఈడ్పు. 2. కృ. ఈడ్పు.3.విధము. 4. సమ్మతి. క్రి. లాగించు-కొనిపోవు. లాగుకొను-అపహరించుకొను.లాగులాడు-పెనఁగు.
లాఘవము-స. 1. లఘుత్వము. 2. ఆరోగ్యము.
లాజ(లు)-స. పేలాలు.
లాజము-స. 1. వట్టివేరు. 2. నానబియ్యము.
లాటీ-హిం. దుడ్డుగఱ్ఱ.
లాడము-హిం. (నాల్) గుఱ్ఱము మొ. వాని గిట్టలకుఁగొట్టు ఇనుపబిళ్ల. రూ. లాలము. [బలి.
లాడి-తె. 1. లాడెవేయుటచేఁ గలుగుపుండు. 2.
లాడె-తె. ఎద్దుపైగంత. రూ. లాడియ.[లాతాము.
లాతము-తె.సన్న్యాసులుచేతఁబట్టెడుదండము.రూ.
లాభము-స. 1. క్రయ విక్రయములందు వచ్చిన హెచ్చు ధనము. 2. వడ్డి. 3. ప్రాప్తి. క్రి.లాభించు, లభించు.
లామజ్జకము-స. నీటివట్టివేరు.
లాయము-తె. అశ్వశాల.
లాయు-తె. ఉద్రేకించు. కృ. లాఁత.
లాల-స. చొంగ.
లాలనము-స. బుజ్జగము. క్రి. లాలించు.
లాలసు-తె. ఉల్లారుక్రిందిజాలరు. సమా. లాలసరి-గుఱ్ఱపుజీనుమీఁది ఉల్లారుక్రింద వ్రేలుజల్లులదండ.
లాలసము-స. 1. అధికేచ్ఛ. 2. ఔత్సుక్యము.
లాలాటికుఁడు-స. 1. ప్రభునభిప్రాయము తెలిసికొనువాఁడు. 2.కార్యమందు నేర్పుచాలనివాఁడు.
లాలి-తె. 1. ఉయ్యేల. 2. ఉయ్యాలపాట.
లాలిత్యము-స. లలితభావము.
లాలు-హిం. ఎఱుపు.
లావకము-స. లావుకపిట్ట.
లావణము-తె. క్రొత్తగావచ్చినకౌలువుడుకానినిపట్టి కలో వ్రాసికొనుట.
లావణి-తె. పుల్లరికైముందుగానిచ్చు ధనము.
లావణ్యము-స.1. ముఖకాంతి. 2. ఉప్పన.
లావనము-చూ. లవనము.
లావు-తె. 1.బలము.2.సామర్థ్యము.3.అతిశయను. 4.లవిటి.5.స్థూలము.
లావుక-వి. (లావకము) ఒకానొకచిన్నపిట్ట.
లాసకము-స. నెమలి. (వ్యు. ఆడునది.)
లాసకుఁడు-స. ఆటకాఁడు.
లాసము-స. ఆట. (స్త్రీలయాట.) రూ. లాస్యము.
లాసిక-స. ఆటకత్తె.
లాస్యము-స. 1. లాసము. 2. తౌర్యత్రికము.
లాహిరి-హిం. మైకము. రూ. లాహిరీ.

లి, లీ

లింగఁడు-వి. లింగముధరించువాఁడు,జంగమయ్య.
లింగము-స. 1. పానవట్టముమీఁది శివమూర్తి. 2. మగగుఱి. సమా. లింగకాయ-(మిశ్ర.) మెడను గట్టుకొను లింగము. —దొండ-(మిశ్ర.)లింగమువంటి విత్తుగలదొండ. —పొట్ల-(మిశ్ర.)

లింగమువిత్తుగల పొట్ల. —బీజ-లింగపొట్ల, —వృత్తి-తాఁటదమ్మనివృత్తి.
లింగి-స. తాఁటదమ్మఁడు.
లికుచము-చూ. లకుచము.
లిక్కి-తె. చిన్నకొడవలి.
లిక్ష-స. ఈరుపేను, పేనిగ్రుడ్డు.
లిఖించు-స. వ్రాయు. [లేఖితము.
లిఖితము-స. 1. వ్రాఁత. 2. వ్రాయఁబడినది.రూ.
లిద్ది-తె. 1. లోఁతుపడినవ్రానిబోటికిఁ గొట్టెడు దిమ్మె. 2. పడిసెముచే ముక్కడఁచుకొనుట.
లిపి-స. వ్రాలు. రూ. లిబి. సమా. —కరుఁడు-వ్రాయసకాఁడు, లేఖరి. రూ. లిపికారుఁడు,లిపీకరుఁడు.
లిప్తకము-స. విషముపూసినబాణము.
లిప్తము-స. పూయఁబడినది.
లిప్స-స. కోరిక.
లిబ్బి-తె. 1. ధనము. 2. రాశి. 3. నిధి. సమా. —పడఁతి-లక్ష్మి. —రాయఁడు-కుబేరుఁడు.
లిమ్మ-తె. ఈఁగలనుదోలుటకై ఉంచుకొను రెమ్మ.
లియ్యము-వి. (లీనము)లయించినది.రూ.లీయము.
లివ-తె. లాఘవము.
లీఢము-స. తినఁబడినది.
లీనము-స. 1, లయించినది. 2. కరఁగినది.
లీల-స. 1. క్రీడ. 2. శృంగారచేష్ట, 3. క్రియ, పని. 4. విధము.

లు, లూ

లు-తె. ప్రథమాబహువచనప్రత్యయము.
లుంగము-స. ఫుల్లని మాదీఫలము.
లుంగి-హిం. తురకలమొలబట్ట.
లుంటాకుఁడు-స. దొంగ.
లుంఠనము-స. నేలపొరలిక. రూ. లుఠనము.
లుకలుకలాడు-తె. తడఁబడు.
లుడుగు-తె. పసులమెడనుగట్టు గంట.
లుఠితము-స. నేలపొరలినది. [నది.
లుప్తము-స. 1. దొంగిలించినసొత్తు. 2.లోపించి
లుబ్ధకుఁడు-స. 1. బోయవాఁడు. 2. పిసినిగొట్టు. రూ. లుబ్ధుఁడు.
లులాయము-స. ఎనుఁబోతు. (వ్యు. నీళ్లయందు [మునుఁగునది.)
లులి-తె. తక్కువ.
లులితము-స. చలించినది.
లుల్లిగాఁడు-తె. అధముఁడు.
లూటి-హిం. కొల్ల. రూ. లూటీ. తె. 1. దొడయందలివ్రణము. 2. వ్రణరంధ్రము.
లూత-స. సాలెపురుగు.
లూనము-స. కోయఁబడినది.
లూలామాలము-తె. మోసము.

లె, లే

లెంక-తె. సేవకుఁడు. రూ. లేఁక,
లెంప-తె. చెంప. సమా. —కాయ-చెంపవ్రేఁటు.
లెక్క-వి. (లేఖ) 1. సంఖ్య. 2. లక్ష్యము. క్రి. —గొను-లక్ష్యపెట్టు.—పెట్టు-సేయు,లెక్కించు-1. లక్ష్యపెట్టు. 2. ఎన్నికచేయు.
లెప్ప-తె. గుటీ. రూ. లెప్పము.
లెస్స-తె. 1.క్షేమము. 2.యోగ్యము. 3.శ్రేష్ఠము.
లే-తె. 1. నిశ్చయార్థకము. రూ.లెమ్మ.(కానీ లే. మొ.) 2. సమాసమందు లేఁత శబ్దమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము. సమా. లేఁగప్పు, లేఁగరువలి, లేఁగాను, లేజందురుఁడు, లేజాన, లేఁజిగురు, లేఁజీఁకటి, లేఁజెక్కు, లేఁదూఁడు, లేఁదెర, లేఁదేటి, లేఁబాయము, లేగాడ్పు, లేనగవు, లేనడుము, లేసెల, లేమావి, లేయెండ మొ.) లేఁబగలు-ప్రాహ్ణము. లేఁప్రొద్దు-అపరాహ్ణము.
లేఁక-చూ. లెంక.
లేఁగ-తె. (లేఁత + కానుపు) దూడ, వత్సము. సమా. లేఁగటియావు-లేదూడగల ఆవు.
లేఁత-తె. 1. తరుణము. 2. చులుకన. 3. సుకుమారము.
లేక-వి. (లేఖ) 1. జాబు. 2. మిక్కిలిచేరికయగు వృక్షాదులవరుస. 3. సమూహము.సమా. లేకరి-వ్రాయసకాఁడు, లేఖకుఁడు.
లేకి-తె. 1. రాలినధాన్యపుగింజలు. 2. అప్రయోజకుఁడు. సమా. —బ్రతుకు-లేకిగింజలేఱిబ్రదికెడుబ్రదుకు. —వాఁడు-లేకిగింజలేఱికొని బ్ర

తుకువాఁడు.
లేఖ-స. *1.* మిక్కిలిచేరికయగు వృక్షాదులపంక్తి. రూ. రేఖ. *2.* లిపి. *3.* జాబు. (వి. లేక) సమా. —హారకుఁడు-జాబుగొనిపోవువాఁడు.
లేఖకుఁడు-స. వ్రాఁతకాఁడు, లేకరి.
లేఖనము-స. వ్రాఁత.
లేఖని-స. వ్రాసెడు కలము. రూ. లేఖిని.
లేఖనికుఁడు-స. *1.* జాబుకొనిపోవువాఁడు. *2.* తన గుఱితిడి యొకనిచే వ్రాయించువాఁడు.
లేఖనీయము-స. వ్రాయఁదగినది. రూ. లేఖ్యము.
లేఖితము-చూ. లిఖితము.
లేఖుఁడు-స. వేలుపు. (వ్యు. మంచిరేఖలు కలవాఁడు.) సమా. లేఖర్షభుఁడు-ఇంద్రుఁడు.
లేచు-తె. *1.* ఉత్థితమగు. *2.* మేలుకొను. *3.* పొట మరించు. ప్రే. లేపు.
లేట-తె. కొమ్మ, శాఖ.
లేటమొగమువడు-తె. విముఖమగు.
లేటి, లేడి-తె. జింక. సమా. లేడికంటి-మృగాక్షి.
లేదు-తె. ఎలుఁగుబంటి.
లేదుబంతి-తె. బొంకు.
లేపకుఁడు-స. పూయువాఁడు. [నము.
లేపనము-స. *1.* అలుకుట. *2.* పూఁత. *3.* భోజ
లేపము-స. *1.* పూఁత. *2.* భోజనము. *3.* సున్నము మొ. [పఱపు. *3.* జూలు.
లేపు-తె. *1.* లేవఁజేయు. *2.* పడకమీఁదపఱచు
లేప్యము-స. *1.* పూఁత. *2.* పూయఁదగినది.
లేబరము-తె. *1.* శూన్యము. *2.* కష్టము. (లేవభారము)
లేమ-తె. ఆఁడుది. (వ్యు. లేఁత+మగువ)
లేమి-తె. *1.* కలుగమి. *2.* ఉండమి. *3.* దారి
లేమిడి-తె. దారిద్ర్యము. రూ. లేవడి. [ద్ర్యము.
లేలిహానము-స. పాము. రూ. లేలీహానము. (వ్యు. మాటిమాటికి నాలుకచాఁచునది)
లేవడి-చూ. లేమిడి.
లేశము-స. కొంచెము.
లేసు-వి. (లేశము) *1.* చులుకన. *2.* సులభము.
లేహనము-స. నాకుట.
లేహము-స. భోజనము.
లేహ్యము-స. *1.* నాకిభుజింపఁదగినమందు. *2.* అమృతము. *3.* నాకఁదగినది.

లొ

లొంక-తె. కోన. [లోఁగు.
లొంగు-తె. *1.* లోఁకువగు. *2.* వెనుదీయు. రూ.
లొగ్గడి-తె. కలగుండు. క్రి. లొగ్గడిల్లు.
లొచ్చు-తె. తక్కువ. రూ. లొజ్జు.
లొట-తె. అణఁగినది. రూ. లొట్ట, లొత్త.
లొటారము-తె. బొఱియ.
లొటిపిట-తె. ఒంటె. రూ. లొటిపిట్ట, రొట్టిపిట, లొట్టిపిట్ట, లొట్టియ, లొట్టె, లొట్టెనుఁగు.
లొట్ట-తె. *1.* పగగుఱి. రూ. లొట్టకాయ. *2.* పల్లము. *3.* అణఁగినది. సమా.—కన్ను-అణఁగినకన్ను. క్రి. —వేయు-నాలుకతో ధ్వని పుట్టించు. —వోవు-అణఁగు.
లొట్టి-తె. కల్లుతీయుముంత. సమా. —ముచ్చు-దొంగిలి కల్లుత్రాగువాఁడు. [బెట్టు.
లొడపెట్టు-తె. ద్రవద్రవ్యమును చేతితో కలియఁ
లొడితె-తె. ప్రాదేశము, జుత్తిలి. రూ. లొడితిలి.
లొడుగు-తె. ఆవు మెడనుగట్టు లొడుగు లొడుగను
లొత్త-చూ. లొట్ట. [గంట.
లొద్ద-తె. ప్రోవు.
లొద్ది-తె. లోయ.
లొద్దుగు-వి. లోధ్రవృక్షము.
లొల్ల-తె. దున్నిననేలను చదునుచేయుబల్ల.
లొల్లి-తె. తఱచు.

లో, లౌ

లో-తె. *1.* షష్ఠీవిభక్తిప్రత్యయము. *2.* వృత్తియందు లోపలశబ్దమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము. సమా. లోఁబడు-అధీనమగు. లోగ్రుక్క-మణితము. లోచూపు-లోపలిచూపు, జ్ఞానదృష్టి. లోచెయి-*1.* అఱచేయి. *2.* మర్మము. *3.* మర్మముతెలుపువాఁడు. లోతక్కువ-శేషము. లోవైనము-కడచినది. క్రి. లోఁగొను-లోనడఁచుకొను. లోఁబడు-అధీనమగు. లోమాడు-పరదేశములనుండి దిగుమతియగువస్తువు. (వ్యు. వెలిమాడు.)

లోఁకువ-తె. *1*. అధీనము. *2*. తక్కువ.
లోఁగు-తె. *1*. లోఁకువగు. *2*. అడఁగు. *3*. చొ
చ్చు. *4*. వెనుదీయు. రూ. లోవు. ప్రే.లోఁచు.
లోఁడు-తె. కెల్లగించు. [తులేనిది, ఉత్తానము.
లోఁతు-తె. మిక్కిలిపల్లము. సమా. లోఁతిఁడి-లోఁ
లోకనము-స. చూపు.రూ.ఆలోకనము,విలోకనము.
లోకము-స.*1*.జనము,*2*.జగము.త్రిలోకములు:స్వ
ర్గము, మర్త్యము, పాతాళము.పదునాలుగులోక
ములు: భూలోకము,భువర్లోకము,సువర్లోకము,
మహాలోకము,జనలోకము, తపోలోకము,సత్య
లోకము (ఇవి ఏడును ఊర్ధ్వలోకములు),
అతలము, వితలము, సుతలము, రసాతలము,
మహాతలము, తలాతలము, పాతాళము (ఇవి
ఏడును అధోలోకములు.) సమా. లోకజిత్తు-
బుద్ధదేవుఁడు. —బాంధవుఁడు-సూర్యుఁడు.—
మాత-*1*.లక్ష్మి.*2*.గంగ.లోకాలోకము-(లోక
ము+అలోకము) భూమినిచుట్టియుండుకొండ,
లోచకుఁడు-స. క్షీరాహారవ్రతుఁడు.[చక్రవాళము.
లోచనము-స. కన్ను.
లోటు-తె. *1*. నష్టి. *2*.లోపము. [టిది) రూ.లోడీ.
లోడి-తె.సాముచేయువారిసాధనము.(ముసుండివం
లోడు-తె. ఒఱగుదిండు.
లోధ్రము-స. లొద్దుగుచెట్టు.
లోను-తె. *1*. లోపల. *2*. మొదలు. *3*. లోఁకువ.
సమా. లోఁగడ-*1*. అంతరాళము. *2*. గత
కాలము. లోఁగలి-*1*. గృహాంతర్భాగము. *2*.
గృహము. రూ. లోఁగిలి. [లోపించు.
లోపము-స. *1*. మఱుఁగుపాటు. *2*. తక్కువ.క్రి.
లోపల-తె. *1*. లోభాగము. *2*. షష్ఠీప్రత్యయము.
లోప్త్రము-స. దొంగిలించినసొమ్ము.రూ.లుప్తము.
లోభము-స. పిసినితనము. లోభి-పిసినివాఁడు.
లోమము-చూ. రోమము.
లోమశుఁడు-చూ. రోమశుఁడు.
లోయ-తె. కొండపగులు. రూ. లోవ.
లోల-స. *1*. నాలుక. *2*. లక్ష్మి. *3*. మిక్కిలి యి
చ్ఛగలది. *4*. చలించునది. సమా.లోలాక్షి-*1*.
చలించుకన్నులుగల ఆఁడుది. *2*. ఆఁడుది.
లోలాయపడు-తె. శ్రమపడు.

లోలితము-స. ఊఁచఁబడినది.
లోలుపుఁడు-స. మిక్కిలి ఇచ్ఛగలవాఁడు. రూ.
లోలుభుఁడు, లోలుఁడు. [అంచు. *3*. చూరు.
లోవ-తె. *1*. లోయ. *2*.రథముపీఠముమీఁదిచట్టపు
లోవరి-తె. (లోవ+అరి) తొట్టికట్టు.
లోవి-తె. వంటకుండ, స్థాలి.
లోవు-చూ. లోఁగు.
లోష్టము-స. మట్టిపెల్ల. రూ. లోష్టువు.
లోహండి-తె. లోవి, వంటకుండ.
లోహము-స. *1*. ఇనుము. *2*. బంగారులోనగుఖని
జము. (పంచలోహములు: బంగారు, వెండి,
రాగి, ఇత్తడి, ఇనుము, సీసము.) సమా.లోహ
కారకుఁడు-కమ్మరి. లోహాభిసారము-ఆయుధ
ములు ధరించిన రాజులకు నివాళియిచ్చుట.
లోహలుఁడు-స. స్ఫుటముగాని మాటలుకలవాఁడు.
లోహిక-స. లోహపాత్రము.
లోహితకము-స. కెంపు, పద్మరాగము.
లోహితము-స.*1*.రక్తచందనము.*2*. పరిమళచంద
నము. *3*. చెందిరము. *4*. నెత్తురు. *5*.ఎఱుపు.
లోహితాంగుఁడు, లోహితుఁడు-స. అంగారకుఁడు.
లౌకికము-స. లోకవ్యవహారసిద్ధమైనది. [లవుణి.
లౌడి-వి.(లగుడము)పరిఘము. రూ. లవుడి,లౌణి,
లౌల్యము-స. లోలత్వము.

వ

వంక-తె. *1*. దిక్కు. *2*. పక్షము. *3*. వాఁగు.*4*.
వంకర. [నానావిధ వక్రత్వము.
వంకర-తె. వంక, వక్రత్వము. సమా.—టింకర-
వంకాయ-వి. (వంగ+కాయ) వార్తాకము.
వంకి-తె. బాఁకు. రూ. వంకిణి.
వంకీ-తె. స్త్రీలు సందిటధరించునగ.
వంక్యము-స. ఒంకె.
వంక్షణము-స. గజ్జ.
వంగ-వి. (వంగము) వంకాయచెట్టు.
వంగడము-వి. వంశము. రూ. వంగసము.
వంగము-స. *1*. వంగ. *2*. తగరము. *3*. సత్తు.
వంగు-తె. నమ్రమగు, ముందఱికివ్రాలు. ప్రే. వం
చు, వాంచు. కృ. వంక, వంకర, వంపు.

వంచ-తె. 1. ఒకటి. 2. ముఖ్యము.
వంచకము-స. 1. నక్క. 2. మోసముచేయునది. (పుం. వంచకుఁడు.)
వంచన-స.వి. మోసము. క్రి. వంచించు.
వంచాడించు-తె. బెదరు.
వంచితుఁడు-స. వంచింపఁబడినవాఁడు.
వంజ-తె. 1. గొడుగులోపలికమ్మల కాదరువుగా నేర్పఱచిన కమ్మలు. 2. వి. (వంధ్య) గొడ్డుటావు. 3. గొడ్రాలు.
వంజుళము-స. అశోకవృక్షము. [చేలాంచలము.
వంజెఱఁగు-తె. (వంక+చెఱఁగు.) స్త్రీలపార్శ్వ
వంట-తె. పాకము. సమా. వంటలక్క-వంటకత్తె.
వంటకము-తె. అన్నము. [—సాల-వంటయిల్లు.
వంటి-తె. బోఁటి, పోలిన.
వంటు-తె. అనుకూల్యము. రూ. ఒంటు.
వంటెము-తె. ఒకనిక్రిందిరాజ్యమునందు కొంతభాగము, తాలూకా.రూ.వంటియము.
వంతుఁడు-స. 1. బ్రహ్మచారి. (వ్యు. ఒంటరిగా నుండువాఁడు) 2. సేవకుఁడు.
వండ-తె. 1. ఆపద. 2. చెఱువులోనగువానియడుగునపేఱు బురద. రూ. వండలి. స. 1. ఱంకుటాలు. 2. మొండి.
వండు-తె. 1. వంటచేయు. 2. వండ, వండలి.
వంత-తె. 1. సంతాపము. 2. బాధ. 3. ఏడ్పు.
వంతు-తె. 1. భాగము. 2. వరుస. 3. సామ్యము. 4. పోటీ.
వంతెన-తె. ఏఱులోనగువానికి నీళ్లపోవుటకుక్రింద కన్నులువిడిచి మీఁద నడచిపోవునట్లెత్తుగాఁ
వంద-తె.నూఱు. [గట్టినకట్ట, అట్టెడ.
వందనము-స. 1. నమస్కారము. 2. స్తుతి.
వందఱ-స. ఖండము. క్రి. వందఱలాడు.
వందారువు-స. గోత్రనామములుచెప్పి పాదములు సోఁక మ్రొక్కువాఁడు, అభివాదకుఁడు.
వంది-స. స్తుతిచేసిజీవించువాఁడు, బట్టు. క్రి. వందించు. స్తుతించు. [స్తుతింపఁబడినవాఁడు.
వందితుఁడు-స. 1. నమస్కరింపఁబడినవాఁడు.2.
వందు-తె. సంతాపించు, కృ. వంత.
వందురు-తె, 1. క్లేశపడు. 2. దుఃఖపడు.

వంద్యుఁడు-స. 1. నమస్కరింపఁదగినవాఁడు. 2. స్తుతింపఁదగినవాఁడు.[పనిచెట్టుమొ.(వి.వంజ)
వంధ్య-స. 1. గొడ్రాలు. 2.గొడ్డుటావు. 3.ఫలిం
వంపు-తె. 1. వంగుట. 2. వంకర.
వంశము-స. 1. కులము. 2. వెదురు. 3. పిల్లనఁగ్రోవి. 4. వెన్నెముక. 5. సమూహము.
వంశి-స. పిల్లనఁగ్రోవి. [వకావకలు.
వకవకలు-తె. 1. చెదరుటలు. 2. బ్రద్దలు. రూ.
వకీలు-హిం. పక్షవాది, న్యాయవాది.
వకుళము-స. పొగడచెట్టు. [కు-తాంబూలము.
వక్క-తె. ఉడుకఁబెట్టినపోఁకచెక్క.సమా.వక్కా
వక్కణ-వి. 1. వ్యాఖ్యానము. 2. జాబునమొదట వ్రాయుపద్ధతి. రూ.వక్కాణ.క్రి. వక్కణించు, వక్కాణించు-1.వచించు.2.వ్యాఖ్యానముచేయు.
వక్కరము-వి. (వక్రము) వంకర. సమా. వక్కరాలు-కుటిలస్త్రీ. క్రి. వక్కరించు,వక్కళించు-తిరుగఁబడు.
వక్కాణము-వి. (వ్యాఖ్యానము) సమాచారము.
వక్కి-తె. బక్క. రూ. వగ్గు, వక్కు. సమా. —కట్టె-కృశుఁడు. [బకము) కొంగ.
వక్కు-తె. 1. బక్కటిల్లు. 2. బక్క. 3. (వి.
వక్త-స. 1. మాటలాడువాఁడు. 2. పండితుఁడు.
వక్తవ్యము-స. మాటాడఁదగినది.
వక్త్రము-స.1.నోరు. 2.ముఖము.[వక్కరము)
వక్రము-స. వంకర. క్రి. వక్రించు-మరలు. (వి.
వక్రిమ-స. వంకర. రూ. వక్రిమము.
వక్రుఁడు-స. 1. అంగారకుఁడు. 2. శనైశ్చరుఁడు.
వక్షము-స. ఱొమ్ము. రూ. వక్షస్సు.
వగ-తె. 1. సంతాపము. 2. దుఃఖము. 3. శోకము. 4. ఆలోచన. 5. విధము. 6. గతి. 7. విలాసము. సమా. —కత్తె-విలాసవతి. (పుం. వగకాఁడు.) వగలాఁడి. —పై— (పుం.వగలాఁడు.) క్రి. వగదెగు-పరిష్కారమగు.ప్రే. వగదెంచు.
వగచు-తె. 1. శోకించు. 2. పశ్చాత్తాపపడు. 3. ఏడ్చు. 4. విచారించు. 5. ఆలోచించు. కృ. వగపు. [వగరుపు.
వగరము,వగరు-తె. శ్వాసరోగము,ఉబ్బసము.రూ.

వగరుచు-తె. నిట్టూర్చు. రూ. వగర్చు. కృ. వగ
వగు-చూ. వక్కు. [రుపు, వగర్పు.
వగ్రహము-స. కఱవు.రూ.అవగ్రహము.
వచ-స. 1. వస. 2. గోరువంక.
వచనము-స. మాట. క్రి. వచించు.
వచము-స. చిలుక.
వచస్సు-స. మాట.
వచ్చ-తె. చెట్టునునాశముచేయు ఒక చీడ.
వచ్చు-తె. 1. సమీపమునకునడచు. 2. కూడు.కృ. వచ్చుబడి, రాబడి.సమా. —రాములు-రాకయు రామియు.
వజ-వి. (వచ) ఒక మందుదినుసు. రూ. వస.
వజీరు-హిం. 1. మంత్రి. 2. శూరుఁడు. రూ.వజీరుఁడు, వజ్జీరుఁడు, వ్రజీఁడు.
వజ్జ-తె. ఉపాయము.
వజ్జిరము-తె. కొయ్యల నతికించుబంక, సరేసు.
వజ్రము-స. 1. రవ. 2. కులిశము. 3. పిడుగు. సమా. వజ్రకీటము-సాలగ్రామము లోపలనుండి తొలిచెడిపురుగు. —తుండుఁడు-గరుత్మంతుఁడు. —పుష్పము-నువ్వుపువ్వు.—వల్లి-నల్లేరు. వజ్రాంగి-వజ్రమయకవచము.
వజ్రి-స. ఇంద్రుఁడు. (వ్యు. వజ్రముకలవాఁడు.)
వటకము-స. వడియము.
వటగ-తె. నేర్పరి.
వటము-స. 1.త్రాడు. 2.మట్టి. 3.గవ్వ. 4.మఱ్ఱి.
వటారము-తె. నగరు. రూ. వటారు. [వఠారి.
వటారి-తె. సమర్థము, సమర్థుఁడు. రూ. వఠర,
వటి-స. త్రాడు. రూ. వటము.
వటించు-తె. పస్తుపడు. [వటుకుఁడు, వటువు.
వటుఁడు-స. 1. బ్రహ్మచారి. 2. బాలకుఁడు. రూ.
వట్ట-తె. 1. చెఱకు గానుగకు వేసెడి అడ్డమ్రాను.
వట్టము-తె. తరుగు. [2. బ. వృషణములు.
వట్టి-తె. ఏమియులేనిది, ఉత్త. 2. ప్రయోజనము లేనిది. సమా. —కాలు-పిక్క వెలుపటికాలు. —మాట-అపవాదము. —వేరు-అవురుగంట వేరు,ఉశీరము. [ఎండినపక్కు.
వట్టు-తె. 1. ఇంకు. 2. కృశించు. 3. వరుగు.4.
వట్ర-తె. గుండ్రము. రూ. వట్రువ, వట్రువు. క్రి. —పడు-తగ్గు. —పెట్టు-1. తగ్గించు.2.లక్ష్య [పెట్టు.
వట్రము-తె. అరలుగల వక్కాకుతిత్తి.
వట్రించు-తె. తిరుగు, పరాఙ్ముఖమగు.
వట్రిల్లు-తె. 1. ప్రవర్తిలు. 2.తిరుగు.రూ వట్రిలు.
వట్రువ-చూ. వట్ర. సమా. —సుడి-ఋకారరూపాంతరనామము, 'ృ'
వఠర-చూ. వటారి.
వడ-తె. 1. గారె. 2.తాపము. 3. శ్రమము. 4. సెగ. సమా. —గాలి-వేసవికాలపు నిప్పుగాలి. (ఇట్లు వడగాడ్పు మొ.) —పప్పు-నానఁబెట్టిన పెసరపప్పు. క్రి. —గొను-తాపమొందు. —ముడి-భీముఁడు. (వ్యు.శత్రువులకు తాపముగలిగించువాఁడు.)
వడఁకు-తె. కంపించు. రూ. వడఁకాఁడు. సమా. —ఁగొండ-హిమాచలము. వడగల్లు - (వడఁకు+కల్లు) వానతోపడురాయి, కరక.
వడచు-తె. పోయు, కార్చు. రూ. వడుచు.
వడము-వి. (వటము) 1. మోకు.2.దండ.సమా. వడదోలు-1. వేఁటకాఁడుశరీరమునకుఁ గప్పుకొను నిడుపుతోలు. 2. గౌండ్లవాఁడు మొలకుఁ గట్టుకొను నిడుపుతోలు.
వడలు-తె. (పూవులు) వాడు.
వడి-తె. 1. వేగము. 2. శౌర్యము. 3. కాలము. 4. దారముపురి. 5. పురిబిగువునఁబడు చిక్కు. 6. వి.(వళి) పద్యయతి. సమా. —కాఁడు-1. వేగవంతుఁడు. 2. శౌర్యవంతుఁడు. —గలతనము-శౌర్యము. క్రి. —గొను-1. వేగముగలుగు. 2. మెలివడు. —పెట్టు-1. మెలిపెట్టు. 2. సులుము. —వేయు-వడిపెట్టు.[కొనునది.
వడియము-వి. (వటకము) భోజనమప్పుడు నంజు
వడియు-తె. 1. కాఱు. 2. తగ్గు, క్షీణించు. 3. కృశించు, కృ. వడుపు. క్రి. వడఁగట్టు-వడియఁగట్టు. —ఁబోయు.—పై.—కృ. వడిఁబోఁత. వడిఁగట్టు-—పై— వడియఁగట్టు-పాత్రమునోటికిగుడ్డకట్టినీళ్లనువడియఁబోయు.—ఁబోయు-బియ్యము మొ. వానిఁగడిగిననీళ్లవడియనుంచు. కృ. వడియఁబోఁత.
వడుకు-తె. దూదినినూలుగానీడ్చు. కృ. వడుకుడు.

వడుగఁడు-వి. (వటుకుఁడు) బ్రహ్మచారి.
వడుగు-తె. 1. కాలు, వడియు. 2. విధము.
 3. (వి.వటువు)బ్రహ్మచారి. 4.ఉపనయనము.
 రూ. వటువు. [లోనగువాని దించు.
వడుచు-తె. 1. వడియఁజేయు, కార్చు. 2. నూనె
వడును-తె. మోటుచలువచే వస్త్రమునందువిడుచు
 సందులు. సమా. వడుసుడి-(వడుసు+సుడి)
 రాజులకిచ్చు దండుగు.
వడ్డన-తె. వడ్డించుట. రూ. వడ్డెన.
వడ్డి-వి (వృద్ధి) అధమర్ణుఁడు ఉత్తమర్ణునకిచ్చు
 పెచ్చుధనము. [వడ్డన, వడ్డెన.
వడ్డించు-తె. భోజ్యపదార్థముప ళ్లెమునందుంచు. కృ.
వడ్రంగము-వి. (వర్ధకి) వడ్రంగిపని. రూ. వడ్ర
 ము, వడ్ల.
వడ్రంగి-వి. వడ్లవాఁడు, కొయ్యపనిచేయువాఁడు.
 రూ. వడ్లంగి. సమా. —పిట్ట-దార్వాఘాటము.
వడ్లు-తె. వరిధాన్యము. (ఏకవచనము వరి.)
వణఁకు-చూ. వడఁకు. [వణిజుఁడు, వాణిజుఁడు.
వణిక్కు-స. 1. వర్తకము. 2. వర్తకుఁడు. రూ.
వణిజ్య-స. వ్యాపారము. రూ. వాణిజ్యము.
వతంసము-స. 1.సిగబంతి. 2.పూఁగమ్మ.రూ.అవ
వత్త-తె. వరుగు. [తంసము.
వత్తి-వి. (వర్తి) దీపపువత్తి. [(వి. వసనాభి.)
వత్సనాభి-స. ఒకవిషవస్తువు. రూ. వత్సనాభము.
వత్సము-స. 1. తొమ్మ. 2. ఏఁడాది. 3. ఏఁడా
 దిలోనిదూడ. సమా.వత్సతరము-కాఁడి మఱపఁ
 దగినకోడె. వత్సదంతము-దూడపంటిరూపుగల
వత్సరము-స.ఏఁడు. రూ.సంవత్సరము. [బాణము.
వత్సలుఁడు-స. ప్రేమకలవాఁడు. (స్త్రీ. వత్సల)
వత్సుఁడు-స. బాలుఁడు.
వదనము-స. 1. నోరు. 2. మొగము.
వదనిక-చూ. బదనిక.
వదర-తె.వదరుఁబోతు. [సమా.—ఁబోతు-ప్రేలరి.
వదరు-తె. 1. అదరు. 2. ప్రేలు. 3. సొరకాయ.
వదలు-తె. 1. ఊడు, వీడు. 2. కృ. విడుపు.
వదాన్యుఁడు-స. 1. మిక్కిలియీవికాఁడు. 2.మనో
 జ్ఞముగా మాటాడువాఁడు.
వదావదుఁడు-స. వక్త.

వదావళి-తె. (వదర+ఆవళి)వదరుఁబోతుతనము.
వది-తె. ఏనుఁగులోనగువానిఁబట్టుటకై త్రవ్వఁబడి
 చెత్తలోనగువానిచే కప్పఁబడినపల్లము.
వదినె-వి. (వధూనిక) 1. అన్నభార్య. 2. భార్య
 కక్క. 3. పెద్దదియగుమేనత్త మేనమామల
 కూఁతురు. రూ. వదినియ.
వదుఁడు-స. మాటలాడువాఁడు, వక్త.
వదులు-తె. 1. బిగువుతప్పు, సడలు. 2.కృ. బిగు
 వుకానిది. సమా. వదలుడి-(వదులు+ఇడి)
 బీఁటిక.
వద్ద-చూ. ఒద్ద.
వధము-స. చంపుట. క్రి. వధించు.
వధువు-స. 1. ఆఁడుది. 2. భార్య. 3. పెండ్లికూఁ
 తురు. 4. కోడలు. (వ్యు. క్రొత్తగా గృహము
 నకుఁ తేఁబడినది.)
వధూటి-స. 1. ఆఁడుది. 2. కన్యక. 3. కోడలు.
 (వ్యు. పుట్టింటనున్న యువతి.)
వధూనిక-స. అన్నభార్య. (వి. వదినె.)
వధ్యుఁడు-స. చంపఁదగినవాఁడు.
వనట-తె. వనరుట, శోకము.
వనపు-తె. పరిదేవనము, వాచారవము.
వనము-స. 1. అడవి. 2. తోఁపు. 3. జలము. 4.
 సమూహము. సమా. వనచరము-కోఁతి. రూ.
 వనేచరము. —జము-తామర. —ధి-సముద్ర
 ము. (ఇట్లు వనరాశి మొ.) —మాల-తోమా
 లె. —మాలి-విష్ణువు. వనాటము-వనమునఁది
 రుగుజంతువు. వనౌకసము-వానరము.
వనరు-తె. 1. దీనాలాపములాడు. 2. శోకించు.
 3. విలపించు. కృ. వనట, వనపు.
వనస్పతి-స. 1.పూవకకాచెడుచెట్టు.(పూచికాచునది
 వానస్పత్యము) 2. చెట్టు.
వనాయుజము-స.వనాయుదేశమందుపుట్టినగుఱ్ఱము.
 రూ. వానాయుజము.
వని-స. 1. అడవి. 2. వానప్రస్థుఁడు.
వనిక-స. 1. అడవి. 2. తోఁపు.
వనిత-స. ఆఁడుది. (వ్యు. కోరఁబడినది.)
వనీపకుఁడు-స. యాచకుఁడు.
వన్నియ-వి. (వర్ణము) 1. రంగు. 2. వర్ణన. 3.

బంగారుమేలిమి. 4. వర్ణపుపూ(త. 5. ప్రత్య
యము. 6. అలంకారము. 7. అందము. 8.
కాంతి. 9. విధము. 10. ప్రసిద్ధి. రూ. వన్నె.
సమా. వన్నెకత్తె-1. సౌందర్యవతి. 2. విలాస
వతి. (పుం. వన్నెకా(డు.) —లా(డి-విలాస
వతి. (పుం. వన్నెలా(డు.)
వన్యము-స. అడవియందు(బుట్టినది. [కావ్వ.
వప-స. కడుపులోబొడ్డుక్రిందనుండుఉల్లిపొరవంటి
వపనము-స. 1. గొఱుగుట. 2. విత్తుట.
వపువు-స. 1. శరీరము. 2. చక్కనిరూపు.
వప్త-స. 1. తండ్రి. 2. విత్తెడువా(డు.
వప్రము-స. 1. కోట. 2. కోటకొఱడు. 3.కొండ
నెత్తము. సమా. వప్రక్రీడ-మృగములు కొమ్ము
లతో భూమిని కోరాడెడియాట.
వమనము-స. వాంతి, డోకు. రూ. వమి.
వమ్ము-తె. 1. నాశము. 2. వ్యర్థము.
వమ్రి-స. చెదలు. రూ. వమ్రిక, వమ్రము.
వయనము-స. నేత. [వయస్సు.
వయసు-స. 1. ప్రాయము. 2. యౌవనము. రూ.
వయస్య-స. చెలికత్తె. (పుం. వయస్యు(డు.)
వయాళి-వి. (వాహ్యాళి) విహారము. రూ.వయ్యాళి.
వయ్యంది-తె. కుంపటి.
వయ్యము-తె. వ్యర్థము. రూ. వాయము.
వఱ-తె. 1. మేర. 2. దా(క.
వరండము-స. 1. మొగమందలిబొటిమ. 2. లోప
లితిన్నె. 3. గడ్డివామి. 4. సమూహము.
వర(కు-తె. చిక్కు, సంకటము. రూ. వరను.
వర(గలించు-తె. ప్రకాశించు.
వర(త-తె. 1. ఏఱు. 2. పల్లము. రూ. వ్రంత.
వరకము-తె. కఠినముగా పనిచేయించు శిక్ష.
వరకు-హిం. బంగారు మొ. వాని తేకు.
వఱగొడ్డము-తె. వంతరమాట.
వరట-తె.ఎండినపే(డచెక్క. స.ఆ(డుహంస.(మ
వరటు-తె. ఎండు, కృశించు. [గహంస వరటము)
వఱడు-తె. ముదినక్క. [4. వంతెన.
వరణము-స.1.వరించుట.2.వేష్టనము.3.ప్రహరి.
వరత్ర-స. టంగువాఱు.
వఱద-తె. వెల్లువ. సమా. —గుడి-పరివేషము.

వరను-చూ. వర(కు.
వఱపు-తె. కఱవు.
వరబడి-తె. —పై—.
వరము-స. 1. దేవతాదులచే పొంద(బడుకోరిక.
2. వరించుట. 3. శ్రేష్ఠము.క్రి.వరించు. సమా.
వరదు(డు-వరములిచ్చువా(డు, సమర్థు(డు.
—వర్ణిని-ఉష్ణకాలమున సుఖశీతలమును శీతకా
లమున సుఖోష్ణమునైనయంగములుగలిగి భర్త
యం దనురాగముగలఉత్తమస్త్రీ.వరాంగము-1.
తల. 2.ఆ(డు మగల గుఱి. 3.ఏను(గు. వరా
రోహ-1. ఉత్తమస్త్రీ. 2. గొప్పపిఱు(దులుగల
ఆ(డుది. [పించు.
వఱలు-తె. 1. ప్రకాశించు. 2. ప్రవర్తిల్లు. 3.వ్యా
వరవ-తె. నీళ్లువచ్చునట్లేర్పఱచినకాలువ.
వరవు-తె. దాసి. రూ. వరవుడు.
వరవుడము-తె. దాస్యము. [నాణెము. రూ. వరా.
వరహా-వి. (వరాహ) వరాహముద్రగలబంగారు
వరాటకము-స. 1. గవ్వ. రూ.వరాటిక.2.తామర
పూస. 3. మోకు. [చునది.)
వరాహము-స. పంది. (వ్యు: మంచిపైరులను చెఱ
వరి-చూ. వడ్లు.
వరివసితు(డు-స. ఉపాసింప(బడినవా(డు. రూ. వరి
వరివస్య-స. ఉపాసనము. [వస్యితు(డు.
వరిష్ఠు(డు-స. అత్యధికశ్రేష్ఠు(డు.
వరీయు(డు-స. చాలశ్రేష్ఠు(డు.
వరు(డు-స. 1. పెండ్లికొడుకు. 2. మగ(డు. 3.
జే(డు. 4. శ్రేష్ఠు(డు.
వరుగు-తె. ఎండవేసిన కాయ మొదలగునవి.
వరుజు-తె. మడిగనిమ.
వరుణు(డు-స. పడమటిదిక్కునకధిపతి,నీటిఱే(డు.
సమా. వరుణాత్మజ-కల్లు, వారుణి.
వఱువట్లు-తె. (వట్లు+వట్లు) మిక్కిలిపట్టుటలు.
క్రి. —గొను-మిక్కిలియెండు.
వఱువాత-తె. ప్రాతఃకాలమున.
వరుస-తె. 1. పంక్తి. 2. పరంపర. 3. వంతు.
4. క్రమము. 5. బంధుత్వక్రమము. 6.సామ్య
ము. 7. విధము. సమా. —మొగ్గరము-దండ

వ్యూహము. [చక్రపునెమ్ములు.
వరూథము-స. 1. కవచము. 2. గృహము. 3.
వరూథిని-స. సేన. (వ్యు. రక్షణకైపోరునది)
వరేణ్యుఁడు-స. శ్రేష్ఠుఁడు.
వర్గము-స. 1. అధ్యాయము. 2. తెగ. (అరిషడ్వర్గము: కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము.) [క్రి. వర్గించు.
వర్గు-తె. పేరువరుసగా వ్రాసినలెక్క. రూ. వర్ఘువు.
వర్చస్సు-స. 1. తేజస్సు. 2. రూపము. [పిడుచు.
వర్జనము-స. 1. విడుపు. 2. ఈవి. క్రి. వర్జించు-
వర్జనీయము-స. విడువఁదగినది. రూ. వర్జ్యము.
వర్ణకము-స. 1. చందనము. 2. చందనపుపూఁత. 3. వన్నె. 4. ప్రత్యయము.
వర్ణనము-స. పొగడ్త. క్రి. వర్ణించు.
వర్ణము-స. 1. రంగు. 2. అక్షరము. 3. బంగారు. 4. రూపము. 5. పూఁత. (రంగులైదు: శుక్లము, కృష్ణము, పీతము, హరితము, రక్తము.) 6. జాతి. (ఇవినాలుగు: బ్రాహ్మణ, క్షత్త్రియ, వైశ్య, శూద్రులు.)
వర్ణాటుఁడు-స. 1. గాయకుఁడు. 2. ముచ్చి. 3. ఆఁడుదానివలన బ్రదుకువాఁడు. [కాఁడు.
వర్ణి-స. 1. బ్రహ్మచారి. 2. ముచ్చి. 3. వ్రాఁత
వర్ణితము-స. స్తుతింపఁబడినది.
వర్ణిలింగి-స. తాఁటదమ్మఁడు.
వర్తకము-స. వ్యాపారము (పుం. వర్తకుఁడు.)
వర్తనము-స. 1. నడవడి. 2. జీవనము. క్రి. వర్తించు, వర్తిల్లు, వర్తిలు, ఉండు, నడచు.
వర్తని-స. 1. త్రోవ. 2. కాలిజాడ.
వర్తమానము-స. 1. వృత్తాంతము. 2. జరుగుచున్నది (కాలము)
వర్తి-స. 1. దీపపువత్తి. 2. దీపము. 3. కంటికాటుక. 4. వర్తించువాఁడు. సమా. —ధూపము-ఊఁదువత్తి.
వర్తిష్ణువు-స. వర్తించువాఁడు. [బవిర.
వర్తులము-స. వట్రువ. సమా. వర్తులాభరణము-
వర్త్మము-స. 1. త్రోవ. 2. కనుఱెప్ప.
వర్ధకి-స. వడ్రంగి.
వర్ధనము-స. 1. పెరుఁగుట. 2. నఱకుడు. క్రి. వర్ధిల్లు-పెరుఁగు. ప్రే. వర్ధించు.
వర్ధమానము-స. 1. పెరుఁగుచున్నది. 2. మూఁకుడు.
వర్ధితము-స. 1. పెంచఁబడినది. 2. నఱకఁబడినది. 3. నిండినది.
వర్ధిష్ణువు-స. వృద్ధిపొందువాఁడు.
వర్ధ్రి-స. టంగువాఱు. రూ. వధ్రి.
వర్మము-స. కవచము. రూ. వర్మవు.
వర్మితుఁడు-స. కవచముతొడిఁగినవాఁడు.
వర్యా-స. 1. తనంతట మగనివరించు ఆఁడుది. 2. ముఖ్యురాలు.
వర్వర-స. పెనుతిండిదినునట్టి ఒక తెగ పురువు.
వఱ్ఱు-తె. ప్రవాహము. క్రి. వఱ్ఱొద్దు-ప్రవహించు.
వర్ష-స. వానకాలము.
వర్షము-స. 1. వాన. 2. సంవత్సరము. 3. భారతాది. (ఇవితొమ్మిది: భారతము, రమ్యకము, కింపురుషము, హరి, భద్రాశ్వము, కురువు, హిరణ్మయము, ఇలావృతము, కేతుమాలము.) సమా. వర్షాశనము - ప్రభువులు విద్వాంసులు మున్నగువారికిచ్చు సంవత్సరగ్రాసము. వర్షోపలము-వడగల్లు. (వ్యు. చుట్టి ముట్టుకొనునది.)
వర్షణము-స. వానకురియుట.
వర్షవరుఁడు-స. పేడి. రూ. వర్షధరుఁడు.
వర్షాభువు-స. 1. ఆఁడుకప్ప. రూ. వర్షాభ్వి. 2. కప్ప. 3. ఎఱ్ఱ. 4. వర్షాకాలమునఁబుట్టునది.
వర్షీయుఁడు-స. ఏండ్లుచెల్లినవాఁడు. [రూపము.
వర్ష్మము-స. 1. శరీరము. 2. మిక్కిలిచక్కని
వల-స. 1. చేఁపలఁబట్టుజాలము. 2. మృగ, పక్షులఁబట్టువాగుర. 3. కామము. 4. వృత్తియందు వలను శబ్దమునకుమీఁదివర్ణము లోపింపఁగామిగిలినరూపము. సమా. వలకడ-దక్షిణదిక్కు. —కన్ను-1. కుడికన్ను. 2. వలలోనికన్ను. —కాఁక-మదనతాపము. —కారి-వలపించునది. —కేలు-కుడిచేయి. —దొర-మదనుఁడు. (ఇట్లు వలరాజు మొ.) —పల-కుడిభాగము. క్రి. వలపలించు-వలగొను. వలపలిగిలుక-రేఫము యొక్క రూపాంతరనామము. 'ఽ' —మురి-దక్షిణావర్తశంఖము. —మురితాలుపు-విష్ణువు. —వంత-మన్మథవ్యథ. క్రి. —కట్టు-అనుకూలపఱచు. —గొను-ప్రదక్షిణించు.

వలఁకు-తె. దిక్కు. రూ. వలఁకువు, వలను.
వలఁతి-తె. 1. ఆఁడుది. 2. నేర్పరి. 3. అధీనము. 4. అనుకూలము.
వలక్ష-స. తెలుపు. రూ.వళక్షము.సమా.—గువు-తెల్లనికిరణములు గలవాఁడు, చంద్రుఁడు.
వలగ్నము-స. నడుము. రూ. అవలగ్నము.
వలచు-తె. 1. వాసనగొట్టు. 2. కోరు. 3.కామించు. రూ. వల్చు. కృ. వలపు.
వలతి-తె. స్థానము, చోటు.
వలదు-తె. ఆధిక్యము. [యము. రూ. వల్ల.
వలన-తె. (వలను+అ) పంచమీవిభక్తి ప్రత్య
వలనము-స. 1.కంటిపాపతిరుగుడు. 2.తిరుగుడు.
వలను-తె. 1. దిక్కు. 2. ప్రక్క. 3. ఉపాయయము. 4. నేర్పు. 5. ప్రదక్షిణము. 6. శకునము. 7. విధము. 8. ఒప్పిదము. 9. ఉచిత్వము. 10. అనుకూల్యము. 11. కుడిదిక్కు. 12. యుక్తము.
వలపు-తె. 1. వాసన. 2. కోరిక. 3. కామము. రూ. వల్పు. సమా. —కత్తె-కాముకి. (పుం. —కాఁడు.) —కీలు-పోఁకముడి, నీవి. —మోపరి-వాయువు, గంధవహుఁడు. —రాయఁడు-మదనుఁడు.
వలభి-స. 1. కొణిగ. 2. చంద్రశాల [చున్నది.
వలమానము-స. 1. తిరుగుచున్నది. 2. చలించు
వలము-తె. 1. విస్తారము. 2. స్థూలము.
వలయము-స. 1. కడియము. 2.కుండలాకారము.
వలయితము-స. చుట్టఁబడినది.
వలయు-తె. 1. ఇష్టమగు. 2. ఆవశ్యకమగు. 3. యుక్తమగు. 4.విహితమగు. 5.వలయితమగు.
వలవలన-తె. వదులైనది.
వలస-తె. దేశమువిడిచి పరదేశమునకేగుట.
వలాహకము-స. 1. మేఘము. 2. కొండ. (వ్యు. బలమునువిడువనిది.)
వలి-తె. 1. శైత్యము. 2. కంపము. సమా. —పని-శైత్యోపచారము. —మల-మంచుకొండ. —మొలక-వాయుపుత్త్రుఁడు. —వెలుఁగు-చంద్రుఁడు. క్రి. —గొను-1. చలిగొను. 2. వణఁకు. స. 1. కడుపుమీఁదిముడుత. 2. ముడుత. రూ. వళి. సమా. వలీముఖము-కోఁతి. (వ్యు. ముడుతలమొగము కలది)
వలితము-స. 1. వల్గితము. 2. చుట్టఁబడినది. 3. చలనమొందినది.
వలిపము-తె. 1. మడుఁగుబట్ట. 2. సన్నని తెల్లవస్త్రము. 3. పరిశుద్ధము. 4. తెల్లనైనది. రూ. వల్పము, వెలిపము. [ట్టు-వడఁకువాఁడు.
వలిపిరి-తె. 1. చలి. 2. వడఁకు. సమా. —గొ
వలియు-తె. 1. సన్నగిలు. 2. డయ్యు. కృ. వలి
వలుఁద-తె. స్థూలము. రూ. వల్ద. [పము.
వలుకు-తె. తగవు. రూ. వసకు.
వలువ-తె. 1. సన్నవస్త్రము. 2. వస్త్రము. రూ. వలువము, వల్వ, వలువు, వల్వము.
వలె-తె. పోలె. [లము. 2. తునియ.
వల్కము-స. 1.చెట్టుమీఁదిపట్ట, నార. రూ. వల్క
వల్గ-స. వాగె.
వల్గనము-స. మీఁదికి కాళ్లు కదలించుచు పరుగిడు అశ్వగతి. రూ. వల్గితము, వలితము.
వల్గువు-స. 1. కొరివెంద్రుక. 2. మేఁకపోతు. 3. చక్కనిది.
వల్మీకము-స. పుట్ట. సమా. వల్మీకపాదుఁడు-పుట్టకాలివాఁడు. వల్మీకభవుఁడు-వాల్మీకి.
వల్ల-తె. 1. చూ. వలన. 2. అనుకూలము.
వల్లకాడు-తె. (వల్లడి+కాడు) శ్మశానము.
వల్లకి-స. వీణ.
వల్లడి-తె. 1. అకారణమైనయాపద. 2. కొల్ల. సమా. —కాఁడు-వల్లడిచేయువాఁడు.
వల్లభము-స. 1. మేలుజాతిగుఱ్ఱము. 2.ప్రియము.
వల్లభుఁడు-స. 1. ప్రియుఁడు. 2. అధిపతి.
వల్లము-తె. వరహాలసంచి. రూ. వల్లవము.
వల్లరి-స. 1. చిగిర్చినలేఁగొమ్మ. 2. తీఁగ.
వల్లవుఁడు-స. 1. వంటవాఁడు. 2. గొల్లఁడు.
వల్లి-స. తీఁగ.
వల్లించు-తె. వల్లెవేయు.[వలయము. రూ.వళిగము.
వల్లిగము-వి. (వలయము) బొక్కెనమీఁది యినుప
వల్లియ-తె. పసులఁగట్టుత్రాడు. రూ. వల్లె.
వల్లూరము-స. 1. కఱవాడు. 2. పందినంజుడు.
వల్లె-తె. 1. వల్లియ. 2. వరుణునిపాశము. 3. చె

ప్పినదే మరల మరలఁజెప్పుట. 4.అంగీకారార్థకము. సమా. —తాలుపు-వరుణుఁడు, పాశి. —వాటు-మెడనుండి యిరుప్రక్కల పొడవుగా జాఱవిడిచిన యుత్తరీయము. రూ. వలెవాటు. క్రి. వల్లెవేయు-పునశ్చరణముచేయు.

వశము-స. 1 లోఁకువ. 2. ఇచ్ఛ. 3. ప్రభుత్వము. (వి. వసము) సమా. వశంవదుఁడు-లోఁకువయగునట్లు మాటలాడువాఁడు. వశవర్తి-విధేయుఁడు.

వశి-స. 1. లోఁకువైనవాఁడు. 2. జితేంద్రియుఁడు.

వశికము-స. శూన్యము. [రించు.

వశీకరణము-స. లోఁకువగాఁజేయుట. క్రి. వశీక

వశ్యము-స. లోఁకువైనది. సమా. వశ్యౌషధము-పెట్టుమందు. [హవిస్సు.

వషట్కృతము-స. అగ్నియందు వ్రేల్వఁబడినది,

వస-స. వస. వి. చూ. వజ.

వసంతము-తె. పసుపు సున్నము కలిపిన ఎఱ్ఱనీళ్లు. స. ఒకఋతువు. సమా. వసంతద్రుమము-మామిడి.

వసతి-తె. సౌఖ్యము. స. 1. ఇల్లు. 2. ఉనికి.

వసనము-స. 1. ఉనికి. 2. వస్త్రము.

వసము-వి. (వశము) 1. అధీనత. 2. శక్యము.

వసార-తె. కూటమునకు ప్రక్కనసుండుకట్టడము, పంచాది. రూ. వసారా.

వసి-తె. 1. మిక్కిలి. 2. కొనచెక్కినకొయ్య. 2. మీఁదు మొనగానాటినమేకు. 3. ముల్లు. క్రి. —గొను-పూను. —వాడు-మిక్కిలివాడు. కృ. వసివాళ్లు. స. ఉనికి. క్రి. వసించు-ఉండు.

వసుధ-స. భూమి. (వ్యు. వసువును ధరించునది)

వసులు-తె. తొలఁగు.

వసువు-స. 1. బంగారు. 2. రత్నము. 3. ధనము. 4. ప్రజాపతికొడుకు. (వీ రెనమండ్రు : ధరుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, అహుఁడు, అనిలుఁడు, అగ్ని, ప్రత్యూషుఁడు, ప్రభాసుఁడు.) సమా. వసుంధర-భూమి. (ఇట్లు వసుగర్భ, వసుధ, వసుమతి మొ.)

వస్తి-స. 1. బద్దె. 2. పొత్తికడుపు.

వస్తువు-స. పదార్థము, బండము.

వస్త్రము-స. వలువ, బట్ట.

వహనము-స. వహించుట. క్రి. వహించు-తాల్చు.

వహము-స. వాహనము.

వహి-తె. విధము. హిం. లెక్కలపుస్తకము.

వహేలనము-స. తిరస్కారము. రూ. అవహేలనము, హేళనము.

వహ్ని-స. అగ్ని. సమా. —శిఖము-కుంకుమపువ్వు.

వళక్షము-స. తెలుపు.

వళావళి-తె. 1. కుతూహలము. 2. విజృంభణము.

వళి-స. చూ. వలి.

వళిరుఁడు-స. మెల్లకంటివాఁడు. రూ. వళీరుఁడు.

వఱకు-చూ. వలుకు.

వా

వా-తె. 1. నోరు. 2. వాదర. రూ. వాయి. సమా. వాకట్టు-వాగ్బంధనక్రియ. వాకాటు-వాగ్వాదము. వాకిలి-(వా+ఇలు) గృహద్వారము. వాచూరు-ఇంటిముంజూరు. వాతెఱ-(వా+తెఱపి) పెదవి. వాదర-(వా+దార) కత్తిపదను. వాదోడు-వాక్సహాయము. వావాదు-ఉపన్యాసము. క్రి. వాకొను-1. మాటాడు. 2. అఱచు. వాక్రుచ్చు-(వా+కూర్చు) 1. పేరుచెప్పు. 2. మాటాడు. వాచఱచు-మొఱవెట్టు. వాచారు-పరిదేవనము చేయు. కృ. వాచారపము, వాచరము. వాపుచ్చు-1. నోరుతెఱచు. 2. చెప్పు. వాపోవు-1. అఱచు. 2. ఏడ్చు. కృ. వాపోక. వాయోడు-మాట

వాంచు-చూ. వంచు, వంగు. [పిఱికియగు.

వాంఛ-స. కోరిక. క్రి. వాంఛించు.

వాంఛితము-స. కోరఁబడినది. [బడినది.

వాంతము-స. 1. వాంతియొత్తఁబడినది. 2. క్రక్కఁ

వాంతి-స. వెడలఁగ్రక్కుట, డోకు. సమా. వాంతిభ్రాంతి-మరిడివ్యాధి, కలరా. [వాఁడు.

వాంశికుఁడు-స. పిల్లనఁగ్రోవి. (వంశము) నూఁదు

వాఁక-తె. 1. వైపు. 2. ఏఱు. రూ. వంక. సమా. —తాలుపు-శివుఁడు. [రూ. వాగర్త.

వాఁగరత-తె. (వాఁగులు+అరత) సముద్రతీరము.

వాఁగడుపు-తె. (వాఁపు+కడుపు) వాఁపుగలకడుపు.

వాఁగు-తె. 1. వదరు. 2. మ్రోఁగు. 3. సెలయేఱు. 4. సైన్యము. 5. బ. అలలు.

వాఁగుడు-తె. 1. వదరుట. 2. మ్రోఁత.
వాఁచు-తె. 1. ఏఁకరు. 2. ఊఁదు. కృ. వాఁపు.
వాఁడి-తె. 1. పదను. 2. శౌర్యము. 3. తీక్ష్ణము. 4. క్రూరము. సమా. —మగఁడు-శూరుఁడు.
వాఁడిమి-తె. 1. ప్రతాపము. 2. శౌర్యము. 3. పదను. [వారలు),
వాఁడు-తె. అమనుష్యుఁడు. (బ. వాండ్రు, వారు,
వాఁత-తె. తెవులుగొంటులగు పశ్వాదులకువేయు
వాఁపి-తె. వాఁపురోగముగలవాఁడు. [చూఁడు.
వాఁపిరి-తె. ఏఁకరుట. సమా. —గొట్టు-ఏఁకరు
వాఁపు-తె. 1. ఊఁదు, శోఫ. 2. ఏఁకట.[వాఁడు.
వాకము-తె. వాటము.
వాకు-స. 1. పలుకు. 2. సరస్వతి. రూ. వాక్కు, వాచ. సమా. వాక్పతి-1. బ్రహ్మ. 2. బృహస్పతి. 3. కవి. (ఇట్లువాగీశుఁడు మొ.) వాఙ్మయము-భాషాసంబంధమైనది. వాఙ్ముఖము-ఉపన్యాసము. వాఙ్మూలము-నోటినుండి చెప్పించుట. వాగ్వాదము-వాక్కలహము.
వాక్యము-స. భావముగల పదసముదాయము.
వాగ-వి. (వల్గ) గుఱ్ఱపు కళ్లెమునకు తగిలించు పగ్గము. రూ. వాగె. [తూలిక.
వాగఱ-తె. (వ్రాయు+కఱ్ఱ) చిత్తరువువ్రాయు
వాగుర-స. 1. ఉరి. 2. వల. సమా.వాగురికుఁడు-వలతో వేఁటాడిజీవించువాఁడు.
వాగె-చూ. వాగ.
వాగ్మి-స. 1. చిలుక. 2. బృహస్పతి. 3. యుక్తియుక్తముగా మాటలాడువాఁడు.
వాచ-చూ. వాకు. సమా. వాచంయముఁడు-మూకవ్రతముకలవాఁడు. [2. తరగతిపాఠపుస్తకము.
వాచకము-స. 1. వాచ్యార్థమును తెలుపు శబ్దము.
వాచరము-చూ. వాచారు.
వాచస్పతి-స. బృహస్పతి.
వాచాటుఁడు,వాచాలుఁడు-స. వదరుఁబోతు.
వాచించు-స. 1. చెప్పు. 2. చదువు.
వాచికము-స. సమాచారము.సమా.వాచికపత్త్రిము-
వాచ్యము-స. చెప్పఁదగినది. [వార్తాపత్త్రిక.
వాజ-తె. రోఁత. [శక్తి. (వ్యు. వేగముగలది.)
వాజి-స. 1. గుఱ్ఱము. 2. పక్షి. 3. బాణము. 4.

వాటము-తె. 1. జాఱుపుగానుండునది. 2.అనుకూలమైనది. 3. సక్తమైనది. 4. పొందికైనది. 5. ఓర. స. 1. త్రోవ. 2. చుట్టువెలుగు వేసిన చోటు. 3. తోఁట.
వాటి-స. 1. కూర లోనగువాని తోఁట. 2.ముండ్లకంచె. 3. ఇల్లు. 4. ఇంటియడుగు.
వాటిక-స. 1. తోఁట. 2. ఇంటియడుగు.
వాటు-తె. 1. వైచుట. 2. దెబ్బ.సమా.—ఁగాలు-నడచునపుడుప్రక్కవాటుగాపోవుకాలు. —ఱాయి-దొంగ లేతీకొనిపోవురాయి.క్రి.వాటులాడు-కొట్లాడు. వాట్లేఁడు-కొట్లాడువాఁడు.
వాడ-తె. వాసన. సమా. —గాలి-మలయమారుతము వి. (వాటము) 1. వీథి. 2. ఇండ్లవరుస. రూ. వాడకట్టు. సమా. —వదినె-వేశ్య.
వాడిక-తె. చెప్పకచూపకఉంచినయిల్లడ, ఉపనిధి.
వాడు-తె. 1. మ్లానమగు. 2. ఉపయోగపఱచు. క్రి. —కొను-1. ఉపయోగించుకొను. 2. జనులు ప్రవాదముగాచెప్పుకొను. —దెంచు,-పాఱు, వాడఁబాఱు-వాడు.
వాడుక-తె. 1. ఉపయోగము. 2. అభ్యాసము. 3. వ్యవహారము. క్రి. —పడు-అలవడు.
వాడుదల-తె. అభ్యాసము, వాడుక.
వాణి-స. 1. పలుకు. 2. పలుకుఁజెలి, సరస్వతి.
వాణిజుఁడు-చూ. వణిజుఁడు.
వాణిజ్యము-స. వణిగ్వ్యాపారము. రూ. వణిజ్య.
వాణిని-స. 1. ఆటకత్తె. 2. కుంటెనకత్తె. 3. ముగ్ధ. 4. విదగ్ధ. (వ్యు. నేర్పరియైనస్త్రీ.)
వాతము-స. గాలి. సమా. వాతప్రమి,—మృగము-గాలికెదురుగ నడచు ఇఱ్ఱివంటి మృగము. వాతాయనము-కిటికీ. వాతాయువు-1. జింక. 2. వాతమృగము.
వాతులి-స. పెద్దగబ్బిలము
వాతూలము-స. 1. గాలి. 2. సుడిగాలి.
వాత్య-స. సుడిగాలి. [ప్రేమము.
వాత్సల్యము-స. వత్సలత్వము, పుత్త్రాదులందుఁగల
వాదనము-స. వీణాదిచతుర్విధవాద్యధ్వని.
వాదము-స. 1. వాగ్వివాదము. 2. రసవాదము.3. తగవు. క్రి. వాదించు-1. వాదాడు. 2. తగ

వాడు. (వి. వాదు) [వాఁడు.
వాది-స. 1. తగవునకుపోయినవాఁడు. 2.వాదించు
వాదిత్రము-స. 1. తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము అను వాద్యచతుష్టయము.2.వాద్యధ్వని,
వాదు-వి. వాదము. క్రి. వాదడుచు, వాదాడు, వాదు
వాద్యము-స. వీణ లోనగునది. [లాడు-తగవాడు.
వాన-తె. 1. వర్షము. 2. వర్షాకాలము. సమా.—కాళ్లు-వర్షధారలు. —కోయిల-1. చాతకపక్షి. 2. ఒకతెగపాము. —జాలిపులుఁగు-హంస. —తఱి-వర్షర్తువు. —నెచ్చెలి-చాతకపక్షి. —పాము, —పేగు-ఎఱ్ఱి. —రాయి-వడగల్లు.
వానప్రస్థము-స. ఒక ఆశ్రమము.
వానరము-స. కోఁతి.(వ్యు. వనసంబంధి అని కొందఱు; నరునివలెనుండునది అని కొందఱు.)
వానస్పత్యము-స. పూచికాచెడుచెట్టు. (పూవకకాచునది వనస్పతి)
వానాయుజము-చూ. వనాయుజము.
వాని-తె. వాఁడి.
వానీరము-స. ప్రబ్బలితీఁగ.
వాను-తె. (కుండలు) చేయు. [వానెత.)
వానె-తె. ఒకతెగకోమటి. (పుం. వానీఁడు. స్త్రీ.
వాపము-స. 1. గొఱుగుట, 2.విత్తుట.3.నేయుట,
వాపి-స. నడబావి.
వామ-స. ఉత్తమస్త్రీ.
వామము-స. 1. ఎడమ. 2. సుందరము. 3. వక్రము. 4. హ్రస్వము. సమా. వామదేవుఁడు-శివుఁడు. —లోచన-1. మంచికన్నులుగల ఆఁడుది. 2. ఆఁడుది. (ఇట్లు వామాక్షి మొ.)
వామనము-స. దక్షిణదిగ్గజము.
వామనుఁడు-స. 1. విష్ణువు. 2. పొట్టివాఁడు.
వామలూరువు-స. పుట్ట. రూ. వామలూరము.(వ్యు. కుటిలముగా జంతువులచే త్రవ్వఁబడునది.)
వామి-తె. ప్రోగు. స. 1. ఆఁడుగుఱ్ఱము. 2. ఆఁడేనుఁగు. 3. ఆఁడునక్క.
వామిలము-స. 1.సుందరమైనది.2.గర్వముగలది.
వాము-తె. జొరు.
వాయ-తె. 1. దంచుటకొకసారి రోటిలోపోయఁదగినధాన్యము. 2. కొండసందిచ్చిననేల.
వాయనము-స. వ్రతోద్యాపనకాలమందు ఉపాయనముగానిచ్చు మోదకము.
వాయము-తె. వ్యర్థము. [క్కు మొ.)
వాయవ్యము-స. వాయువునకుసంబంధించినది. (ది
వాయసము-స. కాకి. (వ్యు. చాలవయస్సుకలది.)
వాయి-తె. 1. నోరు. 2. ముఖము. 3. ఖడ్గధార. రూ. వా. సమా. వాతరట్టు-వదరుఁబోతు. —వాఁడి-పరుషవాక్కులాడువాఁడు. వాతికాసు-పీనుఁగునోటికడసుంచు డబ్బు. —బియ్యము-పీనుఁగునోటవేయు బియ్యము. [కృ. వాయింపు.
వాయించు-తె. వీణాదివాద్యములనువాదనముచేయు.
వాయిదము-వి. వాద్యము.
వాయిదా-హిం. గడువు.
వాయువు-స. గాలి. (వ్యు.వీచునది.)(పంచవాయువులు : నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము.) సమా. వాయుసఖుఁడు-అగ్ని. [వారా.
వార-తె. లెక్కలయందలి ఎచ్చు తక్కువలు. రూ.
వారఁబట్టు-తె. (వా+రాజ+పట్టు.) ఆపోశించు.
వారకము-తె. లేనికాలమందు వడ్డిలేకయిచ్చి కలిగినకాలమందు మరల పుచ్చుకొనుధనాదికము.
వారడి-తె. లోటు. [స. వారించునది.
వారణ-స. చెలియలికట్ట. [ప్రతిఘటించునది.)
వారణము-స. 1. ఏనుఁగు. 2. వారించుట. (వ్యు.
వారణాసి-స. కాశి. (వ్యు. వరుణ, అసి అనునదుల నడుమనుండునది.)
వారధి-తె. వంతెన.
వారము-తె. 1. గుఱ్ఱము. రూ. వారువము, వార్వము. 2. పంటపెట్టువాఁడు భూస్వామికిచ్చుభాగము. స. 1. తడవ. 2. సమూహము. 3. ఏడుదినములు. 4. సూర్యాదివాసరము. (ఇవియేడు: ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శని వారములు)సమా.వారముఖ్య-జనులచేసత్కరింపఁబడినవేశ్య.—యాత్రికుఁడు-పెండ్లిచుట్టము. —బాణము-కవచము.—స్త్రీ-వేశ్య. (ఇట్లువారకాంత, వారవనిత, వారాంగన మొ.)
వారాన్నిధి-స.సముద్రము.(వ్యు. నీటికిఉనికిపట్టు.)

వారాశి-స. —పై.—రూ. వారిరాశి. [పంది.
వారాహి-స. 1. ఒకమాతృక. 2. అడవియాఁడు
వారి-స. నీళ్లు. సమా. —జము-1. తామర. 2. శంఖము. 3. ఉప్పు.—దము-మేఘము. —ధి-సముద్రము. రూ. వార్ధి. —వాహము-మేఘము.
వారించు-స. అడ్డగించు.
వారు-తె. 1. రెండుచేతులతో చివ్వు. 2. రెండుచేతులతో జౌరు. 3. ఉడుగు. 4. వడియు. ప్రే. వారుచు, వార్చు. కృ. వారుపు, వార్పు.
వాఱు-తె. సన్నగాఁగోసినతోలు. సమా. వాఱెన-నొగతోకాఁడినిచేర్చికట్టుదారము.
—పీఁట-ఏడికోలకు కాడికి నడుమ ఆనికగా నమర్చిన పీఁట.
వారుకము-స. పాడె.
వారుణి-స. 1. పడమటిదిక్కు. 2. సారాయి.
వారువము-తె. గుఱ్ఱము. రూ. వారము, వార్వము, వావురము. సమా. వారువపుజన్నము-అశ్వమేధయాగము. —టగ్గి-బడబాగ్ని.
వార్చు-తె. 1. ఆచమించు. 2. ప్రతీక్షించు. 3. వారఁజేయు. రూ. వారుచు. కృ.వారుపు,వార్పు.
వార్త-స. 1. వృత్తాంతము. 2. వర్తనము. సమా. వార్తావహుఁడు - సమాచారముకొనిపోవువాఁడు. (ఇట్లువార్తాహరుఁడు మొ.)
వార్తాకము-స. వంగచెట్టు. [చేయుగ్రంథము.
వార్తికము-స. ఉక్తానుక్తదురుక్తార్థములనువ్యక్తము
వార్తికుఁడు-స. సందేశహరుఁడు, దూత.
వార్ధకము-స. వృద్ధత్వము. రూ. వార్ధక్యము.
వార్ధి-స. సముద్రము. రూ. వారిధి. [డు.
వార్ధుషికుఁడు-స. వడ్డికిచ్చిజీవించువాఁడు,కుసీదుఁ
వార్షికము-స. వర్షాకాలమునఁబుట్టినది. 2. వత్సరపరిమితిగలది.
వాలకము-తె. 1. మోసము. 2. వేషము.
వాలధి-స. తోఁక.
వాలము-తె. బెబ్బులి. స. 1. తోఁక. 2. తలవెండ్రుక. 3. కత్తి. సమా. వాలహస్తము-1. వెంద్రుకలు గల తోఁక. 3. వెండ్రుకలగుంపు.
వాలాయము-తె- 1. నిర్బంధము. 2.అనివార్యము. 3. నిరంతరము. 4. అవశ్యము. రూ. వాలెము. క్రి.వాలాయించు-1.నిర్బంధపడు. 2. నిర్బంధపఱచు. రూ. వాలయించు.
వాలిక-తె. 1. దీర్ఘము. 2. వాఁడియైనది.
వాలు-తె. 1. అతిశయించు. 2. క్రిందికిదిగు. రూ. వ్రాలు. 3. అతిక్రమించు. 4. వి. (వాలము) కత్తి. 5. దీర్ఘము. 6. వాఁడి. 7. క్రూరము. సమా. వాలారు-వాఁడియైనది. వాలిఁడి-తోఁకలేనిది.(కోఁతి) రూ.వాలఱుగుడు.వాలుఁగంటి-1. దీర్ఘములైన కన్నులుగల ఆఁడుది. 2. ఆఁడుది. రూ. వాల్గంటి. —కడుపు-బొజ్జ. —చుక్క-శుక్రుఁడు. —ప్రొద్దు-అపరాహ్ణము. —మగఁడు-శూరుఁడు. —మెకము-అడవిపంది.
వాలుగ-తె. ఒకతెగచేఁప. రూ. వాలువ. సమా. —కంటి-1. మీనాక్షి. 2. ఆఁడుది. —డాలు-
వాలూరు-తె. ఆలస్యమగు. [మదనుఁడు.
వాల్లభ్యము-స. 1. ఆధిపత్యము. 2. ప్రేమ.
వావదూకుఁడు-స. వాగ్మి.
వావి-తె. బంధుత్వము, వరుస.
వావిక-తె. కుత్తుకమొదటఁగల గుంట.
వావిరి-తె. 1. క్రమము. 2. అనుగతి. 3. ఉత్కర్షము. 4. అధికము.
వావురము-చూ. వారువము. [ర్షము. 4. అధికము.
వావృత్తము-స. వరింపఁబడినది.
వాశితము-స. 1. వాసనకట్టఁబడినది. 2. వాసెనకట్టఁబడినది. రూ. వాసితము.
వాస-తె. ఇంటికప్పుక్రిందవేయువెదురు. రూ. వాసము. క్రి. వాసపోయు-వాసములుపఱచు.
వాసంతము-స. 1. ఒంటె. 2. కోయిల. 3. తెమ్మెర. 4. వసంతసంబంధమైనది.
వాసంతి-స. 1. పూలగురివెంద. 2. అడవిమొల్ల.
వాసకము-స. ఇల్లు.
వాసకసజ్జిక-స. ప్రియుఁ డింటికివచ్చునని తెలిసి పడకిల్లు సింగారించి తానును సింగారించుకొని ఎదురుచూచు నాయిక.
వాసన-స. 1. గంధము. అనుభూతార్థస్మృతి.సమా. —కొడుపు-పెద్ద ఊఁదువత్తి.
వాసము-తె. చూ. వాస. స. 1. వస్త్రము. రూ. వాసస్సు. 2. ఇల్లు. సమా. వాసగృహము-పడకిల్లు.

వాసరము-స. దినము. [వాఁడు.)
వాసవుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. రత్నములుకల
వాసి-తె. 1.తారతమ్యము.2.ఆధిక్యము.3.లాభము.
4.ప్రసిద్ధి. 5. పరిమితి. 6.ఉత్కృష్టము. 7.
వాసించు-స. 1. వసించు. 2. వాసనకట్టు. [బాగు.
వాసితము-చూ. వాశితము.
వాసుకి-స. ఒకసర్పరాజు. [కొడుకు.)
వాసుదేవుఁడు-స. కృష్ణుఁడు. (వ్యు. వసుదేవుని
వాసువు-స. (నాట్య) బాలిక. [గ్రోలు.
వాసె-వి. (వంశము) పిల్లనఁగ్రోవి. రూ. వాసెఁ
వాసెన-వి. (వాసనము) ఆవిరిపోక ఎసటికుండ
మూతికిఁగట్టినగుడ్డ. సమా. —కుడుము-ఇడ్డెన.
వాస్తవము-స. యథార్థము.
వాస్తవికము-స. యథార్థమైనది.
వాస్తవ్యము-స. వసింపఁదగినది.
వాస్తవ్యుఁడు-స. గృహస్థుఁడు.
వాస్తువు-స.ఇండ్లుఏర్పఱుపఁదగినభూమి.[దేవత.)
వాస్తోష్పతి-స. ఇంద్రుఁడు. (వ్యు. గృహాదులకధి
వాహనము-స. ఎక్కఁదగిన ఏనుఁగు మొ.
వాహము-స. 1. గుఱ్ఱము. 2. ఎద్దు. 3. భుజము.
సమా. వాహద్విషము-ఎనుఁబోతు.
వాహిని-స. 1. నది. 2. 81 రథములు,81 ఏనుఁగులు, 243 గుఱ్ఱములు, 405 కాల్బరును గల సేన. సమా. వాహినీపతి-1.సేనాపతి. 2. సముద్రుఁడు.
వాహ్యము-స. 1. వాహనము.2.వహింపఁదగినది.
వాహ్యాళి-స. స్వారి. (వి. వయ్యాళి)
వాళి-తె. 1. పసులుపోవుదారి. 2. వాడుక.

వి

వి-స. విగతవిశేషార్థములిచ్చు ఒక ఉపసర్గము. (విజ్ఞానము, విధవ మొ. ఇవి క్రమముగాఅచ్చటచ్చట వ్రాయఁబడును.)
వింగడము-తె. 1. విస్తీర్ణము. 2. సుందరము.3. విపరీతము. క్రి. వింగడించు-వేఱుపఱచు.
వింజము-వి. వింధ్యము. [మరము.రూ.వింజామర.
వింజామరము-(మిశ్ర)(వెల్ల+చామరము) తెల్లచా
వింట-తె. వినుట.
వింత-తె. 1. ఆశ్చర్యము. 2. అరుదు. 3. అన్యము. సమా. —రాలు-అన్యురాలు. —వాఁడు-అన్యుఁడు. [2.అతిథ్యము.3.చుట్టము.4.అతిథి.
విందు-తె. 1. చుట్టములులోనగువారికిపెట్టుభోజన
వింధ్యము-స. ఒకపర్వతము. (వి.వింజము)[ము.
వింశతి-స. ఇరువది.
వింశము-స. ఇరువదవది. [లేనిది.
వికచము-స. 1. వికసించినది. 2. వెండ్రుకలు
వికటము-స. 1. మిక్కిలివంకరైనది. 2. విరివియైనది. సమా. వికటకవి-వికటముగామాటాడువాఁడు. క్రి. వికటించు-ఎదురుతిరుగు.
వికత్థనము-స. పొగడిక. [పోఁగొట్టువాఁడు.)
వికర్తనుఁడు-స. సూర్యుఁడు. (వ్యు. తమస్సును
వికలము-స. విచ్ఛేదమునొందినది.
వికల్పము-స. 1. భ్రాంతి. 2. మాఱుదల.
వికసనము-స. వికాసము. క్రి. వికసించు-విరియు.
వికసితము-స. వికసించినది.
వికస్వరము-స. వికసించునది. [2. తెవులు.
వికారము-స. 1. మనశ్శరీరముల మాఱుపాటు.
వికారి-స. 1. ముప్పదిమూఁడవసంవత్సరము. 2.
వికాసము-స. తెలివి. [వికారము గలది.
వికాసి-స. వికాసముకలది.
వికిరము-స. 1. పక్షి. 2. ఖండము. 3.శ్రాద్ధమున నిమంత్రితులుభుజించినపిమ్మటవిస్తరికిముందఱ
వికిరణము-స. వెదచల్లుట. [వేయు అన్నము.
వికీర్ణము-స. 1. వెదచల్లఁబడినది. 2. చెదరినది.
వికుర్వాణుఁడు-స. సంతోషమొందిన మనస్సుకలవాఁడు.
వికృతము-స. 1. వికారమొందినది. 2.తెవులొందినది. 3. రోఁతయయినది. [త్సరము.
వికృతి-స. 1. వికారము. 2. ఇరువదినాల్గవసంవ
విక్కవిరియు-తె. (విరియు+విరియు) మిక్కిలి విరియు.
విక్కు-తె. 1. విజృంభించు. 2. గర్వించు.
విక్రమ-స. పదునాలవసంవత్సరము.
విక్రమము-స. 1. అధికబలము. 2.ఆక్రమణము. 3. శౌర్యము. క్రి. విక్రమించు-1. వీర్యముచూపు. 2. శౌర్యముచూపు.

విక్రయము-స. అమ్మకము. క్రి. విక్రయించు.
విక్రయికుఁడు-స. అమ్మువాఁడు.
విక్రాంతి-స. విక్రమము.
విక్రాంతుఁడు-స. విక్రమించినవాఁడు.
విక్రియ-స. వికారము.
విక్రీతము-స. విక్రయింపఁబడినది.
విక్రేత-స. విక్రయించువాఁడు.
విక్రేయము-స. విక్రయింపఁదగినది. [విలపోవుట.
విక్లబము-స. భయశోకాదులచే కాలుసేతులు విల
విక్షిప్తము-స. 1. ఎగురవేయఁబడినది. 2. విసరి
వేయఁబడినది.[ట. 3. కదలిక.క్రి. విక్షేపించు.
విక్షేపము-స. 1, ఎగురవేయుట. 2. విసరివేయు
విఖ్యాతము-స. విఖ్యాతిచెందినది.
విఖ్యాతి-స. మిక్కిలిప్రసిద్ధి.
విఖ్యుఁడు-స. ముక్కుఁడి. రూ.విక్రుఁడు,విగ్రుఁడు.
విగడియ-వి. (విఘటిక) గడియలో అఱువదవ
విగతము-స. బొత్తిగాపోయినది. [భాగము.
విగమము-స. 1. నాశము. 2. విభజనము.
విగళనము-స. మిక్కిలిజాఱుట. [క్రి.విగాహించు.
విగాహము-స. మునుఁగుట. రూ. వినాహనము.
విగాహితము-స, మునిఁగినది.
విగుణము-స. విభిన్నగుణముగలది. [విఱుచు,
విగుర్వించు-తె. (విఱుచు+విఱుచు) చక్కఁగా
విగ్రహము-స. 1. శరీరము. 2. విభాగము. 3.
విస్తారము. 4. యుద్ధము. క్రి. విగ్రహించు-
విఘటిక-స. విగడియ. [పోరు.
విఘాతము-స. 1. అడ్డంకి. 2. పెద్దదెబ్బ. 3. చె
ఱుపు. క్రి. విఘాతించు-1. చెఱుచు. 2.చంపు.
విఘ్నము-స.అడ్డి.సమా.విఘ్నరాజు-వినాయకుఁడు.
విచక్షణుఁడు-స. 1. చదువరి. 2. నేర్పరి.
విచారణ-స. చర్చ.
విచారణీయము-స. చర్చింపఁదగినది.
విచారము-స. 1. ఆలోచనము. 2. సంతాపము.
క్రి. విచారపడు, విచారించు.
విచార్యము-స. విచారింపఁదగినది.
విచికిత్స-స. సంశయము.
విచిత్రము-స. 1. ఆశ్చర్యము. 2. చిత్రవర్ణము.
విచ్చలవిడి-తె. (విచ్చలు+విడి) స్వాతంత్ర్యము.

విచ్చవిచ్చలు-తె. యథాయథలు.
విచ్చు-తె. 1.విరియు. 2.చీలు. 3. విరియఁజేయు.
4. విడుచు. సమా. —కత్తి-ఒఱదీసినకత్తి.—
టాకు-చెవ్వాకు. —మొగ్గ-1. విరియుమొగ్గ.
2. చెల్లాచెదరు. [పోవు.
విచ్చేయు-వి. 1. విజయముచేయు, వచ్చు. 2.
విచ్ఛాయము-స. ఛాయపోయినది.
విచ్ఛిత్తి-స. 1. ఎడఁబాటు. 2. భూషణాదులు కొ
లఁదిగానున్నను ఒప్పిదముతోఁ పఁజేయు స్త్రీల
శృంగారచేష్ట. 3. పూఁత. 4. నఱకుడు.
విచ్ఛిన్నము-స. 1. ఎడఁబడినది. 2. పూయఁబడి
నది. 3. నఱకఁబడినది.
విచ్ఛేదము-స. 1. ఎడఁబాటు. 2. నఱకుడు.
విజనము-స. ఏకాంతము. (జనులులేనిది.)
విజయ-స. 1. పార్వతి. 2. పార్వతిచెలి. 3. ఇరు
వదియేడవసంవత్సరము. [విజయముచేయు.
విజయంచేయు-మిశ్ర. 1. వచ్చు. 2. పోవు. రూ.
విజయి-స. విజయముకలవాఁడు. [కులలోనొకఁడు.
విజయుఁడు-స. 1. అర్జునుఁడు. 2.విష్ణుద్వారపాల
విజాతి-స. 1. వేఱుజాతి. 2. విశేషజాతి.
విజాతీయము-స. విజాతిసంబంధమైనది. [షువు.)
విజిగీష-స. మిక్కిలిజయింపనిచ్ఛ. (పుం. విజిగీ
విజితుఁడు-స. జయింపఁబడినవాఁడు.
విజృంభణము-స. 1. చెలరేఁగుట. 2. వికసిం
చుట. క్రి. విజృంభించు. [పడు-భేదించు.
విజ్జోడు-తె. (వీడు+జోడు) సరికానిది. క్రి.—
విజ్జు-తె. వ్యాపించు.
విజ్ఞప్తి-స. విన్నపము.
విజ్ఞాతుఁడు-స. ప్రసిద్ధుఁడు.
విజ్ఞానము-స. విశేషజ్ఞానము. [విజ్ఞాపించు.
విజ్ఞాపనము-స. విజ్ఞప్తి. (వి. విన్నపము) క్రి.
విజ్ఞుఁడు-స. నిపుణుఁడు.
విటంకము-స. కొణిగయందలి గువ్వగూఁడు.
విటతటము-తె. తాఱుమాఱు. రూ. విటతాటము,
వీటతటము, వీటతాటనము, వీటతాటము.
విటపము-స. 1. కొమ్మ. 2. చిగురు.
విటపి-స. చెట్టు. (వ్యు. కొమ్మలుకలది)
విటపుఁడు-స. విటరాయఁడు.

విటి-స. జారిణి.
విటుఁడు-స. జారుఁడు. సమా. విటకత్తె-విటి. రూ. విటుకులాఁడి. —కాఁడు-విటుఁడు. —రాయఁడు-విటశ్రేష్ఠుఁడు.
విట్చరము-స. ఊరఁబంది. (వ్యు. విష్ఠనుతినునది.)
విట్టు-స. మలము, విష్ఠ.
విడంబనము-స. 1. అనుకరించుట. 2. మోసపుచ్చుట. క్రి. విడంబించు. (వి. వేడబము.)
విడవలి-తె. బోదకసవు.
విడి-తె. 1. అరుణకాంతి. 2. ప్రతాపము. 3. క్రోధము. 4. పరాక్రమము. 5. ప్రత్యేకము. 6. విడువఁదగినది. 7. విడుపు. 8. ఒంటరి. సమా. —గోలు-మాఱుపు. క్రి. —పడు-1. వీడు. 2. జాఱు. 3. తెగనుండి వేఱుపడు. 4. నిర్బంధమునుండి తొలఁగు. [టుగుదియ.
విడిచివాటుగుదియ-తె. భిండిపాలము. రూ. విడివా
విడిది-తె. 1. విడియుట. 2. విడిసినచోటు. సమా. విడిదల-విడిసినచోటు. —మట్టు-1. వాసస్థానము.
విడిముడి-తె. ధనము. [2. విడిది.
విడియము-వి. (వీటి) తాంబూలము. రూ. విడియ, విడెము, విడ్యము, వీడియము, వీడెము, వీడ్యము.
విడియు-తె. 1. ప్రయాణికులుదారిలోదిగు. 2. వీడు. 3. జాఱు. కృ. విడిది.
విడు-తె. వదలు. రూ. వీడు. కృ. విడుగడ.
విడుగడ-తె. విడుపు. రూ. విడుగర, విడుదల,
విడుగు-తె. వికసించు. [విడుమర.
విడుచు-తె. విడఁజేయు. కృ. విడుపు.
విడుత-తె. తడవ.
విడుదల-తె. విడుగడ.
విడుపు-తె. 1. విమోచనము. 2. దానము. రూ. విడ్పు. సమా. విడువరి-1. పరిత్యాగశీలుఁడు. 2. త్యాగశీలుఁ
విడుమర-చూ. విడుగడ. [డు. క్రి. విడువడు, విడివడు.
విడ్డూరము-తె. మూర్ఖము.
విడ్వరము-స. ఉపద్రవము.
విత-వి. (వృథ) వ్యర్థము. రూ. వితా.
వితండ-స. స్వపక్షపాతముగవాదించువాదము.
వితంతువు-స. విధవ. (వ్యు. తంతువులేనిది.)
వితంసము-స. మృగములపక్షులఁబట్టు ఉరిత్రాడు.

వితతము-స. విరివిచేయఁబడినది.
వితతి-స. 1. విరివి. 2. సమూహము.
వితథము-స. అసత్యమైనది. (మాట)
వితము-వి. విధము. సమా. వితమరి-కార్యదక్షుఁడు.
వితరణము-స. దానము, ఈవి.
వితరణి-స. దాత. [వితర్కించు.
వితర్కము-స. 1. ఊహ. 2. సంశయము. క్రి.
వితర్ది-స. తిన్నె. రూ. వితర్దిక.
వితస్తి-స. జేన.
వితా-చూ. విత. (వితావిత-మిక్కిలివ్యర్థము.)
వితాకు-తె. 1. నిశ్చేష్టత. 2. పారవశ్యము. 3. పరాకు. (పుం. వితాకుఁడు.) క్రి. —పడు.
వితానము-స. 1. మేలుకట్టు. 2. సమూహము.
వితీర్ణము-స. 1. దాఁటఁబడినది. 2. ఇయ్యఁబడి
వితీర్ణి-స. ఈవి, దానము. [నది.
విత్తనము-తె. బీజము. [విచారింపఁబడినది.
విత్తము-స. 1. ధనము. 2. తెలియఁబడినది. 3.
విత్తు-తె. 1. (గింజలు) చల్లు. 2. కృ. విత్తనము.
విదగ్ధుఁడు-స. 1. నేర్పరి. 2. చొరవకాఁడు.
విదళనము-స. 1. మిక్కిలిఖండించుట. 2. మిక్కిలిభేదించుట. క్రి. విదళించు.
విదళితము-స. విదళనముచేయఁబడినది.
విదారకము-స. చీల్చునది. [ము. క్రి. విదారించు.
విదారణము-స. 1 చీల్చుట. 2. చంపుట. 3. యుద్ధ
విదిక్కు-స. రెండుదిక్కులనడిమిమూల. (ఇవి నాలుగు : ఆగ్నేయము, నైరృతి, వాయవ్యము, ఈశాన్యము.) [బడినది.
విదితము-స. 1. అంగీకరింపఁబడినది. 2. తెలియఁ
విదియ-వి. (ద్వితీయ) పక్షమందు రెండవతిథి.
విదీర్ణము-స. చీల్పఁబడినది.
విదురు-తె. రాలు. రూ. విదులు. ప్రే. విదురుచు, విదుర్చు, విద్రుచు, విదులుచు, విదుల్చు.
విదురుఁడు-స. 1. ధృతరాష్ట్రునితమ్ముఁడు. 2.
విదుషి-స. విద్వాంసురాలు. [తెలిసినవాఁడు.
విదూషకుఁడు-స. పరిహాసకుఁడు.
విదేశము స. అన్యదేశము.
విదేశీయుఁడు-స. అన్యదేశస్థుఁడు.
విద్దె-వి. (విద్య) చదువు.

విద్య-స. 1. చదువు. 2. జ్ఞానము. (చతుర్విద్యలు : ఆన్వీక్షకి, త్రయి, వార్త, దండనీతి. షడ్విద్యలు : ఆకర్షణము, స్తంభనము, మారణము, విద్వేషణము, ఉచ్చాటనము, మోహనము. చతుర్దశవిద్యలు : చతుర్వేదములు, షడంగములు, మీమాంస, న్యాయశాస్త్రము, ధర్మశాస్త్రము, పురాణములు. అష్టాదశవిద్యలు : చతుర్దశవిద్యలతో ఆయుర్వేదము, ధనుర్వేదము, నీతిశాస్త్రము, అర్థశాస్త్రము.) సమా. విద్యార్థి-చదువుకొనువాఁడు. విద్యావంతుఁడు-చదువరి.

విద్యమానము-స. వర్తమానము.

విద్యుత్తు-స. మెఱపు.

విద్యోతించు-స. ప్రకాశించు. [వము.

విద్రవము-స, యుద్ధమునుండిపాఱుట. రూ. విద్రా

విద్రుతము-స. కరఁగఁబడినది.

విద్రుమము-స. 1. పగడము. 2. చిగురు.

విద్వాంసుఁడు-స.చదువరి,పండితుఁడు.(స్త్రీ.విదుషి)

విద్విషుఁడు-స. శత్రువు. [షించు.

విద్వేషము-స. పగ. రూ. విద్వేషణము. క్రి. విద్వే

విద్వేషి-స. పగవాఁడు.

విధము-స. 1. ప్రకారము. 2. విధి.

విధవ-స. ముండమోపి. (వ్యు. ధవుఁడులేనిది.)

విధాత-స. 1. బ్రహ్మ. 2. మన్మథుఁడు. రూ. విధాతృఁడు. (వ్యు. సృజించువాఁడు.)

విధానము-స. 1.చేయుట. 2.ఆజ్ఞ. 3.ఉపాయము.

విధాయకము-స. ఆజ్ఞ.

విధాయకుఁడు-స. ఆజ్ఞాపించువాఁడు. రూ.విధాయి.

విధి-స. 1. బ్రహ్మ. 2. చేయుట. 3. కాలము. 4. భాగ్యము. 5. ఏర్పాటు. 6. విధము. క్రి. విధించు-ఏర్పాటుచేయు.

విధుంతుదుఁడు-స. రాహువు. (వ్యు. చంద్రునివ్యథ పెట్టువాఁడు.) [బడినది. రూ. విధూతము.

విధుతము-స. 1. విడువఁబడినది. 2. కదలింపఁ

విధురము-స. 1. ఎడఁబాటు. 2. వైకల్యము.

విధువనము-స. కదలించుట.

విధువు-స. 1. చంద్రుఁడు. 2. విష్ణువు. రూ. విధుఁడు. (వ్యు. చీఁకటిని పోఁగొట్టువాఁడు, అసురులను చంపువాఁడు.)

విధూతము-చూ. విధుతము.

విధూతి, విధూననము-స. కదలించుట.

విధేయుఁడు-స. వినయముకలవాఁడు.

విద్ధము-స. 1.తొలువఁబడినది. 2.త్రోయఁబడినది. 3. బాధింపఁబడినది.

విధ్వంసము-స. మిక్కిలిధ్వంసము.

వినతము-స. 1.వంకరైనది. 2.గురుశిక్షితమైనది.

వినతి-స. 1. వినయము. 2. నమస్కారము.

వినమితము, వినమ్రము-స. మిక్కిలివంగినది.

వినయము-స. 1. అడఁకువ. 2. గురుశిక్ష.

వినాయకుఁడు-స. 1. విఘ్నేశ్వరుఁడు. (వ్యు. విఘ్నములను శిక్షించువాఁడు.) 2. బుద్ధుడు. 3. గరుత్మంతుఁడు. (వ్యు. పక్షులకు

వినాశము-స. మిక్కిలినాశము. [రాజు) 4. గురువు.

వినికి-తె. వినుట. రూ. వినికిడి.

వినిమయము-స. వస్తువులమాఱుపు, నిమయము.

వినియోగము-స. 1. ఉపయోగము. 2. నియమనము. క్రి. వినియోగించు.

వినీతుఁడు-స. 1.వర్తకుఁడు. 2.జితేంద్రియుఁడు. 3. గురుశిక్షితుఁడు. 4. వినయముకలవాఁడు.

విను-తె. 1. ఆకర్ణించు. 2. ఆకాశము. రూ. విన్ను. సమా. —కెంపు-సూర్యుఁడు, ద్యుమణి. —చూలి-వాయువు. —ద్రిమ్మరి-ఖేచరుఁడు. —ప్రోలు-స్వర్గము. —మ్రాను-కల్పవృక్షము. —వలను-స్వర్గము. —వాక-ఆకాశగంగ. —సిగదేవర-శివుఁడు, వ్యోమకేశుఁడు.

వినుకలి-తె. వినికి. సమా. —కంటి-పాము, చక్షుశ్శ్రవము.

వినుచు-తె. 1. వినవచ్చు. 2. వినిపించు. [వము.

వినోదము-స. 1. వేడుక, క్రీడాదులచే ప్రొద్దుపుచ్చుట. 2. క్రీడ. క్రి. వినోదించు. [బాటు.

విన్న-తె. వివర్ణమైనది. క్రి. —ఁబడు. కృ. —ఁ

విన్నన-తె. 1. వైవర్ణ్యము. 2. న్యూనత.

విన్ననువు-తె. 1. నేర్పు. 2. విధము.

విన్నపము-వి. (విజ్ఞాపనము) మనవి. క్రి. విన్నవించు. సమా. విన్నపత్రిక-విజ్ఞాపనపత్రిక.

విన్నాణము-వి. (విజ్ఞానము) 1. నేర్పు. 2. ఒప్పిదమైనది.

విన్నాణి-వి. 1. సన్న్యాసి. 2. నేర్పరి. [మైనది.

విన్ను-తె. ఆకాశము. రూ. విను.

విన్యాసము-స. 1. ఉంచుట,న్యాసము.2.రచన.క్రి. విన్యసించు-ఉంచు.
విపంచి-స. 1. వీణ. 2. క్రీడ. రూ. విపంచిక.
విపక్షుఁడు-స. శత్రువు.
విపణము-స. అమ్మకము. [కుఁడు.
విపణి-స. 1. అంగడి. 2. అంగడివీథి. 3. వర్త
విపత్తి-స. 1. ఆపద. రూ. విపత్తు. 2.యాపన.
విపథము-స. చెడుత్రోవ.
విపన్నము-స. విపత్తునొందినది.
విపరీతము-స. వ్యత్యస్తము.
విపర్యయము-స. వ్యత్యస్తము నొందినది.
విపశ్చితుఁడు-స. పండితుఁడు. [నది.
విపాకము-స. 1. పరిపాకము. 2. పాకము చెడి
విపినము-స. అడవి.
విపుల-స. భూమి.
విపులము-స.విరివియైనది.[ల్యము.4.బాహుళ్యము.
విప్పు-తె. 1. విడుచు. 2. వికసనము. 3. వైశా
విప్రకారము-స. 1.తిరస్కారము. 2.అపకారము.
విప్రకృష్టము-స. దూరము.
విప్రతిపత్తి-స. 1. కలఁత. 2. విరోధము.
విప్రయాణము-స. పలాయనము.
విప్రయోగము-స.స్త్రీపురుషులయెడఁబాటు.[చనము.
విప్రలంభము-స.1.విప్రయోగము. 2.మిక్కిలివం
విప్రలబ్ధ-స. 1. సంకేతస్థలమున ప్రియునిగానక మోసపోయి వ్యాకులతఁబొందునాయిక. 2. విప్రలబ్ధము. మిక్కిలి వంచింపఁబడినది.
విప్రలాపము-స.పరస్పరవిరుద్ధమైనమాట.[వాఁడు.)
విప్రుఁడు-స.బ్రాహ్మణుఁడు.(వ్యు. వేదములవల్లించు
విప్లవము-స. కొల్ల మొదలగు దేశోపద్రవము.
విబుధుఁడు-స. 1. పండితుఁడు. 2. వేలుపు. 3.
విబూది-వి. (విభూతి) బూది. [చంద్రుఁడు.
విభక్తము-స. విభాగింపఁబడినది.
విభక్తి-స. 1. విభాగము. 2. ప్రథమాది. (ఇవి ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి అని యేడు.)
విభజనము,విభంజనము-స.విభాగము.క్రి.విభజించు.
విభవ-స. రెండవసంవత్సరము.
విభవము-స. 1. సంపద. 2. ధనము.
విభాకరుఁడు-స. 1. సూర్యుఁడు. 2. అగ్ని. (వ్యు. ప్రకాశమును కలిగించువాఁడు.) [గించు.
విభాగము-స. 1. పాలు. 2. పంపకము. క్రి. విభా
విభాజకము-స. విభజించునది. [నది.
విభాజితము-స.విభజింపఁబడినది, భాగింపఁగావచ్చి
విభాజ్యము-స. భాగింపఁదగినది.
విభాతము-స. ప్రభాతము. [చయము.
విభావము-స. 1. రసోత్పాదనకారణము. 2. పరి
విభావరి-స. 1. రేయి. 2. కుంటెనకత్తె.
విభావసుఁడు-స.1.సూర్యుఁడు.2.అగ్ని.రూ.విభావసువు. (వ్యు. కాంతిని ధనముగాఁ గలవాఁడు.)
విభాష-స.వ్యాకరణకార్యముజరిగియొకరూపము జ
విభాసము-స.ప్రకాశించునది.[రుగకయొకరూపము.
విభీతకము-స. తాండ్రచెట్టు. [వ్యాపకుఁడు.
విభుఁడు-స. 1. ప్రభువు. 2. శివుఁడు. 3. సర్వ
విభూతి-స.1.నొసటఁదాల్చుభస్మము.2.ఐశ్వర్యము.
విభ్రమము-స. 1. భ్రాంతి. 2. శృంగారచేష్ట.
విభ్రాజమానుఁడు-స. (భూషణాదులచే) ప్రకాశించుచున్నవాఁడు. [వాఁడు.
విమతుఁడు-స. 1. శత్రువు. 2. విరుద్ధమతముకల
విమర్దనము-స. 1. (చందనాదులు) పూయుట.2. (కస్తూరి మొ.) నూఱుట. 3. నశింపఁజేయుట.
విమర్శనము-స. పరామర్శము. క్రి. విమర్శించు.
విమలము-స. 1. నిర్మలమైనది. 2.ఒప్పిదమైనది.
విమాత-స. సవతితల్లి.
విమానము-స. 1. మింటసంచరించురథము. 2. చక్రవర్తిసౌధము. 3. గర్భగుడిపైనున్న గోపు
విముఖుఁడు-స. పరాఙ్ముఖుఁడు. [రము.
విమోచనము-స. మిక్కిలి విడుపు. [హించు.
విమోహము-స. మిక్కిలిమోహము. క్రి. విమో
వియత్తు-స. ఆకాశము. సమా. వియచ్చరుఁడు-ఆకసమునఁ దిరుగువాఁడు. వియద్గంగ-ఆకాశగంగ. వియద్భూతి-చీఁకటి.
వియుక్తము-స. వియోగముకలది.
వియోగము-స. ఎడఁబాటు. (వ్య. సంయోగము.)
వియ్యము-తె. 1. వివాహసంబంధము. 2. వియ్యంకుఁడు. సమా. వియ్యంకుఁడు-పడుచునిచ్చువాఁడు, పడుచునుకొనువాఁడు. (స్త్రీ. వియ్యంకురా

లు, వియ్యపురాలు.) క్రి. వియ్యమందు-సంబంధముచేయు.

విరక్తి-స. రక్తిలేమి.(పుం.విరక్తుఁడు.స్త్రీ.విరక్త.)

విరచించు-స.రచించు.

విరచితము-స. రచితము. [వాది.

విరజాజి-తె.నవమల్లిక.రూ.విరజాది,విరవాజి, విర

విరతి-స. 1. విశ్రాంతి. 2. (ఛందస్సు) యతి.

విరమణము-—పై.— క్రి. విరమించు - విశ్రాంతి నొందు.

విరసము-స. 1. రసములేనిది. 2. విరుద్ధరసముగలది, విరోధము. క్రి. విరసించు.

విరహము-స. ఎడఁబాటు. (పుం. విరహి. స్త్రీ.విరహిణి.) సమా. విరహోత్కంఠిత-వేళకునాయకుఁడురాకతడయఁగా తహతహపడునాయిక.

విరళము-తె. ప్రత్యుపకారముకోరక యిచ్చునది. రూ. విరాళము. స. ఎడమయినది.

విరళి-తె. విశాలము. [(స్త్రీ). విరాగిణి.)

విరాగి-స. విషయేచ్ఛారతుఁడు. రూ. విరాగుఁడు.

విరాజమానము-స. మిక్కిలిప్రకాశించుచున్నది.

విరాజితము-స.మిక్కిలిప్రకాశితము.

విరాట్టు-స.1.ఆదిదేవుఁడు. 2. క్షత్త్రియుఁడు. 3.

విరామము-స. విశ్రాంతి. [గరుత్మంతుఁడు.

విరాలము-స. వలపుఁబుట్టించునది. (వి. విరాళము,

విరావము-స. మ్రోఁత. [విరాళి)

విరాళము-వి. వలపు.

విరాళి-వి. 1. వలపు. 2. భక్తి.

విరి-తె. 1. పూవు. 2. వికసించినది. 3.వీడినది. 4. తొలఁగినది. సమా.విరిఁబోఁడి-అలరుఁబోఁడి. —దట్టు-ఎడఁబాటునొందినది. —పోటు-భేదము. —విలుకాఁడు-పుష్పబాణుఁడు, మన్మథుఁడు. క్రి. —వాయు-పాయవదు, చీలు.

విరించనుఁడు-స. బ్రహ్మ. రూ. విరించి, విరించుఁడు. (వ్యు. భూతముల సృజించువాఁడు)

విరియు-తె. 1. వికసించు. 2. పగులు. 3. వీడు. 4. చెదరు. 5. తొలఁగు. 6. ఉప్పొంగు. కృ. విరివి. క్రి. విరియఁబోయు.తలవెండ్రుకలువిప్పి వ్రేలాడవిడుచు.

విరివి-తె. విస్తృతి. రూ. విఱివి, విరివిడి.

విఱుగు-తె. 1. తునియు. 2. ఓడు. 3. పాకముచెడు. 4. కృ. తునుక. ప్రే. విఱుచు. క్రి. విఱుగఁబడు-1. గర్వించు. 2. ఓడు.

విఱుగుడు-తె. 1. విఱిగినవస్తువు. 2. విఱుపైనది.

విరుద్ధము-స. విరోధముగలది.

విఱుపు-తె. 1. విఱుచుట. 2. విఱుగుడు.

విరూపము-స. విరుద్ధరూపముగలది. సమా. విరూ

విరేచనము-స. బేది. [పాక్షుఁడు-శివుఁడు.

విరోచనుఁడు-స. 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు. 3. అగ్ని. (వ్యు. ప్రకాశించువాఁడు.)

విరోధము-స. 1. పగ. రూ. విరోధనము. 2. మాఱు. 3. అడ్డంకి. 4. ఎడఁబాటు. క్రి. విరోధించు-పగగొను. [సంవత్సరము.

విరోధి-స. 1. పగవాఁడు. 2. ఇరువదిమూఁడవ

విరోధికృత్తు-స. నలువదియైదవసంవత్సరము.

విఱ్ఱవీఁగు-తె. (వీఁగు+వీఁగు) మిక్కిలినిక్కు.

విలంబము-స. 1. జాగు. 2. వ్రేలుట. రూ. విలంబనము.

విలంబితము-స. 1. సంగీతమందు చౌకపుకాలము. 2. జాగుగలది. 3. వ్రేలునది.

విలక్షణము-స. 1. కారణములేనియునికి. 2. వేఱైనది. 3. విశేషలక్షణముగలది. [డినవాఁడు.

విలక్షుఁడు-స. 1. వెఱఁగుపడినవాఁడు. 2. సిగ్గుప

విలగ్నము-స. 1. సన్ననినడుము. 2. చక్కఁగా తగిలినది.

విలపనము-స.వాచారపము.క్రి.విలపించు-వాచారు.

విలయనము-స. కరఁగుట.

విలయము-స. ప్రళయము. రూ. లయము.

విలవిల-తె. 1. విహ్వలత్వము. 2. తన్నుకొనుటయందగుననుకరణము.

విలసనము-స. 1. క్రీడ. 2. ప్రకాశము. క్రి. విలసిల్లు-1. ప్రకాశించు. 2. ఒప్పు.

విలసితము-స. 1. క్రీడితము. 2. ప్రకాశితము.

విలాతి-తె. దేశము. రూ. విలాయతి.

విలాపము-స. దుఃఖముతోడిమాట. రూ.విలపనము. క్రి. విలాపించు, విలపించు.

విలాసము-తె. 1. జాబుమీఁదవ్రాయు చిరునామా. 2. వర్తకులు వస్తువులపై వేసియుండు పట్టివెల.

స. 1. క్రీడ. 2. ప్రియసందర్శనాదులచేనగు స్త్రీ శృంగారచేష్ట.
విలాసి-స. 1. మన్మథుఁడు. 2. చంద్రుఁడు. 3. విలాసవంతుఁడు. (స్త్రీ. విలాసిని)
విలీనము-స. కరఁగినది.
విలు-తె. ధనుస్సు. రూ. విల్లు. సమా. —కాఁడు, —తాలుపు-ధానుష్కుఁడు. రూ. విల్కాఁడు.
విలుచు-తె. వెలయిచ్చికొను. కృ. విలువ.
విలేపనము-స. 1. పూసికొనుచందనాది. 2. చంద
విలేపి-స. కాఁచినగంజి. [నాఁదులపూఁత.
విలోకనము-స. చూపు. క్రి. విలోకించు.
విలోచనము-స. 1. చూపు. 2. కన్ను.
విలోమము-స. అవరోహణక్రమముగలది.
విల్లు-తె. ధనుస్సు, రూ. విలు. సమా. వింటిపట్టు-అమ్ముவేటునేల, ధన్వంతరము. —రాసి-ధనూరాశి. —వాఁడు-విలుకాఁడు. [క్షించు.
వివక్ష-స. చెప్పనిచ్ఛ. (పుం. వివక్షువు.) క్రి. వివ
వివరణము-స. వ్యాఖ్యానము.
వివరము-వి. వివరణము. క్రి. వివరించు-1.వక్కాణించు. 2. విచారించు. 3. అలసించు. స. రంధ్రము.
వివర్ణుఁడు-స. 1.వెల్లఁబాఱినవాఁడు. 2.అధముఁడు.
వివర్తము-స. 1. చుట్టివచ్చుట. రూ.వివర్తనము. 2. నృత్యము. 3. సమూహము.
వివశుఁడు-స. 1. కలఁతనొందినబుద్ధిగలవాఁడు.2. స్వవశముగానిబుద్ధికలవాఁడు.
వివస్వంతుఁడు-స. 1. సూర్యుఁడు. 2. వేలుపు. (వ్యు. కాంతిచే నన్నిటినిగప్పువాఁడు)
వివాదము-స. ఇచ్చిపుచ్చుకొనుట మొదలగువానిచేఁ గలుగు తగవు.
వివాహము-స. పెండ్లి. (వ్యు. తీసి లేక మోసి కొనిపోవుట) (అష్టవిధ వివాహములు : బ్రాహ్మము, దైవము, ఆర్షము, ప్రాజాపత్యము, ఆసురము, గాంధర్వము, రాక్షసము, పైశాచము)
వివిక్తము-స. 1. ఏకాంతము. 2. విభిన్నము. 3. పవిత్రము. 4. స్వచ్ఛము. 5. వివేకముకలది.
వివిత్సువు-స. తెలిసికొన నిచ్ఛగలవాఁడు.
వివిధము-స. అనేకవిధములుకలది.
వివృతము-స. 1.తెఱవఁబడినది. 2.వికసించినది.
వివేకము-స. 1. జ్ఞానము. 2. విభేదము. 3.విచారము. క్రి. వివేకించు. విచారించు.
వివేకి-స. వివేకముకలవాఁడు.
వివేచనము-స. విచారణము. క్రి. వివేచించు.
వివ్వచ్చము-వి. బీభత్సము.
వివ్వచ్చుఁడు-వి. (బీభత్సుఁడు) అర్జునుఁడు.
విశంకటము-స. విరివిగలది.
విశదము-స. 1. స్పష్టమైనది. 2. తెల్లనిది. క్రి. విశదీకరించు. స్పష్టముచేయు.
విశయము-స. 1. వాసస్థానము. 2. సందేహము.
విశల్యకరణి-స. ఎముకలను అతుకు ఓషధి. (దీనిలోచేరినతక్కినమూఁడు: సంధానకరణి, సౌవర్ణకరణి, సంజీవకరణి.)
విశసనము-స. చంపుట, వధము. క్రి. విశసించు.
విశస్తము-స. పొగడఁబడినది.
విశాఖ-స. పదునాఱవనక్షత్రము.
విశాఖము-స. 1. విలుకాఁడు రెండుకాళ్లనడుమ జేనెఁడెడముగలుగ నిలుచుట. 2. శాఖలు లేనిది. [త్రమందు పుట్టినవాఁడు)
విశాఖుఁడు-స. కుమారస్వామి. (వ్యు. విశాఖానక్ష
విశాయము-స. 1. కావలివారు పర్యాయక్రమమున పరుండుట. 2. పర్యాయము.
విశారదుఁడు-స. 1. విద్వాంసుఁడు. 2. నేర్పరి.
విశాలము-స. విరివియైనది. సమా. విశాలాక్షి-1. పార్వతి. 2. విశాలములైనకన్నులుగలఆఁడుది.
విశిఖ-స. 1. రాజమార్గము. 2. పాఱ.
విశిఖము-స. 1. ఇనుపతలబాణము. 2. శిఖలేనిది.
విశిష్టము-స. 1.కూడుకొన్నది. 2.మిక్కిలిశిష్టమై
విశీర్ణము-స. 1.వదలినది. 2.శుష్కించినది.[నది.
విశుఁడు-స. 1. కోమటి. 2. మనుష్యుఁడు.
విశృంఖలము-స. అడ్డులేనిది, సంకెళ్లలేనిది.
విశేషకము-స. 1. నొసటిబొట్టు. 2. విశేషింపఁ
విశేషణము-స. గుణవాచకపదము. [జేయునది.
విశేషము-స. 1. అతిశయము. 2. భేదము. 3. వింతరూపము. క్రి. విశేషించు-అతిశయించు.
విశేష్యము-స. వస్తువాచకపదము.
విశ్రమము-స. 1. పద్యవిరామము. 2. డోఁటఅ.

రూ. విశ్రామము. క్రి. విశ్రమించు.
విశ్రాంతము-స. ఊఱడిల్లినది.
విశ్రాంతి-స. *1*. ఊఱట. *2*. పద్యయతి.
విశ్రాణనము-స. ఈవి.
విశ్రావము-స. ప్రఖ్యాతి.
విశ్రుతము-స. *1*. ప్రసిద్ధికెక్కినది. *2*. ప్రవహించినది.
విశ్రుతి-స. *1*. ప్రసిద్ధి. *2*. ప్రవాహము.
విశ్లేషము-స. *1*. ఎడఁబాటు. *2*. ఒడఁగూడమి.
విశ్వ-స. భూమి.
విశ్వము-స. *1*. లోకము. *2*. సమస్తము. సమా. విశ్వంభర-భూమి. విశ్వంభరుఁడు-*1*. విష్ణువు. *2*. ఇంద్రుఁడు. విశ్వకర్మ-*1*. దేవశిల్పి. రూ. విశ్వకర్ముఁడు. *2*. సూర్యుఁడు. —కేతువు-అనిరుద్ధుఁడు. —జనీనము-సర్వజన హితమైనది. —తోముఖము-అంతటవ్యాపించినది. —నాథుఁడు-కాశీక్షేత్రమందు నెలకొన్న శివుఁడు.—రూపుఁడు-విష్ణువు. —సృజుఁడు-బ్రహ్మ.
విశ్వస్త-స.తలవెండ్రుకలుంచుకొన్న విధవ.(వ్యు. మృతప్రాయమైనది.)
విశ్వస్తము-స. విశ్వసింపఁబడినది.
విశ్వాసము-స. నమ్మకము. క్రి. విశ్వసించు.
విషణ్ణుఁడు-స. విషాదమునొందినవాఁడు.
విషము-స. *1*. జలము. *2*. గరళము. సమా. విషధరము-*1*. పాము. *2*. మేఘము. —ధరుఁడు-శివుఁడు. —ధి-సముద్రము. (ఇట్లు విషరాశి మొ.) —పుచ్ఛము-తేలు. —వైద్యుఁడు-గారడీఁడు.
విషమము-స. బేసి. (వి+సమము) సమా. విషమశరుఁడు-మన్మథుఁడు. (ఇట్లు విషమాయుధుఁడు మొ.) క్రి. విషమించు-విరోధించు.
విషయము-స. *1*. గ్రంథములందు తెలియఁబడినయంశము. *2*. ఇంద్రియార్థము. *3*. గోచరము. *4*. దేశము. *5*. పాయకట్టు. *6*.వృత్తాంతము.
విషయి-స. *1*. ఇంద్రియము. *2*. రాజు. *3*.మన్మథుఁడు. *4*. విషయాసక్తుఁడు. *5*. ఆరోపింపఁబడునది, ఉపమేయము. క్రి. విషయీకరించు-ఉద్దేశించు.
విషాణము-స. కొమ్ము.
విషాదము-స. ఖేదము. క్రి. విషాదించు.
విషారము-స. పాము.
విషు-స. పదునైదవసంవత్సరము. [విషువము.
విషువత్తు-స. రేయిపగలు సమమైనకాలము. రూ.
విషూచి-స. వాంతిభేది. రూ. విషూచిక.
విష్కంభము-స. *1*. ఒకగ్రహయోగము. *2*. ఒక నాటకాంగము. *3*. గడెమ్రాను. *4*. అడ్డంకి.
విష్కిరము-స. *1*. పక్షి. *2*. కౌఁజు. *3*. కోడి. *4*. నెమిలి. (వ్యు.మేఁతకు యోగ్యమగుపదార్థ
విష్టపము,విష్టము-స. లోకము.[ములనుచల్లునది.)
విష్టరము-స.*1*.ఆసనము. *2*.దర్భపిడికిలి.*3*.మ్రాను.సమా.విష్టరశ్రవుఁడు-విష్ణువు.(వ్యు.వ్యాపనశీలమగు కీర్తిని కలవాఁడు.)
విష్టి-స. *1*. కూలి. *2*. కూలిలేనిపని. *3*.పనిచేయు
విష్ఠ-స. మలము. క్రి. విష్ఠించు. [వాఁడు.
విష్ణువు-స. త్రిమూర్తులలో రెండవవాఁడు. (వ్యు. అంతటను వ్యాపించువాఁడు.) వి. వెన్నుఁడు. సమా. విష్ణుపదము-*1*. ఆకాశము. *2*. పాలసంద్రము. —పది-*1*. గంగ. *2*. ద్వారక. —రథము, —వాహము-గరుడుఁడు.
విష్పందము-స. తటతట కొట్టుకొనునది.
విష్యుఁడు-స. విషముచేఁ జంపఁదగినవాఁడు.
విష్వక్సేనుఁడు-స.*1*.విష్ణువు. *2*. విష్ణుసేనాధిపతి. (వ్యు. అంతటను వ్యాపించిన సేనగలవాఁడు.)
విసంవాదము-స. ముందుఒప్పుకొని వెనుక లేదని
విసనకఱ్ఱ-తె. (విసరు+కఱ్ఱ) వీవన.[వాదించుట.
విసము-వి. (విషము) *1*. జలము. *2*. గరళము. సమా. విసదారి-పాము. —పాలవిత్తు-నాశకుఁడు. —పుమేఁతరి-శివుఁడు.[*2*. సమూహము.
విసరము-స. *1*. ప్రసరణము. రూ. విసరణము.
విసరు-తె. *1*. బయలుపడు. *2*. వీచు. *3*. ఆడించు. *4*. వేయు. కృ. *5*. ఆడించుట. *6*. వేయుట. [రెండుసున్నలు=ః.
విసర్గము-స. *1*. త్యాగము. *2*. విసర్జనము. *3*.
విసర్జనము-స. *1*. ఈవి. *2*. విడుపు. *3*.పుచ్చుట. క్రి. విసర్జించు-విడుచు.

విసర్జనీయము-స. 1. రెండుసున్నలు, ః. 2. విడువఁదగినది.
విసర్పణము-స. ప్రసరణము.
విసారము-స. 1. కొయ్య. 2. చేఁప. (వ్యు. జాఱునది.)
విసారి-స. ప్రసరించునది.
విసిపలక-తె. పరుండు పెద్దపలక.
విసిమాలు-తె. మిక్కిలివిసుగు. [రూ. విసువు.
విసుగు-తె. 1. నిర్వేదించు, 2. కృ. నిర్వేదము.
విసుమానము-వి. (విస్మయము) ఆశ్చర్యము.
విసువాసము-వి. (విశ్వాసము) నమ్మకము. (పుం. విసువాసి.)
విసువు-చూ. విసుగు.
విసృతము-స. విరివియైనది. రూ. విస్తృతము.
విసృత్వరుఁడు, విసృమరుఁడు-స. ప్రసరించుస్వభావముగలవాఁడు.
విసృష్టము-స. 1. విసరివేయఁబడినది. 2. విడువఁబడినది.
విస్తర-తె. భోజనముచేయు ఆకు. రూ. విస్తరి.
విస్తరము-స. 1. విరివి. రూ. విస్తారము. 2. పీఠము. క్రి. విస్తరిల్లు-విరివియగు. ప్రే. విస్తరించు.
విస్తీర్ణము-స. విరివి.
విస్తు-తె. దేహమునఁగలుగు దుర్గంధము.
విస్తృతము-చూ. విసృతము.
విస్ఫారము-స. 1. వింటిమ్రోఁత. రూ. విష్ఫారము. 2. మిక్కిలియధికమైనది.
విస్ఫారితము-స. ప్రకాశమొందినది. 2. కదలింపఁబడినది.
విస్ఫూర్జితము-స. మిక్కిలిప్రకాశమొందినది.
విస్ఫోటము-స. పొక్కు. బొబ్బ.
విస్మయము-స. 1. ఆశ్చర్యము. 2. గర్వము.
విస్మరణము-స. మఱపు. రూ. విస్మృతి.
విస్మితి-స. ఆశ్చర్యము. (పుం. విస్మితుఁడు.)
విస్రంభము-స. 1. నమ్మకము. 2. స్నేహము. 3. ఆట్లాటజగడము.
విస్రబ్ధము-స. 1. నమ్మఁబడినది. 2. అణఁగినది. 3. శాంతినొందినది. 4. అత్యంతము.
విస్రస-స. ముసలితనము, జర.
విస్వరుఁడు-స. భేదపడినకంఠస్వరము కలవాఁడు.
విహంగమ-స. 1. కావడిబ్రద్ద. రూ. విహంగిక.
విహంగమము-స. పక్షి. రూ. విహంగము, విహగము. (వ్యు. ఆకసమున సంచరించునది.)
విహంగము-స. 1. పక్షి. 2. బాణము.
విహరణము-స. విహారము. క్రి. విహరించు.
విహర్త-స. విహరించువాఁడు.
విహసితము-స. మృదుధ్వనిగలనవ్వు.
విహాసితము-స. దానము, ఈవి. రూ. విహాయితము.
విహాయసము-స. 1. ఆకాశము. 2. పక్షి.
విహారము-స. 1. వేడుకగాఁదిరుగుట. 2. తోఁట. 3. బౌద్ధమఠము.
విహారి-స. విహరించువాఁడు.
విహితము-స. విధింపఁబడినది.
విహృతము-స. మాటాడఁదగినప్పుడు సిగ్గుచే మాటాడకుండు స్త్రీల శృంగారచేష్ట.
విహృతి-స. విహారము.
విహ్వలుఁడు-స. భయాదులచే అవయవముల స్వాధీనత తప్పినవాఁడు. క్రి. విహ్వలించు.
విళంబి-స. ముప్పదిరెండవసంవత్సరము.

వీ

వీఁక-తె. 1. ఉత్సాహము. 2. పరాక్రమము. 3. విజృంభణము. 4. గర్వము. 5. ఉన్నతి. 6. దైన్యము. 7. విధము. 8. యుద్ధమునుండి పాఱుట.
వీఁగు-తె. 1. ఉత్సహించు. 2. నిక్కు. 3. చలించు. 4. యుద్ధమునుండిపాఱు. కృ. వీఁక.
వీఁడు-తె. ఈపురుషుఁడు. (బ. వీండ్రు, వీరలు, వీరు.)
వీఁపు-తె. వెనుకమేను, పృష్ఠము.
వీకాశము-స. 1. ప్రకాశము. 2. ఏకాంతస్థలము.
వీకు-స. 1. ఉన్నతి. 2. ఉద్ధతి.
వీక్ష-స. చూపు. రూ. వీక్షణము. క్రి. వీక్షించు.
వీక్ష్యము-స. 1. ఆశ్చర్యము. 2. చూడఁదగినది.
వీచి-స. అల.
వీచు-తె. 1. (గాలి) విసరు. 2. విసరు. కృ. వీవన. సమా. వీచోపులు. (వీచు+చోపులు) వింజామరలు.
వీజనము-స. విసనకఱ్ఱ.
వీటతటము-చూ. విటతటము.
వీటి-తె. కొల్ల. క్రి. వీటిఁబోవు. 1. దూషితమగు. 2. నష్టమగు. 3. వ్యర్థమగు. స. తాంబూలము. రూ. వీటిక. (వి. వీడియము.)
వీడియము-చూ. విడియము.
వీడు-తె. 1. వదలు. 2. విశదమగు. 3. వర్ధిల్లు.

4.పట్టణము.5.కట్నము.6.దండు.7.శిబిరము.
8. పథికజన సమూహము. 9. సమూహము.
—జోడు-విజ్జోడు,సరికానిది. సమా.—పట్టు-
1. దండుదిగుచోటు. 2. విడిది. 3. వాసస్థాన
ము. క్రి. —కొను-1. పోయివచ్చెదనని సెల
వుగొను. 2. వదలు. ప్రే. వీడుకొలుపు. కృ.
వీడుకోలు, వీడ్కోలు. ——జోడాడు-మాఱుపా
టొందు. —పడు-1. మాఱుపడు. 2. భేదప
డు. 3. తడఁబడు. కృ. వీడుపాటు.
వీణ-స. 1. ఒకతంత్రీవాద్యము. 2. మెఱపు.
వీణము-తె. వలిపము. రూ. వీణాము.
వీణియ, వీణె-తె. కస్తూరిమృగమునందలి కస్తూరి
యుండు బొడ్డుకాయ. వి. వీణ. రూ. వీనియ, [వీనె.
వీతము-స. పోయినది.
వీతి-స. 1. జిగి. 2. తిండి. 3. పరుగు. 4. గు
ఱ్ఱము. (వ్యు. పఱుగెత్తునది.) సమా. —హో
త్రుఁడు-1. అగ్ని. (వ్యు. పరిశుభ్రపఱచువాఁ
డు.)2.సూర్యుఁడు. (వ్యు.ప్రకాశించువాఁడు.)
వీతెంచు-తె. (వీచు+తెంచు) విసరు.
వీది-వి. (వీధి)ఇండ్లవరుసలురెంటికినడిమిత్రోవ.
వీధి-స. 1. ఇండ్లవరుస. 2. వరుస. 3. వీది.4. [ఒకరూపకము.
వీనియ-చూ. వీణియ.
వీను-తె.1. చెవి. 2. ప్రసిద్ధి. క్రి. వీను మిగులు-
ప్రసిద్ధికెక్కు. సమా. వీనులకంటి-పాము,చక్షు
శ్శ్రవము.
వీప్స-స. ఒకటివెనుకనొకటి వ్యాపింపనిచ్ఛ.
వీయము-చూ. వియ్యము.
వీర-స. మగఁడును కొడుకులునుగల ఆఁడుది.
వీరము-వి. (వీర్యము) పరాక్రమము. రూ.బీరము.
సమా. వీరకత్తియ-వియ్యంకురాలు. (పుం. వీర
కాఁడు.) —తాయెతు-వీరులు బిరుదుగాఁ గట్టు
కొను తాయెతు. —మద్దియలు-వీరమద్యములు.
రూ. వీరమద్దెలు. —ముద్దియలు-వీరముద్రిక
లు. రూ. వీరముద్దెలు.
వీరణము-తె. ఒకచర్మవాద్యము. రూ. వీరాణము.
స. అవురుగడ్డి.
వీఱిఁడి-తె. అవివేకి. రూ. వేఱిఁడి.
వీరుఁడు-స. 1. శూరుఁడు. 2. శ్రేష్ఠుఁడు. సమా.
వీరజయంతిక - యుద్ధమందలివీరుల నృత్య
ము. —పత్ని-వీరునిపెండ్లాడినది.—పాణము-
యుద్ధము మొదటఁగాని కడపటఁగాని వీరులుచే
యుగోష్ఠిపానము. —భద్రుఁడు-శివునికొడుకు.
—భద్రపశ్వేరము-(మిశ్ర) మిక్కిలిపెద్దపశ్వే
రము. —మధ్యములు-శత్రువీరుల పేళ్లు చెక్కి
శూరులు బిరుదుగా కాలిపెద్దవ్రేలధరించుముద్రి
కలు. (వి. వీరమద్దియలు) —ముద్రికలు-శూ
రులు బిరుదుగా కాలిపెద్దవ్రేలిని ధరించునవి.
(వి. వీరముద్దియలు.) —వైష్ణవుఁడు-వైష్ణవ
మతమందు మిక్కిలిపట్టుదలకలవాఁడు. —శై
వుఁడు-శైవమతమందధికమగుపట్టుదలకలవాఁ
డు. —సువు-వీరునిగన్నతల్లి, వీరమాత. వీరా
యితము-పురుషాయితము. వీరాశంసనము-భ
యంకరయుద్ధభూమి. వీరాసనము-1. దేనిమీఁ
దను ఆనకకూర్చుండుట. 2. రాత్రిపూట కత్తి
చేఁగొని హెచ్చరికతోఁ గావలియుండుట.
వీరుధము-స. 1. ఒకటితోనొకటిపెనగొన్నపొద.
2. చిగురుఁగొమ్మ. [తేజము. 4. ప్రభావము.
వీర్యము-స. 1. పరాక్రమము. 2. రేతస్సు. 3.
వీలు-తె. 1. ఉపయోగించు. 2. అనుకూలము.క్రి.
—పడు-అనుకూలపడు.
వీవధము-స. 1. కావడి. 2. త్రోవ. 3. బరువు.
వీవన-తె. విసనకఱ్ఱ.
వీవలి-తె.(వీచు+వలి)గాలి.[పదునాఱవభాగము.
వీసము-తె. 1. రూకలోపదునాఱవభాగము. 2.
వీసర-తె.(వీసము+అర)వెలితి.క్రి. —పడు,—
వీసె-తె. నలువదిపలములు. రూ. వీసియ. [వోవు.

వృ

వృంతము-స. 1. తొడిమ. 2. చూచుకము.
వృకము-స. తోఁడేలు. (వ్యు. మాంసాదులఁగొన
నిచ్ఛగించునది.) సమా. వృకధూపము-కృత్రి
మధూపము. వృకోదరుఁడు-భీముఁడు.
వృక్షము-స. చెట్టు. సమా. వృక్షధూపము-దేవదారు
బంకతోఁజేసినధూపము. —రుహ-బదనిక.—
వాటిక-ధనికుల ఉపవనము. వృక్షాదనము-ఉలి.
వృక్షాదని-బదనిక. వృక్షామ్లము-చింతపండు.

వృజినము-స. 1. పాపము. 2. క్లేశము. 3. వక్రము.
వృతి-స. 1. వరించుట. 2. చుట్టువేసినవెలుగు. 3. చుట్టుట.
వృతుఁడు-స. వరింపఁబడినవాఁడు.
వృత్తము-స. 1. నియతగణములును యతియు ప్రాసయుఁగల పద్యము. 2. నడత. 3. జీవనము. 4. వరింపఁబడినది. 5. చుట్టఁబడినది. 6. కడచినది.
వృత్తాంతము-స. 1. సమాచారము. 2. కథ. 3. ప్రస్తావము.
వృత్తి-స. 1. నడవడి. 2. జీవనోపాయము. 3. సమాసము. 4. అభిధాది. (ఇవిమూఁడు : అభిధ, లక్షణ, వ్యంజన) 5. వివరణగ్రంథము.
వృత్రము-స. 1. చీఁకటి. 2. కొండ.
వృత్రహుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. వృత్రాసురుని చంపినవాఁడు. ఇట్లు వృత్రవైరి మొ.)
వృథ-స. వ్యర్థము. రూ. వృథా.
వృద్ధము-స. 1. వృద్ధిపొందినది. 2. ముసలిది.
వృద్ధి-స. 1. పెరుఁగుట. 2. సమృద్ధి. 3. అభ్యుదయము. 4. వడ్డి. 5. గుణకారము. సమా. —జీవిక - వడ్డికిచ్చిచేయు జీవనము. (పుం. వృద్ధ్యాజీవుఁడు, వార్ధుషికుఁడు.)
వృద్ధుఁడు-స. 1. ఎనుఁబదియేండ్లకుపైఁబడిన ముసలివాఁడు. రూ. వృద్ధు. స్త్రీ. వృద్ధ. 2. తెలిసినవాఁడు. సమా. వృద్ధకాకము-మాలకాకి. —శ్రవుఁడు-ఇంద్రుఁడు. (వ్యు. ప్రవృద్ధమైన కీర్తికలవాఁడు.) [(వ్యు. మొనచేతకుట్టునది.)
వృశ్చికము-స. 1. తేలు. 2. ఒకరాశి. 3. కందురీఁగ.
వృషణము-స. ముష్కము, బీజము.
వృషము-స. 1. ఎద్దు. రూ. వృషభము. 2. ధర్మము. 3. ఎలుక. సమా. వృషధ్వజుఁడు-శివుఁడు. రూ. వృషభధ్వజుఁడు.
వృషభము-స. 1. ఎద్దు. 2. ఒకరాశి. 3. తిరుమల. 4. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము.
వృషభి-స. 1. విధవ. 2. స్వైరిణి.
వృషలి-స. 1. శూద్ర స్త్రీ. 2. కన్యక. 3. గొడ్రాలు. 4. చచ్చుడుబిడ్డలుకలది. (వ్యు. ధర్మదూరమయినది.)
వృషలుఁడు-స. 1. శూద్రుఁడు. 2. పాపాత్ముఁడు.
వృషాకపాయి-స. 1. లక్ష్మి. 2. పార్వతి. 3. శచి. 4. స్వాహ. 5. ఛాయ.
వృషాకపి-స. 1. విష్ణువు. 2. శివుఁడు. 3. ఇంద్రుఁడు. 4. అగ్ని. (వ్యు. ధర్మముతోఁచరించువారిని రక్షించువాఁడు.)
వృషుఁడు-స. 1. వీర్యవృద్ధికలవాఁడు. 2. ఇంద్రుఁడు. 3. కర్ణుఁడు.
వృష్టి-స. వర్షము, వాన.
వృష్ణి-స. 1. పొట్టేలు. 2. ఒకయాదవుఁడు. 3. కృష్ణుఁడు. 4. ఇంద్రుఁడు. 5. అగ్ని.

వె

వెంగలి-తె. 1. అవివేకి. 2. జడుఁడు. సమా.—విత్తు-మూఢాగ్రేసరుఁడు.
వెంచ-తె. మడుఁగు, హ్రదము.
వెంట-తె. 1. కార్యము. 2. విషయము. 3. మార్గము. 4. విధము. 5. వేఁట. 6. వెంబడి.
వెంటము-తె. వేడుక.
వెంటి-తె. కసవుపిరి.
వెంబ్రువ-తె. ఒకతెగముంగిస, బభ్రువు.
వెండి-తె. 1. రజతము. 2. మఱి. సమా. —కొండ-కైలాసము. —గుండు.—పై.—
వెంద్రుక-తె. 1. కేశము. 2. రోమము.
వెంపర-తె. 1. పీడనము. 2. భేదనము. 3. హింస. క్రి. వెంపరలాడు. [క్రి. వెంబడించు.
వెంబడి-తె. (వెను + పడు + ఇ) తోడ, వెనుక.
వెంబర-తె. 1. దుష్టుఁడు, దుష్టురాలు. 2. అవివేకి. సమా. —విత్తు-1. మూఢాగ్రేసరుఁడు. 2. దుష్టాగ్రేసరుఁడు. [వెక్కలి.
వెకలి-తె. 1. మూఢుఁడు. 2. ఆసక్తుఁడు. రూ.
వెక్క-తె. వేఁడిమి.
వెక్కసము-తె. 1. దుస్సహము. 2. దుర్లభము. 3. అధికము. 4. బ. దుస్సహవచనములు. క్రి. వెక్కసపడు-దుస్సహత్వమునొందు. కృ. వెక్కసపాటు. వెక్కసించు-దుస్సహమగు.
వెక్కసి-తె. దుస్సహుఁడు, దుస్సహురాలు.
వెక్కిరించు-తె. 1. వికారచేష్టలుచేయు. 2. ఒకరిననుకరించు, అపహాస్యముచేయు. కృ. వెక్కిరింత.
వెక్కిలి-వి. (హిక్క) దప్పిమున్నగువానిచేఁగు

లుగు వ్యాధి. రూ. ఎక్కిలి.
వెక్కు-వి. *1.* వెక్కిలివిడుచు. *2.* వెక్కిలించి ఏడ్చు. *3.* కృ. వెక్కిలి.
వెక్కురు-వి. (వికారి) వికారముపట్టినవాఁడు.
వెగచు-తె. వెక్కియేడ్చు. కృ. వెగపు.
వెగటు-వి. (వికటము) విరసము. [పడు.
వెగడు-తె. *1.* తల్లడము. *2.* తడఁబాటు. క్రి.—
వెగ్గలము-తె. మిక్కుటము. (పుం. వెగ్గలీఁడు.)
వెచ్చ-తె. *1.* వేఁడిమి. *2.* కాఁక.
వెచ్చము-తె. *1.* వ్యయము. *2.* ఇంటికికావలసిన చిల్లరసరకులయప్పు. సమా. వెచ్చకాఁడు-*1.* విటుఁడు. *2.* వెచ్చించువాఁడు. క్రి. వెచ్చపడు-వ్యయమగు. —పెట్టు, వెచ్చించు-వ్యయము
వెచ్చు-తె. *1.* కాఁగు. *2.* కృ. వేఁడిమి. [చేయు.
వెజ్జు-వి. వైద్యుఁడు. (స్త్రీ. వెజ్జురాలు.)
వెట్ట-తె. *1.* వేఁడిమి. *2.* వేసవి. సమా.—కారు-వేసవి. —చెవులతపసి-ఉగ్రశ్రవసుఁడు, సూ
వెట్టము-తె. శత్రువు. [తుఁడు.
వెట్టి-వి. (విష్టి) కూలిలేకచేయుపని. (పుం. వెట్టివాఁడు, వెట్టీఁడు-వెట్టిపనిచేయువాఁడు.) క్రి. —గొను-వెట్టిచేయించు.
వెడ-తె. *1.* అల్పము. *2.* వికృతము. *3.* వ్యర్థము. సమా. —వింటి, —విలుకాఁడు-మదనుఁడు.
వెడఁగు-తె. *1.* అవివేకము. *2.* వికారము. *3.* అవివేకి. క్రి. —పడు.
వెడఁగురుపడు-తె. జడత్వమునొందు.
వెడఁద-తె. విశాలము. రూ. వెణఁద. సమా. —మోముమెకము-సింహము,పంచాస్యము.
వెడలు-తె. బయలుదేఱు. రూ. వెలలు,వెళ్లు. ప్రే. వెడలుచు, వెడలించు. క్రి. వెడలఁబడు-వెడలు. కృ. వెడలఁబాటు. —ఁబాఱు-—పై.—
వెడలుపు-తె. వైశాల్యము. రూ. వెడల్పు, వెలుపు.
వెడవెడ-తె. *1.* అత్యల్పము. *2.* మందము. *3.* మృదువు. [క్రి. —వెట్టు-వంచించు.
వెడ్డు-తె. *1.* కపటము. *2.* వంచన. (పుం. వెడ్డరి.)
వెత-వి. (వ్యథ) దుఃఖము.
వెతకు-తె. అన్వేషించు. రూ. వెదకు. కృ, వెత
వెతారము-తె. వెత. [కుడు, వెదకుడు.

వెద-తె. *1.* విత్తుట. *2.* పశుపక్ష్యాదుల కలయిక. *3.* కొప్పు. క్రి. —చల్లు. *1.* పాఱఁజల్లు. *2.* వ్యాపింపఁజేయు. —చిందు-వ్యాపించు. —పె
వెదురు-తె. వేణువు. [ట్టు-విత్తు.
వెనకయ్య-వి. వినాయకుఁడు.
వెనకు-తె. వెతకు. కృ. వెనకుడు.
వెను-తె. *1.* చూ. వెన్ను. *2.* వెనుక. సమా.—వెంట-మిక్కిలివెంబడి, తోడనే. రూ. వెన్వెంట. —కల-పశ్చాద్భాగము. రూ. వెనుక. క్రి. —ఁబడు-*1.* విషాదించు. *2.* భేదపడు. కృ. వెనుఁబాటు. —కొను-వెంబడించు. రూ. వెన్కొను. —చఱచు.—పై.— —తవులు. —పై— రూ. వెన్తవులు. —దన్ను-వెనుక నిలుచు. —దీయు-వెనుకకుమరలు.
వెనుక-తె. (వెను+కలను) *1.* పశ్చాద్భాగము. *2.* ముందు. *3.* పదమర. *4.* ఉపేక్ష. రూ. వెన్క. *5.* వెంబడి. *6.* పిమ్మట. సమా. —చూపుల మెకము-ఎలుఁగు. —టి పని-*1.* అపరకర్మము. *2.* తరువాతిపని. —వాఁడు-*1.* తమ్ముఁడు. *2.* వెనుకనున్నవాఁడు. —మేను-వీఁపు. క్రి. —చిక్కు-వెనుకపడు, ఆలసించు. —దీయు-*1.* వెనుకకుమరలు. *2.* సంకోచించు.— ద్రొక్కు-వెనుదీయు.—పడు-*1.* వెనుకచిక్కు. *2.* (ధనము) కూడఁబడు. కృ. —పాటు, —వేయు-(ధనము) కూడఁబెట్టు.
వెన్న-తె. (వెల్ల+నేయి) మిసిమి,నవనీతము. సమా. —దొంగ-కృష్ణుఁడు,నవనీతచోరుఁడు. (ఇట్లు వెన్నముచ్చు మొ.) —పూస-వెన్నముద్ద.
వెన్ను-తె. *1.* వీఁపు. *2.* ఇంటినడికొప్పు. *3.* వరిలోనగువాని ఎన్ను. సమా. వెన్నడి-వెంబడి. క్రి. వెన్నడించు, వెన్నడికొను. వెన్నుగాఁడి-ఇంటినడికొప్పుమ్రాను. —పట్టె-*1.* వెన్నుగాఁడి. *2.* వీఁపునడిమియెముక, వెన్నెముక. —పాము-వెన్నెముకయందుండుపురుగు,కుండలి. —పూస-వెన్నెముక. వెన్నెముక-వీఁపునడిమియెముక, కశేరుక. క్రి. వెన్నంటు-వెంబడించు. వెన్నిచ్చు-వెనుదీయు. వెన్నుదన్ను-*1.* వెనుక నిల్చు. *2.* వెంబడించు.

వెన్నుఁడు-వి. (విష్ణుఁడు) కృష్ణుఁడు.
వెన్నెల-తె. (వెల్ల+నెల) చంద్రిక. సమా. —
కాఁరు-శరదృతువు. —కోలు-నమస్కారము.
—గుత్తి-చంద్రుఁడు. —పులుఁగు-చకోరము.
(ఇట్లు—పిట్ట మొ.)—ఱేఁడు-చంద్రుఁడు. (ఇ
వెప్పు-తె. వేఁడిమి. [ట్లు —రాయఁడు మొ.)
వెమ్మ-తె. తాపమునొందు. కృ. వెప్పు.
వెయి-తె. పదినూఱులు. రూ. వెయ్యి, వేయి.
వెఱ-తె. *1*. భయము. *2*. ఆశ్చర్యము. సమా.—
బొమ్మ-చేలలో మృగములు భీతిల్లుటకై నిలుపు
బొమ్మ-క్రి. —చఱచు-భయపడు.
వెఱఁగు-తె. *1*. ఆశ్చర్యము. *2*. నిశ్చేష్టత. రూ.
వెఱఁగు. క్రి. వెఱఁగుపడు. కృ. —పాటు. వె
వెఱఁజు-తె.జౌరుకొను.[ఱఁగొందు-ఆశ్చర్యపడు.
వెఱక-తె. వెండ్రుక.
వెఱచు-తె. భయపడు. కృ. వెఱపు.
వెఱపు-తె. భయము. సమా.వెఱపరి-భయశీలుఁడు,
భయశీల. వెఱపిఁడి-భయములేనివాఁడు, —
లేనిది.
వెఱవు-తె. ఉపాయము. రూ. వెఱువు. సమా. వెఱ
వరి-ఉపాయశాలి,—శాలిని. వెఱవిఁడి-ఉపాయ
వెఱవెఱపాటు-తె.నిశ్చేష్టత. [హీనుఁడు,—హీన.
వెఱవేఁకి-తె. విరహతాపము.
వెఱసి-తె. *1*. లెక్కమొత్తము. *2*. కడపటిది.
వెఱసు-తె. అంకెలపంక్తి.
వెఱ్ఱి-తె. *1*. పిచ్చి. *2*. అవివేకము. *3*. పిచ్చివాఁ
డు. *4*. అవివేకి. సమా. —నీళ్లు-కల్లు. —
బాగులు-వివేకములేనిది.
వెల-తె. *1*. విలువ. *2*. పందెము. సమా.—యా
లు-వేశ్య. ఇట్లు —పడఁతి మొ.)
వెలఁగ-తె. కపిత్థవృక్షము. [ర్మలము.
వెలఁది-తె. *1*. ఆఁడుది. రూ. వెలఁదుక. *2*. ని
వెలచు-తె. శుద్ధిచేయు, తోము. [*3*. భయపడు.
వెలయు-తె. *1*. ప్రకాశించు. *2*. ప్రసిద్ధికెక్కు.
వెలరు-తె. తెల్లన. క్రి. వెలరారు-తెల్లనగు. వెల
రువాఱు-*1*. తెల్లనగు. *2*. వెలవెలపోవు.
వెలలు-చూ. వెడలు.
వెలవ-తె. కాఁచినగంజి.

వెలవెల-తె. వైవర్ణ్యము. రూ. వెల్వెల. క్రి. —ఁ
బాఱు, —ఁబోవు, —నగు-వివర్ణమగు.
వెలవెలపాటు-తె.వైవర్ణ్యము [వెలారుచు,వెలార్చు.
వెలారుచు-తె.*1*.వెడలించు.*2*.బయలుపఱచు.రూ.
వెలి-తె. *1*. బయలు. *2*. బహిష్కారము. *3*. బా
హ్యము. సమా. —కత్తెరనేల-కంకరమన్ను
కలిసిననేల. —గడ-మెట్టనేల. —గారము-
టంకణము.—గిడ్డి-కామధేనువు, —గుల్ల-శం
ఖము. —గొండ-దూరపుకొండ. —గౌరు-ఐ
రావతము. —గ్రుక్క-మణితము. —చవి-
జారత్వము. —తిప్ప-వెండికొండ.—దుక్కి-
ఆఱుతడితో దున్నిన దుక్కి. —మాడు-విదేశ
ముల కంపు ధాన్యము. (వ్య. లోమాడు.) —
మావు-ఉచ్చైశ్శ్రవము. —మిడి-బూడిద.రూ.
వెల్మిడి. —మ్రాను-కల్పవృక్షము.—యునికి-
ప్రవాసము. —వాఁడు-చండాలుఁడు. —వాడ-
చండాలవాటిక. క్రి. —కిలు-*1*. పీఁపుక్రిందగు.
2. పీఁపుక్రిందుగాఁ బరుండు, —పుచ్చు-బయ
లుపఱచు. —పెట్టు-వెలివేయు. —విరియు-
వెల్లివిరియు. —విసరు-బయలుపడు. —వే
యు-బహిష్కరించు. [రూ. వెల్తి.
వెలితి-తె. *1*. తక్కువ. *2*. తఱచుఁదనములేమి.
వెలిపము-చూ. వలిపము.
వెలియు-తె. *1*. వానకురిసినిలుచు. *2*. చాయయెత్తి
వెలిసె-తె. ఇంటిచూరు. [పోవు.
వెలుఁగు-తె. *1*. ప్రకాశించు. *2*. జ్వలించు. కృ.
3. ప్రకాశము. *4*. కిరణము. *5*. ఎండ. సమా.
—ఱేఁడు-సూర్యుఁడు. క్రి. వెలుఁగొందు-ప్రకా
శించు.
వెలుక-తె. తెల్లన. క్రి. —బాఁఱు-తెల్లనగు.
వెలుగు-తె. కంచె. రూ. వెల్గు.
వెలుచ-తె. పాము. రూ. వెల్చ. [తోఁడు.
వెలుచు-తె. *1*. వెడలించు, తోలు. *2*. (నూలు)
వెలుతురు-తె. *1*. ప్రకాశము. *2*. ఎండ.
వెలుపల-తె. బహిఃప్రదేశము. రూ. వెల్పల. క్రి.
వెలుపలించు-వెలిపఱచు. [చేయు.
వెలుపు-చూ. వెడలుపు. క్రి. వెలుపించు-వెడలుపు
వెలుపడు-తె. (వెలి+పడు) *1*. బయలుపడు.*2*.

బయలుదేఱు. రూ. వెల్వడు. ప్రే. వెలువరించు, వెలువఱుచు.

వెల్ల-తె. ధవళము, తెల్లనిది. సమా. —చఱుపు-పూఁత. వెల్లాటము-ప్రసిద్ధి. —కత్తె-జారిణి. వెల్లుల్లి-తెల్లగడ్డ. క్రి. వెల్లఁబాఱు-వైవర్ణ్యమొందు. కృ. —ఁబాటు.

వెల్లన-తె. తెల్లన. క్రి. వెల్లనగు-వెల్లఁబాఱు.

వెల్లడి-తె. 1. బయలు. 2. ప్రసిద్ధి.

వెల్లి-తె. 1. ప్రవాహము. 2. పరంపర. 3. తెలుపు. రూ. వెల్లిక. సమా. —విడి-ప్రకటితము. క్రి. —గొను-1. ప్రవహించు. 2. పరంపరగా వెడలు. —విరియు-1. ప్రవహించు. 2. ఉబుకు. 3. వ్యాపించు. 4. ప్రకటితమగు. 5. చెదరు. —వొడుచు-ప్రవహించు.

వెల్లువ-తె. 1. ప్రవాహము. 2. సేన. 3. ఇటికగోడలయింటిచూరు, కంకిణి. క్రి. —గట్టు-1. ప్రవహించు. 2. మడుఁగుకట్టు.

వెల్వెలఁబాఱు-చూ. వెలవెలఁబాఱు.

వెల్వెలుకఁబాఱు-తె. మిక్కిలివెలుకఁబాఱు.

వెల్వెల్ల-తె. (వెల్ల+వెల్ల) మిక్కిలివైవర్ణ్యము.

వెస-తె. వేగము.

వెసనము-వి. వ్యసనము.

వెసల-తె. వంటకుండ.

వెళ్లు-చూ. వెడలు.

వే

వే-తె. 1. పదినూఱులు. రూ. వెయి, వెయ్యి, వేయి. సమా. వేగంటి-(వే+కన్ను+ఇ) ఇంద్రుఁడు. వేచుంగులపాగ-శేషుఁడు. వేమరు-మాటిమాటికి. రూ. వేమఱు, వేమారు, వేమాఱు. వేయంచులవాలు-విష్ణుచక్రము. వేవురు-వేయిమంది. రూ. వేగురు. వేవెలుఁగు-సూర్యుఁడు. వేవేలు-అసంఖ్యాకము. రూ. వేనవేలు. 2. వేగ.

వేంచేయు-వి. 1. వచ్చు. 2. పోవు. 3. కూర్చుండు. 4. నివసించు.

వేంద్రము-తె. తాపము.

వేఁకటి-తె. గర్భము. రూ. వ్రేఁకటి.

వేఁకరము-తె. ఉపద్రవము.

వేఁకి-తె. జ్వరము.

వేఁగి-వి. (వ్యాఘ్రము) పులి. తె. తెలుఁగుదేశము. రూ. వేఁగీ.

వేఁగు-తె. తపించు. రూ. వ్రేఁగు. ప్రే. వేఁచు.

వేఁట-తె. 1. మృగయ. రూ. వెంట. 2. మేఁకపోతు. 3. పొట్టేలు. సమా. —కాఁడు-1. వేఁటాడువాఁడు. 2. సంహారకుఁడు. —కుక్క-వేఁటాడుటయందునేర్పుగలకుక్క. —పల్లె-బోయపల్లె. —పిట్ట-దీమపుపిట్ట. వేఁటరి-వేఁటకాఁడు. క్రి. వేఁటాడు-1. అడవియందుమృగపక్షులను వధించు. 2. వధించు.

వేఁడి-తె. 1. వెచ్చన. 2. చుఱుకు. 3. తేజము. 4. ఎక్కుడసున్నాఁడు. సమా. —కంటి-శివుఁడు. —వెలుఁగు-సూర్యుఁడు. —వేలుపు-1. సూర్యుఁడు. 2. అగ్ని.

వేఁడిమి-తె. 1. వెచ్చన. 2. తాపము.

వేఁడు-తె. 1. ప్రార్థించు. 2. కోరు. 3. యాచించు. క్రి. —కొను-ప్రార్థించు. కృ. వేఁడుకోలు, వేఁడికోలు.

వేఁత-తె. 1. వేయుట. 2. దెబ్బ. రూ. వ్రేఁత.

వేఁదుఱు-తె. 1. ఉన్మాదము. 2. ఉన్మత్తుఁడు. 3. మూఢుఁడు.

వేఁపి-తె. కుక్క. (వ్యు. మృగములవేఁచునది)

వేఁపు-తె. 1. వేఁచు. 2. కృ. వేఁచుట, వేఁపుడు. రూ. వ్రేఁపు.

వేఁపుడు-తె. వేఁచుట, భర్జనము. రూ. వ్రేఁపుడు.

వేఁబోక-చూ. వేగుఁబోక.

వేకువ-తె. వేగుజాము, ప్రభాతము.

వేగ-వి. (వేగము) 1. వడి. 2. త్వర. రూ. వే. క్రి. —పడు-త్వరపడు. కృ. వేగపాటు.

వేగము-స. 1. జవము. 2. ప్రవాహము. 3. త్వర.

వేగి-స. గుఱ్ఱము. (వ్యు. వేగముగలది)

వేగిరము-వి. (వేగము) 1. జవము. 2. త్వర. సమా. వేగిరకత్తె-త్వరగలది. (పుం. వేగిరకాఁడు.) క్రి. —పడు-త్వరపడు. వేగిరించు-—పై. — కృ. వేగిరపాటు.

వేగు-తె. 1. ఉదయమగు. 2. శుభోదయమగు. కృ. వేకువ. 3. రాజ్యసమాచారము. 4. చారుఁడు. రూ. వేవు. సమా. —ఁజుక్క-శుక్రుఁ

డు. రూ. వేగురు(జుక్కి. —(బోక-వేకువ.
—జాము-తెల్లవాఱుజాము. —వా(డు-చారు(
డు. క్రి. వేగించు-జాగారముచేయు.
వేచు-తె. ఎదురుచూచు, ప్రతీక్షించు.
వేటు-తె. దెబ్బ. రూ. వ్రేటు. [చన. 3. వేషము.
వేడబము-వి. (విడంబనము) 1. మాయ. 2. వం
వేడించు-వి. (వేష్టించు) చుట్టివచ్చు.
వేడుక-తె. 1. కుతూహలము. 2. అభిలాష. 3.
సంతోషము. 4. వినోదము. 5. వినోదకారణ
ము. 6. వినోదకరము. రూ. వేడ్క. సమా.
—కత్తె. 1. వేశ్య. 2. జారిణి. —కా(డు-1.
విటు(డు. 2. జారు(డు. 3. కుతూహలపరు(
డు. 4. అపేక్షకు(డు. 5. క్రీడాసక్తు(డు. 6.
వినోదకరు(డు. —జూదము-వేడుకకైయాడు
జూదము, కరిఖలము. క్రి. —పడు-1. కుతూ
హలపడు. 2. అపేక్షించు. —సేయు-అపే
క్షించు. [వెట్టు-పరివేష్టించు.
వేడెము-వి. (వేష్టనము) మండలగతి. క్రి. వేడె
వేణి-స. 1. అనేకప్రవాహములకూడిక. 2. సర్పా
కారముగా అల్లినజడ. రూ. వేణిక. 3. కాలువ.
వేణుకము-స. 1. బరిగోల. 2. మునికోల. రూ.
వైణుకము.
వేణువు-స. 1. వెదురు. 2. పిల్లన(గ్రోవి.
వేతనము-స. 1. జీతము. 2. కూలి.
వేతసము-స. ప్రబ్బతీ(గ.
వేత్త-స. తెలిసినవా(డు.
వేత్రము-స. 1. బెత్తము. 2. బెత్తపుచెట్టు. సమా.
వేత్రధరు(డు-బెత్తము చేత(బట్టినవా(డు, కట్టిక
వేదండము-స. ఏను(గు. [వా(డు.
వేదన-స. నొప్పి.
వేదము-స. తొలిచదువులు. (ఇవి నాలుగు : ఋ
క్కు, యజుస్సు, సామము, అథర్వము.) సమా.
వేదాంతము-ఉపనిషత్తు. వేదాంతి-వేదాంతము
తెలిసినవా(డు. [ను(డు, వేత్త.
వేది-స. 1. తిన్నె. రూ. వేదిక. 2. విద్వాం
వేదు-తె. 1. వికటగంధము. 2. గంధము. 3. వె
గటు. 4. బ. వెగటుమాట.
వేద్యము-తె. తెలియ(దగినది.

వేధ-స. 1. బ్రహ్మ. 2. విష్ణువు. 3. విద్వాంసు(డు.
వేధము-స. తొలిపుచ్చుట. క్రి. వేధించు-1. తొ
లుచు. 2. బాధించు.
వేనలి-వి. (వేణి) 1. జడ. 2. కొప్పు. 3. వెంట్రుక.
వేనవేలు-తె. (వేలు+వేలు) పెక్కువేలు. రూ.
వేవేలు.
వేపథువు-స. 1. కంపము. 2. స్వరకంపము.
వేపనము-స. వణ(కుట.
వేపితము-స. కంపితము.
వేమము-స. నేతపలక.
వేము-స. వే(పచెట్టు, నింబము.
వేయి-చూ. వెయి. [రూ. వ్రేయు. కృ. వే(త, వేటు.
వేయు-తె. 1. వైచు. 2. దిగవిడుచు. 3. ఉంచు.
వేఱడము-తె. భేదము.
వేరమి-వి. (వైరము) విరోధము. రూ. వేరము.
వేఱిడి-తె. (వేఱు+ఇ(డి) అవివేకి. రూ. వీ
ఱి(డి. క్రి. వేఱిడించు-అవివేకమొంద(జేయు.
వేఱిమి-తె. భేదము, వేఱడము.
వేరు-తె. 1. చెట్టుమూలము. 2. అన్యము. సమా.
—పురుగు-1. వేరునుతెగదినుపురుగు. 2. నా
శకు(డు. —పనస-వేరునందుపండ్లుపండు పన
స. —విత్తు-నాశకు(డు.
వేఱు-తె. 1. భేదము. 2. అన్యము. సమా. —
బందము-వేఱుపడుట. క్రి. —పడు-భేదపడు.
రూ. వేర్పడు. కృ. వేఱుపాటు-1. భేదము. 2.
విరోధము. —పోవు-భేదపడు.
వేల-స. 1. చెలియలికట్ట. 2. పొలిమేర. 3. ఉప్పెన.
వేలము-తె. శిబిరము. [—బొట్టు-రక్ష.
వేలిమి-తె. హోమము. సమా. —కట్టె-సమిధ.
వేలు-చూ. వ్రేలు.
వేలుచు-తె. హోమాగ్నియందు నేయి మొ. సమర్పిం
చు. రూ. వేల్చు. కృ. వేలిమి.
వేలుపు-తె. 1. దేవత. 2. దేవతాస్త్రీ. 3. జోస్య
ము. రూ. వేల్పు. సమా. —(జెట్టు-కల్పకము.
—(దెరువు-ఆకాశము. —(బెద్ద-బ్రహ్మ, సుర
జ్యేష్ఠు(డు. —గమికా(డు-1. కుమారస్వామి.
2. బ్రహ్మ. —గాణ-గంధర్వు(డు. —గిడ్డి-
కామధేనువు. —జడదారి-నారదు(డు, సురముని.

—టేఱు-సురనది, గంగ. —టొజ్జ-బృహస్పతి, సురగురువు. —దాయ-అసురుఁడు. —బానిన-వేశ్య.—బాస-సంస్కృతము.—బోనము-అమృతము. —మల-మేరువు, సురాలయము. —మానికము-చింతామణి. —ఱేఁడు-ఇంద్రుఁడు. (ఇట్లు—దొర మొ.) —సాని-సోదెచెప్పునది.

వేల్పుడు-తె. పూజ.

వేల్లజము-స. మిరియము.

వేల్లనము-స. *1*. వేష్టనము. *2*. చలనము.

వేల్లితము-స. *1*. వేష్టితము. *2*. చలితము.

వేవిలి-తె. *1*. పొలము. *2*. దున్నినది.(పొలము)

వేపిళ్లు-తె. భక్షణాది వస్తువాంఛ గలుగు గర్భలక్షణము.

వేవు-చూ. వేగు.

వేశంతము-స. పడియ.

వేశము-స. *1*. వేశ్యలవాడ. *2*. ఇల్లు. *3*.వేషము.

వేశవారము-స. వంటసంబారము. రూ.వేసవారము.

వేశ్మము-స.ఇల్లు.(వ్యు.దీనియందుఁబ్రవేశింతురు.)

వేశ్య-స. బోగముది. (వ్యు. అలంకారముచేత ప్రకాశించునది.

వేషము-స. *1*. వస్త్రభూషణాద్యలంకారము, కైసేఁత.*2*.నాటకమునవేయువేషము. (వి.వేసము.)

వేష్టనము-స. *1*. చుట్టుకొనుట. *2*. పాగా. *3*. చెవివెలుపలిభాగము. [కొను, వేడించు.

వేష్టము-స. చుట్టువెలుఁగు. క్రి. వేష్టించు-చుట్టు

వేష్టితము-స. *1*.కొట్టమాట,హస్లీనకము. *2*.చుట్టు

వేష్టువ-వి. (వేష్టనము) దోవతి. [కొనఁబడినది.

వేసఁగి-తె. (వెప్పు+ఒసఁగు) ఎండకాలము.రూ.

వేసట-తె. అలపు. [వేసవి.

వేసడము-తె. ఒకతెగదేగ. రూ. వేష్ట్రము. వి.

వేసము-చూ. వేషము.[(వేసరము)కంచరగాడిద.

వేసరము-తె. శ్రమము. క్రి. వేసరించు-శ్రమప

వేసరి-తె. బాధకుఁడు. [అచు. స. కంచరగాడిద.

వేసరు-తె. *1*. శ్రమపడు. *2*. నొచ్చు. *3*. విసుగు. రూ. వేసారు. కృ. వేసట, వేసరము.

వేళ-స. సమయము, కాలము. [వైళము.

వేళము-తె. త్వరితము. రూ. వైళము, వయిళము,

వేళాకోళము-తె. *1*. చిక్కు. *2*. ఎగతాళి.

వై, వో

వైకల్పికము-స. వికల్పముచేఁ గలిగినది.

వైకల్యము-స. వికలత్వము.

వైకుంఠము-స. విష్ణువుండెడిస్థానము, మోక్షము.

వైకుంఠుఁడు-స. *1*.విష్ణువు. *2*.ఇంద్రుఁడు. (వ్యు. వికుంఠయను నామెకొడుకు.)

వైకృతము-స. వికృతినొందినది.

వైఖరి-స. *1*. వాక్యరూపమైనవాక్కు. *2*. విధము.

వైఖానసుఁడు-స. వానప్రస్థుఁడు.

వైచక్షణ్యము-స. విచక్షణత.

వైచిత్ర్యము-స. విచిత్రత. రూ. వైచిత్రి.[వయిచు.

వైచు-తె. *1*. విసరివేయు. *2*. పడవేయు. రూ.

వైజననము-స. ప్రసవమగునెల. [టెక్కెము.

వైజయంతము-స. *1*.ఇంద్రునినగరు. *2*.ఇంద్రుని

వైజయంతి-స. *1*. టెక్కెము. *2*. విష్ణుమాలిక.*3*. విష్ణుప్రాకారము.

వైజయంతికుఁడు-స. టెక్కెముపట్టువాఁడు.

వైజాతి-వి. వైశ్యజాతి. సమా. —తొండ-*1*. ఊసరవెల్లి. *2*. వేసాలమారి.

వైజాత్యము-స. విజాతిత్వము.

వైజ్ఞానికుఁడు-స. నేర్పరి, విజ్ఞానవంతుఁడు.

వైడము-చూ. వేళము.

వైడూర్యము-స. పిల్లికన్నరతనము. రూ. వైదూర్యము. (వ్యు. విదూరదేశమునఁబుట్టినది.)

వైణవము-స. *1*. వెదురుబియ్యము. *2*. వెదురుసంబంధమైనది. [వైణుకుఁడు.

వైణవికుఁడు-స. పిల్లనఁగ్రోవియూఁదువాఁడు.రూ.

వైణికుఁడు-స. వీణవాయించువాఁడు. [వాఁడు.

వైతనికుఁడు-స. కూలిపనివాఁడు, వేతనముతీయు

వైతరణి-స. నరకమందుండునిప్పులయేఱు.

వైతాళికుఁడు-స. రాజులకు వేకువను మేల్కొలుపు పాట పాడువాఁడు.

వైదగ్ధ్యము-స. నేర్పు. రూ. వైదగ్ధి.

వైదర్భి-స. *1*. దమయంతి. *2*. రుక్మిణి.

వైదికము-స. వేదమందుచెప్పఁబడినది.

వైదికుఁడు-స. వేదముతెలిసినవాఁడు.

వైదుష్యము-స. పాండిత్యము. రూ. వైదుషి.

వైదేహకుఁడు-స. 1. బట్టువాఁడు. 2. వర్తకుఁడు.
వైదేహి-స. 1. సీతాదేవి. 2. వర్తకురాలు.
వైద్యము-స. రోగచికిత్సాశాస్త్రము.
వైద్యుఁడు-స. చికిత్సకుఁడు. (వి. వెజ్జు)
వైధవ్యము-స. విధవాత్వము.
వైధేయుఁడు-స. మూర్ఖుఁడు. [(వ్యు. వినతకొడుకు)
వైనతేయుఁడు-స. 1. అనూరుఁడు. 2. గరుడుఁడు.
వైనము-తె. 1. వివరణము. 2. ఉపాయము. 3. కారణము. 4. క్రమము. 5. విధము. రూ. వయినము. [మాఱు.
వైపరీత్యము-స. విపరీతత్వము, తడఁబాటు, తాఱు
వైపు-తె. 1. ప్రక్క, 2. ఒడుపు. లక్ష్యము. 3. ఉపాయము. రూ. వయిపు. సమా. —కాఁడు-ఉపాయశాలి.
వైపుల్యము-స. విపులత్వము, విరివి.
వైభవము-స. విభవము. [భావము.
వైమనస్యము-స. విమనోభావము, దుఃఖమనస్కుని
వైమాత్రేయుఁడు-స. సవతితల్లికొడుకు.
వైమానికుఁడు-స. విమానమున సంచరించువాఁడు.
వైమాలము-తె. అధికము. రూ. వయిమాలము.
వైముఖ్యము-స. విముఖత్వము.
వైయర్థ్యము-స. వ్యర్థత్వము.
వైయాకరణుఁడు-స. వ్యాకరణము తెలిసినవాఁడు.
వైరము-స. విరోధము. సమా. వైరశుద్ధి-పగతీర్చికొనుట. [రవులు, వైరాలు, వయిరాలు.
వైరవులు-తె. కట్టెనిప్పు, అంగారము. రూ. వయి
వైరస్యము-స. విరసత్వము, వెగటు.
వైరాగి-స. బైరాగి.
వైరాగ్యము-స. విరాగిత్వము.
వైరి-స. శత్రువు. క్రి. వైరించు-పగగొను.
వైరూప్యము-స. విరూపిత్వము.
వైలక్షణ్యము-స. విలక్షణత్వము.
వైలక్ష్యము-స. విలక్షత్వము.
వైవర్ణ్యము-స. వివర్ణత్వము, వెల్లఁబాటు.
వైవస్వతుఁడు-స. 1. ఒకమనువు. 2. యముఁడు. 3. శనైశ్చరుఁడు. (వ్యు. వివస్వంతునికొడుకు.)
వైవాహికము-స. వివాహసంబంధమైనది.
వైశసము-స. హాని.
వైశాఖము-స. 1. రెండవనెల. 2. కవ్వము.
వైశారద్యము-స. విశారదత్వము, నేర్పు.
వైశాల్యము-స. విశాలత్వము, వెడలుపు. [దూష్యము.
వైశికము-స. 1. కపటము. 2. భోగముతనము. 3.
వైశికుఁడు-స. బహువేశ్యోపరసికుఁడు.
వైశ్యుఁడు-స. కోమటి.
వైశ్రవణుఁడు-స. 1. కుబేరుఁడు. 2. రావణుఁడు. (వ్యు. విశ్రవసునికొడుకు) [ఋషికొడుకు.)
వైశ్వానరుఁడు-స. అగ్ని. (వ్యు. విశ్వానరుఁడను
వైషమ్యము-స. విషమభావము, వేఱిమి.
వైష్ణవము-స. విష్ణుసంబంధమైనమతము.
వైష్ణవుఁడు-స. విష్ణుభక్తుఁడు.
వైసిక-తె. కపటము, రూ. వయిసిక.
వైళము-చూ. వేళము.
వోట-స. దాసి.
వోఢ-స. 1. తేరుగడపువాఁడు. 2. మోపరి. 3. ఎద్దు. 4. పెండ్లికొడుకు.
వోఢవ్యము-స. మోవఁదగినది, భరింపఁదగినది.
వోదము-స. తడిసినది.

వ్య

వ్యంగ్యము-స. వ్యంజనచే తెలియఁదగినయర్థము.
వ్యంజకము-స. వ్యంగ్యార్థమును దెలుపు శబ్దము.
వ్యంజన-స. సంగతములగుపదార్థములఁగల వాక్యార్థములకలంకారంబై పరఁగు అర్థాంతరముగల శబ్దవృత్తి.
వ్యంజితము-స. బయలుపఱుపఁబడినది.
వ్యంసకుఁడు-స. మోసకాఁడు.
వ్యక్తము-స. 1. తెల్లమైనది. 2. తెలియఁబడినది.
వ్యక్తి-స. జాతికివేఱైజాతికాశ్రయమైనస్వరూపము.
వ్యగ్రుఁడు-స. 1. వేగిరపడువాఁడు. 2. ఒకటు
వ్యజనము-స. వీవన. [మనసుతగిలినవాఁడు.
వ్యతికరము-స. 1. క్షోభము. 2. వ్యసనము. 3. పరస్ప
వ్యతిక్రమము-స. క్రమవిపర్యయము. [రమేళనము.
వ్యతిరిక్తము-స. 1. వేఱుపడినది. 2. మాఱుపడినది.
వ్యతిరేకము-స. 1. వేఱు. 2. మాఱు.
వ్యత్యయము-స. 1. తడఁబాటు. 2. తార్మాఱు.
వ్యత్యస్తము-స. తడఁబడినది.

వ్యత్యాసము-స. వ్యత్యయము.
వ్యథ-స. బాధ. [బడినది.
వ్యథితము-స. 1. బాధింపఁబడినది. 2. తొలిపుచ్చఁ
వ్యపదేశము-స. మిక్కిలికపటము.
వ్యపేతము-స. మిక్కిలితొలఁగినది.
వ్యభిచారము-స. 1. తప్పిచరించుట. 2. ఱంకు.
వ్యభిచారిణి-స. ఱంకుటాలు. [క్రి. వ్యభిచరించు.
వ్యయ-స. ఇరువదవసంవత్సరము.
వ్యయము-స. వెచ్చము. క్రి. వ్యయించు.
వ్యర్థము-స. వమ్ము. [వేయుట, త్రోపుడు.
వ్యవకలనము-స. ఒకసంఖ్యలోనొకసంఖ్యను త్రోసి
వ్యవచ్ఛిన్నము-స. వ్యవచ్ఛేదమునొందినది.
వ్యవచ్ఛేదము-స. 1. ఖండించుట. 2. భాగించుట. 3. తారతమ్యము.
వ్యవధానము-స. 1. ఎడము. 2. కప్పు. 3. మఱుఁగు.
వ్యవధి-స. 1. మేర. 2. అవకాశము.
వ్యవసాయము-స. 1. ప్రయత్నము. 2. కృషి. (పుం. వ్యవసాయి.)
వ్యవసితము-స. 1. నిశ్చయము. 2. వ్యవసాయము. 3. అనుష్ఠితము. 4. నిశ్చితము. 5. మోసపుచ్చఁ
వ్యవస్థ-స. శాస్త్రనిరూపితనియమము. [బడినది.
వ్యవస్థితము-స. వ్యవస్థచేయఁబడినది. [వాఁడు.
వ్యవహర్త-స. 1. న్యాయాధిపతి. 2. వ్యవహరించు
వ్యవహారము-స. 1. తగవు. 2. న్యాయము. 3. వాడుక. 4. జూదము. క్రి. వ్యవహరించు-1. వివాదముచేయు. 2. వాడుకచేయు.
వ్యవహితము-స. వ్యవధానముకలది.
వ్యష్టి-స. ఒంటరితనము. (వ్య. సమష్టి)
వ్యసనము-స. 1. ఆపద. 2. ఆసక్తి. 3. పాపము. 4. కామక్రోధములవలనఁబుట్టినదోషము. [ఇవి ఏడు: పానము, స్త్రీ, జూదము, వేఁట (కామజములు), వాక్పారుష్యము, దండపారుష్యము, అర్థదూషణము (క్రోధజములు)]
వ్యస్తము-స. 1. వేఱుపడినది. 2. వ్యాకులతనొందినది. 3. వ్యాపించినది.
వ్యళీకము-స. 1. అప్రియము. 2. అకార్యము. 3. అచ్చెరుపాటు. 4. అసత్యము. 5. బాధ. 6. సిగ్గు. 7. మోసపుచ్చుట. 8. మన్మథావేశముచేఁ జేయఁబడిన కామినీజనాపరాధము.

వ్యా

వ్యాకరణము-స. 1. శబ్దశాస్త్రము. 2. ప్రకాశ
వ్యాకీర్ణము-స. చెదరినది. [పఱచుట.
వ్యాకులము, వ్యాకులితము-స. కలఁతనొందినది.
వ్యాకృతి-స. 1. వేఱుపఱచుట. 2. విశదపఱచుట. 3. భాషాంతరపఱచుట. 4. వ్యాకరణము.
వ్యాకోచము-స. వికసించినది. రూ. వ్యాకోశము,
వ్యాఖ్య-స. అర్థవివరణము. [వ్యాకోషము.)
వ్యాఖ్యాత-స. వ్యాఖ్యానముచేసినవాఁడు.
వ్యాఖ్యాతము-స. 1. వ్యాఖ్యానముచేయఁబడినది. 2.
వ్యాఖ్యానము-స. వ్యాఖ్యచేయుట. [చెప్పఁబడినది.
వ్యాఘాతము-స. 1. విఘ్నము. 2. దెబ్బ.
వ్యాఘూర్ణనము-స. తిరుగుడు.
వ్యాఘూర్ణితము-స. తిరుగుడుపడినది.
వ్యాఘ్రము-స. పులి. (వి. వేఁగి) (వ్యు. చంపునపుడు వాసనచూచునది)
వ్యాజము-స. 1. కపటము. 2. నెపము.
వ్యాజ్యెము-తె. వివాదము. సమా. వ్యాజ్యెగాఁడు- వివాదపడినవాఁడు. క్రి. వ్యాజ్యెమాడు-వివాద
వ్యాధి-స. తెవులు. [పడు.
వ్యాధితుఁడు-స. తెవులుగొంటు.
వ్యాధుఁడు-స. బోయ. (వ్యు. మృగములను వ్యథపెట్టువాఁడు.) [పించిన ఒకవాయువు.
వ్యానము-స. (వి+అనము) శరీరమంతట వ్యా
వ్యాపనము-స. నెరయుట, ప్రసరించుట. క్రి. వ్యాపించు. (పుం. వ్యాపకుఁడు.) [ప్యము.
వ్యాపనీయము-స. వ్యాపింపఁదగినది. రూ. వ్యా
వ్యాపాదనము-స. 1. చంపుట. 2. ద్రోహము
వ్యాపాదము-స. ద్రోహపుఁదలఁపు. [తలఁచుట.
వ్యాపారము-స. 1. పని. 2. ఉద్యోగము. (పుం.
వ్యాపి-స. వ్యాపించువాఁడు. [వ్యాపారి.
వ్యాపృతి-స. వ్యాపారము.
వ్యాపృతుఁడు-స. వ్యాపారమునొందినవాఁడు.
వ్యాప్తము-స. 1. వ్యాపించినది. 2. ప్రసిద్ధికెక్కినది. 3. పొందఁబడినది. [3. పొందుట.
వ్యాప్తి-స. 1. వ్యాపించుట. 2. ప్రసిద్ధికెక్కుట.

వ్యామము-స. 1. బార. 2. పొగ.
వ్యామోహము-స. అత్యంతమోహము.[4.నిలువు.
వ్యాయామము-స. 1.శ్రమము. 2. సాము.3.బార.
వ్యాలోలము-స. మిక్కిలిచలించునది.
వ్యావర్తనము-స. 1.వెనుకకుమరలుట.2.చుట్టుట.
వ్యావహారికుఁడు-స. 1. మంత్రి. 2. వ్యవహారము తెలిసినవాఁడు. [బడినది. రూ. వ్యావృత్తము.
వ్యావృతము-స. 1. వెనుకకుమరలినది. 2. చుట్టఁ
వ్యాసంగము-స. మిక్కిలి ఆసంగము.
వ్యాసము-స. 1. విరివి. 2. ఒకవిషయమును విరివిగా వ్రాయుట. 3. వృత్తమధ్యగతరేఖ.
వ్యాహతము-స. 1. మిక్కిలి కొట్టఁబడినది. 2. వ్యర్థమైనది.
వ్యాహారము-స. వచనము, పలుకు. రూ.వ్యాహృతి.
వ్యాహృతము-స. పలుకఁబడినది.
వ్యాళము-స. 1. పాము. 2. పులి. (వ్యు. కీడునుద్యమించునది.) 3. తులువయేనుఁగు.రూ వ్యాడము. సమా. వ్యాళగ్రాహి,—గ్రాహుఁడు-పాములవాఁడు.
వ్యుత్క్రమము-స. క్రమవిపర్యయము.[మరలుట.
వ్యుత్థానము-స. 1. అడ్డపాటు. 2. సమాధినుండి
వ్యుత్పత్తి-స. 1. శాస్త్రాదిజన్యపరిజ్ఞానము.2.శబ్దసంభవప్రకారము.
వ్యుత్పన్నుఁడు-స. వ్యుత్పత్తికలవాఁడు.
వ్యుత్పాదకము-స. వ్యుత్పత్తిని కలిగించునది.
వ్యుషికము-స. చల్ది.
వ్యూఢము-స. 1. వ్యూహముగా నుంచఁబడినది (సేన) 2. ఉంచఁబడినది. 3. దట్టమైనది. 4. విశాలమైనది.
వ్యూతి-స. నేఁత. రూ. వ్యుతి.
వ్యూహము-స. 1. మిక్కిలిఊహ. 2.మొగ్గరము. 3. సమూహము. 4. రచన.
వ్యోమము-స. 1. ఆకాశము. 2. జలము. సమా. వ్యోమకేశుఁడు-శివుఁడు, వినుసిగదేవర. —యానము-విమానము.

వ్ర, వ్రా

వ్రంత-తె. 1. ఏఱు. 2. పల్లము. రూ. వరఁత.
వ్రక్క-తె. ఖండము. రూ. వక్క. క్రి. వ్రక్కలించు-తునియలుసేయు. కృ. వ్రక్కలింత. వ్రక్కవాయు-తెగు. —వాఱు-చీలు.
వ్రచ్చు-తె. చీల్చు.కృ.వ్రప్పు. [3. సమూహము.
వ్రజము-స. 1. పసులమంద. 2. పసులకొట్టము.
వ్రణము-స. 1. గాయము. 2.కురుపు. 3.కిణము.
వ్రతతి-స. 1. తీఁగ. 2. విరివి.
వ్రతము-స. నోము, ఉపవాసాదిపుణ్యకర్మము.
వ్రతి-స. వ్రతముకలవాఁడు.
వ్రప్పు-తె. చీలిక. రూ. వప్పు.
వ్రయ్య,వ్రయ్యు-తె. వ్రక్క.
వ్రయ్యు-తె. బ్రద్దలగు, చీలు. కృ. వ్రయ్య,వ్రక్క. క్రి. వ్రయ్యఁబడు, —ఁబాఱు-చీలు.
వ్రాఁత-తె. వ్రాయుట, లేఖనము. సమా.—కాఁడు. లేకరి. —చావడి-వ్రాసెడుచోటు. —సాకిరి-
వ్రాతము-స. సమూహము. [లిఖితుఁడు.
వ్రాత్యుఁడు-స. ఉపనయనాది సంస్కారములేనిబ్రాహ్మణుఁడు లోనగువాఁడు.[యసకాఁడు-లేకరి.
వ్రాయసము-తె. 1. వ్రాఁత. 2. జాబు. సమా.వ్రా
వ్రాయి-తె. 1. అక్షరము. 2. రేఖ. 3. పాచిక
వ్రాయు-తె. లిఖించు.[మీఁదిబొట్టు. (బ. వ్రాలు.)
వ్రాలు-తె. 1. (పక్షి) క్రిందికిదిగు. 2. ఒఱగు. 3. మీఱు. 4. తగ్గు. 5. అక్షరములు. (బ.)
వ్రీడ-స. సిగ్గు. [6. సంతకము.
వ్రీలు-తె. చీలు.
వ్రీలుపడు-తె. దౌర్బల్యమునొందు.
వ్రీహి-స. వడ్లు. [సమా. వ్రేపల్లె-గొల్లపల్లె.
వ్రే-తె. గొల్లకులము. (పుం. వ్రేఁడు. స్త్రీ.వ్రేత.)
వ్రేఁకటి-తె.(వ్రేఁగు+కట్టు)గర్భము.రూ.వేఁకటి.
వ్రేఁకన-తె. క్షారము. రూ. వ్రేఁకము.
వ్రేఁగు-తె. 1. చూ. వేఁగు. 2. భారము. క్రి. —పడు-భరపడు.
వ్రేఁత-తె. 1. వ్రేయుట. 2. దెబ్బ. రూ.వ్రేటు.
వ్రేఁపు, వ్రేఁపుడు-చూ. వేఁపుడు.
వ్రేత-తె. గొల్లది. చూ. వ్రే.
వ్రేయు-తె.1.కొట్టు. 2.నఱకు. కృ.వ్రేటు.వ్రేఁత.
వ్రేలు-తె. 1. క్రిందికి ఊఁగాడు. 2. మునుఁగు. 3. అంగుళి. 4. అంగుళము. రూ. వేలు. క్రి.

వ్రేలాడు, వ్రేలఁబడు, వ్రేలుకాడు. వ్రేలు.
వ్రేలుచు-తె. 1. వ్రేలఁజేయు. 2. కడుగు.
వ్రేలుడు-తె. వ్రేలాడునది, లంబితము.
వ్రేలుమిడి-తె. చిటిక. రూ. వ్రేల్మిడి.

శ

శంక-స. 1. సందేహము. 2. భయము. 3. విచారము. క్రి. శంకించు.
శంకరుఁడు-స. శివుఁడు. (వ్యు. సుఖమునుగలుగఁజేయువాఁడు.)
శంకితుఁడు-స. 1. సందేహమందినవాఁడు. 2. భయమందినవాఁడు.
శంకువు-స. 1. మోడు. 2. మేకు. 3. దోసము.
శంఖము-స. 1. గుల్ల. 2. నొసటియెముక. 3. ఒకనిధి. సమా. శంఖనఖము-నత్తగుల్ల. —పాణి-విష్ణువు, వలమురితాలుపు.
శంఖిని-స. ఒకస్త్రీజాతి.
శంప-స. మెఱపు. రూ. సంప. సమా. శంపాలత-మెఱపుఁదీవ.
శంబరారి-స. మన్మథుఁడు. (వ్యు. శంబరుఁడను రక్కసుని జంపినవాఁడు.)
శంబలము-స. 1. దారిబత్తెము. రూ. సంబలము. 2. మాత్సర్యము.
శంబూకము-స. 1. కప్పచిప్ప. రూ. శంబుకము. 2. నూక.
శంభళి-స. కుంటెనకత్తె.
శంభువు-స. 1. బ్రహ్మ. 2. విష్ణువు. 3. శివుఁడు. 4. బుద్ధుఁడు. రూ. శంభుఁడు. (వ్యు. సుఖము గలిగించువాఁడు.)
శంస-స. 1. మాట. 2. స్తోత్రము. 3. ఇచ్ఛ.
శంసనము-స. 1. చెప్పుట. 2. స్తుతించుట. 3. ఇచ్చించుట.
శకటము-స. బండి.
శకము-స. ఒకనిపరిపాలనాదితోఁజేరినసంవత్సరము.
శకలము-స. 1. చెట్టుపట్ట. 2. నార. 3. ఖండము.
శకుంతము-స. పక్షి. రూ. శకుంతి. (వ్యు. పోవుటకు సమర్థమైనది)
శకునము-స. నిమిత్తము.
శకుని-స. 1. పక్షి. 2. దుర్యోధనునిమేనమామ.
శకులము-స. బేడిస.
శకృత్తు-స. పేఁడ.
శక్తి-స. 1. బలిమి. 2. చిల్లకోల. 3. పార్వతి. 4. ఇచ్ఛాది. (ఇవిమూఁడు : జ్ఞానశక్తి, క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి) 5. ఉత్సాహాది. (ఇవిమూఁడు : ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రము.) సమా. —ధరుఁడు-కుమారస్వామి.
శక్తుఁడు-స. శక్తిగలవాఁడు.
శక్యము-స. సాధ్యము, అలవి.
శక్రుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. దుష్టజయమందు శక్తుఁడు.)
శచి-స. ఇంద్రునిభార్య. (వ్యు. హంసవలెనడచునది.)
శఠుఁడు-స. కుత్సితుఁడు.
శణము-స. 1. జనుము. 2. బాణము.
శతకము-స. 1. నూఱుపద్యముల గ్రంథము. 2. నూఱుసంఖ్యగలది.
శతము-స. నూఱు, వంద. సమా. శతకోటి-వజ్రాయుధము. (వ్యు. నూఱంచులుగలది.)—ఘ్ని-1. నాలుగుమూరల నిడివిగల ఇనుపముండ్లకఱ్ఱ. 2. ఫిరంగి. —ధృతి-1. బ్రహ్మ. 2. ఇంద్రుఁడు. (వ్యు. నూఱుయాగములు చేసినవాఁడు.) —పత్రము-తామర. —పది-1. కట్లజెఱ్ఱి. 2. రోఁకటిబండ. —భిషము-ఇరువదినాల్గవ నక్షత్రము. —మన్యువు-ఇంద్రుఁడు. —మానము-నూటికొలఁది. —హ్రద-1. మెఱపు. 2. వజ్రాయుధము. శతాంగము-యుద్ధరథము. —నందము-విష్ణురథము. —నందుఁడు-1. బ్రహ్మ. 2. విష్ణువు. —రము-వజ్రాయుధము.
శత్రువు-స. 1. పగవాఁడు. 2. దండెత్తిపోవువాని దేశమునకు ఆవలిదేశపురాజు.
శని-స. ఏడవగ్రహము. సమా. —వారము-వారములో ఏడవదినము.
శనైశ్చరుఁడు-స. శని. (వ్యు. మెల్లగా నడుచువాఁడు.)
శపథము-స. ఒట్టు. రూ. శపనము.
శపించు-స. తిట్టు, శాపించు.
శఫరి-స. ఎగసిపడెడుచేఁప. రూ. శఫరము.
శబరుఁడు-స. 1. ఆకులుకట్టుకొని అడవియందు తిరుగుబోయ. (స్త్రీ. శబరి.) 2. శివుఁడు. సమా. శబరాలయము-బోయపల్లె, పక్కణము.
శబలము-స. చిత్రవర్ణము.
శబ్దము-స. 1. ధ్వని. 2. వ్యాకరణశిక్షితమైనపదము. క్రి. శబ్దగ్రహము-చెవి. —శాస్త్రము-వ్యాకరణము.
శమనము-స. 1. శాంతి. 2. వధము. రూ. శామనము.

శమనుఁడు-స. యముఁడు.
శమము-స. శాంతి, కామక్రోధాదులు లేక యడఁగి
యుండుట. క్రి. శమించు-అడఁగు.
శమి-స. 1. జమ్మిచెట్టు. 2. శమముగలవాఁడు.
శమీధాన్యము-స. కాయధాన్యము. [చు. శయించు.
శయనము-స. 1. శయ్య. 2. నిద్ర. క్రి. శయనిం
శయనీయము-స. శయ్య.
శయము-స. 1. చేయి. 2. శయ్య. 3. పాము.
శయాళువు-స. 1. పెనుఁబాము. 2. నిద్దురపోతు.
రూ. శయితుఁడు.
శయ్య-స. 1.పడక. 2.పదగుంఫనము.3.విధము.
శరటము-స. 1. బల్లి. 2.ఊసరవెల్లి. 3. కుసుంభ
పుష్పము.
శరణము-స. 1. రక్షకము. 2. రక్షణము. 3.గృ
హము. [శరణ్యుఁడు.
శరణీయుఁడు-స. శరణుగోరఁదగినవాఁడు. రూ.
శరణు-స. 1. రక్షకము. 2. శరణాగతి. 3. నమ
స్కారము. రూ. శరణము. క్రి. —చొచ్చు-
శరణాగతిపొందు.
శరత్తు-స. 1. ఒకఋతువు, వెన్నెలకాలము. 2.
సంవత్సరము. రూ. శరద.
శరభము-స. 1. మీఁగండ్లమెకము. 2. ఒంటెపిల్ల.
(వ్యు. సింహమును జంపునది.)
శరము-స. 1. బాణము. 2. జెల్లు. 3. జలము.
సమా. శరజన్ముఁడు-కుమారస్వామి.శరధి,శర
శరవ్యము-స. గురి. [నిధి, శరాసనము-విల్లు.
శరారి-స. బాతు, ఆడేలు.
శరారువు-స. 1. ఘాతుకము. 2. పోకిరిప్రాణి.
శరావము-స. 1. మూఁకుడు. 2. మూఁత.
శరీరము-స. దేహము.
శరీరి-స. ప్రాణి, మేతాలువు.
శర్కర-స. 1. చక్కెర. 2.మొరము.3.వ్రయ్య.
శర్మము-స. సంతోషము.
శర్వరి-స. రాత్రి.
శర్వుఁడు-స. శివుఁడు. (స్త్రీ. శర్వాణి-పార్వతి.)
(వ్యు. ప్రళయకాలమున భూతముల హింసించు
శలకము-స. సాలెపురుగు. [వాఁడు.)
శలభము-స. మిడుత. (వ్యు. అగ్నినిగూర్చివేగ
ముగాఁ బోవునది.) [శలలము, శలలి.
శలము-స. 1. ఏదుపందిముల్లు. 2.ఏదుపంది.రూ.
శలాక-స. 1.గొడుగులోనగువానికమ్మి.2.వీణమొ.
వాని వాయించుకొడుపు. 3. బాణము.4.ఎముక.
శలాటువు-స. పండనిది (కాయ). [5.ఏదుపంది.
శల్కము-స. 1. ఖండము. 2. నార. 3. చేఁప
శల్యకము-స. ఆళువపంది. [పొలుసు.
శల్యము-స. 1.ఎముక. 2.బాణము. 3.శలాక.4.
విషము. 5.మేకు. 6.చిల్లకోల. 7.ఏదుపంది.
8. ముల్లు. [ను.) 2. జలము. (వి.నబము)
శవము-స. 1.పీనుఁగు.(వ్యు.దీనినుండిజీవముపోవు
శశకము-స. కుందేలు. (వ్యు. దాఁటుచుఁ బోవు
నది.) రూ. శశము. సమా. శశధరుఁడు-
చంద్రుఁడు. (వ్యు. శశమువంటి మచ్చకలవాఁ
డు.)శశి, శశాంకుఁడు- —పై—శశాదనము-
డేగ. శశోర్ణము-కుందేటిత్రుప్పుతోనేసినకంబళి.
శష్కులి-స. 1. చక్కిలము. 2. బయటిచెవి.
శష్పము-స. 1. లేఁతకసవు. 2. ప్రతిభాహాని.
శసనము-స. యజ్ఞమందలిపశువధము.
శస్తము-స. 1. శుభము. 2. శుభకరము. 3. స్తుత
ము. 4. శ్రేష్ఠము.
శస్త్రము-స. 1. ఆయుధము. 2. ఇనుము.
శస్త్రి-స. 1. చురకత్తి. 2.మాదిగకత్తి. 3. శస్త్ర
ముగలవాఁడు.

శా

శాంకరుఁడు-స. 1. వినాయకుఁడు. 2. కుమార
శాంతము-స. శాంతిఁబొందినది. [స్వామి.
శాంతి-స. కామక్రోధాదిరాహిత్యము, శమము. క్రి.
శాంబరి-స. 1. మాయ. 2. రతీదేవి. [శాంతించు.
శాంభవి-స. పార్వతి. (వ్యు. శంభునిభార్య)
శాకము-స. 1. కూర. 2. టేకుచెట్టు. 3. ఒకద్వీ
శాకిని-స. ఒకతెగపిశాచస్త్రీ. [పము.
శాకునము-స. శకునశాస్త్రము.
శాకునికుఁడు-స. పక్షులవేఁటకాఁడు.
శాక్కరము-స. ఎద్దు. (వ్యు. శాకాహారి.)[యుఁడు.
శాక్తుఁడు-స. శక్తిమత ప్రవర్తకుఁడు. రూ. శాక్తే
శాక్యముని, శాక్యసింహుఁడు-స. శాక్య బుద్ధదేవుఁడు.

శాఖ-స. 1. చెట్టుకొమ్మ. 2. వేదభాగము. 3. చేయి. సమా. శాఖానగరము-ఉపనగరము, పేఁట. —మృగము-కోఁతి.
శాఖి-స. 1. వృక్షము. 2. వేదము. [శాటిక.
శాటి-స. 1. కాషాయవస్త్రము. 2. దుప్పటి. రూ.
శాఠ్యము-స. శఠత్వము, కపటము.
శాణము-స. సానఱాయి. రూ. శాణి.
శాతకుంభము-స. బంగారు. (వ్యు. శతకుంభపర్వతమునఁబుట్టినది.)
శాతము-స. 1.సుఖము.2.వాఁడి చేయఁబడినది.3. కృశించినది. 4. నూఱినపాలు.సమా.శాతోదరి-1.కృశించిన కడుపుగల ఆఁడుది. 2. ఆఁడుది.
శాత్రవము-స. 1. శత్రుత్వము. 2. శత్రుసమూ
శాత్రవుఁడు-స. శత్రువు. [హము.
శాద్వలము-స. లేఁతపచ్చికకలది. రూ.శాడ్వలము.
శాపము-స.1.తిట్టు.2.ఒట్టు. క్రి. శాపించు,శపించు.
శాబకము-స. కూన. రూ. శాబము.
శాబ్దికుఁడు-స. శబ్దశాస్త్రము తెలిసినవాఁడు.
శామనము-చూ. శమనము. [మైనది.)
శారద-స.1. సరస్వతి. 2. పార్వతి.(వ్యు. నూతన
శారదము-స. 1. సంవత్సరము. 2. శరత్కాలమునఁ బుట్టినది.
శారము-స. 1. చిత్రవర్ణము. 2. జూదపుసారె.
శారి-స. 1. గోరవంక. రూ. శారిక. 2. జూదపుసారె. సమా. —ఫలము-నెత్తపలక.
శారీరము-స. కంఠస్వరము.
శార్ఙ్గము-స. 1. విష్ణువువిల్లు. 2. విల్లు. (వ్యు. శృంగముతోఁ జేయఁబడినది.)
శార్ఙ్గి-స. విష్ణువు.(వ్యు. శార్ఙ్గముకలవాఁడు.)
శార్దూలము-స. పులి. (వ్యు. హింసించునది.)
శార్వరము-స. కటికచీఁకటి. [త్సరము.
శార్వరి-స. 1. రాత్రి. 2. ముప్పదినాలుగవసంవ
శాల-స. ఇల్లు.
శాలి-స. 1. ఒకప్రత్యయము. (బుద్ధిశాలి మొ.)
శాలికుఁడు-స. సాలెవాఁడు. [2. వరి.
శాలీనుఁడు-స. దిట్టతనము లేనివాఁడు.
శాల్మలి-స.. 1. బూరుగుచెట్టు. 2. ఒకదీవి.

శాశ్వతము-స. నాశము లేనిది.
శాసకుఁడు-స. శాసించువాఁడు.
శాసనము-స. 1. రాజు చేసిన దానమునకై వ్రాసి యిచ్చినకవులు. 2. చట్టము.3. ఆజ్ఞ. 4. శిక్షించుట.క్రి.శాసించు-1.ఆజ్ఞాపించు. 2. శిక్షించు.
శాస్త-స. శాసించువాఁడు.
శాస్తి-స. శిక్ష.
శాస్త్రము-స. నియమనగ్రంథము. (ఇవియాఱు: తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము.) సమా. శాస్త్రవిదుఁడు-శాస్త్రము తెలిసినవాఁడు.
శాస్త్రి-స. శాస్త్రవిదుఁడు.
శాస్త్రీయము-స. శాస్త్రసంబంధమైనది.
శాస్యము-స. శాసింపఁదగినది.

శి, శీ

శింఘాణము-స. 1. ఇనుపచిట్టెము. 2. చీమిడి. రూ. సింహాణము.
శింజ-స. 1.వింటినారిమ్రోఁత. 2. అందెలచప్పుడు.
శింజానము-స. శింజాధ్వనిగలది.
శింజితము-స. భూషణములధ్వని.
శింజిని-స. 1. వింటినారి. 2. కాలియందె.
శింశుప-స. ఇరుగుడుచెట్టు.
శింశుమారము-స. 1. మొసలి. (వ్యు.శిశువులఁజంపునది.) 2. నీరుకోఁతి.
శిక్యము-స. 1. కావడియుట్టి. 2. ఉట్టి. [శిక్షించు.
శిక్ష-స. 1. దండనము. 2. విద్యాభ్యాసము. క్రి.
శిక్షితుఁడు-స.1. దండింపఁబడినవాఁడు.2.నేర్పరి.
శిఖ-స. 1. జుట్టు. 2. సెగ. 3. కొన. సమా. శిఖాతరువు-దీపస్తంభము.—వంతుఁడు-అగ్ని. —వళము-నెమిలి. [2. పిల్లజుట్టు.
శిఖండకము-స. 1. నెమలిపురి. రూ. శిఖండము,
శిఖండి-స. 1. ధృష్టద్యుమ్నునిఅన్న. 2. నెమిలి. 3. నెమిలిపురి. 4. కోడి. 5. బాణము. [కొన.
శిఖరము-స. 1. కొండకొన. 2. చెట్టుకొన. 3.
శిఖరి-స. 1. కొండ. 2. చెట్టు.
శిఖరిణి-స. 1. కొన్నిసంబారువులుచేర్చి పక్వము

చేసినమజ్జిగ. (వి. సిగరి.) *2.* ఉత్తమస్త్రీ. *3.* రోమావళి.
శిఖి-స. *1.* అగ్ని. *2.* నెమిలి. *3.* కోడి. *4.* చెట్టు. *5.* బాణము. సమా. —ముఖి-చెకుముకిరాయి. —వాహనుఁడు-కుమారస్వామి.
శితము-స. *1.* వాఁడియైనది. *2.* బక్కయైనది.
శితి-స. *1.* తెల్లనిది. *2.* నల్లనిది. సమా. —కంఠుఁడు-శివుఁడు.
శిథిలము-స. సంధులువదలినది, శ్లథము.
శిపివిష్టుఁడు-స. *1.* విష్ణువు. *2.* శివుఁడు. (వ్యు. పశువులయందు వ్యాపించినవాఁడు.) *3.* బట్టతలవాఁడు. *4.* కుష్ఠరోగి. (వ్యు. చర్మమందురోగవ్యాప్తికలవాఁడు.)
శిఫ-స. *1.* ఊడ. *2.* పడుగొమ్మ.
శిబిక-స. పల్లకి.
శిబిరము-స. దండువిడిసినచోట గొప్పవారువిడిసినడేరా.
శిర-స. *1.* నరము. *2.* ఈనె.
శిరము-స. *1.* తల. *2.* శిఖరము. *3.* సేనాగ్రము. రూ. శిరసు, శిరస్సు. సమా. శిరస్కము-బొమిడికము. శిరస్త్రము—పై.—రూ. శిరస్త్రాణము. శిరోగృహము-చంద్రశాల. శిరోజము, —రుహము-తలవెండ్రుక. —ధి-మెడ. క్రి. శిరసావహించు-తలఁదాల్చు.
శిరాలుఁడు-స. లావునరములుగలవాఁడు.
శిల-స. *1.* ఱాయి. *2.* సెలయేఱు. (వి. సిల) సమా. శిలాపుత్రము-పొత్రముఱాయి. శిలోచ్చయము-కొండ.
శిలి-స. ఆఁడు ఎట్టి.
శిలీంధ్రము-స. *1.* అరఁటిపువ్వు. *2.* పుట్టగొడుగు.
శిలీముఖము-స. *1.* బాణము. *2.* తుమ్మెద. (వ్యు. ములికి ముఖమందుఁగలది)
శిల్పము-స. *1.* చిత్తరువువ్రాయుట మొదలగు శిల్పలపని. *2.* నృత్తగీతవాద్యాది చతుష్షష్టిబాహ్యక్రియలు. *3.* ఆలింగనాది చతుష్షష్ట్యాభ్యంతరక్రియలు.
శిల్పి-స. శిల్పకారుఁడు. (వీరేవురు: వడ్రంగి, సాలె, మంగలి, చాకలి, ముచ్చి.)
శివ-స. *1.* పార్వతి. *2.* నక్క.
శివము-స. *1.* శుభము. *2.* సుఖము. *3.* మోక్షము. *4.* వెట్టి. సమా. శివంకరుఁడు-శుభకరుఁడు. —రాతి-శివంకరుఁడు.
శివకము-*1.* పసులఁగట్టు గూటము. *2.* మేకు.
శివుఁడు-స. ఈశ్వరుఁడు, ముక్కంటి. (వ్యు. శమించియుండువాఁడు, సాధువులమనస్సులందు శయనించియుండువాఁడు.)
శిశుకము-స. *1.* శిశువు. *2.* ఉలచమీను. *3.* మొసలి.
శిశువు-స. బిడ్డ.
శిశ్నము-స. మగగుఱి.
శిష్టి-స. ఆజ్ఞ.
శిష్టుఁడు-స. *1.* సదాచారసంపన్నుఁడు. *2.* విధేయుఁడు.
శిష్యుఁడు-స. విద్యకొఱకుచేరి సేవచేయుచు శిక్షింపఁబడువాఁడు, చట్టు.
శీకరము-స. *1.* తుంపర. *2.* ఏనుఁగుతొండము చివర పుట్టు మదము.
శీఘ్రము-స. వడి.
శీత-స. నాఁగటిచాలు. రూ. సీత.
శీతము-స. *1.* చల్లనిది. *2.* అలసమైనది. సమా. శీతకము-చలికాలము. —కరుఁడు-చంద్రుఁడు, చలివెలుఁగు. (ఇట్లు —భానుఁడు. —మయూఖుఁడు, —కిరణుఁడు, శీతాంశుఁడు మొ.) —నగము-హిమాచలము.
శీతలము-స. చల్లనిది.
శీధువు-స. *1.* పక్వమైనచెఱకురసమునఁజేసినకల్లు. *2.* ఏనుఁగుకన్నులందుపుట్టుమదము.
శీర్ణము-స. *1.* సడలినది. *2.* సన్నగిల్లినది.
శీర్షము-స. తల. సమా. శీర్షకము-శిరస్త్రాణము, కిరీటము. —ణ్యము. —పై—శీర్షిక-వ్యాసము మొదలగు వాని కుంచుపేరు.
శీలనము-స. దివ్యగ్రంథములపరీక్ష. క్రి. శీలించు-*1.* పరీక్షించు. *2.* వాడుకపఱచు.
శీలము-స. *1.* స్వభావము. *2.* మంచినడత.

శు, శూ, శృ

శుంఠి-స. సొంటి.
శుంఠుఁడు-స. మూఢుఁడు. రూ. శుంఠ.
శుండ-స. *1.* తొండము. *2.* కల్లు. *3.* వేశ్య.
శుండాలము-స. ఏనుఁగు.
శుంభత్-స. ప్రకాశించునట్టి.
శుకము-స. చిలుక. సమా. శుకవాహుఁడు-మన్మథుఁడు, చిలుకరౌతు.
శుక్కు-స. శోకము.
శుక్తి-స. *1.* ముత్తెపుచిప్ప. *2.* శంఖము. *3.* నత్త

గుల్ల. 4. పుత్తిపెంచిక.
శుక్రము-స. 1. రేతస్సు. 2. కంటిపువ్వు.
శుక్రుఁడు-స. 1. అసురగురువు. (వ్యు. తెల్లనివాఁడు.) 2. అగ్ని. (వ్యు. తేజస్సుకలవాఁడు.)
శుక్రవారము-వారములో ఆఱవదినము, భృగువారము. —శిష్యుఁడు-అసురుఁడు.
శుక్ల-స. మూఁడవసంవత్సరము. [పూర్వపక్షము.
శుక్లము-స. 1. వెండి. 2. తెలుపు. 3. మానసమున
శుచి-స. 1. అగ్ని. (వి. చిచ్చు) 2. ఉపధాశుద్ధుఁడైనమంత్రి. 3. గ్రీష్మర్తువు. 4. తెల్లనిది. 5. పరిశుద్ధమైనది.
శుద్ధము-స. 1. తెల్లనిది. 2. దోషములేనిది. 3. బాగుచేయఁబడినది. 4. కేవలము.
శుద్ధాంతము-స. 1. అంతఃపురము. 2. అంతఃపురస్త్రీ. 3. వెనుకటితొట్టికట్టు.
శుద్ధి-స. 1. శోధనము. 2. మార్జనము.
శునకము-స. కుక్క. (వ్యు. ఇట్టట్టుదిరుగునది.) (స్త్రీ. శుని)
శుభంయువు-స. శుభముతోఁగూడుకొన్నవాఁడు.
శుభకృత్తు-స. ముప్పదియాఱవసంవత్సరము.
శుభము-స. మంగళము. సమా. శుభదంతి-1. వాయవ్యదిశయందలి పుష్పదంతమను దిగ్గజముభార్య. 2. చక్కనిపండ్లుగలది, సుదతి.
శుభ్రము-స. 1. తెల్లనిది. 2. ప్రకాశించునది. సమా. శుభ్రాంశువు-చంద్రుఁడు. రూ. శుభ్రాంశుఁడు.
శుల్కము-స. 1. సుంకము. 2. ఉంకువ. 3. వేశ్య
శుల్బము-స. 1. రాగి. 2. త్రాడు. [కిచ్చు రోయి.
శుశ్రూష-స. 1. విననిచ్ఛ. 2. సేవ. 3. చెప్పుట. (పుం. శుశ్రూషకుఁడు-శుశ్రూషచేయువాఁడు.)
శుష్కము-స. 1. వంటచెఱకు. 2. ఎండినది. 3. వట్టి. క్రి. శుష్కించు-1. ఎండు. 2. ఇంకు. శుష్కీభవించు.—పై.—
శుష్మము-స. 1. బలిమి. 2. తేజస్సు. 3. నిప్పు.
శూకము-స. 1. తేలుకొండి. 2. వరిముల్లు. 3. కని
శూకలము-స. శిక్షింపఁబడని దుష్టాశ్వము. [కరము.
శూద్ర-స. శూద్రజాతిస్త్రీ.
శూద్రి-స. శూద్రునిభార్య. [వాఁడు.)
శూద్రుఁడు-స. నాలవజాతివాఁడు. (వ్యు. క్లేశపడు

శూనారము-స. 1. కుక్కపాలు. 2. పాముగ్రుడ్డు.
శూన్యము-స. 1. సున్న. 2. పాడు.
శూరుఁడు-స. 1. సూర్యుఁడు. 2. యుద్ధమునకు భయపడనివాఁడు. 3. ప్రౌఢుఁడు.
శూర్పము-స. చేట. సమా. శూర్పణఖ-రావణునిచెల్లె
శూల-స. 1. కొఱ్ఱు. 2. వేశ్య. [లు. (వి. చుప్పనాక)
శూలము-స. 1. ముమ్మొనవాలు. 2. బెక్కెము. 3. ఒకరోగము. సమా. శూలపాణి-శివుఁడు.
శూలి-స. శూలపాణి.
శృంఖల-స. 1. మగవానిమొలనూలు. 2. ఏనుఁగుకాలుసంకెల. 3. సంకెల. రూ. శృంఖలము.
శృంఖలితము-స. సంకెలవేయఁబడినది.
శృంగము-స. 1. కొమ్ము. 2. కొండకొమ్ము. 3. చిమ్మనగ్రోవి. 4. ఊఁదుకొమ్ము. 5. దొరతనము. సమా. శృంగబేరము-అల్లము. శృంగాటకము-చదుకము.
శృంగారము-స. 1. నవరసములలోనొకటి. 2. అలంకారము. (వి. సింగారము) క్రి. శృంగారించు. సమా. శృంగారకట్ట, (మిశ్ర) బొరక. —యోని - మన్మథుఁడు. —వనము - ఉద్యానవనము. [గారముగలవాఁడు. (వి. సింగారి)
శృంగారి-స. 1. విటుఁడు. 2. ఏనుఁగు. 3. శృం
శృంగి-స. 1. పాఁపమీను. 2. ఏనుఁగు. 3. కొండ. 4. మ్రాను. (వ్యు. శృంగము కలది.)
శృంగిణి-స. ఆవు.
శృతము-స. కాఁచఁబడినది. (నేయి మొ.)

శే, శై

శేఖరము-స. 1. సిగదండ. 2. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము. క్రి. శేఖరించు-గొప్పపడు.
శేఫము-స. మగగుఱి.
శేముషి-స. బుద్ధి, మనీష.
శేవధి-స. నిధి. రూ. సేవధి. [(వి. సేస.)
శేష-స. అనుగ్రహించి యిచ్చిన అక్షతలు మొ.
శేషము-స. మిగులు. క్రి. శేషించు.
శేషుఁడు-స. వేయిపడగలుగల సర్పరాజు. సమా. శేషశయనుఁడు-విష్ణువు. శేషాచలము-తిరుమల, ఇట్లు—శైలము, శేషాద్రి మొ.)

శైక్షుఁడు-స. క్రొత్తగాఁ జదువ నారంభించిన [శిష్యుఁడు.
శైత్యము-స. 1. చలువ. 2. జలుబు.
శైలము-స.కొండ.(వ్యు.శిలలుదీనియందుఁగలవు) సమా. శైలధన్వుఁడు-శివుఁడు, గట్టువిలుకాఁడు.
శైలాలి-స. నట్టువుఁడు.
శైలూషి-స. ఆటకత్తె. నటి. (పుం. శైలూషుఁడు.)
శైవము-స. శివునిదైవముగానెంచు మతము.
శైవలము-స. నీటిపాఁచి. రూ. శైవాలము, శేవలము. (వ్యు. జలమందుండునది.)
శైవలిని-స. ఏఱు, నది. (వ్యు. శైవలముకలది)
శైవుఁడు-స. శివభక్తుఁడు.
శైశవము-స. 1. శిశుత్వము. 2. బాల్యము.

శో, శౌ

శోకము-స. దుఃఖముచేతపించుట, వగపు. క్రి. [శోకించు.
శోచనము-స. వగచుట.
శోచనీయము-స. శోకింపఁదగినది. రూ. శోచితవ్యము, శోచ్యము. [షుఁడు-అగ్ని.
శోచిస్సు-స. సూర్యకిరణము. సమా. శోచిష్కే
శోణము-స. 1. ఎఱుపు. 2. ఒకనది. 3. నిప్పు. సమా. శోణరత్నము-కెంపు.
శోణితము-స. 1. రక్తము. 2. పురుషునివీర్యము.
శోణిమ-స. ఎఱుపు. రూ. శోణిమము.
శోధనము-స. 1. శుద్ధిచేయుట. 2. పరిష్కరించుట. 3. వెదకుట. క్రి. శోధించు. (పుం. శోధ [కుఁడు.)
శోధని-స. చీఁపురుకట్ట.
శోధితము-స. శోధింపఁబడినది.
శోఫ-స. వాఁపురోగము.
శోభ-స. 1. వస్త్రభూషణాదులచేఁ గలుగు కాంతి. 2. కాంతి. 3. ఇచ్ఛ. క్రి. శోభించు, శోభిల్లు-ప్రకాశించు.
శోభకృత్తు-స. ముప్పదియేడవసంవత్సరము.
శోభనము-స. 1. సుందరము. 2. వధూవరుల పడ [కింటి కంపుట.
శోభితము-స. ప్రకాశమొందినది.
శోషణము-స. 1. ఇంకుట. 2. ఎండుట. క్రి. శోషించు, శోషిల్లు.
శోషము-స. 1. శోఫరోగము. 2. క్షయరోగము.
శౌండికుఁడు-స. కల్లమ్మువాఁడు.
శౌండుఁడు-స. 1. కలుద్రావుట లోనగువానిచే మత్తి [ల్లినవాఁడు. 2. శ్రేష్ఠుఁడు.
శౌచము-స. శుచిత్వము.
శౌరి-స. కృష్ణుఁడు. (వ్యు. వసుదేవుని తండ్రియగు శూరుఁడు అనువాని మనుమఁడు.)
శౌర్యము-స. 1. శూరత్వము. 2. ప్రౌఢిమము.
శౌల్కికుఁడు-స. శుల్కాధ్యక్షుఁడు.
శ్చ్యోతము-స. జలాదిధార. [ములకు శయనము.)
శ్మశానము-స. ఒలికిమిట్ట, పితృవనము. (వ్యు. శవ
శ్మశ్రువు-స. 1. గడ్డము. 2. మీసము.

శ్యా, శ్యే

శ్యామ-స. 1. యౌవనమధ్యస్థురాలు. (వి. చామ) 2. యమున. 3. రేయి. [నలుపు. 4. మబ్బు.
శ్యామము-స. 1. మిరియము. 2. ఆకుపచ్చ. 3.
శ్యామల-స. 1. పార్వతి. 2. నల్లనిది.
శ్యామలము-స. నలుపు, నల్లనిది.
శ్యామాకము-స. చామలు.
శ్యామిక-స. 1. చీఁకటి. 2. కందు.
శ్యేతము-స. తెలుపు. రూ. శ్వేతము.
శ్యేనము-స. డేగ. (వ్యు. వేగముగఁ బోవునది.)

శ్ర

శ్రద్ధాలుఁడు-స. శ్రద్ధగలవాఁడు.
శ్రద్ధ-స. 1. అక్కఱ. 2. ఆసక్తి.
శ్రద్ధాళువు-స. 1. వేవిళ్లుగలది. 2. శ్రద్ధగలది.
శ్రథనము-స. 1. కట్టు. 2. కూర్పు.
శ్రమణుఁడు-స. బౌద్ధసన్న్యాసి.
శ్రమము-స. 1. అలసట. 2. అలవాటు. 3. సాము.
శ్రయణము-స. ఆశ్రయించుట.
శ్రవణము-స. 1. చెవి. 2. వినికి. 3. ఇరువది [రెండవనక్షత్రము.
శ్రవణీయము-స. వినఁదగినది.
శ్రవము-స. చెవి.
శ్రవిష్ఠ-స. ధనిష్ఠ.
శ్రాంతి-స. ఊఱట, విశ్రాంతి.
శ్రాంతుఁడు-స. 1. యతి. 2. విశ్రాంతినొందినవాఁడు.
శ్రాద్ధము-స. పితృకర్మము. (వ్యు. శ్రద్ధతోఁగూడినది.) సమా. శ్రాద్ధదేవుఁడు-యముఁడు.
శ్రావణము-స. 1. వినిపించుట. 2. ఐదవమాసము.

శ్రావ్యము-స. వినఁదగినది.
శ్రితుఁడు-స. 1. ఆశ్రితుఁడు. 2. సేవితుఁడు.
శ్రీ-స. 1. లక్ష్మి. 2. సంపద. 3. ఐశ్వర్యము. 4. కాంతి. 5. అలంకారము. 6. కీర్తి. 7. విషము. సమా. —కంఠుఁడు-శివుఁడు, కళకంఠుఁడు. —కరుఁడు-సంపత్కరుఁడు. —కార్యము-గుడిపారుపత్తెము.—ఖండము-చందనము. —చూర్ణము-తిరుచూర్ణము. —దుఁడు-కుబేరుఁడు. —ధరుఁడు-విష్ణువు. —నివాసుఁడు-విష్ణువు, వేంకటేశ్వరుఁడు. —పతి-1. విష్ణువు.2. రాజు. —పుత్త్రుఁడు-మదనుఁడు,సిరిచూలి.—ఫలము-మారేడు. —మంతము-1. సంపదగలది. 2. ఒప్పిదముగలది. (పుం. శ్రీమంతుఁడు, శ్రీలుఁడు.)
శ్రీముఖ-స. ఏడవసంవత్సరము.
శ్రీముఖము-స. పెద్దలువ్రాసిపంపు పత్రిక.
శ్రీవత్సము-స. విష్ణువుతొమ్మనందలిమచ్చ.
శ్రుతము-స. 1. వినికి. 2. శాస్త్రము. 3. వినఁబడినది.
శ్రుతి-స. 1. వేదము. 2. చెవి. 3. వినికి.4.సుతి.
శ్రేణి-స. వరుస.
శ్రేణిక-స. గుడారము.
శ్రేయము-స. 1. శుభము. 2. ధర్మము. రూ. శ్రేయస్సు,
శ్రేష్ఠి-స. 1. కులమందుశ్రేష్ఠుఁడైనశిల్పి. 2. కులశ్రేష్ఠుఁడు. 3. కోమట్లబిరుదుపేరు. (వి. సెట్టి)
శ్రేష్ఠుఁడు-స. 1. కుబేరుఁడు. 2. మేలిమిఁబొందినవాఁడు.
శ్రైష్ఠ్యము-స. మేలిమి, శ్రేష్ఠత్వము.
శ్రోణి-స. 1. పిఱుఁదు. 2. మొల. సమా. —ఫలకము-మొల.
శ్రోణుఁడు-స. పిచ్చుకకుంటు.
శ్రోత-స. వినువాఁడు.
శ్రోతవ్యము-స. వినఁదగినది.
శ్రోత్రము-స. చెవి.
శ్రోత్రియము-స. అల్పముగాపన్నిచ్చుపొలము.
శ్రోత్రియుఁడు-స. వేదముచదివిన బ్రాహ్మణుఁడు.
శ్రౌతము-స. వేదమందు విధింపఁబడినది.

శ్ల, శ్వ

శ్లక్ష్ణుఁడు-స. 1. అల్పుఁడు. 2. ప్రియముపలుకువాఁడు. రూ. శక్లుఁడు.
శ్లథము-స. శిథిలము.
శ్లాఘ-స. 1. ప్రశంస. 2. పరిచర్య. 3. ఇచ్ఛ. క్రి. శ్లాఘించు-పొగడు.
శ్లాఘనీయము-స. పొగడఁదగినది. రూ. శ్లాఘ్యము.
శ్లిష్టము-స. శ్లేషతోఁగూడినది.
శ్లీలము-స. సంపదగలది.
శ్లేష-స. 1. కలయిక. 2. నానార్థములుగలది.
శ్లేష్మము-స. కఫము.
శ్లేష్మలుఁడు-స. కఫరోగముకలవాఁడు. రూ. శ్లేష్మణుఁడు.
శ్లోకము-స. 1. సంస్కృతపద్యము. 2. కీర్తి.
శ్వపచుఁడు-స. చండాలుఁడు.(వ్యు.కుక్కనువండుకొనువాఁడు.)
శ్వభ్రము-స. రంధ్రము, బెజ్జము.
శ్వవృత్తి-స. 1. సేవ. 2. కుక్కబ్రదుకు.
శ్వశురుఁడు-స. ఆలితండ్రి, మగనితండ్రి. బ.అత్తమామలు.
శ్వశుర్యుఁడు-స. 1. ఆలితోఁబుట్టువు. 2. మగనితోఁబుట్టువు.
శ్వశ్రువు-స. ఆలితల్లి, మగనితల్లి.
శ్వశ్రేయసము-స. 1. శుభము. 2.సుఖము.3.మోక్షము.
శ్వసనము-స. 1. శ్వాసము. 2. వాయువు.
శ్వసితము-స. శ్వాసము. (శ్వాసించి చూచునది.)
శ్వానము-స.కుక్క.(వ్యు.అంతరిక్షమునవాయువును
శ్వాపదము-స. 1. పులి. 2. వన్యమృగము.
శ్వావిధము-స. ఏదుపంది.
శ్వాసము-స. 1. ఊపిరి. 2. ఉబ్బసము. 3. వాయువు. సమా. శ్వాసకాసము-ఉబ్బసముతోడిదగ్గు.
శ్వేత-స. గవ్వ.
శ్వేతము-స. 1. వెండి. 2. ఒకద్వీపము. 3. తెలుపు. 4. కైలాసము. సమా. శ్వేతగరుత్తు, —పత్రము-హంస. —వాహనుఁడు-1. అర్జునుఁడు. 2. చంద్రుఁడు.

ష, షా, షో, ష్ఠీ

షండము-స. 1.తామరలోనగువానిసమూహము.2. ఆఁబోతు.
షండుఁడు-స. 1. హెగ్గడికాఁడు. 2. పేడి. రూ. షండకుఁడు.
షట్కము-స. ఆఱు.
షట్కర్మములు-స. యజన, యాజన, అధ్యయన,

అధ్యాపన, దాన, ప్రతిగ్రహములు.
షట్పదము-స. తుమ్మెద. [డు మొ.)
షడాననుఁడు-స. కుమారస్వామి. (ఇట్లుషణ్ముఖుఁ
షడ్జము-స. సప్తస్వరములలో మొదటిది.
షడ్జకుఁడు-స. తోడియల్లుఁడు.
షడ్బిందువు-స. మండ్రగబ్బ.
షడ్భాగము-స. కప్పము.
షష్టి-స. అఱువది.
షష్టిక-స. అఱువదిదినములలో పండుధాన్యము.
షష్ఠము-స. ఆఱవది.
షష్ఠి-స. 1. పక్షమందు ఆఱవతిథి. 2. ఆఱవది.
షాడబము-స. మధురాదిరసము.
షాడవము-స. ఆఱుస్వరములుగల రాగము.
షాణ్మాతురుఁడు-స. కుమారస్వామి. (వ్యు.ఆర్గురు తల్లులుకలవాఁడు.)
షోడశము-స. పదునాఱు, పదునాఱవది.
ష్ఠీవనము-స. స్రవించుట.

స

సం-స. చక్కని, మిక్కిలి అనునర్థములిచ్చు ఉపసర్గము. (సంక్షయము, సంఘటనము, సంతుష్టి, సంపూర్తి, సంయుక్తము, సంరక్షణము, సంస్తుతి, సంస్మరణము మొ.) [పాటు.
సంకటము-స. ఇఱుకు. క్రి. సంకటపడు. కృ.—
సంకటి-తె. రాగి మొ. పిండితోవండినవంటకము.
సంకరము-స. భేదముతెలియనికూడిక.
సంకర్షణుఁడు-స. బలరాముఁడు.(వ్యు.రెండుగర్భముల నొఱసినవాఁడు, శత్రువుల సంకటపెట్టు
సంకలనము-స.(సంఖ్యలను)కూడుట. [వాఁడు.)
సంకలితము-స. 1. కూడఁబడినది. 2. నేలపాఁతి
సంకలియ-వి. శృంఖల. రూ. సంకెల. [నది.
సంకల్పము-స. మనోవ్యాపారము, ఎన్నిక. క్రి. సంకల్పించు. [కనఁబడుట.
సంకాశము-స. 1. సమానము. 2. సమీపము. 3.
సంకీర్ణము-స. 1. ఒకటితోనొకటి కలిసినది. 2.
సంకు-వి. శంఖము. [వ్యాపించినది.
సంకుచితము-స. సంకోచమునొందినది. క్రి. సంకు
సంకులము-స. సంకీర్ణము. [చించు.
సంకువు-స. జవ్వాదిపిల్లి. సమా. సంకుమదము-
సంకెల-చూ. సంకలియ. [జవ్వాది.
సంకేతము-స. 1. పేరు. 2. ఏర్పాటు. 3. సంజ్ఞ. 4.ఒడఁబాటు. క్రి.సంకేతించు-1.పేరుపెట్టు.2. ఏర్పాటుచేయు.[క్రి. సంకోచించు, సంకుచించు.
సంకోచము-స. 1. ముకుళీభావము.2. సంక్షేపము.
సంక్రందనుఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. శత్రువుల మొఱపెట్టించువాఁడు.)
సంక్రమణము-స. సూర్యుఁడొకరాశినుండి మఱొక రాశికి ప్రవేశించుట. క్రి. సంక్రమించు-చొచ్చు.
సంక్రాంతి-స. —పై.—
సంక్షిప్తము-స. సంక్షేపింపఁబడినది.
సంక్షేపము-స. సంగ్రహము. క్రి. సంక్షేపించు.
సంఖ్య-స. లెక్క.
సంఖ్యము-స. యుద్ధము.
సంగడము-తె. జెట్టిసాధనకుపయుక్తమైన ఇనుప గుండు. వి. (సంగతము) 1. స్నేహము. 2. చేరిక. 3. పరివారము. 4. సమీపము. 5.జత. 6. సేన.
సంగడి-వి. (సంగతి) 1. స్నేహము. 2. జత. 3. సమీపము. 4. పార్శ్వము. 5. విధము. 6. వెనుక. 7. సమూహము. 8. రెండుతాటి బొండులుచేర్చికట్టినతెప్ప. సమా. —కాఁడు-మిత్రుఁడు. రూ. సంగడీఁడు. సంగమడుఁగు-ఊరికిసమీపమునసున్న మడుఁగు. [యుక్తము.
సంగతము-స. 1. స్నేహము. 2. చేరిక. 3.
సంగతి-స. 1.చేరిక.2.జ్ఞానము.3. సమాచారము.
సంగమము-స. కలయిక. సంయోగము. క్రి. సంగ
సంగము-స. కూడిక. [మించు.
సంగరము-స. 1. యుద్ధము. 2. ప్రతిజ్ఞ.
సంగాతము-వి. (సంగతము) చెలిమి. సమా. సంగాతకత్తె-స్నేహితురాలు. (పుం. సంగాతకాఁ
సంగి-స. సంగముకలవాఁడు. [డు, సంగాతి.)
సంగీతము-స. గానము. [సగపాలు.
సంగోరు-తె. (సగము+కోరు) పంటయందు
సంగ్రహము-స. 1.చక్కఁగాగ్రహించుట. 2.సంక్షేపము. క్రి. సంగ్రహించు. [పోరుట.
సంగ్రామము-స. యుద్ధము. (వ్యు. పరస్పరము

సంగ్రాహము-స. 1. పిడికిలి. 2. పిడికిటఁబట్టుట.
సంఘము-స. ప్రాణిసమూహము.క్రి.సంఘీభవించు.
సంఘర్షము-స. 1. ఒరయిక. 2. పోటీ. క్రి. సంఘర్షించు.
సంఘాతము-స. 1. సమూహము. 2. గట్టిదెబ్బ.
సంచకరము-వి. (సత్యంకారము) క్రయవిక్రయములలో గట్టిపాటుకై ముందిచ్చు ధనము. రూ.
సంచము-తె.బంగారు. [సంచకరువు,సంచకారము.
సంచయనము-స. 1. చచ్చినరెండవదినము ఎముకలు ప్రోగుచేయుట. 2. ప్రోగుచేయుట.
సంచయము-స. 1. ప్రోగు. 2. కూడఁబెట్టుట. 3. సమూహము.
సంచరణము, సంచారము-స. తిరుగుట. నడచుట.
సంచారి-స. తిరుగువాఁడు.
సంచారిక-స. కుంటెనకత్తె. [లు-మూలధనము.
సంచి-తె. వస్తువులుంచు పెద్దతిత్తి. సమా. —మొద
సంచిక-వి. (సంచితము) చేర్చికట్టిన కుట్టిన కాగితములు. [చేయఁబడినది.
సంచితము-స. 1. కూడఁబెట్టఁబడినది. 2. ప్రోగు
సంచు-తె. 1. జాడ. 2. అందము. 3. విధము.
సంజ-వి. సంధ్య. [కరణి.
సంజీవకరణి-స. జీవమునిచ్చు ఓషధి. చూ. విశల్య
సంజీవి-స. జీవమును కలుగఁజేయునది.
సంజోక-తె. రెండుప్రక్కలతాఁకెడిటుబుడక్కనడిమిత్రాడు. [పరిభాష. 5. సూర్యునిభార్య.
సంజ్ఞ-స. 1. సైఁగ. 2. పేరు. 3. తెలివి. 4.
సంజ్ఞప్తి-స. 1 చంపుట. 2. విన్నవించుట.
సంజ్ఞువు-స. ముట్టికాళ్లవాఁడు.
సంజ్వరము-స. 1. కాఁక. 2. వేడిమి.
సండీనము-స. మీఁదికెగురుట.
సంత-తె. 1. చెంత. 2. నిర్ణయింపఁబడిన దినమునసంచెడు అంగళ్లకూటమి. 3. వి. వేద
సంతకము-తె. వ్రాసినవారి చేవ్రాలు. [పాఠము.
సంతతము-స. 1. ఎల్లప్పుడు. 2.ఎడతెగనిది.రూ. సతతము. [పౌత్త్రిపారంపర్యము. 4.వరుస.
సంతతి-స. 1. కులము. 2.సంతానము. 3.పుత్త్రి
సంతన-వి: (సంధానము) చేరిక. క్రి.—కట్టు-1. చేరు,సంఘీభవించు,2.ఆయిత్తపడు.—చేయు-ప్రోగుచేయు. సంతపడు-ఒద్దికపడు. [ప్రే.సంత
సంతమసము-స. అంతటనిండినచీఁకటి. [పఱచు.
సంతరించు-తె. 1. పరిపఱచు. 2. సేకరించు.3. రచించు. 4. ధరించు. 5. కలిగించు.
సంతర్పణము-స. తృప్తిపఱచుట.
సంతసము-వి. సంతోషము. రూ.సంతౌసము,సంతోసము. క్రి.సంతసపడు, సంతసించు, సంతసిల్లు, సంతోసిల్లు.
సంతానము-స. 1. బిడ్డ. 2. పుత్త్రిపౌత్త్ర పారంపర్యము. 3. కులము. 4. ఒకకల్పవృక్షము. (సప్తసంతానములు: తటాకము, నిధి, అగ్రహారము, దేవాలయము, వనము, ప్రబంధము, పుత్త్రిఁడు.) [తాపించు-మిక్కిలితపించు.
సంతాపము-స. 1. కాఁక. 2. వేఁడిమి. క్రి. సం
సంతు-వి. (సంతతి) 1. సంతానము. 2. కులము.
సంతౌసము-చూ. సంతసము. [సంతోషించు.
సంతోషము-స. ముదము. (వి. సంతసము) క్రి.
సంతోసము-చూ. సంతసము.
సందంశము-స. పట్టుకాఱు.
సందడి-తె. 1. ఒరసికొనుజనసమూహము. 2. జనసమూహధ్వని. 3. అతిశయము. 4. సంకులము. క్రి. సందడించు, సందడిగొను,—పడు.
సందరము-వి. (సముద్రము) మున్నీరు. రూ. సంద్రము. [యము.క్రి.సందర్భించు-సమయమగు.
సందర్భము-స. 1. ప్రబంధముకూర్పు. 2. సమ
సందానము-స. పసులఁగట్టుదామెన.
సంది-వి. (సంధి) సందు.
సందిగ్ధము-స. సందేహమైనది. [సందియపడు.
సందియము-వి. (సందేహము) సంశయము. క్రి.
సందిలి-తె. దండచేయి, ప్రగండము. సమా. సందికడియము-సందిటధరించు కడియము. —దండ-కేయూరము.
సందు-వి. (సంధి) 1. ఇఱుకువీథి. 2. సొరంగము. 3. ఎడము. 4. సందర్భము. 5. బిడ్డలకుఁగలుగు దోషము. సమా. —కట్టు-మధ్యకాలము. క్రి. —కొను-1. వ్యాపించు. 2. కూడు. 3. పరిగ్రహించు.
సందె-వి. సంధ్య.సమా.—జాము-సంధ్యాకాలము.

సందేశము-స. సమాచారము. సమా. సందేశహ
రుఁడు-దూత.
సందేహము-స. సంశయము. క్రి. సందేహించు.
సందోహము-స. గుమి.
సంద్రము-చూ. సందరము.
సంద్రావము-స. యుద్ధమువలనఁబాఱుట. రూ. సం
సంద్రుఁడు-వి. సముద్రుఁడు. [ద్రావము.
సంధ-స. 1. ప్రతిజ్ఞ. 2. మేర. 3. సంధ్య.
సంధాత-స. కూర్చువాఁడు.
సంధానము-స. కూర్చుట. సమా. సంధానకరణి-
చెడినఅవయవములను కూర్చుఓషధి. చూ. విశ
సంధాయకుఁడు-స. సంధాత. [ల్యకరణి.
సంధి-స. 1. కూడిక. 2. శత్రువుతోడిపొందు. 3.
సందు. 4. సొరంగము. 5. రూపకములం
దొక యంగము. క్రి. సంధించు-1. కూడు. రూ.
సంధిల్లు. 2. కూర్చు.
సంధితము-స. కూర్పఁబడినది.
సంధిత్స-స. సంధింపనిచ్ఛ. (పుం. సంధిత్సువు.)
సంధ్య-స. 1. ప్రొద్దుపుట్టుటకు ముందైదుగడియల
వఱకును ప్రొద్దుక్రుంకినవెనుకమూఁడుగడియల
వఱకును గల కాలము. 2. సంధి. 3. ప్రతిజ్ఞ.
సంపఁగియ-వి. చంపకము. రూ. సంపఁగి, సంపఁ
సంపతిల్లు-వి. సమృద్ధమగు. [గె, సంపెఁగ.
సంపత్తి-స. 1. సంపద. 2. సమృద్ధి.
సంపత్తు-స. ఐశ్వర్యము. రూ. సంపద.
సంపన్నము-స. 1. సంపదతోఁగూడినది. 2. సమృ
సంపర్కము-స. 1. కలయిక. 2. చేరిక. [ద్ధమైనది.
సంపాదనము-స. గడించుట. క్రి. సంపాదించు.
(పుం. సంపాదకుఁడు.)
సంపాదితము-స. సంపాదింపఁబడినది.
సంపాద్యము-స. గడింపఁదగినది.
సంపాసారి-వి. (సంప్రసారి) కోమటి.
సంపు-తె. రూ. చంపు. [సంపుటించు-ముకుళించు.
సంపుటము-స. 1. బరణి. 2. ముకుళనము. క్రి.
సంపృక్తము-స. సంయుక్తము.
సంపెఁగ-చూ. సంపఁగియ.
సంపెట-తె. ఇనుమును సాఁగఁగొట్టు పెద్దసుత్తి.
రూ. సమ్మెట. వి. (చర్మయష్టి) కళ, జాటీ.

సంప్రతి-తె. లెక్కసరిచూచు పెద్దకరణము. క్రి.
సంప్రతించు-1. లెక్కసరిచూచు. 2. ఆలో
సంప్రదాయము-స. గురుపారంపర్యము. [చించు.
సంప్రధారణ-స. (దేనిసేని యిదియుక్తమని) సమ
ర్థించుట.
సంప్రహారము-స. 1. యుద్ధము. 2. గమనము.
సంప్రోక్షణము-స. 1. చిలుకరించుట. 2. పరిశుద్ధి
చేయుట. క్రి. సంప్రోక్షించు. [బంధించు.
సంబంధము-స. 1. చుట్టఱికము. 2. కూడిక. క్రి. సం
సంబంధి-స. 1. చుట్టము. 2. సంబంధముకలవాఁడు.
సంబడము-వి. (సంబలము) 1. దారిబత్తెము. 2.
బత్తెము. 3. జీతము. రూ. సంబళము. [సంబళించు.
సంబడించు-తె. 1. వల్లపడు. 2. తెప్పిఱు. రూ.
సంబరము-వి. (సంభ్రమము) 1. వేగిరపాటు. 2.
సంతోషము. 3. పండుగ. రూ. సంబ్రము.
సంబరి-తె. తొలఁగుము. రూ. సంబళి.
సంబలము-చూ. శంబలము.
సంబవులు-వి. (సంభరువు) 1. పావకోళ్లు. 2. పా
సంబళము-చూ. సంబడము. [దరక్షలు.
సంబళించు-చూ. సంబడించు.
సంబళిక-తె. వక్కాకుతిత్తి. రూ. సంబెళ.
సంబాగువు-తె. ఏఱుదాఁటుసాధనము.
సంబాధము-స. ఇఱుకు.
సంబారము-వి. (సంభారము) కూరలకువలయు
సంబావు-తె. ఒకతెగవరి. [వస్తువులు. రూ. సంబారు.
సంబాళించు-తె. 1. ఆదరించు. 2. నెఱవేర్చు. 3.
సరిపఱచు. రూ. సమాళించు. [పాపోసులు.
సంబాళిగలు-వి. (సంభరువు) 1. పావకోళ్లు. 2.
సంబుద్ధి-స. సంబోధనము.
సంబెళ-చూ. సంబళిక.
సంబోధనము-స. పిలుపు, ఆహ్వానము. [ళిగలు.)
సంభరువు-స. పావలు. రూ. సంభరుక. (వి. సంబా
సంభళి-స. కుంచెనకత్తె. రూ. శంభళి.
సంభవము-స. 1. పుట్టుక. 2. హేతువు. 3. కూ
డిక. క్రి. సంభవించు, సంభవిల్లు.
సంభారము-స. 1. సమూహము. 2. పదార్థసంచ
యము. 3. సర్వ సంపూర్ణత్వము.
సంభావన-స. 1. తలఁపు. 2. సమ్మానము. 3.

ప్రసిద్ధి. క్రి. సంభావించు. [భావ్యము.
సంభావనీయము-స. సంభావింపఁదగినది. రూ. సం
సంభాషణము-స. చక్కఁగామాటాడుట. క్రి. సంభా
సంభూతము-స. పుట్టినది. [షించు.
సంభృతము-స. 1. చక్కఁగా భరింపఁబడినది. 2.
చక్కఁగా ధరింపఁబడినది. [క్రి. సంభోగించు.
సంభోగము-స. 1. మంచిసుఖము. 2. సురతము.
సంభ్రమము-స. 1. వేగిరపాటు. 2. భయము. 3.
ఆదరము. క్రి. సంభ్రమించు-వేగిరపడు.
సంయతము-స. కట్టఁబడినది.
సంయత్తు-స. యుద్ధము.
సంయమనము-స. 1. బంధనము. 2. వ్రతము.
సంయమని-స. యమునిపట్టణము. [సంయామము.
సంయమము-స. హింసాదులవలనవిరమించుట. రూ.
సంయమి-స. ముని. (వ్యు. సంయమముకలవాఁడు.)
సంయుక్తము-స. కూడుకొనినది.
సంయుగము-స. యుద్ధము.
సంయోగము-స. కూడిక. (వ్య. వియోగము)
సంయోజితము-స. మతొకదానితోకూర్పఁబడినది.
సంరంభము-స. వేగిరపాటు, ఆటోపము. క్రి. సం
సంరబ్ధము-స. సంరంభమునొందినది. [రంభించు.
సంరావము-స. మ్రోఁత.
సంరూఢము-స. పెరిఁగినది.
సంలాపము-స. ప్రీతితోడి పరస్పర సంభాషణము.
సంవత్సరము-స. ఏఁడు. (ఇవి అఱువది: ప్రభవ
సంవర్తకము-స. బలరాముని నాఁగలి. [విభవాది)
సంవర్తము-స. ప్రళయము.
సంవసథము-స. ఊరు. [రూపమగు సంభాషణము.
సంవాదము-స. 1. సమాచారము. 2. ప్రశ్నోత్తర
సంవాహనము-స. 1. చక్కఁగా మోయుట. 2. ఒ
డలు పిసుకుట. (పుం. సంవాహకుఁడు.)
సంవిత్తు-స. 1. జ్ఞానము. రూ. సంవిత్తి. 2. సం
కేతము. 3. ప్రతిజ్ఞ. 4. అంగీకారము. 5. ఆ
చారము. 6. యుద్ధము. 7. సంభాషణము.
సంవీతము-స. హారమువలెవేసికొన్నజందెము.
సంవృతము-స. చుట్టుకొనఁబడినది, ఆవృతము.
సంవేగము-స. సంభ్రమము, వేగిరపాటు.
సంవేశిని-స. మొగసాల.
సంవ్యానము-స. 1. ఉత్తరీయము. 2. వస్త్రము.
సంశప్తకుఁడు-స. తిరుగననిఒట్టుపెట్టుకొనియుద్ధము
చేయువాఁడు.
సంశయము-స. సందేహము. క్రి. సంశయించు.
సంశయిత-స. సంశయించువాఁడు.
సంశ్రయము-స. ఆశ్రయము. క్రి. సంశ్రయించు.
సంశ్రవము-స. అంగీకారము.
సంశ్రితము-స. ఆశ్రయింపఁబడినది.
సంశ్రుతము-స. అంగీకరింపఁబడినది.
సంశ్లిష్టము-స. కౌఁగిలింపఁబడినది.
సంశ్లేషము-స. కౌఁగిలింత. క్రి. సంశ్లేషించు.
సంసక్తము-స. చేరినది.
సంసక్తి-స. చేరిక.
సంసత్తు-స. కొలువుకూటము.
సంసరణము-స. 1. సంసారము. 2. బాట. 3.
సంసరించు-స. పుట్టు. [యుద్ధప్రారంభము.
సంసర్గము-స. 1. సంబంధము. 2. చేరిక.
సంసారము-స. ఆలుబిడ్డలతోడియునికి.
సంసారి-స. సంసారముకలవాఁడు, గృహస్థు.
సంసృతి-స. సంసారము.
సంసృష్టము-స. సంసర్గమునొందినది.
సంసృష్టి-స. సంసర్గము.
సంస్కారము-స. 1. చక్కఁజేయుట. 2. (శవ
మును) దహించుట. 3. అనుభూతార్థస్మృతి. 4.
పాకము. రూ. సంస్క్రియ. క్రి. సంస్కరించు.
సంస్కృతము-స. 1. దేవభాష. 2. చక్కఁజేయఁబ
డినది. 3. వ్యాకరణశిక్షితమైనది. 4. పక్వము చే
సంస్క్రియ-చూ. సంస్కారము. [యఁబడినది.
సంస్తరము-స. 1. చిగుళ్లలోనగువానిచే నేర్పఱ
చినపడక. 2. యజ్ఞము.
సంస్తవము-స. 1. పరిచయము. 2. స్తుతి.
సంస్త్యాయము-స. 1. ఇల్లు. 2. విరివి. 3. సమూహము.
సంస్థాత-స. చక్కఁగా నిలుచుండువాఁడు.
సంస్థానము-స. 1. సన్నివేశము. 2. చతుష్పథము.
3. చిన్నరాజ్యము. 4. మృత్యువు. [డినది.
సంస్థితము-స. 1. చచ్చినది. 2. చక్కఁగా ఉం
సంస్థితి-స. 1. చావు. 2. చక్కనియునికి.
సంస్ఫోటము-స. 1. యుద్ధము. 2. భేదించినది.

సంహతము-స. చక్కఁగా చేరినది.
సంహతి-స. సమూహము.
సంహననము-స.శరీరము. [తి. క్రి. సంహరించు.
సంహరణము-స.చంపుట.రూ.సంహారము, సంహృ
సంహర్త-స.సంహరించువాఁడు.రూ.సంహారకుఁడు.
సంహిత-స. 1. వర్ణసంయోగము. 2. సంధింపఁ
సంహృతము-స. సంహరింపఁబడినది. [బడినది.
సకలము-స. 1. సర్వము. 2. కలతోఁగూడినది.
సకలాతు-హిం. ఉన్నిబట్ట.
సకి-వి. (సఖి) 1. చెలి. 2. ఆఁడుది.రూ.సకియ.
సకిన-తె. 1. కృత్రిమపక్షి. 2. కీఁచుబిళ్ల. 3. బొ
మ్మ. రూ. సగిన. సమా. సకినలమంచము-చి
త్రపుపనిచేసినమంచము.
సకినము-వి.(శకునము) 1.శుభసూచకనిమిత్తము.
2. శుభాశుభసూచకవాక్కు. సమా. సకినపుఁ
బులుఁగు-పైఁడికంటి. [సకిలింత, సగిలింత.
సకిలించు-తె.గుఱ్ఱముకూయు. రూ. సగిలించు.కృ.
సకుఁడు-వి. (సఖుఁడు) చెలికాఁడు.
సకృత్తు-స. అరుదు.
సక్తము-స. ఒకటతగిలినది.
సక్తువు-స. పేలపిండి.
సక్థి-స. తొడ.
సఖి-స.1.చెలికత్తె. 2.స్నేహితుఁడు.3.సహాయుఁ
సఖ్యము-స. చెలిమి. [డు.రూ.సఖుఁడు.(వి.సకి.)
సగంధుఁడు-స. స్నేహితుఁడు.
సగటు-హిం.మొత్తము.వి.చదరంగమున శకటము.
సగితు-తె. గుఱ్ఱపుపల్లమునకు రతనాలతో చేసిన
తీఁగమోడిపని.
సగము-వి. (సామి) అర్ధము. రూ.సాము,సవము.
సగోత్రుఁడు-స. దాయ.
సగ్గారి-వి. (సృగాలము) నక్క. రూ. సగ్గాలము.
సగ్గిసముగ్గిసలు-తె. ఉద్దుగుడువు.
సగ్గు-తె. 1. అడఁగు. 2. తగ్గు. రూ. స్రగ్గు.
సమా. —బియ్యము-సాగో (Sago) అను చె
ట్టుపాలనుండిచేయఁబడిన ఒకకృత్రిమధాన్యము.
సగ్గెడ-తె. చెంబు.
సగ్ధి-స. బంతిభోజనము. [సహాయుఁడు.
సచివుఁడు-స. 1. మంత్రి. 2. స్నేహితుఁడు. 3.
సచ్చము-తె. చిల్లరకొక్కెమప్పు.
సచ్చు-రూ. చచ్చు.
సచ్ఛూద్రుఁడు-స. మంచియాచారముగలశూద్రుఁడు.
సజగ్ధి-స. బంతికుడుపు, సగ్ధి.
సజ్జ-స. 1. కవచము. 2. అలంకారము.
సజ్జ-తె. 1. బుట్ట. 2. గంటెపైరు. 3.వి.(సజ్జక)
శిరోగృహము. 4. సూతికాగృహము. 5.ఆయి
తము. సమా. —కట్టు-ఆయితము. —నకోల-
సజ్జక-స. పడకిల్లు. [బెత్తము.
సజ్జకము-తె. మనోజ్ఞము. [మంచివాఁడు.
సజ్జనుఁడు-స. మంచికులమునఁబుట్టినవాఁడు. 2.
సజ్జరసము-వి. (సర్జరసము) ఒకధూపద్రవ్యము.
సజ్జాకారము-వి. (సర్జికాక్షారము) సర్జకవృక్షము
నుండి తీయు ఉప్పు. [చోటు.
సజ్జారము-వి. (సామజాగారము) ఏనుఁగు గట్టు
సజ్జితము-స. 1. కవచము తొడిగినది. 2. అలంక
రింపఁబడినది. [కృతుఁడు.
సజ్జుఁడు-స. 1. కవచముతొడిగినవాఁడు. 2.అలం
సట-వి. (శఠ) మోసము. స. 1.సన్న్యాసులజడ.
సడపు-తె. అపహరించు. [2. జూలు.
సడలు-తె. 1. ఊడు. 2. జాఱు. 3. వదలు.కృ.
4.ఊడుట.5.జాఱుట.6. వదలుట. రూ. సళ్లు.
సడి-తె. 1. అపకీర్తి. 2. నింద. 3. జాడ.
సడించు-తె. దంచు. కృ. సడింపులు-ఎసటిపోఁత
గా దంచిన బియ్యము.
సడికియ-తె. కుక్కమెడత్రాడు. రూ. సడికె.
సడుగు-తె. 1. నడుముకీలు. 2.బ.వంకరమాటలు.
సడ్డ-వి. (శ్రద్ధ) 1. అక్కఱ. 2. లక్ష్యము.
సడ్డకుఁడు-వి. (షడ్డకుఁడు) తోడియల్లుఁడు.
సణుగు-తె. 1. గొణుగు. 2. బాధ.
సత-వి. (సప్త) ఏడు.రూ.సత్తా.సమా. —నాల్కల
జేజే-అగ్ని, సప్తజిహ్వుఁడు. [సంతతము.
సతతము-స. 1. ఎల్లప్పుడు. 2. ఎడతెగనిది. రూ.
సతము-వి. (సతతము) శాశ్వతము.
సతి-స. 1. పతివ్రత. 2. పార్వతి. 3. స్త్రీ.
సతీర్థ్యుఁడు-స. కూడచదువువాఁడు, సహపాఠి.
సత్కారము-స. సమ్మానము. రూ. సత్కృతి, స
త్క్రియ. క్రి. సత్కరించు.

సత్త-వి.(సత్త్వము) శక్తి. రూ. సత్తువ. స. 1. ఉనికి. 2. మంచితనము. 3. విషయము. [శ్రేష్ఠుఁడు.
సత్తముఁడు-స. 1. అందఱకంటె మంచివాఁడు. 2.
సత్తరువు-వి. (సత్రము) అన్నప్రదానగృహము.
సత్తా-చూ. సత.
సత్తి-వి. (శక్తి) 1. ఒకఆయుధము. 2. కాళి. 3. బలము. 4. వసిష్ఠునికొడుకు. సమా. —తాలుపు-కుమారస్వామి, శక్తిధరుఁడు.
సత్తు-తె. 1. సీసము-వి. 2. సత్త్వము. 3. సత్యము. 4. సారము. స. (త్) 1. ఉన్నది. 2. చదువరి. 3. శ్రేష్ఠము. 4. సత్యము. 5. సాధువు.
సత్తువ-వి. (సత్త్వము) 1. దేహబలము. 2. ఎరువు.
సత్పథము-స. 1. మంచిమార్గము. 2. నక్షత్రమార్గము.
సత్యము-స. 1. నిజము. 2. ఒట్టు. 3. కృతయుగము. 4. బ్రహ్మలోకము. సమా. సత్యంకారము-సంచకారము. రూ. సత్యాకృతి. సత్యాపనము.—పై—
సత్రిము-స. 1. అన్నదానగృహము. 2. బాటసారులవిడిదియిల్లు. (వ్యు. మంచివారినికాపాడునది.)
సత్రి-స. ఎడతెగక దానముచేయువాఁడు.
సత్త్వము-స. 1. సత్త. 2. బలము. 3. స్వభావము. 4. ఒకగుణము. 5. జంతువు.
సత్వరము-స. త్వరితము.
సదనము-స. ఇల్లు. [సేయు-1. నలఁచు. 2. చంపు.
సదమదము-తె. నలఁగినది. రూ. సదసద. క్రి.—
సదము-స. సభ. రూ. సదసు, సదస్సు.
సదస్యుఁడు-స. సభ్యుఁడు.
సదా-స. ఎల్లప్పుడు. సమా. —గతి-1. వాయువు. 2. మోక్షము. 3. సూర్యుఁడు. 4. సర్వేశుఁడు. —తనుఁడు-1. విష్ణువు. 2. శాశ్వతుఁడు. —వృత్తి-బైరాగులు మొ. వారికిచ్చువంటసామగ్రి.
సదాటు-తె. దృఢము. [—శివుఁడు-శివుఁడు.
సదృశము-స. 1. సమానము. 2. తగినది.
సదేశము-స. సమీపము.
సద్దు-వి. (శబ్దము) 1. చప్పుడు. 2. చప్పుడు చేయకు.
సద్మము-స. గృహము.
సద్యము-స. (స్) అప్పుడు.
సధర్మము-స. 1. సమానము. 2. ధర్మముతోఁ గూడినది.
సనాతనుఁడు-స. 1. బ్రహ్మ. 2. విష్ణువు. 3. శివుఁడు. 4. శాశ్వతుఁడు.
సనాథము-స. కూడుకొన్నది.
సనాభి-స. 1. జ్ఞాతి. 2. సమానుఁడు.
సని-వి. శని.
సనీడము-స. 1. సమీపము. 2. నీడముతోఁగూడినది.
సనె-తె. నూఱెడుఱాయి. రూ. సనెకల్లు, సన్నె, సన్నెకల్లు.
సన్న-వి. (సంజ్ఞ) 1. సైఁగ. 2. బరువులేపుకఱ్ఱ, మీట.
సన్నము-తె. సూక్ష్మము. సమా. సన్నగాఁడు-అల్పుఁడు. రూ. సన్నపువాఁడు. —గాలి-మందమారుతము, పిల్లగాలి. —గాశె-తిరుచిన్నము. క్రి. —గిల్లు-1. సూక్ష్మమగు. 2. కృశించు. 3. తగ్గు. —వాఱు. —పై.—
సన్నహనము-స. 1. కవచము. 2. యత్నము.
సన్నాయి-హిం. నాదస్వరము. [రూ. సన్నాహము.
సన్నాసి-వి. సన్న్యాసి.
సన్నాహము-చూ. సన్నహనము.
సన్ని-తె. తుపాకికొనను చెక్కియుంచు బాఁకువంటి కత్తి. రూ. సన్నీ.
సన్నికర్షము-స. సమీపము.
సన్నికృష్టము-స. 1. సమీపము. 2. సమీపించినది.
సన్నద్ధుఁడు-స. 1. కవచముతొడిఁగినవాఁడు. 2. ప్రయత్నపడినవాఁడు.
సన్నిధానము-స. 1. సమీపము. 2. ఆశ్రయము.
సన్నిధి-స. సమీపము.
సన్నిపాతము-స. 1. జన్ని. 2. కలయిక.
సన్నిభము-స. సమానము.
సన్నివిష్టుఁడు-స. 1. సమీపించినవాఁడు. 2. కూర్చున్నవాఁడు.
సన్నిహితము-స. సమీపించినది.
సన్నుతము-స. చక్కఁగా స్తుతింపఁబడినది.
సన్నుతి-స. చక్కనిస్తుతి. క్రి. సన్నుతించు.
సన్నె-చూ. సనె.
సన్మానము-స. గౌరవము. రూ. సమ్మానము. క్రి. సన్మానించు, సమ్మానించు.
సన్న్యస్తము-స. 1. సన్న్యసింపఁబడినది. 2. సమర్పింపఁబడినది.
సన్న్యాసము-స. 1. కామ్యకర్మములవిడుపు. 2. ఒక ఆశ్రమము. క్రి. సన్న్యసించు. (పుం. సన్న్యాసి. స్త్రీ. సన్న్యాసిని.)
సపత్ని-స. సవతి.

సపత్నుఁడు-స. శత్రువు.
సపర్య-స. పూజ.
సపాట-తె. మట్టము. రూ. సపాటము.
సపిండీకరణము-స. చచ్చిన పండ్రెండవ దినము చేయు శ్రాద్ధము.
సపిండుఁడు-స. ఏడుతరములలోపలి జ్ఞాతి.
సపీతి-స. సహపానము.
సప్త-స. ఏడుతంతులుగలవీణ, పరివాదిని.
సప్తకము-స. 1. ఏడు. 2. ఏడవది. సమా. సప్తతంతువు-యజ్ఞము. —హస్తుఁడు-అగ్ని. సప్తార్చి-అగ్ని. సప్తాశ్వుఁడు-సూర్యుఁడు.
సప్తతి-స. డెబ్బది.
సప్తమము-స. ఏడవది.
సప్తమి-స. 1. పక్షమందు ఏడవతిథి. 2. ఏడవది.
సప్తి-స. గుఱ్ఱము. [జుక్క-ఆశ్లేష.
సప్పము-వి. (సర్పము) పాము. సమా. సప్పపుఁ
సఫలము-స. ఫలముతోఁగూడినది, సార్థకము.
సబము-వి. (శవము) పీనుఁగు.
సబళము-తె. ప్రాసాయుధము.
సభావము-వి. స్వభావము.
సబ్బండు-తె. అనేకవిధములుగలది, ఉచ్చావచము.
సబ్బు-హిం. జిడ్డును పోఁగొట్టు ఒకకారపువస్తువు.
సబ్రహ్మచారి-స. సహపాఠి.
సభ-స. 1. కొలువుకూటము. 2. సమూహము. 3. జూదము. సమా. సభాసదుఁడు, సభాస్తారుఁడు-సభయందుండుధర్మజ్ఞుఁడు.
సభర్తృక-స. మగనాలు.
సభాజనము-స. చుట్టములులోనగువారి నాలింగనాదులచే సంతోషపఱచుట. [చువాఁడు.
సభికుఁడు-స. 1. సభాసదుఁడు. 2. జూదమాడించువాఁడు.
సభ్యుఁడు-స. 1. సభయందుండువాఁడు. 2. మంచివాఁడు.
సమ-స. సంవత్సరము.
సమంజసము-స. 1. న్యాయము. 2. ఒప్పిదము.
సమకట్టు-తె. 1. యత్నించు. 2. సేకరించు. 3. సిద్ధపఱచు. 4. ఏర్పఱచు. 5. చేయు. 6. కవచము. [కూడు, సమకూరు.
సమకుఱు-తె. 1. లభించు. 2. సిద్ధించు. రూ. సమ
సమకొను-తె. సమకుఱు. కృ. సమకోలు.
సమక్షము-స. నయనగోచరమైనది, ఎదురు.
సమగ్రము-స. సమస్తము, సంపూర్తి.
సమగ్రిమ-స. సమగ్రత. రూ. సమగ్రిమము.
సమజ్ఞ-స. కీర్తి. రూ. సమాజ్ఞ.
సమజ్య-స. 1. సభ. 2. కీర్తి.
సమధికము-స. మిక్కిలియధికము.
సమధిగమము-స. పొందుట.
సమన్వితము-స. కూడుకొన్నది. [పెట్టి నిలుచుట.
సమపదము-స. విలుకాఁడు రెండుకాళ్లసమముగా
సమము-స. 1. సమానము. 2. సాధువు. సమా. సమదర్శి-సమముగాఁ జూచువాఁడు. —వర్తియముఁడు. [ము. 4. ప్రతిజ్ఞ.
సమయము-స. 1. ఒట్టు. 2. ఆచారము. 3. కాల
సమయు-తె. 1. చచ్చు. 2. నశించు.
సమరత-వి. (సమర్తు) స్త్రీప్రథమఋతువు. రూ. సమర్త. క్రి. సమర్తాడు. [(గూడినది.
సమరము-స. యుద్ధము. (వ్యు. మరణముతోఁ
సమర్థనము-స. పట్టినది తగినట్టు నెఱవేర్చుట. క్రి. సమర్థించు. [2. హితమైనది.
సమర్థము-స. 1. అన్వయయోగ్యమైనయర్థముగలది.
సమర్థుఁడు-స. నేర్పరి. [గూడినది.
సమర్యాదము-స. 1. సమీపము. 2. మర్యాదతోఁ
సమవాయము-స. 1. సమూహము. 2. కూడినసంబంధము.
సమవేతము-స. సమవాయమునొందినది.
సమష్టి-స. మొత్తము.
సమసకము-వి. సమానకము. [సమసించు.
సమసనము-స. సంక్షేపము. రూ. సమాసము. క్రి.
సమస్తము-స. సర్వము. [పద్యభాగము.
సమస్య-స. కైపదము, పద్యపూరణమునకైయిచ్చు
సమాఖ్య-స. 1. కీర్తి. 2. బందుకట్టు. [నది.
సమాగతము-స. 1. చక్కఁగావచ్చినది. 2. పొందినది.
సమాగమము-స. 1. చక్కనిరాక. 2. పొందిక.
సమాఘాతము-స. 1. యుద్ధము. 2. వధము.
సమాచారము-స. 1. చక్కఁగా నడపుట. 2. వృత్తాంతము.
సమాజము-స. 1. మనుజసమూహము. 2. ఏనుఁగు.
సమాధానము-స. 1. చక్కఁగాఉంచుట. 2. అంగీకారము.
సమాధి-స. 1. మనోలయము. 2. నియమము. [ము.
సమానము-తె. సమ్మతి. స. నాభియందలివాయువు. 2. తుల్యము.

సమాపకము-స. 1. ముగించునది. 2. చంపునది.
సమాప్తము-స. 1. ముగిసినది. 2. చచ్చినది.
సమాప్తి-స. 1.ముగియిక. 2.చావు.క్రి.సమాప్తించు.
సమావేశము-స.1. ఒకచోఁగూడుట.2.ప్రవేశము.
సమాసకము-స. శుద్ధాంధ్రపదముల సమాసము.
సమాసము-స. 1. సమర్థములగు పదముల యేకీ
భావము. 2. సంక్షేపము.
సమాహారము-స. 1. చెదరినవి ప్రోగుచేయుట.2.
సంక్షేపము. రూ. సమాహరణము.
సమాహితుఁడు-స. 1.చక్కఁగా ఉంచఁబడినవాఁడు.
2. అంగీకరింపఁబడినవాఁడు. 3. సమాధియం
దున్నవాఁడు. [3. యుద్ధము.
సమాహ్వాయము-స. 1.పేరు. 2. ప్రాణిద్యూతము.
సమితి-స. 1. సమూహము. 2. యుద్ధము. రూ. స
సమిధ-స. 1. చిదుగు. 2. వంటచెఱకు. [మిత్తు.
సమీకము-స. యుద్ధము. (వ్యు. పరస్పరము కది
సమీకరణము-స.ఒకటిగాఁజేయుట.[యించునది.)
సమీక్ష్యకారి-స. చక్కఁగా యోచించి పనిచేయు
వాఁడు.
సమీచీనము-స. 1. సత్యము. 2. పరిశుద్ధము. 3.
సమీపము-స. చేరువ. క్రి. సమీపించు. [తగినది.
సమీరణుఁడు-స.1.వాయువు.(వ్యు.లెస్సగాచరించు
వాఁడు.) 2. బాటసారి. [వేయఁబడినది.
సమీరితము-స. 1. చక్కఁగాపోయినది. 2. పాఱ
సమీరుఁడు-స.వాయువు.(వ్యు.లెస్సగాసంచరించుస్వ
సమీహితము-స.కోరఁబడినది.[భావముకలవాఁడు.)
సముఖము-స. ఎదురు. [చేయుట.
సముచ్చయము-స. చెదరినవాని నొకటిగా ప్రోగు
సముచ్ఛ్రియము-స. 1. మిక్కిలిపొడుగు. 2. వి
రోధము. రూ. సముచ్ఛ్రాయము.
సముత్థానము-స. ప్రయత్నము.
సముదయము-స. 1. చక్కనియుదయము. 2. స
మూహము. 3. యుద్ధము.
సముదాయము-స. 1.సమూహము. 2. యుద్ధము.
సముదాయించు-హిం. ఓదార్చు.
సముద్గకము-స. బరణి.
సముద్ధతుఁడు-స. గురువుచే శిక్షింపఁబడనివాఁడు.
సముద్ధూళించు-స. (విబూది) పూసికొను.

సముద్రము-స. కడలి. (వ్యు.చంద్రోదయమువలన
వృద్ధినొందునది,ఈశ్వరాజ్ఞతోఁగూడుకొనినది.)
సమా. సముద్రనవనీతము-చంద్రుఁడు. (సప్త
సముద్రములు : లవణ, ఇక్షు, సురా, సర్పి,
దధి, క్షీర, జలార్ణవములు.)
సమున్నద్ధుఁడు-స. 1. గర్వి. 2. చదువని తన్ను
చదువరి అని యెంచుకొనువాఁడు.
సమూహము-స. గుంపు.
సమృద్ధి-స. మిక్కిలిసంపద, నిండు.
సమేతము-స. కూడుకొన్నది. (వ్యు. అపేతము.)
సమేలము-వి. (సమ్మేళనము) 1. ఒద్దిక. 2.
సమ్మతము-స. సమ్మతియైనది. [చేరిక.
సమ్మతి-స. 1. అంగీకారము. 2. ఇచ్ఛ. క్రి.సమ్మ
సమ్మదము-స. సంతోషము. [తించు, సమ్మతిల్లు.
సమ్మర్ద:ము-స. రాయిడి.
సమ్మానము-స. గౌరవము. క్రి. సమ్మానించు.
సమ్మార్జనము-స. 1. శోధనము. 2. అలుకుట. 3.
సమ్మార్జని-స. చీఁపురుకట్ట. [ఊడ్చుట.
సమ్మాళిగలు-చూ. సంబాళిగలు. [నము.
సమ్మితము-స. 1. సమానపరిమితికలది. 2. సమా
సమ్మియ-వి. (సమయము)కట్టుపాటు.రూ.సమ్మె.
సమ్మోదము-స. మిక్కిలిసంతసము.
సమ్మెట-తె.1. పెద్దసుత్తె.2.వి.కశ. రూ.సంపెట.
సమ్రాట్టు-స. రాజులను శిక్షించి రాజసూయముచేసిన
మండలేశ్వరుఁడు. రూ. సామ్రాట్టు.
సయ్యాట-తె. (సయి+ఆట) 1. సహక్రీడ. 2.
లీల. రూ. సయ్యాటము. క్రి. సయ్యాటించు-పరి
సయ్యొద్ద-తె. (సయి+ఒద్ద) చేరిక. [హసించు.
సరంగు-హిం. నావికుఁడు. [లక్ష్యము.
సరకు-తె. 1. అమ్మఁదగినవస్తువు. 2.వస్తువు.3.
సరగు-తె. శీఘ్రము. [రినిహింసించునది.)
సరఘ-స.తేనెటీఁగ. (వ్యు. తన్నుగూర్చి వచ్చినవా
సరటము-స. తొండ. (వ్యు. చరించునది.)
సరడు-వి 1. (శరండము) స్త్రీలు మెడనుధరించు
బంగారల్లికతీఁగ. 2. నూలిదారము.
సరణి-స. 1. త్రోవ. 2. వరుస. 3. విధము.
సరదారు-హిం. 1. శూరుఁడు. 2. రౌతు.
సరదు-తె. పమముగాపంచు. రూ. సరసు.

సరబడి-తె. ద్వారము. [ఆఁడుకుక్క.
సరమ-వి. క్రమము. స. 1. విభీషణునిభార్య. 2.
సరము-వి. (స్వరము) 1. ముక్కుగాలి. 2. షడ్జాదిస్వరము. స. హారము.
సరవి-తె. 1. క్రమము. 2. అనుక్రమము. రూ.
సరస-తె. సమీపము. [స్రావి.
సరసము-తె. చౌక. స. రసముతోఁగూడినది.
సరసర-తె. (సరగ+సరగ) మిక్కిలిశీఘ్రముగా.
సరసి-స. కొలను. రూ. సరసు, సరస్సు. సమా. —జము-తామర. రూ. సరసీజము. (ఇట్లు—జాతము, సరసీరుహము మొ.) —జనాభుఁడు-విష్ణువు. —జభవుఁడు-బ్రహ్మ.
సరసు-తె. సరదు. స. సరసి.
సరసుఁడు-స. రసికుఁడు.
సరస్వతి-స. 1. పలుకుఁజెలి. (వ్యు. అంతట వ్యాప్తి గలది.) 2. పలుకు. 3. ఒకనది.
సరస్సు-స. సరసి. సమా. సరోజము-తామర. సరోజిని, సరోరుహము-1 తామర. 2. తామరకొలను.
సరళము-స. 1. ఔదార్యముగలది. 2. వంకర కానిది. రూ. సరాళము.
సరాగము-తె. ఒద్దిక. స. రాగముతోఁగూడినది.
సరాతి-తె. గోడవలె గుడారముచుట్టువైచినతెర.
సరాసరి-తె. (సరసిన+సరి) సరసిచూడఁగానైన సమత్వము.
సరి-తె. 1. పగుళ్లవారినసందు, సరియ. 2. సమము. 3. యుక్తము. 4. సమాప్తము. 5. పూర్ణముగా. 6. అంగీకారార్థకము. 7. వి. (సరము) హారము. సమా. —ప్రొద్దు-అర్ధరాత్రము. క్రి. —కట్టు-సరిపడు. —కడచు-1. ముందుమించు. 2. మీఱు. —గొను-చంపు. —చేయు-1. చక్కఁజేయు. 2. నాశముచేయు. —చూచు-సంప్రతించు. —తూఁగు-సమానమగు. —దాఁకు-దృష్టాంతమగు. —పడు-1. అనుకూలమగు. 2. యుక్తమగు. 3. సమానమగు. —పెట్టు-1. సరిచేయు. 2. చంపు.—పోవు-1. సమానమగు. 2. సమాధానమగు. 3. అయిపోవు. 4. నశించు. —హద్దు-మేర. రూ.
సరించు-స. పోవు. [సరుదు.
సరిగ-వి. (సరము) హారము-తె. జలతారు.
సరిత్తు-స. నది. (వ్యు. ప్రవహించునది.) సమా. సరిత్పతి-సముద్రుఁడు.
సరియ-తె. 1. పగుళ్లవాఱినసందు. 2. సందు.
సరీసృపము-స. 1. పాము. (వ్యు. కుటిలముగాఁ బ్రాఁకునది.) 2. ప్రాఁకుడుజంతువు.
సరుగు-తె. పెరుఁగు, వర్ధిల్లు.
సరుగుడు-తె. చౌకుచెట్టు. రూ. సరువుడు.
సరుడు-తె. 1. బాణము. 2. గఱిలేనిబాణము.
సరుదు-తె. 1. ఎల్ల. 2. వఱద.
సరేసు-తె. జాజిచెట్టుబంక, వజ్రము.
సర్కారు-హిం. ప్రభుత్వమువారు.
సర్గము-స. 1. అధ్యాయము. 2. విసర్జనము. 3. నిశ్చయము. 4. స్వభావము. 5. సృష్టి.
సర్పము-స. పాము. వి. సప్పము. (వ్యు. చరించునది.)
సర్పి-స. 1. నేయి. 2. జలము. (వ్యు. వ్యాపించునది.)
సర్వజిత్తు-స. ఇరువదియొకటవసంవత్సరము.
సర్వధారి-స. ఇరువదిరెండవసంవత్సరము.
సర్వము-స. సమస్తము, అంతయు. సమా. సర్వంసహ - భూమి. (వ్యు. అన్నిటిని సహించునది.) —జీవనము-అందఱకు హితమైనది. —జ్ఞుఁడు-1. బుద్ధుఁడు. 2. శివుఁడు. 3. అన్నియు నెఱిఁగినవాఁడు. —తోభద్రము-నాలుగుప్రక్కలవాకిండ్లుగలరాజగృహము. —తోముఖము-1. ఆకాశము. 2. జలము. —తోముఖుఁడు-1. ఆత్మ. 2. బ్రహ్మ. 3. శివుఁడు. —త్ర-అంతట. —థా-అన్నివిధములు. రూ. సర్వధా. —దా-ఎల్లప్పుడు. —భక్షకుఁడు-అగ్ని. —మంగళ-పార్వతి. సర్వాంగీణము-1. ఎల్లయవయవముల సంబంధముతోఁ గూడినది. 2. ఎల్ల యవయవములందు వ్యాపించినది. సర్వార్థసిద్ధుఁడు-బుద్ధుఁడు. [చిల్లకోల. రూ. శర్వల.
సర్వల-స. (వ్యు. సర్వశత్రువులనుగ్రహించునది.)
సర్షపము-స. ఆవాలు. (వ్యు. దేహమును వ్యాపించు
సల-తె. నీళ్లకడ్డమునిలుపు జల్లితడక. [నది.
సలక-తె. చిన్నగోనె.
సలగ-తె. పాఱ. రూ. సలవ.
సలహా-హిం. ఆలోచన.

సలాక-వి. (శలాక) కమ్మి.
సలాపము-తె. సముద్రములోముత్తెపుచిప్పలేఱుట.
సలి-తె. చప్పుడు. రూ. సడి.
సలించు-వి. చలించు.
సలికము-తె. అల్పము.
సలిగ-తె. ప్రాపు.
సలితము-తె. కొలువుడుకానిని కొలువునుండి త్రోయుట. (చేర్చుకొనుట లావణము)
సలిలము-స. జలము.(వ్యు. పోవునది.)
సలుగ-తె. 1. ధాన్యముకొలుచునప్పుడు గుఱుతుకై యుంచు కుప్ప. 2. పెచ్చు. రూ. సలువ.
సలుగు-వి. (శల్కము) ఏదుపంది. రూ. సలువు.
సలుపు-తె. చేయు. రూ. చలుపు.
సల్లకి-స. అందుగుచెట్టు. [సము. క్రి. సల్లాపించు.
సల్లాపము-స. పరస్పరసంభాషణము. రూ. సల్లప
సవ-తె. జాడ.
సవడి-తె. (సవ+వడి). జాడ. రూ. సవ్వడి.
సవతి-వి. (సపత్ని) తోడిపెండ్లాము. (సవతాలు అనియు.) సమా. —తల్లి-మాఱుతల్లి, విమాత.
సవతు-వి. (సమత) సామ్యము.
సవదరించు-వి. (ధరించు) తాల్చు.
సవనము-స. యజ్ఞము.
సవము-చూ. సగము. [వయస్సుకలవాఁడు.
సవయస్కుఁడు-స. 1. స్నేహితుఁడు. 2. సమాన
సవర-తె. 1. చక్కనైనది. 2. చదునైనది. రూ. సవరన. క్రి. —చేయు.
సవరణ-తె. 1. వాహనాద్యలంకరణము. 2. పరికరము. 3. సేవ. 4. సౌమ్యము. రూ. సవరణము. క్రి. —చేయు, సవరణించు-వాహనాదుల నలంకరించు. సవరించు-1. అలంకరించు. 2. చక్కఁబఱచు. 3. కూర్చు. 4. తాల్చు. 5. చేయు. కృ. సవరింత, సవరింపు. సవరిల్లు-అందమగు. సవరుచు-సవరించు.
సవాయి-తె. 1. మేహరోగము. 2. పడవపెద్ద మోకు. [రూ. స్వారి.
సవారి-హిం. 1. పల్లకి. 2. గుఱ్ఱమునెక్కిపోవుట.
సవాలు-హిం. ప్రశ్న.
సవి-తె. అని, అనిచెప్పి.
సవిత-స. 1. సూర్యుఁడు. 2. తండ్రి. రూ. సవి
సవిత్రి-స. 1. తల్లి. 2. ఆవు. [తృఁడు.
సవిధము, సవేశము-స. సమీపము.
సవ్యము-స. 1. ఎడమ. 2. కుడి. 3. ప్రతికూలము.
సవ్వడి-చూ. సవడి. [వి. (సస్యము.) పైరు.
ససి-తె. 1. బాగు. 2. ఆరోగ్యము. 3. నిగ్గు. 4.
ససువు-తె. సాధువు. [సస్సెము.)
సస్యము-స. పైరు. రూ. శస్యము. (వి. ససి,
సహ-స. 1. భూమి. 2. తోడ. సమా. —కారి-సహాయుఁడు. —గమనము-1. కూడఁబోవుట. 2. భర్తతో భార్యచితిఁజొచ్చుట. —చరి-1. భార్య. 2. స్నేహితురాలు. 3. కూడఁదిరుగునది. —చరుఁడు-1. మిత్రుఁడు. 2. కూడఁదిరుగువాఁడు. —జ-తోడఁబుట్టినది. (పుం. సహజుఁడు.) —జము-1. స్వభావము. 2. కూడఁబుట్టినది. —ధర్మిణి-పెండ్లాడిన భార్య. —పాఠి-కూడఁజదువువాఁడు. —వాసము-1. కూడనుండుట. 2. స్నేహము. సహాధ్యాయుఁడు-సహపాఠి. సహోదరుఁడు-తోడఁబుట్టినవాఁడు.
సహకారము-స. తియ్యమామిడి. [(స్త్రీ. సహోదరి.)
సహనము-స. ఓర్పు. క్రి. సహించు.
సహస్రము-స. వేయి. సమా. సహస్రదంష్ట్రము-పాఠీనము, వేయికోఱలచేఁప. —పత్రము-కమలము, తామర. —పాదుఁడు-1. విష్ణువు. 2. సూర్యుఁడు. సహస్రాంశువు-సూర్యుఁడు, వేవెలుఁగు. సహస్రాక్షుఁడు-ఇంద్రుఁడు, వేగంటి.
సహాయము-స. తోడు. (వి. సాయము.) [తుఁడు.
సహాయుఁడు-స. 1. తోడగువాఁడు. 2. స్నేహి
సహితము-స. 1. కూడుకొన్నది. 2. కూడ.
సహృదయుఁడు-స. మంచిమనస్సుగలవాఁడు.
సహ్యము-స. 1. ఆరోగ్యము. 2. ఒకకొండ. 3.
సళించు-తె. దుఃఖించు. [సహింపఁదగినది.
సళుపు-తె. 1. (వ్రణము మొ.) పోటెత్తు. 2. పోటు. క్రి. సళుపరించు. సళువు. కృ. సళుపరింత.
సళ్లు-చూ. సడలు.

సా

సా-వి. వృత్తియందుసాము శబ్దమునకు మీఁదివర్ణము

లోపింపఁగా మిగిలినరూపము. సమా. సాఁబాలు-సగముపాలు.సామేను-సగముమేను.
సాంకవము-స. సంకుమదము, జవాది.
సాంకాలిక-స. ప్రతిదినమునిచ్చువడ్డి.
సాంగత్యము-స. కూడిక.
సాంత్వనము-స. ఓదార్చుట, అనునయము.
సాంత్వము-స. 1.సామోపాయము. 2.దాక్షిణ్యము.
సాంద్రము-స. 1. చట్టమైనది. 2. మెత్తనైనది.
సాంపరాయము-స. 1. యుద్ధము. 2. ఆపద. 3. రాఁగలకాలము. రూ. సంపరాయము. [కము.
సాంపరాయికము-స. యుద్ధము. రూ. సంపరాయి
సాంప్రతము-స. 1. యుక్తము. 2. ఇప్పుడు.
సాంబ్రాణి-స. 1. సంబరేను చెట్టువలనఁ గలుగు ధూపద్రవ్యము. 2. ఉత్తమాశ్వము. రూ. సా
సాంయాత్రికుఁడు-స. ఓడవర్తకుఁడు. [మ్రాణి.
సాంయుగీనుఁడు-స. యుద్ధమందు నేర్పుగలవాఁడు.
సాంవత్సరికము-స. 1. ఆబ్దికము, 2. సంవత్సరాంతమున జరగునది.
సాఁకు-తె. 1. కాపాడు. 2. పెంచు.
సాఁగు-తె. 1. దీర్ఘమగు.2.దండాకారముగానేలపై వ్రాలు. రూ. చాఁగు.
సాకతము-తె. 1. ఊఁఆడింపు. 2.అనుగ్రహము.
సాకము-తె. 1. ఉత్సవము. 2. నెపము. రూ.
సాకల్యము-స. సకలత్వము. [సాకు.
సాకిరి-వి. సాక్షి.
సాకు-తె. నెపము. రూ. సాకము. [త్కరించు.
సాక్షాత్కారము-స. ఎదుటనగపడుట. క్రి. సాక్షా
సాక్షి-స. చూచువాఁడు.
సాక్ష్యము-స. సాక్షి, కని విని చెప్పినది.
సాగరము-తె. నేయి మొ. నింపిన సిద్దెలజోఁడు. స. 1. సముద్రము. (వ్యు. సగరపుత్రులచే త్రవ్వఁబడినది.) 2.ఏనుఁగుచెవియందలిమదము.
సాగు-తె. 1. పోవు. 2. ప్రవర్తిల్లు. 3. యత్నించు. 4. జరగు. రూ. చాగు. సమా. —పాటు-జరగుపాటు. —బడి-1. సేద్యము. 2. సాగుపాటు. క్రి. సాగనంపు-పయనించువారినికొంత దూరముకొనిపోయివిడుచు.
సాచివ్యము-స. సచివత్వము.
సాజము-వి. సహజము.
సాజాత్యము-స. సజాతిత్వము.
సాట-తె. ఒకవస్తువునిచ్చి మఱొకటి మార్చుకొనుట, వినిమయము, పరివర్తనము. రూ. సాటా.
సాటి-తె. సమానము. రూ. సాటిక. [సాటాకోటి.
సాతు-వి. (సార్థము) 1. వర్తకజనసమూహము. 2. పథికజనసమూహము.
సాత్త్వికము-స. సత్వగుణమువలనఁగలిగినది.
సాదన-వి. (సాధనము) అభ్యాసము. సమా. —కాఁడు-మల్లుఁడు. —జోదు.—పై—.
సాదనము-స. ఇల్లు. రూ. సదనము.
సాదము-తె. అన్నము. [సారథి.
సాది-స. 1. గుఱ్ఱపురౌతు. 2. మావటీఁడు. 3.
సాదు-వి. (సాధువు) మంచివాఁడు, మంచిది.
సాదృశ్యము-స. పోలిక.
సాధకము-స. సాధించునది.
సాధనము-స. 1. సాధించుట. 2. ఉపకరణము. 3. ఉపాయము. క్రి. సాధించు-నెఱవేర్చు.
సాధనీయము-స. సాధింపఁదగినది.
సాధర్మ్యము-స. పోలిక.
సాధారణ-స. నలువదినాలుగవ సంవత్సరము.
సాధిష్ఠము-స. 1. మిక్కిలిపదిలము. 2.మిక్కిలి మంచిది.
సాధీయసుఁడు-స. 1.ఎక్కువదిటవరి. 2.ఎక్కువ మంచివాఁడు. 3. చక్కనివాఁడు, చక్కనిది.
సాధ్యము-స. సాధింపఁదగినది. రూ.సాధనీయము.
సాధ్వసము-స. భీతి.
సాధ్వి-స. పతివ్రత.
సాన-వి. (శాణము) 1.మణులమొక్కలుపోఁజేయు ఱాయి. 2. కత్తులునూఱెడుఱాయి. 3. గంధము తీసెడు ఱాయి.
సాని-వి. (స్వామిని) 1. అధిపురాలు. 2. వేశ్య. 3. (ఉత్తరపదమగుచో) భార్య.
సానిక-తె. మట్టికంచము, మల్ల.
సానువు-స. 1. కొండనెత్తము. 2. కొన. 3. త్రోవ. సమా. సానుమంతము-కొండ.
సాన్నిధ్యము-స. సామీప్యము.
సాపడు-తె. భుజించు. కృ. సాపాటు.

సాపత్న్యము-స. సపత్నీత్వము.
సాప్తపదీనము-స. చెలిమి. (వ్యు. ఏడుమాటలలో లేక ఏడుఅడుగులలో కలుగునది.)
సాఫల్యము-స. సఫలత్వము.
సామంతుఁడు-స.ఒకదేశపుఎల్లకుచేరికసున్న రాజు.
సామగ్రి-స. 1. సమగ్రత. 2. ఉపకరణము. 3. వస్తు సంభారము. [బుట్టినది.)
సామజము-స. ఏనుఁగు. (వ్యు.సామవేదమువలనఁ
సామము-స. 1. ఒకవేదము. 2. మంచిమాట. 3. ఒకరి అనుకూలోపాయము.
సామరస్యము-స. సమరసత్వము.
సామర్థ్యము-స. 1. నేర్పు. 2. యోగ్యత.
సామాజికుఁడు-స. సమాజమందుండువాఁడు.
సామాను-హిం. వస్తువు, సామగ్రి.
సామాన్యము-స. 1. సామ్యము. 2. సాధారణము.
సామి-వి. (స్వామి) 1. రాజు. 2. పెనిమిటి.3. కుమారస్వామి. స. సగము.
సామీప్యము-స. సమీపత్వము.
సామీరి-స. 1. హనుమంతుఁడు. 2. భీముఁడు. (వ్యు. సమీరునికొడుకు.)
సాము-తె. 1. వ్యాయామము. 2. వి. (సామి) సగము. సమా. (చూ.సా.)సామరి-(సాము+అరి) సామునేర్చినవాఁడు. సాముకంటిచుక్క-పూర్వఫల్గునీనక్షత్రము.
సాముద్రికము-స.1.భాగ్యాదిసూచక దేహలక్షణములను దెలుపుశాస్త్రము. 2. సముద్రసంబంధమై
సామెత-తె. లోకోక్తి, నానుడి. [నది.
సామ్యము-స. సమత్వము, పోలిక.
సామ్రాజ్యము-స. 1. సమ్రాట్టుతనము. 2.సమ్రాట్టునకు లోఁబడినదేశము.
సామ్రాణి-చూ. సాంబ్రాణి.
సాయంకాలము-స. మునిమాపు.
సాయంతనము-స. సాయంకాల సంబంధమైనది.
సాయకము-స. 1. బాణము. 2. కత్తి.(వ్యు.శత్రువును నశింపఁజేయునది.)[లము. 2. బాణము.
సాయము-వి. సాహాయ్యము. స. 1. సాయంకా
సాయుజ్యము-స. సహయోగము, కూడనుండుట.
సారంగము-స. 1.జింక.2.ఏనుఁగు. 3.తుమ్మెద. 4. వానకోయిల. (వ్యు. సారమైన అంగము
సారంగి-తె. ఒకవాద్యము. [కలది.)
సారఘము-స. (వ్యు. సరఘలు కూర్చినది) నేయి
సారణము-స. ఒకతెగడేగ. [వంటి తేనె.
సారణి-స. 1. కాలువ. 2. షడ్జస్వరము పలికెడి
సారథి-స. తేరుకడపువాఁడు, నియంత. [తంత్రి.
సారము-స. 1. జలము. 2. ధనము. 3. న్యాయము. 4. బలిమి. 5. చేవ. 6. మూలగ. 7. శ్రేష్ఠము. [నది.)
సారమేయము-స. కుక్క. (వ్యు. సరమకుఁ బుట్టి
సారసము-స.1.తామర.2. బెగ్గురుపక్షి. (వ్యు.సర
సారస్యము-స.సరసత్వము. [స్సుసంబంధమైనది.)
సారస్వతము-స. సరస్వతీసంబంధమైనది.
సారాయి-వి. (సుర) మద్యము. రూ. సారాయము.
సారి-తె. తడవ.
సారించు-స. 1. చాఁచు. 2. విసరు. 3.సరిదీయు.
సారువ-తె. 1. ఎక్కుటకును బరువెక్కించుటకును వాటముగా వేయించు దిబ్బ. 2. కట్ట.
సారువా-తె. వానకాలమున నీటియాధారమునపండు
సారూప్యము-స. సమానరూపత్వము. [పల్లపుపంట.
సారె-తె. 1.కూఁతునత్తగారింటికిఁబంపునపుడిచ్చువరుస. 2. కుమ్మరిచక్రము. 3. మాటికి. 4. బ.వీణెమెట్లు.వి.(శారి) 1. పగడసాలకాయ.2.
సారెకు-తె. మాటిమాటికి. [పాచిక. 3.గోరువంక.
సార్థకము-స. సఫలము.
సార్థము-స. 1. జంతుసమూహము. 2.వర్తకజనసమూహము. 3. అర్థముతోఁ గూడినది. సమా. సార్థవాహుఁడు-1.వర్తకుఁడు. 2. ముఖ్యుఁడు.
సార్వభౌమము-స. ఉత్తరదిక్కుననుండు ఏనుఁగు.
సార్వభౌముఁడు-స. చక్రవర్తి.(వ్యు.సమస్తభూమి
సాల-వి. (శాల) 1.ఇల్లు.2.చావడి.[నేలువాఁడు.)
సాలగ్రామము-స. విష్ణుమూర్తి చిహ్నిత శిల.
సాలభంజిక-స. బొమ్మ, పుత్తళిక. [మద్దిచెట్టు.
సాలము-స. 1. వృక్షము. 2. ప్రాకారము. 3.
సాలావృకము-స. 1. కుక్క. 2. కోఁతి. 3. తోఁ
సాలీఁడు-చూ. సాలె. [డేలు. 4. నక్క.
సాలు-తె. 1. ఉన్నిబట్ట. 2. సన్నవివస్త్రము.రూ. సాలువు.

సాలె-వి. (శాలిక) నేఁతనేసి జీవించు ఒకజాతి. సమా. సాలీఁడు-1. సాలెవాఁడు. 2. సాలెపురుగు.సాలెపట్టు-సాలెపురుగు నేఁత.—పురుగు-బొడ్డునందుపుట్టిననూలువిడిచి వలనేయుపురుగు. —వాఁడు-తంతువాయుఁడు.
సాలోక్యము-స. సమానలోకత్వము. [2. ఒఱగు.
సాల్పడు-తె. (సాలు+పడు) 1. నిస్సారమగు.
సావలి-హిం. దుబుడక్కవాఁడు. రూ. సావలీఁడు.
సావాసము-వి. (సహవాసము) పొత్తు.
సావాసి-వి. 1. చెలికాఁడు. 2. అంతఃపురపు
సావి-తె. కాలము. [కావలివాఁడు.
సావిత్రి-స. 1. సరస్వతి. 2. పార్వతి. 3. సత్య
సావు-తె. రూ. చావు. [వంతునిభార్య.
సాసువులు-తె. ఆవాలు. [క్రి.సాహసించు.
సాహసము-స. 1. తెగువ. 2. దండోపాయము.
సాహాయ్యము-స. సహాయత్వము, తోడుపాటు.
సాహిణము-తె. గుఱ్ఱపుసాల.
సాహిణి-తె.గుఱ్ఱపువాఁడు. రూ.సాహిణీ.[త్యము.
సాహితి-స.1.అర్థజ్ఞానము. 2.కూడిక. రూ.సాహి
సాహేబు-హిం. ప్రభువు. రూ. సాయబు,సాయిబు.
సాహో-హిం. కటికవారుచేయు హెచ్చరిక.
సాళగము-స. తిలతండులన్యాయమునవైన రాగమేళనము. క్రి. సాళగించు-మిళితమగు. కృ.సాళ
సాళువము-స. ఒకతెగడేగ.రూ. సాళ్వము.[గింపు.

సి

సింగఁడు-వి. (సింహుఁడు) 1.నృసింహుఁడు.2. ఎఱుకువాఁడు.(స్త్రీ.సింగి.) 3.కోపించినవాఁడు.
సింగము-వి. సింహము. సమా. సింగపుఁబీట-సింహాసనము. [విల్లు. 2. విల్లు. రూ. సింగిణి.
సింగాణి-వి. (శార్ఙ్గము) 1. కొమ్ముతోఁ జేసిన
సింగారము-వి.(శృంగారము)అలంకారము.సమా. సింగారి-వి. శృంగారవతి.
సింగి-వి. ఎఱుకుది. సమా. —నాదము-పొడదుప్పికొమ్ముతోఁజేసిన సుషిరవాద్యము. (వ్యర్థసంభాషణ కీ పదము వాడుదురు)
సింగిలీకము-తె. పెద్దనల్లకోఁతి.
సిందురము-వి. 1. (సిందూరము) కుంకుమ.2. వావిలిచెట్టు.
సిందువారము-స. వావిలిచెట్టు. [దిరము)
సిందూరము-స. కుంకుమ. (వి. సిందురము. చెం
సింధురము-స. ఏనుఁగు. (వ్యు. కణఁతలనుండి మదము కాఱుచుండునది.)
సింధువు-స. 1. ఒకనది. 2. సముద్రము. 3. ఏనుఁగు. 4. నదము. 5. ఒకదేశము.
సింహము-స. 1. కేసరి. (వ్యు. హింసించునది.) (వి. సింగము.) 2. ఒకరాశి. 3. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము. సమా. సింహద్వారము-తలవాకిలి.—నాదము-వీరులుచేయు బొబ్బరింత.—సంహననుఁడు-సర్వాంగసుందరుఁడు. సింహావలోకనము-1. కడపటిపదము మొదటిపదముగానుంచుము క్తపదగ్రస్తము,పోవుచుపోవుచుఅప్పుడప్పుడు వెనుదిరిగిచూచుట. 2. సింహాసనము-సింహముఖ మేర్పఱచిన స్వర్ణ,రత్నమయ మైన
సిక-వి. (శిఖ) జుట్టు.రూ. సిగ.[ఉన్నతపీఠము.
సికత-స. 1. ఇసుకనేల. 2. మొరపనేల.
సికాయుంగరము-తె. ముద్దుటుంగరము.
సిక్తము-స. తడిసినది.
సిక్థము-స. 1. మైనము. 2. మెతుకు.
సిగ-చూ. సిక.సమా.—బంతి,సిగదండ-శేఖరము.
సిగము-వి. (శివము) ఆవేశము. రూ. సివము.
సిగరి-వి. శిఖరిణి. రూ. సిగర.
సిగరము-వి. శిఖరము.
సిగ్గు-తె. స్తుత్యాదులచేఁ గలుగు మనస్సంకోచము, లజ్జ. సమా. సిగ్గరి-సిగ్గుకలది, కలవాఁడు. —కత్తియ-సిగ్గుగలది. సిగ్గిఁడి-సిగ్గులేనిది,—లేనివాఁడు. క్రి. సిగ్గఱు-సిగ్గుచెడు. సిగ్గుపడు-సిగ్గుచెందు. సిగ్గిలు —పై—
సిడము-తె. 1. ధ్వజము. 2. ధ్వజస్తంభము.
సిడి-తె. 1. ఏతపుమ్రాను. 2. జాతరకునాటిన స్తంభముమీఁది అడ్డుమ్రాను.
సితము-స. 1. తెల్లనిది. 2. కట్టఁబడినది. సమా. సితపక్షము-శుక్లపక్షము.సితాభము-కర్పూరము. రూ. సితాభ్రము.
సితుఁడు-స. 1. శుక్రుఁడు. 2. తెల్లనివాఁడు.
సిద్ధాయము-వి. (సిద్ధాయము) వెచ్చపుపొమ్మవం

దుకూడఁబెట్టినధనము. [సిద్ధియ.
సిద్దె-తె. బంగవలె తోలుతోకుట్టినపాత్రము రూ.
సిద్ధము-స. 1.ఆయత్తమైనది. 2.ఈడేఱినది. సమా.
సిద్ధాంతము-1.స్థిరమైనపక్షము. 2.నవవిధజ్యోతిషగ్రంథములు. సిద్ధాంతి-1. జ్యోతిషము తెలిసినవాఁడు. 2. తత్త్వవేత్త. క్రి. సిద్ధాంతీకరించు-
సిద్ధాయము-స. కప్పము. [సిద్ధాంతముచేయు.
సిద్ధార్థము-స. తెల్లావాలు.
సిద్ధార్థి-స. ఏఁబదిమూఁడవసంవత్సరము.
సిద్ధార్థుఁడు-స. బుద్ధుఁడు.
సిద్ధి-స. 1.ఈడేఱుట. 2 అణిమాది. (సిద్ధులెనిమిది: అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము.) క్రి. సిద్ధించు.
సిద్ధుఁడు-స. అణిమాదిసిద్ధిపొందినవాఁడు.
సిధ్మము-స. సిబ్బెము. [2. పార్వతి.
సినీవాలి-స. 1. చంద్రకళకానవచ్చెడిఅమావాస్య.
సిబ్బి-తె. మూఁకుడు. [—కాఁడు.)
సిబ్బితి-తె. సిగ్గు. సమా. —కత్తె-సిగ్గుగలది. (పుం.
సిబ్బెము-వి. (సిధ్మము) దేహముపైఁగలుగుతెల్ల.
సిర-స. 1.నాడి. 2.ఈనె. [పొడ. రూ. సిబ్బియము.
సిరంగఁడు-వి. శ్రీరంగనాథుఁడు.
సిరంగము-వి. శ్రీరంగము.
సిరము-వి. (శిరము) తల.
సిరా-హిం. వ్రాయుటకుపయోగించు చాయ.
సిరి-వి. (శ్రీ) 1. లక్ష్మి. 2. సంపద. 3. శోభ. సమా. —గందము-శ్రీ చందనము. —గట్టు-శ్రీశైలము. —చూలి-మదనుఁడు. —మంతుఁ
సిలుగు-తె. చిక్కు. [డు-శ్రీమంతుఁడు.
సిలువ-తె. ఏసుక్రీస్తును బంధించి వధించినకొఱ్ఱు.
సివఁగి-చూ. చివఁగి.
సివము-చూ. సిగము.
సిసువు-వి. (శిశువు) పసిబిడ్డ.
సిస్పృక్ష-స. సృజింపనిచ్ఛ. (పుం. సిస్పృక్షువు.)
సిస్తు-తె. 1. అందము. 2. పన్ను.
సిళ్లు-తె. బరిగోల. రూ. సిడులు.

సీ

సీకాయ-తె. మానెఱిడ్డునుపోఁగొట్టు ఒకకాయ.
సీకారి-తె. పాటపాడువాఁడు.
సీత-స. 1. శ్రీరామునిభార్య. 2. నాఁగటిచాలు.
సీతభేది-తె. ఆమ (జిగట) విరేచనము. [పురుగు.
సీతాకోకచిలుక-తె. చిత్రవర్ణపుఱెక్కలుగలఒకసీతు
సీతాఫలము-తె. ఒకఫలవృక్షము, గానిపండు. [వు.
సీతు-వి. (శీతము) 1. చలి. 2. చలికాలము. రూ.
సీత్కారము-స. విసుఁగు, లేక బాధచేఁగలుగుధ్వని.
సీదరము-తె. 1. దారిద్ర్యము. 2.వి. (శ్రీధరము) పాము. 3. పాముకుబుసము. రూ. సీద్రము.
సీమ-తె. 1. దేశము. 2. ప్రదేశము. 3.రాజ్యము. 4. పరదేశము. స. 1. ఎల్ల. 2. పెడతల. సమా. సీమంతము-1. పాపట. 2.ఏడవనెలలో గర్భిణికిచేయుశుభకార్యము. సీమంతిని-ఆఁడుది.
సీమాటి-వి. (శ్రీమతి) భాగ్యశాలినియగు ఆఁడుది. (పుం. శ్రీమాఁజా.)
సీరము-స. నాఁగలి. సమా. సీరపాణి-బలరాముఁడు.
సీరి-స. సీరముకలవాఁడు, బలరాముఁడు.
సీల-తె. రూ. చీల.
సీలమంద-చూ. చీలమంద.
సీవనము-స. కుట్టుట. రూ. సేవనము.
సీవిరి-తె. 1. వింజామరము. 2. ఆలవట్టము.
సీసకము-తె. 1. కిరీటము. 2. ఒకరీతి కుస్తీపట్టు. స. సీసము. (వ్యు. పాదరసమునుబంధించునది.)
సీసము-స. సత్తు.
సీసా-హిం. బుడ్డి.

సు

సు-స. మంచి, మిక్కిలి అను నర్థములిచ్చు ఉపసర్గము. (సుదినము, సునాయాసము మొ.)
సుంకము-వి. (శుల్కము) 1. అమ్మెడుసరకులకు దొరతనమువారికిచ్చుపన్ను. 2.తఱుగు. 3. ప్రతిబంధము. [రీఁడు, సుంకీఁడు.
సుంకరి-వి. సుంకములతీయువాఁడు. రూ. సుంక
సుంకు-తె. 1.కంకిమీఁదిపూఁత. 2. గుగ్గిళ్లపైతవుడు. 3. వి. ప్రతిబంధము. రూ. సుంకము.
సుంత-తె. ఇంచుక. రూ. ఇసుమంత.
సుందరి-స. చక్కని ఆఁడుది. (వ్యు. లెస్సగాఆదరింపఁబడునది.)
సుందరుఁడు-స. చక్కనివాఁడు. [రింపఁబడునది.)

సుకము-వి. (సుఖము) సౌఖ్యము. రూ. సుగము. సమా. సుకవాసి-కష్టపడకుండువాఁడు, సుఖవాసి.
సుకరము-స. సులభము.
సుకలుఁడు-స. దాతయు భోక్తయునైనవాఁడు.
సుకిని-వి. (సుఖిని) సుకముగల ఆఁడుది.
సుకుమారము-స. కోమలము. (పుం. సుకుమారుఁడు. స్త్రీ. సుకుమారి.)
సుకృతము-స. 1. పుణ్యము. 2. శుభము.
సుకృతి-స. 1. పుణ్యుఁడు. 2. భాగ్యవంతుఁడు.
సుక్కురుఁడు-వి. శుక్రుఁడు.
సుఖము-స. 1. సౌఖ్యము. 2. స్వర్గము. క్రి. సుఖించు. సమా. సుఖవాసి-సుకవాసి.
సుఖి-స. సుఖముకలవాఁడు. (స్త్రీ. సుఖిని)
సుగము-చూ. సుకము.
సుగుడి-వి. (సుగుణి) సరసుఁడు.
సుగ్గడితము-వి. (సుఘటితము) తఱచైననేఁత.
సుడి-తె. 1. జలావర్తము. 2. రోమావర్తము. 3. అనిలావర్తము. సమా. —గట్టు-చక్రవాళము. —గాలి-వాత్య. —గొట్టు-గాలి. —గోరు-తంతిమీటుటకై వ్రేలికి వేసికొనులోహపుగోరు. —వాలు-చక్రాయుధము. క్రి. —ఁబడు-సుడివడు. —గొను-చుట్టుకొను. —వడు-1. చుట్టుకొను. 2. కలఁతపడు. 3. చలించు. —వోవు-వ్యర్థమగు. [2. తులువ.
సుడియ-తె. 1. తమలపాకులబరువులో సగము.
సుడియు-తె. 1. చుట్టిచుట్టివీచు. 2. చుట్టుకొను.
సుడుము-తె. నూఱుగొత్తెలగుంపు.
సుత-తె. మొదలుకొని. స. కూఁతురు. [సుతలాం.
సుతరాం-వ్యావహారికము, బొత్తిగా. రూ. సుతరాము,
సుతి-వి. (శ్రుతి) గాయకునకు సాయముగా తంతి మున్నగువానిచేఁగలిగించు షడ్జధ్వని. [చును.)
సుతుఁడు-స. కొడుకు. (వ్యు. తల్లిచేనిని ప్రసవిం
సుత్తె-తె. లోహములను సాగఁగొట్టు సాధనము, తాపఘ. రూ. సుత్తియ.
సుత్రాముఁడు-స. ఇంద్రుఁడు. (వ్యు. లోకములను లెస్సగా రక్షించువాఁడు) రూ. సూత్రాముఁడు.
సుద-తె. కొన. [గలది.)
సుదతి-స. ఆఁడుది. (వ్యు. చక్కని పలువరుస
సుదర్శనము-స. 1. విష్ణుచక్రము. (వ్యు. మంచిదర్శనముగలది.) 2. మేరుపర్వతమందలినేరేడుచెట్టు.
సుదాయము-స. పెండ్లియందు అల్లునికిఆఁడుబిడ్డకు
సుదూరము-స. మిక్కిలిదూరము. [ఇచ్చుఅరణము.
సుద్ద-వి. (శుద్ధము) తెల్లమన్ను. [సరిపఱచు.
సుద్దము-వి. (శుద్ధము) నిర్దోషము. క్రి. సుద్దగించు-
సుద్ది-వి. (శుద్ధి) 1. వృత్తాంతము. 2. పరిశుద్ధి.
సుధ-స. 1. అమృతము. 2. పాలు. 3. సున్నము. 4. ఇటిక. సమా. సుధాంశువు-చంద్రుఁడు, అమృతకిరణుఁడు. సుధాకరుఁడు- —పై.—
సుధర్మ-స. 1. దేవసభ. 2. శ్రీకృష్ణునిసభ.
సుధి-స. విద్వాంసుఁడు. (వ్యు. మంచిబుద్ధికలవాఁడు.)
సునాయాసము-స. మిక్కిలి సులభము.
సునాసీరుఁడు-స. ఇంద్రుఁడు. రూ. శునాసీరుఁడు. (వ్యు. మంచిసేనాగ్రభాగముకలవాఁడు.)
సున్న-వి. (శూన్యము) అనుస్వారము. 2. అభావము. క్రి. సున్నగిల్లు-గుండ్రమగు.
సున్నము-వి. (చూర్ణము) తెల్లని కారపు మన్ను. సమా. సున్నపుఱాయి-సున్నముగలఱాయి.
సున్ని-తె. నలుఁగునకై పచ్చిపెసలు మొ. వాని విసరిచేసిన పిండి.
సున్నితము-వి. (సునిహితము) కచ్చితము, చక్కని.
సుపర్ణుఁడు-స. గరుత్మంతుఁడు. (వ్యు. మంచిఱెక్కలు కలవాఁడు.) [నిండించువాఁడు.)
సుపర్వుఁడు-స. వేలుపు. (వ్యు. లెస్సగాఅభీష్టములు
సుపాణి-తె. 1. ముత్తెమందలి శుభ్రమైననీరు. 2. శుభ్రమైన నీరుముత్తెము. రూ. సుప్పాణి.
సుప్తి-స. 1. నిద్ర. 2. తిమ్మిరి.
సుప్రతీకము-స. ఈశాన్యదిక్కునందలి యేనుఁగు.
సుబ్బు-తె. బయలుపడు. [డు.)
సుబ్రహ్మణ్యుఁడు-స. కుమారస్వామి. (వి. సుబ్బఁ
సుభగ-స. 1. మనోహరురాలు. 2. భాగ్యవతి.
సుభిక్షము-స. (సులభభిక్షముకలది) కఱవులేనిది.
సుమంగలి-స. ముత్తైదువ, సువాసిని.
సుమనస్సు-స. 1. పువ్వు. 2. వేలుపు. 3. విద్వాంసుఁడు. [తోఁగూడినది.
సుమము-స. పువ్వు, కుసుమము. (వ్యు. తుమ్మెదల

సుమారు-హిం. కొంచెమెచ్చుతగ్గు, ఇంచుమించు.
సుమాళము-తె. సంతోషాదులచేఁగలుగు పారవశ్యము. క్రి. సుమాళించు, సుమాళమునొందు.
సుముఖుఁడు-స. 1. విద్వాంసుఁడు. 2. ప్రసన్నుఁడు. (వ్య. విముఖుఁడు.)
సుమేరువు-స. మేరుపర్వతము. (వ్యు.శిఖరములచే నక్షత్రాదులను వహించునది.)
సుర-తె. 1. గాలిసుడి. 2. గాలి. 3. పెద్ద.సమా. సురటి-(సుర+అంటు+ఇ) వట్రువ విసనకఱ్ఱ. సురకాని-కానిలో నాలవభాగము. —గాలి-సుడిగాలి. —మాయి-మిక్కిలినల్లనిది.—మాలి-గాలినించిన తలగడ.స. 1.కల్లు. 2. బ. వేలుపులు. (వ్యు. సముద్రమందు పుట్టిన అమృతము కలవారు. సమా. —గవి-కామధేనువు. —జ్యేష్ఠుఁడు-బ్రహ్మ.—దీర్ఘిక-గంగ.—ద్విషుఁడు-అసురుఁడు. —నిమ్నగ - దేవగంగ. —పతి - ఇంద్రుఁడు. —లోకము - స్వర్గము. సురాచార్యుఁడు - బృహస్పతి. సురాలయము - మేరుగిరి. సురోదము-కల్లుసముద్రము.
సురంగము-స. సౌరంగము.
సురతము-స. స్త్రీపురుషులకలయిక, రతి.
సురతాణి-వి. (సురత్రాణ) 1. ఇంద్రుఁడు. 2.ఇంద్రాణి.
సురపున్నాగము-స. ఒకతెగ పొన్న. (వి. సుర పొన్న.)
సురభి-స. 1. కామధేనువు. 2. ఆవు. 3. వాసనకలువ. 4. సంపెఁగ. 5. మంచివాసనగలది. 6. మనోజ్ఞమైనది. క్రి. సురభీకరించు-మంచివాసనకలదిగాఁజేయు.
సురభిళము-స. మంచివాసనకలది.
సురాళము-తె. 1. భూతావేశముచే తలత్రిప్పుట.2. కోపావేశము.
సురాళించు-తె. దిగఁదుడుచు.
సురిగ-తె. చిన్నకొమ్మ.
సురియ-వి. చూ. చురియ. సమా.సురియాళు,సురేయాళు- (సురియ+ఆళు) మాలవాఁడు.
సురుఁగు-తె. 1. అదృశ్యమగు. 2. పాఱు. 3. జాడగాఁబోవు. 4. చలించు.
సురుడు-తె. దివ్వటికి మాఱుగా కాల్చిపట్టుకొను వెలుతురుకట్టెలకట్ట. రూ. సుదుడు.
సులభము-స. సుఖముగా లభించునది. (వ్య. దుర్లభము.)
సులువు-వి. చులకనైనది. రూ. సుళువు.
సులోచనము-స. ముక్కద్దము.
సువర్ణము-స. 1. బంగారు. 2. మాడ. 3. మంచివర్ణముగలది.
సువారము-తె. వంట.
సువాసిని-స. పేరంటాలు, ముత్తైదువ.
సుషమ-స. మిక్కిలిశోభ.
సుషమము-స. 1. మనోజ్ఞమైనది. 2. సమానమైనది.
సుషి-స. బెజ్జము.
సుషిరము-స. 1. బెజ్జము. 2. బెజ్జములుగల పిల్లనఁగ్రోవి మొదలగు వాద్యము.
సుషుప్తి-స. ఒడలెఱుఁగని నిద్ర.
సుషుమ్న-స. ఒకనాడి.
సుషువు-స. 1. చక్కన. 2. బాగు. 3. ఆరోగ్యము.
సుప్తి-హిం. సోమరితనము.
సుహృదుఁడు-స. మిత్రుఁడు. (వ్యు. మంచిమనస్సు కలవాఁడు.)
సుళువు-చూ. సులువు.
సుళ్లమారి-తె. 1. సుడులుగలవాఁడు. 2. చుట్లఁబెట్టువాఁడు.

సూ

సూకరము-స. పంది. రూ. శూకరము. (వ్యు. ఎక్కువపిల్లలనీనునది.)
సూక్ష్మము-స. 1. అణువు. 2. సన్నము.
సూచకము-స. 1. సూది. 2. నక్క. 3. కుక్క. 4. కాకి. 5. పిల్లి.
సూచకుఁడు-స. 1. కొండెగాఁడు. 2. బోధచేయువాఁడు.
సూచన-స. 1. జాడ. 2. గ్రుచ్చుట. 3. తెలుపుట. 4. చూపు. క్రి. సూచించు. జాడగాఁదెలియఁజేయు.
సూచి-స. సూది.
సూచిక-స. 1. సూది. 2. తెలియఁజేయునది.
సూటి-తె. 1. గుఱి. 2. విధము. 3. ఆవులు మొ. గర్భముధరించుట.సమా.—కాఁడు-1.గుఱికాఁడు. 2. అందగాఁడు. క్రి. —పడు-సరితాఁకు.
సూడిగములు-తె. 1.గాజులు. 2.చేతికడియములు.
సూడిద-తె. కానుక.
సూడు-తె. 1. పగ. 2. పగవాఁడు. సమా. —కాఁడు-శత్రువు. క్రి. సూడించు-పగగొను.రూ. సూడుకొను, —పట్టు.

సూతకము-స. 1.జాతాశౌచము. 2.మృతాశౌచము.
సూతి-స. 1. కుట్టు. 2. ప్రసవము.
సూతిక-స. బాలెంతరాలు.
సూతుఁడు-స. 1.సారథి. 2.బట్టువాఁడు. 3.వడ్రంగి.
సూత్రము-స. 1. నూలిపోఁగు. 2. జన్నిదము. 3. ఏర్పాటు. 4. శాస్త్రాదిసూచనాగ్రంథము. సమా. సూత్రధారుఁడు-1. ఆటాడించువాఁడు. 2. నడపువాఁడు. 3.వడ్రంగి. క్రి.సూత్రపడు-జతపడు. సూత్రించు-సూత్రముచేయు.
సూదనము-స. 1.చంపుట. 2.చంపునది.
సూదము-స. వండినపప్పు.
సూది-వి. (సూచి) గుడ్డలుకుట్టుసాధనము. సమా. సూదంటుఱాయి-సూదిఱాయి,అయస్కాంతము.
సూదుఁడు-స. వంటవాఁడు.
సూన-స. 1. కూఁతురు. (వ్యు. పుట్టినది.) రూ. ప్రసూన. 2. కొండనాలుక. 3. వధస్థానము. సమా. —గాఁడు-చంపువాఁడు. సూనరి-1. చంపువాఁడు. 2. పూలమ్మువాఁడు.
సూనము-స. 1.ప్రసవము. 2.పూవు. 3.శూన్యము.
సూనుఁడు-స. 1.కొడుకు. 2.తమ్ముఁడు. 3.సూర్యుఁడు.(వ్యు. పుట్టువాఁడు.) రూ. ప్రసూనుడు.
సూనువు-స. కూఁతురు.
సూనృతము-స. 1. శుభము. 2. ప్రియము,సత్యమైనది.(మాట) [వంటవాఁడు. రూ. సూపుఁడు.
సూపము-స. వండినపప్పు. సమా. సూపకారుఁడు-
సూయాణము-వి. (సుయానము) శత్రు భయంకరమైన దండయాత్ర.
సూరణము-స. కందగడ్డ. [మైన దండయాత్ర.
సూరి-స. 1. సూర్యుఁడు. 2. పండితుఁడు.
సూరెపుటము-వి. సూర్యపటము.
సూరెలు-తె. పార్శ్వములు. సమా. సూరెపాను-ఆలవట్టము. క్రి. సూరెగిల్లు-ప్రక్కకొదుగు.
సూర్యుఁడు-స. వెలుఁగుఱేఁడు. (వ్యు. వ్యాపారములందు ప్రేరేఁచువాఁడు.) సమా. సూర్యకాంతము-సూర్యరశ్మి సోఁకుటచే ప్రజ్వరిల్లు ఒకఱాయి.—తనయ-యమున. —తనయుఁడు-1. యముఁడు. 2. శని. 3. కర్ణుఁడు. —పటము-ఒకరకము మేలు మొకమలు. సూర్యానువర్తిని-ప్రొద్దుతిరుగుడుచెట్టు.
సూల-వి. శూలరోగము.
సూసకము-తె. స్త్రీలు తలసుధరించు తిరుగుడుబిల్ల.
సూసరి-తె. సున్నముపూయువాఁడు.

సృ

సృక్వము-స. పెదవిమూల, సెలవి. రూ. సృక్కి.
సృగము-స. భిండివాలము, సాఁగు.
సృగాలము-స.నక్క. రూ. శృగాలము. (వ్యు. మాం
సృజన-స. సృష్టి. క్రి.సృజించు. [సము దినునది.)
సృణి-స. అంకుశము.
సృణిక-స. చొంగ. రూ. సృణీక.
సృతి-స. 1. త్రోవ. 2. పోక.
సృష్టి-స. 1. సృజించుట. 2. స్వభావము.

సె

సెక-వి. (శిఖ) 1. జ్వాల. 2. వేఁడిమి. రూ. సెగ, సెవ. సమా. —కంటి-శివుఁడు. —వెలుఁగు-సూర్యుఁడు. —ఱేఁడు-అగ్ని.
సెగ్గము-తె. రోఁత. రూ. సెగ్గు. క్రి. సెగ్గించు-రో
సెజ్జ-వి. (శయ్య) పడక. [యు. కృ. సెగ్గింపు.
సెట్టి-వి. (శ్రేష్ఠి) 1. కోమట్లలోనగువారి పట్టపు
సెపియించు-వి.శపియించు. [పేరు. 2.వర్తకుఁడు.
సెబాసు-హిం. బళీ. రూ. సేబాసు.
సెబ్బర-తె. చెడుగు. రూ. సెబ్బ.
సెమ్మె-వి. (శమ్య) దీపస్తంభము.
సెర-తె. కంటియందలిరేఖ.
సెరగు-తె. ఆపద.
సెల-వి. (శిల) 1. సెలయేఱు. 2.బాణపుములికి. 3. (శల్యము) ఏదుపందిముల్లు. 4. మునికోలయందలి ఇనుపముల్లు. 5. బాణము. 6. వ్రణమునుండి చీము వ్యాపించు రంధ్రము. సమా.—కట్టె-బాణము. —గోల-పసులమేపువాని కోల, కల్లుగీఁచువానికత్తి. —పంది - ముండ్లపంది. —పుండు-నారికుఱుపు. —యూట-కొండయూట. —యేఱు-నిర్ఝరము. క్రి. —వడు. —వాఱు, సెలవేయు-(పుండు) చీముకాఱు.
సెలగ-తె. రెమ్మ.సమా. సెలగొమ్మ-ఉపశాఖ. [గత్తి.
సెలగు-తె. ఖండించు. రూ. చెలగు, సెలవు. సమా. సెల

సెలయు-తె. 1. విజృంభించు. 2. చిమ్ము. రూ. [చెలయు.
సెలవి-తె. పెదవిమూల, సృక్వి.
సెలవు-తె. 1. సెలగు. 2.ఆజ్ఞ. 3.ఉపయోగము. క్రి. సెలవిచ్చు-ఆజ్ఞాపించు.
సెలసు-తె.ఒకానొకచెట్టు. సమా. —విల్లు-సెలసు బద్దలతోఁ జేసినవిల్లు. రూ. సెలవిల్లు.
సెల్లా-తె. సన్నవివస్త్రము.
సెల్లుఁడు-వి. శల్యుఁడు.

సే, సై

సేకము-వి. సెగ. స. 1. తడుపుట. 2. చల్లుట.
సేకరము-వి. సంగ్రహము. క్రి. సేకరించు.
సేకరించు-తె. 1.తెప్పిఱిల్లు. 2.వి.సంగ్రహించు.
సేగి-తె. 1. నష్టి. 2. కీడు.
సేచనము-స. 1. చల్లుట. 2. తడుపుట.
సేతువు-స. నీటికట్ట.
సేద-వి. (స్వేదము) బడలిక. [డు-కృషీవలుఁడు.
సేద్యము-వి. (సేవ్యము) కృషి. సమా. సేద్యకాఁ
సేన-తె. అధికము. స. దండు. సమా. సేనాముఖము-1.(3 రథములు, 3 ఏనుఁగులు, 9 గుఱ్ఱములు, 15 కాల్వురుగల) సేన.2.సేనకుముం
సేనము-తె. చిన్నయులి, ఛీరణము. [దుభాగము.
సేనాని-స.1.కుమారస్వామి.(వ్యు.దేవసేననునడపు
సేపు-తె. కాలము. [వాఁడు.) 2. సేనాధిపతి.
సేమంతిక-స. చేమంతి. [2. శుభము.
సేమము-వి. (క్షేమము) 1. ఉన్నదిచెడకుండుట.
సేరు-తె. 1. ఎనిమిదిపలములు. 2. పెద్దపడి.
సేల-వి. (చేల) వస్త్రము.
సేవ-స. 1. శుశ్రూష. 2. కొలువు.
సేవకుఁడు-స. కొలువుడుకాఁడు. [కొలుచు.
సేవనము-స. 1. కొలువు. 2. కుట్టు.క్రి. సేవించు-
సేవ్యము-స. సేవింపఁదగినది.
సేస-వి. (శేష) 1. అక్షత. 2. సేసఁబ్రాలు. 3. పాపట. సమా. —ఁబ్రాలు-తలఁబ్రాలు. —కొప్పు-కొండెసిగ., [తోఁబుట్టువు.
సై-వి. (సహ) తోడ. రూ. సయి.సమా.సైదోడు-
సైంధవము-స. గుఱ్ఱము. (వ్యు. సింధుదేశమునఁ బుట్టినది.)
సైఁచు-వి. (సహించు) 1. ఓర్చు. 2. రుచించు. రూ. సయిఁచు. కృ. సైఁపు,సయిఁపు,సైఁపుడు,
సైఁదము-తె. గోదుమపిండి. [సయిఁపుడు.
సైకతము-స. 1. ఇసుకదిబ్బ. 2. ఇసుకనేల.
సైకము-స. సూక్ష్మము. రూ. సయికము.
సైగ-వి. (సంజ్ఞ) హస్తాదులసంజ్ఞ. రూ. సయిగ.
సైతము-వి. (సహితము) కూడ. రూ. సయితము.
సైనికుఁడు-స. 1. సేనాపతి. 2. సేనలోనివాఁడు.
సైన్యము-స. సేన. [వలికత్తె. 3. సంకరజాతిస్త్రీ.
సైరంధ్రి-స. 1. గట్టువాలు. 2. అంతఃపురవు కా
సైరణ-వి. (సహనము) ఓర్పు. రూ. సయిరణ. క్రి. సైరించు, సయిరించు.
సైరికుఁడు-స.దున్నెడువాఁడు.[మైనది)2.స్వర్గము.
సైరిభము-స.1.దున్న.(వ్యు.సీరిభ(కర్షక)సంబంధ

సొ, సో

సొంటి-వి. (శుంఠి) ఎండిన అల్లము.
సొంబు-తె. తప్పు, దోషము.
సొంతము-వి. (స్వతంత్రము) స్వకీయము.
సొంపు-తె. 1. సమృద్ధి. 2. సంతోషము. 3. ప్రసన్నత. 4. సుఖము. 5. సౌందర్యము. క్రి. సొంపిల్లు-సొంపగు. రూ. సొంపిలు.
సొగటాలు-తె. (సొగపు+ఆటలు) పగడసాలాట.
సొగటు-తె. వాడు.
సొగపు-తె. చొక్కు, పారవశ్యము.
సొగయు-తె. 1. చొక్కు, పరవశత్వమొందు. 2. మూర్ఛిల్లు. కృ. సొగపు, సొగయిక.
సొగసు-తె. అందము. (వ్యు. సొగయించునది) సమా. —కత్తె-విటకత్తె. (పుం. —కాడు.)
సొగియించు-వి. సుఖించు.
సొగియు-తె. ఇంపగు.
సొచ్చెము-తె. 1. అధికము. 2. వి. స్వచ్ఛము.
సొటసొట-తె. కార్శ్యము.క్రి. —వోవు-కృశించు.
సొట్ట-చూ. చొట్ట.
సొత్తు-వి. (స్వత్వము) సొమ్ము.
సొద-వి. చితి, పీనుఁగునుకాల్చుటకుచేర్చినకట్టెలు లోనగువానిప్రోగు. [నూఁగు.3.ఊటకాలువ.
సొన-తె.1.గ్రుడ్డులోనిజెన.2.ఆకుల.కాయలమీఁది

సొన్నము-వి. (స్వర్ణము) బంగారు. సమా. సొన్నారి-అగసాలెవాఁడు.
సొబగు-చి. (సుభగ) చక్కఁదనము. [2. విటుఁడు.
సొబగుఁడు-వి. (సుభగుఁడు) 1. చక్కనివాఁడు.
సొమ్మ-తె. మూర్ఛ. క్రి. —గొను, —వోవు, —సిల్లు-మూర్ఛిల్లు. [ణము. 3. గోధనము.
సొమ్ము-వి. (స్వమ్ము) 1. ధనము. 2. ఆభర
సొఱ-తె. తుంబితీఁగ. రూ. సొఱ్ఱ.
సొరంగము-వి. (సురంగము) గుహవలెతొలిచిన
సొరగు-తె. లీనమగు. [రంధ్రము.
సొరదోఁకి-తె. దురాచారుఁడు.
సొరపు-తె. కృశము.
సొరము-వి. స్వరము.
సొరిది-తె. 1. క్రమము. 2. వరుస.
సొరుగు-తె. మూర్ఛిల్లు.
సొలపు-తె. 1. పారవశ్యము. 2. విముఖత్వము.
సొలయు-తె. 1. మూర్ఛిల్లు. 2. వెనుదీయు. 3. వైముఖ్యమొందు. 4. వైరస్యమొందు. కృ. సొల
సొవ-తె. జాడ. రూ. సవ. [యిక, సొలపు, సొలిమిడి.
సొసాయించు-తె. మందలించు.
సోఁకు-తె. 1. తగులు. 2. గ్రహమావేశించు. కృ. 3. స్పర్శము. 4. రాక్షసుఁడు. సమా. —ఁజుక్క-మూలానక్షత్రము. —టొజ్జ-శుక్రుఁడు. —దయ్యము-వాయువు. —ఱేఁడు-నైరృతి.
సోఁకుడు-తె. 1. స్పర్శము. 2. గ్రహావేశము. 3. పిశాచము. 4. రాక్షసుఁడు.
సోగ-తె. 1. దీర్ఘము. 2. కోమలము.
సోడు-తె. బ్రహ్మరంధ్రము, మాడపట్టు.
సోఢ-స. 1. ఓపువాఁడు. 2. ఓర్చువాఁడు.
సోణము-తె. నాసామూలము.
సోద-తె. గచ్చు, గార.
సోదన-వి. 1. శోధనము. 2. శకునార్థము రామాయణాది గ్రంథములందు దారమువేసి శోధించుట. క్రి. సోదించు. [దర్యుఁడు.)
సోదరి-స. తోడఁబుట్టినది. (పుం. సోదరుఁడు, సో
సోదె-వి. (చోద్యము) రాఁగల మేలుకీడులనుగూర్చి చేయుప్రశ్నము. రూ. సోదియ. సమా. —కత్తె-సోదెచెప్పునది.
సోదెము-వి. (చోద్యము) ఆశ్చర్యము. రూ. సోద్దెము,
సోన-తె. 1. సన్నని వాన. 2. వాన. [చోద్దెము.
సోపనము-వి. (సోపానము) మెట్టు.
సోపప్లవుఁడు-స. రాహువుచే పట్టఁబడినవాఁడు.
సోపానము-స. మెట్టు. రూ. సౌపానము.
సోబ-వి. శోభ.
సోబనము-వి. శోభనము.
సోబె-వి. సిబ్బెము. [సోమము.
సోమ-వి. 1. శ్రమము. 2. పరాక్రమము. రూ.
సోమము-వి. పరాక్రమము. స. 1. తిప్పతీఁగ. 2. జలము. సమా. సోమధార-ఆకాశగంగ. —పీథి-సోమపానముచేయువాఁడు. —యాజి-యజ్ఞము చేసినవాఁడు. (వి. సోమాసి) —లత-తిప్పతీఁగ. —సూత్రము-పానవట్టమునుండి నీళ్లుపోవుదారి.
సోమాసి-వి. సోమయాజి.
సోమించు-తె. 1. సరిపోలు. 2. పరాక్రమించు. 3. విజృంభించు. 4. వ్యాపించు. [నియు.)
సోమిదమ్మ-వి. సోమయాజిభార్య. (సోమిసాని అ
సోము-వి. 1. సుఖము. 2. ఆసక్తము. సమా. సోమరి-అలసుఁడు, మందుఁడు.
సోముఁడు-స. 1. చంద్రుఁడు. (వ్యు. అమృతమునఁ బుట్టినవాఁడు.) 2. శివుఁడు. 3. కుబేరుఁడు. 4. వాయువు. సమా. సోమవారము-వారములో రెండవదినము. సోమోద్భవ-నర్మదా
సోయగము-తె. చక్కఁదనము. [నది.
సోరణము-తె. గవాక్షము. రూ. సోరణగండ్లు.
సోల-తె. నికుంచము.
సోలము-తె. 1. మత్తు. 2. చొక్కు.
సోలు-తె. వివశత్వమొందిప్రాలు. కృ. సోలింత.

సౌ

సౌందర్యము-స. చక్కఁదనము.
సౌకర్యము-స. 1. అనాయాసము. 2. సూకరభావము.
సౌకుమార్యము-స. సుకుమారత్వము.
సౌఖశాయనికుఁడు-స. 1. రాజులను నిద్రమేలుకొలుపువాఁడు. 2. సుఖనిద్రయా యని ప్రశ్నించు
సౌఖ్యము-స. సుఖము. [వాఁడు.
సౌగంధికము-స. చెంగలువ.

సౌగంధ్యము-స. వాసన.
సౌచికుఁడు-స. కుట్టుపనివాఁడు.
సౌజన్యము-స. సుజనత్వము.
సౌదామని-స. మెఱపు. రూ. సౌదామిని. (వ్యు.దండవలె దీర్ఘాకారముగలది)
సౌదాయికము-స. స్త్రీకిచ్చిన ధనము.
సౌధము-స.రాజగృహము.[వ్యు.సుధ (సున్నము) గలది.]
సౌనికుఁడు-స. మృగ,పక్షులఁజంపి విక్రయించి జీవించువాఁడు.
సౌప్తికము-స. నిద్రించుటలోనగుసమయములందు శత్రువులపైఁబడి చంపుట.
సౌభాగినేయి-స. భాగ్యవతికూఁతురు. (పుం. సౌభాగినేయుఁడు.)
సౌభాగ్యము-స. సుభగత్వము.
సౌభ్రాత్రము-స. మంచితోడఁబుట్టుదనము.
సౌమనస్యము-స. సుమనోభావము.
సౌమ్య-స. నలువదిమూఁడవ సంవత్సరము.
సౌమ్యగంధి-స. గులాబిపూవు.
సౌమ్యుఁడు-స. 1. బుధుఁడు. (వ్యు. సోముని కొడుకు.) 2. తిన్ననివాఁడు. 3. ఒప్పినవాఁడు.
సౌరభము-స. 1. వాసన. 2. ఎద్దు.
సౌరభేయము-స. ఎద్దు. (స్త్రీ. సౌరభేయి.)
సౌరభ్యము-స. 1.వాసన. 2.ఒప్పిదము, 3. గుణగౌరవము.
సౌరి-స. 1. శని. 2. యముఁడు. (వ్యు.సూర్యుని కొడుకు.)
సౌరికుఁడు-స. కల్లమ్మువాఁడు.
సౌరు-తె. 1. అందము. 2. విధము. రూ.సవురు.
సౌవర్ణకరణి-స. మంచివన్నెను కలిగించు ఓషధి.
సౌవిదల్లుఁడు-స. అంతఃపురపుకావలివాఁడు. రూ. సౌవిదుఁడు. (వ్యు. స్త్రీలను గాచియుండువాఁడు.)
సౌశీల్యము-స. సుశీలత్వము.
సౌష్ఠవము-స. సుష్ఠుభావము.
సౌహార్దము-స. సుహృద్భావము, స్నేహము. రూ. సౌహృదము, సౌహృద్యము.

స్క, స్ఖ, స్త

స్కందుఁడు-స. కుమారస్వామి. (వ్యు.శత్రువులను శోషింపఁజేయువాఁడు.)
స్కంధము-స.1.మూఁపు. 2.చెట్టుబోదె. 3.యుద్ధము.4.సమూహము. 5.శరీరము.సమా.స్కంధపట్టిక-గందపట్టె.—శాఖ-మ్రాని మొదటికొమ్మ.
స్కంధావారము-స.1.దండువిడిసినచోటు.2.దండు.
స్కన్నము-స. జాఱినది.
స్ఖలనము-స. 1. జాఱుపాటు. 2. తొట్రుపాటు. [క్రి. స్ఖలించు.
స్ఖలితము-స.1.జాఱినది.2.తొట్రుపడినది.3.కొట్టువడినది.
స్ఖాలిత్యము-స.స్ఖలితభావము, పొరపాటు.
స్తంబము-స. 1. వరిలోనగువానిగంట. 2. బోదెలేని చిన్న చెట్టు.
స్తంబేరమము-స. ఏనుఁగు. (వ్యు. పొదలయందు క్రీడించునది.)
స్తంభనము-స. 1. మ్రానుపడఁజేయుట. 2.మంత్రశక్తిచే అగ్నిలోనగువానిశక్తి నడఁగఁజేయుట. క్రి. స్తంభించు-మ్రానుపడు.
స్తంభము-స. 1. కంబము. 2. మ్రానుపాటు.
స్తంభయిత-స. స్తంభించువాఁడు.
స్తనము-స. కుచము. (వి. చన్ను) సమా. స్తనంధయ-పాలుత్రాగు ఆఁడుబిడ్డ. (పుం. స్తనంధయుఁడు.)
స్తనయిత్నువు-స. 1. మబ్బు. 2. ఉఱుము. (వ్యు. మ్రోయునది.)
స్తనితము-స. ఉఱుము.
స్తన్యము-స. చనుఁబాలు.
స్తబకము-స. పూగుత్తి.
స్తబ్ధము-స. 1.అడఁగినది.2.ముడిఁగినది. సమా. స్తబ్ధరోమను-పంది.
స్తవము-స. స్తోత్రము.
స్తిమితము-స. 1. కదలనిది. 2. తడిసినది.
స్తుతము-స. స్తోత్రముచేయఁబడినది.
స్తుతి-స. స్తోత్రము. క్రి. స్తుతించు. సమా. —పాఠకుఁడు-బట్టువాఁడు.
స్తుత్యము-స. స్తుతింపఁదగినది.
స్తూపము-స. మట్టి మొదలగువాని దిబ్బ.
స్తేనుఁడు-స. దొంగ.
స్తేమము-స. తడియుట.
స్తేయము-స. దొంగతనము.
స్తేయి-స. దొంగ.
స్తైన్యము-స. దొంగతనము.
స్తోకము-స. 1. నీటిబొట్టు. 2. వానకోయిల. 3. అల్పము.
స్తోత్రము-స. పొగడిక.
స్తోమము-స. 1. సమూహము. 2. స్తోత్రము. 3. యజ్ఞము.
స్త్రీ-స. ఆఁడుది. (స్త్రీ జాతులు నాలుగు: పద్మిని.

చిత్రిణి, హస్తిని, శంఖిని) సమా.—ఘోషము-వేకువ. —ధనము-పెండ్లిమున్నగు సమయములలో స్త్రీ కిచ్చిన ధనము. —ధర్మిణి-ఋతుమతి, ముట్టుది.

స్థ

స్థండిలము-స. వ్రతి పండుకొనుటకు దర్భాదులు పఱచినభూమి.
స్థగనము-స. కప్పు.
స్థగితము-స. కప్పఁబడినది.
స్థపతి-స. 1. శిల్పి. 2. అంతఃపురపుకావలివాఁడు.
స్థలము-స. మెట్టనేల. రూ. స్థలి.
స్థవిరుఁడు-స. ముసలివాఁడు. (స్త్రీ. స్థవిర.)
స్థవిష్ఠము-స. మిక్కిలిస్థూలము.
స్థవీయము-స. రెంటికంటె మిక్కిలిస్థూలము.
స్థాండిలుఁడు-స. స్థండిలభూమియందు శయనించిన వాఁడు, రూ. స్థండిలశాయి.
స్థాణువు-స. 1. మేకు. 2. శివుఁడు. 3. కొమ్మలు లేనిమోడు. 4. స్థిరమైనది.
స్థాత-స. ఉండువాఁడు.
స్థాతవ్యము-స. ఉండఁదగినది.
స్థానము-స. 1. చోటు. 2. ఉనికి. 3. విలుకాని యుద్ధమప్పటి నిలుకడ. (ఇది పంచవిధము: ఆలీఢము, ప్రత్యాలీఢము, సమపదము, విశాఖము, మండలము)
స్థానాపతి-స. మధ్యవర్తి.
స్థాని-స. స్థానముకలది.
స్థానికుఁడు-స. 1. స్థానాధిపతి. 2. గుడిపారుపత్తెకాఁడు.
స్థానీయము-స. పట్టణము.
స్థాపత్యుఁడు-స. హెగ్గడి.
స్థాపనము-స. 1. నిలుపుట. 2. సమాధిచేయుట. క్రి. స్థాపించు. (పుం. స్థాపకుఁడు.)
స్థాపితము-స. 1. నిలుపఁబడినది. 2. నిశ్చయింపఁబడినది.
స్థాయి-స. ఉండునది.
స్థాలము-స. కంచము.
స్థాలి-స. వంటకుండ. సమా. స్థాలీపులాకన్యాయము-కుండెఁడు అన్నములో ఒకమెతుకును పట్టి చూచుటవలెఒకటింబట్టిపూర్ణవిషయమెఱుఁగుట.
స్థావరము-స. 1. వింటినారి. 2. కొండ. 3. కదలినది. (వ్య. జంగమము.)
స్థావిరము-స. వృద్ధత్వము.
స్థాసకము-స. 1. చేతనిడినకుంకుమ మొ. 2. నీరులోనగువాని బుగ్గ.
స్థితము-స. 1. ఉన్నది. 2. నిలుచున్నది. 3. నిశ్చయింపఁబడినది. 4. ప్రతిజ్ఞచేయఁబడినది.
స్థితి-స. 1. ఉనికి. 2. కూర్చుండుట. 3. నిలుకడ. 4. మేర.
స్థిర-స. భూమి.
స్థిరము-స. 1. కొండ. 2. చెట్టు. 3. మోక్షము. 4. నిలుకడైనది.
స్థిరుఁడు-స. శని. సమా. స్థిరవారము-శనివారము.
స్థూణ-స. 1. స్తంభము. 2. ఇనుపప్రతిమ.
స్థూలము-స. 1. గుడారము. 2. బలిసినది. సమా. స్థూలనాసకము-పంది. —బుద్ధి-పైచూపు. —లక్షుఁడు-1. మిక్కిలియీవికాఁడు. 2. మిక్కిలివెచ్చకాఁడు. స్థూలోచ్చయము-1. పెద్దతాయి. 2. బొటిమ.
స్థేమము-స. శరీరబలము.
స్థేయుఁడు-స. 1. తీర్పరి. 2. పురోహితుఁడు. 3. మిక్కిలిస్థిరుఁడు.
స్థైర్యము-స. స్థిరత్వము.
స్థౌల్యము-స. స్థూలభావము.

స్న

స్నపనము-స. స్నానము.
స్నపితము-స. స్నానముచేసినది.
స్నవము-స. కాఱుట.
స్నస-స. సన్ననరము.
స్నాతకుఁడు-స. 1. స్నానశీలవ్రతుఁడు. 2. బ్రహ్మచర్యముపూర్తికావించిగృహస్థధర్మమునకువచ్చువాఁడు.
స్నాతుఁడు-స. స్నానముచేసినవాఁడు.
స్నానము-స. మునుక.
స్నానీయము-స. నలుఁగుపిండి.
స్నాయువు-స. సన్ననరము.
స్నిగ్ధము-స. 1. స్నేహము. 2. నునుపు. 3. చిక్కన. (వి. నిద్దము.)
స్నిగ్ధుఁడు-స. స్నేహితుఁడు.
స్నుతము-స. కాఱినది.
స్నుష-స. కోడలు. (వ్యు. గృహవ్యాపారముకొఱకు నీళ్లుచల్లునది.)
స్నేహము-స. 1. చెలిమి. 2. చమురు. క్రి. స్నేహించు-చెలిమిచేయు.
స్నేహితుఁడు-స. చెలికాఁడు.

స్ప, స్ఫ

స్పందము-స. ఇంచుకకంపము.

స్పర్ధ-స. 1.పోటీ. 2.పోలిక.3. క్రమనమున్నతి. (పుం.స్పర్ధావవు.)
స్పర్శనము-స. 1. తాఁకుడు. 2.ఈవి.3,వాయువు.
స్పర్శము-స.1 తాఁకుడు.2. ఈవి.3. వ్యాధి.సమా.
స్పష్టము-స. వెల్లడియైనది.[స్పర్శవేధి-పరుసవేది.
స్పృక్కు-స. స్పర్శము.
స్పృశించు-స. తాఁకు.
స్పృశ్యము-స. తాఁకఁదగినది.
స్పృష్టము-స. స్పృశింపఁబడినది.
స్పృష్టి-స. తాఁకుడు.
స్పృహ-స. కోరిక. [ము.
స్పృహణీయము-స. కోరఁదగినది. రూ. స్పృహ్య
స్ఫటా-స. పాముపడగ.
స్ఫటి-స. పాము.
స్ఫటికము-స. ఒకతెగతెల్లనిఱాయి. (వి.పటికము)
స్ఫాతి-స. వృద్ధి.
స్ఫారము-స. 1. చలనము. 2. అధికమైనది.
స్ఫీతము-స. అధికమైనది. [రూ. స్ఫిరము.
స్ఫుటనము-స. భేదించుట.
స్ఫుటము-స. 1. స్పష్టమయినది. 2.వికసించినది.
స్ఫురణము-స.1.అదరుట.2.తోఁచుట. క్రి.స్ఫురిం
స్ఫురితము-స. 1. అదరినది. 2. తోఁచినది.[చు.
స్ఫులింగము-స. మిడుఁగుఱు.
స్ఫూర్తి-స. 1. అదరుట. 2. తోఁచుట.
స్ఫోటకము-స.బొబ్బలపొక్కు-రోగము,అమ్మవారు.
స్ఫోటము-స. భేదించుట.

స్మ

స్మయము-స. 1. గర్వము. 2. ఆశ్చర్యము.
స్మరణము-స. 1. తలంపు. 2.జ్ఞప్తి.క్రి.స్మరించు.
స్మరుఁడు-స. మన్మథుఁడు. (వి. మరుఁడు) (వ్యు. కాముకులను తొందరపెట్టువాఁడు.) సమా.స్మరహరుఁడు-శివుఁడు.స్మరాంకుశము-పెంచిదిద్దిన
స్మర్త-స. స్మరించువాఁడు. [గోరు.
స్మారితుఁడు-స. తలఁపుసాకిరి.
స్మార్తము-స. స్మృతిసంబంధమైనది.
స్మితము-స. అధరమందుమాత్రము ప్రకాశించు చిఱునవ్వు. రూ. స్మితి.
స్మృతము-స. తలఁపఁబడినది.
స్మృతి-స. 1. తలఁపు. 2. ధర్మశాస్త్రము.3.బుద్ధి.
స్మేరము-స.1.కొంచెమునవ్వునది.2.వికసించినది.

స్య

స్యందనము-స. 1.కాఱుట. 2.జలము. 3.రథము.
స్యందము-స. కాఱుట.
స్యంది-స. కాఱునది.
స్యందిని-స. చొంగ.
స్యన్నము-స. కాఱినది, స్రుతము.
స్యాలిక-స. భార్యతోడఁబుట్టినది. రూ. శ్యాలిక. (పుం. స్యాలుఁడు, శ్యాలుఁడు.)
స్యూతము-స. 1. పల్లిక. 2. కుట్టఁబడినది.
స్యూతి-స. 1. కుట్టు. 2. సంతతి.
స్యూనము-స. పల్లిక.

స్ర

స్రంసనము-స. క్రిందపడుట.
స్రగ్గు-చూ. సగ్గు.
స్రగ్వి-స. పూదండగలవాఁడు.
స్రజము-స. పూలదండ.
స్రవంతి-స. నది, ఏఱు. [క్రి. స్రవించు.
స్రవణము-స. కాఱుట. రూ. స్రవము, స్రావము.
స్రష్ట-స. బ్రహ్మ. (వ్యు. సృజించువాఁడు.)
స్రస్తము-స. జాఱినది.
స్రావకము-స. కాఱునది.
స్రావణము-తె. అగసాలెవాని ఒకకొఱముట్టు.
స్రావము-స. కాఱుట.
స్రావి-చూ. సరవి.
స్రుక్కు-తె. 1. వెనుదీయు. 2. భయపడు. 3. ముడుఁగు. 4. ముడుతపడు. 5. తగ్గు. 6.దుఃఖించు. 7. చింతించు. 8. మూర్ఛిల్లు. 9. సంకోచించు. 10. వాడు. 11. చుట్టుకొను. కృ. 12. చిక్కు. 13. దుఃఖము. 14. శోకము. 15.బ. కడుపుమీఁది ముడుతలు. స.మిల్లివంటి
స్రుతము-స. కాఱినది. [యజ్ఞోపకరణము.
స్రుతి-స. కాఱుట.
స్రువము-స. ఒక యజ్ఞోపకరణము.

స్రోతస్విని-స. నది, ఏఱు.(వ్యు.ప్రవహించునది.)
స్రోతస్సు-స. *1.* ప్రవాహము. *2.* ఏఱు. *3.* నీరు వచ్చు తూము.

స్వ

స్వకీయము-స. తనది. రూ. స్వకము.
స్వచ్ఛందము-స. స్వతంత్రము.
స్వచ్ఛము-స. తెలుపు, తెల్లనిది.
స్వజనుఁడు-స. తనవాఁడు, జ్ఞాతి.
స్వతంత్రము-స. సొంతము. క్రి.స్వతంత్రించు-ఇతరుల యనుమతి లేక తానుగా ఏర్పడు.
స్వత్వము-స. హక్కు. (వి. సొత్తు.)
స్వనము-స. శబ్దము, నిస్వనము.
స్వనితము-స. *1.* ఉఱుము. *2.* మ్రోఁగినది.
స్వప్నము-స. *1.* కల. *2.* నిదుర.
స్వభాను-స. పదునేడవ సంవత్సరము. [గుణము.
స్వభావము-స. *1.*స్వధర్మము. *2.*పుట్టుకతోవచ్చిన
స్వభువు-స. *1.* విష్ణువు. *2.* శివుఁడు. (వ్యు. స్వయముగా పుట్టినవాఁడు.) [సొమ్ము.)
స్వము-స. *1.* ధనము. *2.* తాను. *3.* తనది.(వి.
స్వయంభువు-స. *1.*బ్రహ్మ. *2.*విష్ణువు.*3.*శివుఁడు. *4.* మదనుఁడు. (వ్యు. తనంతట తాను పుట్టినవాఁడు.)
స్వయంవర-స. తనంతట మగనివరించు ఆఁడుది.
స్వయంవరము-స. తనంతట మగనివరించుట.
స్వరము-స. *1.*కంఠధ్వని.*2.*ముక్కుగాలి.*3.*అకారాది. *4.* ఉదాత్తాది. (ఇవిమూఁడు: ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము. ఇవివేదములోనివి.) *5.* షడ్జాది. (ఇవి ఏడు: స-షడ్జము ; రి-ఋషభము ; గ-గాంధారము, మ-మధ్యమము; ప-పంచమము ; ధ-ధైవతము ; ని-నిషాదము. ఇవిసంగీతశాస్త్రమందలివి.)
స్వరాట్టు-స.*1.*బ్రహ్మము.*2.*ఇంద్రుఁడు. రూ.స్వరాటు. (వ్యు. స్వర్గమునఁ బ్రకాశించువాఁడు.)
స్వరూపము-స. *1.* స్వభావము. *2.* రూపము.
స్వర్గము-స. దేవలోకము.
స్వర్ణది-స. (స్వర్ + నది) వేల్పుటేఱు.
స్వర్ణము-స. బంగారము. రూ. సువర్ణము. సమా. స్వర్ణకారుఁడు-కమసాలి. [కాశించువాఁడు.)
స్వర్భానువు-స. రాహువు. (వ్యు. స్వర్గమునందుప్ర
స్వల్పము-స. (సు + అల్పము) మిక్కిలిఅల్పము.
స్వస-స.తోడఁబుట్టినామె.(వ్యు.సోదరునిఆయాసము
స్వస్తి-స. (సు + అస్తి) శుభము.[నుపోఁగొట్టునది.
స్వస్తికము-స. *1.* చదుకము. *2.* మంగళవస్తువు. *3.* పాముపడగమీఁది నల్లనిరేఖ. *4.* 卐 ఇట్టి
స్వస్థము-స. నెమ్మదిగా నుండునది. [గుఱుతు.
స్వస్రీయ-స.మేనకోడలు. (పుం. స్వస్రీయుఁడు.)
స్వాంతము-స. *1.* మనస్సు. *2.* గుహ.
స్వాగతము-స. *1.* కుశలప్రశ్నము. *2.* సుఖము
స్వాతంత్ర్యము-స. స్వతంత్రత. [తోఁడిరాక.
స్వాతి-స. *1.* సంజ్ఞాదేవి. *2.*పదునైదవనక్షత్రము
స్వాదనము-స. పానము.
స్వాదము-స. *1.* రుచి. *2.* రుచిచూచుట.
స్వాదువు-స. *1.* ఇంపైనది. *2.* గరగరికైనది. *3.* తియ్యనిది. సమా. స్వాదుధన్వుఁడు-తియ్యవిలుకాఁడు, మన్మథుఁడు. స్వాదూదము-మంచినీళ్ల సముద్రము.
స్వాధీనుఁడు-స. తనకులోఁకువైనవాఁడు. సమా. స్వాధీనపతిక - స్వాధీనుఁడైన పెనిమిటి గల నాయిక. [*3.* జపము.
స్వాధ్యాయము-స. *1.* వేదాధ్యయనము.*2.*వేదము.
స్వాధ్యాయి-స. వేదాధ్యయనముచేయువాఁడు.
స్వానము-స. ధ్వని. రూ. స్వనము.
స్వాపతేయము-స. ధనము. [నము.
స్వాపము-స. *1.* నిద్ర. *2.* శయనము. *3.* అజ్ఞా
స్వాభావికము-స. స్వభావముచేతఁ గలిగినది.
స్వామి-స.*1.*ఒడయఁడు.*2.*కుమారస్వామి.*3.*అధికారి. (స్త్రీ. స్వామిని. వి. సామి, సాని.)
స్వామ్యము-స. హక్కు, సొంతము.
స్వారాజ్యము-స. స్వర్గలోకపు దొరతనము.
స్వారాట్టు-స.ఇంద్రుఁడు.(వ్యు.స్వర్గమునందు ప్రకా
స్వారి-హిం. సవారి. [శించువాఁడు)
స్వాస్థ్యము-స. నెమ్మది, స్వస్థత.
స్వాహా-స. అగ్నిభార్య.
స్విన్నము-స. స్వేదముతోఁగూడినది.
స్వీకర్త-స. స్వీకరించువాఁడు.

స్వీకారము-స. అంగీకారము. క్రి. స్వీకరించు.
స్వీకృతము-స. అంగీకరింపఁబడినది.
స్వీయ-స. పతియందుమాత్ర మనురాగముగల నా [యిక.
స్వీయము-స. తనది.
స్వేదని-స. పెనము. [బుట్టినది. (పేను మొ.)
స్వేదము-స. చెమట. సమా. స్వేదజము-చెమటవలనఁ
స్వైరి-స. స్వతంత్రుఁడు. రూ. స్వైరుఁడు.
స్వైరిణి-స. అంకుటాలు, జారిణి.

హ

హంకారము-వి. (అహంకారము) అభిమానము. క్రి. హంకరించు. [హండీ.
హండ-స. వెడల్పునోరుగల పెద్దపాత్రము. రూ.
హంత-స. హింసించువాఁడు. రూ. హంతకుఁడు.
హంభ-స. గోధ్వని.
హంవీరుఁడు-స. 1. క్షత్త్రియుఁడు. 2. శూరుఁడు.
హంస-స. 1. అంచ. (వ్యు. చరించునది.) 2. యోగి. 3. పరమాత్మ. 4. (ఉత్తరపద మైనచో) శ్రేష్ఠము. రూ. హంసము. సమా. —పాదము-అంచపదము, —వాహనుఁడు-అంచరౌతు, బ్రహ్మ.
హంసకము-స. కాలియందె.
హంసి-స. ఆఁడుహంస.
హంసుఁడు-స. 1. సూర్యుఁడు. (వ్యు. తమస్సును పోఁగొట్టువాఁడు. 2. జీవుఁడు. 3. విష్ణువు. 4. శివుఁడు. 5. లోభగుణములేనిరాజు.
హక్కు-హిం. బాధ్యత. [హజురు, హాజారము.
హజారము-హిం. ఆస్థానమండపము. రూ. అజారము,
హజ్జ-తె. పాదము. రూ. అజ్జ.
హట్టము-స. అంగడివీథి.
హఠము-స. 1. పట్టు. 2. బలాత్కారము. 3. ఒకయోగము. సమా. హఠవాది-పట్టుపట్టిసాధిం [చువాఁడు.
హడపము-చూ. అడపము.
హతి-స. దెబ్బ, ఉపహతి. [చెడినవాఁడు.
హతుఁడు-స. 1. కొట్టఁబడినవాఁడు. 2. మనసు
హత్తి-వి. (హస్తి) ఏనుఁగు. రూ. అత్తి.
హత్తు-చూ. అత్తు.
హత్య-స. చంపుట.
హదను-చూ. అదను.
హద్దు-హి. 1. మేర. 2. అజ్జ.
హననము-స. చంపుట, హత్య. [అనుమ, అనుమఁడు.
హనుమ-వి. హనుమంతుఁడు. రూ. హనుమఁడు,
హనుమంతుఁడు-స. ఆంజనేయుఁడు. రూ. హనుమానుఁడు, హనూమానుఁడు. (వ్యు. భగ్న మైన హనువులుగలవాఁడు.) [మీఁదిభాగము.
హనువు-స. 1. చావు. 2. ఆయుధము. 3. చెక్కిలి
హయము-స. గుఱ్ఱము. [(వ్యు. త్వరగా వెళ్లునది.
హరణము-స. 1. హరించుట. 2. అరణము. 3. భాగహారము. క్రి. హరించు-1. అడఁగు. 2. అడఁచు. రూ. హరియించు.
హరి-స. 1. విష్ణువు. 2. ఇంద్రుఁడు. 3. సూర్యుఁడు. 4. చంద్రుఁడు. 5. యముఁడు. 6. సింహము. 7. గుఱ్ఱము. 8. కోఁతి. 9. పాము. 10. గాలి. 11. కప్ప. 12. చిలుక. 13. బంగారువన్నె. సమా. —ప్రియ-1. లక్ష్మి. 2. భూమి. 3. తులసి. 4. ఏకాదశి. —వాసరము-ఏకాదశి. —హయుఁడు-ఇంద్రుఁడు.
హరిగ-తె. కేడెము. రూ. అరిగ. [కల్పవృక్షము.
హరిచందనము-స. 1. చెందిరము. 2. వెన్నెల. 3. ఒక
హరిణము-స. 1. జింక. 2. తెల్లనిది. (వ్యు. హరింపఁ బడునది.) [గలది.
హరిణి-స. 1. ఆఁడుజింక. 2. ఆకుపచ్చవన్నె
హరితము-స. 1. ఆకుపచ్చవన్నె. 2. పచ్చగుఱ్ఱము.
హరితకము-స. శాకము, కూరాకు. [3. పచ్చపిట్ట.
హరితాళము-స. పసుపురంగుగల ఒక ఖనిజము. (వి. హరిదళము, అరిదళము.)
హరిత్తు-స. 1. దిక్కు. 2. ఆకుపచ్చవన్నె. 3 పచ్చగుఱ్ఱము. సమా. హరిదశ్వుఁడు - సూర్యుడు. (వ్యు. పచ్చగుఱ్ఱములు గలవాఁడు.)
హరిదళము-వి. హరితాళము. రూ. అరిదళము.
హరిద్ర-స. పసుపు.
హరిబువ్వము-తె. వివాహ మైన నాలవనాఁటిరాత్రి బంధువులైన మగవారు ఆఁడువారు కలిసి వేడ్కగా భుజించుట
హరివాణము-తె. తట్ట. [కగా భుజించుట
హరుఁడు-స. శివుఁడు. (వ్యు. పాపముల హరించువాఁడు.) [హరు
హరువు-తె. 1. మనోజ్ఞము. 2. నాణెము. ర

హరుసము-వి. (హర్షము) సంతోషము. రూ. అరు
హర్త-స. హరించువాఁడు. [సము. క్రి. హరుసించు.
హర్మ్యము-స. మిద్దెటిల్లు. (వ్యు. మనస్సును హరిం
చునది.) [వచ్చకన్నులుగలది.)
హర్యక్షము-స. (హరి+అక్షము) సింహము. (వ్యు.
హర్యక్షుఁడు-స. కుబేరుఁడు.
హర్షణము-స. సంతోషించుట. [గలవాఁడు.
హర్షమాణుఁడు-స. సంతోషము నొందిన మనస్సు
హర్షము-స. సంతోషము. క్రి. హర్షించు. (వి. హ
రుసము.) [యుధుఁడు-బలరాముఁడు.
హలము-స. నాఁగలి. రూ. హాలము. సమా. హ్లా
హలహలము-స. పాలసముద్రమునఁబుట్టిన విషము.
రూ. హాలాహలము, హలహాలము, హాలహల
ము, హాలహాలము, హాలాహలము. [న్ను వాఁడు.
హలి-స. 1. నాఁగలి. 2. బలరాముఁడు. 3. మడకదు
హలికుఁడు-స. మడకదున్ను వాఁడు. రూ. హాలి
హల్య-స. నాఁగళ్ల సమూహము. [కుఁడు.
హల్లకము-స. చెంగలువ.
హల్లకల్లోలము-చూ. అల్లకల్లోలము.
హల్లీసకము-స. స్త్రీలు పెక్కండ్రు చేరి మండలాకా
రముగఁ దిరుగుచుఁ జేయునృత్యము.
హల్లు-స. కకారాద్యక్షరములలో నొకటి.
హవణించు-తె. 1. అలంకరించు. 2. ధరించు. 3.
చక్కఁబఱచు. 4. ఉంచు. కృ. హవణింపు.
హవణిక-తె. అలంకారము. [హవణిక.
హవణిల్లు-తె. 1. ప్రకాశించు. 2. విజృంభించు.
హవణు-తె. ఒప్పిదము.
హవనము-స. హోమము.
హవము-స. 1. ఆజ్ఞ. 2. పిలుపు. 3. యజ్ఞము.
హవిస్సు-స. వేల్చుటకు ఇగురఁబెట్టిన అన్నము.
సమా. హవ్యవాహనుఁడు-అగ్ని. రూ. హవ్య
వహుఁడు. (వ్యు. నిప్పులచేనవ్వు నవ్వినట్లుండు
హసంతి-స. కుంపటి. రూ. హసని. [నది)
హసనము-స. హాస్యము. క్రి. హసించు-నవ్వు.
హసాదు-హిం. పెద్దలయాజ్ఞను విధేయులంగీకరిం
చుటయం దుపయోగించునది. చిత్తము. రూ. అసా
హసితము-స. పండ్లు తెలియనవ్వెడునవ్వు. [దు.
హస్త-స. పదుమూఁడవ నక్షత్రము.

హస్తము-స. 1. చేయి. 2. తొండము. 3. మూర.
4. (కేశపర్యాయములకు వెనుక వచ్చుచో)
సమూహము. (కేశహస్తము మొ.)
హస్తి-స. ఏనుఁగు. (వ్యు. హస్తముకలది.) సమా.
—పకుఁడు-మావటీఁడు.
హస్తిని-స. 1. ఆఁడేనుఁగు. 2. ఒకస్త్రీజాతి.
హళఁది-చూ. అళఁది.
హళహళి-తె. 1. త్వర. 2. కలకలధ్వని. 3. శౌ
ర్యము. రూ. హళహళిక, హళాహళి.

హా

హా-స. 1. ఆశ్చర్యార్థకము. 2. దుఃఖసూచకము.
హాజారము-చూ. హజారము. [రూ. హాహా.
హాటకము-స. 1. బంగారు. 2. ఉమ్మెత్త. సమా.
హాటకగర్భుఁడు-బ్రహ్మ, హిరణ్యగర్భుఁడు.
(వ్యు. ప్రకాశించునది.)
హాని-స. 1. తక్కువగుట. 2. కీడు. [అము.
హామిక-వి. (అహమిక) మదము. రూ. అమిక,
హాయనము-స. 1. సంవత్సరము. 2. కిరణము.
హాయి-తె. 1. సౌఖ్యము. 2. నెమ్మది.
హారకుఁడు-స. 1. దొంగ. 2. జూదరి.
హారతి-వి. (ఆరాత్రిక) చూ. ఆరతి.
హారము-స. 1. నూటయెనిమిది పేటల ముత్యాలసర
ము. 2. యుద్ధము. 3. మాల.
హారి-స. 1. మనోజ్ఞము. 2. హరించువాఁడు. 3.
హారిద్రము-స. పసుపువన్నె. [హారముకలవాఁడు.
హార్దము-స. స్నేహము.
హార్యము-స. హరింపఁదగినది.
హాల-స. సారాయి.
హాలము-స. మడక. రూ. హలము.
హాలహలము-చూ. హలహలము.
హాలికుఁడు-చూ. హలికుఁడు.
హావడి-తె. ఉపద్రవము. రూ. ఆవడి, హావళి.
హావము-స. భ్రూనేత్రాదివికారములచే కొంచెము
తెలియఁదగిన మనోవికారము.
హాసము-స. నవ్వు. (ఇది ఆఱువిధములు. స్మితము,
హసితము, విహసితము, ప్రహసితము, అపహ
సితము, అతిహసితము.) క్రి. హాసించు.

హాస్యము-స. 1. నవ్వు. 2. గేలి. 3. ఒకరసము.
హాళి-తె. ఆసక్తి.

హి, హీ

హింగువు-స. ఇంగువ.
హింగుళము-స. ఇంగిలీకము.
హిండనము-స. 1. వ్యాప్తి. 2. భ్రమణము.
హిండితము-స. వ్యాపించినది.
హింతాలము-స. గిఱకతాటిచెట్టు. [నించు.
హింస-స. 1. చంపుట. 2. బాధించుట. క్రి. హిం
హింసనము-స. హింసించుట.(పుం.హింసకుఁడు.)
హింస్రము-స. చంపునది.
హిక్క-స. 1. ఎక్కిలి. 2. పైఁడికంటి.
హిజారు-హిం.కాలికితొడిగికొనుచట్ట.రూ.ఇజారు.
హితము-స. వెనుకటికి మేలుచేయునది.
హితవు-వి. హితము. రూ. ఇతవు. సమా. హిత
వరి-హితుఁడు. రూ. ఇతవరి.
హితుఁడు-స. హితముచెప్పువాఁడు.
హిమము-స. 1. మంచు. 2. చందనము. 3.చల్ల
నిది. సమా. హిమకరుఁడు-చలివెలుఁగు.(ఇట్లు
—ధాముఁడు, హిమాంశువు మొ.) —వంత
ము-మంచుమల. (ఇట్లు హిమవత్పర్వతము,
హిమాలయము, హిమగిరి, హిమాద్రి, హిమాల
యము మొ.) —వాలుక-కప్పురము. హిమాం
బువు-పన్నీరు. హిమాని-హిమసమూహము.
హిమిక-స. మంచు.
హిరణ్మయము-స. బంగారుమయము.
హిరణ్యము-స. 1. బంగారు. 2. మాడ. 3. ధన
ము. 4.గవ్వ.సమా.హిరణ్యగర్భుఁడు-బ్రహ్మ.
—రేతసుఁడు-1. అగ్ని. 2. సూర్యుఁడు.రూ.
హిరణ్యరేతుఁడు. [విడువఁదగినది.
హీనము-స. 1.తక్కువైనది.2.దూఱఁదగినది.3.
హీర-స. 1. లక్ష్మి. 2. చీమ. [యుధము.
హీరము-స. వజ్రమణి. సమా. హీరాంగము-వజ్రా

హు, హూ

హుంకారము-స. హుమ్మనిధ్వనించుట. రూ. హుం
కృతి. క్రి. హుంకరించు, హుంకారించు.

హుటాహుటి-హిం. ఏకాయెకి, దారిలో నిలువ
హుడుక్క-స. ఉడుక. [విడిదిచేయక వెడలుట
హుతము-స. వేల్వఁబడినది. సమా. హుతభుక్కు
—వహుఁడు, హుతాశనుఁడు-అగ్ని.
హుమా-తె. గుబ్బము. రూ. హుమాయి. (హిం
హుమా-ఒకానొకపక్షి.)
హురుమత్తు-హిం. గొప్ప. రూ. హుర్మత్తు.
హుళిక్కి-తె. అభావము. రూ. హుళికి.
హూణుఁడు-స. ఐరోపాదేశస్థుఁడు.
హూతము-స. పిలువఁబడినది. రూ. ఆహూతము
హూతి-స. పిలుపు. రూ. ఆహూతి.

హృ

హృతము-స. హరింపఁబడినది. రూ. ఆహృతమ
హృతి-స. హరణము. రూ. ఆహృతి.
హృదయము-స. 1. మనస్సు. 2. గుండె. 3.ఱ
మ్ము. రూ. హృది. సమా. హృదయంగమము
మనసునకింపైనది.
హృదయాళువు-స. మంచిమనస్సుగలవాఁడు.
హృద్యము-స. 1. మనసునకింపైనది. 2. మది
హితమైనది. [(హృషీక+ఈశుఁడు)విష్ణు
హృషీకము-స.ఇంద్రియము.సమా.హృషీకేశుఁడు
హృష్టి-స. సంతోషము.
హృష్టుఁడు-స. సంతోషి. (స్త్రీ. హృష్ట.)

హె, హే

హెగ్గడి-వి. (హేడకుఁడు) అంతఃపురపుకావ
వాఁడు. రూ. హెగ్గడీఁడు. సమా. —కత్తె-అ
తఃపురపుకావలికత్తె. (పుం.—కాఁడు.)
హెచ్చరిక-తె. 1. అవధానము. 2. సూచన. రు
ఎచ్చరిక, ఎచ్చరము. క్రి. హెచ్చరించు, హెచ
రికించు.
హెచ్చు-తె. 1. అధికమగు. 2. కృ. అధికమ
రూ. ఎచ్చు. క్రి. హెచ్చిరిల్లు, హెచ్చిరిలు,
హేజీబు-హిం. 1. మంత్రి. 2. కంచుకి. [చ్చిల్లు
హేడుఁడు-స. 1. హెగ్గడి. 2. మూఢుఁడు. ర
హేడకుఁడు. [కిరణము. 4. ఆయుధమ
హేతి-స. 1. అగ్నిశిఖ. 2. మంట. 3. సూ

హేతువు-స. కారణము.
హేమంతము-స. ఒకఋతువు, మంచుకాలము.
హేమము-స. 1. బంగారు. (వ్యు.లోహాంతరముఁ గూడి వృద్ధిఁబొందునది.) 2. మ్మెత్త. క్రి. హేమించు-బంగారగు. సమా. హేమకారుఁడు-అగసాలెవాఁడు. హేమాద్రి-బంగారుకొండ, మేరువు.
హేయము-స. 1. రోఁత. 2. విడువఁదగినది.
హేరంబుఁడు-స. 1. విఘ్నేశ్వరుఁడు. (వ్యు. భక్తుల వృద్ధిఁబొందించువాఁడు.) 2. శౌర్యముచే గర్వించినవాఁడు.
హేరవళి-తె. పొడవన్నెకోక. రూ. హేరావళి.
హేరామి-తె. హింసించుట.
హేరాళము-తె. అధికము.
హేల-స. 1. భ్రూ నేత్రాదివికారములచేచక్కఁగాఁ దెలియఁదగిన మనోవికారము. 2. తిరస్కా[రము.
హేవాకము-స. 1. ప్రౌఢిమ. 2. తెలివి.
హేవిళంబి-స. ముప్పదియొకటవసంవత్సరము.
హేష-స. గుఱ్ఱపుసకిలింత. రూ. హేషితము. హే[ష. క్రి. హేషించు.
హేళనము-స.తిరస్కరించుట.
హేళి-స. 1.సూర్యుఁడు. (వ్యు.పైనుండువాఁడు.) 2. ఆలింగనము.

హై

హైన్యము-స. హీనత్వము.
హైమనము-స. 1. మార్గశీర్షము. 2. మంచుచేఁ గలిగినది. 3. బంగారుచేఁ గలిగినది.
హైమము-స. 1. వేకువను మంచుచేఁగలిగిన జలము. 2. బంగారుచేఁ గలిగినది.
హైమవతి-స. 1. పార్వతి. 2. గంగ. (వ్యు. హిమవంతునికూఁతురు.)
హైయంగవీనము-స. తొలినాఁడు చిలికియెత్తినఆవువెన్న లేక ఆవెన్నకాఁచిననేయి.

హొ, హౌ

హొంత-తె. పరిశ్రమము. సమా. హొంతకాఁడు, —కారి-జెట్టి.
హొన్ను-క. బంగారు, పొన్ను. సమా. హొంబట్టు-[బంగారుసరిగచేర్చినపట్టు.
హొమ్ము-తె. స్థూలము. రూ. ఒమ్ము.
హొయలు-తె. విలాసము.
హొరంగు-తె. —పై—
హోడము-స. నావ. (వి. ఓడ.)
హోత-స. ఋగ్వేదముతెలిసిన ఋత్విక్కు. రూ. [హోత్రి.
హోమము-స.వేలిమి.
హోర-స. 1. అహోరాత్రము. 2. రాశ్యర్ధము. 3. [గంట,అఱువదినిముసములు.
హోరాట-తె. ఆటోపము.
హోరాహోరి-తె. అవిరామము.
హోళిగ-క. పోళి.
హోళిపండుగ-హిం. కామునిపండుగ.
హౌసు-తె. 1. సొగసు. 2. ఒయ్యారము. రూ. హవుసు. సమా. —కాఁడు-హౌసుకలవాఁడు. (స్త్రీ. —కత్తె.)

హ్ర, హ్ల

హ్రదము-స. మడుఁగు, లోఁతుగలనీటిపల్లము.
హ్రసిష్ఠము-స. మిక్కిలికుఱచయైనది.
హ్రస్వము-స. 1. కుఱుచ. 2. పొట్టి.
హ్రాదిని-స. 1. వజ్రాయుధము. (వ్యు. మ్రోయుచుండునది.) 2. ఏఱు. రూ. హ్రాదిని. 3. [మెఱపు.
హ్రీణీయ-స. 1. సిగ్గు. 2. రోఁత.
హ్రీ-స. సిగ్గు.
హ్రీణము-స. సిగ్గునొందినది. రూ. హ్రీతము.
హ్రీబేరము-స. కురువేరు.
హ్లాదనము-స. 1. సంతోషించుట. 2.సంతోషము.

సంపూర్ణము.